డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్

ఎం.ఎ., పి.హెచ్.డి., డి.ఎస్.సి., బార్-ఎట్-లా, జె.పి., ఎల్.ఎల్.డి., డి. లిట్.

జనవం : 14 ఏప్రిల్, 1891

పరినిర్వాణం : 6 డిసెంబర్, 1956

# డా॥ బాబాసాహెబ్ అంబేద్కర్
# రచనలు - ప్రసంగాలు

## సంపుటం - 6


ప్రధాన సంపాదకులు

ఆచార్య ఎన్. గోపి

ఉపాధ్యక్షులు, పొట్టి శ్రీరాములు తెలుగువిశ్వవిద్యాలయం

సంపాదకులు

ఆచార్య జయధీర్ తిరుమలరావు

శ్రీ పాత్తూరి వెంకటేశ్వరరావు

శ్రీ సురమౌళి

శ్రీ పి. బాలకృష్ణ

అనువాదం

తెలుగు అకాడమి

సారథ్యం

పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయం



ప్రచురణ

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

2000

**DR. BABASAHED AMBEDKAR**
**RACHANALU - PRASANGALU VOL - 6**

© Government of Andhra Pradesh

Compiled in English : **VASANTAMOON**

***First Print :*** April, 2000

***Copies :*** 2000

***Price Rs. 50/-***

***Chief Editor :***

**Prof. N. GOPI**

***Editors :***

**Prof. JAYADHEER TIRUMALA RAO**
**Sri POTHURI VENKATESWARA RAO**
**Sri SURAMOULI**
**Sri P. BALAKRISHNA**

***Copies can be had from :***

**REGISTRAR**
Potti Sree Ramulu Telugu University
Lalitha Kala Kshetram,
Nampally, Hyderabad - 500 004.

***Printed at :***

**USHA LASER GRAPHICS**
11-4-650, G -18, Sovereign Shelters,
Lakdikapool, Hyderabad - 500 004.

ఆచార్య ఎన్. గోపి
ఉపాధ్యక్షులు

పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం
హైదరాబాదు.

# ముందు మాట

భారత రాజ్యాంగ నిర్మాతగా దళితవర్గాల నాయకుడిగా, రాజనీతి కోవిదుడిగా, న్యాయశాస్త్ర పారంగతుడిగా, ప్రజాభిమానాన్ని చూరగొన్న మనీషి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్. కులవ్యవస్థలో కూరుకుపోయిన వారికి డా. అంబేద్కర్ ఒక ఆశాజ్యోతి. ఒక చైతన్య కేతనం. స్వేచ్ఛా, స్వాతంత్ర్యం, సౌభ్రాతృత్వాల మేలుకలయికగా ఉండే సమాజం అంబేద్కర్ లక్ష్యం.

మహర్ కులంలో జన్మించిన అంబేద్కర్ విద్యార్థి దశనుండే సమాజం చేత దుర్భరమైన అవమానాలను ఎదుర్కొన్నారు. దానితో చిన్నతనంలోనే ఆయన సంఘ సంస్కరణ, పీడిత జనోద్ధరణలు పరమ లక్ష్యంగా ఎన్నుకున్నారు. ఆయన ఏ వృత్తి చేపట్టినా ఆ లక్ష్యానికి దూరం కాలేదు. ఆ లక్ష్య సాధన కోసం డా॥ అంబేద్కర్ రాజకీయ కార్యకలాపాలు నిర్వహిస్తూ, ఎన్నో నిర్మాణాత్మక కార్యక్రమాలను కొనసాగించారు. ఆ క్రమంలోనే రచనలు గావించడం. ప్రసంగాలు చేయడం ద్వారా ప్రచారం చేపట్టడంవంటి ప్రధాన మార్గాలను ఎన్నుకున్నారు.

బలహీన వర్గాలలో చైతన్యాన్ని రగిలించి వారికి నాయకత్వం వహించి డా॥ అంబేద్కర్ తన రాజకీయ మహాప్రస్థానానికి శ్రీకారం చుట్టారు. బొంబాయి రాష్ట్ర శాసన సభ్యత్వం, రాజనీతి శాస్త్రంలో విశేష పరిజ్ఞానం డా॥ అంబేద్కర్ కృషికి ఉపబలకంగా పనిచేశాయి.

డా॥ అంబేద్కర్ అహర్నిశలు ప్రతి దశలోనూ దళితుల అభ్యున్నతి కోసం పాటుపడ్డారు. రాజ్యాంగంలో దళితుల కోసం ఏర్పాటయిన ప్రత్యేక హక్కులు, వసతుల కోసం నిర్విరామంగా ఉద్యమించిన విషయం లోకవిదితమే.

దళిత జనాభ్యున్నతి కోసం ఆయన సాగించిన అవిశ్రాంత పోరాటానికి వెన్నుదన్నుగా భారతీయ చరిత్ర, శ్రుతి, స్మృతి పురాణాది ప్రాచీన వాఙ్మయాన్ని, అందుకు సంబంధించిన ఆధార గ్రంథాలను క్షుణ్ణంగా ఆకళింపు చేసుకున్నారు. తాను చేపట్టిన మహత్తరమైన సంస్కరణోద్యమాన్ని శక్తిమంతంగా నడిపించారు.

డా॥ అంబేద్కర్ ఏ రంగంలో కృషి చేసినా రచనా వ్యాసంగాన్ని విడనాడలేదు. రాజకీయ, ఆర్థిక, సాంఘిక, ధార్మికాది విషయాలపై అసాధారణమైన ప్రతిభతో ఆయన చేసిన రచనలు, చేసిన ప్రసంగాలు అంబేద్కర్ జ్ఞాన సంపదకు మణిదీపాలు.

అమూల్యమైన అంబేద్కర్ రచనలు - ప్రసంగాలను సేకరించేందుకు 1976లో మహారాష్ట్ర ప్రభుత్వం ఒక నిపుణుల సంఘాన్ని ఏర్పాటు చేసింది. ఫలితంగా డా॥ అంబేద్కర్ గ్రంథావళిని మహారాష్ట్ర ప్రభుత్వం 1979లో డా॥ బాబా సాహెబ్ అంబేద్కర్ జన్మదినోత్సవ దిన సందర్భంగా ఆంగ్లంలో వెలువరించి అఖిల భారతావనికి అందించింది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం డా॥ అంబేద్కర్ శతజయంతి ఉత్సవాల సందర్భంగా ఆయన రచనలు, ప్రసంగాలను తెలుగులోనికి అనువదింపజేయాలని నిర్ణయించింది. ఈ విషయంలో అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి మాన్యశ్రీ నేదురుమల్లి జనార్దనరెడ్డిగారి ఆసక్తి ఉత్సాహం అనువాద కార్యక్రమానికి ప్రేరకాలయినాయి. వారు నిధులను కూడా సమకూర్చారు.

అనంతరకాలంలో కూడా అప్పటి ముఖ్యమంత్రులు మాన్యశ్రీ కోట్ల విజయ భాస్కరరెడ్డిగారు, మాన్యశ్రీ నందమూరి తారక రామారావుగారు, ప్రస్తుత ముఖ్యమంత్రి మాన్యశ్రీ నారా చంద్రబాబునాయుడు గారు డా॥ అంబేద్కర్ రచనల అనువాద కార్యక్రమానికి మరింత చేయూతనందించారు. అందుకు రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతున్నాను.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ అనువాద కార్యక్రమ నిర్వహణకు సారథ్య సంస్థగా తెలుగు విశ్వవిద్యాలయాన్ని నియమించింది. తెలుగు శాఖలు ఉన్న కొన్ని విశ్వవిద్యాలయాలు, ఇతర ముఖ్య సంస్థలు ఈ అనువాద కార్యక్రమంలో భాగస్వాములను చేసి తెలుగు విశ్వవిద్యాలయ పూర్వ ఉపాధ్యక్షులు పద్మభూషణ్ ఆచార్య సి. నారాయణరెడ్డిగారు ఈ ప్రణాళికకు రూపకల్పన చేశారు. వారి నేతృత్వంలో అనువాద కార్యక్రమానికి అంకురార్పణ జరిగింది. ఆచార్య పేర్వారం జగన్నాథం గారు ఈ సంపుటాలను ప్రచురించడానికి ఎంతో చొరవ తీసుకున్నారు.

పైన పేర్కొన్న వివిధ సంస్థలు డా॥ అంబేద్కర్ రచనల అనువాద కార్యక్రమాన్ని బాధ్యతాయుతంగా స్వీకరించాయి. అంతే కాదు ఆయా సంస్థలకి చెందిన వ్యక్తులే సంపాదక బాధ్యతలు నిర్వహించారు. వివిధ రచయితలు, పండితులు చేసిన అనువాదాల్లో సంపాదకులు ఎంత ప్రయత్నించినప్పటికీ కొంత భిన్నత్వం, అనువాద శైలీ భేదాలు చోటు చేసుకోక తప్పలేదు.

డా॥ అంబేద్కర్ రచనలు - ప్రసంగాలు అనువాద కార్యక్రమానికి తగిన సలహాలు, సూచనలు ఇచ్చేందుకు ఒక పరిశీలనా సంఘం ఏర్పాటైంది. పార్లమెంటు మాజీ సభ్యులు శ్రీ కోట పున్నయ్య, ప్రముఖ విద్యావేత్త డా. టి.వి. నారాయణ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ న్యాయశాఖ మాజీ కార్యదర్శి శ్రీ జె. వీరాస్వామి సభ్యులుగా ఉన్నారు. పరిశీలనా సంఘ సభ్యులు చేసిన సూచనలననుసరించి వారి మార్గదర్శక సూత్రాలను దృష్టిలో ఉంచుకొని సారథ్య సంఘంగా తెలుగు విశ్వవిద్యాలయం అనువాద కార్యక్రమాన్ని ముందుకు నడిపిస్తున్నది. ఈ సందర్భంగా వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నాను.

తెలుగు విశ్వవిద్యాలయం డా॥ అంబేద్కర్ రచనలు - ప్రసంగాలు సంపుటాలను అనువదించే బాధ్యతను వెంటనే వివిధ విశ్వ విద్యాలయాలకు కొన్ని సంస్థలకూ అప్పగించింది. ఈ సందర్భంలో రాష్ట్ర ప్రభుత్వ విద్యాశాఖ, సాంఘిక సంక్షేమ శాఖలు ఏర్పాటు చేసిన సమావేశాలకు తెలుగు విశ్వవిద్యాలయం తరపున అప్పటి రిజిస్ట్రార్ శ్రీ డి.వి. సుబ్బారావు హాజరై ఈ ప్రచురణల కార్యక్రమాన్ని క్రమబద్ధం చేశారు.

అంబేద్కర్ శతజయంతి ఉత్సవాలను పురస్కరించుకొని తెలుగు విశ్వవిద్యాలయం అనువాదం చేయించి ముద్రింపజేసిన ఏడవ సంపుటం తిరుపతిలో 14-4-1992 నాడు ఆవిష్కృతమైంది.

డా. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని డా॥ అంబేద్కర్ పీపుల్స్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ అనువదింపచేసిన మొదటి సంపుటం హైదరాబాదులో 14-4-1993 నాడు ఆవిష్కృతమైంది.

ప్రస్తుత సంపుటం డా. అంబేద్కర్ గ్రంథావళిలో ఆరవది. దీని అనువాదాన్ని తెలుగు అకాడమీ చేపట్టింది. ఈ గ్రంథంలో కొన్ని అంబేద్కర్ అముద్రిత రచనలు కూడా ఉన్నాయి. ఈస్టిండియా కంపెనీ పరిపాలన ఆర్థిక విధానం, బ్రిటిష్ ఇండియాలో రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థ పరిణామం, రూపాయి సమస్య, భారత కరెన్సీ, బ్యాంకింగ్ చరిత్ర, ఇత్యాది ఆర్థిక శాస్త్ర విషయాలపై ఎన్నో వ్యాసాలు ఈ సంపుటిలో ఉన్నాయి.

ఈ ఆరో సంపుటి అనువాద కార్యక్రమంలో తెలుగు అకాడమీలోని విద్యాత్మక ఉద్యోగులు పాల్గొన్నారు. డా. జి. చెన్నకేశవ రెడ్డి, శ్రీ మాదిరి రాంచందర్, డా. వి. లలిత, శ్రీ ఎ. సూర్య ప్రకాష్, డా. ఎ.వి. పద్మాకర రెడ్డి, డా. కె.ఎల్.ఎన్. శర్మ గార్లకు మా కృతజ్ఞతలు.

లోగడ చేసిన కొన్ని అనువాదాలను తిరిగి అనువదించడంలో శ్రీ సి.వి. కృష్ణారావు, శ్రీ సురమౌళి, శ్రీ పి. బాలకృష్ణ గార్లు సహకరించారు.

ఈ సంపుటానికి శ్రీ పాత్తూరి వెంకటేశ్వరరావు, ఆచార్య జయధీర్ తిరుమలరావు, కే.శే. సురమౌళి, శ్రీ పి. బాలకృష్ణ గారు సంపాదకులుగా వ్యవహరించారు.

సాంఘిక సంక్షేమ శాఖ వారి నుండి రావలసిన నిధులు సకాలంలో అందని కారణంగా ఈ ప్రచురణ ఆలస్యమైంది.

డా. అంబేద్కర్ రచనల అనువాద కార్యక్రమాన్ని ప్రోత్సహించి ఉల్లాసంతో ముందుకు నడిపిస్తున్న సాంఘిక సంక్షేమ శాఖాధికారులకీ, ఉన్నత విద్యా శాఖాధికారులకి కృతజ్ఞతలు.

ఈ సంపుటి అందరి మన్ననలను చూరగొంటుందని విశ్వసిస్తున్నాను.

10-04-2000
హైదరాబాదు.

(ఎన్. గోపి)

# పరిచయం

డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచనలు - ప్రసంగాలు సంపుటలలో ఇది ఆరవది. ఈ సంపుటంలో ఆయన రచనలైన

(1) బ్రిటిష్ ఇండియాలో రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థ పరిణామక్రమం;

(2) రూపాయి సమస్య

ఎం.ఎ. డిగ్రీకోసం అమెరికా సంయుక్త రాష్ట్రాలలోని కొలంబియా విశ్వవిద్యాలయానికి ఆయన సమర్పించిన 'ఈస్టిండియా కంపెనీ పరిపాలన ఆర్థిక విధానం' అనే అముద్రిత సిద్ధాంత వ్యాసం ఇందులో వున్నాయి. భారత ద్రవ్యం, ఆర్థిక విధానంపై నియమించిన రాయల్ కమీషన్ ముందు ఆయన ఇచ్చిన సాక్ష్యం కూడా ఈ సంపుటంలో ఉంది. ఆర్థిక, విత్త వ్యవహారాలకు సంబంధించి ఆయన చేసిన సమీక్షలు, సదరు రచనలకు ఆయన రాసిన ముందు మాటలు తదితర రచనలన్నీ ఒకే సంపుటిలో వరుస క్రమంలో ఉండే విధంగా ఇందులో చేర్చడం జరిగింది.

ఆయన ముద్రిత రచనలయిన (1) బ్రిటిష్ ఇండియాలో రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థ పరిణామక్రమం (2) రూపాయి సమస్య చాలా కాలంగా అందుబాటులో లేవు. పబ్లిక్ ఫైనాన్స్ లేదా ఆర్థిక విధానాల విషయమై ఆయన చేసిన రచనల గురించి ప్రస్తుత తరం వారికి బొత్తిగా అవగాహన లేకుండా పోవడమో లేదా బహుకొద్ది మాత్రపు అవగాహన కలిగి ఉండటమో జరుగుతోంది. భారత రాజకీయ వ్యవస్థలో ప్రస్తుత సమాఖ్య నిర్మాణపు పరిణామక్రమం గురించి తెలుసుకోవడానికి ఈ రచనలు ఉపయుక్తంగాను, ఉపోద్ఘాతాలుగాను ఉండగలవు.

భారతదేశంలో 1950లో రాజ్యాంగ బద్ధమైన ప్రభుత్వం ఏర్పడిన తరువాత బలమైన కేంద్రం, స్వయం ప్రతిపత్తిగల రాష్ట్రాలతో కూడిన రాజకీయ సమాఖ్య ఆ విర్భావానికి అంతిమంగా దారితీసిన ఘటనలు, విధానాలతో సన్నిహిత సంబంధం కలిగి ఉన్న విలక్షణ విశిష్టత డాక్టర్ అంబేద్కర్‌కు ఉంది.

భారతద్రవ్యంపై రాయల్ కమీషన్ ముందు ఆయన ఇచ్చిన సాక్ష్యం పబ్లిక్ ఫైనాన్స్ విషయంలో ఆయన ఎంత నిపుణుడో మనకు తెలుపుతుంది. ఆయన బహుముఖ వ్యక్తిత్వంలో

ఇది ఒక పార్శ్వం. ఆ సాక్ష్యంలో ఆయన పలికిన పలుకులు సమకాలీన ఆంగ్లమేధావులను ఆకట్టుకున్నాయి. వారి ప్రశంసలను పొందాయి. ఈ సంపుటంలో ఉన్న ఈస్టిండియా కంపెనీ ఆర్థిక విధానాలు అనే ఆయన సిద్ధాంత వ్యాసం చిరస్మరణీయమైన పత్రం. దానిని సమకూర్చిన కొలంబియా విశ్వవిద్యాలయం వారికి కృతజ్ఞతలు. ఆ సిద్ధాంత వ్యాసం రాసే నాటికి డాక్టర్ అంబేద్కర్ వయసు 24 సంవత్సరాలే. ఆ వయసులోనే, ఈస్టిండియా కంపెనీ ఆర్థిక విధానాలపై ఆయన వ్యక్తం చేసిన అభిప్రాయాలు ప్రతి స్పందనలను గురించి తెలుసుకోవడం పాఠకులకు ఆసక్తికరంగా ఉండవచ్చు. మంచి చెడులను సమతూకంగా పరిగణించి అంచనా వేయగల సునిశిత దృష్టి, మేధ, మెరుపులు ఆ సిద్ధాంత వ్యాసంలో మనకు అగుపిస్తాయి. బ్రిటిష్ సామ్రాజ్యపు సుగుణా, దుర్గణాల పట్టికలాంటి 1915నాటి ఆ సిద్ధాంత వ్యాసం నుంచి, ఆయన రాసిన కొన్ని వాక్యాలను వక్కాణించాలనే కుతూహలాన్ని అణచుకోవడం బహుకష్టమైన పని. ఆ సిద్ధాంత వ్యాసంలో డాక్టర్ అంబేద్కర్ ఇలా రాశారు.

"భారతదేశానికి ఇంగ్లాండు ఏమి చేసిందనే అంచనాను ఇంకా చేయాలి. ఇంగ్లాండుకు భారతదేశం ఎంత సహాయం అందించిందో చూస్తే ఎంతో ఆశ్చర్యం వేస్తుంది. భారతదేశానికి ఇంగ్లాండు అందించిన శూన్యహస్తం చూస్తే కూడా అంత ఆశ్చర్యం కలుగుతుంది. ఆర్థిక దృష్ట్యా ఈ వ్యాఖ్యలూ సత్యాలే. అయితే మరో దృష్టితో చూస్తే, భారతదేశం చెల్లించిన కప్పాన్ని న్యాయం, మానవత్వం అనే త్రాసులో పెట్టి తూచలేనిది అయినట్లయితే, ఇంగ్లాండు తోడ్పాటును కూడా బంగారం, వెండితో తూచలేము. ఆఖరి వ్యాఖ్య వాచ్యంగాను, అలంకారికంగాను సత్యమే. భారత దేశానికి ఇంగ్లాండు రాగి నాణెం కూడా ఇవ్వలేదు. కాకపోగా "ప్రపంచానికే ఊటలాంటి" భారతదేశాన్ని పీల్చేసింది.

ఇంగ్లాండు తోడ్పాటు ఆర్థికేతర రంగంలో ఉంది అయితే, ఆ రకంగా డబ్బు దృష్ట్యా దాన్ని కొలవడం వల్ల లాభం లేదు.

"ఇంగ్లీషు వారు భారత దేశంలో తాము చేసిన పనిని గురించి పూర్తి సంతృప్తితో కాకపోయినా, కనీసం సగర్వంగా అయినా చూసుకోవచ్చు. భారత భూభాగంలో శాంతిని చవి చూసేలా చేశారు. ఇదే గొప్ప దీవెన. వాళ్ళు పాశ్చాత్య విద్యను ప్రవేశ పెట్టి ప్రాచీన నాగరికతా దేశానికి ఆధునిక సంస్థలతో జీవితంతో సంపర్కం కలిగించారు. వాళ్ళు ఆనాటి ప్రగతి దృష్ట్యా సంస్కరణ అవసరమైనప్పటికీ, శక్తివంతమైన ప్రయోజనకరమైన పరిపాలనను నిర్మించారు. వాళ్ళు వివేకవంతమైన చట్టాలను, న్యాయ స్థానాలను నెలకొల్పారు. వాటి స్వచ్ఛత ఈ భూమిమీద ఏ దేశంతోను లేనంత సంపూర్ణమైనది. వీటి ఫలితాలను చిత్తశుద్ధిగల ఏ విమర్శకుడూ ప్రశంసతో అవగాహన చేసుకోకుండా ఉండలేడు."

"ఇంత ఆర్థిక దారిద్ర్యంతో విలసిల్లే ఆటవిక శాంతి ఎక్కువ అభిలషణీయమా అన్న విషయం ప్రతి ఒక్కరూ తనకు తాను నిర్ణయించుకోవలసి ఉంటుంది."

ఇంతకు మునుపు ప్రచురితమైన సంపుటలలో మాదిరిగానే, డాక్టర్ అంబేద్కర్ వ్యక్తిత్వంలోని వివిధ కోణాలను మనకు చూపే పలు ఉద్ధరణలు ఈ సంపుటంలో కూడా ఉన్నాయి. ఆయన ఆచరణవాది. అంతకు మించి ఆయన ఉన్నతమైన శైలి కలిగిన వ్యక్తి, నిస్సారమైన భావజాలం, పిడి వాదాలకు లొంగని, లోతైన ఆలోచనలుగల గొప్ప సామాజిక తత్వవేత్త. ఆయన ఒక గొప్ప దేశ భక్తుడు, జాతీయవాది. కుల, మతాల విబేధాలతో విభజితమైన భారత సమాజ సంక్షేమం పట్ల ఆయనకు గల నిబద్ధత పైన ఉదహరించిన ఉద్ధరణలో మాదిరిగా ఆయన రచనలు, ప్రసంగాలన్నిటిలోను కళ్ళకు కట్టినట్లు స్పష్టంగా కనిపిస్తుంది. జీవన గమనంలోని వివిధ పై విధ్యాలను సంక్లిష్టతలను అదిమన ముందు ఆవిష్కరింపచేస్తాయి.

ఆర్థిక, విత్త పరమైన విషయాలపై డాక్టర్ అంబేద్కర్ అభిప్రాయాలను, ఆలోచనలను సమగ్రంగా ఒక సంఘటిత రూపంలో అందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది అని చాలా కాలంగా భావించడం జరిగింది ఆ అవసరాన్ని ఈ సంపుటం తీరుస్తుంది. అంతేకాకుండా సమకాలీన చారిత్రక ఔచిత్యం కలిగిన విషయాలకు ఈ సంపుటం ఒక ఆధారం అవుతుంది. ఈ సంపుటం ప్రచురణ సామాన్యులతోపాటు, పరిశోధకులకు కూడా ప్రయోజనకారి కాగలదని మేము ఆశిస్తున్నాం.

**కమల్ కిషోన్ కదమ్**
(మహారాష్ట్ర విద్యాశాఖా మంత్రి)
(ఆంగ్ల సంపుటం నుండి)

# విషయ సూచిక


| | | | పేజి |
|---|---|---|---|
| ముందు మాట | డా॥ యన్. గోపి | ..... | vii |
| పరిచయం | కమల్ కిషోర్ కదమ్ | ..... | xi |

**1వ గ్రంథం**

| | | | |
|---|---|---|---|
| | ఈస్టిండియా కంపెనీ పరిపాలన, ఆర్థిక విధానం | ..... | 3 |

**2వ గ్రంథం**

| | | | |
|---|---|---|---|
| | బ్రిటిష్ ఇండియలో రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థ పరిణామం | ..... | 51 |
| | రాయల్ ఎకనమిక్ సొసైటీ జర్నల్, లండన్, లో సమీక్ష | ..... | 322 |

**3వ గ్రంథం**

| | | | |
|---|---|---|---|
| | రూపాయి సమస్య | ..... | 327 |

**4వ గ్రంథం**

| | | | |
|---|---|---|---|
| | వివిధ వ్యాసాలు | ..... | 641 |
| 1. | సాక్ష్యపు స్టేట్‌మెంటు | ..... | 645 |
| 2. | కమీషన్ వారు భారతదేశానికి చెందిన సాక్ష్యులందరికీ అందించిన మెమొరాండం ప్రతి | ..... | 655 |
| 3. | సాక్ష్యం | ..... | 657 |
| 4. | భారత కరెన్సీకి సంబంధించిన ప్రస్తుత సమస్య - I | ..... | 695 |
| 5. | భారత కరెన్సీకి సంబంధించిన ప్రస్తుత సమస్య - II | ..... | 702 |

**సమీక్షలు**

| | | | |
|---|---|---|---|
| 6. | కరెన్సీ - మారకం | ..... | 709 |
| 7. | 1926, పన్ను విధింపు విధానాల పరిశీలనా సంఘం నివేదికపై సమీక్ష | ..... | 715 |

**ఉపోద్ఘాతాలు**

| | | | |
|---|---|---|---|
| 8. | వస్తు మార్పిడి | ..... | 718 |
| 9. | భారతదేశం - సాంఘిక భీమా | ..... | 719 |

డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్
రచనలు - ప్రసంగాలు
సంపుటం - 6

# అరాచక నియమాలు

మన సామాజిక, ఆర్థిక లక్ష్యాలను సాధించడానికి మనం వీలైనంత త్వరగా రాజ్యాంగ బద్ధమైన పద్ధతులను అవలంభించాలి. అంటే, దాని అర్థం, శాసనోల్లంఘన, సహాయ నిరాకరణ, సత్యాగ్రహ పద్ధతులను మనం తప్పని సరిగా విడనాడాలి. సామాజిక ఆర్థిక లక్ష్యాలను సాధించడానికి రాజ్యాంగ బద్ధమైన వద్ధతులను అవలంభించడానికి మార్గం లేనప్పుడు వాటిని సాధించడానికి రాజ్యాంగ విరుద్ధమైన పద్ధతులను అవలంభించడంలో కొంత ఔచిత్యం ఉంటుంది. కాని, రాజ్యాంగ బద్ధమైన పద్ధతులను అవలంభించడానికి అవకాశం ఉన్నప్పుడు కూడా రాజ్యాంగ విరుద్ధమైన వద్ధతులను అవలంభించడంలో ఎటువంటి ఔచిత్యం లేదు. ఈ రాజ్యాంగ విరుద్ధమైన పద్ధతులు అరాచక నియమాలే అవుతాయి తప్ప మరింకేం కాదు. మనం వీటిని ఎంత త్వరగా విడనాడితే మనకు అంత మంచిది.

1949 నవంబర్ 25న రాజ్యాంగ సభలో
డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్

# 1వ గ్రంథం

# ఈస్టిండియా కంపెనీ పరిపాలన - ఆర్థిక విధానం


రచన

భీంరావ్ ఆర్. అంబేద్కర్


మాస్టర్ ఆఫ్ ఆర్ట్స్ డిగ్రీ కోర్సులో సమర్పించిన పత్రం

1915, మే 15

# ఈస్టిండియా కంపెనీ
# పరిపాలన ఆర్థిక విధానం

ఈ సిద్ధాంత వ్యాసం ప్రతిని అమెరికా సంయుక్త రాష్ట్రాల లోని వాషింగ్టన్ విశ్వవిద్యాలయ చరిత్ర విభాగానికి చెందిన డాక్టర్ ఫ్రాంక్ ఏఫ్. కాన్ లాన్ కొలంబియా విశ్వవిద్యాలయం నుంచి సేకరించి, నాగపూర్‌లోని డాక్టర్ అంబేద్కర్ పరిశోధనా సంస్థకు చెందిన శ్రీ వసంత మూన్‌కు 1979లో అందించారు.

తమ స్వాధీనంలో ఉన్న ఈ అముద్రిత సిద్ధాంత వ్యాసాన్ని ప్రచురించడానికి అనుమతి నిచ్చిన కొలంబియా విశ్వవిద్యాలయం వారికి డాక్టర్ కొన్‌లాన్ ఉదారత్వానికి, ఈ పత్రాన్ని మహారాష్ట్ర ప్రభుత్వానికి అందుబాటులోకి తెచ్చి, దాని ముద్రణలో సహాయపడిన నాగపూర్‌లోని డాక్టర్ అంబేద్కర్ పరిశోధనా సంస్థకు కృతజ్ఞతలు

సంపాదకులు
(ఆంగ్ల సంపుటం)

# I

# ఈస్టిండియా కంపెనీ పరిపాలన, ఆర్థికవిధానం

ఈస్టిండియా కంపెనీకి సంబంధించిన చరిత్ర పరిణామంలోకి వెళ్ళకుండా, దాని పరిపాలనను సౌకర్యార్థం ఇలా వివరించవచ్చును.

## I. యజమానుల కోర్ట్ (The Court of Proprietors)

ఇందులో "ఈస్టిండియా కంపెనీలో నియమిత సంఖ్యలో వాటాలు కలిగి ఉన్నవారు తమ ప్రతినిధులను (24 మంది) బాలెట్ పద్ధతిలో ఎన్నుకుంటారు. ఈ ఎన్నుకోబడిన ప్రతినిధులు కంపెనీ ప్రణాళికను నిర్ధారించటానికీ, ఇండియా, ఇంగ్లాండు దేశాలకు లాభదాయకాలైన నిర్ణయాలు తీసుకోటానికీ అమలు చేయటానికీ యాజమాన్యాధికారాలు కలిగి ఉంటారు. అయితే ఈ అధికారాలు సంక్రమించబడినవారు కట్టుబాటుకూ బద్ధులై ఉంటారు."

ఈ కోర్టులో సభ్యుడు కావటానికి, ఓటు చేయగలగటానికి ఈ క్రింది అర్హతలుండాలి.

£ 500 విలువగల వాటాలుండేవారికి యాజమానుల కోర్టులో స్థానం.

£ 1000 - ఒక ఓటు హక్కు

£ 3000 - రెండు ఓట్లు

£ 6000 - మూడు ఓట్లు

£ 10,000 నుంచి £ 1,00,000 వరకు ఇంకా ఎక్కువ - నాలుగు ఓట్లు

ఇదే గాక ఓటింగుకు ముందు కనీసం ఒక సంవత్సరకాలం నుంచి వాటాలు కలిగి ఉండాలి. ఒకరికి బదులు ఒకరు ఓటువేయరాదు. మైనర్‌లకు ఓటు హక్కు లేదు. హౌస్ ఆఫ్ లార్డ్స్, హౌస్ ఆఫ్ కామన్స్ సభ్యులు, స్త్రీలు, మతాధికారులు ప్రభుత్వం ప్రయివేటు యంత్రాంగంలో వున్న పౌర సైన్యాధికారులు ఓటర్లు కావచ్చును.

కోర్టు సమావేశాలు త్రైమాసిక వ్యవధిలో - మార్చి, జూన్, సెప్టెంబరు, డిసెంబరు - జరుగుతాయి.

కనీసం తొమ్మిది మంది వాటాదారులు కోరినట్లయితే ప్రత్యేక సమావేశం జరుపుకోవచ్చు.

ఈ సమావేశాలకు అధ్యక్షత వహించిన స్పీకర్ దానికి పదవి రీత్యా అధ్యక్షుడు. కోర్టు మంజూరుకు కావలసిన తీర్మానాలను ఆయన ప్రవేశపెడతాడు. కంపెనీ లావాదేవీల పద్దులను సభ్యుల ముందు ఉంచుతాడు.

**కోర్టుకు ఈ కింది అధికారాలు ఉండేవి.**

1. యోగ్యులైన సభ్యులను ఎన్నుకొని వారితో డైరెక్టర్ల కోర్టుని ఏర్పాటు చేయటం.
2. కంపెనీ మూలధనపు షేర్లమొద, పార్లమెంటరీ నిబంధనలకు లోబడి, డివిడెండ్లను ప్రకటించటం
3. ఈస్టిండియా కంపెనీ సక్రమ పాలనకు భంగం కలిగించే ఉప-నిబంధనావళిని మార్చడం, ఉపసంహరించడం, ప్రత్యామ్నాయాల్ని తయారుచేయడం. అయితే ఈ నిబంధనలు పార్లమెంటు చట్టాలను నిరోధించేవిగా ఉండకూడదు.
4. సాధారణంగా జీతంలోను, ఫించనులోను సంవత్సరానికి రెండువందల పౌనులకు మించిన పెరుగుదలను నియంత్రించడం, లేదా ఆరువందల పౌండ్లను మించిన గ్రాట్యుటీ పెరుగుదలను నియంత్రించడం.
5. మంచి సేవలకు ఆర్థిక రూపంలో బహుమానాలను ఇవ్వడం.

## II డైరెక్టర్ల కోర్టు (The Court of Directors)

డైరక్టర్ల కోర్టులో 24మంది సభ్యులు ఉంటారు. ఓటుకు అర్హులైన యజమానులచేత డైరెక్టర్‌లు ఎన్నుకోబడతారు.

**డైరక్టర్ల కోర్టుకి కావలసిన అభ్యర్థుల అర్హతలు ఇవి -**

1. అభ్యర్థి గ్రేట్ బ్రిటన్ పాలనలో వున్న స్వదేశీయుడైనా, పౌరసత్వం పొందిన వ్యక్తి అయినా కావచ్చు.
2. £ 2000 విలువగలిగిన షేర్ల వాటాదారై ఉండాలి. (కాల నియమితివే కూడా)
3. బ్యాంక్ ఆఫ్ ఇంగ్లండ్ డైరెక్టర్‌గా ఉండకూడదు.
4. కోర్టులో అధికారం చేపట్టిన తర్వాత రెండేళ్ళపాటు ఇంగ్లండ్‌లో నివసించాలి.
5. డైరెక్టర్ల కోర్టుకు ఎన్నికలు జరిగే తేదీకి ముందు రెండు సంవత్సరాలలో, నౌకావిభాగంలో ఉద్యోగి అయి ఉండకూడదు.

6. తాను గాని మరో ఇతర వ్యక్తి గాని డైరెక్టర్‌గా ఎన్నిక గావటానికి ప్రత్యక్షంగా కానీ పరోక్షంగా కాని ఏ కారణం వల్లనైనా గాని ఓటును సంపాదించే ప్రయత్నం చేయకూడదు.

7. అతని ప్రమాణ స్వీకారంలో ఈ క్రింది అంశాలు ఉండాలి.

(అ) సొంత వ్యాపారం చేయననీ,

(ఆ) వ్యక్తిగా తప్ప కంపెనీతో ఇతర లావాదేవీలు కలిగి ఉండనని,

(ఇ) ప్రభుత్వం నుంచి ఆదాయం వచ్చే ఎలాంటి పదవిని గాని, హోదాను గాని చేపట్టనని

వివిధ బాధ్యతలను నెరవేర్చడానికి గాను కోర్టును వివిధ కమిటీల కింద విభజించి వాటికి పని అప్పగించారు. ఆ కమిటీలు ఇవి.

1. రహస్య కమిటి
2. ఉత్తర ప్రత్యుత్తరాల కమిటి
3. కోశాగార కమిటి
4. గవర్నమెంట్ ట్రూప్స్, స్టోర్ల కమిటి
5. చట్టవ్యవహారాల కమిటి
6. సైనిక వ్యవహారాల కమిటి
7. జమా ఖర్చుల కమిటి
8. కొనుగోలు కమిటి
9. గోదాముల కమిటి
10. ఇండియా హౌస్ కమిటి
11. షిప్పింగ్ కమిటి
12. ప్రైవేట్ వర్తక కమిటి
13. పౌర కళాశాల
14. సైనిక కళాశాల

గుమాస్తాలు, కేడెట్లు, అసిస్టెంట్ సర్జన్లు మొదలైన ఉద్యోగులను డైరక్టరులే నియమించేవారు. సివిల్ మిలిటరీ ఉద్యోగులను ఆ రెండు కళాశాలల పట్టభద్రుల నుంచి చేర్చుకోవడం జరిగేది. కంపెనీ ఆదాయానికి ఇది భారంగానే ఉండేది.

## III. భారతదేశ వ్యవహారాలకు కమిషనరుల బోర్డు (నియంత్రణ బోర్డు):

**బోర్డు అధికారాలు ఈ విధంగా ఉండేవి.**

1. "ఈస్ట్ ఇండీస్‌కు చెందిన అన్ని బ్రిటిష్ స్థావరాలమీదా, యునైటెడ్ కంపెనీ వర్తకుల (United Company of merchants) వ్యవహారాల మీదా పర్యవేక్షణ, నియంత్రణ"

2. "ఈస్ట్ ఇండీస్‌లోని బ్రిటిష్ ప్రాదేశిక స్థావరాలకు చెందిన ఆదాయాలను, పౌర, సైనిక ప్రభుత్వానికి సంబంధించిన అన్ని చర్యలనూ, వ్యవహారాలను సంబంధాలను నియంత్రించడం, నిర్దేశించడం, పర్యవేక్షించడం"

సదరు బోర్డు సభ్యులందరూ, అన్ని సమయ సందర్భాలలోను యునైటెడ్ కంపెనీకి చెందిన దస్తావేజులు, రికార్డులూ చూడటానికీ, కావలసినప్పుడు వాటి నకళ్ళు తీసుకోటానికి అధికారం ఉంది. సివిల్, మిలిటరీ ప్రభుత్వానికి చెందిన లేదా ఈస్ట్ ఇండీస్‌లోని బ్రిటిష్ ప్రాదేశిక స్థావరాల కోర్టు డైరెక్టర్‌లకు ఆదాయాలకు చెందిన తీర్మానాల, ఆజ్ఞల కాపీలను అన్ని యజమానుల కంపెనీకి చెందిన సాధారణ ప్రత్యేక కోర్టుల కార్య వ్యవహార పత్రాలను అందజేయాలి. అయితే ఆయా కోర్టులు నిర్వహించిన ఎనిమిది రోజుల లోపల వీటిని అందజేయవలసి ఉండేది. ఈస్ట్‌ఇండీస్ ఉద్యోగులు ఎవరి నుంచి అయినా డైరెక్టర్‌లు అందుకున్న ఉత్తర ప్రత్యుత్తరాలకు నకళ్ళను వెంట వెంటనే అందిస్తుండేవారు. కోర్టు డైరెక్టర్‌లు ఆదేశాలను పాటించే విధేయతను కనబరచవలసి వచ్చేది.

ఈస్టిండీస్‌లోని బ్రిటిష్ ప్రాదేశిక స్థావరాల ఆదాయాలను, పౌర సైనిక ప్రభుత్వానికి సంబంధించిన బోర్డు ఆయా సందర్భాలలో అందుకున్న ఆదేశాలను నిర్దేశాలను విధిగా పాటించవలసి ఉండేది.

ఎప్పుడైనా డైరెక్టర్ల కోర్టు ఏ విషయం మీద నైనా బోర్డుకు పంపవలసిన ఉత్తరాలను, కోరిన పధ్నాలుగు రోజుల లోపల పంపడంలో నిర్లక్ష్యం చేసినట్లయితే బోర్డు ముందు చెప్పిన ఈస్ట్ ఇండీస్ స్థావరాలకు, బ్రిటిష్ ప్రదేశాలకు సంబంధించినవి. ఆదేశాలనైనా ఏ సూచనలనైనా తయారుచేయడానికి డైరెక్టర్‌లకు పంపడానికి - ముందు చెప్పినట్లుగా కోర్టు డైరెక్టరులు పంపవలసిన నకలు ప్రతులకోసం ఎదురు చూడకుండానే - చట్టబద్ధమైన అధికారం ఉంది. డైరెక్టర్లు భారతదేశంలోని ఆయా ప్రభుత్వాలకు పరగణాలకు నివేదికలను వారికి అనుదినక్రమాన్ని అనుసరించి అందజేయవచ్చు. అయితే బోర్డుకు డైరెక్టర్‌లు ఆ ఆదేశాలను సూచనలను గురించి ఏమైనా విజ్ఞాపన చేసుకొంటే ఆ విజ్ఞాపనను పురస్కరించుకొని బోర్డు మార్పులు చేర్పులు చేయవచ్చు. ఇట్లా చేసిన మార్పులను డైరెక్టర్ల కోర్టు తప్పనిసరిగా ఆమోదించవలసి ఉంటుంది.

విధులను నిర్వహించడానికి నియంత్రణ బోర్డులో (The Board of Control) ఆరు భాగాలున్నవి.

1. జమ- ఖర్చు
2. ఆదాయం
3. న్యాయశాఖ
4. సైనిక
5. రహస్య, రాజకీయ
6. విదేశీ, పౌర - విభాగాలు

**భారతదేశంలో స్థానిక పరిపాలన ఈ విధంగా ఉండేది.**

దేశాన్ని బెంగాల్, మద్రాసు, బొంబాయి ప్రెసిడెన్సీలు (Presidency)గా విభజించి ప్రభుత్వం, బెంగాల్ ఫోర్టు విలియం (Fort William), మద్రాసులో ఫోర్ట్ సెయింట్ జార్జ్, (Fort St. George) బొంబాయి పట్టణాలు ముఖ్యపట్టణాలుగా ఉండేవి. మొదట్లో భారతదేశపు సర్వోన్నత స్థానిక పరిపాలన ఈ మూడు ఫ్రభుత్వాల మధ్య విభజితమైంది. ప్రతి ప్రెసిడెన్సీకి సమానహోదా ఉండేది. కేంద్రీకరణ చెసే ఉద్దేశంతో భారతదేశపు సర్వోన్నత స్థానిక పరిపాలన బెంగాల్‌లోని విలియమ్ గవర్నర్ అధీనంలో ఉంచారు. ఇతర ఇద్దరు గవర్నరులు బెంగాలు గవర్నరుకు లోబడి వ్యవహరించాలి. బెంగాలు గవర్నరును భారతదేశపు గవర్నరు జనరల్‌గా వ్యవహరించేవారు. గవర్నర్ జనరల్‌ను బ్రిటిష్‌రాజుగారి ఆమోదంతో డైరెక్టర్ల కోర్టు నియమించేది. నలుగురు సభ్యులున్న ఒక సంఘం గవర్నర్ జనరల్‌కు సలహాసంఘంగా వ్యవహరించేది. ముగ్గురు తప్పనిసరిగా పది సంవత్సరాలు భారతదేశంలో అనుభవం గల కంపెనీ ఉద్యోగులై ఉండాలి. నాలుగో వ్యక్తి కంపెనీ ఉద్యోగి అయి ఉండకూడదు. భారతదేశంలోని సైనికదళాలకు చీఫ్ కమాండర్ గవర్నర్ - జనరల్ కార్యాలయములో పదవిరీత్యా ఒక గౌరవసభ్యుడిగా ఉండేవాడు. 1853లో ఐదుగురు సభ్యులున్న సుప్రీం కౌన్సిల్‌ను ఆరుగురు శాసన సభ్యులతో విస్తరించడం జరిగింది. సభలో కూర్చోడానికి, చట్టాలు, నిబంధనలు చేసే తీర్మానాలపై ఓటు చేయడానికి మాత్రమే ఈ శాసనసభ్యులకు అధికారం ఉండేది. ఈ ఆరుగురిలో నలుగురు శాసన సభ్యులు బొంబాయి, మద్రాసు, బెంగాల్, వాయువ్య పరగణా ప్రెసిడెన్సీలకు చెందిన సివిల్ అధికారులై ఉండాలి. మిగతా ఇద్దరిలో ఒకరు చీఫ్ జస్టిస్, మరొకరు కలకత్తా సుప్రీంకోర్టు జడ్జి. పదకొండుమంది సభ్యులున్న కౌన్సిల్‌లో విక్టోరియా ఛాప్టర్ 95లోని 16, 17 స్టాట్యూట్‌లోని 22వ సెక్షను ప్రకారం మరో ఇద్దరిని చేర్చుకోడానికి గవర్నర్-జనరల్‌కు అధికారం ఇచ్చారు. అయితే సిపాయిల తిరుగుబాటు కాలం వరకు ఎవరూ ఈ అధికారాన్ని వినియోగించుకోలేదు.

ఆ విధంగా భారతదేశపు సుప్రీం కౌన్సిల్‌లో ప్రభుత్వ విధుల నిర్వహణకోసం గవర్నర్-జనరల్, చీఫ్ కమాండర్‌ను కలుపుకుని ఆరుగురు సభ్యులు ఉండాలి. శాసనసభ నిమిత్తం పన్నెండుమంది ఉండాలి. సమావేశం కావటానికి కనీస సంఖ్య ఏడుగురు.

గవర్నర్-జనరల్ అధికారం దాదాపు నిరంకుశ సార్వభౌమాధికారం వలె ఉండేది. కౌన్సిల్‌లో అన్ని చట్టాలనూ వ్యతిరేకించే అధికారం మాత్రమే కాక కౌన్సిల్‌ను స్వతంత్రంగా నడిపే అధికారం కూడ ఆయనకు ఉండేది. స్వదేశ సంస్థానాలకు రెసిడెంట్లను, క్రమపరచని (Non-reguted) పరగణాలలో కమిషనర్‌ల వంటి అన్ని 'రాజకీయ' నియామకాలను ఆయనే చేసేవాడు. బెంగాలు వాయువ్య లెఫ్టినెంట్ గవర్నర్లను కింది కోర్టుల జడ్జిలను ఆయన నియమించేవారు. ఆయనకు బెంగాల్, వాయువ్యపరగణాల సైనిక సంరక్షకత్వం ఉండేది.

ఈ నాలుగు సబార్డినేట్ ప్రభుత్వాల పరిధిలో చేరని అన్ని జిల్లాలు కూడా నేరుగా "గవర్నర్-జనరల్-ఇన్ కౌన్సిల్" (Governor General in Council) అధికార పరిధిలో ఉండేవి. సంధి షరతుల ద్వారా సంక్రమించిన స్వదేశ సంస్థానాల మీద కూడా ఈయన అధికారాలను నిర్వర్తించేవాడు. గవర్నర్-జనరల్ కార్యాలయ సిబ్బంది నాలుగు విభాగాలుగా విభజించబడి ఉండేది.

**ప్రతి శాఖకు ఒక కార్యదర్శి ఉండేవాడు. ఆ శాఖలు**

1. విదేశాంగ శాఖ (విదేశీ అంటే స్వదేశీ సంస్థానాలకు సంబంధంలో)
2. దేశీయాంగ శాఖ - న్యాయ, ఆదాయ ఉత్తర ప్రత్యుత్తరాలు
3. ఆర్థిక శాఖ
4. సైనిక శాఖ

రాజకీయ, ఆర్థిక కార్యదర్శులకు రహస్య విభాగాలుండేవి రహస్య ఉత్తర ప్రత్యుత్తరాలు వాటి ద్వారా కొనసాగేవి.

మద్రాసు, బొంబాయి అధీన (Subordinate) ప్రభుత్వాల పాలన ఈ విధంగా ఉండేది. ప్రతి ప్రభుత్వానికీ ఒక గవర్నర్, ముగ్గురు సభ్యుల (చీఫ్ కమాండర్ కలుపుకొని) కౌన్సిల్ ఉండేది. గవర్నర్‌లను, కౌన్సిల్‌ను డైరెక్టర్ల కోర్టు నియమించేది. బెంగాల్, వాయువ్య పరగణాలు ప్రతి ఒక దానినీ గవర్నర్ జనరల్ నియమించిన లెఫ్టినెంట్ గవర్నర్‌లు పరిపాలించేవారు. అధీన ప్రభుత్వాలకు చట్టాలను రూపొందించే అధికారం కాని, కొత్త కార్యాలయాన్ని ఏర్పాటు చేసే అధికారం కాని ఉండేది కాదు. అంతేకాక ఏ జీతాన్ని గాని, గ్రాట్యుటీని గాని, అలవెన్సును గాని భారతదేశపు "గవర్నర్-జనరల్ - ఇన్ - కౌన్సిల్" అనుమతి లేకుండా మంజూరు చేసే అధికారం ఉండేది కాదు. ఈ అతి కఠినత చట్టప్రకారం కోరదగినదే అయినా అంత కఠినంగా పాటించే ఆచారం ఉండేది కాదు. చిన్న చిన్న విషయాలలో గవర్నర్ స్వతంత్రించి నిర్ణయం తీసుకున్నా, మూడునెలలకోసారి నివేదికను పై అధికారులకు సమర్పించడం జరిగేది. బొంబాయి, మద్రాసు ప్రభుత్వాలు నేరుగా డైరెక్టర్ల కోర్టుతో ఉత్తరప్రత్యుత్తరాలు నిర్వహించేవి వాటి కార్య వ్యవహారాల సారాంశాన్ని కోర్టుకు, భారత ప్రభుత్వానికి పంపేవి. భారతదేశ ప్రభుత్వ సాధనాలు పౌర (ఒడంబడిక ఉన్న, ఒడంబడిక లేని), సైనిక, నావిక, క్రైస్తవ మతానికి చెందిన ఉద్యోగాలు (Ecclesiastical Service) సర్వీసులుగా పరిగణించడం జరిగేది. రెవెన్యూ వసూలును న్యాయపరిపాలనను సివిల్ సర్వీసుకు అప్పగించటం జరిగేది.

పౌర, సైనిక ఉద్యోగాలలో చేర్చుకోడానికి గాను ఇంగ్లాండ్‌లో ఈస్టిండియా కంపెనీ రెండు కళాశాలలను నిర్వహించేది.

1. హేయిల్ బర్గ్ కాలేజీ (Haileburg college)

2. ఆడిస్ కోంబే అకాడమీ (Adis Combe Academy)

ప్రతి విద్యార్థికి శిక్షణ నివ్వడానికి కంపెనీకి సుమారు £ 96 పౌనులు ఖర్చు అయ్యేది.

మొత్తం రెవెన్యూనంతా భారతదేశపు సర్వసత్తాక ప్రభుత్వం (Supreme Government) పేరు మీద వసూలు చేస్తూ, కేంద్ర ద్రవ్యకోశం అదుపాజ్ఞల్లో ఉండేది. స్థానిక ద్రవ్యకోశ, స్వతంత్ర ప్రతిపత్తి ఏ మాత్రం ఉండేది కాదు. ఒక పరగణాలోని లోటు మరో పరగణాలోని మిగులుతో పూడ్చడం జరిగేది. మొత్తం భారతదేశం రెవెన్యూను ఒక పరగణాలోని యుద్ధం కోసం అయిన అప్పులను తీర్చడానికి ఉపయోగించేవారు. ఒక ముక్కలో చెప్పాలంటే ఆర్థిక విషయాలు పరిపాలన విషయాలు రెండూ కూడా ప్రాచీన కాలంలోని ఫ్రాన్స్ దేశంలో లాగా పూర్తిగా కేంద్రీకృతమై ఉండేవి.

పరిపాలనా విధానంలో మౌలికగుణాలివి. దీని విమర్శను తర్వాతి అధ్యాయంలో చర్చిద్దాము.

పశ్చిమ యూరోప్ ఎట్లా ఎందుకు భారతదేశాధికారాన్ని చేబట్టటానికి చచ్చేటంతగా పెనుగులాడిందో ఆఖరి అధ్యాయం స్పష్టం చేస్తుంది. విభిన్న దేశాల విభిన్న నాయకులు నడిపిన సేనలను అనుసరించటం చూశాం. సామాన్య ప్రజలకు అంతిమ నిర్ణయంలో ఏమీ పాలు ఉండేది కాదు. కామాలు (cama), ఆల్ బెకరిక్‌లు (Albuquerques), బుస్సీలు (Bussey's), లాలీలు (Lallys), క్లైవ్‌లు మార్కోమ్‌లు ఎటువంటివారంటే షేక్స్పియర్ మహాకవి నాటకంలో మాక్బెతను భయభ్రాంతితో అదరగొట్టిన సరస్సులూ, ఒడ్డులూ భూతాలూను.

# II

ఈ అధ్యాయంలో మనం ఈస్టిండియా కంపెనీ, వాణిజ్య సంబంధం నుంచి రాజకీయ సర్వసత్తాకశక్తిగా రూపుదిద్దుకున్న విషయానికి విస్తరించుకుందాం.

ఈస్టిండియా కంపెనీ భారతదేశం మీద తన సర్వాధిపత్యాన్ని నెలకొల్పిందనే వాస్తవాన్ని మనం వెనకటి చర్చల ద్వారా నిర్ధారణ చేసుకోవచ్చు. వివిధ పరగణాలలో (provinces) పాదం మోపే సావకాశం సంపాదించి అనతికాలంలో మొత్తం ద్వీపకల్పాని కంతటికీ తన పాలనను విస్తరింపజేయడమే బ్రిటీష్ ప్రభుత్వపాలనను భారతదేశంలో సుస్థిరం చేసింది. మరో మాటలో చెప్పాలంటే అప్పట్నించి అధికారం హస్తగతం చేసుకొని పరిపాలన వాణిజ్యాలు ఉమ్మడిగా నిర్వర్తించారు.

ఈ ఉమ్మడిచర్య ఫలితంగా భారతదేశంలో ఈస్టిండియా కంపెనీ ఆర్థిక పాలన (fiscal administration) ఒక చిక్కు వ్యవహారంగా ఉండేది. వాణిజ్య, రెవెన్యూ ఆదాయాలను వాటి వాటి ప్రత్యేకతలను నిలిపే ప్రయత్నం చేయకుండా కలిపి వేయడం జరిగింది. కాబట్టి ఏ ఆర్థిక విద్యార్థి అయినా 1814వ సంవత్సరాంతం వరకు గల మొత్తం కాలాన్ని దాటివేయవలసిన పరిస్థితి ఏర్పడింది. అందుకే అప్పటినుంచి కంపెనీ ఆర్థిక వాణిజ్య పద్దులకు దేనికది వేరుగా పార్లమెంటు ఒక శాసనాన్ని రూపొందించింది. ఇక ఈ జాగ్రత్తతో రెవెన్యూ ప్రధాన పద్దులను పరిశీలిద్దాం.

## 1. భూమిశిస్తు:

దేశంలోని కొన్ని ప్రాంతాల్లో పారిశ్రామికీకరణ చాలా ముందుగానే జరిగినప్పటికీ, మొత్తంగా చూసినపుడు దేశాన్ని వ్యావసాయిక దేశంగానే వర్గీకరించవలసి ఉంటుంది. గతకాలంలో మాదిరిగా ఈనాటి భూమిశిస్తులో ఎక్కువ భాగం రాబడికి ఆధారం.

తప్పో ఒప్పో ఏదైతేనేం బ్రిటిష్ ప్రభుత్వం రెండు భూస్వామ్య విధానాల్ని అమలుపర్చారు. ఒకటి ప్రభుత్వమే ఒక భూస్వామి. దానికి తోడు వ్యక్తులుగా కొందరు భూస్వాములు. ఈ విధానానికి అనుగుణంగానే భూమిశిస్తుపద్ధతిని క్రమబద్ధం చేసింది.

భారతదేశంలో విభిన్న భూమిశిస్తు విధానాలు ఉన్నాయి. వాటిని పార్లమెంటరీ జ్ఞాపిక (బ్లూ బుక్) (Blue Boook) భాషలో వివరిస్తేనే బాగుంటుంది.

## I. కార్నవాలీస్ జమీందారీ సెటిల్‌మెంట్ :

ఈ విధానపు విస్పష్ట ప్రయోజనం వసూలు సౌకర్యం - ప్రభుత్వాధికారులే ఒక్కొక్కరి దగ్గరికి పోయి శిస్తులు వసూలు చేయటం కన్నా కొద్దిమంది జమీందారుల నుండి, చెల్లింపుదారుల నుండి విశాలమైన జిల్లాలో డబ్బు రాబట్టడం సులభతరం. ప్రయోజనకరమైనదీ, నిశ్చితమైనదీ; (1831c. 3339). భూమిశిస్తు విధానం మొదలైన తీరు ఇది:

ఈస్టిండియా కంపెనీకి బెంగాల్, బీహార్, ఒరిస్సా దివానీల భూమిశిస్తు ఆదాయాలు సంక్రమించినపుడు భూమి స్వాధీనహక్కు, హక్కు భుక్తవిధానం ప్రారంభమైంది. ఈ సందర్భంగా కంపెనీవారు ఒక విషయాన్ని గమనించారు. మహమ్మదీయ ప్రభుత్వపాలనలో మధ్యవర్తులైన అధికారులు (సుబేదారులు), జమీందారులు, తాలూకుదారులు లాంటి వివిధ రకాల పేర్లతో పెద్ద చిన్న విస్తీర్ణాలు కల ఆజమాయిషీ అధికారాలు కలిగి ఉండేవాళ్ళు. వారు సంవత్సరానికి ఒకసారి శిస్తు మొత్తాన్ని ఒకేసారి కోశానికి జమచేయవలసి ఉండేది.

వీళ్ళలో చాలామంది ఈ నిబంధనల ప్రకారం జిల్లాలను లేదా ఎస్టేట్లను ఆనువంశికంగా నిర్వహించేవారు. (2. of 1831 C. 3114, 3115, 3215). బెంగాలు ఈస్టిండియా కంపెనీ

వశమైన తరువాత విచారిస్తే, అప్పటికి భూమిశిస్తు వసూలుచేసేవారు ఎన్నో దురాచారాలు చేస్తున్నట్లు తెలిసింది. ఈ వ్యవహారం లార్డ్ కార్నవాలిస్‌నూ ఆయన ప్రభుత్వాన్ని కలవరపెట్టింది. వాళ్లు రైతుల, చిన్న వ్యవసాయదారుల రక్షణార్థం ఒక రకమైన బడా భూస్వామి జాతిని సృష్టించడం కంటే ఉత్తమమైన పద్ధతి లేదని భావించారు. ఈ భూస్వాముల వల్ల అధిక ప్రయోజనం కలుగుతుందని ఆశించారు. ఇట్లా ఆశించడానికి ప్రధాన కారణం ఏమంటే ఆ జమీందారులు వాళ్ళకిచ్చిన భూమి మీద శాశ్వత ప్రయోజనాన్ని కలిగి ఉండటమే కాక ఇంగ్లండులో భూస్వామి తన కౌలుదారు శ్రేయస్సు పట్ల ఆసక్తి కలిగి ఉన్నట్లుగానే, వీరు రైతు శ్రేయస్సు పట్ల ఆసక్తి కలిగి ఉంటారు. దీని నుంచి రెండు సత్ఫలితాలు కలుగుతాయని ఆశించడం జరిగింది.

1. దేశంలో భూస్వామ్య అభిజాత్య వర్గ నిర్మాణం.

2. మరీ ముఖ్యంగా జమీందారులలో తాము రైతుల పాలిటి తల్లిదండ్రులమని ఉండే భావన ద్వారా రైతులకు, రక్షణ కల్పించడం (1. of 1831 c. 3136). మొత్తం వ్యవసాయ జనాభాకు రక్షణ కల్పించే దృష్టితోను, ఎంతో సదుద్దేసంతోను, వాళ్ళు వ్యవసాయదారులుగానో లేక అధికారులుగా నియమించబడినవారిగానో, వారసత్వంగా సంక్రమించటం వల్లనో వంశపారంపర్యంగానో లేదా నియుక్తి ద్వారానో అనే విషయాల ప్రసక్తి లేకుండా దేశంలో ఒక భూస్వామ్య వర్గాన్ని సృష్టించడం జరిగింది. తద్వారా ఇంగ్లండులో ఈనాము భూముల పట్టాదారు (holder of fee-simple)కు సంక్రమించినట్లే భూమిపై ఆస్తిహక్కు కల్పించబడింది.

   జమీందారు చెల్లించవలసిన శిస్తు మొత్తాన్ని, అంతకు ముందు కొన్ని సంవత్సరాలు చెల్లింపులను గమనించిన మీదట పన్నును శాశ్వత ప్రాతిపదికన నిర్ణయించడం జరిగింది. ఇట్లా నిర్ణయించిన రెవెన్యూశిస్తు మొత్తాన్ని ఏనాటికీ పెంచరాదని ఒప్పందం జరిగింది. దీన్నే "జమీందారీ లేదా శాశ్వత సెటిల్‌మెంట్" "The Zamindary or Permanent settlement" అనే పేరుతో వ్యవహరించడం జరిగింది.

## II. గ్రామీణ భూమిశిస్తు విధానం:

గ్రామీణ సమాజ వ్యవస్థ ప్రధానంగా ఉత్తర భారతదేశంలో కనబడుతుంది. భూమి మీద శాశ్వత హక్కు పల్లెలో నివసించే మొత్తం ప్రజానీకానిదై ఉండేది. గ్రామ పరిపాలనను ఒక గ్రామపెద్దకు అప్పగించడం జరిగేది. అతడు పల్లెప్రజల చేత ఎన్నుకోబడేవాడు. ప్రజలకే అతని తొలగించే హక్కు ఉండేది. ఈ విధానంలో పల్లె భూములను కొన్ని సందర్భాలలో అదే పల్లెవారికి, మరి కొన్ని సందర్భాలలో పొరుగు పల్లెవారికి కౌలుకు ఇవ్వడం జరిగింది. భూమిలో కొన్ని భాగాలు, కొన్ని హక్కులు బడిపంతుళ్ళు, చాకలి, మంగలి, కమ్మరి, తలారి, కరణం వంటి వివిధ వృత్తి పనివాళ్ళ అధీనంలో ఉండేది.

వీరిలో ప్రతి ఒక్కరికీ పల్లెకు సంబంధించిన కొన్ని గుర్తింపు పొందిన ఖర్చుల నిమిత్తం కొత్త వాళ్ళ ఆతిథ్యవ్యయాల నిమిత్తం కేటాయించిన మొత్తాలలో పాలు హక్కు ఉండేది. (1 of 1830, L 398, 399, 405, 406, 529). ఈ గ్రామీణ జన సముదాయాలు చిన్నపాటి రిపబ్లిక్‌ల లాగా ఉండేవి. వాళ్ళకు కావలసినవి వాళ్ళ దగ్గరే దొరికేవి. విదేశీయులతో సంబంధాలు లేకుండానే చాలా వరకు స్వయం సమృద్ధితో ఉండేవారు. ఒక రాజవంశం తర్వాత మరో రాజవంశం అంతరించి ఒక విప్లవం తర్వాత మరో విప్లవం వచ్చేది. హిందూ, పఠాన్, మొఘల్, మరాఠా, సిఖ్, ఇంగ్లీష్ ఒకరి తర్వాత ఒకరి ప్రభువు లయ్యేవారు. అయినా గ్రామీణ సమాజం అలాగే ఉంటూ ఆపదలు సంభవించినప్పుడు ప్రజలు తమకు తామే ఆయుధాలు ధరించి రక్షించుకునేవారు. (2 of 1832 కామన్స్ కమిటీ, పుట. 29) పల్లెలో పండిన పంటలో ఎంత భాగం ప్రభుత్వానికి చెల్లించేవారో చెప్పడం కష్టం. అధికారులకు యజమానుల కొద్దిపాటి ఆస్తిని గురించి అయినా తెలిసింది చాలా తక్కువ. తమ అనుభవంలో ఉన్న భూమిని గురించి ప్రభుత్వం పరిశీలించడం, తెలుసుకోవడం పల్లె ప్రజల అభీష్టం కాదు; కోరికా కాదు. కనుక తమలో ఎవరైనా తన వంతు శిస్తును కట్టలేకపోయినట్లయితే ఆ విషయాన్ని పల్లె ప్రజలే పరిష్కరించేవారు. వాళ్ళలో ఎవరో ఒకరు ఆ బకాయిని అతనికి బదులుగాచెల్లించడానికి ముందుకు వచ్చేవారు. అయితే ఇవన్నీ తమ వాళ్ళలో తాము సర్దుకునే వ్యక్తిగతమైన ఏర్పాటే. ప్రభుత్వం నుంచి ఏర్పాటైన మొకద్దం (Moceadim)కు ఈ పన్ను అంచనాను బలవంతంగా అమలుపరచడానికి ఏ అధికారమూ లేదు. పల్లెలో ప్రతి వ్యక్తి పన్నుభారం వహించాల్సిందే. లోలోపలి సర్దుబాటు ఏమైనా ఉండే ఉండవచ్చు. ప్రభుత్వం మాత్రం జోక్యం చేసుకోవడం వారి అభిమతం కాదు. పల్లె ప్రజలు తమలో తాము సర్దుబాటు చేసుకొని ప్రతి ఒక్కరూ చెల్లించేలా పరిష్కరించేవారు. విచారణ తర్వాత గ్రామం యొక్క స్తోమత బట్టి చెల్లించవలసిన శిస్తును, ఇంతవరకు చెల్లించింది పోనూ మిగిలిన వంతు; అసలు ఎంత చెల్లించగలుగుతారు అన్న విషయాలు ప్రభుత్వం జోక్యం లేకుండా గ్రామస్థాయిలో నిర్ణయాలు జరిగేవి. (3 of 1830 ఎల్ 401, 402, 404, 528, 583, 584).

## III. రైతువారీ విధానం:

రైత్వారీ అనే ఈ మూడోపద్ధతిలో దేశంలో ని భూములన్నింటి మీద అత్యధికంగా పన్ను విధించడం విశేషం. ప్రతిరైతు తన అధీనంలో ఉన్న భూములకు చెల్లించే శిస్తు సాధారణంగా మారదు. రైతులందరు చెల్లించే శిస్తు మొత్తం సేద్యం చేసిన విస్తీర్ణాన్ని బట్టి మారవచ్చును. రైత్వారీ విధానంలో రైతుల హక్కులను పరిరక్షించబడటం - ఇప్పుడు మనం చూస్తున్న విధంగా ఈ హక్కులను చెదరగొట్టే ప్రతిచర్యను అడ్డుకోవటం జరుగుతుంది. (3- 1831; c-5156) రైత్వారీ విధానంలో తమ తమ హక్కులు రైతులకు తెలిసి వుంటాయి. జమీందారీ విధానంలో ఈ అవకాశం లేదు; రైత్వారీ విధానంలో సాధించిన దాన్ని

జమీందారీ విధానం కూడా సాధించాలని కోరుకుంటుంది. కాని - అన్ని భూముల మీద శిస్తుని వేరు వేరుగా లెక్కలు తేల్చటం లేదు. రైత్వారీ విధానంలో కమతాల నుంచి మొత్తం శిస్తు అంచనా వేస్తారు. పెద్ద భూస్వామి అయినా, చిన్న భూస్వామి అయినా ఒకే ప్రతిపత్తి కలిగి వుంటారు. భూమిని ప్రతి చిన్న భాగాన్ని కొలుస్తారు; శిస్తు ఎంతో తేలుస్తారు. క్రయ విక్రయాలకు సావకాశం కలిగిస్తుంది. ప్రతి కిత్తామాక్రెటులో ఎంతకు పలుకుతున్నది అన్న వివరాలు తెలిపోతాయి. (4-1931c, 4565, 4587, 4568) రైత్వారీ సెటిల్మెంటు అన్ని అంశాలకు వర్తిస్తుంది; పెద్ద పెద్ద భూభాగాలు యజమానుల అధీనంలో ఉంటే, చిన్న రైతుల లెక్కలు విభజించవచ్చు - పెద్ద కమతాలకు కూడా ఇదే వర్తిస్తుంది. చాలా చిన్నవాటికీ వర్తిస్తుంది; లక్షలాది ఎకరాలకు శిస్తు నిర్ణయించవచ్చు; బహు స్వల్పమైన సంఖ్యకు కూడా భూఖామందు తన భూమి మీద ప్రభుత్వానికి చెల్లించాల్సిన పైకాన్ని తేల్చుకుంటాడు. నిర్ణయించిన దానికన్నా తనను పైసా ఎక్కువ అడగబోరన్న ధీమాతో తన వ్యవసాయం చూసుకుంటాడు. భూమిశిస్తు భూమి విలువను బట్టి రైతాంగం వత్తిడిని బట్టి, అదనును బట్టి వేరు వేరు విధాలుగా ఉండొచ్చు. ఒకప్పుడు తక్కువ శిస్తు చెల్లించే తక్కువరకం భూమికి బాగుచేయబడిన తరువాత శిస్తు పెరగవచ్చు. అయినా దానికీ ఒక పరిమితి ఉంది. ఆ పరిమితి దాటిన తర్వాత వ్యవసాయం మీద వచ్చే అయివేజు మొత్తం తనదే. ఇంకా కష్టకాలంలో శిస్తు చెల్లింపుకు.మినహాయింపు ఇచ్చేవారు. (1-1832 CRP-No.) జమీందారీ రైతాంగ విధానంలో భూమి మీద యాజమాన్యం కొద్దిమందికే; అది నామమాత్రమే. కాని రైతాంగ విధానంలో ఎక్కువ సంఖ్యలో నిజమైన హక్కుదారులుంటారు. దీనివల్ల ఎక్కువమందికి రైత్వారీ విధానం ఉపయోగపడుతుంది. జమీందారీ విధానం అల్పసంఖ్యాకులకే పరిమితమై ఉంటుంది. పైగా రైత్వారీ విధానంలో మూలధనము పెరిగే అవకాశం కూడా ఉంది. [2-1831 c, 4577, 4578, 4579].

ఈస్టిండియా కంపెనీ పరిపాలనలో భూమిశిస్తు విధానం ఈ తీరుగా ఉండేది. తరువాత దశలో ఈ విధానం యొక్క విశ్లేషణ చేసుకుందాం.

ఇంకో ముఖ్యమైన రాబడి అంశం నల్లమందు సుంకం (Opium Revenue). భూమి తరువాత ఆదాయం ఇచ్చేది నల్లమందే. ఈ సుంకం రెండు విధాలుగా ఉండేది:-

1. బెంగాలు ప్రభుత్వం నల్లమందు తోటలను పెంచింది. ఆ అమ్మకాల వాటా ద్వారా వచ్చే ఆదాయం;
2. మాల్వాలో పండించే పొగాకు బొంబాయి నుంచి జరిగే ఎగుమతుల మీద వేసిన భారీ పన్నుల ద్వారా.

1799వ సం. VIవ రెగ్యులేషన్ ద్వారా గసాల వ్యవసాయం (poppy cultivation - దీని నుంచే నల్లమందు తీస్తారు) నిషేధించారు. పశ్చిమోత్తర రాష్ట్రాల్లో సెక్షను 21-183వ సం. XLI రెగ్యులేషన్ ద్వారా నిషేధించారు.

ఎంపిక చేసిన కొన్ని జిల్లాల్లో ప్రభుత్వం రైతులతో కొంతభూమిలో గసగసాల పండించేట్లుగా అవగాహన కుదుర్చుకుంటుంది. దానికి ప్రభుత్వం పెట్టుబడి పెడుతుంది. ప్రభుత్వం నిర్ణయించిన ధరకే ప్రభుత్వానికి ఈ నల్లమందుని విక్రయించాలి. 1856లో ఒక్క బెంగాల్‌లోనే ప్రభుత్వానికి రూ.2,767/-, 136/- ఆదాయం నల్లమందు మీద వచ్చింది.

నల్లమందు రవాణాల వల్ల వచ్చే ఆదాయానికి ఒక కథ ఉంది. 1831కి బ్రిటిషువారు సంస్థానాల నుంచి నల్లమందు కొని బ్రిటీషు ప్రతినిధి ద్వారా (Resident) బొంబాయి, కలకత్తా రేవుల నుంచి ఎగుమతి చేసేవారు. (దీని వల్ల ప్రభుత్వానికి గుత్తాధిపత్యం ఉండేది.)

కాని తరువాత పోర్చుగల్ సెటిల్‌మెంటుల్లోకి రహస్య రవాణాను అరికట్టేందుకు గుత్తాధిపత్యం వదిలిపెట్టి బొంబాయికి చేరవేసే రవాణా ఖర్చును రాబట్టడానికి నిర్ణీతరేటుతో "పాసులు" ఇచ్చే పద్ధతి ఏర్పాటు చేశారు. మొట్టమొదట ఈ రేటు 140 పౌండ్ల బరువున్న పెట్టెకు రూ. 175లు ఉండేది. ఈ పద్ధతిలో రాబడి తగ్గటంతో పెట్టకు రూ 125లుగా రేటు తగ్గించారు.

ప్రభుత్వం ఎంతో ఖర్చుపెట్టి సర్వేల చేయించింది. ప్రతి పల్లెలోనూ ఉద్యోగుల నుంచే కాక పల్లె ప్రజల నుండి కూడా అందినంత సహాయాన్ని తీసుకొని సర్వేచేసే అధికారుల సమక్షంలో భూముల్ని పరిశీలింపజేసి భూమి పద్ధతిని గురించి సూక్ష్మంగా లెక్కలు తయారు చేయించింది. (1 of 1831 c 3492)

సింధ్ రాష్ట్రాన్ని గెలుచుకోవటం వల్ల పోర్చుగీసు స్థావరాలలో నల్లమందు అక్రమ రవాణాను అరికట్టడం జరిగింది. ఇంకో దారి నుంచి వ్యాపారం సాగటానికి వీలులేదు. కాబట్టి రవాణా సుంకం ఎక్కువచేస్తే ఆదాయం పెరిగే అవకాశాలున్నవని సరిగ్గానే అంచనా వేయబడింది. కాబట్టి 1843 అక్టోబరులో పెట్టెకు 200 రూ॥ల చొప్పున పెంచడం జరిగింది. 1845లో పెట్టెకు 300 రూ॥ల చొప్పున, 1845లో 400 రూ॥ల చొప్పున పెంచడం జరిగింది.

## III. ఉప్పు పన్ను:

భారతదేశంలో ఉప్పును వేరు వేరు ప్రాంతాలలో వేరు వేరు పద్ధతులలో తయారుచేసేవారు. దేశంలో ప్రభుత్వం వేసే పన్ను ప్రాంతానికో రకంగా ఉండేది.

బెంగాలులో సముద్రం నీటిని మరగబెట్టి ఉప్పును తయారుచేసేవారు. బొంబాయి, మద్రాసు రాష్ట్రాలలో సముద్రపు నీటిని ఎండబెట్టి ఉప్పును తయారుచేసేవారు. పంజాబులో సహజ వనరులైన గనుల నుంచి ఉప్పును తీసేవారు. రాజ్‌పుతానాలో ఉప్పు నీటి చెరువుల నుంచి ఉప్పును తయారుచేసేవారు.

బెంగాలులో కంపెనీకి ఉప్పు మీద గుత్తాధిపత్యం ఉండేది. స్థానిక ప్రజలు ఉప్పును తయారుచేసి ఒడంబడిక చేసుకున్న అతి తక్కువ ధరకే ప్రభుత్వానికి అమ్మేవారు. ప్రభుత్వం ఉప్పును హిడ్‌గెలీ (Hidgeleo), తుమ్‌లోక్ (Tumlook), చిట్టాగాంగ్ (Chitta gong), హిరాకన్ (Hiracan), కటక్ (Cuttack), బాలాసోర్ (Balasore), ఖుర్దా (Khoredah) పట్టణాల్లో ఉన్న ఆరు ఏజెన్సీలలో అసలు ఖర్చులకు తోడుగా, దిగుమతి చేసుకొన్న ఉప్పుమీద విధించే సుంకాన్ని కూడా కలిపిన మొత్తానికి విక్రయం చేశారు. దీనివల్ల ఒక పౌండుకు సుమారు ఒక పెన్నీ చొప్పున వినియోగదారునికి చిల్లరధరలో గిట్టుబాటయ్యేది.

దిగుమతి సుంకానికి సమానంగా ఎక్సైజు పన్నును విధించే విధానం ద్వారా కలకత్తాలో వ్యక్తిగతంగా ఉప్పు తయారుచేసే పద్ధతిని కూడా అనుమతించడం జరిగింది.

అయితే 1836లో హౌస్ ఆఫ్ కామన్‌ల సెలెక్ట్ కమిటీ సిఫారసుల ప్రకారం నిర్ణీతధర విధానాన్నిప్రవేశపెట్టడం జరిగింది. అంతేకాక బహిరంగ/గిడ్డంగులను ఏర్పాటుచేసి అమ్మడం కూడా జరిగింది.

మద్రాసు రాష్ట్రంలో ప్రభుత్వం తరపున ఉప్పును తయారుచేసి, ఆ రాష్ట్రంలోని వినియోగం కోసం అమ్మడం జరిగింది. దిగుమతి చేసుకున్న విదేశీ ఉప్పుమీద పౌండుకు 3 రూ॥ల నుంచి తగ్గించారు. ఈ తగ్గింపు ఉప్పు ఉత్పత్తి ధరకు అమ్మకపు ధరకు మధ్య ఉన్న తేడా వరకు తగ్గింపు చేశారు.

బొంబాయి రాష్ట్రంలో ఉప్పు తయారీకి వ్యక్తులను అనుమతించారు. దిగుమతి చేసుకున్న ఉప్పుమీద ఉండే సుంకానికి సమానమైన ఎక్సయిజు డ్యూటీ వేసి వ్యక్తులకు అప్పగించటం జరిగింది. పంజాబులో ఉప్పును గనుల నుండి త్రవ్వించి గనుల వద్దే అమ్మకాలు జరిపారు.

వాయువ్యరాష్ట్రాలు ఉప్పు పంపిణీ కోసం బెంగాల్ దిగువ రాష్ట్రాల మీద, రాజ్‌పుటానలోని సంభూర్ ఉప్పునీటి సరస్సు మీద పడమటి ప్రాంతాల మీద ఆధారపడేవి. ధర సమానంగా ఉండేటట్లు అన్ని ప్రాంతాల నుండి చేరిన ఉప్పు మీద సుంకాలను విధించేవారు.

## IV. సరిహద్దు సుంకాలు (customs):

ప్రతి పట్టణంలోనూ, ప్రతి రహదారి మీదా రహదారి రుసుం (toll) రూపంలో రవాణాలో ఉన్న సరుకుల మీద రకరకాల సుంకాలు వేసేవారు. అయితే ఆ సుంకాలను బెంగాల్‌లో 1536లో 14వ చట్టం ద్వారా, బొంబాయిలో 1538 నాటి 1వ చట్టం ద్వారా, మద్రాసులో 1844 నాటి 6వ చట్టం ద్వారా రద్దుచేసి, మొత్తం బ్రిటిష్ ఇండియా అంతటా ఒకే రకమైన సుంకం పద్ధతిని నెలకొల్పడం జరిగింది. ఈ దేశం సరిహద్దుల్లోనే రవాణాలో ఉన్న సరుకుల మీద వేసే సుంకాల దుష్పలితాలను గురించి తరువాత చర్చిస్తాం.

**సుంకాల రాబడికి రెండు వనరులు ఉండేవి:**

1. ఉప్పు, నీలిమందు సముద్రం ద్వారా రవాణా జరిగే ఎగుమతుల సుంకాలు
2. స్వదేశీ రాష్ట్రాలు, బ్రిటిష్ రాష్ట్రాల సరిహద్దులు దాటుతున్నప్పుడు విధించే సుంకాలు.

V. ఈస్టిండియా కంపెనీకి ఉప్పు, నల్లమందు సరుకుల మీద గల గుత్తాధిపత్యం ద్వారా వచ్చిన రాబడేకాక, పొగాకు గుత్తాధిపత్యం ద్వారా కూడా రాబడి వచ్చేది.

VI. సారాయి, కల్లు మత్తుద్రవాల అమ్మకం వల్ల వచ్చే రాబడి అబ్కారీ అంటారు. ఎక్కువ పాట పాడిన వ్యక్తికి లైసెన్స్ ఇవ్వడం జరిగేది. తనకు గిట్టుబాయ్యే ధరకు అమ్ముకోడానికి ఒప్పందం ఉండేది. అమ్మేస్థలాన్ని, అమ్మే సమయాన్ని ప్రభుత్వం క్రమబద్ధం చేసేది.

VII. బండ్లమీద, బగ్గీల మీద, కిరాయి వాహనాల మీద వాహనం పన్ను విధించడం.

VIII. వర్గీకృతం కాని పన్నులన్నిటినీ కలిపి శాయిరి (Sayer) పన్నులు (Sayer duties) అనేవారు. దేశంలో వివిధ ప్రాంతాలలో వివిధ పన్నులు ఇందులో ఉండేవి. ఒకసారి స్థానిక రెవెన్యూ అధికారి వసూలు చేసిన అక్రమ వసూళ్ళను ఈ పద్దులో చేర్చడం జరిగింది. మద్రాసులో రవాణా పై వేసే ట్రాన్సిట్ సుంకాలను ఇందులో చేర్చడం జరిగింది. బెంగాలులో యాత్రికుల పన్నును ఈ పద్దు కింద చేర్చడం జరిగింది. దక్కన్ రాష్ట్రాలలో ఈ రెవెన్యూ వనరులను రెండు ప్రధాన పద్దుల కింద విడగొట్టడం జరిగింది. మొదటిదాన్ని మొహటుర్ఫా (Mohturfa) రెండోదాన్ని బలూతా (Nallootax) [రాత ప్రతిలో ఈ పదాన్ని బల్లూబే (ballobeh) అని టైపు చేయడం జరిగింది] అనేవారు. అంగళ్ళమీద, వర్తకం మీద పన్నులు మోహ్‌టుర్ఫా పద్దు కింద ఉండేవి. పల్లెలలో వ్యవసాయదారుల నుంచి వృత్తి పనివాళ్ళు ధాన్యం రూపేణా వసూలుచేసిన సరుకుమీద విధించిన పన్నులు, వాళ్ళ అధీనంలో ఉంచుకున్న ఈనాం భూముల మీద ఉంచుకున్న పన్నులు బలూతా పద్దు కింద ఉండేవి. ఒక సందర్భంలో చెల్లని నాణేలలో కొంత శాతాన్ని శాయిరి పద్దుకింద చేర్చడం జరిగింది.

IX. **స్టాంపుల రూపేణా న్యాయరుసుం (Judicial Fees)**ను రాబట్టడం జరిగేది. న్యాయశాఖ ఖర్చులను స్టాంపుల ద్వారా రాబట్టేవారు. దావా మొత్తాన్ని బట్టి స్టాంపుల ఖర్చులు ఉండేవి.

| | | |
|---|---|---|
| 16 రూ॥ల విలువ వరకు ఉన్న దావాకు | | 1 రూ॥ విలువ స్టాంపు. |
| 16 రూ॥ల నుంచి | 32 రూ॥ల వరకు | 2 " |
| 32 రూ॥ల నుంచి | 64 రూ॥ వరకు | 4 " |

| | | | |
|---|---|---|---|
| 64 రూ॥ల నుంచి | 150 రూ॥ వరకు | 8 | " |
| 150 రూ॥ల నుంచి | 300 రూ॥ వరకు | 16 | " |
| 300 రూ॥ల నుంచి | 800 రూ॥ వరకు | 32 | " |
| 800 రూ॥ల నుంచి | 1600 రూ॥ వరకు | 50 | " |
| 1600 రూ॥ల నుంచి | 5,000 రూ॥ వరకు | 100 | " |
| 5,000 రూ॥ల నుంచి | 10,000 రూ॥ వరకు | 250 | " |
| 10,000 రూ॥ల నుంచి | 25,000 రూ॥ వరకు | 500 | " |
| 25,000 రూ॥ల నుంచి | 50,000 రూ॥ వరకు | 750 | " |
| 50,000 రూ॥ల నుంచి | 1,00,000 రూ॥ వరకు | 1,000 | " |
| 1,00,000 రూ॥ల నుంచి | ఆ పైన రూ॥ వరకు | 2,000 | " |

వీటికి తోడు కోర్టులో దాఖలు పరచవలసిన పత్రాల మీదా సమనులు, ఆరోపణలు (సమాధానాలు) జవాబులు, అదనపు వివరణలు (రిజాయిండర్‌లు) అదనపువాదనలు, వాదించడానికి వకీలు కిచ్చే వకాలత్ నామాలు వీటన్నిటికీ వేరు వేరుగా స్టాంపులు ఉండేవి. కోర్టు హోదాను బట్టి స్టాంపుల రేట్లు మారేవి.

## X. స్టాంపు డ్యూటీలు:

మొదట బెంగాల్‌లో 1797 సంవత్సరములో ప్రవేశపెట్టడం జరిగింది. కాంట్రాక్టులు, దస్తావేజులు, దానవిక్రయాది పత్రాలు, కొళ్లు, పవర్ ఆఫ్ - అటార్నీ, (power - of attorney), ఇన్సూరెన్సు పాలసీలు, అప్పుపత్రాలు, రసీదులు, జామీను పత్రాలు, న్యాయకార్యవ్యవహారాల మీద స్టాంపుడ్యూటీ విధించారు. 25 రూ॥లు లోపు వినిమియపత్రాలను (bills of exchange) 50 రూ॥ల లోపు రసీదులను మినహాయించడం జరిగింది.

మద్రాసులో 1805లో మొదటిసారిగా స్టాంపు కాగితాన్ని ముఖ్యంగా న్యాయవ్యవహారాల కోసం ప్రవేశపెట్టారు. 1816లో పత్రాలు, దస్తావేజులు, కొళ్ళు, తనఖాలు, వినిమయ పత్రాలు, రసీదులకు కూడా స్టాంపు డ్యూటీలను విస్తరించారు.

బొంబాయిలో 1815వ సంవత్సరంలో ఈ పన్నును మొదట ప్రవేశపెట్టారు.

ఆంగ్లేయులు స్టాంపుల పంపిణీ విధానాన్నే భారతదేశంలో అవలంబించారు. స్టాంపు వర్తకుడు తమకు కావలసిన స్టాంపులను కలెక్టరు నుంచి అందుకునేవాడు. వర్తకులు స్టాంపులకు పూచీ ఇచ్చేవారు. వాటిని కావలసిన పార్టీలకు అమ్మేవారు. అమ్మకం మీద కొంత శాతం రాబడి పొందేవారు.

## XI. సిక్కా రెవెన్యూ (Mint Revenue):

నాణేలు ఉత్పత్తి చేసిన దాని మీద రెండు శాతాన్ని ముద్రవట్టం (Seignor age) రూపంలో వసూలు చేసేవారు. బాగుచేయడానికి ఛార్జీలు ప్రామాణికంగా తయారుచేయడానికి ఛార్జీలను వసూలు చేసేవారు.

## XII. ఓడరేవు ఆదాయం:

రేవు, లంగరు సుంకాలు మొదలైన వాటిద్వారా రాబట్టేవారు. కలకత్తా, మద్రాసు, బొంబాయిరేవుల పరిపాలనవ్యవస్థలకోసం ఈ రాబడి పనికొచ్చేది. వినియోగించడం జరిగింది.

XIII. స్వదేశీ సంస్థానాలతో జరిగిన సంధి నియమాల ననుసరించి వచ్చిన సబ్సిడీలు సుమారు అరలక్ష పౌనుల వరకు ఉంటాయి.

ఈస్టిండియా కంపెనీకి పై 13 రకాల ఆదాయ వనరులు ఉండేవి. వాటిలో చాలా వరకు ఈనాటికీ కొనసాగుతూనే ఉన్నాయి.

# III

విభిన్న వనరుల నుంచి వస్తున్న మొత్తం ఆదాయంలో ఒక్కొక్క దాని భాగం ఎంత శాతమో తెలుసుకోవటం కూడా ఒక ఆసక్తికరమైన విషయమే. మొదట భూమి పన్ను: దాని దిగుబడి బ్రిటిష్ ఇండియాలో మొత్తం ఆదాయంలో నిష్పత్తి:

| కాల వ్యవధి | భూమి పన్ను సగటు సంవత్సర రెవెన్యూ | మొత్తం రెవెన్యూకు భూమి పన్ను నిష్పత్తి (శాతంలో) |
|---|---|---|
| 1792-93 to 1796-97 | 4,068,000 | 50.33 |
| 1797-98 to 1801-02 | 4,126,000 | 42.02 |
| 1802-03 to 1806-07 | 4,582,000 | 31.99 |
| 1807-08 to 1811-12 | 5,078,000 | 31.68 |
| 1812-13 to 1816-17 | 9,018,000 | 52.33 |
| 1817-18 to 1821-22 | 13,263,000 | 66.17 |
| 1822-23 to 1826-27 | 13,567,000 | 61.83 |
| 1827-28 to 1831-32 | 13,112,000 | 60.90 |
| 1832-33 to 1836-37 | 11,942,000 | 57.00 |
| 1837-38 to 1841-42 | 12,380,000 | 59.05 |
| 1842-43 to 1846-47 | 13,432,000 | 55.85 |
| 1847-48 to 1851-52 | 14,947,000 | 56.06 |
| 1852-53 to 1855-56 | 16,183,000 | 55.40 |
| 1792-93 to 1855-56 | 10,349,000 | 54.07 |

**నల్లమందు రెవెన్యూ:** దాని దిగుబడి, బ్రిటిష్ ఇండియా మొత్తం ఆదాయంలో నిష్పత్తి

| కాల వ్యవధి | సగటు సంవత్సర రెవెన్యూ | మొత్తం రెవెన్యూకు నిష్పత్తి (శాతం) |
|---|---|---|
| 1792-93 to 1796-97 | 264,000 | 3.27 |
| 1797-98 to 1801-02 | 312,000 | 3.18 |
| 1802-03 to 1806-07 | 579,000 | 4.04 |
| 1807-08 to 1811-12 | 767,000 | 4.79 |
| 1812-13 to 1816-17 | 958,000 | 5.56 |
| 1817-18 to 1821-22 | 1,090,000 | 5.44 |
| 1822-23 to 1826-27 | 1,641,000 | 7.47 |
| 1827-28 to 1831-32 | 1,747,000 | 8.12 |
| 1832- 33 to 1836-37 | 1,677,000 | 8.00 |
| 1837-38 to 1841-42 | 1,547,000 | 7.38 |
| 1842-43 to 1846-47 | 2,965,000 | 12.33 |
| 1847-48 to 1851-52 | 3,840,000 | 14.50 |
| 1852-53 to 1855-56 | 4,943,000 | 16.91 |
| 1792-93 to 1855-56 | 1,667,000 | 8.71 |

**ఉప్పు పన్ను:** దాని దిగుబడి, బ్రిటిష్ ఇండియా మొత్తం ఆదాయంలో నిష్పత్తి

| కాల వ్యవధి | సగటు సంవత్సర రెవెన్యూ | మొత్తం రెవెన్యూకు నిష్పత్తి (శాతం) |
|---|---|---|
| 1792-93 to 1796-97 | 1,207,000 | 14.93 |
| 1797-98 to 1801-02 | 1,188,000 | 12.10 |
| 1802-03 to 1806-07 | 1,589,000 | 11.09 |
| 1807-08 to 1811-12 | 1,785,000 | 11.14 |
| 1812-13 to 1816-17 | 1,882,000 | 10.92 |
| 1817-18 to 1821-22 | 2,256,000 | 11.25 |
| 1822-23 to 1826-27 | 2,603,000 | 11.87 |
| 1827-28 to 1831-32 | 2,590,000 | 12.03 |
| 1832-33 to 1836-37 | 2,036,000 | 9.72 |
| 1837-38 to 1841-42 | 2,593,000 | 12.37 |
| 1842-43 to 1846-47 | 2,798,000 | 11.65 |
| 1847-48 to 1851-52 | 2,438,000 | 9.14 |
| 1852-53 to 1855-56 | 2,677,000 | 9.17 |
| 1792-93 to 1855-56 | 2,118,000 | 11.07 |

**సరిహద్దు సుంకాల రెవెన్యూ (Customs Revenue):** దాని దిగుబడి, బ్రిటిష్ ఇండియా మొత్తం ఆదాయంలో నిష్పత్తి/శాతం

| కాల వ్యవధి | సంవత్సర రెవెన్యూసగటు | మొత్తం రెవెన్యూ నిష్పత్తి (శాతం) |
|---|---|---|
| 1792-93 to 1796-97 | 192,000 | 2.38 |
| 1797-98 to 1801-02 | 304,000 | 3.10 |
| 1802-03 to 1806-07 | 596,000 | 4.16 |
| 1807-08 to 1811-12 | 807,000 | 5.04 |
| 1812-13 to 1816-17 | 1,159,000 | 6.68 |
| 1817-18 to 1821-22 | 1,667,000 | 8.32 |
| 1822-23 to 1826-27 | 1,663,000 | 7.58 |
| 1827-28 to 1831-32 | 1,747,000 | 8.12 |
| 1832-33 to 1836-37 | 1,506,000 | 7.19 |
| 1837-38 to 1841-42 | 1,418,000 | 6.76 |
| 1842-43 to 1846-47 | 1,449,000 | 6.02 |
| 1847-48 to 1851-52 | 1,439,000 | 5.40 |
| 1852-53 to 1855-56 | 1,611,000 | 5.52 |
| 1792-93 to 1855-56 | 1,190,000 | 6.22 |

**ఇతర విధాల రెవెన్యూ:** దాని దిగుబడి, బ్రిటిష్ ఇండియా మొత్తం ఆదాయంలో శాతం

| కాల వ్యవధి | సంవత్సర రెవెన్యూసగటు | మొత్తం రెవెన్యూ నిష్పత్తి (శాతం) |
|---|---|---|
| 1792-93 to 1796-97 | 2,315,000 | 28.64 |
| 1797-98 to 1801-02 | 3,809,000 | 38.79 |
| 1802-03 to 1806-07 | 6,857,000 | 47.87 |
| 1807-08 to 1811-12 | 7,452,000 | 46.49 |
| 1812-13 to 1816-17 | 3,990,000 | 23.16 |
| 1817-18 to 1821-22 | 1,392,000 | 6.94 |
| 1822-23 to 1826-27 | 1,986,000 | 9.05 |
| 1827-28 to 1831-32 | 1,789,000 | 8.31 |
| 1832-33 to 1836-37 | 3,059,000 | 14.60 |
| 1837-38 to 1841-42 | 1,434,000 | 6.84 |
| 1842-43 to 1846-47 | 1,636,000 | 6.80 |
| 1847-48 to 1851-52 | 1,977,000 | 7.40 |
| 1852-53 to 1855-56 | 1,575,000 | 5.39 |
| 1792-93 to 1855-56 | 3,043,000 | 15.90 |

రాబడి వనరులు, ప్రతి పద్దు నుంచి వసూలైన పైకం మొత్తంలో వాటి అనుపాతాలు పైన చూపాం. ఈ క్రింది పద్దులు ఖర్చులకు సంబంధించినవి.

1. రెవెన్యూ వసూలులో అయిన ఖర్చులు.
2. సైనిక, నౌకా ఖర్చులు.
3. సివిల్, న్యాయ, పోలీసు శాఖలు
4. ప్రజాపనులు
5. భారతదేశంలో ఋణపత్రం (Bond Debt) మీద వడ్డీ
6. స్థానిక రాజులతో కుదుర్చుకున్న సంధులు, ఒప్పందాల మేరకు అలవెన్సులు, కేటాయింపులు
7. అంతరంగిక పాలనా ఖర్చులు ఈ క్రిందివి చేరి ఉండేవి.
   (అ) "అంతరంగిక ఋణ పత్రాల" (Home Bond Debt) మీద వడ్డీ
   (ఆ) ఈస్ట్ ఇండియా కంపెనీ వాటాదారులకు డివిడెండ్లు
   (ఇ) బ్రిటిష్ రాణి సైనిక దళాల నిర్వహణ కయ్యే ఖర్చు పద్దుకు చెల్లింపులు
   (ఈ) ఈస్టిండియా పాలనా కార్యాలయమూ (East India House) బోర్డు ఆఫ్ కంట్రోలు ఖర్చులు. కాలక్రమానుసారంగా ఖర్చు పట్టికను ఇవ్వడం కొంత ఉపయోగకరంగా ఉంటుంది.

1800-1857 కాల వ్యవధిని ఎంపిక చేసుకొని ఆ ప్రత్యేక సంవత్సరం రెవెన్యూకి ఖర్చుల శాతం నిష్పత్తిగా గుర్తించడం జరిగింది.

| | నికర ఆదాయం | ఖర్చులు | సైనిక ఖర్చులు | ఋణం మీద వడ్డీ | పౌర, రాజకీయ ఖర్చులు | న్యాయ సంబంధ ఖర్చులు | రాష్ట్ర పోలీసు ఖర్చులు | భవనాలు కోటల ఖర్చు |
|---|---|---|---|---|---|---|---|---|
| 1809-10 | 11,238,000 | 11,076,000 | 58,877 | 18.010 | 7.221 | 7.525 | 1.991 | 1.639 |
| 1819-20 | 13,016,000 | 12,934,000 | 64,290 | 12.805 | 8.900 | 6.800 | 2.093 | 1.756 |
| 1820-30 | 14,200,000 | 13,107,000 | 53,754 | 12.124 | 9.575 | 7.107 | 1.535 | 2.810 |
| 1830-40 | 13,742,000 | 13,004,000 | 57,721 | 9.756 | 12.296 | 9.565 | 2.062 | 1.428 |
| 1840-50 | 19,510,000 | 16,404,000 | 51,662 | 10.512 | 8.902 | 7.100 | 2.062 | 1.661 |
| 1857 | 33,303,000 | 28,079,000 | 45,55 | 7.19 | 9.62 | 9.38 | | |

## ప్రజాపనులు:

ఒక దేశం ఆర్థిక వనరులను ఆ దేశం యొక్క అభివృద్ధి ఖర్చుల దృష్ట్యా నిర్ణయించవలసి ఉంటుందని ఆచార్య ఆడమ్స్ అభిప్రాయం. దేశపు అభివృద్ధి ఖర్చులలో ప్రజాపనులు ప్రధాన స్థానం వహిస్తాయని ఆయన అభిప్రాయం.

ఇదే ప్రమాణాన్ని వర్తింపజేసి ఈస్టిండియా కంపెనీ ద్రవ్యకోశవిధానం మొత్తాన్ని మనం తప్పనిసరిగా త్రోసిపుచ్చవచ్చు.

1853కు పూర్వం పరిపాలన అంతా యుద్ధ కార్యకలాపాలలో మునిగి ఉండేది. ప్రజాపనులలో ఏ కొత్త పథకాన్నీ చేపట్టలేదు సరిగదా, పాతవాటిని క్షీణదశకు చేరుకోనిచ్చారు.

డాII స్ప్రే (Dr. Spray) రాసిన "మోడర్న్ ఇండియా" (1837) అనే పుస్తకంలో స్వతంత్ర స్వదేశ సంస్థానాధీశుల, రాజుల హయాంలో ఉపయోగకరమైన పనులు, భారీ పనులు చేపట్టి నిర్వహించడం జరిగిందని మన పాలనలో వున్న భూభాగాల్లో కాలువలు, వంతెనలు, జలాశయాలు, రిజర్వాయర్లు, బావులు, వనాలు మొదలగునవి మన పూర్వీకులు వాటికోసం కేటాయించబడిన ఆదాయాల్లోంచి రూపుదిద్దుకొని మనకు సంక్రమించినా అవి త్వరత్వరగా అంతరిస్తున్నాయని అభిప్రాయపడ్డాడు.

భారతదేశంలో ప్రజాపనుల గురించి జాన్ బ్రైట్ (John Bright) "ప్రజాపనులకు సంబంధించి నేను, భారతీయుల కోసం మాట్లాడే టట్లయితే, ఈ వాస్తవాలను చెబుతాను. అవేమంటే మొత్తం భారతదేశంలో కంటే ఒక ఇంగ్లీషుదేశంలోనే రోడ్లు ఎక్కువగా ఉన్నాయి. ప్రయాణించడానికి తగిన రోడ్లున్నాయి. ఇంకా చెప్పాల్సి వస్తే ఒక్క మాంచెస్టర్ నగరంలోనే ఆ నగరవాసులకు నీటిద్వారా రవాణా చేయడానికి ఒక సంవత్సరానికి పెట్టిన ఖర్చు ఈస్టిండియా కంపెనీ తన పాలనలో ఉన్న భారతదేశంలో అన్ని ప్రాంతాలలో ప్రజాపనులన్నింటి మీద పద్నాలుగు సంవత్సరాలలో (1834 నుంచి 1848 వరకు) పెట్టిన ఖర్చు కంటె ఎక్కువ అని చెప్పవచ్చు. భారతదేశ ప్రభుత్వం నిజమైన కార్యకలాప మంతా దేశాన్ని గెల్చుకోటం, మన పాలనలో కలుపుకోవడం అనే కార్యకలాపం మాత్రమే" అని అన్నాడు.

'ప్రజా పనుల శాఖ' ఏర్పరచటానికి ముందు భారతదేశపు ప్రెసిడెన్సీ లన్నిటిలో పరిపాలన ఒకే విధంగా ఉండేటట్లు ఏర్పాటుచేస్తే ముందు ప్రధాన పరిపాలన ఈ శాఖలను వేరు వేరు పద్ధతులలో తన కార్యకలాపాలను నిర్వహించింది.

బొంబాయిలో మిలిటరీ బోర్డు కార్యకలాపాలను నిర్వర్తించింది. అంతస్థులో తక్కువ అయినప్పటికీ రోడ్లు, చెరువులు సూపరింటెండెంట్‌ను మిలిటరీ బోర్డుకు వెలుపల ఉంచడం జరిగింది.

బెంగాల్‌లో మిలిటరీ బోర్డుకు పూర్తి నియంత్రణ ఉండేది.

మద్రాసులో ఈ శాఖ పరిపాలన మూడు విధాలుగా ఉండేవి. అవి-

1. బోర్డు ఆఫ్ రెవెన్యూ ప్రజాపనుల శాఖ
2. రోడ్ల సూపరింటెండెంట్
3. మిలిటరీ బోర్డు

లార్డ్ డల్‌హౌసీ, ఈ విధానంలో వైవిధ్యాన్ని తగ్గించి ఒకే విధంగా ఉండేటట్లు రాష్ట్ర ప్రజాపనులకు సంబంధించి ప్రత్యేక శాఖను సృష్టించడం జరిగింది.

ఈస్టిండియా కంపెనీ పరిపాలన కాలంలో ప్రజాపనుల శాఖ నిర్వహించిన పనులను గురించి సంక్షిప్తంగా సమీక్షిద్దాం.

## 1. కాలువలు:

గంగ కాలువ - 449 1/2 మైళ్ళు తూర్పు - పడమర యమున కాలువ - 445 మైళ్ళు గడువు గల పడమటి యమున కాలువను పూర్తిచేయడం జరిగింది. పంజాబ్ కాలువలు - 425 మైళ్లు బోరీ దో ఆబ్ కాలవను పంజాబ్‌లో 1856 మే లో నిర్వహించడం జరిగింది. మద్రాసు నీటిపారుదల పనులు - చెరువులు, జలాశయాలు, కావేరి, గోదావరి, కృష్ణా నదులకు ఆనకట్టలు నిర్మించడం.

## 2. ట్రంకు రోడ్లు:

| | మైళ్ళు | వ్యయం |
|---|---|---|
| కలకత్తా నుంచి పేష్వారుకు | 1,423 | 1,423,000 |
| కలకత్తా నుంచి బొంబాయికి | 1,002 | 5,00,000 |
| మద్రాసు నుంచి బెంగుళూరుకు | 200 | 37,121 |
| బొంబాయి నుంచి ఆగ్రాకు | 734 | 2,43,676 |
| రంగూన్ నుంచి ప్రోమ్ వరకు | 200 | 1,60,000 |

## 3. రైలు మార్గాలు:

| | |
|---|---|
| కలకత్తా నుంచి బుక్‌ద్వాన్ వరకు | 120 |
| బొంబాయి నుంచి వాసింద్ వరకు | 50 |
| బొంబాయి నుంచి కుంపే వరకు | 10 |
| మద్రాసు నుంచి వెల్లూరు వరకు | 81 |

## 4. ఎలెక్ట్రిక్ టెలిగ్రాఫ్‌లు:

కలకత్తా నుంచి పెషావర్ వరకు
ఆగ్రా నుంచి బొంబాయి వరకు — మొత్తం సుమారు 4000 మైళ్ళు
బొంబాయి నుంచి మద్రాసు వరకు

శ్రీ హెండ్రిక్స్ ఇట్లా అంటాడు: "విస్తీర్ణాన్ని, జనాభాను పోల్చి చూస్తే ఈ పనుల విస్తృతి అనుకొన్నంత గొప్పదీ కాదు, క్రమంగా నడుస్తున్నదీ కాదు. పూర్తి సైనిక లక్షణమున్న అధీన బద్ధ సంస్థలను (Undertakings) మినహాయించి, భూమి, నీటి కాలువల ద్వారా రవాణా, నీటిపారుదల పనులు లేదా మరోమాటలో రెవెన్యూ రాబడిని పెంచే ప్రజా పనులు - అని ఈ విధంగా వర్గీకరించి సమీక్షిస్తే, ఇటీవలి సంవత్సరాల కార్యకలాపాలను ఒక సంవత్సరానికి 1 1/2 మిలియన్‌ల స్టెర్లింగ్‌ల మించిన వ్యయం లేదు. ఉత్పత్తిని పెంచే పనులను పరిశీలించినట్లయితే 1853-54 సంవత్సరంలో (అంటే కాలువల నిర్మాణం, నీటిపారుదల వంటివి). 738,015, 1854-55 సంవత్సరంలో 543, 333 కంటె ఎక్కువ ఖర్చుపెట్టడం జరగలేదని తెలుస్తుంది.

"రెవెన్యూ పరిస్థితి అధిక వ్యయాన్ని, అధిక వ్యయాన్ని నిరోధించడానికి, ఇక మీదట బ్రిటిష్ ఇండియా రాజ్య విస్తీర్ణం 537,000 చదరపు మైళ్ళు, జనాభా 132,00,000ను పరిగణలోకి తీసుకున్నప్పుడు, ఈ డబ్బు కూడా చాలా తక్కువ అని చెప్పేవారికి సమాధానం కాగలదు. ఈ సమాధానం అనుమానపడుతున్న కష్టాలలో ఒక దానిని తీర్చగలదు. ఇది కష్టంగా కనపడేది మాత్రమే. దాన్ని నివారించవచ్చు కూడా. ముందు యోచించిన దృష్టాంతాల ఖర్చు దృష్ట్యా ఉత్పాదక ఫలితాల ఆచరణాత్మక దృష్టాంతం నుంచి మాత్రమే కాక, ఈ దేశపు వలస సామ్రాజ్యపు ఇతర శాఖల విధానం, చారిత్రక దృష్టి నుంచి కూడా దీనిని నివారింపవచ్చునని తెలుస్తుంది. ఈస్టిండియా కంపెనీ చరిత్ర లేదా ఇతరదేశాల వర్తక కంపెనీల చరిత్ర అయినా జాగ్రత్తగా పరికిస్తే కొన్నిటి మీద అధిక వ్యయం దుర్వ్యయం కనిపిస్తాయి. కాని ఆ ఖర్చులు అధిక లాభాలు గడించేవి కావటంతో ఆర్థిక విధానం విజ్ఞతతో నిర్వర్తిస్తున్నారని ఋజువౌతుంది".

## రెవెన్యూ ఒత్తిడి:

ఈ శాఖలో మన అధ్యయనం వీలుగాదు. అంటే మన అధ్యయనం వీలుగాదు. అంటే మన పరిధికి మించినదని కాదు; ఇందులో మనకు అసంఖ్యాకమైన ఆటంకాలు అడ్డొస్తాయి. మొదటిదీ, ముఖ్యమైనదీ ఏమంటే జనాభా గురించి పూర్తిగా సరి అయిన గణాంక వివరాలు మనకు లేవు. ఆ కాలంలో జనాభా లెక్కలు (Census) అంటే ఏమిటో తెలియదు. జనాభా గురించి ఏ అంచనా అయినా శాస్త్రీయమైంది కాదు. అస్పష్టమైన, అంచనాలు మాత్రమే.

ఇలాంటి అధ్యయనం మార్గంలో మరో తీవ్రమైన అవరోధం ఏమంటే ప్రతి సంవత్సరం ఈస్టిండియా కంపెనీ తన రాజ్యాన్ని ఎన్నో మైళ్ల పర్యంతం విస్తరింపజేస్తూ వచ్చింది. రెవెన్యూలో పెరుగుదల పన్నులు ఎక్కువగా వేయడం వల్లనా, లేదా రాజ్యవిస్తృతి వల్లనా అనే ప్రశ్న నిల్చే ఉంటుంది.

మూడోది, ఈస్టిండియా కంపెనీ రెవెన్యూ లెక్కలు చాలా కచ్చితంగా ఉండేవి. ఇది వరకు గమనించినట్లు 1813 వరకు రెవెన్యూ లెక్కలు వాణిజ్య లెక్కలతో కలిసిపోయి ఉండేవి. ఆ తర్వాత పార్లమెంటు శాసనాన్ని అనుసరించి వాటిని విడదీయడం జరిగింది. వాటిని సులభంగా అర్థం చేసుకోడానికి కష్టంగా ఉండేది.

ఈ తీవ్ర అనురోధాల వల్ల ముఖ్యమైన ఈ అధ్యయన దశను వదిలి పక్కకు పెట్టాల్సి వస్తున్నది. విడివిడిగా ఉండే కొన్ని వివరణలను ఒక సమూహంగా చేసినప్పుడు అవి రెవెన్యూ ఒత్తిడిని గురించి ఒక అభిప్రాయం కలగజేస్తాయి. ఒక్క భూమి పన్నును గురించి ఆర్.సి. దత్ (R.C.Dutt) చెబుతూ (ఈ విషయం మీద ఆయనను మించి ఎవరికీ ఎక్కువ విజ్ఞత లేదు). ఇట్లా అంటాడు "బ్రిటిష్ ప్రభుత్వం విధించిన భూమి పన్ను ఎక్కువే కాక, అనేక ప్రాంతాలలో అనిశ్చితంగాను; నిలకడ లేనిది గాను ఉంది. ఇంగ్లాండులో భూమి పన్ను పౌండులో ఒక షిల్లింగ్ నుంచి నాలుగు షిల్లింగ్‌ల మధ్య ఉంటుంది. అంటే 1798కి నూరు సంవత్సరాల పూర్వం భూమి కౌలులో (Rental) 5 నుంచి 20 శాతం మధ్య ఉండేది. దాన్ని విలియమ్ పిట్ (William Pitt) సార్వకాలికంగా, మార్పుకు లొంగేదిగా చేశాడు. బెంగాల్‌లో భూమి పన్ను కౌలులో 90 శాతానికి మించి నిర్ధారించడం జరిగింది. ఉత్తర భారతదేశంలో కౌలులో ఎనభై శాతం మించి నిర్ధారించడం జరిగింది. 1793-1822 మధ్య కాలంలో బ్రిటిష్ ప్రభుత్వం తమ కంటె ముందు పాలించిన మహమ్మదీయ పాలకుల విధానాన్ని ఆదర్శంగా పెట్టుకొని అనుసరించడం జరిగింది. మహమ్మదీయ పాలకుల భూమి పన్ను కూడా అపారంగా ఉండేది. తేడా అంతా ఏమిటంటే మహమ్మదీయ పాలకులు తామెప్పుడూ పన్నును పూర్తిగా వసూలు చేయలేదని చెప్పుకునేవారు. బ్రిటిష్ పాలకులు పన్నును పూర్తిగా క్రూరంగా వసూలు చేసినట్లు చెప్పుకునేవారు. బెంగాల్ చివరి మహమ్మదీయ పాలకుడు తన పరిపాలనలో చివరి సంవత్సరంలో (1764) £ 817, 553 భూమి శిస్తును వసూలు చేయడం జరిగింది. బ్రిటిష్ పాలకులు ముప్పయేళ్ళ లోపు పాలనలోనే అదే రాష్ట్రంలో £ 2,680,000 వసూలుచేశారు. ఔద్‌నవాబ్ ఉత్తర భారతదేశంలో అలహాబాదును, మరి కొన్ని సంపన్న జిల్లాలను బ్రిటిష్ ప్రభుత్వానికి దత్తత చేశారు. బ్రిటిష్ పరిపాలకులు విరమణ జరిగిన మూడు సంవత్సరాలలోనే £ 1,682,306 భూమి శిస్తును వసూలుచేశారు. మద్రాసులో ఈస్టిండియా కంపెనీ, మొదట భూమి ఉత్పత్తిలో సగభాగం భూమి శిస్తుగా విధించింది. 1817లో మరాఠాల నుంచి రాజ్యాన్ని గెలుచుకున్న

సంవత్సరం బొంబాయి రాష్ట్రంలో భూమి శిస్తు 800,000 ఉండేది. బ్రిటిష్ పరిపాలన ఏర్పడిన కొద్ది రోజులలోనే 1,500,000కు దాన్ని పెంచడం జరిగింది. అప్పటి నుంచీ భూమి శిస్తును వరసగా పెంచుతూ రావడం జరిగింది. బిషప్ హెబర్ (Bishap Heber) మొత్తం భారతదేశమంతటా పర్యటించి, బ్రిటిష్ రాష్ట్రాలు, స్వదేశ సంస్థానాలు దర్శించి, 1820లో "ఏ స్వదేశీ రాజు కూడా మేము విధించినంత పన్ను విధించడు" అని రాశాడు. 1830లో కలోనెల్ బ్రిగ్స్ (Colonel Briggs) "భారతదేశంలో ఇప్పుడున్న భూమి పన్ను మొత్తం భూస్వామి కొలునంతా రాబట్టుకొనేటట్లుగా ఉన్నది. ఇంత అధికంగా పన్ను యూరప్, ఆసియా ఖండాలలో ఏ ప్రభుత్వం హయాంలోనూ ఏనాడూ ఉన్నట్లు తెలియదు" అని రాశాడు.

"బెంగాల్, ఉత్తర భారతదేశం ప్రజలు బ్రిటిష్ పరిపాలన తొలినాళ్ళలో భారీ భూమిపన్ను అంచనా నుంచి క్రమంగా కొంత ఉపశమనం పొందారు. బెంగాల్‌లో భూమి పన్ను అంచనాను శాశ్వతం చేశారు. సేద్యం విస్తరణతో దాన్ని పెంచడం జరగలేదు. ఇప్పుడది (రోడ్లు, ప్రజాపనుల అంచనాలు కలుపుకొని) రెంటల్ (rental)లో సుమారు 35 శాతం నిష్పత్తిలో ఉన్నది, ఉత్తరభారతదేశంలో అంచనాను శాశ్వతం చేయలేదు. 1855లో అన్ని అంచనాలు కలుపుకొని 50శాతం పైగా పెంచడం జరిగింది. అయితే కొత్త అంచనాలను చేయడం జరిగింది. ప్రస్తుత పరిస్థితుల ననుసరించి లెక్కింపులు జరుగలేదు. అయితే భవిష్యత్తులో గిట్టుబాటు అయ్యేటటువంటి అంచనామీద కొలు, 60శాతం పన్నులు వేశారు.

బొంబాయి, మద్రాసు రాష్ట్రాల్లో పరిస్థితులు అదే విధంగా ఉన్నాయి. ఈ రెండు రాష్ట్రాల్లోనూ రైత్వారీ సెటిల్‌మెంట్ అమలులో ఉంది. ఈస్టిండియా కంపెనీ కాలంలో భూమి అధీనంలో ఉంచుకొన్న రైత్వారీ విధానం పనిచేసే తీరును ఫుల్లెర్టన్ (Fullerton) (మద్రాసు ప్రభుత్వం సభ్యుడు) ఇట్లా చక్కగా వర్ణించాడు". మొత్తం భూమి ప్రయోజనం - అంటే గ్రేట్ బ్రిటన్‌లోని భూస్వాములూ, పెట్టుబడి వ్యవసాయ దారులందరూ కూడా ఒక్కసారి భూతలం మీద నుంచి తుడిచిపెట్టుకొని పోయారనుకోండి. రాజ్యంలోని ప్రతిపొలం మీదా తరచుగా నిర్ణయించిన శిస్తు చెల్లింపు స్థాయికంటె ఎక్కువగా ఉందనుకోండి; ఆ విధంగా శిస్తు నిర్ణయించిన భూమిని, గ్రామీణ ప్రజలకు వాళ్ళ పశువులు, నాగళ్ళ సంఖ్య బట్టి ప్రతి ఒకరికీ నలభై, ఏభై ఎకరాల మేరకు ఇవ్వడం జరిగిందనుకోండి; దాదాపు ఒక లక్షమంది రెవెన్యూ అధికారుల చేత శిస్తులు వసూలుచేయించవలసి వచ్చేది; అదైనా వాళ్ళ ఇష్టానుసారం వసూలుచేసి, జమగట్టేవారు. వాళ్ళ అభిప్రాయం ప్రకారం భూమి స్వాధీనదారుడి, పొలం పండిన పంట నుంచి గాని, ఇతర ఆస్తి నుంచి గాని చెల్లించక తప్పేది కాదు. తన పొరుగు వాడి చెల్లింపు ఆధారమేమిటో, ఇతర ఆధారాల నుంచి ఏమైనా మిగుల్చుకొంటున్నాడో గూఢచారిలా, గమనించి ఫిర్యాదు చేయడానికి ప్రతి ఒకరినీ ప్రోత్సహించడం గూడా జరిగేది. ఊళ్ళో ఒకరు లేదా కొందరు వ్యక్తుల పన్నులు చెల్లించలేకపోతే, ఊరు మొత్తం

ఆ లోటు పూడ్చాల్సిన విధి వుండేది; బోర్డు ఆదేశాల మేరకు వ్యవహరించే ప్రతి దేశపు కలెక్టరులు శ్రామికుల ప్రలోభాలను నాశనం చేసే పట్టుదలతో కూడిన సూత్రం మీద, మదింపు సమానం చేసే సాధారణ పద్ధతిలో వ్యవహరిస్తూ, జప్తులు చెస్తూ, పారిపోయిన వాళ్ళను పట్టి తెస్తూ వ్యవహరించటం; అధవా ఎవరైనా తమ బాధలను గురించి నేరారోపణ చేయాలనుకుంటే అక్కడి కలెక్టరు, మేజిస్ట్రేట్‌లను దాటి గదా ఉన్నత న్యాయస్థానాలకు వెళ్ళగలిగేది? అదే సమయంలో ప్రతి కింది అధికారిని భూమి శిస్తు వసూలుచేయడానికి పోలీసు అధికారిగా నియమించేవారు. ఆ అధికారికి ఏ నివాసి మీద ఏ అభియోగం మీదనైనా నిందితుడి వాగ్మూలం తీసుకోకుండానే సాక్ష్యాధారాలు లెకుండానే జుల్మానా విధించే అధికారం, కొరడాలతో కొట్టి జైళ్ళలో నిర్బంధించే అధికారాలు ఉండేవి.

పై విషయాలకి మార్టిన్ ఇంకా ఇలా జోడించాడు. "మద్రాసు రాష్ట్రంలో రైత్వారీ విధానం నిలబెట్టాలనుకునేవారి కళ్ళను ఏదైనా తెరిపిస్తే, ఈ చిత్రవధలే తప్పనిసరిగా తెరిపిస్తాయి. కీ॥శే॥ సల్లివాన్, మద్రాసు కౌన్సిల్ సభ్యుడు ఈ గ్రంథకర్తకు ఇట్లా వెల్లడిచేశాడు. మద్రాసు కోశాగారానికి బండ్లకొద్దీ నాణాలు తరలించడం తాను చూశానని, ఎవరి నుంచి దాన్ని వసూలుచేశారో, వారి దారిద్ర్యాన్ని గుర్తించానని, అన్నాడు. అంతా కాక తలచుకొన్న డబ్బు ఎట్టి పరిస్థితిల్లో నైనా ప్రభుత్వం వసూలుచేయడం చూస్తే ప్రభుత్వం నిర్దయాత్మకమైనదిగా కనిపించడమే కాక, రానున్న సంవత్సరాలలో వారి గతి తలచుకొని వణకిపోవాల్సి వస్తున్నది.

దేశంలోని రవాణాలో ఉన్న సరుకుల మీద వేయబడ్డ పన్నుల ఒత్తిడిని గురించి, కంపెనీ పాలనలో భారతదేశపు ఆర్థిక పరిస్థితిని గురించి చెప్పుకొనేటప్పుడు పరిశీలించవచ్చు.

పన్ను విధింపు ఒత్తిడికి అనుబంధంగా ప్రజల ఆదాయానికి సంబందించి మనకు తెలిసింది చాలా తక్కువ.

పన్ను ఒత్తిడిని గురించిన అవగాహన ఆదాయపు వివరాలకు మించి ఇంకేదీ పూర్తి అవగాహన ఇవ్వదు. అయితె ప్రజల ఆదాయం గురించిన వివరాలు బొత్తిగా తెలిసిరావటం లేదు. వ్యవసాయ కూలీ సగటు జీతం నెలకు 4 నుంచి 6 షిల్లింగుల మధ్య, 18 నుంచి 27 షిల్లింగుల మధ్య ఉన్నట్లుగా మన్రో అభిప్రాయపడ్డాడు.

పన్ను ఒత్తిడి ఏమిటో మనకు తెలియదు. కాని పరిస్థితుల ఆధారాలను బట్టి చూస్తే అది ఇంకా పెచ్చుస్థాయిలోనే ఉన్నట్లు తెలుస్తున్నది.

# IV

మార్టిన్ మొత్తం ఆర్థిక చరిత్ర నంతా ఈ కింది విధంగా సంక్షేపించాడు.

క్లైవ్ కంపెనీ సంపద మీద పెట్టుకొన్న ఆశలు అత్యాశలు. ఈ విషయాన్ని బెంగాల్,

బీహార్ దివానీలను కంపెనీకి ఇచ్చినప్పుడు ఇతర సందర్భాలలోను గమనించడం జరిగింది. భూమి శిస్తు రాబడిలో ఉన్న శ్రద్ధకూ ఖర్చు పెట్టే శ్రద్ధకు పొంతన కనపడదు. యూరోపియన్‌ల ప్రభుత్వ వ్యయం, ప్రతి ప్రెసిడెన్సీలోను స్థావరం చేసిన సేనల పెరుగుదల, న్యాయ సమ్మతం కాని ఖర్చుల వసరులు ముందుగా ఊహించిన మిగులును స్వాహా చేసి దేశాభివృద్ధి కార్యక్రమాలకు ఏమీ మిగిల్చేవి కావు. స్థానిక పాలకులు వేయించిన రోడ్లు, కాలవల మరమ్మత్తులకు ఇతర ప్రజా సంబంధ పనులకు కూడా ఏ మాత్రం డబ్బు మిగిలేది కాదు. కంపెనీ ఆర్థిక వ్యవహారాలను చాలా దౌర్భాగ్య స్థితిలో నిర్వహించారనడం వింత ఏమీ గాదు. ఆ కాలపు ఒక చరిత్రకారుని అభిప్రాయం;

"బ్రిటిష్ సైనికాధికారుల ఆధిపత్యం కింద మనకొక సైన్యం ఉంది. యూరోపియన్ యుద్ధతంత్రాల ననుసరిస్తాము. ఇంగ్లీషు చట్టం సారాంశం మన న్యాయశాస్త్రాన్ని సూత్రంలో రూపొందబడింది. భూమి శిస్తును గురించిన మన మదింపు ఆడమ్‌స్మిత్, అతని అనుచరుల సిద్ధాంతాల ప్రాతిపదికను ఆధారం చేసుకొనే పాటిస్తామనుకోవాలి. మన ద్రవ్యం మాత్రమే భారతదేశానిది. మన సైనికులు జొమిని (Jomini), బ్లాక్‌స్టోన్ (Blackstone), బెంథామ్ (Bentham), మిల్స్ (Mills), రికార్డో (Ricardo) వ్యూహాలను అధ్యయనం చేస్తారు. కాని మన ఆర్థికవేత్తల విధానం మూడు వందల ఏళ్ళ క్రితం నాటి అక్బరు చక్రవర్తికి మంత్రి అయిన అబుల్ ఫజల్ విధానం ఒకటిగానే ఉంది!"

| సంవత్సరం | మొత్తం ఆదాయం (పౌండ్లలో) | మొత్తం ఖర్చు (పౌండ్లలో) |
|---|---|---|
| 1792-93 | 5,512,761 | 3,873,859 |
| 1793-94 | 8,276,770 | 6,593,129 |
| 1794-95 | 8,026,193 | 6,567,808 |
| 1795-96 | 7,866,094 | 6,888,997 |
| 1796-97 | 8,018,171 | 7,508,038 |
| 1797-98 | 8,059,880 | 8,015,327 |
| 1798-99 | 8,652,033 | 9,139,363 |
| 1799-1800 | 9,736,672 | 9,955,390 |
| 1800-01 | 10,485,059 | 11,468,185 |
| 1801-02 | 12,163,589 | 12,410,045 |
| 1802-03 | 13,464,537 | 12,326,880 |
| 1803-04 | 13,271,385 | 14,395,405 |

| సంవత్సరం | మొత్తం ఆదాయం (పౌండ్లలో) | మొత్తం ఖర్చు (పౌండ్లలో) |
|---|---|---|
| 1804-05 | 14,949,395 | 16,115,183 |
| 1805-06 | 15,403,409 | 17,421,418 |
| 1806-07 | 14,535,739 | 17,508,864 |
| 1807-08 | 15,669,905 | 15,850,290 |
| 1808-09 | 15,525,055 | 15,392,889 |
| 1809-10 | 15,655,985 | 15,534,711 |
| 1810-11 | 16,679,197 | 13,909,981 |
| 1811-12 | 16,605,615 | 13,220,966 |
| 1812-13 | 16,336,290 | 13,515,828 |
| 1813-14 | 17,228,711 | 13,617,725 |
| 1814-15 | 17,297,280 | 15,955,006 |
| 1815-16 | 17,237,819 | 17,059,968 |
| 1816-17 | 18,077,578 | 17,304,162 |
| 1817-18 | 18,375,820 | 18,046,194 |
| 1818-19 | 19,459,017 | 20,396,587 |
| 1819-20 | 19,230,462 | 19,689,107 |
| 1820-21 | 21,352,241 | 20,057,252 |
| 1821-22 | 21,803,108 | 19,856,489 |
| 1822-23 | 21,171,701 | 20,083,741 |
| 1823-24 | 21,280,384 | 20,853,997 |
| 1824-25 | 20,750,183 | 22,504,156 |
| 1825-26 | 21,128,388 | 24,168,013 |
| 1826-27 | 22,383,497 | 23,312,295 |
| 1827-28 | 22,863,263 | 24,053,837 |
| 1828-29 | 22,740,691 | 21,718,560 |
| 1829-30 | 21,695,208 | 20,568,358 |
| 1830-31 | 22,019,310 | 20,233,890 |

| సంవత్సరం | మొత్తం ఆదాయం (పౌండ్లలో) | మొత్తం ఖర్చు (పౌండ్లలో) |
|---|---|---|
| 1831-32 | 18,317,237 | 17,048,173 |
| 1832-33 | 18,477,924 | 17,514,720 |
| 1833-34 | 18,267,368 | 16,924,332 |
| 1334-35 | 28,856,647 | 16,684, |
| 1335-36 | 20,148,125 | 15,994,804 |
| 1836-37 | 20,999,130 | 17,363,368 |
| 1837-38 | 20,858,820 | 17,553,525 |
| 1838-39 | 21,158,099 | 21,306,232 |
| 1839-40 | 20,124,038 | 22,228,011 |
| 1840-41 | 20,851,073 | 22,546,430 |
| 1841-42 | 21,837,823 | 23,534,446 |
| 1842-43 | 22,616,487 | 23,888,526 |
| 1843-44 | 23,586,573 | 24,925,371 |
| 1844-45 | 23,666,246 | 24,293,647 |
| 1845-46 | 24,270,608 | 25,662,738 |
| 1846-47 | 26,084,681 | 26,916,188 |
| 1847-48 | 24,908,302 | 26,747,474 |
| 1848-49 | 25,396,386 | 26,766,848 |
| 1849-50 | 27,522,344 | 26,960,988 |
| 1850-51 | 27,625,360 | 27,000,624 |
| 1851-52 | 27,832,237 | 27,098,462 |
| 1852-53 | 28,609,109 | 27,976,735 |
| 1853-54 | 28,277,530 | 30,240,435 |
| 1854-55 | 29,133,050 | 30,753,456 |
| 1855-56 | 30,817,528 | 31,637,530 |
| 1856-57 | 31,691,015 | 31,608,875 |
| 1857-58 | 31,706,776 | 41,240,571 |

రమేష్ చంద్రదత్ 1792 నుంచి 1857 వరకు గల మధ్యకాలాన్ని పరిగణనలోకి తీసుకొని ఇట్లా అన్నాడు "పద్నాలుగేళ్ళపాటు లోటు గనక ఉంటే ముప్పై రెండేళ్ళ మిగులు ఉన్నట్లుగా కనిపిస్తున్నది. సుమారు నూట డెబ్భై లక్షలు లోటు ఉంటే, సుమారు నాలుగు వందల తొంభై లక్షల మిగులు ఉంది. 46 సంవత్సరాల నుంచి భారతదేశపు పరిపాలన వల్ల మూడువందల ఇరవైలక్షల నికరలాభం ఉంది. అయితే ఈ డబ్బును భారతదేశంలో పొదుపు చేసేవారు కాదు. నీటివనరులకు కాని ఖర్చు పెట్టేవారు కాదు. కంపెనీ షేర్‌హోల్డర్లకు కప్పంగా ఉపయోగపడేది. కంపెనీ వాటాదార్లకు పాళ్ళు (dividend) పంచటానికి సరిపోకపోయేటప్పటికి, వాటా పాళ్ళు చెల్లించటానికి 'పబ్లిక్ డెట్ ఆఫ్ ఇండియా' (Public Debt Of India) పెరుగుతూ వచ్చింది. (1 ఆర్.సి.దత్ "ఇండియా అండర్ ఆర్లీ బ్రిటిష్ రూల్" పు. 408).

ఇంగ్లండ్‌లోను, భారతదేశంలోను అప్పులు పుట్టించడానికి రెండు స్పష్టమైన మార్గాలు ఉండేవి.

భారతదేశంలో ప్రభుత్వానికి డబ్బు అవసరమైనప్పుడు ప్రకటన చేసేవారు. ప్రకటనలో తెలిపిన నిర్ణీత రేట్ల ప్రకారం, నిబంధనల ప్రకారం ఋణం తీసుకొంటామని ప్రకటించేవారు. ఋణాలు తీసుకొనే విధానం వెల్లడిగా ఉన్నంతకాలం ఆసక్తిగల పెట్టుబడిదారు వాళ్ళకు తోచినంత పెట్టుబడి పెట్టేవారు. దానికి బదులుగా ఋణపత్రాలను పొందేవారు. ఋణాల ద్వారా పొందిన డబ్బంతా భారతదేశంలో సేకరించినదే.

ఇంగ్లాండులో మరో భిన్నమైన పద్ధతి ఆచరణలో ఉండేది. పార్లమెంట్ చేత ఏర్పాటుచేసిన ఒకే ఒక పద్ధతి ఉండేది. ఆ పద్ధతి ప్రకారం ఈస్టిండియా కంపెనీ ఇతర కార్పొరేషన్‌ల మాదిరిగా ఋణాన్ని సేకరించడం జరిగేది. అంటే బాండ్లద్వారా ఋణాన్ని సేకరించడం జరిగేది. స్వదేశంలో అప్పంతా కంపెనీ బాండ్లద్వారానే సేకరించడం జరిగేది.

కనీసం కంపెనీ పాలనలో పబ్లిక్ డెట్ (ఇండియా ప్రజారుణం) పూర్తిగా యుద్ధసృష్టే.

మనం రెండు రుణాల పురోగతిని ప్రత్యేకంగా పరిశీలిద్దాం.

**భారతదేశ ఋణం:**

1792లో భారతదేశ ఋణం £ 7,000,000 పౌండ్లకు కొద్దిగా మించి ఉండేది. ఏడేళ్ళలోపే £ 10,000,000 పెరిగింది. 1800లో £ 14,625,384 ఉండేది. మరాఠాలతో వెల్లెస్లీ యుద్ధాలు మొదలుపెట్టినప్పుడు, ఒక్క ఊపులో 1807-08 సంవత్సరంలో £2,339,087 వార్షిక వడ్డీని కలుపుకొని £ 30,098,875 మొత్తానికి భారతదేశ ఋణాన్ని పెంచాడు. శాంతి పరిస్థితులు నెలకొన్న తర్వాత, విముక్తి కలిగించడానికి అప్పులను తగ్గించే ప్రయత్నాలు జరిగాయి. ఈ విధానం వల్ల 1810-11లో భారతదేశ ఋణాన్ని £ 22,545,843 వడ్డీని £1,503,434కు తగ్గించడం జరిగింది. అయితే యుద్ధాలు సర్వకాలికం, శాంతి అరుదైన

సంఘటనగా ఉండేది. 1819-20లో నేపాల్ యుద్ధం వల్లను మొదటి మరాఠా యుద్ధం వల్లనూ భారతదేశ ఋణాన్ని £31,338,855కు పెంచడం జరిగింది. 1823-24 నాటికి శాంతి పరిస్థితులు నెలకొనడం వల్ల ఋణాన్ని తగ్గించడం జరిగింది. అయితే ఆ మరుసటి ఏడే 1824-25 సంవత్సరంలో మొదటి బర్మా యుద్ధం జరగడం వల్ల మళ్ళీ £38,316,486కు పెంచడం జరిగింది. 1835-36లో ఋణాన్ని £31,821,118కు పెంచడం జరిగింది. అయితే భారతదేశంలో ఒకదాని వెంబడి ఇంకో సైనిక వ్యాసంగం వస్తూనే వుండేది. ఆఫ్ఘన్ యుద్ధం, సింధ్ యుద్ధం, రెండు సిక్కు యుద్ధాలు రెండో బర్మా యుద్ధం - ఈ యుద్ధాల వల్ల 1852-53 సంవత్సరంలో £ 52,313094కు ఋణం పెరిగింది. వడ్డీ కూడా £2,479,133కు పెరిగింది. 1853-54లో ప్రజాపన్నుల విధానాన్ని ఆరంభించారు. దీనివల్ల 1855-56 సంవత్సరంలో భారతీయ ఋణం £ 55,546,650కు పెరిగింది. 1857-58వ సంవత్సరంలో సిపాయిల తిరుగుబాటు లేదా భారత స్వాతంత్ర్య సమరం జరిగింది. దీనివల్ల భారతదేశ ఋణం £ 60,704,084కు పెరిగింది. ఇంగ్లండు దేశపుబాండ్లు The Home Bond Debt (England) 1800లో హోం బాండు ఋణం £1,487,112 ఉండేది. దానికి వడ్డీరేటు 5% అయితే వెల్లెస్లీ యుద్ధాల వల్ల కూడా ఈ ఋణభారం పెరగడం మొదలైంది. 1807-08 సంవత్సరంలో £ 4,205,275కు పెరిగింది. 1811-12లో 5% వడ్డీ రేటు చొllన £ 6,565,900 గరిష్ఠ పరిమితికి చేరుకున్నది. 1818-17వ సంవత్సరంలో వడ్డీ రేటును 4%కి తగ్గించారు. ఆ తర్వాత ఎప్పుడూ కూడా వడ్డీని 4%కి మించి పెంచలేదు. 1814-15లో ఇంగ్లండు ఋణాన్ని £4,376,976 పౌండ్లకు తగ్గించారు. మొత్తం మీద తగ్గింపులవల్ల 1840-41లో £1,734,300కు తగ్గింది. ఆఫ్ఘన్ యుద్ధం, సిపాయిల తిరుగుబాటు వల్ల ఈ ఋణం £3,894,400కు పెరిగింది. ఈ పెరుగుదలకు సిపాయిల తిరుగుబాటుకు అయిన ఖర్చు £40,000,000 అదనం.

భారతదేశ ఋణంతో పోల్చిచూసినప్పుడు ఇంగ్లీషు బాండు ఋణం చాలా తక్కువగా కనిపించడం ఆశ్చర్యకరమే. అయితే ఈస్టిండియా కంపెనీ ఇంగ్లండులో ఋణం పొందడానికి పార్లమెంటరీ నిబంధనలు అనేక పరిమితులు విధిస్తాయని మనం తెలుసుకున్నప్పుడు ఈ ఆశ్చర్యం ఎంతో కాలం నిలవదు. పార్లమెంటు కంపెనీ నిబంధన వల్ల కలిగే నష్టాలను కాదని ప్రయోజనాలను పొందడానికి ఎప్పుడూ ఉత్సుకతతో ఉండేది. భారతదేశం మీద అధికారం సంపాదించుకోటానికి బ్రిటిష్ పార్లమెంటుకు చాలా ఉత్సాహం ముగింపుకు వచ్చేసరికి అదెప్పుడు సమస్యాత్మకంగానే కనబడింది. తాత్కాలిక విజయాలను నమ్ముకొని నమ్మకం కలగని పథకంతో బ్రిటిషు వారి శ్రేయస్సుకు భంగం కలిగించటం ఇష్టం లేక బ్రిటిషు పార్లమెంటు ఎప్పుడూ వెనకాడుతూనే వ్యవహరించేది. కాబట్టి కంపెనీ తీసుకొనే ఋణాలపై పార్లమెంటు కఠినమైన ఆంక్ష విధించింది. కంపెనీ భారతదేశం మీద పట్టును కోల్పోయి, ఇంగ్లీషు పెట్టుబడి మొదటికే మునిగిపోతుందనే అనుమానంతో పార్లమెంటు ఎప్పటికప్పుడు ఆంక్షలు విధించేది.

# V

## భారతదేశం - 1858 సంవత్సరపు శాసనం

ఇంగ్లండ్ సౌభాగ్యానికి ఈస్టిండియా కంపెనీ ఒక వనరు వంటిదనేది యథార్థమే అయినప్పటికీ ఈస్టిండియా కంపెనీ బ్రిటిష్ పార్లమెంటు నుంచీ బ్రిటిష్ ప్రజానీకం నుంచీ చాలా అవమానాలు భరించింది.

తనకు భారతదేశం వర్తకం మీద వున్న గుత్తాధిపత్యానికి ఈస్టిండియా కంపెనీ చాలా మురిసిపోయేది. ఈస్టిండియా కంపెనీకున్న ఈ హక్కును కొనసాగించటానికి ప్రత్యామ్నాయంగా దాని నుంచి గరిష్ట లాభాన్ని పొందడానికి నిశ్చయించుకున్నాయి. పరిపాలనలో ఉన్న బలహీనతనూ ఆధారంగా తీసుకొని డబ్బుగుంజటానికి, జోక్యం చేసుకోటానికీ సావకాశంగా తీసుకున్నారు. భారతదేశంలో వర్తకానికి కొత్త కాలపరిమితి పత్రం (Renewal of Character) మంజూరు చేయాల్సివచ్చిన తరుణాన్ని కంపెనీ సంపాదన మొత్తం పిండేసుకోటానికి సావకాశంగా వాడుకున్నారు.

కంపెనీ పుట్టిన తొలిదశలోనే వర్తకం గుత్తాధిపత్యం మీద ఒక వివాదాన్నే లేవదీసి వాగ్వాదాలనన్నిటినీ చాలా కఠినంగా చర్చించడం జరిగింది. 1833 వరకు, కంపెనీ తన గుత్తాధిపత్యాన్ని కొనసాగించడానికి ఇంగ్లీషు రాజకీయవేత్తల మనస్సును విజయవంతంగా చూరగొనడానికి ప్రయత్నించింది. అయితే ఆ సంవత్సరంలో దాని గుత్తాధిపత్యానికి వ్యతిరేక ఆందోళన బయలుదేరింది. దీనికి అటు కంపెనీ ఇటు మంత్రులు లోబడవలసి వచ్చింది. ఈస్టిండియా వర్తకం ఇంగ్లీషు ప్రజలందరికీ అందుబాటయ్యేలా చేశారు.

1834 చట్టం వల్ల కంపెనీ వాణిజ్యసంస్థగా ఉండే ప్రతిపత్తికి స్వస్తి చెప్పవలసి వచ్చింది. కంపెనీ బాధ్యతలు ఎలా నెరవేర్చవలసి వచ్చిందో ఈ కింది విషయాల వల్ల తెలుసుకోవచ్చు:

"ప్రత్యక్ష వాణిజ్య ఆస్తినంతా 1834 చట్టం ప్రకారం అమ్మగా £15,223,480 ఆదాయం వచ్చింది. భారతదేశ ఋణాన్ని వదిలించుకోటానికి £8,191,336 వెచ్చించడం జరిగింది. ఇంగ్లండులో ప్రాదేశిక ఖర్చులను చెల్లించడానికి £2,218,831 పౌండ్లను, స్వదేశి బాండు రుణంలో కొంత భాగాన్ని తీర్చడానికి £1,788,525 వెచ్చించడం జరిగింది. 1874లో కంపెనీ పెట్టుబడి షేర్ల ముదరా చెల్లింపుకోసం £ 60,00,000 చక్రవడ్డీ మీద సెక్యూరిటీ ఫండ్‌ను ఏర్పర్చడానికిగాను £20,00,000 బ్యాంక్ ఆఫ్ ఇంగ్లండులో నిధుల రూపంలో పెట్టుబడి పెట్టడం జరిగింది. ఓడ యజమానులకు, ఇతరులకు నష్టపరిహారంగా £5,61,600 ఇచ్చారు. మిగిలిన £4,63,135 భారతదేశంలోని ప్రభుత్వం కోసం అందుబాటులో

ఉండే నగదు నిలవగా ఇంగ్లండులోనే అట్టి పెట్టడం జరిగింది. అందుబాటులో లేని ఆస్తులను కంపెనీ వాణిజ్య ఆస్తులుగా పేర్కొన్నది. అంటే లీడన్ హాల్ స్ట్రీట్‌లోని ఇండియా హౌస్, సైనిక స్టోరు విభాగం కోసం ఉంచిన ఒక గోదాము, భారతదేశంలో స్వంత ఆస్తి మొత్తం £6,35,445 విలువ చేసేవి కంపెనీ చేతిలోనే ఉండిపోయాయి. అయితే ప్రభుత్వం ఉపయోగార్థం వాటిని వినియోగించుకోవచ్చు".

భారతదేశంలో కంపెనీ వర్తక సంస్థగా అంతరించినప్పటికీ, రాజకీయ యాజమాన్యాన్ని కొనసాగిస్తూనే వుంది. దురదృష్టవశాత్తు కంపెనీకి రోజులు దగ్గరపడ్డాయి.

1857నాటి సిపాయిలు తిరుగుబాటులో ఈస్టిండియా కంపెనీ దక్షతతో వ్యవహరించ నందు వల్ల, దాన్ని రద్దు చేయడం జరిగిందని తలంచడం పొరపాటే అవుతుంది. అందుకు భిన్నంగా తిరుగుబాటు వాస్తవంగా జరగడానికి ముందు నుండే బ్రిటిష్ రాజపీఠం, భారత ప్రభుత్వాన్ని ప్రత్యక్షంగా చేపట్టే విషయాన్ని గురించి చర్చ ప్రారంభమైంది. అంటే తిరుగుబాటు జరిగినా జరగకపోయినా, పరోక్షంగా తాము వర్తక కార్పొరేషను ద్వారా సమకూర్చిన "గొడ్డు మాంసపు ముక్కలను" చల్లి, ఆకర్షించి పెంచి పోషించిన సంపదను ఆ కార్పొరేషను నుండి రాబట్టుకొని తమ గుప్పిట్లో పెట్టుకోవడానికి బ్రిటిష్ రాజకీయ దురంధరులు ఆరాటపడ్డారని భావించవచ్చు. ఈ డొంక తిరుగుడు పద్ధతి ఓపికలేని వాళ్ళకి విసుగు, చిరాకు కలిగిస్తుంది. కొందరు సహించలేకపోయినారు; జాప్యమౌతుందని లార్డ్ పామర్‌స్టన్ (Lord Palmurston) బలమైన మెజారిటీతో అభిప్రాయపడ్డాడు. క్రిమియన్ యుద్ధంలో తనకు వచ్చిన కీర్తిప్రతిష్టలతో లార్డ్ పామర్‌స్టనుకు 1857లో పెద్ద మెజారిటీ వచ్చింది. వెంటనే కంపెనీ డైరెక్టర్లు ఆశ్చర్యపడేట్లు - కంపెనీని రద్దుపరిచి బ్రిటీషు ప్రభుత్వం భారతదేశాన్ని నేరుగా పరిపాలించే బిల్లును ప్రతిపాదించాడు.

దురదృష్టవశాత్తు 1857లోనే సిపాయిల తిరుగుబాటు జరిగింది. దీనివల్ల, అదివరకే రద్దు చేయాలని వున్న పథకానికి బలమైన కారణం దొరికింది.

1857 డిసెంబర్ 31న కంపెనీ చైర్మన్, డిప్యూటీ చైర్మన్ పామర్‌స్టన్ ప్రకటనకు సమాధానమిస్తూ భారతదేశ పరిపాలనకు కంపెనీతో సమానమైన "ఒక మధ్యస్థమైన, రాజకీయాలతో సంబంధంలేని పూర్తిగా స్వతంత్ర ప్రతిపత్తిగల ఒక సంస్థ" ఆవశ్యకత ఎంతైనా ఉందని కోరారు.

దీనికి తోడు కంపెనీ పార్లమెంటు ఉభయ సభలకు క్రమానుసారమైన దరఖాస్తును పెట్టింది. జాన్ స్టువర్ట్ మిల్ (John Stuart Mill) తాను తయారుచేసిన దరఖాస్తులో కంపెనీ రద్దుకోసం బిల్లును ప్రవేశపెట్టినవారి వాదాలలోని మిథ్యాహేతువులను ఎత్తిచూపాడు. మొదటి నుంచి కూడా బ్రిటిష్ ప్రభుత్వం బోర్డు ఆఫ్ కంట్రోలు మీద అధిపతిగా ఒక మంత్రిని నియమించడం ద్వారా భారతదేశ ప్రభుత్వం మీద అజమాయిషీ కలిగి ఉండేది.

భారతదేశంలోని ప్రభుత్వానికీ, బ్రిటిష్ మంత్రికీ మధ్య డైరెక్టర్‌ల కోర్టు ఉండేది. కొత్త బిల్లు ఈ డైరెక్టరు కోర్టునే రద్దు చేసే ప్రతిపాదన చేసింది. ఈ డైరెక్టర్ల కోర్టు (ఈస్టిండియా కంపెనీ సంస్థ విభాగం) అనేది అనుభవం రూపు దిద్దుకున్న సంస్థ అని, ఇది భారతదేశపు పరిపాలనను అంతా వాస్తవంగా అజమాయిషీ చేసే బ్రిటిష్ మంత్రికి మంచి మార్గదర్శకంగా ఉండగలదని మిల్ వాదించాడు. అంతే కాక పరిపాలన విధానం వల్ల ఏదైనా దుష్పరిణామాలు తలెత్తితే దానికి నివారణగా డైరెక్టర్‌ల కోర్టును రద్దు చేసి బ్రిటిష్ మంత్రిని నిరంకుశునిగా చెయడం వ్యాధికంటె చెడ్డదైన చికిత్స కాగలదని మిల్‌వాదన. డైరెక్టర్ల కోర్టు సహాయం లేకుండా, మంత్రి నేరుగా భారతదేశపు పరిపాలనను నిర్వహించినట్లయితే, అది దోషరహితంగా ఉండగలదని భావించడం అంటే, తన ఇష్టం వచ్చినట్లు పరిపాలించే సర్వాధికారాలు గల మంత్రి, భారతదేశ పరిపాలనా నిర్వహణను లోపభూయిష్టంగా సాగించడానికి కారణం, అనుభవజ్ఞులైన బాధ్యతాయుతులైన వారి సహాయం పొందినందువల్లనేనని భావించడమన్నమాట".

ఇంగ్లండ్‌లో భారతదేశానికి భవిష్యత్ అనుబంధం గురించి భిన్నాభిప్రాయాలు తలెత్తాయి. ఇంగ్లండ్‌లో ప్రముఖ పత్రిక అయిన ది స్టాన్లే రివ్యూ (The Stanlay Review) భారతదేశాన్ని ఇంగ్లీషు రాజకీయాల నుంచి దూరంగా ఉంచడానికి ఈస్టిండియా కంపెనీ ఉండాలని వాదించింది. భారతదేశానికి వెళ్ళిన ఇంగ్లీషువారు నిరంకుశులుగా తయారయ్యారని, దీనివల్ల ప్రజాస్వామ్యానికి ముప్పు వాటిల్లగలదని అది సాధికారంగా వాదించింది.

-తాకితే తిమ్మురు పట్టే టార్పిడో చేపలాగా, భారతదేశం ఇంగ్లండ్‌కు లాభకరమైన కార్యకలాపాలను స్తంభింపజేయగలదని, ఇంగ్లండ్ స్వేచ్ఛానైతిక జీవనానికి తిమ్మురు పట్టించగలదని" అంతేకాక ....." ఇంగ్లండ్ పూర్తి అవగాహనలోకి తీసుకుంటే భారతదేశం ఒక పాఠశాలగా పనిచేస్తుంది. నేపుల్స్ రాజు నీతిసూత్రాలు మిసెస్ స్టోవెస్ లెగ్రీ (Mrs Stower's Legree) కర్తవ్యదీక్షనూ ఆ పాఠశాలలో నేర్చుకోవచ్చును" అని ఆ పత్రిక ధైర్యంగా ప్రకటించింది.

ఇతరులు ముఖ్యంగా కాంటె (Conte) శిష్యుడైన రిచర్డ్ కాంగ్రీవ్ (Richard Congreve) తన భవిష్యత్తు తాను రూపొందించుకొనే సావకాశం ఇవ్వాలని వాదించాడు. ఒక దేశపు ప్రజలు ఇంకో దేశపు ప్రజల్ని పాలించటం అవినీతి; పైగా మానవాభివృద్ధి, ఉపకారి కాదు అన్నాడు. భారతదేశాన్ని ఇంగ్లీషువారు వదలిపెట్టిన తరువాత, మరేదేశం వారు అడుగు పెట్టకుండా నిరోధించడానికి గాను ఒక అంతర్జాతీయ బోర్డును నెలకొల్పాలని ఆయన ప్రతిపాదించాడు. ఆ బోర్డు పరిపాలనను క్రమబద్ధం చేస్తుందని, భారతీయులు స్వపరిపాలనలో సమర్థులయ్యే వరకు, నిర్వహించవచ్చు.

ఏమైనప్పటికీ ఈ ఉద్దేశాలేవీ కూడా బ్రిటిష్ పార్లమెంటేరియన్‌ల అభిప్రాయాలతో సంవదించక పోబట్టి వారి తుది నిర్ణయం వేరుగానే జరిగింది. ఈస్టిండియా కంపెనీని

రద్దుపరచి, భారత దేశ ప్రభుత్వాన్ని తక్షణమే బ్రిటిష్ రాజరిక పాలన కిందికి తీసుకొని రావాలని వాళ్ళు నిర్ణయించారు. ద్వంద్వ ప్రభుత్వానికి బదులుగా ప్రత్యక్ష ప్రభుత్వాన్నే వాళ్ళు కోరారు. దీనివల్ల అర్థీగాని, స్వేచ్ఛాయుత ప్రజాభిప్రాయంగాని ఎటువంటి ప్రభావం కలిగించలేదు. సామర్స్టన్ కంపెనీ రద్దు కోసం, భారతదేశపు భవిష్యత్ ప్రభుత్వపాలన కోసం బిల్లును ప్రవేశపెట్టాడు. ఈ బిల్లుకు ఆమోదం దొరకక ముందే "కాన్స్పిరసీ బిల్" (The Conspiracy Bill) సామర్స్టన్ ప్రభుత్వాన్ని కూలదోసింది. కన్సర్వేటివ్ అయిన లార్డ్ డెర్బీ (Lord Derby) నాయకత్వంలో నూతన ప్రభుత్వం ఏర్పడింది. సామర్స్టన్ పడిపోయిన తరువాత ఆయన బిల్లు బుట్టదాఖలా అయింది. ఛాన్స్లర్ లార్డ్ డెర్బీ కింద ఛాన్స్లర్ (Chancellor) పదవి నిర్వర్తించిన బెంజమిన్ డిస్రేలి (Benjamin Disraeli) భారతదేశపు బిల్లును ప్రవేశపెట్టాడు. జాన్ స్టూవర్ట్ మిల్ ఈ రెండు బిల్లుల యోగ్యతలను పోల్చిచూసిన నివేదిక చాలా ప్రబోధపూర్వకమైంది. తర్వాతి సంఘటనలు ఆయన చేసిన వాదాల్లో వాస్తవాల్ని ఋజువుచేసినవి.

"ఈ ఇబ్బందులు (ఒక దేశం మరో దేశాన్ని పరిపాలించటం) అధిగమించటానికి కనిపెట్టిన సాధకోపాయాలు మంత్రికి అప్రతిహత అధికారాలివ్వటం. రెంటి మధ్య విభేదాంశాలు లేవు మంత్రికి సలహామండలి ఉంటుంది. నిరంకుశ పాలకులకు కూడా సలహాసంఘాలు ఉంటాయి. ఒక నిరంకుశుని మండలికీ, నిరంకుశుడు కాకుండా నిరోధించే మండలికీ తేడా ఏమంటే మొదటిది అతని మీద ఆధారపడి ఉంటుంది, రెండోది స్వాతంత్ర్యత కలిగి ఉంటుంది. మొదటి బిల్లు (లార్డ్ సామర్స్టన్ బిల్లు) ప్రకారం మంత్రే మొత్తం మండలిని నియమిస్తాడు. రెండో బిల్లు (డిస్రేలి బిల్లు) ప్రకారం మంత్రి సగం మండలిని నియమిస్తాడు. దానికి ఒప్పగించిన కార్య విధులను రెండింట్లోను కొన్ని తేలికపాటి మినహాయింపులతో, మంత్రి విచక్షణకు వదలివేయడం జరిగింది.

లార్డ్ పామర్స్టన్ బిల్లు కంటె డిస్రేలి బిల్లుకు ఎక్కువ దుర్గతి పట్టింది. అది పూర్తిగా వీగిపోయింది. దానితో 1858 ఆగస్టులో కొత్త బిల్లును ప్రవేశపెట్టి, "భారతదేశానికి మంచి ప్రభుత్వాన్ని ఇచ్చే చట్టంగా" దాన్ని ఆమోదింపజేయడం జరిగింది.

ఈ చట్టంలో నిబంధన (75వ పరిచ్ఛేదం) ఇప్పటికీ చాలా వరకు భారతదేశపు పరిపాలనను క్రమబద్ధం చేస్తుంది. దీన్ని దాని స్వభావాన్ని బట్టి రెండు తరగతుల కింద విభజించవచ్చు.

1. గత విషయాలతో సంబంధించిన వ్యవహారాలు
2. భవిష్యత్తు విషయాలకు సంబంధించిన వ్యవహారాలు.

మనం మొదట గత విషయాలతో వ్యవహరించే వాటిని పరిశీలిద్దాం. ఇవి ప్రధానంగా ఖజానాకు, వాణిజ్యానికి సంబంధించిన ఒడంబడికల పరిష్కారాలకు సంబంధించినవి. ఈ

చట్టం 42వ పరిచ్ఛేదం ఇట్లా తెలియజేస్తుంది. ఈస్టిండియా కంపెనీ పెట్టుబడి వాటాల (stock) మీద డివిడెండ్‌ను ఒక్క భారతదేశపు ఆదాయాల మీద ఖర్చు లెక్క వ్రాయాలి.

భారతదేశం, ఇంగ్లండ్ దేశాలకు సంబంధించి అన్ని ప్రశ్నలనూ సమభావంతో పరిష్కరించవలసి ఉంటుంది. అయితే భారతదేశపు ఋణం సమస్య అన్నిటి కంటె ముఖ్యమైంది. భారతదేశపు ఋణాన్ని ఎవరు భరిస్తారు? అన్న విషయం గొప్ప ప్రశ్నార్థకమైంది.

అసలు దానికి బాధ్యులెవరు? ఋణం తీసుకోటానికి దారితీసిన కారణాలేమిటి? సిపాయిల తిరుగుబాటు జరిగిన వెంటనే ఈ సమస్యను చర్చించిన మేజర్ వింగేట్ (Major Wingate) చాలా విజ్ఞానపూర్వకమైన వ్యాఖ్యానం చేశాడు. "భారతీయులకు, వాళ్ళ వ్యవహారాల నిర్వహణలో, వాళ్ళ అభిప్రాయాల కేమైనా విలువ వున్నదా? భారతదేశ ప్రభుత్వపు పన్నుల విధానం ఖర్చులను, ఈ దేశపు ప్రభుత్వ జోక్యాలుగాని, భారతదేశ శ్రేయస్సు దృష్ట్యా మధ్యవర్తిత్వాలు గాని లేకుండా క్రమబద్ధం చేయడం జరిగిందా? మొదటి నుంచి ఇప్పటి వరకు అవలంబిస్తున్న భారత ప్రభుత్వం రాజ్యం విధానాలు, అధికారాలు పరిశీలిస్తే, బ్రిటిషు పార్లమెంటు నుంచి సంక్రమించిన అధికారాలు కావు. బ్రిటీషు పార్లమెంటు భారత ప్రభుత్వానికి ఋణం చేసే అధికారం ఇచ్చింది; దానికి దాఖలా మొన్న మొన్నటి ప్రభుత్వ ఋణం (debeuture loan); పార్లమెంటు ఈస్టిండియా కంపెనీని బ్రిటిష్ జాతికి కేవలం ధర్మకర్తగా (trustee) ప్రకటించింది. ఈ దృష్టితోనే వాళ్ళు ట్రస్టు నిబంధనలను ఆ యా కాలాలలో మార్చడం జరిగింది. చివరికి పూర్తిగా ధర్మకర్తలను తొలగించడం జరిగింది. విషయాన్ని జాగ్రత్తగా పరిశీలించినప్పుడు భారతదేశ ప్రభుత్వం ఇప్పటి వరకు దూరంగా ఉన్న ఒక రాష్ట్ర ప్రభుత్వంగాను, బ్రిటిష్ ప్రభుత్వంలో ఒక శాఖగాను కనిపించింది. బోర్డ్ ఆఫ్ కంట్రోలు ప్రెసిడెంటు ద్వారా పనిచేసే బ్రిటిష్ మంత్రివర్గం వాస్తవమైన ప్రచోదక శక్తిగా ఏర్పడింది. ఆశక్తి భారతదేశపు పరిపాలకుల పరంపరను నిర్ణయించేది. ఈస్టిండియా కంపెనీ ఇందుకు అనుకూలమైన తెరమరుగుగా ఉండేది ..... వాస్తవాలు ఈ విధంగా ఉంటే వాళ్ళు ఆక్షేపణ చేయడానికి వీలులేదు. మొదటి నుంచి చివరి వరకు భారతదేశ ప్రభుత్వపు చర్యలు బ్రిటిష్ జాతి చర్యలుగా ఉండేవనే నిర్ణయానికే మనం రావలసి వస్తున్నది. భారతదేశం ఎప్పుడూ రాజ్యాంగం నీడలో నైనా ఉండలేదు. కనీసం జాతీయ ప్రభుత్వాన్ని కూడా ఇవ్వలేదు. అయితే పరంపరగా అధికారంలోకి వచ్చిన బ్రిటిష్ పార్లమెంట్లు, బ్రిటిష్ పరిపాలనల ప్రకారం బట్టి చూస్తే భారతదేశం ఒక ఆక్రమిత దేశంగా పాలింపబడింది.

**"భారతీయ ఋణం ఈ దేశ ప్రభుత్వం చేసిందే. ఈ బాధ్యతల నుంచి ఎలా తప్పుకోగలుగుతాం?"** బ్రిటిషు ప్రజానీకపు హృదయాలను స్పర్శిస్తూ ఇంగ్లండు ప్రయోజనాలను గురించి భారతదేశానికి జరిగే నష్టాన్ని గురించి విన్నవించాడు శ్రీ వింగేట్ (Mr. Wingate)

"ఈ ప్రయోజనాలను పరిశీలించడానికి ఒక ముఖ్యమైన వాస్తవం ఒకటి ఉంది. దాన్ని పాఠకుడెప్పుడూ మనసులో ఉంచుకోవాలి. ఆ ప్రయోజనాలు చిన్నవైనా, పెద్దవైనా,

ఈ జాతి సంపాదించుకున్నది సున్న. ఈ తరం ఇంగ్లీషువాళ్ళ చెవులలో ఇది ఆశ్చర్యకరమైన మాటగా వినిపించవచ్చు. కెనడా తిరుగుబాటు దారులకు, కాఫిర్ యుద్ధాలకు (Coffre Wars), సిలోనులో రాచరికం మీద తిరుగుబాట్లకు, వెస్టిండియా బానిసల బానిసత్వ విమోచనకు భారీ మొత్తంలో బిల్లులు చెల్లించిన విషయం ఈ తరంవారు ఇంకా మరచిపోయి ఉండకపోవచ్చు. మన కాలనీలను, మన మీద ఆధారపడిన వారిని రక్షించడానికి, పరిపాలించడానికి అయ్యే ఖర్చు పార్లమెంటుకు సమర్పించిన ఆర్థిక అంచనాలు ఏడాదికోసారి గుర్తుచేస్తాయి. అయితే ఈ మాటలు, అక్షరాలా సరిఅయినవి. "విచిత్రం" అని వీరు ఆశ్చర్యపడవచ్చు ఎందుకంటె వలసరాజ్యాలు స్వాధీనం చేసుకోవడానికి ఎంతో ఖర్చుపెట్టడం జరిగింది. కృతజ్ఞతలేని విదేశీయుల కోసం ఎంతో ఖర్చుతో కూడిన యుద్ధాలు చేయవలసి వచ్చింది. సువిశాలమైన భారత సామ్రాజ్యం అభివృద్ధికి గాని, సంపాదనకు గాని డబ్బును ఖర్చుపెట్టడం జరగలేదు. అది మాటలతో లిఖించేది కాదు: నమ్మడానికి దిగ్భ్రమగా ఉంటుంది. దిగ్భ్రమ నిజమే మరి: అయితే దాని వెనుక మరింత ఆశ్చర్యజనకమైన విషయం మరొకటుంది. ఈ దేశం ఒక్క షిల్లింగు కూడా ఖర్చుపెట్టకుండా సాధించడం జరిగిందనేది యథార్థం. ఖర్చు ఏ మాత్రం పెట్టనప్పటికీ భారతదేశం మాత్రం గ్రేట్ బ్రిటన్‌కు క్రమంగా అధిక కప్పం చెల్లిస్తూ వస్తుంది. ఈ శతాబ్ది కాలంలో నమ్మదగనంత మొత్తాన్ని వంద పదిలక్షల స్టెర్లింగులను చెల్లించడం జరిగింది. "....." న్యాయమనే తక్కెడలో తూచినప్పటికీ భారతదేశం చెల్లించిన కప్పాన్ని స్థూలదృష్ట్యా గాని మానవతాదృష్టికి మాత్రం పూర్తి విరుద్ధం.

భారతదేశపు సంకటాల్ని వివరిస్తూ శ్రీ వింగ్టే ఇంగ్లీషు ప్రజానీకాన్ని ఇలా అడిగాడు:- " భారతదేశంలో మన విధానం నిస్వార్థంగా, ఆ దేశపు శ్రేయస్సు దృష్ట్యానే దయాగుణంతోనూ మన మీద ఎటువంటి ప్రభావం కలుగజేయని రీతిగా నిర్ణయించబడిందా? భారతదేశంలో తయారై ఈ దేశంలోకి దిగుమతి చేసుకున్న వస్తువుల మీద నిషేధ సుంకాలను విధించడం, భారతదేశంలోకి దిగుమతి చేసుకొన్న బ్రిటిష్ ఉత్పత్తుల మీద కేవలం నామమాత్రపు సుంకాలను విధించడంలో ఒకే సూత్రం మనల్ని నిర్దేశించిందా? భారతదేశం నుంచి గ్రేట్ బ్రిటన్‌కు ఎగుమతి చేసిన పత్తిమీద సుంకం నుంచి మినహాయింపు ఉండటం, ప్రపంచంలోని ఇతర దేశాలకు ఎగుమతి చేసినప్పుడు పన్ను విధించడం అనేది భారతదేశానికి సంబంధించినంత వరకు సదుద్దేశమేనా? బ్రిటిష్ నౌకల మీద భారతదేశానికి తెచ్చిన వస్తువుల మీద సుంకం అవే వస్తువుల మీద ఇతర దేశాల నుంచి తెచ్చిన వాటిమీద కంటె సగానికి సగమే విధించటం భారతీయుల ఉపకారం కోసమా? భారతదేశంలోని యూరోపియన్‌లను భారతీయుల న్యాయస్థానాల నుంచి మినహాయించడం పూర్తిగా స్వదేశీ ప్రయోజనాలకు సంబంధించినవేనా? దాని వల్ల వంద కేసుల్లో తొంభై తొమ్మిది కేసుల్లో న్యాయం జరుగదు కదా? ఇది కూడా భారతీయుల లాభం కోసమేనా? భారతీయుల విద్య విజ్ఞానాలకు సదుపాయాలు చేయకుండానే యూరోపియనులకు మతానికి, మరువులకు

వనరులు ఏర్పాట్లు చేయటం పన్నులు చెల్లిస్తున్న హిందూ, ముసల్మానుల సంక్షేమం ఆలోచించేనా? భారతదేశంలో వసూలుచేసిన పన్నుతో ప్రాచ్యదేశాల్లో బ్రిటిషు సామ్రాజ్యాన్ని స్థాపించుకుంటూ, విస్తరించుకుంటూ - మిగతా బ్రిటిష్ అధీన రాజ్యాల్లో సైనిక ఖర్చులూ తామే భరించడం, భారతీయుల మీద వున్న నిస్వార్థ దృష్టేనా? చివరకు ఇదే శతాబ్దంలో భారతదేశం పన్ను ఆదాయం నుంచి నూరు మిలియన్ల స్టెర్లింగులు "స్వదేశీ చార్జీలు" (The home charges) అనే దానిని భరించడానికి బ్రిటనుకు తరలించటం భారతీయులకు లాభం కలుగచేయాలనేనా? నిష్కపటంగా ఆలోచించే ప్రతి వ్యక్తి అంతఃకరణతో ఆలోచించుకోవాల్సిన విషయాలివి. భారతదేశానికీ, బ్రిటనుకూ జరిగేలాభాలు వేరు వేరుగా ఉంటాయన్న విషయం ద్యోతకం అవుతుందా కాదా అన్నది తేల్చుకోవాలి".

న్యాయం కోసం కాని, మానవతా దృష్టితో గాని చూడమని చేసిన వాదం నిష్ఫలితాలయ్యాయి. భారత సామ్రాజ్యం సంపాదించుకోటానికి చేసిన ఋణాన్ని పంచుకోడానికి ఇంగ్లీషు పార్లమెంటు ససేమిరా తిరస్కరించింది; ఈస్టిండియా ఋణం చాలావరకు అనుత్పాదకమైనది. ఈ ఋణం మొత్తం $ 69,473,484 వరకు ఉంటుంది. మొత్తం ఈ ఋణభారాన్ని కంపెనీ వ్యవహారాలతో ఏ మాత్రం సంబంధంలేని పేద స్వదేశీయులమీద రుద్దడం జరిగింది. అంతేకాదు; దురదృష్టవశాత్తు జరిగిన సిపాయిల తిరుగుబాటు వల్ల £40,000,000 ఖర్చు అయ్యింది. న్యాయానికి సామ్రాజ్య సంపాదనకు గాను అయిన న్యాయ సమ్మతమైన ఖర్చుగా ఇంగ్లండు సిపాయిల తిరుగుబాటు కయిన ఖర్చు చెల్లించవలసి ఉంటుంది. భారతదేశ పన్ను చెల్లింపుదారుల తరఫున వాదించిన శ్రీ జాన్ బ్రైట్ (John Bright) పార్లమెంట్‌కు ఈ విధంగా నివేదించాడు; "తిరుగుబాటుకు ఖర్చయిన నాలుగు కోట్ల పౌండ్ల డబ్బు భారత ప్రజానీకం మీద రుద్దడం దుస్సహమైన భారమే అవుతుంది. ఈ భారం పార్లమెంట్ యాజమాన్యం లోపం వల్లను, ఇంగ్లీషు ప్రజల చేతల వల్లను అయినటువంటిది. "ప్రతి మనిషికీ న్యాయం జరగాల్సి ఉంటే, నాలుగు కోట్ల పౌన్లు ఈ దేశం (ఇంగ్లాండు) ప్రజల మీద పన్నులు విధించి ఋణభారం తీర్చుకోవలసి ఉంటుంది".

ఈ అన్యాయపు ఏర్పాట్ల వల్ల జరిగిందేమంటే భారతదేశ ప్రజలు ఎన్నో లక్షల, కోట్ల పౌనుల ఋణానికి సామ్రాజ్యాన్ని కొనుక్కున్నారు. ఆ ఖర్చులో భాగంగా బ్రిటిష్ రాజ్యానికి కప్పం చెల్లించడం జరిగింది. మరోమాటలో సామ్రాజ్యం ఒక బహుమతి లేదా ఒక ధర్మనిధి అని గాని చెప్పవలసి ఉంటుంది. ఈస్టిండియా కంపెనీ వాటాలకు సంబంధించిన ఏర్పాట్లు అన్యాయమైన రీతిలోనే ఉన్నాయి. కంపెనీ వాటాలను అప్పుద్వారా విడుదలచేసి ఆ అప్పు అదివరకే ఉన్న రుణానికి చేర్చటం వల్ల మరింత అధికమయింది. ఈ రుణాన్ని భారత ప్రభుత్వ ఋణంగా (Indian Govt. Debt) వ్యవహరించటం జరిగింది.

ఈ చట్టం ఏమి చేసిందంటే బోర్డు ఆఫ్ కంట్రోలును నాశనం చేసింది. చట్టరీత్యా కంపెనీ అంతరించినా, అన్ని వ్యవహారాల్లోను ఈస్టిండియా కంపెనీ అస్తిత్వం అగుపించేది.

ఈనాటికీ భారతదేశపు శిస్తు ఆదాయం నుంచి చెల్లించిన వడ్డీల రూపేణా కంపెనీ డివిడెండ్లను పొందుతూనే ఉన్నది. ఈ విధానం వల్ల ఆశ్చర్యజనకమైన ఫలితం ఏమంటే **ఇంగ్లండ్‌కు లాభాలు, భారతదేశానికి ఖర్చులు.** భారతదేశానికి న్యాయం కలిగించే ప్రతి ప్రయత్నం పార్లమెంటులో విఫలమైనప్పుడు లార్డ్ డెర్బీ భారతదేశానికి చెందిన ఈ భారీ రుణానికి పార్లమెంటు హామీ ఇవ్వవలసి ఉంటుంది. ఆ హామీ రక్షణ మీద వడ్డీరేటును తగ్గించడం ద్వారా భారతదేశపు పన్ను - చెల్లింపుదారునికి విముక్తి కలిగించవచ్చు నన్నారు. ఆయన ఇలా అన్నాడు.

"పార్లమెంటు ఈ భారతదేశపు ప్రభుత్వం విధానాలు తేటతెల్లంగానే ఉన్నాయి. భారతీయ ఋణానికి ఎట్టి బాధ్యత వహించకపోవటం. భారత ప్రభుత్వ ఖజానా మీదనే ఈ ఖర్చు వేయటం. ప్రస్తుత పరిస్థితుల్లో ఆ విధానంలో వెంటనే మార్పునేమీ సిఫారసు చేయటం లేదు. ఏ ప్రతిపాదన అయినా మీలో అలజడి సృష్టిస్తుందనీ, నిరాకరింపబడుతుందనీ నాకు తెలుసు. అయితే ఇది మళ్లీ మళ్ళీ తలెత్తే ప్రశ్న. దీన్ని భవిష్యత్తులోనే కాక, ప్రస్తుతం కూడా పరిశీలించవలసి ఉంటుంది.

ఈ విషయంలో ప్రస్తుత విధానాన్ని మార్చవలసిన అవసరం వచ్చినప్పుడు ఆ అప్పులకు జాతీయ హామీ ఇవ్వవలసి వచ్చినప్పుడు ఈ విషయాలు దృష్టిలో ఉంచుకోవలసిందిగా సభను కోరుతున్నాను. ఆ హామీ భారతీయ ఋణం మీద £750,000 లేదా £1,000,000 పౌన్ల మేరకు వడ్డీని తగ్గించగలదు. ఇదే వడ్డీ "ఆపత్తు నిధి" (Sinking Fund) గా వ్యవస్థీకరిస్తే అసలు అప్పుకే చెల్లు పెట్టుంది".

దీనికి శ్రీ జాన్ బ్రైట్ వట్టి హ్రస్వదృష్టితో వ్యతిరేకిస్తూ ఇట్లా అన్నాడు.

"మనం భారతదేశ వనరులను అంతం చేసిన తర్వాత, వాళ్ళ చేతులను ఇంగ్లీషు ప్రజల జేబుల్లోకి పెట్టే పరిస్థితులు కల్పించి ఇంగ్లీషు ప్రజలకు భారతదేశం ఖర్చుమీద అదుపు తప్పటంతో ఎంత దుబారా ఖర్చుకు దారితీస్తుందో చెప్పడం సాధ్యం కాదు, భారతదేశాన్ని రక్షించబోయి ఇంగ్లండును నాశనం చేస్తామా?

ఈ ప్రమాదాన్ని అధికం చేసి చెప్పడానికి బ్రైట్‌కు ఎల్లాంటి ప్రేరణ లేదు. ఇంగ్లండు "భారతీయ రుణ భారాన్ని (Indian Debt) తమ మీద కొంత వేసినట్లయితే భారత ప్రజల వ్యవహారాలు పట్టించుకోవటం మాని, భారత ఆర్థిక వ్యయం మీద తమకు పట్టుదొరుకుతుందని గ్రహించలేకపోయినాడు" బ్రైట్.

ఈ చర్చలన్నీ నిష్ఫలమైనాయి. ఇవంతా శుష్కశోష అయింది. దీనివల్ల ఏ విధంగానైనా స్థానికులకు "అసంఖ్యాకమైన ఘోరమైన ఆపదల పరంపర" నుంచి ఏ మాత్రం ఊరట లభించలేదు".

ఈ శాసనం రాబోయే పరిస్థితిని ఏ విధంగా ఉద్దేశించిందో ఇప్పుడు మనం పరిశీలిద్దాం. 55వ పరిచ్ఛేదం ఇలా చెప్పుతుంది:-

"బ్రిటిష్ రాణి స్వాధీనంలో ఉన్న భారతదేశ ప్రాంతాల మీద దాడిని తిరిమికొట్టడానికి, నివారించడానికి మినహాయించడం లేదా ఆకస్మిక, జరూరు అవసరం కింద భారతదేశ శిస్తు ఆదాయాలు పార్లమెంటు ఉభయ సభల ఆమోదం లేకుండా ఎట్టి బయటి సైనిక విన్యాసాలకు ఖర్చు చేయరాదు.

ఆర్.సి. దత్ గారి ప్రజ్ఞ పట్ల అత్యంత గౌరవం ఉన్నప్పటికీ, ఏ ఆధారం మీద ఆయన ఈ పరిచ్ఛేదాన్ని "ఒక అనుకూలమైన ఆర్థిక ఏర్పాటు"గా వర్ణించాడో అర్థం చేసుకోలేం" అది ఈస్టిండియా కంపెనీ ఆర్థిక పరిపాలన మీద మెరుగైన పరిస్థితి కావచ్చు కాని చట్టం ఏర్పడిన తర్వాత కూడా భారతదేశపు పన్ను ఆదాయాలు భారతదేశం ప్రయోజనాలకు ఉద్దేశాలకు కాక, భారతదేశం బయట ఖర్చుపెట్టడం ఏ రకంగాను హితకరమైనది కాదు. ఇందులో ఘోరమైన తప్పు ఏమంటే పై పరిచ్ఛేదంలో భారతదేశపు పన్ను ఆదాయాన్ని భారతదేశపు బయట ఖర్చు పెట్టడాన్ని మంజూరు చేసే పరిచ్ఛేదంలో కీలకమైన 'పూర్వపు (Previous)' అనే పదాన్ని విడిచిపెట్టడం జరిగింది. ఈ ఖండం హితంగా, ప్రభావంగా ఉండాలంటే ఇలా ఉండాలి' "భారతదేశపు పన్ను ఆదాయాలు, పార్లమెంటు ఉభయసభల పూర్వ (Previous) ఆమోదం లేనిదే వర్తింపజేయరాదు ..... మొదలైనవి....."

ఒక అజ్ఞాత రచయిత ఇలా రాశాడు "ఈ నిబంధన, మూలప్రతిలో ఉండే ఉంటుంది. అయితే తర్వాత దురుద్దేశంతోనే దాన్ని తొలగించారు. ఆ తొలగించినవాడే 26, 27, 28 పరిచ్ఛేదాలలో రాష్ట్ర కార్యదర్శికి చట్టం నుంచి మినహాయింపుకు బాధ్యతారాహిత్యానికి, వ్యక్తిగత నిరంకుశత పొందడానికి యుక్తితో ఆ పనిచేశాడు".

లార్డ్ స్టాన్లీ (Lord Stanlay), ఎర్ల్ ఆఫ్ డెర్బీ (Earl of Derby)లు ఇద్దరూ చట్ట నిర్మాణంలో ఎంతో కృషి చేసినవారు. ఈ ఇద్దరూ నిర్లక్ష్యం చేసిన నిబంధనను తిరిగి చేర్చడంలో ఒకరైనారు. ఆ రచయిత 58వ పరిచ్ఛేదాన్ని గురించి గ్లాడ్‌స్టోన్ (Glad Stone) అభిప్రాయాన్ని కింద విధంగా ఉదాహరించాడు.

నీ దృష్టిలో ఈ క్లాజు ఉద్దేశం భారతదేశం సరిహద్దు వెలుపల సైనిక క్రియలు జరపడానికి అయ్యే ఖర్చుకు గాను భారతధనాన్ని జారీచేయడానికి, కొన్ని ప్రత్యేక సందర్భాలలో తప్ప, పార్లమెంటు ప్రాథమిక (preliminary) ఆమోదం కోరడం ఈ క్లాజు ఉద్దేశం. అయితే దాన్ని చాలా జాగ్రత్తగా తొలిగించడం జరిగింది. వాస్తవానికి సైనిక క్రియలకు భారతదేశం డబ్బును వినియోగించడాన్ని నివారించడం జరిగి ఉండేది. ఈ క్లాజును రచించింది నేనే కాబట్టి నాకు జ్ఞాపకం ఉన్నది. ఇప్పటి లార్డ్ డెర్బీ అప్పుడు భారతదేశానికి కార్యదర్శిగా ఉండేవాడు. ఆయన ఈ క్లాజు ఉద్దేశాలతో అంగీకరించాడు.

ఇదే రచయితే ఇంకా ఇట్లా అన్నాడు.

"రాణిగారి భారతదేశంలో", (India of the Queen)" చట్టంలో కనపడే ఈ కొద్ది రక్షణలను అమలుపరచకుండా నిర్లక్ష్యం చేయటమే జరిగింది. ఇంతకు మించి ఘోర నష్టం ఇంకేదీ లేకపోవచ్చు. చట్టంలో పరిచ్ఛేదానికి పరిమితి నిర్దేశించేదయిన (Saving Wood) "పూర్వ" అనే యీ పదం ముసుగేసుకున్న సామ్రాజ్యవాదుల ప్రయోజనాలు, పార్టీ పథకాలు భారత ప్రజల హక్కులను అవసరాలను అతిక్రమించటానికి నిరోధమేమీ కాదు. కాని ఆ పదం చాలావిలువైన వ్యవధానాన్నిచ్చేది. ఆ వ్యవధానంలో కనీసం రూపంలో పాతుపుకనపడేది.

ఈ చట్టంలో ద్రవ్యకోశానికి సంబంధించని పరిచ్ఛేదాలు ఇట్లా ఉన్నాయి:

1. ఈస్టిండియా కంపెనీ అధీనంలో ఉన్న భారత భూభాగాలు బ్రిటిషు రాణి అధీనంలోనూ, ఈస్టిండియా కంపెనీ, బోర్డు ఆఫ్ కంట్రోలు చెలాయించే అధికారాలు భారతదేశపు కార్యదర్శి అధీనంలో ఉండేవి ఆయన కింద పదిహేను మంది సభ్యుల మండలి ఉండేది. వాళ్ళు సత్ప్రవర్తన కాలంలో పదవిలో ఉండేవారు. వారికి సంవత్సరానికి £1200 జీతం ఉండేది. ఈ జీతం భారతదేశం పన్ను ఆదాయాల నుంచి చెల్లించడం జరిగేది. రాష్ట్ర కార్యదర్శి జీతం, అతని సిబ్బంది జీతం ఇదే విధంగా భారతదేశానికే ఖర్చు రాసేవారు.

2. కొన్ని నిర్దేశించిన విషయాలలో మండలిలోని మెజారిటీ సభ్యుల అభిప్రాయాలకు వ్యతిరేకంగా నిర్ణయాలు తీసుకోటానికి దేశ కార్యదర్శికి అధికారం ఇవ్వడం జరిగింది. యుద్ధం, శాంతికి సంబంధించిన విషయాల మీద (ఇంతకు ముందు వీటిని కోర్టు డైరెక్టరుల రహస్య కమిటీద్వారా బోర్డుఆఫ్ కంట్రోల్ వ్యవహరిస్తుండేది) దేశ కార్యదర్శికి తనమండలిని సంప్రదించకుండానే, సభ్యులకు తెలుపకుండానే భారతదేశానికి ఆదేశాలు పంపే అధికారం ఇవ్వడం జరిగింది.

3. భారతదేశం గవర్నర్- జనరల్‌ను, మద్రాసు బొంబాయి గవర్నర్‌లను ఇకమీదట గౌరవనీయురాలైన రాణి నియమిస్తుంది. గవర్నర్ జనరల్ చేసిన లెఫ్టినెంట్ గవర్నర్‌ల నియామకాలను రాణి అంగీకరించ వలసి ఉంటుంది. దేశ కార్యదర్శి భారతదేశం సివిల్ సర్వీసులో ప్రవేశాన్ని యోగ్యతలు నిర్ణయించటానికి విధానాన్నీ రూపొందిస్తాడు.

పరిపాలన విభాగానికి చెందిన పైన పేర్కొన్న దుష్టధోరణులు వీటివల్ల సాక్షీభూతమవుతుంది:

1. నిరంకుశత్వం 2. రహస్యం 3. బాధ్యతారహితం.

అన్నీ కూడా దేశం సత్పరిపాలనకు ప్రతికూలమైనవి. తమ దేశానికి సంబంధించిన పరిపాలనలో తమ అభిప్రాయాన్ని వినిపించే సదుపాయాన్ని స్థానికులకు చట్టంలో కల్పించక పోవడం బాధాకరమైనదే. ఈ కీలక అంశంలో కంపెనీ పరిపాలన, రాణి పరిపాలన కంటె చాలా వరకు భిన్నంగా ఉందని ఎవరైనా చెప్పగలరా?

ఈ చట్టంలోని నిబంధనలకు బాగా ప్రచారం చేయటానికి విక్టోరియా రాణి ఒక ప్రకటన చేయవలసిందిగా లార్డ్ డెర్బీ కోరింది (ఆమె చట్టం మొదటి ముసాయిదాతో తృప్తిపడకపోవటమే ఇందుకు కారణం). "ఔదార్యం, కనికరం, మతసహిష్ణత - వీటికి సంబంధించిన భావాలు ఇందులో ఉండాలి. బ్రిటిష్ రాజ్యపౌరులతో సమానంగా హక్కులను, తద్వారా నాగరికతా మార్గంలో కలిగే సౌభాగ్యాన్ని ఈ ప్రకటన వ్యక్తం చేయాలి".

ఈ ప్రకటనను భారతదేశంలో ప్రకటించడం జరిగింది. దీన్ని భారతదేశపు "మాగ్నాకార్టా"గా భావించటం జరిగింది. ప్రజల హక్కులు పొందు పరచిన ఆ ప్రకటన మాగ్నాకార్టా కాకపోయినప్పటికీ ఇది ఒక గొప్ప దస్తావేజు (Great Document).

ఇంగ్లండు భారతదేశానికి ఏమి చేసిందనే అంచనా ఇంకా చేయాలి. భారతదేశం ఇంగ్లండుకు ఎంత సహాయం అందించిందో చూస్తే ఆశ్చర్యం వేస్తుంది. ఇంగ్లాండు భారతదేశానికి అందించిన శూన్యహస్తం చూస్తే అంత ఆశ్చర్యం కలుగుతుంది. ఆర్థికదృష్ట్యా ఈ రెండు వ్యాఖ్యలూ సత్యాలే. అయితే మరోదృష్టితో చూస్తే, భారతదేశం చెల్లించిన కప్పాన్ని న్యాయం, మానవత్వం అనే త్రాసులో పెట్టి తూచినట్లయితే, అప్పుడు ఇంగ్లండ్ తోడ్పాటును బంగారం, వెండితో తూచరాదు. ఆఖరి వ్యాఖ్య వాచ్యంగానూ ఆలంకారికంగాను సత్యమే. ఇంగ్లండు భారతదేశానికి రాగినాణెం కూడా ఇవ్వలేదు. కాకపోగా "ప్రపంచానికే పాతర" అయిన భారతదేశాన్ని ఖాళీ చేసింది.

ఇంగ్లండు తోడ్పాటు ఆర్థికేతర రంగంలో ఉంది. అయితే, ఆ రకంగా డబ్బు దృష్ట్యా దాన్ని కొలవడం వల్ల లాభం లేదు.

"ఇంగ్లీషు వారు భారతదేశంలో వాళ్ళ పనిని, పూర్తి సంతృప్తితో కాకపోయినా, కనీసం సగర్వంగా వెనుతిరిగి చూసుకోవచ్చు. భారత భూభాగంలో శాంతిని చవిచూసేలా చేశారు ఇదే గొప్పదీవెన వాళ్ళు పాశ్చాత్య విద్యను ప్రవేశపెట్టి, ప్రాచీన నాగరికతా దేశానికి ఆధునిక సంస్థలతో, జీవితంతో సంపర్కం కలిగించారు. వాళ్ళు ఆనాటి ప్రగతి దృష్ట్యా సంస్కరణ అవసరమైనప్పటికీ, శక్తిమంతమైన, ప్రయోజనాత్మకమైన పరిపాలనను నిర్మించారు. వాళ్లు వివేకవంతమైన చట్టాలను న్యాయస్థానాలను నెలకొల్పారు. వాటి స్వచ్ఛత ఈ భూమి మీద ఏ దేశంలోనూ లేనంత సంపూర్ణమైనది. వీటి ఫలితాలను చిత్తశుద్ధి గల ప్రతి

విమర్శకుడూ ప్రశంసతో అవగాహన చేసుకోకుండా ఉండలేడు".

ఇంత ఆర్థిక దారిద్ర్యంతో విలసిల్లే మోటు శాంతి వాతావరణం ఎక్కువ అభిలషనీయమా అన్న విషయం ప్రతి ఒక్కరూ తనకు తాను నిర్ణయించుకోవలసి ఉంటుంది.

□□

# 2వ గ్రంథం

# బ్రిటిష్ ఇండియాలో రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థ పరిణామం

## సామ్రాజ్య ఆర్థిక వ్యవస్థ రాష్ట్రీయ వికేంద్రీకరణపై ఒక అధ్యయనం


రచన :

**బి.ఆర్. అంబేద్కర్**

బొంబాయి, సిడ్నేహోమ్ కాలేజ్ ఆఫ్ కామర్స్ అండ్ ఎకనమిక్స్‌లో రాజకీయ అర్థ శాస్త్ర విభాగంలో కొంత కాలం ప్రొఫెసర్‌గా పనిచేశారు. "రూపాయి సమస్య", "భారత దేశంలో కులాలు", "భారత దేశంలో చిన్న మతాలు వాటి నివారణామార్గాలు" అనే గ్రంథాల రచయిత

ముందుమాట :

**ఎడ్విన్ ఆర్. ఎ. సెలిగ్‌మన్**

న్యూయార్క్, కొలంబియా విశ్వవిద్యాలయంలో ఎకనమిక్స్ ప్రొఫెసర్

*అంకితం*

విద్య విషయంలో నాకు అందించిన సహాయానికి కృతజ్ఞతగా

బరోడా మహారాజ్

హిస్ హైనెస్ శ్రీ శివాజీరావ్ గైక్వాడ్‌కు

# తొలిపలుకు

భారత ఆర్థిక లేదా విత్త వ్యవస్థపై అధ్యయన పత్రాన్ని సమర్పిస్తూ క్షమాపణలు చెప్పే అవసరం విద్యార్థులకు ఇకముందు చాలాకాలం పాటు ఉండదు. అయితే వారు తమ అధ్యయనాలలోని లోపాలకు క్షమాపణలు చెప్పాల్సిన అవసరం ఇకముందు చాలాకాలం పాటు ఉంటుందని నేను భయపడుతున్నాను. విషయ వివరణ విశ్లేషణాత్మకంగా ఉన్నప్పటికీ, చక్కటి విశ్లేషణకు చారిత్రక నేపథ్యం తరచుగా అవసరమవుతుంది. దురదృష్టవశాత్తు, భారత ఆర్థిక వ్యవస్థకు సంబంధించిన రంగంలో ఎటువంటి పూర్వ అధ్యయనాలు జరగలేదు. ఫలితంగా ఈ రంగంలో అధ్యయనం చేసే తొలివ్యక్తికి ఎదురయ్యే సమస్యలు అనేకం. అంశానికి సంబంధించిన పూర్వాపరాలను సంపూర్ణంగా వివరించలేకపోవడం అనేది ఇందులో అప్పుడప్పుడు ఎదురయ్యే సమస్య. ఎక్కడో పొరపాటు దొర్లిందనే అనుమానం కలగడం చాలా తరచుగా ఎదురయ్యే సమస్య. ఈ సమస్య నుండి రక్షించే నాధుడు లేనప్పుడు, అంతకంటే మంచిమార్గం లోకపోయిందని చెప్పి తప్పించుకోవడమొక్కటే మార్గాంతరం. ఏదైనా ఒక విషయంపై తొలిసారిగా అధ్యయనం చేసే వ్యక్తి ఆ విషయంపై తాను సేకరించిన ఆధారాలను చూసి మురిసిపోవడం తరచుగా జరిగేదే. అయితే ఎంతగానో శోధన చేసి, అతి పెద్దరాశిగా ఉన్న ఊక, తాలు నుంచి ధాన్యం ఏరినట్లుగా, శ్రమిస్తేనే గాని ఆ ఆధారాలు లభించవు. అంతేకాకుండా, ఒక్కోసారి సేకరించిన ఆధారాలు కూడా తప్పుదోవ చూపించే మార్గదర్శకాలు అవుతుంటాయి. అటువంటప్పుడు ఆ ఆధారాలను పట్టుకొని శోధన చేయడం వల్ల కాలం, శ్రమ వృధా అవుతుంటాయి.

నా ఈ ప్రస్తుత అధ్యయనం విషయంలో నేను ఎదుర్కొన్న సమస్యలు కూడా కచ్చితంగా ఇవే. ఈ అధ్యయనానికి కావలసిన ఎటువంటి గ్రంథాలు లేవు. నా శ్రమను సరైన దారిలో పెట్టి మార్గదర్శకత్వం వహించగల వ్యక్తి కూడా లేడు. ఇన్ని అడ్డంకులు ఉన్నప్పటికీ అవసరానికి మించి వివరణలు లేకుండా ఈ అధ్యయనం సమగ్రంగా ఉండే విధంగా నేను ప్రయత్నించాను. అందుకు నేను ఎంతగానో శ్రమించవల్సి వచ్చింది. పడిన శ్రమ గురించి నేను మాట్లాడదలచుకోలేదు. ఈ అధ్యయన పత్రాన్ని తయారుచేయడానికి సంప్రదించిన గ్రంథాలు, పత్రాల సుదీర్ఘ జాబితాను ఇచ్చి పాఠకుడిని దిగ్భ్రాంతికి గురిచేయాలని కూడా నేను అనుకోవడం లేదు. నాకున్న ఆందోళనల్లా ఒక్కటే. ఈ అధ్యయన పత్రంలోని లోపాలను గురించి చెప్పాలనుకుంటున్నాను. ఇందులో అనేక లోపాలు ఉన్నాయి. నిష్ణాతుడైన విమర్శకుడు వాటిని తెలియపరచవచ్చు. అయితే ఈ అధ్యయన పత్రానికున్న విలువను హరించగల తీవ్రమైన లోపాలేవీ ఇందులో లేవని నేను భావిస్తున్నాను. భారతదేశంలో ఆర్థికవ్యవస్థ స్థానిక వికేంద్రీకరణ ఎప్పుడు జరిగిందీ తెలుపుతూ నేను ఒక నిర్దుష్టమైన తేదీ

పేర్కొన్నాను. కష్టపడి చివరకు ఆర్థిక వికేంద్రీకరణ జరిగిన తేదీని కచ్చితంగా తెలుసుకోవచ్చు. అయితే అందుకు, గడ్డివాములో సూదిని వెదికినంతగా కష్టపడాలి. అంతగా కష్టపడితే వచ్చే ఫలితం విలువ పడిన శ్రమకు అనుగుణమైనదేనా అనేది నా సందేహం. నేను పేర్కొన్న తేదీ పట్ల నాకు నమ్మకం లేకపోయినప్పటికీ నా తరువాత పరిశోధకులు నేను పేర్కొన్న తేదీనే ధృవపరచవచ్చునని నా విశ్వాసం. ప్రొవిన్షియల్ -స్థానిక ఆర్థిక వ్యవస్థల, మధ్యగల సంబంధాలను వివరించాలని నేను అభిలషించినప్పటికీ ఈ అధ్యయనపత్రంలో వాటిని వివరించలేకపోయాను. ఆ విషయాన్ని కూడా వివరించాలనే నేను మొదట అనుకున్నాను. అయితే నేను ఈ అధ్యయనపత్రంలో చర్చిస్తున్న ఇంపీరియల్ ఆర్థిక విధానం రాష్ట్రీయ వికేంద్రీకరణ అనే ప్రధాన అంశానికి సంబంధించిన వాస్తవాలు, వాదనలు మరీ ఎక్కువై ఆ అంశాన్ని తల ఎత్తనీయకుండా చేశాయి. బ్రిటిష్ ఇండియాలో స్థానిక ఆర్థిక విధానం అనే మరో అనుబంధ అధ్యయన పత్రం ద్వారా ఈ లోటును పూరించాలనుకుంటున్నాను అందుకు ప్రయత్నాలు ప్రారంభించాను. త్వరలోనే అదికూడా ముద్రితమవుతుందని నేను ఆశిస్తున్నాను. ఒకే అంశాన్ని పునరుక్తం చేయడం ఈ అధ్యయన పత్రంలో అరుదుగా ఉన్న లోపంగా పేర్కొవచ్చు. అయితే వివరించేటప్పుడు పదాలను పొదుపుగా వాడటం అస్పష్టతకు దారితీయవచ్చు. అటువంటప్పుడు విషయాన్ని మరోసారి చెప్పడం తప్పనిసరి అవుతుంది. అలా చెప్పడం సమర్థనీయం కూడా. ఎందుకంటే మరోసారి వివరించి చెప్పడమనే కష్టం కంటే స్పష్టతే ముఖ్యం కనుక.

ఈ అధ్యయన పత్రంలోని విషయానికి సంబంధించిన అనేక ముఖ్యమైన పత్రాలను అందించి, అనేక విలువైన సూచనలు చేసిన భారత కార్యాలయంలోని ఆర్థికశాఖ కార్యదర్శి రాబిన్‌సన్‌కు కృతజ్ఞతలు చెప్పకుండా ఈ తొలిపలుకును నేను ముగించలేను. రాతప్రతిలోని కొంతభాగానికి సంబంధించిన చిత్తుప్రతిని చదివిన లండన్ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ కానన్‌కు కూడా నేను కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. కొలంబియా విశ్వవిద్యాలయంలో నా అధ్యాపకుడైన ప్రొఫెసర్ సెలిగ్‌మన్‌కు నేను ఎంతగానో రుణపడి ఉన్నాను. పబ్లిక్ ఫైనాన్స్‌లో తొలిపాఠాలను నేను ఆయన వద్ద నుండే నేర్చుకున్నాను. ఏ మాత్రం ఉత్సాహం ఉండని ప్రూఫులు చదవడమనే పనిలో నాకు సహాయపడిన నా మిత్రుడు సి.ఎస్.డియోల్‌కు నా కృతజ్ఞతలు.

□□

# ముందుమాట

ప్రపంచమంతటా ఆసక్తిని రేకెత్తిస్తున్న సమస్యను గురించి అంబేద్కర్ తన అద్భుత సిద్ధాంత వ్యాసంలో చర్చించారు. కేంద్ర, స్థానిక ప్రభుత్వాలు ఆర్థికపరమైన భారాలను మోపడం మనం మొట్టమొదటి నుండి గమనిస్తూనే ఉన్నాం. ఒక వంక యుద్ధ నిర్వహణ మరొక వంక స్థానిక రక్షణ, సానుకూలత అన్న నిబంధన కారణంగా రాజకీయ వ్యవస్థ ఏర్పడిన వెంటనే రాష్ట్ర, స్థానిక ప్రభుత్వ వ్యవస్థలు వ్యయాలు చేయవల్సి వచ్చింది. తదుపరి కాలంలో మాత్రమే కేంద్ర, స్థానిక ప్రభుత్వ వ్యవస్థల మధ్య ప్రక్షిప్తం జరిగి మధ్యతరహా ప్రభుత్వ వ్యవస్థ ఆవిర్భవించింది. దీనినే అంబేద్కర్ ప్రొవిన్షియల్ ప్రభుత్వం అనిపిలిచారు. ఈ రకమైన వివిధ తరగతులకు చెందిన వ్యయపద్ధులకు పెట్టిన పేర్లు ఆయా ప్రభుత్వ వ్యవస్థలతోపాటుగా భిన్నభిన్నంగా ఉన్నాయి. భారతదేశంలో వాటిని స్థానిక, ప్రొవిన్షియల్, ఇంపీరియల్ వ్యయాలు అని; యునైటెడ్ స్టేట్స్, స్విట్జర్లాండ్‌లలో స్థానిక, రాష్ట్ర, కామన్‌వెల్త్ వ్యయాలు అని; దక్షిణ ఆఫ్రికా, కెనడాలలో స్థానిక, ప్రొవిన్షియల్, సమాఖ్య వ్యయాలు అని; ఫ్రాన్స్‌లో స్థానిక, శాఖ, సాధారణ వ్యయాలు అని పిలవడం జరుగుతోంది. బ్రిటిష్ సామ్రాజ్యంలో మాదిరిగా మరికొన్ని ప్రాంతాలలో మొత్తంగా సామ్రాజ్యం భరిస్తున్న వ్యయాన్నంతటినీ ఒక తరగతి కిందకు తెచ్చి మరింత సమగ్రమైన వ్యయ నిర్వహణను సాధించే ప్రయత్నం జరుగుతోంది.

ప్రభుత్వ విధులలో వస్తున్న మార్పులు చేర్పులు కారణంగా ఈ వివిధ తరగతులకు చెందిన వ్యయాల ప్రాధాన్యం, వాటి మధ్య సంబంధాలు నిరంతరంగా మార్పులకు గురౌతున్నాయి. ప్రభుత్వ విధులలో మార్పులు చేర్పులు రావడానికి ప్రధాన కారణం సాధారణ ఆర్థిక పరిస్థితులలో మార్పులు రావడమే. సాధారణ ఆర్థిక పరిస్థితులలో వచ్చే మార్పులు ప్రభుత్వవ్యవస్థ లేదా పాలనాపరమైన కార్యక్రమాలలో క్రమమైన మార్పుకు దారితీస్తున్నాయి. కెనడా, అర్జెంటీనా, బ్రెజిల్ వంటి కొన్ని దేశాలలో ప్రోవిన్సులు కేవలం కేంద్ర ప్రభుత్వం సృష్టించిన విభాగాలు మాత్రమే. యునైటెడ్ స్టేట్స్, జర్మనీ, స్విట్జర్లాండ్ వంటి ఇతరదేశాలలో కేంద్ర ప్రభుత్వం అనేది స్వతఃసిద్ధంగా సార్వభౌమాధికారం కలిగిన రాష్ట్రాల చేత సృష్టించబడిన విభాగం. మరికొన్ని దేశాలలో మధ్యతరహా (ప్రొవిన్షియల్ లేదా రాష్ట్ర) ప్రభుత్వం అక్కడి కేంద్ర, స్థానిక ప్రభుత్వాలతో పోల్చిచూసినప్పుడు ప్రాధాన్యం లేని ప్రభుత్వ వ్యవస్థగా ఉంది. ఇంకొన్ని దేశాలలో పరిస్థితి ఇందుకు పూర్తి భిన్నంగా ఉంది.

విస్తరిస్తున్న ప్రభుత్వ విధులు కలిగిన ఆధునిక ప్రజాస్వామ్య దేశాలలో అభివృద్ధి కార్యక్రమాలు దానితోపాటుగా పన్నులభారం వత్తిడి పెరుగుతుండటంతో ఆ భారాన్ని

వివిధ ప్రభుత్వ వ్యవస్థల మధ్య సమానంగా పంచాల్సిన సమస్య తీవ్రరూపం దాల్చుతోంది. అంబేద్కర్ పేర్కొన్నటువంటి కేటాయింపులు, కేటాయించిన ఆదాయాలు, ఆదాయాల పంపిణీ పద్ధతులలో ఒకదానిని ప్రతిదేశం తన పరిస్థితుల కనుగుణంగా ఎంచుకుని అమలు చేసుకోదగినవే. ఈ మూడుపద్ధతులలో ఏదో ఒకదానిని అమలు చేసుకోవాలి. కేంద్ర ప్రభుత్వం లేదా ప్రొవిన్షియల్ ప్రభుత్వం వాటి సాపేక్ష పటిష్టతను బట్టి మరొక దానిని నిర్వహించాలి. మొదటి పద్ధతి ప్రకారం యునైటెడ్‌స్టేట్స్, జర్మనీలలో రాష్ట్రాలు కేంద్ర ప్రభుత్వానికి మొత్తంగా కాని, పాక్షు మొత్తంలో కాని నిధులు సమకూర్చి దానిని నిర్వహిస్తున్నాయి. ఆధునిక కాలంలో అమలులోకి వచ్చిన పద్ధతి ప్రకారం కెనడా, ఆస్ట్రేలియాలలో ఇందుకు పూర్తి భిన్నమైన పద్ధతిని ఆచరిస్తున్నారు. రెండవ పద్ధతి ప్రకారం వేరు వేరు ప్రభుత్వ వ్యవస్థలకు ప్రత్యేకమైన ఆదాయాలను కేటాయించవచ్చు. ఇటీవల కాలం వరకు యునైటెడ్ స్టేట్స్, జర్మనీ, స్విట్జర్లాండ్‌లలో సమాఖ్య ప్రభుత్వం ప్రధానంగా పరోక్ష పన్నుల ద్వారా వచ్చే ఆదాయంపై ఆధారపడి ఉండగా, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యక్ష పన్నుల ద్వారా వచ్చే ఆదాయంపై ఆధారపడుతూ వచ్చాయి. ఇకపోతే మూడవ పద్ధతి ప్రకారం ఆదాయాలను ఒక ప్రభుత్వం వసూలు చేసి, అందులోని కొంతభాగాన్ని ఇతర ప్రభుత్వాలకు కేటాయించవచ్చు. రాష్ట్ర లేదా ప్రొవిన్షియల్ పన్నును కేంద్ర ప్రభుత్వం పంచుకుంటున్న ఉదాహరణలు అనేకం ఉన్నాయి. అదే విధంగా సమాఖ్య లేదా కేంద్ర ప్రభుత్వ పన్నును రాష్ట్ర లేదా ప్రొవిన్షియల్ ప్రభుత్వాలు పంచుకుంటున్న ఉదాహరణలు కూడా చాలా ఉన్నాయి. ప్రస్తుతం యునైటెడ్ స్టేట్స్‌లో వారసత్వ పన్నును రాష్ట్ర, సమాఖ్య ప్రభుత్వాల మధ్య సక్రమంగా పంపకం చేయడమనేది పెద్ద సమస్యగా పరిణమించింది. జర్మనీలో సమాఖ్య, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఆర్థిక సంబంధాలు అనేవి రాజకీయ చర్చలలో ముందు పీఠిన ఉంటున్నాయి.

వాస్తవాలను యధాతథంగా పునరుల్లేఖిస్తూ, స్వదేశంలో జరుగుతున్న పరిణామాలను నిష్పాక్షికంగా విశ్లేషిస్తూ అంబేద్కర్ ఈ విషయానికి సంబంధించిన చర్చకు అత్యంత విలువైన తోడ్పాటును అందించారు. ఆయన తన సిద్ధాంత వ్యాసంలో పేర్కొన్న గుణపాఠాలు ఇతరదేశాలకు కూడా వర్తించేవే. ఈ విషయంలో అంతర్లీనంగా ఉన్న సూత్రాలకు సంబంధించి ఇంత వివరణాత్మకమైన అధ్యయనం, నాకు తెలిసినంతవరకు, మరెక్కడా జరగలేదు.

ఈ విషయానికి సంబంధించి సగభాగం మాత్రమే వివరించబడిందనేది వాస్తవమే. ఎందుకంటే, ప్రతిచోట రంగంలోకి స్థానిక ప్రభుత్వ వ్యవస్థలు ప్రవేశించడం రాష్ట్ర (ప్రొవిన్షియల్), సాధారణ (సమాఖ్య) ప్రభుత్వ డిమాండ్లతో పాటుగా ఆర్థిక వ్యవహారాలలో తమ డిమాండ్లను కూడా పరిగణనలోకి తీసుకోవాలని కోరడంతో పరిస్థితి సంక్లిష్టంగా మారింది. ఉదాహరణకు, యునైటెడ్ స్టేట్స్‌లో ప్రస్తుతం పెద్దచర్చనీయాంశంగా మారిన పాఠశాలలకు ఆర్థిక వనరులను సమకూర్చడమనే సమస్యకు పరిష్కారం ఆర్థిక సంబంధాల ప్రశ్నకు ఇచ్చే సక్రమ సమాధానంపై

ఆధారపడి ఉంది. అంబేద్కర్ తన తదుపరి అధ్యయనంలో ఈ సమస్యపై దృష్టి సారించాలనుకుంటున్నారు. సమస్య తొలిభాగాన్ని ఈ అధ్యయనంలో ఆయన ఎంత విజయవంతంగా చర్చించారో అదే విధంగా ఆయన తన తదుపరి అధ్యయనంలో సమస్య రెండో భాగాన్ని కూడా వివరణాత్మకంగా చర్చించి చీకటికోణాలపైకి వెలుగును ప్రసరింపచేయగలిగితే మనందరం సమస్యను మరింత లోతుగా అర్థం చేసుకోగలుగుతాం. మన బాధ్యతలు పెరుగుతాయి.

**ఎడ్విన్ ఆర్. ఎ. సెలిగ్‌మన్**

కొలంబియా విశ్వ విద్యాలయం, న్యూయార్క్
అక్టోబర్, 1924.

# విషయసూచిక


రచయిత తొలిపలుకు 53

ముందుమాట - ప్రొఫెసర్ ఎడ్విన్ ఆర్.ఎ.సెలిగ్‌మన్ 55

ఉపోద్ఘాతం - నిర్వచనం, విషయసంగ్రహం 61

### మొదటిభాగం
### రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థ: ప్రారంభం

I. సామ్రాజ్య వ్యవస్థ: దాని పెరుగుదల: విచ్ఛిత్తి 67

II. సామ్రాజ్య విధానం: సమాఖ్య విధానం 95

III. సమన్వయం: సామ్రాజ్య నిర్వహణ లేని సామ్రాజ్య విధాన ఆర్థిక పద్ధతి 106

### రెండోభాగం
### రాష్ట్ర విత్తం - దాని అభివృద్ధి

IV. కేటాయింపుల ద్వారా బడ్జెటు 119

V. కేటాయించిన ఆదాయాల ద్వారా బడ్జెటు 140

VI. ఆదాయ వనరుల భాగస్వామ్యం ద్వారా బడ్జెటు 158

### మూడోభాగం
### రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థ: దాని యంత్రాంగం

VII. రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థ పరిమితులు 196

VIII. రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థ స్వభావం 140

IX. రాష్ట్రాల ఆర్థిక లావాదేవీల పరిధి విస్తరణ 158

### నాల్గవభాగం
### 1919 భారత ప్రభుత్వ చట్టం క్రింద రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థ

X. మార్పు ఆవశ్యకత 240

XI. మార్పు స్వభావం 259

XII. మార్పు మీమాంస 296

# ఉపోద్ఘాతం

## నిర్వచనం - విషయ సంగ్రహం

భారతదేశ అర్థశాస్త్ర విద్యార్థికి సమాచారం కోసం, మార్గదర్శనం కోసం ప్రధానంగా రెండు ఆధారాలు లభ్యమవుతున్నాయి. ఒకటి వార్షిక బడ్జెట్ పత్రం. మరొకటి ఫైనాన్స్ రెవెన్యూ పద్దులు. ఈ రెండూ వేరువేరుగా ప్రచురింపబడినప్పటికి అవి పరస్పరంగా దగ్గర సంబంధం కలగినవే. అంటే, మొదటిది ఏటా జరిగే ఆర్థిక లావాదేవీల వివరణాత్మక నివేదిక కాగా, రెండవది, ఆర్థిక రెవిన్యూ ఖాతాలలో వివిధ అంశాల వివరాలకు సంబంధించినది.

ఈ ఆధారాలు ఉపయోగకరమైనవే. అయినా జటిలత్వం లేనివికావు. ఇటీవలి ఫైనాన్స్ రెవిన్యూ అకౌంట్ల సంపుటిలో వున్న పద్దులలో నాలుగు విభాగాలు కనిపిస్తాయి. 1. సామ్రాజ్య, 2. రాష్ట్రీయ, 3. సంపుటీకృత స్థానీయ, 4. మినహాయించిన స్థానీయ పద్దులు. అయితే ఇది ఏకరీతిగా లేదు. ఉదాహరణకు 1870వ సంవత్సరానికి పూర్వం ఈ పద్దులలో "రాష్ట్రీయ పద్దులు" అనేవి కనిపించవు. అలాగే 1863కు పూర్వం ఏ సంపుటిలోనూ "స్థానిక పద్దులు" కనిపించవు. అలాగే 1870 వ సంవత్సరానికి పూర్వం ఫైనాన్సియల్ స్టేట్‌మెంట్లకు సంబంధించిన ఏ సంపుటిలోనైనా ఆర్థిక వ్యవహారాలన్నీ సామ్రాజ్య, స్థానిక అనే రెండు విధాలుగా మాత్రమే విభజింపబడినవని కనుగొనగలము. అయితే 1908వ

---

1. ఫైనాన్స్, రెవిన్యూ అకౌంట్ల సంపుటిలో కనిపించే మినహాయించిన స్థానిక పద్దులు అనేవి ఫైనాన్సియల్ స్టేట్‌మెంట్లలో కనిపించక పోవడం ఆశ్చర్యంగా వుంటుంది. అలా వదిలివేయడానికి తగు కారణం ఈ రచయితకు అంతుచిక్కలేదు. మద్రాస్ మాన్యువల్. (సంపుటి 1, అధ్యాయం 5, పుట 467-69) లో ఆవిధంగా "మినహాయించిన స్థానిక" పద్దులు వదిలివేయడానికి సాంకేతికమైన కారణమున్నదని వాదింపబడింది. మినహాయింపబడిన నిధులను (Excluded funds) మామూలుగా రెవిన్యూ వసూళ్ళు చేయు కేంద్ర ప్రభుత్వ రెవిన్యూ ఏజెన్సీ వసూలు చేయదని. కేంద్ర ప్రభుత్వ జోక్యం లేదు కనుక ఈ మినహాయింపబడ్డ స్థానిక పద్దులు ఫైనాన్సియల్ స్టేట్‌మెంట్లలో వదిలివేయబడినవని అంటారు. సివిల్ అక్కౌంట్ కోడ్ (పుట 137) మూడవ ముద్రణా ప్రతిలో ఇవ్వబడిన రూలింగ్ నుండి మరొక సాంకేతిక కారణాన్ని కూడా గ్రహించగలం. దాని ప్రకారం నిధులు "మినహాయింపబడినవి" అని వ్యవహరింపబడడానికి కారణం అవి ట్రెజరీలో జమ చేయవలసిన అవసరం లేకపోవడమే. ఇట్లే పుస్తకం ఇటీవలి ఏడవ ముద్రణా ప్రతి పుట 122 నందు చూచినట్లయితే ప్రతి రాబడి కూడా ట్రెజరీలో జమ చేయాలని రూలింగ్ వుండడం చూడగలము. ది మోరల్ అండ్ మెటీరియల్ ప్రొగ్రెస్ రిపోర్టు (1882-83సం॥) (పార్ట్ 1, పుట 107) లో కాస్త సరిపోయే వివరణ యిచ్చారు. ఈ మినహాయించిన స్థానిక పద్దులు సాధారణ ఫైనాన్స్‌లో చేటు చేసుకోక పోవడానికి కారణం ముఖ్యంగా అవి స్పెషల్ ట్రస్టులకు, ఎండోమెంట్స్‌కు సంబంధించినవి కావడమే.

సంవత్సరం తర్వాత ఇదే వరుస సంపుటలలో సామ్రాజ్య, స్థానిక పద్దులు సామ్రాజ్య, రాష్ట్రీయ పద్దులుగా వర్గీకరించ బడ్డాయి. 1921వ సంవత్సరం తర్వాత ఫైనాన్సియల్ స్టేట్‌మెంట్లలో సామ్రాజ్య పద్దులను, లావాదేవీలనే చూడగలం. పబ్లిక్ ఫైనాన్స్ మొదటి సారిగా చదివేవారికి, కొన్ని క్రొత్త పద్దుల శ్రేణులు' రావడం, పాతవి పోవడం అనేవి చాలా తికమకగా వుంటుంది.

ఈ పద్దుల శ్రేణులలో వివిధ రకాలు ఎలా ఏర్పడ్డాయి? వాటి పరస్పర సంబంధాలు ఎట్లాంటివి?

ప్రస్తుత అధ్యయనంలో ఈ పద్దులలో ఒక దానిని అనగా "రాష్ట్రీయ" పద్దుల పుట్టుక, పెరుగుదలను వివరించే ప్రయత్నం చేయడం జరిగింది. ఇందుకుపయోగించిన తర్కాన్ని సులువుగా అవగాహన చేసుకోవటానికి ఈ అధ్యయన విషయాన్ని రేఖామాత్రంగా నిర్వచించటం, విభజింపబడిన పద్దుల శ్రేణుల అంతరం సంబంధాలను సూచించటం అవసరమని భావించడం జరిగింది. విషయావగాహన సుగమం చేయడానికి అధ్యయనం నాలుగు భాగాలుగా విభజించబడింది. ప్రతి ఒక్కటి ఆరంభం, వికాసం, రాష్ట్రీయ పద్దుల వ్యవస్థాపన, 1919వ సంవత్సరం నాటి రాజ్యాంగ మార్పుల ద్వారా దాల్చిన చివరి రూపురేఖలను వివరించడం. మొదటి భాగంలో రాష్ట్రీయ ఆర్థికవ్యవస్థ ఆరంభాన్ని గురించి పూర్తిగా వివరించడానికి కొంత క్లిష్టమైన, మరెవరూ ప్రయత్నించని రీతిలో అవసరమైనంతమేరా పరిశీలించడం జరిగింది. పురాతన సంస్కృతిని పఠించాలన్న మన పూర్వీకుల మాటపై గౌరవముంచి నేటి విద్యార్థులు అధ్యయనం చేయవలసినంత మేరకే పూర్వ విధాన వివరణ యివ్వబడింది. ఒకటవ అధ్యాయం, ఒకటవ భాగంలో రాష్ట్రీయ ఆర్థిక విధానానికి పూర్వం, ఆర్థిక విధానం ఏ విధంగా వుండేదో, ఆ విషయం వర్ణించడం జరిగింది. అంతే కాకుండా ఆ పద్ధతిని వదిలివేసి, రాష్ట్రీయ విధానాన్ని అనుసరించ వలసివచ్చిన కారణాలు కూడా వివరించడం జరిగింది. ఇందుకు పూర్తి వ్యతిరేకమైన ఆర్థిక విధానాన్ని పునఃసంస్కరణల కాలంలో ప్రవేశపెట్టారు. అయితే అది వాడుకలో సత్ఫలితాలను సాధించలేక పోవడానికి గల కారణాలను రెండవ అధ్యాయంలో పొందుపరచడం జరిగింది. మూడో అధ్యాయంలో అమలులో వున్న విధానానికి దానికి వ్యతిరేకమైనదానికి, మధ్యస్థంగా మరొక పద్ధతి సూచించడం జరిగింది. ఈ మధ్యస్థ విధానాన్ని అనుసరించవలసి వచ్చిన పరిస్థితులను వివరించడం జరిగింది.

ఒకటవ భాగంలో రాష్ట్రీయ విత్తం ఆవిర్భావాన్ని వివరించాక, రెండవ భాగంలో వాటిని అమలు పర్చడం గురించి వివరించడం జరిగింది. మొదటిభాగంలో ఎంత వరకూ సరియైన క్రమంలో విషయవివరణ జరిగిందో అది ఎంతవరకూ ఉపయోగకరమో పాఠకులే నిర్ణయించాలి. ఎందుకంటే పోల్చడానికి సరియైన మరో ప్రమాణికం లేదు. రెండవ భాగంలో పొందుపర్చిన విషయానుక్రమణికకు కీర్తిశేషులు జస్టిస్ రనడె 1887వ సంవత్సరంలో

రాష్ట్రీయ విత్తంపై ప్రచురించిన స్థూలవివరణకు తేడా వున్నది. రెండవ భాగాన్ని రాష్ట్రీయ బడ్జెట్‌లో చేర్చిన పన్నులు చార్జీలు మొదలైన ఆదాయాలను ప్రతి అయిదవ సంవత్సరం పునఃపరిశీలన చేసినట్లు కనబడుతుంది. కీ.శే. జస్టిస్ రనడె గారి కరపత్రాన్ని 1882వ సంవత్సరం వరకూ సంబంధించిన రెండవ భాగంపై సమీక్షగా తీసుకోవచ్చు. ఆయన తన కరపత్రంలో అయిదు సంవత్సరాల కొకసారి పునఃపరిశీలన చేయడాన్ని ఒక నిబంధనగా మార్చారు. ఈ నిబంధన వలన రాష్ట్రీయ పద్దుల పరిణామంలో దశలను గుర్తించవచ్చు. ఆయన పద్ధతి ప్రకారం రాష్ట్రీయ విత్త చరిత్రను అయిదేసి సంవత్సరాలుగా విభజించినట్లైతే అన్నేసి దశలుగా పరిణమిస్తుంది. ప్రతి అయిదు సంవత్సరాల కొకసారి రాష్ట్రీయ విత్తం పునఃపరిశీలన జరిగినట్లైతే అది ఆక్షేపణీయంకాదు. కానీ అలా జరిగలేదు. ప్రాథమిక సూత్రాలలో మార్పులననుసరించి రాష్ట్రీయ విత్తం చరిత్రను దశలుగా విభజించవలసి వస్తే పూర్తిగా వేరయిన ప్రాథమికాంశాలుగా గుర్తించవలసి వుంటుంది. పబ్లిక్ ఫైనాన్స్ గురించి రాసిన రచయితలు కేవలం సరళం, సమతుల్యం అయిన పన్ను విధానం, వ్యయంలో పొదుపు - ఈ రెండే పబ్లిక్ ఫైనాన్స్‌గా భావించినట్లు కనబడుతుంది. కానీ ఆర్థిక శాఖామాత్యునికి మాత్రం పబ్లిక్‌ఫైనాన్స్ అనేది బడ్జెట్‌లో ఆదాయ వ్యయాలను సమతుల్యం చేయడానికే అవసరమైనది. రాష్ట్రీయ పద్దుల సమతుల్య సమస్య నెదుర్కొను దృష్టితోను ఆ పద్దులలో ప్రవేశపెట్టబడిన మార్పులను చేర్పులను పరిశీలించే దృష్టితోను బ్రిటిష్ ఇండియా రాష్ట్రీయ విత్తం చరిత్రను పరిశీలించినట్లయితే మూడువిధాలైన దశలుగా పరిణామం చెందినట్లు కనబడుతుంది. ఈ మూడుదశలు ప్రత్యేక కేటాయింపులు, అప్పగించిన భూమిశిస్తులు, పంచిన భూమి శిస్తులుగా పేర్కొన బడినవి. భారత ప్రభుత్వం, రాష్ట్రప్రభుత్వాలకు అందించే పంపకాలననుసరించి ఈ మూడు దశలను విభజించినట్లయితే ఆ పద్ధతి మరింత హేతుబద్ధంగా వుంటుందని విశ్వసించడం జరిగింది. ఈ విషయంలో కీ.శే. జస్టిస్ రనడె గారి పద్ధతి ననుసరించడం యాంత్రికమైనదిగా భావించబడింది. అందువలన రాష్ట్రీయ విత్తం పరిణామాన్ని గురించి తెలిపే రెండవ భాగం మూడు అధ్యాయాలుగా విభజించడం జరిగింది.

1. ప్రత్యేకకేటాయింపు పద్దులు, 2.అప్పగించిన భూమిశిస్తులపద్దులు, 3. పంచబడిన భూమిశిస్తుల పద్దులు.

ఈ విధమైన రాష్ట్రీయ విత్తం ఆవిర్భావ, పరిణామ దశలను వాటి ఆచరణ దృష్టితో పరిశీలించడం మూడవ భాగంలో చూడగలం. మూడవ భాగంలోని ఏడవ అధ్యాయంలో రాష్ట్రీయ పద్దుల విధానంలోని పరిమితులను, ముఖ్యంగా ఆచరణలో స్వతంత్రమైన విత్తం కాకపోవడం గురించి వివరించడం జరిగింది.

ఎనిమిదవ అధ్యాయంలో ఈ విషయ వివరణ మరింతగా వుంది. ఇంపీరియల్ ఆదాయం, ఇంపీరియల్ సర్వీసెస్ అన్న పద్దులు తప్ప రాష్ట్రీయ ఆదాయం రాష్ట్రీయ సర్వీసెస్ అన్న పద్దులు లేవు. ఆ విధంగా ఆచరణలో రాష్ట్రీయ విత్త విధానంలో సంయుక్తత

లేకపోవడం ముఖ్యమైన లోపం. భారత రాజ్యాంగ విధులకు భంగం కలగకుండా రాష్ట్రీయ విత్త విధానాలను మరింతగా అమలు పరచే అవకాశాలను పరిశీలించడం తొమ్మిదవ అధ్యాయంలో వున్నది.

నాలుగవ భాగంలో, 1919వ సంవత్సరం నాటి సంస్కరణల చట్టం రాష్ట్రీయ విత్త విధానంలో ప్రవేశపెట్టిన మార్పుల గురించి చర్చించడం జరిగింది. ఇందులో పదవ అధ్యాయంలో ఈ మార్పులు ప్రవేశపెట్టడానికి గల కారణాలను వివరించడమైనది. పదకొండవ అధ్యాయం కొత్త చట్టం ప్రవేశపెట్టిన మార్పుల గురించి వివరణ కాగా, పన్నెండవ అధ్యాయంలో కొత్త చట్టం తెచ్చిన మార్పులమీద విమర్శనాత్మకమైన వివరణ వున్నది.

భారతదేశంలో రాష్ట్రీయ, బడ్జెట్ అంటే ఆర్థిక వికేంద్రీకరణ అనే ఒక పొరపాటు ఊహ విద్యార్థులలో వున్నది. నిజానికి భారతదేశపు ఆర్థిక విధానంలో పరిచయమున్న ఏ విద్యార్థి కూడా ఆర్థిక వికేంద్రీకరణ అంటే రాష్ట్రీయవిత్తం మాత్రమే కాదని తెలుసుకోగలడు. భారతదేశ ఆర్థిక విధానంలో రాష్ట్రీయ వికేంద్రీకరణ మాత్రమే ఉన్నట్లైతే మరో కొత్త పేరు కోసం వెతకవలసిన పనిలేదు. నిజానికి, ఆర్థిక వికేంద్రీకరణల యొక్క ముఖ్యాంశాలు వేర్వేరుగా వుండడమే కాదు, ఉత్పన్నమైన విధానాలు కూడా మౌలికమైన తేడాలను కలిగి వున్నాయి. 1858వ సంవత్సరంలో ప్రవేశపెట్టబడిన ఆర్థిక వికేంద్రీకరణలోని అంశాలు, 1870లో ప్రవేశపెట్టబడిన వికేంద్రీకరణలోని అంశము వేర్వేరు. అలాగే 1892వ సంవత్సరంలో వికేంద్రీకరణ వలన వచ్చిన మార్పులకు, అంతక్రితం ప్రవేశపెట్టబడిన వికేంద్రీకరణాల వల్ల 1855, 1870 సంవత్సరాల్లో వచ్చిన మార్పులకు తేడా వుంది.

స్పష్టంగా చెప్పాలంటే 1855వ సంవత్సరంలో ప్రవేశపెట్టిన వికేంద్రీకరణ, భారత ఆర్థిక వికేంద్రీకరణ. అయితే ఈ వికేంద్రీకరణలో సామ్రాజ్య విత్తం నుండి స్థానిక విత్తాన్ని వేరుచేయడం జరిగింది.

1870వ సంవత్సరంలో జరిగిన వికేంద్రీకరణ సామ్రాజ్య విత్తం వికేంద్రీకరణ. అప్పుడు రాష్ట్రీయ విత్తం సామ్రాజ్యవిత్తం నుండి వేరు చేయబడింది.

1882వ సంవత్సరం నుండి జరుగుతున్న వికేంద్రీకరణ రాష్ట్రీయవిత్తం నుండి స్థానిక విత్తాన్ని వేరుచేయడం.

అందువలన "ఆర్థిక వికేంద్రీకరణ" అనే మాటపైన వివరించిన వికేంద్రీకరణలను సూచిస్తుంది. వికేంద్రీకరణలో ఒక భాగమైన రాష్ట్రీయ విత్తం గురించి వివరించే పాఠ్యాంశానికి "ఆర్థిక వికేంద్రీకరణ" అనే సాధారణ శీర్షికనుంచడం వల్ల విద్యార్థులలో తికమక కలుగవచ్చు. చదివే పాఠ్యాంశానికి దగ్గరగా వుండేటట్లు బ్రిటిష్ ఇండియాలో "రాష్ట్రాల ఆర్థికవ్యవస్థ పరిణామం" అనే శీర్షిక మరియు "సామ్రాజ్య ఆర్థికవ్యవస్థ వికేంద్రీకరణ - రాష్ట్రాల ఆర్థికవ్యవస్థ అధ్యయనం" అనే ఉపశీర్షిక ఉచితంగా ఉంటుందని భావించడం జరిగింది. జస్టిస్ రనడే

గారి కరపత్రం "రాష్ట్రీయవిత్త వికేంద్రీకరణ" అనే శీర్షికను కలిగి వుంది. రాష్ట్రీయ విత్త పరిణామ వికాసం గురించి రాసినదే అయినా శీర్షిక చదవగానే అది స్థానిక విత్తం గురించి రాసినదని స్ఫురిస్తుంది. అందువల్ల విద్యార్థి అది చదవకుండా దాటవేసే ప్రమాదమున్నది. జస్టిస్ రనడేగారు వికేంద్రీకరణలోని వివిధ రకాలను పూర్తిగా తెలుసుకొని వున్నట్లయితే తన కరపత్రపు శీర్షిక దానిలోని విషయానికి విరుద్ధమైనదిగా వుందని గ్రహించేవారు.

□□

## మొదటి భాగం

# రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థ : ప్రారంభం

## మొదటి అధ్యాయం

# సామ్రాజ్య వ్యవస్థ

## దానిపెరుగుదల : విచ్ఛిత్తి

భారతదేశంలో సామ్రాజ్య ప్రభుత్వ వ్యవస్థ, 1833లో ప్రారంభమైంది.

ఇటువంటి వ్యవస్థను స్థాపించాలని పార్లమెంటు నిర్ణయించడానికి దోహదం చేసిన రెండు ప్రధాన కారణాలలో ఒకటి అప్పటికి అమలులో ఉండిన న్యాయ, పోలీసు యంత్రాంగాలలో అక్కడ ఒక విధంగా ఇక్కడ ఒక విధంగా ఉన్న పరిస్థితిని రూపుమాపి ఏకీకృతమైన పద్ధతిని నెలకొల్పడం, వీలైనంతమేరకు యావత్ భారతదేశానికి ఒకే రకమైన యంత్రాంగం ఉండేట్లు చూడటం, వీటిలోని విభిన్నతలను వర్గీకరించి, పద్ధతులను రూపొందించడం. అప్పటికి అమలులో ఉండిన వర్తమాన పరిస్థితులలో బహుళ విధానాలు అనివార్యమైనాయి. బెంగాల్[1], మద్రాసు[2], బొంబాయి[3], ఈ మూడు ప్రెసిడెన్సీలలోనూ సివిల్, మిలటరీ పరిపాలనా యంత్రాంగంతో బాటు ఆదాయాల విషయంలో ఆదేశాలు జారీచేసి, నిర్వహించే అధికారాలన్నీ కౌన్సిల్‌లోని గవర్నర్ల అధికారంలో ఉండేవి. కౌన్సిలుతో సహా ప్రతి గవర్నరుకూ, తాను ఆధిపత్యం వహించే అధికార క్షేత్రంలో ఉత్తమ వ్యవస్థనూ, పౌరప్రభుత్వాన్ని కొనసాగించడానికి అవసరమైన నియమ నిబంధనలనూ, ఆర్డినెన్సులనూ, నిబంధనావళినీ రూపొందించి జారీ చేసే అధికారం కూడా ఉండేది. అయితే అలా జారీచేసే నియమనిబంధనలు న్యాయోచితమైనవిగానూ, బ్రిటిష్ సామ్రాజ్యంలో అమలులో ఉండినటువంటి చట్టాలకు భిన్నంగా ఉండరాదన్న ఒక షరతు మాత్రం ఉండేది. ఈ అధికార వ్యవస్థలు జారీ చేసిన చట్టాల సంహితలన్నీ, 1726లో మొదటి జార్జి చక్రవర్తి జారీ చేసిన భారతదేశపు ఇంగ్లీషు చట్టాల సంహితకు, భారతదేశానికి అవి వర్తించినంతమేరకు

---

1. 13 జియో. 111, సి. 63, ఎఫ్ 36
2. 29-40, జియో, 111, సి. 79, ఎస్ 11
3. 47. జియో. 111, సెస్ 2. సి. 68. ఎస్. 3

జతపడుతూ ఉండేవి. అంతే కాదు ఆ తేదీ తర్వాత, భారత దేశపు ప్రత్యేక ప్రాంతానికి విస్తరించునట్లు ప్రత్యేకంగా ప్రకటించిన ఇంగ్లీషు చట్టాలకు కూడా ఇవి జతపడేవి.

ఇన్ని విభిన్న చట్టాలను అమలు పరచడం ఎంత ఇబ్బందికరంగా పరిణమించిందంటే, కలకత్తా సుప్రీంకోర్టు ఈ విధంగా అభిప్రాయపడింది.

"ఎవరైనా వ్యక్తులకు చెందిన ఏ హక్కులకు సంబంధించిన వివాదం తలెత్తినా, ఏ సందేహాన్ని పరిగణనలోకి తీసుకోవాలో, దేన్ని ఆ వ్యక్తులు సవాలు చేస్తారో చెప్పడం, వాటికి సంబంధించి అభిప్రాయాన్ని గానీ, తీర్పును గానీ చెప్పడం ఏ ఒక్క వ్యక్తికి కూడా సాధ్యమయ్యేది కాదు. ప్రజలలో చాలా కొద్ది మందికి మాత్రమే, ఆ మాటకు వస్తే అధికారంలో ఉన్నవారిలో కూడా అతి కొద్దిమందికీ, న్యాయాధికారుల్లో సైతం చాలా కొద్దిమందికి మాత్రమే, భారతీయ న్యాయపద్ధతిని గురించిన స్పష్టమైన అవగాహన, అంచనా ఉండేది. అందులో ప్రతి చిన్న భాగం యొక్క ప్రభావం మిగతా భాగం మీద ఏమేరకు, ఎందుకు ఉంటుందో తెలుసుకోవడం అత్యంత కష్టసాధ్యంగా ఉండేది."[1]

దేశంలో స్థిర నివాసం ఏర్పరుచుకున్న యూరోపియన్లతో కఠినంగా వ్యవహరిస్తూ బలమైన కేంద్ర ప్రభుత్వాన్ని నిర్మించుకోవాలన్నది మరో ఉద్దేశం. చట్టం నిబంధనల విస్పష్టత వలన దేశీయ జనాభా ఇబ్బందులకు గురి అవుతుంటే, బ్రిటిషర్లు కఠినమైన పరిమితులకు లోబడి జీవిస్తూ ఉండేవారన్న సంగతిని మనం గుర్తుంచుకోవాలి. 1771లో హౌజ్ ఆఫ్ కామన్సు వారు ఈస్టిండియా కంపెనీ వ్యవహారాలను దర్యాప్తు చేయడానికి నియమించిన రహస్య సంఘంవారు, తమ నివేదికలో భారత దేశంలో ఆంగ్లేయులు సాగించిన అరాచకాలను గురించి వెల్లడించిన అనంతరం, ప్రైవేటు బ్రిటిష్ పౌరులు భారతదేశంలో ప్రవేశించడానికీ, స్థిర నివాసం ఏర్పరచుకోవడానికీ సంబంధించి అత్యంత కఠినమైన నిబంధనలు అమలు జరిపారు. యూరోపులో జన్మించిన బ్రిటిష్ పౌరుడెవ్వరూ, ప్రధాన సెటిల్మెంట్‌కు పదిమైళ్ల పరిధిని మించి, భారతదేశంలో ఏ ప్రదేశంలోనైనా స్థిర నివాసం ఏర్పరచుకోవాలంటే, ముందుగా కంపెనీ నుండిగానీ, భారత గవర్నరు జనరలునుండిగానీ, సంబంధించిన ప్రధాన సెటిల్మెంట్ గవర్నరు నుండిగానీ ప్రత్యేక లైసెన్సు పొందవలసి ఉండేది.[2]

కంపెనీ డైరెక్టర్ల కోర్టు, కంపెనీ బోర్డు సమీక్షకులో బడి[3], అట్టి లైసెన్సులను నిరాకరించే[4] అధికారం కలిగి ఉండేది. ప్రత్యేక పరిస్థితులలో తప్ప భారతదేశంలోని ప్రభుత్వాలు, తమకు తాముగా తమ అధికార పరిధిలో బ్రిటిష్ పౌరులకు నివాసపు లైసెన్సులు ఇవ్వరాదన్న నిషేధం[5] ఉండేది. ఇతరత్రా చెల్లు బాటులో ఉన్న లైసెన్సులను, తాము భావ్యమని

1. హెర్బర్ కావెల్ రచించిన "భారతదేశంలో న్యాయస్థానాలు, చట్టనిర్మాణ వ్యవస్థల స్థాపన చరిత్ర" గ్రంథంలో ఉధృతం - కలకత్తా.
2. 33 జియో. 111 సి. 52, ఎస్ - 98.
3. 33 జియో. 111. సి. 52, ఎస్. 38.
4. 33 జియో. 111. సి. 52, ఎస్. 33
5. 33 జియో. 111. సి. 52,ఎస్. 37

జతపడుతూ ఉండేవి. అంతే కాదు ఆ తేదీ తర్వాత, భారత దేశపు ప్రత్యేక ప్రాంతానికి విస్తరించునట్లు ప్రత్యేకంగా ప్రకటించిన ఇంగ్లీషు చట్టాలకు కూడా ఇవి జతపడేవి.

ఇన్ని విభిన్న చట్టాలను అమలు పరచడం ఎంత ఇబ్బందికరంగా పరిణమించిందంటే, కలకత్తా సుప్రీంకోర్టు ఈ విధంగా అభిప్రాయపడింది.

"ఎవరైనా వ్యక్తులకు చెందిన ఏ హక్కులకు సంబంధించిన వివాదం తలెత్తినా, ఏ సందేహాన్ని పరిగణనలోకి తీసుకోవాలో, దేన్ని ఆ వ్యక్తులు సవాలు చేస్తారో చెప్పడం, వాటికి సంబంధించి అభిప్రాయాన్ని గానీ, తీర్పును గానీ చెప్పడం ఏ ఒక్క వ్యక్తికి కూడా సాధ్యమయ్యేది కాదు. ప్రజలలో చాలా కొద్ది మందికి మాత్రమే, ఆ మాటకు వస్తే అధికారంలో ఉన్నవారిలో కూడా అతి కొద్దిమందికీ, న్యాయాధికారుల్లో సైతం చాలా కొద్దిమందికి మాత్రమే, భారతీయ న్యాయపద్ధతిని గురించిన స్పష్టమైన అవగాహన, అంచనా ఉండేది. అందులో ప్రతి చిన్న భాగం యొక్క ప్రభావం మిగతా భాగం మీద ఏమేరకు, ఎందుకు ఉంటుందో తెలుసుకోవడం అత్యంత కష్టసాధ్యంగా ఉండేది."[1]

దేశంలో స్థిర నివాసం ఏర్పరుచుకున్న యూరోపియన్లతో కఠినంగా వ్యవహరిస్తూ బలమైన కేంద్ర ప్రభుత్వాన్ని నిర్మించుకోవాలన్నది మరో ఉద్దేశం. చట్టం నిబంధనల విస్పష్టత వలన దేశీయ జనాభా ఇబ్బందులకు గురి అవుతుంటే, బ్రిటిషర్లు కఠినమైన పరిమితులకు లోబడి జీవిస్తూ ఉండేవారన్న సంగతిని మనం గుర్తుంచుకోవాలి. 1771లో హౌజ్ ఆఫ్ కామన్సు వారు ఈస్టిండియా కంపెనీ వ్యవహారాలను దర్యాప్తు చేయడానికి నియమించిన రహస్య సంఘంవారు, తమ నివేదికలో భారత దేశంలో ఆంగ్లేయులు సాగించిన అరాచకాలను గురించి వెల్లడించిన అనంతరం, ప్రైవేటు బ్రిటిష్ పౌరులు భారతదేశంలో ప్రవేశించడానికీ, స్థిర నివాసం ఏర్పరచుకోవడానికీ సంబంధించి అత్యంత కఠినమైన నిబంధనలు అమలు జరిపారు. యూరోపులో జన్మించిన బ్రిటిష్ పౌరుడెవ్వరూ, ప్రధాన సెటిల్మెంట్‌కు పదిమైళ్ల పరిధిని మించి, భారతదేశంలో ఏ ప్రదేశంలోనైనా స్థిర నివాసం ఏర్పరచుకోవాలంటే, ముందుగా కంపెనీ నుండిగానీ, భారత గవర్నరు జనరలునుండిగానీ, సంబంధించిన ప్రధాన సెటిల్మెంట్ గవర్నరు నుండిగానీ ప్రత్యేక లైసెన్సు పొందవలసి ఉండేది.[2]

కంపెనీ డైరెక్టర్ల కోర్టు, కంపెనీ బోర్డు సమీక్షకులోబడి[3], అట్టి లైసెన్సులను నిరాకరించే[4] అధికారం కలిగి ఉండేది. ప్రత్యేక పరిస్థితులలో తప్ప భారతదేశంలోని ప్రభుత్వాలు, తమకు తాముగా తమ అధికార పరిధిలో బ్రిటిష్ పౌరులకు నివాసపు లైసెన్సులు ఇవ్వరాదన్న నిషేధం[5] ఉండేది. ఇతరత్రా చెల్లు బాటులో ఉన్న లైసెన్సులను, తాము భావ్యమని

1. హెర్బర్ కావెల్ రచించిన "భారతదేశంలో న్యాయస్థానాలు, చట్టనిర్మాణ వ్యవస్థల స్థాపన చరిత్ర" గ్రంథంలో ఉద్ధృతం - కలకత్తా.
2. 33 జియో. 111 సి. 52, ఎస్ - 98.
3. 33 జియో. 111. సి. 52, ఎస్. 38.
4. 33 జియో. 111. సి. 52, ఎస్. 33
5. 33 జియో. 111. సి. 52,ఎస్. 37

తలచినప్పుడు రద్దు చేయగల అధికారాన్ని[6] కూడా భారతదేశంలోని ప్రభుత్వాలు కలిగి ఉండేవి. దొంగ లైసెన్సులను రూపొందించుకొవడం[7], లైసెన్సు లేకుండా నివసించడం[8] నేరాలుగా పరిగణించేవారు. ఈ నేరాలకు జరిమానాలు , కారాగార శిక్షలూ విధించేవారు. ఉద్యోగాల నుంచి డిస్మిస్ అయినవారుగానీ, ఉద్యోగాలకు రాజీనామాలు చేసిన వారుగానీ కాలపరిమితి ముగిసిన తర్వాత పదిమైళ్ల పరిధిని దాటి తిరుగాడుతూ కనిపిస్తే దొంగవ్యాపారులుగా పరిగణించి శిక్షించేవారు[9]. లైసెన్సులేని బ్రిటిష్ పౌరులను పట్టుకుని తమ దేశానికి పంపించివేసేవారు.[10] లైసెన్సు పొంది నివసిస్తున్నవారంతా వారు నివసిస్తూ ఉండిన ప్రాంతపు జిల్లా కోర్టులలో తమపేర్లను నమోదు చేసుకో వలసివచ్చేది.[11] స్థానిక ప్రభుత్వాల నిబంధనలకు వారంతా లోబడి ఉండవలసి వచ్చేది.[12] బ్రిటిష్ ఇండియాలో వారు జరిపే అన్ని చట్టవ్యతిరేక కార్యకలాపాలకుగాను భారతదేశపు న్యాయస్థానాల లోనేకాక, గ్రేట్‌బ్రిటన్ న్యాయస్థానాలలో కూడా జవాబుదారీ వహించవలసివచ్చేది.[13] దేశీయ[14] సంస్థానాల న్యాయస్థానాలకు కూడా వారు జవాబుదారీ వహించవలసివచ్చేది. వారిని అసమర్థులను చేయడానికి గాను, వారు స్వదేశీ సంస్థానాధీశులకుగానీ,[15] విదేశీ కంపెనీలకుగానీ, విదేశీ యూరోపు వర్తకులకు గానీ ధనాన్ని అప్పు ఇవ్వడంగానీ, అప్పులు సంపాదించుకోవడంలో వారికి సహకరించడంగానీ చేయకుండా కట్టుదిట్టం చేశారు. అదే విధంగా వారి అత్యాచారాలనుంచి స్వదేశీ సంస్థానాధీశులను రక్షించడానికి, స్వదేశీ సంస్థానాధీశులు, విదేశీయులెవరికీ ఏటా 12 శాతానికి మించిన వడ్డీపై అప్పులివ్వరాదని, ప్రతి నేరానికీ జరిమానా విధింపును మూడు రెట్ల విలువకు పెంచే విధంగా శిక్షలు విధించారు.[16] అతిక్రమణలూ,[17] భారతీయులకు రుణపడి వుండే చిన్నచిన్న అప్పుల వ్యవహారాలను[18] విచారించే అధికారాన్ని, జస్టిస్ ఆఫ్ పీస్ అధికారక్షేత్రం క్రిందకు తెచ్చారు.

యూరోపులో జన్మించిన ప్రతీ బ్రిటిష్ పౌరుడు తన స్వదేశీ స్టీవార్డు, ఏజెంటు, లేదా భాగస్వామి[19] పేరు సంబంధిత జిల్లా కార్యాలయంలో నమోదు చేయవలసి ఉండేది. అలా చేయక పోయినట్లయితే సంయుక్త వర్తక సంస్థకారణంగా తనకు రావలసిన మొత్తాలను రాబట్టుకునే అధికారాన్ని, దానికి సంబంధించి లెక్కలు చూపించాల్సిందిగా ఒత్తిడి చేసే అధికారాన్ని కోల్పోయేవాడు.[20] రాష్ట్రంలోని ఏ న్యాయస్థానంలో కూడా ఇందుకు సంబంధించి చట్టరీత్యా దావావేసే అధికారం అతనికి ఉండేది కాదు.

6. 53 జియో. 111. సి. 155. ఎస్. 36.
7. 53 జియో. 111. సి. 52,ఎస్. 120
8. 33 జియో. 111. సి. 52, ఎస్. 131
9. 33 జియో. 111. సి. 52,ఎస్. 108
10. 53 జియో. 111. సి. 155, ఎస్. 104
11. 53 జియో. 111. సి. 155, ఎస్. 108
12. 53 జియో. 111. సి. 155, ఎస్. 35
13. 23 జియో. 111. సి. 25, ఎస్. 44
14. 26 జియో. 111. సి. 57, ఎస్. 67
15. 37 జియో. 111. సి. 142, ఎస్. 28
16 13 జియో. 111. సి. 63, ఎస్. 30
17. 53 జియో. 111. సి. 155, ఎస్. 105
18. 53 జియో. 111. సి. 155, ఎస్. 106.
19. 21 జియో. 111 సి. 70, ఎస్. 13.
20. జియో. 111 సి. 70, ఎస్. 16

ఇటువంటి పరిమితులనూ, నిర్బంధాలనూ పాలక వర్గాల మీద చ
వరకు అమలు జరిపినప్పటికీ పెద్దగా ప్రయోజనం కనిపించలేదు. భారత
సుస్థిరతకు ప్రమాదంగా పరిణమించే లక్షణాలను దూరంగా ఉంచడానికే ప
నిర్బంధాలనూ ఉద్దేశించారు. అయితే కాలం గడిచినకొద్దీ, స్వదేశీ సంస్థ
లొంగదీసుకోవడంలో భారత సామ్రాజ్యం వరుసగా విజయాలు సాధిస్తూ, స్థి
ఈ నిర్బంధాలకు వ్యతిరేకంగా తుఫాను వీయడం ప్రారంభమైంది. అంతకు ము
సమర్థించిన వారుకూడా, వాటి అవసరం ఇక తీరిపోయిందనీ, వాటిని తొలగించ
ఆసన్నమైనదనీ భావించడం ప్రారంభమైంది. అయితే బ్రిటిష్ పార్లమెంటు ప్రజా
లొంగకుండా ఉండజాలక పోయినప్పటికీ, అప్పటికి భారతదేశంలో అమలులో ఉ
ప్రభుత్వ పద్ధతిలో, ఐరోపాలో జన్మించిన బ్రిటిష్ పౌరులను స్వేచ్ఛగా అనుమతిం
రాగల పరిణామాలను పట్టించుకో కుండా ఉండలేక పోయింది. వలస వచ్చి
మర్యాదగా వ్యవహరిస్తూనే, వారిపైన సమర్థవంతమైన నియంత్రణ ఉండటం అవ
భావించారు. సమాన స్థాయిలో స్వతంత్రమైన శాసననిర్మాణాధికారాలూ పరిపాలన
కలిగి ఉండిన విభిన్న ప్రభుత్వ వ్యవస్థలు, తమతమ అధికారక్షేత్రంలోనికి
వలసవచ్చిన విదేశీయులపట్ల విభిన్న దృక్పథాలతో, అసమంజసమైన విధానాలతో
తమ అధికారాలను వినియోగించి అమలు జరిపినట్లయితే, వీరందరూ అం
లోబడనటువంటి ఒక విశాల సమూహంగా పరిణమించే ప్రమాదం ఉన్నద
పార్లమెంటు భావించింది. సమాన విధానాలతో అమలు పరచి, మర్యాద
ప్రవర్తనావశ్యకతతో బాటు, వలసవచ్చి బ్రిటిష్ పౌరులు దేశీయుల మీద అ
బలవంతాలూ చెయ్యకుండా ఉంటారన్న నమ్మకం బ్రిటిష్ పార్లమెంటుకు
బలవంతాలూ, అరాచకాలూ మళ్ళీ మళ్ళీ పునరావృతం అయ్యే ప్రమాదం
భావించిన బ్రిటిష్ పార్లమెంటు, వారందరినీ బలమైన, సమానమైన కేంద్ర ని
గ్రిందికి తేవాలని సంకల్పించింది. ఒక అధికార పరిధిలో నేరం చెసినవారి
అధికారపరిధిలో ఆశ్రయం పొందే వీలులేకుండా చెయ్యాలని సంకల్పించారు.
సమానత సాధించాలన్నా, వ్యవస్థను విచ్ఛిన్నం చేసే శక్తులను కఠినంగా నియంత్రిం
విభిన్న అధికారపరిధుల్లో విభిజతమై, అప్పటికి అమలులో ఉండిన ప్రభుత్వ
సరిపోదని భావించారు. భారతదేశం మొత్తానికి చట్టాలను రూపొందించి యావత్
వ్యవహారాలను నియంత్రించగల కేంద్ర ప్రభుత్వాన్ని నెలకొల్పడమే, అత్యవసర
పరిష్కారం అని భావించడమైనది. ఫలితంగా 1833లో ఈ దిగువ విధంగా
రూపొందించారు.

"కౌన్సిల్‌తో కూడుకుని ఉన్న గవర్నర్ జనరల్ (బెంగాల్‌లోని ఫోర్టు వి
నందు) అట్టి ప్రాంతాలలో, లేదా వాటిలోని భాగాలలో అంతకు ముందు అ

ఉండినట్టి, లేదా ఆ తర్వాత అమలుకు రాగలట్టి ఎటువంటి చట్టాలనైనా, నిబంధనైనా రద్దు చేస్తూ, సవరిస్తూ లేదా మారుస్తూ చట్టాలను లేదా నిబంధనలనూ రూపొందించే అధికారాన్ని కలిగి ఉంటారు. బ్రిటిష్ వారుగానీ, దేశీయులుగానీ ప్రజలందరికీ వర్తించగల చట్టాలనూ, నిబంధనలనూ రూపొందించే అధికారం కలిగి ఉంటారు. విదేశీయులకుగానీ, ఇతరులకుగాని, హిస్ మేజెస్టిస్ చార్టర్ ద్వారాగానీ, ఇతరత్రా గానీ, నియామకమైన అన్నిరకాల న్యాయస్థానాలకూ, వాటి కార్యక్షేత్రాన్ని అట్టి ప్రాంతాలకూ, అందులోని భాగాలకూ వర్తింప చేయడానికి పై కంపెనీ యొక్క ఉద్యోగులందరికీ, సంస్థానాల అధికార క్షేత్రంలో ఉన్నవారైనా, రాష్ట్రాల అధికార క్షేత్రంలో ఉన్నవారైనా అట్టివారందరికీ సదరు చట్టాలు వర్తిస్తాయి"[1].

ఈ విధంగా, కౌన్సిల్‌లోని భారత గవర్న జనరల్‌కు సంపూర్ణమైన శాసన నిర్మాణాధికారాలను ప్రధానం చేస్తూ ఒక కేంద్ర ప్రభుత్వాన్ని రూపొందించడం జరిగింది.

అయితే, తమతమ కార్యక్షేత్రాలలో, చట్టరీత్యా, సివిల్, మిలటరీ ప్రభుత్వాలను నడుపుకునే సంపూర్ణాధికారం ఇదివరకటి మాదిరిగానే, మద్రాసు - బొంబాయి ప్రెసిడెన్సీలకు కొనసాగించి ఉండినట్లయితే, నూతనంగా రూపొందిన, కేంద్ర ప్రభుత్వం సమగ్ర అధికార వ్యవస్థగా పరిణమించి ఉండేది కాదు, అంతేకాక పార్లమెంటు వాటి అధికారాలను స్వాధీనపరచుకోవడం వంటి చర్యను నిలిపివేసినట్లయితే అధికారాలను అమలు పరచుకునే ఈ సంస్థల మధ్య, ఇప్పుడు సంపూర్ణ శాసన నిర్మాణాధికారాలతో రూపొందిన అధికార వ్యవస్థకూ మధ్య సంఘర్షణకు అవకాశాలు పొడచూపేవి. శాంతి, వ్యవస్థ, ఉత్తమ ప్రభుత్వ నిర్వహణకు జవాబుదారీ వహిస్తూ మొదటపేర్కొన్న సంస్థలు, ఆ తర్వాత పేర్కొన్న సంస్థ జారీచేసే చట్టాలను నిబంధనలనూ అమలు జరపడానికి నిరాకరించి ఉండేవి. కేంద్ర స్థాయిలో బలమైన ప్రభుత్వాన్ని నెలకొల్పడం ద్వారా సాధించదలచుకున్న ప్రయోజనాలన్నీ సాధ్యం కాకుండా పోయేవి. భారత రాజ్యాంగ వ్యవస్థలో నూతనంగా రూపొందించుకున్న రాజకీయాధికారానికి ఉండగల ఈ బలహీనతలను నివారించడానికి, బొంబాయి, మద్రాసు ప్రెసిడెన్సీలకు ఇదివరకున్నటువంటి బాధ్యతాయుత ప్రభుత్వాల ఉన్నతస్థాయిని తగ్గించడానికి పార్లమెంటు పూనుకున్నది. నూతన రాజ్యాంగ చట్టం ప్రకారం-

"----విభిన్న ప్రెసిడెన్సీలలోని ప్రతి నిర్వాహక ప్రభుత్వాన్ని ఒక గవర్నరూ ముగ్గురు కౌన్సిలర్లూ కలిసి నిర్వహిస్తారు. (ఇది వరకటి మాదిరిగా వారిలోనే ఈ అధికారం స్వతఃసిద్ధంగా ఉండదు)[2].....

1. 3వ, 4వ సంకల్పపు 43వ విభాగం IV, సి. 85, ఈస్టిండియా కంపెనీతో వ్యాపారాన్ని అమలు జరుపుకోవడానికి, హెబ్‌మెజెస్టిస్ వారి భారత భూభాగాల్లో ఉత్తమ ప్రభుత్వ స్థాపనకై రూపొందించిన చట్టం.
2. సంకల్పం IV, సి. 85, 3వ చట్టపు 43వ నిబంధన. ఈస్టిండియా కంపెనీతో వ్యాపారాన్ని అమలు జరుపుకోవడానికి, హెబ్‌మెజెస్టిస్ వారి భారత భూభాగాల్లో ఉత్తమ ప్రభుత్వ నిర్వహణ నిమిత్తం రూపొందించిన చట్టం.

".....భారతదేశంలోని అన్ని క్షేత్రాల సివిల్, మిలటరీ ప్రభుత్వాలను నిర్దేశించే, నియంత్రించే అధికారం, అన్ని రకాల ఆదాయలను నియంత్రించే కౌన్సిల్‌లోని భారత గవర్నర్ జనరల్‌గా వ్యవహృతమయ్యే గవర్నర్ జనరల్‌కూ ఉంటుంది."[1].

ఈ విధంగా భారతదేశంలో ఇంపీరియల్ ప్రభుత్వ నిర్మాణం జరి నిర్మాణానికి చాలాకాలం ముందునుంచే బెంగాల్ ప్రభుత్వానికి[2] మహోన్నతాధికాలుం ఎలాంటి సందేహమూ లేదు. మద్రాసు, బొంబాయి ప్రెసిడెన్సీలలోని ప్రభుత్వాలను నిర్వహించే అధికారాలతో బాటు, భారతీయ సంస్థానాధీశులలో ఎవరికి వ్యతిరే యుద్ధాలను ప్రకటించి, యుద్ధాలను నిర్వహించే విషయంలోనూ, శత్రుత్వ అవలంభించి కొనసాగించే విషయంలోనూ, వాటితో శాంతియుత, తదితర ఒప్ కుదుర్చుకునే విషయంలోనూ, అత్యవసర పరిస్థితిలో తప్ప బెంగాల్ ప్ర సర్వాధికారాలు ఉండేవి. ఆ తర్వాతి చట్టాల ప్రకారం, ఆదాయాల వసూ వినియోగాలను నియంత్రించే అధికారం, ఈ ప్రెసిడెన్సీలలోని సివిలు, మిలటరీ యంత్రాంగాలలో నియుక్తులైన సిబ్బందిని అదుపు చేసే అధికారమూ బెంగాల్ ప్ర అప్పగించడమైంది.[3] అయితే 1833కు పూర్వం తమ ఆంతరంగిక వ్యవహార రెండు ప్రెసిడెన్సీలు, బెంగాల్ ప్రభుత్వ నియంత్రణలో ఉండేవని భావించడానికి వీలులేదు. కొంతమంది తరుచుగా ఇటువంటి భ్రమకు లోనవుతూ వుంటారు. బొంబాయి ప్రెసిడెన్సీలు, ఎప్పటికప్పుడు, అతిజాగ్రత్తగా, కౌన్సిల్‌లో తాము రూపొ చట్టాల, జారీ చేసిన ఉత్తర్వుల సరైన నకళ్ళను బెంగాల్ ప్రభుత్వానికి పంపుతూ ఉ నిబంధన, బెంగల్ ప్రభుత్వ ఉత్తరువులనూ, ఆదేశాలనూ పాటించడంలో కనపరచాలన్న నిబంధన - తమ ఆంతరంగిక వ్యవహాలలో లొంగుబాటుగా అర్థంచేసు బెంగాల్ ప్రభుత్వానికి, అధికార క్షేత్ర పరిధిని అధిగమించి లభించిన అధి ప్రక్కకు పెడితే, బెంగాల్‌తో బాటు[4], బొంబాయి, మద్రాసు ప్రభుత్వాలకు కూడా ప్రాతిపదికపై ప్రతిదానికీ, సివిల్, మిలటరీ ప్రభుత్వాధికారాల నిర్వహణ, క్షేత్ర ఆర్జనలను ఆదాయాలనూ, నియంత్రించి, వినియోగించుకునే అధికారాలూ ఉ సంగతిని విస్మరించిరాదు. బెంగాల్ ప్రభుత్వంతో బాటు వాటికి కూడా, ఇదివరకే వివరి

1. అదే 85, 56వ నిబంధన. 57వ విభాగం ద్వారా (ప్రెసిడెన్సీలలో) కౌన్సిలర్ల సంఖ్యను అధికారాన్ని, వారిని పూర్తిగా నప్పెంతు చేసే అధికారాన్ని కల్పించి. ప్రెసిడెన్సీలలో నిర్వాహక ప్రభు గవర్నరు ఒక్కరే నిర్వహించే అవకాశం కల్పించారు. ఈ అధికారాన్ని 1833లో వినియో బొంబాయి, మద్రాసు ప్రెసిడెన్సీలలో కౌన్సిలర్ల సంఖ్యను 3 నుంచి రెండింటికి తగ్గించారు.
2. సంకల్పం IV, సి. 85, ఎస్. 39, 3 మరియు 4 విభాగాలు.
3. 13 జియో. 111, సి. 52, ఎస్. 40.
4. 13 జియో. 111, సి. 63, ఎస్. 7.
5. 33 జియో. 111, సి. 52, ఎస్. 24.

తమతమ కార్యక్షేత్రాలలో సమానమైన స్వతంత్రమైన శాసన నిర్మాణాధికారాలు ఉంటూ ఉండేవి. తమ తమ ప్రభుత్వాల నిర్వహణకు సంబంధించిన కార్యకలాపాల ప్రతులను బెంగాల్ ప్రభుత్వానికి ఈ ప్రెసిడెన్సీలు సమాచార నిమిత్తమే పంపుతూ ఉండేవి కాని, ఉత్తరువుల నిమిత్తం కాదని గ్రహించడమే సరియైన అవగాహన అవుతుంది. ఏదేమైనప్పటికీ, స్వయంగా బెంగాల్ ప్రభుత్వమే ఆ విధంగా అభిప్రాయపడింది. వీటికి ఉత్తరువులను జారీ చేసి, విధేయతతో వాటిని పాటింపచేసే అధికారం బెంగాల్ ప్రభుత్వానికి ఉన్నప్పటికీ, ఏదైనా 'అక్రమం' జరిగినప్పుడు ఆ ప్రభుత్వాల దృష్టికి తెచ్చి, అటువంటిది తిరిగి జరగకుండా చూడాలని విజ్ఞప్తి చేయడం ద్వారా, పర్యవేక్షణ - నియంత్రణల వరకే ఆచరణలో తన అధికారాలను బెంగాల్ ప్రభుత్వం పరిమితం చేసుకున్నది. ఇంతకు మించి జోక్యం చేసుకోవడం విజ్ఞత కాదని' భావించడమైనది. అంతకు మించి జోక్యం చేసుకోవడం రాజ్యాంగ విహితమా[2] కాదా అనేది కూడా సందిగ్ధమే.

ఇంపీరియల్ ప్రభుత్వ విధానంతో బాటు, అనివార్యంగా ఇంపీరియల్ ఆర్థిక విధానాలు కూడా అమలుపరచవలసి వచ్చింది. ఇంపీరియల్ పాలనా పద్ధతిని ప్రారంభించక ముందు, దేశంలోని విభిన్న ప్రెసిడెన్సీలు, వేటికవి, తమ తమ స్వంత ప్రధాన స్థింగులను కలిగి ఉన్నటువంటి అనేక గడియారాల మాదిరిగా ఉండేవి. ప్రతి ప్రభుత్వానికీ, శాసన నిర్మాణం, శిక్షలు విధించడం, పన్నులు వేసి వసూలు చేయడం మొదలైన సర్వ సత్తాక అధికారాలుండేవి. తమ తమ ఆర్థిక రంగాలలో అవి స్వతంత్రంగా ఉండేవి. తమ తమ కార్యక్షేత్రాలలో శాంతి భద్రతలనూ వ్యవస్థలనూ కాపాడటంలోనూ, ఉత్తమ ప్రభుత్వాన్ని అందించే విషయంలోనూ ప్రతి ప్రభుత్వమూ జవాబుదారీ వహించవలసి ఉండేది. తమ కర్తవ్య నిర్వహణకు కావలసిన నిధులను, పన్నులు విధించి గానీ, అప్పులు తెచ్చుకొని గాని సమకూర్చుకునే అధికారం వాటికి ఉండేది.

తమ అవసరాలకు గాను ఈ ప్రభుత్వాలు తరచుగా ఒకరి ఆదాయ వనరుల మీద ఒకరు పరస్పరం ఆధారపడుతూ ఉండేవారు. తమ నిధులు స్వతంత్ర నిధులు అయినందువల్ల కాక, ఈస్టిండియా కంపెనీకి చెందిన సామాన్య నిధులలో అవి సమాన భాగస్వాములైనందువల్ల ఈ పద్ధతులను అనుసరించేవి. 1833 చట్టంతో ఇదంతా మారింది. భారతదేశంలోని అన్ని రకాల ఆదాయాలనూ, అన్నిప్రభుత్వాల నిర్వహణాధికారాలనూ ఈ చట్టం ద్వారా కౌన్సిల్‌లోని భారత గవర్నర్ జనరల్‌కు అప్పగించారు. ఆదాయాలూ- సర్వీసులూ, చట్టప్రకారం భారత

1. పి.ఎఫ్. మినిట్స్, భారత ప్రభుత్వ నిర్మాణం విషయంలో గవర్నర్ జనరల్ లార్డ్ విలియం బెంటింక్ ప్రొసీడింగ్స్. 1831 సెప్టెంబరు, 14, 1859 డిసెంబరు 9వ తేదీనాటి లార్డ్ కానింగ్ డిస్పాచ్‌తో బాటు, సెక్రటరీ గారు, బెంగాల్ ప్రభుత్వానికి, ఇదే విషయంపై పంపిన విజ్ఞాపన. పి. యిక్క, హెచ్‌లో ప్రచురితం. 1861లో 307వ రిటర్ను.

2. పి.ఎఫ్. బెంగాల్ ప్రభుత్వ కోర్టు ఆఫ్ డైరెక్టర్ల డిస్పాచ్. 1834లో నెం. 44 ఇండియా ఆఫీసు రికార్డులలోని ఒరిజనల్ డ్రాఫ్ట్.

ప్రభుత్వ ఆదాయాలూ సర్వీసులుగా పరిణమించాయి. భారత ప్రభుత్వపు వసూళ్ళు నిర్వహించే, ఖర్చులు చేసే అనుబంధ సంస్థలుగా రాష్ట్రాలు మారిపోయినయి. తమకు తాముగా తమ పేరు మీద కొత్త పన్నులు వేసే అధికారాన్ని, పాతపన్ను బకాయిలను వసూలు చేసే అధికారాన్ని అవి కోల్పోయాయి. అదే విధంగా వారు నిర్వహించే సర్వీసుల కయ్యే ఖర్చులు కేంద్ర ప్రభుత్వ నిధి నుంచి భరించడం ప్రారంభమైంది. సర్వీసుల నిర్వహణకు గాను కేంద్ర ప్రభుత్వ నిధి నుంచి వివిధ మొత్తాలను రాష్ట్రాలకు కేటాయించేవారు. కేంద్రప్రభుత్వం నుంచి ముందుగా అనుమతి పొందకుండా, ఏదైనా నూతన పదవిని సృష్టించడం ద్వారా గాని, ఏదైనా జీతాలను, గ్రాట్యుయిటీని, లేదా అలవెన్సులను మంజూరు చేయడం ద్వారా గానీ రాష్ట్ర ప్రభుత్వాలు, తమకు కేటాయించిన నిధులను ఖర్చు చెయ్యరాదని చట్టప్రకారం నిబంధన ఉండేది.[1] ప్రజా రుణాలు, కేవలం ఏదో ఒక ప్రెసిడెన్సీ పైననే భారంగా ఉండే పరిస్థితి రద్దయింది. ఇతర ప్రెసిడెన్సీల ఆదాయాల విషయంలో ప్రాధమిక బాధ్యత, రెండవశ్రేణి బాధ్యత అనే పద్ధతికి కూడా స్వస్తి చెప్పారు. రాష్ట్రాల వారీ అప్పులన్నింటి భారాన్ని మొత్తం భారతప్రభుత్వ ఆదాయాల నుంచి భరించడం ప్రారంభమైంది. 1853 చట్టం ప్రకారం, ప్రభుత్వ తీర్మానంలో వ్యక్తపరచిన దిగువ అభిప్రాయం ప్రకారం, మొత్తమ్మీద ఆర్థిక వ్యవస్థను, ఆదాయ వనరుల విభజన - రాబడుల నుంచి సమర్పణ పద్ధతిని మార్చివేసి, ఆదాయ వనరులన్నింటి సమీకరణ, రాబడుల నుంచి పంపకం పద్ధతిగా రూపొందించడమైనది.

"సౌకర్యం కోసం, బ్రిటిష్ ఇండియాను, స్థానికంగా పరిపాలన నిర్వహించే విభిన్న ప్రభుత్వాల ఆధీనంలో ప్రెసిడెన్సీలుగా విభజించినప్పటికీ, గ్రేట్‌బ్రిటన్‌తో నిమిత్తం లేనటువంటి, ఏకైక ప్రభుత్వాధికార వ్యవస్థగా నిజానికి బ్రిటిష్ ఇండియా పరివర్తనం చెందింది. దీనికి ఒకే ఒక్క సంచిత నిధి. విభజితం కానటువంటి ప్రయోజనాలు, అన్నిరకాల ప్రధానమైనటువంటిన్నీ, సాధారణమైనటువంటిన్నీ విషయాలలో, కౌన్సిల్‌లోని గవర్నర్ జనరల్‌గా పేర్కొనే ఏకైక ప్రభుత్వ నియంత్రణ ఉండేది. భారతదేశంలోని ఆదాయ వనరులన్నింటినీ ఒకే ఒక్క లక్ష్యం కోసం వినియోగించడం జరిగేది. వాటిని నిర్వహించడానికి, వాటిని నిర్వహించే విషయంలో ఇంగ్లాండులో పనిచేసే వ్యవస్థ నిమిత్తమూ మాత్రమే వినియోగపడేవి. అవసరమైన నిధులన్నింటి సరఫరా, విధిగా జరుగుతుండేది. ఏ ఆదాయ వనరుల నుంచి నిధి సమకూరేదో దానికి, నిధుల అవసరం గురించి నివేదించవలసిన అవసరం ఉండేది కాదు."[2]

కాలక్రమేణా ఇంపీరియల్ ఆర్థిక వ్యవస్థా పద్ధతి ఎంతగా సమగ్రమైపోయిందంటే, భారతప్రభుత్వ వ్యవహారాలను కంపెనీ అధీనం నుంచి 1858లో 'క్రౌన్' చేపట్టినప్పుడు ఈ

1. సంకల్పం IV, 3, 4, సి. 85, ఎస్. 59
2. భారత ప్రభుత్వ ఆర్థికశాఖ తీర్మానం. తేదీ. 22 నవంబర్, 1843.

దిగువఅంశాన్ని గమనించడమైనది. "చట్టాలను చేసే అధికారం గాని, ఆర్థిక వనరులు గానీ, ప్రభుత్వ ఉద్యోగాలలో ఏదైనా నియామకాలను సృష్టించే లేక సవరించే అధికారంగానీ ఆచరణలో ఏ రాష్ట్రానికీ ఉండేవికావు. ఈ చివరి నిర్బంధం క్రింద కేంద్రప్రభుత్వానికి ముందుగా నివేదించవలసిన నిబంధనను అనుసరించి కేంద్రప్రభుత్వం రాష్ట్రాల పరిపాలనా వ్యవహారాలకు సంబందించిన అన్నివివరాలలోనూ జోక్యం చేసుకొనే అధికారాన్ని కలిగిఉండేది"[1]

సైనిక, రాజకీయ, శాసన నిర్మాణ, పరిపాలనా సంబంధ వ్యవహారాల దృష్ట్యా ఇంపీరియల్ ప్రభుత్వ వ్యవస్థ ప్రయోజనాలు ఎంతగా ఉన్నప్పటికీ, ఆర్థిక వ్యవస్థాపద్ధతిగా, ఈ పద్ధతి, తన భారాన్ని మోయగలగడంలో సమానత్వ స్థాయిని అందుకోజాలక, అనేక ఇబ్బందులకు గురి అయినదని, విచారంగా చెప్పవలసి వస్తుంది. ప్రారంభం నుంచే ఆర్థిక పరిమితులనే ప్రాణాంతక రుగ్మతకు ఈ పద్ధతి గురి అయింది. ఎప్పుడో కదాచితుగా మాత్రమే, ఆదాయ - వ్యయాల మధ్య సమానత్వాన్ని సాధించి ఇబ్బందులను అధిగమించడానికి ఆర్థిక మంత్రులు జరిపిన ప్రయత్నాలు విజయవంతమైనాయి. ఈ దిగువ అంకెలను పరిశీలిస్తే, లోటు ఎంతగా తరుముతో ఉండేదో అర్థం చేసుకోవచ్చు.

ఇంపీరియల్ ఆర్థిక వ్యవస్థ లోటు పాట్లు

| సంవత్సరం | మిగులు | లోటు | సంవత్సరం | మిగులు | లోటు |
|---|---|---|---|---|---|
| | పౌండ్లు | పౌండ్లు | | పౌండ్లు | పౌండ్లు |
| 1834-35 | ... | 194,477 | 1846-47 | ... | 971,322 |
| 1835-36 | 1,441,513 | ... | 1847-48 | ... | 1,911,986 |
| 1836-37 | 1,248,224 | ... | 1848-49 | ... | 1,473,225 |
| 1837-38 | 780,318 | ... | 1849-50 | 354,187 | ... |
| 1838-39 | ... | 381,787 | 1850-51 | 415,443 | ... |
| 1839-40 | ... | 2,138,713 | 1851-52 | 531,265 | ... |
| 1840-41 | ... | 1,754,852 | 1852-53 | 424,257 | ... |
| 1841-42 | ... | 1,771,603 | 1853-54 | ... | 2,044,117 |
| 1842-43 | ... | 1,346,011 | 1854-55 | ... | 1,707,364 |
| 1843-44 | ... | 1,440,259 | 1855-56 | ... | 972,791 |
| 1844-45 | ... | 743,893 | 1856-57 | ... | 143,597 |
| 1845-46 | ... | 1,496,865 | 1857-58 | ... | 7,864,222 |

పైన పేర్కొన్న లోటుల్ని పరిశీలించిన వారెవరైనప్పటికీ, భారతీయ అర్థవ్యవస్థ పట్ల హౌజ్ ఆఫ్ కామన్స్‌లో ప్రసంగిస్తూ శ్రీ డిస్రాయిల్ వ్యక్తపరచిన అభిప్రాయంతో ఏకీభవించకుండా ఉండలేరు. ఆయన ఏమన్నారంటే -

1. బ్రిటిష్ ఇండియాలోని కేంద్రీకరణకు సంబంచించి రాయల్ కమీషన్ వారి నివేదిక. పుట. 24.

"భారతప్రభుత్వ పరిపాలనా వ్యవస్థ అత్యంత సమర్థవంతమైనదై, ఆ పరిపాలనా వ్యవస్థ అత్యంత సమర్థులైన విశిష్ట వ్యక్తులను రూపొందించింది. గొప్ప గొప్ప కేంద్రాలను, విజ్ఞులైన దౌత్య నిపుణులు, సమర్థులైన పరిపాలకులకూ విశాలమైన జిల్లాలను పాలించినవారికి, భారత పరిపాలనా వ్యవస్థలో కొదవలేదు. అయినప్పటికీ భారతీయ ఆర్థిక వ్యవస్థ మాత్రం సంక్లిష్టంగానే కొనసాగింది. అనేకమంది మహానుభావులకు జన్మనిచ్చిన భారతదేశం మహోన్నతుడైన నిధి ఛాన్సలర్‌కు జన్మనివ్వజాలకపోయింది." [1]

ఈ వైఫల్యానికి కారణాన్ని అన్వేషిస్తే తెలుసుకొనవచ్చు. ఆసమర్థమైన ద్రవ్య విధానమే, భారతీయ ఆర్థిక వ్యవస్థ లోటుపాట్లకు కారణం. విభిన్న కారణాల వలన ఈ ఆర్థిక విధానం అసమర్థమైనది. ప్రభుత్వ వ్యవస్థలో పొదుపుగా ఖర్చు చేసే ఏ పద్ధతిలోనైనా, చేయవలసిన ఖర్చులను బట్టి ఆదాయాలను సమకూర్చుకునే భారాన్ని అంచనా వేసుకోవాలన్నది సాధారణ సూత్రం. అయితే దాని పరిమితులకు ప్రాధాన్యం ఇవ్వకుండా అమలుచేసిన అన్ని సందర్భాలలోనూ ఈ సాధారణ సూత్రం వినాశకరంగా పరిణమించిందని అనుభవ రీత్యా రుజువైనది. ప్రభుత్వానికి పెరిగే వ్యయ భారాన్ని తట్టుకోవడానికి సమాజంలో పెరిగే సంపన్నత పైన ఆధారపడవచ్చు నన్న సూత్రం సర్వదా ఆచరణయోగ్యం కాకపోవచ్చు. అదే విధంగా అవసరమైన మేరకు ఆదాయవనరులను పెంచుకోవడం ద్వారా ఖర్చులను భరించడమే సమర్థవంతమైన ఆర్థిక వ్యవస్థ లక్షణమని కూడా గట్టిగా వాదించడం కుదరదు. ఆర్థిక వనరులను పెంచుకోవడానికి అనుసరించే పద్ధతి, జాతి సుస్థిరత పైన, ఉత్పాదకత పైన ప్రభావాన్ని కలిగించగలదనే దాన్ని గుర్తించుకోవడం సమస్యలో ఒక ప్రధానమైన అంశం. పన్నుల విధానం, దాని భారం మోయడంలో అసమానతలు పొడసూపినప్పుడు అనేక సాంఘిక సంఘర్షణలకు మూలం కాగలదనేది సర్వ విదితం. అదే విధంగా భారం మోపడంలో విజ్ఞత ప్రదర్శించకపోతే, వర్తకం - పరిశ్రమలు స్తంభించి, ఆర్థిక యంత్రాంగం ప్రగతిని నిరోధించి, సమాజాన్ని పేదరికానికి గురిచేసే ప్రమాదం ఉంటుంది. సమాజంలోని ఉత్పాదక శక్తులు ప్రభుత్వ వ్యవస్థ సక్రమ నిర్వహణకు అడ్డంకిగా తయారౌతాయి. అందువల్ల ప్రభుత్వ వ్యవస్థ యొక్క ఆర్థిక కార్యకలాపాల నిర్వహణకు బాధ్యత వహించేవారు, డబ్బులను వసూలు చేయడం - ఖర్చు చేయడం అనే తక్షణావశ్యకతలను అధిగమించి వ్యవహరించడం విజ్ఞత. ఆర్థిక పద్ధతులలో 'ఎలా' అనే ప్రశ్నకు అత్యంత ప్రముఖ పాత్ర ఉంటుంది. తరుచుగా ఈ అంశాన్ని విస్మరించడం జరుగుతూ వుంటుంది. ప్రభుత్వం ఆధారపడదగిన ఏకైక నిధి, సామాజిక సంపదే. దీనిని విధ్వంసం చేసే ఏ ప్రభుత్వమైనా సంక్షోభంలో పడిపోక తప్పదు. ఈ యదార్థాలను విస్మరించి అనాలోచితంగా ప్రవర్తించిన ప్రభుత్వాలు పతనమైన సందర్భాలు చరిత్రలో కోకొల్లలు. దానికి సంబంధించి మరింత సాక్ష్యాధారం కావాలంటే భారతదేశంలో నెలకొల్పిన ఇంపీరియల్ ఆర్థిక వ్యవస్థా పద్ధతి కన్నా మించిన సాక్ష్యాధారం లేదని చెప్పవచ్చు.

1. సర్ చార్ల్స్ వుడ్స్. "పాశ్చాత్య పాలన" (అడ్మినిస్ట్రేషన్ ఇన్ వెస్ట్) పుటలు - 65-6

ఇంపీరియల్ ఆర్థిక వ్యవస్థ అమలులో భూమిశిస్తు భారం ప్రజల మీద అత్యధికంగా మోపారు. భారతదేశంలో యావత్ భూమిపైన యాజమాన్యం ప్రభుత్వానిదే నన్న సిద్ధాంతం అనాదిగా ఆచరణలో ఉన్నది కనుక, వ్యవసాయదారుడు, తన వ్యవసాయం నిమిత్తం భూమిని వాడుకున్నందుకు గాని దానికి అద్దెగా ప్రభుత్వానికి కొంత మొత్తం చెల్లించి తీరాలన్న సూత్రం ప్రకారం భారతదేశంలో భూమిశిస్తును విధించారు. వ్యవసాయదారుడు, భూమికి స్వాధీనకర్తే కాని యజమాని కానేరడు. వ్యవసాయదారుని భూమిని ప్రభుత్వం అద్దెకిచ్చినట్లు భావించేవారు కనుక, ఆ భూమి మీద - గిట్టుబాటయ్యే అద్దె మొత్తాన్ని రాబట్టుకునే అధికారం ప్రభుత్వానికే చెందుతుంది. ఈ సూత్రం ప్రాతిపదికగా, అవసరంతో గాని, న్యాయంతో గాని నిమిత్తం లేకుండా భూమిశిస్తును విధించారు.

ప్రభుత్వ భూస్వామ్య వ్యవస్థకు మూలాధారమైన, చట్టపరమైన ఈ కథతో బాటు, భూమిశిస్తును పెంచడాన్ని, సమర్థించుకునే మరొక ఆర్థికసూత్రాన్ని కూడా ప్రతిపాదించారు. భారతదేశంలో భూమిశిస్తును నిర్ధారించడంలో మొత్తం ఉత్పత్తి అనే భౌతిక ఆధారాన్ని కూడా గమనించి, నిర్వహించారని ఊహించడానికి అనేక ఆధారాలున్నాయి. ఆదాయాల నిర్వహణ తొలిరోజుల్లో భారతదేశంలోని ఉన్నతాధికారులందరూ ఇలా వాదించేవారని తెలుస్తున్నది. "పన్నులన్నింటినీ భూమిపైననే విధించాలన్న ఫ్రెంచి ఆర్థికవేత్తల సిద్ధాంతం సరియైనదైనా కాకపోయినా, భారతదేశంలో అమలులో ఉన్న పద్ధతికి అది అనుకూలమైనది. ఫ్రెంచి ఆర్థిక శాస్త్రవేత్తలే కాదు, ఇంగ్లాండులో ప్రతిష్ఠితులైన పండితులు కూడా, పన్నులన్నీ చివరికి భూమి ఉత్పత్తి చేసే సంపదమీదనే పడతాయని అంగీకరించారు. "జాతుల సంపద" (వెల్త్ ఆఫ్ నేషన్స్) అనే గ్రంథాన్ని రచించిన ప్రఖ్యాత రచయిత ఇందుకు భిన్నమైన వాదం చేసినప్పటికీ, అంతకుముందు ఆయనే పేర్కొన్న వివరాల ప్రకారం, ఆయన తర్వాత ప్రతిపాదించిన సూత్రాలకు భిన్నంగా ఈ సూత్రానికే సమర్థన లభిస్తుంది."[1] భూమి శిస్తును సమర్థించే వాదనలకు కారణాలు ఎలా ఉన్నప్పటికీ, ఏ పరిశ్రమపై నైనా, దాని ద్వారా వచ్చే ఆదాయం - లేదా రాబడిలో అధిక భాగాన్ని పన్ను రూపంలో చెల్లించవలసి రావడం వల్ల ఆ పారిశ్రామిక రంగమే సర్వనాశనం కాగలదన్న అంశాన్ని ఎవరూ కాదనరు. మున్ముందు ప్రభుత్వం విధించే పన్నులూ, వ్యక్తిగత సంపదనూ, ప్రభుత్వ ఆదాయ వనరులనూ ఊహించని విధంగా పెంచుకుంటూ పోయేటట్లయితే, ఉత్పాదన పెంచుకోవాలన్న కోరిక నశించగల దనడంలో సందేహం లేదు. వ్యవసాయ రంగం నుంచి, సమాజం సంపన్నవంతం కావడానికి ఇతరత్రా అవకాశం ఉన్న ఈ ఉత్పాదన ప్రక్రియపైన భారీగా విధించిన భూమిశిస్తు కారణంగా పరిశ్రమనే ధ్వంసం చెయ్యడానికి దోహదపడింది. భూమిశిస్తు పరిమాణం ఎంత అధికంగా ఉండేదంటే, భారతదేశంలో

1. బాడెన్ పావెల్ వంటి సమగ్ర పరిశీలకుని దృష్టిసైతం పడకుండా ఉన్న ఈ గణనీయ వివాదం గురించి తెలుసుకోవడానికి - చూ. హౌజ్ ఆఫ్ కామన్స్ పేపర్. 18 12-13లో 306వది.

అమలుజరిగిన పన్నుల విధానాన్ని, ఏకైక పన్నువిధానంతో సరిపోల్చ తగినంతగా భూమి పన్ను ఉండేది.[1]

భూమిశిస్తు భారం వలన వ్యవసాయరంగం ప్రగతి కుంటుపడిపోగా మరోవైపు కస్టమ్స్ సుంకాల వల్ల పారిశ్రామిక వస్తూత్పత్తి ప్రగతి కుటుపడింది. ఆంతరంగిక కస్టమ్స్ సుంకాలూ, బాహిర కస్టమ్స్ సుంకాలంటూ రెండు రకాల కస్టమ్స్ సుంకాలు విధించేవారు. ఈ రెండూ, వర్తక, వాణిజ్య, పారిశ్రామిక రంగాల ప్రగతిని దెబ్బతీశాయి. ఒక పట్టణం నుంచి మరో పట్టణంలోకి రవాణా అయినప్పుడూ, ఏదైనా పట్టణంలో ప్రవేశించినప్పుడూ ఆంతరంగిక కస్టమ్స్[2] సుంకాలు విధించేవారు. రవాణా సుంకాలను విధించడానికి దేశాన్ని కృత్రిమంగా కస్టమ్స్ ప్రాంతాలుగా విభజించారు. ప్రతి కస్టమ్స్ ప్రాంతంలో సరుకులను స్వేచ్ఛగా ఉత్పత్తి చేసుకొని వాడుకొనవచ్చు. అయితే వస్తువులు తమ ప్రాంతం నుంచి కదిలితే చాలు, వాటిపైన కస్టమ్స్ సుంకం విధించేవారు. ఈ నిబంధన వల్ల సంభవించిన వినాశకర పరిణామాన్ని దాచిపెట్టినప్పటికీ, వాస్తవికంగా తక్కువ అంచనా వేయవలసినదేమీ

1. భారతదేశపు మొత్తం ఆదాయంలో భూమిశిస్తు నిష్పత్తి ఈ దిగువ విధంగా ఉండేది:

| సంవత్సరం | నిష్పత్తి | సంవత్సరం | నిష్పతి | సంవత్సరం | నిష్పత్తి | సంవత్సరం | నిష్పత్తి |
|---|---|---|---|---|---|---|---|
| 1792-3 | | 1817-8 | | 1837-8 | | 64 | |
| నుండి | 50.33 | నుండి | 66.17 | నుండి | 59.05 | సంవత్సరాల | 54.07 |
| 1796-7 | | 1821-2 | | 1841-2 | | సగటు | |
| 1797-8 | | 1822-23 | | 1842-3 | | | |
| నుండి | 42.02 | నుండి | 61.83 | నుండి | 55.85 | | |
| 1801-2 | | 1826-7 | | 1846-7 | | | |
| 1802-3 | | 1827-8 | | 1847-8 | | | |
| నుండి | 31.99 | నుండి | 60.90 | నుండి | 56.06 | | |
| 1806-7 | | 1831-2 | | 1851-2 | | | |
| 1807-8 | | 1832-3 | | 1852-3 | | | |
| నుండి | 31.68 | నుండి | 57.00 | నుండి | 55.40 | | |
| 1811-2 | | 1836-7 | | 1855-6 | | | |
| 1812-3 | | | | | | | |
| నుండి | 52.33 | | | | | | |
| 1816-7 | | | | | | | |

1. ఈ పద్ధతిని జాగ్రత్తగా పరిశీలించిన శ్రీ ట్రావెలాన్ దీని వినాశాత్మక పరిమాణాలను చూచి ఎంత భయకంపితుడైనాడంటే ఇలా రాశాడాయన:-
"ఇది ఉన్నందువల్ల కలుగుతున్న పరిణామాలను ఈనాడు మనం ప్రత్యక్షంగా చూస్తున్నాం కాని, దీన్ని ఒక్కసారి రద్దుచేసిన తర్వాత, భావి ప్రపంచం, ఇంత ఘోరాతి ఘోరమైన దోపిడిని మనం సహించామా? దేశంలోని ఉత్తమ భాగంలో ఇది అమలు జరిగిందా? అని ఆశ్చర్యచకితులవుతారు? బెంగాల్ ప్రెసిడెన్సీలో రవాణా మరియు పట్టణ ప్రదేశ సుంకాల పద్ధతి - పుట.6

కాదు. రవాణా సుంకాల ఫలితంగా వర్తకం కుంటుపడిపోయింది. దానిపరిణామం వస్తువులను తయారుచేసే వారిని క్రుంగదీసింది. పారిశ్రామిక ప్రగతి, దాని మార్కెట్ విస్తృతి పైన ఎంతగా ఆధారపడి ఉంటుందో ఆడమ్‌స్మిత్ మనకు వివరించాడు. రవాణా సుంకాల విధింపు నిమిత్తం ఇక్కడ దేశాన్నంతటినీ, చదరంగంలోని గదుల మాదిరిగా చిన్న చిన్న గదులుగా విభజించారు. ఫలితంగా వర్తకం, దానికి ఆధారమైన పారిశ్రామిక రంగం - రెండింటికీ రెండూ తీవ్రమైన సంక్షోభానికి గురికావడంతో ఆశ్చర్యపడవలసినదేమీ లేదు. రవాణా సుంకాల వల్ల కలిగిన నష్టదాయక పరిణామం మరో రంగంలో కూడా ప్రతిఫలించింది. ఏ కొద్దిగా పారిశ్రామికంగా పురోగమించిన ఏ దేశంలో నైనా, సాంఘికమైన శ్రమవిభజనతో బాటు, క్షేత్రపరమైన పారిశ్రామిక విభజన కూడా ఉండితీరుతుంది. దీన్ని పరిశ్రమల స్థానిక స్థిరీకరణ అని కూడా అంటారు. భారతీయ ఆర్థిక వ్యవస్థలో ఈ లక్షణం ప్రముఖమైన పాత్ర వహించింది.[1] ఈ లక్షణాన్ని అనుసరించి భారతదేశంలో, ఒక్కొక్క ప్రాంతం, పారిశ్రామిక కళ ప్రాతిపదికగా ఒక్కోరకమైన పరిశ్రమకు ప్రసిద్ధమైనాయి. ఉదాహరణకు ఒక ప్రాంతంలో ప్రత్తిని పండించేవారు; మరో ప్రాంతంలో నేసేవారు, కాగా మూడో ప్రాంతంలో దాన్ని బ్లీచ్ చేసేవారు. ఈ ప్రాంతాలు విభిన్న కస్టమ్స్ ప్రాంతాలలో ఉండటం తరుచుగా సంభవించేది. ఒక ముడిపదార్థం, తయారైన చివరిదశకు చేరేలోగా అనేకసార్లు రవాణా సుంకాన్ని చెల్లించవలసి వచ్చేది. రవాణా సుంకాలను తప్పించుకోవడానికి, ప్రతి స్థానిక ప్రాంతమూ, ఈ పరిస్థితిని అధిగమించే ప్రయత్నంలో లాభదాయకం కాని పరిశ్రమలలో తమ శక్తి యుక్తులను కేంద్రీకరించడం సంభవించేది.

అంతరంగిక కస్టమ్స్ సుంకంలో భాగంగా విధించిన పట్టణ ప్రవేశ రుసుములు, పట్టణాల పెరుగుదలకు ఆటంకంగా పరిణమించాయి. దేశపు వాణిజ్యరంగానికి వ్యాపార కూడళ్ళు విస్తృతమైన సాధనాలనే విషయం సర్వవిదితం. ప్రతీ రకమైన వస్తువుకు ఎంతటి పరిమాణంలోనైనా క్రయ విక్రయాలకు సర్వసన్నద్ధంగా ఉండే అవకాశాలు, సమీకృతమైన పెట్టుబడి, విస్తరించిన పరపతి సదుపాయం, సాధారణ సమాచారం మొదలైన వన్నీ ఒక కేంద్రంలో సమకూరినట్లుగా ఈ వ్యాపార కూడళ్లలో ఒకే చోటు సమకూరుతాయి. వీటివల్ల దేశ వర్తక వాణిజ్యరంగాలకు ప్రోత్సాహం, అండదండలూ అందుతాయి. అయితే పట్టణ ప్రవేశ సుంకాలు ప్రత్యక్షంగా కలుగజేసిన ప్రభావం వర్తకాన్ని తరిమికొట్టడంగా పరిణమించింది. ఈ పద్ధతి ననుసరించి, దీని క్రిందికి వచ్చే ఏ వస్తువుకైనా, రవాణా సుంకం చెల్లించిన తర్వాత, పట్టణంలో ప్రవేశించినప్పుడు తిరిగి ప్రవేశ సుంకం చెల్లించవలసి వుండేది. పట్టణంలోనికి ప్రవేశించిన తర్వాత ఆ వస్తువును, నిర్మాణకుశలురైన శ్రామికులు స్వరూప స్వభావాలను మార్చివేసిన అనంతరం దాన్ని పొరుగు ప్రాంతంలోని మరే పట్టణానికైనా తీసుకొని వెళ్లాలంటే, మరోసారి రవాణా సుంకం చెల్లించవలసి వచ్చేది. శ్రామికుల

1 ఎం. మారిస్ రచించిన "తూర్పు భారతం - ఈస్టర్న్ ఇండియా" 3 సంపుటాలు చూడుడు.

నైపుణ్యంవల్ల పరివర్తనం చెందిన ఈ వస్తువు విలువ పెరిగినందువల్ల, చెల్లించవలసిన రవాణాసుంకం మొత్తంకూడా పెరిగేది. ఈ పద్ధతి ఫలితంగా పట్టణాలలో వర్తక వాణిజ్య కార్యకలాపాలు బాగాతగ్గాయి. వర్తకప్రముఖులు పట్టణాలకు తరుచుగా రాకపోకలు సాగించడం నిలిపివేశారు. వస్తువుల స్వరూపస్వభావాలు మార్చగల నిపుణులైన కళాకారులు పట్టణాలలో స్థిరనివాసాలు ఏర్పరచుకొని, తయారీ పరిశ్రమలను స్థాపించుకోవడం కూడా బాగాతగ్గింది.

ఇటువంటి నిరుత్సాహకరమైన పరిస్థితులలో భారతీయ పరిశ్రమలు విదేశీ పరిశ్రమల పోటీని తట్టుకోవలసి వచ్చింది. బాహిర కస్టమ్స్ సుంకాల విధానం భారతీయ పరిశ్రమలను పరిరక్షించలేకపోగా, వాటి పురోగతికి దోహదం కూడా చేయలేకపోయాయి. వస్తువుల పోటీ ప్రాతిపదికగా, వాణిజ్య పన్నులను నిర్ధారించడం సూత్రబద్ధమైన పద్ధతి. ఎగుమతి సుంకాలు విధించడంలో ప్రధాన లక్ష్యం, దేశంలో తయారవుతున్న అవే వస్తువుల తయారీ పరిశ్రమ, విదేశీ వస్తువుల దిగుమతుల వల్ల దెబ్బ తినకుండా చూడటానికి, భారీ ఎగుమతి సుంకాలను విధించడం ద్వారా వాటి భారీ దిగుమతులను నిరుత్సాహపరచడం, విదేశీ విపణుల్లో నిలదొక్కుకోగల, స్వదేశీ వస్తువుల తయారీదారులకు ప్రోత్సాహకాలు కల్పించడం. అయితే భారతదేశంలో అమలు జరిపిన బాహిర కస్టమ్స్ సుంకాల పద్ధతికి - వస్తువుల పోటీ తత్వాన్ని గమనించే గుణం ఉండేది కాదు. సుంకాల విధింపు ఆర్థిక ప్రయోజనాల దృష్టితో కాక రాజకీయ ప్రయోజనాల దృష్టితో అమలుజరుపుతున్నందు వల్ల, రక్షణను కోరేవారు సైతం, వర్తకాన్ని స్వేచ్ఛగా వదిలివేయడమే ఉచితమని భావించే స్థితి వచ్చింది. భారతీయ దిగుమతి సుంకాలు, దిగుమతి అవుతున్న వస్తువుల స్వభావాన్ని బట్టి కాక, ఆ వస్తువు ఏ దేశం నుంచి దిగుమతి అవుతున్నది, దాని దిగుమతికి రవాణా సదుపాయాలు ఏ దేశ సంస్థ కల్పించిందనే దాని మీద ఆధారపడి విధించడం జరిగింది. రాజకీయ ప్రయోజనాల దృష్టితో రూపొందించిన విధానం కావడంతో వివక్షతా పూర్ణమైనదిగా ఆ విధానం పరిణమించింది. ఈ వివక్షత కారణంగా దేశ ప్రజలకూ, దేశ ప్రభుత్వానికీ భర్తీ చేయడానికి సాధ్యపడని నష్టాలను ఇది తెచ్చిపెట్టడం మరింత విచారించదగ్గ విషయం. ఇంగ్లాండులో తయారై, ఇంగ్లాండు రేవులలో ఓడల్లో నింపిన సరుకుల మీద విధించే దిగుమతి సుంకం, మిగతా దేశాల్లో తయారై మిగతా దేశాల్లో ఓడలకెక్కించిన సరుకుల మీద విధించే సుంకంలో సగానికి సగమే ఉన్నప్పటికీ కొంతవరకు క్షంతవ్యమే. కాని, బాహిర కస్టమ్స్ సుంకాల విధింపులో భారతదేశంలో తయారైన సరుకుల మీద విధించే సుంకాల కన్నా, ఇంగ్లాండు నుంచి దిగుమతి అయిన సరుకుల మీద విధించే బాహిర కస్టమ్స్ సుంకాలు అతి తక్కువ మాత్రమే ఉండటాన్ని ఏ రకంగానూ క్షమించడానికి వీలు లేదు. ఇక్కడ మరొక విషయాన్ని కూడా గుర్తుంచుకోవాలి. ఈ వివక్షతా పూర్వకమైన కస్టమ్స్ సుంకాల పద్ధతిని అమలుచేసిన రోజుల్లో, భారతదేశంలో తయారైన వస్తువులు, భారతదేశంలో తయారైన నౌకల్లో ఇంగ్లాండుకు రవాణా అయినప్పుడు వాటి ప్రవేశం మీద ఇంగ్లాండు ప్రభుత్వం విధించిన సుంకాల ప్రమాణం ఎన్నో రెట్లు అధికంగా ఉండేది. ఒక వైపు విదేశీ

వస్తువులు, భారతదేశంలో తయారైన వస్తువులతో సులభంగా పోటీపడటానికి అనువుగా దిగుమతి సుంకాలను ఒకవైపు రూపొందించిన ప్రభుత్వం మరోవైపు, భారతీయ పారిశ్రామికుల పైన, ఆంతరంగిక కస్టమ్స్ విధించడమే కాక, భారీ ఎగుమతి సుంకాలు విధించడం ద్వారా భారతీయ వస్తువులు విదేశీ విపణుల్లో పోటీకి తట్టుకోజాలని భారాన్ని విధించడం భారతీయ పన్ను విధింపు విధానంలో అత్యంత అభిశంసనీయమైన చర్య.[1] ఈ విధంగా ఆంతరంగిక, బాహిరకస్టమ్స్ సుంకాలు వర్తక వాణిజ్యాలను నిలిపివేయడమే కాక పరిశ్రమలను తరిమికొట్టాయి. ఈ విధానపు వినాశకరమైన పరిణామాన్ని గమనించడానికి వాటి నుంచి ప్రభుత్వానికి లభించిన అత్యల్ప ఆదాయాలను పోల్చి చూస్తే తెలుస్తుంది.[2]

వనరులు విఫలమైనప్పుడు అదనపు ఆదాయాలను సమకూర్చుకోవడానికి ప్రభుత్వం సందేహాస్పదమైన పద్ధతులను అవలంబించింది.

ఇంపీరియల్ ప్రభుత్వ హయాములో అమలుజరిగిన ఆదాయ (Revenue) విధానాన్ని నిష్పక్షపాతంగా పరిశీలించిన వారెవరైనా, న్యాయంగా లేదని చెప్పడానికి సందేహించవలసిన అవసరంలేదు. రక్తాన్ని పీల్చే గొట్టపు సూదిని రక్తం సమృద్ధిగా ఉన్నచోట కాక, బలహీనత వల్ల, పేదరికం వల్ల సులభంగా లొంగిపోయే రాజకీయరంగం మీద కేంద్రీకరించారని చెప్పడం, భయానకమైన వ్యంగ్యమూ కావచ్చు; మహా అయితే ఉత్తమ వర్ణన కూడా

1. పైన పేర్కొన్న ప్రతిదానికీ రిఫరెన్సు చూపించడం కష్టసాధ్యం. భారతదేశపు సుంకాల చరిత్రను ఇంతవరకెవరూ రాయలేదు. అయితే 1821లో నియమించిన, వర్తకం విషయంపార్లమెంటరీ కమిటీ నివేదికలో బోలెడంత సాక్ష్యాధారాలు లభిస్తాయి. 1813, 1853 సంవత్సరాలలో ఈస్టిండియా కంపెనీ కార్యకలాపాల పరిశీలనకు నియమించిన పార్లమెంటరీ కమిటీకి సమర్పించిన సాక్ష్యాలలో కూడా ఇందుకు కావలసిన ఆధారాలు లభిస్తాయి. 1846లో ప్రచురితమైన ఈస్టిండియా కంపెనీ వ్యవహారాలపై నివేదిక, దానికిచ్చిన సాక్ష్యాలను ప్రత్యేకంగా పరిశీలించవచ్చు.

2. మొత్తం ఆదాయంలో కస్టమ్స్ సుంకాల ఆదాయం నిష్పత్తిని ఈ దిగువ పట్టికలో చూడవచ్చు.

| సంవత్సరం | నిష్పత్తి | సంవత్సరం | నిష్పత్తి | సంవత్సరం | నిష్పత్తి | సంవత్సరం | నిష్పత్తి |
|---|---|---|---|---|---|---|---|
| 1792-3 | | 1812-13 | | 1832-3 | | 1847-8 | 5.40 |
| నుండి | 2.38 | నుండి | 6.68 | నుండి | 7.19 | నుండి | |
| 1796-7 | | 1816-17 | | 1836-7 | | 1851-2 | |
| 1797-8 | | 1817-18 | | 1837-8 | | 1952-3 | |
| నుండి | 3.10 | నుండి | 8.32 | నుండి | 6.76 | నుండి | 5.52 |
| 1801-2 | | 1821-2 | | 1841-2 | | 1856-7 | |
| 1802-3 | | 1822-3 | | 1842-3 | | 64 | |
| నుండి | 4.16 | నుండి | 7.58 | నుండి | 6.02 | సంవత్సరాల | |
| 1806-7 | | 1826-7 | | 1946-7 | | సగటు | 6.22 |
| 1807-8 | | 1827-8 | | | | | |
| నుండి | 5.04 | నుండి | 8.12 | | | | |
| 1811-2 | | 1831-2 | | | | | |

పొంతనలేని - ప్రశ్నకు వివరించినది పుట. 286

కావచ్చు. నిరుపేదలైన రైతులు, కౌలుదార్ల కష్టార్జితాన్ని అనుభవిస్తూ, భవ్యహర్మ్యాలలో ఆటపాటలతో కాలం వెళ్ళదీసే భూస్వాములపైన గాని, లేదా భారీ వేతనాలూ, సదుపాయాలతో బలుసెక్కిన అనేకమంది యూరోపుకు చెందిన ఉన్నతాధికారుల పైన గానీ, ప్రభుత్వ నిర్వహణకు అవసరమయ్యే మొత్తాలను రాబట్టేందుకు ఎటువంటి పన్నులూ విధించలేదు. వారి ప్రధాన కార్యకలాపాలన్నీ తమ ప్రతిష్ఠా ప్రాభవాలని సదుపాయాలను కాపాడుకోవడానికి పరిమితమయ్యేవి. మరొక వైపు ఉప్పు పన్ను,[1] మోటుర్ఫా[2], తదితర బలవంతపు పన్నులన్నీ[3] కష్టించి పనిచేసే నిరుపేదల నుంచే రాబట్టడం జరిగేది.

1. వివిధ రకాల ఆదాయాల మొత్తంలో ఉప్పు పన్ను శాతం - నిష్పత్తి విభిన్న కాలాల్లో ఈ దిగువ విధంగా ఉండేది:-

| సంవత్సరం | నిష్పత్తి | సంవత్సరం | నిష్పత్తి | సంవత్సరం | నిష్పత్తి |
|---|---|---|---|---|---|
| 1792-3 నుండి 1796-7 | 14.13 | 1817-8 నుండి 1821-2 | 11.25 | 1842-3 నుండి 1846-7 | 11.65 |
| 1797-8 నుండి 1801-2 | 12..10 | 1822-3 నుండి 1826-7 | 11.87 | 1847-8 నుండి 1851-2 | 9.14 |
| 1802-3 నుండి 1806-7 | 11.09 | 1827-8 నుండి 1831-2 | 12.03 | 1852-3 నుండి 1855-6 | 8.17 |
| 1807-8 నుండి 1811-2 | 11.14 | 1832-3 నుండి 1836-7 | 9.72 | 64ఏళ్ళ సగటు | 11.07 |
| 1812-3 నుండి 1816-7 | 10.92 | 1837-8 నుండి 1841-2 | 12.37 | | |

పాండిక్స్ - ప్రక్కన వివరించింది. పుట.283

2. 1858లో మద్రాసు నేటివ్స్ అసోసియేషను వారు పావుజ్ ఆఫ్ కామన్సుకు ఒక విజ్ఞానపత్రం తయారుచేశారు. "వర్తకుల మీద, అన్నిరకాల వృత్తి పనివారల మీద విధించే పన్నుభారం నేతపనివారిపైన, వడ్రంగులపైన, లోహాల పనులు చేసే కార్మికులందరిపైన, దుకాణాలపై విడిగా పన్ను విధించినప్పటికీ, దుకాణాలు కలిగి ఉండి కాని, దుకాణాలు లేకుండా దారుల ప్రక్కన విక్రయాలు చేసుకునేవారు గానీ అన్నిరకాల అమ్మకందారులపైన పడేవి. కొందరు తమ పనిముట్లపైన, మరికొందరు అమ్ముకోవడానికి అనుమతి పొందినందుకూ సుంకాలు చెల్లించాల్సి వచ్చేది. అమ్మకందార్లలో అతి అల్పమైన వస్తువులూ, మెకానిక్కులు వాడుకునే అతి సుళువయిన పనిముట్లపైన వాటి విలువలో ఆరోవంతు మోతుర్ఫా విధించేవారు. మోతుర్ఫా చెల్లిస్తే తప్ప పనిచేసుకోవడానికి అనుమతి లభించేది కాదు" అని ఆ విజ్ఞప్తి పత్రంలో వివరించారు.

మద్రాసు ప్రెసిడెన్సీ పరిణామక్రమం అనే రాఘవయ్యంగార్ పుస్తకంనుంచి అధ్యతం.1893. పుట. 113.

3. "మద్రాసు నుంచి పయనం" (జర్నీ ఫ్రమ్ మద్రాస్) అనే గ్రంథం, సంపుటి11లో, డాక్టర్ ఫ్రాంసిస్ బుచ్‌మాన్ ఇలా రాశారు: "దక్షిణభారతంలోని కోయంబత్తూరు, సమంగళంలో విరరాయఫణం అనే ఒక కొత్తరకమైన స్టాంపు సుంకం 3/4 + 1/3 లేదా దాదాపు 5 1/4 ప్రతి రెండు నాణ్యమైన వస్త్రాలపై

దేశీయ పరిపాలనలో విధించిన అనేక ఇబ్బందికరమైన చిన్న చిన్న పన్నులను రద్దుచేసిన మాట నిజమే అయినప్పటికీ, తద్వారా కోల్పోయిన ఆదాయాన్ని భూమిశిస్తు వంటి ఇతర మార్గాల ద్వారా రాబట్టుకున్నారు. అధికారికంగా ఈ ఆరోపణను సదా నిరాకరిస్తూ వున్నప్పటికీ,[4] భూమి శిస్తును సమీకృతం చేయడమే కాక, తగ్గించిన చిన్న చిన్న పన్నుల స్థానంలో భూమిశిస్తు ద్వారా ప్రభుత్వం సంపాదించిన రాబడి, రద్దుచేసిన రాబడి కన్నా అత్యధికం అనడంలో గానీ, ఈ భారమంతా కష్టజీవులైన పేదల పైనే పడిందనడంలో గానీ సందేహం లేదు.

పైన వివరించిన ప్రమాదకరమైన ఆదాయ విధానంలో ప్రజల పన్ను చెల్లింపు సామర్థ్యం తగ్గిపోయింది. ఫలితంగా విభిన్న ఆదాయ మార్గాల[5] ద్వారా ఆదాయాలను

విధించివారు. అలాగే ప్రతి రెండు ముతక వస్త్రాల మీద 3 + 3/4 /8 దాదాపు 2 3/4 చొప్పున వీరరాయభణం అనే పన్ను విధించివారు. ఫలితంగా నేతపనివారు పనిమానుకుని కలెక్టరుకు మొరపెట్టుకోవడానికి వెళ్లారు. సంవత్సరానికి 4-5 పణాల సుంకానికి బదులుగా- దీన్ని ప్రతి మగ్గం మీద విధించివారు - ఈ పన్ను విధించారు. ఇది చాలా భారమైన పన్నుగా నేతపనివారు భావించారు". పుటలు 240-1. ఆయనింకా ఇలా రాశారు. "నేత పనివారల 50 ఇండ్లున్న దొరపాళ్యంలో ఈ నూతన పన్ను పట్ల నేతపనివారు చాలా ఆందోళన చెందారు. ఇంతకుముందు తాము చెల్లించే 5 పణాల స్థానే ఇప్పుడు ప్రతి మగ్గానికి 20 పణాలు చెల్లించాల్సి వస్తున్నదని వారన్నారు. అదే గ్రంథం. పుట 242.

4. పార్లమెంటరీ పేపర్లు - 1831లో Vవ సంపుటం. ఈస్టిండియా కంపెనీ వ్యవహారాలపై సాక్ష్యాల మినిట్సు. క్యు. 3864-66.

5. విధించిన పన్నుల స్వరూపం ఈ దిగువ పట్టికలో చూడవచ్చు.

| ఆదాయ వనరు. | వసూలైన ఆదాయం మొత్తం మిలియన్లలో | కాలపరిమితి | | స్థానిక ప్రాంతం: వసూలు ప్రారంభించిన తేదీ |
|---|---|---|---|---|
| | | సంవత్సరాల | తేదీలు | |
| భూమిశిస్తు | 382.308 | 64 | 1792-3 నుండి 1855-6 | బెంగాల్, బొంబాయి, మద్రాసుల్లో మొత్తం కాలం పైరు మరియు 1834-5 నుంచి వాయువ్య రాష్ట్రాలలో, ఆబ్కారి 1849-50 నుంచి పంజాబ్‌లో |
| ఆబ్కారి | 9.729 | 20 | 1836-7 నుండి 1855-6 | బెంగాల్, వాయువ్య రాష్ట్రాలు, మద్రాసు, బొంబాయిల్లో పూర్తికాలం, 1849-50 నుంచి పంజాబ్‌లో |
| ఎక్సయిజు | 4.987 | " | " | బెంగాల్‌లో మాత్రమే. |
| మోతుర్పా | 6.455 | " | " | మద్రాసులో మాత్రమే. |
| ఉప్పు | 135.532 | 64 | 1792-3 నుండి 1855-6 | 1792 నుంచి బెంగాల్‌లో 1822 నుండి మద్రాసులో 1822 నుండి బొంబాయిలో, 1839 నుండి వాయువ్య రాష్ట్రాల్లో |
| సలమందు | 106.707 | " | " | 1792 నుంచి బెంగాల్లో 1820 నుండి బొంబాయిలో |
| తపాలాఫీసు | 8.885 | " | " | 1792 నుంచి బెంగాల్, మద్రాసుల్లో 1813 నుండి బొంబాయిలో |

సమకూర్చుకున్నప్పటికీ, ఇంపీరియల్ ప్రభుత్వం ఆర్థిక నిర్వహణ, అవసరాలకు సరిపడ పనిచేయలేకపోయింది.

ఆర్థిక నిపుణులందరికీ ఈ విషయం ఆదర్శ గుణపాఠం కావాలి. ప్రజల ఆదాయ వనరులకు తమ ఆదాయ చట్టాలు హాని కలిగించినట్లయితే తమ భోషాణాలు ఖాళీగా ఉండటానికి వారే కారణమవుతారు గాని మరెవరూ కారని గ్రహించాలి.

దేశపు ఉత్పాదక శక్తుల మీద పడగల ప్రభావాన్ని లెక్కలోనికి తీసుకోకుండా విధించిన హానికరమైన పన్నుల ద్వారా సమకూరిన నిధులను, పోనీ, పన్ను చెల్లింపుదారుల ఆర్థిక స్థితిగతులు మెరుగుపడే విధంగా దేశంలోని ఉత్పాదక వ్యవస్థను మెరుగుపరచడానికి ఉపయోగ ప్రజా సంక్షేమ కార్యకలాపాల నిమిత్తం ఏమన్నా ఖర్చు చేశారా? దశాబ్దాలుగా విభిన్న సర్వీసుల నిమిత్తం చేసిన ఖర్చులు ఏ రకంగా విభజితమై ఉండేవో గమనించడానికి ఈ దిగువ పట్టికను ఒక్కసారి పరిశీలించవచ్చు:-

| ఆదాయ వనరు. | వసూలైన ఆదాయం మొత్తం మిలియన్లలో | కాలపరిమితి | | స్థానిక ప్రాంతం: వసూలు ప్రారంభించిన తేదీ |
|---|---|---|---|---|
| | | సంవత్సరాల | తేదీలు | |
| స్టాంపులు | 16.697 | 59 | 1797-8 నుండి 1855-6 | 1849 నుండి పంజాబ్‌లో 1835 నుండి వాయువ్య రాష్ట్రాల్లో 1797 నుండి బెంగాల్లో, 1813 నుండి మద్రాసులో, 1819 నుండి బొంబాయిలో,1834 నుండి వాయువ్య రాష్ట్రాల్లో,1849- 50 నుండి పంజాబ్‌లో. |
| కస్టమ్స్ | | | | సుంకాలు - అంతరంగికం |
| 1.రవాణా | 76.179 | 64 | 1792-3 నుండి 1855-6 | 1792-3 నుండి బెంగాల్, మద్రాసు, 2. పట్టణాలు నుండి బొంబాయిలో, 1834-5 నుండి 1855-6 వాయువ్య రాష్ట్రాల్లో. |
| బాహిరం | | | | |
| 1.దిగుమతి | | | | |
| 2.ఎగుమతి | | | | |
| మింటు ఆదాయం | 3.221 | - | - | 1792 నుండి బెంగాల్, 1813 నుండి మద్రాసు, బొంబాయిల్లో. |
| పొగాకు | 1.437 | 18 | 1836-7 నుండి 1853-4 | 1836 నుండి మద్రాసులో |
| ఇతర చిల్లర | 194.777 | 64 | 1792-3 నుండి 1855-6 | భూమిశిస్తు మాదిరిగానే |

ఖర్చుల విభజన*

| మొత్తం వ్యయంలో ఈ దిగువ వాటికి చేసినఖర్చు నిష్పత్తి శాతం | ఈ దిగువ సంవత్సరంలో | | | | | |
|---|---|---|---|---|---|---|
| | 1809-10 | 1819-20 | 1829-30 | 1839-40 | 1849-50 | 1857 |
| మిలిటరీ | 58.877 | 64.290 | 53.754 | 57.721 | 51.662 | 45.55 |
| అప్పుల మీద వడ్డీ | 18.010 | 12.805 | 12.124 | 9.756 | 10.512 | 7.19 |
| సివిల్, పొలిటికల్ | 7.221 | 8.900 | 9.575 | 12.296 | 8.902 | 9.62 |
| న్యాయ | 7.525 | 6.800 | 7.107 | 9.565 | 7.180 | 9.38 |
| రాష్ట్రాల పోలీసు | 1.991 | 2.093 | 1.535 | 2.062 | 2.062 | |
| భవనాలు,వాటిని గట్టి పరచటం మొ॥ | 1.639 | 1.756 | 2.810 | 1.428 | 1.661 | ---- |

* *"గత, వర్తమాన, భవిష్యత్ అవకాశాల విషయంలో బ్రిటిష్ ఇండియా ఆర్థిక పరిస్థితులు" - కల్నల్ సైక్స్, జర్నల్ ఆఫ్ ది రాయల్ స్టాటిస్టికల్ సొసైటీ - 1859, సంపుటి XXII పుట. 457*

ఈ అంకెలలో ప్రధానంగా గమనించవలసినవి మిలట్రీ పై చేసిన వ్యయం అంకెలు. అవి క్రమంగా తగ్గుతున్నట్లు కనిపించినప్పటికీ దేశాదాయంలో సగానికి పైగా ఈ పద్దుపైననే ఖర్చు చేశారు. మిలిటరీ అన్న శీర్షిక కెదురుగా వివరించిన భయానకమైన అంకెలను మాత్రమే పరిశీలించినప్పుడు, వ్యయభారం ఎంత భారీగా ఉండేదో వాస్తవ పరిస్థితి అర్థం కాదు. అప్పుల మీద చెల్లించిన వడ్డీ మొత్తాలను కూడా వాటికి కలుపవలసి ఉంటుంది. చేసిన అప్పులన్నీ యుద్ధాలకోసం చేసిన అప్పులే కనుక. ఈ కాలంలో భారత భూభాగం ఈస్టిండియా కంపెనీకీ - దేశీయ సంస్థానాధీశులకూ మధ్య సాగిన యుద్ధాల వల్ల రణరంగంగానే కొనసాగింది. రెండు మరాఠా యుద్ధాలు, మూడు మైసూరు యుద్ధాలు, మరో రెండు బర్మాయుద్ధాలు, రెండు ఆఫ్ఘాన్ యుద్ధాలు, కర్నాటక యుద్ధాలు ఈ కాలంలోనే సాగిన పెద్ద యుద్ధాలు. ఇవి కాక, భారతదేశాన్ని కంపెనీ అధీనంలోనికి, తద్వారా క్రౌన్ అధీనంలోనికి తెచ్చుకోవడానికి ఇంకా అనేక చిన్న చిన్న యుద్ధాలు నిరంతరం కొనసాగాయి. ఈస్టిండియా కంపెనీ అధీనంలోని భారత భూభాగాలన్నీ క్రౌన్ అధీనంలోని భూభాగాలేనని పార్లమెంటు స్పష్టంగా ప్రకటించినప్పటికీ, కొనుగోలు డబ్బులో ఎంతని ఏదో కూడా ఇవ్వడానికి అది అంగీకరించలేదన్న విషయాన్ని గుర్తుంచుకోవాలి. మరొకవైపున ఈ యుద్ధాలకైన ఖర్చులనన్నింటినీ భారతదేశమే, అసలే పరిమితంగా ఉన్న తన వనరుల నుంచి భరించవలసి వచ్చింది. అంతేకాదు, భవనాల నిర్మాణం, వాటిని గట్టిపరచడం అనే పద్దు క్రింద ఖర్చులను కూడా దీనికి కలుపవలసి ఉంటుంది. నిజానికిదంతా సైనిక వ్యయమే. అవసరమైన

ఈ పద్దులన్నింటినీ కలుపుకుంటే తనకున్న అమూల్యమైన పరిమిత సంపదలో నుంచి భారతదేశం 52 నుంచి 80 శాతం వరకూ యుద్ధ సంబంధమైన కార్యకలాపాలకు ఖర్చుచేసినట్లు తెలుస్తుంది. ఇంత భారీ వ్యయం అపూర్వం. అయితే సైనికవ్యయం ఎంత అధికమైనప్పటికీ, అదంతా చివరికి భారతీయులకే చెందింది గదా, దేశంలో సైనికులుగా పనిచేసిన వారిలో అత్యధికులు భారతీయులే కదా అని ఎవరైనా వాదించవచ్చు. సైన్యంలో భారీసంఖ్యలో ఉండినవారు, నిజానికి భారతీయులే.[1] కాని యూరోపియన్ సైనికులకూ - భారతీయ సైనికులకూ సమానస్థాయిలో వేతనాలూ, అలవెన్సులూ తదితర సదుపాయాలూ కల్పించి ఉండినట్లయితే, అంత భారీ సైనిక వ్యయం క్షంతవ్యం కాకపోయినప్పటికీ, భారతీయులకు అనుకూలమైన ఫలితాలే సిద్ధించేవి. కాని యూరోపియన్లకూ - భారతీయులకూ మధ్యవేతన వ్యత్యాసాలు చాలా అధికంగా ఉండేవి.[2] ఒక్క యూరోపియన్ సైనికుని రాబడి, నలుగురు

1. ఈ దిగువ అంకెల ద్వారా దీన్ని గమనించవచ్చు:-

**1857 తిరుగుబాటుకు ముందు భారతీయ సైనిక శక్తి: ***

| | యూరోపియన్లు | దేశీయులు | మొత్తం |
|---|---|---|---|
| ఆర్టిలరీ | 6,419 | 9,138 | 15,577 |
| సాపర్స్ | 11 | 3,043 | 3,153 |
| కావెల్రి | 3,456 | 30,533 | 32,989 |
| ఇన్‌ఫెంట్రి | 29,760 | 188,660 | 218,420 |
| మొత్తం | 38,745 | 231,374 | 270,119 |

* *భారతీయ సైన్యాన్ని పునర్వ్యవస్థీకరించేందుకు మేజర్ జనరల్ హాన్‌కాక్ సమర్పించిన నివేదిక,1859 పుట.21*

2. ఈ దిగువ పట్టికలో ఈ విషయం తెలుస్తుంది.

**ఒక ఇన్‌ఫెంట్రి రెజిమెంటుకు ప్రతినెలా అయ్యే ఖర్చు**

**యూరోపియన్**

| | వివరాలు | మొత్తం |
|---|---|---|
| **అధికారులు** | రు. అ. పై. | రు. అ. పై. |
| 37 మంది అధికారులు. | 14,734-14-3 | |
| సిబ్బంది మరియు ఎస్టాబ్లిష్‌మెంటు | 4,515-12-4 | 21,779-2-7 |
| కమాండు తదితర అలవెన్సులు | 2,528-8-0 | |
| **పురుషులు** | | |
| 117 ఎన్.సి.ఓ.లు | 2,289-4-5 | |
| 960 ప్రయివేటు సిబ్బంది | 11,203-8-4 | 25,999-8-0 |
| రేషన్లు, దుస్తులు ఇతర ఛార్జీలు | 12,506-11-3 | |
| **మొత్తం** | | **47,778-10-7** |

భారతీయ సైనికుల రాబడి కన్నా అధికంగా ఉండేది. అందువల్ల ప్రభుత్వానికి ఆదాయాన్ని సమకూర్చే ప్రజలకు, ఈ ఖర్చుల వల్ల, ప్రజా ప్రయోజనం దృష్ట్యా చూసినా ప్రయివేటు వ్యక్తులకు ఉపాధి అవకాశాల దృష్ట్యా చూసినా సమకూరిన ప్రయోజనం ఏమీ లేదు.

దేశ ఆదాయంలో 10శాతం దాకా ఖర్చయిన సివిల్, రాజకీయ ఖర్చులు ప్రభావం కలిగించడంలో ఏమాత్రం సరిపోలేదు. ఈ పద్దు క్రింద అయిన ఖర్చులు కూడా, దీనిభారాన్ని మోసిన దేశీయ ప్రజలకు ఉపకరించే విధంగా ఖర్చుకాలేదు. యుద్ధ విజయాల పరంపర ఫలితంగా, దేశీయప్రజల స్థానం సహజంగానే రెండో శ్రేణికి దిగజారిపోయింది. అయితే ఈ విజయపరంపర దేశీయ ప్రజలకు స్థానభ్రష్టత్వం కలిగించడం కన్నా ఇంకా అత్యధికంగా హానిచేసింది. ఇంగ్లీషు వారి మనస్సుల్లో దేశీయులపట్ల అపనమ్మకాన్ని పెంచడానికి ఇది దోహదంచేసింది. బ్రిటిష్ రాజ్యస్థాపన జరిగినప్పటి నుంచీ, దేశీయులను లొంగదీసు కోవడంతో బాటు పరిపాలనా పదవుల నుంచి వారిని దూరంగా అట్టిపెట్టడమైంది[1]. ఈ అన్యాయాన్ని తొలగించే లక్ష్యంతోనే, 1833 చట్టంలో పార్లమెంటు ఈ దిగువ ఏర్పాటు చేసింది.

"సదరు భూభాగాలకు చెందిన స్వదేశీయుడె వరైనప్పటికీ, అందులో నివసించే హిస్ మెజెస్టీకి చెందిన పౌరులకు సహజంగా జన్మించిన వారెవరైనా అతని మతం, జన్మస్థలం, వంశం, రంగు లేదా మరేదైనా ఇలాంటి ఇతర కారణం వల్ల మాత్రమే, సదరు కంపెనీ అధీనంలో ఏదన్నా స్థానాన్ని, పదవినీ లేదా ఉద్యోగాన్నీ కలిగి ఉండటానికి అనర్హత పొందజాలడు" (87వ నిబంధన)

దేశీయులు

| | వివరాలు | మొత్తం |
|---|---|---|
| **అధికారులు** | రు. అ. పై. | రు. అ. పై. |
| 26యూరోపియన్లు | 9,861-2-1 | |
| 20 దేశీయులు | 940-0-0 | 13,527-8-7 |
| సిబ్బంది - ఎస్టాబ్లిష్‌మెంటు | 1,209-1-4 | |
| కమాండు - ఇతర అలవెన్సులు | 1,517-5-2 | |
| **పురుషులు** | | |
| 140 ఎన్.సి.ఓ.లు | 1,780-0-0 | |
| 1000 సిపాయీలు | 7,000-0-0 | 9,606-14-0 |
| ధార్తీలు | 826-14-0 | |
| **మొత్తం** | | **23,134-6-7** |

ఈ పట్టిక నుంచి 28గురు యూరోపియన్ అధికారుల వేతనాలనూ, కమాండు తదితర అలవెన్సుల మొత్తాన్ని అనగా 11,378-7-3 తగ్గిస్తే తేలేదిమంటే 1,104 మంది యూరోపియన్ అధికార్లకు రు.47,778-10-7 చెల్లించగా 1,160 మంది దేశీయ అధికార్లకు కేవలం రు. 11,755-15-4 మాత్రమే చెల్లించారని.

అయితే, వాస్తవంలో, తిరుగుబాటు జరిగేంత వరకూ, చట్టం ఆమోదం పొందక ముందు ఏ ఏ పదవులకు అర్హులుగా ఉండేవారో వాటికి తప్ప స్వదేశీయుల నెవరినీ ఏ పదవిలోనూ నియమించలేదు. ఈ పరిస్థితిని భారత ప్రభుత్వానికి వివరిస్తూ కంపెనీ కోర్టు ఆఫ్ డైరెక్టర్లు ఈ చట్టం ప్రారంభం నుంచే ఇలా వ్యాఖ్యానించారు:-

"వాస్తవంగా గణనీయమైన తేడా లేవీ సంభవించవు. కన్వేవేటెడ్ సర్వీసులకు కేటాయించిన పరిస్థితికీ - అధికార ప్రభుత్వ ఉద్యోగాల పరిస్థితికీ మధ్య తేడా ఇప్పుడున్నట్లే ఉంటుంది"[1]

1.1833 కు ముందు వారికిచ్చిన అతి స్వల్పమైన స్కేళ్ళ వివరాలు దిగువ పట్టికలో గమనించవచ్చు.

| మొదటి తరగతి సివిల్ సర్వీసులో ఉండి మూడు ప్రెసిడెన్సీల సచివాలయాల సంబంధం ఉన్న స్వదేశీ సివిల్ అధికారు నేలకు వారు పొందే వేతనాలు | బెంగాల్ | | మద్రాసు | | బొంబాయి | | మొత్తం | |
|---|---|---|---|---|---|---|---|---|
| | సంఖ్య | పొందిన వేతనాల మొత్తం | సంఖ్య | పొందిన వేతనాల మొత్తం | సంఖ్య | పొందిన వేతనాల మొత్తం | సంఖ్య | పొందిన వేతనాల మొత్తం |
| రు. 500 నుండి | 5 | 2,700 | .. | .. | 5 | 2,500 | | |
| రు. 400 నుండి | 2 | 800 | .. | .. | 1 | 400 | | |
| రు. 350 నుండి | 4 | 1,400 | 1 | 350 | 1 | 350 | | |
| రు. 300 నుండి | 3 | 900 | .. | .. | 2 | 600 | | |
| రు. 250 నుండి | 5 | 1,250 | .. | .. | 1 | 250 | 89 | 20,690 |
| రు. 250 నుండి 200 | 17 | 3,460 | 5 | 1,155 | 1 | 200 | | |
| రు. 200 నుండి 150 | 10 | 1,590 | 4 | 682 1/2 | .. | .. | | |
| రు. 100 నుండి 150 | 5 | 550 | 5 | 525 | 5 | 330 | | |
| రు. 100 కు లోపు | 6 | 470 | 1 | 87 1/2 | 2 | 140 | | |
| మొత్తం | 57 | 13,120 | 16 | 2,800 | 16 | 4,770 | | |

1. బెంగాల్‌కు డిస్పాచ్ నెం. 44 తేది. 1834 డిసెంబరు 10.

* మూడు ప్రెసిడెన్సీలలో స్వదేశీ వ్యవస్థలపై సివిల్ ఫైనాన్సు కమిటీ నివేదిక. బెంగాల్ ఆర్థిక సంప్రదింపులు తేది. 1830 ఏప్రిల్ 13. ఇండియా ఆఫీసు రికార్డులు, కన్వేనెటెడ్ కానటువంటి, అధీన కైసవ, స్వదేశీ సంస్థలను ఈ కమిటీవారు నాలుగు వర్గాలుగా విభజించారు. (1) అవగాహన గల హెడ్‌క్లార్క్కులు, రిజిస్ట్రార్లు, మేనేజర్లు మరియు వారి సహాయకులు; కార్యాలయ వ్యవహారాలను నిరీక్షించే, పర్యవేక్షించే సెక్రటరీల అధీనంలో పనిచేయడానికి నియమితులైన పరిక్షకులు, ఇన్వెస్టర్లు మొ ॥ (2) వర్తమాన వ్యవహారాలను నమోదు చేసే రైటర్లు, శాశ్వత కాపీయిస్టులు; (3) పీసు వర్కుపై చెల్లింపులు పొందే సెక్షనిస్టులు, కాపీయిస్టులు; (4) దిగువ ఉద్యోగులందరూ, కమిటీ వారు కనుక్కున్నదేమంటే -

పేరా35: కలకత్తాలో వర్తమాన వ్యవహారాలను రోజువారీ నమోదు చేసే రైటర్ల వేతనం నెలకు 20 నుంచి

పెంచిన మొత్తం ఆదాయంలో 10 శాతం మేరకు ఖర్చయ్యే న్యాయ-పోలీసు పద్దులు భద్రతా తత్వం గలవిగా భావించవచ్చు. వినాశకరమైన పన్నుల ద్వారా పెంచుకున్న రాబడుల నన్నింటినీ ఈ విధంగా అనుత్పాదక కార్యకలాపాలకే ఖర్చుచేశారు. శాంతి పరిరక్షణ పేరుతో రూపొందించిన యుద్ధ వ్యవస్థలకు మొత్తం నిధులలో అత్యధిక భాగం ఖర్చుకావడంతో ప్రగతికి ఉపకరించే వ్యవస్థలపై ఖర్చుచేయడానికి ఏమీ మిగిలేది కాదు

వ్యయంలో విద్యాబోధన ఒక భాగంగా ఉండేదే కాదు. ప్రయోజనకరమైన ప్రజాపనులు సంఖ్య అత్యంత స్వల్పంగా ఉండేది. రైల్వేలు, నౌకాయానాలకు గానీ, సేద్యపు నీటికి గానీ కాలువలు, వాణిజ్య పరిశ్రమల ప్రగతికి సహకరించే ఇతర కార్యక్రమాలకు వేటికీ, చాలాకాలం వరకూ ఇంపీరియల్ బడ్జెటులో స్థానం ఉండేది కాదు. మొత్తం 8,37,000 చదరపు మైళ్ళ విస్తీర్ణానికి గాను, ఏవో కొన్ని మైళ్ళు తప్ప రైల్వేలు నిర్మించలేదు. భూమార్గాల నిర్మాణం కేవలం 2,157 మైళ్ళే. 580 మైళ్ళ జల మార్గాలూ, 80 మైళ్ళ టెలిగ్రాఫ్ మార్గాలూ నిర్మించారు. ఖర్చు చేసిన డబ్బు దృష్ట్యా పరిశీలిస్తే 1837-8 నుంచి 1851-2 వరకు మొత్తం 15 సంవత్సరాలలో ఉత్పాదకత లక్షణాలు గల వ్యయం సంవత్సరానికి సగటున 299,732 పౌండ్లకు మించలేదు.[1] ఎరువులు వెయ్యకుండా భూమి నుంచి నిరంతరం సరుకులు పొందుతూ వుంటే భూసారం ఎండిపోతుందన్న సూత్రం రైతులందరికీ తెలిసిందే. ఈ సూత్రాన్ని విస్తృతంగా వర్తింపచేయవచ్చు. భారతదేశంలో ప్రభుత్వ ఆర్థక వ్యవస్థ నిర్వహణలో ఈ సూత్రాన్ని వర్తింప చేసినట్లయితే, పన్నులు వేసే అవకాశం మరింత పెంపొంది, ప్రజలకూ, ప్రభుత్వానికీ ప్రయోజనం కలిగి ఉండేది. కాని దురదృష్టవశాత్తు భారత ప్రభుత్వ ఆర్థిక నిర్వాహకులు దీన్ని గమనించనందు వల్ల అటు ప్రజలకూ, ఇటు ప్రభుత్వ నిధులకూ హాని కలిగింది.

న్యాయోచితంగా పన్నులు విధించడం, నిరంతరం సంభవిస్తున్న లోటు ఏర్పడకుండా చేయడానికి ఉత్పాదక వ్యయాలను పెంచడం జరిగి ఉండినట్లయితే కనీసం వ్యయంలో

---

300ల దాకా ఉన్నది. సగటున ప్రతి వ్యక్తికి రు. 164 ముట్టేది. బొంబాయిలో ఇది రు. 15 నుంచి రు. 120 మధ్య ఉండేది. సగటున రు. 48. మద్రాసు ప్రెసిడెన్సీలో ఈ రకం సిబ్బందికి చెల్లించే సగటు చెల్లింపు 27 ½ కు మించరాదన్న నియమం ఉండేది. రు. 10 ½ నుంచి 87 ½ వరకూ నెలవారీ వేతనాలుండేవి. ఈ తేడాలు ఆయా వ్యక్తుల క్లెయిములను బట్టి, వారి వారి సర్వీసు కాలాన్ని బట్టి, వారి ఉపయోగాన్ని బట్టి ఉండేవి.

బెంగాల్ సచివాలయ కార్యాలయంలోని సెక్షనర్లకు 1750 పదాలకు ఒక రూపాయి చొప్పున చెల్లించేవారు. మిగతా రెండు ప్రెసిడెన్సీలలో ఈ రేటు రూపాయికి దాదాపు 1333 పదాలుగా ఉంటుండేది.

పేరా51: బెంగాల్‌లో సచివాలయానికి అనుబంధంగా ఉన్న ఉద్యోగులకు ప్రస్తుతం అవుతున్న ఖర్చు నెలకు రు. 1,142. మద్రాసులో మోచిల కిచ్చే కూలీలతో సహా నెలకు రు. 455; బొంబాయిలో రు. 261. బెంగాల్‌లో ఉద్యోగుల సంఖ్య 186; మద్రాసులో 56, బొంబాయిలో 42.

1. బ్రిటిష్ ఇండియాకు సంబంధించిన గణాంక దస్తావేజులు, థోరయన్ సంపాదకత్వం 1853.

పొదుపు చేయగల దారులు సుగమం అయ్యేవి. 1833లో ఏర్పాటైన, బలమైన కేంద్ర ప్రభుత్వం, సాధ్యమైన ప్రతిరంగంలోనూ పొదుపును సాధించగలిగి ఉండేదని భావించడానికి అవకాశం ఉన్నది. వాస్తవానికి, అత్యంత బలహీనమైన పద్ధతిలో కేంద్రీకరణ జరిగింది. చట్టప్రకారం పరిశీలిస్తే పరిపాలనా విధానం ఇంపీరియల్ పరిపాలనా విధానమే. కాని వాస్తవమైన అమలు మరో విధంగా ఉండేది. నిర్వాహక ప్రభుత్వ ప్రాథమిక విభాగాలు రాష్ట్ర ప్రభుత్వాలుగానూ, కేంద్ర ప్రభుత్వం కేవలం ఈ విభాగాల కార్యకలాపాలను సమన్వయపరిచే వ్యవస్థగానూ పరిపాలన అమలు జరిగింది. విభిన్న పరిస్థితులు ఈ లక్షణాన్ని రుజువు చేశాయి. శాసన నిర్మాణాధికారం భారత ప్రభుత్వానికే ఉండేదన్న మాట నిజమే. అయినప్పటికీ, భారత ప్రభుత్వం ఆమోదించే చట్టాలనేకం విభిన్న రాష్ట్రాల కోసం రూపొందించినవిగా ఉంటూ, చట్ట నిర్మాణం నిమిత్తం చొరవ తీసుకొనే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకే ఉండినట్లు, కేంద్ర ప్రభుత్వం కేవలం ఆమోదం తెలిపే అధికార వ్యవస్థ మాదిరిగా మాత్రమే వ్యవహరించాయి.

ప్రతిరాష్ట్రమూ, ఆంతరంగిక - బాహిర కస్టమ్స్ సుంకాలు విధించేది. తమ తమ సార్వభౌమాధికారం కొనసాగించినట్టుగానే ఈ సుంకాలు వేసేవారు. ప్రతిరాష్ట్రమూ తన స్వంత సైనిక దళాలు కలిగిఉండేది. కేంద్రీకరణ జరిగినప్పటికీ, ఏ రాష్ట్రానికా రాష్ట్రం తమ తమ అకౌంటింగ్ వ్యవస్థలను కలిగి వుండి ఆర్థిక స్వాతంత్ర్యాన్ని కలిగి ఉన్నట్లుగానే వ్యవహరించేవి. ఆదాయాలను వసూలుచేసి, వాటిని నిర్వహించే కార్యకలాపాలన నన్నింటినీ అవే కొనసాగించేవి. ప్రభుత్వ బాధ్యతలను నిర్వహించడానికి నియుక్తమైన చట్టబద్ధమైన అధికార వ్యవస్థలుగా రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవర్తిస్తూ ఉండేవి. ఈ స్వతంత్ర ప్రతిపత్తి భావన వల్ల, రాష్ట్ర ప్రభుత్వాలలో తిరుగుబాటు వైఖరి పెరిగింది. 1857 తిరుగుబాటు సమయంలో భారత ప్రభుత్వం పైన పడిన భారాన్ని తట్టుకోవడానికి, తమ అధికార పరిధిలోని క్షేత్రాలపై కేంద్రప్రభుత్వం అధిక పన్నులను విధించడానికి పూనుకున్నప్పుడు, వాస్తవంగా బొంబాయి, మద్రాసు ప్రెసిడెన్సీలు తిరుగుబాటు వైఖరిని ప్రదర్శించాయి. ఇక్కడ గమనించవలసిన ప్రధాన అంశం ఏమిటంటే 1833 చట్టం, చట్టబద్ధమైన బాధ్యతకూ - పరిపాలనా పరమైన బాధ్యతకూ మధ్య దురదృష్టకరమైన వేర్పాటుకు నాంది పలికిందనేదే. చట్ట ప్రకారం దేశాన్ని పాలించే బాధ్యత ఇంపీరియల్ ప్రభుత్వానిదే అయినప్పటికీ వాస్తవానికి అది పాలించలేదు. రాష్ట్ర ప్రభుత్వాలు దేశాన్ని పాలించాయి గాని, చట్ట ప్రకారం పాలించే అధికారం వాటిది కాదు. ఈ వేర్పాటు వల్ల దేశ ఆర్థిక వ్యవస్థ పైన విపరీతమైన ప్రభావం పడింది. అనివార్యంగా సంభవించే పిఱంగానే అనుభవంలో వృధావ్యయం ఒక విధానంగా ఇమిడి ఉన్నది. బాధ్యతతో పొదుపుకు నిమిత్తం లేకుండా పోయింది. చేయవలసిన ఖర్చుల నిమిత్తం వనరులను సమీకరించుకోవలసి వచ్చినప్పుడు ప్రభుత్వానికి బాధ్యత గుర్తుకు వచ్చేది. ఇంపీరియల్ పద్ధతిని ప్రవేశ పెట్టకముందు, తమ తమ బడ్జెటుల నుంచి చేయవలసిన ఖర్చులకు అవసరమైన వనరులను సమకూర్చుకునే కర్తవ్యం రాష్ట్ర ప్రభుత్వాలపైనే ఉండేది.

ఫలితంగా వారు పొదుపుగా ఖర్చుచేసేవారు. కాని ఇంపీరియల్ పద్ధతిలో, వివిధ పద్దులకు చేయవలసిన ఖర్చులను వివరించే బడ్జెటు ప్రతిపాదనలను రాష్ట్ర ప్రభుత్వాలే రూపొందించినప్పటికీ, అందుకు అవసరమైన వనరులను సమకూర్చవలసిన బాధ్యత కేంద్ర ప్రభుత్వం పైననే ఉండేది. అంతకు ముందు తమ నిధుల పరిమితులను రాష్ట్ర ప్రభుత్వాలు గమనించి ఖర్చుల అంచనాలను రూపొందించుకునేవి, కాని ఇంపీరియల్ పద్ధతిలో రాష్ట్రాలకు -"భారత ప్రభుత్వంపై తమ వార్షిక డిమాండు ఏ పద్ధతి ననుసరించి, నిర్ధారించాలో తెలుసుకొనే సాధనమేదీ ఉండేది కాదు. దాని లోతెంత తెలియనందువల్ల అపరిమితంగా రాబట్టుకోవడానికి అవకాశం ఉన్న నిధి వారికి ఉన్నట్లు భావించేవారు. ప్రతి రంగంలోనూ అభివృద్ధి పరచవలసిన ఆవశ్యకతలు నలువైపులా వారికి కనిపిస్తూ ఉండేవి. అందువల్ల తమ తమ రాష్ట్రాలకు, కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి సాధ్యమైనన్ని ఎక్కువ నిధులు సంపాదించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాలు ఆరాటపడుతూ ఉండేవి. సామ్రాజ్యపు సాధారణ నిధుల నుంచి వీలైనన్ని అధిక నిధులను రాబట్టుకోవడమే లక్ష్యంగా రాష్ట్రాలు వ్యవహరించేవి. తమ వ్యయాలలో ఎంత తక్కువ పొదుపును పాటిస్తే అంత ఎక్కువ పరిమాణంలో, ఎంత భారీగా ఖర్చులు చేస్తే అంత అధిక మొత్తాలలో, తమ అవసరాలున్నాయని కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించవచ్చు నన్న భావన, అనుభవంలో వేళ్లూనుకోసాగింది. ఈ అవసరాలను గురించి కేంద్ర ప్రభుత్వానికి నచ్చచెప్పడంలో రాష్ట్ర ప్రభుత్వాలు తాము సరైన పనులు చేశామని, సరిపోగల నిధులను సమకూర్చడమో లేదా నిరాకరించడమో కేంద్ర ప్రభుత్వ కర్తవ్యమే నన్న వైఖరితో రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరించేవి."[1]

డిమాండ్లు ఎంతవరకు సబబైనవో గ్రహించడానికి గానీ, చేసే ఖర్చుల్లో మితం పాటింపచేయడానికి గాని అవసరమైన యంత్రాంగం చాలాకాలం దాకా, కేంద్ర ప్రబుత్వానికి ఉండేది కాదు కనుక, ఈ డిమాండ్ల నన్నింటినీ, తరుచుగా కేంద్ర ప్రభుత్వం ఆమోదిస్తూనే ఉండేది. ఏ ఇంపీరియల్ పద్ధతి ప్రభుత్వం నుంచైనా, ఒక శాఖకు లేదా ఒక రాష్ట్రాన్నో కాక, ఒక ఉపఖండాన్నే పరిపాలించవలసి వచ్చే ఇంపీరియల్ ప్రభుత్వం నుంచి ఇంతకు మించిన సామర్థ్యాన్ని ఆశించడం అసంభవం. విశాలమైన ప్రాంతమే కాక, వేగం కొరవడిన ప్రాంతం కూడా నాయె. భారతీయ పద్ధతి ఉన్న పరిస్థితిలో అవ్యవస్థీకృతం, అస్థిరమూ కావడంతో గమనవేగం మరింత అల్పమైపోయింది. భారతదేశంలో అమలుజరిపిన ఇంపీరియల్ పద్ధతిలో, నియంత్రించగల నిర్వాహక వర్గం లేకపోవడం మొట్టమొదటి లోపం. దీన్ని సృష్టించిన చట్టం బెంగాల్ ప్రభుత్వాన్ని కేంద్ర ప్రభుత్వాన్ని ఒక్కటిగా చేయడం ద్వారా పెద్ద తప్పిదం చేసిందని చెప్పక తప్పదు. ఇలా సమైక్యపరచడం ఫలితంగా యంత్రాంగంపై

1. భారత వైస్‌రాయ్ మరియు గవర్నర్ జనరల్ హోదాలో ఎర్ల్ ఆఫ్ మేయో పరిపాలన - గ్రాన్‌విల్లా స్టేచ్ నమర్పించిన మినిట్. స్టేచీ కౌన్సిల్ సభ్యుని గానూ, ఆక్లింగ్ గవర్నర్ జనరల్‌గానూ పనిచేశారు. తేదీ 1872 ఏప్రిల్ 30. గవర్నమెంటు ప్రింటింగ్ సూపరింటెండెంటు వారి కలకత్తా కార్యాలయం. 1872 పుట. 46.

పనిభారం ఎక్కువైంది. బెంగాల్ ప్రభుత్వ నిర్వహణ విధులను నిర్వహించేందుకే సమయం సరిపోని యంత్రాంగానికి కేంద్ర ప్రభుత్వ విధులను కూడా నిర్వహించడం కష్టసాధ్యమైపోయింది. ఉభయ ప్రభుత్వ విధులనూ నిర్వహించేందుకు ఒకే అధికార యంత్రాంగంతో సచివాలయం కూడా ఒక్కటే యుండేది. సచివాలయ కార్యక్రమాలు మరీ అధికం కావడంతో బాటు, దేశ ఆర్థిక వ్యవహారాలను చూడటానికి, 1843 వరకూ ప్రత్యేకమైన అధికారిని ఎవరినీ నియమించకపోవడంతో దాని సమర్థత చాలావరకు కుంటుపడింది. ఆ సంవత్సరంలో భారత వైస్‌రాయ్‌గా వచ్చిన లార్డ్ ఎలెన్‌బరో, భారత ప్రభుత్వ సచివాలయాన్ని, బెంగాల్ ప్రభుత్వ సచివాలయంతో సంబంధం లేకుండా విడిగా రూపొందించారు.[1] కేంద్ర ప్రభుత్వ సచివాలయంలో విడిగా భారత ప్రభుత్వ ఆర్థిక కార్యదర్శి అనే ఒక హోదాను సృష్టించారు.[2] ఈ అధికారికి, ఆర్థిక వ్యవహారాలు తప్ప ప్రభుత్వ వ్యవస్థకు చెందిన ఏ ఇతర కార్యకలాపాలతోనూ నిమిత్తం ఉండేది కాదు. ఈ విధంగా విడిగా ఆర్థిక కార్యదర్శిని నియమించడంతో సమీక్షించే అధికారి లోటు భర్తీ అయింది కానీ, ఆడిట్ మరియు అకౌంట్ల పరిశీలనకు కేంద్రీకృతమైన వ్యవస్థ లేకపోయినందువల్ల నైతేనేమి, ద్రవ్య వినియోగ బడ్జెటు లేనందువల్ల నైతే నేమి, ఆయన సైతం ఖర్చులో పొదుపును పాటింప చేయలేకపోయారు. ఇంపీరియల్ ఆర్థిక వ్యవస్థా పద్ధతిని సృష్టించినప్పటికీ, ఆడిటు మరియు అకౌంట్ల యంత్రాంగం రాష్ట్ర ప్రభుత్వ సచివాలయాల అధీనంలోనే ఉంటూ ఉండేది. చట్టం ప్రకారం భారత ఆదాయాలను నిర్వహించి, వ్యవస్థీకృతం చేసే బాధ్యత ఎవరిమీదనైతే పడిందో ఆ ఉన్నత ప్రభుత్వ వ్యవస్థకు వీరు జవాబుదారీ వహించేవారు కాదు ఆడిట్ - అకౌంట్ల యంత్రాంగం రాష్ట్ర ప్రభుత్వ సచివాలయాల ఆధీనంలో ఉంటూ వుండినందు వల్ల కేంద్ర ప్రభుత్వం వారికి నేరుగా ఆదేశాలు జారీ చేయగలిగేది కాదు. ఆదేశాలన్నీ, స్థానిక ప్రభుత్వాల ద్వారా వారి వ్యాఖ్యలతో బాటు జారీ అవుతూ వుండేవి. వాణిజ్యపరమైన లెక్కల దృష్ట్యా పరిశీలించినప్పుడు బడ్జెటు విధానం సక్రమమైనదే అయినప్పటికీ, ఉత్తమమైన ప్రభుత్వాలకు చెందిన ప్రాథమిక మౌలిక అవసరాలకు, అంటే పర్యవేక్షించుకోవడానికీ, పరిశీలించుకోవడానికి, సదరు రికార్డులూ సామగ్రీ ఏ మాత్రం సరిపోయేవి కావు. విభిన్న సర్వీసుల నిర్వహణ నిమిత్తం అవసరమైన డబ్బు మొత్తాలను చూపించే అంచనాలు నిజానికి మూడు దశల్లో, (చిత్తు - క్రమబద్ధం - బడ్జెటు) ఉంటూ వుండేవి. దేశ ఆర్థిక వ్యవస్థను నిర్వహించేందుకు రూపొందించే అంచనాలవి. విభిన్న సర్వీసులకు ఈ విధంగా ప్రబుత్వ ధనాన్ని పంపిణీ చేయడం - వినియోగం కాదు. దీన్ని అవసరమైన నిధుల అంచనాలుగానే భావించేవారు. అందువల్ల గ్రాంటులను శ్రద్ధగా రూపొందించడమూ జరిగేది కాదు; వాటిపై విధించిన పరిమితులను ఆచరణలో పాటించేవారూ కాదు. ప్రతీ సర్వీసు నిమిత్తం విడి విడిగా మంజూరైన బడ్జెటు అంటూ ఏదీ ఉండేది కాదు. కనుక, ఆడిటు- అకౌంట్ల యంత్రాంగమంతా

1. భారత ప్రభుత్వ తీర్మానం - హోం శాఖ, 1843 ఏప్రిల్ 29
2. భారత ప్రభుత్వ తీర్మానం, 1845 జనవరి 4

అందిన డబ్బుకంతటికీ సంబంధించిన రికార్డులు నిర్వహించారా లేదా, ఈ డబ్బు నంతటినీ ప్రభుత్వ ట్రెజరీ నుంచి పొందారా లేదా అని చూడటం వరకే పరిమితమై ఉండేది. వినియోగ బడ్జెటు అనేది ఏదీ ఉండేది కాదు. కనుక, ప్రభుత్వ అకౌంట్లూ - ఆడిటు యొక్క ప్రాథమిక లక్ష్యం అయినటువంటి, ఖర్చుచేసే అధికార యంత్రాంగం మంజూరైన నిధుల పరిమితిలో ఖర్చులు చేసేట్లు, అదుపు చేయగలగడం అనేది సాధ్యమయ్యేది కాదు. డిమాండ్లు పెట్టడంలోనే ఇమ్మడి ముమ్మడిగా వ్యవహరించే రాష్ట్ర ప్రభుత్వాలు వ్యయం విషయంగా కూడా జాగ్రత్త వహించేది కావు. వినియోగ బడ్జెటు అనేది లేకుండా, ఆడిట్ - అకౌంట్లకు సంబంధించిన కేంద్రీకృతమైన యంత్రాంగం లేకుండా, ఆర్థిక నియంత్రణ విషయంలో కేంద్ర ప్రభుత్వం కేవలం నామమాత్రమైన అధికార వ్యవస్థగా మాత్రమే కొనసాగింది. చట్టం ప్రకారం ఆర్థిక వ్యవహారాలలో అత్యంత బలహీనమైన అధికార వ్యవస్థలే అయినప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వాలే సర్వాధికార వ్యవస్థలుగా చెలామణి అయినాయి.

రాష్ట్ర ప్రభుత్వాల ఆర్థిక బాధ్యతారాహిత్యం, కేంద్ర ప్రభుత్వ అసమర్థ పరిపాలన నుంచి ఉత్పన్నమైన రాష్ట్ర ప్రభుత్వాధికారుల యధేచ్ఛా వ్యయపు అలవాట్లను అదుపు చేయడం అలవి కాని కేంద్ర ప్రభుత్వానికి, భారత ప్రభుత్వ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్‌కు ఆర్థిక వ్యవహారాలలో ఆసక్తి లేమి కూడా తోడైంది. చట్టప్రకారం ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ ఆమోదం లేకుండా భారత ప్రభుత్వాదాయం నుంచి ఎలాంటి ఖర్చూ చేయరాదన్న నిబంధన ఉన్నప్పటికీ, కౌన్సిల్ పనిచేసిన తీరును గమనించినట్లయితే, వ్యయంలో పొదుపును సాధించడానికి కౌన్సిల్ శ్రద్ధ వహించలేదని స్పష్టమవుతున్నది. కౌన్సిల్ సంయుక్తంగా వ్యవహరించేది. దీనిలోని విభిన్న సభ్యుల మధ్య నిర్వాహక కర్తవ్యాలను విభజించడం జరుగలేదు. యుద్ధ నిర్వహణ శాఖ, శాసన నిర్మాణ శాఖలను మినహాయించి, ప్రభుత్వ కార్యకలాపాలన్నీ, గవర్నర్ జనరల్ మరియు ఆయన కౌన్సిలర్ల ముందుకు వచ్చేవి. సంయుక్త నిర్వహణ ఫలితంగా

"ప్రతి వ్యవహారం వాస్తవంగా కౌన్సిల్‌లోని ప్రతి సభ్యుని చేతులమీదుగా సాగిపోయేది; అంటే చిన్నపాటి చెక్కపెట్టెలలో ఒక కౌన్సిలర్ ఇంటినుంచి మరో కౌన్సిలర్ ఇంటికి పయనిస్తూ ఉండేది." [1]

ఇటువంటి పద్ధతి క్రింద ఏ ఒక్కరూ ఎక్స్‌చెకర్ ఛాన్సలర్ (నిధి నియంత్రకులు)గా ఉండేవారు కాదు. అందరూ సమానులుగానే పరిగణన పొందేవారు. ఫలితంగా ఆర్థిక వ్యవహారాలు అందరికీ చెందిన వ్యవహారాలైనప్పటికీ ఎవ్వరికీ చెందని వ్యవహారంగా పరిణమించాయి. నిధుల పంపిణీ వాస్తవమైన అవసరం ప్రాతిపదికగా కాక, డిమాండు పరిమాణాన్ని బట్టీ, ఆ డిమాండు పెట్టిన వారి మొండితనాన్ని బట్టీ జరుగుతుండేవి.

1. డబ్ల్యు. డబ్ల్యు. హంటర్, మాయో జీవిత చరిత్ర, Vol.I పేజి. 190

హానికరమైన పన్నుల విధింపు, అనుత్పాదకమైన అధిక వ్యయాలతో నిండిన లోపభూయిష్టమైన ద్రవ్య విధానం కారణంగా ఇంపీరియల్ పద్ధతి విఫలమైపోయిందని చెప్పడానికి తగినన్ని సాక్ష్యాలను వివరించాం. అయితే ఈ లోపభూయిష్టమైన ద్రవ్యవిధానం, ఇంపీరియల్ పద్ధతిని ప్రవేశపెట్టడంతోటే ప్రారంభమైందని భావించరాదు. నిజానికి ఇంపీరియల్ పద్ధతిలో వారసత్వంగా వచ్చినటువంటి ద్రవ్య విధానమే లోపభూయిష్టమైనది. ఈ పద్ధతి మరింతకాలం కొనసాగి ఉండినట్లయితే దేశపు ఆర్థిక పునాదులు చిన్నా భిన్నమై ఉండేవి. ఏ ప్రజలకై బిచ్చపు చిప్పల నిచ్చిందో, ఆ ప్రజలమోద ఆధారపడి, పెరుగుతున్న వ్యయభారాన్ని మోయగల విధంగా మరింత డబ్బును ఇంపీరియల్ వ్యవస్థ సమకూర్చుకో జాలనందువల్ల తిరుగుబాటు దెబ్బకు అదిరిపడిపోయింది; పునరుజ్జీవించే అవకాశం లేకుండా పతనమైపోయింది.

□□

## రెండవ అధ్యాయం

# సామ్రాజ్య విధానం : సమాఖ్య విధానం

1857 తిరుగుబాటు ఫలితంగా సంభవించిన అత్యధిక వ్యయభారం ఫలితంగా అప్పటికే అస్తవ్యస్తంగా ఉన్న సామ్రాజ్య ఆర్థిక విధానం ఎంతగా చిన్నాభిన్నమై పోయిందంటే, ఆ తర్వాతి పది సంవత్సరాల వరకూ బాధ్యత గల అధికారులెవరూ, ఈ వ్యవస్థకు గట్టి పునాదులు కల్పించడానికి కృషి చేయడం తప్ప మరే సమస్యనూ పట్టించుకోలేదు. పునర్నిర్మాణానికి అనుసరించవలసిన మార్గాలను గురించి సాగిన మీమాంస చాలా కాలం వరకూ కొనసాగినప్పటికీ, వైఫల్యానికి సంబంధించిన కారణాలు అత్యంత స్పష్టంగా కానవస్తూ ఉండినందువల్ల, భారత ఆర్థిక వ్యవస్థ విషయంలో ఏ మాత్రం అభిరుచి ఉన్న వారందరూ, విధానంలో, అతి పెద్ద లోపం - అంటే, రాష్ట్ర ప్రభుత్వాలు బాధ్యతారహితంగా భారీగా జరిపిన వృధా ఖర్చులపైననే తమ దృష్టిని కేంద్రీకరించారు. ఈ లోపాన్ని సరిదిద్దడానికి బాధ్యత గల కొంతమంది అధికారులు, "భారత ఆర్థిక వ్యవస్థ యొక్క ఘనమైన సంయుక్త నిర్వహణలో స్థానిక ప్రభుత్వాలకు భాగం కల్పించాలని, తద్వారా వాటికి అభిరుచినీ, భారత ప్రభుత్వానికి సహకరించే స్వభావాన్నీ పెంచాలని, వారిని ఏజెంట్లు, సేవకుల స్థాయిలో ఉంచడం మంచిది కాదని, అలా ఉంచడం వల్ల, పొదుపు చేయాలన్న ఉద్దేశం వారికుండదని, తమ యజమానుల వనరులను ఖర్చుచేయడంలో, అధికాధిక డిమాండ్లు పెడుతూ ఉంటాయని, డిమాండ్ల పరిమాణానికి ఏకైక కారణం ఇతరుల విషయంలో అనుమతించిన ఖర్చుమొత్తాలే అవుతున్నాయనీ వాదించారు."[1]

ఈ అభిప్రాయం క్రమంగా సుశిక్షితమైన అభిప్రాయాలతో నిపుణుల మీమాంస ద్వారా, సమైక్య భారతదేశాన్ని, భారతీయ రాష్ట్రాల సమైక్యతగా[2] పరివర్తనం చెయ్యాలన్న వాదానికి దారితీసింది. ఇందు నిమిత్తం రాష్ట్రాలను సర్వసత్తాకమైన వేర్వేరు రాష్ట్రాలుగా పరివర్తింపచెయ్యాలని భావించారు. సామ్రాజ్య విధానం స్థానంలో సమాఖ్య విధానాన్ని ప్రవేశపెట్టి భారతదేశంలోని కేంద్రీయ అధికార వ్యవస్థ యొక్క ఆర్థిక స్థానాన్ని అమెరికా సంయుక్త రాష్ట్రాలలోని కేంద్రీయ అధికార వ్యవస్థ యొక్క ఆర్థిక స్థానానికి పరివర్తింపచేయాలనేది ప్రధాన లక్ష్యం.

---

1. హెచ్.ఐ. సర్ డబ్ల్యు. ఆర్. మాన్సఫీల్డు - కమాండర్ ఇన్ ఛీఫ్ మినిట్సు తేది 1867 అక్టోబరు 17. స్థానిక ప్రభుత్వాలకు ఆర్థిక అధికారాల విస్తరణ మొ. దస్తావేజులు పుటలు- 99-103.
2. సి.ఎఫ్. కల్వల్ ఆర్.స్టాచీ నోటు. తేది. 1867 ఆగస్టు 17, జి. ఎఫ్. ఫిన్లే రచించిన "రాష్ట్రాల ఆర్థిక ఏర్పాట్ల చరిత్ర"లో ఎక్స్‌ట్రాక్టుల బాబితాలో ఇచ్చినది. పుట. 3

సమాఖ్య పద్ధతి ప్రణాళిక పరిణతి నిమిత్తం భారత ఆదాయాన్నంతటినీ ఒకే ఆదాయంగా పరిగణించి ఇంపీరియల్ ట్రెజరీలో జమచేసి, ఆ తర్వాత విభిన్న రాష్ట్ర ప్రభుత్వాలకు పంపిణీ చేసే పద్ధతిని విరమించాలని సూచించడమైనది. ఈ ప్రణాళిక ప్రకారం ప్రతి రాష్ట్రం తన ఆదాయాన్ని తన అధీనంలోనే ఉంచుకొని ఖర్చులను అందులో నుంచి భరించాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వానికి విడిగా స్వంత ఆదాయ వనరులుండాలి. అవసరమైనప్పుడు కేంద్ర ప్రభుత్వం ఖర్చులకు గాను రాష్ట్రాల నుండి స్వచ్ఛంద చెల్లింపులు జరగాలి. కేంద్ర ప్రభుత్వం ఖర్చులలో రాష్ట్ర ప్రభుత్వాలు భరించవలసిన వాటాలను ఏదైనా ఒక న్యాయోచితమైన సూత్రాన్ననుసరించి నిర్ధారించాలి. ఈ విధంగా సమాఖ్య పద్ధతి ప్రణాళిక క్రింద సమీకృత ఇంపీరియల్ బడ్జెటూ - అందు నుంచి లాంఛన ప్రాయంగా ఇంపీరియల్ నిధి క్రింద కొంతా రాష్ట్రాలకు కొంతా పంచే విధానాన్ని మార్చి, స్పష్టమైన వేర్వేరు బడ్జెటులను - రాష్ట్రాల బడ్జెట్లూ, కేంద్ర బడ్జటుగా పరివర్తనం చెయ్యాలని, దీనికి సర్వీసులనూ, ఆదాయాల కేటాయింపును వాస్తవంగా పంపిణీ చేయడం ప్రాతిపదికగా ఉండాలని సూచించడమైనది.

సమాఖ్యపద్ధతి చలన అనేక ప్రయోజనాలుండ గలవని వాదించారు. ఆదాయవనరులనూ, సర్వీసులనూ విభజించినందువల్ల కేంద్ర, రాష్ట్రప్రభుత్వాల సాధన సంపత్తులూ, కార్యక్రమాలూ స్పష్టంగా నిర్వచించడానికి వీలుకలుగుతుందన్నది మొదటి ప్రయోజనం. ఇందువల్ల తమకు కేటాయించిన విధుల ద్వారా తమతమ వ్యవహారాలను ఈ రెండు వ్యవస్థలూ వేటికవి నిర్వహించుకుంటాయి. ఇంతకుముందు రాష్ట్రప్రభుత్వాలు తమ ఆదాయ అంచానాలనూ, వ్యయం అంచనాలనూ, ఒక దానితో మరోక దానికి సంబంధంలేకుండా సమర్పిస్తూ ఉండేవి. వీటి మధ్య సమతౌల్యం పాటించవలసిన కర్తవ్యం, విభిన్న రాష్ట్రాల ఆదాయ - వ్యయాల అంచనాలను గమనించి, ఉన్నత ప్రభుత్వమైన ఇంపీరియల్ ప్రభుత్వం పైనే ఉండేది. సమాఖ్య పద్ధతిలో ఆయారాష్ట్రాల వ్యయం అంచనాలు, వాటివాటి ఆదాయాల అంచనాలు - ఆయా ఆదాయాలు సమకూర్చుకోవడానికి వారు పెట్టవలసి వచ్చే ఖర్చుల ప్రాతిపదికగా రూపొందుతాయి. తమ ప్రణాళిక వల్ల ఒక్క ప్రయోజనమే కాక, స్థానిక ప్రభుత్వాలు అధికమొత్తాల్లో ఖర్చులు చేసే వైఖరిని అరికట్టడమే కాక, ఈ పద్ధతివల్ల కేంద్ర ప్రభుత్వం కూడా తమ ఆదాయాన్ని పొదుపుగా ఖర్చు చేసే వైఖరిని పెంపొందించడానికి కూడా ఈ పద్ధతి దోహదం చేయగలదని వాదించారు. యావద్భారత ఆదాయవనరులనుండి రాబడులు రాబట్టుకుంటున్న కేంద్ర ప్రభుత్వం కూడా అనవసరపు అధిక వ్యయానికి పాల్పడే అవకాశమున్నదన్న ఆరోపణను సమాఖ్యవాదులు దాచుకోలేదు. ఆదాయ వనరులనూ, సర్వీసులనూ స్పష్టంగా విభజించే సమాఖ్య పద్ధతి వల్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వ్యయాలలో పొదుపును సాధించవచ్చునని వీరు అభిప్రాయపడ్డారు.

వ్యయంలో పొదుపు, నిర్వహణలో బాధ్యత దృష్ట్యానే కాకా, సమాఖ్య పద్ధతి ప్రణాళిక, సమృద్ధిని సాధించడంలో కూడా ఉపయోగపడగలదని వీరు వాదించారు. పెరుగుతున్న

ప్రభుత్వ ఖర్చులను భరించడానికి, భారతదేశానికున్న వనరులు చాలా స్వల్పమైనవేనన్న వాదాన్ని సమాళ్య వాదులు తిరస్కరించారు. భారత ఆర్థిక వ్యవస్థ అనే చెరువు నీరు నిలిచిపోయి స్తంభించిపోయినట్లు కాన వచ్చినప్పటికీ, ఇంకా అనేక రకాల పన్నులు విధించడం ద్వారా దీనిలో వీటిని నిత్యనూతనం చేసుకుంటూ ఉండవచ్చునని వీరు వాదించారు. లభ్యమయ్యే అనేక వనరులను ఇంపీరియల్ ప్రభుత్వం, స్థానిక స్థితిగతులను గురించిన అవగాహన లేక ఉపయోగించుకోలేకపోతున్నదనీ, రాష్ట్ర ప్రభుత్వాలకు స్థానిక పరిస్థితుల అవగాహన పరిమితంగానైనా ఉన్నప్పటికీ, చట్టపరమైన నిబంధనల కారణంగా వనరులను ఉపయోగించుకోలేక పోతున్నాయని వీరు అభిప్రాయపడ్డారు. సమాళ్య పద్ధతి ప్రణాళిక క్రింద రాష్ట్రప్రభుత్వాలకు, మరీ ప్రాంతీయమైనవనే కారణం ఇంపీరియల్ ప్రభుత్వాలు వదిలి పెట్టుకున్న ఆదాయవనరులను - పన్నుల విధింపు రూపంగా సమకూర్చుకునే అధికారాన్ని రాష్ట్రప్రభుత్వాలకు ఇచ్చినట్లయితే, మరో మాటలో చెప్పాలంటే, వారినుంచి తొలగించిన ఈ అధికారాన్ని వారికి తిరిగి అప్పగించినట్లయితే, రాష్ట్రప్రభుత్వాలు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని యావత్ భారత అర్థవ్యవస్థను పరిపుష్టం చేయడంలో దోహదపడగలవని వీరు వాదించారు.

సమాళ్య పద్ధతి పొదుపు, సమృద్ధి ప్రయోజనాలను సాధించడానికే కాక, సమానన్యాయం దృష్ట్యాకూడా అవసరమని వీరు వాదించారు. ఇప్పుడున్న పద్ధతిలో విభిన్న రాష్ట్రాల పట్ల అసమాన వైఖరిని అవలంభించడం జరుగుతున్నదని వీరు వాదించారు. రాష్ట్రాలకు ప్రయోజనం చేకూర్చే ప్రజా పనుల పద్దును పరిశీలించినట్లయితే, విభిన్న రాష్ట్రలలో ఈ పద్దుమీద చేసిన ఖర్చును ప్రాతిపదికగా తీసుకొని చూసినట్లయితే సమాళ్యవాదుల విమర్శనిరాధారంకాదని తేలుతుంది. ఈ దిగువ అంకెలు వారి విమర్శను చాలా వరకు సమర్థిస్తాయి.

ప్రజాపనుల పద్దుకు కేటాయింపు

**1837 - 38 నుండి 1845 - 46 వరకు చేసిన ఖర్చుల సగటు మొత్తాలు**

| రాష్ట్రం | జనాభా వేలల్లో | విస్తీర్ణం చదరపు మైళ్ళు | ఆదాయం వందల రూపాయల్లో | ప్రజాపనులపై ఖర్చు వందల రూపాయల్లో |
|---|---|---|---|---|
| | | | రు. | రు. |
| బెంగాల్ | 40,000,000 | 1,65,443 | 10,239,500 | 1,79,812 |
| వాయవ్య రాష్ట్రాలు | 23,200,000 | 71,985 | 5,699,200 | 1,41,450 |
| మద్రాసు | 22,000,000 | 1,45,000 | 5,069,500 | 30,300 |

*కలకత్తా రివ్యూ నుండి సంకలితం, 1851, సంపుటి XVI, పుట 466*

ఈ విధంగా ప్రజా పనులమీద మొత్తం ఆదాయంలో బెంగాల్‌లో 1¾ శాతం, వాయవ్య రాష్ట్రాలలో 2 ½ శాతం, మద్రాసులో కొంచెం ఎక్కువ తక్కువగా ½ శాతం

ఖర్చుచేయడమైనది. కొన్ని రాష్ట్రాలపట్ల ఇలా ప్రత్యేక శ్రద్ధకనపరచడాన్ని, నిధులను పంపిణీ చేసిన ఇంపీరియల్ ప్రభుత్వం, వేటికైతే ఎక్కువ ఖర్చు చేయడం జరిగిందో ఆ రాష్ట్రాల లెక్కలలో మిగులుకాన వచ్చిందని చెప్పి సమర్థించింది. అయితే సమాఖ్య వాదులు మాత్రం విభిన్న రాష్ట్రాల లెక్కలలో ఈ మిగుళ్లూ, లోట్లూ, కట్టుకథలేనని వాదించారు. లోప భూయిష్టమైన లెక్కల విధానం పరిణామాలవి. 1833కు ముందు ఏకీకృతమైన ఆర్థిక వ్యవస్థ లేని కాలంలో మాదిరిగా భారతదేశపు ఖర్చులనీ, ఖర్చుపద్ధుల శీర్షికల క్రింద కాక, ఏ రాష్ట్రాలలో ఖర్చులు జరిగేవో ఆయారాష్ట్రాల వారీగా రాయడం అనేది లోపభూయిష్టమైన లెక్కల విధానంలో ప్రధానమైనది. 1833 చట్టం అమలులోకి వచ్చిన తర్వాత, ఈ రకమైన అకౌంట్ల పద్ధతి చట్టపు ఉద్దేశానికి, లక్ష్యానికీ సరిపడిన పద్ధతికాదు. సాధారణ పద్ధుల శీర్షికల నుండి, కేంద్ర ప్రభుత్వ పరిధి క్రిందికి వచ్చే ఖర్చులను, పూర్తిగా రాష్ట్రాల పరిధికి సంబంధించిన ఖర్చు పద్ధులనుండి వేరు పరిచినట్లయితే, ఈ లొపభూయిష్టమైన పద్ధతి ప్రభావం కూడా చెడుగా పరిణమించి ఉండేది కాదు. ఈ విభజన లేకపోవడంతో వాస్తవానికి అఖిల భారత సర్వీసులకు చెందిన వ్యయాలను సంపూర్ణంగా రాష్ట్రాల ఖాతాలలో ఖర్చు చూపించడంతో ఈ పద్ధతిలోని లోపం మరింత ప్రమాదకరంగా పరిణమించింది. ఫలితంగా ఏ రాష్ట్రాల లెక్కలలోనైతే అఖిలభారత సర్వీసులకు చెందిన ఖర్చులు అధికంగా చేరుతూ ఉండేవో వాటి లెక్కలలో మిగులు కానరావడం సంభవిస్తూ ఉండేది. పరిణామంలో మిగులు కనిపించిన రాష్ట్రాలకు ఎక్కువ నిధులు కేటాయించడం వంటి పక్షపాత వైఖరికి ఇది దోహదం చేసింది. బొంబాయి ప్రెసిడెన్సీ వ్యవహారాలు, సమాఖ్యవాదులు తమ వాదనను బలపరచుకోవడానికి ఉపకరించాయి. బొంబాయి ప్రెసిడెన్సీ సమర్పించిన డిమాండ్ల పట్ల కేంద్ర ప్రభుత్వం ఏనాడూ సానుభూతిని ప్రదర్శించలేదు. బొంబాయి చరిత్రలో, దాని లెక్కల్లో మిగులు కనబడటం కదాచితుగా మాత్రమే సంభవించేది. అయితే భారతనౌకా దళానికయ్యే ఖర్చులన్నింటినీ బొంబాయి ప్రెసిడెన్సీ ఖర్చులలో చూపించే అనాగరిక లెక్కల పద్ధతిని పాటించి ఉండక పోయినట్లయితే దానికీదుర్గతి పట్టిఉండేది కాదు. లెక్కల పద్ధతిలో హానికరమైన లోపాలు - అట్టి ఏక పక్షనియుక్తులే కాక ఇంకా అనేకం ఉన్నాయి. ఈ పద్ధతిలో ఒక రకమైన సర్వీసులకయ్యే ఖర్చును ఒక రాష్ట్రంపైన, దాని నుంచి వచ్చే ఆదాయం మరొక రాష్ట్రం లెక్కల్లో చూపించే పద్ధతి సర్వసాధారణంగా అమలు జరిగేది. మద్రాసు లెక్కల్లో నిరంతరం కనిపించిన లోటుకు ఈ రకమైన లోపభూయిష్ట లెక్కల పద్ధతి ఏ విధంగా దోహదం చేసిందో ఈ దిగువ అంకెలు తెలియ చేస్తాయి:-

| స్వాధీన పరచుకోవడానికి నియోగించిన సైన్యాల ఖర్చు | | స్వాధీనమైన ప్రాంతాలనుండి వసూలైన ఆదాయం | |
|---|---|---|---|
| | రు. | | రు. |
| మద్రాసుకు రాసిన ఖర్చు | 79,83,000 | బొంబాయికి జమ అయినది | 20,00,000 |
| | | బెంగాల్‌కు జమ అయినది | 1,04,22,870 |

ఇటువంటి లెక్కల పద్ధతి ఫలితంగా పరిణమించే అన్యాయాలనూ, అసమానతలనూ లెక్కలోకి తీసుకున్నప్పుడు, సమాఖ్యవాదులు తమ ప్రణాళిక ఫలితంగా ఒనగూరవంటున్న ప్రయోజనాలు కేవలం ఊహాజనితాలో, కట్టుకథలో లేదా స్వల్పమైనవో కాదనే విషయంలో సందేహం లేదు. వర్తమాన అరాచక స్థితికన్నా, సమాఖ్య - రాష్ట్ర ప్రభుత్వాల మధ్య విధుల విభజన దానికదిగానే ప్రయోజనకారి కాగలదు. దాని ఫలితంగా వెంటనే న్యాయోచిత సమానత్వం సిద్ధించక పోయినా కనీసం అందుకు మార్గం రూపొందేది.

అయితే సమాఖ్యప్రతిపాదనను అధికారులముందు, ఆచరణయోగ్యమైన ప్రతిపాదనగా పెట్టినప్పుడు వారిలో వ్యతిరేక వైఖరి పెంపొంది, దీన్ని వ్యతిరేకించడానికి గట్టిగా పూనుకున్నారు. ఇంపీరియల్ పద్ధతిని సమర్థించే వారంతా ఏకమై ఈ ప్రతిపాదనను వ్యతిరేకించడానికి సమాయత్తమైనారు. ఇంపీరియల్ పద్ధతిని సమర్థించే వారిలో అత్యధికులు సివిల్ హోదాలలో పని చేస్తున్న మిలటరీ అధికారులే. సమాఖ్య ప్రణాళికను వారు వ్యతిరేకించడానికి ప్రధానంగా రెండు కారణాలను చూపించారు. ఒకటి ఆచరణ సాధ్యత, మరొకటి ఆవశ్యకత.

భారతదేశపు ప్రభుత్వాదాయాలనూ, వ్యయాలనూ, ఖచ్చితంగా ఒక రాష్ట్రానికి చెందినవిగా నిర్ధారించడం సాధ్యమేనా? అని ఇంపీరియలిస్టులు ప్రశ్నించారు. వారిలా వాదించారు -

".....(బ్రిటిష్) ప్రభుత్వాధికారం (భారతదేశంలో) ప్రారంభమైనప్పటి నుండీ, ప్రెసిడెన్సీల మరియు రాష్ట్రాల ప్రయోజనాలూ వ్యవహారాలూ ఎంతగానో పెనవేసుకొని పోయి, కొన్నికొన్ని సందర్భాలలో ఒక దానిని ఒకటి అధిగమిస్తూ కొనసాగాయి. ఇప్పుడు వాటిని వేరుచేయడం, విడివిడిగా విభజించడం సాధ్యంకాని పరిస్థితికి చేరుకున్నాయి. మౌలికమైన మార్పులు చేయడంద్వారా దానిని సాధ్యం చేసుకోగలిగితే, ఇప్పుడున్న పద్ధతి వల్ల ఎదురవుతున్న ప్రమాదాల కన్నా మరింత అధికమైన ప్రమాదాలు ఎదురవుతాయి... బెంగాల్ సైనిక దళాలకు దిగువ గంగా పరీవాహక ప్రాంతాలైన సంపన్న జిల్లాలలో కాక, పంజాబ్ రాష్ట్రంలోని నిరుపేద జిల్లాలలో స్థిర నివాసం కల్పించారు. మద్రాసు సైన్యాలను మద్రాసు ప్రెసిడెన్సీ సరిహద్దులలో కాకుండా, వాటిని అధిగమించిన దేశంలోని ఇతర చోట్ల దక్కన్, మధ్య రాష్ట్రాలు, బ్రిటిష్ బర్మాలలో నివసింపచేశారు. అదే విధంగా బొంబాయి సైన్యాలు ఆ ప్రెసిడెన్సీ లోనే కాక, రాజ్‌పుతానా, మాల్వా రాష్ట్రాలలో కూడా నివాసాలు ఏర్పరచుకున్నాయి. బెంగాల్‌కు చెందిన దిగువ రాష్ట్రాలు వాటికవి సంపన్న ప్రాంతాలే. అయితే అవి పొందుతున్న కస్టమ్స్ సుంకాలు బెంగాల్ ప్రెసిడెన్సీలోని ఇతర ప్రాంతాలకు చెందినట్టివికూడా ఉన్నాయి. బెంగాల్ నల్లమందుకూడా పూర్తిగా బెంగాల్‌కు చెందినదికాదు. ఇందులో అత్యధిక భాగం వాయవ్యరాష్ట్రాల నుంచి వస్తున్నది. బొంబాయిలో నల్లమందుపై వచ్చే ప్రభుత్వాదాయం ఖచ్చితంగా ఆ ప్రెసిడెన్సీకి చెందినట్టిది కాదు. ప్రెసిడెన్సీ హద్దులను అధిగమించి ఇతర చోట్ల నుంచి వసూలవుతున్నది. ఆ ప్రాంతాలను ఏదైనా ప్రెసిడెన్సీలో చేర్చాలనుకుంటే, చేర్చదగిన ప్రెసిడెన్సీ బెంగాల్, మద్రాసులోనూ, బొంబాయిలోనూ వసూలవుతున్న ఉప్పు

సుంకాలలో, సుంకం వసూలైన ఉప్పు వినియోగం మధ్య రాష్ట్రాలలో జరుగుతున్నది కనుక, ఖచ్చితంగా చెప్పాలంటే ఈ ఆదాయాన్ని కేంద్ర ప్రభుత్వానికి జమకట్టవలసి ఉంటుంది. ఇలాంటి వాటిని ఇంకా ఎన్నింటినైనా చూపించవచ్చు. ఈ వ్యవహారాలన్నింటినీ, సంపూర్ణ ఆర్థిక స్థానికీకరణ దృష్ట్యా సర్దుబాటు చేయడానికి పూనుకున్నట్లయితే, అనేక ఇబ్బందులు - ఆ మాటకు వస్తే తగాదాలు సైతం ఉత్పన్నం కావచ్చు..."[1]

ఇదే విధంగా వాదిస్తూ అప్పటి భారత వైస్రాయి లార్డ్ లారెన్స్ ఇలా రాశారు:-

"బ్రిటిష్ ఇండియాకు చెందిన ప్రభుత్వాదాయాన్నంతా ఏక మొత్తంగా భావించడమే సౌకర్యవంతంగా ఉంటుందికాని, అది ఏ ప్రాంతంలో వసూలైతే ఆ రాష్ట్రానికి సంబంధించినదిగా భావించినందు వల్లకాదని అనుభవంలో రుజువైంది. నిబంధనలను ఇందుకు భిన్నంగా

రూపొందించవలసినట్లయితే, ప్రతి రాష్ట్రమూ న్యాయంగా ఏఏ ప్రభుత్వాదాయానికి హక్కు కలిగి ఉంటుందనే వివాదంలోనికి తలదూర్చవలసి వస్తుంది. ప్రతి రాష్ట్రం మీద వేయవలసిన వ్యయం పద్దులు న్యాయంగా ఏవేవి? పారిశుధ్య పరిస్థితుల కారణంగా పంజాబ్ కొండ ప్రాంతాలలో ఆవాసాలు ఏర్పరచుకొని ఉంటున్న బ్రిటిష్ సైన్యాల వ్యయాన్ని ఉదాహరణకు పంజాబ్‌పైన మోపవచ్చునా? అదే విధంగా ఆగ్నేయ సరిహద్దుల వెంట మొహరించివున్న సైన్యాల ఖర్చునంతటినీ దాని మీదే మోపడం సమంజసమా? రాజ్‌పుతానాలో ఆవాసముంటున్న బొంబాయి ప్రెసిడెన్సీకి చెందిన ఖర్చులను బొంబాయి మీద మోపాలా లేక మరేదైనా విధంగా సర్దుబాటు చేయాలా? మరో విధంగా ఆలోచించినప్పటికీ, ఏ సరిహద్దూ లేనటువంటి, విధేయులైన పిరికివారి జనాభాతో నిండిన బెంగాల్‌కు ప్రత్యేకంగా పరిమితమైన సైన్యాలు సరిపోవా? అలా సరిపుచ్చినప్పుడుదాని ప్రభుత్వాదాయంలో మిగులు ఉండదా? అని కూడా ప్రశ్నించవచ్చు. ఇటువంటిదే దీనికి భిన్నమైన మరో ప్రశ్నకూడా వేయవచ్చు. వాయవ్య రాష్ట్రాలలోనూ, పంజాబ్‌లోనూ, మధ్యభారతంలోనూ నివాసాలున్న సైనిక దళాలు, బెంగాల్ రాష్ట్రాన్ని రోహిల్లాల, మరాఠాల, ఇదివరకటి పిండారీల దాడుల నుండి రక్షిస్తున్నాయికనుక, వాటి ఖర్చును బెంగాల్ రాష్ట్రం మీద ఎందుకు మోపకూడదు? అని కూడా ప్రశ్నించవచ్చు. ప్రతి రాష్ట్రానికి తన స్వంత ఆర్థిక వ్యవస్థను ఏర్పాటు చెయ్యాలంటే ఈ రకమైన ప్రశ్నలన్నింటికీ పరిష్కారాలను అన్వేషించవలసి ఉంటుంది."[2]

ఈ ప్రశ్నలను పరిష్కరించడం సాధ్యంకాదని ఆయన నిశ్చితాభిప్రాయం.

ఇంపీరియల్ పద్ధతి సమర్థకులు ఇంకా ముందుకు వెళ్లి ఇలా వాదించారు. ప్రభుత్వాదాయాలనూ, వ్యయాలనూ రాష్ట్రాలవీ - కేంద్రాలవీ అని వేరు పరచి, స్థానికీకరించడం

1. సర్ రిచర్డ్ టెంపుల్ సమర్పించిన నోటు, తేది 1868 నవంబర్, 7. ఆర్థిక అధికారాలను స్థానిక ప్రభుత్వాలకు విస్తరించడం గురించిన దస్తావేజులు మొ. పుటలు 197 - 208.

2. మినిట్సు - తేది 1867 నవంబర్ 22, ప్రక్కన పేర్కొన్న సంపుటి. పుటలు 104 - 107.

సాధ్యమైనప్పటికీ, దానిని ప్రస్తుతం అమలులో ఉన్న పద్ధతి అధీనంలోనే చేయడం ఆవశ్యకమని వారు వాదించారు. వారి అభిప్రాయం ప్రకారం

"యావత్ భారత ఆర్థిక వనరులను విభజించి, ఖర్చుచేయడంలో భారత ప్రభుత్వం, వాటి అవసరం ఎక్కడ అధికంగా ఉంటుందో అక్కడే ఖర్చు చేయవచ్చు. ఒక ప్రత్యేక జిల్లాకు ప్రయోజనం చేకూర్చేదిగా పైకి కనిపించినప్పటికీ నిజానికి జాతీయ ప్రయోజనాలకు సంబంధించిన లక్ష్యాలు కొన్ని ఉంటాయి. ప్రత్యేకించి ఏదన్నా ఒక జిల్లాను తీసుకున్నట్లయితే అక్కడ కొన్ని దురాచారాలు, అత్యావశ్యకాలు, ప్రమాదాలూ ఉండవచ్చు. వాటినన్నింటినీ పరిష్కరించి సరిచేయవలసిన బాధ్యత, ఆ మొత్తానికయ్యే ఖర్చును భరించవలసిన కర్తవ్యం ఉన్నత స్థానంలో ఉండే ప్రభుత్వం పైన ఉంటుంది. ఒకానొక భాగాన్ని సృష్టించి, దాన్ని అభివృద్ధి పరచవలసిన అవసరానికి ప్రాధాన్యం ఉండవచ్చు. దాని పైన చేసిన ఖర్చంతా ఒక స్థానిక ప్రాంతంపైన పక్షపాతంతో చేసినట్లుగా కనిపించవచ్చు. ప్రత్తిని పండించే ఒక జిల్లా నుంచి, లేదా కాఫీ పండించే, లేదా తేయాకు పండించే ఒక జిల్లా నుంచి వేసే రోడ్డుగాని, కాలువగాని, రైల్వేలైనుగానీ, యావత్ జనాభాకు ప్రయోజనం చేకూర్చడంలోనూ భారతవాణిజ్య రంగానికి మేలు చేయడంలోనూ దోహదం చేయవచ్చు. ఆ పనుల కోసం పెట్టే భారీ ఖర్చులను భరించగల స్థితి ఆ జిల్లాకు వచ్చే ప్రభుత్వాదాయానికి ఉండకపోవచ్చు. ముమ్ముందు ఆ జిల్లాను అభివృద్ధి చేయగల, లేదా వాటి నిర్మాణం నైతిక, లేదా సాంఘిక కారణాల వల్ల అవసరమని ఉన్నత ప్రభుత్వం భావించగల వాటిని, ఇటీవలే స్వాధీన పరచుకున్న ఓటమినెదుర్కొని, అసంతృప్తితో ఉన్న ప్రాంతాల అభివృద్ధికి ఆయా రాష్ట్రాల ప్రభుత్వాదాయాలతో నిమిత్తంలేకుండా అత్యధిక స్థాయిలో ఖర్చు చేయవలసిన అగత్యం ఏర్పడవచ్చు. అశాంతి, లేదా ప్రమాదాల కారణాలను నివారించి, ఎప్పుడో స్థిరపడిపోయి, సర్దుబాటైపోయి, ప్రశాంతంగా గడుపుతున్న సామ్రాజ్యపు ఇతర ప్రాంతాలతో ఈ ప్రాంతాలకు ఒకింత సామరస్యాన్నీ, సద్భావననూ నెలకొల్పడానికి పైన వివరించిన ఖర్చు అనివార్యం కావచ్చు. సామ్రాజ్యానికి చెందిన పురాతన రాష్ట్రాలు - కొత్తకొత్త రాష్ట్రాలను గెలుచుకుంటాయి. తాము గెలుచుకున్న ప్రాంతాలను నాగరికంగా మార్చే కర్తవ్యం పాతవాటికి ఉంటుంది. ఒక దేశాన్నో, ప్రాంతాన్నో గెలుచుకున్న తర్వాత దాన్ని దాని ఖర్మానికి, దానికున్న వనరుల ఖర్మానికి వదిలి వేసే అధికారం మనకుండదు. గెలుచుకోవడం అంటే దానితో బాటు కొన్ని కర్తవ్యాలూ, విధులూ, హక్కులూ సమకూరుతాయి."

మద్రాసు కొన్సిల్ ప్రెసిడెంటు లార్డ్ నేపియర్ మర్చిస్టెన్ రాస్తూ, "ఉన్నత ప్రభుత్వ ప్రయోజనాలను తమ రాబడులకు పరిమితం చేయడానికీ, ప్రతీ రాష్ట్రంలో జరిగే ద్రవ్యవినియోగాన్ని ప్రత్యక్ష ఫలితాల ప్రాతిపదికపై ప్రాంతీయమైన సంకుచిత దృక్పథంతో పరిశీలించడానికి ప్రయత్నిస్తున్నవారి విధానాన్ని ఆక్షేపించడానికి నేను సాహసిస్తున్నాను. నిజానికి సంపన్న ప్రాంతాల వారు నిరుపేద ప్రాంతాలకు సహకరించి సంతృప్తి చెందవలసి

ఉంటుంది. వృద్ధులు యువకులను కాపాడటంలో, మంచివారు చెడ్డవారిని మంచి మార్గానికి తేవడంలో, సంతృప్తి చెందుతూ, సమైక్యభారత భవ్య భవన నిర్మాణంలో అందరూ సహకరించాలి. యావత్ సామ్రాజ్యానికి ఆర్థిక వనరులను పంపకం చేయగల కేంద్ర ప్రభుత్వం ఉన్నప్పుడే ఈ లక్ష్యం సిద్ధిస్తుంది."[1]

అయితే పైన వివరించినటువంటి వాదనలూ, లేదా బోధనలు మాత్రమే సామ్రాజ్యవాదుల లక్ష్యాన్ని సిద్ధింపచేయడానికి సరిపోవన్నమాట విదితమే. సామ్రాజ్య - రాష్ట్రాల పద్ధులుగా ప్రభుత్వాదాయ వనరులనూ, వ్యయాలనూ వేరు పరచడం కష్టసాధ్యమని సామ్రాజ్యవాదులు ఎంత గట్టిగా వాదించినప్పటికీ వాటిని వేరు పరచడం అసాధ్యంకాదని తెలిసిన విషయమే. సైనిక వ్యయాలను పంపిణీ చేయడంలో ఎదురయ్యే ఇబ్బందిని, యావత్తు సైన్యాలను కేంద్రీకృతం చేయవచ్చు. అదే విధంగా ఏదో ఒక ప్రెసిడెన్సీకో లేదా రాష్ట్రానికో వేస్తున్న వ్యయాలను, నిజానికవి, యావత్ సామ్రాజ్యానికి మేలు చేయగల సర్వీసులు, కార్యక్రమాలైనప్పుడు వాటన్నింటినీ కేంద్ర ప్రభుత్వ బడ్జెట్‌లో చేరిస్తే సమస్య పరిష్కారం అయిపోగలదు. అదే విధంగా ప్రస్తుతం ఉన్నటువంటి ఆదాయ వనరులను కూడా కేంద్ర - స్థానిక ప్రభుత్వాల మధ్య విభజించడం సులభమే. ప్రెసిడెన్సీ, లేదా రాష్ట్రాల పరిధులను దాటి ఆదాయాన్ని సమకూర్చే వనరులనూ, గరిష్ట రాబడి దేశమంతా ఒకే పద్ధతిని అమలు జరపడం ద్వారా మాత్రమే సాధ్యపడే ఆదాయవనరులనన్నింటినీ కేంద్ర ప్రభుత్వపరిధిలో అట్టిపెట్టుకోవచ్చు. అదే విధంగా తమ తమ స్థానిక ప్రాంతాలకు పరిమితమైన వనరులనూ, స్థానిక నిఘాననుసరించి రాబడులు పెంచే వనరులన్నింటినీ

రాష్ట్రాలే వాడుకోవడానికి వదిలి వేయవచ్చు. ఉదాహరణకు - కస్టమ్స్ సుంకాలను, సామాన్యమైన సార్వత్రిక విధానం అవసరం ఉంటుంది కనుకనూ, చట్టమూ, పరిపాలనా వ్యవస్థ దేశమంతా ఒకే విధంగా ఉండవలసి ఉంటుంది కనుకనూ, కేంద్రానికి అప్పగించవచ్చు. నల్లమందు మీద వచ్చే ఆదాయాన్ని కేంద్ర ప్రభుత్వ ఆదాయంగా పరిగణించవచ్చు. అలాగే ఉప్పు మీది ఆదాయపన్ను కూడా కేంద్ర ప్రభుత్వాదాయంగా పరిగణించవచ్చు. అనేక రకాల ప్రభుత్వాలకు, వాటి మీద పడే వ్యయభారాన్ని తట్టుకోగలంత పరిమాణంలో రాబడులను సమకూర్చే విధంగా ఆదాయ వనరులను పంపిణీ చేయడం కష్టసాధ్యమేమీననడంలో సందేహంలేదు. రాష్ట్ర ప్రభుత్వాల నుంచి కేంద్ర ప్రభుత్వానికీ, కేంద్రప్రభుత్వం నుంచి రాష్ట్ర ప్రభుత్వాలకూ సమర్పణల రూపంలో కొన్ని నిధులను సర్దుబాటుచేయడం అనివార్యమే అవుతుంది. అదే విధంగా ఆదాయాలనూ, వ్యయాలనూ పంపిణీ చేయడంలో పూర్తిగా ఇష్టానుసారం ఉండే పద్ధతులను అనుసరించడం కూడా సాధ్యపడదు. అయితే ఇటువంటి అనేక ఇబ్బందులూ, ఇష్టానుసార వ్యవహారవకాశాలు ఉన్నప్పటికీ, సామ్రాజ్యం యొక్క

1. సి.ఎఫ్. అయన - మినిట్సు - తేది 1868 ఫిబ్రవరి 15, పేరా. 9. ఇదివరకు పేర్కొన్న సంపుటము, పుటలు 186 - 90.

బడ్జెట్‌ను కేంద్ర, రాష్ట్రాల బడ్జెట్‌లుగా విభజించడంలో ఎదురయ్యే ఇబ్బందులనూ సమస్యలనూ పరిష్కరించుకోవడం సాధ్యమేనని అంగీకరించక తప్పదు. సామ్రాజ్యవాదులు విసిరిన సవాళ్లకు జవాబుగా కల్నల్‌చెస్నీ, ప్రస్తుతం అమలులో ఉన్న వ్యయం పద్దులను సామ్రాజ్య రాష్ట్రాల పద్దులుగా వేరుపరచడానికి గణనీయమైన ప్రయత్నం చేశారు. "ఇండియన్ పాలిటీ" అనే తన గ్రంథంలో ఆయన ఇలా అన్నారు:

"సమర్పణలు అవసరంకాగల సామ్రాజ్య వ్యయం పద్దులలో కనిపిస్తున్నవి - (1) హోమ్ ఎస్టాబ్లిష్‌మెంట్, సెక్రటరీ ఆఫ్ స్టేట్ పంపిణీ చేస్తున్న ఖర్చులు, (2) భారతీయ రుణాల మీద చెల్లించే వడ్డీ, (3) కేంద్ర ప్రభుత్వ వ్యవస్థలు (ఎస్టాబ్లిష్‌మెంట్లు), (4) దౌత్య వ్యవస్థ, (5) సైన్యం, (6) సామ్రాజ్య సర్వీసులు - తపాలా -తంతి కార్యాలయాలు, (7) రైల్వే పెట్టుబడులపై హామీ ఇచ్చిన వడ్డీని కూడా ఇందులో కలపాలి, (8) కొన్ని నిరుపేద రాష్ట్రాలకు సహాయ గ్రాంట్లుగా చెల్లించేవి - (ప్రస్తుతం తమ వ్యయాలను ఇవి భరించలేని స్థితిలో ఉన్నాయి)".

ఇవీ, ఇటువంటివే మరికొన్ని ప్రయత్నాలూ గమనించిన సామ్రాజ్యవాదులు, ఆచరణయోగ్యత దృష్ట్యా తమ వాదనలు నిలువ జాలవని గ్రహించారు. ఫలితంగా వారు తమ వాదనలను ఆచరణయోగ్యత పునాదులనుంచి, ఆవశ్యకతా పునాదులకు మార్చుకున్నారు. సమాఖ్య వాదులను ఎదిరించడానికి ఆవశ్యకతా పునాదుల మీద చేసిన వాదనలు బలంగా కనిపించాయి. సమాఖ్య ప్రభుత్వం, సామ్రాజ్య ప్రభుత్వమంత సమర్థవంతంగా ఉండగలదా? దాని పరపతి ఇంత ప్రతిష్టాత్మకంగా ఉండగలదా? ప్రస్తుతం అమలులో ఉన్నటువంటి సామ్రాజ్య ప్రభుత్వానికున్నంత ప్రతిష్ఠాప్రాభవాలు సమాఖ్య ప్రభుత్వానికుండగలవా? 1857 తిరుగుబాటుదారుల హస్తాలనుండి బ్రిటిష్ వారికి దేశాన్ని కాపాడి అప్పగించినది నియంత్రించగల బలమైన అధికారం కలిగి ఉన్నటువంటి సామ్రాజ్య ప్రభుత్వమేనన్న భావన ఇంకా ప్రజల మనస్సుల్లో తాజాగానే ఉన్నది. సంఘర్షణలో, నిలదొక్కుకోగల సామర్థ్యాన్ని సామ్రాజ్య ప్రభుత్వం రుజువు చేసుకున్నది. సంఘర్షణా సమయంలో సామ్రాజ్య ప్రభుత్వం నిలదొక్కుకోవడానికి దోహదం చేసిన లక్షణమేమిటి? అంటూ సామ్రాజ్యవాదులు అధికారులను చాలా తెలివిగా ప్రశ్నించారు. సామ్రాజ్య ప్రభుత్వం గుప్పిట్లో ఉండినటువంటి సామ్రాజ్య పద్ధతి ఆర్థిక విధానాల వల్లనే, మొత్తం ప్రభుత్వాదాయాలనూ పంపిణీని తమ అధీనంలో ఉంచుకోగలిగి, తిరుగుబాటు వంటి అత్యవసర పరిస్థితిలో, ప్రతి ఆదాయ వనరులనుండి రాబడులను సేకరించుకోగలిగి, ఆదాయాలు బయటికి వెళ్లిపోయే ప్రతిమార్గాన్నీ నిరోధించగలిగి, ప్రధానమైన ఏకైక లక్ష్యం, తిరుగుబాటును గట్టిగా అణచివేయడంలోనే యావత్తు ఖర్చులనూ ఏకీకృతం చేయగలిగిందన్న విషయాన్ని గట్టిగా నొక్కి చెప్పడంలో సామ్రాజ్యవాదులు ఏ లోపమూ చెయ్యలేదు. సామ్రాజ్యవాద పద్ధతి ఆర్థిక వ్యవస్థే లేకపోయినట్లయితే, శ్రద్ధాసక్తులు లేని, వెనకా ముందులాడే, ఆ మాటకు వస్తే, అణచడం

యొక్క ఆవశ్యకత గురించి విశ్వసించనటువంటి, ఎదురు తిరిగే భాగస్వాములతో వ్యవహారం సలపవలసి రావడం సామ్రాజ్య సామర్థ్యాన్ని పెంపొందించడానికేకాక, మహోన్నత స్థాయి పరపతిని కాపాడుకోవడానకి కూడా సామ్రాజ్య పద్ధతి ఆర్థిక వ్యవస్థ ఆవశ్యకమని వారు వాదించారు. పరపతికి ఆధారం ఆదాయాల భారీమొత్తాలేనని, ఆదాయవనరులను విభజించడం అంటే పరపతిని తగ్గించుకోవడమేనని వారు వాదించారు. ఆసియా ప్రభుత్వ వ్యవస్థలో మహోన్నత ప్రతిష్ఠను సాధించిన యూరోపియన్ సంప్రదాయాలను, సమాఖ్యవాదులు త్యాగం చేయబోతున్నారని కూడా, సామ్రాజ్యవాదులు వాదించారు. ఆర్థిక రంగంలో కేంద్రీకృతమైన వ్యవస్థ ఉండకపోయినట్లయితే, సామ్రాజ్య ప్రభుత్వం తన ప్రతిష్ఠను కొనసాగించుకోవడం సాధ్యంకాదని కూడా సామ్రాజ్యవాదులు వాదించారు. సామ్రాజ్యపద్ధతి ఆర్థిక వ్యవస్థ కారణంగానే, సామ్రాజ్య ప్రభుత్వం, దేశంలోని రాజకీయ, పరిపాలనా వ్యవస్థల ముగుదాళ్లను తన గుప్పిట్లో ఉంచుకోగలిగి, ఒక విధానాన్ని ఆదేశించి, దాన్ని అమలు జరిగేట్లు పర్యవేక్షించగలిగిందని కూడా వారు వాదించారు. తమ అధీనంలో ఉండవలసిన రాష్ట్రప్రభుత్వాలు విదిలించే పెన్షన్ల మీద ఆధారపడి నడిచే కేంద్ర ప్రభుత్వప్రతిష్ఠను ఎవరు పరిరక్షించగలరు? అని వారు ప్రశ్నించారు.

సమాఖ్యవాదులపై సామ్రాజ్యవాదం, ఆవశ్యకతా ప్రాతిపదికపైన చేసిన వాదనల ఫలితంగా అతిసులభంగా విజయం సాధించడానికి కారణమేమై ఉంటుందని, ఈ వివాదంలో తలదూర్చకుండా, మొదటి నుంచి దూరంగా ఉండి పరిశీలించినవారికి ఆశ్చర్యం కలుగక మానదు. అమెరికా, జర్మనీ, తదితర ప్రపంచ రాజయాలలో అమలులో వున్న సమాఖ్య ప్రభుత్వాలు, సమాఖ్య పద్ధతిలో మౌలికంగానే అసమర్థత ఇమిడి ఉంటుందన్న వాదాన్ని గానీ, పరపతి - ప్రతిష్ఠలు కోల్పోవడం అనివార్యమన్న వాదాన్నిగానీ అంగీకరించవు. అయితే ఈ వాదోపవాదాలు, భారత దేశం విషయంలో జరుగుతున్న కాలంలో, సమాఖ్యకు చరిత్రఅంటూ ఇంకా రూపొందలేదు. వివిధ ప్రపంచదేశాలలో నెలకొన్న సమాఖ్య ప్రభుత్వాలు అప్పటికింకా శైశవావస్థలోనే ఉన్నాయి. అయితే సామ్రాజ్య పద్ధతిని సమర్థించినవారు, సమాఖ్యవాదులకు అనుకూలమైన వాదనలకు అవసరమైన సమాఖ్యప్రభుత్వ చరిత్ర సాక్ష్యాధారాలు లేనందువల్లనే సమర్థించారని చెప్పడానికి వీలులేదు. ఆ కాలంలో సంభవించిన సంఘటనలు వారిని అందుకు ప్రేరేపించాయని చెప్పవచ్చు. 1857 తిరుగుబాటు విధ్వంసం నుండి భారతదేశాన్ని కాపాడింది సామ్రాజ్య విధానం. ఈ వైఖరులు పునరావృతం కావన్న విశ్వాసం ఇంకా వేళ్లూనుకోకముందే, మహోధృత సంఘర్షణలో తన సామర్థ్యాన్ని రుజువు పరుచుకున్న వ్యవస్థను మార్చుకోవడానికి అంగీకారాన్ని సాధించుకోవడం అసాధ్యం. సామ్రాజ్య పద్ధతి యొక్క లోపాలు తెలిసినప్పటికీ, దాన్ని మార్చే ప్రయత్నాలను ప్రజలు అడ్డుకున్నారు. సామ్రాజ్యవాద పద్ధతిపట్ల ప్రజలకు ఉన్న నమ్మకం ఎంత పక్షపాతవైఖరితో ఉండేదంటే, ఆ పద్ధతిలోని సామర్థ్యాన్ని దెబ్బతీసే లోపాలు అందులో ఎన్నో ఇమిడి ఉన్నాయని తమకు

స్పష్టంగా తెలిసినప్పటికీ, గౌరవనీయులైన మేజర్ జనరల్ సర్ హెచ్. ఎమ్. డురాండ్ వాదాన్ని సానుభూతితో ఆలకించడానికి వారు సిద్ధపడ్డారు. ఆయనిలా రాశారు:

"..... భారత ప్రభుత్వ ఆర్థిక నియంత్రణ అవసరమైన స్వేచ్ఛావర్తన కలిగి, తీవ్రంగా అనవసర వ్యయాలకు దారితీస్తున్నదన్న ఆరోపణకు, ప్రస్తుతం ఎటువంటి ఆధారాలూ లేవని సంపూర్ణ విశ్వాసంతో నేను ధృవీకరించగలను. అయినప్పటికీ, ఏదో కొద్దిపాటి అనవసర వ్యయం జరిగినంత మాత్రాన, నియమనిబంధనలే లోప భూయిష్టంగా ఉన్నాయనడానికి రుజువుగా భావించలేం. వాటిని సడలించడం పూర్తిగా అనావశ్యకమన్న నిర్ణయానికి రావలసి ఉంటుంది. భారత ప్రభుత్వం, దేశీయ ప్రభుత్వం ఆ నియమ నిబంధనలను ఖచ్చితంగా పాటించేట్లు, యావత్ యంత్రాంగం వాటికి అక్షరాలా లొంగి ఉండేట్లు ఖచ్చితమైన చర్యలు తీసుకొనవలసి ఉంటుంది. తొమ్మిది పరిపాలనా విభాగాల్లో ఏదో ఒక్కటి వృధాగా కానవచ్చినంత మాత్రాన కేంద్ర ప్రభుత్వ ఆర్థిక నియంత్రణను తొలగించాలని వాదించడం, ఏదో ఒక రెజిమెంట్ అక్రమంగా ప్రవర్తించిందన్న కారణంచేత యుద్ధ నిబంధనలనూ, కమాండర్-ఇన్-చీఫ్ అధికారాలకు సంబంధించిన నిబంధనలనే మార్చాలనడం ఎంత విజ్ఞమైన వాదమో అంతే విజ్ఞమైనవాదమని నా అభిప్రాయం. ఈ పద్ధతిలో నేను భారత దేశంలో పరిపాలన సాగిస్తున్న వారి రాజకీయ విజ్ఞతను, సైన్యాన్ని నియంత్రించే వారి విజ్ఞతనూ శంకించడానికి సాహసిస్తున్నాను."[1]

సామ్రాజ్యవాదులు విజయం సాధించినప్పటికీ, సమాఖ్యవాదుల ఓటమిలో వారి భవిష్యత్ విజయం ఇమిడి ఉన్నదని చెప్పక తప్పదు. ఆ సమయంలో నాటుకుని ఉన్న భావనల ఫలితంగా ఆ పద్ధతిని అప్పటికి అలాగే కొనసాగనిచ్చినప్పటికీ, రానున్న సంఘటనలను తట్టుకోగల శక్తి ఆ పద్ధతికి స్వతస్సిద్ధంగా లేదుగదా! సామ్రాజ్య ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందుల అఖాతంలో పడి అప్పటికే కొట్టుమిట్టాడుతున్నది. అందులో నుంచి దాన్ని పైకి లాగవలసిన అవసరం ఎంతైనా ఉన్నది. సమాఖ్య పద్ధతి ఆర్థిక విధానమే ఇందుకుమార్గమన్న దాన్ని రాజనీతికోవిదులు అంగీకరించక పోయినప్పటికీ, సామ్రాజ్యవిధాన ఆర్థిక పద్ధతులే అంతిమపరిష్కారమని ఆర్థిక శాస్త్ర నిపుణులు అంగీకరించలేదు.

□□

1. మినిట్స్, తేది. 1867 అక్టోబర్, 7. ఇదివరకు ప్రక్కపేజీలలో వివరించిన సంపుటమే.

# మూడవ అధ్యాయం

# సమన్వయం

## సామ్రాజ్య నిర్వహణలేని సామ్రాజ్య విధాన ఆర్థిక పద్ధతి

సమాఖ్యవాదులు సంపూర్ణవిజయం సాధించలేకపోయారు. కాని, తమను వ్యతిరేకించేవారు, సమర్థిస్తున్న పద్ధతిలో దాన్ని క్రుంగదీస్తున్న కొన్ని భయంకరమైన లోపాలను సవరించుకొని దాన్ని మెరుగు పరుచుకోవడానికి వారు కృషి చేసేందుకు ప్రోద్బలం చెయ్యగలిగారు. ప్రభుత్వాదాయాలను మరింతగా సమీకరించుకోవడానికీ, పొదుపుగా ఖర్చులు చెయ్యడానికీ అనువుగా రెవిన్యూ చట్టాలను సవరించడంపై దృష్టినంతా కేంద్రీకరించారు. సామ్రాజ్యవాద పద్ధతిని మరింత బలీయం, మరింత సుసంపన్నం చెయ్యాలన్న ప్రధాన లక్ష్యంతో ఈస్టిండియా కంపెనీ ఆధిపత్యాన్ని అంతం చేయ్యడానికి, ప్రజల సౌభాగ్యాన్నీ, సుఖసంపదలనూ, తద్వారా భారత ప్రభుత్వ సంక్షేమాన్నీ ఇంతకాలం నిరోధిస్తూ ఉండిన కొన్ని హానికరమైన దుష్టపన్నులను ఎత్తివెయ్యడానికి పూనుకొన్నారు. ఆంతరంగిక కస్టమ్స్ సుంకాలను ఎత్తివేశారు. వర్తక వాణిజ్యాల ప్రగతికి అవరోధంగా ఉండిన అన్ని నిర్బంధాలనూ తొలగించి దేశంలో స్వేచ్ఛాయుతవాతావరణాన్ని నెలకొల్పడమేకాక, వర్తకవాణిజ్యాల పురోభివృద్ధికోసం ప్రత్యేక చర్యలను కూడా తీసుకున్నారు. దిగుమతి సుంకాల విషయంలో రక్షణ పద్ధతిని అవలంబించారు. ఇంగ్లాండు దేశంలోనూ ఇతర దేశాలలోనూ తయారైన, ఓడల కెక్కించిన సరుకుల వర్తక వాణిజ్య విషయాలలో సుంకాలను సమానం చేశారు. ఎగుమతి వస్తువులపై ఎగుమతి సుంకాలను ఎత్తివేసి వాటికి స్వేచ్ఛ ప్రదానం చేశారు. యూరోపు, తదితర దేశాలలో బాగా గిరాకీ ఉన్న ప్రత్తి, తేయాకు, ఇతర పదార్థాల సాగును, ప్రత్తిని అణచి బేళ్లు కట్టడం వంటి పనులను మెరుగు పరచేందుకు చర్యలు తీసుకున్నారు.

ఆ తర్వాత పరిపాలనా యంత్రాంగాన్ని సమీక్షలకూ, పునఃపరిశీలనలకూ గురిచేశారు. "కౌన్సిల్ కార్యకలాపాలను, నిర్వహణనూ సుకరం చెయ్యడానికి ఎప్పటికప్పుడు నియమ నిబంధనలు చేసే అధికారాన్ని" వైస్‌రాయ్‌కు అప్పగించిన 1861 కౌన్సిల్ చట్టం నిబంధనలను తమకు అనుకూలంగా ఉపయోగించుకున్నారు. ప్రభుత్వవ్యవహారాలను పరిష్కరించడానికి యావత్ కౌన్సిల్ సమావేశమై నిర్ణయాలు తీసుకోవాలన్న పాత పద్ధతిని విరమించి, కౌన్సిల్‌లో ప్రతి సభ్యునికీ ఒక్కొక్క శాఖ పరిపాలనా బాధ్యతను ఈ విధంగా అప్పగించారు, ఈ విధంగా కౌన్సిల్ వాస్తవానికి మంత్రివర్గంగా మారిపోయింది, గవర్నర్ దాని నాయకుడైనాడు. ఈ పద్ధతిలో చాన్సలర్ ఆఫ్ ఎక్స్‌చెకర్, నిధుల నియంత్రకుడికి స్థానం కల్పించడానికి వీలుకలిగింది. ఆ పదవిలో గొప్ప ఆర్థిక వేత్త శ్రీ జేమ్స్ విల్సన్‌ను నియమించారు. ఆర్థిక

పరిపాలనా యంత్రాంగాన్ని మెరుగు పరిచే కార్యక్రమానికి శ్రీ విల్సన్ ప్రప్రథమంగా పూనుకున్నారు. భారతదేశంలో ఒకే అకౌంటింగ్ పద్ధతిని ప్రవేశపెట్టడం, సివిల్ - మిలటరీ ఆడిట్‌ను కేంద్రీకరించడం, వినియోగ బడ్జెటులను అమలు జరపడం అనే పద్ధతులను ప్రారంభించిన శ్రేయస్సు నిజానికి ఆయనకే దక్కుతుంది. రెవిన్యూ చట్టాలను మెరుగు పరచడం, మెరుగు పరచిన సమర్థవంతమైన పరిపాలనా నియంత్రణద్వారా వృధావ్యయాన్ని నిరోధించడంతో, ఖర్చుల తగ్గింపు విధానాన్ని[1] కూడా జతపరిచారు. బడ్జెటు - ఆడిట్ నిబంధనలను "ప్రతి స్థానిక ప్రభుత్వాధినేతకూ, పరిపాలనా సంబంధమైన ప్రతీ విభాగాధినేతకూ అంతకు ముందుండిన వాటికన్నా అధికమైన స్వేచ్ఛానిర్ణయాధికారాన్ని ప్రసాదించి, ఖర్చుల వివరాలను తిరిగి వర్గీకరించి సర్దుబాటు చేసేందుకు వీలుగా రూపొందించారు"[2]

ఒక వేళ అది తగ్గింపులకు దారితీసినా పరవాలేదన్నారు. ఎంత కఠినంగా వ్యయంతో పొదుపును పాటించారంటే, 1854లో సెక్రటరీ ఆఫ్ స్టేట్ డిస్పాచ్‌ననుసరించి, దేశవ్యాప్తంగా విద్యావ్యాప్తికి ప్రారంభించిన కృషిని, వెంటనే, విద్యపై ఖర్చును ఇక ఏ మాత్రం పెంచడానికి వీలులేదని నిర్ణయించారు.[3]

బాగుచెయ్యడానికి ప్రారంభించిన ఈ కృషిని ఎంత సమర్థవంతంగా అమలు జరిపినప్పటికీ, భారతదేశ ఆర్థిక పరిస్థితిని గణనీయంగా మెరుగు పరచలేక పోవడం అనేది మాత్రం యథార్థం. 1860-61కి సమర్పించిన తన ఆర్థిక నివేదికలో శ్రీ విల్సన్, ఆర్థిక పరిస్థితిని సంక్షిప్తీకరిస్తూ ఇలా అన్నారు:

"గతమూడు సంవత్సరాలలో మన లోటు 30,547,488 పౌన్లు; వచ్చే సంవత్సరం ఈ లోటు 6,500,000 పౌన్లదాకా ఉంటుందని అంచనా; ఇప్పటికే మన అప్పులలో మనం మరో 38,410,755 పౌన్లను చేర్చాం."

ఈ లోటును భర్తీ చెయ్యడానికి శ్రీ విల్సన్ స్టాంపుల రుసుమును పెంచారు, బహిర కస్టమ్స్ సుంకాలను రెట్టింపు చేశారు.

అప్పటి వరకు ప్రజలకు తెలియని ఆదాయపు పన్నును విధించారు. మూడురకాలుగా ఆదాయాన్ని పెంచడానికి ఆయన విధించిన ఈ భారీ పన్నుల వల్లకూడా పరిస్థితి పెద్దగా మెరుగు పడలేదు. శ్రీ విల్సన్ తర్వాత ఆ స్థానానికి వచ్చిన శ్రీ సామ్యుయేల్ లేంగ్ కూడా విపత్కరమైన పరిస్థితిని ఎదుర్కొనక తప్పలేదు. 1861-62 లో సమర్పించిన ఆర్థిక నివేదికలో ఆయనకూడా లోటును అధిగమించి ఆర్థిక పరిస్థితిని సామాన్యమార్గానికి తేవడానికి 500,000

1. సి.ఎఫ్. ఆర్థిక శాఖ తీర్మానం నెం. 126, తేది 1860 నవంబరు. 19 కలకత్తా 1860 నవంబరు 24వ తేదీనాడు అనుబంధంలో ప్రచురితం. పుట 35.
2. పైదే. పేరా. 20.
3. ప్రభుత్వ ప్రకటన, కలకత్తా గెజిట్, తేది. 1858 ఆగష్టు. 14, పుట 1642.

పొన్లుకావాలని కోరారు. కొంతకాలం ఆర్థిక పటిష్టత చోటుచేసుకున్నది. కాని 1866 లో శ్రీ లేంగ్ స్థానంలో శ్రీ మాస్సే ఆ పదవిని చేపట్టినప్పుడు -

"సామ్రాజ్యపు ఆర్థిక పరిస్థితులను, దాని వనరులపై వస్తున్న పెరుగుతున్న డిమాండ్లనూ సమీక్షించినప్పుడు, ప్రస్తుత ఆదాయ వనరులకు, కనీసం మరో మిలియన్ స్టెర్లింగ్‌లను శాశ్వతంగా జమచేయవలసి ఉంటుందని చెప్పకతప్పదు."[1] అని తెలిపారు.

ఒకరి తర్వాత ఒకరుగా ఈ ఆర్థిక మంత్రులందరూ చేసిన ప్రయత్నాలన్నీ, విజయకిరీటాలను ధరించక పోవడానికి ప్రధానకారణం, దేశ పరిపాలనా, ప్రజావసరాలు అపరిమితంగా పెరగడమే. తిరుగుబాటు తర్వాత.....

"వేలాది మంది ఇంగ్లీషువారు సైనికులేకాదు, దాదాపు అన్ని వర్గాలకూ చెందిన ఇంగ్లీషువారు భారతదేశం నిండా చేరారు. భారత దేశంలో లేనటువంటి వేలాది రకాల వస్తువులను వారి డిమాండు చేశారు. తన వద్ద లేకపోయినా వాటిని సమకూర్చవలసిన ఆవశ్యకతను భారతదేశం గుర్తించింది. దేశాన్ని రైల్వేలు, తంతి సదుపాయం, రోడ్డు, వంతెనలతో నింపవలసి వచ్చింది. ప్రజలు ఆకలిచావులు చావకుండా చూడటానికి కాలువలు తీయ వలసివచ్చింది. సైనిక సిబ్బందికి అవసరమైన అనేక పారిశుధ్య, మురుగు నీటి పారుదల సదుపాయాలను సమకూర్చవలసి వచ్చింది. సామ్రాజ్యానికి సంబంధించిన విషయాల వరకే ఈ అంశాలు పరిమితం కాలేదు. కేంద్ర ప్రభుత్వం సమకూర్చిన సదుపాయాలవంటి సదుపాయాలనన్నింటినీ సమకూర్చాలన్న డిమాండు ప్రతిపట్టణంలోనూ, స్థానిక ప్రభుత్వం అధీనంలో ఉన్న ప్రతి జిల్లాలోనూ తలెత్తసాగింది. సమర్థవంత పరిపాలనా వ్యవస్థగా పరిపాలనా రంగాన్ని తీర్చిదిద్ది వలసిన ఆవశ్యకతకూడా పెంపొందింది. భారత దేశమంతటా పోలీసు యంత్రాంగం చాలా దయనీయమైన స్థితిలో ఉండేది. స్వదేశీ న్యాయమూర్తులకూ, న్యాయస్థానాలలో ముఖ్యమైన పదువుల్లో పనిచేసే అధికారులకూ ఇచ్చే చాలీచాలని వేతనాల పరిస్థితిని తాను వైస్‌రాయ్‌గా ఉన్నప్పుడు లార్డ్ లారెన్స్ అవినీతి అధ్యాయంగా అభివర్ణించారు.

బెంగాల్ ప్రెసిడెన్సీలో మిగతా అన్ని ప్రాంతాలకన్నా ఎక్కువ వేతనాలు పొందే ఈ రకమైన దాదాపు నాలుగు వేలమంది అధికారుల్లో సంవత్సరానికి 180 పౌన్ల వేతనాలు పొందిన వారి సంఖ్య చాలా స్వల్పం. అనేక మందికి ఏటా 12 నుండి 24 పౌండ్ల వరకు పొందేవారు. దేశంలోని ఇతర ప్రాంతాలలో ఇటుకలు పేర్చేవారూ, వడ్రంగులూ సంపాదించే దానికన్నా చాలా తక్కువ వేతనాలు న్యాయాధికారులకు లభించేవి. దీన్నంతటినీ నూతన పద్ధతిపై పునర్నిర్మాణం చేయవలసి వచ్చింది"[2]

1. స్థానిక ప్రభుత్వాలకు పంపిన సర్క్యులర్ లేఖ. తేది. 1866 ఫిబ్రవరి 21.
2. ఫై వివరాలను పూర్తిగా సాహిత్యపరమైన గ్రంథం, సర్‌జాన్ స్ట్రాబీర్ రచించిన "భారత ఆర్థిక వ్యవస్థపై వ్యాఖ్యలకు సంబంధించిన కొన్ని ప్రశ్నల విశ్లేషణ" నుండి. హౌస్ ఆఫ్ కామన్స్ రిటర్న్ - 326. 1874.

ఖర్చుల అవసరాలు ఒక వైపు అలా పెంపొందుతూ వుంటే, ఖర్చులో పొదుపు చేయడం కష్టసాధ్యమైపోయింది. మొదట్లో చాలా సులభంగానే కనిపించినప్పటికీ పొదుపు నిమిత్తం చేపట్టిన ప్రతి చర్యా, అంతకు ముందుచేపట్టిన దానికన్నా మరింత కఠిన సాధ్యమైన చర్యగా పరిమించసాగింది. ఇంతవరకు అశ్రద్ధవహించిన రంగాల ప్రగతి నిమిత్తం పెరుగుతున్న డిమాండు స్థాయి ఒక వైపు, పొదుపు చేసే చర్యలు విజయవంతమయ్యే అవకాశాలు సన్నగిల్లడంతో పన్నుల విధింపును నిరంతరం పెంచుతూ పోవలసిన పరిస్థితి వచ్చింది. భారతదేశపు ఆర్థిక వ్యవస్థను బలమైన పునాదులపై పునర్నిర్మాణం చేయడానికి, ఇంగ్లాండు నుండి ఒకరి తర్వాత ఒకరుగా పంపిన ముగ్గురు ఆర్థిక నిపుణుల మనస్సుల్లో - నిత్యజీవిత సదుపాయాలు పొందాలన్న కోరిక బొత్తిగా లేని, అదిన్నీ పన్నులు చెల్లించడం ద్వారా వాటిని పొందాలన్న కోరికలేని ప్రజలపైన, విదేశీ ప్రభుత్వం అధిక పన్నుల భారం మోపినట్లయితే రాగల ప్రమాదాలను గురించిన ఆలోచనలు ప్రముఖంగా ఉంటుండేవి. పరిపాలనా రంగంలో మెరుగుదల, భౌతిక, నైతిక పరిస్థితుల మెరుగుదల అనే వాటికి - వీటి ప్రత్యక్ష ప్రయోజనాలను దేశీయులైన భారతీయుల కన్నా అత్యధికంగా యురోపియన్‌లే అనుభవించేవి - ఖచ్చితమైన కొన్ని పరిమితులు విధించేంతవరకు, ప్రజల మీద ఎంత అత్యధికంగా పన్నులు విధించినప్పటికీ, ఆర్థిక పరపతి సాధనకు సరిపోదు సరికదా, ఐరోపా రాజకీయ సుస్థిరతకు ప్రమాదకరంగా పరిణమించగలదని వారు అభిప్రాయపడ్డారు. మోడువారిన ఏక విధానం, పిచ్చిపాండిత్యపు కేంద్రీకరణ అనే ప్రస్తుత పద్ధతి క్రింద లక్ష్య సాధన అసాధ్యమని వారు భావించారు. పొదుపు పాటించే విషయంలో పూర్తిగా స్థానిక ప్రభుత్వాల పైనే కేంద్రం ఆధారపడి ఉంటున్నది. ఆర్థిక నిధి విషయంలో గాని సంస్కరణల విషయంలో గాని స్థానిక ప్రభుత్వాలకు కేంద్రం అందించే సహాయ సహకారాలు పూజ్యం. పొదుపును సాధ్యపరచే నిబంధనల పాటింపును ఈ స్థానిక ప్రభుత్వాలు, లోలోపల నీరుగార్చాయి. పాటించడంలో విఫలమైనాయి. స్థానిక ప్రభుత్వాలు పొదుపు పాటించేట్లు చేయడానికి సమర్థవంతమైన ఒకే ఒక పద్ధతి, తమతమ ఆర్థిక. వ్యవహారాల నిర్వహణలో వాటికి సంపూర్ణ స్వేచ్ఛనూ బాధ్యతనూ అప్పగించడమేనని వీరు అభిప్రాయపడ్డారు. పరిపాలనాపరమైన అనుభవాన్ని ఆధారంగా చేసుకుని ఈ ఆర్థిక నిపుణులు, ఆదాయ, వ్యయాలకు సంబంధించిన కొన్ని విభాగాలు నిజానికి సంపూర్ణంగా సామ్రాజ్య ప్రభుత్వానికి చెందేవే అయినప్పటికీ, ఈ రెండింటిలో (అంటే ఆదాయ వ్యయాలలో) అనేక స్థానిక ప్రభుత్వాలకు చెందినవేనని, అందువల్ల వాటిని సంపూర్ణంగా స్థానిక ప్రభుత్వాలకే అప్పగించవచ్చునని వారు అభిప్రాయపడ్డారు. స్థానిక ప్రభుత్వాల డిమాండ్లు, తెలిసిన ఆదాయ వనరులపైననే ఆధారపడే విధంగా పరిణమింపచేస్తే తప్ప, సామ్రాజ్య ప్రభుత్వ నిధి నుంచి, తమ డిమాండ్ల నిమిత్తం స్థానిక ప్రభుత్వాలు ఆధారపడే గరిష్ఠ మొత్తాలు ఇంతకన్నా మించవని, ఒక నిర్ణీత మొత్తాన్ని వాటికి ముందుగానే తెలియజేసి, తమ తమ అవసరాలకు స్థానిక ప్రభుత్వాలు తామే తమకు విధించిన పరిమితులకు లోబడి ఏర్పాట్లు చేసుకోవలసి ఉంటుందని స్పష్టమౌతే

తప్ప, పొదుపు ప్రమాణాలను సాధించడం సాధ్యపడదని వారు విశ్వసించారు.

ఈ విధంగా సమాఖ్యవాదులు వచ్చిన నిర్ణయాలకే వారూ వచ్చారు. అయితే ఈ ప్రణాళికను సామ్రాజ్యవాదులచేత ఆమోదింపచేయడానికి, వారు, ప్రణాళిక అమలు వ్యవహారంలో ఎలాంటి రాజీకీ లొంగకుండా కొన్ని మినహాయింపులను అనుమతించారు. భారతదేశంలోని ప్రభుత్వ వ్యవస్థ నిర్మాణంలోనే కొన్ని మార్పులు చెయ్యాలని సమాఖ్య ప్రణాళిక ప్రతిపాదించింది. భారతదేశపు, ఆదాయ-వ్యయాలను చట్టపరంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మధ్య పంపిణీ చేయవలసిన ఆవశ్యకతను అది సూచించింది. సమాఖ్య ప్రణాళికలో ఆర్థిక బాధ్యతనూ, ఆర్థిక పొదుపునూ సాధించే బలీయమైన తత్వం ఉన్నదని సామ్రాజ్యవాదులతో సహా అందరూ అంగీకరించినప్పటికీ భారత ఆదాయ వనరులను కేంద్రప్రభుత్వాధీనం నుండి చట్టపరంగా, శాశ్వతంగా తొలగించడం పట్ల చాలామంది అభ్యంతరాలు పెట్టారు, సమాఖ్య ప్రణాళికలోని ఈ లోపాన్ని సవరించడానికి, ఈ ఆర్థిక నిపుణులు అనుభవజ్ఞులైన రాజకీయవేత్తల మాదిరిగా మార్గాన్ని కనుగొన్నారు. బ్రిటిష్ పార్లమెంటు పనితీరును అనుభవ రీత్యా అవగాహన చేసుకొన్న వీరు, రాజ్యాంగపరమైన మార్పులకోసం పూనుకోవలసిన అవసరం లేదని భావించారు. సంప్రదాయానికి చట్టానికున్నంత శక్తి ఉంటుందని, ఒక్కసారి అమలులోకి తెచ్చిన తర్వాత, ఆందోళనలకు ఆస్కారం లేకుండా దాన్ని సవరించడం సాధ్యం కాదని వారికి తెలుసు. ఆదాయ వ్యయాలను కేంద్ర - రాష్ట్ర ప్రభుత్వాల మధ్య విభజించడం ఒక సంప్రదాయంగా ప్రారంభించాలని వారు సంకల్పించారు. ఇలా ప్రారంభమైన సంప్రదాయం అందుకు సంబంధించిన ఉభయపక్షాలకు ప్రయోజనకరంగా ఉన్నంతవరకూ నిరాటంకంగా అమలులో ఉంటుంది. భారతదేశపు వనరులపై కేంద్ర ప్రభుత్వానికుండే చట్టపరమైన నియంత్రణాధికారాలను తొలగించకుండానే సమాఖ్య ప్రణాళికలోని ప్రయోజనాల నన్నింటినీ సాధించడం ఇందువల్ల సులభసాధ్యమైంది. అంటే స్వభావ రీత్యా ఈ పద్ధతి రాజ్యాంగబద్ధమైన సామ్రాజ్యవాదానికీ, రాజ్యాంగ బద్ధమైన సమాఖ్యవాదానికీ మధ్య ఒక విధమైన సమన్వయం. సామ్రాజ్యపరమైన నియంత్రణ లేనటువంటి సామ్రాజ్యపద్ధతి ఆర్థిక వ్యవస్థ అన్నమాట. ఈ సమన్వయ విధానం క్రింద స్థాయిరీత్యా ఆదాయ వ్యయాలన్నీ సామ్రాజ్యానికి చెందినట్టివే. అయితే వాటి నిర్వహణను రాష్ట్రీయం చేస్తారు. అంటే తమ తమ అధికార క్షేత్రాల్లో అయ్యే ఖర్చులను రాష్ట్ర ప్రభుత్వాలు తమ తమ అధికార క్షేత్రాల్లో వసూలయ్యే, సామ్రాజ్య ఆదాయాల నుండి భరిస్తాయి. నూతన ప్రణాళిక యొక్క సారాంశం ఇదే. భారతీయ ఆర్థిక వ్యవహారాలకు సంబంధించిన అన్ని అంశాలలోనూ సామ్రాజ్య ప్రభుత్వానికున్న నియంత్రణ, నిర్దేశ, నిబంధనాపరమైన ఉన్నతాధికారాల నన్నింటినీ అట్టిపెట్టడం విషయంలో ఇది సమాఖ్యవాదుల ప్రణాళికకు భిన్నమైనటువంటిదే. అయితే అందులోని కొంతభాగాన్ని నిర్వహించే విషయంలో వివరాల జోలికి అది వాస్తవంగా పోదు.

పైన వివరించిన ప్రణాళిక సారాంశం విషయంలో, భారతదేశపు ఆర్థిక వ్యవస్థను పునర్నిర్మించడానికి నియుక్తులైన ముగ్గురికి ముగ్గురు ఆర్థిక నిపుణులు ఏకాభిప్రాయం వ్యక్తం చేశారు. అయితే దాన్ని ఎంత పరిమాణంలో అమలుపరచాలనే విషయంలో వారి మధ్య అభిప్రాయ భేదాలుండేవి. ప్రణాళికకు సంబంధించిన తన స్వంత పథకాన్ని శ్రీ విల్సన్ ఎప్పుడైనా స్పష్టంగా పేర్కొన్నారో లేదో సందేహమే. అయితే దీనికి సంబంధించిన భావన ఆయనకు కలిగిందనేది మాత్రం నిశ్చయం. ఆయన విధించిన ఆదాయపు పన్ను చట్టం, 1860లో XXXX IIవ చట్టం ఉద్దేశం ప్రధానంగా-

"రెండు రకాలుగా పన్ను విధించడం. ఒకటి మార్పు చెందే (వేరియబుల్) పన్ను. ఆదాయాలపై ప్రాథమికంగా 3 శాతం అని నిర్ధారించారు. అయితే సామ్రాజ్యప్రభుత్వం ఆవశ్యకతమేరకు ఈ శాతాన్ని పెంచడంగానీ, తగ్గించడంగానీ చేయవచ్చు. ఒకవేళ ఆర్థిక పరిస్థితులు అనుమతించినట్లయితే పూర్తిగా ఎత్తివేసినా ఎత్తివేయవచ్చు. మరొకటి ఒక శాతం శాశ్వత పన్ను. దాన్ని స్థానిక ప్రభుత్వాల ఆధీనంలో అట్టిపెట్టవలసి ఉంటుంది; రోడ్లు, కాలువలు వంటి పునరుత్పాద కావకాశాలు గల ప్రజా పనులపైన వాటిని ఖర్చు చేయవలసి ఉంటుంది. పన్ను చెల్లించిన ప్రాంతాలలోనే ఆ మొత్తాలను ఖర్చు చేయాలి (చట్టపు 190-4వ నిబంధనలు). పన్ను యొక్క ఈ భాగాన్ని ఎప్పటికీ ఎత్తివేయడం జరుగరాదు. ఇది వర్తించే పనులకయ్యే ఖర్చులను భరించడంతో బాటు పన్ను వసూలు చేసే యంత్రాంగాన్ని నిర్వహించడానికి కూడా దీన్ని అట్టిపెట్టవలసి ఉంటుంది. పన్నుకు సంబంధించిన ఇతర భాగాన్ని, తాత్కాలికంగా కొంతకాలం ఎత్తివేసిన తర్వాత, సాధారణ ఆర్థిక వ్యవస్థకు వినియోగించుకోవడానికి గాను దాన్ని తిరిగి విధించి, ఎటువంటి ఆందోళనలూ, చర్చలూ, ఇబ్బందులూ లేకుండా వసూలుచేయగలగడానికి ఇందువల్ల వీలు కలుగుతుంది."[1]

తన అభిప్రాయాలను ఒక పథకం రూపంలో వివరించడానికి శ్రీ విల్సన్ ఎక్కువ కాలం లేరు కనుక, ఆచరణలో తన అభిప్రాయాలను ఏ మేరకు అమలుపరచాలని ఆయన భావించారో చెప్పడం కష్టం.

శ్రీ విల్సన్ తర్వాత ఆయన స్థానంలో వచ్చిన శ్రీ లేంగ్, తన పథకాన్ని మరింత స్పష్టమైన రూపంలో పెట్టారు. 1861-2కు గాను ఆయన తయారుచేసిన బడ్జెటు, లోటు బడ్జెటు కావడానికి ప్రధాన కారణం, ఉపయోగకరమైన ప్రజాపనుల నిమిత్తం స్థానిక ప్రభుత్వాల డిమాండ్లు బాగా పెరగడమే. ఆర్థిక పరిరక్షణ పట్ల ఆయనకున్న అవగాహనవల్ల, విధి లేని పరిస్థితుల్లో ఆయన "తిరుగుబాటు కాలం నుంచీ అభివృద్ధికి నోచుకోనటువంటి-రోడ్లు, కాలువలు, ఇలాంటి ఇతర ప్రయోజనకరమైన ప్రజాపనులను నిరోధించవలసి వచ్చింది."

1. సర్. బి. ఫ్రెరెమినిట్స్, తేది 1866 నవంబరు 25. స్థానిక ప్రభుత్వాలకు ఆర్థిక అధికారాలను విస్తరించడానికి సంబంధించిన దస్తావేజులు మొదలైన వాటి సంపుటం. పుట.42

అయితే ప్రయోజనకరమైన ప్రజాపనులు అత్యవసరం చేపట్టవలసిన ఆవశ్యకతను గుర్తించిన ఆయన, రాష్ట్ర ప్రభుత్వాలకు మంజూరు చేసిన స్వల్పమైన సామ్రాజ్యనిధి మొత్తాలకు మరింత నిధులను సమకూర్చుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వాలకు ఆయన కొన్ని సూచనలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వాలను ఆయన ఈ విధంగా ఆదేశించారు.

"మీకు మేము ఇవ్వగలిగినంత ఈ స్వల్ప మొత్తాలను స్వీకరించండి. మిగతా నిధులను సమకూర్చుకోవడానికి పన్నులు విధించే కొన్ని విషయాలను, సామ్రాజ్య ప్రభుత్వం పన్నులు వేయడం కన్నా స్థానిక ప్రభుత్వాలు వేసే పన్నుల ద్వారానే సమర్థవంతంగా ఆదాయాలు సమకూర్చుకోవడం సాధ్యపడుతుంది ....."

"తాత్కాలిక ఇబ్బందులను అధిగమించడానికే కాక, శాశ్వత ప్రగతికి నాంది పలికేందుకు" స్థానిక బడ్జెట్లను రూపొందించడం ఆయన లక్ష్యం.

తద్వారా సామ్రాజ్యనిధులపైన భారాన్ని తగ్గించడం రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రయోజనాలు సాధించడం సాధ్యమౌతుందని ఆయన భావించారు. ప్రజాపనులకు స్థానిక ప్రభుత్వాలు, సామ్రాజ్య నిధుల నుండి కొంత కేటాయింపును పొంది, పన్నుల విధింపు అధికారాలను వినియోగించుకొనడం ద్వారా మరి కొంత నిధిని సమకూర్చుకొని నిర్వహించే ఈ పథకానికి సర్వసాధారణమైన ఆమోదం లభించింది. అయితే ఈ పథకాన్ని మొదట్లో ప్రతిపాదించినప్పుడు, స్థానిక ప్రభుత్వాల వద్ద దీనిని అమలుపరచడానికి తగిన చట్టాలను రూపొందించుకుని పన్నులు విధించే అధికారాలను చేపట్టడానికి కావలసిన యంత్రాంగం ఉండేది కాదు. ఈ పథకం అమలును స్థానిక చట్ట నిర్మాణ కొన్సిళ్ళు ఏర్పడేదాకా వాయిదా వేసుకోవలసి వచ్చింది. అందుకు అనువైన చట్టాన్ని ఆ దరిమిలా పార్లమెంటు రూపొందించింది. అయితే ఆ తరువాతి సంవత్సరాలు ఆర్థికంగా సుసంపన్నమైన సంవత్సరాలు కావడంతో, ఈ పథకాన్ని అమలుపరచాలన్న ఆతురత అంతగా కనిపించలేదు. చివరికి ఈ పథకం అమలు శాశ్వతంగా వాయిదా పడింది.

అయితే ఈ రకమైన ఆర్థిక సంపన్నత చిరకాలం కొనసాగలేదు. మళ్ళీ ఆర్థికంగా ఇబ్బందికరమైన పరిస్థితులు తలెత్తాయి. ఆ పరిస్థితుల్లో శ్రీ మాస్సే, ఈ పథకాన్ని మరింత విస్తృతంగా అమలుచేయడానికి పూనుకోకతప్పలేదు.[1] ఆయన ఈ విధంగా ప్రతిపాదించారు:

"అదనపు నిధులను (ఒక మిలియన్ స్టెర్లింగుల) సమకూర్చుకోవడానికి అనుసరించవలసిన పద్ధతులను, విధానాలను పరిశీలించేప్పుడు .... అత్యంత సౌకర్యమైన అనుసరణీయమైన పద్ధతి, స్థానిక స్వభావంగల కొన్నిరకాల ఖర్చులను సామ్రాజ్య పద్దు నుండి స్థానిక పద్దుకు బదిలీ చేయడం."

1. డెమి అధికార లేఖ, తేది 1866 ఫిబ్రవరి 25. స్థానిక ప్రభుత్వాలకు - స్థానిక ప్రభుత్వాల ఆర్థికాధికార విస్తరణకు సంబంధించిన దస్తావేజులు మొ. పు. 67

భారతదేశంలో స్థానిక అవసరాల నిమిత్తం స్థానిక నిధుల ద్వారా సమకూరే నిధులు రెండు మిలియన్ల స్టెర్లింగుల కన్నా మించడం లేదు. కనుక, 1,200,000 పౌన్లకు స్వల్పమైన మొత్తాన్ని చేర్చి, పూర్ణమైన అంకెల గుణకాలలో, విభిన్న ప్రెసిడెన్సీల స్థానిక ప్రభుత్వాలలోను రేషెబుల్ నిష్పత్తిలో పెంచుకోవడానికి అనుమతిని ప్రదానం చేస్తూ, అప్పటికి సామ్రాజ్య ఆదాయాల నుంచి భరిస్తున్న కొన్ని రకాల స్థానిక స్వభావం గల ఛార్జీలను ఆయా స్థానిక, ప్రెసిడెన్సీ ప్రభుత్వాలే భరించేట్లు చెయ్యాలని సంకల్పించడమైనది. పైన వివరించిన 1,200,000 పౌన్ల మొత్తం, (బర్మా మినహా విభిన్న స్థానిక ప్రభుత్వాల ఆదాయాలుగా అంచనావేసిన మొత్తాలపై 4 శాతం అసెస్మెంటును పెంచి, ప్రస్తుత సంవత్సరానికి కస్టమ్స్ సుంకాలు, ఆదాయపు పన్ను రాబడులను మినహాయించగా వచ్చిన అంకె.[1] నూతన నిధులను అనువర్తింప చేయవలసిన ఖర్చు పద్దులు (1) విద్యా బోధన, (2) పోలీసు, (3) జిల్లా జైళ్ళు, (4) ప్రజా పనులు, (5) రోడ్ల మరమ్మత్తులు నిర్వహణ వ్యయాలు. సాధనాలు, మార్గాలుగా సూచించిన పన్నులలో (1) వర్తకాలు వృత్తులకు లైసెన్సు లివ్వడం ద్వారా వసూలుచేసే పన్నులు (2) ఇంటి పన్ను, (3) పట్టణాలలో ఆక్ట్రాయి పన్ను, (4) భూమిశిస్తు చెల్లించని భూముల వారసత్వాలపై వారసత్వపు పన్ను. కౌన్సిల్ భారత ప్రభుత్వ ఆమోదానికి లోబడి, స్థానిక ప్రభుత్వాలు తమ తమ అధికారక్షేత్రాలలో, అవసరమైన మొత్తం నిధులను సమకూర్చుకోవడానికి అత్యంత అనువైన పన్ను ఏదో నిర్ణయించుకొని వసూలుచేసుకునే యావత్ స్వేచ్ఛాధికారాన్ని రాష్ట్రప్రభుత్వాలకే వదిలివేయాలని నిర్ణయించారు. అయితే తాము విధించే పన్నుల ద్వారా లభించే ఆదాయాలను అంచనా వేసుకునేప్పుడు, వసూళ్ళకయ్యే ఖర్చులను, పైన వివరించిన సర్వీసుల కయ్యే ఖర్చులనూ మినహాయించి అంచనా వేసుకోవాలి. తమ కవసరమైన అన్ని పనులకూ, లేదా కొన్ని పనులకూ రాష్ట్ర ప్రభుత్వాలు ఈ ఆదాయాలను తమ ఇచ్ఛానుసారం ఖర్చు చేయవచ్చు.

ఈ పథకానికి స్థానిక ప్రభుత్వాల నుంచీ, పరిపాలనా రంగం నుంచీ అందిన సమాధానాలు, ఖర్చులను ఆ విధంగా బదిలీ చేసి, వాటిని భరించడానికి స్థానిక పన్నులు విధించి నిధులు సమకూర్చుకునే పద్ధతి ఆచరణయోగ్యమేనన్న అంగీకారం సర్వసామాన్యంగా అందింది. అయితే ఖర్చు పద్దులను బదిలీ చేస్తున్నప్పుడు అదే మేర ఆదాయపద్దులను కూడా బదిలీ చెయ్యాలని అప్పుడే ఖర్చులను సమర్థవంతంగా భరించడానికి వీలవుతుందన్న అభిప్రాయం కూడా బహుధా వ్యక్తమైంది. ఈ పరిస్థితులలో కేంద్ర ప్రభుత్వం స్థానిక ప్రభుత్వాలకు బదిలీ చేయదలచుకున్న వ్యయం పద్దు మొత్తాలను 888,000 పౌన్లకు కుదించింది. దాంతో లైసెన్సు పన్నుల రాబడిని కూడా ఆయా స్థానిక ప్రభుత్వాలకే బదిలీ చేసి అందుకు సరిపోయే నిధులను సమకూర్చుకోవడానికి అవకాశం కల్పించింది[2]. ఈ

1. అదే. పేరా. 8

2. సర్క్యులర్ లేఖ. తేది 1867 సెప్టెంబరు, 19. ఇదివరకు పేర్కొన్నది. పుట.67

పథకానికి సర్వత్రా ఆమోదం లభించడంతోనూ, వచ్చిన కొద్దిపాటి విమర్శలు కూడా పథకాన్ని మరింత మెరుగుపరచే లక్ష్యంతో సానుభూతితో చేసినవి కావడం తోనూ శ్రీ మాస్సే దాన్ని విస్తరించడానికీ, సవరించడానికి పూనుకొనేందుకు ప్రోత్సహించింది. విస్తృతపరచిన నూతన పథకాన్ని గురించి వివరిస్తూ[1] శ్రీ మాస్సే ఇలా రాశారు.

"నా ప్రధమ లక్ష్యం, స్థానిక ప్రభుత్వాలకు బదిలి చేసే ఖర్చు పద్దుల ప్రధమ సమామ్నాయాన్ని ఎంచుకోవడంలో, భారత ప్రభుత్వ నియంత్రణకు అలవికాని వాటిని ఎంపికచేయడం, నిర్వహణ కష్టతరం కానటువంటి డబ్బు మొత్తాలను వాటికి పూర్తిగా అప్పగించడం, ఈ చర్య వాస్తవంగా ఉద్దేశించినదేనని విశ్వాసం కల్గించడంతో బాటు ముమ్ముందు మరిన్ని రంగాలకు సంబందించిన ఆర్థిక నిర్వహణాధికారాన్ని పూర్తిగా స్థానిక ప్రభుత్వాలకే బదిలీ చేయడానికి దీన్ని ప్రధమచర్యగా వినియోగించుకోవడం. సివిల్ అంచనాలను గమనించినప్పుడు, కొన్ని గ్రాంట్లను సంపూర్ణంగా లేదా కొంతభాగంగా బదిలీ చేయడానికి పూనుకోవటం, అనేక గ్రాంట్ల నుండి ప్రత్యేకాంశాలను ఎంపిక చేయడం కన్నా సులభతరంగానూ, సౌకర్యవంతంగానూ ఉంటుందని నాకు స్పష్టంగా తోస్తున్నది. ఈ పథకాన్ని స్వీకరించడం ద్వారా ..... అకౌంట్ల పద్ధతిలో ఎటువంటి మార్పు చేయవలసిన అవసరంలేదు. విభిన్న అవసరాల నిమిత్తం అనుమతిస్తున్న విభిన్న గ్రాంట్లలోని కొన్ని మొత్తాలను ప్రత్యేక పద్ధతిలో చూపించవలసి రావడం వరకే కొంత మార్పు అవసరమవుతుంది. ఈ సాధారణ నియమానికి ఒకే ఒక అపవాదు "చిల్లర" పద్దును గురించి ఉంటుంది. వాస్తవానికీ పద్దు అసంబద్ధమైన అనేక ఖర్చు పద్దుల సమీకరణ. వీటిల్లో నుంచి, స్థానికమైనవని హేతుబద్ధంగా వర్గీకరించడానికి అవకాశమున్నవాటిని స్థానిక ప్రభుత్వాలకు బదిలీ చేయడానికి అట్టిపెట్టవచ్చు. మిగతా వాటిని, మిగిలిన ప్రధాన పద్దుల్లో వేటిలోనైనా విలీనం చెయ్యవచ్చు. "చట్టం-న్యాయం" అనే పద్దుకు అనుబంధంగా ఉండే "జైళ్ళ" పద్దును బదిలీ చేయవలసిన అతి ప్రధాన పద్దుగా నేను విశ్వసిస్తున్నాను. ఈ మొత్తం పద్దును ఏకమొత్తంగా వర్గీకరించవచ్చు. "రిజిస్ట్రేషను", "తులాబానా" అనే ఖర్చు పద్దులు కూడా "చట్టం-న్యాయం" పద్దు క్రిందికే తేవచ్చు. "చట్టం-న్యాయం" అనే పద్దు క్రింద ప్రత్యేక రుసుమును వసూలు చేయడం ద్వారా ఈ ఖర్చులను భరించవచ్చు. "చట్టం-న్యాయం" పద్దు క్రింది ఆదాయాన్ని కూడా బదిలీ చేయడం ద్వారా, ఈ పద్దు క్రింద బదిలీ చేసిన ఖర్చులను భరించవచ్చు. "విద్యాబోధన" పద్దు క్రింది, 'చిల్లర' ఖర్చులను భరించడానికి "విద్యాబోధన" పద్దుకు జమ అయ్యే ఆదాయాలను బదిలీ చేయవచ్చు. ఆ తర్వాత వచ్చే "వైద్యసేవల"పద్దు పైన అయ్యే మొత్తం ఖర్చు. నిర్ణీతమైన "వైద్య వ్యవస్థలు - రసాయనిక పరీక్షకుల "ఖర్చులు మినహా, "స్టేషనరీ- ప్రింటింగు" పద్దు కయ్యే మొత్తం ఖర్చును కూడా చేపట్టవచ్చు. స్థానిక వనరుల

1. నూతన పథకాన్ని గురించి శ్రీ మాస్సె విజ్ఞప్తి మేరకు కల్నల్ ఆర్.స్టా చి, "ప్రభుత్వ వ్యయాల కొన్ని భాగాలపై నియంత్రణను స్థానిక ప్రభుత్వాలకు బదిలీ చేయడం"పై ఒక వివరణలో విపులీకరించారు. ఇదివరకు పేర్కొన్నది - పుటలు - 51-62

నుండి నిధులను సమకూర్చుకుంటూ వున్న, 'రైల్వే పోలీసు'తో సహా 'పోలీసు' వ్యవస్థ వ్యయాన్నంతటినీ బదిలీ చేయవచ్చు. దీనికిగాను 'పోలీసు' పద్దు క్రింద ఆదాయాన్ని కూడా బదిలీ చేయవచ్చు. వీటితోబాటు, భూమిశిస్తు, లైసెన్సు పన్నులు, ఆదాయపు పన్నుల వసూళ్ళ నిమిత్తం అయ్యే ఖర్చులను కూడా కొన్నింటిని రాష్ట్రాలకు బదిలీ చేయవచ్చు. ఈ వసూళ్ళు భవిష్యత్తులో కూడా కొనసాగుతూ ఉంటాయని నేను భావిస్తున్నాను. బదిలీ చేసే ఖర్చుల మొత్తాలను భరించడానికీ, పన్నుల వసూళ్ళకయ్యే ఖర్చులకు సంబంధించి వాటిలో కొంత భాగాన్ని రాష్ట్రాలకు కేటాయింపు నిధులుగా సమకూర్చడం అవసరం కాగలదు. భూమిశిస్తు వసూళ్ళకయ్యే ఖర్చు పద్దులో "సర్వే సెటిల్మెంటు" ఖర్చులను చేర్చలేదు. అది కదాచితుగా అయ్యే ఖర్చులే కాక, ఎప్పటికప్పుడు మారుతూ ఉండేవి. "గ్రామాధికార్లకు చెల్లించే అలవెన్సుల" ను మాత్రం ఇందులోనే చేర్చడమైనది.

* * * *

"ఆదాయ వనరుల్లో బదిలీ చేయవలసిన ప్రప్రథమ ప్రధాన పద్దు భూమిశిస్తులో కొంత భాగం. 1/16 లేదా రూపాయిలో ఒక్క అణాగా అది ఉండాలని నేను ప్రతిపాదిస్తున్నాను. బదిలీ చేసిన వసూలు ఖర్చులలో కూడా అదే నిష్పత్తి ఉండాలి.....

'ఆదాయ వనరుల్లో బదిలీ చేయవలసిన రెండవ పద్దు ఆదాయపు పన్ను లైసెన్సు పన్నుల్లో నాలుగోవంతు. ఈ పన్నులను పెంచాలని నేను భావిస్తున్నాను.[1]

"ఈ దిగువ పద్దుల క్రింద వసూలయ్యే రాబడులన్నింటినీ బదిలీ చెయ్యాలని నేను ప్రతిపాదిస్తున్నాను: (1) "చట్టం, న్యాయం (2)పోలీసు, (3)విద్య, (4)ఆర్థిక స్వభావం గల అంశాలు మినహా 'చిల్లర' పద్దు; (5) సేద్యపు నీటి ద్వారా వచ్చే ఆదాయాలు మినహా, ప్రజాపనుల నుంచి వచ్చే అన్నిరకాల రాబడులు. ప్రజాపనుల పద్దు క్రింద బదిలీ చేయడానికి ప్రతిపాదించిన ఖర్చు పద్దులు (1) రోడ్లు, (2) సివిల్ భవనాల మరమ్మత్తులు, (3) చిల్లర నిర్మాణాలు - కొత్తవీ - పాత వాటి మరమ్మత్తులు, (4) పరికరాలు- యంత్రాలు"

ఈ విధంగా విస్తరించిన ఈ పథకాన్ని గురించి విభిన్న దృక్పథాలతో క్షుణ్ణంగా చర్చించారు. జాగరూకులైన విమర్శకుల ఆమోదాన్ని పొందగలిగినప్పటికీ[2] సామ్రాజ్యవాదుల

1. ఆ విధంగా వాటాలను లెక్కకట్టడంలో శ్రీ మాస్సే ఇలా రాశారు రెండు శాతంగా ఆదాయపు పన్నును నిర్ధారించడమైనది. రెండువేల రూపాయలలోపు ఆదాయాలను మినహాయిస్తారు. నేను ప్రతిపాదించే లైసెన్సు పన్ను వర్తకపు పన్ను. ప్రస్తుత పరిమితుల్లో ప్రారంభమై, ఆదాయపు పన్నుతో సమానస్థాయికి పెరుగుతుంది.

2. సర్ స్టాఫోర్డ్ నార్తకోట్ ఇలా ప్రకటించారు. "భారత ఆర్థిక వ్యవస్థ సమగ్రత చిన్నాభిన్నం కాకుండా మనం శ్రద్ధ వహించవలసి ఉంటుంది. స్వేచ్ఛగా వృధాఖర్చులు జరక్కుండా నిరోధించడం కూడా అవసరమే. భారత ప్రతిష్ఠను మహోన్నత శిఖరాలకు చేర్చిన పద్ధతి ఒకటి మనకున్నది. అందువల్ల దాన్ని విచ్ఛిన్నం చేయడానికి నేను సుతరామూ అంగీకరించను. ఎటువంటి మార్పులనైనా ప్రవేశపెట్టేముందు జాగ్రత్తగా ఆలోచించి అడుగు వెయ్యాలని నా సూచన. అయినప్పటికీ శ్రీ మాస్సే సూచనలలోని ప్రధాన సిద్ధాంతాన్ని నేను అంగీకరిస్తున్నానని, పునరుద్ఘాటించదలచుకున్నాను." - హన్సార్డ్స్ పార్లమెంటరీ డిబేట్స్ - సంపుటి 191, ఏప్రిల్ 23, 1868.

దృష్టికి ఇది చాలా విస్తృతమైనదిగా కనిపించింది. వారిలోని ప్రముఖులిద్దరు, భారత వైస్రాయి లార్డ్ లారెన్స్, మద్రాసు గవర్నరు లార్డ్ నేపియర్ మెర్చిస్టవున్ ఈ పథకాన్ని తృణీకరించారు. వారి వ్యతిరేకత వల్ల పథకం అమలుకాలేదు.

అయితే, రోగగ్రస్తమైపోయిన సామ్రాజ్యవాద ఆర్థిక పద్ధతికి భారీ శస్త్ర చికిత్స చేయడానికి సామ్రాజ్యవాదులు గట్టిగా నిరాకరిస్తూ అడ్డుకున్న ఈ దశాబ్దకాలంలో, సామ్రాజ్యవాదుల దురదృష్టమేమో కాని ఆర్థిక వ్యవస్థ మాత్రం ఏమాత్రం పుంజుకోలేకపోయింది. పైగా శస్త్రచికిత్స జాప్యం అయినా కొద్దీ రోగం మరింత ముదరసాగింది. వరుసగా పన్నులను విధిస్తూ పోయినప్పటికీ, ఖర్చులను తగ్గించినప్పటికీ, ఈ ఆర్థిక వ్యవస్థను మెరుగుపరచడానికి ఇంగ్లాండు నుంచి ఒకరి తర్వాత ఒకరి చొప్పున ముగ్గురు ఆర్థిక నిపుణులు దిగుమతి అయినప్పటికీ, 1860-1870 మధ్య దశాబ్దకాలంలో కేవలం మూడు సంవత్సరాలే మిగులు చూపించగలిగారు. మరొకవైపు వరుసగా లోటుబడ్జెటుల వల్ల, దేశంలో ప్రభుత్వ ఆర్థిక వ్యవస్థను సక్రమంగా వ్యవస్థీకరించి పొదుపును అలవరచడానికి చేపట్టిన బడ్జెటు పద్ధతే విఫలమయ్యే ప్రమాదం ఏర్పడింది. పొదుపును అలవరచే సాధనంగా పనికిరావడం అలా వుంచి, విపరీతమైన కేంద్రీకరణ ఒత్తిడివల్ల బడ్జెటు విధానం కనీసం వ్యవస్థీకరించే సాధనంగా కూడా ఉపయోగపడలేదు. ఆర్థిక వ్యవస్థ అంతా అరాచకానికి నిలయమైపోయింది. బడ్జెటు అంచనాలను రూపొందించడంలో ఖచ్చితత్వాన్ని పాటించాలని ఎన్ని సర్క్యులర్లూ, ఆదేశాలూ జారీచేసినప్పటికీ, ఆర్థిక మంత్రుల ముందుకు వచ్చే బడ్జెటు అంచనాలు మొదట మిగులు అంచనాలతో ప్రత్యక్షమైనప్పటికీ, భారీ లోట్లతో అంతమవుతూ ఉండటం ఆర్థిక మంత్రులందరూ ఎదుర్కొన్న అసాధారణ అనుభవమైపోయింది. ఈ దిగువ పట్టికను చూస్తే అంచనాలకూ వాస్తవాలకూ ఉండే అంతరం ఎంత భారీగా ఉండేదో తెలుస్తుంది:

ప్రభుత్వ ఆర్థిక వ్యవస్థలో అసంబద్ధమైన ఏర్పాట్లు[1].

| సంవత్సరం | అంచనాలోటు మిగులు పౌన్లు | వాస్తవికలోటు మిగులు పౌన్లు |
|---|---|---|
| 1866-67 | -66,700 | - 2,307,700 |
| 1867-68 | 1,628,522 | - 923,720 |
| 1868-69 | 1,893,508 | - 2,542,861 |
| 1869-70 | 48,263 | - 1,650,000 (అంచనా) |

[1] హంటర్: డబ్ల్యూ - మేయో జీవితం. సంపుటి II పుటలు - 7-8

వాస్తవిక లోటుకు సంబంధించి ఇందులో ఇచ్చిన అంకెలు, భారత ప్రభుత్వ అఫిషియేటింగ్ కార్యదర్శి (ఆర్థిక శాఖ) శ్రీ చాప్‌మాన్ ఇచ్చిన అంకెలకు భిన్నంగా ఉన్నాయి. బొంబాయి ప్రభుత్వానికి ఆయన, లార్డ్ మేయో పథకాన్ని తెలియజేస్తూ 17-8-1870 నాడు రాసిన సర్క్యులర్ లేఖలో కొన్ని

పై పట్టికను పరిశీలించినట్లయితే, 1868-69 సవరించిన అంచనాల ప్రకారం రూపొందించిన 1868-9, 1869-70 అంచనాల ప్రకారం వరుసగా, 1,893,508 పౌన్ల మిగులుతోనూ, 48,263 పౌన్ల మిగులుతోనూ అంతం కావలసి ఉండగా - 1868-69 వాస్తవికమైన అంకెలను పరిశీలించినప్పుడు, మిగులుకు బదులు భారీ లోటు కానవచ్చినట్లు స్పష్టమవుతున్నది. ఈలోగా భారత వైస్-రాయ్‌గా నియమితుడైన లార్డ్ మేయో, ఈ ఫలితాల ప్రకారం తన బడ్జెటును తిరిగి రూపొందించుకున్నట్లయితే, మిగులుకు బదులు లోటుబడ్జెటును తిరిగి రూపొందించుకున్నట్లయితే, మిగులుకు బదులు లోటుబడ్జెటుగా అది రూపొందగలదన్న విశ్వాసానికి వచ్చారు. ఆర్థికపరమైన ఈ వింత పరిస్థితి వల్ల ఆయన బడ్జెటు అంచనాలన్నీ అయోమయంలో పడిపోయాయి. పరిస్థితిని పునర్వ్యవస్థీకరించడానికి ఆయన ఆర్థిక సంవత్సరం మధ్యలో, అసాధారణమైన రీతిలో పన్నులు పెంచి ఖర్చులు తగ్గించడానికి పూనుకున్నారు.

ఆయన చేపట్టిన చర్యలు సంక్షిప్తంగా ఇవి:

| | | పౌన్లు |
|---|---|---|
| *I.* | *అదనపు పన్నులు -* | |
| (1) | ఆదాయపు పన్నును 1 నుండి 2 ½ శాతానికి పెంచడం | 320,000 |
| (2) | ఉప్పు సుంకం (మద్రాసు-బొంబాయిల్లో) పెంచడం | 180,000 |
| | **మొత్తం** | **500,000** |
| *II.* | *ఖర్చులు తగ్గించడం-* | |
| (1) | విద్య | 350,000 |
| (2) | ప్రజా పనులు | 800,000 |
| | **మొత్తం** | **1,150,000** |

***లోటు అంచనా : 1,650,000***

క్లిష్టపరిస్థితి ఎంత ఘోరంగా తయారైందంటే, ఇన్ని చర్యలు తీసుకున్నప్పటికీ, ఆయన సాధించ గలిగిందల్లా తన బడ్జెటును 1,650,000 పౌన్ల అంచనా లోటుతో అంతమొందించుకో గలగడమే. ఆయన కెదురైన అనివార్యమైన పరిస్థితి అది. అయితే

---

అంకెలను పేర్కొన్నారు. శ్రీ చాప్ మన్ ప్రకారం (వాస్తవ) లోటు అంకెలు ఈ దిగువ విధంగా ఉన్నాయి:-

| | | | |
|---|---|---|---|
| 1866-67లో | వాస్తవ లోటు | 2,517,491 | పౌన్లు |
| 1867-68లో | " | 1,007,695 | " |
| 1868-69 లో | " | 2,774,031 | " |

స్థానిక ప్రభుత్వాల ఆర్థికాధికారాల విస్తరణను సంబంధించిన దస్తావేజులు మొ., పుట. 243, పైన పేర్కొన్న సర్క్యులర్ లేఖ నిమిత్తం)

ఆయన ఊహించని విధంగా కొంత ధనం వచ్చి చేరడంతో, అబ్సీనియన్ యుద్ధంలో సరఫరాలకై కేటాయించిన వాటి విలువలు, భారీ బకాయి పద్దుల చెల్లింపులూ వంటివాటి వల్ల, తన భారీ లోటు బడ్జెటును చివరికి స్వల్పమైన మిగులుతో ముగించుకోగలిగారు. తన చర్యల వల్ల ఒనగూరిన ఫలితాల పట్ల ఉప్పొంగిపోయిన లార్డ్ మేయో, సామ్రాజ్యవాద ఆర్థిక పద్ధతిలోనే ఏదో కుళ్ళు కంపు కొడుతున్న లోపం వున్నదని విశ్వసించడం ప్రారంభించాడు. దాన్ని అంతమొందించడానికి ఇష్టపడకపోయినప్పటికీ, సమన్వయ పథకం ద్వారా నాంది పలికిన మాదిరిగా రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థల పథకాన్ని ప్రారంభించడం ద్వారా సవరించాలన్న నిర్ణయానికి ఆయన వచ్చారు. ఈ అధ్యయనపు రెండవ భాగంలో దాని పురోగతిని పరిశీలిద్దాం.

□□

## రెండో భాగం

# రాష్ట్ర విత్తం - దాని అభివృద్ధి

## అధ్యాయం - IV

## కేటాయింపుల ద్వారా బడ్జెట్
## 1871-72 నుంచి 1876-77

రాష్ట్ర బడ్జెట్ పథకం రూపొందించటానికి సంబంధించిన మౌలికాంశాలను ఈ అధ్యయనంలో పూర్వమే వివరించటం జరిగింది. ఇప్పుడు ఈ పథకనిర్మాణం ప్రారంభంలో ఏ విధంగా ఉందో, కాలానుగుణంగా ఏయే మార్పులకు లోనైందో పరిశీలిద్దాం. లార్డ్ మేయో ఖచ్చితమైన అంతఃప్రేరణతో, ఆర్థిక లోట్లూ, ఆ తర్వాత పరిణామాలూ కేంద్రం అసమర్థత మూలంగాను రాష్ట్ర ప్రభుత్వ బాధ్యతారాహిత్యం వల్ల వచ్చాయని గుర్తించి, రాష్ట్ర బడ్జెటులను ఆవిష్కరించడమే దీనికి ఏకైక పరిష్కార మార్గమనే నిర్ణయానికి వచ్చాడు. అయితే ఈ పరిస్థితి ఇంకా కేంద్రం అధికారం ప్రాబల్యం కిందనే ఉందన్న విషయం జ్ఞప్తికి తెచ్చుకోవాల్సి ఉంది. వివిధ బాధ్యతలను వహించే ప్రతి ఒక్కరు ఈ పరిస్థితిని ఏదో ఒక మార్గం ద్వారా చక్కబరచాలని ప్రయత్నించారు. ఆ మార్పుకోసం ఎంతో ఆతురతతో ఎదురుచూచారు. కేంద్ర నియంత్రణను తట్టుకొని, మార్పు తేవడానికి ప్రయత్నించినవారు మాత్రం కొద్దిమందే. మేయోకు సామ్రాజ్యవాద ధోరణులు లేవని కాదు. పరిస్థితుల మూలంగా, వాతావరణ అనిశ్చితత్వం మూలంగా, ఆనాటి గందరగోళ పరిస్థితుల ఒత్తిడివల్లా, వాటిని అధిగమించగల్గాడు. కొంత నిదానంగానే అయినప్పటికీ రాష్ట్రబడ్జెట్ నిర్మాణ విషయంలో జాగ్రత్తగా ఆలోచించి, ఆయన చర్యలు తీసుకున్నాడు.

వాస్తవానికి 1871-2 ఆర్థిక సంవత్సరంలో ప్రారంభమైన పథకానికి, మొదట భారత ప్రభుత్వ హోంశాఖ రహస్య సర్క్యులర్ 21-2-1870లోనే సూచించింది. తొలగింపు (re-trenchment) విధాన విస్తరణ కోసం మొదట్లో ఇచ్చిన రోడ్ గ్రాంటు 1869-70లో 1,236,00 పౌన్లనుంచీ సంవత్సరాంతానికి 1,021,178 పౌన్లకు తగ్గించటం జరిగింది. 1870-71కి 1,000,000 పౌన్లకు అంచనా వేసిన మొత్తం చివరకు 784,839 పౌన్లకు స్థిరపడింది. ఇతరత్రా అభివృద్ధుల కోసం 29,110 అదనపు గ్రాంటు మంజూరు చెయ్యటం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వాలకు ఇచ్చిన సర్క్యులర్ మూలంగా, 'రోడ్లు, రవాణాలు, ప్రసారాల కోసం కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన గ్రాంటు విషయంలో ఏర్పడ్డ తగ్గుదలను అర్థం చేసుకుంటే,

ఇది ప్రస్తుత ఆర్థిక ఒత్తిడి మూలంగా తాత్కాలికంగా వచ్చిన తగ్గింపు కాదనీ, ఇది ముందుగానే చేసుకున్న ఒడంబడిక వల్లనే వచ్చిందనీ తెలుస్తున్నది. తాత్కాలిక పరిశీలనలతో స్వతంత్రించి చేసింది కాదు. భావి సంవత్సరాల్లో ఈ పనులకోసం ప్రత్యేకించిన గ్రాంటులను తగ్గించటం జరుగుతుందేమో కాని పెంచడం జరగకపోవచ్చు. అందుచేత, స్థానిక వనరుల నుంచి, నిధులను (funds) ఖర్చుపెట్టి, రాష్ట్రంలోను, జిల్లాల్లోను, రోడ్లను వెయ్యాలి. ముఖ్యంగా రోజువారి అవసరాలకు కావాల్సిన కొత్త రహదారులను నిర్మించడమూ, ఎంత మాత్రం కాలయాపన లేకుండా జరిగేలా అత్యవసర విషయంగా భావించాల్సి ఉంది.

భారతదేశంలో ఆర్థిక కార్యనిర్వహణాధికారుల ఉద్దేశం, మొత్తం పునర్నిర్మాణ కాలంలో స్థానిక అవసరాలకు, స్థానిక వనరులనుంచే ఖర్చు పెట్టాలని. అయితే, ఈ దృక్పథం ఆనాటికే విద్యావిషయక చర్చలను దాటిందన్న విషయం స్పష్టం. సర్క్యులర్‌ను బట్టి భవిష్యత్తులో గవర్నర్ జనరల్ ఇన్ కౌన్సిల్, ఈ సిద్ధాంతానికి పూర్తి ఫలితం ఉండాలని నిర్ణయించినట్లు తేలింది. అర్థం అయినంతవరకూ ఈ సర్క్యులర్‌ను బట్టి స్థానిక ప్రభుత్వాలు చాలామటుకు భారతప్రభుత్వ భావాలను అంత కచ్చితంగానూ అనుసరిస్తూ, స్థానిక వనరులను అభివృద్ధి చేయటం ప్రారంభించాయి. బొంబాయి ప్రెసిడెన్సీలో భూమిపై ఆదాయ సెస్సును 6 1/4 శాతం విధించగా, అందులో 2/3 వంతు రోడ్లకు, ఇతర ప్రజో పయోగ కార్యక్రమాలకు వినియోగించటం జరిగింది. మద్రాసు ప్రభుత్వం 1866 నాటి పాత చట్టం మూలంగా సంవత్సరానికి రూపాయకు 1/2 అణా చొప్పున అంటే 31/8 శాతం జిల్లాల్లోని రోడ్లకుపయోగించారు. దానికి భూమిశిస్తును కేటాయించటం జరిగింది. మద్రాసు ప్రెసిడెన్సీని అనుసరించాలన్న ఉద్దేశాన్ని బెంగాల్ ప్రభుత్వం ప్రకటించింది. ఈ స్థానిక ప్రభుత్వాలు, వాయువ్యరాష్ట్రాలు, పంజాబు, అయోధ్య, మధ్య పరగణాలవంటి రాష్ట్రాలన్నీ ఈ సర్క్యులర్‌ను అనుసరించి భూమిశిస్తును, రోడ్లపై సెస్సులకోసం 5 శాతం పెంచటానికి నిర్ణయించాయి. రాష్ట్ర ప్రభుత్వాలు చాలినంత స్థానిక శిస్తు చేకూర్చుకున్నట్లైతే, కేంద్ర ఖజానా నుంచీ రోడ్లకోసం గ్రాంట్లను తీసుకొనే అవసరం తప్పుతుందన్నదే ఈ ప్రయత్నం ప్రధాన లక్ష్యం.

స్థానిక ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాల ఛార్జీలను, స్థానిక వనరులనుంచి వచ్చిన ఆదాయం నుంచి ఖర్చు పెట్టే విధంగా ఈ సర్క్యులర్ రాష్ట్ర బడ్జెట్‌లో చాలా చిన్న పథకాన్ని ఊహించింది. ఇది ఆచరణలోకి రాకపూర్వమే భారత ప్రభుత్వం ఆర్థిక ఒడుదుడుకులకు లోనై పెద్ద ఎత్తున సహాయం అవసరమైంది. అప్పటికే పరిస్థితి బాగులేనందున, నల్లమందు శిస్తు సుస్థిరత విషయంలో నమ్మకం లేకపోయింది. వ్యయంలో కొంత భాగం తగ్గింపు జరిగింది. ప్రభుత్వ రుణానికి వడ్డీ విపరీతంగా పెరిగింది. భారత ప్రభుత్వం ఈ విపరీత పరిస్థితుల్లో ఆదాయ పన్నును తగ్గించి, సంపన్న వర్గాల వ్యతిరేకతకు కొంత ఊరట (relief)ను కల్పించింది. 1,000,000 పౌన్ల అదనపు లోటును పూడ్చటానికి మార్గాలను వెతకడంలో ఆదాయ పన్ను తగ్గుదల ప్రధాన కారణం. భారత ప్రభుత్వం ఇంకో రహస్య సర్క్యులర్‌ను 1870 ఆగస్టు 17వ తేదీన జారీచేసింది. ఇంతకన్నా విస్తృత పరిధిలో రాష్ట్ర

బడ్జెటులో మార్పు తీసుకురావటం జరిగింది. సర్క్యులర్ ఈ విధంగా ఉంది. "ఆదాయపన్ను తగ్గించాలంటే, ప్రభుత్వ విధానాలు ఇంకో రకంగా జరగాలి .... ప్రధానంగా .... స్థానిక ప్రభుత్వాల ద్వారా ప్రతి రాష్ట్రానికి అనుకూల మయ్యే పన్ను విధానాలను అనుసరించటం ప్రధానం. ఇవి ప్రజలకు తక్కువ భారాన్ని కల్గించేవిగా ఉండాలి."

స్థానిక ప్రభుత్వాలపై భారం మోపే విధానంలో స్థానిక పరిధికి పరిమితమైన కొన్ని శాఖల ఖర్చులను వాటికి నికర గ్రాంటు ద్వారా సమకూర్చడం. 1870-1లో ఈ నికరగ్రాంటును ఒక మిలియను స్టెర్లింగ్ తగ్గించడం జరిగింది.[1] ఈ మొత్తాన్ని రాష్ట్రాలన్నింటా మధ్య పంచాలి. మొత్తం నికర గ్రాంటులో ఆయా రాష్ట్రాలకు కేటాయించే నికరగ్రాంటు దామాషా ప్రకారం అన్ని రాష్ట్రాలకూ ఈ మొత్తాలను పంపిణీ చెయ్యాలని ప్రతిపాదించారు. తమ తమ తొలగింపుకోటాలను పునఃపంపిణీ మూలంగా గాని, తొలగింపుల ద్వారా గాని, పన్నుల విధింపు ద్వారా గాని సర్దుబాటు చేసుకొనే స్వేచ్ఛను ఆయా రాష్ట్రాలకే వదిలిపెట్టడమైంది.

రాష్ట్ర ప్రభుత్వాలన్నీ సర్క్యులర్‌లోని పథకాన్ని ఆమోదించిన తర్వాత 1871-2 ఆర్థిక సంవత్సరంలో అమల్లోకి వస్తాయన్న విషయాన్ని 14-12-1870 ఆమోదించిన ప్రఖ్యాత ఆర్థిక తీర్మానం ద్వారా ప్రకటించారు.

ఈ తీర్మానంలో రాష్ట్ర బడ్జెట్‌లకు సంబంధించిన నిర్మాణాన్ని విశ్లేషిద్దాం. ముందుగా రాష్ట్ర బడ్జెట్‌ల వ్యయాన్ని దృష్టిలో పెట్టుకొని, ఈ కింది కేంద్ర సర్వీసుల కయ్యే ఛార్జీలను ఈ విధంగా పొందుపరచడం జరిగింది.

**1. *జైళ్లు:**

1. నికర గ్రాంటు అంటే, సర్వీసుల కయ్యే మొత్తం వ్యయం నుంచి, ఆ సర్వీసుల ద్వారా లభించిన ఆదాయాన్ని మినహాయించగా తేలే నికరమొత్తం.
2. రిజిస్ట్రేషను
3. పోలీసు
4. వైద్య సర్వీసు (వైద్య సంస్థలకు (establishments)కు మినహా)

* తీర్మానంలోని అపెండిక్స్ 'బి'లో ఇంపీరియల్ ప్రభుత్వ ఆదాయం నుంచి ప్రత్యేక నిధులను సమకూర్చవలసిన కొన్ని పనులను వివరించే ఒక అనుసూచికను చేర్చారు. ఆ పనుల క్రింద వివరించిన శాఖలకు భవనాలను నిర్మించడం కార్యాలయాల ఏర్పాటుకు సంబంధించిన పనులవి.
1. నల్లమందు (కలకత్తాలోని రెవెన్యూ బోర్డు కార్యాలయం మినహా). 2. నాణేల తయారీ మరియు కొన్సీ నోట్లు. 3. తపాలా కార్యాలయాలు. 4. తంతి. 5. కేంద్ర ప్రభుత్వ ఆఫీసులు. 6. వైస్‌రాయ్ గారి నివాస భవనాలు. 7. ఇంపీరియల్ మ్యూజియం. 8. స్టాంపు. సెక్రటరీ ఆఫీసు, కలకత్తా. 9. ట్రెజరీ భవనాలు. 10. బిషప్ భవనం. 11. గోదావరీ పనులు. 12. కరాచీ ఓడరేవు అభివృద్ధి ప్రస్తుతానికి ఇంపీరియల్ ప్రభుత్వానికి కేటాయించినది. ఇంతవరకు 'మిలిటరీ పనుల' నుంచి ఇచ్చినటువంటి మిలిటరీ రోడ్లు

5. ప్రింటింగ్
6. రోడ్లు
7. ఇతరత్రా - ప్రజాభివృద్ధి కార్యక్రమాలు.
8. పౌర భవనాలు

రాష్ట్రాల బడ్జెటు కేటాయింపుల్లో పేర్కొన్న పైన వివరించిన ఖర్చులకు గాను కేంద్ర ప్రభుత్వం వాటికి, ఇంపీరియల్ ఖజానా నుంచి కేటాయించిన మొత్తాలను, వాటికి అప్పగించిన సర్వీసుల ద్వారా వచ్చిన రాబడులను రాష్ట్రాలకే అప్పగించి సమతౌల్యాన్ని సాధించడమైనది.

స్థానిక ప్రభుత్వాలకు కేటాయించిన, అప్పగించిన మొత్తాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి:-

"సర్వీసుల కోసం రాష్ట్ర ప్రభుత్వాలకు ఇచ్చిన కేటాయింపులు, ఆర్థికపరమైన తీర్మానం, సంఖ్య 3334, తేదీ 14, డిసెంబరు, 1870 ననుసరించి.

## "వివిధ సర్వీసులకు కేంద్ర ప్రభుత్వ కేటాయింపులు"

| రాష్ట్రబడ్జెట్ లోపొందు పరచిన సర్వీసులు | అయోధ్య రాష్ట్రాలు | మధ్య పరగణాలు | బర్మా | బెంగాలు మొత్తం | వాయవ్య | పంజాబ్ | మద్రాసు | బొంబాయి | మొత్తం |
|---|---|---|---|---|---|---|---|---|---|
| జైళ్ళు | 26,922 | 27,881 | 32,777 | 218,210 | 88,394 | 58,204 | 91983 | 73,440 | 617,811 |
| రిజిస్ట్రేషన్ | .... | 3,509 | ... | 36,609 | 20,129 | 11,623 | 22,970 | 25,372 | 120,212 |
| పోలీసు | 103,269 | 130,607 | 139,253 | 555,757 | 348,135 | 289,950 | 350,730 | 388,703 | 2,306,409 |
| విద్య | 26,056 | 27,864 | 10,998 | 234,385 | 103,528 | 64,909 | 90,052 | 118,271 | 676,063 |
| వైద్య సర్వీసులు (వైద్య సంస్థలు మినహా) | 5,049 | 11,770 | 6,460 | 89,713 | 27,607 | 24,935 | 61,696 | 74,852 | 302,532 |
| ప్రింటింగ్ | 7,609 | 3,640 | 3,000 | 417,32 | 25,302 | 14,106 | 25,840 | 27,050 | 148,279 |
| రోడ్లు, ఇతరత్రా ప్రభుత్వఅభివృద్ధి కార్యక్రమాలు | 32,900 | 63,403 | 63,000 | 157,800 | 82,636 | 84,200 | 123,880 | 121,900 | 729,819 |
| పౌరభవనాలు | 20,090 | 14,406 | 23,959 | 111,370 | 63,341 | 39,710 | 58,506 | 107,500 | 438,882 |
| ప్రభుత్వ సంబంద సంస్థలు | 13,777 | 20,230 | 22,635 | 69,984 | 37,954 | 32,217 | 47,421 | 59,644 | 303,862 |
| సాధనాలు, ప్లాంట్లు | 1,060 | 1,556 | 1,741 | 5,383 | 2,920 | 2,478 | 3,648 | 4,588 | 23,374 |
| మొత్తం | 237,182 | 304,866 | 303,923 | 1,520,943 | 799,946 | 622,332 | 876,726 | 1,001,320 | 5,667,243 |

సర్వీసుల అంచనా

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| జైళ్ళు | 1,575 | 6,000 | 9,420 | 110,385 | 11,154 | ... | 7,300 | 664 | 146498 |
| రిజిస్ట్రేషన్ | ... | 5,500 | ... | 40,000 | 35,030 | 20,694 | 34,000 | 30,141 | 165,356 |
| పోలీస్ | 10,586 | 12,520 | 18,671 | 70,363 | 51,730 | 41,724 | 32,350 | 14,000 | 251,944 |
| విద్య | 1,482 | ... | 500 | 42,012 | 11,050 | 5,000 | 6,900 | 10,480 | 77,424 |
| ప్రింటింగ్ | 1,080 | ... | ... | 2,000 | 2,160 | .. | 1,260 | ... | 6,500 |
| మొత్తం | 14,723 | 24,020 | 28,591 | 264,760 | 111,124 | 67,418 | 81,810 | 55,285 | 6,47,731 |
| నికర అప్పగింత మొత్తం | 222,459 | 280,846 | 275,332 | 1,256,183 | 688,822 | 554,914 | 794,916 | 946,040 | 5,019,512 |

ఆదాయపు పన్నును తగ్గించడం కారణంగా సంభవించిన లోటును భర్తీ చేసుకోవడానికి భారతప్రభుత్వం రాష్ట్రాల వనరుల నుంచి తొలగింపుల ద్వారా ఆదా చెసుకొని రాబట్టుకోవడానికి కేంద్రం ప్రయత్నించి ఉండకపోయినట్లయితే, సంస్థాగత సేవల నిర్వహణ నిమిత్తం అయ్యే ఖర్చులను భరించడానికి రాష్ట్రాలకు ఇవి సంపూర్ణ కేటాయింపులు అయి వుండేవి. మొదట్లో 1,00,00,00 పౌండ్లుగా నిర్ణయించుకున్న 'ఆదా' మొత్తాన్ని, 35,00,00 పౌండ్లుగా తగ్గించారు. దీనిని ఆయా రాష్ట్రాలకు రేట్ల ననుసరించి విభజించారు. ఈ తొలగింపులను లెక్కలోనికి తీసుకొని రాష్ట్రాలకు శాశ్వతంగా చేసిన కేటాయింపులు ఈ దిగువ విధంగా ఉన్నాయి:-

| రాష్ట్రాలు | తరవాతి అప్పగింతలు | తగ్గింపు నిష్పత్తి | శాశ్వత అప్పగింతలు |
|---|---|---|---|
| అవధ్ | 222,459 | 15,511 | 206,948 |
| సెంట్రల్ ప్రావిన్స్ | 280,846 | 19,583 | 261,263 |
| బర్మా | 275,332 | 19,199 | 275,332 |
| బెంగాల్ | 1,256,183 | 87,591 | 1,168,592 |
| పశ్చిమోత్తర రాష్ట్రం | 688,822 | 48,030 | 640,792 |
| పంజాబ్ | 554,914 | 38,693 | 516,221 |
| మద్రాసు | 794,916 | 55,428 | 739,488 |
| బొంబాయి | 946,040 | 65,965 | 880,075 |
| మొత్తం | 5,019,512 | 350,000 | 4,688,711 |

*రూపాయలోకి మార్చడానికి, 1 పౌ 10/-రూ.లతో సమానం.*

ఈ పథకం అమల్లోకి వచ్చేందుకు నిర్ణయించిన సమయానికి భారత ప్రభుత్వం, రాష్ట్ర బడ్జెటుల్లో ఈ దిగువ పేర్కొన్న అదనపు సర్వీసులకు కేటాయించింది. చిన్న చిన్న

నిర్మాణాల ఛార్జీలు, పౌర శాఖలోని భవనాల రిపేర్లు, వాటాలో కొన్ని మినహాయింపు లున్నాయి. బెంగాల్లోని నల్లమందు శాఖ, బెంగాల్ కింది రాష్ట్రాల్లో ఉప్పుశాఖ, వైద్య సర్వీసులు. వీటిలో

(1) ప్రెసిడెన్సీ పట్టణాల్లో వైద్య కళాశాలల సెంట్రల్ జైళ్ళ అధికార్ల వేతనాలు, పిచ్చాసుపత్రుల అధికార్ల వేతనాలు;

(2) మఫసల్లో ఉన్న పిచ్చాసుపత్రులు, కళాశాలలు, సెంట్రల్ జైళ్ళలో వైద్యనిమిత్తం అయ్యే ఖర్చులకు వైద్య అధికార్ల అదనపు అలవెన్సులు, జైళ్ళ నిర్వహణల నిమిత్తం వైద్య అధికార్ల కిచ్చే అదనపు అలవెన్సులు.

(3) ఉప-సహాయక సర్జన్లకు, జిల్లాలు లేదా సడ్డర్ స్టేషన్లలోని సివిల్ మెడికల్ ఉద్యోగాల్లో పనిచేసే సిబ్బందికి, ఇతర అధీన వైద్య సిబ్బంది వేతనాలు. వీటికి తోడు భారత ప్రభుత్వం కలకత్తా విశ్వ విద్యాలయానికి, కేంద్ర రాష్ట్ర బడ్జెటు నుంచి ఈ బదిలీలతో పాటే మినహాయించింది.[2]

అధికారిక పోస్టేజి ఛార్జీలను సవరించటాన్ని[3] బెంగాల్ పోలీస్[4] సర్వీసుల వ్యయాన్ని లెక్కలోకి తీసుకోగా, పైన వివరించిన సర్వీసులను పెంచడం, మినహాయించడం మూలంగాను - రాష్ట్ర ప్రభుత్వాలకు 1871 - 2 కేంద్ర ప్రభుత్వం కేటాయింపులను మరింతగా మార్పులు చేయడం జరిగింది.

దీని మూలంగా ఎలాంటి మార్పులు వచ్చాయనే విషయాన్ని తరువాయి పేజీలో చూపించడమైంది.

1871-72 ఆర్థిక సంవత్సరానికి ఈ కేటాయింపులే కాక, స్థానిక ప్రభుత్వాలకు 1870-1 ప్రత్యేక విరాళం 200,000 పౌనులు ఇవ్వటం జరిగింది. 'తమ తమ ప్రణాళికలను విజయవంతం చెయ్యడానికి, తమ పనిని చక్కగా నిర్వహించడానికి' ఈ ఏర్పాటు చేసింది. ఈ సంఖ్యలను పూర్ణానికి సరిచేసి చూసినప్పుడు విభిన్న రాష్ట్ర ప్రభుత్వాలు తమ కందుబాట్లలో నున్న వనరులను 1871-2 బడ్జెట్ల ప్రకారం ఈ దిగువ విధంగా తమ తమ బడ్జెటులో పొందుపరచిన పద్దులకు ఖర్చు చేయడానికి వీలుపడింది:-

---

1. ఆర్థికశాఖ తీర్మానం నెం. 1659 తేది. 1871 మార్చి 20
2. భారత ప్రభుత్వ కార్యదర్శికి లేఖ. ఆర్థిక శాఖ. నెం. 1683, తేది. 21-3-1871.
3. ఆర్థిక శాఖ తీర్మానం సంఖ్య 1660 20-3 1871- ఆధారంగా
4. - పై పట్టికలో 'భారతదేశం' ఎదురుగా ఉన్న పద్దులో కలకత్తా విశ్వవిద్యాలయం. రాష్ట్ర సర్వీసులు. (ప్రభుత్వ కార్యక్రమాలు చేరవు) కూర్గులో. అజ్మీరు. ఇతర జిల్లాలు - భారత ప్రభుత్వంలో ఉన్నవి - 1871-72 సర్ రిచర్డ్ టెంపిల్స్ అధికార వివరణ

## కేంద్ర కేటాయింపులు 1871-72 [1]

| | అవధ్ | సి.పి. | బర్మా | బెంగాల్ | పశ్చిమ | పంజాబ్ బెంగాల్ | మద్రాసు | బొంబాయి | మొత్తం |
|---|---|---|---|---|---|---|---|---|---|
| | £ | £ | £ | £ | £ | £ | £ | £ | £ |
| 14-12-1870 తీర్మానం ప్రకారం కేటాయింపులు | 1,69,335 | 205,271 | 192,488 | 1,176,406 | 613,095 | 463,727 | 643,271 | 707,693 | 4,171,306 |
| **చేర్చండి —** | | | | | | | | | |
| అధికారిక పోస్టేజి | 1,551 | 5,093 | ... | 4,893 | 10,840 | 8,031 | 4,163 | 4,311 | 38,882 |
| వైద్య సర్వీసుల నుంచి బదిలీలు | 2,139 | 1,767 | 745 | 6,649 | 5,624 | 2,828 | 7,597 | 8,500 | 35,849 |
| చిన్న నిర్మాణాలు, పౌర భవనాల మరమ్మత్తులు | 699 | 1,778 | 420 | 6,508 | 2,555 | 1,908 | 1,050 | 4,050 | 18,968 |
| ఇతర పద్దులు | ... | ... | ... | 7,866 | 1,485 | ... | ... | 4,600 | 13,753 |
| | | | | | 633,599 | | | | 4,278,758 |
| **తగ్గించండి —** | | | | | | | | | |
| ఆబ్మీరు ఛార్జీలను భారత ప్రభుత్వ ఛార్జీల నుంచి | ... | ... | ... | ... | 28,714 | ... | ... | ... | 28,714 |
| మొత్తం | 173,744 | 213,909 | 193,653 | 1,202,124 | 604,885 | 476,494 | 656,081 | 729,154 | 4,250,044 |
| **తగ్గించండి —** | | | | | | | | | |
| 1870-71 బడ్జెటుకు సంబంధించిన సీట్లు | 14,723 | 24,020 | 28,591 | 260,578 | 109,932 | 67,418 | 81,810 | 55,285 | 642,417 |
| పౌరశాఖ ఛార్జీలు | 159,021 | 189,889 | 165,062 | 941,546 | 494,893 | 409,076 | 574,271 | 673,869 | 3,607,627 |
| **చేర్చండి** 14-12-1870 ప్రభుత్వ పనులకు సంబంధించిన గ్రాంట్లు ... | | | | | | | | | |
| రోడ్లు, ఇతరత్రా ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు | 32,900 | 63,403 | 63,100 | 157,800 | 82,636 | 84,200 | 23,880 | 121,900 | 729,819 |
| ప్రభుత్వ కార్యక్రమాల ఎస్టాబ్లిష్‌మెంట్లు | 20,090 | 14,406 | 23,959 | 111,370 | 63,341 | 39,710 | 58,506 | 107,500 | 438,882 |
| పౌర భవనాలు | 13,777 | 20,230 | 22,635 | 69,984 | 37,954 | 32,217 | 47,421 | 49,644 | 303,862 |
| సాధనాలు - ప్లాంట్లు | 1,060 | 1,556 | 1,741 | 5,383 | 2,920 | 2,478 | 3,648 | 4,588 | 23,374 |
| ప్రభుత్వ పనుల మొత్తం | 67,827 | 99,595 | 111,435 | 344,537 | 186,851 | 158,605 | 233,455 | 293,632 | 1,495,937 |
| మొత్తం | 226,848 | 289,484 | 276,497 | 1,286,083 | 681,744 | 567,681 | 807,726 | 967,501 | 5,103,564 |
| **తగ్గించండి —** | | | | | | | | | |
| నిష్పత్తి £ 350,000 | 15,557 | 19,853 | ... | 88,199 | 46,753 | 38,931 | 55,394 | 66,351 | 331,038 |
| సవరించిన శాశ్వత కేటాయింపులు | 211,291 | 269,631 | 276,497 | 1,197,884 | 634,991 | 528,750 | 752,332 | 901,150 | 4,772,526 |
| లెక్క పూర్ణ సంఖ్యలు | 211,300 | 269,600 | 276,500 | 1,197,900 | 635,000 | 528,800 | 752,300 | 901,200 | 4,772,600 |
| [2]చేర్చండి - భారతదేశం | ... | ... | ... | ... | ... | ... | ... | | 26,700 |
| | | | | | | | | మొత్తం | 4,799,300 |

1. ఆర్థిక శాఖ తీర్మానం సంఖ్య 1660 20-3-1871 ఆధారంగా
2. పై పట్టికలో 'భారతదేశం'కు ఎదురుగా ఉన్న పద్దులో కలకత్తా విశ్వవిద్యాలయం, రాష్ట్ర సర్వీసులు (ప్రభుత్వ కార్యక్రమాలు చేరవు) కూర్గులో, ఆబ్మీరు, ఇతర జిల్లాలు - భారత ప్రభుత్వంలో ఉన్నవి - 1871-72 సర్ రిచర్డ్ టెంపిల్స్ అధికార వివరణ.

బడ్జెట్ల ప్రకారం కేటాయించిన వనరులు

| రాష్ట్ర బడ్జెట్ | కేంద్ర ప్రభుత్వం వదులుకున్న | కేంద్ర ఖజానా మొత్తాలు నుంచి | మొత్తం కేటాయింపులు |
|---|---|---|---|
| | పౌ | పౌ | పౌ |
| అవధ్ | 14,700 | 211,300 | 226,000 |
| సెంట్రల్ ప్రావిన్సులు | 24,000 | 269,600 | 293,000 |
| బర్మా | 28,600 | 276,500 | 305,100 |
| బెంగాల్ | 264,800 | 1,197,900 | 1,462,700 |
| పశ్చిమోత్తర రాష్ట్రాలు | 110,000 | 635,000 | 745,000 |
| పంజాబ్ | 67,400 | 528,800 | 596,200 |
| మద్రాసు | 81,890 | 752,300 | 834,100 |
| బొంబాయి | 55,300 | 901,200 | 956,500 |

రాష్ట్ర బడ్జెటుల నిర్మాణాన్ని విశ్లేషించిన అనంతరం, అందులోని రాబడులను, ఖర్చులను పరిగణనకు తీసుకొన్న తర్వాత ఇక మనం 1870-1లో రూపొందిన నిర్మాణ ప్రత్యేకతను పరిశీలిద్దాం. పైన ప్రస్తావించిన ప్రశ్నను పరిశీలించడంలో, రాష్ట్రాల బడ్జెటులను రూపొందించిన వారికి ఎదురైన సమస్యలేమిటో అవి ఎట్లా పరిష్కృతమయ్యాయో తెలుసుకోడం అంతటి ప్రత్యక్ష మార్గం మరొకటి లేదు. బడ్జెట్ తయారీలో ఏర్పడ్డ సందిగ్ధతను గూర్చిన మనకు తెలిసిన చారిత్రక పరిజ్ఞానాన్ని బట్టి చూస్తే రాష్ట్ర బడ్జెట్లలో ఏ యే వ్యయపద్దులు చేర్చాలి అనేది ఆనాటికి అంత ప్రధాన సమస్య కాదు. దీన్ని పరిష్కరించేందుకు ముందే, కేంద్ర బడ్జెట్‌లోని ఛార్జీల్లో పూర్తిగా స్థానిక పరమైనవి ఉన్నాయి. కేంద్ర బడ్జెటులో కేటాయింపులు అందరికీ అసంతృప్తి కల్గించాయి. ఈ ఛార్జీలను గురించి ఏమీ తెలియకుండానే కేంద్రం, ప్రజాధనం వృధా కాకుండా పరిరక్షించే విషయంలో ప్రత్యక్ష సంబంధంలేని ఒక శాఖాధికారి, అశ్రద్ధగా ఆమోదించిన ఏదో ఒక అనవసరపు ఛార్జిని, లేదా మరీ జాగ్రత్తగా, లోభత్వంతో వ్యవహరించి గానీ, ప్రజాధనం సమకూర్చుకునే ఆదాయం దృష్ట్యా మాత్రమే నిర్ణయమైన లోభత్వం వల్ల గానీ మంజూరీని నిరాకరించి, విజ్ఞతతో, లాభదాయకమైన వ్యయాన్ని నిరోధించిన పద్ధను ఆమోదించవలసిన పరిస్థితి వచ్చేది. ఏ పద్ధతిని అనుసరించినప్పటికీ తుంటరితనానికి అవకాశం ఉంటుంది కనుక, ఏ అంశాల విషయంలో నైతే కేంద్ర ప్రభుత్వానికి బొత్తిగా పరిజ్ఞానం ఉండదో, ఫలితంగా నియంత్రించే అవకాశం ఉండదో, ఆ అంశాలనన్నింటినీ ప్రాదేశిక ప్రభుత్వాల ప్రత్యక్ష నియంత్రణా నిర్వహణ బాధ్యతలకు బదిలీ చెయ్యాలని సర్వత్రా అంగీకృతమైనది. సమస్యకు సంబంధించిన ఒక పక్షాన్ని ఈ విధంగా అచ్చంగా పరిస్థితుల ఒత్తిడి కారణంగా పరిష్కరించడమైనది. తమ తమ బడ్జెటులలో పేర్కొన్న అంశాలకు ఖర్చుచేయడానికి అవసరమైన నిధులను ప్రాదేశిక ప్రభుత్వాలకు సమకూర్చడం ఎలాగన్న సమస్య పట్ల శ్రద్ధనంతటినీ కేంద్రీకరించడమైనది. ప్రాదేశిక బడ్జెటుల్లో చేర్చినటువంటి

సర్వీసుల ద్వారా సమకూరే ఆదాయాన్ని ఖర్చు చేసుకునే అధికారం ప్రాదేశిక ప్రభుత్వాలకే అప్పగించాలని అందరూ అంగీకరించారు. ఈ పద్ధతిని అనుసరించడానికి రెండు మంచి కారణాలు పేర్కొన్నారు. ఉత్తమమైన ఆర్థిక వ్యవస్థకు ఒక సూత్రంగా, పన్నుల నిర్వహణ, పన్నుల వినియోగం కలిసికట్టుగా కొనసాగాలనేదాన్ని ఆమోదించారు. ఈ సూత్రాన్ని అనుసరించి ప్రాదేశిక ప్రభుత్వాలు నిర్వహించే సర్వీసుల ద్వారా లభ్యమయ్యే ఆదాయాలను వినియోగించుకునే అధికారం ప్రాదేశిక ప్రభుత్వాలకే అప్పగించడం సహజమే. అయితే ఈ నిర్ణయాన్ని ప్రభావితం చేసిన మరొక బలమైన కారణం కూడా ఉన్నది. ప్రాదేశిక బడ్జెటులను ప్రారంభించడంలో ప్రధాన ఉద్దేశం, ఆర్థిక నిర్వహణ పట్ల ప్రాదేశిక ప్రభుత్వాలకు అభిరుచి కల్గించడం. ఆర్థిక నిర్వహణను న్యాయసంగతంగా, పొదుపుగా నిర్వహించడం. ప్రాదేశిక ప్రభుత్వాలకు అభిరుచి కల్గించాలంటే, అవి నిర్వహించే సర్వీసుల ద్వారా లబించే ఆదాయాలను వాటికే వదిలిపెట్టడం తప్పనిసరి. అయినప్పటికీ ప్రాదేశీకృత వ్యయాలను తట్టుకోవడానికి అవసరమైన నిధులను సమకూర్చడంలో, ఆదాయాలు ఏ మాత్రం సరిపోనంత తక్కువగా ఉండినందువలన సమస్య అపరిష్కృతంగానే ఉండిపోయింది. పరిష్కారాన్ని సాధ్యం చేయగల రెండు మార్గాలు ఆనాటి భారత ప్రభుత్వం ముందున్నాయి: కేంద్ర ప్రభుత్వ ఆదాయవనరుల్లో కొన్నింటిని ప్రాదేశిక ప్రభుత్వాలకు బదిలీ చేయడం ఒకటి; కేంద్ర ప్రభుత్వ నిధుల నుంచి కొంత మొత్తాన్ని ఏక మొత్తంగా ప్రాదేశిక ప్రభుత్వాలకు అప్పగించడం మరొకటి. ఈ రెండు మార్గాలూ దేనికది తక్కువ గుణాలు కల్గినవి కానందువల్లనూ, అయితే రెండు మార్గాలలో దేన్ని అనుసరించినా భారం మోయవలసిన వ్యవస్థలు విభిన్నమైనవి కావడం వల్లనూ ఏ మార్గాన్ని అనుసరించాలో తేల్చుకోవడం కొంతకాలం వరకూ కష్టసాధ్యం అనిపించింది. రాష్ట్ర ప్రభుత్వాలకు సంబంధించినంత వరకు నిర్ణీత మొత్తాలను కేటాయించడం కన్నా ఆదాయవనరుల కేటాయింపే నయం అన్న భావం ఉండేది. తమ ఆర్థిక వ్యవస్థ రూపకల్పనలో వారికి దీనివల్ల మరింత స్వేచ్ఛ లభించగలదని అభిప్రాయపడటమైంది. కేంద్ర ప్రభుత్వం దృష్టితో చూసినప్పుడు మాత్రం, ఆదాయ వనరుల కేటాయింపు వల్ల కలిగే పరిణామాలు చాలా తీవ్రంగా ఉంటాయని భావించనైనది. భారతదేశపు గతంలో గాని వర్తమానంలో గాని ఆర్థిక వ్యవస్థ ఉన్నస్థితిలో కేంద్ర ప్రభుత్వం, అప్పటికి తమ అధీనంలో గల ఆదాయవనరులను, భవిష్యత్తులో సమభారాన్ని పంచే విధంగా గానీ; భవిష్యత్తును సురక్షకం చేయడంగా గానీ, బదిలీ చేయగల అవకాశం కనిపించలేదు. పైగా గతం వలెనే భవిష్యత్తు కూడా దాని ఆర్థిక పరిస్థితిని క్లిష్టతరం చేసే అవకాశాలే మెండుగా కనిపించాయి. అందువల్ల వనరుల మీద తమ నియంత్రణను కొనసాగించుకుంటూ ముమ్ముందు ఎటువంటి విపత్కర సమయం వచ్చినా వనరుల సమీకరణ ద్వారా తట్టుకోవడానికి సంసిద్ధంగా ఉండాలని కేంద్రం నిర్ణయించింది. మరొకవైపు, రెండవ ప్రత్యామ్నాయాన్ని ఆమోదించినట్లయితే, రాష్ట్ర ప్రభుత్వాలకు వలసినన్ని నిధులను సమకూరుస్తూ ఉండటమే కాక, వనరులపైన కేంద్రం తమ నియంత్రణను వదులుకోవలసిన అవసరం రాకుండా కూడా చూసుకోవచ్చు. రాజ్యాంగ నిబంధనల ప్రకారం కేంద్ర ప్రభుత్వానికి ఆదాయాలను తమ నియంత్రణలో ఉంచుకొనే అధికారం, వాటిని ఖర్చు చేసుకొనే అధికారం ఉన్న సంగతిని విస్మరించరాదు. అందువల్ల రాష్ట్ర ప్రభుత్వాలకు నిధులు సమకూర్చే ఏ పద్ధతి అయినా సరే, రాజ్యాంగపు లక్ష్యాలకు అనుగుణంగా

ఉండవలసిందే. అందువల్ల, ప్రాదేశిక బడ్జెటుల రూపకల్పనలో ఎదురైన ప్రధాన సమస్య, నిధులను సమకూర్చే సమస్యను ఆదాయవనరులను అప్పగించడం ద్వారా కాక, నిధులను కేటాయించే పద్ధతిని అనుసరించడం ద్వారా పరిష్కరించడం జరిగింది.

రాష్ట్రాల బడ్జెట్ల సంతులనాన్ని కాపాడటానికి కేంద్ర ప్రభుత్వ నిధుల నుంచి నిధులను సమకూర్చే పద్ధతిని అమలుజరిపారు కనుక 1871-2లో ప్రారంబించిన పద్ధతిని ఈ పరిశీలనలో కేటాయింపుల ద్వారా బడ్జెటు పద్ధతి అని పేర్కొనడం జరిగింది.

1871-2లో ప్రాదేశిక బడ్జెటులను రూపొందించే ఈ సూత్రం 1876-7వరకు కొనసాగింది. 1871-2లో ప్రాదేశిక ప్రభుత్వాలకు నిర్ణయించిన కేటాయింపులను స్థిరమైనవిగాను, ప్రతి సంవత్సరం ఆవర్తమయ్యేవిగాను ప్రకటించారు. ప్రాదేశిక బడ్జెటుల్లో ఇదివరకే చేర్చిన అంశాలను, కేంద్ర ప్రభుత్వం ఏ ఏటికా యేడు కొత్తవాటిని చేరుస్తూ ఉండటం, పాతవాటిలో కొన్నింటిని మినహాయిస్తూ ఉండటంవల్ల ఈ కేటాయింపులు ఆవర్త కేటాయింపులుగా ఉంటూ ఉండినా స్థిరమైనవిగా మాత్రం ఉండలేదు. చేర్చినఅంశాలలో సవరింపులు జరుగుతూ ఉండిన దృష్ట్యా కేటాయింపులను అవసరాన్నిబట్టి తగ్గిస్తూనో లేక పెంచుతూనో పోవలసివచ్చేది. 1871-2 నుంచి 1876-7వరకు కేటాయింపులలో క్రమంగా జరిగిన సవరింపులూ, ఏ ఏ విశిష్ట ప్రయోజనాలకై వాటిని ఇవ్వడం జరిగిందో ఆ వివరాలూ దిగువ పట్టికల్లో చూపబడినవి:-

**రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వ కేటాయింపులు వివరణ 1871-72 సంవత్సరాలవి**

| కేటాయింపుల లక్ష్యం | కేటాయించిన ధనం | |
|---|---|---|
| | వివరణలు | మొత్తం |
| స్వతసిద్ధమైన కేటాయింపులు | | 1,19,79,000 |
| ***చేర్చండి*** | | |
| సెమిటరీ సంస్థలు | 4,000 | |
| ఆగ్రా ఇటుక ఫ్యాక్టరీ నష్టపరిహారం | 28,000 | 1,14,000 |
| కార్యాలయ - ఇంటిబాడుగ | 82,000 | |
| | | 1,20,93,000 |
| ***తొలగించండి*** | | |
| ఖైదీల రవాణా ఛార్జీలు | 15,000 | |
| కారో - ఓడల లైసెన్సులకు సంబంధించిన వేతనం | 2,600 | 1,24,690 |
| ప్రభుత్వ పనుల శాఖల రిసీట్లు | 1,07,000 | |
| ప్రత్యేక గ్రాంటులు | | 1,19,68,310 |
| ***చేర్చండి*** | | |
| కలకత్తా విశ్వ విద్యాలయం | 60,000 | |
| మిర్జాపూర్ పౌర న్యాయస్థానాల భవనం | 31,680 | 3,41,680 |
| కలకత్తా స్మాల్ కాజెస్ న్యాయస్థాన భవనం | 2,50,000 | |
| | | 1,23,09,990 |
| 1871-72 రాష్ట్రాలకు అప్పగింతల మొత్తం | | **1,23,09,990** |

## 1872-73 రాష్ట్రాలకు కేంద్ర కేటాయింపులు

| కేటాయింపుల లక్ష్యం | కేటాయించిన ధనం | |
|---|---|---|
| | వివరణలు | మొత్తం |
| స్వతసిద్ధమైన కేటాయింపులు | | 1,19,79,000 |
| *చేర్చండి:* | | |
| 1871-2 శాశ్వత చేర్పులు | 1,14,000 | |
| ఇతరత్రా సర్వీసులు | 2,67,070 | 3,88,936 |
| పుస్తకాలు - ప్రచురణలు | 7,600 | |
| హౌరా లోని అనాధ శరణాలయ బాడుగ | 266 | 1,23,67,936 |
| *తొలగించండి:* | | |
| 1871-2 శాశ్వత తొలగింపులు పైన పేర్కొన్న | 1,24,680 | |
| విశ్వ విద్యాయాల మరమ్మత్తుల ఖ్చు | 5,700 | 1,30,390 |
| ప్రత్యేక గ్రాంట్లు | | 1,22,37,546 |
| బర్మా్వన్ జ్వర ఉపశమనానికై | 1,00,000 | |
| నఫర్ న్యాయస్థాన భవన నష్ట పరిహారం | 4,00,000 | |
| ప్రభుత్వ కార్యాలయాల సాంవత్సరిక బాడుగ | 4,66,670 | 9,66,670 |
| పెట్టుబడి విలువ | | 1,32,04,216 |
| తొలగింపుము భిన్నాలను | | 380 |
| 1872-3 మొత్తం కేటాయింపులు | | 1,32,03,836 |

## 1873-74 సంవత్సరలో రాష్ట్రాలకు కేంద్రం కేటాయింపుల వివరణ

| కేటాయింపుల లక్ష్యం | కేటాయించిన మొత్తం ధనం | |
|---|---|---|
| | వివరణ | మొత్తం |
| 1872-73 శాశ్వత కేటాయింపులు (పైలాగే) | | 1,22,37,546 |
| *చేర్చండి:* | | |
| పౌర స్టేషన్లలోని వైద్యాధికారుల వేతన చార్జీలు | 3,85,000 | 4,85,000 |
| భూ రెవెన్యూ సబ్-డివిజన్ల సంస్థలు | 1,00,000 | 1,27,22,546 |
| *తొలగించండి:* | | |
| ప్రభుత్వ కార్యాలయాల తగ్గింపులు | 21,000 | 21,000 |
| 1873-74 మంజూరీ | | 1,27,01,546 |
| *చేర్చండి:* | | |
| హౌరా అనాధ పాఠశాల భూమి బాడుగ | 256 | |
| యూరోపియన్ తిరుగుబాటుదార్ల చార్జీలు | 11,500 | 18,066 |
| భూమి బాడుగ చార్జీలు | 6,300 | |
| *తొలగించండి:* | | |
| వైద్య విద్యార్థుల రాష్ట్రాలనుంచి కేంద్రానికి మారినవారి వేతనం | | 3,85,000 |
| ప్రత్యేక నిధులు | | 1,23,28,666 |
| *చేర్చండి:* కొర్టుకారణమైన ఖర్చు | | 14,400 |
| 1872-3 మొత్తం కేటాయింపులు | | 1,32,03,836 |

## 1874-75లో కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకిచ్చిన కేటాయింపుల వివరణ పత్రం

| కేటాయింపుల లక్ష్యం | కేటాయించిన ధనం | |
|---|---|---|
| | వివరణ | మొత్తం |
| 1993-74 సంవత్సరం పేర్కొన్నట్లే శాశ్వత కేటాయింపు | | 1,23,28,666 |
| *చేర్చండి:* | | |
| మహమ్మదీయుల విద్యాప్రోత్సాహనికి మంజూరైన కేటాయింపు | 50,000 | 50,000 |
| | | 1,23,78,000 |
| *చేర్చండి:* | | |
| ఆదర్శ ఫారం కోసం గ్రాంటులు | 7,000 | |
| అదనపు గ్రాంటు నేలబాడుగ | 1,180 | 8,180 |
| | | 1,23,86,180 |
| *తొలగించండి:* | | |
| చర్చిలకు సమాధి కోసం ఖర్చు తగ్గింపు | 14,314 | |
| అస్సాం బదిలీ కోసం తగ్గింపు | 13,30,000 | 13,44,580 |
| పూర్ అనాథ పాఠశాల నేల బాడుగ | 266 | |
| మంజూరైన మొత్తం గ్రాంటు | | **1,10,41,600** |

## 1875-76లో కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకిచ్చిన కేటాయింపుల వివరణ పత్రం

| కేటాయింపుల లక్ష్యం | కేటాయించిన ధనం | |
|---|---|---|
| | వివరణ | మొత్తం |
| [illegible] పేర్కొనట్లు శాశ్వత కేటాయింపు | | 1,10,41,000 |
| *చేర్చండి:* | | |
| బొటానికల్ గార్డెన్‌కు గ్రాంటు | 52,500 | 53,680 |
| నేల బాడుగకు సంబంధించిన గ్రాంటు | 1,180 | |
| | | 1,10,94680 |
| *తీసివేయండి:* | | |
| ఉప్పుశాఖకి ప్రభుత్వ పనుల చార్జీలు | 13,683 | |
| రైల్ పోలీస్. ఓడలవి తీసివెయ్యడం | 1,769 | 33,163 |
| అస్సాం పట్టణాభివృద్ధి నిధి | 17,711 | |
| మొత్తం కేటాయింపు | | **1,10,61,517** |

## 1876-77 లో కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకిచ్చిన కేటాయింపుల వివరణ పత్రం

| కేటాయింపుల లక్ష్యం | కేటాయింపుల ధనం | |
|---|---|---|
| | వివరణ | మొత్తం |
| 1875-76కు స్వతసిద్ధమైన కేటాయింపు | | 1,10,41,000 |
| *చేర్చండి:* | | |
| నేలబాడుగకు | 1,180 | |
| బొటానికల్ గార్డెన్‌కు | 52,500 | 53,680 |

| | | |
|---|---|---|
| | | 1,10,94,680 |
| *తీసివేయండి:* | | |
| ప్రభుత్వ కార్యకలాపాలకు ఉప్పు శాఖ కోసం | | 13,680 |
| | | 1,10,80,997 |
| *తీసివేయండి:* | | |
| ఫారం స్టోర్ విభాగానికి | 8,034 | |
| *చేర్చండి:* | | |
| ప్రదర్శనశాలలకు, సంతలకు | 2,000 | 6,034 |
| మొత్తం | | 1,10,74,963 |
| | | 1,10,75,000 |
| మంజూరైన కేటాయింపు | 3,271 | |
| *చేర్చండి:* | | |
| బంగీ, యుంగోలి ఏస్టేట్లకు సంబంధించిన గ్రాంట్ | 6,000 | 58,753 |
| | 49,482 | |
| | | 1,11,33,753 |
| | 1,769 | |
| | 17,711 | |
| | 2,700 | 22,180 |
| కేటాయింపుల మొత్తం | | 1,11,11,573 |

దీనిమూలంగా కాలానుగుణంగా అవలంబించిన సర్వీసుల ఖాతాలు కేంద్ర ఖజానా చేసిన కేటాయింపులు, ఆ కాలంలో అమలుజరిపిన కేటాయింపుల ద్వారా బడ్జెట్ ఏ విధంగా అమల్లో ఉండిందో తెలుస్తుంది. ఈ కేటాయింపు పథకంతో ఏర్పడిన విధానం ఎంత వరకు విజయాన్ని సాధించిందో ఇప్పుడు పరిశీలిద్దాం. "విజయం" అంటే ఏమిటి అనే ప్రశ్న సర్వదా చర్చనీయాంశమే. ఒక దృష్టితో పరిశీలిస్తే విజయవంతం అనిపించేది, ఇంకో దృష్టితో చూస్తే విజయవంతంకాకపోవచ్చు. అయినప్పటికీ, ఇలాంటి ప్రశ్నలు, వాటికి సంబంధించిన చర్చలు తప్పవు. రాష్ట్ర విత్తం పెరుగుదలకు సంబంధించి ఒక స్థాయిలో ఏర్పడ్డ ఫలితాలు మీద, రెండో స్థాయి ఆధారపడి ఉంటుంది. విజయవంతం కావడం అనేదాని నిర్వచనం విభిన్న దృక్పథాలపై ఆధారపడి ఉంటుంది. వాటిని మనం మన పరిశీలనకు అవసరమైన మేరకు నిగ్గుతేలుద్దాం. అందు వల్ల మనం రాష్ట్ర విత్తాన్ని మలచిన దృగ్పథాలను, వాటికి కారకులైన పార్టీలను విజయంగురించిన వారి అమూల్యమైన అభిప్రాయాలను లెక్కలోనికి తీసుకోకుండా ముందగు వేయడం సాధ్యం అయివుండదు. ప్రధానమైన రెండు పార్టీలు, కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాలు వాళ్ల దృక్కోణాలు విరుద్ధమైనవి కాకపోయినా విభిన్నమైనవి. భారత ప్రభుత్వానికి వచ్చే మొదటి ప్రశ్న, ఈ బదిలీ మూలంగా తనకు ఒనగూరే ప్రయోజనం ఏమేరకు ఉంటుందనేదే? చేర్చిన అదనపు వ్యయాన్ని భరించడానికి కేంద్ర ప్రభుత్వం ఇవ్వబోయే విధులు ఏ మేరకు సరిపోతాయి?

నూతన బాధ్యతలను చేపట్టడానికి సరిపోగల మేరకు నిధుల కేటాయింపులు ఉంటాయా? అని రాష్ట్రప్రభుత్వాలు చూస్తాయి. కేంద్రం చేసే కేటాయింపులు సరిపోయేంత మొత్తాలలో ఉంటున్నట్లు నమ్మకం కుదిరితే తప్ప, రాష్ట్రప్రభుత్వాలు, కేంద్రం విధుల నిర్వహణ బాధ్యతను చేపట్టడానికి ఇష్టపడవనేది సర్వవిదితమే కదా! అదే విధంగా కేంద్ర ప్రభుత్వం నిర్వహించే విధులను, కేంద్రమే నేరుగా నిర్వహించినప్పుడు అయ్యేఖర్చుకన్నా తక్కువ మొత్తం ఖర్చుచేసి, రాష్ట్రాలు ఆ పనులను నిర్వహించడానికి అంగీకరిస్తే తప్ప, బదిలీ చేసినందువల్ల కేంద్రానికి ఒనగూరే ఫలితం ఏమీ ఉండదు. రాష్ట్రాల దృష్టితో సరిపోగలగడం, కేంద్రం దృష్టిలో కేంద్రం నిధికి మిగులు అనేది రెండు ప్రధానమైన అంశాలు అవుతున్నాయన్న మాట. ఈ పథకాన్ని కొనసాగించడం లేదా మరింత విస్తరించడానికి ప్రోద్బలం చేసే అంశాలు ఈ రెండే. మూడవ అంశం అయా రాష్ట్రాల ప్రజల మనోభీష్టాలు కూడా పరిగణనలోనికి తీసుకోవలసి ఉంటుంది. ప్రజల ఆమోదం ఈ పరిస్థితిలో అత్యవసరమైన అంశమవుతుంది. వాళ్ల అభిప్రాయాలు ఎలా ఉంటాయనేది అచ్చంగా ఉహాత్మక అంచనాలకే పరిమితం కాదు. రాజకీయ పురోగమనం నిమిత్తం ప్రజాభిప్రాయం ఎలా ఉంటుందో, దాని తత్వాన్ని అవగాహనచేసుకున్న వారెవరైనా సరే, పన్నులు చెల్లించే వారు ప్రధానంగా చూసేది కేంద్ర ప్రభుత్వ సంక్షేమమో, లేక రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమమో కాదని, తాము చెల్లించిన మొత్తాలు విభిన్న కార్యక్రమాల ద్వారా తమకోసం ఏమేరకు ఖర్చవుతున్నదోననేదేనని సులభంగానే తెల్సుకోవచ్చు. పథకం ఫలితాల పట్ల ప్రజల ఆమోదం అనేదాన్ని ప్రగతికి అత్యవసరమైన షరతుగా గ్రహించినట్లయితే రాష్ట్రాల ఆర్థిక పరిస్థితుల అభివృద్ధి విభిన్న మార్గాలలో జరిగి ఉండేది.

దేశం ఆర్థిక వ్యవస్థ ఏర్పాట్ల విషయంలో దేశ ప్రజల అభిప్రాయాలకు కూడా కొంత ప్రాధాన్యం ఉండాలని ఆ రోజుల్లోనే ఒక సూచన వచ్చింది. రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థలకు సంబంధించిన పథకాన్ని ప్రకటించే, 1870 డిసెంబర్ 14 వ తేదీనాటి తీర్మానపు 19వ పేరాలో భారత ప్రభుత్వం ఈ దిగువ విధంగా నిర్దేశించింది:-

"ప్రతి స్థానిక ప్రభుత్వమూ, తమ స్వంత ప్రాదేశిక సేవలకయ్యే అంచనాలనూ, లెక్కలనూ స్థానిక గెజెట్‌లో ప్రచురించవలెను. దానికి ఆర్థిక వివరణను జతచేయవలెను. (ఈ ఆర్థిక వివరణను, సాధ్యమైన ప్రదేశంలో, స్థానిక శాసన మండలి ముందు పెట్టవలసి ఉంటుంది) గవర్నర్ - జనరల్ శాసనమండలిలో ప్రతి సంవత్సరం చేసే ప్రకటనకు ఇది పోలి ఉండవలెను."

ఈ సూచన కనుక అమలై ఉంటే, భారత దేశపు పన్ను చెల్లింపుదారులు, కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఉండే ఆర్థిక ఏర్పాట్ల విషయంలో తమ అభిప్రాయాలను చెప్పుకొనే అవకాశం లభించిఉండేది. ఈ సూచనను అమలు జరపడానికి కొన్ని చట్టపరమైన అడ్డంకులు

కూడా ఎదురయ్యాయి. శాసన మండలిలో బడ్జెట్‌ను ప్రవేశపెట్టి, దాని చర్చను కొనసాగనిచ్చినట్లయితే, ఆ ప్రక్రియ, భారత కౌన్సిళ్ల చట్టం (24, 25 ఎస్. సి. 67) 38వ నిబంధనను అతిక్రమించినట్లయ్యేది. అందువల్ల బడ్జెట్‌లో పన్నుల విధింపు శాసనానికి సంబంధించిన ప్రతిపాదనలు లేక పోయినట్లయితే, ఆ చర్చ చట్ట విరుద్ధమైన చర్చగా పరిణమించేది. ఆ చట్టంలో, కేవలం శాసన నిర్మాణ ప్రయోజనాలకు తప్ప శాసన మండలి కార్యాచరణను ప్రేరేపించరాదన్న నిబంధన పొందు పరిచారు కనుక. ఇక చర్చ అంటూ ఉండకపోయినట్లయితే, బడ్జెటును అధికార గజెట్‌లో ప్రచురించడం ద్వారా సాధించిన దానికన్నా, బడ్జెటుకు ప్రచారం కలిగించినందువల్ల ఈ పద్ధతివల్ల ఒనగూరే అదనపు ప్రయోజనం ఏమీ ఉండేది కాదు. ఈ ఇబ్బందుల పరిష్కారానికిగాను మద్రాసు ప్రభుత్వం కేంద్రానికి ఈ దిగువ సూచన చేసింది.[1]

"రాష్ట్రాల బడ్జెటు ద్రవ్యవినియోగ బిల్లు యొక్క షెడ్యూలుగా పేర్కొనవలెను. అవసరమైన అన్ని రకాల వివరణలూ, చర్చల అనంతరం దానిని సెక్షనులవారీగా ఓటుకు పెట్టి ఆమోదింపచేసుకోవలెను."

అయితే మొదట ఈ విషయాన్ని గురించి ప్రతిపాదించిన కేంద్ర ప్రభుత్వం ఈ ప్రతిపాదనను చూసి బెదిరిపోయింది. ఇదొక విప్లవాత్మక చర్యకాగలదని భావించింది. తన జవాబులో అది ఇలా అభిప్రాయపడింది:-

"2. భారత కౌన్సిళ్ళ చట్టం పరిధిలోనికి వార్షిక ఆర్థిక నివేదికను తేవాలన్న ప్రతిపాదన సరియైనదికాదని, సాధ్యమైనది కూడా కాదని, కౌన్సిల్లో, గౌరవనీయులైన గవర్నరు గారు అభిప్రాయపడినారు. కామన్సు సభలో ద్రవ్య వినియోగ బిల్లును ఆమోదించే ప్రక్రియద్వారా, సభ సరఫరాల కమిటి తీర్మానాన్ని అమలు పరిచే అధికారం దత్తమవుతుంది. ఈ అధికారం ద్రవ్యవినియోగ బిల్లు ఆమోదం పొందేంత వరకు చట్టం స్థాయికి రాదు. ఈ బిల్లులో మొత్తం సెషనులో ఆమోదించిన ప్రతీగ్రాంటునూ పేర్కొనడం జరుగుతుంది. సరఫరాల కమిటి ఆమోదించిన అన్ని మొత్తాలనూ అధీకృతం చేస్తుంది. వాటిని విడివిడిగా ప్రతినర్వీసుకూ విడుదల చేసి అనువర్తింప చేయవలసి ఉంటుంది. విభిన్న సహాయాలూ, సరఫరాలకు చెందిన మొత్తాన్ని తదితర ప్రయోజనాలు వేటికీ వినియోగించరాదన్న నిబంధన ఇందులో పొందుపరచి ఉంటుంది.

"3. అటువంటి ప్రక్రియ భారత దేశం విషయంలో అసందర్భమని కౌన్సిల్‌లో గవర్నరుగారు అభిప్రాయ పడుతున్నారు. ప్రజాధనాన్ని ఖర్చుచేసే అధికారాన్ని నిర్వాహక

1. కేంద్ర ప్రభుత్వానికి పంపిన లేఖ, ఆర్థికశాఖ, నెం. 147, 1871 ఏప్రిల్ 18.

2. మద్రాసుకు రాసిన లెజిస్లేటివ్ లేఖ - 1871, జూలై. 11, నెం. 765.

మండలి నుంచి శాసన మండలికి బదిలీ చేయడంగా పరిణమించవచ్చునని కూడా భావించడమైనది. అందువల్ల ద్రవ్యవినియోగ బిల్లును ప్రతిపాదించే చర్య అవసరమని గవర్నరు జనరులుగారు భావించుట లేదు"

ఈ నిర్ణయానికి వ్యతిరేకంగా మద్రాసు ప్రభుత్వం సెక్రెటరీ ఆఫ్ స్టేట్‌కు అప్పీలు చేసింది.[1] అయితే వార్షిక ద్రవ్య వినియోగ చట్టాన్నయినా ఆమోదించాలని లేకపోతే,

"ఆర్థిక నివేదికను చట్టప్రకారం స్థానిక శాసన మండలిలో ప్రతిపాదించి చర్చకు అనుమతించే విధంగా కౌన్సిల్స్ చట్టాన్ని సవరించనైనా సవరించాలి" అని ప్రతిపాదించింది.

అయితే సెక్రెటరీ ఆఫ్ స్టేట్స్ మాత్రం భారత ప్రభుత్వం అభిప్రాయాన్నే ధృవపరచారు.[2] అందుకు వారు చూపించిన కారణాలు:-

"అటువంటి పద్ధతి, నిర్వహణా మండలిపైన సంపూర్ణ నియంత్రణాధికారం ఉండే ప్రాతినిధ్య శాసన సభలకు మాత్రమే వర్తిస్తుంది. అటువంటి అధికారాలను భారతదేశపు శాసనమండలి కివ్వడానికి పార్లమెంటు నిరాకరించింది."

అందువల్ల ఈ సూచనను విరమించకున్నారు. 1921 వరకూ దీని అమలు జరగలేదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఆర్థిక లావాదేవీలకూ, ఒప్పందాలకూ ప్రజాభిప్రాయంతో నిమిత్తం[3] ఉండేది కాదు కనుక, ప్రజలకు ప్రమేయం ఉన్నట్లయితే, ఫలితాలు ఎలా ఉండేవి అన్న విషయాన్ని గురించి పరిశీలన వలన తక్షణ ప్రయోజనాలేవీ ఉండవు. గతం అనుభవాలు, భవిష్యత్ విధానాలను ప్రభావితం చేసే విషయానికి సంబంధించినంత వరకు ఒప్పందపు మిగిలిన రెండు పక్షాల ప్రయోజనాలను - అంటే కేంద్ర ప్రభుత్వానికి ఒనగూరే లాభాలు, రాష్ట్ర ప్రభుత్వాలకు అందేసొమ్ము సరిపోవడం గురించి మాత్రం మనం పరిశీలిద్దాము. రాష్ట్రాలకు సరిపోవడం అనే పరీక్షను మొదట చేపట్టి పరిశీలించేప్పుడు, రాష్ట్రాల బడ్జెట్లో మిగులు - తరుగు ప్రమాణాలను పరిశీలించడం ద్వారా ఒక అంచనాకు మనం రావచ్చు.

---

1. మద్రాసు ప్రభుత్వం. ఆర్థిక శాఖ లేఖ, తేది 1871 సెప్టెంబర్ 19, సెక్రెటరీ ఆఫ్ స్టేట్స్‌కు రాసింది. దానికి జతచేసిన మిగతా అన్ని పత్రాలూ.

2. భారత ప్రభుత్వానికి పంపిన శాసన నిర్మాణ డిస్పాచ్ నెం. 4 తేది. 1872 జనవరి, 1918.

3. నిజానికి ప్రజాప్రతినిధులకు రాజకీయ, ఆర్థిక అధికారాలు దత్తు చేయకుండా వికేంద్రీకరణ పద్ధతిని ప్రవేశ పెట్టరాదన్న వాదన 1908 వరకూ బలంపుంజుకోలేదు. అది కూడా భారత దేశంలో వికేంద్రీకరణ గురించి కీ.శే. గోఖలే గారు రాయల్ కమిషన్ ముందు ఇచ్చిన సాక్ష్యంలో మొదటిసారి వినిపించింది. క్యు.వి.

రాష్ట్రాలు మిగుళ్ళు - తరుగులు

| రాష్ట్రం | 1871-72 | 1872-73 | 1873-74 | 1874-75 | 1875-76 | 1876-77 |
|---|---|---|---|---|---|---|
| | పౌన్లు | పౌన్లు | పౌన్లు | పౌన్లు | పౌన్లు | పౌన్లు |
| సి.పి. | 20,988 | -8,423 | 2,268 | 13,108 | 8,307 | 16,800 |
| బిటి-బర్మా | 27,634 | 33,832 | -9,922 | -21,889 | -5,471 | 5,100 |
| అస్సాం | -- | -- | -- | 5,159 | 590 | 9,833 |
| బెంగాల్ | 180,622 | 74,622 | 393,955 | 271,044 | 27,397 | 46,978 |
| ఎస్.డబ్ల్యు.పి - అవధ్ | 31,595 | 64,036 | 36,358 | 11,693 | 20,945 | 128,501 |
| పంజాబ్ | 109,828 | 28,008 | -33,347 | -117,644 | 92,724 | 26,908 |
| మద్రాసు | 40,787 | -19,264 | 56,381 | 4,363 | -14,210 | 504 |
| బొంబాయి | 65,553 | 128,805 | -64,373 | 9,929 | -18,354 | -140,718 |

*ఈ గణాంకాలనూ - ఆయా సంవత్సరాలకు భారత ప్రభుత్వం వారి వార్షిక ఆర్థిక- రెవిన్యూ లెక్కల నుంచి సమకూర్చినవి.*

ఈ అంకెలను జాగ్రత్తగా పరిశీలించినట్లయితే, రాశిలోనూ, ఆవృతిలోనూ, లోటుకన్నా, మిగులే అధికంగా ఉంటున్నదని, ప్రోగైన మిగులు మొత్తాలను పెద్ద ఎత్తున ఖర్చు చేయకుండా కాపాడుకొని ఉండినట్లయితే, ఆ మొత్తాలనుండి లోటును భర్తీచేసుకోవడం అత్యంత సులభతరమైనదని గ్రహించగలం. రాష్ట్ర ప్రభుత్వాల సంపన్నతలో కనపడుతున్న ఈ పెరుగుదలకు కారణం ఏమై ఉంటుందన్న అంశాన్ని జాగ్రత్తగా పరిశీలించాలి. కేంద్ర ప్రభుత్వం కేటాంపుల ద్వారా రాష్ట్రాలకు బదిలీ చేసిన మొత్తాల ద్వారా లభ్యమైన అదనపు రాబడులను రాష్ట్రప్రభుత్వాలు పొదుపు చేయడం ద్వారా తమ మిగులు నిధులను పెంపొందించుకున్నాయా? అనే అంశాన్ని పరిశీలించాలి. ఈ ప్రశ్నకు నేరుగా సమాధానం చెప్పడం సాధ్యం కాదు. ఎందుకంటే పై అంకెలలో వ్యక్తమైన మొత్తం వనరులు, మార్పులూ, రాష్ట్రాల నిర్వహణ నిమిత్తం కేటాయించిన వాటికన్నా, అందు నిమిత్తం కేంద్రం నుంచి రాష్ట్రాలు పొందినవాటికన్నా అధికంగా కానవస్తున్నాయి. కేంద్ర నిధుల నుంచి వచ్చిన కేటాయింపులు, నమోదు చేసిన సర్వీసులకు గాను వసూలైన ఆదాయాలకు మించి ఈ మొత్తాలలో స్థానిక నిధి అనబడే మొత్తాలుకూడా ఇమిడి ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వ ఆర్థిక వ్యవహారాలనుంచి రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక వ్యవహారాలను విడగొట్టక ముందు చాలా కాలం క్రిందటనే, 1855 నుండి బ్రిటిష్ ఇండియాలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆర్థిక వ్యవహారాలు విడివిడిగా కొనసాగుతూ ఉండేవన్న విషయాన్ని మనం గుర్తుంచుకోవాలి. విడగొట్టిన

తర్వాత స్థానిక నిధులు అనేవాటిని అనేక రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యక్షంగా నిర్వహించాయి. వాటిలో రెండు ప్రధానమైన అంశాలుండేవి: (అ) చట్టం ద్వారానైతేనేమి, ఆచార సంప్రదాయం ద్వారా నైతేనేమి, ఏఏ జిల్లాలలో, ఏఏ అవసరాల నిమిత్తం ఆ మొత్తాలను వసూలు చేయడమైనదో, వాటిని అదే జిల్లాలలో అవే అవసరాల నిమిత్తం ఖర్చు చేయవలసిన నిధులు; రాష్ట్ర వ్యాప్తంగా రాష్ట్ర ప్రభుత్వాలు వసూలు చేసి, ఆయా రాష్ట్ర ప్రభుత్వాల నిర్ణయం మేరకు ఖర్చు చేయవలసి ఉండిన నిధులు. రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థల పథకాన్ని అమలు జరపడం ప్రారంభించిన తరువాత పైన వివరించిన రెండవ వర్గం స్థానిక నిధులను రాష్ట్ర నిధులలో విలీనం చేయడం సహజ పరిణామం గానే భావించడమైనది. ఆ విధంగా రాష్ట్రాల వనరులకు కలిసిన మొత్తం వనరులను నిర్ధారించడం కష్టసాధ్యమైనపని. ఆ కాలంలో ఆర్థిక మంత్రిగా ఉండిన సర్‌జాన్ స్టాన్‌కీ అభిప్రాయం[1] ప్రకారం అలా కలిసిన మొత్తాలు చెప్పుకోదగినవి" గా ఉండేవి కాదు. కనుక నూతన పద్ధతిలో వాటి ప్రభావం గణనీయంగా ఉండేది కాదు.[2]

కేంద్రప్రభుత్వనిధులకు సమకూరిన అదనపు ప్రయోజనాలను అంచనా వేయడానికి మనం ఉపక్రమించడానికి ఈ విషయం మనల్ని ఎక్కువకాలం నిరోధించజాలదు. రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థల వికాస క్రమంలో రెండవ దశను ప్రభావితం చేసిన అంశాలను ముందుగా చర్చించేప్పుడు, రాష్ట్రప్రభుత్వాల ద్వారా సర్వీసులను పొదుపుగా నిర్వహించడం ఫలితంగా కేంద్రానికి పరోక్షంగా కలిగిన ప్రయోజనం గురించి పరిశీలిద్దాం. ఇదివరకే ప్రస్తావించిన రాష్ట్రాలకు కేటాయించిన అంశాలలో సర్వవ్యాప్తంగా అమలు పరచిన తొలగింపుల ద్వారా కేంద్ర నిధికి ప్రత్యక్ష ప్రయోజనం సమకూరింది. బదిలీ చేసిన సర్వీసుల ద్వారా కేంద్రప్రభుత్వం ప్రతి సంవత్సరం పది లక్షల స్టెర్లింగులమేర ఆదా చేసుకోవాలని సంకల్పించిన విషయాన్ని మనం గుర్తుంచుకోవాలి. అయితే ఈ తొలగింపుల ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వాలు కొంత మేరకు పన్నులు విధించడానికి పూనుకోక తప్పనిపరిస్థితి రాగలదని కేంద్ర ప్రభుత్వం గ్రహించడానికి ఎక్కువకాలం పట్టలేదు. సిపాయిల తిరుగుబాటు అనంతరం ఈ పన్నుల భారం ఇది వరకే పెరిగి ఉన్నది కనుక, ఈ భారానికి ప్రత్యక్షంగా కేంద్ర పన్నులు విధించడం ద్వారాకాని, పరోక్షంగా రాష్ట్రాల చేత పన్నులు విధించేట్లు చేయడం ద్వారాగాని భారాన్ని మరింత పెంచరాదని నిర్ణయించింది. 10 లక్షల స్టెర్లింగుల ఆదా సంకల్పాన్ని 3 లక్షల 50 వేల స్టెర్లింగులకు, మరీ ఖచ్చితంగా చెప్పాలంటే 3 లక్షల 50 వేల 801 స్టెర్లింగులకు, తొలగింపుల ద్వారా చేసుకొదలచిన ఆదానుకుదించుకున్నారు. బర్మాకు తిరిగి చెల్లించిన 19 వేల 199 స్టెర్లింగుల మొత్తాన్ని ఇందులో నుంచి మినహాయించడమైనది. ఆ రాష్ట్రం ప్రత్యేక పరిస్థితుల దృష్ట్యా బర్మాకు సహాయంగా ఆ మొత్తాన్ని చెల్లించి తీరవలసి వచ్చింది.

1. 1877-78 ఆర్థిక వివరణకు జతచేసిన, 1877 మార్చి 15వ తేదీగల ఆయన భిన్నాభిప్రాయాన్ని చూపేది.
2. నూతన పద్ధతికీ - పురాతన పద్ధతికీ మధ్య గల ఆర్థిక ఫలితాలను కేంద్ర ప్రభుత్వం ధృవీకరించుకోవడానికి వీలుగా 1876 నుంచి ఈ రకమైన కలబోతను విరమించారు.

ఆ కాలపు ఫలితాలను సంక్షిప్తంగా వివరించినప్పుడు, కేంద్ర ప్రభుత్వం, తాను సాధించదలచుకొన్న మొత్తం ప్రయోజనాన్ని ఏటా 3 లక్షల 30 వేల 801 స్టెర్లింగులను మిగుల్చుకుంటూ సాధించినదనే చెప్పాలి. దీని ఫలితంగా రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థలో, ఎంత చిన్న పాటిదైనా కొంతలోటు సంభవించికుండా ఉండలేదు. రాష్ట్రాలపై మోపిన భారాన్ని అలా వుంచి పరిశీలించినా ఫలితాల ద్వారా రాష్ట్రాల స్థితిగతులలో వచ్చిన మార్పు ఏమంత నిరాశాజనకంగా పరిణమించలేదు.

రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థల పద్ధతిని ప్రవేశపెట్టినందువల్ల ప్రశంసనీయమైన పరిణామం ఒకటి కలగింది స్థానిక వికాసం నిమిత్తం పన్నుల విధింపు, సెస్సుల విధింపు రేట్లను భారీగా పెంచుకోవడానికి అవకాశం చిక్కింది.

**1870 నుంచి పెరిగిన నూతన ఆదాయ వనరులు సెస్సుల ద్వారా రాబడులు**

| | 1870-71 | 1871-72 | 1872-73 | 1873-74 | 1874-75 | 1875-76 |
|---|---|---|---|---|---|---|
| **మామూలు సెస్సులు:** | | | | | | |
| భూ ఆదాయం | 38,813 | 29,018 | 34,354 | 34,259 | 33,208 | 33,146 |
| మార్టిస్ ఫండ్ | 7,363 | 3,461 | -- | -- | -- | -- |
| స్థానిక విలువ | -- | 36,810 | 42,535 | 41,097 | 41,461 | |
| మొత్తం | 46,176 | 69,289 | 76,889 | 77,142 | 74,305 | 74,607 |
| **అస్సాం:మామూలుసెస్సు** | | | | | | |
| పాతనిధి రెవెన్యూ | 6,506 | 4,333 | 711 | 1,916 | *17,149 | -- |
| కొత్తనిధి | -- | -- | -- | -- | 15,267 | 16,300 |
| మొత్తం | 6,506 | 4,333 | 711 | 1,916 | 32,416 | 16,300 |
| **బెంగాల్:** | | | | | | |
| రోడ్‌సెస్ నిధి | -- | -- | 22,917 | 59,039 | 120,128 | 158,516 |
| వాయవ్య సరిహద్దు రాష్ట్రాలు | 168,532 | 201,548 | 216,818 | 213,672 | 215,968 | 150,619 |
| పంజాబ్ | 58,330 | 214,441 | 216,194 | 208,063 | 211,862 | 193,573 |
| మద్రాసు రోడ్‌సెస్ | 212,813 | 234,567 | 377,031 | 368,031 | 371,311 | 369,325 |
| మద్రాసు టోల్ సెస్ | -- | -- | 12,144 | 12,234 | 14,860 | 26,531 |
| మొత్తం | 492,357 | 724,178 | 922,704 | 940,333 | 1,040,850 | 980,545 |

*బెంగాల్ ప్రభుత్వం నుంచిన లభించిన రోడ్డుభాగాలు, ఎస్టేట్ల అభివృద్ధి నిధుల సమతౌల్యాలు. సైన పేర్కొన్న స్థానిక ప్రభుత్వాల అధికాధికారాల విస్తరణ. పేజీ 494.*

1870-71 కన్నా, 1875-76 నాటికి 4,88,188 పౌండ్ల పెరుగుదల ఇందులో కనిపిస్తున్నది. దీనికి ప్రధాన కారణం వాయవ్య రాష్ట్రాలలోనూ, పంజాబ్, మద్రాసు ప్రెసిడెన్సీలలోను భూరాజస్వం మీది సెస్సును 6 1/4 శాతం దాకా చివరన పేర్కొన్న రెండు రాష్ట్రాలలో పెంచడం, వాయవ్య రాష్ట్రాలలో (గ్రామీణ పోలీసు యంత్రాంగానికి వెచ్చించినది పోగా) దాదాపు 5 శాతం మేర పెంచడం, బెంగాల్ రాష్ట్రంలో రోడ్డు సెస్సును పెంచడం, అస్సాంకు భూమి శిస్తుపై రైతులకు ఆ మేరకు సెస్సును పెంచేలోగా, 3 శాతానికి బదులు 6 1/4 శాతం గ్రాంటును కేంద్ర నిధినుంచి కేటాయించడం. బొంబాయి ప్రెసిడెన్సీలో కొన్ని సంవత్సరాల క్రితమే 16 1/4 శాతం సెస్సును విధించారు గనుక ఈ పట్టికలో ఆ మొత్తాలను చూపించలేదు. ఎటువంటి సెస్సునూ విధించని రాష్ట్రం ఏదన్నా ఉంటే, అది సెంట్రల్ ప్రావిన్సు ఒక్కటే. 1870 లో 6 1/4 శాతం సెస్సును భూరాజస్వం మీద పెంచవచ్చునని భావించినప్పటికీ పెంచడం సబబుగా ఉండదనుకున్నారు.

మరిన్ని పన్నులు విధించవలసిన ఆవశ్యకతను తొలగించకపోయినట్లయితే, ప్రాదేశిక ఆర్థిక వ్యవస్థలను అమలు పరిచినందువల్ల కలిగిన ప్రయోజనం ఏమిటని నిరాశాపరులు అనవచ్చు. మరిన్ని పన్నులను విధించడం అనివార్యమే అయినప్పుడు ఆ భారాన్ని కేంద్రమే వహించకుండా, ప్రాదేశిక బడ్జెటుల పేరుతో, దాన్ని రాష్ట్రాల పైమోపడం ఎందుకు? అని ప్రశ్నించవచ్చు. ఇటువంటి సందేహాలకు సమాధానం చెప్పడానికి రాష్ట్రాల బడ్జెట్ పద్ధతి ప్రయోజనాలను మరొక దృష్టితో అంచనా వేయవలసి ఉంటుంది. దీని మూలంగా అదనంగా కొంతమేర పన్నులు విధించవలసి వచ్చినప్పటికీ, రాష్ట్ర బడ్జెటుల విధానం వల్ల ప్రయోజనాలు సిద్ధించాయని చూపించవచ్చు. పన్నుల విధింపు అనే వైఖరినే గుడ్డిగా విమర్శించడం విజ్ఞతకాదు. చార్జిచెల్లించకుండా ఎటువంటి ప్రయోజనాన్ని సాధించజాలం. అయితే ఎటువంటి పన్నులు విధించారు, ఆ విధించిన పన్నుల స్వభావం ఎలాంటిదో చూసి, విమర్శకు దిగకుండా ఉండటం కూడా న్యాయం కాదు. పన్నుల పెరుగుదలకన్నా పన్నుల విధింపులో పాటించిన అసమానతల పట్ల వ్యతిరేకత వచ్చింది. ప్రాదేశిక ఆర్థిక వ్యవస్థలో ఏర్పడిన లోటును భర్తీ చేసుకోవడానికి, అప్పటికే అధిక పన్నుల భారాన్ని మోస్తున్న వర్గాలపై, అనగా భూస్వాములపై సెస్సులనూ రేట్లనూ విధించడమైనది. ఈ రేట్లనూ, సెస్సులనూ, ఏ పనుల నిర్వహణకోసం విధించారో, ప్రాదేశిక బడ్జెటుల్లో చేర్చిన ఆ సర్వీసులు, పేరు స్థానిక సర్వీసులుగా పేర్కొన్నప్పటికీ, వాటి ప్రయోజనాలు, ఆయాస్థానిక ప్రాంతాలకు కేంద్ర ప్రభుత్వం తమ వద్ద అట్టి పెట్టుకున్న సర్వీసుల ద్వారా కలిగినంతగా, కలుగనందున వాటిని అచ్చంగా స్థానికమైనవని వర్గీకరించడం సరికాదు. ఆ మాటకు వస్తే, స్థానిక ప్రాంతాల దృష్టితో పరిశీలించినప్పుడు మొదట పేర్కొన్నవి అదనపు భారంగానే కనిపించాయి. అయినప్పటికీ వాటివల్ల స్థానిక ప్రాంతాల ప్రజలకు ఏవో ప్రయోజనాలు సమకూరినట్లు, స్థానిక ప్రాంతాల పై సెస్సులనూ రేట్లనూ విధించడం జరిగింది. నిజానికి వాటివల్ల స్థానిక ప్రాంతాలకు ఎటువంటి అదనపు ప్రయోజనమూ సమకూరలేదు. ఈ రేట్లూ, సెస్సులూ

విధించవలసి రావడానికి కారణమైన తొలగింపులు ఆదాయపు పన్నును రద్దుచేసినందువల్ల అవసరమైందన్న అంశాన్ని గమనించినట్లయితే, ఇది మరింత విచారకరమని తేటతెల్లంకాగలదు. న్యాయంగా అయితే రాష్ట్రాలకూ, పన్ను చెల్లింపు దారులకూ సహకరించడానికి ఆదాయపు పన్నును కొనసాగించి ఉండవలసింది. అయితే భారత ప్రభుత్వ ఆర్థిక శాఖలో చాలాకాలం వరకూ న్యాయోచిత తత్వానికి స్థానం లభించనే లేదు. కొంత మందికి అస్పష్టమైన సూత్రంగా ఈ విషయం కనిపించేది. ప్రాదేశిక, లేదా స్థానిక ఆవశ్యకతలను తట్టుకోవడానికి వీలుగా ఈ అంశాన్ని పరిశీలించదగిన అంశంగా ఏ ఒక్కరూ భావించలేదు. దీన్ని గుర్తించనేలేదు. ప్రాదేశిక ప్రభుత్వాలు ఈ సూత్రాలని ఉల్లంఘించినట్లయితే, ప్రాదేశిక ఆర్థిక వ్యవస్థల వికాసానికి అది ఆటంకంగా పరిణమించేది కాదు.

□□

# అధ్యాయం V

# కేటాయించిన ఆదాయాల ద్వారా బడ్జెటు 1877-78 నుండి 1881-82

ప్రాదేశిక బడ్జెటుల పథకం, ప్రస్తుతం మనం దాని రెండవ దశను పరిశీలించ బోతున్నాము. కలగలిసిన అభిప్రాయాలు లేకుండా ఈ పథకాన్ని ప్రవేశపెట్టడం జరుగలేదు. అపరిమితమైన ఆశలు పెట్టుకోవడం, కొన్ని సందేహాలూ, అనుమానాలూ కూడా కలగలిసి ఉండటం జరిగింది. ఈ పథకం ద్వారా పెట్టుకున్న ఆశలు ఏ మేరకు ఉండినవో, ఈ పథకాన్ని 1870లో ప్రవేశ పెడుతూ సర్ రిచర్డ్ టెంపుల్ వ్యక్తం చేసిన అభిప్రాయాన్ని గమనిస్తే విశద మవుతాయి:

"ఈ మినహాయింపు (ఆదాయ, వ్యయాలపై పెంపొందించిన నియంత్రణ) ఫలితంగా స్థానిక ప్రభుత్వాలు, వ్యయంలో పొదుపు చేసుకోవడం గురించి అధ్యయనం చేసి, ఖచ్చితంగా అమలు జరిపించే విషయంలో అదనపు అభిరుచిని పెంపొందించుకోగలవని ఆశించడం జరిగింది. తమ స్థానికాదాయాలను ప్రజలందరికీ ఆమోద యోగ్యమైన పద్ధతుల ద్వారా గానీ, స్వల్పమైన వ్యతిరేకత మాత్రమే ఎదురయ్యే పద్ధతుల ద్వారాగాని ఎప్పటికప్పుడు పెంపొందించు కోవాలన్న ప్రేరణ వాటికి కలుగుతుంది. ఆర్థిక వనరులను అభివృద్ధి పరచుకునే విషయంలో నిర్వాహక అధికార యంత్రాంగానికీ, పన్ను చెల్లించే వర్గాలకూ మధ్య మరింత సమగ్రమైన అవగాహన కుదరడానికి అవకాశం కలుగుతుంది; ప్రాదేశిక ఆర్థిక వ్యవస్థలో ప్రజలు ఆచరణాత్మకమైన పాత్ర నిర్వహించాలని వారికి బోధించడానికి అవకాశం కలుగుతుంది; క్రమంగా ప్రజలను స్థానిక స్వపరిపాలనా వ్యవస్థవైపునకు పురోగమింపచేస్తుంది; ఈ ప్రకారంగా పరిపాలనా - ఆర్థిక వికాసానికి దోహదం చేస్తుంది"[1]

ఈ రకమైన ఆశలను వ్యక్తం చేస్తూనే, ఆయన ఈ సందర్భాన్ని, నిరాశ కలిగినా సరే అందుకు సిద్ధంగా ఉండాలన్న సలహాను కౌన్సిల్ వారికి ఇవ్వడానికి ఉపయోగించుకున్నారు. తన అభిప్రాయాన్ని మరింతగా వివరిస్తూ ఆయన:

"నేనిక్కడ వ్యక్తం చేస్తున్నటువంటి ఆశలు, ఎంత విశ్వాసనీయంగా, నమ్మకంగా వ్యక్తం చేస్తున్నప్పటికీ, చివరికి అవి ఆశలేకదా! మిగతా అన్ని రకాల ఆశల వలెనే సాధ్యం కానూ వచ్చు; కాకనూ పోవచ్చు. ఈ అన్ని రకాల సంభావనలు ఉంటూ ఉండినప్పటికీ,

---

1. 1860-61 నుండి 1873-74 ల మధ్యకాలపు వార్షిక ఆర్థిక నివేదికలు అనుబంధాలతో సహా: కలకత్తా, ప్రభుత్వ ముద్రణాలయం సూపరింటెండెంట్ కార్యాలయం, 1873 పుట. 348.

నాకు మాత్రం గట్టినమ్మకం ఖచ్చితమైన విశ్వాసం ఉన్నదని, ఎటువంటి సందేహమూ లేకుండా, బ్రిటిష్ ఇండియా వారి కేంద్ర బడ్జెటుకు ఇది ప్రయోజనకరంగా ఉండగలదని ఘంటా పథంగా చెప్పదలచుకున్నాను. కొన్ని ప్రధానమైన సివిలు ఖర్చుల పద్దులను ఖచ్చితంగా పరిమితం చేయగలవు. ఆ పద్దుల విషయంలో కాలం గడిచినకొద్దీ వ్యయభారం పెరిగే అవకాశం ఇదివరకు ఉంటూ ఉండింది. వాటిని ఉన్నతమైన కేంద్ర అధికార వర్గం, విషయతత్వాన్ని అనుసరించి, స్థానిక అధికారుల అవసరాల దృష్ట్యా నిరోధించలేక పోయింది."

అయితే, ఈ సాధారణ ఆశలను అత్యధికంగా అధిగమించిన వాస్తవ ఫలితాలు సమకూరినాయి. ప్రాదేశిక ఆర్థిక వ్యవస్థల పద్ధతి ప్రవేశపెట్టడాన్ని సందేహాస్పదంగా భావించిన వారి సందేహాలన్నింటినీ వాస్తవిక ఫలితాలు పటాపంచలు చేశాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు కలిగిన ప్రయోజనాల వరకే పరిమితమై మనం పరిశీలించినట్లయితే ప్రాదేశిక నిర్వహణ, కేంద్రీయ నిర్వహణకన్నా ఎంతో పొదుపైనదని పూర్తిగా రుజువైంది. కేంద్ర ప్రభుత్వ అధీనంలో ఉన్నప్పుడు అయా సర్వీసుల నిమిత్తం అయిన ఖర్చులతో పోల్చి చూచినట్లయితే, ప్రాదేశిక నిర్వహణలో సాధించిన భారీ పొదుపు జరిగినట్లు పూర్తిగా రుజువైనదని చెప్పవచ్చు.

| సంవత్సరం | రిజిస్ట్రేషను మినహా బదిలీ అయిన అన్ని రకాల సర్వీసులకు, వాటి నుంచి లభించిన ఆదాయాలూ, కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించిన బెంగాల్ క్యామానైన విభాగాలు తప్ప మిగిలిన అన్నిరకాల విభాగాల నుంచి లభించిన ఆదాయాలపై, అదనంగా చేసిన ఖర్చులు |
|---|---|
| 1868-84 | 5,111,297 |
| 1884-85 | 5,606,248 |
| 1885-86 | 5,587,779 |
| 1867-68 | 5,821,438 |
| 1888-89 | 6,030,214 |
| 1869-70 | 5,856,310 |
| 1870-71 | 5,197,250 |
| 1871-72 | 4,835,238 |
| 1872-73 | 4,964,407 |
| 1873-74 | 5,329,180 |
| 1874-75 | 5,379,509 |
| 1875-6 Est. | 5,135,677 |

*కేంద్ర, ప్రాదేశిక, స్థానిక ఆర్థిక వ్యవస్థలు, 1876 నాటి నోట్సుకు సంబంధించిన అధికారిక సంపుటి నుంచి సమకూర్చినది.*

ఈ పద్ధతి ప్రయోజనాలను గురించి, ధృవీకృత విశ్వాసం కలిగినందువల్ల, ఊరట చెందిన భావంతో భారత ప్రభుత్వం, ప్రాదేశిక బడ్జెటుల్లో స్థానిక స్వభావం కలిగినట్టి లేదా, స్థానిక నియంత్రణకు అత్యధికంగా వీలున్నటువంటి మరికొన్ని సేవలను చేర్చడం

ప్రారంభించింది. అయితే ఈ విధంగా ప్రాదేశిక బడ్జెటుల్లో అదనపు సేవలను చేర్చి నందువల్ల ప్రాదేశిక ప్రభుత్వాలకు అదనపు నిధులను సమకూర్చే సమస్య మరింత ప్రాధాన్యాన్ని సంతరించుకున్నది. రాష్ట్రాల బడ్జెటుల్లో, చేర్చిన సర్వీసుల వల్ల లభించే ఆదాయానికీ - వాటి నిర్వహణకయ్యే ఖర్చులకూ మధ్యతేడా మొదట్లో చాలా స్వల్పంగా ఉండేది. అది రానురాను ప్రస్తుతానికి బాగా పెరిగింది. ఈ పథకం, విస్తృతీకరించిన రూపంలో విజయవంతం కావడానికి, ఈ అభాతాన్ని కేవలం కేటాయింపుల ద్వారా పూడ్చడం అనే పద్ధతి బొత్తిగా సరిపోలేదు. కేటాయింపుల ద్వారా బడ్జెట్ల విధానంలో అత్యంత తీవ్రమైన లోపం దాని ఖచ్చితత్వం. తమ నిర్వహణ నిమిత్తం నమోదయిన అదనపు సర్వీసులకు చేస్తున్న ఖర్చుల మొత్తం క్రమంగా పెరుగుతూ ఉంటే, కేటాయించే మొత్తాలు నికరంగా ఉంటూ ఉండినందువల్ల ఈ పద్ధతి సరఫరాను రాష్ట్రాలు అంగీకరించలేదు. ఈ పథకాన్ని మరొక అడుగు ముందుకు తీసుకొని పోయిన కీర్తివంతుడు సర్‌జాన్ స్టాటి, ఈ పద్ధతిలోని బలహీనతను గుర్తించారు. నికరమైన కేటాయింపుల స్థానంలో రాష్ట్రాలకు కొన్ని ఆదాయవనరులను సమకూర్చాలని ఆయన సంకల్పించారు. అలాంటి ఆదాయవనరుల ద్వారా రాష్ట్రాలు ఏమేరకు ఆదాయాలు సమకూర్చుకునేదీ ప్రధానంగా వాటి నిర్వహణాసామర్థ్యం మీద ఆధారపడివుంటాయి. ప్రాదేశికం చేసిన సర్వీసుల నిర్వహణకు గాను రాష్ట్రాలపై పడుతున్న పెరుగుతున్న భారాన్ని తగ్గించడమే ఈ ఏర్పాటు చేయడంలో ఆయన ప్రధాన లక్ష్యం అనేది నిర్వివాదాంశం. అయితే ఆయన మనసులో, ఆయన ఊహించిన ప్రకారం కేటాయించిన ఆదాయాల కేటాయింపుల పద్ధతిని సవరించడంలో, ఆయనకు మరొక ప్రధానమైన ఉద్దేశంకూడా ఉండేది. సమర్థమైన నిర్వహణా ఫలితమే ఆర్థిక పొదుపు అనే సూత్రం అప్పటికి నిలదొక్కుకున్నది. అయితే సమర్థమైన నిర్వహణ అంటే ఏమిటో ఖచ్చితమైన అవగాహన కొంతమందికి లేకుండేది. సర్ జాన్ స్టాటి మొట్టమొదటి సారిగా సమర్థమైన నిర్వహణ అంటే ఏమిటో ఖచ్చితంగా, నిర్ద్వంద్వంగా నిర్వచించారు. ఆయన కాలంనుంచీ ఆ సూత్రాన్ని, క్రమంగా, ప్రాదేశిక ఆర్థిక వ్యవస్థలకు అనువర్తింప చేయడంలో ప్రగతిని సాధించడమైనది. ఆయన నిర్వచనం ప్రకారం ఆర్థిక వ్యవస్థను సమర్థవంతంగా నిర్వహించడం అంటే -

"ఆర్థిక శాఖకు చెందిన మహానుభావులుగానీ, మహోన్నత ప్రభుత్వంవారి మరేశాఖకైనా చెందిన మహానుభావులు గానీ, వందలాది, వేలాది మైళ్ల దూరాన, కలకత్తాలోనో, సిమ్లాలోనో కూచుని చేపట్టే చర్యల వల్ల, అంకెలను పరీక్షించి, సర్క్యులర్లు జారీచేయడం వల్లాకాక, స్థానిక ప్రభుత్వాలకు ప్రత్యక్షంగా ఆ మాటకు వస్తే వాటికి స్వంతమైన అభిరుచిని, నిర్వహణలో కల్పించడం వల్ల సమర్థమైన నిర్వహణ సాధ్యపడుతుంది."[1]

ఇంద్రులో ఆయనకు, ఇటీవలి అనుభవాలనుంచి గట్టి మద్దతు లభించింది. ఇది వరకటి దశలో ఒనగూరిన ఫలితాలను పరిశీలించినప్పుడు, కేంద్ర ప్రభుత్వ నిర్వహణలోకన్నా

1. ఆర్థిక వివరణ, 1877-78.

రాష్ట్ర ప్రభుత్వాల నిర్వహణ సమయంలో కేటాయించిన సర్వీసుల నిర్వహణకు ఆదాయాల కన్నా తక్కువ ఖర్చుకావడమేకాక, రాష్ట్రాల ప్రత్యక్ష అజమాయిషీ - అవగాహన, చొరవల వల్ల, ఎక్కడో దూరంగా కూచుని, ప్రత్యక్ష అవగాహన లేకుండా నిర్వహించినప్పటికన్నా ఆయా సర్వీసుల వల్ల రాబడులు కూడా బాగా పెరిగాయి.

కేంద్ర ప్రభుత్వానికి జమకట్టేందుకుగాను, రాష్ట్ర ప్రభుత్వాలు శిస్తులను వసూలు చేసేట్లయితే, ఎగవేతలను సమర్థవంతంగా అరికట్టజాలవనీ, తమ ప్రత్యక్షప్రయోజనం నిమిత్తమే వాటిని వసూలు చేసేట్లయితే తప్పనిసరిగా అరికట్టగలవని జాన్ స్టూటీ చాలా కాలంగా దృఢంగా విశ్వసించేవాడు. ఆయన భాషలోనే చెప్పాలంటే -

"ఆదాయశాఖలను సమర్థవంతంగా నిర్వహించినప్పుడు ఒనగూరే ఆదాయాలు, కేంద్ర ప్రభుత్వానికి మాత్రమే కాక తమ ప్రభుత్వానికి అత్యధిక నిధులను సమకూర్చగలవనీ, తమ మనస్సుల్లో ఉన్నటువంటి అభివృద్ధి కార్యక్రమాలను అమలు చెయ్యడానికి అదనపు సాధన సామగ్రిని సమకూర్చుకోవచ్చునని రాష్ట్రప్రభుత్వాలు భావించినప్పుడు మాత్రమే అందరూ ఆశించే సమర్థవంతమైన పాలన సాధ్యపడుతుంది. అలా భావించేంత వరకు అది సాధ్యంకానేకాదు."

ప్రాదేశికంగా చేసిన సర్వీసుల ద్వారా ఆదాయాలు పెరగడం అనేది సాక్ష్యంగా, తాను ఎంతో కాలంగా ప్రతిపాదిస్తున్న సూత్రాన్ని సమర్థించేదిగా రుజువు కావడం ఆయనకు సంభ్రమాశ్చర్యాలు కలిగించింది. అందువల్ల రాబడులను పెంపొందించుకోవడం, రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థలలో బిగువులను సడలించడం అనే ఈ రెండు లక్ష్యాలను సాధించడానికి సర్‌జాన్ స్టూటీ, రాష్ట్రాలకు నిధుల సరఫరాను కేటాయింపుల ద్వారా సమకూర్చే పద్ధతిని ఆదాయవనరుల కేటాయింపుగా సవరించారు.

పొందుపరచిన సర్వీసుల రిసీట్లు

| కేటాయించిన సర్వీసులు | కేంద్ర ప్రభుత్వ నిర్వహణలో | | | | | రాష్ట్ర ప్రభుత్వ నిర్వహణలో | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | 1866-6 | 1867-8 | 1868-9 | 1869-70 | 1870-1 | 1871-2 | 1872-3 | 1873-4 | 1874-5 | 1875-6 |
| | పౌండ్లు | పౌండ్లు | పౌండ్లు | పౌండ్లు | పౌండ్లు | పౌండ్లు | పౌండ్లు | పౌండ్లు | పౌండ్లు | పౌండ్లు |
| రైళ్ళు | 89,260 | 96,910 | 141,218 | 133,806 | 128,773 | 149,888 | 195,755 | 271,915 | 297,198 | 326,023 |
| పోలీసు | 140,166 | 231,859 | 277,179 | 287,529 | 270,855 | 203,624 | 97,735 | 90,708 | 80,509 | 89,895 |
| విద్య | 53,256 | 66,869 | 67,207 | 72,848 | 60,740 | 76,789 | 80,869 | 101,306 | 99,530 | 101,909 |
| రిజిస్ట్రేషన్ | 86,997 | 127,070 | 153,488 | 165,048 | 147,152 | 155,262 | 171,735 | 121,470 | 172,111 | 184,461 |
| ప్రింటింగ్ | 3,333 | 3,282 | 2,803 | 3,718 | 9,244 | 10,923 | 14,383 | 21,174 | 18,220 | 18,066 |
| వైద్యం | ... | ... | ... | ... | 3,273 | 20,594 | 30,649 | 36,370 | 43,097 | 26,583 |
| ఇతరత్రా | 4,070 | 5,666 | 4,076 | 4,489 | 6,116 | 20,991 | 31,345 | 32,396 | 39,666 | 36,234 |

సర్ జాన్ స్టాటి అనుసరించిన పథకం కొత్తదేమీ కాదు. ప్రప్రథమంగా అమలు జరిపిందీ కాదు. 1870లో రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థలపై సాగిన చర్చలలో పాల్గొన్న వారి మనస్సుల్లో ఈ పథకం ఉన్నది. జాన్ స్టాటి స్వయంగా 1872[1]లోనే దీని గురించి వాదించారు. 1870లో ఈ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం అంగీకరించకపోవడానికి కారణం, ఏ ఆదాయ వనరుల పెరుగుదల పైన తమ ప్రభుత్వ సుస్థిర ఆధారపడి ఉండగలదో ఆ ఆదాయవనరులను శాశ్వతంగా అప్పగించడానికి ఇష్టపడకపోవడమే. ఈ కాలానికి కేంద్ర ప్రభుత్వ ఆర్థికస్థితి చాలావరకు మెరుగుపడింది. ఈ పథకం వల్ల పరిణమించే పరిపాలనా ప్రయోజనాలను అంగీకరించడానికి అంతవరకు ఇష్టపడనివారికి, ఆరు సంవత్సరాల పాటు రాష్ట్రాల నిర్వహణ ప్రయోగం ద్వారా సాధించిన ఫలితాలు మరింత విశ్వాసాన్ని పెంపొందింపచేశాయి. ఈ పథకం వల్ల వనరుల రాబడి పెంపొందడంతో బాటు, వ్యయంలో కూడా పొదుపు అధికం కావడమనే అవకాశాలు ఈ విశ్వాసానికి తోడైనాయి. ఈ అన్ని అంశాల సమీకృత సామర్థ్య శక్తి కారణంగా రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థల వికాసంలో ఒక నూతన దశ ప్రారంభమైనది.

నిధుల సరఫరాకు ఖచ్చితమైన పద్ధతి వల్ల, కేటాయించిన ఆదాయవనరుల ద్వారా బడ్జెటుల రూపకల్పనలో ఒక విశిష్టదశ ఆవిష్కారమైంది.

నూతన పద్ధతిలో, ఇప్పటికీ కేటాయింపులు ఒక అంశంగా కొనసాగాయన్న విషయాన్ని స్పష్టంగా గ్రహించాలి. ఏ ఆదాయ వనరుల రాబడి, పొందుపరచిన సర్వీసుల కయ్యే వ్యయానికి సరిగ్గా సరిపోతుందో అటువంటి ఆదాయవనరుల బదలాయింపులో ఇబ్బందులు ఎదురైనందువల్ల దీన్ని కొనసాగించవలసి వచ్చింది. ఏ విధంగా చూసినా ఇదివరకటి పద్ధతికీ -ఈనాటి పద్ధతికీ మధ్య ఎంతో కొంత తేడా ఉన్నదనే విషయం మాత్రం స్పష్టం. బదలాయించిన ఆదాయవనరుల ద్వారా ఒనగూరగలదని అంచనా వేసుకున్న రాబడి, వాస్తవంగా ఒనగూరకపోవడం, అందువల్ల తేడాలను ఏదో ఒక విధంగా కేటాయింపుల ద్వారా సర్దుబాటు చేయడం ఆయా రాష్ట్రాల అవసరాల మేరకు కొనసాగింది.

విభిన్న రాష్ట్రాలకు, సర్దుబాట్లు చెయ్యడానికి గాను కేటాయింపులను నిర్ధారించడం కొంత వరకు చాలా సంక్లిష్టమైన ప్రక్రియగా పరిణమించింది. వికాసపు రెండవ దశలో ఏర్పాట్లు చేసిన విధంగా రాష్ట్రాల బడ్జెట్ల రూపకల్పనలను గురించి విభిన్న రాష్ట్రాల వారీగా పరిశీలించడానికి పూనుకునే ముందు, ఈ సంక్లిష్ట ప్రక్రియను విపులీకరించుకోవడం సుకరం. ఈ పద్ధతిని ననుసరించి రాష్ట్ర ప్రభుత్వాల వనరులన్నీ మూడు వర్గాలుగా ఉండేవని మనం గుర్తించాలి. 1. పొందుపరచిన సర్వీసుల నుంచి ఒనగూరే ఆదాయాలు, 2. కేటాయించిన ఆదాయ వనరుల నుండి రాబడి, 3. సర్దుబాటు చెయ్యడానికి కేటాయించే మొత్తాలు,

1. 1872 జూలై 27వ తేదీనాటి ఆయన మినిట్సులో చూడండి.

ఒకానొక రాష్ట్రానికి, సర్దుబాటు చెయ్యడానికి గాను ఎంత మొత్తాన్ని కేటాయించాలనే దాన్ని తేల్చడం సున్నితమైన లెక్కింపుల పైన ఆధారపడి ఉండేది. సర్దుబాటు నిమిత్తం కేటాయించవలసిన మొత్తాల అంకెలను నిర్ధారించే ముందు, పొందుపరచిన సర్వీసుల ద్వారా లభించగల ఆదాయాన్నీ, కేటాయించిన ఆదాయవనరుల ద్వారా లభించే రాబడినీ నిర్ధారించుకోవలసి ఉంటుందనేది సర్వవిదితం. సాధారణ రాబడి అంచనా, అభిప్రాయాన్ని అనుసరించి ఉండేది. తయారుగా ఉన్నటువంటి ఓ చిత్తు పద్ధతిగా కేంద్ర ప్రభుత్వం అంతకు క్రితం రెండు సంవత్సరాల సగటు వ్యయాన్ని ప్రతి పద్దుకూ లెక్కకట్టి, సాధారణ అంకెను ఒకదాన్ని రూపొందించుకుని, దాని ఆధారంగా కేటాయింపులను లెక్కకట్టేందుకు పూనుకున్నది. అది విధంగా క్రితం సంవత్సరాల సగటు వార్షిక పెరుగుదల ఆధారంగా ప్రతి ఆదాయవనరు, సంవత్సరానికింత పెరుగగలదని అంచనా వేసింది. ఫలితంగా సాధారణ పెరుగుదల అంచనాను కలుపుకున్నప్పుడు క్రిందటేడాది కేటాయింపు కన్నా, రానున్న సంవత్సరపు కేటాయింపు పెరగడం మామూలైంది. సాధారణ పెరుగుదల ననుసరించి కేటాయించిన ఆదాయవనరుల వల్ల రాబడి పెరుగగలదన్న అభిప్రాయం వల్ల ఆ పద్దుకు గాను ముస్సుందు చేసే కేటాయింపు పరిమాణం తగ్గసాగింది. కేటాయించిన ఆదాయవనరుల రాబడి సాధారణంగా పెరుగగలదని వేసిన అంచనాలు కొన్ని సందర్భాలలో నిర్హేతుకమైనవీ, గత సంవత్సరాల ఉత్పాదకతతో పోలిస్తే అన్యాయమైనవి గానూ ఉండేవి. ప్రతి సందర్భంలో వనరుల వల్ల రాబడి ఎంత ఎక్కువ పెరుగగలదని అంచనా వేస్తే అంత ఎక్కువ పరిమాణంలో కేటాయింపు పద్దు తగ్గిపోయేది. ఈ పరిస్థితిని రాష్ట్రాలు సవాలు చేయవలసి వచ్చింది. రాష్ట్రాలను దువ్వడానికీ, అంచనాలు వేయడంలో సంభవించే పొరపాట్లను సరిచెయ్యడానికీ, కేంద్ర ప్రభుత్వం రాయితీలను ప్రకటించింది. అంచనా వేసిన మొత్తానికీ, వాస్తవ మొత్తానికీ తేడా వచ్చి, అది ఎక్కువగానీ, తక్కువ గానీ అయినప్పుడు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అట్టి మిగులునైనా,తరుగునైనా సమానంగా పంచుకోవాలని నిర్ణయించింది. సాధారణంగా అంచనా వేసిన దానికన్నా ఆదాయవనరు నుండి రాష్ట్రానికి వచ్చిన రాబడి పెరిగినట్లయితే, ఆ పెరుగుదల మొత్తంలో సగం వరకు కేంద్రం కేటాయించే మొత్తాన్ని తగ్గిస్తారు. అలాగే రాబడి తగ్గితే ఆ తగ్గిన మొత్తపు సగ భాగాన్ని కేంద్రం భర్తీ చేస్తుంది. ఉభయపక్షాలకూ ఇబ్బంది కలుగకుండా కేటాయింపులను సర్దుబాటు చేయడానికి కేంద్ర ప్రభుత్వానికి సౌకర్యంగా ఉండేందుకు వీలుగా సున్నితమైనట్టు ఈ పద్ధతులన్నింటినీ రూపుదిద్దారు. ఈ పద్ధతిని ప్రారంభించేప్పుడు ఊహించకపోయినప్పటికీ ఈ పద్ధతి ద్వారా మరొక అమోఘమైన ప్రయోజనం సమకూరింది. సాధారణ అంచనా కన్నా వాస్తవిక వ్యయంలో లోటు వచ్చినట్లయితే ఆ లోటులో సగాన్ని రాష్ట్రం భరించవలసి ఉంటుందన్న పద్ధతి వల్ల రాష్ట్రాల తమ ఖర్చులను పొదుపుగా, జాగ్రత్తగా నియంత్రించుకోవలసిన పరిస్థితి ఏర్పడింది. ఈ పద్ధతి వల్ల తమకు కేటాయించిన ఆదాయ వనరుల రాబడులను

రాష్ట్రాలు, విధిగా పొదుపుగా ఖర్చు చేయవలసి వచ్చేది. సాధారణ అంచనా కన్నా వాస్తవంలో ఏర్పడే లోటు నంతా కేంద్రమే భర్తీ చేయగలదన్న హామీ ఉండినట్లయితే, రాష్ట్రాలు తమకు కేటాయించిన ఆదాయ వనరుల ద్వారా రాబడులను పెంచుకోవడానికి గానీ, సాధారణ అంచనాలకు సరితూగే విధంగా రాబడులను పెచ్చింపచేసుకోవడానికి గానీ బహుశా అంతగా కృషి చేసి ఉండవు. లోటులో సగాన్ని భరించవలసి రాగలదన్న భయం, జాగ్రత్తగా నిర్వహించుకోకపోయినట్లయితే తమపైన పడే భారం మరింత పెరగగలదన్న భయం వల్ల రాష్ట్ర ప్రభుత్వాలు తమకు కేటాయించిన వనరుల నిర్వహణలో అత్యంత జాగ్రత్తగా నడుచుకున్నాయి. ప్రజలకు విరివిగా రాయితీలు ప్రకటించడం చాలావరకు అదుపైంది. అయితే వసూళ్ళలో కాస్త బలవంతం కూడా పెరిగింది. మిగులులో సగం తమకే చెందగలదన్న ప్రోత్సాహంతో సాధారణ అంచనాలకన్నా తమ వనరుల రాబడులను పెంచుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వాలు ఎనలేని కృషి చేశాయి. మిగులు మొత్తాన్ని కేంద్ర ప్రభుత్వమే తీసుకోగలదని అంటే రాష్ట్రాలు అలాంటి కృషి చేసేవి కాదు. లోటు ఏర్పడితే భరించవలసి రాగలదన్న భయం ఒక వైపు, మిగులులో సగం తమ వాటాకేనన్న ప్రోద్బలం మరోవైపూ, వ్యయంలో పొదుపు, వనరుల రాబడులను పెంచుకోవడం దృష్ట్యా పరిశీలించినప్పుడు, రాష్ట్రాల బడ్జెటు విధానాన్ని సమర్థవంతం చెయ్యడానికి దోహదం చేసాయి.

రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థల రంగంలో ఈ నూతన చర్యకు సంబంధించిన ఆలోచన, దానిని ఆచరించిన వ్యవహారాలను తెలుసుకున్న తర్వాత, దీనిలోగల కొత్తదనపు లక్షణాలను గ్రహించిన తర్వాత ఇప్పుడు మనం రాష్ట్రాల బడ్జెటుల్లో ఏ ఏ అంశాలు చోటు చేసుకున్నాయి, ఏ ఏ ఆదాయ వనరుల రాబడి, ఏ అంశాలపై చేసిన వ్యయాలను వాటిల్లో పొందు పరిచారన్న విషయాలను పరిశీలిద్దాం. రాష్ట్రాల బడ్జెటులన్నింటికీ సంబంధించి ఒకే సమగ్ర స్వరూపాన్ని ముందుంచడం, దురదృష్టవశాత్తు సాధ్యం కాదు. అన్ని రాష్ట్రాల బడ్జెటుల్లోనూ ఖర్చుల పద్దులు ఒకే రకంగా లేవు. ఏ రాష్ట్రానికా రాష్ట్రం విడివిడిగా చేపట్టి పరిశీలించాలి. అందువల్ల మనం 1877-8లో ఆయా రాష్ట్రాల బడ్జెటులు రూపొందిన తీరును ఏ రాష్ట్రానికా రాష్ట్రానికి విడివిడిగా పరిశీలించక తప్పదు.

## వాయువ్య రాష్ట్రాలు; అవధ్ [1]

మిగతా కొన్ని రాష్ట్రాల విషయంలో మాదిరిగానే, ఈ రాష్ట్ర బడ్జెటు విషయంలో కూడా ఇదివరకే కేటాయించిన పద్దులకు అదనంగా మరికొన్ని పద్దులను చేర్చి విస్తరించడానికి బదులుగా బడ్జెటు అంచనాలను కేవలం తిరిగి వివరించడం మాత్రమే జరిగింది. కొత్త రూపంలో, ఈ రాష్ట్ర బడ్జెటులో ఈ దిగువ వివరించిన వ్యయం పద్దులనూ, రాబడి పద్దులనూ చేర్చారు:

1. ఆర్థిక శాఖ నోటిఫికేషన్ నెం. 1807, గెజిట్ ఆఫ్ ఇండియా, ఒకటవ భాగం మార్చి 31, 1877, పు. 172.

| వ్యయం పద్దులు | ఆదాయం పద్దులు |
|---|---|
| 3. కేటాయించిన ఆదాయాలన్నింటి తిరిగి చెల్లింపు. | 1. భూమిశిస్తు - తెరాయ నుండి వసూళ్ళు. మిర్జాపూర్‌లోని డూడీ ఎస్టేట్ నుంచి. రాతి క్వారీల నుంచి వచ్చే రాబడులు. |
| 4. భూమిశిస్తు (సెటిల్మెంట్లు, జిల్లా మరియు గ్రామాధికారుల కిచ్చే అలవెన్సులు, బాహబర్ ఎస్టేట్స్, మరియు వాయువ్యరాష్ట్రాల ప్రభుత్వ ఉద్యోగుల ప్రత్యేక - తాత్కాలిక నష్టపరిహారాలు మినహాయించి) | IV. ఎక్సయిజు |
| 6. ఎక్సయిజు | IX. స్టాంపులు |
| 10. స్టాంపులు | XIII. చట్టాలు ; న్యాయం |
| 14. పరిపాలన (అక్కౌంట్లు మరియు కరెన్సీ అధికారులు మినహా) | XIV. పోలీసు |
| 16. చట్టాలు: న్యాయం (వాయువ్య రాష్ట్రాల ప్రభుత్వోద్యోగుల ప్రత్యేక తాత్కాలిక నష్టపరిహారాలు మినహా) | XVI. విద్య |
| 17. పోలీసు | XX. చిల్లర (ఎక్సేంజీల ద్వారా రాబడులు, బిల్లులపై ప్రీమియములు, క్లెయిము చెయ్యని బిల్లులు, ప్రతి సందర్భంలోనూ రు. 10,000లకు మించి విడిగా పేర్కొనని పద్దులను మినహాయించి) |
| 19. విద్య | ప్రజాపనుల ఆదాయం రాష్ట్రాల బడ్జెట్లో పొందుపరచి ప్రజా పనుల ఛార్జీలకు జతచేసిన ఆదాయాలు. |
| 21. వైద్యం (సివిల్ స్టేషన్ల ఇన్ఛార్జీలుగా ఉన్న వైద్యాధికారుల వేతనాలు మినహా) | |
| 22. స్టేషనరీ - ప్రింటింగు | |
| 28. చిల్లర (ధనాగారాలకు జమకట్టడం, రు. 10,000లకు మించిన, విడిగా వివరించని ఏదైనా పద్దు మినహా) | |
| సాధారణ ప్రజాపనులు, రోడ్లు, చిల్లర మళ్లర ప్రజాపనుల మెరుగుదల, సివిల్ భవనాలు (సీక్షమందు, తపాల కార్యాలయాలు, టెలిగ్రాఫ్ భవనాలు మినహా), యంత్ర పరికరాలు - కర్మాగారాలు; పి.డబ్ల్యు.డి.కి చెందిన ప్రజా పనుల వ్యవహారాలన్నింటికీ చెందిన వ్యవస్థాగతమైన ఏర్పాట్లు; మిలటరీ పనులు - సేద్యపు నీటి శాఖలు మినహా - కేంద్ర ప్రభుత్వం తమ ఖర్చుల నిమిత్తం కేంద్ర నిధులలోనుంచి చెల్లించే 20 శాతం నిధులు, వ్యవస్థాపరంగా నిర్వహించే పనులు - మరమ్మత్తులు. | |

ఆదాయవనరులను కేటాయించేటప్పుడు కేంద్ర ప్రభుత్వం ఈ దిగువ పేర్కొన్న షరతులను చేర్చింది:

"వాయువ్య రాష్ట్రాలు - అవధ్‌లకు చెందిన, రాష్ట్ర ప్రభుత్వాలు, ఎక్సయిజు, స్టాంపులు, చట్టాలు - న్యాయం (జైళ్ళు - రిజిస్ట్రేషన్లు కాక) పద్దుల పైన వచ్చే మొత్తం ఆదాయం ఈ పద్దుల క్రింది తిరిగి చెల్లింపులనూ, 6- ఎక్సయిజు, 10, స్టాంపుల ద్వారా రాబడులను సమకూర్చుకోవడానికి పెట్టే ఖర్చులను మినహాయించగా, రు. 83,75,000లకు మించినట్లయితే అందులో సగభాగాన్ని కేంద్రనిధికి జమ చేయవలసి ఉంటుంది."

ఒకవేళ రాబడి పైన వివరించిన అంకె కన్నా తగ్గినట్లయితే, తగ్గిన మొత్తంలో సగభాగాన్ని కేంద్ర నిధుల నుండి సర్దుబాటు చేయడానికి అంగీకరించింది. ఈ రాష్ట్రాల మిగులు పద్దులను లెక్కకు తీసుకుని ఈ సర్దుబాట్లకు పూనుకున్నారు. ఫలితంగా వాయువ్య రాష్ట్రాలు - అవధ్ బడ్జెటులో పొందుపరచిన సర్వీసులకు వెచ్చించే వ్యయం మొత్తాలు, పేర్కొన్న ఆదాయాలు - మరియు వాటికి మద్దతుగా లభించే ఏవైనా విరాళాలు రు. 83,75,000 లకు తగ్గినట్లయితే ఆ తేడాను, కేంద్ర నిధిలో వాయువ్య రాష్ట్రాలు - అవధ్‌కు చెందిన మిగులు నిధులకు జమ చెయ్యాలి; ఒకవేళ అధిక వ్యయం 83,75,000లకు మించినట్లయితే ఆ తేడాను, సదరు మిగులు నిధుల నుంచి తీసివేయాలి.

బెంగాల్

| బెంగాల్ బడ్జెటులో పొందుపరచిన వ్యయం పద్దులు | 1877-8నాటికి అమలులో ఉన్నగ్రాంట్లు | రిట్రెంచ్‌మెంటు | ప్రతిపాదిత సమీకృత గ్రాంట్లు |
|---|---|---|---|
| 3. ఎక్సయిజు, స్టాంపులు, చట్టం- న్యాయం, మరియు డిపాజిట్ల ద్వారా రాబడి నుండి తిరిగి చెల్లింపులు | 4,91,000 | | 4,91,000 |
| 4. భూమిశిస్తు (కలెక్టర్లు, డిప్యూటీ కమీషనర్లు మొ. వ్యవస్థాపక వ్యయం, భూమిశిస్తు వసూళ్ల నిమిత్తం అయ్యే ఖర్చులు) | 22,62,000 | | 22,62,000 |
| 6. స్పిరిట్లు - మందులపై ఎక్సయిజు, | 2,92,000 | | 2,92,000 |
| 8. కస్టమ్స్ - | 6,93,000 | | 6,93,000 |
| 9. ఉప్పు | 39,000 | | 39,000 |
| 11. స్టాంపులు | 2,38,000 | | 2,38,000 |
| 15. పరిపాలన (అకౌంట్ ఆఫీసులు, ప్రెసిడెన్సీ బ్యాంకుల కిచ్చే అలవెన్సులు, ప్రెసిడెన్సీ పద్ద | | | |

| బెంగాల్ బడ్జెటులో పొందుపరచిన శీర్షిక పద్దులు | 1877-78నాటికి అమలులో ఉన్నగ్రాంట్లు | రిడ్రెంచ్‌మెంటు | ప్రతిపాదిత సమీక్షిత గ్రాంట్లు |
|---|---|---|---|
| గల స్టేషనరీ కార్యాలయం, దేశంలో కొనుగోలు చేసిన స్టేషనరీ మినహాయించి) | 12,61,000 | | 12,61,000 |
| 16 చిన్న చిన్న శాఖలు వాతావరణ పరిశోధన, పురావస్తు పరిశోధన శాఖలు, గణాంక, గెజిటెడ్ శాఖలు మినహా) | 1,68,000 | | 1,68,000 |
| 17 చట్టం; న్యాయం (న్యాయాధికారులు మినహా) | 63,97,000 | 1,00,000 | 63,97,000 |
| 18 సముద్ర సంబంధ. | 10,92,000 | | 10,92,000 |
| 23 రాజకీయ (ప్రభుత్వ భవన పోలీసు గార్డు) | 7,000 | | 7,000 |
| 28 చెల్లింపులు (కూలీల చెల్లింపులు మినహా) | 25,000 | | 25,000 |
| స్టేషనరీ స్టాంపులు | 4,98,000 | 50,000 | 4,48,000 |
| 37 ప్రస్తుతంఅమలులో ఉన్నరాష్ట్రాల కేటాయింపు. | 1,10,59,000 | 4,40,000 | 1,06,19,000 |
| తపాలా భవన నిర్వహణ ఇత్యాది | 7,000 | ---- | 7,000 |
| మొత్తం | 2,45,29,000 | 5,90,000 | 2,39,39,000 |

బెంగాలు[1] రాష్ట్ర బడ్జెటును పునర్ రచించడానికి బదులుగా విస్తరించడం జరిగింది. అది పరిశీ పొందుపరచిన ఆదాయ - వ్యయ పద్దులకు అదనంగా మరికొన్నింటిని పొందుపరిచారు. ఈ పథకపు రెండవ దశ విషయంలో, పై పట్టికలో వివరించిన ప్రకారం బెంగాల్ ప్రభుత్వాన్ని ఆయా పద్దులకు బాధ్యం చేయడమైనది. ఈ బాధ్యతలను నిర్వహించడానికి బెంగాల్ ప్రభుత్వానికి ఈ దిగువ వివరించి ఆదాయ వనరులను అప్పగించడమైనది.

### కోటాయించిన ఆదాయాలు (000 లను తీసివేయడమైనది)

| రిజర్వ్ పద్దుల శీర్షికలు | ఆదాయపు అంచనా | ఊహించిన పెరుగుదల రేటు ననుసరించి అంచనా ఆదాయం | | | | |
|---|---|---|---|---|---|---|
| | 1876-7లో | 1877-8 | 1878-9 | 1879-80 | 1880-1 | 1881-2 |
| | రు. | రు. | రు. | రు. | రు. | రు. |
| IV ముందులు, స్థిరిట్ల ఎక్సయిజు | 6,300 | 6,400 | 6,500 | 6,600 | 6,700 | 6,800 |
| VI కస్టమ్స్ (మా. కస్టమ్స్ మినహాయించి గోదాములు, తరుగుదల అద్దెలు) | 3,600 | 3,600 | 3,600 | 3,600 | 3,600 | 3,600 |

1. గెజిట్ ఆఫ్ ఇండియా, పార్టు 1, 1877, మార్చి 31, పుట. 174

| రెవెన్యూ పద్దుల శీర్షికలు | ఆదాయపు అంచనా | ఊహించిన పెరుగుదల రేటు ననుసరించి అంచనా ఆదాయం | | | | |
|---|---|---|---|---|---|---|
| | 1876-7లో | 1877-8 | 1878-9 | 1879-80 | 1880-1 | 1881-2 |
| | రు. | రు. | రు. | రు. | రు. | రు. |
| VII. ఉప్పు (కొట్ల అద్దెలు, జరిమానాలు, జప్తులు, మిసిలేనియస్) | 220 | 220 | 220 | 220 | 220 | 220 |
| IX. స్టాంపులు | | | | | | |
| XIII. చట్టాలు; న్యాయం | 10,300 | 10,575 | 10,850 | 11,125 | 11,400 | 11,675 |
| XIV. సముద్రసంపద (పైలొటేజి రాబడులు, రిజిస్ట్రేషను - ఇతర ఫీజులు, మిసిలేనియస్) | 1,091 | 1,084 | 1,084 | 1,084 | 1,084 | 1,084 |
| XVI. చిల్లర (బిల్లుల మీద ప్రీమియంలు, క్లెయిము చెయ్యని బిల్లులు, 10,000లకు మించి పేర్కొనని పద్దులు మినహా అన్ని రకాలు) | 771 | 792 | 792 | 792 | 792 | 792 |
| మొత్తం | -- | 22,671 | 23,076 | 23,421 | 23,596 | 24,171 |

*పైన పేర్కొన్న గెజెట్ ఆఫ్ ఇండియాలోని స్టేటుమెంట్ల నుంచి రూపొందించినది.*

ఐతే, బదిలీ చేసిన వ్యయభారాలను భరించడానికి కేటాయించిన ఆదాయ వనరులు సరిపోనందున, సాధారణ అంచనాకు మించిన మొత్తాన్ని కేంద్ర ప్రభుత్వానికి జమకట్టవలసి కూడా ఉన్నందున కేంద్ర ప్రభుత్వం ఇంపీరియల్ నిధుల నుంచి బెంగాల్ ప్రభుత్వానికి ఈ దిగువ కేటాయింపులను చేసింది:-

| సంవత్సరం | కేటాయింపు |
|---|---|
| | రు. |
| 1877-78 | 48,32,000 |
| 1878-79 | 44,57,000 |
| 1879-80 | 40,82,000 |
| 1880-81 | 37,07,000 |
| 1881-82 | 33,32,000 |

## మధ్య పరగణాలో[1]

| వ్యయం పద్దులు | 1877-8 ఇదివరకే స్థిర పరచిన గ్రాంటు | తొలగింపులు | ప్రతిపాదిత సమీకృత గ్రాంటు మొత్తం |
|---|---|---|---|
| ఎక్సయిజు, స్టాంపులు, చట్టాలు:న్యాయం, ఇతర చిల్లరపద్దుల నుండి తిరిగి చెల్లింపులు. | 47,000 | ... | 47,000 |
| ఎక్సయిజు | 52,000 | ... | 52,000 |
| స్టాంపులు | 14,000 | ... | 14,000 |
| సెటిల్మెంటు ఛార్జీలు మినహా భూమిశిస్తు | 6,66,000 | | |
| పరిపాలన (అకౌంట్సు, కొరెన్సీ ఆఫీసులు కాక) | 3,39,000 | | |
| చిన్న చిన్న శాఖలు (వాతావరణ పరిశోధన, చరిత్ర, పరిశోధన విభాగాలు కాక) | 4,000 | 90,000 | 17,74,000 |
| చట్టాలు: న్యాయం | 6,91,000 | | |
| స్టేషనరీ మరియు స్టాంపులు | 69,000 | | |
| చిల్లర పద్దులు (ప్రొబేట్ చెల్లింపులు, సవరించిన బిల్లుల డిస్కౌంట్లు మినహా) | 5,000 | | |
| తిగువ దానిని కలిపేది - | | | |
| రాష్ట్రాల సేవలకు ప్రస్తుతమున్న గ్రాంటు | 27,73,000 | | 27,73,000 |
| మధ్య రాష్ట్రాలు భరించవలసిన సర్వీసులకు | | | |
| గాను మొత్తం గ్రాంటు | 46,60,000 | | 45,70,000 |

ఈ వ్యయాలను భరించడానికి కేంద్రప్రభుత్వం, మధ్య రాష్ట్రాల ప్రభుత్వాన్ని ఈదిగువ ఆదాయ వనరుల నుండి వచ్చే రాబడిని వాడుకోవడానికి అనుమతిని ప్రదానం చేసింది.

| వసూలయిన ఆదాయ వనరులు | 1876-7లో ఆదాయపు అంచనా | ఊహించిన పెరుగుదల రేటు ప్రకారం ఆదాయపు అంచనా | | |
|---|---|---|---|---|
| | | 1877-8 | 1878-9 | 1879-80 |
| | రు. | రు. | రు. | రు. |
| ఎక్సయిజు | 13,90,000 | 14,50,000 | 15,10,000 | 15,70,000 |
| స్టాంపులు | 9,70,000 | 9,75,000 | 9,80,000 | 9,85,000 |
| చట్టాలు:న్యాయం | 1,67,000 | 1,75,000 | 1,83,000 | 1,91,000 |
| చిల్లర పద్దులు (బిల్సుపై వచ్చే ప్రీమియములు, తక్కువ మొత్తాలకు డ్రాచేసిన ఎక్సేంజి బిల్లు, 10,000లకు మించి వేరుగాచూపించని మరేదైనాపద్దు) | 7,000 | 7,000 | 7,000 | 7,000 |
| మొత్తం | ----- | 26,07,000 | 26,80,000 | 27,53,000 |

*పైన వివరించిన గెజిట్ నుంచి కూర్చబడినది.*

1. గెజిట్ ఆఫ్ ఇండియా, పార్టు 1, 1877 జూన్ 2 పుట. 274

ఈ ఆదాయాలు కూడా సరిపోక పోయేసరికి, కేంద్ర ప్రభుత్వం ఇంపీరియల్ నిధుల నుంచి కొంత గ్రాంటుగా ఇచ్చి సర్దుబాటు చెయ్యాలని నిర్ణయించింది.

| సంవత్సరం | కేటాయింపు |
|---|---|
| | రు. |
| 1877-78 | 19,63,000 |
| 1878-79 | 18,90,000 |
| 1879-80 | 18,17,000 |

కేటాయించిన ఆదాయాలతో బాటున్న షరతును అనువర్తింపచేయడం వలన ఈ కేటాయింపులు మార్పులకు లోబడి ఉండేవి. ఆ షరతు ననుసరించి కేటాయించిన ఆదాయ వనరుల రాబడి సాధారణ అంచనా కన్నా పెరిగితే కేంద్రానికి అందులో సగం జమ కట్టవలసి వచ్చేది. అదే విధంగా పొందుపరచిన సర్వీసుల కయ్యే వ్యయం మామూలు అంచనా కన్నా పెరిగినప్పుడు ఆ పెరిగిన మొత్తంలో సగాన్ని కేంద్రం భరించేది.

### బొంబాయి

బొంబాయి[1] రాష్ట్ర ప్రభుత్వ బడ్జెటుకు వస్తే ఈ దిగువ పద్దులను బొంబాయి రాష్ట్ర ప్రభుత్వ బడ్జెటు నుంచి భరించాలని పొందుపరచడం జరిగింది.

| వ్యయం పద్దుల శీర్షికలు | 1877-8లో ఇదివరకే నిరాకరించిన గ్రాంట్లు | తొలగింపులు గ్రాంటు మొత్తం | సమీకృత |
|---|---|---|---|
| 3. తిరిగి చెల్లింపులు | 1,10,000 | | |
| 4. భూమి శిస్తు | 65,07,000 | | |
| 6. ఎక్సయిజు | 80,000 | | |
| 7. కస్టమ్స్ | 8,09,000 | | |
| 8. ఉప్పు | 5,69,000 | | |
| 14. పరిపాలన | 11,43,000 | | |
| 15. చిన్న చిన్న శాఖలు | 1,13,000 | | |
| 16. చట్టాలు: న్యాయం | 43,12,000 | 5,67,000 | 2,13,96,000 |
| 18 సముద్ర సంపద | 31,000 | | |
| 20. ఎక్లెసియాస్టికల్ | 3,25,000 | | |
| 21. వైద్యం | 2,68,000 | | |
| 22. స్టేషనరీ మరియు స్టాంపులు | 2,29,000 | | |
| 24. అలవెన్సులు, కేటాయింపులు | 64,81,000 | | |
| 26. సూపర్ ఆన్యువేషన్ అలవెన్సులు | 8,00,000 | | |
| 28. చిలర | 28,000 | | |
| రాష్ట్రసర్వీసులకు ప్రస్తుత కేటాయింపులను కలుపవలెను | 1,04,54,000 | | 1,04,54,000 |
| **మొత్తం** | 3,24,17,000 | 5,67,000 | 3,18,50,000 |

1. గెజెట్ ఆఫ్ ఇండియా - పార్టు I, 1877 ఆగస్టు 4, పుట 468.

ఇదివరకే పొందుపరచిన సర్వీసుల ద్వారా వస్తున్న రాబడులకు అదనంగా కేంద్ర ప్రభుత్వం బొంబాయి రాష్ట్ర ప్రభుత్వానికి ఈ దిగువ ఆదాయ వనరులను అప్పగించింది

కేటాయించిన ఆదాయ వనరులు (000 తొలగించనైనది)

| | కేటాయించిన ఆదాయ శీర్షికలు | 1876-77 లో ఆదాయపు | ఊహించిన పెరుగుదల రేటు వనరుల ననుసరించి ఆదాయపు అంచనా | | | | |
|---|---|---|---|---|---|---|---|
| | | | 1877-8 | 1878-9 | 1879-80 | 1880-1 | 1881-2 |
| | | | రు. | రు. | రు. | రు. | రు. |
| 1. | భూమిశిస్తు ఇనాందారీ సర్దుబాట్ల ద్వారా సర్వీసు కమ్యూటేషన్ల ద్వారా రాబడి | 5,199 | 6,624 | 6,624 | 6,624 | 6,624 | 6,624 |
| IV. | ఎక్సయిజు | 3,946 | 4,000 | 4,100 | 4,200 | 4,300 | 4,400 |
| | స్టాంపులు | 4,186 | 4,300 | 4,350 | 4,500 | 4,550 | 4,600 |
| | చట్టాలు: న్యాయం | 277 | 270 | 270 | 270 | 270 | 270 |
| | మొత్తం | | 8,570 | 8,720 | 8,970 | 9,120 | 9,270 |
| | చిల్లర. (ఎక్చేంజి. బిల్లుల ప్రీమియం మని ఆర్డర్లు. కాలంచెల్లిన మని ఆర్డర్లు. అమ్మకాలు. దర్భార్ సమర్పణలు. రు. 10,000లకు మించి పేర్కొనని అంశాలు | 52 | 70 | 70 | 70 | 70 | 70 |
| | మొత్తం | .... | 15,264 | 15,414 | 15,664 | 15,814 | 15,964 |

*గెజెట్ ఆఫ్ ఇండియా నుండి సమీకరించింది.*

ఆదాయ వ్యయాల మధ్య తేడాను సర్దుబాటు చెయ్యడానికి బొంబాయి బడ్జెటులో చేసిన కేటాయింపులు ఈ దిగువ విధంగా ఉన్నాయి:-

| సంవత్సరం | కేటాయింపులు రు. |
|---|---|
| 1877-78 | 1,53,20,000 |
| 1878-79 | 1,51,70,000 |
| 1879-80 | 1,49,20,000 |
| 1880-81 | 1,47,70,000 |
| 1881-82 | 1,46,20,000 |

ఈ కేటాయింపులు, మధ్య రాష్ట్రాలకు విధించిన పరతు వంటి పరతుకు లోబడే ఉండేవని గమనించవలసి ఉంటుంది.

### పంజాబ్

మిగిలిన రాష్ట్ర బడ్జెటుల్లో కేటాయించిన ఆదాయం సిద్ధాంతాన్ననుసరించి ఏర్పరచిన బడ్జెట్ పంజాబ్ బడ్జెటు.

బడ్జెటులో పొందు పరచిన శీర్షికలను ప్రత్యేకంగా ఇక్కడ చూపటం జరిగింది.

| పొందుపరచిన వ్యయ శీర్షికలు | 1877-88 ఏర్పాటైన గ్రాంటు | తొలగింపులు | ప్రతిపాదించిన సంఘటిత నికర గ్రాంటు |
|---|---|---|---|
| | రు. | రు. | రు. |
| రిఫండులు | 65,000 | | |
| భూఆదాయం (సెటిల్మెంట్ ఛార్జీలను మినహా) | 16,21,000 | | |
| ఎక్సైజు | 58,000 | | |
| స్టాంపులు | 72,000 | | |
| పాలన (ఖాతా, కార్యాలయం | | | |
| డబ్బు, సెటిల్మెంట్ సెక్రటరీ) | 9,74,000 | | |
| చిన్న శాఖలు | 16,00,000 | 2,24,000 | 51,38,000 |
| చట్టం: న్యాయం | 20,94,000 | | |
| వృద్ధాప్య, పదవీ | | | |
| విరమణ అలవెన్సులు | | | |
| ఓదార్పు, గ్రాట్యుటీలు | 3,38,000 | | |
| ఇతరాలు (రెమిటెన్సులు మినహా) | 41,000 | | |
| స్టేషనరీ స్టాంపులు | 83,000 | | |
| రాష్ట్ర ప్రభుత్వాల సర్వీసులకు | | | |
| ప్రస్తుతం అమల్లో ఉన్నవి చేర్చండి | 54,22,000 | ... | 54,22,000 |
| మొత్తం | 1,07,84,300 | 2,24,000 | 1,05,60,000 |

ఈ ఛార్జీలను భరించటానికి (defray) ఈ కింది ఆదాయాలను పంజాబు ప్రభుత్వానికి కేటాయించటం జరిగింది.

| కేటాయించిన ఆదాయాల శీర్షికలు | నికర ఆదాయం 1876-7 | అంచనా వేసిన రాబడి | | |
|---|---|---|---|---|
| | | 1877-8 | 1878-9 | 1879-80 |
| | రు. | రు. | రు. | రు. |
| అంచనా వేసిన పన్నులు | ... | ... | 12,00,000 | 12,00,000 |
| స్టాంపులు | | 24,85,000 | 25,05,000 | 25,25,000 |
| చట్టం - న్యాయం | | 4,15,000 | 4,15,000 | 4,15,000 |
| ఎక్సైజ్ | | 10,30,000 | 10,50,000 | 10,70,000 |
| మొత్తం | | 39,30,000 | 39,70,000 | 40,10,000 |
| ఇతరత్రా (వినిమయం వలవచ్చిన | | | | |
| లాభం, బిల్లుల ప్రీమియం, వినిమయం | | | | |
| లోని క్లెయిమ్ చెయ్యని బిల్లులు | ... | 60,000 | 60,000 | 60,000 |
| మొత్తం | ... | 39,90,000 | 52,30,000 | 52,70,000 |

ఈ ఆదాయాలను చేసుకోటం కోసం భారత ప్రభుత్వం, అభివృద్ధిలో తన వాటా స్టాంపుల నుంచి, చట్టం - న్యాయం నుంచి ఎక్సైజ్‌ల నుంచి కొంత కేటాయించుకొన్నది. అంచెనా వేసిన ఫలితం కన్నా, అంచనా వేసిన వ్యయం పెరిగినందువల్ల, సమతౌల్య సాధనకు పంజాబ్ ప్రభుత్వానికి ఈ క్రింది కేటాయింపులను ఇవ్వటానికి ఒప్పుకుంది.

| సంవత్సరం | కేటాయింపు | అభివృద్ధిలో తక్కువ వాటా, | ఎక్సైజ్, చట్టం-న్యాయంల నుంచి తుది కేటాయింపు |
|---|---|---|---|
| 1877-8 | 65,70,000 | 107,000 | 64,63,000 |
| 1878-9 | 53,40,000 | 85,000 | 52,55,000 |
| 1879-80 | 53,10,000 | ... | 53,10,000 |

మద్రాసు ప్రభుత్వం, ఈ ఆదాయ కేటాయింపుల నూతన సిద్ధాంతాన్ని అంగీకరించలేదు. పాత పద్ధతినే ఒప్పుకుంది. అస్సాం, బర్మా రాష్ట్ర బడ్జెటులను ఈ అధ్యాయంలో చేర్చలేదు. వాళ్ళ రాజ్యాంగాల్లో ఉన్న సిద్ధాంతం ముమ్ముందు చేసే అధ్యయనానికి సంబంధించిన అధ్యాయానికి చెందింది కనుక ప్రస్తుతం దీని అవసరం లేదని భావించడమైనది.

రాష్ట్ర బడ్జెట్‌ల అభివృద్ధిలో రెండోస్థాయి అధ్యయనాన్ని పూర్తిచేసే ముందు, అది ఉన్నప్పుడు సాధించిన ఫలితాలను తీసుకోడం అవసరం. ఎంతవరకు రాష్ట్ర ప్రభుత్వాలకు చాలినంత లభించింది. కేంద్ర ఖజానాకు ఎంత లాభం సమకూరింది. రాష్ట్రాలకు సాధించిన ఫలితాలను ఇవ్వగలిగింది - పరిశీలించడానికి ఇది అవసరం.

| రాష్ట్రాలు | సాంవత్సరిక మిగుళ్లు, లోట్లు | | | | |
|---|---|---|---|---|---|
| | 1877-8 | 1878-9 | 1879-80 | 1880-1 | 1881-2 |
| మధ్యపరగణాలు | 5,992 | 7,049 | -28,133 | 2,956 | 95,221 |
| బెంగాల్ | 173,380 | 158,932 | 82,523 | -11,313 | 255,189 |
| వాయువ్య రాష్ట్రాలు, అవధ్ | 4,469 | 237,100 | 320,729 | 280,790 | 667,613 |
| పంజాబ్ | 18,578 | 48,195 | 7,017 | 59,497 | 135,979 |
| బొంబాయి | -609,672 | 61,249 | -11,201 | 37,855 | 418,788 |

భారత ప్రభుత్వ ఆర్థిక, రెవెన్యూ ఖాతాల నుంచి గ్రహించటం జరిగింది.

దీని మూలంగా ఒక్క బొంబాయికి తప్ప తక్కిన రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం సరఫరా చేసిన నిధులు రాష్ట్ర బడ్జెట్ కార్యక్రమ నిర్వహణకు సరిపోవటమే గాక, వ్యయానికి అవసరమైన ఆదాయాన్ని కూడా సమకూర్చింది.

రాష్ట్రాలకు సరిపోయినంత ఉండటం, ఇవ్వటం అనేది 1879-80 లోను, 1880-1 లోను కేంద్ర ప్రభుత్వానికి చేసిన సహాయాన్ని బట్టి తెలుస్తుంది. వాళ్ళ విత్తాలకు ఆటంకం

కాకుండానే ఇవ్వటం జరిగింది. 1879వ సంవత్సర కేంద్ర ప్రభుత్వ ఆర్థిక విధానం కొంత క్లిష్టంగా ఉండింది. 1879-80లో 1,395,000 పౌన్లు రమారమిలోటు అంచనా వచ్చింది. రూపాయ విలువ తగ్గటం, ఆఫ్‌గనిస్తాన్‌తో శత్రుత్వం రావడం ఇందుకు ముఖ్యకారణాలు. రక్షణ దృష్ట్యా, భారత ప్రభుత్వం, స్థానిక ప్రభుత్వాల పాలనల కోసం తమ తమ ఖర్చులను తగ్గించుకోమని కోరింది. ఎంత తక్కువ ఖర్చు పెడ్తే అంత మంచిది. ఐచ్ఛిక వ్యయాన్ని (optional) ఆపివేయటానికి, వాయిదా వెయ్యటానికి, కేంద్ర, రాష్ట్ర, స్థానిక ప్రభుత్వాల్లో చర్యలు తీసుకోటం జరిగింది. అవసరమైతే తప్ప వాస్తవంగా అవసరం ఉంటే తప్ప జీతాల పెంపుదల కాని, సిబ్బంది పెంపుదలకు కాని ప్రతిపాదన లేమి చేయరాదు.[1] రెండో స్థాయి రక్షణకు గాను భారత ప్రభుత్వం ఆజ్ఞలను మంజూరు చేసింది. అందులో తదుపరి ఆదేశాలు వచ్చేవరకు- "సర్దుబాటు ఏర్పాట్లు స్థానిక ప్రభుత్వాలతోనే జరగాలి. రూ. 2500 పై చిలుకు అంచనా వేసిన కొత్త పనులను కేంద్ర, రాష్ట్రీయ నిధులకు భారంగా అంతకు ముందే మంజూరైనప్పటికీ ఖర్చు చేయరాదు.[2]

ఉత్పాదక ప్రభుత్వ పనుల వ్యయంమీద ఇంకా ఎక్కువగా అధిక స్థాయిలో తగ్గింపులు జరగాలని నిర్ణయించింది. భారత ప్రభుత్వ కేంద్ర బడ్జెట్‌లో సమతౌల్యసాధనకు ఈ పరిమితులు చాలవని భావించడం జరిగింది. పెరిగిన పన్నుకు ప్రత్యామ్నాయంగా ప్రభుత్వం ఒక ప్రణాళికను అనుసరించింది. ఈ ప్రణాళిక రాష్ట్ర బకాయిలకు గాను ఔదార్యంతో చేస్తున్న అధిక పన్నుల విధింపు ఉత్తమ ప్రత్యామ్నాయం అయినప్పటికీ రాష్ట్ర విత్త విషయంలో మౌలిక పరిస్థితులను రద్దుచేయటం, కేంద్ర ప్రభుత్వ బాధ్యతే. రాష్ట్ర ప్రభుత్వాలు కోరినప్పుడు ధర్మ కర్తృత్వ బాధ్యతగా విడుదల చేయవచ్చు. భారతదేశం రాష్ట్ర ప్రభుత్వాలతో చేసుకున్న షరతుల పవిత్రత కన్నా, ఆ ప్రభుత్వ పవిత్రతయే గొప్పది. అట్లే ఈ క్రింది మొత్తాలను కేంద్రప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాల మిగుళ్ళ నుంచి పొందింది.

| రాష్ట్రం | కేంద్ర ప్రభుత్వానికి సహాయాలు | | |
|---|---|---|---|
| | 1879-80 | 1880-1 | మొత్తం లక్షల రూపాయలలో |
| | రూ. | రు. | రూ. |
| వాయువ్య సరిహద్దు రాష్ట్రం | 10 | 10 | 20 |
| " | 7½ | 7 ½ | 15 |
| బొంబాయి | 4 | 4 | 8 |
| పంజాబ్ | 3 | 3 | 6 |
| బర్మా | 3 | 3 | 6 |
| మధ్యపరగణాలు | 2 ½ | 2½ | 5 |
| మద్రాసు | 2 | 2 | 4 |
| అస్సాం | 1 ½ | 1 ½ | 3 |
| మొత్తం | 33 ½ | 33 ½ | 67 |

1. ఆర్థికశాఖ తీర్మానం, నం. 4063.9 - 11-1878
2. ఆర్థికశాఖ తీర్మానం 1-5-1879. భారత ప్రభుత్వ గజెట్ మొదటి భాగం May 3, 1879 పే. 329

ఈ సహాయాలను 1882-3లో తిరిగి చెల్లించటం జరిగింది. అంతవరకు కేంద్ర ప్రభుత్వానికి అవి లాభదాయకాలే. కనీసం కేంద్ర ఖజానాకు కొంత ఊరట. వాస్తవానికి కేంద్ర ఖజానాకు సంక్రమించిన లాభం రాష్ట్ర ప్రభుత్వాలకు బదిలీ చేసిన సర్వీసుల కేటాయింపుల్లో తగ్గింపులు. ఈ తగ్గింపులు ఒక్కొక్క రాష్ట్రానికి ఎంత జరిగిందో ఈ కింద పొందుపరచటం జరుగుతున్నది.

| రాష్ట్రం | తగ్గింపు | |
|---|---|---|
| వాయువ్య రాష్ట్రాలు | 3,54,000 | మొత్తం కేటాయింపులో 5 శాతం |
| అయోధ్య | 73,000 | " |
| బెంగాల్ | 5,90,000 | " |
| మధ్య పరగణాలు | 90,000 | " |
| బొంబాయి | 73,000 | " |
| పంజాబ్ | 2,41,000 | " |

కేంద్ర ప్రభుత్వం పొందిన మొత్తం లాభం ఇంతటితో పూర్తవలేదు. దీంతోపాటుగా రెండు రకాల లాభాలను పేర్కొవాలి. కేటాయించిన ఆదాయాల ప్రామాణిక ఫలితాన్ని గమనించినప్పుడు దీన్ని మనం దృష్టిలో ఉంచుకోవాలి. న్యాయోచితంగా వీటి చరిత్రయే ఎక్కువ. రాష్ట్ర సర్వీసులకే భారత ప్రభుత్వం తగ్గింపు మొత్తాలను కేటాయించింది. ఫలితం ప్రామాణికంగా క్రిందిస్థాయిలో నుంచే ఏ రకంగా చేసేదో అంతకంటే ఎక్కువగా వీటిని అప్పజెప్పింది. కేటాయింపుల్లో ఈ తగ్గింపు అసాధారణ అంచనాలకు సంబందించింది. ఈ దత్తం చేసిన ఆదాయాలు, ప్రత్యక్షంగా వచ్చిన లాభం ప్రామాణికత కన్నా అధికమే. ఇవి ఆదాయాల నిలుపుదలకు సంబంధించిన నిబంధనలకు సంబంధించినవి. పరిస్థితులకు లోబడ్డ ఈ ప్రభుత్వం ఎంత సంపాదించిందని చెప్పటం కష్టం. మొత్తానికి కేంద్ర ఖజానాకు వచ్చిన లాభం రూఢి అయిందని చెప్పక తప్పదు.

ఈ విధంగా కేటాయింపు ఆధారంగా నిర్వహించిన రాష్ట్ర ఆర్థిక పథకం విజయవంతమైంది. కేంద్ర, రాష్ట్రాల రెండింటి దృష్ట్యా కూడా ఇది విజయవంతమైనది. ఇవి రెండూ పరస్పర అవగాహనలో ఈ పథకాన్ని ముందుకు నడిపి అభివృద్ధి సాధించాలన్నది మూడో స్థాయి.

□□

# VI అధ్యాయం

# ఆదాయవనరుల భాగస్వామ్యం ద్వారా బడ్జెటు 1882-83 నుండి 1920-21

రాష్ట్రాల బడ్జెటుల విస్తరణ దిశగా వేసిన ప్రతి అడుగులోనూ, ఇదివరకే వివరించినట్లు వాటిల్లో పొందుపరచే అంశాలకు అయ్యే ఖర్చులకూ, ఆదాయాలకూ మధ్య సమతుల్యం సాధించడమనే కష్టతరమైన పని కీలకాంశంగా ఉంటూ వచ్చింది. రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థల పరిణామంలో ఇంతవరకు చేపట్టిన రెండు చర్యలూ, ఒకటి 1871లోనూ మరొకటి 1877లోనూ, రాష్ట్రాల బడ్జెటుల సమతౌల్య సాధన దిశలో రెండు విస్పష్టమైన ప్రయత్నాలు. మొదటి సందర్భంలో కేంద్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వ సంచిత నిధి నుంచి కొన్ని మొత్తాలను రాష్ట్రాలకు కేటాయించేది. ఆ తరువాత చేపట్టిన విధానంలో ఈ పద్ధతి ద్రవ్యసరఫరా విధానాన్ని పాక్షికంగా సవరించి, రాష్ట్ర ప్రభుత్వాల వినియోగానికై కొన్ని ఆదాయ వనరులను కేటాయించడం జరిగింది. ఆదాయ వనరుల కేటాయింపు పద్ధతి 1871-2లో ప్రారంభించిన పద్ధతి యొక్క ఒక తీవ్రమైన లోపాన్ని సరిదిద్దడానికే ఉద్దేశించినది. ఆ పద్ధతిలో స్థానిక ప్రభుత్వాలు, తమ ఖర్చులను తామే భరించాలన్న నిబంధన ఉండేది. ఆ ఖర్చులేమో క్రమంగా పెరిగే తత్వం ఉన్నట్టివి. ఆదాయాలేమో ఖచ్చితంగా నిర్ధారించినవి కాకపోయినా, ఎదుగుదలకు అంతగా అవకాశం లేనటువంటివి. అందువల్ల సర్దుబాటు దృష్ట్యా పరిశీలించినప్పుడు రాష్ట్రాల బడ్జెటుల్లో లోటు ఏర్పడటం అనివార్యమయ్యేది. 1871 నాటి చర్యల కన్నా, 1877 చర్యలు మెరుగైనవే అయినప్పటికీ, ఆర్థిక వ్యవస్థ సర్దుబాట్లకు తగినంతగా ఉండనందువల్ల, మద్రాసు ప్రభుత్వం ఈ విస్తృత పద్ధతిని అంగీకరించడానికి నిరాకరించింది. 1877 పథకాన్ని బర్మా, అస్సాం రాష్ట్రాలకు వర్తింప చెయ్యలేదు. అయితే 1879లో కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని ఆ రాష్ట్రాలకు కూడా ప్రతిపాదించినప్పుడు, నూతన అధ్యాయాన్ని ప్రారంభించడం అనివార్యమైంది. కొన్ని రాష్ట్రాలలో నిరంతరం పెరిగే ఖర్చులను, నిర్ణీత ఆదాయాల నుంచి తట్టుకోవడం అనే సమస్యను పొదుపుగా ఖర్చు పెట్టడం, నిర్వహణా పద్ధతులను మెరుగుపరచుకోవడం వంటి చర్యల ద్వారా సాధించినప్పటికీ, బర్మా రాష్ట్రంలో ఈ కొరతను తీవ్రంగా గుర్తించడమైనది. రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థల పద్ధతిని ప్రారంబించిన అనంతరం 7 సంవత్సరాల కాలంలో ఆ రాష్ట్రపు వ్యయం సగటున రు. 1,98,45,970 దాకా ఉండేది. ఏడు సంవత్సరాలకు కేటాయించిన సగటు మొత్తాల పరిమాణం, ప్రత్యేక చేర్పులను కూడా కలుపుకున్నప్పుడు, రు. 2,20,770 దాకా ఉన్నది. అంటే రు. 21, 76,800లు అధికమన్నమాట. మొత్తమ్మీద ఏటా 3 లక్షల రూపాయలు అధిక కేటాయింపు జరిగిందన్నమాట. అయితే అదే కాలంలో జరిగిన ఖర్చులు

రు. 2,40,77,885 వరకూ ఉన్నాయి. అంటే రు. 42,31,915 అధికంగా ఖర్చయిందన్నమాట. అంటే ఏటా దాదాపు 6 లక్షల రూపాయలు. 3 లక్షల రూపాయల మేరకున్న అదనపు కేటాయింపులకూ, 6 లక్షల రూపాయల మేరకున్న అదనపు ఖర్చులకూ మధ్యన గల తేడాను కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక గ్రాంట్ల ద్వారా సర్దుబాటు చేయవలసి వచ్చింది. ఈ ప్రత్యేక గ్రాంటు ఏటా రు. 2 లక్షల 75 వేల వరకూ ఉంటుంది. రాష్ట్ర ప్రభుత్వ పరపతిని కాపాడేందుకు ఇలా చెయ్యక తప్పలేదు. [1]ఇలా అనుబంధ కేటాయింపులు జరుపుతున్నప్పుడు దాని ప్రభావం ఎంత నిరుత్సాహజనకంగా ఉంటుందో కేంద్ర ప్రభుత్వం గుర్తించకపోలేదు. ముందుగానే రాగల అవసరాన్ని గుర్తించి ఉండినట్లయితే, బర్మాకు, రాష్ట్రాల వారీ కేటాయింపులలో ముందుగానే 22 1/2 లక్షల దాకా పెంచి ఉన్నట్లయితే, ఆ తర్వాత, అంటే మొత్తాన్ని అనుబంధ కేటాయింపుల ద్వారా సమకూర్చి, పొదుపు సిద్ధాంతానికీ సమర్థమైన నిర్వహణా పద్ధతికీ భంగం కలిగించడం కన్నా ఎంతో బాగుండేదన్న అభిప్రాయం కలిగింది.

ద్రవ్య సరఫరా పద్ధతిగా కేటాయింపుల పద్ధతి ఎంత లోపభూయిష్టమైనదో బర్మా అనుభవం వల్ల కేంద్ర ప్రభుత్వం గ్రహించింది. రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థల విజయానికి ఆదాయ వనరులలో పెచ్చు తగ్గులను సర్దుబాటు చేసుకునే పద్ధతి ప్రధానమైనదని కేంద్రం గుర్తించింది. అందువల్ల బర్మాకు ఆదాయవనరుల కేటాయింపు అనివార్యమైనది. రాష్ట్రాల అవసరాలను బాగా అవగాహన చేసుకున్న అనంతరం, రాష్ట్రాలు కేంద్ర నిధులకు, తగినన్ని మిగులు నిధులను సమకూరుస్తున్న విషయాన్ని గ్రహించిన కేంద్ర ప్రభుత్వం, "ఇదివరకటి కన్నా మరింత ఉదారంగా, తమ వాస్తవ అవసరాలకు సరఫరాలను పొందే అర్హత రాష్ట్రాలకు ఉండవలసిందే" [2] నని కేంద్రం అంగీకరించింది. బర్మా రాష్ట్రానికి ఉదార కేటాయింపుల పద్ధతి నుంచి, సరఫరా రంగంలో నూతన పద్ధతిని అనుసరించడం జరిగింది. 1877-8లో, మధ్యపరగణాలు, వాయువ్యరాష్ట్రాలు - అవధ్, పంజాబ్, బొంబాయి, బెంగాల్ ఈ అయిదు రాష్ట్రాలతో చేసుకున్న ఏర్పాటు ఫలితంగా, భారత బడ్జెటులో పొందుపరచే ఆదాయ వ్యయ శీర్షికలను, విస్పష్టమైన రెండు వర్గాలుగా విభజించడం జరిగింది: (1) పూర్తిగా కేంద్రపరమైనవి; (2) పూర్తిగా రాష్ట్రాలపరమైనవి. (3) కేంద్ర - రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త పరమైనవి.[3] పూర్తిగా కేంద్ర - రాష్ట్ర ప్రభుత్వ పరమైన ఆదాయ వ్యయ శీర్షికలు, బర్మా విషయంలో కూడా ఇతర రాష్ట్రాల మాదిరిగానే ఉండేవి. కేంద్ర రాష్ట్రాల సంయుక్త పరమైన వన్న పేరుతో విడిగా రూపొందించిన పద్దు విషయంలోనే తేడాలు వచ్చాయి. దీని ప్రకారం కొన్ని రకాల ఆదాయాలనూ, వ్యయ భారాలనూ మిగతా వాటితో వేరుపరచి

1. ఆర్థిక శాఖ తీర్మానం నెం. 1488, తేది. 1879 మార్చి 26 పేరా 2
2. ఆర్థిక శాఖ తీర్మానం నెం. 1488, తేది 1879 మార్చి పేరా. 22
3. ఆర్థిక వివరణ 1879-80, పేరా. 24

రూపొందించారు. కొంత మేరకు నిర్ణీతమైన దామాషా ప్రకారం వీటిని కేంద్ర - రాష్ట్ర ప్రభుత్వాల మధ్య పంపిణీ చేశారు. ఈ ఏర్పాటు ప్రధాన లక్ష్యం రాష్ట్రాల ఆదాయ వనరులలో నిర్ధారిత తత్వానికి బదులుగా సర్దుబాటు తత్వాన్ని ప్రవేశపెట్టడమే. ఇతర రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థల విషయంలో వాటికి నిర్ణయించిన కేటాయింపుల స్థానంలో ఆదాయ వనరులను కేటాయించే పద్ధతిని ప్రవేశపెట్టినందువల్ల ఈ సర్దుబాటు తత్వాన్ని సాధించారు. అయితే వాటి ఆదాయాలలో ఖచ్చితమైన ఆదాయాలున్నంత మేరకు వాటి ఆర్థిక వ్యవస్థలలో నిర్ధారిత తత్వం ఉన్నట్లే. అయితే బర్మా విషయంలో మాత్రం, నిర్ధారిత కేటాయింపుల స్థానంలో, క్రమంగా పెరిగే ఆదాయ వనరుల్లో వాటాలను ప్రవేశపెట్టినందువల్ల రాష్ట్ర ఆదాయం సమగ్రమైన సర్దుబాటు (సాగుడు) తత్వాన్ని పుణికి పుచ్చుకున్నట్లయింది. అలా చేసి ఉండకపోతే పెరుగుతున్న వ్యయభారాన్ని భరించడం ఎంతో కష్ట సాధ్యంగా పరిణమించి ఉండేది.

ఆదాయవనరుల్లో వాటాల పద్ధతి ప్రకారం బర్మా రాష్ట్ర బడ్జెటు చట్రాన్ని తిరిగి రూపొందించడంలో, పూర్తిగా కేంద్రపరమైనవిగా వర్గీకరించిన ఈ దిగువ అంశాలు మినహా, అన్ని రకాల ఆదాయ, వ్యయాలను పూర్తిగా రాష్ట్రపరమైనవిగా వర్గీకరించారు:-

| | | |
|---|---|---|
| 1. | సైన్యం | ఆదాయవ్యయాలు |
| 2. | తపాలా కార్యాలయం | " |
| 3. | తంతి | " |
| 4. | లెక్కల శాఖ | " |
| 5. | వాతావరణ శాఖ | " |
| 6. | రాజకీయ శాఖ | " |
| 7. | సంచిత నిధికి జమలు, ఎక్చేంజి బిల్లులపై ప్రీమియము, క్లెయిము చెయ్యని ఎక్చేంజి బిల్లు | " |

కేంద్ర - రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్తపరమైనవిగా వర్గీకరించిన మూడవ రకపు ఆదాయవనరుల్లో ఈ దిగువ అంశాలు పొందుపరిచారు:-

1. భూమిశిస్తు, కాపిటేషను పన్నుతో సహా, అయితే మత్స్యపరిశ్రమ, కేవలం మత్స్య పరిశ్రమకే చెందినవిగా వర్గీకరించడానికి వీలులేని, భూమిశిస్తుల తిరిగి చెల్లింపు, వసూలు ఛార్జీలు, సెటిల్మెంటు ఛార్జీలను మినహాయించి.
2. అటవీ ఆదాయం. తిరిగి చెల్లింపులకయ్యే వ్యయం.
3. బియ్యంపైన విధించే ఎగుమతి సుంకం, తిరిగి చెల్లింపులు.
4. ఉప్పు ఆదాయం; తిరిగి చెల్లింపులకయ్యే ఖర్చు.

ఈ మూడవ శ్రేణిలోని అంశాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పంచుకోవడానికి నిర్ణయించిన దామాషా ప్రకారం కేంద్రం వంతు, $^{5}/_{6}$ గా, రాష్ట్రం వంతు $^{1}/_{6}$ గా ఉంటుంది. ఈ రకమైన సరఫరా పద్ధతిని అనుసరించినందువల్ల, ఇతర రాష్ట్రాల మాదిరిగా కాకుండా బర్మా, సాగుడు (సర్దుబాటు) గుణం కలిగిన నిధులను పొందగలిగింది. ఇందులో ఉభయ ప్రభుత్వ వాటాలు నిర్ధారితమై ఉన్నప్పటికీ, కేటాయించిన, లేదా వాటాకు వచ్చిన మొత్తం ఆదాయ పరిమాణాన్ని బట్టి ఏ సంవత్సరానికా సంవత్సరం రాబడి మారుతూ ఉండేది. అయితే బర్మా ప్రభుత్వం తన అధీనానికి అప్పగించిన ఆదాయ వనరులను ఏ విధంగా పెంపొందించుకుంటున్నదనే అంశంమీద మొత్తం పరిస్థితి ఆధారపడి ఉండేది. అది కనుక, తన విధిని సక్రమంగా నిర్వహించినట్లయితే, ఇతర రాష్ట్రాల వలె దాని శ్రమ వృధా అయిపోయేది కాదు.

ఇదే సూత్రాన్ని, ఇంతవరకు 1871 నాటి పాత పద్ధతిలో ఉండిన అస్సాంకు కూడా వర్తింపచేశారు. బర్మా విషయంలో నూతన పద్ధతి అమలు ప్రారంభమైన తర్వాతనే, అస్సాంతో ఈ కొత్త ఏర్పాటు చేసుకోవడం జరిగినప్పటికీ, రాష్ట్రాల బడ్జెటుల్లో సమతౌల్యం సాధించే సూత్రాన్ని, ప్రశంసనీయమైన విధంగా అమలుజరపలేదు. సూత్రాన్ని సాధించే దిశగా ముందడుగు వేయడంలో జరిగిన ఈ తృటికి కారణం, కేంద్ర ప్రభుత్వ ఊగిసలాట విధానం కాదు; సందర్భానికి సరిపడే అవసరాన్ని బట్టి అలా జరిగింది. ఈ రాష్ట్రాన్ని బెంగాల్ రాష్ట్రంలో విలీనం చెయ్యాలన్న సంకల్పం ఉండినందువల్ల, అస్సాం రాష్ట్ర బడ్జెటును, బెంగాల్ రాష్ట్ర బడ్జెటును ఏ ప్రణాళిక ననుసరించి రూపొందిస్తున్నారో అదే ప్రణాళిక ననుసరించి రూపొందించినట్లయి, వాటి ఆర్థిక విలినీకరణ పరిపాలనా విలినీకరణ వలెనె సులభతరం కాగలదని భావించారు. అందువల్ల 1877 నుంచి బెంగాల్ రాష్ట్ర బడ్జెటులో ఆదాయ, వ్యయ శీర్షికలు ఏ ఏ అంశాలకు సంబంధించి ఉండేవో, వాటన్నింటినీ, తాత్కాలిక ప్రాతిపదికపైన కేంద్ర బడ్జెటుకు మార్చిన న్యాయాధికారుల" శీర్షికతో సహా, 1879లో

అస్సాం బడ్జెటులో కూడా పొందుపరిచారు. నూతన సూత్రాన్ని అనువర్తించిన ఒకే ఒక అంశం, అస్సాం బడ్జెటులో భూమిశిస్తును, కేంద్ర - రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన ఉమ్మడి అంశంగా చేర్చారు. ఇందులో 4/5వ వంతు రాష్ట్రానికి, 1/5 వంతు కేంద్రానికి వాటాగా నిర్ణయించారు.[1]

ఈ రెండు రాష్ట్రాలకు సంబంధించిన నూతన ఏర్పాటుకు చెందిన లాభదాయకమైన ఫలితాలను, ఈ రెండు రాష్ట్రాలకు పాత పద్ధతిలో రూపొందించిన బడ్జెటు అంచనాలకూ కొత్త పద్ధతిలో రూపొందించిన బడ్జెటు అంచనాలకూ మధ్యగల తేడాలను వివరించే ఈ దిగువ పట్టికను పరిశీలిస్తే సులభంగా బోధపడుతుంది:

1. ఆర్థికశాఖ తీర్మానం నెం. 1598, తేదీ 1879 ఏప్రిల్, 17.

## 000 వదలివేయనైనది

| | అస్సాం బడ్జెటు అంచనాలు | | | | బర్మా బడ్జెటు అంచనాలు | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| | పాత పద్ధతి | | కొత్త పద్ధతి | | పాత పద్ధతి | | కొత్త పద్ధతి | |
| | 1878-9 | 1879-80 | 1878-9 | 1979-80 | 1878-9 | 1879-80 | 1878-9 | 1879-80 |
| | పౌండ్లు | పౌండ్లు | పౌండ్లు | పౌండ్లు | పౌండ్లు | పౌండ్లు | పౌండ్లు | పౌండ్లు |
| రెవిన్యూ | 2115 | 2110 | 3657 | 3596 | 4013 | 4078 | 9459 | 9673 |
| ఖర్చు | 2253 | 2261 | 3480 | 3566 | 4169 | 5111 | 8926 | 10119 |
| మిగులు | ... | ... | 177 | 30 | ... | ... | 533 | ... |
| తరుగు | 138 | 151 | ... | ... | 156 | 1033 | ... | 526 |
| నికర బాలెన్సు | 206 | 55 | 521 | 555 | 873 | 161 | 1562 | 1436 |

*కేంద్ర ప్రభుత్వ ఆర్థిక, వాణిజ్యశాఖ తీర్మానం నెం. 1249 తేది, 1879 మార్చి 13 నుండి*

ఆదాయాలలో వాటాల పద్ధతి ప్రకారం నూతన విధానాన్ని బర్మా, అస్సాం రాష్ట్రాలలో ఒక్కసారి ప్రవేశపెట్టిన తర్వాత, మిగతా రాష్ట్రాలకు ఇదే విధానాన్ని వర్తింపచేయకుండా ఉండగలగడం కేంద్ర ప్రభుత్వానికి సాధ్యపడలేదు. 1877లో చేసిన ఏర్పాట్లు కొద్ది కాలమే అమలులో ఉండటమే కాక, అన్ని రాష్ట్రాలకూ సమకాలం వరకు కూడా అమలులో లేవు. ఒక బెంగాలు - బొంబాయి రాష్ట్రాల విషయంలో మాత్రమే ఈ ఏర్పాట్లు 1877-8 నుంచి ఐదు సంవత్సరాల వరకు అమలులో ఉన్నది. బర్మా - అస్సాం రాష్ట్రాల విషయంలో కూడా అవి అంతమైనాయని దీనివల్ల తెలుస్తూనే ఉన్నది. ఆదాయాలలో భాగస్వామ్యం ప్రాతిపదికమీద పునర్నిర్మించవలసిన అవసరం ఏర్పడింది. ఈ ప్రక్రియను కేంద్ర ప్రభుత్వం జాప్యం చేసింది. అలా చేయడంలో విజ్ఞతను ప్రదర్శించింది. ఆదాయాలలోనూ, భారాలలోనూ వాటాలకు సంబంధించిన ఈ నూతన విధానాన్ని సార్వత్రిక ప్రాతిపదికపై అమలు జరపడం అంత త్వరగా చేయవలసిన మార్పు కాదు. దీనిని ప్రయోగదశలోనే ఉంచినట్లు పరిగణించడమే విజ్ఞత. రాష్ట్రాల బడ్జెటుల విషయాన్ని ఏకపక్షంగా నిర్ణయించి నందువల్ల సంభవించే అసౌకర్యాలను గమనించడం కూడా జరిగింది. రాష్ట్రాల బడ్జెటుల్లో అనేక సమగ్రమైన సంపూర్ణ ఆర్థిక వ్యవస్థ అంగాలే అనగా కేంద్ర బడ్జెటు అంగాలే నన్న సత్యాన్ని కేంద్రప్రభుత్వం గమనించింది. మిగతా అందరి అవసరాలనూ, కోరికలనూ, అత్యవసర పరిస్థితులనూ గమనించకుండా ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రం బడ్జెటు అంచనాలను రూపొందిస్తూ పోవడం సరైన పద్ధతి కాదని గ్రహించడమైనది. ఒకదాని కోరికలను, మరొకదాని అవసరాలతో పోల్చి నిర్ణయించే ఈ పోల్చి చూచి, సర్దుబాట్లు చేసే ప్రక్రియను, విభిన్న రాష్ట్రాలను సమదృష్టితో చూడగలిగినప్పుడే వాంఛనీయమైన ఫలితాలు సాధించవచ్చు కనుక, రాష్ట్రాల బడ్జెటుల నన్నింటినీ ఒకేసారి పరిశీలించవలసి ఉంటుంది. ఈ పరిశీలన ప్రాధాన్యతను గమనించి, బర్మా - అస్సాం రాష్ట్రాల అనుభవాల ప్రయోజనాలను పొందడానికి సమయం

గడించేందుకు, కేంద్రప్రభుత్వం రాష్ట్రప్రభుత్వాల ఆమోదంతో - ఆయా సందర్భాలను బట్టి తగ్గించడానికి లేదా పొడిగించడానికి పూనుకొని, అన్ని ఒప్పందాలూ చివరికి 1882 మార్చి 31కి అంతమయ్యేట్లు ఏర్పాట్లు చేసుకున్నది.

## 1882-3 ఆర్థిక ఏర్పాట్లు

1882-3 నుంచి అన్ని రాష్ట్రాలతోనూ చేసుకున్న ఆర్థిక ఏర్పాట్లు, 1878లో బర్మాలో అమలుపరచిన సూత్రాన్ని విస్తరించడమే నన్నది గమనార్హం.[1] ఆదాయ - వ్యయాలకు సంబంధించిన కొన్ని శీర్షికలను - సాధ్యమైనన్ని తక్కువ వాటిని, స్వల్పమైన స్థానిక మినహాయింపులతో పూర్తిగా కేంద్ర ప్రభుత్వపరమైనవిగా వర్గీకరించడం జరిగింది.

ఇతర అంశాలను పూర్తిగా రాష్ట్రాలపరమైనవిగా వర్గీకరించారు. మిగిలినవాటిని మధ్యస్థంగా సంయుక్తమైనవిగా వర్గీకరించి, కేంద్ర - రాష్ట్ర ప్రభుత్వాలు చాలావరకు సమానంగా భరించేవిగా ఏర్పాటు చేశారు. రాష్ట్రాల పరంచేసిన అంశాల నుండీ, వాటాలుగా పొందే ఆదాయాల నుండీ వచ్చిన రాబడుల కన్నా, రాష్ట్రాల పరమైన వ్యయం పెరిగిన సందర్భాలలో అదనపు భారాన్ని ఇదివరకటి మ్మాదిరిగా, కేంద్రనిధి నుంచి నిర్ధారిత కేటాయింపుల ద్వారా భరించడానికి బదులు, బర్మా విషయంలో తప్ప పూర్తిగా కేంద్ర ప్రభుత్వ ఆదాయంగా వర్గీకరించిన భూమిశిస్తులో ప్రతిరాష్ట్రానికీ నిర్ధారిత శాతం ప్రకారం కేటాయింపు జరపడం ద్వారా సర్దుబాటు చేశారు. బర్మా విషయంలో ఈ శాతాన్ని, కేంద్ర ప్రభుత్వానికి పూర్తిగా చెందిన బియ్యపు ఎగుమతి సుంకానికీ, ఉప్పు ఆదాయానికీ కూడా విస్తరింపచేశారు.

1882 రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థల పథకాన్ని విస్తరించడంతో పాటు, ప్రస్తుతం వర్గీకరించిన మూడురకాల వర్గీకరణలకు ఆదాయ- వ్యయాలకు సంబంధించిన వివిధ శీర్షికలను సమీకరించడంలో సులభమైన, సమానమైన సూత్రాలను రూపొందించాలని కూడా కేంద్రప్రభుత్వం ఆతురత చెందింది. 1877లో కుదుర్చుకున్న ఒప్పందాలు విభిన్నంగానూ, సంక్లిష్టంగానూ ఉండేవన్న విషయాన్ని మనమిక్కడ గుర్తించవలసి ఉంటుంది. అన్ని రాష్ట్రాలకూ ఒకే రకమైన వ్యయభారాలను నిర్ణయించలేదు. ఒక వ్యయభారం ఒక రాష్ట్రంలో రాష్ట్రపరంగా ఉంటే, మరొక రాష్ట్రంలో కేంద్రపరంగా ఉండేది. అదే విధంగా వ్యయభారాన్ని బదిలీ చేసినప్పుడు తరుచుగా ఒక గ్రాంటును విభజించేవారు. ఒక భాగాన్ని రాష్ట్రపరంచేసి మరొక భాగాన్ని కేంద్రపరమైనదిగా అట్టిపెట్టుకునేవారు. ఆదాయపక్షంగా కూడా ఏర్పాటు తక్కువ సంక్లిష్టమైనదిగా ఉండి ఉండలేదు. కేటాయించిన ఆదాయవనరులను లెక్కకట్టడంలో కూడికలు చాలా క్లిష్టతరంగా ఉండేవి. 1882 ఏర్పాట్లలో ఈ రెండు రకాల లోపాలూ తొలగిపోయాయి. ఏ ఏ ఆదాయ, వ్యయశీర్షికలను రాష్ట్రాల పరం చేశారు, వేటిని కేంద్రానికి అట్టిపెట్టారు, వేటిని ఏ మేరకు విభజించారనేది స్పష్టపరచడానికి ఈ దిగువ విధంగా ప్రయత్నించారు.

1. కేంద్ర ప్రభుత్వ ఆర్థిక వాణిజ్యాల తీర్మానం నెం. 3353 తేది. 1881 - సెప్టెంబరు -13

## ఆదాయాలు

| | | కేంద్రపరం | రాష్ట్రపరం |
|---|---|---|---|
| 1. | భూమి శిస్తు | రాష్ట్రవరసలో ఉన్నది. పోను మిగిలిన దంతా | బర్మాలో,మత్స్య పరిశ్రమ, వాయువ్య, అవధ్ రాష్ట్రాల్లో తెరై, బహేబర్, దూధి ఎస్టేట్ల వసూళ్ళ నుంచి వీటి మిల్లుల బాడుగలు, రాతిక్వారీల బాడుగలు, బొంబాయిలో పునరుద్ధరించిన సర్వీసు భూములపై బాడుగలు, సర్వీసు తగ్గింపులు, అన్ని రాష్ట్రాల్లోను నిర్ణీత శాతం కేంద్ర భూమి శిస్తులో రాష్ట్రం ఆదాయం. రాష్ట్ర వ్యయానికి మధ్య వ్యత్యాసాన్ని పోగొట్టడానికి నిర్ణీత శాతం. |
| II. | ట్రిబ్యూటులు | మొత్తం | ఏమీ లేదు |
| III. | అడవి | సగం | సగం |
| IV. | ఎక్సైజ్ | " | " |
| V. | నిర్ధారిత పన్ను | " | " |
| VI. | రాష్ట్ర రేట్లు | ఏమీ లేదు | మొత్తం |
| VII. | కస్టమ్స్ | రాష్ట్ర జాబితాలో చేరని అన్నిటికన్ని. | కస్టమ్స్ విధుల కంటే మిగిలిన వన్నీ. బర్మాలో మాత్రం భూమిశిస్తులో మాదిరిగానే ఎగుమతి సుంకాల్లో సమాన ఆదాయశాతం. |
| VIII. | ఉప్పు | రాష్ట్ర జాబితాలో లేని తప్ప | ఉప్పుపై సుంకం తప్ప, ఉప్పు అమ్మకం తప్ప మిగిలిన పద్దులు బర్మాలో మాత్రమే భూ ఆదాయ మెట్లో ఉప్పు సుంకానికి కూడా అట్లే. |
| IX. | నల్లమందు | మొత్తం | ఏమి లేదు |
| X. | స్టాంపులు | అర్ధభాగం | అర్ధభాగం |
| XI. | రిజిస్ట్రేషన్ | " | " |
| XIII. | పోస్ట్ ఆఫీసు | ఏమి లేదు | మొత్తం |
| XIV. | అల్పసంఖ్యాక శాఖలు | " | " |
| XVI. | నాసా చట్టం-న్యాయం | " | " |
| XVII. | పోలీస్ | " | " |
| XVIII. | సముద్రసంపద | ఇప్పుడున్నట్లే | ఇప్పుడున్నట్లే |
| XIX. | విద్య | ఏమి లేదు | మొత్తం |
| XX. | వైద్యం | " | " |
| XXI. | స్టేషనరీ, ప్రింటింగ్ | " | " |
| XXII. | వడ్డీ | రాష్ట్ర జాబితాలో లేనివి తప్ప | ప్రభుత్వ సెక్యూరిటీల (రాష్ట్ర) పై వడ్డీ |
| XXIV. | ఇతరత్రా | కేంద్ర వినిమయ బిల్లుల ప్రీమియం. | మిగిలినవి |

## ఆదాయాలు

| | కేంద్రపరం | రాష్ట్రపరం |
|---|---|---|
| | లావాదేవీలు అభ్యర్థించని వినిమయ బిల్లులు, వాటి లాభం. | |
| XXV. రైల్వే | ఇప్పుడున్నట్లే | ఒక్కొక్క రాష్ట్రంలో, రాష్ట్రీయమైన |
| XXVI. నీటిపారుదల, నౌకాయానం | " | " |
| XXVII. ఇతర ప్రభుత్వ పనులు | మిలిటరీ పనుల రిసీట్లు | మిగిలినవి |
| XXXI. లండనుతో వినిమయ లావాదేవీల వల్లలాభం | మొత్తం | ఏమి లేదు |

## వ్యయం

| | కేంద్రం | రాష్ట్రం |
|---|---|---|
| 1. వడ్డీ | రాష్ట్ర జాబితాలో ఉన్న వాటికంటే మిగిలినవి. | స్థానిక డిబెంచర్ లోన్‌ల మీద, వడ్డీ సంవత్సర ప్రారంభంలో పెట్టుబడి ధరపై 4 1/2 శాతం,21/2 శాతం పెట్టుబడి ధరపై ఆసంవత్సరం అన్ని ప్రభుత్వ కార్య కలాపాలపై, ఉత్పదక ప్రభుత్వ పనులను వరీకరించినా, లేక పోయినా వాటి పెట్టుబడి, ఆదాయ ఖాతాలు. రాష్ట్ర ఆదాయం నుంచి కొంత భాగాన్ని అందజేయటం లేక స్థానిక డిబెంచర్ అప్పులలో ఎప్పుడూ ఉండే మినహాయింపులు. |
| 2. సర్వీసు నిధులపై ఇతర ఖాతాల పై వడ్డీ | సర్వీసు నిధులపై వడ్డీ సేవింగ్స్ బ్యాంకుల్లో డిపాజిట్లు. | మిగిలినది. |
| 3. రిఫండులు - తప్పులు | ఆదాయం విషయంలో కేంద్ర భాగస్వామ్యం | ఆదాయాల రాష్ట్ర భాగస్వామ్యం |
| 4. భూమిశిస్తు | భూమిశిస్తు వసూలు కోసం అదే శాతం ఛార్జీలు, సర్వేల ధర (కేంద్ర ప్రభుత్వానికి ఇంతకు ముందు పెట్టిన ఖర్చు. బొంబాయి, మద్రాసు కాకే ఇతర ప్రదేశాల్లో సెటిల్మెంట్లు- | మిగిలినవి |
| 5. అటవీ | ఆదాయం మీద ఉంచటం | |

## వ్యయం

| | | కేంద్రం | రాష్ట్రం |
|---|---|---|---|
| 6. | ఎక్సైజ్ | 1/2 భాగం | 1/2 భాగం |
| 7. | నిరోధిత పన్నులు | " | " |
| 8. | రాష్ట్ర ధరలు | ఏమి లేదు | మొత్తమంతా |
| 9. | కస్టమ్స్ | " | " |
| 10. | ఉప్పు | మద్రాసులో మొత్తం. ఇతర చోట్ల. ఉప్పు కొనటం. ఉత్పత్తి చేయటం. బెంగాల్లో తగ్గించే పద్ధతి - కార్యక్రమాలు. బొంబాయిలో భారతదేశంలోని పోర్చుగీసుల ఉప్పు ఆదాయ పాలనకు సంబంధించిన ఛార్జీలు | మిగిలినవి |
| 11. | నల్లమందు | మొత్తం | ఏమి లేదు |
| 12. | స్టాంపులు | అర్ధభాగం | అర్ధభాగం |
| 13. | రిజిస్ట్రేషన్ | " | " |
| 15. | పోస్ట్ ఆఫీసు | ఏమి లేదు | మొత్తం |
| 16. | టెలిగ్రాఫ్ | " | " |
| 17. | పాలన | ఖాతా. కౌన్సిల్. కార్యాలయాలు. ప్రెసిడెన్సీ బ్యాంకులకు అలవెన్సులు | మిగిలినవి |
| 18. | చిన్న శాఖలు | పురావస్తు. వాతావరణ సంబంధమైన శాఖలు | మిగిలినవి. |
| 19. | చట్టం, న్యాయం | ఏమి లేదు | మొత్తం |
| 20. | పోలీసు | సరిహద్దు పోలీసులు. కేంద్ర రాష్ట్ర రైల్వేల సంబంధమైన ఉప్పు నిరోధక విధులు | మిగిలినవి |
| 21. | నౌకాయాన | ఏది ఏమైనా. ప్రస్తుతం | ఏది ఏమైనా |
| 22. | విద్య | కేంద్రానికి చెందింది | ప్రస్తుతం రాష్ట్రీయమే |
| 23. | మతసంబంధ | మొత్తం | ఏమి లేదు |
| 24. | వైద్య | ఏమి లేదు | మొత్తం |
| 25. | స్టేషనరీ. | ప్రింటింగ్ | కేంద్ర స్టోరుకు కొన్న స్టేషనరీ స్టోరు దగ్గర కూడా సంపాదించినవి. |
| 26. | రాజకీయ | మొత్తం | ఏమి లేదు |
| 27. | అలవెన్సులు కేటాయింపులు | మొత్తం-రాష్ట్ర జాబితాలో లేనిది | బొంబాయిలో. పద్దులు ఇప్పుడు రాష్ట్రపరం |
| 28. | ఫారస్టుల్లో రానివారి అలవెన్సు | మొత్తం | ఏమి లేదు |

వ్యయం

| | | కేంద్రం | రాష్ట్రం |
|---|---|---|---|
| 29. | వార్షక్యాలు | రాష్ట్ర జాబితాలోని పద్దులు | పెన్షనులు, గ్రాట్యుటీలు, సైనిక, వైద్య నిధుల మినహా. భారతదేశ ఖాతా కింద వచ్చినవి. ప్రతి ప్రభుత్వం పెన్షనులను, గ్రాట్యుటీ లకు బాధ్యత వహించాలి - తను ఖర్చు చేస్తున్న తరవాతి గ్రాంటులు, సిఫారసులు - ఎంత సంపాదించిన- ఎంత చెల్లించినా |
| 30. | ఇతరత్రా | రబ్బు రెమిషెన్సు - సరఫరా బిల్లులపై తగ్గింపు | మిగిలినది |
| 31. | క్షామ ఉపశమనం | సెకండరీ బాధ్యత | పూర్తి రాష్ట్రపరం |
| 32. | రైల్వేలు | ప్రస్తుతం ఉన్నట్లే | ఈనాడు ఏదీ రాష్ట్రపరంగా ఉన్నా |
| 33. | నీటిపారుదల | " | " |
| 34. | ఇతర ప్రభుత్వ పనులు | సైనిక ప్రభుత్వ కార్యకలాపాలు, బ్రిటిష్ బర్మాలో తప్ప, ఉన్నత ప్రభుత్వ కార్యాలయాలు, ఉప్పు, నల్లమందు, పోస్టాఫీసు, కేంద్ర తంతీశాఖ, మతశాఖలు, మింటు కొన్ని కార్యాలయాలు, బెంగాల్‌లో సర్వేయర్ జనరల్ కార్యాలయం. | మిగిలినవి |
| 38. | వినిమయ నష్టం | మొత్తం | ఏమి లేదు. |

1881-82 లావాదేవీలలో ప్రభుత్వం ఏటా 470,000 పౌన్లు సంపాదించాలని సంకల్పించింది. ఈ మొత్తం నుంచి, మధ్య పరగణాలకు, దిగువస్థాయి సివిల్ సర్వీసుల పరిస్థితిని మెరుగుపరచడానికైతేనేమి, ఇతర సాధారణ అవసరాల కైతేనేమి 77,900ల పౌండ్లను తిరిగి చెల్లించింది. రాష్ట్ర ప్రజాపనులకు గాను మద్రాసుకు 20,000ల పౌండ్లు, వాయువ్యరాష్ట్రాలూ - అవధ్‌కు 3,26,000 పౌండ్లూ - ఇందులో అవధ్‌లో అదనపు కొనుగోలుకు గాను 10,000ల పౌండ్లూ, మిగతా 316,000ల పౌండ్లు, స్థానిక పన్నుల రెమిషనుకూ తిరిగి చెల్లించడమైంది. ఉదారమైన ఈ చెల్లింపులే కాక, బెంగాల్‌కు ప్రోత్సాహక ప్రారంభ నిమిత్తం 285,000ల పౌండ్లూ, బర్మాకు 20,000ల పౌండ్లూ, వాయువ్య రాష్ట్రాలకు 55,000ల పౌండ్లూ, తమ తమ మిగుళ్ళలో 1881-2 సంవత్సరాంతంలోగా కలుపుకోవడానికని కేంద్రం మంజూరు చేసింది. ఈ ఉదారమైన చెల్లింపుల మొత్తం ఏటా 496,000 పౌండ్లు కావడంతో, ఏటా 470,000 పౌన్లు సంపాదించు కోవాలనకున్నదల్లా, ఏటా 26,000ల పౌన్లు నష్టం భరించవలసి వచ్చింది.[1]

1. 1882-83ను సంబంధించిన ఆర్థిక నివేదిక పు. 15

దీంతోబాటు, కేంద్రప్రభుత్వం 1879-80, 1880-81లో రాష్ట్రాల మీద విధించి రాబట్టుకున్న మొత్తాలను కూడా ఆయారాష్ట్రాలకు తిరిగి చెల్లించింది. ఐతే ఈ వైఖరి ఎక్కువకాలం కొనసాగలేదు. రాష్ట్రాలపట్ల అత్యంత ఉదారంగా వ్యవహరించిన కేంద్ర ప్రభుత్వం 1882లో సమీక్ష చేసుకున్న తర్వాత వెనుకంజ వేయవలసి వచ్చింది. రాష్ట్రప్రభుత్వాల మిగులనిధుల మీద ఉదారంగా, నిధులను విధించి రాబట్టుకునే పద్ధతిని 1886-7లో మళ్ళీ ప్రారంభించారు. ఆ సంవత్సరపు ఆర్థిక నివేదికను సమర్పిస్తూ కేంద్ర ప్రభుత్వ ఆర్థికసభ్యుడు ఈ విధంగా వాదించాడు:

"22. 1885-6 అంచనాలను సమర్పించడమైంది ..... భారత పరిపాలనా వ్యవస్థ, ఆర్థిక వ్యవస్థలలో ఒక నూతనాధ్యాయం ప్రారంభమైంది. 1882 నుంచి ప్రారంభమైన సంక్షిప్త విశ్రాంతి కాలం ముగిసే దశ ఆసన్నమైంది .... మధ్య ఆసియాలో ఆ తర్వాతి సంవత్సరాలలో సంభవించిన ఘటనల దృష్ట్యా, ఐరోపా శక్తులలోని గొప్పశక్తులలో ఒకటైన దేశంతో భారతదేశానికి దాదాపు సంబంధం ఏర్పడింది. ఈ పరిస్థితి నుంచి ఉత్పన్నమైనటువంటి, సైనిక శక్తిని పెంపొందించుకోవలసిన ఆవశ్యకత నుంచి, భారత దేశం తప్పించుకోజాలదు. ఊహించిన మాదిరిగానే సంఘటనలు జరిగిపోయినవి; "అనుకున్నట్లుగానే వాటి పరిణామాలను మన అంచనాలను తారుమారు చేశాయి. అంతర్గత ప్రగతికోసం శాంతియుతంగా సాగిస్తున్న కృషి మార్గం మరికొంత కాలం వరకూ నిరాఘాటంగా కొనసాగుతుం దనుకున్నదల్లా, కొనసాగేలా లేదు. బలవంతంగా మార్గాన్ని మార్చుకొనక తప్పడం లేదు".

ఈ తుఫానును తట్టుకోవడానికి కేంద్ర ప్రభుత్వం అనుసరించిన ఇతర పద్ధతులలో, రాష్ట్రాల వనరుల నుంచి పిండుకోవడానికి రెండోసారి ప్రయత్నించింది. 1886-87లో, రాష్ట్రాల మిగులు నిధుల నుంచి 400,000 పౌండ్ల సొమ్మును సమకూర్చుకున్నది. ఆ కాలంలో రాష్ట్రాల ఆర్థిక పరిస్థితిని సంక్షిప్తంగా ఈ దిగువ పట్టిక ద్వారా తెలుసుకొనవచ్చు.

| రాష్ట్రం | వార్షిక మిగుళ్ళు - తరుగులు | | | | |
|---|---|---|---|---|---|
| | 1882-3 | 1883-4 | 1884-5 | 1885-6 | 1886-7 |
| | పౌండ్లు | పౌండ్లు | పౌండ్లు | పౌండ్లు | పౌండ్లు |
| మధ్య పరగణాలు | 33,775 | 76,212 | 18,047 | 22,080 | 115,656 |
| బర్మా | 171,207 | -90,030 | -89,725* | = | 71,743# |
| అస్సాం .... | 13,887 | -5,216 | -40,577 | 25,299 | 28,576 |
| బెంగాల్ | 539,611 | 146,027 | 48,910 | 26,777 | 52,911 |
| వాయువ్య రాష్ట్రాలు, ఔధ్ | 281,222 | 357,630 | -69,272 | -180,060 | -12,408 |
| పంజాబ్ | -110,966 | -15,765 | -41,545 | 42,447 | 3,106 |
| మద్రాసు | 108,421 | 10,820 | -87,284 | 146,692 | -78,689 |
| బొంబాయి | -149,894 | -2,585 | 6,006 | 291,976 | -161,369 |

** సంవత్సరాంతానికి మిగులు లేనే లేదు.*

*+ సమానంగా ఎక్కడి కక్కడ సరిపోయింది.*

*# ఆ సంవత్సరం కరెంటు ఆదాయంలో కరెంటు ఖర్చు పోగా మిగిలినది.*

*కేంద్ర ప్రభుత్వ వార్షిక ఆర్థిక వ్యవస్థ - ఆదాయపు అంకెల్లు నుండి సమీకరించబడినది.*

1882-3లో రాష్ట్ర ప్రభుత్వాలతో కుదుర్చుకున్న ఏర్పాట్లకూ ఇదివరకటి ఏర్పాట్లకూ మధ్య తేడాలు ఉన్నాయి. ఇదివరకటి ఏర్పాట్లలో రాష్ట్రాలకు నిర్ణీత కేటాయింపు లుండిన స్థానే, కేంద్ర వనరులలో రాష్ట్రాలకు వాటాలు కల్పించడమే కాకుండా, ఇతర ప్రధానమైన అంశాలలో, ఉదాహరణకు కాలపరిమితుల విషయంలో కూడా తేడా ఉన్నది. రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థల ఫలితాలను సూచించే పట్టికలో 1871-7 మధ్య అంకెలు ఉన్నప్పటికీ, ఏర్పాట్లు ఆరుసంవత్సరాల వరకు కొనసాగినట్లు భావించకూడదు. ఏర్పాట్లు ఏ ఏడాదికా ఏడాది ప్రాతిపదికన చేస్తూ, ఎప్పటికప్పుడు సవరింపులూ, సర్దుబాట్లు చేసుకుంటూ 1877 వరకూ కొనసాగించినవని గ్రహించవలసి ఉంటుంది. ఫలితాలను ఒకేసారి ఆరుసంవత్సరాల కాలపరిమితికి సంబంధించి వివరించడంలో ఉద్దేశం, పాటించిన సూత్రం ఆరు సంవత్సరాల పాటు కొనసాగినందువల్లనే గాని, ఏర్పాట్లు అంతటి కాలపరిమితి వరకు చేసినట్టివని వివరించడం కాదు. 1877 తర్వాత చేసిన ఏర్పాట్లు మరికొంత దీర్ఘకాలం వరకు చేసినట్టివి. రెండు సందర్భాలలో వాటిని ఐదు సంవత్సరాల వరకు చెయ్యగా మిగతా సందర్భాలలో రెండు నుంచి మూడు సంవత్సరాల వరకు చేసినటువంటివి. నిర్ణీత కేటాయింపుల పద్ధతి వంటి స్వల్పకాలిక పద్ధతి ఫలితంగా కేంద్ర నిధికి అత్యంత ప్రయోజనం సమకూరింది. ఈ ఏర్పాట్ల లక్ష్యం కేంద్ర ప్రభుత్వ పరిమిత వనరుల నుంచి రాష్ట్ర ప్రభుత్వాలు ఆశించే ఆకాంక్షలకు ఖచ్చితమైన పరిమితులు విధించడమే నన్న అంశాన్ని మనం గుర్తుంచుకోవాలి. అయితే ఏర్పాట్ల కాలపరిమితి మరింత దీర్ఘకాలం వరకు కొనసాగినట్లయితే, లక్ష్యసాధన మరింత సులవయ్యేదన్నది వాస్తవం. అయితే దీర్ఘకాలపరిమితి వల్ల కేంద్ర నిధికి లాభాలు సంపాదించాలన్న ఆకాంక్ష నెరవేరేది కాదు; ఒప్పందపు ఆదాయపక్షాన్ని త్వర త్వరగా సవరించే హక్కును కేంద్రం కోల్పోయి వుండేది. జేబులు ఖాళీగా ఉంచుకొని దీర్ఘకాలం నిరీక్షించవలసిన అవసరాన్ని తగ్గించుకోవాలన్న కోర్కెవల్లనే కేంద్ర ప్రభుత్వం ఈ ఏర్పాట్లను మరింత కాలం పొడిగించకుండా ఎప్పటికప్పుడు సవరించుకుంటూ పోయింది. ఒప్పందపు కాలపరిమితిని సాధ్యమైనంత మేర తగ్గించుకుంటూ పోయింది. అయితే కేంద్ర ప్రభుత్వ దృష్టిలో ప్రయోజనకరంగా భావించినది - రాష్ట్ర ప్రభుత్వాల దృష్టిలో అసౌకర్యంగా పరిణమించింది. కాలపరిమితి స్వల్పమైనదైనందువల్ల రాష్ట్ర ప్రభుత్వాలు తమ కర్తవ్యాలుగా సంక్రమించిన కార్యకలాపాలకు, తమకు కేటాయించిన నిధులను అప్పగించడంలో వెనుకాముందు ఆలోచించవలసిన పరిస్థితి వచ్చింది. తమ తమ రాష్ట్రాల పరిధిలో ఆర్థిక వ్యవస్థలో ఒక నూతనాధ్యాయాన్ని ప్రారంభించలేకపోయాయి. రాష్ట్రాలు ఖచ్చితమైన ఒక ఆర్థిక విధానాన్ని రూపొందించుకొని అమలు జరపలేకపోయాయి. సవరించిన తర్వాత విధించే నూతన ఏర్పాట్లు, అమలుపరచ నారంభించిన ఆర్థిక విధానాన్ని, ఫలితాలను చూడకుండానే విరమించుకునే పరిస్థితి గానీ, మౌలికంగా సంస్కరించుకోవలసిన పరిస్థితి గానీ దాపురించవచ్చు నని రాష్ట్రాలు భయపడ్డాయి. ఒక సంవత్సరపు బడ్జెటు, ఆ సంవత్సరంలో సంభవించే ఆర్థిక లావాదేవీలను ప్రతిబింబించే దస్తావేజు కన్నా మించి ఎటువంటి

ప్రయోజనాన్ని ఒనగూర్చేది కాదు; కాని, దాన్ని రూపొందించిన వారు మాత్రం ఖచ్చితమైన ఒక విధానానికి అనుగుణంగానే అది రూపొందినట్లు చెప్పుకునేవారు. అయినప్పటికీ, ఎంతటి విజ్ఞతతో రూపొందించిన విధానమైనా, అనాలోచిత సంఘటనల వల్ల, సదరు విధానపు ప్రయోజనాన్ని నీరుగార్చగల, సర్వసామాన్య పరిస్థితులు రూపొంది విఫలం అయ్యే అవకాశం ఉన్నది. రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థ సమర్థవంతంగా పనిచెయ్యడానికి ఆటంకంగా పరిణమించిన ప్రధాన లోపం ఇదే. ఎప్పటికప్పుడు సవరించే విధానం, సాధారణమైన ఆందోళనకర సంఘటనలకు మూలమైంది. ఏ రెండు పరిస్థితుల మధ్యనైనా ఉండేకాలవ్యవధి అత్యంత స్వల్పమైనది కావడంతో పరిస్థితులకు స్థిరత్వం ప్రసాదించలేకపోయింది. స్వల్పకాలిక వ్యవధి వల్ల కేంద్ర ప్రభుత్వ ఖజానాకు ఒనగూరే ప్రయోజనాలను, దానివల్ల రాష్ట్రాలు ఎదుర్కొనవలసి వచ్చే అసౌకర్యాలు వమ్ము చేస్తున్నాయని గుర్తించిన కేంద్ర ప్రభుత్వం, 1882-3లో ఏర్పాట్లను సవరించినప్పుడు, ఈ ఏర్పాట్లు కనీసం అయిదు సంవత్సరాలు కొనసాగాలని నియమం చేసింది. అంటే అమలు ప్రారంభమైన తర్వాత ఐదు సంవత్సరాలు పూర్తికాకుండా వాటిని సవరించడానికి వీలులేదు.

## 1887-8 సవరింపులు

పైన వివరించిన నియమం కారణంగా 1882-3లో చేసిన ఏర్పాట్ల కాలపరిమితి 1887లో ముగిసింది. అప్పుడు చేపట్టిన సవరింపులు, ఆ తర్వాత చేపట్టిన సవరింపులు కూడా, రెండు రకాల ఆదాయవనరుల విధానాన్ని మార్చలేదు. అంటే పూర్తిగా రాష్ట్రాలపరమైన ఆదాయవనరులు, పూర్తిగా కేంద్రపరమైన ఆదాయవనరులు అనేవి ఈ రెండు వర్గాలు. రాష్ట్రాల బడ్జెటులను సమూలంగా సవరించిన ప్రతి సందర్భంలోనూ 1882లో విడమరచిన విధంగా ఈ రెండు వర్గాలను ఉన్నదున్నట్లుగానే కొనసాగనివ్వడం దాదాపు ఒక సంప్రదాయం అయిపోయింది. సవరింపులు అవసరమైనప్పుడల్లా సవరింపులకు గురైన అంశాలన్నీ మూడవ వర్గం అనగా రాష్ట్ర - కేంద్ర ప్రభుత్వాలకు సంయుక్తంగా సంక్రమించేవి, లేదా విభజిత శీర్షికలనీ వర్గీకృతమైన అంశాలు మాత్రమే.

1887-8లో సవరింపులకు ప్రేరకమైన నిర్ణయకాంశం, ఇదివరకే వివరించినట్లు, కేంద్ర ప్రభుత్వ ఆర్థిక వ్యవస్థ అసంతృప్తికరంగా ఉండటమే, దాన్ని మెరుగుపరిచేందుకు సంయుక్త శీర్షికలో చేర్చిన అంశాలకు సంబంధించిన వాటాలను గణనీయంగా మార్చడమైనది. స్థానిక ప్రభుత్వాలు స్టాంపుల ఆదాయం నుంచి 3/4వ వంతూ, ఎక్సయిజు ఆదాయం నుంచి నాలుగోవంతు మాత్రమే పొందడానికి అనుమతించారు. ఆ రెండు పద్దుల క్రింద చేసే ఖర్చులను కూడా అదే దామాషాలో భరించాలని నిర్ణయించారు. భూమిశిస్తు వాటాల దామాషాను కూడా సవరించారు. అందులో 3/4వ వంతు కేంద్ర ప్రభుత్వ వాటాగానూ, నాలుగోవంతు మాత్రమే రాష్ట్రాల వాటాగానూ, నిర్ణయించారు. అయితే కేంద్ర నిధులు అప్పటికీ చాలినంతగా ఎదుగలేదు. మిగతా రెండు వర్గాలకు చెందిన కొన్ని శీర్షికలను

సైతం సవరించవలసి వచ్చింది. ఉప్పు, కస్టమ్స్, వడ్డీలు, సేద్యపు నీరు, రైల్వేల వంటి వానిని కేంద్రం తన అధీనంలోనికి, తనకు ప్రయోజనకరంగా తీసుకున్నది. కేంద్ర నిధి పొందిన ప్రయోజనాల వివరాలను ఈ దిగువన ఇస్తున్నాము.

| ఆదాయ వనరులు | కేంద్ర వాటా పెరుగుదల -తరుగుదల | నికర ప్రయోజనం |
|---|---|---|
| భూమిశిస్తు | 437,000 | |
| స్టాంపులు (వాటాను సగం నుంచి 1/4కు తగ్గించారు.) | 810,000 | |
| ఎక్సయిజు (వాటాను సగం నుంచి 3/4కు పెంచారు) | - 947,500 | |
| ఇంపీరియల్ అధీనంలోనికి వచ్చిన | | |
| బర్మా యొక్క ఉప్పు ఆదాయం | 5,000 | |
| "కస్టమ్స్ ఆదాయం | 155,000 | 215,000 |
| అంచనా వేసిన పన్నులు - విభజితమైనవి | - 290,000 | |
| స్టేట్ రైల్వేల మొత్తం రాబడి - నాగపూర్ - ఛత్తిస్ గఢ్ | | |
| పాట్నా - గయా | 310,000 | |
| కాన్పూర్ - రిక్మొయిరా | | |
| ప్రావిన్షలైజ్ అయిన తూర్పు బెంగాలు | -540,000 | |
| **ఖర్చులు** | **పెరుగుదల తరుగుదల** | **నికర ప్రయోజనం** |
| భూమిశిస్తు సర్వే సెటిల్మెంట్లను పూర్తిగా రాష్ట్రాలకు పరం చేయడం | 145,000 | |
| ఇంపీరియలైజ్ అయిన బొంబాయి ఉప్పు | - 90,000 | |
| " " " కస్టమ్స్ | - 50,000 | |
| స్టేట్ రైల్వేలు - నిర్వహణ ఖర్చులు :- | | |
| రాష్ట్ర పరమైనవి | 305,000 | |
| కేంద్రపరమైనవి | -215,000 | 395,000 |
| వడ్డీ - | | |
| రాష్ట్ర పరమైనది | - 70,000 | |
| కేంద్ర పరమైనది | - 65,000 | |
| నీటిపారుదల - రాష్ట్రపరమైనది - బెంగాల్ | | 65,000 |
| " " మద్రాసు - | 230,000 | |
| వివరించిన చిన్న చిన్న పద్దులను చేరిస్తే | | 20,000 |

కేంద్ర నిధికి కలిగిన ప్రయోజనాన్ని వివిధ రాష్ట్రాలకు ఈ దిగువ వివరించిన దామాషాలో పంపిణీ చేయడం జరిగింది.

| రాష్ట్రాల పేర్లు | ప్రధానమైన రాష్ట్ర శీర్షికల క్రింద ఆదాయ వనరులలో పెరుగుదల 1882-87అంచనాలను పోల్చినప్పుడు | | | 1887 సవరింపుల వనరులలో వార్షిక తగ్గుదల మొత్తం. |
|---|---|---|---|---|
| | భూమిశిస్తు | స్టాంపులు - ఎక్సయిజు | మొత్తం | |
| | పౌ | పౌ | పౌ | పౌ |
| మధ్యరాష్ట్రాలు | 2,200 | 45,500 | 47,700 | 15,600 |
| బర్మా | 4,700 | 9,200 | 13,000 | .... |
| అస్సాం | 22,300 | 21,300 | 43,600 | 24,600 |
| బెంగాల్ | 19,200 | 171,550 | 190,750 | 103,600 |
| వాయువ్యరాష్ట్రాలు | 8,000 | 130,150 | 138,150 | 100,000 |
| పంజాబ్ | 32,800 | 23,100 | 55,900 | ... |
| మద్రాసు | 27,750 | 142,550 | 150,300 | 174,400 |
| బొంబాయి | 99,000 | 198,550 | 297,550 | 221,900 |
| మొత్తం | 195,950 | 741,900 | 937,550 | 640,100 |

బర్మాకు 10,000 పౌన్లు ఇవ్వడానికి కేంద్ర ప్రభుత్వం అంగీకరించి ఉండక పోయినట్లయితే ఈ మొత్తం కేంద్ర నిధికి నికర ప్రయోజనంగా చెంది ఉండేది. అందువల్ల నికర ప్రయోజనం ఏడాదికి 530,100 పౌన్లకు తగ్గింది.

1887-92 మధ్య రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థ, విభిన్న రాష్ట్రాల మిగులు తరుగులను సూచించే ఈ దిగువ పట్టికలోని అంకెల దృష్ట్యా అంచనా వేసుకోవచ్చు.

| రాష్ట్రాల పేర్లు | వార్షిక మిగులు/తరుగు | | | | |
|---|---|---|---|---|---|
| | 1887-8 | 1888-9 | 1889-90 | 1890-91 | 1891-2 |
| | రు. | రు. | రు. | రు. | రు. |
| మధ్య రాష్ట్రాలు | 13,148 | 22,583 | -12,322 | -31,573 | 17,540 |
| బర్మా | 77,028 | 11,560 | 64,072 | 106,216 | 50,598 |
| అస్సాం | 7,751 | 26,343 | 20,090 | -17,871 | 31,185 |
| బెంగాల్ | 131,007 | -65,792 | 102,547 | -120,377 | -11,934 |
| వాయువ్య రాష్ట్రాలు - అవధ్ | -53,900 | 45,949 | 102,710 | -12,544 | -4,399 |
| పంజాబ్ | 12,446 | 32,142 | 29,264 | 31,167 | -1,719 |
| మద్రాసు | 105,371 | 113,932 | 144,571 | -136739 | -241,770 |
| బొంబాయి | -24,574 | 18,322 | 41,361 | -123,887 | -53,189 |

*భారత ప్రభుత్వ వార్షిక ఆర్థిక - ఆదాయ నివేదికల నుండి సమకూర్చినది.*

## 1892-3 సవరింపులు

ఐదేళ్ళ కొకసారి సవరించాలన్న నియమాన్ని పాటిస్తూ రాష్ట్రాల ఏర్పాట్లను ఆ తర్వాత 1892-3లో సవరించారు. ఆ సంవత్సరం నుంచి అమలులోకి వచ్చే నూతన ఏర్పాట్లు, 1887-8 ఏర్పాట్లకు భిన్నమైనవి కావు. అయితే సంయుక్త ఆదాయ వనరుల వాటాలను సర్దుబాటు చెయ్యడంలో రాష్ట్రాల పరం చేసిన వనరుల నుంచి పెరిగే ఆదాయం ద్వారా కేంద్ర నిధికి అత్యధికంగా ప్రయోజనం పెరిగే ఆదాయం ద్వారా కేంద్ర నిధికి అత్యధికంగా ప్రయోజనం చేకూరేట్లు ఏర్పాటు చేశారు. వాటాలను తిరిగి సర్దుబాటు చేయడం వల్ల కేంద్ర నిధికి ఈ దిగువ విధంగా ప్రయోజనం చేకూరగలదని అంచనా వేశారు:-

| రాష్ట్రాలు | 1891-2 (సవరించిన) అంచనాల ప్రకారం, 1887-8 నుండి 1891-2 వరకుండిన అంచనాల కన్నా పెరిగిన మొత్తాలు. | కేంద్ర ప్రభుత్వం మిగుల్చుకున్న మొత్తం |
|---|---|---|
| | రు. | రు. |
| మధ్య రాష్ట్రాలు | 119,200 | 22,700 |
| దిగువ బర్మా | 334,900 | 58,900 |
| బెంగాల్ | 517,700 | 51,900 |
| వాయువ్య రాష్ట్రాలు - ఔధ్ | 53,300 | 56,900 |
| పంజాబ్ | 195,400 | 41,000 |
| మద్రాసు | 313,200 | 103,800 |
| బొంబాయి | 399,200 | 131,000 |
| అస్సాం | 99,800 | .... |
| మొత్తం | 2,042,700 | 466,300 |

అయితే కేంద్ర నిధికి సమకూరిన ఈ ప్రయోజనం ఫలితంగా, ఆ తర్వాతి సంవత్సరంలో రాష్ట్రాలకు సాధారణంగా ఖర్చుకాగలదని వేసుకున్న అంచనాలకూ - వాటికి వదిలిపెట్టిన వనరులనుంచి సాధారణంగా సమకూరగలదని వేసిన రాబడి అంచనాలకూ మధ్య అభాతం సాధారణమైపోయింది. రాష్ట్రాల సాధారణ ఖర్చులకూ - సాధారణ రాబడులకూ మధ్య సమతాల్యాన్ని సాధించడానికి గాను కేంద్రం, నిర్ధారిత మొత్తాలలో సర్దుబాటు కేటాయింపులు చేసే కాలం చెల్లిన పద్ధతులను మళ్ళీ అవలంబించింది. ఫలితంగా ఆ కాలానికి, అంచనా వేసిన వాస్తవిక ఆదాయాలకూ - ఖర్చులకూ మధ్య తేడాలు ఏర్పడినప్పటికీ, ప్రతి రాష్ట్రానికీ కేంద్ర ప్రభుత్వం అనుమతించిన సర్దుబాటు అంకెలు యావత్కాలానికి గాని ఆయా రాష్ట్రాల విషయంలో అంచనావేసిన ఆదాయ వ్యయాలనూ, వాటి వాటి సర్దుబాటు మొత్తాలనూ ఈ దిగువ పట్టికలో గమనించవచ్చు:-

| రాష్ట్రాలు | రాష్ట్రాల ఆదాయాలు | | | రాష్ట్రాల వ్యయం |
|---|---|---|---|---|
| | కొన్ని రాబడులలో వాటా క్రింద లభించిన సాధారణ రాబడులు | సర్దుబాటు కేటాయింపులు | మొత్తం | |
| | రు. | రు. | రు. | రు. |
| మధ్యరాష్ట్రాలు | 567,600 | 220,500 | 788,100 | 788,100 |
| దిగువ బర్మా | 1,427,500 | 414,300 | 1,841,800 | 1,841,800 |
| అస్సాం | 657,700 | -112,700 | 545,000 | 545,000 |
| బెంగాల్ | 4,249,300 | -143,900 | 4,105,500 | 4,105,900 |
| వాయువ్య రాష్ట్రాలు - అవధ్ | 3,403,500 | -250,000 | 3,152,900 | 3,152,900 |
| పంజాబ్ | 1,370,400 | 348,500 | 1,718,900 | 1,718,900 |
| మద్రాసు | 2,479,300 | 325,400 | 2,804,700 | 2,804,700 |
| బొంబాయి | 3,123,900 | 771,400 | 3,895,300 | 3,895,300 |

ఈ ఏర్పాట్లు అమలు జరిగిన కాలంలో రాష్ట్రాల బడ్జెట్లులో ఆయా సంవత్సరాలలో కనపరచిన మిగుళ్ళూ - తగుళ్ళను పరిశీలించినట్లయితే, భారీ మొత్తాలలో కాజేసుకోవడం - నిర్ధారిత కేటాయింపులు కొనసాగించడం అనే పద్ధతి వల్ల సంభవించిన దుష్పరిణామాలు గమనించవచ్చు:-

| రాష్ట్రాలు | వార్షిక మిగుళ్ళు - తగుళ్ళు | | | | |
|---|---|---|---|---|---|
| | 1892-3 | 1893-4 | 1894-5 | 1895-6 | 1896-7 |
| | రు. | రు. | రు. | రు. | రు. |
| మధ్య రాష్ట్రాలు | -21,798 | -60,772 | -105,108 | 19,653 | -37,408 |
| బర్మా | 66,642 | -90,653 | -272,319 | 226,505 | 780 |
| అస్సాం | 9,336 | 28,532 | -27,422 | 30,507 | -25,421 |
| వాయువ్యరాష్ట్రాలు - అవధ్ | -16,752 | -25,155 | -165,987 | -139,798 | -164,740 |
| బెంగాల్ | -9,826 | 36,887 | 169,796 | 149,808 | -186,558 |
| పంజాబ్ | 106,050 | -22,699 | -24,811 | -7,156 | -64,073 |
| మద్రాసు | -159,081 | 33,636 | 92,328 | 44,118 | -200,598 |
| బొంబాయి | - 23,888 | 19,443 | - 102,472 | 100,690 | - 221,119 |

* ముగింపు బాలెన్సు బొత్తిగా మిగులలేదు.

సెంట్రల్ ప్రభుత్వ వార్షిక అంచనాలను నివేదికలు నుంచి సమీకరించినది.

ఈ ఏర్పాట్లకు సంబంధించిన కాలంలో రాష్ట్రాలకు చేసిన ఆర్థిక ఏర్పాట్లు, ఆ కాలపు చివరికాలంలో ప్లేగు, కరువులు రావడంతో చాలావరకు అతలాకుతలం అయిపోయినవని అంగీకరించవలసి ఉంటుంది. ఈ రెండు ఉపద్రవాలను ఎదుర్కోవడానికి రాష్ట్రప్రభుత్వాలు విధిగా ఖర్చు చేయవలసి వచ్చిన మొత్తాల కారణంగా వాటి ఆదాయ వనరులు బొత్తిగా మూసుకొనిపోయి, ముఖ్యంగా మధ్యరాష్ట్రాలూ - వాయువ్య రాష్ట్రాలూ దివాళా తీసే పరిస్థితికి వచ్చాయి. కేంద్ర ప్రభుత్వం వీటిని ఆదుకోవడానికి 1896-97లో ఆ రెండు రాష్ట్రాలకు ఈ దిగువ మొత్తాలను విరాళంగా ఇచ్చింది:-

మధ్య రాష్ట్రాలకు రు. 526 లక్షలు

వాయువ్య రాష్ట్రాలు అవధ్‌కు - రు.1,609 లక్షలు.

## 1896-97 సవరింపులు

రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థలలో ఏర్పడిన లోటును 1896-7లో సవరించిన ఏర్పాట్ల ప్రకారం కొంత మేరకు సరిదిద్దడం జరిగింది. 1892లో అనుమతించిన దానికన్నా మరికొంత అధిక మొత్తంలో వాటి ఆదాయ వ్యయాలను కేంద్రం అనుమతించింది. పాత - కొత్త వ్యయ ప్రమాణాలను, వాటి మధ్య గల తేడా శాతాలను ఈ దిగువ పట్టికలో వివరించడమైనది.

| రాష్ట్రాలు | ప్రామాణిక నికర వ్యయం | | పెరుగుదల |
|---|---|---|---|
| | 1892 | 1897 | శాతం |
| | రు. | రు. | |
| మధ్య రాష్ట్రాలు | 653,300 | 710,700 | 8.8 |
| దిగువ బర్మా | 1064,600 | 1,206,100 | 13.3 |
| అస్సాం | 467,600 | 564,900 | 20.8 |
| బెంగాల్ | 2,816,700 | 3,125,500 | 10.9 |
| వాయువ్య రాష్ట్రాలు | 2,215,400 | 2,428,700 | 9.6 |
| పంజాబ్ | 1,384,600 | 1,537,300 | 11.00 |
| మద్రాసు | 2,054,800 | 2,238,600 | 8.9 |
| బొంబాయి | 2,049,500 | 2,544,100 | 5.6 |
| మొత్తం | 13,066,500 | 14,355,900 | 9.9 |

పెంపొందించిన నూతన ప్రామాణిక వ్యయం ఏర్పాటు ఫలితంగా సంయుక్త ఆదాయవనరుల రంగంలో కేంద్ర - రాష్ట్ర ప్రభుత్వ వాటాలను సవరించవలసిన అవసరం ఏర్పడింది. భారీ మొత్తాలలో నిర్ధారిత కేటాయింపుల పద్ధతి వల్ల, రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థలలో వనరుల సమీకరణ పక్షం ఎదుగుబొదుగు లేని విధంగా కొడిగట్టుకొని పోతూ వుండటం, ఫలితంగా, పొందుపరచిన ఆదాయ వనరుల ద్వారా రాబడికన్నా, ఖర్చులు బాగా పెరిగినప్పుడు

రాష్ట్రాలకు విరాళాల రూపంలో నిధులు సమకూర్చి వాటిని కష్టాల నుంచి ఆదుకోవలసి రావడం అనే పరిస్థితి కేంద్రానికి ఎప్పటికప్పుడు దాపరించడం వంటి అనుభవం ద్వారా కేంద్రం గుణపాఠం తీసుకున్నదై సవరింపుల పద్ధతిలోనే రాష్ట్రాలకు అధిక రాబడి ఉండేట్లు, నిర్ధారిత కేటాయింపుల అవసరం వీలైనంత మేరకు తగ్గేట్లుగా ఏర్పాటు చేయవలసి ఉంటుందని కేంద్రం గ్రహించింది. అంతే కాక, నిర్ధారిత కేటాయింపుల ఫలితంగా, వెనుకబడిన రాష్ట్రాలకూ, సంపన్న రాష్ట్రాలకూ మధ్య అసమానతల అఖాతాలు మరింత పెంపొందే ప్రమాదం కూడా గోచరించింది. సంపన్న రాష్ట్రాల విషయంలో నిర్ధారిత కేటాయింపుల భాగం రాష్ట్ర బడ్జెటులో అతి స్వల్పమొత్తంగా ఉండగా, వెనుకబడిన రాష్ట్రాల బడ్జెటులో అదే ప్రధానమైన భాగంగా పరిణమించింది. తమ ఆదాయ వనరులు విస్తరించినప్పుడు తప్ప భారీ మొత్తాలను ప్రజా సంక్షేమం కోసం ఖర్చు చెయ్యడం రాష్ట్రాలకు సాధ్యమయ్యేది కాదు. మరోవైపు సంపన్న రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థల్లో, ఆయా రాష్ట్రాల ఆర్థిక వనరులను పూర్తిగా ఉపయోగించుకోవలసిన అవసరం కూడా వచ్చేది కాదంటే, సంపన్న రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థలకూ, వెనుకబడిన రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థలకూ మధ్య ఎంతటి అఖాతం ఉండేదో ఊహించవచ్చు. వెనుకబడిన రాష్ట్రాల అవసరాలు అత్యంత ప్రధానమైన వైనందున, ఈ సమస్యను కేంద్రం జాగ్రత్తగా అవగాహన చేసుకొన్నది. ఈ అన్యాయాన్ని సరిదిద్దడానికి కేంద్ర ప్రభుత్వం, సంయుక్త రంగంలో రాష్ట్రాలకు కేటాయించే వాటాను, తమ వాటాను తగ్గించుకోవడం ద్వారా గణనీయంగా పెంచింది. భూమిశిస్తులో ఇదివరకు పంజాబ్ రాష్ట్రానికి నాలుగోవంతు ఇస్తున్నదల్లా 40 శాతానికి పెంచారు; మధ్య రాష్ట్రాలకు సగం వాటా ఇచ్చారు. భూమిశిస్తులో బర్మా రాష్ట్ర వాటాను 66 శాతానికి పెంచారు. అప్పర్ బర్మాను కలిసినందువల్లనూ, రైల్వే ఆదాయాన్ని ఉపసంహరించుకున్నందువల్లనూ పెరిగిన అదనపు భారాన్ని తట్టుకోవడానికి ఎక్సయిజు ఆదాయంలో ఆ రాష్ట్రం వాటాను నాలుగోవంతు నుంచి సగానికి పెంచారు. వాయువ్య రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థ నిరాశాజనకంగా ఉండేది. దాని ఆదాయ వనరులకు ఎదుగూబొదుగూ లేకుండా పోయినందువల్ల 1892-97 మధ్య కాలంలో ఆ రాష్ట్రం రెండు శాతాన్ని మాత్రమే అడ్వాన్సు చేయగలిగింది. 1892లో చేసిన సవరింపుల్లో కూడా వాయువ్యరాష్ట్రాలకు న్యాయం జరుగలేదు. ఈ సవరింపుల వల్ల, ఆ రాష్ట్రం ప్రామాణిక ఖర్చులలో 5 లక్షల రూపాయల మేర కొరత ఏర్పడింది. ఆ కొరతను తన నిలువల నుండి ఖర్చుచేయడం ద్వారా సర్దుకోవలసివచ్చింది. ఈ పరిస్థితిని సవరించడానికి కేంద్ర ప్రభుత్వం, భూమిశిస్తు వాటాలను, వాయువ్యరాష్ట్రాలకు అనుకూలంగా సవరించింది. ఇంతేకాక, స్వతంత్ర ఆర్థిక ప్రతిపత్తితో జిల్లా నిధులను రూపొందించుకోవడానికి ఆ రాష్ట్రానికి కేంద్రం 1897-8లో 4 లక్షల రూపాయల గ్రాంటును కూడా మంజూరు చేసింది. బ్రిటిష్ ఇండియాలో చాలాకాలం క్రిందటే మిగతా రాష్ట్రాలన్నింటిలో కూడా ఈ రకమైన జిల్లా నిధులు రూపొందినాయి. సంపన్న రాష్ట్రాల పట్ల - వెనుకబడిన రాష్ట్రాల పట్ల సమన్యాయం జరగాలంటే, అసమవైఖరి అనుసరించడం తప్ప మరో మార్గం కనిపించలేదు. అందువల్ల బెంగాల్, మద్రాసు, బొంబాయి వంటి సంపన్న రాష్ట్రాల విషయంలో ఏర్పాట్లను సవరించేప్పుడు అంత ఉదారవైఖరి అనవసరమని కేంద్రం భావించింది. వెనుకబడిన

రాష్ట్రాలకన్నా ఈ రాష్ట్రాలలో, ఖర్చులను అతిస్వల్ప మొత్తాలలో పెంచడానికి మాత్రమే కేంద్రం అంగీకరించింది. పైన వివరించిన అంకెలను పరిశీలిస్తే ఈ విషయం తేటతెల్లమవుతుంది. ఆదాయాల్లో కూడా ఆ రాష్ట్రాల వాటాలను స్వల్పంగా తగ్గించింది.

ఈ సవరింపుల మూలంగా కేంద్ర ప్రభుత్వనిధికి సమకూరిన ప్రయోజనం నగణ్యం. 1877 లో సవరించినప్పుడు తొలగింపుల ద్వారా కేంద్ర నిధికి ఏటా మొత్తం 40 లక్షల దాకా ప్రయోజనం చేకూరగా, 1882లో కేంద్ర ప్రభుత్వం ఆర్థికంగా పరిపుష్టంగా ఉన్నందువల్ల వార్షిక కేంద్ర ఆదాయం నుంచి ఏటా 26 లక్షల రూపాయల మొత్తాన్ని రాష్ట్రాలకు బదలాయించింది. అయితే 1887లో 63 లక్షలనూ 1892లో 46 లక్షలనూ మళ్ళీ పిండుకున్నది. ఈసారి మాత్రం కేంద్రం పొందింది ఏమీ లేదు. సంపన్న రాష్ట్రాల నుంచి పొందిన మొత్తాలను వెనుకబడిన రాష్ట్రాలకు ఇచ్చివేసింది.

ఏర్పాట్ల షరతులు ఎంత న్యాయంగా, ఎంత ఉదారంగా ఉన్నప్పటికీ, ఈ ఏర్పాట్లు అమలుజరిగిన కాలంలో రాష్ట్రాల ఆదాయ వనరుల మీద అధికభారం పడినందువల్ల, ఆదాయాలు ఎంత సమృద్ధిగా ఉండినప్పటికీ, రాష్ట్రాల అవసరాలకు అవి ఏమాత్రం సరిపోలేదు. 1896-97లో సంభవించిన కరువు కాటకాలు అన్ని రాష్ట్రాలనూ ప్రభావితం చేశాయి. అయితే అన్నింటికీ ఎదురైన ఇబ్బందులు సమంగా ఉండి ఉండకపోవచ్చు. వాయువ్య రాష్ట్రాలు - అవధ్, మధ్యరాష్ట్రాల, బర్మాలకు కరువుకాటకాల తీవ్రత భయానకంగా ఉండింది. మద్రాసు, బెంగాల్, పంజాబ్‌లలో పరిస్థితి అధికంగానే ఉండింది. 1899, 1900ల కాలంలో సంభవించిన క్షామం, బొంబాయి - మధ్యరాష్ట్రాలను తీవ్రంగా నష్టపరచింది. పంజాబ్‌ను మరింత తీవ్రంగానూ, మిగతా రాష్ట్రాలను స్వల్పంగానూ నష్టపరచింది. ఇక అస్సాం రాష్ట్రం మీద ఈ రెండు కాలాల్లో సంభవించిన క్షామ ప్రభావం పెద్దగా లేకపోయినప్పటికీ 1897 జూన్‌లో సంభవించిన భూకంపం ఆ రాష్ట్రాన్ని అతలాకుతలం చేసింది. కరువుకాటకాలకు తోడు, ప్లేగు మహమ్మారి కూడా విలయతాండవం చేస్తూ భారీగా ప్రాణనష్టం కలుగజేసింది. ముందుగా ఊహించని ఇలాంటి విపత్తులు సంభవించడం వల్ల, అన్ని రాష్ట్ర ప్రభుత్వాలూ, నిరోధక చర్యలు చేపట్టడానికి అధికమొత్తాలు ఖర్చుచేయవలసి వచ్చింది. ఇందు నిమిత్తం, ఈ ఏర్పాటు అమలు జరిగిన కాలంలో ప్రమాణ ఆదాయ వనరుల్లో ప్రత్యేక కేటాయింపు లేవీ లేకుండెను. ముందుగా ఊహించని ఈ ఉపద్రవాల నిమిత్తం, అత్యవసరంగా చేయవలసి వచ్చి చేసిన ఖర్చులన్నింటినీ కేంద్ర నిధి ఖాతా ఖర్చులుగా పరిగణించారు; కేంద్ర నిధి నుంచి సర్దుబాటుచేశారు. అయినప్పటికీ, ఈ మాత్రం కేటాయింపులు, రాష్ట్ర ప్రభుత్వాల అవసరాలకు సరిపోలేదు. అందువల్ల, తరువాతి పుటలోని పట్టికలో వివరించినట్లు కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వ ఆదాయాలకు ప్రత్యేక గ్రాంట్లు విడుదల చేయవలసి వచ్చింది.

అందువల్ల కేంద్ర ప్రభుత్వం కాటకాల వంటి ఉపద్రవాల నిమిత్తం అయిన ఖర్చులను చెల్లించడంతో సమతౌల్యాన్ని పునస్థాపించడానికీ, ఆ సమయంలో సంభవించిన అసాధారణ పరిస్థితుల వల్ల, ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు, ఆపివేసిన లేదా ఉపసంహరించుకున్న ప్రజా ప్రయోజన సర్వీసుల నిమిత్తం ఖర్చులకు గాను, రాష్ట్రాలకు నిధులను గ్రాంట్లుగా మంజూరు

చేయవలసివచ్చింది. ఆ కాలమంతా కేంద్ర ప్రభుత్వ నిధులు సమృద్ధిగా ఉండినందువల్ల, ఈ అదనపు ఖర్చుల నన్నింటినీ కేంద్ర నిధి నుంచి భరించడం సాధ్యమైంది. సర్వసాధారణంగా ప్రభుత్వాల ఆర్థిక పరిస్థితి సజావుగా ఉండవలసిన అవసరం ఉన్నమాటతో బాటు, కేంద్రనిధులలో మిగులు నిధుల నిల్వల వలన, సమయానికి అందుబాటులోనికి తేవడానికి వీలు కలిగింది. వాటిని ఖర్చుపెట్టిన తీరు ప్రశంసనీయంగా ఉండినందువల్ల, అటువంటి స్థితి యొక్క ప్రయోజనం రెట్టింపైంది. ప్రయోజనకరమైన ప్రజాసేవావసరాలకు గ్రాంట్లుగా ఇవ్వడంతో బాటు, కేంద్ర నిధులలోని మిగులు మొత్తాలను ఆయా రాష్ట్రాలను ఆదుకోవడానికి గాను ఈ దిగువ చర్యలను చేపట్టడానికి కూడా వినియోగించారు:-

(1) కేంద్ర ప్రభుత్వ భూమిశిస్తు వాటా రు. 50,94,000ల మేరకు రెమిషన్ ఇవ్వడంతో బాటు రాష్ట్రాల వాటాకు జమ కావలసిన రు. 59,81,000లను కూడా కేంద్ర నిధి నుంచి జమచేసి, మొత్తమ్మీద రు. 1,10,75,000లను రాష్ట్రాలకు ఇవ్వడం జరిగింది.

(2) సంవత్సరానికి రు.7,000ల మేరకుండే, పిండారి పన్నును, మధ్య రాష్ట్రాలలో రద్దుచేశారు.

(3) భూమిశిస్తుపై పట్వారీ రేట్లను అజ్మీరులో 10 శాతం నుంచి 6 $^{1}/_{4}$ శాతానికి తగ్గించారు; జమ అయిన స్థానిక శిస్తు మొత్తం రు. 13,000లు కాగా, స్థానిక నిధికి విరాళంగా ఇచ్చిన మొత్తం రు. 23,000 [1].

రాష్ట్రాల ఆదాయవనరులకు సమకూర్చిన ఈ విభిన్న విరాళాలను గమనించి, ఈఏర్పాట్ల కాలంలో రాష్ట్రాల ఆర్థిక పరిస్థితిని వివరించే పట్టిక ఈ దిగువ విధంగా రూపొందుతుంది:

| రాష్ట్రాలు | రాష్ట్రాల వారీ మిగులు/లేదా లోటు. | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| | 1897-8 | 1898-9 | 1899-190 | 1900-1 | 1901-2 | 1902-3 | 1903-4 |
| | రూ. | రూ. | రూ. | రూ. | రూ. | రూ. | రూ. |
| మధ్యరాష్ట్రాలు | * (ఏ) | 12,288 | -1,22,883 | (ఏ) | 22,42,408 | - 705 | -7,40,742 |
| బర్మా | | 1,69,435 | 4,11,434 | 26,14,312 | 15,16,220 | 7,55,285 | -- -- |
| అస్సాం | -45,560 | 86,742 | -8,15,488 | -86,829 | 1,47,353 | 10,08,393 | 11,40,517 |
| బెంగాల్ | - 3,03,250 | 2,19,449 | 7,01,699 | 4,43,224 | 6,44,170 | 6,23,640 | 87,23,496 |
| వాయువ్యరాష్ట్రాలు | (ఏ) | 3,28,562 | 7,53,815 | 8,04,789 | -- | -- | -- |
| పంజాబ్ | -2,278 | 1,15,379 | -16,53,794 | (ఏ) | 14,96,350 | 10,28,770 | 6,74,880 |
| మద్రాసు | - 1,57,707 | 1,60,706 | - 17,56,029 | - 3,21,013 | 40,41,297 | - 15,810 | 52,40,609 |
| బొంబాయి | - 1,29,663 | 1,00,427 | -15,04,271 | (ఏ) | 58,23,235 | -24,23,235 | -1,23,000 |
| ఆగ్రా.,యు.పి., అవధ్. | -- | -- | -- | -- | - 9,63,788 | - 64,372 | 37,11,281 |

* (ఏ) *బడ్జెటు సమతాల్యానికై అంతిమ విలువ అంటూ ఏమీ మిగులలేదు. భారత ప్రభుత్వ వార్షిక ఆర్థిక రెవిన్యూ అకౌంట్ల నివేదిక నుంచి సమకూర్చినది.*

1. కేంద్ర ప్రభుత్వ ఆర్థిక నివేదిక, 1902-3, పేరా 146.

## రాష్ట్రాలకు సహకరించడానికి కేంద్రం ఇచ్చిన ప్రత్యేక గ్రాంట్లు*

| సంవత్సరం | | భారతదేశం | మధ్య రాష్ట్రాలు- | అస్సాం | బెంగాల్ | వాయువ్య రాష్ట్రాలు- అవధ్ | పంజాబ్ | మద్రాసు | బొంబాయి | బ |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | రు. | రు. | రు. | రు. | రు. | రు. | రు. | రు. | రు. | |
| 1897-98 | | - | 7,72,000 | 8,00,000 | - | 10,27,000 | - | - | 12,18,000 | |
| 1898-99 | | - | 5,00,000 | 18,00,000 | 17,00,000 | 10,00,000 | 5,00,000 | 16,96,000 | 48,75,000 | |
| 1899-1900 | | | 19,32,000 | - | - | - | 95,000 | 3,49,000 | 34,37,000 | |
| 1900-1 | | - | 34,15,000 | - | - | - | 5,98,000 | - | 64,79,000 | |
| 1901-02 | | - | 26,89,000 | 2,00,000 | - | - | 12,40,000 | 32,14,000 | 91,00,000 | |
| | | - | 6,50,000 | - | - | - | 12,40,000 | 32,14,000 | 91,00,000 | |
| | 1 | - | 2,00,000 | 1,00,000 | 10,00,000 | 5,00,000 | 4,00,000 | 8,00,000 | 6,00,000 | 4,00,0 |
| 1902-03 | 2 | ఎ 70,000 | 2,00,000 | 2,80,000 | 6,00,000 | 4,50,000 | 5,00,000 | 8,00,000 | 6,00,000 | |
| | 3 | బి1,00,000 | 2,00,000 | 1,50,000 | - | 3,50,000 | 3,00,000 | 3,50,000 | 3,50,000 | |
| | 1 | - | 2,00,000 | 1,00,000 | 10,00,000 | 5,00,000 | 4,00,000 | 8,00,000 | 6,00,000 | 4,00,0 |
| 1903-04 | 2 | | 5,00,000 | 5,00,000 | 2,00,000 | 3,00,000 | 10,00,000 | 5,00,000 | 10,00,000 | |
| | 3 | - | 1,90,000 | 1,11,000 | - | 2,26,000 | 2,76,000 | 3,50,000 | 3,50,000 | |

1. విద్య నిమిత్తం (అవృత్తం)
2. ప్రజాపనుల నిమిత్తం
3. జిల్లా, తదితర యంత్రాంగాలను పటిష్టం చేయడానికి.

ఎ. బెలూచిస్తాన్, రాజ్‌పుటానా, మధ్య ఇండియాలకు ప్రజాపనుల నిమిత్తం

బి. "భారతదేశం" శీర్షికక్రింద చూపిన మొత్తాలు-ముమ్మందు రాష్ట్రాలకు పంపిణీకై కేటాయించిన

*భారత ప్రభుత్వ వార్షిక ఆర్థిక నివేదిక నుంచి కూర్చినది

## 1902-3 సవరింపులు

1897లో చేసిన ఏర్పాట్లు సాధారణ పరిస్థితి ననుసరించి 1902-3లో సమాప్తం కావాలి. కాలపరిమితి ప్రకారం జరిగే ఈ సవరింపుల నిమిత్తం కేంద్ర యంత్రాంగం రానున్న ఐదు సంవత్సరాల కాలానికి గాను ఆయా రాష్ట్రాలకు ప్రామాణిక వ్యయ పరిమాణాన్ని నిర్ధారించవలసి ఉన్నది. చిత్తు పద్ధతిగా నైతే నేమి, తయారుగా లభ్యమయ్యే అంకెల ప్రకారమైతే నేమి, ఇందుకు గాను, గడిచిన ఐదు సంవత్సరాల సగటు ఖర్చులను తీసి, ప్రామాణిక ఖర్చులుగా నిర్ణయించడం పరిపాటి. ఈ పద్ధతిలో తీవ్రమైనటువంటి లోపం ఏదీ లేదు. అయితే జరిగిన అయిదు సంవత్సరాల కాలం గానీ, గడవ వలసిన అయిదు సంవత్సరాల కాలం గానీ, ఆయా సంవత్సరాలలో సంభవించిన సంఘటనల దృష్ట్యా పరిశీలించినప్పుడు సాధారణ స్థాయిలో ఉన్నప్పుడే సగటు సూత్రం చక్కగా పనిచేస్తుంది. జరిగిపోయిన ఐదు సంవత్సరాల కాలం అత్యంత అసాధారణ పరిస్థితులలో సాగిపోయినట్లు మనం గమనించాం. అందువల్ల విశ్వసనీయమైన ఎటువంటి గణాంకాలనూ లెక్కగట్టడానికి అనువైన పద్ధతి లేకుండాపోయింది. అందువల్ల రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థలను సమగ్రంగా సవరించడానికి పూనుకునే ముందు, సాధారణ పరిస్థితులు తిరిగి నెలకొనే వరకు నిరీక్షించాలని కేంద్ర ప్రభుత్వం భావించింది. బర్మా విషయంలో తప్ప - మిగతా రాష్ట్రాలన్నింటి విషయంలో 1902-3లో జరగాల్సిన సవరింపులను వాయిదా వేశారు. 1896-7 ఏర్పాట్లు, ఉత్తమమైన లెక్కల పునాదుల మీద చేసినప్పటికీ, అవి, మిగతా అన్ని రాష్ట్రాల కన్నా బర్మాకు చాలా ప్రయోజనకరంగా పరిణమించాయి. ఆ రాష్ట్రపు వ్యయం కన్నా ఆదాయం ఎంత మేర అధికమైనదో దిగువ పట్టికలో గమనించవచ్చు:-

| బర్మా | 1897-8 నుంచి, 1901-2 వరకు కాలానికి అంచనా వేసినప్రామాణిక వ్యయం | 1902-3 అంచనాలు | తేడా |
|---|---|---|---|
| | రూ. | రూ. | రూ. |
| ఆదాయం | 2,93,81,000 | 3,73,86,000 | 80,05,000 |
| ఖర్చులు | 2,93,81,000 | 3,31,86,000 | 38,05,000 |
| మిగులు | | 42,00,000 | |

ఈ పరిస్థితిని కొనసాగించడం, ఇతర రాష్ట్ర ప్రభుత్వాల విషయంలోనే కాక, కేంద్ర ప్రభుత్వం విషయంలో కూడా న్యాయంగా ఉండబోదని భావించారు. అందువల్ల 1902-3లో అన్ని రాష్ట్రాలకు సంబంధించిన ఏర్పాట్లనూ సంపూర్ణంగా సవరించవలసి ఉన్నప్పటికీ, రాష్ట్రాలన్నింటి ఆర్థిక వ్యవస్థల సవరణ ఒకేసారి జరగాలన్న సూత్రాన్ని అధిగమించి బర్మా విషయంలో ఏర్పాటును సవరించారు. సంయుక్త ఆదాయాల రంగంలో కేంద్రం వాటాలను సవరించడం ద్వారా, మిగులు మొత్తాలను కేంద్ర ప్రభుత్వం పొందే విధంగా ఈ సవరింపు

ఖరిగింది. భూమి శిస్తులో రాష్ట్ర ప్రభుత్వ వాటాను మూడింట రెండు వంతుల నుండి సగానికి, ఎక్సయిజు వాటాను సగం నుంచి మూడోవంతుకూ తగ్గించడమే కాక, రాష్ట్ర ప్రభుత్వం ఖర్చులకు కొత్తగా మరికొన్ని చిన్న చిన్న పద్దులను చేర్చారు. ఈ సవరణల ఫలితంగా 1903-1906 కాలానికి బర్మా రాష్ట్రపు ప్రామాణిక ఆదాయ వ్యయాలు ఈ దిగువ విధంగా మారాయి:-

| ఆదాయాలు | సర్దుబాటు కేటాయింపులు | మొత్తం ఆదాయాలు | మొత్తం వ్యయం |
|---|---|---|---|
| రూ. | రూ. | రూ. | రూ. |
| 2,78,31,000 | 53,02,000 | 3,31,33,000 | 3,31,33,000 |

మరొక రాష్ట్రం - పంజాబ్ విషయంలో కూడా ఏర్పాట్లను సవరించారు; కాని దానికి సంబంధించిన కారణాలు మాత్రం వేరు. వాయువ్య రాష్ట్రాలుగా ఉండిన ప్రాంతాన్ని విభజించి, వాయువ్య సరిహద్దు రాష్ట్రాలుగానూ, ఆగ్రా - అవధ్ సంయుక్త రాష్ట్రాలుగా రూపొందించారు. ఈ ఆగ్రా - అవధ్ సంయుక్త రాష్ట్రాలనే 'యు.పి.' అని వ్యవహరించారు. దీంతో పంజాబ్‌కు సంబంధించిన కొన్ని జిల్లాలను కొత్తగా రూపొందించిన వాయువ్య సరిహద్దు రాష్ట్రాలలో విలీనం చేశారు. ఫలితంగా రాష్ట్ర ఆదాయ- వ్యయాలను ఈ మేరకు సర్దుబాటు చేయవలసి వచ్చింది. అయితే ఏర్పాట్లను సమగ్రంగా సవరించడం జరుగలేదు. సర్దుబాటు కేటాయింపులలో అవసరమైన సవరణలు చేయడం వరకే ఈ సవరింపులు పరిమితమైనాయి.

1904-5లో జరిగిన స్వల్ప శాశ్వత సవరణలు పైన వివరించిన మినహాయింపులను అలా వుంచి, 1897 ఏర్పాట్లను 1904 సంవత్సరం చివరి వరకూ కొనసాగించారు. సవరణలను ఇలా వాయిదా వేయడానికి ప్రధాన కారణం పైన వివరించినట్లు, 1901-2 సంవత్సరంలో వివిధ రాష్ట్రాలలో ఏర్పడిన అసాధారణ పరిస్థితులే. సవరణలకు సంబంధించిన ఏదైనా చర్య చేపట్టేముందు సాధారణ పరిస్థితులు తిరిగి ఏర్పడేవరకు నిరీక్షించడంలో కేంద్ర ప్రభుత్వం మరో కారణాన్ని కూడా గమనంలోకి తీసుకున్నది. రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థల ఏర్పాట్లు శాశ్వత ప్రాతిపదికపైన ఉండాలన్న భావన, ఈ సమయంలో కేంద్రానికి కలిగింది. అంతకు ముందున్న వార్షిక బడ్జెటు కేటాయింపుల పద్ధతిని 1881లో ఐదు సంవత్సరాల కాలపరిమితి బడ్జెటు కేటాయింపులుగా పరివర్తనం చేయడం కొనసాగింపు - స్థిరత్వం దృష్ట్యా దిశానిర్దేశం విషయంలో గణనీయమైన పురోగతి, సరిపోదని భావించినప్పటికీ రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థలకు ప్రాతిపదికగా రూపొందింది.

ఈ పద్ధతి క్రింద రాష్ట్ర ప్రభుత్వాలు, వ్యయంలో పొదుపు పాటించడం ద్వారా, తమ ఆదాయ వనరులను పెంపొందించుకోవడం ద్వారా పొందే ప్రయోజనాలను అయిదేళ్ళవరకు

అనుభవించే స్వేచ్ఛను కలిగిఉండేవి. ఈ ఏర్పాట్లు ఎంత ప్రయోజనకరంగా సాగినప్పటికీ, ఈ కాలపరిమితి, రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థలకు హానికరంగా పరిణమిస్తూ ఉండేది. ఐదు సంవత్సరాల కొకసారి జరిగే ఈ ఏర్పాట్ల ఫలితంగా, రాష్ట్ర ప్రభుత్వాలు తొలుదొలుత తమ ఖర్చులు ఆదాయాల కన్నా ఎక్కడ మించి పోగలవో నన్న భయంతో వ్యయం విషయంలో అత్యంత లోభులుగా వ్యవహరించినప్పటికీ, చివరి సంవత్సరాలకు వచ్చేసరికి, ప్రామాణిక వ్యయాలకన్నా తమ వాస్తవవ్యయాలు తగ్గి, తర్వాతి ఏర్పాట్లలో ఆదాయ మార్గాలు రద్దయి పోతాయన్న భయంతో విపరీతంగా ఖర్చుచేయడానికి పూనుకున్నాయి. ఈ ఐదు సంవత్సరాల స్వల్పకాలం, ఏ స్థానిక ప్రభుత్వం కూడా బాగా ఆలోచించుకుని, సమగ్రంగా రూపొందించుకున్న ఏదైనా ఒక పథకాన్ని అమలు పరచగల పరిస్థితిలో ఉండేది కాదు. త్వరితగతిన ముగించడానికై ఉరుకులు పరుగులు తీయడం తరుచుగా అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరించే సాధారణ ఆచారం ఐపోయింది. తరువాతి సవరింపులోగా పూర్తి చేయడానికి అమలు పరచడం, ప్రామాణిక వార్షిక వ్యయాలు తగ్గకుండా చూసుకోవడమే, ఐదు సంవత్సరాల కాలపరిమితి ఫలితంగా రాష్ట్రాలకు అలవాటైంది. ఫలితాన్ని బట్టి తత్వాన్ని నిర్ణయించే పద్ధతిని అనుసరించే ఈ నిర్ధారణకు రావడం జరిగిందనేది నిర్వివాదాంశం. ఆయా రాష్ట్రాల వార్షిక బడ్జెటుల్లోని మిగులు మొత్తాలను పరిశీలించినట్లయితే, ఐదు సంవత్సరాల కాలపరిమితిలో మొదటి సంవత్సరాలలో అవి ఎదగడం, చివరి సంవత్సరాలలో తరగడం కనిపిస్తూ ఉంటుంది. ఈ లోభత్వమూ - అధిక వ్యయమూ వంటి దురలవాటును దూరం చెయ్యాలంటే ఐదు సంవత్సరాల ఏర్పాటు పద్ధతికి స్వస్తి చెప్పడమొక్కటే మార్గమని గమనించి కేంద్రప్రభుత్వం సాహసించి ఇందుకు పూనుకున్నది. సవరింపులను చేపట్టడం, వాంఛనీయమైన హక్కు. రాష్ట్రప్రభుత్వాల నుండి ఎంతటి వ్యతిరేకత వచ్చినా లెక్కచెయ్యకుండా కేంద్రం ఈ హక్కును వినియోగించుకోవడంలో విఫలం కాలేదు. అయితే ఆ హక్కు వినియోగంలో అక్రమం జరిగే అవకాశం ఉన్నదని గమనించినప్పుడే దాన్ని వదులుకోవడం మంచిది.

1903-4 సంవత్సరాన్ని సాధారణ సంవత్సరంగా భావించి, భారత ప్రభుత్వ విభిన్న రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థలకు సంబంధించిన రాష్ట్రాల వారీ ఏర్పాట్లను సవరించడానికి నిర్ణయించింది. ఆయా రాష్ట్రాల నియంత్రణలో ఉన్న మొత్తం ఖర్చులను గమనం లోనికి తీసుకుని ఆదాయ వనరులను కేంద్రానికీ - రాష్ట్రాలకూ మధ్య సర్దుబాటు చేయడమే ఈ సవరింపుల లక్ష్యం. మొత్తం దేశ ఆదాయంలో రాష్ట్రాల నియంత్రణ క్రింద ఖర్చయ్యే మొత్తం సగటున నాలుగోవంతు కన్నా తక్కువగానే ఉంటుందనీ, కేంద్రం వ్యయం, సైనికవ్యయాన్నీ, దేశ వ్యవహారాల రంగాన్నీ కలుపుకొని చూస్తే నాల్గింట మూడోవంతుకన్నా మించి ఉంటున్నదనీ తేలింది. ఈ దామాషాలను, ఆదాయవనరులను కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల మధ్య పంపిణీ చామాషా నిర్ణయించడానికి ప్రాతిపదికగా తీసుకున్నారు. సంయుక్త శీర్షికల క్రింద ఈ క్రింద పేర్కొన్న దామాషా ప్రమాణాలను అంగీకరించారు:-

| | కేంద్రం | రాష్ట్రం |
|---|---|---|
| బెంగాల్, యు.పి., బొంబాయి, మద్రాసు | 3/4 | 1/4 |
| పంజాబ్, బర్మా | 5/8 | 3/8 |
| సి.పి., అస్సాం. | 1/2 | 1/2 |

పంపిణీలో విభిన్న రాష్ట్రాలకు, విభిన్న దామాషా ప్రమాణాలను నిర్ణయించడానికి కారణం పంజాబ్, బర్మా, సిపి., అస్సాం రాష్ట్రాల విషయంలో వెనుకబడిన ప్రాంతాలు సత్వరంగా అభివృద్ధి చెందడానికి అవకాశాలు సంపన్న రాష్ట్రాల కున్నటువంటి స్థాయిలో కల్పించడం.

1904-5లో చేసిన ఏర్పాట్లు, బెంగాల్, మద్రాసు, అస్సాం, యు.పి. ల విషయంలో శాశ్వతమైన ఏర్పాట్లనీ, ఆర్థిక ఫలితాలు ఏదో ఒక రాష్ట్ర విషయంలో, ఇతర రాష్ట్రాలతో పోల్చినప్పుడు అన్యాయంగా పరిణమించాయనీ, లేదా ఏదైనా రాష్ట్రం అనివార్యమైన అసాధారణ విపత్తుకు లోనైనదని, లేదా కేంద్ర ప్రభుత్వానికి నష్టదాయకంగా పరిణమించిందని భావిస్తే తప్ప, ముమ్ముందు, ఈ ఏర్పాట్లలో ఎటువంటి సవరింపులూ ఉండబోవని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ షరతు అనేది ఒకటి ఉన్నందువల్ల ఆ ఏర్పాట్లను కొంత మేరకే శాశ్వతమైన ఏర్పాట్లుగా పరిగణించారు. ఏర్పాట్లు అమలు జరిగే కాలంలో అన్యాయపు వ్యవహారం ఉత్పన్నం కాకుండా ఉండటానికి, సంయుక్త శీర్షికల క్రింద గల ఆదాయ వనరుల వాటాలను కొంత వరకు సవరించాలని, కొంత మేర శాశ్వత ఏర్పాట్లు అమలయ్యే రాష్ట్రాల విషయంలో ఖర్చుల ప్రమాణాలను సవరించాలని కేంద్రం నిర్ణయించింది. అవి ఈ దిగువ విధంగా ఉన్నాయి:-

| ఆదాయం | రాష్ట్రాల వాటా | | ఖర్చు | | రాష్ట్రాల వాటా | | |
|---|---|---|---|---|---|---|---|
| | బెంగాల్ | మద్రాసు | యు.పి. | ఎక్సయిజు | బెంగాల్ | మద్రాసు | యు.పి. |
| ఎక్సయిజు | 7/16 | ... | ... | రిజిస్ట్రేషను | 7/16 | ... | ... |
| స్టాంపులు | 1/2 | 1/2 | 1/2 | స్టాంపులు | 1/2 | 1/2 | 1/2 |
| రిజిస్ట్రేషను | మొత్తం | మొత్తం | ... | సేద్యపునీరు | యావత్తు ... | ... | ... |
| సేద్యపు నీరు | ... | ... | | మొత్తం | యావత్తు | యావత్తు | యావత్తు |

*1904-5, భారత ప్రభుత్వ ఆర్థిక నివేదిక నుంచి సమకూర్చినది - పుట. 67*

ఈ సవరింపులతో బాటు కేంద్ర ప్రభుత్వం ఆ రాష్ట్రాలకు ఈ దిగువ వివరించిన గ్రాంట్లు మంజూరు చేసింది:-

| బెంగాల్ | మద్రాసు | యు.పి. |
|---|---|---|
| 1.మంత్రుల సిబ్బంది వేతన ప్రమాణాలు పెంచడానికి అంచనా వేసిన మొత్తానికి | 1. సర్వే సెటిల్మెంటు నిమిత్తం 20 లక్షల గ్రాంటు ఉండేట్లు చూసే హామీ | 1. సేద్యపు నీటిశాఖ ఆదాయం 40 లక్షల మేరకు 4 లక్షలు కలపడం. |
| 2. డిప్యూటీ కలెక్టర్ల సిబ్బంది సామర్థ్యాన్ని అదనంగా 2 1/2 లక్షలకు మించకుండా కలపడం. | 2. కొన్ని స్థానిక సంస్థలకు సహకరించడానికి 75,000ల చొప్పున | 2. స్థానిక సంస్థలకు నిమిత్తం ఏటా పెంచడానికి 2 1/2 లక్షలు. |
| | 3.వ్యవసాయ పరిశోధనల నిమిత్తం ఏటా 50,000 | 3. జిల్లా బోర్డుల ఆర్థిక పరిస్థితి మెరుగు పరిచేందుకు ఏటా అరలక్ష. |
| | 4.జిల్లా పరిపాలనా యంత్రాంగాన్ని పునర్ వ్యవస్థీకరించడానికయ్యే వ్యయాన్ని భరించేందుకు హామీ. | |

సంయుక్త ఆదాయ వనరుల్లో ఆయా రాష్ట్రాలకు తిరిగి కేటాయించిన వాటాలను గమనంలోనికి తీసుకున్నప్పుడు కొంతమేరకు శాశ్వతమైన ఏర్పాట్లు జరిగిన రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థలలో వాటి ప్రామాణిక ఆదాయ వ్యయాలు ఈ దిగువ విధంగా ఉన్నాయి:-

ప్రామాణిక ఆదాయ వ్యయాలు

(వేల రూపాయలలో)

| రాష్ట్రం | వ్యయం | ఆదాయం | కేటాయింపులు | మొత్తం |
|---|---|---|---|---|
| మద్రాసు | 3,50,48 | 2,90,82 | 5,966 | 3,50,48 |
| బెంగాల్ | 4,98,87 | 4,49,84 | 4,903 | 4,98,87 |
| యు.పి. | 3,66,64 | 3,62,64 | 400 | 3,66,64 |
| అస్సాం | 72,07 | 60,07 | 1,200 | 72,07 |

కొంత మేరకు శాశ్వత ప్రాతిపదికపై సవరింపులు చేసిన రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థల ఏర్పాటు ద్వారా కేంద్ర ప్రభుత్వ నిధికి రాబడి రూ. 2,06,000. అయితే ఇంతకు ముందు రాష్ట్రాల బడ్జెటులు భరించిన కొన్ని వ్యయాలను కేంద్రం చేపట్టడంవల్ల, కేంద్రానికి అదనంగా రూ. 36,000ల ఖర్చు కూడా ఈ సవరింపుల ఫలితంగా భరించవలసి వచ్చింది. అందువల్ల కేంద్రానికి సంక్రమించిన నికరప్రయోజనం ఏటా 1,70,000ల మేరకే సాధారణంగా ఉండేది.

రాష్ట్రాల బడ్జెటుల పథకాన్ని ప్రారంభించినప్పుడు, కొంతమేర శాశ్వతమైన ఏర్పాట్లు చేసిన రాష్ట్రాలకు, తమ ఆర్థికవ్యవస్థలను అవిన్యాయోచితంగా ప్రారంభించుకోవడానికి వీలుగా వాటికి ఈ దిగువ పేర్కొన్న విధంగా ప్రారంభపు గ్రాంట్లను కేంద్రం మంజూరుచేసింది:

| | |
|---|---|
| బెంగాల్‌కు - | (కలకత్తా విశ్వవిద్యాలయం నిమిత్తం ఇచ్చే 50 లక్షలు కాకుండా) రు. 50 లక్షలు. |
| మద్రాసుకు - | (సర్వే సెటిల్మెంటు నిమిత్తం ఇచ్చిన 20 లక్షలతో కలిపి) రు. 50 లక్షలు. |
| యు.పి.కి | (దివాళా తీసిన ఎస్టేట్ల ఖరీదు నిమిత్తం రాష్ట్రం ఖర్చు చేసిన మొత్తాలకు కలిపిన 1 1/4 లక్షలు కాక) రు. 30 లక్షలు. |
| అస్సాంకు | రు. 20 లక్షలు. |

మిగిలిన రాష్ట్రాలలో కొంత మేరకు శాశ్వత ఏర్పాట్లు ఆ తరువాత, 1905-6 నుంచి బొంబాయి, పంజాబు రాష్ట్రాల విషయంలో జరిగింది.

ఈ రాష్ట్రాల ఏర్పాట్లను పునర్విభజించేప్పుడు, ఇదివరకు 1904-5లో కొంత మేర శాశ్వత ఏర్పాట్లు చేసిన రాష్ట్రాల విషయంలో అనుసరించిన పద్ధతులను, కేంద్ర ప్రభుత్వం కాస్త అతిక్రమించింది. ఈ దిగువ వివరించిన కొన్ని మినహాయింపులను ప్రక్కనపెడితే, సంయుక్త శీర్షికల క్రింద గల ఆదాయ - వ్యయాల పద్దులను కేంద్ర - రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సగం సగం చొప్పున పంపకం చేశారు. సేద్యపు నీటి శాఖను కూడా బొంబాయి రాష్ట్రంలో ఇందులోనే చేర్చారు. ఇదివరకు ఈ పద్దు క్రింద కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ వాటాలు 3/4:1/4గా ఉండేది. ఈ నియమానికి మినహాయింపులు ఈ దిగువ వివరించినట్టివి:-

| ఆదాయాల | రాష్ట్రాల వాటా | | ఖర్చు | రాష్ట్రాల వాటా | |
|---|---|---|---|---|---|
| శీర్షికలు | బొంబాయి | పంజాబ్ | శీర్షికలు | బొంబాయి | పంజాబ్ |
| భూమిశిస్తు | 189 1/4లక్షల వరకు హామీ | 3/8 | భూమిశిస్తు | మొత్తం | మొత్తం |
| రిజిస్ట్రేషన్ | మొత్తం | మొత్తం | ... | ... | ... |
| సేద్యపు నీరు | 1/2 | 3/8..... 28 లక్షల వరకు హామీ | ... | ... | ... |

భారత ప్రభుత్వ ఆర్థిక నివేదిక నుంచి సమకూర్చినది.

కొంత మేరకు శాశ్వత ఏర్పాట్ల ప్రకారం ఈ రెండు రాష్ట్రాల ప్రామాణిక ఆదాయ వ్యయాలు ఈ దిగువ విధంగా ఉన్నాయి:-

| రాష్ట్రం | ఖర్చు | ఆదాయం | | |
|---|---|---|---|---|
| | | ఆదాయాలు | నిర్ణీత కేటాయింపులు | మొత్తం |
| | రు. | రు. | రు. | రు. |
| బొంబాయి | 4,91,75,000 | 4,48,98,000 | 42,77,000 | 4,91,75,000 |
| పంజాబ్ | 2,49,50,000 | 2,46,50,000 | 3,00,000 | 2,49,50,000 |

వాటాలను పెంచడం, కేటాయింపులను నిర్ధారించడం వల్ల, కరువు కాటకాలకూ, ప్లేగు మహమ్మారికీ నిలయాలైన ఈ రెండు రాష్ట్రాల విషయంలో చేసిన ఏర్పాట్ల ఫలితంగా కేంద్ర ప్రభుత్వం కొంత మేర నష్టపోయింది. నూతన ఆదాయాల ప్రమాణాల ప్రాతిపదిక దృష్ట్యా పరిశీలించినప్పుడు ఈ రెండు రాష్ట్రాల విషయంలో కేంద్ర ప్రభుత్వం మొత్తమ్మీద రు. 5,95,000ల దాకా నష్టపోయింది. అయితే సంయుక్త శీర్షికల క్రింద ఈ రాష్ట్రాల వాటాలను పెంచినందువల్ల కేంద్రానికి ఏటా రు. 2,21,000లు ఆదా అయింది. మొత్తమ్మీద ఈ రెండు రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థలకు శాశ్వతత్వాన్ని స్థిరత్వాన్నీ ప్రదానం చెయ్యడానికి కేంద్రం, తనకు మామూలుగా వచ్చే రాబడి నుంచి రు. 3,74,000లను త్యాగం చెయ్యడానికి సిద్ధపడింది. ఈ రెండు రాష్ట్రాలు తమ భావి ప్రయాణాన్ని ప్రశాంతంగానూ, యథావిధిగానూ కొనసాగించడానికి వీటికి ప్రారంభ గ్రాంటుగా ఇచ్చిన రు. 50,00,000లకు పైన వివరించిన త్యాగం అదనం.

ఏర్పాట్లు చేసిన ఒక సంవత్సరం తర్వాత, 1906 ఏప్రిల్ ఒకటవ తేదీ నుంచి మధ్య రాష్ట్రాల (సి.పి.) ఆర్థిక వ్యవస్థను కూడా కొంత మేర శాశ్వత ప్రాతిపదికపైన తీర్చిదిద్దారు. సంయుక్తరంగంలోని ఆదాయ, వ్యయాలలో ఆ రాష్ట్రం వాటాలను బొంబాయి, పంజాబ్ రాష్ట్రాల పరిస్థితిలోనే ఈ రాష్ట్రమూ ఉండినందువల్లనూ, ఇప్పటివరకు కేంద్రం నేరుగా పరిపాలన నిర్వహించిన బెరార్‌ను దీనికి జతచేసి, భూమిశిస్తు వాటాలో 18 1/2 లక్షల దాకా హామీ ఇస్తూ, కేంద్ర - రాష్ట్ర వాటాలను 3/4:1/4కు బదులు 1/2:1/2గా సవరించారు. ఈ నియమానికి విధించినఒకే ఒక్క మినహాయింపు రిజిస్ట్రేషన్ పద్దుకు సంబంధించినది. రిజిస్ట్రేషన్ పద్దు మొత్తాన్ని రాష్ట్రానికే వదిలిపెట్టారు. ఆదాయ - వ్యయాల మధ్య సమతౌల్యం సాధించేందుకు, ప్రతి సంవత్సరం రు. 27,07,007ల మొత్తాన్ని నిర్ధారిత కేటాయింపుగా నిర్ణయించారు. ప్రశాంతంగా పయనం ప్రారంభించేందుకు గాను రు. 30,00,000ల రూపాయల మొత్తాన్ని ప్రారంభ గ్రాంటుగా మంజూరు చేశారు.

మధ్య రాష్ట్రాల విషయంలో ఏర్పాట్లు చేస్తున్నప్పుడు, కొన్ని పరిపాలనా సంబంధమైన కారణాలను పురస్కరించుకొని, అదివరకే కొంతమేర శాశ్వత ఏర్పాట్లు జరిపిన అస్సాం, బెంగాల్ రాష్ట్రాల ఏర్పాట్లను కూడా కొంతమేర సవరించవలసి వచ్చింది. ఈ రెండు రాష్ట్రాలను పునర్విభజించి, (1) బెంగాల్ (2) తూర్పు బెంగాల్ మరియు అస్సాం రాష్ట్రాలుగా అవతరింపచేశారు. నూతన బెంగాల్ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ విషయంలో ఏర్పాట్లను సంయుక్త ఆదాయ రంగాల విషయంలో యథాతథంగా - అంటే, అన్ని సంయుక్త రంగాలలోనూ సగం వాటా చొప్పున నిర్ధారించారు. రిజిస్ట్రేషను, కేంద్ర ప్రభుత్వ ప్రత్యక్ష నియంత్రణలో ఉండిన ఎస్టేట్ల విషయానికి సంబంధించిన వచ్చే భూమి శిస్తు ఆదాయాన్ని పూర్తిగా రాష్ట్రానికి అప్పగించారు. ఉదారమైన ఏర్పాట్లు చేసిన దృష్ట్యా ఈ రాష్ట్రానికిస్తున్న నిర్ధారిత కేటాయింపును 49.03 లక్షల నుంచి, 5.72 లక్షలకు తగ్గించారు.

ఇక తూర్పు బెంగాల్ - అస్సాం పేర రూపొందిన నూతన రాష్ట్రం విషయంలో, మొత్తం రాష్ట్ర భూతాకే వదిలివేసిన రిజిస్ట్రేషను పద్దు మినహా అన్ని సంయుక్త రంగపు పద్దులలో సగం వాటాను ఏర్పాటుచేశారు. ఈ విధంగా వాటాలను పెంచినందువల్ల రాష్ట్ర బడ్జెటు పరిస్థితి ఎంత బాగా మెరుగుపడిందంటే, మిగులు మొత్తాల మేరకు కేంద్రం నుంచి వస్తున్న నిర్ధారిత కేటాయింపు మొత్తాలను ఆ మేరకు సర్దుబాటు చేస్తూ తగ్గిస్తూ రావడానికి వీలు కలిగింది.

కొత్తగా కొంతమేర శాశ్వత ప్రాతిపదికగా ఏర్పాట్లు జరిగిన ఈ మూడు రాష్ట్రాలకు సంబంధించిన ప్రామాణిక వ్యయం ప్రామాణిక ఆదాయం ఈ దిగువ విధంగా ఉన్నాయి:-

| రాష్ట్రం | వ్యయం | ఆదాయం | | |
|---|---|---|---|---|
| | | ఆదాయం | కేటాయింపులు | మొత్తం |
| | రు. | రు. | రు. | రు. |
| సి.పి. | 1,76,43,000 | 1,49,36,000 | 27,07,000 | 1,76,43,000 |
| తూర్పుబెంగాల్ - అస్సాం | 2,12,19,000 | 2,18,42,000 | -6,23,000 | 2,12,19,000 |
| బెంగాల్ | 4,72,73,000 | 4,67,01,000 | 5,72,000 | 4,72,73,000 |

రాష్ట్రాల ఏర్పాట్ల విషయంలో, కేంద్రం నుంచి రాష్ట్రాలకు ప్రతి ఏటా రు. 60,000లు తప్పనిసరిగా సర్దుబాటు అయ్యేందుకు వీలుగా, రాష్ట్రాల ఏర్పాట్లు విషయంలో ఆ తర్వాతి కాలంలో కొన్ని సవరింపులు చేశారు.

కొంత మేరకు శాశ్వత ఏర్పాట్ల పరిధికిందికి రాకుండా ఉన్న ఒకే ఒక రాష్ట్రం బర్మా. 1902-3లో చేసిన పంచవార్షిక ఏర్పాటు కాలపరిమితి ముగిసినందువలన, కేంద్ర ప్రభుత్వం ఈ రాష్ట్రాన్ని కూడా ఇతర రాష్ట్రాలతో సమానంగా కొంత మేర శాశ్వత ఏర్పాట్ల పరిధిలోనికి తేవాలని సంకల్పించి, 1907 ఏప్రిల్ 1వ తేదీ నుంచి ఆ మేరకు ఏర్పాట్లు చేశారు. మిగతా రాష్ట్రాలలో మాదిరిగానే, ఉప్పును పూర్తిగా కేంద్ర పరిధిలోనికి తీసుకొని, మిగతా ప్రధానమైన సంయుక్త రంగపు ఆదాయ వ్యయాలలో సమానవాటా నిర్ణయించారు. ప్రామాణిక ఖర్చుల్లో లోటును భర్తీ చేసుకోవడానికి ఈ రాష్ట్రానికి ఏటా రు. 90,68,000ల నిర్ధారిత కేటాయింపుతో బాటు ప్రారంభ గ్రాంటుగా రు. 50,00,000లను మంజూరు చేశారు.

1907 సంవత్సరాని కల్లా అన్ని రాష్ట్రాలూ, కొంత మేర శాశ్వత ఏర్పాట్ల పరిధిక్రిందికి వచ్చాయి. రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థలు ఆ తరువాతికాలంలో ఎలాంటి ఆటంకాలు లేకుండా యథావిధిగా పురోగమిస్తాయని అందరూ ఆశించారు. అయితే, మద్రాసు, యు.పి. రాష్ట్రాలకు, 1904లో చేసిన కొంతమేర శాశ్వత ఏర్పాట్లు, ఆ తరువాత కొంత మేర శాశ్వత ఏర్పాట్లు చేసిన మిగతా రాష్ట్రాలతో పోలిస్తే కొంత అన్యాయంగా పరిణమించినట్లు మనం గమనించవచ్చు. కొంత మేర చేసిన శాశ్వత ఏర్పాట్లను సవరించడానికి అంగీకరించిన ప్రమాణాల మేరకు ఈ అన్యాయాన్ని రూపు మాపే లక్ష్యంతో, ఈ దిగువ మినహాయింపులతో, సంయుక్తం రంగం పద్దులలో ఈ రెండు రాష్ట్రాలకు కూడా సగభాగం వాటాను నిర్ణయించారు:-

| మద్రాసు | యు.పి. |
|---|---|
| ఆదాయం | ఆదాయం |
| 1. రిజిస్ట్రేషను - మొత్తం రాష్ట్రపరం | 1. భూమిశిస్తు. రాష్ట్రం వాటా 3/8 కనీసం 240 లక్షల రాబడికి హామీ. |
| 2. భూమిశిస్తు. ఒక వేళ రాష్ట్ర వాటా తగ్గితే. కనీసం 308 లక్షల ఉండేట్లు హామీ. | 2. సేద్యపు నీరు. భారీ సేద్యపు నీటి రాబడి పథకాల నుండి ఒక వేళ రాష్ట్ర వాటా అంతకన్నా తగ్గితే - కనీసం 60 లక్షల |

ఖర్చు

1. రిజిస్ట్రేషను. మొత్తం రాష్ట్ర పరం
2. భూమిశిస్తు మొత్తం రాష్ట్ర పరం.

ప్రామాణిక ఆదాయాల కన్నా, ప్రామాణిక వ్యయం పెరిగినప్పుడు తేడాలను సర్దుబాటు చేయడానికి ఈ దిగువ విధంగా నిర్ధారిత కేటాయింపులు చేశారు:-

| | | |
|---|---|---|
| మద్రాసుకు | రు. | 22,57,000 |
| యు.పి.కి. | రు. | 13,89,000 |

ఈ విధంగా బ్రిటిష్ ఇండియాలో, రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థల పురోగమనం, మెల్ల మెల్లగా జరిగినప్పటికీ - నిర్దిష్టమైన ముందడుగులు వేస్తూ, కేటాయింపు బడ్జెటుల నుండి, కేటాయించిన ఆదాయ వనరుల బడ్జెటుల నుండి, ఆదాయ వనరుల్లో వాటాల పద్ధతి బడ్జెటుల నుండి, సంబంధించిన పక్షాలు పరిగణించిన, నిర్వచనాన్ని వాడినట్లయితే, వీలైనంత మేరకు తుది ఏర్పాట్ల స్థాయికి చేరాయి. ఈ పురోగతి ఫలితంగా ఆశించిన ఫలితాలు ఏ మేరకు సాధించినదీ తెలుసుకోవడానికి ఈ దిగువ పట్టికలో సూచించిన, ఆయా రాష్ట్రాల వార్షిక మిగులు మొత్తాలనూ, తగులు మొత్తాలనూ, వాటిల్లో జరిగిన తేడా పరిధినీ పరిశీలించవలసి ఉంటుంది:-

రాష్ట్రాల వారీ మిగుళ్ళూ - లోట్లూ

| రాష్ట్రం | 1904-5 | 1905-6 | 1906-7 | 1907-8 | 1908-9 | 1909-10 | 1910-11 | 1911-12 |
|---|---|---|---|---|---|---|---|---|
| | రు. | రు. | రు. | రు. | రు. | రు. | రు. | రు. |
| సి.పి. | *-701,000 | 32,35,000 | 17,50,607 | -9,30,617 | -30,97,865 | 7,21,755 | 2,80,556 | 12,14,573 |
| బర్మా | - 15,91,796 | -26,13,890 | 18,90,516 | -31,29,590 | - 20,60,678 | 25,15,371 | 19,00,297 | - 12,60,040 |
| అస్సాం+ | -2,69,316 | -37,20,027 | -2,00,140 | -25,96,682 | -23,57,667 | 5,49,270 | 55,39,698 | 52,18,802 |
| బెంగాల్ | -12,52,818 | -19,52,312 | 18,77,455 | -22,55,994 | -13,30,371 | 32,74,065 | 39,60,612 | 82,96,233 |
| యు.పి. | -8,69,099 | -28,79,192 | 7,95,600 | -35,87,086 | 10,07,260 | 20,45,221 | 32,35,904 | 1,44,240 |
| పంజాబ్ | 47,94,387 | -27,96,052 | -6,61,214 | - 24,68,818 | -15,76,961 | 13,00,559 | 41,99,121 | 33,98,055 |
| మద్రాసు | -14,02,344 | 2,20,328 | 12,17,745 | -44,992 | 20,25,109 | 12,66,326 | 23,16,383 | 29,38,502 |
| బొంబాయి | 43,96,000 | -42,892 | 17,52,262 | -3,68,925 | -26,18,926 | 71,37,996 | 75,85,460 | -5,41,411 |

* 1906 నుంచి బొరార్ ను కూడా కలుపుకుని.

\+ 1906 నుంచి తూర్పు బెంగాల్ మరియు అస్సాం.

భారత ప్రభుత్వ వార్షిక ఆర్థిక - ఆదాయ నివేదిక నుంచి సంకలితం.

ఈ ఫలితాలను అంచనా వేసేప్పుడు, అదే కాలంలో భారత ప్రభుత్వం వివిధ రాష్ట్రాలకు ఆయా సందర్భాలలో మంజూరు చేసిన సహాయక గ్రాంట్ల రూపేణా లభించిన ప్రయోజనాలను కూడా లెక్కలోనికి తీసుకొనవలసి ఉంటుంది. ఈ గ్రాంట్లు ఈ దిగువ విధంగా ఉన్నాయి:-

రాష్ట్రాలకు కేంద్రం నుంచి లభించిన సహాయక గ్రాంట్లు

| రాష్ట్రం | 1904-5 | 1905-6 | 1906-7 | 1907-8 | 1908-9 | 1909-10 | 1910-11 | 1911-12 |
|---|---|---|---|---|---|---|---|---|
| | రు. | రు. | రు. | రు. | రు. | రు. | రు. | రు. |
| సి.పి.* | 28,53,710 | 69,57,793 | 1,10,500 | 27,52,010 | 29,03,668 | 35,88,270 | 34,65,500 | 28,80,845 |
| బర్మా | 5,67,500 | 18,45,000 | 72,19,000 | 6,82,000 | 2,15,253 | 18,20,952 | 42,32,742 | 36,05,164 |
| అస్సాం | ... | 33,62,916 | 3,27,294 | 2,80,030 | 23,58,947 | 44,64,435 | 46,08,965 | 61,00,732 |
| బెంగాల్ | 24,794 | 48,06,964 | 4,75,548 | 13,62,634 | 41,57,393 | 57,53,692 | 61,37,013 | 1,11,31,276 |
| యు.పి. | 1,36,600 | 46,36,307 | 76,41,697 | 98,79,667 | 87,70,345 | 16,24,329 | 45,13,729 | 31,36,107 |
| పంజాబ్ | 7,52,646 | 24,67,579 | 42,69,531 | 55,41,529 | 60,37,990 | 58,39,014 | 95,92,844 | 31,01,681 |
| మద్రాసు | 7,00,946 | 44,30,714 | 99,80,400 | 94,73,304 | 7,04,885 | 6,12,941 | 36,91,426 | 50,08,889 |
| బొంబాయి | 1,03,12,928 | 34,27,325 | 40,24,512 | 45,74,284 | 57,26,162 | 57,97,603 | 1,20,09,360 | 49,35,159 |
| మొత్తం | 2,21,22,9143 | 13,34,616 | 3,49,82,982 | 3,45,43,458 | 3,08,74,643 | 2,95,02,286 | 1,54,75,360 | 3,90,99,853 |

*1906 నుంచి బిరార్‌ను కూడా కలిపి

*భారత ప్రభుత్వ వార్షిక ఆర్థిక - ఆదాయ నివేదిక నుంచి సంకలితం.*

ఈ ప్రయోజనాలను లెక్కలోనికి తీసుకుంటున్నప్పుడు ఈ విధంగా రాష్ట్రాలకు చెందిన ప్రయోజనాలు, ఆయా రాష్ట్రాల పరపతిని పరిరక్షించడానికి మాత్రమే ఉద్దేశించినటువంటి వన్న అభిప్రాయానికి రాకూడదు. విభిన్న రాష్ట్రాలతో కుదుర్చుకున్న ఏర్పాట్ల షరతుల్లోనే ఇవి అంతర్భాగాలని గుర్తించాలి. రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థలు సరిపోయినంత మేరకు ఉండటమే కాక, క్రిందటి సంవత్సరాల అంకెలను పరిశీలిస్తే, అత్యంత సంతృప్తికరంగా ఉండేవని తెలుస్తుంది.

క్రిందటి సంవత్సరాలు నిజానికి చాలా విశిష్టమైన సంవత్సరాలు

## 1912 లో శాశ్వత ఏర్పాట్లు

విభిన్న రాష్ట్రాల మధ్య కొంతమేరకు శాశ్వత ఏర్పాట్లు పూర్తయిన తర్వాత, బ్రిటిష్ ఇండియాలోని రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థలనూ, కేంద్ర ప్రభుత్వ ఆర్థిక వ్యవస్థనూ, ఇటువంటి స్వభావమేగల ఇతర ఆర్థిక వ్యవస్థలతో బాటు, వికేంద్రీకరణకు సంబంధించిన రాయల్ కమిషనువారు అధ్యయనం చేశారు. 1909లో ఈ కమిషనువారు జారీ చేసిన నివేదికలో, కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఆదాయవ్యయాల పంపిణీకి సంబంధించి అమలులో ఉన్న విధానాన్ని, విధానపరంగా, నివేదిక ఆమోదించింది. కమిషను ముందు సాక్ష్యాలిచ్చిన

వారు చేసిన అనేక వ్యతిరేక విమర్శలలో కేవలం రెండింటిని మాత్రమే పరిశీలనా యోగ్యమైనవని కమీషను భావించింది. 1. సర్దుబాటు కేటాయింపులు, 2. సహాయక గ్రాంట్లు - లేదా ఆ రోజుల్లో వ్యంగ్యంగా పేర్కొంటూ వుండినటువంటి బిచ్చపు ముద్దలకు సంబంధించినవి. కొంత వాస్తవంతో కూడా కూడిన ఒక అభిప్రాయం ప్రకారం సర్దుబాటు కేటాయింపు పద్ధతుల వల్ల, రాష్ట్ర ఆదాయ వ్యవస్థ కొడిగట్టుకొని పోయి, విస్తరణ స్వభావాన్ని పోగొట్టుకొనవలసి వచ్చింది. వ్యయాలు పెరిగినప్పుడు, సర్దుబాటు కేటాయింపులుగా రాష్ట్రాలకు ఆదాయాలు సమకూరినందువల్ల, రాష్ట్రాల ఆదాయ వ్యవస్థ ఆమేరకు - కొన్ని సందర్భాలలో ఆ మేర చాలా అధికంగా కూడా ఉండేది - ఎటువంటి సవరింపుల లేకుండా కుంచించుకొని పోయింది. ఇక రెండో అంశం, బిచ్చపు ముద్దలు అనే పద్ధతి వల్ల ఆత్మవిశ్వాసం దెబ్బతింటుందనేది. దీనికి బదులుగా నిరంతరం పెరిగే ఆదాయవనరుల్లో రాష్ట్రాల వాటాను పెంచడం సరైన పద్ధతికాగలదని వాదించడమైనది. భారీ మొత్తాల్లో సర్దుబాటు కేటాయింపుల పద్ధతి వల్ల కలిగే అసౌకర్యాలను కమీషనువారు అవగాహన చేసుకున్నారు. అయితే బిచ్చపు ముద్దల విషయంలో వచ్చిన విమర్శలను మాత్రం కమీషను వారు ఖాతరు చేయకపోవడం సరైన అవగాహనే. రాష్ట్రాలకు వికేంద్రీకృత ఆర్థిక వ్యవస్థ వల్ల కలిగే ప్రయోజనాలను అందరూ ప్రశంసించారు. కాని, ఇందువల్ల భారత ప్రభుత్వం ఎదుర్కొనే ఒత్తిడుల తాకిడిని గురించి గ్రహించిన వారు మాత్రం చాలా కొద్ది మందే. వికేంద్రీకరణ ప్రక్రియ ఫలితంగా, కేంద్ర ప్రభుత్వం, ఆయా రాష్ట్రప్రభుత్వాలు తమ కిష్టం వచ్చిన రీతిలో తమ నిధులను ఖర్చుచేసే సంపూర్ణ స్వేచ్ఛను ప్రదానం చేసింది. ఏ రాష్ట్రం నిధులను ఆ రాష్ట్రమే వినియోగించుకోవడానికి వీలుగా సర్వీసు వ్యవస్థను (యంత్రాంగాన్ని) రూపొందించింది. అయితే ఈ ఏర్పాట్లకు సంబంధించిన రాజ్యాంగ సూత్రాలననుసరించి తమతమ ఆర్థిక వ్యవస్థలను సమర్థవంతంగా నిర్వహించుకునే జవాబుదారీ రాష్ట్రాలదే. అయితే, తమతమ రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థలను నియంత్రించుకోవడానికి, ఆయా రాష్ట్రాలకు అప్పగించిన సర్వీసు వ్యవస్థను సర్వస్వతంత్రంగా నిర్వహించుకునే ఈ అధికారాన్ని, రాష్ట్రాలు వినియోగించుకోవడంలో, రాష్ట్ర ప్రజల సంక్షేమానికి అత్యవసరంగా కావలసి వచ్చే సర్వీసులను బాగా పటిష్టం చేసుకుని, ప్రత్యక్షంగా రాష్ట్ర ప్రజల అవసరాలతో నిమిత్తం లేక పోయినా, మొత్తం దేశానికి అవసరమైన కొన్ని సర్వీసులను నిర్లక్ష్యం చేశాయి. ఉదాహరణకు విద్య, పారిశుధ్యం, పోలీసు వ్యవస్థవంటి వాటిని రాష్ట్రాలు, ప్లేగు, కరువు కాటకాల వంటి ఉపద్రవ సమయాల్లో నిర్లక్ష్యంచేశాయి. అయితే అలాంటి సర్వీసులకు రాష్ట్రనిధులను విధిగా కేటాయించి తీరాలని కేంద్రం, రాష్ట్రాలను ఒత్తిడి చేయగలిగిన స్థితిలో ఉండేది కాదు. ఇతర స్థానిక ఆర్థిక వ్యవస్థలలో మాదిరిగా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థనుంచి సర్వీసుల విషయంలో చేసే వ్యయాలను "విధిగా చేయవలసినవి" "ఐచ్ఛికంగా చేసేవి" అన్న విభజన లేనందువల్ల రాష్ట్రాల ఆర్థిక వనరుల వ్యయంలో రాష్ట్ర ప్రభుత్వాలకు సంపూర్ణ స్వేచ్ఛ ప్రదానం చేసినందు వల్ల ఈ పరిస్థితి ఉత్పన్నమైంది. అయితే ఇంగ్లాండులోని కేంద్ర ప్రభుత్వం మాదిరిగా, భారత కేంద్ర ప్రభుత్వం బొత్తిగా అధికారాలు లేకుండా మిగిలి పోయిన ప్రభుత్వం కాదు.

ఇంగ్లాండులో కేంద్ర ప్రభుత్వం స్థానిక సంస్థల నిర్లక్ష్యాన్ని సవరించాలంటే న్యాయస్థానాలకు వెళ్లి మాండమస్ రిట్ దరఖాస్తులు వేసుకోవలసిందేనన్న విషయం అందరికీ తెలిసిందే. నిర్లక్ష్యం వహిస్తున్న రాష్ట్రాలను దారికి తెచ్చే కార్యక్రమం సులభతరమైనదైనప్పటికీ, సుఖప్రదమైనది మాత్రం కాదు. అటువంటి పరిస్థితిని సవరించడానికి మిగిలి ఉన్నటువంటి ఒకే ఒక్కదారి, రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థల ప్రక్రియను నిలుపుదల చేయటమే. అటువంటి పరిస్థితిని సవరించడానికి, తీవ్రతరమైన చర్యలు తీసుకోవడానికి బదులు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక సర్వీసుల నిమిత్తం సహాయక గ్రాంటుల పద్ధతిని ప్రవేశ పెట్టి రాష్ట్రాల స్వాయత్తతను దెబ్బతీసేందుకు ఉపక్రమించింది.[1] రాష్ట్రాల నిర్లక్ష్యాన్ని సవరించడంతో బాటు ఆయా సర్వీసులకు, జాతీయస్థాయి కనీస వ్యయాన్ని హామీ ఇవ్వడానికి కూడా వీలుపడింది. ఆ సర్వీసులను ప్రయోజనకర సర్వీసులకన్నా, బాధ్యతాయుతమైన సర్వీసులుగా అది భావించింది.[2] వికేంద్రీకరణ పద్ధతి, దివాళాకోరు పద్ధతిగా పతనం కాకుండా చూడటానికి సహాయక గ్రాంట్ల పద్ధతి ఉపయుక్తతను ఒప్పుకొన్న కమిషనువారు, కేటాయింపులను సాధ్యమైనంత తక్కువ మేరకు కుదించడం ద్వారా రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థలకు సాధ్యమైనంత విస్తరణ స్వభావాన్ని పెంచడానికి కృషి చెయ్యాలని మాత్రం సిఫార్సు చేశారు.

కమిషను సిఫార్సుల మేరకు కేంద్ర ప్రభుత్వం, అమలులో ఉన్నటువంటి ఆదాయ - వ్యయాల కేటాయింపులలో కొన్ని మార్పులు చేసి, అంతవరకు కొంతమేర శాశ్వత ఏర్పాట్లుగా ఉన్నటువంటి రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థలను, 1912 నుంచి శాశ్వత ఏర్పాట్లుగా అమలు జపరడానికి ఉపక్రమించింది. ప్రధానమైన కేటాయింపులకు సంబంధించినంత వరకు ఈ శాశ్వత ఏర్పాట్లు, కొంతమేరకు శాశ్వత ఏర్పాట్లుగా అమలు జరిపి విరమించుకున్నదానికి, గుణాత్మకంగా భిన్నమైనవేమీ కాదు. నిర్ధారిత సర్దుబాటుకేటాయింపుల మొత్తాల స్థానంలో ఈ దిగువ పేర్కొన్న సంయుక్త పద్ధులలో రాష్ట్రాలవాటాలను మరింతగా పెంచడం విషయంలో మాత్రమే, కొత్త పద్ధతిలో తేడా గోచరించింది :-

వాటాల సవరింపులు

| ఆదాయాలు | | వ్యయాలు | |
|---|---|---|---|
| ఆక్కౌంటు పద్ధులు | రాష్ట్రాల వాటా | ఆక్కౌంటు పద్ధులు | రాష్ట్రాల వాటా |
| 1. భూమిశిస్తు సేద్యపు నీటిపారుదల పద్ధుకు జమ చేసిన మొత్తంతో సహా | 5/8బర్మాకు 5/8పంజాబుకు | 1. భూమిశిస్తు | 5/8బర్మా 1/2పంజాబుకు |

1. ఈ పద్ధతిని బహుశా ఇంగ్లాండు నుంచి దిగుమతి చేసుకొని వుండవచ్చు.
2. ఎస్. వేబ్. "సహాయకగ్రాంట్లు" 1911, పుట - 25.

| ఆదాయాలు | | వ్యయాలు | |
|---|---|---|---|
| అక్కౌంటు పద్ధులు | రాష్ట్రాల వాటా | అక్కౌంటు పద్ధులు | రాష్ట్రాల వాటా |
| 2. ఎక్సయిజు | తూర్పుబెంగాల్, అస్సాంకు, బోంబాయి రాష్ట్రాలక పూర్తిగాను, సి.పి.,బెంగాల్,యు.పిల విషయంలో 3/4 | 2. ఎక్సయిజు | ఆదాయాలకాలంలో ఉన్న |
| అంచనావేసిన పన్నులు | | | |
| 3. పి.డబ్ల్యు.డి | 1/2 | 4. అడవులు | మొత్తం |
| 4. అడవులు | పూర్తి | నీటి పథకము | 1/2 |
| 5. భారీ సేద్యపు నీటి పనులు (భూమి శిస్తునుంచి ఈ పద్ధుకు జవదాన మొత్తాలు మినహా) | పంజాబ్‌లో 1/2 పంజాబ్‌లో కనీసం 4 లక్షల మేర హామీ | | |
| 6. భారీ, చిన్న తరహా సేద్యపు నీటి పథకాలు | 1/2 బెంగాల్‌లో | 6. భారీ, చిన్నతరహా సేద్యపునీటి పథకాలు | 1/2 బెంగాలలో |

ఆదాయ, వ్యయాలకు సంబంధించిన వాటాలలో ఈ సవరింపుల ఫలితం సర్దుబాటు కేటాయింపు మొత్తాలను ఈ దిగువ అంకెలమేర తగ్గించడమే.

| రాష్ట్రం | కేంద్రంనుంచి రాష్ట్రానికి కేటాయించిన కేటాయింపు (లక్షల రూపాయల్లో) | రాష్ట్రం నుంచి కేంద్రానికి |
|---|---|---|
| మధ్యరాష్ట్రాలు | 21.40 | -- |
| బర్మా | 13.12 | -- |
| తూర్పుబెంగాల్ - అస్సాం | 13.55 | -- |
| బెంగాల్ | -- | 18.40 |
| యు.పి. | -- | 19.26 |
| పంజాబ్ | 6.77 | -- |
| మద్రాసు | -- | 21.43 |
| బొంబాయి | -- | 9.38 |

శాశ్వత ఏర్పాట్ల జరిగినకాలంలో కూడా, ఐదేళ్ల కాలపరిమితి ఏర్పాట్లకాలంలోనూ, కొంత మేరకు శాశ్వత ఏర్పాట్ల కాలంలోనూ అమలులో ఉండిన మాదిరిగానే, కొన్ని ప్రత్యేక సర్వీసులకు గాను ఇస్తూ వుండిన, సహాయక గ్రాంట్లు - వికేంద్రీకరణ విషయాల రాయల్ కమిషను వారు కూడా అభ్యంతరం తెలుపనందున, ఈ యావత్‌కాల వ్యవధిలోనూ కొనసాగినాయి. అయితే ఈ దిగువపట్టికలో చూపిన మాదిరిగా విభిన్న రాష్ట్రాలకు సహాయక గ్రాంట్లు కొంతమేరకు తగ్గిస్తూ వచ్చారు.

## ప్రత్యేక సహాయక గ్రాంట్లు (రూపాయల్లో)

| రాష్ట్రం | 1912-13 | 1913-14 | 1914-15 | 1915-16 | 1916-17 | 1917-18 | 1918-19 |
|---|---|---|---|---|---|---|---|
| సి.పి. | 4790480 | 2643264 | 5138256 | 4407802 | 3795784 | 93817540 | 2726008 |
| బర్మా | 8536948 | 2263939 | 3849763 | 3869472 | 216979 | -2478482 | 2490 |
| అస్సాం | 5530991 | 3283011 | 7533878 | 657761 | 93497861 | 1922252 | 2444730 |
| బెంగాల్ | 15401885 | 6480800 | 7594894 | 7186436 | 6538732 | 7074773 | 9889717 |
| బీహార్-ఒరిస్సా | 6379420 | 4761028 | 3526567 | 4278854 | 3262214 | 4235205 | 4179425 |
| యు.పి. | 11470603 | 8542279 | 3842624 | 3229924 | 2453969 | 2706164 | 3590530 |
| పంజాబ్ | 6700924 | 2424404 | 398117 | 5908923 | 4925830 | 4862616 | 5563665 |
| మద్రాసు | 12277591 | 5066343 | 1697803 | 1220785 | 1099165 | 1483708 | 1577446 |
| బొంబాయి | 11192723 | 3996729 | 1468837 | 1200254 | 1065964 | 1154725 | 2479510 |
| మొత్తం | 82283565 | 39461797 | 38640739 | 37880069 | 25856498 | 24778501 | 35453521 |

*భారత ప్రభుత్వ వార్షిక ఆదాయ - ఆర్థిక నివేదిక నుంచి సంకలితం*

శాశ్వత ఏర్పాట్ల వల్ల శాశ్వత ప్రయోజనమో, శాశ్వత నష్టమో సంభవించే అవకాశం మెండుగా ఉంటుంది కనుక, శాశ్వత ఏర్పాట్ల ఫలితాలను అంచనా వేయడానికి రాష్ట్రాలు మరింత ఉత్సుకతతో నిరీక్షించడం సహజం. వారికి ఉండిన ఉత్సుకత ఉత్కంఠలు అన్ని పటాపంచలై పోయాయనడానికి, ఈ దిగువ అంకెలలో ఆయా రాష్ట్రాలకు వరుసగా ఏఏటి కాఏడు జమ అవుతున్న అధిక మొత్తాలూ, వాటినుంచి తగ్గిపోయిన మొత్తాలూ - మిగుళ్ళనూ పరిశీలిస్తే తెలుస్తుంది :-

## రాష్ట్రాల మిగుళ్ళు లేదా తరుగులు (రూపాయల్లో)

| రాష్ట్రాలు | 1912-13 | 1913-14 | 1914-15 | 1915-16 | 1916-17 | 1917-18 | 1918-19 |
|---|---|---|---|---|---|---|---|
| సి.పి. | 5085246 | 1881245 | -6544416 | -13836 | 4235704 | 4870517 | 920121 |
| బర్మా | 8874174 | 914026 | -3729808 | 1896621 | 9427702 | 12067708 | 4873587 |
| అస్సాం | 3610494 | -2217691 | -4550789 | 658812 | 6044904 | 2800634 | 435872 |
| బెంగాల్ | 14705270 | 480842 | -3967607 | 1028156 | 3708838 | 5280082 | 732237 |
| బీహార్-ఒరిస్సా | 7022199 | -920062 | -1870264 | 1133562 | 5919907 | 7176986 | 3643564 |
| యు.పి. | 9588749 | 50704 | -4611080 | -973090 | 3427808 | -2268311 | 3686945 |
| పంజాబ్ | 7411069 | -692512 | -3730641 | -1133541 | 560995 | -1695216 | 1185930 |
| మద్రాసు | 4330275 | -5298411 | -1207754 | 318508 | 2571241 | 1042303 | -972354 |
| బొంబాయి | 7083281 | 1558566 | -2639924 | -951099 | 122434 | 611321 | 1681066 |

*భారత ప్రభుత్వవార్షిక ఆదాయ ఆర్థిక నివేదిక నుండి సంకలితం*

రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థలు, ఈ విధంగా నిస్సందేహంగానే సుసంపన్నంగా ఉన్నప్పటికీ, రాష్ట్రాల మిగులు నిధులలో అనూహ్యమైన తేడాలు వస్తూ ఉండటం వల్ల, శాశ్వత ఏర్పాట్ల

లక్ష్యంగా భావించినటు వంటి సక్రమప్రగతి పట్ల ఆశలు అంతమెరుగుగా ఉండలేదు. అయితే, శాశ్వత ఏర్పాటు అమలు జరిగిన కాలమంతా సాధారణకాలంగా కొనసాగి ఉండలేదన్న విషయాన్ని కూడా గుర్తుంచుకొనవలసి ఉంటుంది. శాశ్వత ఏర్పాట్లు అమలు జరిగిన కాలంలో కొంత భాగం ప్రశాంతంగానే గడిచి పోయినప్పటికీ - ఐదుసంవత్సరాల కాలపరిమితి వరకన్నా ఆ పరిస్థితి కొనసాగలేదు. శాశ్వత ఏర్పాట్ల కాలం, చాలా వరకు ప్రపంచ యుద్ధకాలంగానూ, అసాధరణ ఘటనలు సంభవించిన కాలంగానూ కొనసాగినందు వల్ల రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థలు అతలాకుతలం అవుతూ వచ్చాయి.

శాశ్వత ఏర్పాట్లు, తగినంత దీర్ఘకాలం వరకూ అమలులో ఉండినందువల్ల ఆశించిన ఫలితాలు లభించాయా లేదా అనే దాన్ని అంచనా వేయడానికి కుదుట పడిన పరిస్థితులు కొనసాగి ఉండినట్లయితే మనకు వీలు కలిగేది. కాని అలా జరగలేదు. 1921 ఏప్రిల్ 1వ తేదీనుంచి బ్రిటిష్ ఇండియాలో రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థలో పూర్తిగా నూతనాధ్యాయం ప్రారంభమైంది. ఆ దశను మరొక భాగంలో పరిశీలిద్దాం. దశల వారీగా రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థ పురోగమనానికి సంబంధించిన పరిశీలన ఇక్కడితో ముగుస్తుంది. అయితే పురాతన ఆధ్యాయం సమయంలో కేంద్రరాష్ట్ర ప్రభుత్వాల ఆర్థిక వ్యవస్థల మధ్య కొనసాగిన పరస్పర సంబంధాలను పరిశీలించక పోయినట్లయితే ఈ పరిశీలనకు సమగ్రత రాదు. అయితే ఆ పనికి మనం ఉపక్రమించే ముందు రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థలు తమతమ స్వీయమార్గాలలో పయనించడానికి అనుమంతి లభించిన దాదాపు అర్ధ శతాబ్దకాలంలో, రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థ అందుకున్న చివరిదశను, రాష్ట్రాల ఆదాయ వ్యయాల అంకెలను పూర్వరంగంలో పరిశీలించడం ఆసక్తికరమైనదే కాక అత్యంత విలువైనది కూడా కాగలదు. చిన్నగా ప్రారంభమై, సుదీర్ఘ ప్రయాణంలో, విస్తృత వ్యాప్తిని సంతరించుకొంటూ సాగిన రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థలను పరిశీలించడానికి ఈ పట్టికలోని అంకెలను గమనిద్దాం:-

□□

## రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థ ప్రగతి

| రాష్ట్రాలు | రాష్ట్రాల ఆదాయాలు దేశ ఆదాయాలలో వాని శాతం | | | | | రాష్ట్రాల వ్యయం భారత ప్రభుత్వ మొత్తం వ్యయంలో దాని శాతం | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | 1871-2 | 1882-3 | 1892-3 | 1904-5 | 1912-3 | 1918-9 | 1871-2 | 1882-3 | 1892-3 | 1904-5 | 1912-3 | 1918-9 |
| సి.పి. | .665 | 1.055 | .863 | .905 | 2.52 | 1.715 | .652 | 1.008 | .87 | .984 | 2.19 | 1.685 |
| బర్మా | .572 | 1.66 | 2.256 | 3.023 | 4.73 | 3.57 | .592 | 1.914 | 2.16 | 3.31 | 4.14 | 3.15 |
| బెంగాల్ | 2,8 | 5.9 | 4.72 | 4.12 | 5.56 | 4.00 | 2.7 | 6.68 | 4.52 | 4.26 | 4.56 | 3.84 |
| వాయవ్య రాష్ట్రాలు మరియు అవధ్ | 1.99 | 4.16 | 3.6 | ... | ... | ... | 2.04 | 4.4 | 3.32 | ... | ... | ... |
| పంజాబ్ | 16.6 | 1.59 | 1.888 | 2.08 | 3.96 | 3.11 | 1.55 | 2.165 | 2.03 | 1.83 | 3.47 | 2.81 |
| మద్రాసు | 1.595 | 3.32 | 3.3 | 2.88 | 6.27 | 4.75 | 1.61 | 3.24 | 3.4 | 3.09 | 6.1 | 4.53 |
| బొంబాయి | 1.8 | 4.9 | 4.49 | 4.05 | 6.17 | 5.45 | 1.836 | 5.08 | 4.4 | 3.77 | 5.7 | 5.00 |
| అస్సాం | ... | .61 | .738 | .597 | 1.38 | 1.00 | ... | .505 | .617 | 618 | 1.13 | .857 |
| యు.పి | ... | ... | ... | 2.99 | 5.5 | 4.15 | ... | ... | ... | 3.01 | 4.87 | 3.94 |
| బీహారు-ఒరిస్సా | ... | ... | ... | ... | 2.6 | 1.9 | ... | ... | | ... | 2.11 | 1.775 |
| మొత్తం రాష్ట్రాలది | 11.11 | 22.8 | 21.75 | 20.4 | 38.6 | 29.2 | 10.8 | 25.00 | 21.3 | 28.8 | 34.3 | 27.6 |

*భారత ప్రభుత్వ వార్షిక ఆర్థిక ఆదాయ లెక్కల నుంచి సంకలితం*

# III వ భాగం

# రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థ : దాని యంత్రాంగం

## VIIవ అధ్యాయం

## రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థ పరిమితులు

పరిపాలనారంగం వ్యవస్థలో ఆపూర్వమైన అస్తవ్యస్త పరిస్థితిని అవగాహన చేసుకున్నవారు, రాష్ట్రాల పరిపాలనా యాంత్రాంగం ఉనికిని, ఆ యంత్రాంగం రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థకు ఏ మాత్రం దోహదం చేయని పరిస్థితిని పరిశీలించక పోతే, 1833లో ప్రారంభమైన ఈ అస్తవ్యస్థ పరిస్థితిని చక్కదిద్దడానికి, లేదా చక్కదిద్దినట్లు కనిపించడానికి 1870లో జరిగిన ప్రయత్నాన్ని ఆసక్తికరంగా అర్థం చేసుకోవడం సాధ్యపడదు.[1]

---

1. 1870కి ముందునుంచే రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థలు అమలులో ఉండినవన్న అభిప్రాయం కూడా ప్రచారంలో ఉన్నది. అయితే 1870కి ముందు జరిగిన ఆర్థిక వికేంద్రీకరణ వ్యవస్థను సంక్షిప్తంగా ఇక్కడ గుర్తుచేసుకోవడం ద్వారా ఈ అభిప్రాయాన్ని తొలగించవచ్చు. భారతీయ ఆర్థిక వ్యవస్థ వికేంద్రీకరణ చరిత్రలో 1855 సంవత్సరం సర్వదా ప్రముఖంగా ఉంటుంది. స్థానిక ఆర్థిక వ్యవస్థలకు నాంది జరిగింది ఆ సంవత్సరంలోనే. అయితే 1855 కు ముందు స్థానిక ఆదాయాలు అనేవి ఏవీ ఉండేవి కాదని భావించకూడదు. అందుకు భిన్నంగా అతి చిన్న స్థాయినిధులు, ఫెర్రీ నిధులు, టోలు నిధులు, సెస్సులు మొదలైనవి అమలులో ఉండేవి. వాటిని స్థానిక ప్రయోజనాల నిమిత్తం ఖర్చు చేసే వారు. అయితే ఆ విధుల్లోని మిగులు మొత్తాలను విడిగా ఒక పద్దుకు జమ కట్టకుండా దేశం మొత్తం నిధులలో కలిపివేసేవారన్న విషయాన్ని ప్రధానంగా గమనించాలి. ఇందుకు బెంగాల్, వాయువ్య రాష్ట్రాలు మాత్రం మినహాయింపులు. ఆ రాష్ట్రాలలో మాత్రం ఇట్టి మిగులు నిధులను విడిగా స్థానిక నిధి పద్దుకు జమకట్టేవారని తెలుస్తున్నది. (సి.ఎఫ్.కలకత్తా రివ్యూ, 1851, సంపుటి 16, పుటలు 464-466) 1855 మే 11 వ తేదీ నాటి ఆర్థిక తీర్మానం ప్రకారం మొట్టమొదటి సారిగా స్థానిక నిధి పద్దును కేంద్ర నిధినుంచి వేరు పద్దుని, ప్రధానపద్దు "అప్పు" అనేదానికి ఉపపద్దుగా "డిపాజిట్లు" అనేదాన్ని చేర్చి, విడిగా, విడిగా అందులో జమ చేయడం ప్రారంభమైంది. (సి.ఎప్. అకౌంటెంట్స్ మాన్యువల్ - వై. వెంకట్రామయ్య, పార్టు -1, మద్రాసు 1866 పు.79) సెప్టంబరు 863 నాటి తీర్మానం ప్రకారం, స్థానిక ఆర్థిక వ్యవహారాలను ప్రత్యేకంగా రూపొందించడం, ప్రతి రాష్ట్రానికీ, కేంద్రనిధితో నిమిత్తం లేని స్థానిక నిధిని రూపొందించడం జరిగింది. స్థానిక అధికారయంత్రాంగం లేనందువల్ల "స్థానిక నిధి" కి సంబంధించిన బడ్జెటులను రూపొందించి అమలు జరపవలసిన బాధ్యతను కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాలకు అప్పగించింది. స్థానిక అవసరాలు రాష్ట్రప్రభుత్వాలకు బాగుగా తెలుసునని ఈ ఏర్పాటు చేశారు. ఈ ఘటన ఫలితంగా చాలా మంది దీన్ని స్థానిక ఆర్థిక వ్యవస్థగానే భ్రమ పడటానికి అవకాశం కల్పించి. ఈ అవగాహన అత్యంత లోపభూయిష్టమైనది. 1870 కి ముందు అమలులో ఉన్నటిది సాధారణమైన స్థానిక ఆర్థిక వ్యవహారం మాత్రమే. రాష్ట్రాల చేతుల్లో స్థానిక నిధి ఒక ట్రస్టుగా కొనసాగుతుంది కనుక, రాష్ట్రాల ప్రభుత్వ యంత్రాంగాలు వాటిని నిర్వహించాయి. "స్థానిక నిధి" కి సంబంధించిన ఆదాయ - వ్యయ వివరాలన్నింటినీ ఒక చోట సమకూర్చడం, వల్ల ఆ నిధులన్నీ రాష్ట్ర ప్రభుత్వాల అధీనంలో ఉండేవని భావించడం సరికాదు గదా! రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థ అంటే అర్థం అదికాదు గదా! యునైటెడ్

బ్రిటిష్ ఇండియాలో నెలకొల్పిన రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థ విధానం స్వతంత్ర విధానమన్న అభిప్రాయానికి రావడం, పూర్తిగా స్థూలంగా పరిశీలించినప్పటికీ, అత్యంత సహజం. అటువంటి అభిప్రాయం అతనిలో కలిగిక్రమంగా ఎదిగి పాతుకొని పోయిఉండకపోతే, దాని నాందినీ, దాని క్రమవికాసాన్ని పరిశీలించినవారు అటువంటి అభిప్రాయానికి ఎలారాగలరో ఊహించడం కష్టసాధ్యం. వ్యవస్థాపరంగా రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థలు స్వతంత్రమైన ఆర్థిక వ్యవస్థలైనట్లయితే, రాష్ట్రాలకు ఆర్థిక అధికారాలుకూడా స్వతంత్రమైనవి ఉండి తీరాలి. స్వతంత్ర రాష్ట్రాలకు ఆర్థిక అధికారాలు కూడా స్వతంత్రమైనవి ఉండితీరాలి. స్వతంత్ర రాష్ట్రాల నిర్వహణలో ఐది ప్రధానాంశం. రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థలు స్వతంత్రమైనవా కావా అన్న ప్రస్తుత పరిశీలనాంశానికి సంబంధించినంత వరకు, ఈ అధికారాలు ఉన్నదీ లేనిదీ తెలుసుకోవడానికి రాష్ట్రాల బడ్జెటులను రూపొందించే పనీ, దానికి సంబంధించిన ఇతర పనులన్నింటినీ చేయడంలో రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగాలకు ఏ మేరకు స్వాతంత్ర్యం ఉన్నదో, మనం పరిశీలించవలసి ఉంటుంది. బడ్జెటును రూపొందించే స్వాతంత్ర్యం అంటే, దేశ ప్రజలకు అవసరమైన ఉపయోగకరమైన సర్వీసులను నిర్ధారించి, ఆ సర్వీసుల నిర్వహణకు అవసరమైన ఆర్థిక సంపత్తిని, పన్నులు వేయడం ద్వారాగానీ, అప్పులు తేవడం ద్వారాగానీ సమకూర్చుకొనగల స్వాతంత్ర్యం కలిగి ఉండటమన్నమాట ఈ అధికారాలతో బాటు, బడ్జెటు విధానంలో, లెక్కల నిర్వహణ, ఆ లెక్కలను స్వతంత్ర ఆడిట్ వ్యవస్థకు సమర్పించడం అనే నిధులు కూడా జతపడి ఉంటాయి.

---

కింగ్‌డమ్‌లో విధించే స్థానిక పన్నులన్నింటినీ, ఒక చోట సమకూర్చి, ఎక్స్‌చెకర్ ఛాన్సలర్ బడ్జెటులో విడిగా చూపించడంలో ఉద్దేశం, దేశ ఆర్థిక వ్యవస్థను గురించి ఒక అవగాహన ఏర్పడటానికే గాని అంతకు మించిన ప్రయోజనం ఏమీ లేనట్లే. స్థానిక ఆర్థిక వ్యవస్థలు రాష్ట్రాల "స్థానిక నిధి" మొత్తాలు రాష్ట్రప్రభుత్వాల అధీనంలో ఉండే నిధులు కాదు. ఆ నిధులు వేటికి సంబంధించినవో, వాటికి తప్ప మరే ఇతర అవసరాలకు కూడా వాటిని వినియోగించడానికి వీలులేదు. ఈ విధంగా చానిసప్పుడు అవి స్థానిక ఆర్థిక వ్యవస్థలే కాని రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థలు కావు. "స్థానిక ప్రభుత్వం" అన్న మాటను, "రాష్ట్ర ప్రభుత్వం" అన్న మాటకు బదులుగా సమానార్థకంగా వాడేఅలవాటు ఉన్నందు వల్ల, కొంత మంది దీన్ని రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థగా భ్రమపడి ఉండవచ్చు. "స్థానిక" "రాష్ట్ర" ప్రభుత్వాలు అన్నమాటలు సమానార్థకాలుగా వాడుకలో ఉన్నప్పటికీ, స్థానిక రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలు మాత్రం సమానార్థకాలు కానేరవు. భారతదేశ ఆర్థిక వ్యవస్థ చరిత్రలో స్థానిక ప్రభుత్వాలు లేక పోయినా, స్థానిక ఆర్థిక వ్యవస్థలు అమలులో ఉండినకాలం, రాష్ట్రాల ప్రభుత్వాలు ఉన్నా, రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థలు అమలులో లేనటువంటి కాలం కూడా ఉండేదన్నది వాస్తవం. అయితే స్థానిక ప్రభుత్వాలు రాష్ట్ర ప్రభుత్వాలు అన్న మాటలను సమానార్థకాలుగా వాడుతున్నంత వరకూ, భావన పరమైన ఈ అయోమయం తప్పక పోవచ్చు. 1870 కి పూర్వమే రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలు అమలులో ఉండినవని కొంత మంది గట్టిగా విశ్వసిస్తే, మరికొంత మంది, 1870 డిసెంబరు 14వ తేదీ నాటి తీర్మానాన్ని రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థల పథకానికి నాంది పలికిన తీర్మానమే అది అయినప్పటికీ, స్థానిక ఆర్థిక వ్యవస్థలకు ఆ తీర్మానం ద్వారా నాంది పలికినట్లు భావించి "స్థానిక ఆర్థిక వ్యవస్థకు సంబంధించిన తీర్మానంగా అభివర్ణించారు. ఈ రెండు అభిప్రాయాలూ శుద్ధతప్పులే. పారిభాషిక పదాలను సున్నిష్టమైన అర్థంలో వాడటం అలవరచుకోనంత వరకూ ఇటువంటి అయోమయాలు తప్పవు.

రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థలను ఈ దృష్టితో పరిశీలించినప్పుడు - వాని పుట్టుకనూ, ప్రగతినీ గురించి, ఇదివరకటి అధ్యాయాలలో పరిశీలించి ఉన్నాం - సర్వసత్తాక స్వతంత్ర ప్రభుత్వాల లక్షణమైనటువంటి, బడ్జెటు రచనల స్వాతంత్రం అనేదాన్ని రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థకు మనం అంటగట్టలేం. అందుకు భిన్నంగా భారతదేశంలో అమలు పరచిన బడ్జెటు విధానం, విభిన్న రాష్ట్రాలకు సంబంధించినంత వరకు అనేక కఠిన పరిమితులకు లోనై కొనసాగింది. అధికారాలు లేకుండా రాష్ట్రాలకు బడ్జెటులను అప్పగించారు. అయినప్పటికీ, బడ్జెటుకు విధించిన పరిమితులలోనే, ఖర్చులు చేసే స్వేచ్ఛను కల్పించినందువల్ల, లెక్కలు నిర్వహించడం, ఆడిట్‌కు సమర్పించుకోవడమనే భారాన్ని కూడా అవి మోయవలసి వచ్చింది. రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థలను విస్తరించే అవకాశాలను గురించి సమీక్షించేప్పుడు, ఈ పరిమితులను ఎందుకు విధించారో, కారణాలేమిటో పరిశీలిద్దాం. అయితే ఈ పరిమితులు యావత్ పథకంలో అంతర్భాగమేనని, పథకం వ్యాప్తినీ, విస్తృతినీ బట్టి పరిమితుల కాఠిన్యంకూడా పెంపొందుతూ వచ్చిందని మాత్రం ఇక్కడ గమనిస్తే సరిపోతుంది. నిజానికి రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థల నిర్మాణానికి సంబంధించిన సూత్రాలను నిర్ధారించినవి అవే. బ్రిటిష్ ఇండియాలో రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థల నిర్వహణకు సంబంధించిన సమగ్రమైన అవగాహన నిమిత్తం, దానికి సంబంధించిన ప్రభుత్వనియమ నిబంధనలను పరిశీలించడం అవసరం. ఈ నియమాల ప్రాధాన్యత ఇంతగా ఉన్నప్పుడు. ఈ దశలో వాటిని విశ్లేషించడం మనకు ప్రయోజనకరంగా ఉంటుంది. 1870 లో రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థ పథకాన్ని ప్రారంభించినప్పటి నుంచీ, ఈ పథకం విప్లవాత్మక ప్రక్రియను సంతరించుకున్న 1912నాటి చివరి శాశ్వత దశకు చేరుకున్నప్పటి వరకు, ఈ నియమాలను మధ్య మధ్య కేంద్ర ప్రభుత్వ ఆర్థిక శాఖ తీర్మానాల రూపంలో జారీ చేయడమైనది. 1870[1] లో రూపొందించిన నియమాలు చాలా స్వల్పంగానూ సరళంగానూ ఉండేవి. అయితే అప్పుడు రూపొందించిన కొద్దిపాటి బడ్జెటుల నిర్వహణకు అంతకన్నా వివరమైన - క్లిష్టమైన నియమాల అవసరం కూడా ఉండేది కాదు. ఆ తర్వాత, ముందుగా ఊహించని వ్యవస్థాపరమైన లోపాలనూ, ప్రక్రియ - పద్ధతులకు సంబంధించిన వివరణలనూ సరిదిద్దడానికి అనేక అనుబంధ నియమాలను జారీ చేశారు.

అయితే, 1877[2]లో మొదటిసారిగా, రాష్ట్రప్రభుత్వాల ఆర్థిక నిర్వహణా వ్యవహారాలకు సంబంధించి, చాలా సవివరమైన నియమ నిబంధనలు ప్రత్యక్షమైనట్లు మనం గమనించవచ్చు. 1877 సంవత్సరపు నియమాలే, ఆ తర్వాత జారీ అయిన అనేక నియమాలకు ప్రాతిపదిక. స్వల్పమైన చేర్పులూ, సవరణలతో ఈ నియమాలు 15 సంవత్సరాల కాలంలో అమలులో ఉండినై. 1892[3]లో జారీ చేసిన నియమాలు, వాటిని రద్దు పరచాయి. అయితే ఐదు

1. ఆర్థిక తీర్మానం. నె. 3334. తేది. 14 డిసెంబరు. 1870
2. ఆర్థికశాఖ తీర్మానం. నెం. 1709, తేది, 22 మార్చి 1877
3. ఆర్థికశాఖ తీర్మానం నెం. 1142 తేది 17 మార్చి. 1892

సంవత్సరాల స్వల్పకాలంలోనే 1897[4]లో జారీ అయిన నియమాల ద్వారా ఇవి కూడా రద్దయినాయి. ఇవి 1912 వరకూ నియంత్రించిన నియమావళిగా కొనసాగినాయి. 1912[5] లో చేసిన శాశ్వత ఏర్పాట్లను నియంత్రించడానికి నూతన నియమనిబంధనలు జారీ అయినాయి. వీటినే తిరిగి, 1916 జూలై 24వ తేదీనాటి ఆర్థిక శాఖ తీర్మానం నెం. 361 - ఇ - ఏ. లో జారీ చేయడమైనది. తిరిగి జారీ చేసిన వాటిలో సవరణలు ఏమంత పరిగణలోనికి తీసుకొనవలసినవి కానందువలన 1912 సంవత్సరపు నియమాలనే, రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థకు సంబంధించిన అంతిమ నియమావళిగా భావిద్దాం.

ఈ నియమావళిని విశ్లేషించవలసిన అవసరాన్ని మనం గుర్తించినందు వల్ల, ఈ విశ్లేషణకు ఉపక్రమించే కార్యక్రమానికి పూనుకునేముందు ఏ దృష్టితో విశ్లేషించాలో, ఎటువంటి దృక్పథంతో ఇందుకు పూనుకోవాలో ముందుగా నిర్ణయించుకుందాం. నియమావళిని పరిశీలించడంలో మన లక్ష్యం ఉభయాంశాలకు సంబంధించినదని మనం మొదటే నిర్ణయించుకొనవలసి ఉంటుంది. 1. ఉండిన పరిమితులు ఏవేవి? 2. అలాంటి పరిమితులు విధించడానికి కారణాలేమిటి? ప్రస్తుతం మనకున్న ఆసక్తి అంతా ఏఏ పరిమితులున్నాయో తెలుసుకోవడం వరకేనన్నది నిజమే. అయితే అది స్వల్పమైన లక్ష్యం కాకపోయినా, కేవలం ప్రాథమిక లక్ష్యం మాత్రమే. ఇటువంటి పరిమితులు విధించడానికి గల కారణాలను, అవసరాలనూ అవగాహన చేసుకోవడానికే అసలు పరిమితులేమిటో తెలుసుకోవాలి. పరిమితులను వివరించే, మన తక్షణావశ్యకతను మనసులో ఉంచుకుంటూనే, ముమ్మందు అధ్యాయాలలో, రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థల ప్రకృతిలోనే ఇటువంటి పరిమితులను విధించవలసిన ఆవశ్యకత ఉన్నదని ఊహించకపోవడం సదవగాహనకు సరిపడని అంశం. పైగా, ఇటువంటి అభిప్రాయానికి రావడం ఆవశ్యకం, నియమావళిని, అవి ఉత్పన్నమైన విధంగా వరుస క్రమంలో పేర్కొనకుండా, రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థలను ప్రతిపాదించిన వారి మనస్సులను వేధిస్తున్న మాదిరిగా, అంతర్గత భావనలను, బహిర్గతంగా నమోదు చేసిన పద్ధతిలో సమకూర్చడం జరిగింది. ఈ అంతిమ ఫలితాన్ని జీర్ణం చేసుకోవడానికి రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థలకు ఆధపత్యం వహించిన ప్రభుత్వ ఉన్నతాధికారుల శ్రమ సరిపోలేదు. వారి దృష్టిలో ఈ నియమాలు కేవలం ఆర్థిక నియంత్రణకు ఉద్దేశించినవే కనుక, వాటిని ఏ వరుసలో సమకూర్చినా ఒక్కటే నని భావించారు. మరొకవైపు, ఈ నియమాలకు ప్రేరకమైన భావనలను గమనించడానికి వాటిని ఏ ఉద్దేశ సాధన నిమిత్తం రూపొందించుకోవాలని భావించారో, దానిని అనుసరించి వర్గీకరించి తిరిగి కూర్చవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉన్నది. భారత దేశంలో అమలు జరిగిన రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థ నేపథ్యంలో, వాటిని తిరిగి కూర్చే ముందు, అంతర్గత సంబంధాలున్నటువంటి ఈ నియమాలను రూపొందించడంలో నిర్వాహకుల ఉద్దేశం

4. ఆర్థికశాఖ తీర్మానం నెం. 3551, తేది 11 ఆగష్టు, 1897

5. ఆర్థికశాఖ తీర్మానం నెం. 249, ఇ.ఏ. తేది. 15, జూలై, 1912

ఏమైఉంటుందో తెలుసుకోవడం అవసరం. మూఢంగా ఆలోచించకపోయినప్పటికీ, ఇటువంటి పథకం విజయవంతం కావాలంటే రాష్ట్రప్రభుత్వాల 1. పాలన, 2. ఆర్థిక అధికారాలను నిర్వహించడానికి నియమాలను రూపొందించడం తప్పనిసరి. రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థ తత్వాన్ని స్పష్టంగా ఆవగాహన చేసుకోవడానికి ఈ రెండు వర్గాలను తిరిగి ఉప- వర్గాలుగా కూడా విభజించుకోవలసి ఉంటుంది. పరిపాలనాధికారాలకు సంబంధించిన నియమాలను i.సర్వీసులకు, ii. సిబ్బందికీ సంబంధించిన నియమాల క్రింద ఉప వర్గీకరణ చేయవచ్చును. అదే విధంగా ఆర్థిక అధికారాలకు సంబంధించిన నియమాలను ఈ దిగువ విధంగా ఉప-వర్గాలుగా విభజించుకున్నట్లయితే సౌకర్యంగా ఉంటుంది: i. సాధారణ స్వభావం కలవి, ii.రాష్ట్రాల ఆదాయాలకు చెందినవి, iii. రాష్ట్రాల ఖర్చులు, iv. బడ్జెటు ఆమోదం, v. ఆడిట్ మరియు అకౌంట్లు.

వర్గీకరణకు మూలసూత్రం, ఉద్దేశమేనన్న దాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ పథకాన్ని రూపొందించిన వారి మనస్సుల్లో బహుశా ఉండిన ఉద్దేశాలను, ఈ వర్గీకరణలు సంపూర్ణంగా విపులీకరిస్తాయి. ఈ వర్గీకరణల ప్రాతిపదికగా, కుప్పతెప్పలుగా ఉన్నటువంటి నియమావళిని మనం సంక్షిప్తీకరించుకొని దర్శిని రూపంలో వివరించుకోవచ్చు. ఇలా చేసినందువల్ల సౌకర్యవంతంగా ఉండటంతో పాటు సుబోధకంగా కూడా ఉంటుంది.

## 1. పాలనాధికారాలపైన పరిమితులు.

### (1) అంతర్ రాష్ట్ర సర్వీసుల నియమాలు

విభిన్న రాష్ట్రాలకు విడివిడిగా బడ్జెటులను రూపొందిస్తున్నందువల్ల, అంతర్ - రాష్ట్ర లేదా శాఖాంతర్గత సంబంధాలకు చెందినటువంటి ఈ దిగువ ఉత్తరువులను జారీచేశారు:

i. అంతర్ రాష్ట్ర సర్దుబాట్లు ఏ రకంగానూ అనుమతించరు;

ii. రాష్ట్రాల ప్రభుత్వాల అధీనానికి అప్పగించినటువంటి ఏ శాఖలోని, ఇతర శాఖకు చెందిన ఏ రకమైన సర్వీసును కూడా రద్దు చెయ్యడానికి వీలులేదు. ఇది వరకు ఈ శాఖలకు కేటాయించినటు వంటి, ఇతర శాఖలకు చెందిన ఎటువంటి సర్వీసులను కూడా విస్తరించడానికి వీలులేదు.

iii. నేరుగా సంబంధంపెట్టుకునే ఏరకమైన కమ్యూనికేషను లైనును కూడా రద్దుచేయడానికి వీలు లేదు; మరమ్మత్తులకు వీలులేకుండా పతనం అవకూడదు.

### (2) సిబ్బందికి చెందిన నియమాలు

రాష్ట్రప్రభుత్వాల నిర్వహణలోని సర్వీసులలో ఉన్నటువంటి సిబ్బంది విషయం, రాష్ట్ర ప్రభుత్వాలకు ఈ దిగువ ఆదేశిక సూత్రలను పాటించాలని విధించడమైనది -

i. శాశ్వత నియామకాన్ని గానీ లేదా, ఏదైనా నియామకపు వేతనమూ - అలవెన్సులను పెంచడంగానీ చేయరాదు.

1912 కు పూర్వం ఈ నిబంధన నెలకు రు. 250 ఆపైన వేతనాలు పొందే వారికి మాత్రమే వర్తించేది.[1] కాని 1912 తర్వాత, సాధారణంగా గెజెటెడ్ ఉద్యోగుల్ని నిర్వహించే పదవులకూ, సివిల్ సర్వీసు నిబంధనలలోని అనుచ్ఛేదం 29 - బి. క్రింద నిర్వచితమైన కేంద్ర ప్రభుత్వ సర్వీసు అధికారులకు, దీని వర్తింపును పరిమితం చేశారు.[2]

ii. ఎవరైనా అధికారిని తాత్కాలిక నియామకం చేయడంగానీ, డిప్యూటేషను మీదపెట్టుకోవడం గానీ చేయరాదు.

1912కు ముందు ఈ నియమం నెలకు రు. 250 ఆపైన ఆదాయం వచ్చే నియామకాలకు మాత్రమే వర్తించేది.[3] అయితే 1912 తర్వాత దీన్ని నెలకు రు.2,500 ల ఆదాయానికి మించి సంపాదించే ఉద్యోగుల నియామకాలకు లేదా, రెండు సంవత్సరాలకు మించి కొనసాగగల నియామకాలూ లేదా డిప్యూటేషన్ల విషయంలో నెలకు రు.800ల ఆదాయం వచ్చే ఉద్యోగాలకు వర్తింపచేశారు.[4]

iii. శాశ్వత నియామకాన్ని రద్దుచెయ్యడం గానీ, అట్టి నియామకంలో ఉన్న అధికార వేతనాన్నీ - అలవెన్సులను తగ్గించడంగానీ చెయ్యరాదు.

ఈ నియమాన్ని మొదట నెలకు రు.250కి మించి ఆదాయం పొందే సర్వీసులకే వర్తింప చేశారు.[5] అయితే 1912 తర్వాత దీన్ని ఇంగ్లాండులో భర్తీ అయిన గెజెటెడ్ సివిల్ అధికారులకూ, సివిల్ సర్వీసు నిబంధనావళిలోని అనుచ్ఛేదం 29.బి. క్రిందికి వచ్చే వారికి వర్తింపచేశారు.[6]

iv. ప్రభుత్వ ఉద్యోగంలో ఉన్న సివిల్ అధికారికి, లేదా సర్వీసు పెన్షను పొందుతున్న అధికారికి ఈ దిగువ వానిని గ్రాంటుగా మంజూరు చేయరాదు:-

(ఏ) భూమిని - సంబంధించిన రాష్ట్రంలో అమలులో ఉన్నటువంటి సాధారణ రెవిన్యూ నియమాలకు అనుగుణంగా, ద్రవ్య పరంగా గానీ, దాని సమాన

1. నియమం 4 (3) (ఏ) 1897
2. నియమం 10(1) 1912
3. నియమం 4(3) (బి) 1897
4. నియమం 10(4) (ఏ) 1912
5. నియమం 4(4) 1897
6. నియమం 10(3) 1912

పరిమాణంలోగానీ - ఇతరులను కాదని, గ్రాంటు పొందిన వ్యక్తికి ప్రాధాన్యం ఇచ్చి మంజూరు చేసిన గ్రాంటు కానప్పుడు దాన్ని మినహాయించవచ్చు'[1] లేదా

(బి) సంవత్సరానికి రు.600లకు మించిన భూమి శిస్తు కేటాయింపు. ఈ మొత్తం మొత్తానికి లోబడి ఉన్నప్పటికీ, మూడు తరాలకు మించేట్లయితే ప్రతి వారసత్వపు మెట్టుకు సగం మొత్తం తగ్గుతూ వుండాలి. రాష్ట్ర ప్రభుత్వాలు కేటాయించే భూమి శిస్తు మొత్తాల కేటాయింపులన్నీ కూడా, విశిష్టమైనటువంటి, అపూర్వమైనటువంటి సేవలు చేసిన సివిల్ అధికారులకే పరిమితమై ఉండాలి.[2]

V. (ఏ) సంవత్సరానికి రు. 50,000 లకు మించి అదనంగా ఖర్చయ్యే ఎలాంటి సంస్థను కూడా సవరించరాదు; లేదా (బి) సర్వీసులకు చెందిన ఏ ఒక్క శాఖకైనా సంబంధించిన నికరవేతనాన్ని, ఆ సర్వీసు శాఖకు మాత్రమే ఏటా రు.2500 లకు మించి ఖర్చయ్యే సందర్భాలలో అట్టి నికరవేతనాలను సవరించరాదు; లేదా (సి) ఏదైనా సర్వీసుకు సంబంధించి గరిష్టవేతనం నెలకు రు.500 లకు మించి ఉన్నట్లయితే, దాన్ని సవరించిడంగానీ, క్రిందటి సర్వీల సవరింపులలో సెక్రటరీ ఆఫ్ స్టేట్ గానీ, భారత ప్రభుత్వం గానీ ఆమోదించరాదు; లేదా (డి) ఏదైనా స్థానిక ప్రాంతంలో జీవితావసరాలకు కరువుకు నష్టపరిహారంగా గానీ, పెరిగిన అద్దెలకు నష్టపరిహారంగాగానీ చెల్లించే స్థానిక అలవెన్సులను, సవరించరాదు[3].

## II ఆర్థిక అధికారాలపై పరిమితులు

### (1) సాధారణం

రాష్ట్రప్రభుత్వాల ఆర్థిక అధికారాలపై విధించిన పరిమితులను విపులీకరించుకునే ముందు, రాష్ట్రాలతో ఆర్థిక పరమైన ఏర్పాట్లలో, కొన్ని ఆదాయ వ్యయాల పద్దులను అప్పగించడమైనదన్న విషయాన్ని మనం గుర్తుంచుకోవలసి ఉంటుంది. ఒక యాదృచ్ఛిక సంఘటనగా జరిగిన ఈ ఏర్పాట్లకారణంగా, ప్రతి ఆదాయ-వ్యయం పద్దుకు సంబంధించి విడివిడిగా జరిగిన ఏర్పాట్ల సముదాయంగా రాష్ట్రాల బడ్జెటులను అర్థం చేసుకో కూడదు. రాష్ట్ర ప్రభుత్వాలు ఆ విధంగా వ్యాఖ్యానించుకునే అవకాశాన్ని దూరం చెయ్యడానికి, దాని వల్ల కలిగే పరిణామాలను నివారించడానికి ఈ దిగువ ప్రకారంగా నియమ నిబంధనలు చేయడం జరిగింది -

1. నియమం (10(9) (ఏ) 1912
2. నియమం 10(9) (బి) 1912
3. నియమం 10(6) 1912

(1) తమకు కేటాయించిన నిధులు వాటి పరిపాలనా పరిధిలోనికి మార్చిన సర్వీసులన్నింటికీ కలిపి ఏకమొత్తంగా ఇచ్చిన సమీకృత నిధులుగానే రాష్ట్ర ప్రభుత్వాలు అర్థం చేసుకోవాలి. ఏదైనా ఒక సర్వీసుకు సంబంధించి వాస్తవంగా ఖర్చయిన మొత్తం, లెక్కలలో అంచనా వేసుకున్న మొత్తం కన్నా మించిందన్న కారణం చేత కేంద్రనిధిపై ఆమేరకు క్లెమును రాష్ట్రప్రభుత్వాలు పెట్టుకోరాదు.[1]

(2) కేంద్ర నిధిపై రాష్ట్రప్రభుత్వాలు ఏవిధమైన అదనపు డిమాండ్లు పెట్టరాదు, ఒక రాష్ట్రంలో దాని నిర్వహణ నిమిత్తం అప్పగించిన అన్ని సర్వీసులకూ కేటాయించిన నిధులనుండి, తమ తమ పరిపాలనా సామర్థ్యంతో కొరవలను పూడ్చుకుంటూ ఉండాలి.[2]

(3) వారి వాడుక కోసం కేటాయించిన నిధులను ఇంపీరియల్ ట్రెజరీలో పెట్టుకోవలెను. మరొక డిపాజిట్ చేసుకోవడానికిగానీ, లేదా పెట్టబడి పెట్టుకోవడానికి గానీ, తీసుకోకూడదు. అటువంటి మొత్తాలను ప్రభుత్వ సర్వీసులకు తప్ప రాష్ట్ర ప్రభుత్వాలు మరెందుకూ తీసుకొనకూడదు.[3]

## (2) రెవిన్యూ (ఆదాయ) నియమాలు

రాష్ట్రాల ఆదాయాలకు సంబంధించిన సాధారణ నియమాలను తెలుసుకున్న తర్వాత, ప్రతి ఏర్పాటులో కేంద్ర ప్రభుత్వం వాటికి కేటాయించిన నిధులనుంచి మాత్రమే వాటిని అవి నిర్వహించ వలసి ఉంటుందని మనం గమనించాలి.

వాటి ప్రకృతి సిద్ధమైన పెరుగుదలకు మించి, సాధ్యమైన మరే ఇతర విధానాలనైనా అనుసరించి రాష్ట్రాలు తమ వనరులను పెంపొందించుకోవడానికి వీలులేదు. రాష్ట్ర ప్రభుత్వాలపైన ఈ దిగువ షరతులను కూడా విధించారు -

i. అదనపు పన్నులను వేటినీ విధించరాదు; ఆదాయాల నిర్వహణకు సంబంధించి ప్రస్తుతం అమలులో ఉన్న పద్ధతులను మార్చరాదు.[4]

ii. స్టాంపుల (కోర్టుఫీజు బిళ్లల, స్పిరిట్లు - మందుల సుంకాలు) రిటైలు విక్రయంపై విధించిన డిస్కౌంట్ రేట్లను తమతమ ప్రాంతాలలో సవరించడం ద్వారా ఆదాయాలను పెంచుకోరాదు.[5]

---

1. 1877 సం.ప్ర. 7 వ నియమం. 1897 సం.ప్ర. 14 వ నియమం.
2. 1877 సం.ప్ర. 7 వ నియమం. 1897 సం.ప్ర. 14 వ నియమం.
3. 1877 సం.ప్ర. 1(8) వ నియమం. 1897 సం.ప్ర. 4(11) వ నియమం; 1912 సం.ప్ర. 5(6) నియమం.
4. 1877 సం.ప్ర. 1(1) వ నియమం. అందుకు సంబంధించిన ఆ తర్వాతి నియమం.
5. 1977 సం.ప్ర. 1(6) వ నియమం. తర్వాతి తీర్మానాలలోకూడా పొందుపరచినది.

iii. తమ స్వంత ఆర్థిక అవసరాలకై బహిరంగ మార్కెటులో ఎటువంటి అప్పులను కూడా చేయరాదు.[1]

తమ ఆదాయ వనరులను పెంచుకునే అధికారంలేని రాష్ట్ర ప్రభుత్వాలు, తమ అధీనంలో ఉన్నటువంటి ఇతరశాఖలు వేటికి కూడా అధికారాలను దత్తం చేయగల స్థితిలో ఉండేవి కావు. అటువంటి సందర్భాలను అరికట్టే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వాలపైన ఈ దిగువ నియమాలను కూడా విధించారు -

iv. రాష్ట్రాల లేదా కేంద్రం పద్దులలో సాధారణ ఆదాయ పద్దుకు జమ చేసిన ఏ అంశాన్ని కూడా, స్థానిక లేదా ప్రత్యేక నిధిగా రూపొందే విధంగా మార్పిడి చేయరాదు.

రాష్ట్రాలకు అప్పగించిన ఆదాయవనరుల మార్పిడిని నిరోధించే ఈ నిబంధనను 1912 సంవత్సరపు నియమాళి ప్రకారం కొంత మేరకు సడలించారు. ఆవర్త స్వభావం ఉన్నటువంటి సంపూర్ణంగా రాష్ట్రాల అధీనంలో ఉండే ఆదాయవనరుల నుండి చిన్న చిన్న మొత్తాలకు సంబంధించిన వనరులను, అవి సగటున సంవత్సరానికి రు.25000 లకు మించక పోయినట్లయితే, చట్టప్రకారం రూపొందిన సివిల్ సర్వీసు నిబంధనలలోని 33 వ అనుచ్ఛేదంలో నిర్వచించినటువంటి ఏదైనా స్థానిక సంస్థకు గానీ, ప్రత్యేక నిధికి గానీ మార్పిడి చేయడానికి అవకాశం కల్పించారు.[2]

v. భారత ఆదాయవనరుల మీద శాశ్వత భారం మోసేవిధంగా తమ అధీనంలో ఉన్న నిధులను రాష్ట్ర ప్రభుత్వాలు స్థానిక లేదా పురపాలక సంస్థలకు గ్రాంటులుగా గానీ, సహాయంగా గానీ, లేక కేటాయింపుగా గానీ బదిలీ చేయరాదు.

ఇది రాష్ట్ర ప్రభుత్వాలు తమ నిధులనుంచి స్థానిక లేదా పురపాలక సంస్థలకు గ్రాంటులుగానో, సహాయంగానో, కేటాయింపులుగానో నిధులు సమకూర్చడాన్ని నిరోధించేందుకు ఉద్దేశించిన షరతే. ఇందులో కేంద్ర ప్రభుత్వం, అట్టి గ్రాంటులకు ఏర్పాట్ల కాలపరిమితి అయిపోయిన తర్వాత కట్టుబడి ఉండజాలదని ఒక హెచ్చరికను కూడా చేర్చింది.[3] 1912 సంవత్సరపు నియమాలలో అటువంటి గ్రాంటులకు స్పష్టంగా

---

1. 1912 సం.ప్ర. 5(13) వ నియమం. రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థలకు సంబంధించి 1912 సంవత్సరానికి ముందుచేసిన ఏ తీర్మానంలో కూడా ఈ నియమంలేక పోవడం విస్మయాన్ని కలిగిస్తున్నది. అయితే రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థల పథకం ప్రారంభమైనప్పటి నుండే ఈ నిషేధం అమలులో మాత్రం ఉన్నది. 1912కు పూర్వం ఇందుకు సంబంధించిన ప్రత్యేక రూలింగు ఏదీ లేనందువలన, 1879-80 ఆర్థిక నివేదికను సమీక్షించే తీర్మానాన్ని పరిశీలించవలసి ఉంటుంది. అందులో "అందువల్ల, స్థానిక ప్రభుత్వం అప్పుల పాలయ్యేంత వరకు (పూర్తిగా నిషేధించని అంశమిది).... మొ॥" (ఆర్థిక నివేదిక, 1878, కలకత్తా, పుట. 5.

2. 1912లో 5(5) వ నియమం.

3. 1897లో 5(10)వ నియమం

పరిమితులు విధించారు. రాష్ట్ర ప్రభుత్వాలు స్థానిక సంస్థలకు (1). ఏఒక్క సందర్భంలో నైనా 1,00,000కు మించి ఆవృత గ్రాంటును గానీ[1] (2) ఏ ఒక్క సందర్భంలోనైనా ఏకమొత్తంగా రు. 10,00,000లకు మించిగానీ[2] స్థానిక సంస్థలకు మంజూరు చేయరాదనీ (3) భారతదేశం బయట లేనటువంటి విద్యాసంస్థలు కానటువంటి మత లేదా ధర్మ సంస్థలకు ఏటా రు. 10,000 లకు మించిన ఆవృతగ్రాంటులను గానీ, రు.50,000లకు మించిన ఏకమొత్తపు గ్రాంటులను గానీ[3] ఇవ్వరాదని విధించారు.

vi. (1) రాజకీయ కారణాలపై అనధికారులకెవరికీ (ఏ) భూమి శిస్తు మినహాయించిగానీ, లేదా ఉదారమైన షరతులపైనగాని భూమిని, లేదా (బి) భూమి విలువ లేదా భూమి శిస్తువిలువ సంవత్సరానికి రు.1000కి మించే విధంగా భూమిశిస్తు కేటాయింపును గానీ[4] (2) ప్రభుత్వానికి సేవచేస్తూ ఉండగా స్వయంగా గాయపడినప్పుడు గాని, అతను మరణించినట్లయితే అతని కుటుంబ సభ్యులు గాయపడినప్పుడు అట్టికారణాన్ని పురస్కరించుకొని, లేదా, (3) ప్రభుత్వానికి అసాధారణమైన సేవలందించారన్న కారణంపైన గాని సంవత్సరానికి రు.1000కి మించిన పింఛను గానీ, ఒకే మొత్తంగా, రు.3000 లకు మించిన గ్రాట్యుటీగానీ[5] మంజూరు చేయకూడదు.

## (3) ఖర్చులకు సంబంధించిన నియమాలు

ఖర్చులను మంజూరు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వాలకు ఇచ్చిన అధికారాలు కూడా వాటి ఆదాయాలకు సంబంధించి అధికారాలవలెనే పరిమితమైనవి. వారికి బదిలీ చేసిన సర్వీసులకయ్యే ఖర్చులను భరించడానికి వాటికి స్వేచ్ఛ ఉన్నప్పటికీ, రాష్ట్రాల అధికారాల పరిధి నుంచి కొన్ని లక్ష్యాలనూ, కొన్ని విషయాలనూ తప్పిస్తూ స్పష్టమైన కొన్ని పరిమితులను విధించారు.

ఖర్చుల లక్ష్యాలకు సంబంధించినంత వరకు రాష్ట్ర ప్రభుత్వాలు ఈ దిగువ నిబంధనలకు లోబడి వ్యవహరించాలని ఆదేశించారు -

i. భారత ప్రభుత్వం గుర్తించిన లక్ష్యాలను అధిగమించి, ఏ లక్ష్య సాధనకు కూడా రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ సొమ్మును ఖర్చు చేయకూడదు.[6]

ii. ఏర్పాట్ల షరతుల ప్రకారం ఆయారాష్ట్రాలకు అప్పగించిన సర్వీసుల నిర్వహణ వరకే వారు పరిమితమై వ్యవహరించాలె.

---

1. 1912లో నియమం 10(12) (ఏ)
2. 1912లో నియమం 10(12) (బి)
3. 1912లో నియమం 10(10).
4. 1912లో నియమం 10(7)
5. 1912లో నియమం 10(8)
6. 1897లో 11 వ నియమం, తర్వాతి తీర్మానాలలో కూడా దీన్ని పొందుపరిచారు.

1912కు పూర్వం రాష్ట్రాలు కొత్తగా "నూతన సాధారణ సర్వీసు లేదా విధుల"ను, అవి తాత్కాలిక మైనవైతే తాత్కాలికంగానూ, శాశ్వతమైనవైతే శాశ్వతంగానూ తామే తగిన నిధులను వాటి నిమిత్తం సమకూర్చగలమని కేంద్రాన్ని సంతృప్తి పరిచినప్పుడు మాత్రం, ప్రారంభించుకునే స్వేచ్ఛను కలిగి ఉండేవి[1] ఈ నిబంధనను 1912 లో సవరించారు. రాష్ట్ర ప్రభుత్వాలు నూతనమైన సాధారణ సర్వీసు లేదా విధిని ప్రారంభించాలంటే (ఏ) అది అసాధారణమైన అంశానికి సంబంధించినదన్నా కావాలి, లేదా, (బి) సాధారణ పరిపాలనా కార్యకలాపాలకు భిన్నమైన లక్ష్యాలకు సంబంధించినదైనా కావాలి, లేదా, (సి) తన మంజూరు అధికారాలకు మించిన వ్యయాన్ని ఆ తర్వాత కాలంలో పొందేదైనా కావాలి.[2]

iii. ఈ దిగువ వివరించిన వానికి ఖర్చు చేయరాదు:-

(ఏ) ప్రభుత్వ ఉత్సవాలకు, సభలకు, భారతదేశానికి విచ్చేసిన ప్రముఖులకు అతిథి సత్కారాలు చెయ్యడానికి రు. 1,00,000కు మించి ఖర్చు చేయరాదు[3]

(బి) ఉన్నతాధికారుల వినియోగం నిమిత్తం కేటాయించిన రైల్వే క్యారేజీలకు, ఆ క్యారేజీల నిర్వహణ నిమిత్తం తప్పఖర్చుచేయరాదు[4]-

(సి) అధికారి వినియోగం నిమిత్తం మోటారు కారును గానీ, మోటారు సైకిలునుగాని, రాష్ట్రప్రభుత్వాధి నేత అధీనంలోని కాంట్రాక్టు గ్రాంటునుంచి మినహా, వాటి నిర్వహణ, మరమ్మత్తులకు కూడా ఖర్చు చేయరాదు.[5]

(డి) రాష్ట్ర ప్రభుత్వాధినేత అధీనంలోని "కాంట్రాక్టు గ్రాంటు" మొత్తాన్ని పెంచడానికి,[6]

(ఇ) అంతర్గత నౌకాయానాలకు లేదా రేవుల వద్ద వినియోగించుకోవడానికి గానీ ఏదైనా నౌకను నిర్మించుకోవడానికి గానీ లేదా కొనుగోలు చెయ్యడానికి గానీ, రు.1,00,000కు మించి ఖర్చు చేయరాదు.[7]

(ఎఫ్) సాధారణ ఆదాయాలనుంచి ఖర్చు చేయవలసి వచ్చే మొత్తం రు. 20,00,000 లకు మించి, సిబ్బందికీ - పరికరాలకూ యంత్రాలకయ్యే వ్యయంతో సహా,

---

1897లో 4(2) వ నియమం

1912లో నియమం 5(11)

1912లో నియమం 10(11)

1912లో 10(4) వ నియమం

1912లో 10(6)వ నియమం

1912లో 10(15) వ నియమం

1912 లో 10(17) వ నియమం

వ్యయమయ్యే ఏదైనా సేద్యపు నీటి పథకం లేదా ప్రజా పనుల పథకానికి - అయితే ఇటువంటి పనులకు రాష్ట్ర ప్రభుత్వాలు తమకు ముందుగా మంజూరైన మొత్తాలకన్నా 10శాతం అదనపు వ్యయాన్ని అట్టి అదనపు వ్యయం, నిబ్బందికీ, పరికరాలకూ, యంత్రాలకయ్యే ఖర్చుతో కలుపుకొని రు. 12 1/2 లక్షలకు మించక పోతే ఖర్చు చేయవచ్చును.[1]

రాష్ట్ర ప్రభుత్వాలు చేసే ఖర్చుల విషయాలకు సంబంధించినంత వరకు, ప్రభుత్వ ధనాన్ని పంచే విషయంలో సంపూర్ణ అధికారాన్ని దత్తం చేయడానికి సంబంధించిన సాధారణ నియమం వర్తింపునకు లోబడి, రాష్ట్రప్రభుత్వాలు ఈ దిగువ ప్రయోజనాల సాధనకు ఖర్చుచేయకుండా ఉండటం, ప్రజా ప్రయోజనాల దృష్ట్యా సమంజసం -

i. కేంద్ర ప్రభుత్వం గుర్తించిన ఏదైనా నియమం లేదా విధానాన్ని అనుసరించి తప్ప ఎవరైనా వ్యక్తికి లేదా, ప్రైవేటువ్యక్తుల సముదాయానికి ప్రయోజనం చేకూర్చే ఖర్చు[2]

ii. స్వదేశీ సంస్థానాలైతే, సంవత్సరానికి రు. 10,000 లకు మించి ఏదైనా ఒక పథకానికి ప్రత్యక్షంగాను, ఆవర్తముకానప్పుడు రు. 50,000 లకు మించిగానీ ఖర్చు చేయరాదు.[3]

## (4) బడ్జెట్ నియమాలు

1860లో భారతదేశంలో శ్రీవిల్సన్ మొట్టమొదటి సారిగా, బడ్జెటు అంచనాలను మంజూరీ నిమిత్తం మొదట కేంద్ర ప్రభుత్వానికి, రాష్ట్ర ప్రభుత్వాలు సమర్పించాలనీ, గ్రాంట్లను వినియోగించుకోవడంలో ద్రవ్యవినియోగ నిబంధనలు పాటించాలని విధిస్తూ ప్రవేశపెట్టిన సాధారణ బడ్జెటు నియమాలతో బాటు,[4] భారత ప్రభుత్వం నుంచి పూర్వానుమతి లెకండా రాష్ట్రప్రభుత్వాలు చేయడానికి అవకాశంలేని మరికొన్ని సూత్రాలను పాటించ వలసి ఉంటుందని విధించారు -

I. ఇంపీరియల్ ట్రెజరీలో తమ పేర ఉన్న నిలువలను ఖాళీ చేయడానికి వీలులేదు.

1887 కు పూర్వం, రాష్ట్ర ప్రభుత్వాలు తమ బడ్జెటు అంచనాలలో తమ మొత్తం నిలువలను వినియోగించుకోదలచినట్లు ప్రతిపాదించడానికి అవకాశం ఉండేది. అయితే

1. 1912 లో 10(18) వ నియమం
2. 1877లో 10 వ నియమం, తర్వాతి తీర్మానాలలో కూడా దీన్ని పొందు పరిచారు.
3. 1912 లో 10(13) వ నియమం.
4. 1892లో 11వ నియమం, 1897లో 13 వ నియమం, 1912 లో 19 వ నియమం

అప్పుడు రూపొందించిన నియమాలననుసరించి రాష్ట్రప్రభుత్వాలు, సర్వదా, ఇంపీరియల్ ట్రెజరీలో తమ పేర కొంత కనీస మొత్తం నిలువగా ఉంచాలని నిబంధించారు. ఈ కనీస మొత్తం, ప్రతి ఏర్పాటుతో బాటు ఎప్పటికప్పుడు మారుతూ వచ్చింది.

ii. లోటు బడ్జెటులను రూపొందించుకోరాదు. అంటే ఆ సంవత్సరపు రాష్ట్ర ప్రభుత్వ ఆదాయానికి మించి రాష్ట్ర ప్రభుత్వ ఖర్చులు ఉండరాదు.

ఈ నియమపు ఖచ్చితత్వాన్ని కొంతమేర సడలించారు.[1] ఈ సడలింపుననుసరించి రాష్ట్ర ప్రభుత్వాలు 1912 తర్వాత నుంచి లోటు బడ్జెటులను రూపొందించుకునే వీలు కలిగింది. ఇందుకు కారణాలు, అపూర్వమైనవనీ, ఈ పద్ధతి పునరావృతం కాదనీ మాత్రం కేంద్రాన్ని ముందుగా ఒప్పించవలసి వచ్చేది.[2] అయితే, అంచనాలలో చూపించిన లోటు తమ పేర ఉన్న నిలువలనుంచి భర్తీ చేసుకోవడంద్వారా, నిలువల స్థాయిని కనీస మొత్తానికన్నా తగ్గించుకునేట్లయితే, కేంద్ర ప్రభుత్వం తమ సాధారణ నిధుల నుంచి, తరలించడం ద్వారా, నిలువల కనీస స్థాయిని కాపాడటం మూలంగా సమకూర్చిన మొత్తాన్ని, ఆ రాష్ట్రం నుంచి నిర్ణయించిన వాయిదాలపై, నిర్ణయించిన వడ్డీ రేట్లతో వసూలు చేసుకోవడనానికి కేంద్రం సంసిద్ధతను ప్రకటించవలసి ఉండేది.[3]

iii. దానికి అంతిమంగా కేంద్రంనుంచి మంజూరైన మొత్తంకన్నా మించి, ఆ సంవత్సరంలో ఏ పద్దుపైన కూడా అధిక వ్యయం చెయ్యరాదు.

మించి ఖర్చుచేసే మొత్తాన్ని పునర్ వినియోగం ద్వారా సర్దుబాటు చేయగలిగినప్పుడు, అంటే, ఒక పద్దుమీద జరిపిన అధిక వ్యయానికి సరిపడినంతగా, మరొక పద్దులో మంజూరైన వ్యయాన్ని తగ్గించుకోగలిగినప్పుడు మాత్రం ఏ పద్దు మీదనైనా అధిక వ్యయంచేయడానికి వీలుండేది.[4] రాష్ట్ర ప్రభుత్వాలకు పునర్‌వినియోగపు హక్కులు చాలా విస్తృతంగా ఉండేవి. బడ్జెటులో పొందుపరచిన రాష్ట్ర వ్యయం పద్దుల మధ్య, అవి పూర్తిగా రాష్ట్రాల పరమైన పద్దులైనా, ఉపపద్దులైనా, పునర్ వినియోగం ద్వారా సర్దుబాట్లు చేసుకునే విస్తృతాధికారాలు రాష్ట్రాలకు ఉండేవి. అయితే, రాష్ట్ర వ్యయానికి సంబంధించి సగటు గ్రాంటు మొత్తం మాత్రం ఏ పరిస్థితిలోనూ మించడానికి వీలుండేది కాదు.[5]

1. 1892లో 8వ నియమం.
2. 1912 లో 21 వ నియమం.
3. 1912 లో 21, 22 వ నియమాలు.
4. 1912 లో 24 వ నియమం.
5. 1912 లో 25 (1)వ నియమం.

## (5) ఆడిట్ మరియు అకౌంట్ల నియమాలు.

తమతమ బడ్జెటులలోని కేటాయింపులను ఒక పద్దునుంచి మరో పద్దుకు పునర్ వినియోగం చేసుకోవడానికి రాష్ట్రాలకు తగినంత స్వేచ్ఛను ప్రదానం చేసినప్పటికీ, అవి చేసే ఖర్చుల విషయంలో ఆడిట్ - అకౌంట్లు నిర్వహించాలన్న నియమాన్ని విధించారు. ఈ సందర్భంగా గమనించవలసిన ముఖ్యమైన అంశం ఏమిటంటే - లెక్కలను నిర్వహించి, వాటిని ఆడిట్‌కు సమర్పించవలసిన బాధ్యత, ఆయా రాష్ట్రాల శాసనమండళ్లకు జవాబుదారీ వహించడానికి కాక, తాము వినియోగించే ఆర్థిక అధికారాలను తమకు ఇచ్చినటువంటి కేంద్ర ప్రభుత్వం పట్ల జవాబు దారీగా ఉండేది. అంతే కాదు, రాష్ట్రప్రభుత్వాలు ఈ విధిని నిర్వహించడంలో తమకు ఇష్టమైన ఆడిట్ - అకౌంట్సు సిబ్బందిని నియమించుకొని నిర్వహించడానికి వీలులేకుండా కూడా కేంద్ర ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. ఈ కర్తవ్యాన్ని నిర్వహించే బాధ్యతను, ఆయా రాష్ట్రాలలో ఉండి కొనసాగించడానికి కేంద్ర ప్రభుత్వ ఆడిట్ - అకౌంట్సు సిబ్బందిని నియమించింది. పైన వివరించిన నియమాలను అమలు పరచడంలో ఈ సిబ్బంది, రాష్ట్ర ప్రభుత్వాల, విమర్శక యంత్రాంగంగాను, సలహాలిచ్చే యంత్రాంగంగాను పనిచేసింది.

ఈ సిబ్బంది కర్తవ్య పాలనను సులభతరం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్రం ఈ దిగువ పేర్కొన్న విధంగా ఆదేశాలు ఇచ్చింది -

I. ప్రభుత్వ లెక్కల నిర్వహణ నమూనాలలో గాని, పద్ధతులలోగానీ ఎలాంటి సవరింపులను చేయరాదు.[1] వ్యయం, పద్దును రెండు లేదా అంతకు మించిన పద్దులుగా విభజించరాదు. అటువంటి అన్ని సందర్భాలలోనూ, రాష్ట్ర ప్రభుత్వాలు, ఇంపీరియల్ ప్రభుత్వ అధికారి అయిన కంప్ట్రోలర్ జనరల్ నిర్ణయానికి బద్ధులై ఉండాలి.[2]

II. తాను చేసిన వినియోగానికి సంబంధించి గానీ, వ్యయం విషయంలో చేసిన మంజూరు విషయంలో గానీ, ఇంపీరియల్ ఆడిట్ అధికారి పేర్కొన్న అభ్యంతరాన్ని యధాతథంగా, సంబంధించిన రాష్ట్ర ప్రభుత్వపు వివరణతో బాటు అంతిమ పరిష్కారం నిమిత్తం కేంద్ర ప్రభుత్వానికి పంపాలి.[3]

రాష్ట్ర ప్రభుత్వాల ఆర్థిక అధికారాల మీద పరిమితులు ఈ విధంగా ఉండేవి. స్పష్టమైన ఈ పరిమితులు ఉన్నప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వాలు తమకు కేటాయించిన రంగాలలో, తమ తమ భవితవ్యాలను నిర్మించుకునే స్వేచ్ఛను కలిగి ఉండేవనడంలో సందేహంలేదు.

1. 1897 లో 1(ఏ) నియమం, ఆతర్వాతి తీర్మానాలలో కూడా పొందు పరిచనైనది.
2. 1897 లో 4(2)వ నియమం.
3. 1912 లో 30 మరియు 31 వ నియమాలు.

ఏ శాఖ విషయంలోనైనా, నియంత్రణాధికారం, పర్యవేక్షణాధికారం, కౌన్సిల్ లోని గవర్నర్ జనరల్ గారి వద్దనే ఇప్పటికీ ఉండేది. రాష్ట్ర ప్రభుత్వాలు తమ కార్యనిర్వాహక, ఆర్థిక పరమైన కార్యకలాపాలను ఎప్పటికప్పుడు వారికి నివేదిస్తూ ఉండవలసి వచ్చేది. దేశంలో శాంతి, వ్యవస్థ, ఉత్తమ ప్రభుత్వాల నిర్వహణకు సంబంధించిన తమకర్తవ్యాన్ని కౌన్సిల్‌లో గవర్నర్ జనరల్ సక్రమంగా వినియోగించడానికి ఈ ఏర్పాటు అవసరమని భావించారు.[1] రాష్ట్రాల ఆర్థిక స్వేచ్ఛపై వాటి సాధారణ ప్రభావం సువిదితమే. ఇటువంటి నిరుత్సాహకరమైన పరిమితులున్నప్పటికీ, రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థల స్వేచ్ఛాయుతత్వం విశ్వాసం ప్రకటించే మేధావుల మనస్సులను మూసుకున్న మనస్సులుగానే భావించ వలసి ఉంటుంది గదా? ఇటువంటి పరిస్థితులలో రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థలనే ఈ భ్రమపూరిత వ్యవస్థల యొక్క స్వభావం ఏమిటి, వాటివల్ల ఒనగూరిన మేలేమిటి అని ప్రశ్నించకుండా ఉండటం విజ్ఞత కాబోదుగదా?

□□

1. 1877 లో 5వ నియమం, 1897 లో 15 వ నియమం, 1912 లో 6 మరియు 7 వ నియమం.

# VIII వ అధ్యాయం

# రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థ స్వభావం

చివరికి, తప్పనిసరిగా వేయవలసిన ప్రశ్న - బ్రిటిష్ ఇండియాలో అమలులో ఉండిన పురాతనమైన పథకం క్రింద కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ప్రతిఫలించిన ఆర్థిక సంబంధాలు ఏలాంటివి? అన్న దానికి సరైన సమాధానాన్ని అందించకుండా రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థను గురించిన అధ్యయనం పూర్తికాబోదు. ఈ ప్రశ్న చాలా ముఖ్యమైనటువంటిది. రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థలకు సంబంధించి ఏదైనా విమర్శ చేయదలచుకున్నా, లేదా ఏదైనా ప్రతిపాదన చేయదలచుకున్నా, ఆ మాటకొస్తే ఏ అంశం గురించి తెలుసు కోవాలన్నా, దీని స్వభావాన్ని సరిగ్గా గ్రహించడం పైనే ఆధార పడి ఉంటుంది. అయితే దురదృష్టవశాత్తు, దీని ప్రాధాన్యతను బట్టి, దీనికి లభించవలసినంతటి ప్రాముఖ్యం లభించలేదు. ఫలితంగా, బ్రిటిష్ ఇండియాలో అమలులో ఉండిన రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థలు, అందరూ, అత్యంత ఆత్మవిశ్వాసంతో చర్చించడానికి తలపడటం, చర్చలన్నింటి లోనూ భ్రమలూ, అపార్థాలు అత్యధికంగా వ్యాపించడం యథేచ్ఛగా జరిగిపోయింది. అందువల్ల, బ్రిటిష్ ఇండియాలో నెలకొల్పిన రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థ యొక్క అసలు స్వభావమేమిటో పరిశీలించడం అత్యంతావశ్యకమైంది.

బ్రిటిష్ ఇండియాలో అమలులో ఉండినటువంటి, కేంద్ర - రాష్ట్ర ప్రభుత్వాల పద్ధతి వంటి పరస్పర సంబంధాల వాస్తవస్వభావాన్ని గ్రహించడం నిజానికి చాలా కష్టమైన పని. బయటికి కనిపించేది, నిజానికి అంతర్గతమైన మౌలిక స్వభావం కాకపోవచ్చు. అయినప్పటికీ, కేంద్ర - రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఆదాయ వనరులను విభజించడం - వాటినుంచి వచ్చే రాబడులనుండి, రాష్ట్రాలు కేంద్రానికి తగినంత మొత్తాలను సమర్పించుకోవడమే భారత దేశంలో అమలు పరచిన విధానం ప్రధాన లక్ష్యమని సర్వసాధారణంగా అందరూ అంగీకరించారు. జర్మన్ సామ్రాజ్యంలో ఫెడరల్ ఆర్థిక పద్ధతికూడా అచ్చంగా ఇదే విధంగా ఉండేది. అటువంటి అభిప్రాయం - సరైనదా కాదా? అని పరిశీలించడానికి భారతదేశంలో కేంద్ర - రాష్ట్ర ప్రభుత్వాల మధ్య కొనసాగిన ఆర్థిక సంబంధాలలో, ఆ అభిప్రాయం సరైనదేనన్న నిర్ణయానికి రావడానికి తగిన సంఘటనలు అనేకం మనకు కనిపిస్తాయి. అటువంటి సంఘటనల్లో, కేంద్ర - రాష్ట్ర ప్రభుత్వాల విధుల విభజన పేర్కొనవలసి ఉంటుంది. ఈ విధుల విభజనలో కేంద్రం సైనిక వ్యవహారాలు, విదేశీ వ్యవహారాలు, సాధారణ పన్ను విధింపు, కరెన్సీ, అప్పులు, టారిఫ్‌లు, తంతి - తపాలా, రైల్వేలు, ఆడిట్ మరియు అకౌంట్ల వంటి వాటిని తన నియంత్రణలో పెట్టుకున్నదని, సాధారణమైన అంతర్గత పరిపాలనను - ఉదాహరణకు పోలీసు, విద్య, పారిశుధ్యం, సేద్యపు నీరు, రోడ్లు

- భవనాలు, అడవులూ, స్థానిక సంస్థలపై నియంత్రణ వంటివి రాష్ట్రాల అధీనంలో ఉండేవని మామూలుగా పరిశీలించిన వారికెవరికైనా తెలుస్తుంది. ఒక వేళ ఈ సంఘటన వలన కేంద్ర - రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సర్వీసుల విభజన జరిగిందన్న అభిప్రాయాన్ని ప్రోత్సహించడం జరిగేట్లయితే, కేంద్ర - రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఆదాయ వనరుల విభజన జరిగిందన్న అభిప్రాయాన్ని ప్రోత్సహించే మరో సంఘటన కూడా ఉన్నది. ఆ సంఘటన ప్రకారం భారత దేశంలో పన్నుల వసూలు బాధ్యతను అత్యధికంగా రాష్ట్ర ప్రభుత్వాలే వహించాయి. భారత దేశంలోని వ్యయం గురించి రాయల్ కమిషన్ వారు ఈ విధంగా అభిప్రాయపడ్డారు.[1]

"యునైటెడ్ కింగ్ డమ్‌లో రెవిన్యూ పరిపాలన కేంద్రీకృతంగా ఉంటుంది... లండన్‌లోని ఛాన్సలర్ ఆఫ్ ఎక్స్‌చెకర్ దానిపైన ఆధిపత్యం వహిస్తాడు. భారతదేశంలోని రెవిన్యూ పరిపాలనకు సంబంధించిన కొన్ని విభాగాలు, (భారత ప్రభుత్వ) ఆర్థిక శాఖా మంత్రి అధీనంలోనే సర్వదా లేక పోయినప్పటికీ, కేంద్రీకృతంగా ఉంటాయి. మిగతా విభాగాలు వికేంద్రీకృతమై ఉన్నాయి. భూమి శిస్తు, కలకత్తాలోని కేంద్ర ప్రభుత్వాత్వ శాఖ అధీనంలో ఉన్నది. అయితే ఆ శాఖ, ఆర్థక మంత్రికి జవాబుదారీ వహించకుండా, దేశవ్యవహారాలూ - రెవిన్యూ మంత్రికి జవాబుదారీ వహించేదిగా ఉన్నది. తంతి శాఖ పబ్లిక్ వర్క్స్ మంత్రి అధీనంలో ఉన్నది. ఉప్పు సుంకంలో కొంత భాగాన్ని, నల్లమందుపై వచ్చే ఆదాయంలో కొంత భాగాన్ని కేంద్ర ప్రభుత్వం వసూలు చేస్తున్నది. తపాలా కార్యాలయాల ఆదాయాలనూ, మిగతా ఆదాయాలను కూడా కేంద్ర ప్రభుత్వం కొంతమేరకే వసూలు చేస్తున్నది..... మిగతా ఆదాయాన్ని రాష్ట్ర ప్రభుత్వాలు వసూలు చేస్తున్నాయి. ..... ఇందుకు సంబంధించి.... ఆదాయాలకు సంబంధించిన అత్యధిక భాగాల విషయంలో రాష్ట్ర ప్రభుత్వాలే పరిపాలనా బాధ్యతను వహిస్తున్నాయి. తమ విధుల నిర్వహణకు సమర్థమైన యంత్రాంగాన్ని కూడా అవి సమకూర్చుకున్నాయి."

ఇదే అభిప్రాయాన్ని బలపరచే మూడవ సంఘటన కూడా ఒకటి ఉన్నది. అధికారికమైన బ్లూ పుస్తకాల్లో ఆమోదించిన భారతీయ అకౌంట్లను సమర్పించే విశిష్టమైన పద్ధతికి సంబంధించినదది. భారత ప్రభత్వం సమర్పించే సాధారణ అకౌంట్లతోబాటు, అనుబంధ అకౌంట్లను కూడా జతపరచే వారు. ఈ అనుబంధ అకౌంట్లలో - బ్రిటిష్ ఇండియా విభజితమై ఉన్న విభిన్న రాష్ట్రాలకు పంచిన వివిధ ఆదాయ, వ్యయ పద్ధులను వివరించే వారు. అకౌంట్లను ఈ విధంగా చూపించే పద్ధతి నిస్సంశయంగా భ్రమజనకమే, రాష్ట్రాల ఆర్థిక పరిస్థితిని చూపించే ఉద్దేశంతో ఇలా చేస్తున్నట్లు కనిపించేది. అయితే, రాష్ట్రాలకు విభజించి ఇచ్చినట్లు చూపే వరుసల్లో ఆదాయాలూ వ్యయాల అంకెలను మాత్రమే చూపించే వారుగాని, ఆయా పద్ధుల క్రింద రాష్ట్రాల అవసరాలేమిటి ? వాటి బాధ్యత లేమిటో

1. అంతిమ నివేదిక యొక్క 25 వ పేరా.

చూపించే వారుకాదు. రాష్ట్రాల ఆర్థిక పరిస్థితులను చూపించడం కన్నా అధికంగా ఈ అంకెల ద్వారా, కేంద్ర ప్రభుత్వ ఆర్థిక వ్యవహారాలు నిర్వహించే సంస్థల భౌగోళిక ఉనికిని చూపించడం జరిగేది. ఆదాయాలను వసూలు చేసే వ్యవస్థ, ఖర్చులను పంపిణీ చేసే వ్యవస్థల స్వరూపం ఇందులో ప్రతిబింబించేది. ఉదాహరణకు "బొంబాయి" అనే శీర్షిక క్రింద చూపించే, ఆదాయం - వ్యయాల అంకెలలో బొంబాయి లో ఉండే, కేంద్ర ప్రభుత్వాధికారి అకౌంటెంట్ జనరల్ ద్వారా సాగే రాబడులు - వ్యయాలకు సంబంధించిన అంకెల ఉండేవి. మిగతా రాష్ట్రాల పద్దుల విషయంలో కూడా ఇదే వాస్తవికమైన పరిస్థితి. నిజానికి ఈ అంకెలు కేంద్ర ప్రభుత్వ కార్యకలాపాలను భౌగోళికంగా ప్రతిబింబించే అంకెలేకాని అందులో రాష్ట్రాల విషయం ఏమీ ఉండేదికాదు. అయినప్పటికీ ఇటువంటి లెక్కలు చూపించే పద్ధతి వల్ల భారత దేశంలో అమలు జరిగిన ఆర్థిక విధానం ప్రధానంగా ఫెడరల్ పద్ధతికి సంబంధించిన విధానమనే అభిప్రాయాన్ని కలిగించేది.

ఈ మూడు సంఘటనలను మనసులో ఉంచుకొని, ఎవరైనా బ్రిటిష్ ఇండియాలో కేంద్ర - రాష్ట్ర ప్రభుత్వాల మధ్య అమలులో ఉండిన ఆర్థిక సంబంధాలు ప్రాథమికంగా ఫెడరల్ స్వభావం కలిగినవే నన్న అభిప్రాయంలో పడిపోవడం సులభం. భారతీయ విధానం ఆదాయవనరుల పంపిణీ, వాటి రాబడుల నుంచి చెల్లింపులు అనే భావన ఎంత లోతుగా నాటుకుని ఉండేదంటే, భారతీయ వ్యయం గురించిన రాయల్ కమీషన్ (1892) ముందూ, బ్రిటీష్ ఇండియాలో వికేంద్రీకరణ గురించిన రాయల్ కమీషన్ (1909) సాక్ష్యాలు నమోదు చేసిన వారు, విధానంలో అన్యాయపూరితమైన అంశాలని తమకు తోచిన వాటిని విమర్శించడానికీ, తాము న్యాయమైనవిని భావించిన విధంగా చేయవలసిన సవరణలను సూచించడానికి ఆ భావనను ఆధారం చేసుకొన్నారు. అయితే ఎక్కడకూడా తమ ఈ భావనకు ఆధారమైన అంశాలను వారు స్పష్టం చెయ్యలేదు.[1] అయితే వారి ప్రతిపాదనలు మాత్రం, వారికాభావన ఉండేదనడానికి నిస్సంశయమైన సాక్ష్యం. రాష్ట్రాలకు విడిగా స్వతంత్ర మైన ఆదాయవనరులు, స్వతంత్రమైన సర్వీసులూ ఉండేవని వారు భావించి ఉండక పోయినట్లయితే, విభిన్న రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్ర ప్రభుత్వ నిర్వహణ నిమిత్తం సమానంగా సమర్పించవలసిన చెల్లింపులలో అన్యాయ పూరితమైన అంశాలు అని తాము భావించిన వాటిని వివరించడానికి తమ సమయాన్నీ, శ్రమనూ వారు అంతగా వ్యయపరచి ఉండేవారుకాదు.

కేంద్ర - రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఆర్థిక సంబంధాలను గురించి వారి భావన ఆమోద యోగ్యమైనదే అయినట్లయితే, వారి విమర్శలనూ వారి ప్రతి పాదనలనూ, చాలా భాగం ఆమోదించి ఉండేవారే. కేంద్ర ప్రభుత్వం పొందుతున్న వాటాను, రాష్ట్రాలు కేంద్ర

1. సి.ఎఫ్: భారత వ్యయానికి సంబంధించిన కమీషన్ సాక్ష్యాధారాల మినిట్స్ (సంపుటి.3. క్యు. 18094), వికేంద్రీకరణ కమీషను సాక్ష్యాధారాలు, సంపుటి - 2, క్యు. 9497.

ప్రభుత్వ నిర్వహణకు భరించే చెల్లింపులుగా, సులభంగా భావించి ఉండినట్లయితే విభిన్న రాష్ట్రాల ఆదాయాల నిష్పత్తిని అనుసరించి గానీ, జనాభాను అనుసరించిగానీ లెక్క కట్టినట్లయితే రాష్ట్రంలో వసూలయ్యే ఆదాయాలన్నీ రాష్ట్రాల సంపదేనన్న భావన సరైనదైనప్పుడు మాత్రమే, ఈ నిష్కర్ష సరైనదవుతుంది.

ఇంపీరియల్ కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్రాల చెల్లింపులు

| రాష్ట్రాలు | రాష్ట్రంలో వసూలైన మొత్తం ఆదాయంలో కేంద్ర ప్రభుత్వానికి చెల్లించిన చెల్లింపుల దామాషా | | | | | రాష్ట్రాల జనాభా ప్రతి పదికపై రాష్ట్రాలకుచెల్లించిన చెల్లింపుల దామాషా | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | 1871 | 1882 | 1892 | 1904 | 1912 | 1871 | 1882 | 1892 | 1904 | 1912 |
| | 1 | 2 | 3 | 5 | 13 | 2 | 3 | 3 | 5 | 13 |
| సి.పి. | .655 | .464 | .615 | .297 | .204 | .9 | .69 | 1.3 | .55 | .59 |
| బర్మా | .728 | .575 | .598 | .497 | .38 | 3.4 | .39 | .7 | 4.37 | 3.08 |
| అస్సాం | -- | .438 | .390 | .376 | -- | -- | .75 | .75 | .87 | -- |
| బెంగాల్ | .903 | .746 | .761 | .742 | .596 | 2.4 | 1.99 | 2.9 | 2.29 | 2.39 |
| వాయవ్య - అనధ్ | .785 | .617 | .435 | -- | -- | 1.5 | 1.24 | 1.4 | -- -- | |
| పంజాబ్ | .768 | .648 | .726 | .512 | .391 | 1.7 | 1.5 | 1.4 | 1.57 | 1.64 |
| బొంబాయి | .845 | .648 | .66 | .614 | .58 | 5.8 | 4.1 | 5.4 | 4.75 | 5.6 |
| యు.పి. | -- | -- | -- | .567 | .381 | -- | -- | -- | 1.48 | .93 |
| బీహార్ మరియు ఒరిస్సా | -- | -- | -- | -- | .220 | -- | -- | -- | -- | .17 |

*కేంద్ర ప్రభుత్వ ఆర్థిక ఆదాయ నివేదికల నుంచి పదేసి సంవత్సరాల జనాభా నివేదికల నుంచి సంకలితం.*

అదే విధంగా ఈ పద్ధతిలోని ఆదాయపద్దుల విభజన పద్ధతిని మార్చి, (1) ప్రతి కొన్ని సంవత్సరాలకు సవరించే అవకాశం ఉన్న పద్ధతిలో లేదా (2) రాష్ట్రాల ఆదాయంలో నిర్ధారితశాతాన్ని చెల్లించడంగా లేదా (3) తమ జనాభా, ఆదాయాల లేదా సంపద ప్రతి పదికగా రాష్ట్రాలనుంచి చెల్లింపులు పొందే విధంగా మార్చే ప్రతిపాదనల్లో[1] ఎటువంటి ప్రశంసనీయత ఉన్నప్పటికీ, సమాన చెల్లింపుల ప్రాతిపదికపైన గాని, చెల్లించే సామర్థ్యం ప్రాతిపదికపైన గాని, కేంద్ర ద్రవ్యనిధి భారాన్ని పంచివేయడమే ప్రధానలక్ష్యంగా రూపొందించడమైనదనడంలో సందేహం లేదు. రాష్ట్రాల ఆర్థికవ్యవస్థలను శ్రద్ధగా పరిశీలించిన వారెవరైనప్పటికీ, ఈ ప్రతిపాదనలను రూపొందించినవారు ఎంత శ్రద్ధగా వాటిని

1. చూ. వికేంద్రీకరణపై రాయల్ కమిషన్ నివేదిక.

రూపొందించారో, అంత శ్రద్ధగా పరిశీలించలేదని చెప్పవచ్చు. అయినప్పటికీ వాటి సార్థకతను రెండు కమిషన్లలో ఏదీ ప్రశ్నించకపోవడం విచిత్రమే. వికేంద్రీకరణపైన ఉండిన రాయల్ కమిషన్ వారు తగినంత గట్టిగా చెప్పకపోయినప్పటికీ, సమాన చెల్లింపులు అంటే సర్వదా న్యాయోచిత చెల్లింపులే కానక్కరలేదని అభిప్రాయపడ్డారు. ఈ కమిషను వారుగానీ, భారత వ్యయాన్ని గురించిన రాయల్ కమిషన్ వారుగానీ, రాష్ట్రాలు తమతమ సర్వీసులపై ఖర్చులు చేసిన తర్వాత మిగులు మొత్తాలను కేంద్ర ప్రభుత్వ నిధికి తిరిగి చెల్లించాలనే ప్రతిపాదనలోను భాషను తప్పు పట్టలేదు. అందువల్ల, ఆదాయవనరులనూ, రాబడి నుంచి చెల్లింపులనూ పంపకం చేసే పద్ధతి ఆధారంగానే ఈ వ్యవస్థను రూపొందించారని వాదించే వారి అభిప్రాయానికి ఆధారమైన అంశాలను మరింత విస్తృతంగా పరిశీలించవలసి ఉంటుంది. రాష్ట్రాలకు, తమవని చెప్పకోగల ఆదాయవనరులంటూ ఏవన్నా ఉన్నాయని, రాష్ట్రాల ప్రాథమికంగా నిర్వహించవలసిన కర్తవ్యాలను సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైన సర్వీసులు ఉన్నాయని తేలితే తప్ప, చెల్లింపుల న్యాయోచితత్వాన్ని గూర్చి పరిశీలించినందు వల్ల ప్రయోజనం ఏమంత ఉండబోదు.

రాష్ట్రాల తమ స్వంతం అని చెప్పకోదగిన ఆదాయవనరులు గానీ, సర్వీసులు గానీ కలిగి ఉన్నాయని నిర్ధారించుకోవడానికి ఏ గీటురాయి ద్వారా పరిశీలించాలి? రాష్ట్రాలు పరిపాలన నిర్వహించిన ఏ అంశమైనా, అది రాష్ట్రాలవని భావించడానికి గల గీటురాయి పరిపాలనా సంబంధమైన గీటురాయి. అయితే అది అంతిమ గీటురాయి కాదు. పరిపాలనా సంబంధమైన రాజకీయ వ్యవస్థ పుట్టుకకు సంబంధించిన అభిప్రాయాలు ఎలా ఉన్నప్పటికీ, ఆదర్శమైన వ్యవస్థలో వాటి పాత్ర ఏమేరకుండాలనే అభిప్రాయం ఏమైనప్పటికీ, ఆధునిక యుగంలో పరిపాలనా సంబంధ రాజకీయవ్యవస్థలో ప్రాంతీయ హక్కులు అన్నీ, ఏదైనా సాంఘిక సమీకరణ లేదా, కొన్ని విధులను నిర్వహించడం ప్రాతిపదికగా కాక, సాధారణ న్యాయపరిధి ప్రాతిపదిక గానే ప్రధానంగా నిర్వహించడం జరుగుతుంది. అందువల్ల బ్రిటిష్ ఇండియాలో రాష్ట్ర ప్రభుత్వాల ప్రాధాన్యతను నిర్వచించిన న్యాయ సూత్రాలను అనుసరించి ఆ అంశాన్ని నిర్ణయించవలసి ఉంటుంది.

అదాయాలపై రాష్ట్రాలకు చట్టబద్ధమైన యాజమాన్యహక్కు ఉండేదా ? రాష్ట్రాల ఆదాయవనరులు అని వర్ణించేవారు, రాష్ట్రాల అన్న మాటకు గల చట్టబద్ధమైన అర్థాన్ని గ్రహించారో లేదో గాని, వారు సాధారణ పరిభాషలోనే ఆ మాటను వాడుతున్నారని భావించవలసి ఉంటుంది. బాగా తెలుసుకొనవలసిన రాష్ట్ర ప్రభుత్వాలు కూడా ఆదాయ వనరుల ప్రాదేశికీకరణ ద్వారా కేంద్ర ప్రభుత్వం తమకు సమర్పించింది, కేవలం ఆదాయ వనరుల రాబడులను అనుభవించే హక్కు మాత్రమేకాక ఆ ఆదాయవనరుల యాజమాన్యాన్ని కూడా మార్పిడి చేసిందని భావించి, ఆ మేరకు వాదించాయి. అయితే కేంద్ర ప్రభుత్వం మాత్రం అటువంటి అపోహలను ఎప్పటికప్పుడు తొలగించి వెయ్యడానికి వెంటవెంటనే

ప్రతిస్పందిస్తూ వచ్చింది. రాష్ట్రాల ఆర్థిక ఏర్పాట్లు ప్రతి ఐదేళ్లకొకసారి మార్పులకు లొంగవలసి ఉండటం, వనరులనుంచి వచ్చే రాబడి శాశ్వతత్వం కలిగినది కాకపోవడం, భారత ప్రభుత్వం సంకల్పిస్తే ప్రతి ఐదు సంవత్సరాలు ముగిసిన తర్వాత వాటిని తిరిగి స్వాధీన పరచుకునే అధికారం కలిగి ఉండటం వంటి అంశాలలో ఈ వాస్తవాలు ఇమిడి ఉన్నాయి. బెంగాల్ ప్రభుత్వం 1882 జనవరి 14వ తేదీన లేఖ. నెం. 284 లో ఇటువంటి వాదనలే చేస్తే, దానికి భారత ప్రభుత్వం ఇచ్చిన సమాధానంలో ఈ విషయాన్ని స్పష్టం చేయడం జరిగింది. అందులోని ప్రధానభాగాలను ఈ దిగువ ఉదహరిస్తున్నాము:-

"విభజన వైఖరులను తగ్గించడానికి, ఇతర సువిదిత లక్ష్యాలను సాధించడానికి - వాటన్నింటినీ ఇక్కడ ప్రత్యేకంగా వివరించవలసిన అవసరంలేదు - తమ పరిపాలనా వ్యవస్థలో, స్థానిక ప్రభుత్వాలకు కొంత భాగస్వామ్యం కల్పించాలని కేంద్ర ప్రభుత్వం సంకల్పించింది. స్థూలంగా లెక్కకట్టుకున్న తర్వాత, సాధారణ ఆదాయంలో కొంత మేరకు, దాని పెరుగుదల భాగాన్ని మాత్రం ఉంచుకున్నట్లయితే, తమ అధీనంలో ఉంచుకొన్న వ్యవహారాలకయ్యే ఖర్చును భరించడానికి సరిపోతుందని కేంద్ర ప్రభుత్వం భావించింది. అందువల్ల మిగతా మొత్తాలనన్నింటినీ, కొన్ని అవసరమైన ఖర్చులను భరించడానికి స్థానిక ప్రభుత్వాల పరం చెయ్యాలని నిర్ణయించింది.... అయితే ఈ ప్రతిపాదనలకు కేంద్రం శాశ్వతంగా కట్టుపడి ఉండనవసరం లేదు. లెక్కలు స్థూలమైనవి మాత్రమే అయినందువల్ల ముందుగా ఊహించని కారణాలవల్ల ఆదాయ వనరులు దెబ్బతినే అవకాశం ఉన్నందువల్ల, ఖర్చులుపెరిగే అవకాశం ఉన్నందువల్ల, కేంద్రం తాను అట్టి పెట్టుకున్న ఆర్థిక పరిపాలనా వ్యవస్థ వాటాను గాని, దత్తంచేసిన వాటానుగాని, ఎప్పుడైనా సవరించుకొనవచ్చును. వినియోగాలను పరీక్షించడం, పునర్వినియోగం ద్వారా ఏ పద్దులనైనా సర్దుబాటు చేయడం, అనివార్యంగా అవసరమవుతాయి. దీనికి సంబంధించిన హక్కును తిరిగి సమర్పించడం దాని స్వభావంలోనే ఇమిడి ఉన్నది కనుక, బెంగాల్‌కు సంబంధించిన శాశ్వత ఏర్పాటును అది ప్రభావితం చేసి తీరుతుంది."

రాష్ట్రాలు ఎంతగా ఆందోళన చెందినప్పటికీ సవరింపులను ప్రధానంగా కేంద్ర ప్రభుత్వ ప్రయోజనాల దృష్టితోనే సాగించారు. తిరిగి చెల్లింపులు ఈ అంశాన్ని నిస్సంశయంగా రుజువు చేయడంతో బాటు, తన ఆదాయవనరుల మీద ఆధిపత్యాన్ని వదలుకోవడం కేంద్ర ప్రభుత్వానికి ఇష్టంలేనందున శాశ్వత ఏర్పాట్లను జాప్యం చేశారు. ఐదేళ్ళకోసారి జరిపిన ఏర్పాట్లలో కూడా రాబడులను ఐదేళ్లకాల పరిమితి వరకే యథాతథంగా అట్టిపెట్టారు. ఈ తిరిగి చెల్లింపుల వ్యవహారంకూడా ఎంతటి తాత్కాలికం అంటే, ఐదేళ్ల కాలపరిమితి వరకు యథాతథంగా ఉంచడం కూడా రాజకీయవిజ్ఞతకాదని, సెక్రటరీ ఆఫ్ స్టేట్ అభిప్రాయపడ్డారు.[1] తమ ఆదాయ వనరుల రాబడి ఎప్పుడంటే అప్పుడు తిరిగి పొందేందుకు

1. సి.ఎఫ్. కేంద్ర ప్రభుత్వానికి జారీ అయిన ఆదేశాలు. నెం. 51. తేది. 16 ఫిబ్రవరి. 1882.

తనకు గల స్వతస్సిద్ధ అధికారాన్ని వదులుకోవడానికి కేంద్ర ప్రభుత్వం ఇష్టపడక, సర్వసాధారణమైపోయిన లెవీలనూ, దానధర్మాలనూ, రాష్ట్రాల మిగులు నిధులపైన రుద్దుతూ పోయారు. శాశ్వత ఏర్పాట్లను కూడా వివిధ రాష్ట్రాలకు అప్పగించిన ఆదాయాలు, చట్టపరంగా రాష్ట్రాల దృష్టిలో రాష్ట్రాల పరంచేసిన ఆదాయాలతో, అన్ని ఆదాయాలు, చట్టపరంగా కేంద్ర ప్రభుత్వ అధీనంలో ఉన్నటువంటి ఆదాయాలుగానే పరిగణించేవారు. రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వ ఆదాయాలను అప్పగించడంలో ప్రభుత్వం చట్టపరమైన పంపకం జరిపిందా అనేది సందేహాస్పదమే. భారత ఆదాయాలను, కేంద్రప్రభుత్వ ఆదాయాలుగా పరిగణించే పార్లమెంట్ చట్టం ప్రకారం, భారత ప్రభుత్వ శాసన నిర్మాణాధికారాన్ని ఒక నిబంధన ద్వారా పరిమితం చేసింది. దాని ప్రకారం -

"ఈ చట్టం (1833ది) నిబంధనలను ఏ విధంగానైనా రద్దుచేసి, సవరించే అమలు వాయిదావేసే లేదా మరేవిధంగానైనా ప్రభావితం చేసే విధంగా గాని, రాజ్యాధినేత అధికారాలను గానీ, పార్లమెంటు అధికారాన్ని గానీ...నిరాకరించే ఎటువంటి చట్టాలనూ" చేయరాదు.

అటువంటిదేదైనా చేయడానికి పార్లమెంటు చట్టం అవసరమని అయినా, కనీసం, ఈ నిబంధన ఉండటం గమనించదగినది. కాని భారత ప్రభుత్వం ఆదాయవనరుల యాజమాన్యాన్ని చట్టప్రకారం విభజించనే లేదు. తన స్వీయ చట్టం ద్వారా ఈ పనిని అది చేయ గలిగి ఉన్నట్లయితే, చేసిందాన్ని రద్ద పరచుకునే అధికారం కూడా దానికి ఉండేదే. రాష్ట్రాల ఆదాయాలను వేరు చేయడం, వాటి స్వాధీనపు హక్కును కూడా వేరు పరచడంగా భావించేందుకు కూడా ఆస్కారం లేదు. రాష్ట్రాల పరంచేసిన ఆదాయవనరులనుండి వచ్చే రాబడిని వసూలు చేసుకుని తమ వద్ద అట్టిపెట్టుకోవడానికి వీలుగా రాష్ట్ర ప్రభుత్వాలు తమ స్వంత ట్రెజరీలను ఏర్పాటు చేసుకునే అవకాశం కల్పించి ఉన్నట్లయితే, రాష్ట్రాల ఆదాయాలు రాష్ట్రాల అధీనంలో ఉండేవని భావించడంలో అర్థం ఉండేది. కాని నియమావళి ప్రకారం, రాష్ట్ర ప్రభుత్వాలు, రాష్ట్రాల ఆదాయాలను ఇంపీరియల్ ట్రెజరీలలో తప్ప మరెక్కడ కూడా పెట్టుకోవడానికి వీలులేదు. ఫలితంగా అన్ని ఆదాయాలు కేంద్ర ప్రభుత్వం ఆధీనంలోనే ఉండేవి. రాష్ట్రాల ఆదాయాల పంపకం కార్యక్రమాన్ని ఇంపీరియల్ ట్రెజరీల ద్వారా కేంద్ర ప్రభుత్వఅధికారులు నిర్వహించేవారు. అయినప్పటికీ, నాటుకున్న ఈ అభిప్రాయం మాత్రం అంతరించి పోలేదు. భారత ప్రభుత్వ కౌన్సిల్ హాల్‌లో బడ్జెటుపై జరిగిన చర్చ సందర్భంగా, ఈ తప్పుడు అభిప్రాయాన్ని గౌరవనీయులైన శ్రీ సయానీ గారు వాదించినంతగట్టిగా ఎవరూ వాదించనూ లేదు, దాన్ని సర్ జేమ్స్ వెస్ట్‌లాండ్ వ్యతిరేకించినంతగా ఎవరూ వ్యతిరేకించనూ లేదు. వీరుభయుల చర్చల నుండి కొన్ని భాగాలను ఈ దిగువ పేర్కొంటున్నాము :-

గౌరవనీయులైన శ్రీ సయానీ గారిలా అన్నారు:-

"ఈ పద్ధతికంతా (రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థ) మూల భావన - దేశం ఆదాయమంతా, రాష్ట్రాలకు చెందకపోవడం అలా ఉంచి, రాష్ట్రాల ప్రగతికి అవసరమైన, లేదా రాష్ట్రాల అవసరాలకు కావలసిన మొత్తాలన్నీ కలిపి, ఒక సామాన్యనిధిగా ఉంటుంది. పూర్తిగా కేంద్ర ప్రభుత్వ అధీనంలో ఉండే ఈ నిధి నుంచి కేంద్ర ప్రభుత్వం తమ దయాదాక్షిణ్యాల మేరకు రాష్ట్రాల సర్వీసులకు కావలసినదాన్ని రాష్ట్రాలకు సమకూరుస్తూ ఉంటుంది."

ఈ వ్యాఖ్యలోని అభిశంసాత్మక ధోరణిని గమనించిన ఆర్థిక మంత్రి సర్ జేమ్స్ వెస్ట్‌లాండ్ లేచి ఈ విధంగా సమాధానం చెప్పారు.

"నేను సరిగ్గా అర్థం చేసుకున్నట్లయితే, శ్రీ సయానీగారు చెపుతున్నవాదం ఇలా ఉంటుంది. ఆదాయాలు, విడిగా రాష్ట్రాల ఆదాయాలు కావనీ, అందువల్ల విభిన్న రాష్ట్రాల వ్యయాలకు వినియోగించుకోదగినవికావనీ, నిజానికి అవన్నీ ఒక సామాన్య నిధికి చెందిన ఆదాయాలు అనిన్నీ, స్థానిక ప్రభుత్వాలు, వాటి లక్ష్యాలను సాధించడంలో కేంద్ర ప్రభుత్వ ప్రతినిధులుగానే వ్యవహరిస్తాయన్న భావనతోనే కేంద్రం ఈ ఏర్పాట్లనన్నింటినీ చేసిందని, ఈ సూత్రాన్ని ఆయన, ఈ పదాలద్వారా, లేదా ఇలాంటి పదాలద్వారా, దీని విమర్శించే ఉద్దేశంతోనే వివరించారని నేను భావిస్తున్నాను. అందువల్ల ఈ సూత్రాన్ని నేను, నాకు చేతనైనంత గట్టిగా సమర్థించాలనుకుంటున్నాను. ఆదాయాలన్నీ భారత ప్రభుత్వ ఆదాయాలు. రాజ్యాంగపరంగా దాని అధీనంలో ఉండేవే. భారత ప్రభుత్వం పార్లమెంటు ఆమోదించిన ఒక చట్టంద్వారా ఏర్పాటైన సంస్థ. సదరు పార్లమెంటు చట్టాన్ని పరిశీలించినట్లయితే, భారత దేశపు ఆదాయమంతా భారత ప్రభుత్వపు ఆదాయమేనని కేవలం కేంద్ర ప్రభుత్వ ఆదాయమేనని తెలిసివస్తుంది. వాటికి సంబంధించి స్థానిక ప్రభుత్వాలు ఏమి చర్యతీసుకున్నప్పటికీ, ఆ చర్య, కేంద్ర ప్రభుత్వం వారి స్పష్టమైన ఉత్తరువులద్వారా సమర్థనీయమైనదై ఉండాలి. స్థానిక ప్రభుత్వాలు తమ అధికారాలను పూర్తిగా భారత ప్రభుత్వం నుండే పొందుతున్నాయి. ప్రభుత్వాన్ని కాదని వారికి విడిగా ఎటువంటి ఆర్థిక పరమైన అధికారాలు లేవు."[1]

అంతేకాదు, భారతదేశంలో కేంద్రరాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఆర్థిక సంబంధాలకు పునాది ఆదాయవనరుల విభజన, వాటినుండి వచ్చే రాబడిలో వారివారి వాటాలను సమర్పించుకోవడమే అయినట్లయితే, తాము నిర్వహించే సర్వీసుల విషయంలో రాష్ట్ర ప్రభుత్వాలకు చట్టపరమైన బాధ్యతలను నిర్వచించవలసి ఉండేది. భారతదేశంలో అనేక ఫెడరల్ వ్యవస్థ దేశాలలో మాదిరిగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మధ్య కొన్ని విధుల విభజన ఉన్న మాట నిజమే. అయితే ఈ విభజనకు చట్టపరమైన ఆమోదం మాత్రం ఉండేది కాదు సరికదా, రాష్ట్రాలు నిర్వహించే సర్వీసుల నిర్వహణ విషయంలో, రాష్ట్రాలకు అప్పగించిన

1. 1897-98 ఆర్థిక నివేదిక, పుట. 110 మొ..

సర్వీసుల నిర్వహణ విషయంలో కూడా, చట్టపరమైన బాధ్యత ఏదీ ఉండేది కాదు. చట్టప్రకారం బాధ్యత యావత్తూ కేంద్ర ప్రభుత్వ భుజస్కంధాలపై ననే మోపారు.

ఆ బాధ్యతను ఏదో ఒక రాష్ట్ర ప్రభుత్వానికి అప్పగించడం ద్వారా తన బాధ్యతనుండి కేంద్రం తప్పుకునే అవకాశం ఉండేది కాదు. కొన్ని కేంద్ర ప్రభుత్వ బాధ్యతలను నిర్వహించడానికి రాష్ట్ర ప్రభుత్వాలు ముందుకు వచ్చాయంటే అది, వాటి ఇష్టపూర్వకంగా స్వచ్ఛందంగా స్వీకరించిన బాధ్యతలే. ఆ బాధ్యతలను నిర్వహించాల్సిందిగా వాటిని బలవంతం చేసే వీలు లేదని, 1897లో, అటువంటి బాధ్యతను చేపట్టడానికి మద్రాసు రాష్ట్రప్రభుత్వం నిరాకరించినప్పుడే స్పష్టమైపోయింది. అందువల్ల చట్టప్రకారం దేశంలో శాంతి, సువ్యవస్థ, ఉత్తమ ప్రభుత్వాన్ని నిర్వహించే బాధ్యత అంతా కేంద్ర ప్రభుత్వానిదే. ఆ ప్రకారంగా అన్నిరకాల సర్వీసులూ వ్యవస్థాపరంగా కేంద్ర ప్రభుత్వ సర్వీసులే. రాజ్యాంగం ప్రకారం తమకున్న కర్తవ్యాన్ని నిర్వహించేందుకు కేంద్రం నిర్వహించవలసిన పనులే.

బ్రిటిష్ ఇండియాలో కేంద్ర - రాష్ట్ర ప్రభుత్వాల సంబంధాలు, ఆదాయవనరుల విభజన, వాటి రాబడి నుంచి తమ తమ వాటాలను చెల్లించడం అనే పద్ధతిపై ఆధారపడిన వనే అభిప్రాయం చెల్లుబాటయ్యే అభిప్రాయం కాబోదని, దీని వల్ల రుజువవుతున్నది. ఈ రోజుల్లో దాదాపు ప్రతి దేశంలోనూ ప్రభుత్వం అంతస్సంబంధాలు న్నటువంటి రాజకీయ వ్యవస్థలు సమాన్నాయంగా పని చేస్తున్నాయి - విస్పష్టమైన రంగాలలో, విభిన్న రాజకీయ వ్యవస్థలు, విభిన్న విధులను నిర్వహిస్తున్నాయి. ఏ రెండు దేశాలను పోల్చుకున్నా ప్రభుత్వ విధులను నిర్వహించడంలో పని చేస్తున్న విభిన్న రాజకీయ వ్యవస్థలు ఒకే మాదిరిగా ఉండటం కూడా సామాన్యమే. అయితే అంతమాత్రానా వాటి అంతస్సంబంధాల తత్వం కూడా ఒకటేనని వాదించడం మాత్రం పొరపాటు. అందువల్ల, రెండు రకాలైన రాజ కీయ వ్యవస్థలలో చట్టాలను రూపొందించే రాజకీయ వ్యవస్థ ఏదో గమనించడం ప్రధానమైనదవుతుంది. అంతస్సంబంధాలున్నటువంటి విభిన్న రాజకీయ వ్యవస్థలలో అనేక కారణాల వల్ల, ముఖ్యంగా చారిత్రక కారణాల వల్ల చట్టాలను రూపొందించే అధికారం ఉండే రాజకీయ వ్యవస్థే ఉన్నతమైనదిగా తేలుతుంది. ఫెడరల్ దేశాలలో, చట్టాలు చేసే అధికారం ఉన్నటువంటి రాష్ట్ర ప్రభుత్వాలు ఉన్నతమైన రాజకీయ వ్యవస్థలవుతాయి. వాటిది కీలకమైన స్థానం. ప్రాథమికమైనదేకాక, మిగిలిన సార్వభౌమాధికారాన్ని కలిగి ఉండే వ్యవస్థలు అనే స్వతంత్ర అస్తిత్వాలను అవి ఆకాంక్షించవచ్చు. తమతమ ఆదాయ వనరులను స్వతంత్రంగా కలిగి ఉండవచ్చు; తమ స్వంత విధులను అవి నిర్వర్తించనూ వచ్చు. ఫెడరల్ ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాల సృష్టే అవుతుంది. రాష్ట్రాలు తమ అధికారాల నుండి చట్టం ద్వారా దఖలు పరచిన అధికారాలనూ, విధులనూ నిర్వహించడమే తప్ప దానికి ప్రత్యేకంగా అధికారాలూ, విధులూ ఉండవు. అందువల్ల సమాఖ్య పద్ధతి ప్రభుత్వాలను గురించి, కేంద్ర - రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఉండే ఆర్థిక సంబంధాలు, ఆదాయ వనరుల విభజన రాబడులలో

వాటాల సమర్పణ మూలకమని అభివర్ణించడం వాస్తవికంగానూ, యదార్థంగానూ ఉంటుంది.[1] అలాంటి వ్యవస్థలో రాష్ట్రాలకు తమ స్వంత ఆదాయవనరులుంటాయి. వాటిపైన చట్టబద్ధమైన యాజమాన్యపు హక్కుకూడా వాటికి ఉంటుంది. తమతమ సర్వీసులకయ్యే ఖర్చులు పోను, రాబడి నుండి మిగులు మొత్తాల నుంచి కొంత భాగాన్ని కేంద్ర ప్రభుత్వానికి, దత్తం చేస్తూ ఉండవచ్చు. అయితే రాష్ట్ర ప్రభుత్వాల విషయంలో అదే సిద్ధాంతాన్ని వర్తింపచేయడం సరిపడదు. భారత దేశంలో పనిచేసిన పద్ధతిలో, రాష్ట్ర ప్రభుత్వాలు కీలక దశలో లేక పోవడం అటుంచి, చాలా బలహీనమైన వ్యవస్థలుగా ఉండేవి. 1833 వరకు, తమతమ రాబడుల నుంచి సమర్పించుకునే ప్రత్యేక హక్కులను కలిగి ఉండేవి. ఆ పరిస్థితిలో కేంద్ర ప్రభుత్వాన్ని సమాఖ్య పద్ధతిలో రూపొందించి ఉండినట్లయితే, రాష్ట్రాల పద్ధతి, సమాఖ్య పద్ధతి దేశాల రాష్ట్రాల పద్ధతిగానే ఉండి ఉండేది. అయితే 1833 చట్టం ప్రకారం భారతదేశంలో ఇంపీరియల్ ప్రభుత్వాన్ని నెలకొల్పడంతో, సమాఖ్యను రూపొందించుకునే చివరి అవకాశం కోల్పోయినట్లయింది. ఆ చట్టం ద్వారా రాష్ట్రాల సార్వభౌమ్యాధిపత్యాన్ని పూర్తిగా అణగద్రొక్కారు. కేంద్ర ప్రభుత్వంతో సంబంధాలలో నిజమైన ఫెడరల్ స్ఫూర్తికి ఏమాత్రం తావులేకుండా చేశారు. ఆ చట్టం నాటినుండి దేశ ప్రభుత్వ వ్యవస్థను, ఏకాధిపత్యం క్రిందికి తేవడం జరిగింది. దేశంలో ఉత్తమ ప్రభుత్వ వ్యవస్థను నిర్వహించే యావత్ బాధ్యత దానిదే. ఇంతటి విశాల దేశాన్ని, కేవలం అధికారుల బృందం సహాయంతో పరిపాలించే విశాలభారాన్ని వహించడం ఎంతటి ప్రభుత్వానికైనా సాధ్యపడదు కనుక రాష్ట్ర ప్రభుత్వాలకు ఎక్కువ అధికారాలను దత్తం చేయడమైనది. అలాగని, ఈపద్ధతిని అపార్థం చేసుకోరాదు. నిజానికి రాష్ట్ర ప్రభుత్వాలన్నీ, కేంద్ర ప్రభుత్వ ప్రతినిధి సంస్థలు మాత్రమే. మామూలు భాషలో వాటిని రాష్ట్ర ప్రభుత్వాలని పేర్కొని కాస్త ప్రతిష్ఠాకరమైన స్థానంలో వాటిని ఉంచారు. రాష్ట్ర ప్రభుత్వాదాయాలు అన్నమాటతో బాటు, రాష్ట్రాల సివిల్ సర్వీసులు, రాష్ట్రాల సివిల్ అధికారులు, రాష్ట్రాల న్యాయస్థానాలు మొదలైన మాటలన్నింటినీ, ఇవన్నీ - ఇంకా మరికొన్ని రాజ్యాంగ పరంగా రాష్ట్రాలకే చెందిన వన్న భావన కలిగేట్లు వ్యవహరించసాగారు. ఈ వాడుక సంపూర్ణ భిన్నార్థకమైనది. రాజ్యాంగ చట్టాన్ని ఎవరైనా ఒక్కసారి గుర్తు చేసుకున్నట్లయితే, వాటిని సార్వభౌమాధికార సంస్థలుగా భావించే విషయంలో, ఘనంగా ధ్వనించే గవర్నర్లు, కౌన్సిళ్లూ అనే మాటలను మినహాయిస్తే వాటిని ప్రభుత్వాలు అని భావించడానికే వీలులేదని తెలుస్తుంది. ఏమైనప్పటికీ రాజ్యాంగ శాస్త్ర ప్రకారం ప్రభుత్వాలకు ఉండవలసిన చట్టపరమైన అధికారాలు గానీ, కర్తవ్యాలుగానీ రాష్ట్ర ప్రభుత్వాలకు ఉండేవి కాదు.

---

1. సమాఖ్య పద్ధతి ఉండాల్సిన అవసరం ఏదీ లేకనూ పోవచ్చు చట్టబద్ధమైనటువంటి వికేంద్రీకృత వ్యవస్థలో నైనా. వనరుల విభజన, రాబడులనుండి సమర్పణ అనే సూత్రాన్ని వర్తింప చేయవచ్చు.

నిజానికి భారతదేశంలోని రాజ్యాంగ వ్యవస్థ, ఫెడరల్ పద్ధతి రాజ్యాంగ వ్యవస్థకు పూర్తిగా భిన్నమైనటువంటిది. ఈ వ్యవస్థ కేంద్రీకృతమైనట్టి రాజ్యాంగ వ్యవస్థ; ఇందులో రాష్ట్రాలదంటూ ఏమీ ఉండేది కాదు. రాష్ట్రాలదిగా కనిపించినదంతా, కేంద్రీయ వ్యవస్థ యొక్క ప్రాంతీయ విభాగం మాత్రమే. అందువల్ల రాష్ట్ర - కేంద్ర ప్రభుత్వాల మధ్య అమలు జరిగిన ఆర్థిక సంబంధాలను, వనరుల పంపకం, రాబడుల నుండి సమర్పించుకోవడంగా భావించడం పొరపాటు. రాష్ట్రాలకు తమ స్వంత వనరులనేవేవీ ఇందులో లేవు. చట్టప్రకారం స్వంత వనరులే లేని రాష్ట్రాలు వాటి రాబడులనుండి సమర్పణలు జరిపేవనడం అర్థరహితం. రాజ్యాంగ చట్టం ప్రకారం ఈ రకమైన భావనకు తావే లేదు.

క్రిందటి అధ్యాయంలో చర్చించిన సంకీర్ణమైన పరిమితులను అవగాహన చేసుకొన్నప్పుడు దాని ప్రభావం ఏ మాత్రం పడినా, అలాంటిది పడాలని ఆశించడం నిర్హేతుకం కాదుకనుక, ఆర్థిక వ్యవస్థ యొక్క వాస్తవిక తత్వాన్ని వివరించిన చర్చను గమనించినప్పుడు, ఇందులో విమర్శించిన అభిప్రాయాన్ని కలిగి ఉండటం సాధ్యమయ్యేదే కాదు. ఇన్ని పరిమితులున్నప్పటికీ, ఈ పరిమితులలో రాష్ట్రాలదంటూ ఏం మిగిలిందని ఆశ్చర్యం వ్యక్తం చెయ్యడానికి బదులు, ఆజ్ఞాని కుండే ఆత్మవిశ్వాసంతో ఈ పద్ధతిని స్వతంత్రపద్ధతి అని వాదించారంటే, రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థలను గురించిన వారి అధ్యయనంలో పరిమితులను అధ్యయనం చేయడాన్ని విస్మరించారని భావించవలసివస్తుంది. అలా కాకపోతే, ఆ సంపాతను పరిశీలించినప్పుడు, ఒక వేళ రాష్ట్రాలకు విడిగా ఆదాయాలూ, విడిగా అధికార యంత్రాంగం ఉండి ఉన్నట్లయితే, తమ కిష్టమైన ఆదాయాలను బదిలీ చేయగల అధికారం వారికుండేది; ఏ సర్వీసులకైనా తమ కిష్టం వచ్చినంత మొత్తాలను ఖర్చు చేసే అధికారం వారి కుండేది; తాము అనుసరించాలని నిర్ణయించుకున్న విధానానికి అనుగుణంగా తమతమ బడ్జెటు అంచనాలను రూపొందించుకునే అధికారం వారికుండేది; వారి అనువునూ అవసరాలనూ బట్టి అనుబంధ పద్దులను సర్దుబాటు చేసుకునే అధికారం వారికుండేది. అలాంటి అధికారాలు ఏనాడూ వారికిలేవు. 1870 తర్వాత కూడా, 1870 కన్నా ముందున్న మాదిరిగానే కేంద్ర ప్రభుత్వ అధికారం, ప్రతిష్ఠాప్రాభవాలు చెక్కు చెదరకుండా కొనసాగాయన్న అభిప్రాయాన్ని బలపరచడానికి రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థల అమలులో విధించిన పరిమితులకన్నా మించిన సాక్ష్యాధారాలు నిజానికి అవసరమే లేదు.

వనరుల పంపిణీ, రాబడుల నుంచి సమర్పణలు అనేది, భారత దేశంలో అమలైన కేంద్రం - రాష్ట్ర ఆర్థిక సంబంధాల వ్యవస్థకు అనువైన సిద్ధాంతం కానప్పుడు,చట్టం నిర్వచనాన్ని అనుసరించి దీనికి అనువైన సిద్ధాంతం మరేమిటి? వాస్తవాలను బట్టి, చట్టానికి అనుగుణంగానూ ఉభయ ప్రభుత్వాల ఆర్థిక సంబంధాలను నిర్వచించ డానికి అనువైన సిద్ధాంతం, "ఆదాయ వనరుల సమీకరణ - రాబడుల పంపకం"గా మనం వెంటనే వివరించవచ్చు.

కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు ఆదాయ వనరుల కేటాయింపును, ఆదాయాల వాటాలను సమర్పిస్తుంటే దాన్ని ఆదాయాల సమీకరణగా నిర్వచించడం భ్రమాజనకంగా కనిపించవచ్చు దీనికి సమాధానం ఏమంత కష్ట సాధ్యమైంది కాదు. రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థలో చట్టపరమైన విభజన లేదని ఇదివరకే స్పష్టమైంది. వాస్తవికంగా కూడా ఎటువంటి విభజనా లేదు. కేటాయించిన ఆదాయాలు గానీ, కేటాయించకుండా అట్టి పెట్టుకున్న ఆదాయాలుగానీ, అన్ని రకాల ఆదాయాలనూ కేంద్ర ప్రభుత్వ ట్రెజరీలలోనే జమచేయ వలసి ఉండేదని ఇది వరకే వివరించాం. అక్కడి నుంచి ఆమోదం పొందిన ప్రభుత్వ వ్యవహారాల నిమిత్తం జారీ అవుతూ ఉండేవి. ఆదాయాలన్నింటినీ ఒకే చోట నిలువ చెయవలసి వచ్చినప్పుడు రాష్ట్రాలకిచ్చినవి ఆదాయాలేనని భావించడం, ఊహలను ఇబ్బంది పెట్టడం తప్ప, సాధ్యమయ్యే భావనకాదు.[1] ఆదాయవనరుల నుంచి వచ్చిన రాబడులన్నింటినీ ఒకే చోట కలగాపులగంగా జమ చేయడం, రాష్ట్రాలకిచ్చినవి నిధుల మాత్రమేనని చెప్పడం సరైన అభిప్రాయం. కేటాయింపుల బడ్జెటు, "ఆదాయాల వాటాల కేటాయింపు బడ్జెటు" అని వ్యవహరించిన వాక్యాలన్నీ ఒక విధంగా చూస్తే అపార్థాలు కలిగించే వాక్యాలే. రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థకు సంబంధించిన అన్నీ దశలలోనూ రాష్ట్రాలకు ఇచ్చినవన్నీ, నిధులే. కేటాయింపుల దశలో నిధుల గ్రాంటు నిర్ధారిత మొత్తాలుగా ఉండేది. కేటాయింపు పద్ధతి వ్యవస్థను, ఆదాయాల వాటాల కేటాయింపు పద్ధతిగా మార్చినప్పుడు, మారినదల్లా, రాష్ట్రాలకు సరఫరా అయినది నిర్ధారిత మొత్తాలుకాక, కేటాయించిన, లేదా వాటాలు నిర్ణయించిన ఆదాయ వనరుల రాబడులలో వచ్చే మార్పులననుసరించి సరఫరా మొత్తాలు మారడం అన్నదే. ఏమైనప్పటికీ ఈ విధానం నిధుల సరఫరా విధానమే కాని మరేమి కాదు. రాష్ట్రప్రభుత్వాలు, తాము చేపట్టిన కర్తవ్యాల నిర్వహణ నిమిత్తం బాధ్యత వహించే ఖర్చులను భరించడానికి కేంద్రం రాష్ట్రాలకు ఈ నిధులను సరఫరా చేశాయని భావించడం కూడా సరైనది కాదు. నిజానికి, ప్రభుత్వ ధనాన్నంతటినీ, రాష్ట్రాల వాటాగా ఉన్నటువంటి దానితో సహా, స్వీకరించడం, పంపిణీ చేయడం బాధ్యత అంతా కేంద్ర ప్రభుత్వం గుప్పిట్లోనే ఉంటుండేది. వాస్తవాలకు అనుగుణంగా దీన్ని వివరించాలంటే - ఇలా వివరించాల్సి ఉంటుంది. రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థ అంటే కేంద్ర ప్రభుత్వం తమ ట్రెజరీ అకౌంట్లలో రాష్ట్రాల సర్వీసు అకౌంటు అని

1. ఈ సందర్భంగా స్థానిక పన్నుల వ్యవస్థను అధ్యయనం చేసిన రాయల్ కమిషను ముందు సాక్ష్యం చెపుతూ పార్లమెంటు సభ్యుడు కెప్టెన్ ప్రెటిమన్ చేసిన వ్యాఖ్యానాలను గమనించడం ఉపయుక్తంగా ఉంటుంది. ఆయనిలా అన్నారు: "ఏదైనా ఒక ప్రత్యేక కేంద్ర ఆదాయ వనరులనుంచి మీరు సమర్పణగా కొంత ఇచ్చారని భావించడం అసాధ్యమని నేను దృఢంగా భావిస్తున్నాను. ఒక కుంటలో ఒకడు ఒక బకెట్ నీళ్లు కుమ్మరించి వెళ్ళిపోయి, తిరిగి వచ్చి అందులో నుంచి ఒక బకెట్ నీళ్లు ముంచుకుని, తాను ముంచుకున్నవి ఆ నీళ్లేనని అనవచ్చు. పన్నులన్నీ ఇంపీరియల్ నిధికి జమ అవుతాయి. సమర్పణలు ఇంపీరియల్ నిధినుంచి జారీ అవుతాయి. అందువల్ల ఫలానా పన్ను నుంచి లభించిన ఫలానా రాబడిని ఇంత అని నిర్ణయించి, దాన్ని సమర్పించినట్లు మీరు చెప్పడం భ్రమాజనకం. (సాక్ష్యాధారాల మినిట్సు, సంపుటి. 1. 1898 లో సి. 8798 క్యు. 9873).

విడిగా ఒకఖాతా ప్రారంభించడం; ఆ ఖాతాలో జమ అయ్యే మొత్తాల కేటాయింపు, లెదా వాటా ఆదాయాల పద్ధతిని అనుసరించి మారుతూ ఉండటం. రాష్ట్ర ప్రభుత్వాలు ఆ ఖాతా నుంచే, ఆ మేరకు మాత్రమే తీసుకొని ఖర్చుచేసే అధికారం కలిగి ఉండటం అని అర్థం.

ఈ విధంగా ఆదాయ వనరులన్నీ కేంద్ర ప్రభుత్వం చేతుల్లో సమీకృతమై ఉంటాయి. ఈ వాస్తవాన్ని గమనించినప్పుడు తేలేదేమిటి? తమ ఆదాయాలనుంచి రాష్ట్రాలు సమర్పించడం కాక, కేంద్రమే పన్నుల ద్వారా తమకు లభించే ఆదాయాలనుండి, రాష్ట్రాలకు నిధులు పంచడం అవుతుంది. ఇందుకు భిన్నమైన పరిస్థితిలేనే లేదు. 1833 చట్టం ప్రకారం, శాంతి, వ్యవస్థ, ఉత్తమ ప్రభుత్వ స్థాపన లక్ష్యాల సాధనకై చేపట్టిన సర్వీసులకు సంబంధించిన ఆర్థిక బాధ్యత యావత్తూ కేంద్ర ప్రభుత్వానిదే నన్న వాస్తవాన్నిక్కడ గుర్తించాలి. వీటిల్లో కొన్ని సర్వీసులను కేంద్ర ప్రభుత్వం నేరుగా నిర్వహించగా, రష్యాను మినహాయించిన యూరోపు ఖండం అంతటి విస్తారమైన ఈ దేశాన్ని కేంద్రీకృత యంత్రాంగం ద్వారా నిర్వహించడం సాధ్యంకాని మరి కొన్ని సర్వీసుల నిర్వహణ బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వాలకు అప్పగించడం జరిగింది. ఈ పరిస్థితిలోని బలహీనమైన అంశం ఏమిటంటే, పరిపాలనాపరమైనటువంటిన్నీ, ఆర్థిక పరమైనటువంటిన్నీ అధికారం ఒక్క చేతిలో ఉండక పోవడం. ప్రతి ఆర్థిక సంవత్సరాంతాన, రాష్ట్ర ప్రభుత్వాలన్నీ తమ ఖర్చుల అంచనాలను, కేంద్ర ప్రభుత్వ ఆర్థిక శాఖకు సమర్పించేవారు. ఆడిగినంత నిధి సరఫరాను నిరాకరించే, పరిమితం చేసే లేదా మంజూరు చేసే అధికారం కేంద్ర ప్రభుత్వానిదే. ఈ అధికారాన్ని కేంద్ర ప్రభుత్వం తనకు సాధ్యమైనంత ఉత్తమంగా నిర్వహించేది. డబ్బు లభించడం విషయంలో ఎటువంటి విధీ, అధికారం లేని రాష్ట్ర ప్రభుత్వాలు అడగటమే అత్యధికంగా అడగడానికి అలవాట పడ్డాయి. కేంద్ర ప్రభుత్వానికి, రాష్ట్ర ప్రభుత్వ అవసరాలను తెలుసుకోవడం సాధ్యంకాక, అందుకు సంబంధించిన వివరాలను పొందలేక, ప్రతి సర్వీసుకోసం కావలసిన వాస్తవ మొత్తాలేమిటో నిర్ణయించుకోవడం కష్టసాధ్యమయ్యేది. మరీ విశ్వసించకపోతే, తన ప్రభుత్వం విఫలం అవుతుందేమో నన్న భయం వల్లా, తమకు సమర్పించిన అంచనాలను అధికంగా విశ్వసించడం వల్ల, రాష్ట్రాలు కోరే అధిక మొత్తాలను జారీ చేయడానికే లొంగి పోతుండేది. ఫలితంగా 1859లో బ్రహ్మాండమైన సంక్షోభం తలెత్తింది. ఈ ప్రమాదాన్ని నివారించుకోవడానికి కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థను ఆవిష్కరించింది. దాని ప్రకారం కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు నిధులను పంచడం, దానికి బదులుగా రాష్ట్ర ప్రభుత్వాలు కొన్ని సర్వీసులను కేంద్ర ప్రభుత్వం పక్షాన నిర్వహించడం, ఆ సర్వీసులను కేంద్రం ద్వారా తమకు పంపకం వల్ల లభించే విభిన్న మొత్తాల పరిధిలో నిర్వహించడం అనే పద్ధతి ప్రారంభమైంది.

ఆర్థిక సంబంధాల స్వభావం ఇలా ఉంటే, అసమానతలు అనే పునాదిపై రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థ పద్ధతిని విమర్శించడం పూర్తిగా అసంగతమైనది. సమానత్వ న్యాయప్రాతిపదికపై

ఈ పద్ధతి రూపొందాలంటే సమర్పణలు సామర్థ్యాన్ని బట్టి, పంపకాలు అవసరాలను బట్టి ఉండాలి. రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థాపద్ధతిని అసమానతల ప్రాతిపదికపై విమర్శించదలచుకుంటే, పంపకాలు న్యాయోచితంగా జరగడం లేదని రుజువు చేయవలసి ఉంటుంది. ఇందులో కూడా విభిన్న రాష్ట్రాలకు వాటివాటి జనాభాను బట్టి, విస్తీర్ణాన్ని బట్టి విభిన్న మొత్తాలు పంపిణీ జరగవలసి ఉంటుందని చూపించాలి. అయితే పంపకాలు ప్రాథమికంగా రాష్ట్రాల మధ్యకాక, కేంద్రం నిర్వహించినా, రాష్ట్రాలు నిర్వహించినా, ఆయా శాఖల మధ్యనే జరిగాయన్న విషయాన్ని గుర్తించుకో వలసి ఉంటుంది. ఈ దృష్ట్యా చూచినప్పుడు పంపకాలలో సమానత్వ ప్రాతి పదిక అనే భావన, గణనీయంగా మార్పుచెందుతుంది. విభిన్న పరిపాలక రాజకీయ వ్యవస్థల అధీనంలో అధికార పరిధి విస్తీర్ణం - పని చేసే విభిన్న శాఖల అవసరాలతో సమానంగా ఉండజాలదు. కేంద్ర ప్రభుత్వం అనుసరించిన పంపకాల పద్ధతి, విభిన్న రాష్ట్రాలకు వాటి వాటి అవసరాల మేరకు పంపిణీ చేయడంగా కాక, విభిన్న శాఖలకు వాటివాటి అవసరాల మేరకు పంపిణీ చేయడం పద్ధతిలో కొనసాగింది. అందువల్ల ఈ పద్ధతిలోని సమానత్వ ప్రాతిపదికను మరే ఇతర సూత్రాల ప్రకారం విమర్శించడం వృధా.

ఈ విధంగా నిర్వచించినప్పుడు రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థను, స్వభావరీత్యా, శాఖాపరమైన ఆర్థిక వ్యవస్థగా పేర్కొన వలసి ఉంటుంది. అంటే వికేంద్రీకృత ఆర్థిక వ్యవస్థ, లేదా ఫెడరల్ ఆర్థిక వ్యవస్థల సూత్రానికి పూర్తిగా భిన్నమైన పద్ధతి అన్నమాట. ఈ అభిప్రాయం, ఈ అంశానికి సంబంధించిన వాస్తవాల ద్వారా రుజువవుతున్న స్వభావాన్ని గమనించినప్పుడు సరైన అభిప్రాయానికి భిన్నమైనది కాదు. శాఖాపరమైన ఆర్థిక వ్యవస్థ పద్ధతి ననుసరించి, ప్రభుత్వానికి చెందిన ప్రతిశాఖకూ, నిర్ణీత మైన గ్రాంటు మొత్తాన్ని నిర్ధారించడం జరుగుతుంది. బడ్జెటులో నిర్ధారించిన ఈ గ్రాంటు మొత్తం మేరకు ఆయా శాఖలు, ట్రెజరీ నుంచి తమకు కావలసిన మొత్తాలను పొందుతూ ఉంటాయి. సరిగ్గా ఇదే పద్ధతిలో రాష్ట్రప్రభుత్వాలకు, తాను నిర్వహించే శాఖల ప్రాతిపదిక మీద కొంత నిర్ణీత గ్రాంటు మొత్తాలను సమకూర్చారు. ఆ గ్రాంటు మొత్తం పరిధిలోనే తమ ఖర్చుల నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్ర ప్రభుత్వ ట్రెజరీ నుంచి డబ్బు తీసుకుంటూ ఉండేవి. రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థ అని పేర్కొనప్పటికీ, స్థాయిని బట్టి ఇందులో రాష్ట్రాలది అంటూ ఏమీ ఉండేది కాదు. ఆదాయాలు, సర్వీసులు, సివిల్ సర్వీసు యంత్రాంగం అంతా, రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థను అవిష్కరించిన 1870 తర్వాత కూడా, రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థ అనేది ఏదీ లేని 1870 కి పూర్వపు కాలం మాదిరిగానే యథాతథంగా కొనసాగాయి. అందువల్ల, రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థ అనేది, పన్నులు వేసే స్వేచ్ఛ, ఖర్చులు పెట్టే స్వేచ్ఛ ఉండే స్వతంత్ర ఆర్థిక వ్యవస్థ మాదిరిగాకాక, కేవలం లెక్కలకు సంబంధించిన పద్ధతిగా, భారత ప్రభుత్వం వారి ఖచ్చితమైన నియంత్రణ క్రింద సాగిన ఆదాయ, వ్యయాల లెక్కల నిర్వహణ పద్ధతి గానే ఉండేదని వ్యాఖ్యానించడం అతి వ్యాఖ్యానం ఏ మాత్రం కాదు.

అంటే రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థ పద్ధతిని ఆవిష్కరించిన తర్వాత కూడా కేంద్ర - రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఆర్థిక సంబంధాలలో ఎటువంటి మార్పులూ జరగలేదని అర్థం. ఆదాయవనరుల సమీకరణ, రాబడుల పంపిణీ అనే సంబంధాలు, 1833 నుంచీ అమలులో ఉన్నట్టివే - కొత్తవేమీ కాదు. అప్పుడు నెలకొల్పిన ఇంపీరియల్ ఆర్థిక వ్యవస్థ యొక్క అనుబంధవ్యవస్థే ఇది. సంబంధాలలో ఎటువంటి మార్పూ జరగనందువల్లనే రాష్ట్ర ప్రభుత్వాలు, రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థలు అమలు జరిగిన కాలంలో కూడా స్వతంత్ర రాష్ట్రాలుగా, సర్వస్వతంత్ర ప్రతిపత్తితో వ్యవహరించక, కేంద్ర ప్రభుత్వ విభిన్న విభాగాల స్థాయిలోనే కొనసాగాయి. ఇటువంటి తీర్పులు, కొంత వరకు భయానకమైన నిర్ణయాలుగా భావించడానికి ఆస్కారం ఉన్నది. అయితే, బ్రిటిష్ ఇండియాలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్యన సాగిన చట్టపరమైన సంబంధాల దృష్ట్యా ఇది వాస్తవమనడంలో నూ మరేవిధమైన తీర్పు రావడానికి అవకాశం లేదనడంలోనూ ఎలాంటి సందేహమూ లేదు. అయినప్పుడు, రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థలు కేవలం లెక్కలు రాయడం విషయంలోనే మార్పులు చేయడమై నట్లైతే, రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థలను ఆవిష్కరించిన అనంతరం ఇంపీరియల్ పద్ధతి ఆర్థిక యంత్రాంగంలో ఎటువంటి మార్పులూ సంభవించనే లేదా? రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థ పద్ధతిని ఆవిష్కరించిన తర్వాత, ఇంపీరియల్ పద్ధతి ఆర్థిక యంత్రాంగంలో ఎవన్నా మార్పులు సంభవించాయనే అంశాన్ని నిరాకరించడంగానీ, లేదా దాన్ని ఆవిష్కరించిన అనంతరం మౌలికమైన మార్పులేమైనా సంభవించాయని తీర్మానించడం గానీ వృధా ప్రయాస. రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థ పద్ధతిని ఆవిష్కరించిన అనంతరం ఈ దిగువ వివరించిన రెండుమార్పులు సంభవించాయనడం న్యాయంగా ఉంటుంది:- చెప్పుకోదగిన ప్రధాన మార్పులు.

(1) 1870 కి పూర్వం అన్ని సర్వీసులకు సంబంధించి, ఆర్థిక సంవత్సరాంతంలో మిగిలిన నిధులు కేంద్ర ప్రభుత్వానికి జమ పడేవి. 1870 తర్వాత రాష్ట్ర ప్రభుత్వాల నిర్వహణలో ఉండిన అన్ని సర్వీసుల విషయంలోనూ, ఆర్థిక సంవత్సరాంతాన మిగిలి పోయిన నిధులు, ఆయా రాష్ట్రాల ఖాతాలకే జమ అవుతూవుండి, ముందు సంవత్సరంలో ఆ రాష్ట్రపు నిధిగా వాడుక కావడానికి ఉపయోగపడేవి.

(2) 1870 కి ముందు అన్ని సర్వీసులకు సంబంధించిన బడ్జెటు అంచనాలను కేంద్ర ప్రభుత్వం ఆమోదించేది. సంవత్సరంలో మంజూరైన విభిన్న గ్రాంటు మొత్తాల నుండి పరస్పరం సర్దుబాటు చేసుకునే అధికారం రాష్ట్రప్రభుత్వాలకు ఉండేది కాదు. అత్యవసరమని భావించినపుడు, ఇందు నిమిత్తం, ముందుగానే కేంద్ర ప్రభుత్వంనుంచి ఆమోదం పొందవలసి వచ్చేది. 1870 తర్వాత రాష్ట్రప్రభుత్వాలు, తమ నిర్వహణక్రింద ఉన్నటువంటి వివిధ సర్వీసులకూ, శాఖలకూ, తమ కిష్టం వచ్చిన విధంగా ఖర్చు చేయడానికీ, ఇంపీరియల్ ట్రెజరీలో తమ వంతుకు కేటాయించి, తమతమ ఖాతాలలో జమ ఉన్న మొత్తాల పరిధికి మించకుండా

ఖర్చు పెట్టుకోవడానికి అత్యధిక స్వేచ్ఛను రాష్ట్రాలకు ప్రదానం చేయడం జరిగింది.[1] అయితే తమకు అప్పగించిన సర్వీసులనన్నింటినీ సమర్థవంతమైన పరిపాలనా సామర్థ్యంతో నిర్వహించాలన్న నియమం ఉండేది. అదేవిధంగా 1870 తర్వాత, రాష్ట్రాలకు ఇదివరకెప్పుడూ లేని విధంగా, కేంద్ర ప్రభుత్వంనుంచి ముందుగా అనుమతి పొందకుండానే, తను కేటాయించిన విభిన్న గ్రాంట్లను స్వతంత్రించి సర్దుబాట్లు చేసుకొనే అధికారం కూడా రాష్ట్రప్రభుత్వాలకు లభించింది. అయితే ఆ సంవత్సరపు బడ్జెటు అంచనాలలో పేర్కొన్న మొత్తాలకు మించి, వారి మొత్తం ఖర్చు మించకూడదనే నియమం మాత్రమే ఒక షరతుగా ఉండేది.

కేంద్రప్రభుత్వానికీ, రాష్ట్ర ప్రభుత్వాలకూ మధ్యగల ఆర్థిక సంబంధాలను హిందూ సంయుక్త కుటుంబంతోనూ, అందులోని పితాధికారంతానూ పోల్చవచ్చు. 1870 కి ముందు ఈ రెండింటి మధ్య సామ్యాలు అక్షరాలా సమంగా ఉండేవి. హిందువుల కుటుంబ ఆస్తి మాదిరిగానే భారతదేశంలోని అన్నిరకాల ఆదాయాలనూ, కేంద్ర - రాష్ట్ర ప్రభుత్వాల అధీనంలో ఉన్న శాఖలన్నీ సంయుక్తంగా అనుభవించేవి. అందులో ఏ విభాగనికైనా కూడా అనుభవానికి సంబంధించి - హద్దు పద్దులంటూ ఉండేవి కాదు. 1870 తర్వాత జరిగిన మార్పుల్లా, ప్రారంభవిరమణ, వాటివాటి అవసరాలను బట్టి పరిమితులనూ, హద్దులనూ నిర్ణయించి వాటాలుగా నిర్ధారించడం మాత్రమే. కుటుంబ పెద్ద, ప్రతి కుటుంబ సభ్యుని పేర వేర్వేరు ఖాతాలు ప్రారంభించి నప్పటికీ, సంయుక్త కుటుంబ వ్యవస్థ పద్ధతే పూర్తిగా కొనసాగింది. తన పద్దుకు జమపడిఉన్న మొత్తం కన్నా ఏ సభ్యుడూ అధికంగా వాడుకొనకుండా, కేంద్ర ప్రభుత్వం అనే కుటుంబ పెద్ద జాగ్రత్తపడేవాడు.

ఇటువంటి ఫలితాల కోసం ప్రయత్నించడం ఎంత వరకు సార్థకం? రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థల ఆవిష్కారం వలన సంభవించిన ఫలితాలకు సంబంధించినంత వరకు విభిన్న

1. తమకు కేటాయించిన విభిన్న సర్వీసుల మధ్య గ్రాంట్లను అవి గణనీయంగా మార్చగలిగేవా? అనేది సందేహాస్పదమే. 1874, డిసెంబరు 10వ తేదీనాటి తన డిస్పాచ్ నెం. 30లో రెవిన్యూ శాఖ, మద్రాసు గవర్నమెంటుకు చెందిన లార్డ్ హోబార్డు రాష్ట్రాల నిధినుంచి రోడ్ల నిర్మాణానికిచ్చిన గ్రాంటును, విద్యారంగానికి వినియోగించే విధంగా మార్చాలన్న ప్రతిపాదనపై, సెక్రటరీ ఆఫ్ స్టేట్స్ ఇలా రాశారు "ఆదాయాలను రాష్ట్రాలు నిర్వహించడం అనే పద్ధతిని నియంత్రించే సూత్రాలతో దీన్ని నేను సమన్వయ పరచుకోలేకుండా ఉన్నాను. పద్ధతిని ప్రారంభించినపుడు, విభిన్న పద్దులకున్న నిష్పత్తిశాశ్వతంగా కొనసాగాలని కూడా నేను అభిప్రాయపడటం లేదు. ఈ శాఖలన్నింటినీ సమర్థవంతంగానూ, చిత్తశుద్ధితోనూ నిర్వహించాలన్నది ఖచ్చితంగా పాటించడం దీని లక్ష్యమనే శ్రీ సిమ్ అభిప్రాయంతో నేను ఏకీభవిస్తున్నాను. అందులో ఏ ఒక్కదాన్నికూడా మరొక దానికి పూర్తిగా బలిచేయరాదన్నది కూడా ఇందులో గమనించవలసి ఉంటుంది. నూతన ఆర్థిక ఏర్పాట్లను అప్పుడున్న విభిన్న భారతీయ ప్రభుత్వాలూ, ఆంతరంగిక ప్రభుత్వమూ సమగ్రంగా చర్చించిన తర్వాతనే రూపొందించడం జరిగింది. ఆ చర్చల సందర్భంగా, భారతదేశంలోని ఏదో ఒక భాగంలో కొత్తరోడ్ల నిర్మాణాన్ని పూర్తిగా ఆపివేయవలసిన పరిస్థితి ఈ మార్పుల వల్ల ఉత్పన్నం కావచ్చునని ఊహించినట్లు కనిపించదు. అటువంటి పరిస్థితి రాగలదని ఊహించి ఉండినట్లయితే, ఈ మార్పులు బహుశా అమలులోనికి వచ్చి ఉండేవికావు."

మైన అభిప్రాయాలు వ్యక్తమైనాయి. 1870 లో ఈ పద్ధతిని ప్రవేశపెట్టడానికి దారితీసిన, అంతకు ముందటి పరిస్థితులతో పోల్చి మనం ఫలితాలను అంచనా వేసినట్లయితే, నిజానికి అలాగే అంచనా వేయవలసి ఉంటుంది, దీని ద్వారా ఆశించిన ఫలితాలేవీ ఒనగూరలేదని నిరాశపడవలసిన అవసరం ఏదీకానరాదు. రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థ యొక్క స్వభావాన్ని అపార్థం చేసుకొని, దాన్ని ప్రారంభించిన వారి ఉద్దేశాలకు భిన్నమైన లక్ష్యాలను దానికి ఆపాదించిన అంచనాలు వేసే విమర్శకులు మాత్రం నిరాశ కలిగే నిర్ణయాలకు వస్తారు. ఈ అపార్థాలను అధిగమించి, 1870 లో రాష్ట్రాలు కాంక్షించిందల్లా స్వేచ్ఛఅనీ, కేంద్రం కాక్షించిందల్లా సుస్థిరత అనేదాన్ని విస్మరించక పోయినట్లయితే, ఇంపీరియలిజానికి - ఫెడరలిజానికీ మధ్య రాజీగా రూపొందిన ఈ పద్ధతి పూర్తిగా విఫలమైనదని నిరాశ పడవలసిన అవసరమేమీ కనిపించదు. రాష్ట్రాలు ఏ మేరకు స్వేచ్ఛను సంపాదించగలిగాయో అంచనా వేయడానికి 1870 కి ముందు బెంగాల్ గవర్నరు -

"ప్రభుత్వ ఉద్యోగుల అలవెన్సులను సవరించే అధికారాన్ని గానీ..., ఒక నూతన పాఠశాలను నెలకొల్పే అధికారాన్ని గానీ, ఒక దారోగాకు (వాచ్‌మన్‌కు) ఒక్కరూపాయి జీతం పెంచే అధికారాన్ని గానీ"[1] కలిగి ఉండేవాడు కాదన్న వాస్తవాన్ని గమనిస్తే తేటతెల్లమవుతుంది. అలాగే బొంబాయి గవర్నరుకు, భారత కౌన్సిల్ ఆమోదం పొందకుండా దేన్నీ సమీక్షించే వీలుండేదికాదు[2], అలాగే, 1970కి ముందు రాష్ట్రాలు సమర్పించే కోర్కెలు ఏదో ఒక విభాగానికి చెత్తబుట్టను కొనుక్కోవడానికి దగ్గర నుంచి, ప్రజలకు విద్యావకాశాలను కల్పించేందుకు దాకా తట్టుకోవడానికి, తనకున్న పరిమిత వనరులతో సర్దుబాటు చెయ్యడానికి కేంద్రం పడిన ఇబ్బందులను తలచుకొన్నప్పుడు, నూతన పద్ధతి వల్ల చాలా వరకు సాధించిన సుస్థిరత ప్రాధాన్యతను కూడా తగ్గించడానికి వీలులేదు. తమ కోర్కెలలో అతి చిన్నకోర్కెను సాధించుకోవడానికి కూడా కేంద్రం మీద ఆధారపడవలసి వచ్చినందు వల్ల సంభవించే జాప్యాలనుంచి అతి చిన్న కోర్కెల వాస్తవావాస్తవాలను పరీక్షించి, మంజూరు చేయడమో, నిరాకరించడమో చేయవలసిన ఇబ్బందికర పరిస్థితి నుంచి కేంద్ర ప్రభుత్వానికి విముక్తి లభించింది. ఈ పద్ధతి రాష్ట్రాలకు స్వేచ్ఛనూ, కేంద్రానికి సుస్థిరతనూ ప్రసాదించడమే కాక, ఇంపీరియల్ పద్ధతిలో కీలకంగా పరిణమించిన బాధ్యతారాహిత్యం, వృధావ్యయం స్థానంలో పొదుపూ రాష్ట్ర ప్రభుత్వాల నిధుల పైన పరిమితులు విధించినందువల్ల, కేంద్ర ప్రభుత్వం తమ మీద పరిమితులు విధించుకోవలసిన అవసరం లేకుండా పోయింది. రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థను విమర్శించే వారిని ఈ ఫలితాలు సంతృప్తి పరచని మాట నిజమే. ఇతరత్రా, ఈ పద్ధతి నుంచి ఆశించినవి అధికం కావడం వల్లనే వారికా అసంతృప్తి కలిగింది. అయితే వ్యవస్థాపరంగా రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థ పద్ధతి స్వతంత్ర పద్ధతి అయితే

1. కలకత్తా రివ్యూ - సంపుటి 3, పుట. 169
2. ఈస్టిండియా కంపెనీ వ్యవహారాలను సమీక్షించిన కమిటి నివేదిక, 1852, సంపుటి 10.

తప్ప వారు పెట్టుకున్న ఆశలు వాస్తవరూపం ధరించజాలవు కద! రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థ పద్ధతి, ఇంపీరియల్ ఆర్థిక వ్యవస్థలో విడదీయరాని అంతర్భాగమైనంతవరకు, లభించిన ఫలితాలకు మించిన ఫలితాలు దాని నుంచి రాజాలవు. లభించిన ఫలితాలు ఏ విధంగా చూసినా స్వల్పమైన వేమీ కాదు.

రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థ స్వభావాన్ని మార్చడం సాధ్యంకాకపోయినప్పటికీ, కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థలపై విధించిన అనేక పరిమితులను సడలించడం ద్వారా, తన స్వీయ బాధ్యతల నిర్వహణకు భంగం కలుగు కుండానే, ఈ వ్యవస్థ పరిధిని మరింత విస్తరించడం సాధ్యమై ఉండేదా కాదా అన్న ప్రశ్న ఇంకా మిగిలే ఉన్నది. ఈ విషయాన్ని తర్వాతి అధ్యాయంలో పరిశీలిద్దాం.

□□

# అధ్యాయం IX

# రాష్ట్రాల ఆర్థిక లావాదేవీలు - పరిధి, విస్తరణ

న్యాయ సమ్మతంగా లేదన్న ఫిర్యాదులకు తావు ఇచ్చే విధంగా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ తయారైంది. ఆర్థిక సర్దుబాట్లను పునఃపరిశీలించి, పరిష్కరించే ప్రతిసారీ కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాల నిర్వహణకు ఇచ్చిన పెరిగిన ఆదాయాలను కేంద్ర ఖజానా అవసరాల పేరుతో తన స్వంత ప్రయోజనానికి ఉపయోగించడమో, లేదా తమ స్వంత వనరులను అభివృద్ధి పరుచుకోవడానికి ఆసక్తి చూపని రాష్ట్రాల ప్రయోజనాల నిమిత్తమనే సాకుతోను వాటిని కేంద్ర ప్రభుత్వమే ఉపయోగించు కుంటుందన్న అభియోగం ఉంది. రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థ ఏర్పడిన తొలి దశలో ఈ అభియోగం చాలా వరకూ వాస్తవమే.

నిధుల సంరక్షకురాలిగా కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాల పరం చేసిన సర్వీసులకంటే కేంద్ర సర్వీసులకే అధిక ప్రాధాన్యమివ్వడం తరచుగా జరుగుతుండేది. రాష్ట్రాల విత్త వ్యవస్థను ఏర్పరచిన తొలి దశలో ప్రచలితంగా ఉన్న భావమేమంటే[1] అంతకు మునుపు ముగిసిన విత్త ఏర్పాట్ల పరిష్కారంలో రాష్ట్రాలకు కేటాయించిన ఆదాయాలను ఇక ముందుకూడా రాష్ట్ర ప్రభుత్వ ఆధీనంలోని అంశాలకు ఎంతవరకు కేటాయించి, ఉపయుక్తంగా ఖర్చు చేయాలన్నదిగా కాకుండా, ప్రస్తుత పరిష్కారంలో తన అవసరాలు తీర్చుకోగా రాష్ట్ర ప్రభుత్వ పాలనా అవసరాలకు ఖర్చు చేయడానికి సాధారణ ఆదాయాలనుండి ఏ మేరకు ఇవ్వగలమన్నదే ప్రచలితమైన భావంగా ఉండేది. ఆ కాలపు ఆర్థిక గడ్డుపరిస్థితిని బట్టి భారత ప్రభుత్వం అనుసరించిన ఈ ధోరణి సమర్థనీయంగానే ఉంది. అయితే తరువాత కాలంలో, ఆర్థిక పరిస్థితి మారి వెసులు బాటు కలగడంతో "తీవ్ర అత్యవసర పరిస్థితులు ఏర్పడిన తరుణంలో మినహా మిగిలిన సమయాలలో కేంద్ర - రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఆదాయాల పంపిణీ అనేది కేంద్ర ప్రభుత్వ అవసరాలను బట్టి కాకుండా, తన పాలనలో ఉండే సర్వీసులపై ఖర్చు చేయడానికి రాష్ట్రం చేసే సముచితమైన పరివ్యయ అభ్యర్థనను బట్టి జరిగేది. ఆదాయాల విభజనకు సంబంధించి ఒక పరిష్కారానికి రావడానికి తొలి అడుగుగా రాష్ట్రావసరాలను అంచనా వేసి, వాటికి తగ్గట్టుగా ఆదాయాన్ని కేటాయించేవారు. అలా కేటాయించగా మిగిలిన రాష్ట్రాదాయం మాత్రమే కేంద్ర ఖజానాకు చేరేది"[2]

దీంతో కేంద్ర - రాష్ట్ర ప్రభుత్వాల అవసరాల మధ్య పోటీ ఏర్పడింది. వాటిలో దేనికి ప్రాధాన్యత ఇవ్వాలనే అంశంపైకి దృష్టి మరలింది. దాంతో నిధుల పంపిణీ

1. ఆర్థిక శాఖ తీర్మానం నెం. 458, జనవరి 28, 1881.
2. ఆర్థిక శాఖ తీర్మానం. నెం. 27 మే 18, 1912.

సక్రమంగా సాగడం లేదన్న ఫిర్యాదులకు తెరపడింది. సర్దుబాట్ల పరిష్కారాలు శాశ్వతమని ప్రకటించడంతో ప్రతికూల పునఃపరిశీలన గురించి ఉన్న భయాలు తొలగి పోయాయి. అయితే రాష్ట్రాల విత్త వ్యవస్థకు సంబంధించి ఉన్న మరొక ఆక్షేపణ మాత్రం అట్లాగే ఉంది. అదేమిటంటే, రాష్ట్ర విత్త వ్యవస్థపై విధించిన పరిమితులు రాష్ట్రాల కార్యకలాపాల పరిధికి కేటాయించిన రంగానికి మాత్రమే పరిమితం చేసినందువల్ల ఆ ప్రభుత్వాల ప్రాధాన్యం నగణ్యమైనదనే ఆక్షేపణ మాత్రం అలాగే ఉంది.

రాష్ట్రాలలో విత్త వ్యవస్థను ప్రవేశ పెట్టే ముందు కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు ఇలా చెప్పింది. "మీకు మేం ఇవ్వగలిగింది తీసుకోండి. మిగిలిన దానిని, పన్నులు విధించుకునే కొన్ని అధికారాలను తీసుకొని మీకు మీరే సమకూర్చుకోండి.... ఎందుకంటే కొన్ని అంశాలకు సంబంధించిన వ్యవహారాలను కేంద్ర పన్నుల ద్వారా కంటే స్థానిక ప్రభుత్వ పన్నుల ద్వారానే మెరుగ్గా నిర్వహించవీలవుతుంది". ఈ అవగాహనతోనే రాష్ట్రాలలో విత్త వ్యవస్థను ప్రవేశ పెట్టినట్లయితే పన్ను విధించడానికి రాష్ట్రాలను ఎందుకు అనుమతించడంలేదు అనేదానికి కారణం అగుపించడం లేదు. కొన్ని వనరులను రాష్ట్రాలకు దఖలు పరిచినప్పుడు వాటిని స్థానిక ప్రయోజనార్థం ఉపయోగించుకునేందుకు రుణాలను తీసుకోవడానికి రాష్ట్రాలను అనుమతించక పోవడంలో అర్థం లేదు. ఈ ఆంక్ష ప్రత్యేకించి ఆగ్రహానికి గురైంది. ఎందుకంటే, భారతదేశంలో అట్టడుగు స్థాయిలో ఉన్న స్థానిక ప్రభుత్వం సయితం తన పరిధిలోని అభివృద్ధిని సాధించడానికి రుణాలను తీసుకునే అధికారాన్ని కలిగి ఉన్నప్పుడు, రాష్ట్ర ప్రభుత్వంవంటి అతి ముఖ్యమైన రాజ్య వ్యవస్థ అటువంటి బాధ్యతను వహించే అర్హత లేనిదా? అన్న అభిప్రాయం ఈ ఆంక్షపై ఆగ్రహానికి కారణమైంది. వాస్తవానికి ఇది చాలా తీవ్రమైన కరకు ఆంక్ష. ఎందుకంటే ఈ ఆంక్ష ప్రకారం తన క్రింద ఉండే స్థానిక సంస్థలు తీసుకునే రుణాలకు కేంద్ర ప్రభుత్వానికి వనరులను హామీగా ఉంచేందుకు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆమోదించారుకాని, తన కోసం తన వనరులను కుదవ పెట్టే సౌకర్యం రాష్ట్రానికి ఇవ్వలేదు.!

నిబ్బంది, వ్యవస్థాపక విషయంలో రాష్ట్ర ప్రభుత్వాల వ్యయ అధికారాలపై విధించిన పరిమితులు ఏ విధంగా సమర్థనీయం? కొన్ని సర్వీసుల పాలనా వ్యవహారాలను రాష్ట్ర ప్రభుత్వాలకు అప్పగించినట్లయితే, కొత్తనియామకాలు చేయటానికి, లేదా పాత నియామకాలను రద్దు చేయటానికి, లేదా వాటి శాఖల యంత్రాంగాలను పునఃపరిశీలించే విషయంలో వాటిపై హద్దులు ఏర్పరచడమెందుకు? రాష్ట్ర విత్త వ్యవస్థ క్రింద తాము నిర్వహిస్తున్న సర్వీసులకు రాష్ట్రాలదే బాధ్యత అయినప్పుడు, ఆ సర్వీసును నిర్వహించే ఏజెన్సీలలో అవసరమైన మార్పులు చేసే అధికారాల్ని రాష్ట్రాలకిచ్చి వాటిని ఎందుకు విశ్వసించకూడదు?

అంతేకాకుండా, రాష్ట్ర బడ్జెట్లను రూపొందించే అమలు పరచడంపై విధించిన పరిమితులు ఎంతవరకు సమంజసం? ఒకప్పుడు మొత్తం భారత దేశానికి రూపొందించే

కేంద్ర బడ్జెట్ నుండి ప్రతి రాష్ట్రానికి ప్రత్యేకంగా బడ్జెట్‌ను రూపొందించేట్లయితే, రాష్ట్రాలు తమ బడ్జెట్లను భారత ప్రభుత్వానికి సమర్పించాల్సిన అవసరం ఏమిటి? కేవలం సమాచారాన్ని అందచేయడానికే ఈ పద్ధతిని ప్రవేశపెట్టినట్లయితే, ఇది అంత ప్రాధాన్యంలేని స్వభావం కలిగి ఉందని చెప్పవచ్చు కేవలం సమాచారం కొసమే ఈ పద్ధతి ఉన్నట్లయితే భారత ప్రభుత్వం రాష్ట్రాల అంచనాలను సవరించి, తాను నిర్ణయించిన గ్రాంట్ల వరకే పరిమితమై ఉండాలని నిర్దేశించడం ఎందుకు? రాష్ట్ర ప్రభుత్వాలకు విధానాలను నిర్దేశించడానికి రాష్ట్రబడ్జెట్లను పరిశీలించడమనేది ఒక ముసుగు కాదా? రాష్ట్రాలకు విధానాలను నిర్దేశించడానికే దీనిని ఉద్దేశించినట్లయితే, శాశ్వత పరిష్కారాలు, రాష్ట్ర విత్త వ్యవస్థను అభివృద్ధి పరచడంలో ప్రాథమిక లక్ష్యమైన స్వేచ్ఛ, చొరవ విషయంలో రాష్ట్రాలకు మిగిలిన పరిధి ఏమిటి? తన వద్ద చాలినంత ధనం ఉన్నప్పటికీ అంచనాలకు మించిన వ్యయాన్ని చేయటానికి అనుబంధ గ్రాంటు కోసం రాష్ట్ర ప్రభుత్వం భారత ప్రభుత్వ సన్నిధికి రావాల్సిన అవసరం ఏమిటి?.

ఈ పరిమితులన్నీ రాష్ట్ర విత్త వ్యవస్థ పరిధిని కుదించి వేశాయి. రాష్ట్ర ప్రభుత్వాలకు బంధాలు వేశాయి. ఈ పరిమితులను విధించడానికి గల కారణాలను వివరించేందుకు భారత ప్రభుత్వం పుష్కలమైన సాకులతో సిద్ధంగానే ఉంది.[1]

రెవిన్యూ ఆంక్షల విషయంలో భారత దేశపు ఆదాయాలన్నీ రాజ్యాంగ బద్ధంగా తనకు సంక్రమించిన హక్కు అనీ, వాటి సక్రమ పంపిణీకి తాను భారత సెక్రటరీ ఆఫ్ స్టేట్స్‌కు పార్లమెంటుకు బాధ్యత వహించాల్సి ఉంటుందని కేంద్ర ప్రభుత్వం వాదించింది.

అందువల్ల, రాష్ట్రాలకు కేటాయించిన వనరులు అన్యాక్రాంతం కాకుండా లేదా అనధికార గ్రాంట్ల పై ఖర్చు కాకుండా లేదా అనుమతించని సేవలపై ఖర్చు కాకుండా భారత ప్రభుత్వం చూడాల్సి రావడం సమంజసమే. అంతే కాకుండా అన్ని సేవలకు బాధ్యత వహించే ప్రభుత్వంగా భారత ప్రభుత్వం పన్నులు విధించే అధికారాలను లేదా రుణాలను తీసుకునే అధికారాలను విభజించడం ద్వారా వనరులను నిర్వహించడంలో తన స్థానాన్ని బలహీన పరచుకోజాలదు. పన్నులు విధించే పరిధి భారత దేశంలో చాలా పరిమితమైంది. అందువల్ల ప్రభుత్వాలు పోటీపడి విచక్షణారహితంగా పన్నులు విధిస్తే కేంద్ర పన్నులకు అదనంగా పన్నులు చేరి అసంతృప్తికి దారి తీయడం లేదా కేంద్ర పన్నుల పరిధి తరిగిపోవడం జరుగుతుందని కేంద్ర ప్రభుత్వం భయపడింది.[2] అఖిల భారత ఆదాయాలు అఖిలభారత అవసరాలకే ఉపయోగించాలనే సిద్ధాంతానికి సహజమైన

1. వికేంద్రీకరణపై రాయల్ కమిషన్ ఎదుట జె.ఎస్.మెస్సిన్ ఇచ్చిన సాక్ష్యం. మినట్స్ ఆఫ్ ఎవిడెన్స్. వాల్యూమ్ X, క్యూ. 44807-45336.

2. 1870-1879 మధ్యకాలంలో స్థానికంగా పన్నులు విధించే స్వేచ్ఛాధికారాలు రాష్ట్రాలకుండినప్పుడు అదివరకే అధిక పన్నుల భారం వహిస్తున్న భూములపైనే మరిన్ని పన్నులు విధించడానికి అన్ని రాష్ట్రాలూ పూనుకున్నాయి.

అనుబంధంగానే అప్పుతీసుకునే అధికారాలన్నీ తన చేతిలోనే కేంద్రీకృతం అయి ఉండాలని భారత ప్రభుత్వం వాదించింది. అందువల్ల తన ఆదాయాలను రాష్ట్ర ప్రభుత్వం తన అవసరాలకు కుదువ పెట్టుకోవడానికి భారత ప్రభుత్వం అనుమతించ జాలలేదు. దీనితో పాటుగా భారత ప్రభుత్వానికి మరొక భయం కూడా ఉంది. అప్పు చేసే అధికార స్వేచ్ఛను రాష్ట్రాలకు కనుక ఇచ్చినట్లయితే ఆదాయాలను ముందుగా కుదువపెట్టాలనే తహతహ బాగా బలంగా ఉండే అవకాశం ఉంది.[1] "గత ప్రభుత్వం తన కొన్ని ఆడంబరపు కోర్కెలను తీర్చుకోవటానికి, అనుత్పాదక పథకాలను చేపట్టినట్లయితే భవిష్యత్ ప్రభుత్వాలు నిధుల కొరతతో బాధపడాల్సి ఉంటుంది."

అంతే కాకుండా భారత దేశపన్నుల సామర్థ్యం మాదిరిగానే దేశ రుణ మార్కెట్ కూడా చాలా పరిమితమైంది. అందువల్ల "కరువు వల్ల నీటి వనరులు పరిమితమైనప్పుడు, అనేక బక్కెట్లను ఒకేసారి బావిలోకి ముంచుతున్నప్పుడు బావి యజమాని నీటిని తోడే అధికారాన్ని తన చేతుల్లోనే పెట్టుకుని నియంత్రణ చేయక తప్పదు."[2]

ఇక సిబ్బంది, ప్రతిష్టాపనకు సంబంధించిన వ్యయాధికారాల పైగల నిర్దిష్టమైన పరిమితుల గురించి భారత ప్రభుత్వం చెపుతున్న కారణమేమంటే ఏక సారూప్యత, పొదుపులకు ఆ పరిమితులు అవసరమైనాయని సమర్థించుకుంటోంది. వాస్తవంగా పాలనా పనిని నిర్వహించే ప్రభుత్వ ఉద్యోగుల వేతనాలను క్రమబద్ధం చేసే స్వేచ్ఛ ప్రతి రాష్ట్రానికి ఇచ్చినట్లయితే అది సమానమైన పనికి అసమాన వేతనం అన్న ఫలితానికి దారితీయవచ్చు. అటువంటి పరిచయం ప్రభుత్వ ఉద్యోగులలో అసంతృప్తి కలిగించవచ్చు. ఉత్తమ పాలనను అందించాలనే ప్రయోజనం దృష్ట్యా అటువంటి అసంతృప్తిని నిరోధించడం అభిలషణీయం. విభాగాలను పునఃసమీక్షించే పూర్తి స్వేచ్ఛను రాష్ట్రాలకు ఇచ్చినట్లయితే, అది రాష్ట్రాల ఆవర్తక వ్యయానికి అధిక చేర్పులు చేయవచ్చు. పర్యవసానంగా, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు విత్త పరిస్థితి ప్రమాదంలో పడవచ్చు. చివరకు రాష్ట్ర ప్రభుత్వాల నిర్వహణకు భారతప్రభుత్వమే బాధ్యత వహించాల్సి వస్తుంది గద!

రాష్ట్ర బడ్జెట్ల రూపకల్పన, అమలు విషయంలో నియంత్రణకు కారణం కేవలం నియంత్రించాలనే కోరికతో కూడిన అనభిలషణీయమైన విధానం[3] కాదని భారత ప్రభుత్వం వాదించింది. భారత ప్రభుత్వ బడ్జెట్‌తో రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్లను పెనవేసిన మూడు ముఖ్యమైన బంధాల వల్లనే అది అనివార్యమైందని భారత ప్రభుత్వం పేర్కొంది. ఆ మూడు బంధాలు ఇవి (1) రాష్ట్ర ప్రభుత్వాలు ఆదాయ వ్యయాలు భారత ప్రభుత్వ వార్షిక

1. ఆర్.సి.డి. మినిట్స్ ఆఫ్ ఎవిడెన్స్ సంపుటి X ప్రశ్న. 45310
2. భారత రాజ్యాంగ సవరణల నివేదిక సి. 2. 1918లో 9109 పది. పుట 94. ఇక ముందు దీన్ని సంయుక్త నివేదికగా ప్రస్తావించడమైంది.
3. ఆర్.సి.డి. మినిట్స్ ఆఫ్ ఎవిడెన్స్ వాల్యూం X, Q - 44981

జమా ఖర్చులు, బడ్జెట్లలో అంతర్భాగంగా చేర్చబడి ఉంటాయి. (2) ఆదాయ వ్యయాలు విభజిత అంశాల వ్యవస్థగా చూపవల్సిరావడం (3) కేంద్ర - రాష్ట్ర ప్రభుత్వాల లావాదేవీల నిర్వహణకు ఉమ్మడికోశం ఉండటం. పరస్పర సంబంధం కలిగిన మొదటి రెండు అంశాలు రాష్ట్ర ప్రభుత్వాల బడ్జెట్ల ప్రాధమిక అంచనాలను భారత ప్రభుత్వం పరిశీలించేటట్లు చేస్తున్నాయి. ఆదాయాన్ని తక్కువగా అంచనావేసి, వ్యయాన్ని ఎక్కువగా అంచనా వేసే ధోరణి రాష్ట్రాలకు ఎక్కువగా ఉన్నందువల్ల వాటిని సవరించే అధికారం ప్రత్యేకించి అవసరమైందని భారత ప్రభుత్వం వాదించింది.[1] వాస్తవాలకు బహుదూరంగా ఉండే అటువంటి అంచనాలు వేయడమూ అంటే విత్త వ్యవస్థ అపసవ్యంగా ఉండటమే కాకుండా, కోశాగార విధానాలు అస్తవ్యస్తం చేయడమే అవుతుంది. రాష్ట్ర ప్రభుత్వాలలో అటువంటి ధోరణి లేకపోయినప్పటికీ, ఉమ్మడి జమా ఖర్చులలో నిర్దిష్టతను కాపాడేందుకు రాష్ట్ర అంచనాలను పరిశీలించాల్సిన బాధ్యత భారత ప్రభుత్వంపై ఉన్నది. నిర్దిష్టతా ప్రయోజనాలతో పాటుగా విత్త వ్యవస్థ స్థిరత్వాన్ని దెబ్బతీయకుండా చూసేందుకు కూడా భారత ప్రభుత్వం రాష్ట్ర అంచనాలను పరిశీలించాల్సి ఉంటుంది.

(1) పాలనాపరంగా అనుమతి లభించని పథకాలను రాష్ట్ర బడ్జెట్‌లో చేర్చకుండా లేదా ఆ సంవత్సరంలో అనుమతి లభించబోని పథకాలను బడ్జెట్‌లో చేర్చకుండా

(2) అధిక వ్యయాలకు ప్రయత్నించి తన నిల్వలను అనుచితంగా కోల్పోకుండా చూసేందుకు, రాష్ట్ర అంచనాలను భారతప్రభుత్వం పరిశీలించాల్సి ఉంటుంది. అయితే వీటన్నిటి కంటె రాష్ట్ర అంచనాలను భారత ప్రభుత్వం పరిశీలించడానికి గల బలమైన కారణమేమంటే, కొన్ని ఆదాయ వ్యయ అంశాలు విభజితమై ఉన్నాయి. అందువల్ల అంతిమంగా కేంద్ర బడ్జెట్‌లు మిగులు ఉంటుందా లేదా లోటు ఉంటుందా అనేది అంచనాల నిర్దిష్టతపై ఆధారపడి ఉంది. ఈ కారణంగా రాష్ట్ర బడ్జెట్లపై భారత ప్రభుత్వం ప్రత్యక్షంగా ఆసక్తి చూపుతుంది. తన బడ్జెట్ వ్యవస్థ క్రమం తప్పకుండా ఉండేందుకు రాష్ట్ర అంచనాలను పరిశీలించే తన హక్కును వదులుకోజాలదు. ఇకపోతే పరస్పర సంబంధానికి దారితీసిన ముడి అంశం, భారత ప్రభుత్వం చేత అంతిమంగా నిర్ణయించబడిన గ్రాంటుల పరిధిలోనే రాష్ట్ర ప్రభుత్వాలు పనిచేయవలసిరావడం.

తమ ఖాతాలలో తగినన్ని నిల్వలను కలిగిఉన్నాయి కదా అని, గ్రాంట్లను మించి ఖర్చుపెట్టుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వాలకు స్వేచ్ఛ నిచ్చి అనుమతించడమూ అంటే అది మొత్తం దేశపాలనకు అవసరమైన సాధనోపాయాలను సమకూర్చే కేంద్ర ప్రభుత్వ బాధ్యతకు పొసగని విషయం అవుతుంది. రాష్ట్ర నిల్వలు అనేవి ప్రత్యేకించి ఒక రాష్ట్రానికి సంబంధించిన నిల్వగా చూడకూడదు. భారత ప్రభుత్వం నిత్యం నడిపే సాధారణ నిల్వలో అవి ఒక

1. ఆర్.సి.ఎ. మినట్స్ ఆఫ్ ఎవిడెన్స్ వాల్యూమ్ X, Q. 48863.

భాగం. రాష్ట్ర ప్రభుత్వాలు కనుక బడ్జెట్ గ్రాంట్లను అధిగమించినట్లయితే ఈ నిల్వలపై బడ్జెట్‌కు అనుగుణం కాని భారం పడుతుంది. అప్పుడు లావాదేవీలు చిందరవందర అవుతాయి. రొక్కానికి కొరత ఏర్పడి ప్రభుత్వం దివాళా పరిస్థితిలోకి వెళుతుంది.

రాష్ట్ర ప్రభుత్వాలపై ఉన్న ఈ ఆంక్షలకు మద్దతుగా చెప్పిన ఈ కారణాలన్నీ, న్యాయసమ్మతమైనవిగా కనిపిస్తాయి. ఏ కేంద్రీకృత పాలనా వ్యవస్థకు అనుగుణంగా అయితే వీటిని సమర్థించి వాదించారో, ఆ కేంద్రీకృత పాలనా వ్యవస్థ ద్వారా మంచి ప్రభుత్వాన్ని అందించాలనే లక్ష్యాలను ఇవి విధించగలిగితే ఈ ఆంక్షలు కీలకమైనవే కాగలిగేవి. కాని రాష్ట్ర ప్రభుత్వాలు వాదించినట్లుగా[1] అట్టడుగు పాలనాస్థాయిలో మొత్తం అధికారాలను ఉంచే ప్రభుత్వ స్వరూపాల దిశగా ఆధునిక ధోరణులన్నీ పయనిస్తున్నాయని వాదించడం నిర్హేతుకం కాబోదు. మరొక విధంగా సమర్థవంతంగా నిర్వహించ వీలులేనప్పుడు అటువంటి అధికారాలను కేంద్రీకృతం చేయడం సమంజసమే. అదే విధంగా కేంద్రీకృత నియంత్రణ లేదా ఏక సారూప్యత స్పష్టంగా అవసరం కానప్పుడు లేదా ఆచరణ సాధ్యం కానప్పుడు అధికారాలను కేంద్రీకృతం చేయడం కూడా నిర్హేతుక మవుతుంది. అధికారాలను కేంద్రీకృతం చేయడం వల్ల పురోగామి ధోరణులు తిరుగుముఖం పడతాయి. చొరవలకు అడ్డుగోడలు ఏర్పడతాయి. స్థానిక సంస్థలలో బాధ్యతాయుతంగా ఉండాలనే స్పృహ గట్టిగా దెబ్బతింటుంది. వీటితో పాటుగా, కేంద్రీకృతం చేయడం ద్వారా వెసులుబాటుతనాన్ని త్యాగం చేయాల్సివస్తుంది. ఎందుకంటే, ఒకే పాలనాశాఖతో వివిధ నిర్వహణా మార్గాల ద్వారా వ్యవహరించడమనేది కేంద్రశాఖకు సహజంగానే అంగీకారయోగ్యంగా ఉండదు. అంతే కాకుండా, అధికారాలను కేంద్రీకృతం చేయడం అనేది మంచి ప్రభుత్వ ప్రధాన సూత్రంతో విభేదించేదిగా పరిగణించవచ్చు. ఏదైనా ఒక పాలనా వ్యవహారం దానిని సమర్థవంతంగా పరిష్కరించగల అధికారి వద్దకు వచ్చినప్పుడు, ఆ అధికారి దానిని సంపూర్ణంగా పరిష్కరించగలగాలి. అలా కాకుండా మరొకరికి బదలాయించడమూ అంటే కేంద్రశాఖలో పనివత్తిడికి దారితీస్తుంది. ఆ విధంగా, ఎంతో జాగ్రత్తగా కట్టుదిట్టాలు తీసుకుంటే తప్ప, కేంద్రీకరణ అనేది అసమర్థతకు దారితీస్తుంది. సజాతీయత కలిగిన రాష్ట్రాలలో కూడా ఇది ఖచ్చితంగా సంభవిస్తుంది. యావత్తు యూరప్ ఖండంలో కంటే జాతి, మత, భాషా, సంప్రదాయాలు, ఆర్థిక పరిస్థితులలో భిన్నత్వం ఎక్కువగా ఉన్న భారతదేశం వంటి దేశంలో ఇది మరీ ఎక్కువగా ఉంటుంది. అటువంటి పరిస్థితులలో ఉన్నత అధికారి కంటే తక్కువ స్థాయిలో ఉండే అధికారే ఏదో ఒక చోట ఎక్కువ సమర్థవంతంగా ఉండే అవకాశం వస్తుంది. ఎందుకంటే స్థానిక పరిస్థితుల గురించి కావల్సిన అవగాహన ఉన్నతాధికారికి ఏ రకంగానూ ఉండే అవకాశం లేదు. అందువల్ల వివిధ రాష్ట్రాలలో ఉండే పరిస్థితుల గురించి, వాటికి సంబంధించిన

1. వికేంద్రీకరణపై బొంబాయి ప్రభుత్వం సమర్పించిన మెమొరాండం. ఆర్.సి.డి. మినట్స్ ఆఫ్ ఎవిడెన్స్ వాల్యూం VIII, అనుబంధం II.

అనుభవాలు కాని అవగాహన కాని కేంద్ర ప్రభుత్వానికి ఉండవన్నది సుస్పష్టం. అందువల్ల, రాష్ట్ర పాలనా వ్యవహారాలలో రాష్ట్ర ప్రభుత్వాల కంటే కేంద్ర ప్రభుత్వం సమర్థవంతమైంది కాజాలదు. స్థానిక పాలనా వ్యవహారాలకు సంబంధించిన జ్ఞానం విషయంలో కేంద్ర ప్రభుత్వం కంటే రాష్ట్ర ప్రభుత్వమే ఉన్నతంగా ఉంటుంది.

ఈ వాదనలన్నిటికీ భారత ప్రభుత్వం ఇవ్వగలిగే సమాధానం ఒక్కటే. సూత్రప్రాయంగా మాత్రమే కాక, అవసరం రీత్యానే అధికారాలన్నిటినీ తన చేతుల్లోకి కేంద్రీకృతం చేసుకున్నానని మాత్రమే అది సమాధానం చెపుతుంది. భారత ప్రభుత్వానికున్న రాజ్యాంగ విధుల నుండే ఈ అవసరం ఉత్పన్నమయ్యింది. చట్టం దానికి పౌర, సైనిక వ్యవస్థలపై అజమాయిషీ, నియంత్రణ, నిర్దేశిక అధికారాలను ఇచ్చింది. దేశ ఆదాయాలను క్రమబద్ధీకరించి, నిర్వహించే అధికారాన్ని ఇచ్చింది. అందువల్ల రాష్ట్ర ప్రభుత్వాలకు బదలాయించిన అధికారాలపై తనకు గల నియంత్రణను అది సడలించజాలదు. ఈ వాదనలో గల పటిమను తిరస్కరించడం అసాధ్యమే. భారత ప్రభుత్వం పార్లమెంటుకు మాత్రమే జవాబుదారీగా ఉన్నంత కాలం, దేశపాలనకు సంబంధించిన అన్ని వ్యవహారాలలోనూ, అదే నియంత్రణాధికారం కలిగి ఉండాలనడం హేతుబద్ధంగానే ఉంటుంది. అయితే అదే సమయంలో, ఆర్థిక సంబంధమైన అధికారాల విషయంలో కేంద్రం తన బాధ్యతలను వదులుకోవాల్సిన అవసరం లేకుండానే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సామరస్యం ఉండేవిధంగా రాష్ట్ర ప్రభుత్వాలపై ఉన్న ఆంక్షలను సడలించడం సాధ్యం కాదా ? అని అడగడం కూడా సహేతుకంగానే ఉంటుంది. భారత ప్రభుత్వస్థితికి దెబ్బతగలకుండానే పరిమితులను సడలించి, రాష్ట్ర విత్త వ్యవస్థపరిధిని విస్తృతం చేయడం సాధ్యమే అవుతుంది. రాష్ట్ర ప్రభుత్వాలు చేసిన ఈ క్రింది సూచనలను విశ్లేషిస్తే ఈ విషయం విదితమవుతుంది. రాష్ట్ర ప్రభుత్వాలు చేసిన సూచనలు ఇవి.

i. రాష్ట్ర ఆదాయాల హామీగా అప్పు తీసుకోగలగడం, పన్ను విధించే అధికారం ఉండడం.

ii. భారత ప్రభుత్వం అనుమతించిన దానికంటే ఎక్కువగా ఒక పరిమితి వరకూ సిబ్బంది, వ్యవస్థపైన వ్యయాన్ని మంజూరుచేసే అధికారం

iii. కేంద్ర ప్రభుత్వం అంచనాలు, పద్దుల నుండి రాష్ట్రఅంచనాలను వేరుచేయడం.

iv. ఆదాయ వ్యయాల లెక్కలను వేరువేరుగా చూపించే పద్ధతిని రద్దుచేసి దానికి బదులు వనరులను, రాబడి నుంచి చెల్లింపులను వేరు వేరుగా చూపే పద్ధతి ప్రవేశపెట్టడం.

v. బడ్జెట్ అంచనాలకు మించి అదనంగా అయ్యే వ్యయాన్ని భరించడానికి భారత ప్రభుత్వ ముందస్తు అనుమతి లేకుండానే రాష్ట్రాలు తమ నిల్వల నుండి నిర్వచించబడిన ఒక పరిమితి వరకూ ఖర్చుచేసుకునే అధికారం ఉండడం.

ఈ డిమాండ్లను ఆమోదించడానికి తనకు గల రాజ్యంగ బాధ్యతల దృష్ట్యా భారత ప్రభుత్వానికి గల అభ్యంతరాలు ఏమిటి? కేంద్రం సుంకాలతో సంబంధం లేకుండా, రాష్ట్రాలకు బాగా అనువుగా ఉండే పన్నుల వనరులను కొన్నిటిని ప్రత్యేకంగా గుర్తించడం భారత ప్రభుత్వానికి సాధ్యమే అవుతుంది. అదే విధంగా రాష్ట్రాలకు కేటాయించిన ఆదాయాలను హామీగా కొంత పరిమితి వరకూ రుణాలను తీసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వాలను అనుమతించడం కూడా సాధ్యమే. భారత ప్రభుత్వం అభిప్రాయపడినట్లుగా, రాష్ట్ర ప్రభుత్వాలు తమ విత్త వ్యవస్థల స్థిరత్వం ప్రమాద పరిస్థితిలో పడేంత స్థాయిలో ఈ అధికారాలను దుర్వినియోగ పరుస్తాయని భావించడమంటే, తమ విధులేమిటో కూడా తెలియని సామర్థ్య రహితులైన పాలకుల చేత రాష్ట్రాలు, పాలించబడుతున్నాయని నమ్మడమే అవుతుంది. పైన పేర్కొన్న వాటిలో రెండవ డిమాండు సులభంగా అంగీకరించగలిగినదే. సాధారణ పాలన, ఆదాయాలతో వ్యవహరించే దేశ సివిల్ సర్వీసు రెండు రకాలుగా విభజితమై ఉందనే విషయాన్ని గుర్తించాలి.

i. బ్రిటిష్ పౌరుల మాదిరిగానే భారత పౌరులు కూడా పోటిపరీక్షలకి హాజరు కాగలిగే, ఇంగ్లాండ్‌లో నిర్వహించే పోటి పరీక్షల ద్వారా నియమితులయ్యే "ఇండియన్ సివిల్ సర్వీస్".

ii. భారత పౌరులై, భారతదేశంలో నివసించే వారికి మాత్రమే పరిమితమై, భారతదేశంలో నియమితులయ్యే 'ప్రొవిన్షియల్', 'సబార్డినేట్ సివిల్ సర్వీసులు' -

ప్రతి రాష్ట్రం తన ప్రత్యేకమైన 'ప్రొవిన్షియల్', సబార్డినేట్ సివిల్ సర్వీసులను కలిగి ఉంది. అయితే సబార్డినేట్ సర్వీసుల నియామకంలో రాష్ట్రానికి పూర్తి స్వేచ్ఛ ఉండగా, 'ప్రొవిన్షియల్' సర్వీసు మాత్రం భారత ప్రభుత్వం రూపొందించిన నియమాల ద్వారా నియంత్రించబడుతుంది. అటువంటప్పుడు, నియామకం చేసే అధికారం ఉన్న ప్రభుత్వానికి వేతనాన్ని క్రమబద్ధం చేసే అధికారం ఉండడం కూడా సమంజసంగా ఉంటుంది. ఒకేస్థాయికి చెందిన పోస్టులకు సంబంధించిన వేతనాలన్నీ అన్ని రాష్ట్రాలలోనూ సమానంగా ఎందుకు ఉండకూడదు అని అనడంలో అర్థం లేదు. ఒక స్థానిక వ్యక్తికి ఉన్న ఆర్థిక విలువ ఏపాటిదో స్థానిక ప్రభుత్వానికే బాగా తెలుస్తుంది. అందువల్ల ప్రొవిన్షియల్, సబార్డినేట్ సర్వీసుల పరిధిలో కొంత పరిమితి వరకూ స్థానిక ప్రభుత్వాలకు అధికారాలు ఇచ్చి విశ్వసించడం సమంజసంగా ఉంటుంది. అటువంటి అధికారాలు రాష్ట్రాలకు ఇచ్చినట్లయితే అది రాష్ట్ర ఆవర్తన వ్యయానికి మరింత భారాన్ని చేరుస్తుందనే భారత ప్రభుత్వ అభిప్రాయం అంత పెద్దగా పట్టించుకోనవసరం లేని నిర్ణయపూరితమైనదే.

మూడవ సూచనను అంగీకరించటం కూడా భారత ప్రభుత్వ బాధ్యతలను ఏ మాత్రం ప్రభావితం చేసేది కాదు. ఈ సూచనకు భారత ప్రభుత్వం చెప్పిన ఒకే ఒక అభ్యంతర మేమిటంటే, అది అంత తెలివైంది కాదనే. విస్తృత పరిమాణంలో ఉండే రాష్ట్ర

ప్రభుత్వాల జమా ఖర్చులను మినహాయించి కేంద్ర ప్రభుత్వ అంచనాలను, జమా ఖర్చులను ప్రకటించినట్లయితే, అది భారత ప్రభుత్వ విత్త పరిస్థితి గురించి అసంపూర్ణ అవగాహన కలుగచేసి ప్రజలను తప్పుదోవ పట్టిస్తుంది[1] జమా ఖర్చులను వేరు చేసే పద్ధతి కనుక రాష్ట్ర బడ్జెట్ తయారుపై ఉన్న పరిమితులను పరిశీలనను లేకుండా చేసేట్లయితే అది రాష్ట్ర ప్రభుత్వాల పాలనా సౌలభ్యానికి అనుకూలమైంది కాదనే చెప్పాలి. పైపెచ్చు ఇదిమంత వినూత్నమైన పద్ధతి కాదు. ఇది 1871-1877ల మధ్య ఉన్న పద్ధతిని పునరుద్ధరించడమే. ఆనాటి విత్త వికేంద్రీకరణ దశలో రాష్ట్రాలకు సంబంధించిన అంకెలు, కేంద్ర బడ్జెట్‌లో కానరాలేదు. అక్కౌంటెంట్ జనరల్ రాష్ట్ర బడ్జెట్‌ను రూపొందించేవారు. రాష్ట్ర ప్రభుత్వం దానిని ఆమోదించేది. రాష్ట్రానికి కేటాయించిన ఆదాయాల పరిమితులలోనే రాష్ట్ర బడ్జెట్ ఉందని, అంచనా ఇంత అని భారత ప్రభుత్వానికి తెలియచేయడం మినహా మరిక ఎటువంటి వివరణ ఇవ్వవలసి ఉండేది కాదు.

అందువల్ల జమాఖర్చులను వేరుచేయాలన్న డిమాండును అంగీకరించడంలో భారత ప్రభుత్వానికి ఎటువంటి రాజ్యాంగ పరమైన అభ్యంతరం ఉండాల్సిన పనిలేదన్నది సుస్పష్టం.

నాలుగవ సూచన కూడా మూడవ సూచన తరగతికి చెందినదే. ఈ సూచనను అంగీకరించడంలో కూడా భారత ప్రభుత్వ రాజ్యాంగ విధులకు ఎటువంటి హాని జరగలేదని చెప్పవచ్చు. విభజిత ఆదాయం అంశాలను రద్దుచేయడం, రాష్ట్రాల బడ్జెట్ అంచనాలను రూపకల్పనలో భారత ప్రభుత్వ జోక్యాన్ని ఖచ్చితంగా తొలగిస్తుందని చెప్పవచ్చు. అదే విధంగా విభజిత వ్యయాంశాల రద్దు కూడా తమకు కేటాయించిన ఆదాయాలను ఖర్చు చేసుకోవడంలో రాష్ట్రాలకు అధిక స్వేచ్ఛను సమకూరుస్తుంది.[2] విభజిత అంశాల వ్యవస్థలో, దానికి సంబంధించిన ఏదైనా ఒక సర్వీసుపై చేసే వ్యయాన్ని పెంచేందుకు భారత ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వానికి ఆమోదం ఇవ్వనిదే రాష్ట్ర ప్రభుత్వం ఆ సర్వీసుపై అధికవ్యయాన్ని చేయగలిగేది కాదు. భారత ప్రభుత్వం కనుక ఆ సర్వీసుపై తన కేటాయింపు సంఖ్యలను తగ్గించినట్లయితే, రాష్ట్ర ప్రభుత్వం కూడా ఆ సర్వీసుపై తన ఖర్చును బలవంతంగా తగ్గించుకోవాల్సి వస్తుంది. ఈ విభజిత అంశాల వ్యవస్థ స్థానంలో రాబడి నుండి చెల్లింపులు, వనరులను వేరు చేసే వ్యవస్థను ఏర్పరచడం రాష్ట్ర ప్రభుత్వాలకు ఖచ్చితంగా అధిక స్వాతంత్ర్యాన్ని ఇస్తుంది. భారత ప్రభుత్వంపై ఎటువంటి దుష్పరిణామాలు కలుగచేయకుండా మరీ ఈ అధిక స్వాతంత్ర్యం వస్తుంది. ఈ డిమాండుకు వ్యతిరేకంగా భారత ప్రభుత్వం చెప్పగలిగే అభ్యంతరాలు ఆమోదయోగ్యంగా లేవు. సంపూర్ణ విభజిత అంశాల వ్యవస్థను ఏర్పరచినట్లయితే ఆదాయాల పట్ల ఆసక్తి చూపినంతగా రాష్ట్ర ప్రభుత్వాలు పన్నుల

1. ఆర్.సి.డి. మినిట్స్ ఆఫ్ ఎవిడెన్స్, వాల్యూమ్ X, Q. 44866, 45179-180.
2. ఆర్.సి.డి. మినిట్స్ ఆఫ్ ఎవిడెన్స్, వాల్యూం VIII. Q 35225-28.

వసూలుపై చూపవని భారత ప్రభుత్వం వాదించింది. [1] ఆర్థికపరమైన ప్రయోజనం లేనిదే రాష్ట్ర ప్రభుత్వం పన్నుల వసూలును సమర్థవంతంగా చేయదన్న దురభిప్రాయమే ఇది. పన్నుల వసూలులో భారం పంచుకునే ప్రజలకు అది ఖచ్చితంగా రాష్ట్ర ఖాతాలోనా లేక కేంద్ర ఖాతాలో చేరుతుందా అన్న విషయం తెలుసన్న ఊహపై ఈ అభిప్రాయం ఆధారపడింది. వాస్తవానికి, వసూలైన సొమ్ము ఏ ఖాతాలో చేరుతుంది అన్న విషయం దాని వసూలును ఏ విధంగాను ప్రభావితం చేయదు. ఒకవేళ ఆ అభిప్రాయం నిజమే అయినప్పటికీ ప్రతి ప్రభుత్వం తన ఆదాయాలను వసూలుచేసుకోవడానికి తన స్వంత నిబ్బందిని నియమించుకోవడం ద్వారా ఆ సమస్యను అధిగమించవచ్చు.

భారతదేశంలో మాదిరిగా ఒక ప్రభుత్వం తన విధులను నిర్వహించడానికి మరొక ప్రభుత్వానికి చెందిన ఏజెన్సీని వినియోగించుకోవడమన్నది నిజంగానే సంక్లిష్టమైన, అడ్డదిడ్డమైన వ్యవస్థ. వనరులను వేరుచేయడం ఫలితంగా ఏజెన్సీలు కూడా వేరుపడడం జరిగితే అది మొత్తానికే మంచింది. విభజిత అంశాల వ్యవస్థ రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యక్తిగత ప్రయోజనాలను కలగచేస్తుందన్న అంశం నిజానికి ఆ వ్యవస్థకు ప్రతికూలమైన అంశం అవుతుందన్న వాస్తవాన్ని కూడా విస్మరించడం జరిగింది. ప్రజా ప్రయోజనమే కాకుండా ఆదాయంపై కూడా స్వార్థ ప్రయోజనాన్ని సృష్టించే వ్యవస్థ దుర్వ్యవస్థే. ఎందుకంటే అటువంటి ప్రయోజనం సృష్టిస్తే వసూళ్ళలో కఠినత్వానికి, వెసులుబాటు రాహిత్యానికి ఖచ్చితంగా దారితీస్తుంది.[2] పన్నులు జమచేసే విషయాలలో రాష్ట్ర ప్రభుత్వాలు చూపే విముఖతను దీనికి ఉదాహరణగా చూపవచ్చు.[3] రాష్ట్ర ప్రభుత్వాలలో మానవీయతను చొప్పించడం అభిలషణీయ లక్ష్యమైతే, దానికి, విభజిత అంశాల వ్యవస్థను రద్దుచేయడమనేది ఒక మంచి మార్గం. ఈ నాలుగవ సూచనకు భారత ప్రభుత్వం చెప్పగలిగే మరొక అభ్యంతర మేమిటంటే, ఆ సూచన ప్రకారం మార్పే గనుక జరిగితే రాష్ట్రాల ఆదాయాల నుండి భారత ప్రభుత్వానికి వచ్చే చెల్లింపులు విరాళ స్వభావాన్ని సంతరించుకుంటుంది. అప్పుడు భారత ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాల నుండి పెన్షన్‌ను పొందేదిగా కనిపిస్తుంది. రాష్ట్ర ప్రభుత్వాలను నియంత్రించేదిగా కాక వాటిపై ఆధారపడేదిగా ఉంటుంది. ఈ అభ్యంతరాన్ని కేవలం ఒక మూఢనమ్మకంగా కొట్టేయవచ్చు.

రాష్ట్ర విత్త పరిధిని విస్తృతం చేసేందుకు చేసిన ఆఖరి ఐదవ సూచన భారత ప్రభుత్వ బాధ్యతకు అతితక్కువగా హాని కలుగచేసేది. కేంద్ర - రాష్ట్ర ప్రభుత్వాలకు కలిపి ఒకే కోశాగార వ్యవస్థ ఉండాలనడం అర్థం లేని విషయం. ఉమ్మడి కోశాగారం ఉండటం దేశపు రొక్కం నిల్వల విషయంలో పెచ్చు స్థాయి పొదుపుకు దారితీస్తుందనడం వాస్తవమే.

1. ఆర్.సి.డి. మినిట్స్ ఆఫ్ ఎవిడెన్స్, వాల్యూం IV, Q 15100, 16791.
1. ఈ సందర్భంగా ప్రొఫెసర్ ఉర్ఫల్ వక్కాణించిన పన్నుల వ్యవస్థ, సి.ఎఫ్..
2. ఆర్. సి.డి., మినిట్స్ ఆఫ్ ఎవిడెన్స్, వాల్యూం X, Q 44866.

చెలామణీలో ఉన్న ధనాన్ని పొదుపుచేయాలని ప్రతి వ్యాపార సంస్థా ఎలా ప్రయత్నిస్తుందో అదే విధంగా రొక్కపు నిల్వలను పొదుపు చేయడమన్నది ప్రతి ప్రభుత్వపు బాధ్యత. నిల్వలను ఉపయోగించడంలో ఉమ్మడి కోశాగారం ఒక అవరోధంగా నిలుస్తుంది. అటువంటప్పుడు రొక్కం నిల్వలను పెంచే ప్రత్యేక కోశాగారాల వ్యవస్థ వల్ల వచ్చే స్వేచ్ఛ ఎక్కువ విలువైనది. అయితే రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్ర ప్రభుత్వనిల్వల నుండి రాష్ట్ర ప్రభుత్వ నిల్వల పూర్తి వేర్పాటును కోరడం లేదు. అటువంటి ప్రతిపాదన చేయడమూ అంటే రాష్ట్రాదాయాలను ప్రత్యేకంగా కలిగి ఉండడమనే అర్థం వచ్చి, దానికి భారత ప్రభుత్వం రాజ్యాంగపరమైన అభ్యంతరం చెప్పవచ్చు నేమోనని బహుశా రాష్ట్ర ప్రభుత్వాలు భావించి ఉంటాయి. రాష్ట్ర ప్రభుత్వాలు కోరుకుంటున్న దేమిటంటే భారత ప్రభుత్వ పూర్వానుమతి లేకుండా తమ నిల్వలలో నిర్వచించిన పరిమితి మేరకు ఖర్చు చేసుకునే వీలు కల్పించాలనే. ఈ సూచన హేతుబద్ధమైన సూచనగానే అంగీకరించబడింది.[1] ఎందుకంటే,

అలా ఖర్చు చేయాలనుకున్న ధనం పెద్ద మొత్తం కానట్లయితే, అది భారత ప్రభుత్వ నియంత్రణను తగ్గించేదిగా కాని, ఆర్జనోపాయాలను పంపకం చేసేదిగా కాని పరిణమించకుండా దేశ రొక్క నిల్వలలో స్వల్ప పెరుగుదలకు దారితీస్తుందని భావించబడింది.

భారత ప్రభుత్వ రాజ్యాంగ విధులను మరీ సంకుచితమైన, చట్టబద్ధమైన రీతిలో అన్వయించడం వల్ల రాష్ట్ర విత్త పరిధి అతిగా పరిమితం చేయబడిందనేది స్పష్టమైంది. భారత ప్రభుత్వ రాజ్యాంగ బద్ధ స్థితికి ఎటువంటి భంగం కలగకుండానే, ఆ బాధ్యతల పట్ల విశాల దృక్పథం కలిగే రాష్ట్రాలు కోరిన మార్పులను చేయవచ్చునని రాష్ట్ర ప్రభుత్వాలు చేసిన పై సూచనలను విశ్లేషిస్తే స్పష్టమవుతుంది. రాష్ట్రాలు కోరిన రాయితీలను కలుగు చేసినట్లయితే రాష్ట్ర విత్త వ్యవస్థ ఎంతగా స్వయం ప్రతిపత్తి, స్వావలంబనను సాధించగలదో అంతగా సాధించగలదు. ఈ వ్యవస్థ సంప్రదాయం పైనే ఆధారపడి ఉందన్నది నిస్సందేహం. అయినప్పటికీ దాని నుండి కలిగే ప్రయోజనాలు మాత్రం వాస్తవమైనవే.

విత్త ఏర్పాట్లు అనేవి కేవలం కేంద్ర - రాష్ట్ర ప్రభుత్వాలకు మాత్రమే సంబంధించినవి అని అనుకునే కాలం వెళ్ళిపోయింది. పన్ను చెల్లింపుదారులు అనే మూడవపార్టీ రంగం మీదకు వచ్చారు. 1870లో వారి పాత్రను తిరస్కరించడం జరిగింది. వారి పాత్ర ఎంత బలంగా పెరిగిందీ అంటే వ్యవస్థను మార్చుచేసి వారు కోరుకునే పాత్రను అనుమతించేంత వత్తిడి అధికార వ్యవస్థపై వచ్చింది.

దీని పర్యవసానంగా వచ్చిన మార్పులే IVవ భాగంలోని అంశాలు.

□□

1. ఆర్.సి.డి., మినిట్స్ ఆఫ్ ఎవిడెన్స్, వాల్యూం X, Q, 44800.

# IVవ భాగం

# 1919 భారత ప్రభుత్వ చట్టం క్రింద రాష్ట్ర విత్త వ్యవస్థ

## అధ్యాయం X

## మార్పు ఆవశ్యకత

పార్లమెంటరీ తరహా ప్రభుత్వానికి అనుకూలంగా , పార్లమెంటరీ - అధ్యక్షతరహా ప్రభుత్వాలను ఒకదానితో ఒకటి పోల్చి చెప్పడం[1] అనేది తరచుగా జరుగుతుంటుంది. ఎందుకంటే పార్లమెంటరీ తరహా ప్రభుత్వ వ్యవస్థ జనేచ్ఛకు ప్రాతినిధ్యం వహించాల్సిన వారి నియంత్రణలో మొత్తం అధికారాన్ని సమర్థవంతంగా ఉంచుతుంది:[2] అంటే ప్రజామోదం ద్వారా ఏర్పడే ప్రభుత్వం అన్నమాట: శాసన సభలోని మెజారిటీ సభ్యులకు అనుగుణమైన అభిప్రాయాలతో వారికి అనుగుణంగా నడిచే ఒక వ్యక్తుల సమూహం ద్వారా ప్రభుత్వ విధులు నిర్వహించబడతాయి.

మంచి ప్రభుత్వ లక్షణాలకు దెబ్బ తగలకుండా, స్థిరమైన ప్రభుత్వానికి అవసరమైన శక్తివంతమైన కార్య నిర్వాహక వర్గాన్ని అందించే ఏకైక ప్రభుత్వ వ్యవస్థ అది: శాసన, పాలనా విషయాలలో కూడా శాసనసభ అధిపత్యానికి అది దోహదపడుతుంది: జీవనాన్ని సుసాధ్యం చేయడమే కాకుండా సుఖమైన జీవనాన్ని అందించే ప్రభుత్వాన్ని అది ఏర్పరుస్తుంది. క్రమబద్ధమైన పాలన - నిరంకుశ పాలనకు దిగజారకుండా, శాంతి పేరుతో అభివృద్ధికి అవరోధం ఏర్పడకుండా పార్లమెంటరీ తరహా ప్రభుత్వం కడు సమర్థవంతంగా నిరోధిస్తుంది. క్రమబద్ధమైన అభివృద్ధిని సాధించడంలో పార్లమెంటరీ తరహా ప్రభుత్వం తన సమోన్నత సుగుణాన్ని కడు నైపుణ్యంగా ప్రదర్శించింది. పార్లమెంటరీ ప్రజాస్వామ్యమనేది బ్రిటిష్ రాజ్యాంగ పరిణామ క్రమంలో యాదృశ్చికంగానే అభివృద్ధి చెందిన ఒక వ్యవస్థే అయినా, పలుదేశాలు దానిని తమ మౌలిక వ్యవస్థగా త్వరత్వరగా అమలుచేసుకున్నాయి. ఆ యా దేశాలలో వచ్చిన రాజకీయ ప్రకంపనలు తమ దేశాలలో ఉన్న ప్రభుత్వ వ్యవస్థ చట్రాలను మార్పు చేసుకొనేట్లు, లేదా కొత్తవి రూపొందించుకునేటట్లు చేశాయి.

---

1. జేమ్స్ బ్రైస్. ది అమెరికన్ కామన్‌వెల్త్ 1910, వాల్యూం I అధ్యాయం XX
2. సర్ సిడ్నీలో ది గవర్నెన్స్ ఆఫ్ ఇంగ్లాండు. 1914 చాప్టర్ III.

కార్య నిర్వాహకవర్గం శాసన సభలో భాగంగా ఉండడమన్న వాస్తవమే పార్లమెంటరీ తరహా ప్రభుత్వ వ్యవస్థకు తగిన సూచిక అయితే, 1853 నుండి భారతదేశంలో ఉన్న ప్రభుత్వ వ్యవస్థ పార్లమెంటరీ వ్యవస్థలాంటిదే అని చెప్పుకోవచ్చు. భారత రాజ్యాంగానికి ఉన్న ఈ లక్షణాన్ని తిరస్కరించడమన్నది నిజంగా కష్టమైనదే. ఎందుకంటే, బ్రిటిష్ ఇండియాకు మంచి ప్రభుత్వాన్ని అందించడానికి, శాంతి భద్రతలకు చట్టాలను రూపొందించే శాసనసభ సాధారణ (కార్యనిర్వాహక), అదనపు (శాసన) సభ్యులతో కూడి ఏర్పడుతుందని రాజ్యాంగ చట్టంలోని నిబంధన పేర్కొంటోంది[1]. కాని ఆచరణలో ఫలితాలను బట్టి చూస్తే భారత ప్రభుత్వ వ్యవస్థ ఈ తరహా ప్రభుత్వాల వర్గానికి చెందినదిగా కాకుండా ఉందన్న విషయం విదితమవుతుంది. ఇతర దేశాలలో శాసన సభకు కార్య నిర్వాహక వర్గం లొంగి ఉండడమే పార్లమెంటరీ ప్రభుత్వ లక్షణంగా ఉంది. కాని భారతదేశంలో మాత్రం శాసన సభను కార్యనిర్వాహక వర్గం తరచుగా ధిక్కరించడం, అవరోధాలు కల్పించడం లక్షణంగా ఉంది. శాసనసభా కార్యకలాపాలను పరిశీలిస్తే ప్రజల అభీష్టాలను కార్యనిర్వాహక వర్గం సర్వదా నిరాకరించడం గమనించవచ్చు.[2] శాసన సభ గట్టిగా కోరుతూ వస్తున్న సంస్కరణలను కార్య నిర్వాహక వర్గం అంతే గట్టిగా తిరస్కరిస్తూ వచ్చింది.

భారత పార్లమెంటరీ వ్యవస్థ ఎందుకు పార్లమెంటరీ వ్యవస్థ కాకుండా పోయిందీ అంటే అది పార్లమెంటరీ కార్యనిర్వాహక వర్గం లేని పార్లమెంటరీ వ్యవస్థ అయింది. ఇంకో మాటలో చెప్పాలి అంటే, భారత పార్లమెంటరీ వ్యవస్థలో కార్యనిర్వాహక వర్గం శాసనసభకు జవాబుదారు కాదు. శాసనసభ, కార్యనిర్వాహక వర్గాన్ని తొలగించనూ లేదు. భారత శాసనసభ, కార్య నిర్వాహక వర్గాన్ని రూపొందించనూ లేదు, నిర్మూలించనూ లేదు. శాసనసభ తనను రద్దు చేస్తుందన్న భయం లేకుండానే కార్యనిర్వాహక వర్గం తన ఇష్టం మేరకు యుద్ధాలలో పాల్గొనడం, శాంతి పరిష్కారాలు చేసుకోవడం సాగించింది. శాసనసభ అభీష్టాలను ఏ మాత్రం ఖాతరు చేయకుండానే కార్య నిర్వాహక వర్గం తన ఇష్టం మేరకు పన్నులు విధించింది. ఖర్చు పెట్టుకుంది. శాసన సభ అభిశంసిస్తుందన్న భయం లేకుండానే తన ఇష్టా యిష్టాలను బట్టి చట్టాలను అమలు చేసింది, అమలు చేయడానికి తిరస్కరించింది.

---

1. 1908లో లార్డ్ మింటో సంస్కరణపై ప్రతిపాదనలపై ప్రముఖ న్యాయవాది శ్రీ భాష్యం అయ్యంగార్ వేట.
2. ఎమ్.పి. కేల్కర్ శాసన ది కేప్ ఆఫ్ ఇండియన్ హోమ్‌రూల్, పేజీ 81 లోని ఈ క్రింది పట్టిక ఆ వాస్తవాన్ని తెలియజేస్తుంది.

| శాసన సమితి | ప్రవేశపెట్టిన తీర్మానాలు | ఉపసంహరించుకున్న | తిరస్కరించిన తీర్మానాలు | ఆమోదించిన తీర్మానాలు |
|---|---|---|---|---|
| తీర్మానాలు | | | | |
| కేంద్ర | 3 | 2 | 1 | 0 |
| మద్రాసు | 32 | 26 | 6 | 0 |
| బెంగాల్ | 38 | 26 | 12 | 0 |
| యు.పి. | 22 | 10 | 12 | 0 |
| బీహార్ & ఒరిస్సా | 5 | 5 | 0 | 0 |
| సి.పి. | 4 | 2 | 2 | 0 |

1782-1800 మధ్యకాలంలో ఐర్లాండ్‌లో ఉన్న ఐరిష్ పార్లమెంట్‌లో భారత పార్లమెంటరీ ప్రభుత్వ వ్యవస్థ ఉన్న లక్షణాలను చూడవచ్చు. సర్వ సాధారణంగా గ్రాటన్స్ పార్లమెంట్ అని పిలిచే ఐరిష్ పార్లమెంట్ ప్రత్యేకతేమంటే అది సార్వభౌమాధికారాలు కలిగిన శాసనసభ. అయితే అదే సమయంలో ఐరిష్ కార్యనిర్వాహక వర్గం ఏ విధంగానూ పార్లమెంటరీ కార్యనిర్వాహక వర్గం కాదు. ఐరిష్ కార్యనిర్వాహక వర్గం ఐరిష్ పార్లమెంట్‌చే నియమించనూ బడదు. రద్దు చేయనూ బడదు. వాస్తవంలో అది ఇంగ్లాండ్ మంత్రి వర్గ సలహా మేరకు రాజు దానిని నియమిస్తాడు, రద్దుచేస్తాడు. అదే తరహాలో భారత కార్యనిర్వాహక వర్గాన్ని భారత రాజ్య కార్యదర్శి సలహా మేరకు రాజు నియమిస్తాడు, రద్దుచేస్తాడు. భారత రాజ్య కార్యదర్శి ఇంగ్లాండ్ మంత్రివర్గంలో సభ్యుడు. భారత శాసనసభకు అతడు ఏ విధంగానూ జవాబుదారీ కాడు.

భారత కార్యనిర్వాహక వర్గం గురించి ఫిషర్ [1] ఇలా చెప్పాడు. "భారత కార్యనిర్వాహక వర్గం భారత రాజ్య కార్యదర్శికి, అతని ద్వారా బ్రిటిష్ పార్లమెంట్‌కు బాధ్యత వహిస్తుందన్నది యథార్థమే. కాని మనమొక విషయాన్ని మరువకూడదు. భారత వ్యవహారాలు భారత ప్రభుత్వ చేతుల్లోనే ఉన్నాయి. వాటికి సంబంధించిన ప్రతిపాదనలు భారత ప్రభుత్వం నుండి లండన్‌కు రావచ్చు. వాటిని బ్రిటిష్ ప్రభుత్వం తిరస్కరించవచ్చు. భారత విధాన స్థూల రూపకల్పన భారత కార్యాలయంలోని రాజ్య కార్యదర్శి చేయవచ్చు. శక్తివంతుడైన రాజ్య కార్యదర్శి భారత ప్రభుత్వం నుండి తీవ్ర వ్యతిరేకత ఏమీ లేకపోయినట్లయితే, భారత వ్యవహారాలను బలంగా ప్రభావితం చేయవచ్చు. కాని వాస్తవంలో కడపటి మాట అనేది భారత అధికారి (భారతదేశంలో ఉన్న కార్యనిర్వహణాధికారి) అభిప్రాయంపై ఆధారపడి ఉంటుంది. భారత అధికార యంత్రాంగానికి వ్యతిరేకంగా ఏ చర్యనూ భారతదేశంపై రుద్దే వీలు లేదు".

యథార్థంగా చెప్పుకోవాలి అంటే భారత కార్యదర్శి, భారత వ్యవహారాలపై ఎంత పట్టుకలిగిన వాడైనప్పటికీ భారత ప్రజలు చెడుగా పరిగణించే దానిని, భారతదేశంలోని కార్యనిర్వహణాధికారి అమలు చేయకుండా నిరోధించలేడు. అదే విధంగా భారత ప్రజలకు మంచిది అని తాను భావించే చర్యను అమలుచేయించనూ లేడు[2]. భారతదేశం కోసం పనిచేయాల్సిన బ్రిటిష్ పార్లమెంట్‌లోని ప్రతి సభ్యుడు భారత కార్యనిర్వహణాధికారికి

---

1. ది ఎంపైర్ అండ్ ది ఫ్యూచర్ అనే పుస్తకంలో ఇంపీరియల్ అడ్మినిస్ట్రేషన్‌పై హెచ్.ఎ.ఎల్. ఫిషర్: 1918 పే 58.

2. రెండు సందర్భాలలో మాత్రమే భారతదేశంలోని కార్యనిర్వాహక వర్గ అభిప్రాలకు వ్యతిరేకంగా భారత రాజ్య కార్యదర్శి వ్యవహరించారు. అందులో మొదటిది పంజాబ్ డ్రైనేజ్ అండ్ కెనాల్ ఆక్ట్ కాగా రెండవది 1875 ఇండియన్ టారిఫ్ ఆక్ట్. రెండవ అంశం ఖచ్చితంగా భారత ప్రయోజనాలను దెబ్బతీసేది.

సంబంధించిన చట్టాలను క్షుణ్ణంగా పరిశీలించారని చెప్పేందుకు వీలులేదు. [1] పైపెచ్చు భారత వ్యవహారాలలో దాని జోక్యం కొన్నిసార్లు భారత ప్రజల ప్రయోజనాలకు హాని కలిగించేవిగా ఉన్నాయి.[2] భారత దేశ పాలన బాధ్యత కంపెనీ చేతుల్లో ఉన్నప్పటి కంటే

భారతదేశ పాలనా బాధ్యతను రాజు చేపట్టినప్పటి నుండీ భారత వ్యవహారాలపై బ్రిటిష్ పార్లమెంట్ ఆసక్తి పెరగాల్సిందిపోయి చెప్పుకోతగినంతగా తగ్గింది. ఇందులో సందేహం లేదు. [3] భారత ప్రభుత్వ వ్యవహారాలపై బ్రిటిష్ పార్లమెంట్ ప్రభావం గణనీయమైన మార్పుకు లోనై అధ్వాన్నస్థాయికి చేరుకుంది. [4] ప్రజాభిప్రాయానికి వ్యతిరేకంగా ప్రవర్తించకుండా కార్యవర్గాన్ని నిరోధించకుండా, ప్రజాభీష్టానికి ప్రతికూలంగా కార్యవర్గాన్ని బలోపేతం చేయడానికే అది తన పలుకుబడిని ఉపయోగించింది.

అందువల్ల భారతదేశంలోని కార్యనిర్వాహక వర్గంపై రాజ్యకార్యదర్శి, పార్లమెంట్ నియంత్రణ అనేది నామ మాత్రమేనని విదితమవుతోంది. ఆచరణలో భారత కార్యనిర్వాహక వర్గం అనేది భారత వ్యవహారాలపై పూర్తి అధికారం కలిగి ఎటువంటి నియంత్రణ లేని అధికారుల సంఘంగా ఉంటూ వచ్చింది. తమపై వుంచిన విశ్వాసాన్ని బాధ్యతారహిత కార్యనిర్వాహక వర్గం ఏ విధంగా అమలుచేసింది?

---

1. భారత రాజ్య కార్యదర్శి వేతనం, భారత ఆదాయాల నుండే చెల్లింపబడుతున్నప్పటికీ, కాలోనియల్ సెక్రటరీ విషయంలో మాదిరిగా పార్లమెంటు ఎప్పుడూ కూడా తన సమావేశాలలో భారత కార్యదర్శి పనులను సమీక్షించలేదు. సాధారణంగా పార్లమెంటు సమావేశాల ముగింపు సమయంలో అప్రోప్రియేషన్ బిల్లు (ద్రవ్యబిల్లు)ను రెండవ దఫా చదవడం పూర్తయిన తరువాత, బడ్జెట్‌ను ప్రవేశపెడుతున్నారు. దానిపై నామమాత్రపు చర్చ జరిపి, భారత జమాఖర్చుల్లో కొన్ని ఆదాయాలు, వ్యయాలు ఉన్నాయనే తీర్మానాన్ని ఆమోదిస్తూ రావడం ఆనవాయితీగా ఉంది. భారత వ్యవహారాలపై పార్లమెంట్ నియంత్రణను మెరుగుపరిచేందుకు పెక్కు ప్రయత్నాలు జరిగాయి. కాని పార్లమెంట్ తన నియంత్రణను పెంచుకునే ప్రయత్నమే చేయలేదు. భారత వ్యవహారాలకు సంబంధించిన విత్త ప్రకటనను సభ పూర్తిగా చర్చించగలిగే దశలో ప్రవేశపెట్టాలని 1873 ఆర్.ఎన్.ఫౌలర్ ఒక తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. భారత వ్యవహారాలను సంపూర్ణంగా సమీక్షించేందుకు సభకు అవకాశం కల్పించేందుకు ఉద్దేశించిన ఈ రెండు ప్రయత్నాలు విఫలమయ్యాయి. ఈ తీర్మానంతోపాటుగా భారత రాజ్య కార్యదర్శి వేతనాన్ని కూడా బ్రిటిష్ ఎస్టిమేట్స్‌లో చేర్చాలంటూ 1899లో క్లాడ్‌వెల్ ఒక తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. అప్పుడు భారత రాజ్య కార్యదర్శిగా ఉన్న ఫౌలర్ దానిని వ్యతిరేకించాడు. ఫలితంగా ఆ తీర్మానం వీగిపోయింది. భారత రాజ్య కార్యదర్శి వేతనాన్ని బ్రిటిష్ ఎస్టిమేట్స్‌లో చేర్చినందువల్ల 1919వ చట్టంతో భారత రాజ్య వ్యవహారాలను విమర్శించేందుకు పార్లమెంట్‌కు మెరుగైన అవకాశం వచ్చింది.
2. లాంక్‌షైర్ ప్రయోజనాల దృష్ట్యా భారత టారిఫ్ విధానాన్ని విమర్శిస్తూ 1877, 1879లలో హౌస్ ఆఫ్ కామన్స్ చేసిన తీర్మానాలు.
3. ఈస్ట్ ఇండియా కంపెనీ వ్యవహారాలపై క్షుణ్ణంగా విచారణ జరపకుండా పార్లమెంట్ ఎన్నడూ దానికి కిరాయి అధికారాన్ని ఇవ్వలేదన్న విషయాన్ని దీనికి ఉదాహరణగా పేర్కొనవచ్చు.
4. భారత కార్య నిర్వాహక వర్గాన్ని అదుపులో వుంచిన పార్లమెంట్‌ను, కార్య నిర్వాహక వర్గంపై శాసన, న్యాయశాఖల నియంత్రణ లేకుండా చేసిన పార్లమెంట్‌తో పోల్చుకోండి. భారతదేశంలో యూరోపియన్లపై గట్టి నియంత్రణలు పెట్టే పార్లమెంట్‌ను, భారతదేశంలోకి వారిని స్వేచ్ఛగా అనుమతించడమే కాకుండా వారిపై మేజిస్ట్రేట్ అదుపు కూడా లేకుండా చేసిన పార్లమెంటుతో పోల్చండి. హేస్టింగ్స్‌ను అభిశంసించిన పార్లమెంట్‌ను జనరల్ డయ్యర్‌ను బలపరచిన పార్లమెంట్‌తో పోల్చండి.

ఈ ప్రశ్నకు సంక్షిప్త సమాధానంగా భారత కార్యనిర్వాహక వర్గం క్రమబద్ధీకరణ, భద్రతల కోసం పురోగమనాన్ని త్యాగం చేసిందని చెప్పుకోవచ్చు. శాసన లేదా వ్యత్తరంగంలో దానిచర్యలను మనం పరిశీలించినట్లయితే ఈ బాధాకరమైన వాస్తవం మనకు స్పష్టమవుతుంది.

భారతదేశంలో వలె పెక్కు సామాజిక దురాచారాలు ఉన్న దేశాలు ప్రపంచంలో బహుకొద్ది మాత్రమే ఉన్నాయి. సమాజం తన రుగ్మతలను రూపుమాపుకుని, మనుగడను పరిరక్షించుకోవటానికి చట్టం అనేది ఒక సాధనం. అయితే ఏవో కొద్ది మినహాయింపుల తప్ప[1] 'పర్సనల్ లా' పాటింపును అనుమతించడం వల్ల, కరుకుబారిన సామాజిక దురాచారాలకు వ్యతిరేకంగా మేధావులు తమ నిరసన వ్యక్తం చేస్తూవచ్చినప్పటికీ దాన్ని అలాగే కొనసాగనిచ్చి సామాజిక సంబంధాలను ఆ విధంగానే నియంత్రించడానికి ఉపయోగపడింది. [2] అది లక్షలాది మంది పౌరులను తమ మౌలిక హక్కుల వినియోగించుకోకుండా చేస్తోందన్న వాస్తవం తెలిసినప్పటికీ, కార్య నిర్వాహకవర్గం చట్టాన్ని కట్టుదిట్టంగా అమలుచేసి దానిని పరిరక్షిస్తూ వచ్చింది. అంతే కాదు, పౌరచట్టంలోని హేతుబద్ధమైన నిబంధనలు అమలులో ఉన్న నిర్హేతుక సామాజిక నియమాలపై పైచేయి కాకుండా, వాటి మధ్య ఘర్షణ రాకుండా జాగ్రత్త పడింది.[3] ఆధునిక శాసన ప్రమాణాలను బట్టి కార్య నిర్వాహక వర్గాన్ని కరడు గట్టిన ఛాందసంగా పేర్కొనవల్సి ఉంటుంది. ఆర్థిక హక్కులను సముపార్జించడంలో దాని ప్రతి స్పందన తటపటాయింపు స్వభావాన్ని కలిగి ఉంది. పారిశ్రామిక బానిసత్వాన్ని రద్దు చేయాలంటూ ఎడతెగకుండా వస్తున్న డిమాండును అది తిరస్కరిస్తూ వచ్చింది. దాంతో పోల్చుకుంటే వ్యవసాయదారులకు కొలు కాల ప్రమాణాన్ని నిర్ణయించటానికి హామీ ఇవ్వటానికి, [4] పారిశ్రామిక వేత్తలకు [5]సౌలభ్యం కల్పించి వెసులుబాటు కల్పించేందుకు అది తీసుకున్న చర్యలు కొంచెం మెరుగు. [6]

---

1. సతి నిషేధిస్తూ చేసిన 1829 బెంగాల్ రెగ్యులేషన్; బానిసత్వాన్ని నిషేధించిన 1843 చట్టం V; కులం లేదు మతాన్ని కోల్పోవడం ద్వారా ఆస్తి హక్కులను కోల్పోవడాన్ని నిషేధిస్తూ 1853 XXI నిబంధన (1832 VII నిబంధనలోని సెక్షన్‌కు సవరణ); హిందూ వితంతువుల పునర్వివాహాన్ని అనుమతిస్తూ 1856లో XV నిబంధన; క్రైస్తవ మతంలోకి మారినవారికి విడాకులకు వీలుకల్పిస్తూ 1866లో XXI నిబంధన; అసహజ పద్ధతులను నిషేధిస్తూ 1871లో XXVI నిబంధన; క్రైస్తవులు, యూదులు, హిందువులు, మహమ్మదీయులు; జైనులు, సిక్కులు కానివారందరికీ ఒక వివాహ పద్ధతిని కల్పిస్తూ 1872లో III నిబంధన.
2. 1772లో వారన్ హేస్టింగ్స్ మొట్టమొదటి సారిగా వీనిని అంగీకరించి 1780 ఈస్ట్ ఇండియా కంపెనీ చట్టంలో చేర్చారు; ఈ నిబంధనలను క్రమంగా ఆ తరువాత వచ్చిన చట్టాలలో పొందుపరిచారు.
3. 1865, X భారత వారసత్వ చట్టంలోని పర్సనల్ లా కు అనుగుణంగా ఉన్న నిబంధనలు.
4. బెంగాల్‌లోని 1859, 1868, 1881కౌలుదారీ చట్టాలు; ఉత్తరప్రదేశ్‌లోని 1868 ఓధ్ కౌలు చట్టం; బొంబాయిలోని 1879 దక్కన్ వ్యవసాయదారుల సహాయక చట్టం; 1863 సెంట్రల్ ప్రావిన్సస్ కౌలుదారీ చట్టం.
5. 1881 వరకూ భారతదేశంలో ఫ్యాక్టరీల చట్టం లేదు. 1861 చట్టాన్ని 1891లో సవరించారు. దాని స్థానంలో 1911లో కొత్త చట్టం ప్రవేశ పెట్టారు. భారతదేశంలోని ఫ్యాక్టరీ కార్మికుల పరిస్థితుల గురించి అది పేర్కొంది.
6. భారతదేశంలో అస్తవ్యస్తంగా ఉన్న కార్మికవ్యవస్థ వదంతుల గురించే ఈ ప్రస్తావన అని భారత ఆర్థిక సమస్య అధ్యయనకారులు భావిస్తారు.

విత్త వ్యవస్థలో దాని విధానం ఉన్నత వర్గాలను మినహాయించి, సామాన్య జన సమూహాలపై పన్ను విధించి శాంతి భద్రతలను కాపాడాలనే విధంగా ఉంది. పేద వర్గాల వారికి ఉపశమనం కలిగించడానికి రెవిన్యూ వ్యవస్థనూ మార్చాలని అది వాదిస్తూ వచ్చింది. రాజ్యభారాన్ని పూర్తిగా గ్రహించకుండానే దాని పేదవర్గాలవారు పంచుకునే పద్ధతిగా పరోక్ష పన్నుల విధానాన్ని సమర్థించారు. అయితే కొన్ని రకాల పరోక్ష పన్నులు విధించకుండా నిరోధించే పరిమిత సూత్రమొకటి ఉంది. పరోక్ష పన్నులు అనేవి పేదలు తమ ఆదాయ మార్గాలను సర్దుబాటు చేసుకునే విధంగా ఉండాలి. ఈ విషయాన్ని ప్రభుత్వ విత్త శాస్త్ర నిపుణులు కూడా అంగీకరిస్తారు. పరోక్ష పన్నులు విలాసాలపై విధించినప్పుడు వాటి కొనుగోలును క్రమబద్ధీకరించుకోవడం ద్వారా పేదలు ఆ భారాన్ని తగ్గించుకోవడానికి వీలుంటుంది. కాని పరోక్ష పన్నులు నిత్యావసరాలపై పడినప్పుడు, ఆ వెసులుబాటు ఉండదు. భారతదేశంలో ఉప్పు పన్నుకున్న ఈ బాధాకర స్వభావమే భారత రెవిన్యూ వ్యవస్థ నుండి దానిని తొలగించాలన్న దానికి కారణమైంది. అయితే కార్యనిర్వాహక వర్గం ఆ డిమాండును తిరస్కరించింది. అంతే కాదు లోటు వచ్చినప్పుడల్లా మరో ఆదాయ వనరును వెదికే ప్రయత్నం చేయకుండా ఉప్పు పన్నునే పెంచుతూ వచ్చింది. మరొక న్యాయబద్ధమైన ఆదాయ వనరులను వెదకడం దానికి సులభతరమే అయినప్పటికీ అది ఆ పనిచేయలేదు. ఉదాహరణకు 1886లో ఆ విషయాన్ని ఈ విధంగా అంగీకరించారు.[1]

"స్పష్టమైన ఒక వాస్తవాన్ని అంగీకరించడానికి ఎటువంటి సందేహం ఉండాల్సినపనిలేదు. మాయని మచ్చలాంటి ఆ వాస్తవం తొలగింపబడకపోవడమే కాదు, ఇటీవలకాలంలో ని ఘటనలద్వారా అది మరింతగా పెరిగింది. బ్రిటిష్ ప్రభుత్వానికి అతి తక్కువగా చెల్లించే వర్గాలే దాని నుండి అత్యధిక హామీలు, ప్రయోజనాలు పొందుతున్నారు."

కాని 1887-88 బడ్జెట్‌లో కార్యనిర్వాహక వర్గం ఉప్పు పన్నును మరోసారి పెంచింది లోటును పూడ్చుకోవటానికి అది ఈ పనిచేసింది. ఈ లోటు అంతర్గతంగా వచ్చిన అసాధారణమైన మెరుగుదల చర్యల వల్ల కలిగింది కాదు. బర్మాను జయించాం అనే విదేశీ దాడివల్ల ఈ లోటు కలిగింది. అదే సమయంలో 1886 ఆదాయపు పన్ను చట్టం బెంగాల్ జమిందార్లం, అస్సాం టీ తోటల యజమానులను, అవధ్ తాలూక్‌దార్ల ఆదాయాలను ముట్టుకోలేదు. చాలా ఉదారంగా అంతకు మునుపు ఉన్న పన్నులనే చెల్లించేటట్లు చేసింది. ఉన్నతవర్గాల వారికి బదులు సామాన్య జన సమూహాలపై అసమాన భారం పడుతోందనటానికి ఉప్పు పన్ను ఒక్కటే ఉదాహరణ కాదు. భారత పన్నుల వ్యవస్థలో భూమిశిస్తును కూడా అసమానతకు మరొక ఉదాహరణగా పేర్కొనవచ్చు. అసమానతకు మూలాలు అనేకం. అన్నిటికంటే ముందు బాగా స్పష్టంగా కనిపించే అసమానత ఒకటే ఉంది. అదేమిటంటే

1. 1886 జనవరి 4వ సుప్రీం లెజిస్లేటివ్ కౌన్సిల్‌లో లైసెన్స్ టాక్స్ అమెండ్‌మెంట్ బిల్లును గురించి సర్.ఎ. కాల్విన్ ప్రసంగం.

కొన్నిటికి సంబంధించి పన్నును శాశ్వతంగా నిర్ణయించగా, మరి కొన్నిటికి సంబంధించి భూమిశిస్తును నిర్ణీత కాలపరిమితి తరువాత సవరించడం. పెరుగుతున్న రాష్ట్ర అవసరాల నిమిత్తం కొంతమంది పౌరుల నుండి వారి వాటాను ముక్కుపిండి వసూలుచేస్తూ, కొంతమంది వారితోటివారికి మినహాయింపు నివ్వడానికి గల సమర్థనీయ పరిస్థితులు కనిపించడంలేదు. భూమిశిస్తుకు సంబంధించి పన్ను చెల్లించగల సామర్థ్యం గల వారికి జరుగుతున్న అన్యాయంలో ఇది ఒక అంశం మాత్రమే. వారు అన్యాయానికి గురి అవుతున్న అంశం మరొకటి ఉంది. అదేమిటంటే, పన్ను చెల్లించగల సామర్థ్యం విషయంలో తప్పుడు కొలమానాలు అనుసరించడం. భారతదేశంలో సవరింపుకు గురి అయ్యే భూమిశిస్తుకు ప్రాతిపదిక భూమి పరిమాణం అన్న విషయం ఇండియన్ ఫైనాన్స్ అధ్యయనకారు లందరికీ తెలుసు. తమ అధీనంలో ఉన్న భూమి పరిమాణం ఆధారంగా పన్ను విధించడమనే ఈ వ్యవస్థ హానికర ప్రభావాన్ని ఇంతవరకూ ఎవరూ సందేహించలేదు. కాని ఆచరణలో ఇంతకన్నా చికాకు కలిగించే వ్యవస్థ కాని, ఆలోచనాపరంగా ఇంతకంటే పొరపాటు వ్యవస్థ కాని మరొకటి లేదు. పన్నులు చెల్లించేది వ్యక్తులే కాని వస్తువులు కాదన్న ఆర్థిక వేత్తల ఆలోచనను ఇది ఉపేక్షిస్తోంది.[1] పన్నులు చెల్లించేది వ్యక్తులే అన్న విషయాన్ని పరిగణనలోకి తీసుకున్నట్లయితే భూమిపరిమాణాన్ని బట్టి గాక రైతులకు వచ్చే మొత్తం ఆదాయాన్ని బట్టి వసూలుచేయాలి. అయితే ఇందుకు భిన్నంగా ప్రస్తుత వ్యవస్థ, ఒక ఎకరం మాత్రమే ఉన్న పేద రైతుకు, వందల ఎకరాలు ఉన్న భూస్వామికి ఒకే విధంగా పన్ను విధిస్తుంది. మొత్తం ఆదాయం విషయంలో వీరిరువురి మధ్య విపరీతమైన వ్యత్యాసం ఉందన్న విషయాన్ని గ్రహించకపోవడం వల్ల ఒకే విధమైన ఈ పన్ను విధానం ధనిక, పేదల పట్ల కొట్టవచ్చినట్లు కనపడే అసమానతను చూపుతోంది.

సమానతను త్యాగంచేసి నిబంధనల మేరకు వసూలుచేయగా వచ్చే ఈ ఆదాయాన్ని అభివృద్ధికి తోడ్పడే సేవలపై ఖర్చు చేస్తే కొంత వరకు ఈ వ్యవస్థ వల్ల జరిగిన కీడు పూడుకునేది. కాని ఆచరణలో అలా జరగడం లేదు.

శాంతి భద్రతలను నిర్వహించడానికి ఉద్దేశించబడిన పాలనా, మిలటరీ, పోలీసు వంటి సేవలపైనే ఈ ఆదాయాన్ని ఖర్చు చేయడం జరుగుతోంది. బాధ్యతా రహిత కార్య నిర్వాహక వర్గం చేసే ఈ ప్రభుత్వ వ్యయపథకంలో విద్య, పరిశ్రమలకు ప్రభుత్వ సహాయం వంటి వాటికి స్థానమే లేదు. సార్వభౌమాధికారం కలిగిన కార్య నిర్వాహక వర్గం దేశ పురోభివృద్ధికి కాకుండా కేవలం శాంతిభద్రతలకే ఎందుకు మొగ్గు చూపుతోంది అని మీరు అడగవచ్చు. *

---

1. కేంద్ర, స్థానిక పన్నుల విషయమై ఇచ్చిన మెమోరాండంలో స్థానిక పన్నుల గురించి రాయల్ కమిషన్ పరిశీలనాంశాలపై ప్రొఫెసర్ కాన్నన్ విమర్శ 1899 సి. 9528 పేజీ 160.

## వ్యయ శాతం

(వ్యయరీత్యా వ్యాపార సేవలు అంటే పోస్టాఫీస్, టెలిగ్రాఫ్ శాఖ, రైల్వేలు, నీటి పారుదల వంటి వాణిజ్య సేవలకయ్యే ఖర్చులను మినహాయించి)

వేల రూపాలయలో

| కాలం | జిల్లా పాలన | అడవులు | నల్లమందు అడవులుతో ఇతర పనులు | రుణ వనరులు | సివిల్ శాఖలు | సివిల్ చార్జీలు | సివిల్ పనులు | సైన్యం ప్రత్యేక రక్షణ పనులతో సహా | దుర్భిక్ష భీమా | మొత్తం |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1877-78 నుండి 81-82 వరకు | 5.2 | 8 | 5.6 | 8.9 | 18.7 | 6.8 | 5.8 | 39.2 | 2.6 | 93.6 |
| | 6.0 | 1.2 | 6.6 | 8.2 | 21.4 | 7.5 | 7.6 | 35.6 | 2.3 | 96.4 |
| 1882-83 నుండి 86-87వరకు | | | | | | | | | | |
| 1887-88 నుండి 91-92 వరకు | 6.0 | 1.3 | 5.4 | 7.6 | 22.1 | 7.5 | 7.3 | 37.7 | 2.8 | 95.7 |
| 1892-98 నుండి 96-97 వరకు | 6.1 | 1.3 | 4.9 | 6.4 | 22.5 | 8.4 | 6.9 | 38.5 | 1.6 | 96.6 |
| 1897-98 నుండి 1901-02 వరకు | 5.8 | 1.4 | 5.5 | 4.3 | 22.6 | 7.8 | 6.8 | 35.2 | 4.8 | 94.2 |
| 1902-03 నుండి 1906-07 వరకు | 5.9 | 1.6 | 8.2 | 3.1 | 23.2 | 7.3 | 9 | 37.1 | 1.8 | 97.2 |
| 1907-08 నుండి 1911-12 వరకు | 6.3 | 1.8 | 7.1 | 3.5 | 25.7 | 7.7 | 8.5 | 35.6 | 2.1 | 98.3 |
| 1912-13 నుండి 1916-17 వరకు | 6.0 | 1.9 | 6.2 | 2.1 | 28.2 | 7.3 | 9.3 | 35.1 | 1.5 | 97.6 |

బ్రిటిష్ ఇండియా స్టాటిస్టిక్స్, సంపుటం 11, ఫైనాన్షియల్ స్టాటిస్టిక్స్, 1920 పే. 7.

బాధ్యతారహిత ప్రభుత్వం ఎంత సార్వభౌమాధికారం కలిగినది అయినప్పటికీ పురోభివృద్ధిని సాధించే సామర్థ్యం దానికి ఉండదు. ఎందుకంటే తన సార్వభౌమాధికారాలను వినియోగించడంలో దానికి రెండు అతి తీవ్రమైన పరిమితులు ఉన్నాయి.[1] అందులో అంతర్గత పరిమిత మొదటిది. అధికారంలో ఉన్నవారి స్వభావం, ఉద్దేశాలు, ప్రయోజనాల వల్ల ఈ పరిమితి ఏర్పడుతుంది. సుల్తాను మహ్మదీయాన్ని, రద్దు చేయలేదు అంటే, పోప్, కాథిలిజాన్ని నిషేధించలేదూ అంటే, బ్రాహ్మణులు కులాన్ని ఖండించలేదూ అంటే, నీలికళ్ళ పిల్లలు ఆశ్రమమని బ్రిటిష్ పార్లమెంట్ ప్రకటించలేదు అంటే దానికి కారణం వారా పనులు చేయలేక కాదు. వారు అటువంటి పనులు చేయరు కాబట్టి వారా పనులు చేయలేదు. అదే విధంగా పురోభివృద్ధికి తోడ్పడే కొన్ని పనులను భారతదేశంలోని కార్యనిర్వాహక వర్గం చేయలేదూ అంటే దానికి కారణం వాటి పట్ల వారికి ఆసక్తి లేకపోవడమే.

అంతేకాదు తన స్వభావం, ఉద్దేశాలు, ప్రయోజనాల దృష్ట్యా కూడా అది భారత సమాజంలోని జీవశక్తుల పట్ల సానుభూతితో లేదు. భారత సమాజపు ఆశలు, ఆశయాలు, వాంఛలు, బాధలతో దానికి నిమిత్తం లేదు. భారత సమాజపు లక్ష్యాలకు అది వ్యతిరేకం. అది భారతదేశంలో విద్యను అభివృద్ధి చేయదు. స్వదేశీకి అది ప్రతికూలం. జాతీయతను పెంపొందించే ప్రతి అంశాన్ని అది అణచివేస్తుంది. ఈ అంశాలన్నీ దాని ఆదాయానికి గండికొట్టివే కనుక. అయితే ఈ పనులన్నిటినీ బాధ్యతారహిత ప్రభుత్వం చేయాలనుకున్నప్పటికీ దానికి ఆ అధికారం లేదు. ఎందువలనంటే, బయట నుండి వచ్చే ప్రతికూలతకు గల అవకాశాలు దాని అధికారాన్ని పరిమితం చేస్తున్నాయి కనుక. అది చేయగల కొన్ని పనులు ఉన్నప్పటికీ, తన అధికారానికి ప్రతికూలత వస్తుందేమోనన్న భయంతో అది ఆ పనులనుచేయదు. రోమన్ ప్రజలు తమ భగవంతుడిని ప్రార్థించడాన్ని సీజర్ అడ్డుకోలేదు. వలసలపై పన్ను విధించగలిగే అధికారం ఉన్నప్పటికీ ఆధునిక పార్లమెంటు ఆ పనిచేయడానికి సాహసించదు. అదే విధంగా, భారత ప్రభుత్వం కులవ్యవస్థను రద్దుచేయదు. ఏక పతీ విధానాన్ని నిర్దేశించదు. వారసత్వ చట్టాలను మార్పు చేయదు. కులాంతర వివాహాలను చట్టబద్ధం చేయదు. టీ తోటల యజమానులపై పన్ను విధించేందుకు ప్రయత్నించదు. పురోభివృద్ధిని సాధించడానికి, అమలులో ఉన్న సామాజిక జీవన నిబంధనావళిలో జోక్యం చేసుకోవాల్సి ఉంటుంది. అందులో జోక్యం చేసుకోవడం ప్రతికూలతకు దారితీయవచ్చు. అయితే ప్రజల నుండి వేరుపడని ప్రభుత్వం, ప్రజా ప్రభుత్వం పురోభివృద్ధి పథాన్ని తొక్కడానికి సాహసిస్తుంది. ఎందుకంటే, ఎక్కడ విధేయత అంతమయి, ప్రతికూలత మొదలవుతుందో తెలుసుకునే పరిస్థితిలో అది ఉంటుంది. కాని ప్రజలకు చెందని భారత కార్య నిర్వాహక వర్గం ప్రజల నాడిని గ్రహించలేదు.సారంశమేమంటే, భారత దేశంలో

1. దీనికి సంబంధించిన సంపూర్ణ చర్చ కోసం ఎ.వి.డైసీ రాసిన లా ఆఫ్ కానిస్టిట్యూషన్ 1915 పే.పే. 74-82 చూడండి.

అధికారంలో ఉన్న కార్య నిర్వాహక వర్గం తన అధికారంపై ఉన్న ఈ రెండు పరిమితుల మధ్య పడి బలహీనమై చైతన్యాన్ని కోల్పోయింది. పురోభివృద్ధికి దోహదపడే కార్యక్రమంలో కొంత భాగాన్ని అది చేపట్టలేదు. మిగిలిన భాగాన్ని అది చేపట్టదు. దాని ఫలితంగా, ప్రజల సామాజిక, నైతిక జీవనానికి సంబంధించినంత వరకూ మొఘలాయిల నుండి బ్రిటిష్ వారికి ప్రభుత్వం మారడమన్నది వారి దృష్టిలో వ్యవస్థ మార్పు కాదు. కేవలం పాలకుల మార్పు మాత్రమే. తన అవసరం మేరకు ఒకింత, ఉద్దేశ పూర్వకంగా మరొకింత బ్రిటిష్ ప్రభుత్వం "జోక్యం చేసుకోకూడదనే" సూత్రాన్ని ఆచరించడం వల్ల "భారతీయులు గతించిన తమ చరిత్రలోని ప్రభుత్వాలను ప్రస్తుత ప్రభుత్వానికి తేడా లేదు అని భావిస్తున్నారు. రాజకీయంగా ఒక నియంత నుండి మరొక నియంతకు మారడంగా మాత్రమే భావిస్తున్నారు. వ్యవస్థ ఏర్పాట్లను యధాతథంగా ఆమోదించారు. [1] తన కిచ్చిన పాత కోటును చూసి దానికి యధాతథపు ప్రతిరూపంగా అతుకులు, చిరుగులతో సహా కుట్టి గర్వపడే చైనా దర్జీ మాదిరిగా భారతీయులు కూడా తమ వ్యవస్థను పరిరక్షించుకున్నారు." [2]

అయితే భౌతికపరంగా కొంత పురోభివృద్ధి ఉందన్న విషయాన్ని త్రోసిపుచ్చలేం. ప్రపంచంలోని ఏ ప్రజలూ శాంతి, భద్రతల వల్ల ఒనకూరే ప్రయోజనంతోనే ఎక్కువ కాలం సంతృప్తిగా ఉండలేరు కద!

వారు మూగ, దద్దమ్మలు కాదు. శాస్త్రీయ, సూత్రాల ఆధారంగా తమకు కాలవలు, రోడ్లు నిర్మించారని, రైలు సౌకర్యం కల్పించారని, పోస్టు ద్వారా ఉత్తరాలు బట్వాడా చేశారని, కరెన్సీని మెరుగుపరిచారని, తూనికలు - కొలమానాలను క్రమబద్ధీకరించారని, ఖగోళ, భూగోళ, వైద్య శాస్త్రాల పట్ల తమకు గల అభిప్రాయాలను సరిదిద్దారని, అంతర్గత కుమ్ములాటలను నిలిపివేశారన్న కారణంగా ప్రజలు బ్యూరోక్రసీకి నిరంతరంగా అనుకూలంగా ఉంటా రనుకోవడం మూర్ఖత్వం. ఎంతటి సహనం కలిగిన ప్రజలైనా ఏదో ఒక రోజు కేవలం సామర్థ్యపు యంత్రాంగం కంటే మిన్నగా ఉండే ప్రభుత్వాన్నే డిమాండు చేస్తారు. పాశ్చాత్య ప్రజాస్వామ్య ప్రభుత్వ భావాల ప్రభావంతో ప్రభుత్వంలో మార్పు రావాలని భారతీయ ప్రజలు చాలా రోజులుగా డిమాండ్ చేస్తున్నారు. పార్లమెంటరీ కార్యనిర్వాహక వర్గంతో కూడిన పార్లమెంటరీ ప్రభుత్వం అన్నది వారు తమ లక్ష్యంగా పెట్టుకున్నారు.

ఈ లక్ష్యాన్ని సాధించేందుకు ప్రారంభమైన ప్రజా ఉద్యమం కాలక్రమేణా తీవ్రరూపం దాల్చి, భారతదేశంలోని కార్య నిర్వాహక వర్గం ఎదుటికి ఒక తీవ్ర సమస్యను తీసుకువచ్చింది. భారత దేశంలో ప్రభుత్వాన్ని ఏ విధంగా నడపాలి? బల ప్రయోగం ద్వారానా? లేక ప్రజామోదం ద్వారాను అధికారం అనేది చాలా అరుదుగా మాత్రమే తనంతట తానుగా ఆత్మహత్య చేసుకుంటుంది. ప్రజల ఇష్టపూర్వక విధేయతను సంపాదించ లేనప్పుడు, అది

1. తాము బర్మాను జయించినప్పుడు అక్కడ ఎన్నికపన్ను ఉండటమే దానికి కొనసాగింపు కారణం.
2. బెనార్డ్ హప్టన్. బ్యూరోక్రాటిక్ గవర్నమెంట్.

బల ప్రయోగానికి దిగుతుంది. భారతదేశంలోని కార్య నిర్వాహక వర్గం అనుసరించిన పద్ధతి అదే. క్రిమినల్, పీనల్ సంహితల ద్వారా సంక్రమించిన అధికారాలతో సంతృప్తిపడని కార్య నిర్వాహక వర్గం, ప్రపంచంలోని మరే ఇతర ప్రాంతంలోనూ లేనటువంటి అణచివేత చట్టాలతో భారత శాసనావళిని నింపింది. నేరారోపితుడైన వ్యక్తి కాని అతని న్యాయ ప్రతినిధి కాని లేకుండానే ప్రభుత్వ[1] ప్రత్యేక అనుమతితో విచారణ జరపడానికి, న్యాయ పీఠం లేకుండానే నేర విచారణకు అతనిని అంగీకరింప చేయడానికి 1908 క్రిమినల్ అమెండ్‌మెంట్ ఆక్టు XIV మేజిస్ట్రేట్‌కు అధికారమిచ్చింది. అదే చట్టంలోని మరొక నిబంధన ప్రకారం శాంతి భద్రతల నిర్వహణకు అడ్డువస్తుందని తాను భావించిన ఏ సమావేశాన్నయినా కార్య నిర్వాహణాధికారి చట్ట వ్యతిరేకమని ప్రకటించవచ్చు. ప్రభుత్వ ఖైదీల నిబంధనలు[1], చట్టాలు [2](ది స్టేట్ ప్రిజనర్స్ రెగ్యులేషన్స్ అండ్ ఆక్ట్స్) ఎటువంటి ఆధారాలు లేకపోయినా తాను అనుమానించిన వ్యక్తిని నిర్బంధించే అధికారాన్ని, కార్యనిర్వహణాధికారికి ఇచ్చాయి.

అంటే వారు రూపొందించిన హెబియస్ కార్పస్ చట్టాన్ని[3] సంపూర్ణంగా రద్దుచేయడమే. మరొక చట్టం [4] ప్రకారం కార్య నిర్వహణాధికారి ఏ ప్రాంతంలో నైనా 'మార్షల్ లా' విధించవచ్చు లేదా ఆ ప్రాంతాన్ని ప్రభుత్వం ముట్టడిలో ఉన్న ప్రాంతంగా ప్రకటించవచ్చు. ఆ ప్రాంతంలో సివిల్ కోర్టుల న్యాయ పరిధిని తాత్కాలికంగా రద్దు చేయవచ్చు. సైనిక కోర్టులకు అధికార పరిధి కల్పించవచ్చు. 1910 ఇండియన్ ప్రెస్ ఆక్టు పత్రికలపై సంపూర్ణంగా జబర్దస్తీ చెలాయిస్తుంది. భారత హైకోర్టుల లోని ఒక విజ్ఞుడైన న్యాయమూర్తి[5] అభిప్రాయం ప్రకారం ఆ చట్టం లోని నిబంధనలు ఎంత విస్తృతంగా ఉన్నాయి అంటే దాని పరిధి ఎంతవరకు అని వివరించడం కష్టం. ఆ నిబంధనలు, రాసే ప్రతిదానికి అనుమతి కావాలని కోరవచ్చు. ప్రామాణిక సాహిత్యాన్ని కూడా అది పట్టుకోవచ్చు. వ్యక్తిగత స్వేచ్ఛను, చర్చించే స్వేచ్ఛా హక్కులను ఏ విధంగా అణచివేశారో అదే విధంగా, అంతేబలంతో సమావేశపు హక్కును కూడా అణచివేశారు. దేశంలోని ఈ సాధారణ చట్టంలోని నిబంధనలతో పాటుగా, తన దృష్టిలో ప్రజా ప్రయోజనం అని భావించిన దానికి అనుగుణంగా ఏ ప్రజా సమావేశాన్నయినా నిషేధించడానికి ఒక ప్రత్యేక చట్టం కార్యనిర్వాహణాధికారికి విచక్షణాధికారాలను ఇస్తుంది.

---

1. 1818 బొంబాయి రెగ్యులేషన్ చట్టం III; 1827 బొంబాయి రెగ్యులేషన్ XXV; 1819 మద్రాస్ రెగ్యులేషన్II
2. 1850 XXIV చట్టం; 1853 III చట్టం.
3. ఎన్. గూస్. కంపారిటివ్ అడ్మినిస్ట్రేట్ లా 1916 పే: 480
4. 1857 IX చట్టం.
5. సర్ లారెన్స్ జెంకిన్స్, సి.జి., ఇన్‌రిమమ్మాదెలి ఇ.ఎల్.ఆర్. 40 కాల్ 466 (1913).
6. క్రిమినల్ ప్రొసిజర్ కోడ్‌లో 108, 144 సెక్షన్లు, ఇండియన్ పీనల్‌కోడ్‌లో 153 ఎ, 124ఎ, 120 ఎ, బి సెక్షను

ఈ అణచివేత చట్టాలను అమలుచేయడంలో జరిగే ఏ అతిక్రమణలకు బాధ్యత వహించాల్సిన భయంలేకుండా కార్యనిర్వాహణాధికారికి అనుకూలంగా ఈ చట్టాలు రూపొందించబడ్డాయి. శాంతి భద్రతలను పరిరక్షించే పేరుతో ప్రజల స్వేచ్ఛను అణచివేసేందుకు కార్య నిర్వాహణాధికారికి అధికారులను ఇవ్వడంతో పాటుగా, వాటిని అమలుచేయడంలో అతని ఏజెంట్లకు పూర్తి రక్షణ కల్పించారు.[1] పోలీసు చట్టాలను, ప్రెస్ చట్టాన్ని అమలుచేయడంలో జరిగే నష్టానికి కార్య నిర్వాహణాధికారి ఏజెంట్లపై సివిల్ కోర్టులలో చర్యలు తీసుకోకుండా రక్షణ కల్పించే నిబంధనలన్నీ ఆ చట్టాలలో ఉన్నాయి. అల్లర్లను అణచివేయడంలో పాలు పంచుకునే అధికారులు, సైనికులు, ఆ పనిలో, నమ్మకంతో వారు చేసే చర్యలకు నేరపరంగా బాధ్యులు కారు. ప్రభుత్వ అనుమతి లేకుండా వారి ఇతర చర్యలకు గాను వారిని విచారించే వీలు లేదు [2] అదే విధంగా ప్రభుత్వ అనుమతి ఉంటే తప్ప, అది కూడా ప్రభుత్వం సూచించిన మార్గంలో అయితేనే[3] గాని ప్రభుత్వ విధులను నిర్వహించడంలో జరిగిన నేరాలకు కార్య నిర్వహణాధికారులను విచారించడానికి కుదరదు. న్యాయస్థానాలకు అతీతంగా ఇటువంటి విచక్షణాధికారాలను వినియోగించినప్పుడు, శాంతికి బదులుగా దమన వాతావరణం నెలకొనడంలో ఆశ్చర్యం లేదు.

అయితే ఒక దేశంలో ప్రభుత్వాన్ని నడపడానికి బలప్రయోగం సాధనం కాదన్న విషయాన్ని త్వరలోనే తెలుసుకొనడం జరిగింది. ఇందుకు సంబంధించిన చరిత్ర తీర్పును బర్క్ చక్కగా సంక్షిప్తీకరించారు.[4] ఆయన ఇలా అన్నారు

"బల ప్రయోగం అన్నది కేవలం తాత్కాలిక చర్యే. అవరోధాలను అది తాత్కాలికంగా తొలగిస్తుంది. కాని, అవి తిరిగి తలెత్తకుండా మాత్రం తొలగించజాలదు. పూర్తిగా జయించిన దేశాన్ని పాలించడం కుదరదు. బలప్రయోగానికి ఉన్న మరొక అభ్యంతర మేమంటే, దానికున్న అనిశ్చితత్వం. భయానక సృష్టి అనేవి ఎల్లప్పుడూ బలప్రయోగ ప్రభావం కాదు. ఆయుధం విజయం కాదు: నువ్వు విజయం సాధించకపోతే, అన్యసాధనాలు లేకుండా పోతాయి; మధ్యవర్తిత్వం విఫలమైనప్పుడు బల ప్రయోగం అనే సాధనం మిగిలి ఉంటుంది. కాని బల ప్రయోగం విఫలమైనప్పుడు మరింకే మధ్యవర్తిత్వానికి అవకాశం ఉండదు. అధికారం, శక్తి అనే వీటిని సహృదయంతో కొన్ని సార్లు కొనుగోలు చేయవచ్చు. అయితే విజయం సాధించలేని హింస వాటిని, విజ్ఞప్తుల ద్వారా 'బిచ్చం'గా పొందజాలదు. బల ప్రయోగానికి ఉన్న మరొక అవరోధమేమంటే దేన్ని సాధించటానికైతే బల ప్రయోగాన్ని ఉపయోగిస్తామో ఆ లక్ష్యమే దాని వల్ల చెడిపోతుంది. దేని కోసమైతే మనం పోరాడతామో

1. ఎన్. ఘోష్ పే. 601
2. క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ 1898 చట్టం Vలో అధ్యాయం IX 128, 130, 132 సెక్షన్లు.
3. పైన చెప్పిన చట్టం సెక్షన్ 197.
4. ఆన్ కన్సిలయేషన్ విత్ అమెరికాపై ప్రసంగం.

[ప్రజల విధేయతను సంపాదించడం కోసం] సాధించుకున్నది చివరికి అది కాకుండా పోతుంది".

ప్రజామోదంతో ప్రభుత్వం అన్న అంశాన్ని నిజానికి భారత కార్య నిర్వాహక వర్గం చాలా రోజుల క్రితమే ఒక రాజకీయ విజ్ఞతాసూత్రంగా అంగీకరించింది. భారత శాసనసభ నిర్మాణంలో కాలానుగతంగా చేసిన మార్పులను జనేచ్ఛను ప్రతిబింబించాలన్న ప్రయోజనం కోసం ఉద్దేశించినవే. ఫలితంగా ఒక దశలో కార్యనిర్వాహక వర్గానికి, భారతశాసన సభకు మధ్య ఆశ్చర్యకర స్థాయిలో అంగీకారం కుదిరినట్లు కనిపించింది.[1] ప్రతి శాసనానికి శాసనసభలోని మెజారిటీ ఆమోదం ఉన్నట్లు కనిపించింది. అయితే * ప్రజామోదంతో ప్రభుత్వం అనేది అంతా ఒక బూటకం. భారత శాసనసభ నిర్మాణంలో కాలానుగతంగా చేసిన మార్పులన్నిటినీ విశ్లేషిస్తే, ఈ మార్పుల వెనుక ఉద్దేశం. శాసనసభను దుర్బలమైన సంస్థగా లేదా కార్య నిర్వాహక వర్గం చేతిలో కీలుబొమ్మగా చేయడమే అని స్పష్టం అవుతుంది.

మొట్టమొదటి సారిగా 1853లో శాసనసభను కార్య నిర్వాహకవర్గం నుండి వేరుగా ఏర్పాటు చేశారు. [2] అయితే 1861 శాసన సభ నిర్మాణాన్ని తిరిగి మార్పు చేశారు.[3] దానికి చెప్పిన కారణమేమంటే శాసన సభ భారత ప్రజలకు ప్రాతినిధ్య సంస్థ కాదని.[4] వివిధ రాష్ట్ర ప్రభుత్వాల అధికారుల వర్గం నుండి శాసనసభ సభ్యులను తీసుకోవడం జరిగేది. శాసనసభను ప్రజలకు ప్రాతినిధ్యం వహించే సంస్థగా చేసేందుకు గాను ప్రజల నుండి గవర్నర్ ఎంపిక చేసి నామినేట్ చేసే సభ్యులతో శాసనసభ మార్పు జరగాలని 1861 చట్టం సూచించింది. అయితే కార్య నిర్వాహక వర్గం సలహా మేరకే సభ్యులను నామినేట్ చేయాలని కూడా ఆ చట్టం చెప్పిందనుకోండి. తిరిగి 1892 చట్టం, దేశంలోని ప్రజా సంస్థలు ఎంపిక చేసిన వారిని గవర్నర్ జనరల్ శాసనసభకు నామినేట్ చేయాలని నిర్దేశించింది. శాసనసభ నిర్మాణంలో చేసిన ఈ మార్పులు దానికి స్వేచ్ఛను ప్రసాదించేవిగా కనపడతాయి. అయితే శాసనసభను ప్రాతినిధ్య సంస్థగా చేయడంతో పాటుగా కార్య నిర్వాహక వర్గం అంతటి శక్తివంతమైన సంస్థగా రూపొందించే ధోరణి ఇదేనా? అందుకు పూర్తిగా విరుద్ధమైన ధోరణి ఇది. శాసనసభ ప్రాతినిధ్య స్వభావాన్ని సంతరించుకుంది.

1. 1833 వరకూ కార్య నిర్వాహక వర్గమే శాసన సభగా కూడా ఉండేది. 1833లో ఒక న్యాయ సభ్యుడిని కార్యనిర్వాహకవర్గంలో సమతి అదనపు సభ్యుడుగా చేర్చారు. చట్టాలను రూపొందించే విషయంలో కార్యనిర్వాహకవర్గానికి తోడ్పడటం వరకే అతని విధులు పరిమితం చేయబడ్డాయి. 1853లో అతనిని కార్యనిర్వాహకసమితిలో కలిపారు.
2. 16, 17 విక్టోరియా సి. 95.
3. 24, 25 విక్టోరియా సి. 67
4. 1853 చట్టం ద్వారా కేంద్ర శాసనసభ భారత ప్రభుత్వపు కార్య నిర్వాహక వర్గ సమితి సభ్యులకు తోడుగా బెంగాల్, మద్రాస్, బొంబాయి, వాయువ్య సరిహద్దు రాష్ట్రాల నామినేటెడ్ అధికార ప్రతినిధులు, బెంగాల్ రాష్ట్ర హైకోర్టుకు చెందిన ఇద్దరు న్యాయమూర్తులతో కూడిన నామినేటెడ్ సభ్యులతో ఏర్పడింది.

కాని, తన నియంత్రణాధికారాన్ని కోల్పోయింది. 1853 చట్టం క్రింద శాసనసభకు ఉన్న అధికారాలు 1861 చట్టం క్రింద శాసనసభకు ఉన్న అధికారాల కన్నా చాలా విస్తృతమైనవి. 1861 చట్టం క్రింద భారత శాసనసభ, ఇంగ్లాండ్‌లోని హౌస్ ఆఫ్ కామన్స్ నమూనాలో వ్యవహరిస్తూ, సాధారణ, సంపూర్ణ చట్టాలతో పాటుగా, పాలనా వ్యవహారాలను కూడా చూసేది. సర్ సి. లిబర్ట్ మాటల్లో చెప్పాలంటే, కార్య నిర్వాహక ప్రభుత్వ చర్యలను ప్రశ్నిస్తూ, చర్చిస్తూ శాసనసభ స్వాతంత్ర్యాన్ని ప్రదర్శించింది. కార్య నిర్వాహక ప్రభుత్వం చేసే అధికార దుర్వినియోగాన్ని విచారించడానికి తనకు అధికారం ఉందని భావించేది. స్థానిక పాలనా వ్యవహారాల జమా లెక్కలను, నివేదికలను తెప్పించేది. ప్రజా ప్రయోజనాలకు సంబంధించిన అంశాలపై దీర్ఘకాల ప్రశ్నలను వేసి చర్చించేది. కార్య నిర్వాహక వర్గంతో ప్రమేయం లేకుండా స్వతంత్రంగా తీర్మానాలను ప్రవేశపెట్టి ఆమోదించేది. ఆ కాలంలో లార్డ్ కానింగ్ రాసిన ఒక లేఖలో, హౌస్ ఆఫ్ కామన్స్ తరహాలో వ్యవహార పద్ధతులను భారత శాసనసభ అనుసరిస్తోందని పేర్కొన్నాడు. కౌన్సిల్‌లో ఉన్న 12 మంది పెద్ద మనుషులను అదుపులో ఉంచేందుకు 136 స్టాండింగ్ ఆర్డర్లు ఉన్నాయని పేర్కొన్నాడు. సర్ లారెన్స్ పీల్ మాటల్లో క్లుప్తంగా చెప్పాలంటే యావత్తు దేశం తరుపున ప్రాతినిధ్యం వహించినట్లుగా అధికార పరిధిని ఆ వ్యవస్థ సంపాదించింది. 1853 చట్టం ప్రకారం రూపొందించిన శాసనసభలో ఇదే ఒక లోపంగా పరిగణించారు (!!) అందువల్లే కార్య నిర్వాహక వర్గ ఆధిపత్యాన్ని నెలకొల్పడమే అవసరమని భావించి, శాసనసభ నిర్మాణంలో తెచ్చే సంస్కరణలన్నీ ఆ దిక్కుగా ప్రయత్నించాయి. ప్రజా ప్రాతినిధ్య లక్షణం లేకపోవడమే శాసనసభ పునర్నిర్మాణానికి కారణంగా చెప్పారు. 1861 చట్టంలో ప్రవేశ పెట్టిన కుహనా ప్రాతినిధ్య వ్యవస్థ క్రింద శాసనసభను పూర్తిగా కార్య నిర్వాహక వర్గం చేతిలో కీలుబొమ్మను చేశారు. నామినేషన్ సభ్యులతో రూపొందించబడటంతో శాసనసభలో చీలిక వచ్చింది. వారసత్వ హక్కు లేకున్నట్లయితే ఏ వ్యక్తి అయినా శాసనసభలో కూర్చోవాలంటే అధికార ఆమోదం ఉండాల్సింది. ఈ అధికార ఆమోదం అనేది అధికారంలో, ఉన్నవారికి అతని విధేయతను బట్టి ఉంటుంది. శాసనసభలో అధికార, అనధికార నామినేటెడ్ సభ్యులు కార్య నిర్వాహక వర్గ సంతృప్తి మేరకే సభ్యత్వాన్ని పొంది శాసనసభలో ప్రవేశించ గలుగుతారు. అందువల్ల శాసనసభలో ఏదైనా ఒక చర్యపై చీలిక వచ్చినప్పుడు వారు తప్పనిసరిగా కార్య నిర్వాహక వర్గాన్నే బలపరుస్తారు. నామినేటెడ్ సభ్యులయిన అధికార సభ్యులు ఎల్లప్పుడు కార్య నిర్వాహక వర్గం అదుపులోనే ఉంటారు. వీరు తాము కార్య నిర్వాహక వర్గంలో భాగమన్న కారణంగానో లేదా కార్య నిర్వాహక వర్గానికి కట్టుబడి ఉండాలన్న కారణంగానో కార్య నిర్వాహక వర్గం ఇచ్చే ఆజ్ఞలను శిరసావహిస్తారు. ఇక కార్య నిర్వాహక వర్గానికి వ్యతిరేకంగా ఉంటారని చెప్పుకునే అనధికార నామినేటెడ్ సభ్యులు స్వతంత్ర వ్యక్తిత్వం లేనివారు. వారు ఎంతసేపు కార్య నిర్వాహకవర్గాన్ని వ్యతిరేకించాలని కాకుండా దానికి అనుగుణంగా ఉండాలనుకునేవారు. అయితే, స్వతంత్ర వ్యక్తిత్వం కలిగిన వ్యక్తులుగా

ఉన్నప్పటికీ వారు కార్య నిర్వాహక వర్గంపై ఆధిపతులు కాలేరు. ఎందుకంటే రాజ్యాంగ చట్ట నిబంధనలు, శాసనసభా పద్ధతులకు సంబంధించిన నియమాలు శాసనసభను పూర్తిగా అధికార రహితంగా చేసి కార్య నిర్వాహక వర్గ అభీష్టాలకు వ్యతిరేకంగా నడవలేనట్లు చేశాయి. 1853 నుండి 1861 వరకూ శాసనసభ శాసన, పాలనా వ్యవహారాలకు సంబంధించిన ప్రశ్నలను రెండింటినీ కూడా పరిశీలించేది. 1861 నుండి కేవలం శాసన వ్యవహారాలకు సంబంధించి మాత్రమే శాసనసభ సమావేశమయ్యేది. ఈ పరిమితి ఫలితంగా బడ్జెట్‌కు సంబంధించి తీర్మానాన్ని ప్రవేశపెట్టడానికి కాని, ప్రశ్నలను వేయడానికి కాని శాసనసభకు వీలు లేకుండా పోయింది. శాసనసభ తన మొట్టమొదటి 30 ఏళ్ళలో 16 సందర్భాలకు పైబడి కనీసం బడ్జెట్‌ను చర్చించనైనా చర్చించలేదు. నూతనంగా పన్నులను విధిస్తూ చట్టాలను చేయడం వల్లనే మిగిలిన సందర్భాలలో శాసనసభ బడ్జెట్‌ను చర్చించింది. తాను అవసరమని భావించిన ఇతర శాసనాల విషయంలో మాదిరిగానే కార్య నిర్వాహక వర్గం అధికార, నామినేటెడ్ సభ్యుల సహకారంతో శాసనాలను ఆమోదింప చేసుకోగలిగేది. 1892 ఇండియన్ కౌన్సిల్స్ చట్టం ప్రకారం వార్షిక ఆదాయ - వ్యయ పట్టికపై చర్చించే హక్కు, ప్రశ్నలు వేసే హక్కు శాసనసభకు సంక్రమించాయి. 1853 చట్టం క్రింద శాసనసభకు ఉన్న ఆధిపత్యాన్ని తిరిగి దానికి సంక్రమింపచేయడానికే ఈ అధికారాలను ఇచ్చారు అన్నది సందేహాస్పదం.

కార్య నిర్వాహక వర్గంపై శాసనసభకు అధికారం, స్వతంత్రం ఇచ్చే నిజమైన చర్యలు చేపట్టే విషయంలో లార్డ్ మోర్లే సంస్కరణలు కూడా వెనకతట్టునే ఉన్నాయి. 1909 సంస్కరణలలో నేరుగా లేదా ఎంపిక తరువాత నామినేట్ చేసే పద్ధతి స్థానంలో శాసనసభ కూర్పుకు ప్రాతిపదికగా ఎన్నిక అనే పద్ధతిని ప్రవేశపెట్టారు. అదే సమయంలో శాసనసభా వ్యవహార సరళికి సంబంధించిన విషయంలో, సాధారణ ప్రజా ప్రయోజనాల విషయంలోనూ, ఆదాయ - వ్యయ పట్టిక విషయంలోనూ తీర్మానాలను ప్రవేశపెట్టడానికి అనుబంధ ప్రశ్నలను వేయడానికి సభ్యులకు అధికారాలివ్వడం ద్వారా శాసనసభకు స్వేచ్ఛ నివ్వడం జరిగింది. కార్య నిర్వాహక వర్గ ఆధిపత్యం ఏ మాత్రం దెబ్బ తినకుండా శాసనసభకు స్వేచ్ఛనిచ్చే వీరి ప్రయత్నంలో భాగమే ఇది అని నిరూపించడానికి కొద్దిపాటి విశ్లేషణ చాలు. [1] కార్య నిర్వాహక వర్గ ఆధిపత్యం అనేది (1) శాసనసభకు నామినేట్ చేయబడిన ప్రభుత్వ అధికారుల మెజారిటీ ద్వారా, (2) శాసనసభా వ్యవహార సరళికి సంబంధించిన నియమాలను నియంత్రించడం ద్వారా, కొనసాగించబడింది. శాసనసభ

1. ఐరిష్ హోమ్‌రూల్ ఉద్యమాన్ని బలపర్చడం ద్వారా ఉదారవాద నాయకుడిగా లార్డ్ మోర్లే ప్రపంచ ప్రఖ్యాతి పొందారు. భారతదేశంలో రాజకీయ సంస్కరణలను ప్రవేశపెడుతూ ఆయన ఇలా అన్నారు. అధికారిగా, సలహాదారునిగా నా జీవితం 20 రెట్లు ఎక్కువగా ఉంటుందని తెలిసినప్పటికీ భారతదేశంలో పార్లమెంటరీ వ్యవస్థను ప్రవేశపెట్టడానికినేను విచారిస్తాను. ప్రస్తుతం నేను కోరుకుంటున్న లక్ష్యం భారతదేశంలో పార్లమెంటరీ వ్యవస్థ కాదు.

కూర్పుకు ఎన్నికను[1] ప్రాతిపదికగా 1892 చట్టం అంగీకరించినప్పటికీ, ఎన్నికైన సభ్యులు తాము ప్రాతినిధ్యం వహించే ప్రజల అభీష్టాలకు కార్యరూపం ఇవ్వలేనంత మైనారిటీలో ఉండేవారు. కార్య నిర్వాహక వర్గం అనుమతిస్తే తీర్మానాలను ప్రవేశపెట్టే అధికారం వారికుంది.[2] అయితే కార్య నిర్వాహక వర్గం తప్పనిసరిగా వాటిని శాసనసభలో చర్చింపజేయాల్సిన అవసరం లేదు. శాసనసభ తీర్మానాలు కార్య నిర్వాహక వర్గానికి కేవలం సలహాలు మాత్రమే. కార్య నిర్వాహక వర్గం ఖచ్చితంగా వాటిని అమలు చేయాల్సిన అవసరం లేదు. ఈ ప్రత్యక్ష అవరోధం శాసనసభలో ఎన్నికైన సభ్యులకు కార్య నిర్వాహక వర్గానికి మధ్య పొరపొచ్చాలు సృష్టించింది. ఒక విధంగా 1909 సంస్కరణలు అవకతవకలమయం అని చెప్పవచ్చు. 1909కి ముందు ఏ ఘర్షణ తలఎత్తినా అది శాసనసభకు వెలుపలే తలఎత్తేది. ఎందుకంటే ఎన్నికల నియమాలు, వ్యవహార సరళి నిబంధనలు శాసనసభను పూర్తిగా లొంగి ఉండేటట్లు చేశాయి. శాసనసభ ఏ విధంగాను ధిక్కరించేందుకు అవకాశం లేకుండా చేశారు.

అయితే 1909 సంస్కరణల్లో శాసనసభను స్వతంత్రం చేసేందుకు, అదే సమయంలో దానిని లొంగదీసి ఉంచేందుకు ఒక ప్రయత్నం జరిగింది. ఇది ఎంతో తెలివిగల పనే అయినప్పటికీ, కార్య నిర్వాహక వర్గానికి, ప్రజాశక్తులకు మధ్య అందర్గతంగా ఉన్న ఘర్షణను ఉపరితలం మీదకు తీసుకువచ్చింది. ప్రొఫెసర్ రెడ్లిచ్ మాటలలో చెప్పాలంటే శాసనసభను నియంత్రించే నియమావళి పద్ధతి లేదా ఎన్నిక పద్ధతి అనేది పార్లమెంటరీ నియంత్రణలోనూ అంటే మొత్తం రాజ్య నియంత్రణలోనూ ఉన్న ఉద్రిక్తతను సూచించే రాజకీయ వత్తిడి కొలమానం.[3] వత్తిడిని కొలిచే ఈ కొలమానాన్ని మొదట్లో అవకతవకగా రూపొందించవచ్చు, లేదా క్రమంగా వాస్తవ ఉద్రిక్తతను తప్పుగా సూచించే విధంగా దానికదే చెడిపోనూ వచ్చు. అయితే భారతదేశం విషయంలో మాత్రం, ఎన్నికలు, శాసనసభా వ్యవహారాల నియమాలకు సంబంధించి కార్య నిర్వాహక వర్గం కాలానుగతంగా ముఖ్యంగా 1909లో చేసిన మార్పులు రాజకీయ యంత్రంలో ఉన్న ప్రమాదకరమైన పరిస్థితిని మరుగున పెట్టి పరిస్థితి గురించి తప్పుడు అవగాహనను కలిగించే విధంగా దానిని అవకతవకగా

1. ఇది ఒక విధంగా ఎంపిక వ్యవస్థే. అయితే 1861 చట్టానికి 1892 చట్టానికి ఉన్న తేడా ఏమిటంటే, 1861 చట్టంలో కార్య నిర్వాహక వర్గం ప్రభుత్వం తనిష్టమైన వారిని శాసనసభకు నామినేట్ చేసేది. 1892 చట్టం ప్రకారం సభ్యులను నామినేట్ చేసే విషయంలో సలహా ఇచ్చేందుకు సామర్థ్యం కలిగిన వారు అని అది భావించిన వారి సలహా మేరకు కార్య నిర్వాహకవర్గం శాసనసభకు సభ్యుల నామినేట్ చేస్తుంది. అయితే ఆ సలహా మేరకు ఖచ్చితంగా వారినే నామినేట్ చేయాలనేం లేదు. రెండవ చట్టంలో మొదటి చట్టంలో ఉన్నదే మరొక రూపంలో ఉంది.

2. చట్టపరంగా వైస్రాయ్ కౌన్సిల్ అధ్యక్షుడు. కాని అతడు తప్పనిసరిగా కార్య నిర్వాహక వర్గ సమితి సలహా మేరకు పనిచేస్తాడు.

3. జె. రెడ్లిచ్, పార్లమెంటరీ ప్రొసీజర్ వాల్యూమ్ III పే. 198.

రూపొందించారు. శాసనసభ సభ్యులంతా కార్య నిర్వాహక వర్గ ఆమోదంతో నామినేటెడ్ సభ్యులుగా ఉన్నంత కాలం అంతా సజావుగానే సాగింది. ప్రజల ఆమోదంతో ఎన్నికైన సభ్యులు శాసనసభలో ప్రవేశించడం ప్రారంభించడంతో అందులోని లొసుగులు స్పష్టమయ్యాయి. ఎన్నికైన సభ్యులను జీవచ్ఛవాలుగా చేయడంతో, వారు శాసనసభా వ్యవహార సరళికి సంబంధించి ఏ సూత్రాలనైతే గొప్ప సిద్ధాంతపరమైన పునాదిగా పేర్కొన్నారో వాటిని నిరోధించడం, సవాలుచేయడం ప్రారంభించారు. సభ్యుల మధ్య అసమానత, శాసనసభా నిర్వహణకు సంబంధించిన నియమాలు, వాక్ స్వాతంత్ర్యం, మెజారిటీ సూత్రాల గురించి ఎప్పుడైతే ఒక పార్టీ ఫిర్యాదు చేసిందో, అప్పుడు రాజ్య జీవనంలో కొన్ని తీవ్రలోపాలు ఉన్నాయనడానికి అది ప్రమాదకరమైన సూచనగా గుర్తించాలి. అటువంటి ఘర్షణ తలెత్తినప్పుడు ప్రాతినిధ్య అసెంబ్లీ పద్ధతులను సంస్కరించాలా లేక దేశ రాజ్యాంగాన్ని సంస్కరించాలా అన్నది నిర్ణయించాల్సింది రాజనీతిజ్ఞుడే.

శాసనసభ లోపల వ్యతిరేకత, నిస్పృహ పెరుగుతున్న సూచనలు కనపడుతున్నాయి. నిష్ఫలమైన ప్రయత్నాల నుండి ఇవి ఉద్భవించాయి. శాసనసభ వెలుపల ఈ భావాల పెరుగుదల మరింత వేగంగా ఉంది. ఎందుకంటే, విద్యావంతులైన భారతీయులలో జాతీయతాభావం, రాజకీయ అధికారం పొందాలన్న కోరిక అతివేగంగా పెంపొందసాగింది. పరిమితమైన అధికారాలు కలిగిన శాసనసభ తగినంత రాజకీయ అధికారాన్ని ఇవ్వదన్నది నిస్సందేహంగా తేలిపోయింది. దేశ రాజకీయ పునర్నిర్మాణం గురించి ఆలోచించిన వారు ఈ వాస్తవాన్ని గ్రహించడం వల్ల, కేవలం పద్ధతులకు సంబంధించిన సంస్కరణలతో ప్రయోజనం లేదని తెలుసుకున్నారు. రాజ్యాంగ సంస్కరణ మాత్రమే దేశాన్ని అరాచకం నుండి రక్షించగలదని తెలుసుకున్నారు.

అయితే భారత రాజ్యాంగానికి చేయవల్సిన మార్పుల విషయంలో చెప్పుకోదగినంతగా అభిప్రాయ భేదాలున్నాయి. భారత జాతీయ కాంగ్రెస్; ముస్లింలీగ్‌లు ప్రతిపాదించిన పథకం గురించి మన మిక్కడ పేర్కొనవచ్చు. క్లుప్తంగా దీనిని కాంగ్రెస్ - లీగ్ పథకమని పిలుస్తున్నారు.[1]

కేంద్ర శాసనసభలో ఐదింట నాలుగు వంతులు ఎన్నికైన సభ్యులు ఉండాలని ఈ పథకం డిమాండ్ చేస్తోంది. కార్య నిర్వాహకవర్గంలో సగం మంది భారతీయులు ఉండాలని, వారు ఎన్నికైన శాసనసభ్యుల చేత ఎన్నుకోబడాలని ఈ పథకం డిమాండ్ చేసింది. ఆర్థిక, శాసన విషయాలలో శాసనసభకు సంపూర్ణ అధికారాలు ఉండాలని ఈ పథకం కోరింది. తీర్మానాల రూపంలో శాసనసభ చేసే సూచనలు కార్య నిర్వాహక వర్గం తప్పనిసరిగా పాటించాలని పథకం పేర్కొంది. భారతీయుల తరుపున వారి కోరికలను గురించి ప్రధాన

1. ఈస్ట్ ఇండియా రాజ్యాంగ సంస్కరణలలో ఇది ఉంది. 1918 లోని 9178 పేజీ 98 వ పేరా.

భారత రాజకీయ పక్షాలు సమర్పించిన సంపూర్ణ, సమగ్ర పత్రం ఇప్పటి వరకూ ఇదే. కాని ఈ పథకాన్ని విశ్లేషిస్తే భారత రాజకీయ వేత్తల అల్ప రాజకీయ మేధస్సును ఇది తెలియజేస్తున్నదనవచ్చు. బ్రిటిష్ ఇండియాలో బాధ్యతాయుత ప్రభుత్వమన్న లక్ష్యాన్ని పరిపూర్ణంగా సాధించటానికి ఈ పథకాన్ని రూపొందించారు. కాని ఇది మంచి ప్రభుత్వమన్న లక్ష్యాన్ని కూడా సాధించేదిగా లేదు. కార్య నిర్వాహక వర్గాన్ని తన ఇష్టప్రకారం రూపొందించడానికి, తొలగించడానికి శాసనసభకు అధికారం ఉండాలని ఈ పథకం కోరలేదు. తొలగించ వీలులేని కార్య నిర్వాహక వర్గం దేశపాలనను శాసనసభ ఆజ్ఞల మేరకు నిర్వహించాలని మాత్రమే ఈ పథకం కోరింది. లార్డ్ మోర్లే ప్రతిపాదించిన పథకానికి ఇది ఒక విస్తృత రూపం మాత్రమే. ప్రభుత్వంలో భారతీయ అంశాన్ని లార్డ్ మోర్లే ప్రవేశపెట్టాడు. ప్రభుత్వ శాసనాంగం ద్వారా కార్య నిర్వాహక వర్గంపై భారతీయ అభిప్రాయం చూపే ప్రభావానికి అదనంగా భారతీయుల అభిప్రాయానికి, సలహాలకు కొంత బలం ఉండేందుకు వీలుగా ఆయన ఈ పని చేశాడు. కాంగ్రెస్ - లీగ్ పథకాన్ని రూపొందించినవారు, కార్యనిర్వాహక వర్గం, శాసనసభలలో భారతీయ అంశాన్ని మాత్రమే పెంచారు. శాసనసభ అభీష్టాన్ని కార్య నిర్వాహక వర్గం తిరస్కరిస్తే ఏమవుతుంది అన్న విషయాన్ని గ్రహించకుండానే శాసనసభ చేసే సూచనలను కార్య నిర్వాహక వర్గం పాటించేలా చేసేలక్ష్యంతో నిబంధనలను రూపొందించారు. ఈ పథక సారాంశాన్ని చూస్తే కార్య నిర్వాహక వర్గం చట్టపరంగా పార్లమెంట్‌కు బాధ్యత వహించేదిగా, ఆచరణలో ఎన్నికైన శాసనసభకు జవాబుదారి గానూ ఉండేటట్లు రూపొందించారు. ఈ విధమైన వేరు వేరు ఆమోదానుమతులు పొందాల్సిన పరిస్థితి వల్ల శాసనసభకు, కార్య నిర్వాహక వర్గాన్ని తొలగించే అధికారం లేకుండానే దానిని పనిచేయనీయకుండా చేసే అధికారం వస్తుంది. ఘర్షణ తలెత్తితే ఓటర్లకు విజ్ఞప్తి చేయడం ద్వారా శాసనసభను మార్చే మార్గాలు లేనందువల్ల, శాసన అభీష్టాన్ని గౌరవించని సందర్భాలలో కూడా కార్య నిర్వాహక వర్గం ప్రభుత్వాన్ని నడపాల్సి వస్తుంది. భారత రాజ్యాంగాన్ని సంస్కరించేందుకు గతంలో చేసిన ప్రయత్నాల మాదిరిగానే ఈ పథకం కూడా అసమగ్రమైంది, అసంపూర్ణమైంది. ఎందుకంటే, ఈ పథకంలో కార్య నిర్వాహక వర్గం, శాసనసభ విభిన్న శక్తుల నుండి ఆమోదాన్ని పొందుతాయి. విభిన్న శక్తులకు బాధ్యత వహిస్తాయి. కార్య నిర్వాహక వర్గం, శాసనసభలకు ఆమోదానుమతులు తెలిపే ఈ రెండు విభిన్న శక్తుల మధ్య ఏకాభిప్రాయం కుదరకపోవచ్చునని, అటువంటి సందర్భాలలో ఘర్షణ వస్తుందని ఈ పథకం విస్మరించింది. అందుకే ఈ పథకం అసమగ్రమైంది. పార్లమెంటేతర కార్య నిర్వాహక వర్గం ఉన్నప్పుడు ఈ ఘర్షణ తప్పనిసరిగా వస్తుంది. పార్లమెంటరీ కార్య నిర్వాహక వర్గంతో ఏదో ఒక రూపంలో ఉండే పార్లమెంటరీ ప్రభుత్వమే ఈ ఘర్షణను నివారించడానికి ఉన్న ఏకైక మార్గం.

ఈ అంశం దృష్ట్యా భారత రాజ్యాంగాభివృద్ధి పరంపరలో 1917 ఆగస్టు 20 ప్రకటన ఒక మైలురాయి లాంటిది. ఆరోజున భారత రాజ్య కార్యదర్శి హౌస్ ఆఫ్

కామన్స్‌లో ఈ విధంగా ప్రకటించారు. "బ్రిటిష్ సామ్రాజ్యంలో అంతర్భాగంగా భారతదేశంలో క్రమంగా బాధ్యతాయుత ప్రభుత్వాన్ని సాధించే ఉద్దేశ్యంతో స్వయంపాలనా సంస్థలను క్రమంగా అభివృద్ధి చేసేందుకు, పాలనకు సంబంధించిన ప్రతి శాఖలోనూ భారతీయులను పెంచాలన్నది చక్రవర్తి విధానంగా ఉంది. దీంతో భారత ప్రభుత్వం సంపూర్ణంగా ఏకీభవిస్తుంది."

"దశల వారీగా మాత్రమే ఈ విధానంలో అభివృద్ధిని సాధించగలం. భారత ప్రజల అభివృద్ధి, సంక్షేమ బాధ్యతలు బ్రిటిష్, భారత ప్రభుత్వాలపై ఉన్నాయి. ఏ చర్యలు ఏ దశలో తీసుకోవాలి అని నిర్ణయించాల్సింది కూడా వీరే. నూతన విధానం వల్ల కొత్తగా సేవా అవకాశాలు పొందేవారి సహకారమే వీరికి మార్గదర్శకత్వం కావాలి. భారతీయుల నుండి అందే సహకారం పైనే వీరు తమపై గల బాధ్యతలను నిర్వహించగలరు".

ఈ మహత్తర ప్రకటన ఒక శకాంతానికి, నూతన శకారంభానికి నాంది పలుకుతోంది. తాను, తగిన సందర్భం అని భావించినప్పుడే అధిక భాగస్వామ్యం ఇవ్వడం, ప్రభావితం చేసేందుకు, విమర్శించేందుకు అవకాశాలు ఇవ్వడమే తప్ప, ప్రభుత్వాన్ని నియంత్రించడానికి ఎన్నడూ అవకాశమివ్వని పాత భావనను ఈ నూతన విధానం ఖచ్చితంగా అంతమొందించింది. కార్య నిర్వాహక వర్గాన్ని రూపొందించడానికి, తొలగించడానికి కూడా శాసనసభకు అధికార మివ్వడమే ఈ నూతన భావ లక్ష్యం. తత్ఫలితంగా ప్రభుత్వం ప్రజలయొక్క, ప్రజల కొరకే కాకుండా ప్రజల ద్వారా కూడా రూపొందే ప్రభుత్వమవుతుంది. దేశ రాజకీయ వ్యవస్థల ప్రాతిపదికలో ఇటువంటి విధానపరమైన మార్పు తీసుకురావడం దేశ, ఆర్థిక, శాసన, పాలనాసంస్థల మధ్యగల సంబంధాలలో కూడా మార్పు తీసుకువస్తుంది. 1919 సంస్కరణల చట్టానికి అనుగుణంగా రాష్ట్ర విత్త వ్యవస్థలో తీసుకువచ్చిన మార్పులలో, వ్యవస్థలో ఆనాటికున్న అంతర్గత లోపాలేవీ లేవు. పైపెచ్చు ఈ వ్యవస్థ చక్కగా పనిచేయగలిగేదే. అయితే దేశ ప్రభుత్వ వ్యవస్థలో చట్టం తీసుకు రాదల్చిన విప్లవాత్మకమైన మార్పు ఫలితంగా మొత్తం వ్యవస్థ అసమగ్రంగా తయారయి ఈ మార్పులు ప్రభావితమయ్యాయి.

ఈ మార్పులు ప్రభావం, పరిధి, ఔచిత్యం రాబోయే రెండు అధ్యాయాల విషయంగా ఉంటుంది.

□□

# అధ్యాయం XI
# మార్పు స్వభావం

భారతదేశంలో క్రమంగా బాధ్యతాయుత ప్రభుత్వాన్ని నెలకొల్పడం బ్రిటిష్ ప్రభుత్వ భవిష్యత్ విధాన లక్ష్యమని 1917 ఆగస్టు 20ప్రకటన పేర్కొన్నది. మాంటేగ్ - చేమ్స్‌ఫర్డ్ రాజ్యాంగ సంస్కరణల నివేదిక ఈ ప్రకటనకు కార్యరూపం ఇచ్చేందుకు గల మార్గాల గురించి అన్వేషించింది. ఎంతోకాలంగా కాంగ్రెస్, లీగ్‌లు ఆందోళన చేస్తున్న బాధ్యతాయుత ప్రభుత్వం అన్న సూత్రం కాంగ్రెస్ - లీగ్‌లు ప్రకటించిన రాజకీయ సంస్కరణల పథకంలోలేదన్న విషయాన్ని ఆ నివేదిక స్పష్టం చేసి చూపింది. ఆ నివేదికలోని సుగుణాలలో అది కూడా ఒకటి. కాంగ్రెస్ - లీగ్‌ల పథకం అమలు జరిగి ఉండినట్లయితే అది బాధ్యతాయుత ప్రభుత్వాన్ని నెలకొల్పి ఉండేది కాదు. దాని స్థానంలో పార్లమెంటేతర కార్య నిర్వాహక వర్గాన్ని అధికారంలో కూర్చోపెట్టి ఉండి ఉండేది. కాంగ్రెస్ - లీగ్‌ల రాజకీయ నాయకులు తమ పథకంలోని పొరపాటు ఏమిటో గ్రహించారు. అది వారి గొప్పతనమని చెప్పుకోవచ్చు. తమ పథకంలోని పొరపాటును గ్రహించి సంయుక్త నివేదికలోని ప్రతిపాదనలకు అనుకూలంగా తమ పథకాన్ని వారు రద్దు చేసుకున్నారు. అయితే వారు తిరిగి, ఒకే విడతలో దాదాపుగా అన్ని పరిపాలనా సంస్థలలోను కొంచెం ఇంచుమించుగా సంపూర్ణమైన బాధ్యతాయుత ప్రభుత్వాన్ని ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. అయితే నూతన రాజ్యాంగ నిర్మాతలు, ప్రకటనలో క్రమంగా అన్న పదాన్ని నొక్కి వక్కాణించడం, బాధ్యతాయుతం అన్న పదాన్ని నొక్కి వక్కాణించడం కంటే గొప్పది కాకపోయినా, దాదాపుగా అటువంటిదే నని వివరించారు.[1]

ఈ అభిప్రాయానికి అనుగుణంగా ప్రకటనలో పేర్కొన్న లక్ష్యాన్ని క్రమంగా సాధించే దిశలో ఒక ముందడుగుగా, రాష్ట్రప్రభుత్వాలలో పరిమిత స్వభావం కలిగిన బాధ్యతాయుత ప్రభుత్వాన్ని ప్రవేశపెట్టాలని నిర్ణయించారు. భారతదేశం లోని కేంద్ర ప్రభుత్వం మాదిరిగానే రాష్ట్ర ప్రభుత్వాలు కూడా బాధ్యతారహిత ప్రభుత్వాలుగా ఉండేవి. కేంద్ర శాసన సభ నియమావళిలో ఎటువంటి స్వభావం కలిగిన మార్పులను చేశారో అటువంటి స్వభావం కలిగిన మార్పులనే రాష్ట్ర శాసనసభల నియమావళిలో కూడా చేశారు. శాసనసభల నియంత్రణకు లోనయ్యే అవకాశం లేకుండానే కార్యనిర్వాహక వర్గం శాసనసభలను సంప్రదించే విధంగా ఈ మార్పులను చేశారు. ఒకే ఒక సందర్భంలో మాత్రమే కేంద్ర - రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగాల స్వరూపం స్వల్పంగా భిన్నమైన రీతిలో ఉండేటట్లు రూపొందించారు. ఆ

1. భారత ప్రభుత్వ బిల్లుపై జాయింట్ సెలక్ట్ కమిటి నివేదిక 1919లో 203 పేజీ 75 పేరా.

పని 1909, మింటో - మార్లే సంస్కరణల ద్వారా చేశారు. ఆ సంస్కరణల క్రింద కేంద్ర శాసనసభలో అధికారిక సభ్యులదే ఆధిపత్యంగా ఉండేది. కార్యనిర్వాహక వర్గ సభ్యులతో కలుపుకొని వారు స్థిరమైన మెజారిటీలో ఉండేవారు. రాష్ట్ర శాసనసభలలో మాత్రం అధికారిక సభ్యులు ఆధిపత్యం అన్న సూత్రాన్ని వదిలి వేశారు. బడ్జెట్ రూపొందించే విధానానికి సంబంధించిన విషయంలో కూడా రాష్ట్ర శాసనసభలు అనుసరించే పద్ధతి కేంద్ర శాసనసభ పద్ధతికి భిన్నంగా ఉండేది. ఆర్థిక సభ్యుడు ప్రతి క్యాలెండరు సంవత్సరం ప్రారంభంలో వివరణలతో కూడిన ప్రాథమిక అంచనాలను కేంద్ర శాసనసభలో ప్రవేశపెట్టేవాడు. ఆ మరునాడు, తాను అవసరమని తలచిన మరికొన్ని అటువంటి వివరణలనే సభ ముందు ఉంచేవాడు. తదుపరి, (ఎ) ఏ ప్రతిపాదిత పన్ను సవరింపు పైనైనా, (బి) ఏ ప్రతిపాదిత రుణంపై నైనా, (సి) స్థానిక ప్రభుత్వానికిచ్చే ఏ అదనపు గ్రాంటుపై నైనా సభ్యులు తీర్మానాలను ప్రవేశపెట్టవచ్చు. ఈ తీర్మానాలపై ఓటింగ్ జరుగుతుంది. దాంతో భారత ప్రభుత్వ బడ్జెట్‌పై చర్చ మొదటి దశ ముగుస్తుంది. తదుపరి అంచనాలను గ్రూపుల వారీగా పరిశీలిస్తారు. దాంతో బడ్జెట్ చర్చలో రెండవదశ ప్రారంభమవుతుంది. ఈ దశలో కూడా, నిబంధనల ప్రకారం సభలో చర్చకు అనుమతించబడని అంశాలపై మినహా మరే ఇతర ఆదాయ, వ్యయ అంశాలపై నైనా సభ్యులు తీర్మానాలను ప్రవేశపెట్టే వీలుంది. తీర్మానాలను ప్రవేశపెట్టి, వాటిపై ఓటింగ్ జరిగిన తరువాత, ఆర్థిక సభ్యుడు మొత్తం చర్చను పరిగణనలోకి తీసుకుని తనకు ఆమోదయోగ్యమైన సవరణలు చేసి, తుది బడ్జెట్‌ను సభలో ప్రవేశపెడతాడు. అప్పుడు మూడవదశ ప్రారంభమవుతుంది. ఈ దశలో ఆర్థికసభ్యుడు బడ్జెట్‌పై చర్చ జరిగిన సమయంలో వచ్చిన సూచనలలో కొన్నిటిని ఎందుకు అంగీకరించారో, కొన్నిటిని ఎందుకు అంగీకరించలేదో వివరిస్తాడు. తదుపరి, బడ్జెట్‌పై సాధారణ చర్చ ప్రారంభమవుతుంది. అయితే ఈ దశలో ఎటువంటి తీర్మానాలను అనుమతించడం కాని, ఓటింగ్ తీసుకోవడం కాని ఉండదు. కేంద్ర శాసనసభలోని ఈ బడ్జెట్ ప్రక్రియకు రాష్ట్ర శాసనసభలలోని బడ్జెట్ ప్రక్రియ కొంత భిన్నంగా ఉండేది. రాష్ట్ర అంచనాలకు సంబంధించి ఒక చిత్తు ముసాయిదాను రూపొందించడంతో రాష్ట్రాలలో బడ్జెట్ ప్రక్రియ ప్రారంభమవుతుంది. 5,000 రూపాయిల వ్యయానికి మించిన అన్ని ప్రాజెక్టుల అంచనాలతో కూడిన ఒక షెడ్యూలు కూడా ఈ చిత్తు ముసాయిదాకు జతపరుస్తారు. ఈ షెడ్యూలులో రెండు భాగాలు ఉంటాయి. మొదటి భాగంలో మంజూరైన అంటే తప్పనిసరి వ్యయాలకు సంబంధించిన అంశాలు ఉంటాయి. రెండవభాగంలో మంజూరు కాని అంటే తప్పనిసరి కాని వ్యయాలకు సంబంధించిన అంశాలు ఉంటాయి. ఈ చిత్తు ముసాయిదాను భారత ప్రభుత్వానికి సమర్పిస్తారు. ఈ ముసాయిదాలో ఆదాయ అంచనాలను భారతప్రభుత్వం సరిదిద్దుతుంది. రాష్ట్ర ప్రభుత్వంతో సంప్రదించి అవి ఖర్చుచేయాల్సిన సగటు వ్యయాన్ని నిర్ణయిస్తుంది. అవసరమైతే షెడ్యూలులోని మొదటి భాగంలో ఉన్న అంశాలను సవరించడం కాని, వాటికి అదనంగా చేర్చడం కాని చేస్తుంది. భారత ప్రభుత్వం సవరించి, స్థిరీకరించిన

ఆదాయ, వ్యయ సంఖ్యలు రాష్ట్ర ప్రభుత్వానికి తెలియచేస్తారు. దాంతో రాష్ట్ర బడ్జెట్ ప్రక్రియలో మొదటిదశ ముగుస్తుంది. రాష్ట్ర శాసనసభలోని ఒక కమిటీకి రాష్ట్ర ప్రభుత్వం ఈ ముసాయిదా బడ్జెట్‌ను నివేదిస్తుంది. దాంతో రెండోదశ మొదలవుతుంది. ఈ కమిటీలో అధికారిక సభ్యులు, అనధికారిక సభ్యులు సమాన సంఖ్యలో ఉండేవారు. అధికారిక సభ్యులను ప్రభుత్వం నామినేట్ చేసేది. అనధికారిక సభ్యులను సభలోని ఇతర సభ్యులు ఎన్నుకొనేవారు. రాష్ట్ర ఆర్థిక వ్యవహారాలకు బాధ్యుడుగా ఉన్న కార్య నిర్వాహక వర్గ సభ్యుడు ఈ కమిటీకి అధ్యక్షత వహించేవాడు. ఈ కమిటీలో చర్చలు అనిర్దుష్టంగానూ, అంతరంగికంగానూ ఉండేవి. మెజారిటీ ఓటుతో నిర్ణయాలు తీసుకునేవారు. షెడ్యూలులోని రెండవ భాగంలోని తప్పనిసరి కాని వ్యయాలకు సంబంధించిన అంశాలకు మాత్రమే ఈ కమిటీ పరిమిత మయ్యేది. అది కూడా భారత ప్రభుత్వం నిర్ణయించిన సగటు వ్యయానికి మించని అంశాలైతేనే సవరణలు చేయడానికి, అప్పుడప్పుడూ కొత్త అంశాలను చేర్చడానికి కూడా ఈ కమిటీకి స్వేచ్ఛ ఉండేది. ఈ కార్యక్రమాలన్నీ పూర్తయిన తరువాత కమిటీ తాను చేసిన మార్పులను ప్రభుత్వానికి నివేదించేది. దాంతో రాష్ట్ర బడ్జెట్ ప్రక్రియలో రెండవ దశ ముగిసేది. ఆర్థిక వ్యవహారాలకు బాధ్యుడుగా ఉన్న సభ్యుడు ఈ మొత్తం అంచనాలను రాష్ట్ర శాసనసభలో ప్రవేశపెట్టడంతో మూడవదశ ప్రారంభమయ్యేది. అప్పుడు మొత్తం సభ ఆ బడ్జెట్‌ను పరిశీలించేది. ప్రతి గ్రూపుకు సంబంధించి, అంచనాలపైన ప్రతిపాదించిన తీర్మానాలను సభ చర్చించేది. తీర్మానాలన్నిటినీ చర్చించిన తరువాత ఓటింగ్ జరిగేది. చర్చల ఫలితాన్ని రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేసేవారు. అయితే ఆ తీర్మానాలను ప్రభుత్వం తప్పనిసరిగా అంగీకరించాల్సిన పనిలేదు. తుది బడ్జెట్‌ను రాష్ట్ర ప్రభుత్వం శాసనసభలో ప్రవేశపెట్టడంతో నాలుగవ దశ మొదలయ్యేది. శాసనసభ చేసిన కొన్ని సూచనలను ఎందుకు అంగీకరించినదీ, కొన్నిటిని ఎందుకు అంగీకరించనిదీ ప్రభుత్వం తన వివరణలో తెలిపేది. తదుపరి చర్చ జరిగేది. అయితే ఈ దశలో తీర్మానాలను అనుమతించడం కాని, బడ్జెట్‌పై ఓటింగ్ తీసుకురావడం కాని జరగదు. కార్యనిర్వాహక వర్గం ఆమోదించిన విధంగా యథాతథంగా బడ్జెట్‌ను శాసనసభలో ఆమోదించేవారు.

కేంద్ర - రాష్ట్ర ప్రభుత్వాల నిర్మాణంలోను, ప్రక్రియలోనూ ఉన్న ఈ తేడాల మూలంగా రాష్ట్ర ప్రభుత్వాలు తమ శాసనసభలకు, కేంద్ర ప్రభుత్వం కంటే తక్కువ బాధ్యతారహితంగా ఉన్నాయని అనుకోకూడదు. 1909 నుండి కేంద్ర శాసనసభలో మాదిరిగా రాష్ట్ర శాసనసభలో అధికారిక సభ్యులు మెజారిటీలో లేరన్నది వాస్తవమే. అయితే ఆచరణలో కార్యనిర్వాహక వర్గానికి ఇది ఏ మాత్రం అడ్డంకిగా లేదు. ఎందుకంటే, అనధికారిక సభ్యులలోని నామినేటెడ్ సభ్యులకు, అధికారిక సభ్యులకు ఉన్న తేడా ఆచరణలో పై పై తేడాగా మాత్రమే ఉంది. వారిరువురికి శాసనసభలో స్థానాలు కల్పించేది ప్రభుత్వమే. ప్రభుత్వ ఆమోదం తోనే వారిరువురూ శాసనసభ్యులు కాగలుగుతారు. ప్రభుత్వ నియామక సభ్యులుగా వారెల్లప్పుడూ ప్రభుత్వ పక్షాన్నే ఓటు వేసేవారు. అంటే, సిద్ధాంతపరంగా

కాకపోయినా ఆచరణలో రాష్ట్ర ప్రభుత్వం శాసనసభలో స్థిరమైన మెజారిటీని కలిగి ఉండేది. సిద్ధాంతపరంగా, ఆచరణపరంగా కేంద్ర ప్రభుత్వం కేంద్ర శాసనసభలో ఎంతో స్థిరమైన మెజారిటీ కలిగి ఉండేదో రాష్ట్ర ప్రభుత్వం కూడా ఆచరణలో అంత మెజారిటీని కలిగి ఉండేది. కార్య నిర్వాహక వర్గంపై శాసనసభకు ఎక్కువ నియంత్రణను ఇచ్చే విషయంలో కూడా కేంద్ర ప్రభుత్వంలో బడ్జెట్‌ను ఆమోదించే ప్రక్రియలో ఏమంత స్పష్టమైన మెరుగుదల లేదు. ఈ రెండు సభలలో కూడా బడ్జెట్ అవసరాలకు సంబంధించి మార్పులు చేర్పులు చేసే విషయంపై ముందుగా చర్చించే సదుపాయాన్ని సభ్యులకు కల్పించాలన్నదే లక్ష్యం. కేంద్రబడ్జెట్‌లోకంటే రాష్ట్రబడ్జెట్ విషయంలో మాత్రమే ఈ సదుపాయాన్ని తొలిదశలో ఉపయోగించుకునే అవకాశం ఇచ్చారు. అయితే బడ్జెట్ పై కేంద్ర శాసనసభ చేసే తీర్మానాల మాదిరిగానే రాష్ట్ర బడ్జెట్‌పై రాష్ట్ర శాసనసభ చేసే తీర్మానాలు కూడా కార్య నిర్వాహక వర్గానికి చేసే సూచనలు మాత్రమే. ఈ వాస్తవం దృష్ట్యా బడ్జెట్ ప్రక్రియలో ఉన్న తేడా శాసనసభకు కార్య నిర్వాహకవర్గంపై అధిక నియంత్రణను ఇవ్వలేకపోయింది. రాష్ట్ర బడ్జెట్‌లో తప్పనిసరి కాని ఆదాయ, వ్యయభాగాల్ని రూపొందించే సదుపాయం ఒక కమిటీకి ఇచ్చినా, అది కూడా కార్య నిర్వాహకవర్గంపై శాసనసభకు చెప్పుకోతగినంత నియంత్రణను ఇవ్వలేదు. తప్పనిసరి కాని వ్యయానికి సంబంధించిన ఏ అంశాన్నయినా తప్పనిసరి అంశాల వర్గంలోకి మార్చుకునే అధికారం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ఈ బడ్జెట్ కమిటీ పరిధిని ఎల్లప్పుడూ నియంత్రించగలుగుతూ ఉండేది. దీనితోపాటుగా, ప్రభుత్వ అధిక వ్యవస్థకు సంబంధించిన సాధారణ సూత్రాలపై ఆధారపడి అమలులో ఉండే బడ్జెట్ ప్రక్రియకు చెందిన ఇతర నియమాలు కూడా, అదనపు వ్యయం లేదా వ్యయం మార్పు పథకాలను ప్రతిపాదించడంలో ఈ కమిటీకి అధికారాలను నేరుగా నియంత్రించే విధంగా ఉండేవి. పునరావృత ఆదాయ-వ్యయ పెరుగుదల రేటును పరిగణనలోకి తీసుకుని మాత్రమే పునరావృత వ్యయాలు అయ్యే పథకాలను ప్రతిపాదించాలనే నియమం పెట్టారు. ఈ నియమాన్ననుసరించి పునరావృత వ్యయాలు ఉన్న ప్రతిపాదనలను తన దృష్టిలో అవసరమే అనిపించినా ఈ కమిటీ ఉపసంహరించుకోవాల్సి వచ్చేది. దీనికి భిన్నంగా కార్య నిర్వాహక వర్గం చేసే ఇటువంటి ప్రతిపాదనలు చాలా సులభంగా ఆమోదం పొందగలిగేవి. భారత ప్రభుత్వం నుండి ముందుగా అనుమతిని పొందే మార్గం ద్వారా కార్యనిర్వాహకవర్గం చేసే ప్రతిపాదనలు ఆమోదముద్రను పొందగలిగేవి. తత్ఫలితంగా కొత్త నిబంధనల క్రింద ప్రవేశపెట్టిన కొన్ని రాష్ట్ర బడ్జెట్లలోనూ ఈ కమిటీకి వదలివేసిన ఈ 'కేటాయించని' నిధి మొత్తం బడ్జెట్ వ్యయంలో ఏ మాత్రం ప్రాధాన్యం లేని భాగంగా ఉండేది. రాష్ట్ర శాసనసభకు కార్యనిర్వాహకవర్గం వాస్తవంలో ఏ విధంగానూ లొంగి ఉండాల్సిన అవసరం లేకుండా ఉండేది.

భారతదేశంలోని కేంద్ర ప్రభుత్వానికీ, వివిధ రాష్ట్ర ప్రభుత్వాలకూ మధ్య నున్న పరస్పర సంబంధాలను పూర్తిగా మార్చకుండా రాష్ట్రాలలో నిజమైన బాధ్యతాయుత ప్రభుత్వాన్ని ప్రవేశపెట్టడం సాధ్యం కాదు. 1909 చట్టం ఆమోదించక ముందు ఈ రెండు ప్రభుత్వాలకు

మధ్య ఉన్న సంబంధం పూర్తి అధీన సంబంధం. రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్ర ప్రభుత్వానికి పూర్తి అధీనంలో ఉండేవి[1]. ఈ అధీన సంబంధం మూడురకాలుగా అంటే శాసన పరంగా, ఆర్థిక పరంగా, పాలనాపరంగా ఉండటాన్ని మనం చూడవచ్చు. వీటిలో ఆర్థిక పరమైన అధీనం ఎంత గట్టిదో మనం చూసాం. ఆదాయ, వ్యయాలపై భారత ప్రభుత్వానికి వచ్చిన నియంత్రణ, మొత్తం ఆదాయాలను ఒకటిగా పరిగణించి వాటిని యావత్తు భారత ప్రభుత్వ ప్రయోజనాలకు వినియోగించాలనే పార్లమెంటరీ చట్టాల ద్వారా, సంక్రమించింది. కొన్ని ప్రత్యేక ఆదాయ వనరులను కొన్ని ప్రత్యేక అఖిలభారత ప్రయోజనాలకు లేదా రాష్ట్రాల ప్రయోజనాలకు మాత్రమే పూర్తిగా ఉపయోగించాలనే విధంగా ఈ నియమాన్ని ఖచ్చితంగా రూపొందించాలనే విధంగా ఈ నియమాన్ని ఖచ్చితంగా రూపొందించని మాట నిజమే. అలా చేసి ఉన్నట్లయితే రాష్ట్ర ఆర్థికవ్యవస్థ అభివృద్ధి అసాధ్యమై ఉండేది. అయితే, రాష్ట్ర ప్రభుత్వాలు సృష్టించిన ఆదాయాలపై వాటికి స్వతః సిద్ధంగా ఏర్పడే చట్టపరమైన హక్కును తోసి పుచ్చే ప్రభావాన్ని కూడా ఈ నిబంధన కలిగించగలిగింది. స్థానిక సంస్థలు విధించే స్థానిక పన్నులతోపాటుగా మొత్తం బ్రిటిష్ ఇండియాలోని పన్నులను భారత ప్రభుత్వం పూర్తిగా నియంత్రించేది. చట్టం ద్వారా మాత్రమే పన్నులు విధించాలి.[2] అయితే, భారత ప్రభుత్వం పూర్వానుమతి లేకుండా "భారతప్రభుత్వపు ప్రజా రుణాన్ని ప్రభావితం చేసే చట్టాన్ని, లేదా సుంకాలను లేదా భారత ప్రభుత్వ ప్రయోజనాల కోసం కౌన్సిల్‌లోని గవర్నర్ జనరల్ చేత విధించబడి తాత్కాలికంగా అమలులో ఉన్న ఏ సుంకాన్ని గాని లేదా పన్నును గాని పరిశీలించకుండా రాష్ట్ర శాసనసభలను చట్టం నిరోధించింది.

దీని సహజ పరిణామంగానే అఖిల భారత ఆదాయాలన్నీ అఖిల భారత అవసరాలకోసం చట్టపరంగా కుదువ పెట్టబడ్డాయి. ఏదైనా ఒక కొత్త ఆదాయవనరును కనుగొని దానిని రాష్ట్ర ప్రయోజనాలకు వినియోగించుకునేందుకు రాష్ట్రం శాసనం రూపొందించదలిస్తే దానిని చట్టం అడ్డుకోదు. అలా కొత్త ఆదాయ వనరును కనుగొనగల చాతుర్యం రాష్ట్రానికి ఉండనే ఉంటుంది. అయితే అటువంటి సందర్భంలో కూడా అందుకు సంబంధించిన పథకాన్ని అమలు చేసేముందు, దానికి భారత ప్రభుత్వ ఆర్థికశాఖ అనుమతిని పొందాల్సి ఉంటుంది. ఆ పథకాన్ని అతి జాగ్రత్తగా పరిశీలించకుండా భారత ప్రభుత్వ ఆర్థికశాఖ దానికి అనుమతి నివ్వదు. కేంద్ర ప్రభుత్వ ఆదాయ వనరుల పరిధిలోకి అది చొచ్చుకు వస్తోందని భావిస్తే దానికి అనుమతి నివ్వరు. "భారత గవర్నర్ జనరల్ పూర్వానుమతి లేకుండా ఒక కొత్త కార్యాలయాన్ని సృష్టించడానికి కాని, జీతం కాని, భత్యంకాని, గ్రాట్యుయిటీ కాని మంజూరు

1. భారత రాజ్యాంగ సంస్కరణలపై నివేదిక. సిడి. 1918 లో 9109. చాప్టర్ V.
2. అయితే దీనికి ఒక ప్రస్ఫుటమైన మినహాయింపు ఉంది. చట్టం అనుమతి లేకుండానే భారతదేశంలో భూమిశిస్తు వసూళ్ళు చేయబడింది. రాష్ట్ర శాసనసభ పరిధినుండి భూమిశిస్తు మినహాయించబడింది. ఆచరణలో ప్రభుత్వ ఆదాయంలోని 40 నుండి 50 శాతం ఆదాయంపై ఏ రకమైన నియంత్రణ లేకుండా చేసింది.

చేయటానికి గాని ఏ రాష్ట్ర గవర్నర్‌కూ అధికారం లేదు" అని చట్టంలోని నిబంధన తిరిగి పేర్కొంటున్నది.

చట్టంలోని ఈ నిబంధన రాష్ట్రాల వ్యయంపై భారత ప్రభుత్వానికి నియంత్రణ హక్కును ఇచ్చింది. ఈ హక్కును సివిల్ సర్వీసు నియమాలు, సివిల్ అక్కౌంట్ నియమావళి, పబ్లిక్‌వర్క్ నియమావళివంటి పలు ఆజ్ఞా నియమావళుల ద్వారా అది వినియోగించేది. ఆడిట్, అక్కౌంట్లకు ఒకే విధమైన వ్యవస్థను నిర్వహించడం, ప్రజాధనాన్ని జమచేసి లెక్క ప్రకారం తీసుకోవడం, ఆర్థికవ్యవస్థ తదితర విషయాలు వంటి విత్త వ్యవహారాల యంత్రాంగంతో ఈ నియమావళులు పాక్షికంగా వ్యవహరించేవి. అయితే అదే సమయంలో కొత్త నియమకాలు చేయడం, లేదా వేతనాలు పెంచడం, నియామకం, పదోన్నతి, శెలవులు, విదేశీసేవ వంటి అంశాలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వాల అధికారులపై అవి కచ్చితమైన అవరోధాలను విధించేవి. ఈ అంశాలకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం ఎప్పటి కప్పుడు రూపొందించే నియమావళిని రాష్ట్ర ప్రభుత్వాలు కచ్చితంగా అంగీకరించి అమలు చేసి తీరాలి. నిర్ణీత పరిమితులకు లోబడి పోర్ట్ ట్రస్ట్‌లు, మున్సిపాలిటీ ఋణాలను పొందవచ్చు. కాని, భారత దేశ ఆదాయాలన్నీ చట్టపరంగా ఒకటే అయి అవి, అవిభాజితమవడం వల్ల, భారత ప్రభుత్వ ప్రయోజనాల కోసం చేసే రుణాలకు అవి హామీకావడం వల్ల, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేకంగా హామీ ఇచ్చి రుణాలను పొందేందుకు ప్రత్యేక వనరులంటూ ఏమీలేవు.

రాష్ట్రాలకు నిర్దేశించిన ఆర్థిక పరిమితులలో కూడా కేంద్ర ప్రభుత్వ నియంత్రణ నుండి రాష్ట్ర ప్రభుత్వాలకు స్వేచ్ఛ లేదు. ఎందుకంటే రాష్ట్ర ఆర్థిక వ్యవహారాలు రాష్ట్ర ఆదాయాలపై కాకుండా రాష్ట్ర అవసరాలపై ఆధారపడి ఉన్నాయి. అప్పుడు కేంద్ర నియంత్రణ తప్పనిసరి అయ్యేది. రాష్ట్ర ప్రభుత్వం దివాళాతీయడాన్ని భారత ప్రభుత్వం అనుమతించదు. అయితే రాష్ట్ర దివాళాకు భారత ప్రభుత్వానిదే బాధ్యత అయినప్పుడు దాని వ్యయాన్ని నియంత్రించే పరిస్థితిలో భారత ప్రభుత్వం ఉండి తీరాలి. ఆదాయాలకు సంబంధించి, రాష్ట్ర ఆదాయాలలో భారత ప్రభుత్వం వాటా తీసుకున్నంత కాలమూ రాష్ట్రాల బడ్జెట్ అంచనాలలోనే కాకుండా పాలనా వ్యవహారాల వివరాలలో కూడా జోక్యం చేసుకోవాలనే దృఢ సంకల్పం వారికి ఉంటుంది. ఉదాహరణకు భూమిశిస్తుపై వారికున్న ఆసక్తి భూమిశిస్తు ఒప్పందాలపై జాగరూకమైన అజమాయిషీకి తప్పని సరిగా దారితీసింది. పెట్టబడులు పెట్టాల్సిన నీటి పారుదల వంటి ఆదాయవనరుల విస్తరణ, అభివృద్ధి విషయాలలో ఈ నియంత్రణ మరింత కఠినంగా మారింది.

రాష్ట్ర ప్రభుత్వాల శాసనాధికారాలు ఇదే రీతిలో చట్టపరమైన నియమనిబంధనలకు లోనయ్యాయి. చట్టపరంగా ఖాయమైన నిబంధనలకు సంబంధించినంత వరకూ, విస్తృత పరిధిలోనే రాష్ట్ర శాసన సభల శాసనాధికారంగా స్వతంత్రతను కలిగి ఉందన్నది నిస్సందేహం. అయితే వాస్తవంలో స్థానిక శాసనసభల శాసనాధికారం రెండు రకాలుగా తగ్గించబడుతుండేది.

అస్థిత్వంలో కేంద్ర శాసనసభకన్నా రాష్ట్రశాసన సభల వయసు తక్కువ. అధిక భాగం రాష్ట్ర శాసనసభలు మరీ తక్కువ వయసు కలిగి ఉన్నాయి. ఈ కారణంగా వాటికి సంబంధించిన రంగంలో కూడా ఎక్కువ భాగాన్ని కేంద్ర శాసనసభ, చట్టాల ద్వారా ఆక్రమించుకున్నది. దేశమంతటికీ ఉమ్మడి శాసనాలు చేసే అధికారాన్ని కేంద్ర శాసనసభ ఎప్పుడూ తన దగ్గరే పెట్టుకుంది. ఇన్ని విధాలుగా రాష్ట్ర శాసనసభల శాసనాధికారం తగ్గించబడేది. ఇది పోగా మిగిలిన రంగంలో రాష్ట్ర ప్రభుత్వానికున్న శాసనాధికారం కూడా, అన్ని భారత శాసనాలను నియంత్రించేందుకు భారత రాజ్యకార్యదర్శికి పార్లమెంటుకు గల అధికారం ద్వారా పరిమితం చేయబడేది. ఈ అధికారాన్ని కార్యనిర్వాహక ఆజ్ఞల ద్వారా అమలు జరిపేవారు. రాష్ట్ర శాసనసభ ప్రవేశ పెట్టదలచిన శాసనాలన్నిటినీ భారత రాజ్యకార్యదర్శి (భారత ప్రభుత్వం) పూర్వానుమతిని తప్పనిసరిగా పొందాల్సి వచ్చే విధంగా ఈ కార్యనిర్వాహక ఆజ్ఞలు ఉండేవి ప్రైవేటు సభ్యులు ప్రవేశపెట్టే బిల్లులకు ఈ ఆజ్ఞలు వర్తించనిమాట నిజమే అయితే, ఏ బిల్లు అయినా శాసనసభ అనుమతితోనే ప్రవేశ పెట్టాల్సి ఉంటుంది. అనేక సందర్భాలలో రాష్ట్ర ప్రభుత్వం కనుక తలచుకొన్నట్లయితే ఏ బిల్లునైనా శాసనసభలో ప్రవేశపెట్టనీయకుండా నిరోధించ గలిగే శక్తిని కలిగి ఉండేది. రాష్ట్ర ప్రభుత్వాలకు పంపే ఆజ్ఞల ద్వారా కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వ బిల్లులను ఎంత శక్తివంతంగా నిరోధించగలిగేదో అంత శక్తివంతంగానూ ప్రైవేట్ బిల్లులను కూడా నియంత్రించ గలిగేది.

చట్టప్రకారం వాస్తవ పాలనా విధులను నిర్వహించడంలో ప్రతి రాష్ట్ర ప్రభుత్వం భారత ప్రభుత్వ ఆజ్ఞలను శిరసావహించాల్సి వచ్చేది. తమ కార్యకలాపాల గురించి ప్రతి రాష్ట్ర ప్రభుత్వమూ శ్రద్ధగా ఎప్పటికప్పుడు భారత ప్రభుత్వానికి సమాచారం అందించేది. తన అభిప్రాయంలో భారత ప్రభుత్వానికి నివేదించాలి అని అనుకున్న అన్ని విషయాల గురించి, లేదా భారత ప్రభుత్వం తనను సమాచారం పంపమని కోరిన విషయాల గురించి ప్రతిరాష్ట్ర ప్రభుత్వమూ భారత ప్రభుత్వానికి సమాచారాన్నందించేది. అలా ఎందుకు జరిగేదీ అంటే చట్టంలో రాష్ట్ర పాలనకు సంబంధించిన అన్ని విషయాలలోను ప్రతి రాష్ట్ర ప్రభుత్వాన్ని భారత ప్రభుత్వ నియంత్రణ, ఆజమాయిషీ పర్యవేక్షణ క్రింద ఉంచారు. పాలనలో సారూప్యత కోసం, భారత ప్రభుత్వం ఈ పాలనా నియంత్రణను వినియోగించేది. అనేక విధాలుగా భారత దేశం అవిభాజితమైన, ఒక దేశమన్న విషయం సుస్పష్టమే. అవిభాజితమైన ఈ అఖండ దేశంలో అత్యధిక పాలనా వ్యవహారాలను సారూప్యత కలిగిన తీరులో నిర్వహించవలసిందే. రాష్ట్ర ప్రభుత్వం ఆజ్ఞలను అమలుచేసే సివిల్ సర్వీస్ అధికారులు రాజ్యకార్యదర్శి నిర్ణయించిన నిబంధనల మేరకు ఇంగ్లాండ్ నుండి నియమితులయ్యేవారు. వారి సర్వీసు నిబంధనలపై ప్రభావం కలుగచేసే ఏ అంశాన్నీ, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్ణయించే వీలుండేదికాదు. అలాగే దేశవ్యాప్తంగా వాణిజ్యాభివృద్ధి, పరిశ్రమలు, శాస్త్రవిజ్ఞానం మొదలైన వాటికి సంబంధించిన విషయాలు కూడా భారత ప్రభుత్వం ద్వారా సారూప్య విధానాల రూపకల్పనకు, అమలుకు అనుకూలంగా ఉండేవి. యావద్భారత దేశానికి సంబంధించిన

వాణిజ్యం, పరిశ్రమలపై ఒక చట్టం చేయడం ద్వారా కూడా గనులు, ప్రేలుడు పదార్థాలు, ఆదాయపు పన్ను, భీమా, కాపీరైట్, పేటెంట్ హక్కులు, గణాంక వివరాలు మొదలుగు విషయాలన్నిటి నిర్వహణా బాధ్యత వారి విచక్షణకు వదలివేసే అవకాశం ఉండేది. పాలనా వ్యవహారాలకు సంబంధించి వ్యవస్థీకృతమై ఉన్న ధోరణులను అనుసరిస్తూ కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వాలు అధీనాలై ఉండేవి. అంతేకాదు, ఏ కొత్త విధానాన్ని రూపొందించేందుకూ చొరవ చూపే స్వేచ్ఛ వాటికి ఉండేది కాదు. కొత్త ఆజ్ఞలు జారీ చేయడం ద్వారా యావద్భారత దేశానికి సంబంధించిన విధానాలను రూపొందించింది, సంస్కరణలను చేపట్టే బాధ్యత ప్రత్యేకంగా తన విధేనని కేంద్ర ప్రభుత్వం భావించేది. ఈ ఆజ్ఞలను సమర్థవంతంగా అమలు జరిపేందుకు తరచుగా ఈ ఆజ్ఞలతో పాటుగా పెద్ద మొత్తాలలో నిధులను రాష్ట్ర ప్రభుత్వాలకు అందించేవారు. కొత్త విధానంలోని ఒక ప్రత్యేక అంశాన్ని ముందుకు తీసుకువచ్చేందుకు ఈ నిధులను ఖర్చు చేయాలని కట్టుదిట్టమైన ఆదేశాలుకూడా జారీ అయ్యేవి. దీంతో పాటుగా, వ్యవస్థలోకి ఆకస్మికంగా చొప్పించిన ఈ నూతన నిధులు, విధులు సక్రమంగా నిర్వహిస్తూ, లక్ష్యాన్ని సాధించే విధంగా చూసేందుకు కొత్త సలహాదారులను లేదా పర్యవేక్షక అధికారులను భారత ప్రభుత్వం చాలా తరచుగా నియమించేది.

ఇటువంటి భారత ప్రభుత్వ బంధనాలలో రాష్ట్ర ప్రభుత్వాలు చిక్కుబడి ఉన్నంతకాలం రాష్ట్రాలలో బాధ్యతాయుత ప్రభుత్వం ఏర్పడటం సాధ్యంకాదు. ఏ ప్రభుత్వం ఒకే సమయంలో ఇరువురు యజమానులకు సేవ చేయలేదు.[1] రాష్ట్ర ప్రభుత్వాలను భారత ప్రభుత్వానికి అధీనమై ఉంచి, అదే సమయంలో వాటిని ప్రజా శాసనసభలకు జవాబుదారీ వహించేట్లు చేయడమన్నది సిద్ధాంతపరంగా అసంబద్ధమైన విషయం. ఆచరణపరంగా దుష్పలితాలను ఇచ్చేది అవుతుంది. అటువంటి ద్వంద్వప్రమాణాల ప్రభుత్వంలో కొన్ని విషయాలలో రాష్ట్ర శాసనసభల అభిలాషలు భారతప్రభుత్వ అభిలాషలకు అనుగుణంగా ఉండక పోవచ్చు. అటువంటి సందర్భాలలో ఎవరి ఆజ్ఞలను అనుసరించాలో రాష్ట్ర ప్రభుత్వానికి తెలియని పరిస్థితి ఏర్పడవచ్చు. శాసన సభల అభిలాషకు అనుగుణంగా ప్రవర్తిస్తే భారత ప్రభుత్వం పట్ల తాను నిర్వహించాల్సిన విధిలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమయినట్లవుతుంది. అటువంటి పరిస్థితి ఏర్పడి ఘర్షణ తలఎత్తిన ఘటన ఒకటి ఉదాహరణగా నమోదైకూడా ఉంది.[2]

మింటో - మార్లే సంస్కరణలు చర్చిస్తున్న సమయంలో ఆ ఘటన జరిగింది. విద్యా శాఖ సిబ్బందికి సంబంధించి కొన్ని నిధులను భారత ప్రభుత్వం నుండి మంజూరు చేయించుకోవడంలో బొంబాయి ప్రభుత్వం విఫలమైన సందర్భంలో ఈ ఘటన జరిగింది. దీనికి సంబంధించిన ప్రతిపాదనలు స్థానికంగా ప్రజాదరణ పొందాయి. వీటిని

1. అధీనతాస్థాయి అనేది రాష్ట్రాల హోదాను బట్టి ఉంటుందనే విషయాన్ని గుర్తుంచుకోవాలి. దీనికి సంబంధించిన వివరాలను సంయుక్త నివేదిక లోని పే. 37-45 చూడండి.

2. సంయుక్త నివేదిక పే. 75-6

ఆమోదించాలంటూ బొంబాయి శాసన సభలో ఎన్నికైన ఒక సభ్యుడు తీర్మానాన్ని ప్రవేశ పెట్టాడు. తదుపరి శాసన సభ ఏకగ్రీవంగా ఆమోదించిన ఆ తీర్మానాన్ని బొంబాయి ప్రభుత్వం అంగీకరించింది. మొత్తం శాసనసభ మద్దతు ఉందన్న ప్రాతిపదికపైన బొంబాయి ప్రభుత్వం ఆ ప్రతిపాదనలను తిరిగి భారత ప్రభుత్వానికి నివేదించింది. కాని, ఇటువంటి ఎత్తుగడలు నియమ విరుద్ధమంటూ "తమ అధికారాన్నంతటినీ ఉపయోగించి భారత ప్రభుత్వ నిర్ణయం అమలు జరిగేటట్లుగా తీర్మానాల పట్ల వ్యవహరించడమే స్థానిక ప్రభుత్వ బాధ్యత" అని భారత ప్రభుత్వం రాజ్యకార్యదర్శి అభిప్రాయాన్ని వెలిబుచ్చారు. అంటే సూత్రప్రాయంగా శాసనసభ ఆ తీర్మానాన్ని అంగీకరించినా అటువంటి, తీర్మానాన్ని వ్యతిరేకించాలని చెప్పారు.

అందువల్ల రాష్ట్రాల స్వయంప్రతిపత్తికి కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వాలను అధీనులుగాచేసే ఈ గట్టి బంధాలే ప్రధాన అవరోధాలు. రాష్ట్ర శాసనసభలకు రాష్ట్ర ప్రభుత్వాలు జవాబుదారీగా ఉండేటట్లు చేయాలంటే ముందుగా చేయాల్సింది రాష్ట్ర ఆర్థిక, శాసనపాలనా రంగాలలో జోక్యం చేసుకునేందుకు వీలుగా భారత ప్రభుత్వం కలిగి ఉన్న అధికారాలను తగ్గించడమే.

రాజ్యాంగ సంస్కరణల నివేదిక రచయితలు ఈ అంశాన్ని స్పష్టంగా ఇలా చెప్పారు.[1]

"కొత్త వ్యవస్థను నిర్మించేందుకు ముందుగా మేం ప్రస్తుతం ఉన్న వ్యవస్థను, కనీసం అందులోని ఒక భాగాన్నయినా నిర్మూలించాల్సి ఉంటుంది. ఎంతో కాలంగా ఉన్న బంధనాలను చేధించి, విభజన రేఖలను ఏర్పరచి అవి సంక్రమించేటట్లు చేయడమే మా పని. భారత ప్రభుత్వం అధికారాలను ఇవ్వాలి. రాష్ట్రాలు వాటిని తీసుకోవాలి. ఎందుకంటే అప్పుడు మాత్రమే రాష్ట్రాలలో విస్తరిస్తున్న స్థానిక శారీరక నిర్మాణమనేది తన ఊపిరి తిత్తులకు కావల్సిన గాలిని పీల్చుకుని జీవించగలుగుతుంది"

అందువల్ల రాష్ట్రాల స్వాతంత్ర్య పథకం అనేది కేంద్ర - రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఆర్థికపరంగా, విధుల పరంగా సంతృప్తికరమైన విభజనను ఏర్పరచడం ద్వారానే ఏర్పడుతుంది. ఈ రెండింటిలోనూ విధులపరంగా విభజనను ఏర్పరచడమనేది తులనాత్మకంగా సులభమైన పని. అవసర విధుల విభజనకు వీలుగా భారతప్రభుత్వం ఈ క్రింది సూత్రాలను రూపొందించింది.[2]

7. ప్రస్తుతం భారత ప్రభుత్వపాలన క్రింద నేరుగా కొన్ని అంశాలు ఉన్నాయి. ఈ అంశాలకు సంబంధించిన పాలనా వ్యవహారాలను చూసేందుకు భారత ప్రభుత్వం ప్రత్యేకంగా

1. సంయుక్త నివేదిక పే. 101
2. ఫంక్షన్స్ కమిటి (విధుల కమిటి)కి భారత ప్రభుత్వం సమర్పించిన మెమోరాండం. ఆ కమిటి నివేదికలోని అనుబంధం 11. సి.ఎం.డి. 1919 లోని 103.

సిబ్బందిని నిర్వహిస్తోంది. వీటిలో రాష్ట్ర ప్రభుత్వాలకు భాగస్వామ్యం లేదు. ఈ తరగతికి చెందిన అంశాలను చాలా సులభంగా గుర్తించవచ్చు. దీనికి భిన్నంగా మరో కొనన పూర్తిగా స్థానికమైన అంశాలు ఉన్నాయి. అయితే వీటికి సంబంధించిన పరిస్థితులలో రాష్ట్రాల మధ్య తేడాలున్నాయి. ఇటువంటి వాటిని సాధారణంగా రాష్ట్రాలకు కేటాయించ దగిన అంశాలుగా గుర్తించవచ్చు.

8. అయితే, ఈ రెండు తరగతుల మధ్య ఎటు నిర్ణయించలేని విస్తారమైన రంగం ఉంది. వీటికి సంబంధించిన వర్గీకరణ సూత్రాన్ని నిర్ణయించే ముందు వీటిని మరింతగా పరిశీలించాల్సిన అవసరం ఉంది. ప్రస్తుతం భారత ప్రభుత్వం శాసనపరంగా పాలనాపరంగా అంతిమ నియంత్రణను కలిగి ఉన్న అంశాలన్నీ ఈ రంగంలో ఉన్నాయి. అయితే, ఆచరణలో వీటికి సంబంధించిన పాలనను వాస్తవానికి భారత ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలతో వివిధ స్థాయిలలో పంచుకుంటోంది. అనేక అంశాల విషయంలో ఈ అధికార బదలాయింపు అనేది ఇప్పటికీ విస్తృత స్థాయిలో ఆచరింపబడుతోంది. వీటికి సంబంధించి భారత ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రమాణమేమిటంటే, ఏ సందర్భంలోనైనా సరే రాష్ట్ర ప్రభుత్వాలు అనేవి ఖచ్చితంగా భారత ప్రభుత్వ ఏజెంట్లు గానే ఉండాలి, లేదా అవి గుర్తించిన అధికారాన్ని కలిగి ఉండాలి (క్రింద చెప్పిన జోక్యం చేసుకునే రిజర్వేషన్ అధికారాలకు లోబడి) ఈ ప్రమాణాన్ని వర్తింపచేయడంలో ప్రధాన నిర్ణాయక అంశం, ఇప్పటికీ ఆచరింపబడుతున్న అధికార బదలాయింపు స్థాయికాదు. అధికార బదలాయింపు స్థాయి అనేది వీలును బట్టి ఉండవచ్చు. మొత్తంగా భారత దేశ ప్రయోజనాల (అన్ని సందర్భాలలోనూ ఈ ప్రయోజనాలే రాష్ట్ర ప్రయోజనాలకంటే ఎక్కువ) లేదా అత్యధిక ప్రాధాన్యం కలిగిన రాష్ట్ర ప్రయోజనాలా అనేదే ప్రధాన నిర్ణాయక కారకంగా ఉంది.

"ఒక ఏజెంట్‌కు ఇప్పటికే అధికార బదలాయింపు విస్తృత స్థాయిలో జరిగి ఉండవచ్చు. అంత మాత్రం చేత ఆ ఏజెన్సీ లేదా ఆ ఏజెంట్‌కు స్వతఃసిద్ధమైన అధికారాలు ఉన్నాయని అనుకోవడానికి దారి తీయకూడదు."

"రాష్ట్ర ప్రయోజనాల అత్యధికంగా ఉన్న అంశాలన్నిటినీ రాష్ట్రాలకు చెందిన అంశాలుగా పరిగణించాలి. ఈ అంశాల విషయంలో రాష్ట్ర ప్రభుత్వాలు తమ అధికారాన్ని స్వీకరించాలి." అని పేర్కొంటూనే "రాష్ట్రేతర ప్రయోజనాలు అత్యధికంగా ఉండే అంశాన్ని కేంద్రానికి సంబంధించిన అంశంగా పరిగణించాలని ఈ సూత్రాలలో చెప్పారు.

ఆఖిలభారత - రాష్ట్ర అంశాలను విభజించడానికి నియమించిన ఫంక్షన్స్ కమిటీ (విధుల సంఘం) ఈ సూత్రాలను అంగీకరించింది. ఈ కమిటీ చేసిన సూచనలను స్వల్పసవరణలతో 1919 భారత ప్రభుత్వ చట్టం సెక్షన్ 45-ఎ క్రింద సంక్రమణ నియమాలలో పొందు పరిచారు. బాధ్యతాయుత ప్రభుత్వ విధానాన్ని ఇవి ఆచరణలోకి తెచ్చాయి. దేశ

రాజ్యాంగ చట్టంలో ఒక భాగంగా చేశాయి. తత్ఫలితంగా రాష్ట్రాలకు సంక్రమిస్తున్న అంశాలు సేవలుగా మారి వాటిపై రాష్ట్రాలకు గుర్తించబడిన తమ స్వంత అధికారం లభించింది. 1833 కు ముందెన్నడూ ఇటువంటి అధికారం వాటికి లేదు. ఈ సంక్రమణ నియమాల ప్రకారం ఈ క్రింది అంశాలను రాష్ట్ర అంశాలుగా ప్రకటించడం జరిగింది.

## రాష్ట్ర అంశాలు

1. **స్థానిక స్వపరిపాలన:** మున్సిపల్ కార్పొరేషన్ల ఏర్పాటు, అధికారాలకు సంబంధించిన అన్ని విషయాలు, ట్రస్టులు, జిల్లాబోర్డులు, గనుల ఆరోగ్య బోర్డులు, స్థానిక స్వపరిపాలన కోసం రాష్ట్రంలో ఏర్పాటు చేసిన ఇతర స్థానిక సంస్థల అభివృద్ధి, 1910 కంటోన్ మెంట్ల చట్టం క్రింద వచ్చే అంశాలు మినహా వీటికి సంబంధించిన మిగిలిన అన్ని విషయాలు స్థానిక స్వపరిపాలనా అంశంలోకి వస్తాయి; అయితే ఇవి

   a. రాష్ట్ర ప్రభుత్వాల నుండి తప్ప మరో ఇతర సంస్థల నుండి ఇవి తమ అధికారాలను పొందవు.

   b. ఈ సంస్థలు విధించే పన్నులు షెడ్యూల్డ్ టాక్స్ నియమాల IIవ షెడ్యూలులో చేర్చరు.

   ఈ రెండు అంశాలకు సంబంధించి భారత శాసనసభ చేసే శాసనాలకు ఈ సంస్థలు లోబడి ఉంటాయి.

2. **వైద్యపాలన:** ఆస్పత్రులు, ఔషధశాలలు, శరణాలయాలు, వైద్య విద్యాసదుపాయం

3. **ప్రజా ఆరోగ్యం, పారిశుధ్యం, కీలక గణాంకాల సేకరణ:** అంటువ్యాధులు, సాంక్రమిక వ్యాధులకు సంబంధించి భారత దేశ శాసనసభ చేసే శాసనానికి లోబడి, అది విధించే పరిమితుల మేరకు ఈ అంశం ఉంటుంది.

4. **బ్రిటిష్ ఇండియాలోని పుణ్యక్షేత్రాలు:**

5. **విద్య:**

   ఎ. ఈ క్రింది అంశాలు మినహాయించబడతాయి.

   i. బెనారస్ హిందూ విశ్వవిద్యాలయం; అలీఘర్ ముస్లిం విశ్వవిద్యాలయం; ఈ నియమాలు అమలులోకి వచ్చిన తరువాత కేంద్ర అంశంగా కౌన్సిల్‌లోని గవర్నర్ జనరల్ ప్రకటించి ఏర్పరిచే ఇటువంటి ఇతర విశ్వవిద్యాలయాలు.

   ii. చీఫ్‌ల కళాశాలలు, సైనిక దళాల సభ్యుల కోసం లేక, ప్రభుత్వోద్యోగుల కోసం లేక ప్రభుత్వోద్యోగుల పిల్లల కోసం కౌన్సిల్‌లోని గవర్నర్ జనరల్ నిర్వహించే విద్యా సంస్థలు.

బి. భారత శాసనసభ చేసే శాసనానికి ఈ క్రింది అంశాలు లోబడి ఉంటాయి.

i. ఈ నియమాలు అమలు లోకి వచ్చిన తరువాత ఏర్పరచే విశ్వవిద్యాలయాల విధులు, నియమావళికి సంబంధించి నిబంధనలు, ఆ సంస్థల నియంత్రణ

ii. రాష్ట్రంలో ఉన్న విశ్వవిద్యాలయానికి రాష్ట్రం వెలుపలగల పరిధికి సంబంధించిన నిర్వచనం.

iii. ఈ నియమాలు అమలులోకి వచ్చిన తరువాత ఐదేళ్ళపాటు కలకత్తా విశ్వవిద్యాలయం, బెంగాల్ రాష్ట్రంలోని సెకండరీ విద్యా నిర్వహణ, నియంత్రణ.

6. ప్రజాపనులు: ఈ క్రింది శీర్షికల క్రింద ఉన్న అంశాలను చేర్చారు.

ఎ. రాష్ట్రపాలనా సంబంధమైన ప్రయోజనం కోసం ఉద్దేశించిన లేక ఉపయోగించబడే రాష్ట్రంలోని భవనాల నిర్మాణం, నిర్వహణ; 1904 పురాతన కట్టడాల చట్టం సెక్షన్ 2(ఇ) క్రింద పురాతన కట్టడాలుగా నిర్వహించబడి, ప్రస్తుతం ఆ చట్టంలోని సెక్షన్ 3(ఇ) క్రింద రక్షిత కట్టడాలుగా ఉన్న పురాతన కట్టడాలు మినహా మిగిలిన అన్ని పురాతన కట్టడాల సంరక్షణ; ఇండియా గెజిట్‌లో నోటిఫికేషన్ ద్వారా గవర్నర్ జనరల్ ఈ ప్రత్యేక మినహాయింపుల కట్టడాలనుండి తొలగించిన పురాతన కట్టడాల సంరక్షణ.

బి. సైనిక ప్రాధాన్యం కలిగినవని గవర్నర్ జనరల్ ప్రకటించే సమాచార సాధనాల నిర్వహణ, నిర్మాణం, నియంత్రణకు సంబంధించి ఉన్న నిబంధనలకు లోబడి, అటువంటి వాటికి సంబంధించి గవర్నర్ జనరల్ సూచించే ప్రత్యేక వ్యయానికి లోబడి రోడ్లు, వంతెనలు, రేవులు, సొరంగాలు, కాజ్‌వేలు, రోప్‌వేలు, ఇతర సమాచార, రవాణా సాధనాలు.

సి. మున్సిపల్ ప్రాంతాలలోని ట్రామ్ మార్గాలు.

డి. రాష్ట్ర శాసనం అనుమతించిన మేరకు తేలిక, చిన్న తరహా రైలుమార్గాలు, మున్సిపాల్టీ ఇతర ట్రాముమార్గాల నిర్మాణం, నిర్వహణ; అటువంటి రైలుమార్గంకాని, ట్రాముమార్గం కాని ప్రధానమార్గంతో కల్సినా లేదా ప్రధాన మార్గానికి పక్కనే అదే గేజులో నిర్మించినా అవి భారత శాసనసభ చేసే చట్టాలకు లోబడి ఉంటాయి.

7. నీటిసరఫరా: సాగునీటి పారుదల, కాలువలు, మురుగు నీటిపారుదల, ఆయకట్టులు, నీటి నిలవ, జలశక్తి, వీటిలో ఏవైనా అంతర్ రాష్ట్ర సంబంధమైనవైనా లేదా రాష్ట్రానికి మరొక ప్రాంతానికి గల సంబంధాలను ప్రభావితం చేసేవైతే అవి భారత శాసనసభ చేసే శాసనానికి లోబడి ఉంటాయి.

8. భూమిశిస్తు పాలనా: ఇందులో ఈ క్రింది శీర్షికలలో పేర్కొన్న అంశాలు ఉంటాయి.

ఎ. భూమిశిస్తు అంచనా, వసూలు;

బి. హక్కుల రికార్డు, భూమిశిస్తు ప్రయోజనాల కోసం సర్వే, భూమి రికార్డుల నిర్వహణ;

సి. కౌలుకు సంబంధించిన చట్టాలు, కౌలుదార్లు, భూస్వాముల మధ్య సంబంధాలు, కౌలు వసూళ్ళు;

డి. స్వాధీనం చేసుకున్న, బకాయిపడిన ఎస్టేట్లు, కోర్ట్స్ ఆఫ్ వార్డ్స్;

ఇ. వ్యవసాయరుణాలు, భూమి అభివృద్ధి;

ఎఫ్. రాజ్యభూముల అమ్మకం, కౌలు, భూమిశిస్తు వసూలు అధికారం ఇతరుల కివ్వడం;

జి. ప్రభుత్వ ఎస్టేట్ల నిర్వహణ.

9. **కరువు సహాయం:**

10. **వ్యవసాయం:** పరిశోధనాసంస్థలు, ప్రయోగ, ప్రదర్శనా పొలాలు, మెరుగైన పద్ధతులను ప్రవేశపెట్టడం, వ్యవసాయ విద్యా సదుపాయం, వినాశక కీటకాలు - పురుగుల నుండి రక్షణ, మొక్కలకొచ్చే వ్యాధుల నివారణ. భారత శాసనసభా చట్టం ప్రకటించే పరిమితి మేరకు చీడ పీడల నివారణకు సంబంధించి భారత శాసనసభచేసే శాసనానికి లోబడి పై అంశాలు ఉంటాయి.

11. **పశు సంవర్ధక శాఖ:** పశు వైద్య శిక్షణా సదుపాయం, పశువుల సంఖ్యలో పెరుగుదల, పశువ్యాధుల నివారణ; భారత శాసనసభా చట్టం పేర్కొనే పరిమితుల ప్రకారం పశువ్యాధుల నివారణ అనేది భారత శాసనసభ చేసే శాసనానికి లోబడి ఉంటుంది.

12. మత్స్యశాఖ

13. సహకార సంఘాలు

14. **అడవులు :** వేట జంతువులతో సహా వన్యప్రాణుల సంరక్షణ రిజర్వ్‌డు అడవుల నిర్మూలనకు సంబంధించిన అంశం భారత శాసనసభ చేసే శాసనానికి లోబడి ఉంటుంది.

15. భూసేకరణ: భారత శాసనసభ చేసే శాసనానికి లోబడి.

16. **ఎక్సైజ్:** మత్తు మందులు, ఆల్కహాలిక ద్రవాల ఉత్పత్తి, రవాణా, అమ్మకం, కొనుగోలు, వాటిని కలిగి ఉండటంపై నియంత్రణ, నల్లమందు సాగు, ఉత్పత్తి, ఎగుమతి కోసం అమ్మకానికి సంబంధించిన అంశాలను మినహాయించి మత్తు మందులు ఆల్కహాలిక ద్రవాలు లేదా వాటికి సంబంధించిన వస్తువులపై ఎక్సైజ్ సుంకాలను విధించడం, లైసెన్స్ ఫీజులను విధించడం.

17. **న్యాయపాలన:** రాజ్యాంగంతో సహా, రాష్ట్రంలోని సివిల్, క్రిమినల్ న్యాయస్థానాల నిర్వహణ, అధికారాలు; హైకోర్టులు, ప్రధానకోర్టులు, న్యాయకమిషనర్ల కోర్టులు, నేరపరిధికి సంబంధించిన కోర్టు(ు విషయంలో భారత శాసనసభ చేసే శాసనానికి లోబడి ఈ అంశాలుంటాయి.

18. **రాష్ట్ర చట్టాల నివేదికలు:**

19. **సాధారణ పాలకులు, అధికారిక ట్రస్టీలు:** భారత శాసనసభ చేసే శాసనానికి లోబడి ఈ అంశం ఉంటుంది.

20. **నాన్ జుడీషియల్ స్టాంపులు:** ఈ అంశం భారత శాసనసభ చేసే శాసనానికి లోబడి ఉంటుంది. హైకోర్టు స్వచ్ఛంద అధికారిక పరిధిలోకి వచ్చే కార్యకలాపాలు, దావాలకు సంబంధించి విధించే కోర్టు ఫీజుల విషయంలో జుడీషియల్ స్టాంపులు అనే అంశం భారత శాసనసభ చేసే శాసనానికి లోబడి ఉంటుంది.

21. **ఒప్పందాలు, పత్రాల రిజిస్ట్రేషన్:** భారత శాసనసభ చేసే శాసనానికి లోబడి ఉంటుంది.

22. **జనన, మరణాలు, వివాహాల రిజిస్ట్రేషన్:** భారత శాసనసభ నిర్ణయించే ప్రత్యేక తరగతుల వారికి సంబంధించినంత వరకూ భారత శాసనసభ చేసే శాసనానికి లోబడి ఉంటుంది.

23. **మత, ధర్మాదాయ సంస్థలు:**

24. **ప్రభుత్వ ఆస్తులైన ఖనిజ వనరుల అభివృద్ధి:** గనుల క్రమబద్ధీకరణను కలపకుండా రాజ్య కార్యదర్శి జారీచేసిన లేదా రూపొందించిన నియమాలకు లోబడి.

25. **పరిశ్రమల అభివృద్ధి:** సాంకేతిక విద్య, పారిశ్రామిక పరిశోధన కలుపుకొని

26. **పారిశ్రామిక విషయాలు:** ఈ క్రింది శీర్షికల క్రింద ఉన్న అంశాలను కలుపుకుని.

    ఎ. కర్మాగారాలు.

    బి. కార్మిక వివాదాల పరిష్కారం.

    సి. విద్యుచ్ఛక్తి.

డి. బాయిలర్లు.

ఇ. గ్యాసు.

ఎఫ్. పొగకాలుష్యం.

జి. శ్రామిక సంక్షేమం, భవిష్యనిధి, పారిశ్రామిక భీమా (సాధారణ ఆరోగ్యం, ప్రమాదాలు) గృహ సదుపాయం కలుపుకొని. వీటిలో ఎ. బి. సి. డి. జి. శీర్షికలక్రింద ఉన్న అంశాలు భారత శాసనసభ చేసే శాసనాలకు లోబడి ఉంటాయి.

27. **స్టార్స్, స్టేషనరీ:** దిగుమతి చేసుకున్న స్టేషనరీకి సంబంధించి ఈ అంశం కౌన్సిల్‌లోని రాజ్య కార్యదర్శి నిర్దేశించిన నియమాలకు లోబడి ఉంటుంది.

28. **ఆహార పదార్థాలు, ఇతర వస్తువుల కల్తీ:** ఎగుమతి, దిగుమతి వాణిజ్యానికి సంబంధించి ఈ అంశం భారత శాసనసభ చేసే శాసనానికి లోబడి ఉంటుంది.

29. **కొలతలు, తూకాలు:** ప్రమాణాలకు సంబంధించి ఈ అంశం భారత శాసనసభ చేసే శాసనాలకు లోబడి ఉంటుంది.

30. **ఓడ రేవులు:** కౌన్సిల్‌లోని గవర్నర్ జనరల్ రూపొందించిన నిబంధనల ద్వారా లేదా భారత శాసనసభ ద్వారా ప్రధానరేవులుగా ప్రకటితమైనరేవులు మినహా మిగిలినరేవులు.

31. **దేశీయ జలమార్గాలు:** కేంద్ర అంశంగా కౌన్సిల్‌లోని గవర్నర్ జనరల్ ప్రకటించనంత వరకూ నౌకా నిర్మాణం, నౌకాయానంతో సహా; అయితే ఆవిరి యంత్రాలతో నడిచే పడవలకు సంబంధించి ఈ అంశం భారత శాసనసభ చేసే శాసనానికి లోబడి ఉంటుంది.

32. **పోలీస్:** రైల్వే పోలీస్‌తో సహా అయితే రైల్వే పోలీస్ విషయంలో వాటి అధికార పరిధి, దాని నిర్వహణ వ్యయంలో రైల్వేశాఖ వాటాకు సంబంధించి కౌన్సిల్‌లో గవర్నర్ జనరల్ నిర్ణయాలుచేస్తారు.

ఎ. పందాలు, జూదం క్రమబద్ధీకరణ.

బి. జంతువుల పట్ల క్రూరత్వాన్ని నిరోధించడం.

సి. వన్య పక్షులు, జంతువుల సంరక్షణ.

డి. భారత శాసనసభచేసే శాసనానికి లోబడి విషపదార్థాల నియంత్రణ.

ఇ. మొత్తం బ్రిటిష్ ఇండియాలో చెల్లే లైసెన్సులకు సంబంధించి భారత శాసనసభ చేసే శాసనానికి లోబడి మోటారు వాహనాల నియంత్రణ.

ఎఫ్. ప్రదర్శనకు చలన చిత్రాలను అనుమతించే విషయంలో భారత శాసనసభ చేసే శాసనానికి లోబడి నాటక ప్రదర్శనలు, సినిమాల నియంత్రణ.

**34. వార్తా పత్రికలు, పుస్తకాలు, ప్రింటింగ్ ప్రెస్సుల నియంత్రణ :** భారత శాసనసభ చేసే శాసనానికి లోబడి ఉంటుంది.

**35.** దుర్మరణాలు, ప్రమాదాలపై విచారణ జరిపే అధికారులు

**36.** మినహాయింపు ప్రాంతాలు

**37.** నేర ప్రవృత్తి కలిగిన తెగలు: భారత శాసనసభచేసే శాసనానికి లోబడి.

**38. యూరప్‌లో సంచారం:** భారత శాసనసభ చేసే శాసనానికి లోబడి.

**39. జైళ్ళు :** ఖైదీలు (స్టేట్ ప్రిజనర్స్ మినహా) సంస్కరణాలయాలు. భారత శాసనసభ చేసే శాసనానికి లోబడి.

**40. బందెల దొడ్లు:** పశువుల అతిక్రమణను నిరోధించడం.

**41. భూ నిక్షిప్త నిధులు**

**42.** గ్రంథాలయాలు (ఇంపీరియల్ గ్రంథాలయం మినహా) మ్యూజియంలు (ఇండియన్ మ్యూజియం, ఇంపీరియల్ వార్ మ్యూజియం, కలకత్తా లోని విక్టోరియా మెమోరియల్ మినహా) జంతువనాలు.

**43. రాష్ట్ర ప్రభుత్వప్రెస్సులు:**

**44. ఎన్నికలు :** ఎన్నికల చట్టంలోని సెక్షన్ 64(1), 72 ఎ (4) క్రింద రూపొందించిన నియమాలకు లోబడి భారత, రాష్ట్ర శాసనసభలకు ఎన్నికలు.

**45. వైద్య, ఇతర వృత్తుల అర్హతలు, ప్రమాణాల క్రమబద్ధీకరణ నియమాలు:** భారత శాసనసభ చేసే శాసనానికి లోబడి.

**46. స్థానిక నిధి ఆడిట్:** స్థానిక సంస్థల ఆదాయ వ్యయాలను ప్రభుత్వ ఏజెన్సీ ద్వారా ఆడిట్ చేయించడం.

**47. నియంత్రణ :** నిబంధన 10లో నిర్వచించిన ప్రకారం రాష్ట్రంలో పనిచేస్తున్న అఖిల భారత, రాష్ట్ర సర్వీసు సభ్యుల నియంత్రణ. భారత శాసనసభ చేసే శాసనానికి లోబడి రాష్ట్రంలోని అఖిల భారత సర్వీసులు మినహా మిగిలిన ప్రజా సర్వీసుల నియంత్రణ.

**48. రాష్ట్ర ఆదాయవనరులు:** ఇంతకు మునుపు శీర్షికల క్రింది చేర్చనివి.

ఎ. షెడ్యూల్డ్ పన్నుల నిబంధనల ప్రకారం షెడ్యూళ్ళలో చేర్చిన పన్నులు లేదా.

బి. గవర్నర్ జనరల్ పూర్వానుమతితో రాష్ట్ర శాసన సభ ద్వారా విధించిన, షెడ్యూళ్ళలో చేర్చని పన్నులు.

**49. ధనాన్ని అప్పుగా తీసుకోవడం:** స్థానిక ప్రభుత్వ (రుణ) నిబంధనలకు లోబడి పూర్తిగా రాష్ట్ర పరపతిపై ధనాన్ని అప్పుగా తీసుకోవడం.

**50.** రాష్ట్ర అంశానికి సంబంధించిన ఏ చట్టాన్నయినా అమలు చేయడానికి జైలుశిక్ష, జరిమానా రూపంలో శాసనం ద్వారా శిక్షవిధించడం. ఈ నిబంధనల ప్రకారం ఏ అంశంపైనైనా భారత శాసనసభ శాసనం ద్వారా పరిమితి విధించబడినట్లయితే ఆ శాసనానికి లోబడే ఈ శిక్ష విధించాలి.

**51.** ఏ విషయమైనా, అది కేంద్ర అంశాల జాబితాలోకి వచ్చినప్పటికీ, అది రాష్ట్రం లోపల కేవలం స్థానిక లేదా ప్రైవేట్ స్వభావం కలిగినదని గవర్నర్ జనరల్ ప్రకటించినట్లయితే, ఆ విషయం రాష్ట్ర అంశమవుతుంది.

**52.** కేంద్ర అంశానికి సంబంధించిన అధికారాలను ఏ చట్టంద్వారానైనా స్థానిక ప్రభుత్వానికి దఖలుపరచినట్లయితే దానికి సంబంధించిన విషయాలు రాష్ట్ర అంశాలలోకి వస్తాయి.

కేంద్ర - రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఆదాయ వనరులను కేటాయించడమనే రెండవ కార్యమే తులనాత్మకంగా కష్టమైన పని. చట్టం ద్వారా గుర్తించబడిన విషయాలలో రాష్ట్రాలు తమ స్వంత అధికారాన్ని సంపాదించుకోవాలని ప్రతిపాదించడం చేత ఆయా విషయాలలో భారత ప్రభుత్వం నుంచి రాష్ట్రాలను స్వతంత్రులుగా చేయడమనేది ప్రధాన సమస్యగా భావించారు. అందువల్ల "రాష్ట్రాల నుండి కేంద్ర ప్రభుత్వవనరులను పూర్తిగా వేరు చేయడానికి మార్గాలను కనుగొనడమే... మా ప్రథమ లక్ష్యమనే" అభిప్రాయాన్ని రాజ్యాంగ సంస్కరణల నివేదిక రచయితలు వెలుబుచ్చడం సహజమే.

అందువల్ల ఆదాయాలలో వాటా ద్వారా బడ్జెట్ లేదా "విభిజిత శీర్షికల" వ్యవస్థలను రద్దు చేయడమే. ఈ దిశలో మొదటి అడుగు ఎందుకంటే ఈ సహభాగత్వ వ్యవస్థే రాష్ట్రాల అంతర్గత వ్యవహారాలలో జోక్యం చేసుకోవడానికి కేంద్రానికి అవకాశం ఇస్తూ, ఘర్షణకు మూలమై, రాష్ట్రాల స్వతంత్రతకు విరుద్ధంగా ఉందనే విషయంపై ఏకాభిప్రాయం ఉంది. అయితే ఆదాయాలను పూర్తిగా వేరుపరిచే వ్యవస్థలో రెండు ప్రధాన సమస్యలు ఉన్నాయి. లాభదాయక మైన శీర్షికలకు సంబంధించినదే మొదటి సమస్య. వీటిని ఎవరికి దఖలు

పరచాలి? ఆదాయవనరులను పూర్తిగా వేరుచేయాలి అనే పథకాన్ని మొట్టమొదటిసారి ఆలోచించినప్పుడు భూమిశిస్తు, స్టాంపులు, ఎక్సైజ్, ఆదాయపు పన్ను, నీటిపారుదల అనే శీర్షికలను అన్ని రాష్ట్రాలలోను లేదా కొన్ని రాష్ట్రాలలో కాని విభజించాలని భావించారు. రాజ్యాంగ సంస్కరణల నివేదిక రచయితలు ఈ విధంగా ప్రతిపాదించారు.[1]

"..... స్టాంపు సుంకం నుండి వచ్చే ఆదాయాన్ని ఇప్పటికీ బాగా స్పష్టంగా గుర్తించిన "సాధారణ - న్యాయ" అనే ఉపశీర్షికల క్రింద వేరుచేయాలి. వీటిలో మొదటి దానిని భారత ప్రభుత్వ ఆదాయంగాను, రెండవదానిని రాష్ట్రాల ఆదాయంగాను చేయాలి. ఈ ఏర్పాటు రేట్లు విషయంలో వైవిధ్యం లేకుండా చేయడం అభిలషణీయమైన వాణిజ్య స్టాంపుల విషయంలో ఏకరూపత కొనసాగేటట్లు చేస్తుంది. కోర్టు ఫీజు స్టాంపులు విషయంలో రాష్ట్రాలు స్వేచ్ఛగా వ్యవహరించే అవకాశాన్ని కూడా ఈ పద్ధతి కలిగిస్తుంది. ఆ విధంగా రాష్ట్రాలు తమ వనరులను పెంపొందించుకునేందుకు అదనపు మార్గాలను కల్పిస్తుంది. ప్రస్తుతం ఎక్సైజ్ సుంకం బొంబాయి, బెంగాల్, అస్సాం రాష్ట్రాలలో పూర్తిగా రాష్ట్రాల అంశంగానే ఉంది. దీనిని దేశమంతటా రాష్ట్రాల అంశంగా చేయకూడదనటానికి గల సరైన కారణం మాకు కనిపించడంలేదు....." భూమిశిస్తు, ఉన్న అంశాలలోకెల్లా అతి పెద్దది ఇదే ప్రస్తుతం భూమిశిస్తునుండి వచ్చే ఆదాయాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సమాన హేటాలుగా పంచబడుతోంది. బర్మా మాత్రం సగం కంటే కొంచెం ఎక్కువగా తీసుకుంటుంటే, యునైటెడ్ ప్రావిన్సులకు కొంచెం తక్కువ వస్తోంది. భూమిశిస్తు అంచనా, వసూలు అనేవి ఇప్పుడు గ్రామీణ ప్రాంతాలలోని యావత్తు పాలనతో అత్యంత దగ్గర సంబంధం కలిగిన అంశాలుగా ఉన్నాయి. దీనిని రాష్ట్రాల ఖాతాలో చేర్చితే అనుకూలంగా ఉంటుందనేది స్పష్టం.... పై పెచ్చు, కరువు నివారణ వ్యయం, ప్రధాన నీటిపారుదలా కార్యక్రమాల వ్యయం అనేవి భూమిశిస్తుతో అత్యంత దగ్గర సంబంధం కలిగి ముడిపడి అన్న అంశాలు. దీనికి గల కారణాలు స్పష్టమే. అందువల్ల భూమిశిస్తు నుండి వచ్చే ఆదాయాన్ని పూర్తిగా రాష్ట్రాల ఖాతాలో జమచేసినట్లయితే, సహజంగానే అవి అత్యంత భారమైన కరువు సహాయక చర్యలు, రక్షణ కార్యక్రమాలు వంటి వాటి బాధ్యతను తీసుకోవాల్సి ఉంటుంది.... రాష్ట్రాలలో ప్రజా ప్రభుత్వం ఏర్పడుతున్న దశలో రాష్ట్ర భూమిశిస్తు విధానం ఇబ్బందులకు గురైనప్పుడు భారతప్రభుత్వ మద్దతుపై (భూమిశిస్తు విభజితమై ఉన్నప్పుడు చేసినట్లుగా) ఆధారపడేటట్లు చేయడం బాగానే ఉంటుందని మాకు చెప్పారు.[2] అయితే విభజిత అంశాలను కేవలం

1. నివేదిక, పే.పే. 165-7.

2. తప్పుగానూ, ఒప్పుగానూ, ప్రజానాయకు లెల్లప్పుడూ ప్రభుత్వ భూమిశిస్తు విధానాన్ని ఒక విధమైన అనుమానంతో చూసేవారు. అదెప్పుడూ విమర్శలకు గురయ్యే ప్రమాదంలోనే ఉంది. రాష్ట్రాల అంశంగా భూమిశిస్తుపై నియంత్రణను రాష్ట్రాలలో ప్రజల చేత ఎన్నికైన శాసనసభకు ఇచ్చినట్లయితే, వారు భూమిశిస్తు విధానానికి నష్టం చేస్తారేమోనని భయం ఉంది. ఆ భయంతో రాష్ట్ర శాసనసభ ఆమోదించిన ఏ బిల్లుకైనా గవర్నర్ జనరల్ పూర్వానుమతి లేకపోయినట్లయితే దానిని గవర్నర్ జనరల్ పరిశీలన

ఆర్థికంగా ప్రయోజనకరమైన అంశాలుగా మాత్రమే పరిగణించడం లేదు. అవి అమలులో ఉన్నంత కాలం వాటిని రాష్ట్రాలకు దక్కకుండా భారత ప్రభుత్వానికి పోయే ఆదాయ మార్గాలుగానే పరిగణించడం జరుగుతుంది. అందువల్ల వాటిని రద్దు చేయాలి అని మేం ఖచ్చితంగా భావిస్తున్నాం. అందుకనే మేం నీటిపారుదలతో పాటుగా భూమిశిస్తు అంశాన్ని కూడా పూర్తిగా రాష్ట్రానికి దక్కే అంశంగా చేయాలని ప్రతిపాదిస్తున్నాం. అప్పుడు రక్షిత నీటిపారుదల కార్యక్రమాలు, కరువు సహాయక చర్యలకు అయ్యే వ్యయానికి రాష్ట్రాలే పూర్తిగా బాధ్యత వహిస్తాయి.... ఇక మిగిలిన అంశం ఆదాయపు పన్ను. దీనిని భారత ప్రభుత్వ అంశంగా చేయాలనడానికి మాకు రెండు బలమైన కారణాలు కనిపిస్తున్నాయి. మొదటిది, ఆదాయపు పన్ను విషయంలో దేశవ్యాపితంగా ఒకే విధమైన రేటు ఉండేటట్లు చూడాల్సిన అవసరం ఉంది. వివిధ రాష్ట్రాలలో వివిధ రేట్లు ఉండటం వల్ల కలుగుతున్న అసౌకర్యం ముఖ్యంగా వాణిజ్యరంగానికి కలగుతున్న అసౌకర్యం స్పష్టంగా తెలుస్తూనే ఉంది. ఒక పెద్దనగరంలో కేంద్ర కార్యాలయాన్ని కలిగి దేశవ్యాపితంగా శాఖలు కలిగిన వాణిజ్యసంస్థ విషయంలో, అది ఒక రాష్ట్రంలో చెల్లించే ఆదాయపు పన్ను ఖచ్చితంగా ఆ రాష్ట్రం నుండి సంపాదించిన ఆదాయం నుండి మాత్రమే చెల్లించే పన్ను అనేది భూమి నుండి వచ్చే ఆదాయానికి పారిశ్రామిక లేదా వృత్తిపరమైన అనుబంధం మాత్రమేనని మేం చెపుతూనే ఉన్నాం. భూమిశిస్తును రాష్ట్ర అంశంగా చేసి, ఆదాయం పన్నును దేశ అంశంగాచేయడమూ అంటే వ్యవసాయాన్నే ప్రధాన సంపదగా కలిగిన యునైటెడ్ ప్రోవిన్సెస్, మద్రాసు వంటి రాష్ట్రాలను, వాణిజ్య పారిశ్రామిక ప్రయోజనాలను ఎక్కువగా కలిగి ఉన్న బొంబాయి వంటి రాష్ట్రాలపై తొలి ఆధిక్యతను ఇవ్వడమే అవుతుంది. దీనికి సంబంధించి మరో ఆచరణాత్మక వాదన వినపడుతోంది. వసూలుచేసిన పన్నులో వాటా లేదా వాటా లాంటి కమిషన్ వంటి ప్రోత్సహకాలు ఇవ్వకుండా పన్నును రాష్ట్ర ఏజెన్సీ చేత వసూలు చేయించి నట్లయితే వసూలులో మందకొడిదోరణి అలవడే అవకాశం ఉంది. తత్ఫలితంగా

---

నిమిత్తం రాష్ట్ర గవర్నర్ నిలిపివేయవచ్చునని 1919 భారత ప్రభుత్వ చట్టం సెక్షన్ 12 (1) లోని రిజర్వేషన్ ఆఫ్ బిల్స్ నిబంధనలలో ఒక నియమాన్ని ఏర్పరచారు. ఏదైనా ఒక బిల్లు -

(ఇ) రాష్ట్రంలోని భూమిశిస్తు నుండి వచ్చే ఆదాయంపై ప్రభావం కలుగచేసేదై,

(i) తాత్కాలికంగా భూమిశిస్తు నిర్ణయించబడిన ఎస్టేట్ లేదా ఎస్టేట్లలో తిరిగి భూమిశిస్తును అంచనా వేయరాదంటూ ఒక కాలపరిమితి లేదా కాలపరిమితులను నిర్దేశించేదైతే

(ii) ఏ మేరకు అటువంటి ఎస్టేట్ లేదా ఎస్టేట్ల భూమిశిస్తును అంచనావేయాలి లేదా పెంచాలి అనే అంశానికి పరిమితులు విధించేదైతే,

(iii) అప్పటి వరకూ భూమిశిస్తును అంచనా వేసేందుకు అనుసరిస్తున్న సాధారణ సూత్రాన్ని సవరించేదైతే. అటువంటి సవరణ రాష్ట్ర ప్రభుత్వ ఆదాయంపై తీవ్ర ప్రభావం కలుగచేసేదని గవర్నర్ భావించినట్లయితే - ఇటువంటి అంశాలను కలిగి ఉన్నారని రాష్ట్ర గవర్నర్ భావించినట్లయితే గవర్నర్ జనరల్ పూర్వానుమతి లేకుండా, ఆ బిల్లు రాష్ట్ర శాసనసభ ఆమోదం పొందినప్పటికీ దానికి గవర్నర్ జనరల్ అనుమతి కోసం రాష్ట్ర గవర్నర్ దానిని నిలిపివేయవచ్చు.

ఆదాయం తగ్గిపోయే అవకాశం ఉంది. ఈ వాదనలలో బలమున్నదని మేం అంగీకరిస్తున్నాం. అయితే ఆదాయాలను పూర్తిగా వేరుచేయడంలో ఈ వాదనలు అడ్డుగా నిలచేందుకు అనుమతించడానికి మేం సిద్ధంగా లేం. మొత్తం ఆదాయాలకు సంబంధించి ఒక రాష్ట్రానికి మరొక రాష్ట్రానికి మధ్య సమాన ఆదరణ అనే సూత్రాన్ని వీలున్నంత మేరకు అమలు పరచాలి. అయితే ఈ సమానతా సూత్రాన్ని వేరువేరు ఆదాయ అంశాలకు విస్తరింపచేయడం సాధ్యం కాదు. వసూళ్లలో తరుగుదల కనిపించినట్లయితే, పన్ను వసూలుకు ఒక అఖిలభారత ఏజెన్సీని ఏర్పాటు చేసుకోవడం అవసరం కావచ్చు. అంతే కాని దానిని విభజిత అంశం చేయకూడదు. ఆదాయపు పన్నును అవిభజిత అంశంగా ఉంచడానికే మేం, నిర్ద్వందంగా ఇష్టపడుతున్నాం.

ప్రస్తుతం రాష్ట్ర - భారత అంశాలుగా ఉన్న వాటిని అలాగే ఉంచాలని మేం ప్రతిపాదిస్తున్నాం. అయితే ఆదాయపు పన్నును సాధారణ స్టాంపులను భారత అంశాలకు, భూమిశిస్తు, నీటిపారుదల, ఎక్సైజ్, జుడీషియల్ స్టాంపులను రాష్ట్ర అంశాలకు జోడించాలని ప్రతిపాదిస్తున్నాం. ఇక అప్పుడు ఏ అంశమూ విభజిత అంశంగా ఉండదు."

అయితే, మేం ప్రతిపాదించినట్లుగా ప్రస్తుతమున్న మొత్తం ఆదాయ వనరులన్నిటినీ కేంద్ర - రాష్ట్ర ప్రభుత్వాల మధ్య పూర్తిగా విభజించినప్పుడు, భారతప్రభుత్వ బడ్జెట్‌లో లోటు ఏర్పడటమనేది తప్పనిసరిగా జరుగుతుంది. అందువల్ల విభజిత అంశాల వ్యవస్థ స్థానంలో వేరుచేసిన ఆదాయ అంశాలను ప్రవేశపెట్టడంలో గల రెండవ ఇబ్బంది ఏమిటంటే ఈ లోటును ఎట్లా పూడ్చడమనేదే. ఈ సంక్లిష్టమైన సమస్య పరిష్కారానికి రాజ్యాంగ సంస్కరణల నివేదిక రచయితలు పథకాలను సూచించారు. తమ పరిశీలనా క్రమంలో వారి విధంగా అన్నారు.[1]

"ఈ సమస్యను పరిష్కరించేందుకు గల ఒక మార్గమేమిటంటే ప్రస్తుతమున్న ఏర్పాట్ల ప్రాతిపదికను అట్లాగే కొనసాగిస్తూ, విభజిత అంశాలలో వాటాకు బదులుగా, పెరుగుతున్న ఆదాయాలలో కేంద్ర ప్రభుత్వానికి ఒక భాగాన్ని ఇవ్వడం అయితే శాశ్వత యేర్పాటు కారణంగా రాష్ట్రాల మధ్య ఉన్న కొన్ని అసమానతలను ప్రత్యేకంగా పరిగణించాల్సి ఉంటుంది. కాని, ఈ పద్ధతి రాష్ట్రాల మధ్య ఉన్న అసమానతలను ఒకే మాదిరిగా మూసపోసినట్లుగా పరిగణిస్తుంది. అదే సమయంలో భారత ప్రభుత్వ ఆదాయాల లోకి అనిశ్చతను కూడా ఈ పద్ధతి చొప్పిస్తుంది. తలసరి ప్రాతిపదికన మొత్తంగా అన్నిరంగాలకు సంబంధించి చెల్లింపు వాటాను నిర్ణయించడమనేది రెండవ పరిష్కార మార్గం. రాష్ట్ర వనరులు, రాష్ట్ర అవసరాల మధ్య ఉన్న అసమానత కారణంగా రాష్ట్రాలు చెల్లించే లెవీ రేట్లు మధ్య ఉన్న అవాంఛనీయ వ్యత్యాసాలను ఈ పద్ధతి కూడా తొలగించలేదు. రాష్ట్ర స్థూల ఆదాయ ప్రాతిపదికగా మొత్తం చెల్లింపు వాటా శాతాన్ని నిర్ణయించి తీసుకోవడమన్నది మూడవ పథకం. అయితే ఈ పద్ధతిలో పెక్కు రాష్ట్రాలు భారీ లోటుకు గురయ్యే అవకాశం

1. నివేదిక, పేజీ 168

ఉంది. మిగులు రాష్ట్రాలు ఇతర రాష్ట్రాలకు తాత్కాలికంగా సహాయం చేయాలనేది నాలుగవ మార్గం. అయితే ఇది సంక్లిష్టమైంది, ఆచరణ సాధ్యం కానిది అవడం వల్ల మేం ప్రతిపాదనను తిరస్కరించాం".

నివేదిక రచయితలు సిఫారసు చేసిన పథక మేమంటే [1] "రాష్ట్ర స్థూలఆదాయం, రాష్ట్ర స్థూలవ్యయాల మధ్య ఉన్న వ్యత్యాసాన్ని బట్టి భారత ప్రభుత్వానికి ప్రతి రాష్ట్రం చెల్లించాల్సిన వాటాను నిర్ణయించడం;"

మరోమాటలో చెప్పాలంటే, రక్షిత నీటిపారుదల సదుపాయాలు, కరువు సహాయక చర్యల కయ్యే ఖర్చుతో సహా సాధారణ వ్యయాన్ని అంచనావేసి అన్ని విభజిత అంశాలను వేరు వేరుగా కేటాయించినప్పుడు రాష్ట్ర స్థూల ఆదాయంలో గల మిగులుపై లెవీని విధించడం. విభజిత అంశాల వ్యవస్థను రద్దు చేయడం ద్వారా భారత ప్రభుత్వ బడ్జెట్‌లో ఏర్పడబోయే 1363 లక్షల రూపాయల లోటును[2] పూడ్చటానికి, 1917-18 బడ్జెట్ అంచనాల ప్రకారం రాష్ట్రాల మిగులుపై 87 శాతం లెవీని విధించాల్సి ఉంటుందని తేలింది.[3]

1. నివేదిక, పేజీ 169

2. ఈ ప్రతిపాదిత పథకం ఆచరణలో ఎలా అమలవుతుంది అన్న విషయాన్ని నివేదికలో ఇచ్చిన ఈ క్రింది సంఖ్యల ద్వారా తెలుసుకోవచ్చు. కాల్. ఎడ (పే.134). ఈ సంఖ్యలు 1917-18 బడ్జెట్ ఆధారంగా ఇచ్చినవి.

(లక్షల రూపాయలలో)

| రాష్ట్రం | రాష్ట్ర స్థూల ఆదాయం | రాష్ట్ర స్థూల వ్యయం | రాష్ట్ర స్థూల మిగులు | వాటా(కాలమ్ 4లో 87 శాతం) | రాష్ట్ర నికర మిగులు |
|---|---|---|---|---|---|
| మద్రాసు | 13,31 | 8,40 | 4,91 | 4,28 | 63 |
| బొంబాయి | 10,01 | 19,00 | 1,01 | 88 | 13 |
| బెంగాల్ | 7,54 | 6,75 | 79 | 69 | 10 |
| యునైటెడ్ ప్రొవిన్సెస్ | 11,22 | 7,47 | 3,75 | 3,27 | 48 |
| పంజాబ్ | 8,64 | 6,14 | 2,50 | 2,18 | 32 |
| బర్మా | 7,69 | 6,08 | 1,61 | 1,40 | 21 |
| బీహార్, ఒరిస్సా | 4,04 | 3,59 | 45 | 39 | 6 |
| సెంట్రల్ ప్రొవిన్సెస్ | 4,12 | 3,71 | 41 | 36 | 5 |
| అస్సాం | 1,71 | 1,50 | 21 | 18 | 3 |
| మొత్తం | 68,28 | 52,64 | 15,64 | 13,63 | 2,01 |

గమనిక :- పంజాబ్‌కు సంబంధించిన కాలమ్ 5లోని సంఖ్యలో 3 1/2లక్షలు తగించి. కాలమ్ 6లోని సంఖ్యలో 3 1/2 లక్షలు పెంచాలి. ఎందుకంటే 1914లో అది భారత ప్రభుత్వానికి కోటిరూపాయలు ఇచ్చింది. దానిని తిరిగి పొందే హక్కులో భాగంగా వస్తున్న నష్టపరిహారం కొనసాగింపుకు ఈ ఏర్పాటు చేయాలి.

3. సమాన రేటులో లెవీ విధించాలన్న ఈ ప్రతిపాదన కొంచెం వింతగా ఉంది. ఎందుకంటే నివేదిక రచయితలు 206 పేరాలో సమాన వాటాలు అనేవి ఆచరణ సాధ్యం కానివి అని నిరసించారు. అయితే ఉమ్మడి నివేదికలో పేరా గందరగోళం సృష్టించింది. తాను సూచించిన పథకంలో సమాన వాటాలను ప్రతిపాదించిందో వాటికి వ్యతిరేకత తెలియచేసింది.

ఈ సిఫారసులు చేస్తూ నివేదికా రచయితలు బహుజాగ్రత్తగా ఒక హెచ్చరిక చేస్తూ, ఇలా అన్నారు: [1]

"ఖచ్చితంగా మేం ఒక హెచ్చరిక చేయాల్సి వస్తుంది. అత్యవసర పరిస్థితులనేవి తలెత్తవచ్చు. వెంటనే భారత ప్రభుత్వ పన్నులను పెంచి వాటిని ఎదుర్కోవడం సాధ్యం కాదు. అటువంటి సందర్భాలలో రాష్ట్రాలపై ప్రత్యేక అనుబంధ లెవీని విధించడానికి భారత ప్రభుత్వానికి వీలుండాలి. మేం ఇంకో విషయాన్ని కూడా చెపుతున్నాం. మా ఈ ప్రతిపాదనలు యుద్ధకాలపు లెక్కలపై ఆధారపడి ఉన్నాయి. అందువల్ల తరువాత కాలంలో వీటిని సవరించేందుకు వీలుండాలి. అయితే మరో ఆరేళ్ళపాటు ఇవి మార్పులకు గురి కాకూడదు. ఈ లోపుగా మధ్యంతర చర్చకు అవకాశం లేకుండా ఈ పథకాన్ని రాష్ట్రాలతో జరిగే రాజ్యాంగపరమైన ఒప్పందంలో భాగంగా పరిగణించాలి. పదేళ్ళ అనుభవం తరువాత ఈ ప్రతిపాదనల పనితీరును, రాజ్యాంగ మార్పుల ప్రగతిని పరిశీలించడానికి ఒక నియతకాలిక కమిషన్ లేదా అటువంటి సంఘాన్ని ఒకదానిని నియమించాలని మేం ప్రతిపాదిస్తున్నాం. భారత ప్రభుత్వానికి రాష్ట్రాలు చెల్లించే బాటాలను పునఃపరిశీలించే బాధ్యత కూడా ఆ సంఘ బాధ్యతలలో ఒకటిగా ఉండాలి".

ఈ ప్రతిపాదనలపై తమ అభిప్రాయాన్ని తెలియచేయడానికి వీటిని రాష్ట్ర ప్రభుత్వాల ముందుంచారు. కేంద్ర ప్రభుత్వ వ్యయంలో ఎక్కువ భారాన్ని మిగిలిన వాటికన్నా కొన్ని రాష్ట్రాలు ఎక్కువగా మోసేటట్లు చేసే పథకం పట్ల గల అభ్యంతరాలు ఏమిటో ఆ పథకమే తెలియచేస్తోంది.

బొంబాయి, బెంగాల్ రాష్ట్రాలు తమ మిగులులలో 9.6, 10.1 శాతం కన్నా ఎక్కువ చెల్లించాల్సిన అవసరం రాకపోగా, మద్రాసు, యునైటెడ్ ప్రొవిన్సులు తమ మిగులులో 47.4, 41.1 శాతం భారత ప్రభుత్వానికి చెల్లించాల్సి వచ్చేటట్లు కనిపించింది. ఈ అసమ పరిగణన బహు స్పష్టంగా ఉండటంతో అతి ఎక్కువ భారం మోపబడిన రాష్ట్రాలు తీవ్ర నిరసనలు తెలియచేశాయి. ఈ నిరసనలలో గల న్యాయాన్ని గుర్తించిన భారత ప్రభుత్వం, రాజ్య కార్యదర్శికి రాసిన లేఖలో [2] ఇలా పేర్కొంది:

"రాష్ట్రాలు ఇచ్చే ఈ తొలివాటాలను ప్రాథమికమైనవిగా, తాత్కాలికమైనవిగా గుర్తించాలి అని మేం సిఫారసు చేస్తున్నాం. సమానస్థాయిలో వాటాలకు ఒక ప్రమాణాన్ని నిర్ణయించేందుకు వీలైనంత త్వరగా చర్యలు తీసుకోవాలి. ..... ఈ మొత్తం సమస్యకు ..... అతి నైపుణ్యంతో కూడిన పరిశోధన అవసరం;

---

1. నివేదిక, పేజీ. 170.
2. భారత రాజ్యాంగ సంస్కరణలపై నివేదికలో లెవనెత్తిన ప్రశ్నపై 1919 మార్చి 5 మార్చిన రాసిన లేఖ (పేరా 61) పే. పే - 1919లో 123.

ఆర్థిక సంబంధాలపై సమగ్రంగా సూచనలు ఇచ్చేందుకు మీరు కాని లేదా మేం కాని ఒక ఆర్థిక సంబంధాల కమిటీని నియమించాలని ప్రతిపాదిస్తున్నాం. అప్పుడు కొత్త రాజ్యాంగంలో తమ స్థానమేమిటో ప్రతి రాష్ట్రం ఖచ్చితంగా తెలుసుకోగలుగుతుంది"

సంస్కరణ బిల్లు తన వద్దనే అట్టేపెట్టుకున్న జాయింట్ సెలెక్ట్ కమిటీ ఈ సిఫారసును ఆమోదించింది.[1]

తదనుగుణంగా

(ఎ) 1921-22 ఆర్థిక సంవత్సరానికి గాను భారత ప్రభుత్వానికి వివిధ రాష్ట్రాలు చెల్లించాల్సిన వాటాలను,

(బి) అఖిల భారత బడ్జెట్‌లో లోటు లేకుండా చేసేందుకు సమాన పంపిణీ దృష్టితో ఇకముందు రాష్ట్రాలు చెల్లించే వాటాలలో మార్పులు చేయడానికి,

(సి) రాష్ట్రాల రుణ ఖాతాలకు భవిష్యత్తులో చేసే ఆర్థిక సహాయం

(డి) ఆదాయపు పన్ను నుండి వచ్చిన ఆదాయంలో బొంబాయి ప్రభుత్వం పేరున్న భాగాన్ని అట్టిపెట్టుకోవచ్చా.

అనే అంశాలపై సలహాలను ఇచ్చేందుకు గాను లార్డ్స్ మెస్టన్ అధ్యక్షతన రాజ్య కార్యదర్శి ఒక కమిటీని నియమించారు.

ఏడువారాల పాటు పరిశోధన చేసిన తరువాత ఆ కమిటీ తన నివేదికను తయారుచేసింది.[2] తనకు నివేదించిన అంశాలలోని క్లాజ్ (ఎ) పై సలహా ఇస్తూ ఆ కమిటీ, రాష్ట్రాల మిగులుల నుండి స్థిరీకరించిన ఒకే సమాన భాగాన్ని కేంద్ర ఖజానాకు వాటాలుగా చెల్లించాలంటూ ఉమ్మడి నివేదిక రూపొందించిన పథకం పట్ల అసంతృప్తిని వ్యక్తం చేసింది. ఈ పథకం పట్ల అది వ్యక్తం చేసిన ప్రధాన అభ్యంతరమేమంటే, తమ కోటాగా వచ్చిన వాటాలను చెల్లించిన తరువాత కొన్ని రాష్ట్రాలకు అసలు మిగులే ఉండదు. మరి కొన్ని రాష్ట్రాలకు మిగులు ఉన్న చాలినంతగా ఉండదు.

"ఏ పరిస్థితులలో ఒక రాష్ట్రం చెల్లించాల్సిన వాటా, అది తాత్కాలికంగా కొత్త పన్నులు తప్పనిసరిగా విధించాల్సిన పరిస్థితికి గారి తీయకూడదు. అటువంటి పరిస్థితి తలఎత్తితే అది విస్తారమైన సాధారణ వనరులను పూర్తిగా పాలనాపరంగా తిరిగి సవరించుకుని ఏర్పాటు చేసుకోవాల్సిన అనాలోచిత పరిణామానికి దారితీస్తుందని మేం భావిస్తున్నాం".

1. భారతప్రభుత్వ బిల్లుపై జాయింట్ సెలెక్షన్‌కమిటీ నివేదిక, పేరా V క్లాజ్ 41, పేరా 9.

2. భారతదేశంలో కేంద్ర- రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఆర్థిక సంబంధాల సమస్యపై సూచనలు చేసేందుకు భారత రాజ్య కార్యదర్శి నియమించిన కమిటీ నివేదిక, 1919 చాప్టర్ III పే. పే. 724.

రాష్ట్రాలు చెల్లించే వాటాకు సంబంధించిన విషయ పరిశీలనలో తనకు పరిమితులు ఉన్నట్లు కమిటీ భావించింది. ఫలితంగా, ప్రతి రాష్ట్రానికి సముచితమైన మిగులును వదిలిపెట్టడం తన బాధ్యత అని ఆ కమిటీ భావించింది. "రాష్ట్ర సాధారణ ఆర్థిక పరిస్థితిని, దాని వనరులపై ఉండే తప్పనిసరి భారానికి గల సంబంధాన్ని లెక్కలోకి తీసుకుని వీలున్నంత మేరకు సముచితమైన మిగులు"ను రాష్ట్రానికి వదలాలని అది భావించింది. "కొత్త పన్నులను విధించే అవసరం లేకుండానే కొత్త కొన్నిళ్ళను ప్రారంభించడానికి, రాష్ట్రావసరాలను తీర్చుకోవడానికి వీలుగా ఉండే విధంగా ప్రతి రాష్ట్రానికి మిగులును వదలాలని" ఆ కమిటీ భావించింది. జాయింట్ కమిటీ రిపోర్ట్ సూచించినట్లుగా రాష్ట్రాల నుండి సమాన వాటాలను కాకుండా [1], రాష్ట్రాల మిగులుల నుండి అసమాన వాటాలను తీసుకోవడమే సరైన సమానత కలుగ చేసే పథకమని కమిటీ భావించింది.

తన పథకం లక్ష్యం పూర్తిగా నెరవేరడానికి రాష్ట్రాల మిగులులను పెంపొందించడం ఒక అవసర చర్య అని ఆ కమిటీ అభిప్రాయపడింది. అలా చేయకపోతే తన లక్ష్యం విఫలమవుతుందని ఆ కమిటీ అభిప్రాయపడింది. రాష్ట్ర మిగులులను పెంపొందించడానికి అప్పటికే రాష్ట్ర పరం చేసిన ఆదాయాన్ని కాక మరొక కేంద్ర ప్రభుత్వ ఆదాయ వనరును రాష్ట్రానికి కేటాయించడమే ఏకైక మార్గం అని ఆ కమిటీ భావించింది. తనకు నివేదించిన అంశాలలో క్లాజ్ (డి)కి సంబంధించి ఆదాయపు పన్నును బొంబాయికి కేటాయించే విషయంలో ఉమ్మడి నివేదిక ఇచ్చిన వివరణలతో ఏకీభవిస్తూ, బొంబాయికి ఆదాయపు పన్నును కేటాయించడాన్ని వ్యతిరేకించాలని భావించింది. దానికి ప్రత్యామ్నాయంగా రాష్ట్రాల మిగులును పెంచడానికి జుడీషియల్ స్టాంపులతో పాటుగా సాధారణ స్టాంపులను అఖిలభారత జాబితా నుండి రాష్ట్రాల జాబితాకు బదలీచేయడం వల్ల రాష్ట్రాల వనరులు పెరుగుతాయి. కేంద్ర ప్రభుత్వ వనరులు తగ్గుతాయి. అలా తగ్గడం వల్ల 1921-22 సంవత్సరానికి కేంద్ర ప్రభుత్వానికి ఏర్పడేలోటు 10 కోట్ల రూపాయలుంటుందని కమిటీ అంగీకరించింది. కేంద్ర

1. వాటాలపై లెవీ విధించాలన్న తన పథకానికి, జాయింట్ రిపోర్ట్‌లో సూచించిన పథకానికి ఉన్న తేడా అల్లా వాటాల ప్రాతిపదికలో ఉన్న తేడాయేనని ఆర్థిక సంబంధాల కమిటీ నివేదిక వాదిస్తున్నట్లు కనిపిస్తోంది. 'పెరిగిన వినియోగ శక్తి' తన ప్రాతిపదిక కాగా, 'రాష్ట్రాల స్థూల మిగులు' జాయింట్ రిపోర్ట్ ప్రాతిపదిక అని అది వాదిస్తోన్నట్లు కనిపిస్తోంది. 'రాష్ట్రాల స్థూల ఆదాయం - స్థూల వ్యయానికి ఉన్న తేడా శాతాన్ని' బట్టి ప్రతిరాష్ట్రం నుండి రావాల్సిన వాటాను అంచనా వేయాలని జాయింట్ రిపోర్ట్‌లో ప్రతిపాదించిన పద్ధతిని ఆర్థికసంబంధాల కమిటీ స్పష్టంగా విమర్శించింది. అయితే ఈ రెండింటికి పెద్ద తేడా ఉన్నట్లు కనిపించడం లేదు. వారికున్న సాధారణ అభిప్రాయాల కారణంగానే అంచనాల ప్రాతిపదికలో ఈ రెండు వేరు వేరుగా ఉన్నట్లు కనిపించాయి. (కేంద్ర ఖజానాకు రాష్ట్రాల చెల్లించాల్సిన వాటాల తీర్మానంపై గౌ. రాజ్‌బహదూర్ బక్షీ సోహన్‌లాల్ ప్రసంగం; శాసనసభ చర్చలు, సంపుటి III నెం.8 పే 508). ఇది నిజంగా పొరపాటు,ఎందుకంటే స్థూల మిగులుకు మరో పేరే వినియోగశక్తి. కమిటీ చేసిన మార్పు ఏమిటంటే సమానవాటాల స్థానంలో అసమాన వాటాలను నిర్ణయించడం. అంచనాల ప్రాతిపదికలను అది మార్పు చేయకుండా యథాతథంగా ఉంచింది.

ప్రభుత్వం అంతకు మునుపు అంచనా వేసిన ఆరు కోట్ల రూపాయలకు తోడు[1] సాధారణ స్టాంపుల నుండి వచ్చే ఆదాయాన్ని కమిటీ రాష్ట్రాలకు ఇవ్వడం వల్ల వచ్చే నాలుగు కోట్ల లోటును కలుపుకొని ఈ పది కోట్ల లోటు ఏర్పడుతుంది. ఈ మొత్తం కొన్ని సర్దుబాట్లకు లోబడి ఉంటుంది.[2] ఆ సర్దుబాట్లన్నీ చేసినప్పుడు, స్పష్టంగా 9, 83,86 లక్షల నికర లోటు ఉంటుందని తేలింది. తాను తప్పనిసరిగా మన్నించాల్సిన పరిమితులకు ఖచ్చితంగా కట్టుబడి ఉంటూ 1921-22లో ఈ నికర 9-83 లక్షల లోటును తొమ్మిది రాష్ట్రాలు ఈ క్రింద స్థిరీకరించిన నిష్పత్తిలో చెల్లించాలని కమిటీ నిర్ణయించింది.

తొలి వాటాలు (లక్షల రూపాయలలో)

| రాష్ట్రం | కొత్త ఆదాయపంపిణి కింద పెరిగిన ఖర్చు చేయగల శక్తి | కమిటి సిఫారసు చేసిన ప్రకారం వాటాలు | వాటాలుచెల్లించిన తరువాత మిగిలిన ఖర్చు చేయగల శక్తి |
|---|---|---|---|
| మద్రాసు | 5.76 | 3.48 | 2.28 |
| బొంబాయి | 93 | 56 | 37 |
| బెంగాల్ | 1.04 | 63 | 41 |
| యునైటెడ్ ప్రొవిన్సిస్ | 3.97 | 2.40 | 1.57 |
| పంజాబ్ | 2.89 | 1.75 | 1.14 |
| బర్మా | 2.45 | 64 | 1.82 |
| బీహార్, ఒరిస్సా | 51 | లేదు | 51 |
| సెంట్రల్ ప్రొవిన్సిస్ | 52 | 22 | 20 |
| అస్సాం | 42 | 15 | 37 |
| మొత్తం | 18.50 | 9.83 | 8.67 |

"రాష్ట్రాలు చెల్లించాల్సిన వాటాలలో సమానతకు ఒక ఆదర్శనీయమైన స్థాయికి ప్రాతినిధ్యం"గా ఉండే రీతిలో ఈ తొలివాటాలను కమిటీ నిర్దేశించలేదు. ఈ తొలి వాటాలకు సంబంధించి సిఫారసులు చేసే విషయంలో వాటాలలో సమానత అన్న అంశం పట్ల తక్కువ శ్రద్ధ చూపింది. "పన్నులు, వ్యయానికి సంబంధించి అమలులో ఉన్న కార్యక్రమాలు, పాలన, శాసనపరమైన అలవాట్లు అంచనాల" పట్ల ఎక్కువ శ్రద్ధ చూపింది. "తీవ్రమైన తప్పిదం చేయకుండా, గతంలో అమలులో ఉన్న వాటికి పూర్తిగా భిన్నంగా ఉండే కొత్త, సమానతా నిష్పత్తి గల వాటాలకు అనుకూలంగా హఠాత్తుగా మారగలగడం సాధ్యం

1. కేంద్ర రాష్ట్ర ఆదాయాల పేర్పాటు గురించి భారత ప్రభుత్వ సూచనలు, 1919 ప్రకటన III సి.ఎం.డి. 334
2. ఈ సర్దుబాట్లు బర్మాలోని మిలటరీ పోలీసుల పెన్షన్లు, సెలవు బత్యాలకు సంబంధించినవి; ఆర్థిక సంబంధాల కమిటీ నివేదిక - పేరా -10

కాదు. ఈ ఘోరతప్పిదాన్ని తప్పించాలంటే ఆదర్శనీయమైన సమానతా నిష్పత్తికి ఈ తొలివాటాల నిష్పత్తికి ఏదో ఒక దగ్గర సంబంధం ఉండాలి". అయితే "ఈ తొలి నిష్పత్తి స్వభావం మార్పుల దశలో తీసుకునే చర్యగా మాత్రమే సమర్థించాలని" కూడా కమిటీ గుర్తించింది. "నూతన రాజ్య వ్యవహారాలకు అనువుగా రాష్ట్రాలు తమ బడ్జెట్లను సవరించుకునేందుకు తగిన సమయం ఇచ్చేందుకు మాత్రమే ఈ చర్య అవసరం అయింది; సముచితమైన సమయంలోగా ఈ లోటు భారాన్ని మరింత సమానతా స్థాయిలో పంపిణీ చేయలేని ఏ పథకమూ కూడా సంతృప్తి నివ్వలేదని మేం స్పష్టంగా అభిప్రాయపడుతున్నాం."

అందువల్ల, కేవలం తాత్కాలికమైన ఈ తొలివాటాలకు భిన్నంగా ప్రామాణికమైన వాటాల సమస్యను పరిశీలించేందుకు కమిటీ ముందడుగు వేసింది. లోటు భారాన్ని సమానంగా పంపిణీ చేసేందుకు ఆదర్శవంతమైన ప్రాతిపదిక ఏదైనా ఉండాలి అనే విషయంపై కమిటీ ఇలా అభిప్రాయపడింది.

"భారత ప్రభుత్వ ఖజానాకు ప్రతి రాష్ట్రం చెల్లించే మొత్తం వాటా, దాని వాటా చెల్లింపు సామర్థ్యానికి అనుగుణంగా ఉండటం, రాష్ట్రాల మధ్య సమానతను సాధించడానికి అవసరం".

ఈ సూత్రాన్ని ఆచరణలోకి తెవడంలో రెండు ప్రశ్నలు ఇమిడి ఉన్నాయి. భారత ప్రభుత్వ ఖజానాకు రాష్ట్రం చెల్లించే మొత్తం వాటా అంటే ఏమిటి? వాటాను చెల్లించడంలో రాష్ట్రానికి గల సామర్థ్యాన్ని కొలిచే మార్గమేమిటి? మొదటి ప్రశ్న గురించి కమిటీ ఇలా పేర్కొంది. "భారత ప్రభుత్వ ఖజానాకు ఒక రాష్ట్రం చెల్లించే మొత్తం వాటాలో, భవిష్యత్తులో అది నేరుగా చెల్లించే లోటు వాటాతో పాటుగా, పరోక్షంగా (ఇప్పుడు చెల్లిస్తున్నట్లుగా) ఆదాయపన్ను, ఉప్పు పన్ను, కస్టమ్స్ మొదలైన మార్గాల ద్వారా అది చెల్లించే సుంకాలు కూడా కలిసి ఉంటాయి" మరో మాటలో చెప్పాలంటే కేంద్ర ప్రభుత్వ ప్రయోజనం కోసం రాష్ట్ర పరిధిలో ఉన్న పన్నులపై ఒత్తిడి పెరుగుతుంది. ఇక రెండవ ప్రశ్నకు సంబంధించి కమిటీ ఇలా అభిప్రాయపడింది.

"పన్నులు విధించడంలో ఒక రాష్ట్రానికి గల సామర్థ్యమే వాటాను చెల్లించడంలో దానికి గల సామర్థ్యమవుతుంది. పన్నులు విధించడంలో సామర్థ్యము అంటే పన్నులు చెల్లించే వారి ఆదాయాల మొత్తం లేదా పన్నులు చెల్లించేవారి సగటు ఆదాయాన్ని వారి సంఖ్యతో పెచ్చించగా వచ్చే మొత్తం."

భారత ప్రభుత్వానికి వాటాను చెల్లించడంలో ఒక రాష్ట్రానికి గల సామర్థ్యం లేదా అది చెల్లించగల నికర వాటాను నేరుగా పరిమాణాత్మకంగా అంచనా కట్టడానికి అందుబాటులో ఉన్న సమాచారం తగినంతగా లేదన్న వాస్తవాన్ని అంగీకరించడంలో కమిటీ నిర్మొహమాటంగా ఉంది. ఈ వాస్తవాన్ని నిర్మొహమాటంగా అంగీకరిస్తూ కమిటీ ఇలా అభిప్రాయపడింది.

"సేకరించి తెలుసుకున్న గణాంక వివరాలను వక్కాణిస్తూ ఏ సంవత్సరాని కాసంవత్సరం తడుముకోకుండా అమలుచేసేందుకు, వాటాల ప్రమాణ నిష్పత్తికి ప్రాతిపదికగా ఉపయోగపడే ఒక సూత్రాన్ని చెప్పేందుకు ప్రయత్నించడం నిరుపయోగం"

అయినప్పటికీ, వాటాల ప్రమాణాన్ని స్థిరీకరించేందుకు తాను ఎంపిక చేసిన ఆదర్శ ప్రాతిపదికను మాత్రం కమిటీ వదులుకోలేదు.

"అందుబాటులో ఉన్న సంఖ్యలను పరిశీలించిన పిదప, ప్రతి రాష్ట్రంలోని పరిస్థితులను క్షుణ్ణంగా పరిశీలించిన పిమ్మట ఒక నిర్ణీత వాటాల నిష్పత్తిని మేం సూచించగలిగాం. మా అభిప్రాయంలో వాటాల నిష్పత్తి ప్రమాణంగాను, ఏ బడ్జెట్ లోటునైనా సమానంగా పంపిణీచేసేదిగాను ఉంది. ఈ నిష్పత్తిని నిర్ణయించడంలో, భారత ప్రభుత్వ ఖజానాకు రాష్ట్రం చెల్లించే పరోక్ష సుంకాలను, ముఖ్యంగా కస్టమ్స్ సుంకాలు, ఆదాయపు పన్నును పరిగణనలోకి తీసుకుని పరిశీలించాం.

రాష్ట్రాల వ్యవసాయిక, పారిశ్రామిక సంపద, కరువు సమయంలో రాష్ట్రాలపై పడే భారంతో సహా, తత్సంబంధమైన ఇతర ఆర్థిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రాష్ట్రాలకు ఉన్న పన్నువిధించగల సాపేక్ష సామర్థ్యాన్ని మేం పరిశీలించాం. పన్ను విధించగల సామర్థ్యాలను పరిగణనలోకి తీసుకునేటప్పుడు, ప్రస్తుతం లేదా సమీప భవిష్యత్తులో ఉండే సామర్థ్యాలను మాత్రమే దృష్టిలో పెట్టుకోకుండా అడవులు, ఖనిజాలు వంటి అసంపూర్ణంగా అభివృద్ధి చెందిన వనరుల విషయంలో పారిశ్రామికంగా, వ్యవసాయికంగా అభివృద్ధి చెందడానికి, విస్తరించడానికి రాష్ట్రాలకుగల సామర్థ్యాన్ని కూడా దృష్టిలో పెట్టుకునే పరిశీలించాం. ప్రతి రాష్ట్రానికి ప్రస్తుతం ఉన్న ఆదాయ అంశాల వ్యాకోచగుణాన్ని, పన్ను విధించడానికి అందుబాటులోకి వచ్చే సంపద విస్తరణను కూడా మేం పరిశీలనలోకి తీసుకున్నాం."

పైన చెప్పిన ప్రతి అంశానికి ఎంతెంత ప్రాధాన్యం ఇవ్వాలి అన్న అంశాన్ని, తన శక్తి మేరకు నేర్పుగా అంచనా వేసిన పిమ్మట, ఈ క్రింద చెప్పిన నిర్ణీత నిష్పత్తిని కమిటీ సూచించింది. భారత ప్రభుత్వ బడ్జెట్‌లోటును పూడ్చడానికి రాష్ట్రాలు చెల్లించాల్సిన సాపేక్ష వాటాలకు ఈ నిష్పత్తి సమాన ప్రాతిపదికగా ఉంటుందని కమిటీ సూచించింది.

ప్రామాణిక వాటాలు

| రాష్ట్రం | లోటుకు వాటా శాతం |
|---|---|
| మద్రాసు | 17 |
| బొంబాయి | 13 |
| బెంగాల్ | 19 |
| యునైటెడ్ ప్రావిన్సెస్ | 18 |

ప్రామాణిక వాటాలు

| రాష్ట్రం | లోటుకు వాటా శాతం |
|---|---|
| పంజాబ్ | 9 |
| బర్మా | 6 ½ |
| బీహార్, ఒరిస్సా | 10 |
| సెంట్రల్ ప్రావిన్సెస్ | 5 |
| అస్సాం | 2 ½ |
| మొత్తం | 100 |

ఈ ప్రామాణిక నిష్పత్తి ప్రకారం తమ వాటాలను చెల్లించమని రాష్ట్రాలను కోరేముందు, అవి నూతన పరిస్థితుల కనుగుణంగా తమ బడ్జెట్లను సర్దుబాటు చేసుకోవడానికి తగినంత కాలవిరామం ఉండాలని కమిటీ అంగీకరించింది.[1] అయితే ఆ విరామకాలం మరీ ఎక్కువగా ఉండకూడదని కమిటీ అభిప్రాయపడింది.

"మేం ప్రతిపాదించిన తొలినిష్పత్తి ఆచరణాత్మకంగా అవసరమైన చర్య. అయితే, దాని కింద తాము చెల్లించాల్సిన వాటాకన్నా ఎక్కువ చెల్లించాల్సి వస్తున్న రాష్ట్రాలు మరీ ఎక్కువకాలంపాటు ఆ భారాన్ని భరించేవిగా ఉండకూడదు. రాష్ట్ర బడ్జెట్లు స్థానభ్రంశం చెందకుండా నిరోధించడానికి అవసరమైన దానికన్నా విస్తృతస్థాయిలో చెల్లించాల్సి రాకూడదు." అని కమిటీ చెప్పింది.

అందువల్ల కమిటీ ఈ విధంగా ప్రతిపాదించింది.

"ఏ లోటుకు చెల్లించే వాటా అయినా ఏడవ సంవత్సరంలో అది ప్రామాణిక నిష్పత్తికి సమానంగా ఉండాలి. తొలివాటాల నుండి ప్రామాణిక వాటాలకు మారే కాలం రెండవ సంవత్సరంలో ప్రారంభమై ఆరు వార్షిక దశలతో, అవిరామమైన క్రమంతో కూడినదై ఉండాలి".

కమిటీ సూచనల ప్రకారం ఏడు సంవత్సరాలకు తొలి, మాధ్యమిక, అంతిమ నిష్పత్తులు ఎలా ఉంటాయో ఈ క్రింది పట్టిక తెలియజేస్తుంది.

1. ప్రామాణిక నిష్పత్తిని నిర్ణయించడంలో ఆర్థిక సంబంధాల కమిటీ అనుసరించిన ప్రతిపాదికపై చక్కని విమర్శకు, సంస్కరణల కమిషనర్‌కు రాజ్ బహదూర్ కె.వి.రెడ్డి రాసిన లేఖలోని 12వ పేరాను చూడండి; సిమ్లా; 1920 కమిషన్ పత్రాలు 974 పే. 58.

వాటా చెల్లించడం ప్రారంభించిన సంవత్సరం నుండి వరుసగా ఏడు సంవత్సరాల పాటు లోటుకు చెల్లించే వాటాల శాతం (సమాన సంఖ్యలుగా సవరించడమైంది)

| రాష్ట్రం | 1వ | 2వ | 3వ | 4వ | 5వ | 6 | 7వ |
|---|---|---|---|---|---|---|---|
| | సంll | సంll | సంll | సంll | సంll | సంll | సంll |
| మద్రాసు | 35 1/2 | 32 1/2 | 29 1/2 | 26 1/2 | 23 | 20 | 17 |
| బొంబాయి | 5 1/2 | 7 | 8 | 9 1/2 | 10 1/2 | 12 | 13 |
| బెంగాల్ | 6 1/2 | 8 1/2 | 10 1/2 | 12 1/2 | 15 | 17 | 19 |
| యునైటెడ్ ప్రావిన్సులు | 24 1/2 | 23 1/2 | 22 1/2 | 21 | 20 | 19 | 18 |
| పంజాబ్ | 18 | 16 1/2 | 15 | 13 1/2 | 12 | 10 1/2 | 9 |
| బర్మా | 6 1/2 | 6 1/2 | 6 1/2 | 6 1/2 | 6 1/2 | 6 1/2 | 6 1/2 |
| బీహార్. ఒరిస్సా | నిల్ | 1 1/2 | 3 | 5 | 7 | 8 1/2 | 10 |
| సెంట్రల్ ప్రావిన్సులు | 2 | 2 1/2 | 3 | 3 1/2 | 4 | 4 1/2 | 5 |
| అస్సాం | 1 1/2 | 1 1/2 | 2 | 2 | 2 | 2 | 2 1/2 |
| మొత్తం | 100 | 100 | 100 | 100 | 100 | 100 | 100 |

భారత ప్రభుత్వం, రాజ్య కార్యదర్శి ఈ సూచనలను అంగీకరించారు. భారత ప్రభుత్వ చట్టం క్రింద రూపొందించిన ముసాయిదా నియమాలను పునఃపరిశీలించి సవరించడానికి నియమించిన పార్లమెంటరీ జాయింట్ సెలెక్ట్ కమిటీ రాష్ట్రాల ఆదాయాలు, వాటాల కేటాయింపు విషయంలో కొన్ని ముఖ్యమైన మార్పులు చేసింది. జాయింట్ సెలెక్ట్ కమిటీ తన నివేదికలో సమస్య సంక్లిష్టతను గుర్తిస్తూ ఇలా అంది.[1]

"చాలా జటిలమైన సమస్యను ఆర్థిక సంబంధాల కమిటీ పరిష్కరించాల్సి వచ్చింది. అన్ని స్థానిక ప్రభుత్వాలకూ ఆమోదయోగ్యంగా ఉండే విధంగా ఒక పరిష్కారానికి రాగలగడమన్నది కష్టంతో కూడుకున్న పని. దాదాపుగా అసాధ్యమైన పని ..... కేంద్ర - రాష్ట్ర ప్రభుత్వాల మధ్య వనరుల పంపిణీకి సంబంధించి తమ ప్రతిపాదనల పట్ల అసంతృప్తి కలగడమన్నది అనివార్యమని వారు నమ్ముతున్నారు. ఒక్క కలం గీతతో అసమానతలను తొలగించడమన్నది అసాధ్యం. ఎంతోకాలంగా కొనసాగుతున్న చారిత్రక కారణాలను

1. భారత ప్రభుత్వ చట్టం క్రింద ఏర్పరచిన నియమాల పునఃసవరణకు నియమించిన జాయింట్ కమిటీ రెండవ నివేదిక; 1920; 172 పే.ఏ. 2-3

విస్మరించినందు వల్లనే ఈ అసమానతలు ఏర్పడ్డాయి" అయినప్పటికీ, "రాష్ట్రాల ఆదాయాల పైన ఈ వాటాల వ్యవస్థ విధించిన అవరోధాల వల్ల కలిగిన అసంతృప్తిని విధాన ప్రాతిపదికగా తొలగించడం అవసరం" అని కమిటీ అభిలషించింది. భారాన్ని తొలగించే మార్గాలుగా కమిటీ ఈ క్రింది వాటిని సూచించింది.

(1) "అంచనావేసిన ఆదాయపు పన్ను ద్వారా వచ్చే ఆదాయంలో కనుక పెరుగుదల ఉన్నట్లయితే, ఆ ఆదాయపు పెరుగుదలలో కొంత భాగాన్ని అన్ని రాష్ట్రాలకు కేటాయించాలి"

(2) "ఎటువంటి పరిస్థితులలోనూ ఏ రాష్ట్రం చెల్లించాల్సిన తొలివాటాను పెంచకూడదు. అయితే ఆర్థిక సంబంధాల కమిటీ సూచించిన సిద్ధాంతపరమైన ప్రమాణాలను సాధించడానికి సగటు వాటాను క్రమంగా తగ్గించడమే ఏకైక మార్గం"

తదనుగుణంగానే సంక్రమణ నియమాలలో ఇలా ఏర్పాటు చేశారు.

(15) "1918 భారత ప్రభుత్వ ఆదాయపు పన్ను చట్టం క్రింద ప్రతి స్థానిక ప్రభుత్వం తన పరిధిలో వసూలుచేసిన ఆదాయపు పన్నులు కొంత వాటాను ప్రతి స్థానిక ప్రభుత్వానికి కేటాయించాలి. అలా కేటాయించే వాటా, చట్టం క్రింద అంచనా వేసి వసూలు చేసిన ప్రతి రూపాయిలోనూ మూడు పైసలుగా ఉండాలి. కొన్ని స్థానిక ప్రభుత్వాలకు కేటాయించే మొత్తాన్ని కలిపితే, అది సుమారుగా 400 లక్షలు ఉండేటట్లుగా ఈ పైసల సంఖ్యను నిర్ణయించాలి.[1]

(17) 1921-22 ఆర్థిక సంవత్సరంలో కౌన్సిల్‌లోని గవర్నర్ జనరల్‌కు స్థానిక ప్రభుత్వాలు చెల్లించే వాటాలు ఈ క్రింద పేర్కొన్న స్థాయి ప్రకారం ఉండాలి.

---

(1) ఈ ఏర్పాటు సంక్రమణ నియమం 15 కు అనుబంధంగా ఉన్న ఈ క్రింది నిబంధనలకు లోబడి ఉంది.

(2) ఈ కేటాయింపు దృష్ట్యా, సబ్‌రూల్ (1) క్రింద నిర్ణయించిన పైసా రేటును 1920-21లు వర్తింపచేస్తే స్థానిక ప్రభుత్వానికి ఎంత మొత్తం సమకూరేదో (ఆ సంవత్సరంలో ప్రత్యేక ఆదాయపు పన్ను వసూళ్ళ కయ్యే ఖర్చులో రాష్ట్ర వాటాను మినహాయించగా) అంత మొత్తాన్ని, కౌన్సిల్‌లోని గవర్నర్ జనరల్ నిర్ణయించినట్లుగా ప్రతి స్థానిక ప్రభుత్వము గవర్నర్ జనరల్‌కు చెల్లించాలి. పన్ను వసూలులో అసాధారణ జాప్యం జరిగితే అందుకు తగిన బత్యం చెల్లించాలి.

(3) ఒక రాష్ట్రంలో ప్రత్యేక ఆదాయపు పన్ను వసూలు కయ్యే ఖర్చును స్థానిక ప్రభుత్వం - కౌన్సిల్ లోని గవర్నర్ జనరల్ 25 - 75 శాతం చొప్పున భరించాలి.

(4) ఏ ఆర్థిక సంవత్సరంలోనైనా సబ్ రూల్స్ (2), (3) క్రింద స్థానిక ప్రభుత్వం చెల్లించాల్సిన ప్రత్యేక ఆదాయపు పన్ను వసూలు కయ్యే ఖర్చు, నిర్ణయించిన కేటాయింపుల మొత్తం సొమ్ము, సబ్ రూల్ (1) క్రింద దానికి కేటాయించిన ఆదాయపు పన్ను వాటాకు మించి ఉన్నట్లయితే, ఆ ఏడాదికి నిర్ణయించిన కేటాయింపును ఆ మేరకు తగ్గించినట్లుగా భావించాలి.

| రాష్ట్రం | వాటాలు (లక్షల రూపాయిలలో) |
|---|---|
| మద్రాసు- | 3,48 |
| బొంబాయి | - 56 |
| బెంగాల్ | - 63 |
| యునైటెడ్ ప్రొవిన్సెస్ | - 2,40 |
| పంజాబ్ | - 1,75 |
| బర్మా | -64 |
| సెంట్రల్ ప్రొవిన్సెస్, బీరార్ | -22 |
| అస్సాం | -15 |

18. 1922-23 ఆర్థిక సంవత్సరం నుండి మొత్తం 9.83 లక్షల వాటా గాని లేదా కౌన్సిల్‌లోని గవర్నర్ జనరల్ నిర్ణయించే అటువంటి తక్కువ మొత్తాన్ని కాని ఇంతకు మునుపు చెప్పిన నియమం ప్రకారం స్థానిక ప్రభుత్వాలు గవర్నర్ జనరల్‌కు చెల్లించాలి. ఏదైనా ఒక సంవత్సరానికి అంతకు మునుపు సంవత్సరంలో చెల్లించిన దాని కంటే తక్కువ మొత్తాన్ని చెల్లించాలని కౌన్సిల్‌లోని గవర్నర్ జనరల్ నిర్ణయించి నట్లయితే, అటువంటి తగ్గింపు, ఈ క్రింద పేర్కొన్న నిష్పత్తి ప్రకారం గత సంవత్సరం చెల్లించిన వాటా కన్నా మించిన వాటాలను చెల్లించాల్సి వచ్చిన స్థానిక ప్రభుత్వాలకు మాత్రమే వర్తింపచేయాలి. ఏ తగ్గింపు అయినా ఆ పెరుగుదలకు అనుగుణంగా ఉండాలి.

| | |
|---|---|
| మద్రాసు | 17/90 వంతులు |
| బొంబాయి | 13/90 వంతులు |
| బెంగాల్ | 19/90 వంతులు |
| యునైటెడ్ ప్రొవిన్సెస్ | 18/90 వంతులు |
| పంజాబ్ | 9/90 వంతులు |
| బర్మా | 6 1/2/90 వంతులు |
| సెంట్రల్ ప్రొవిన్సెస్, బీరార్ | 5/90 వంతులు |
| అస్సాం | 2 1/2/90 వంతులు |

19. అత్యవసర సందర్భాలలో, ఇంతకు మునుపు చెప్పిన నిబంధనల కంటే అదనంగా ఉండే వాటాను ఏ రాష్ట్రంలోని స్థానిక ప్రభుత్వాన్నయినా చెల్లించమని రాజ్య కార్యదర్శి అనుమతితో కౌన్సిల్‌లోని గవర్నర్ జనరల్ ఏ ఆర్థిక సంవత్సరం లోనైనా కోరవచ్చు.

కేంద్ర - రాష్ట్రాల మధ్య ఆర్థిక వనరులను వీలున్నంత మేరకు పూర్తిగా వేరుచేయడానికి మరో రెండు అంశాలను చక్కదిద్దాల్సి ఉంటుంది. ఈ రెండు అంశాలు పెట్టుబడి లావాదేవీలకు సంబంధించినవే. అందులో రాష్ట్రాల రుణ ఖాతాను సరిదిద్దడం ఒక అంశం. ముందుగా ఇచ్చే వ్యవసాయ రుణాలు, రుణగ్రస్తులైన భూస్వాములకు ఇచ్చే రుణాలు, మున్సిపాలిటీలు, తదితర స్థానిక సంస్థలు మొదలైన వాటికి ఇచ్చే రుణాలను రాష్ట్ర ప్రభుత్వం ఒక నిధి నుండి తీసుకుంటుంది. ఆ నిధికి సంబంధించిందే ఈ ఖాతా. ఈ ఖాతాకు కావల్సిన ద్రవ్యాన్ని భారత ప్రభుత్వం సమకూరుస్తుంది. రాష్ట్రాలు తిరిగి చెల్లించినప్పుడు సమకూర్చిన నిధులు తిరిగి దానికి చెందుతాయి. ప్రతి సంవత్సరంపై చెల్లించబడకుండా మిగిలి ఉన్న సగటు ద్రవ్యంపై రాష్ట్రం, భారత ప్రభుత్వానికి వడ్డీ చెల్లిస్తుంది. తిరిగి దాని బకాయిలుగా మరే వాటి వల్ల వచ్చే నష్టాన్ని అధిక వడ్డీల ద్వారా అది పూడ్చుకుంటుంది. సంస్కరణల పథకపు సహజమైన ఫలితంగా రాష్ట్రాలు తమ రుణ ఖాతాలకు భవిష్యత్తులో నిధులను సమకూర్చుకోవడానికి, కేంద్ర ప్రభుత్వానికి తమకు మధ్య గల ఇటువంటి ఉమ్మడి ఖాతాలను వీలైనంత త్వరగా రద్దు చేయాలని ఉమ్మడిగా అంగీకరించబడింది. ఈ విషయాన్ని ఆర్థిక సంబంధాల కమిటీకి నివేదించారు. ఆ కమిటీ సిఫారసుల మేరకు సంక్రమణ నిబంధనలలోని 23వ నియమంలో ఇలా పొందుపరిచారు.

"1921 ఏప్రిల్ ఒకటవ తేదీనాటికి రాష్ట్రాల రుణ ఖాతా నుండి ఏ రాష్ట్రం తీసుకున్న అడ్వాన్సులయినా బకాయి ఉన్నట్లయితే వాటిని భారత ఆదాయాల నుండి స్థానిక ప్రభుత్వానికి ఇచ్చిన అడ్వాన్సులుగా పరిగణించాలి. దానిపై 1921 మార్చి 31 నాటికి ఈ ఖాతాపై కౌన్సిల్‌లోని గవర్నర్ జనరల్ ఇతరత్రా ఆదేశించకపోతే, అడ్వాన్సు మొత్తాన్ని 12 సంవత్సరాలు లోగా తిరిగి చెల్లించాల్సి ఉంటుంది. అందుకు అనుగుణంగా ప్రతి సంవత్సరం చెల్లించాల్సిన వాయిదాలను నిర్ణయిస్తారు. అలా నిర్ణయించిన వాయిదా మొత్తానికన్నా అదనంగా స్థానిక ప్రభుత్వం ఏ సంవత్సరంలోనైనా చెల్లించాలనుకుంటే చెల్లించుకోవచ్చు".

ఇక రెండవ సమస్య నీటిపారుదల కార్యక్రమాలపై ఖర్చు చేసే మూలధన బాధ్యతకు సంబంధించింది. రాష్ట్రాల రుణ ఖాతాల విషయంలో మాదిరిగానే రాష్ట్రాల ఆర్థిక వనరులను పూర్తిగా వేరుచేసే పథకానికి ఇది విరుద్ధమైందని అంగీకరించబడింది. నీటిపారుదల పనులపై నియంత్రణను భారత ప్రభుత్వానికి ఇచ్చి, వాటికై జరిగే ఆర్థిక లావాదేవీలకు రాష్ట్రాలను బాధ్యులను చేయడం రాష్ట్రాల వనరులను పూర్తిగా వేరుచేసే పథకానికి అననుకూలమైనదని అంగీకరించబడింది. ఈ కారణంగా నిబంధన[1]లో ఇలా పేర్కొన్నారు.

(1) రుణ నిధుల నుండి వివిధ రాష్ట్రాలలోని ఉత్పాదక, రక్షిత నీటిపారుదల వంటి తదితర పనులపై కౌన్సిల్‌లోని గవర్నర్ జనరల్ ఖర్చు చేసే మూలధన మొత్తాల నిర్వహణా

1. సంక్రమణ నిబంధన 24

బాధ్యతను స్థానిక ప్రభుత్వాలకు అప్పగించవచ్చు. అటువంటి మూలధనాన్ని భారత ఆర్థిక వనరుల నుండి స్థానిక ప్రభుత్వాలకు ఇచ్చిన అడ్వాన్సులుగా పరిగణించాలి. అటువంటి అడ్వాన్సులపై వడ్డీ ఈ క్రింద విధంగా ఉండాలి:

(ఎ) 1916-17 ఆర్థిక సంవత్సరాంతం వరకు పెట్టిన మూలధన పెట్టుబడిపై వడ్డీ రేటు 3.3252 శాతంగా ఉండాలి.

(బి) 1916-17 ఆర్థిక సంవత్సరాంతం తరువాత పెట్టిన మూలధన పెట్టుబడిపై వడ్డీ, ఆ సంవత్సరాంతం తరువాత బహిరంగ మార్కెట్ నుండి తీసుకున్న రుణాలపై కౌన్సిల్‌లోని గవర్నర్ జనరల్ చెల్లించే సగటు వడ్డీ రేటుకు సమానంగా ఉండాలి.

(2) కౌన్సిల్ లోని గవర్నర్ జనరల్ నిర్ణయించిన తేదీల ప్రకారం వడ్డీలను చెల్లించాలి.

రాష్ట్రాలలో బాధ్యతాయుత ప్రభుత్వాన్ని ప్రవేశ పెట్టకుండా అడ్డుకుంటూ, రాష్ట్ర ప్రభుత్వాలను కేంద్ర ప్రభుత్వానికి ముడివేసి ఉంచిన ఆర్థిక, పాలనాపరమైన బంధనాలను ఆ విధంగా విచ్ఛిన్నం చేయడం జరిగింది. తద్వారా తమకు కేటాయించిన వనరులు, సేవలపై 'గుర్తింపబడిన తమ స్వంత అధికారాన్ని' రాష్ట్రాలు పొందాయి. తత్ఫలితంగా రాష్ట్రాలు తాము స్వంతంగా రుణాలను తీసుకునే స్వేచ్ఛను పొందాయి. ఇంతకు మునుపు వరకూ వాటికి ఆ స్వేచ్ఛ తిరస్కరించబడుతూ వచ్చింది. పర్యవసానంగా, సంస్కరణల చట్టం క్రింద కొన్ని షరతులకు లోబడి ఉండే విధంగా [1] స్థానిక ప్రభుత్వ రుణ నియమాలను రూపొందించారు.[2]

"ఈ క్రింది పేర్కొన్న ప్రయోజనాలలో ఏ ప్రయోజనం కోసమైనా స్థానిక ప్రభుత్వం తనకు కేటాయించిన వనరులను హామీగా పెట్టి రుణాలను తీసుకోవచ్చు:

(ఎ) దీర్ఘకాలిక ప్రజా ప్రయోజనం కలిగిన ప్రాజెక్టుకు సంబంధించి, వస్తు స్వభావం కలిగిన శాశ్వత ఆస్తుల నిర్మాణానికి లేదా సేకరణకి (భూ సేకరణ,

1. 1919 భారత ప్రభుత్వ చట్టం, సెక్షన్ 2 (2) లోని నియమాలు.

2. ఆ నియమాలు ఇలా పేర్కొన్నాయి

(1) భారతదేశంలో తీసుకునే అప్పు విషయంలో కౌన్సిల్‌లోని గవర్నర్ జనరల్, భారతదేశం వెలుపలి నుండి తీసుకునే అప్పు విషయంలో రాజ్యకార్యదర్శి అనుమతి లేకుండా స్థానిక ప్రభుత్వం ఏ అప్పు తీసుకోకూడదు. అలా చేసే అప్పు విషయంలో ఎంత అప్పు తీసుకోవాలి, దానికి సంబంధించిన షరతులను కౌన్సిల్‌లోని గవర్నర్ జనరల్ లేదా రాజ్యకార్యదర్శి పేర్కొనవచ్చు.

(2) రాజ్యకార్యదర్శి అనుమతి కోసం పంపే ప్రతి దరఖాస్తు కౌన్సిల్‌లోని గవర్నర్ జనరల్ ద్వారానే వెళ్ళాలి.

నిర్మాణ సమయంలో అయ్యే నిర్వహణా ఖర్చు, ఉపకరణాలకు అయ్యే ఖర్చుతో సహా) అయ్యే మూలధన వ్యయాన్ని సమకూర్చుకోవడానికి అప్పుచేయవచ్చు. అయితే

1. ఆ ప్రతిపాదిత వ్యయం మరీ ఎక్కువగా ఉండి ప్రస్తుత ఆదాయాల నుండి దానిని సరిగా సమకూర్చుకోలేనప్పుడు;

(1) భారతదేశంలో తీసుకునే అప్పు విషయంలో కౌన్సిల్ లోని గవర్నర్ జనరల్, భారతదేశం వెలుపలి నుండి తీసుకునే అప్పు విషయంలో రాజ్య కార్యదర్శి అనుమతి లేకుండా స్థానిక ప్రభుత్వం ఏ అప్పు తీసుకోకూడదు. అలా చేసే అప్పు విషయంలో ఎంత అప్పు తీసుకోవాలి, దానికి సంబంధించిన షరతులను కౌన్సిల్ లోని గవర్నర్ జనరల్ లేదా రాజ్య కార్యదర్శి పేర్కొనవచ్చు.

(2) రాజ్య కార్యదర్శి అనుమతి కోసం పంపే ప్రతి దరఖాస్తు కౌన్సిల్ లోని గవర్నర్ జనరల్ ద్వారానే వెళ్ళాలి.

(11) కౌన్సిల్‌లోని గవర్నర్ జనరల్ ఎప్పటి కప్పుడు నిర్దేశించే శాతాని కంటే తక్కువ రాబడి వస్తుందని గవర్నర్ జనరల్ భావించినప్పుడు; రుణ మాఫీకి ఏర్పాట్లు చేసినట్లయితే; రాష్ట్రాలు అప్పు తీసుకోవచ్చు.

(బి) ఈ చట్టం ఆమోదించబడక ముందు అమలులో ఉన్న నియమాల ప్రకారం రుణ నిధుల నుండి నీటిపారుదలకై వెచ్చిస్తున్న వ్యయాన్ని భరించడానికి,

(సి) కరువు, దుర్భిక్ష పరిస్థితులలో సహాయక చర్యలు చేపట్టి, నిర్వహించడానికి;

(డి) రాష్ట్రాల రుణ ఖాతాకు ఆర్థికంగా సహాయపడేందుకు;

(ఇ) కౌన్సిల్ లోని గవర్నర్ జనరల్ ఇచ్చిన అడ్వాన్సును తిరిగి చెల్లించడానికి లేదా ఈ నిబంధనల ప్రకారం తీసుకొన్న రుణాలను తిరిగి చెల్లించడానికి లేదా వాటిని మరింత సక్రమంగా ఉపయోగించుకునేందుకు తమకు కేటాయించిన ఆదాయాలను హామీగా పెట్టి రాష్ట్రాలు అప్పుచేయవచ్చు".

ఆర్థిక, పాలనపరమైన బంధనాలను చేధించడంతో, ఇప్పటివరకూ రాష్ట్రాల స్వయం ప్రతిపత్తి పెరుగుదలను అడ్డుకుంటున్న శాసనపరమైన బంధమొక్కటే ఇక మిగిలి ఉంది. ఈ శాసనపరమైన బంధం అనేది ఇంతకు మునుపే చెప్పినట్లుగా, భారత ప్రభుత్వ పూర్వానుమతి, ఉత్తరామోదం అనే సూత్రం ద్వారా అమలు చేయబడుతోంది. సంస్కరణల చట్టం క్రింద రూపొందించిన నియమాల ద్వారా, ఈ సూత్రప్రమేయం లేకుండా రాష్ట్రాలు తమ శాసనాధికారాన్ని స్వేచ్ఛగా వినియోగించుకునేందుకు ఒక రంగం ప్రత్యేకంగా

గుర్తించబడింది. పన్నుల చట్టాలకు సంబంధించినంత వరకూ నియమాలను[1] ఇలా రూపొందించారు.

"గవర్నర్ జనరల్ పూర్వానుమతి లేకుండానే ఒకటవ షెడ్యూలులో పేర్కొన్న ఏ పన్నుపైనయినా రాష్ట్ర శాసనసమితి స్థానిక ప్రభుత్వ ప్రయోజనాలకోసం చట్టాన్ని రూపొందించడం లేదా పరిశీలించడం చేయవచ్చు".

ఈ షెడ్యూలు - ఈ క్రింద పేర్కొన్న పన్నుల అంశాలను కలిగి ఉంది.

1. వ్యవసాయానికి తప్ప ఇతరత్రా ఉపయోగించే భూమిపై పన్ను.

2. ఉమ్మడి కుటుంబంలో, బ్రతికి ఉన్నవారి ద్వారా సేకరణ లేదా వారసత్వంపై పన్ను.

3. చట్టం ద్వారా అనుమతించిన జూదం, పందాలపై పన్ను.

4. ప్రకటనలపై పన్ను.

5. వినోదం పై పన్ను.

6. ఏ ప్రత్యేకమైన విలాసంపై నైనా పన్ను

7. రిజిస్ట్రేషన్ ఫీజు

8. భారత శాసనసభ ద్వారా నిర్ణయించబడిన సుంకాలు మినహా ఇతర సుంకాలపై స్టాంపు సుంకం.

పన్నులకు సంబంధించిన శాసనాల విషయంలో ఈ నియమాలు అనుసరించిన పద్ధతి కొంచెం భిన్నంగా ఉంది. పన్నులకు సంబంధించిన శాసనాల విషయంలో ఏ ఏ సందర్భాలలో పూర్వానుమతి అవసరం లేదో నియమాలు పేర్కొన్నాయి. పన్నులకు సంబంధించిన శాసనాల విషయంలో ఏ ఏ సందర్భాలలో పూర్వానుమతి కావాలో పేర్కొన్నాయి. ఈ పూర్వానుమతి నియమాల షరతులలో ఉన్న ఈ తేడా ప్రభావమేమంటే [2]పన్నులకు

---

1. 1919 భారత ప్రభుత్వచట్టం సెక్షన్ 10 (3), (ఎ) లోని షెడ్యూలు పన్నుల నియమాలు.

2. 1919 భారత ప్రభుత్వ చట్టం సెక్షన్ 10 (3) (ఎల్) క్రింద రూపొందించిన నియమాలు. అయితే ఇక్కడ గుర్తుంచుకోవాల్సిన విషయమేమంటే, ఏదైనా ఒక రాష్ట్ర బిల్లుకు పూర్వానుమతి అవసరం లేకపోయినా, రాష్ట్ర శాసనసభ ఆమోదించినంత మాత్రాన అది చట్టం కాదు. ఎందుకంటే 1919 భారత ప్రభుత్వ చట్టం సెక్షన్ 12 (1) క్రింద రూపొందించిన రిజర్వేషన్ ఆఫ్ బిల్స్ రూల్స్ అనబడే మరో నియమాల ప్రకారం, బిల్లులకు పూర్వానుమతి అవసరం లేకపోయినా చట్టంగా ప్రకటించేముందు రాష్ట్ర గవర్నర్ వాటిని గవర్నర్ జనరల్ అనుమతి కోసం నిలిపివేయవచ్చు.

సంబంధించిన శాసనాల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం, నిర్దేశించిన కొన్ని ప్రత్యేక పన్నులను మాత్రమే విధించగలదు. పన్నులకు సంబంధించని శాసనాల విషయంలో కొన్ని చట్టాలను ఉల్లంఘించ నంతకాలం రాష్ట్ర ప్రభుత్వం ఏ శాసనాన్నయినా చేయగలదు. ఈ తేడాను ఏర్పరచడానికి గల కారణాలు సుస్పష్టమే రాష్ట్రాల పన్నుల పరిధిని విస్తరింపచేయడమూ అంటే కేంద్ర ప్రభుత్వ పన్నుల రంగాన్ని కుదించడమే అవుతుంది. పన్నులకు సంబంధించని రాష్ట్రాల శాసనాధికారాలు ఎంత విస్తృతంగా ఉన్నప్పటికీ కేంద్రంపై ఇటువంటి ప్రతికూల ప్రభావం పడదు. అందువల్ల ఈ విధంగా రాష్ట్రాలకు శాసనాధికారాలను ఇవ్వడంలో కన్నా పన్నులు విధించే అధికారం విషయంలో కఠినమైన హద్దులు ఏర్పరచవల్సి వచ్చింది. అయినప్పటికీ, సిద్ధాంతపరంగాను, ఆచరణలోనూ రాష్ట్రాలు స్వయంప్రతిపత్తితో వ్యవహరించేందుకు వీలుగా పూర్వానుమతికి సంబంధించిన నియమాలు తగినంతగా శాసనాబంధనాన్ని వదులు చేసాయనడాన్ని కాదనలేం. రాష్ట్రాలలో నూతన బడ్జెట్ ప్రక్రియలో ఈ స్వయం ప్రతిపత్తి చక్కగానే ప్రతిబింబించింది. పాత వ్యవస్థలో భారత ప్రభుత్వ ఆర్థిక శాఖ రాష్ట్రాల బడ్జెట్లను ఆమోదించాల్సి ఉండేది. రాష్ట్రాల జమాఖర్చుల లెక్కలను భారత ప్రభుత్వ అక్కౌంటెంట్ జనరల్ పర్యవేక్షించేవారు. ఆడిటర్ జనరల్ ఆడిట్ చేసేవారు. వ్యయానికి సంబంధించిన నివేదికలను భారత ప్రభుత ఆర్థిక శాఖకు సమర్పించేవారు. కొత్త వ్యవస్థలో ఇదంతా మారిపోయింది. రాష్ట్ర బడ్జెట్ భారత ప్రభుత్వ ఆర్థికశాఖ చేత ఆమోదింపబడకుండా, సంస్కరణల చట్టం క్రింద ప్రతి రాష్ట్రంలోనూ ఏర్పరచిన ఆర్థికశాఖ రాష్ట్ర బడ్జెట్‌ను రూపొందించిది.[1] బడ్జెట్‌లో ఒకో అంశాన్ని రాష్ట్ర శాసనసభ ఓటు ద్వారా ఆమోదించింది.[2] అయితే రాష్ట్రాల జమా ఖర్చుల లెక్కలను మాత్రం భారత ప్రభుత్వ అధికారులే పర్యవేక్షించి, ఆడిట్ చేయడమన్నది ఇంకా కొనసాగుతూనే ఉంది.[3] నూతన వ్యవస్థలోని ముఖ్యమైన అంశమేమంటే వ్యయానికి సంబంధించిన నివేదికలను అనుమతికోసం భారత ప్రభుత్వానికి పంపకుండా, ఇప్పుడు రాష్ట్ర శాసనసభలోని సభ్యులతో ఏర్పరచిన పబ్లిక్ అకౌంట్స్ కమిటికి పంపుతారు. శాసనసభ మంజూరు చేసిన నిధుల పరిధిలోనే శాసనసభ ఆమోదించిన ధనాన్ని ఖర్చు చేయడానికి ఈ కమిటీయే బడ్జెట్‌ను ఆమోదిస్తుంది. రాష్ట్రాల స్వాతంత్ర్యానికి ప్రమాణం ఇదే.

ఈ విధంగా భారత పాలనారంగం కేంద్ర - రాష్ట్ర రంగాలుగా వేరుచేయబడింది. పలువురు భారత రాజకీయవేత్తలు, రాజనీతిజ్ఞులు ఇటువంటి వేర్పాటుకోసం కలలుగన్నారు.

1. రాష్ట్రాల ఆర్థికశాఖ ఏర్పాటు, విధుల గురించి, 1919 భారత రాజ్యాంగ చట్టం సెక్షన్ 1 క్రింద ఏర్పరచిన సంక్రమణ నియమాలలోని III భాగం చూడండి.
2. 1919 భారత ప్రభుత్వ చట్టం, సెక్షన్ 11 (5) క్రింద రాష్ట్ర శాసన సమితుల కార్య నిర్వహణా నియమాలు 25 నుండి 32 వరకు చూడండి.
3. భారత ప్రభుత్వ చట్టం 95 డి (1) సెక్షన్ క్రింద రూపొందించిన నియమాలు.

వికేంద్రీకరణపై ఏర్పాటుచేసిన రాయల్ కమిషన్‌ను ఇటువంటి వేర్పాటు కావాలనే కోరారు. తాను చనిపోయే ముందు గోఖలే రాసిన రాజకీయ వీలునామాలో కూడా ఆయన ఇటువంటి కోరికే వెలిబుచ్చాడు. అయితే ఇవన్నీ సరైన సమయంలో ప్రతిపాదించినవి కాకపోవడంతోను, భారత రాజ్యాంగ చట్టాన్ని మార్పు చేయకపోవడం వల్ల ఇవి అమలు లోకి రాలేకపోయాయి. ఇప్పుడు అటువంటి మార్పు జరిగింది. రాష్ట్రాల స్వయంప్రతిపత్తి అనే ఆదర్శం నిజమయ్యే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. అయితే ఈ అధ్యయనాన్ని ముగించే ముందు, ఈ మార్పులను, వాటి విజయవంతమైన పనితీరును గురించి అంచనా వేయడం ఉపయుక్తంగా ఉంటుంది.

□□

# అధ్యాయం XII
# మార్పు మీమాంస

మంచిపాలన అనేది మంచి విత్తపరిస్థితిపై ఆధారపడి ఉంటుందన్నది సుస్పష్టం. ఎందుకంటే, విత్తం మొత్తం పాలనాయంత్రాంగానికి ఇంధనం సంస్కరణల పథకంలోని మరే ఇతరఅంశం కంటే ఆర్థికఏర్పాట్లు అన్న అంశాన్ని ఏమాత్రం ఆలశ్యం చేయకుండా, క్షుణ్ణంగా అధ్యయనం చేయాల్సిన అవసరం ఉంది. నూతన పాలనావ్యవస్థ మొదలయ్యేది ఈ ఆర్థికఏర్పాట్లతోనే. అటువంటి పరిశీలనా ఆవశ్యకత మరింత ఎక్కువ ఎందుకు ఉందీ అంటే సంస్కరణల పథకంలోని ఈ అంశం తులనాత్మకంగా నిపుణుల ద్వారా కాని, ప్రజలద్వారా కాని వివేకమైన విమర్శకునోచుకోలేదు.

నూతన ఆర్థిక ఏర్పాట్లను పాలనాపరంగా ఆచరణ సాధ్యమైనవేనని చెప్పవచ్చా? అన్నదే పరిగణనలోకి తీసుకోవాల్సిన మొదటి ప్రశ్న. ఒకదానిపై మరొకటి ఆధారపడాల్సిన పని లేకుండా పూర్తిగా తమ స్వంత వనరుల నుండీ తమకు కావాల్సిన విత్తాన్ని సమకూర్చుకునేటట్లు చేయడం ద్వారా పాలనా రాజకీయ విభాగాలను స్వతంత్రమైనవిగా చేయాలి. ఒక కొత్త ఆర్థిక ఏర్పాటును రూపొందించేటప్పుడు దీనినే అతిముఖ్యమైన లక్ష్యంగా ఎప్పుడూ దృష్టిలో ఉంచుకోవాలి. అయితే అన్నివేళలా ఈ లక్ష్యాన్ని సాధించడం సంభవం కాకపోవచ్చు నన్న మాట నిజమే. కొన్ని సందర్భాలలో, కనీసం ప్రభుత్వ విత్తానికి సంబంధించిన విషయాలలో రాజకీయ విభాగాలు స్వతంత్రంగా వ్యవహరించకుండా పరస్పర ఆధారభరితాలుగా ఉండేటట్లు చేయడమనేది ఒక అవరోధం కాకుండా సహకారానికి, శక్తికి కావాల్సిన ప్రాతిపదికను సమకూర్చేది కావచ్చు. అయినప్పటికీ అవకాశం ఉన్నచోటల్లా ఆర్థిక విషయాలలో పాలనా విభాగాలకు స్వతంత్రం ఉండేటట్లు ప్రయత్నించాలి. ఈ దృష్ట్యా చూసినప్పుడు విభజిత అంశాల వ్యవస్థ కన్నా వాటాలవ్యవస్థ మెరుగ్గానే ఉంటుందని నిస్సందేహంగా చెప్పవచ్చు. విభజిత అంశాలవ్యవస్థను దుయ్యబట్టడానికి ఈ ముక్క చెప్పడంలేదు. పన్నులకు సంబంధించి సమానాధికారాల పరిధి లేదా ఒకదానిపరిధిలోకి మరొకటి చొచ్చుకు వచ్చే అంశాలు ఎక్కువగా ఉండటం సమస్యలకు మూలమవుతుంది. సమానాధికారాల పరిధిలో పోటీపడుతున్న విభాగాలకు తగినంతగా నిధులను ఇవ్వడానికి వివిధ ఆదాయ వనరులను పంపకం చేసేందుకు ప్రయత్నించినప్పుడల్లా ఇది సమస్యలకు మూలమవుతుంది. దీనికి కారణమేమంటే ఈ ఆదాయవనరుల పంపకమనేది తగినంత అన్న పరిగణనుబట్టి మాత్రమే కాక, వీలునుబట్టి అన్న పరిగణనుబట్టి కూడా నిర్ణయించబడుతుండటమే. ప్రొఫెసర్ సెలిగ్‌మన్ చెప్పినట్లుగా[1] పన్నుల సమర్థతా సమస్య

1. ఎ స్టేస్ ఇన్ టాక్సేషన్ (8వ సంపుటి 1913) చాప్టర్ XII, "ది రిలేషన్స్ ఆఫ్ స్టేట్ అండ్ ఫెడరల్ ఫైనాన్స్".

అనేది "సహజంగానే అతికీలక ప్రాముఖ్యం కలిగినది. ఎంత సదుద్దేశాలు కలిగిన పథకమైనా, లేదా న్యాయసూత్రాలను సంపూర్ణంగా పొందుపర్చుకున్నదైనా పాలనాపరంగా పన్ను ఆచరణ సాధ్యం కానిదైతే అది విఫలమై తీరుతుంది."

విభజించాల్సిన ఆదాయవనరులలో, సహజంగా ఒకే పన్ను పరిధిలో ఎక్కువ ఉపయోగానికి వీలుగా ఉన్నవి ఏవైనా ఉన్నాయా అనే దానిపై పన్ను ప్రాతిపదిక అనేది ఆధారపడి ఉంటుంది.

పన్ను ప్రాతిపదిక కనుక సంకుచితంగా ఉన్నట్లయితే తదనుగుణంగానే సంకుచిత పన్ను పరిధి ద్వారా దాన్ని ఉపయోగించాలన్న వాదన బలంగా ఉంటుంది. ప్రాతిపదిక కనుక విస్తృతంగా ఉన్నట్లయితే విస్తృత పన్ను పరిధి ద్వారా దానిని ఉపయోగించాలన్న వాదనకు అభిప్రాయాలు అనుకూలంగా ఉంటాయి. అయితే వీలును బట్టి పన్నుల విభజన ఉండాలన్న నిర్ణయం ఫలితంగా, ప్రతి పాలనా విభాగానికి దాని ప్రయోజనాలకు తగినంతగా ఆదాయాలను ఇవ్వడానికి వీలుగా పన్నుల విభజన చేయడం ఎల్లప్పుడూ సాధ్యం కాదు. ఎందుకంటే, ఒక్కసారి ఒక పన్ను నుండి వచ్చే ఆదాయం ఒక పరిధికి అవసరం కాగా, దానిని వసూలు చేయడం మరొక పరిధికి వీలుగా ఉండవచ్చు. ఆ పన్ను అవసరమున్న పరిధికి దానిని విధించే యోగ్యత లేకపోవచ్చు. లేదా ఆ రెండు పరిధులకు దాని అవసరం పాక్షికంగా ఉండవచ్చు. అటువంటి సందర్భంలో, తగినంతగా అన్న లక్ష్యాల్ని సాధించడమెలా? దీనికి రెండు పరిష్కార మార్గాలున్నాయి. విభజిత అంశాల వ్యవస్థను అనుసరించడం ఒక మార్గం. ఇక రెండవ మార్గ మేమంటే లోటును రాష్ట్రాలన్నిటికీ సమంగా పంచి నికరంగా ఇంత వాటాను చెల్లించమని వాటిని కోరడం.[1]

విభజిత అంశాల వ్యవస్థ అనేది భారత విత్త వ్యవస్థకు మాత్రమే సంబంధించిన ప్రత్యేక వ్యవస్థ కాదు పెక్కు ఇతర దేశాలలో కూడా ఇది ఏదో ఒక రూపంలో అమలుచేయబడుతోంది. ఉదాహరణకు ఇంగ్లాండ్‌లో వారసత్వ పన్నును కేంద్ర ప్రభుత్వం అంచనా వేస్తుంది. అయితే ఆ పన్ను ద్వారా వచ్చే ఆదాయంలో కొంత భాగం స్థానిక ప్రభుత్వానికి కేటాయిస్తారు. ఇంగ్లాండ్‌లో కొన్ని ఇతర పన్నుల విషయంలో కూడా ఇలాగే జరుగుతుంది. జర్మనీలో కొన్ని పరోక్షపన్నుల ద్వారా వచ్చే ఆదాయాలను ఫెడరల్ - రాష్ట్ర ప్రభుత్వాల మధ్య విభజిస్తారు. కెనడాలో రాష్ట్రాల ఆదాయాలలో ఎక్కువ భాగం ఫెడరల్ ప్రభుత్వం విధించే పన్నుల ద్వారానే వస్తుందన్న విషయం చాలామందికి తెలిసిందే.

విభజిత అంశాల వ్యవస్థపట్ల భారతదేశంలో వ్యతిరేకత ఉండటం విచారకరం. ఎందుకంటే ఆదాయాల పేర్పాటు అన్న సూత్రానికి అది వ్యతిరేకం అన్న అభిప్రాయం

1. నూతన భారత వ్యవస్థ స్థూలంగా వాటాల వ్యవస్థగానే ఉన్నప్పటికీ, ఆదాయపు పన్నుకు సంబంధించినంత వరకూ అది విభజిత అంశాల వ్యవస్థ మిశ్రమంగానే ఉందన్న విషయాన్ని గుర్తించాల్సి ఉంటుంది.

నుండే ఈ దురభిప్రాయం పుట్టుకొచ్చింది. విభజిత అంశాల వ్యవస్థను వ్యతిరేకించేవారు, ఆ వ్యవస్థలో వ్యయాంశాలు కూడా విభజితమై ఉంటాయని, రాష్ట్రాల వ్యయాధికారాలకు అవి సంకెళ్ళు వేసి, రాష్ట్రాల బడ్జెట్ అంచనాల్లో నేరుగా జోక్యం చేసుకునేందుకు కేంద్ర ప్రభుత్వానికి వీలు కల్పించి, రాష్ట్రాలకు చెందిన "ప్రతి పైసాలోనూ వేలు పెట్టే అవకాశం" దానికి కలిగిస్తుందని, అంటారు.[1] విభజిత అంశాల వ్యవస్థ నిస్సందేహంగా ఈ అభ్యంతరకరమైన లక్షణాలను కలిగి ఉంది. అయితే, వ్యయాల విభజన అనేది ఆదాయాల విభజనతో ఖచ్చితంగా వెన్నంటి ఉండే అవసరమైన తోడు కాదు. అది ఆదాయాల విభజనతోపాటు ఖచ్చితంగా జరిగే ఘటనా కాదు. ఒక పన్ను ద్వారా వచ్చే ఆదాయంలో భాగం పంచుకున్న ఒక రాజకీయ విభాగం దాని వసూలులో పాల్గొనక పోవచ్చు. కాని ఆ పన్ను ద్వారా వచ్చే ఆదాయాన్ని లెక్కగట్టే అంచనాలలో అది జోక్యం చేసుకోవచ్చు.

విభజిత అంశాల వ్యవస్థలోని దుర్లక్షణాలను తొలగించినట్లయితే అది ప్రొఫెసర్ సెలిగ్‌మన్ పేర్కొన్న వనరుల పేర్పాటు, ఆదాయాల విభజన వ్యవస్థకు మరోపేరు అవుతుంది. ఒక పన్ను పరిధిలో ఒక ప్రత్యేక ఆదాయ వనరును ప్రత్యేకంగా అంచనావేయడంతో పాటుగా, దాని నుండి వచ్చే ఆదాయాన్ని మరొక పరిధికి పంచి ఇవ్వడమే ఈ వ్యవస్థ సారాంశం. విభజిత ఆదాయాంశాల వ్యవస్థ కేవలం వనరుల పేర్పాటు వ్యవస్థగానే అంతమవ్వదు. ఎందుకంటే ఆ వ్యవస్థలో ఆదాయాల విభజన కూడా ఉంటుంది. అటువంటి విభజిత అంశాల వ్యవస్థలో వేరు చేయడం అనేది ఉంది. ఎందుకంటే, పన్ను అంచనా అనేది ప్రత్యేకించి ఒక పరిధిలో వేరు చేయబడి ఉంటుంది పేర్పాటు సారాంశం కూడా అదే. ఫలితంగా ఆదాయాల విభజన అనేది నిజమైన పేర్పాటుకు పరస్పర విరుద్ధమైనదిగా ఉండకుండా క్రమబద్ధీకరించబడుతుంది.

విభజిత అంశాల వ్యవస్థ ఏ లక్ష్యాలను సాధించాలని చూస్తుందో అదే లక్ష్యాలను వాటాల వ్యవస్థ కూడా సాధిస్తుంది. విభజిత అంశాల వ్యవస్థ మాదిరిగానే, అత్యంత సమర్థవంతమైన పరిధి ద్వారా పన్ను వసూలును అనుమతించడం ద్వారా వీలును బట్టి అదే విధంగా తగినంతగా అన్న రెండు ప్రశ్నలకు ఇది జవాబిస్తుంది. పన్ను విధించే పరిధి నుండి పన్ను విధించని పరిధికి కొంత మొత్తాన్ని అందించడం ద్వారా కూడా అది తగినంతగా అన్న ప్రశ్నకు జవాబిస్తుంది. విభజిత అంశాల వ్యవస్థ, వాటాల వ్యవస్థ రెండూ కూడా ఒకే విధంగా ఉంటాయి. ఈ రెండింటికీ మధ్య ఉన్న ఒకే ఒక తేడా ఏమిటంటే, ఆదాయాలను పంచుకోవడానికి సంబంధించి ఒకటి అంశాల వారీగా ఏర్పాట్లు చేసేదైతే రెండోది మొత్తంగా ఇంత అన్న ఏర్పాటును చేసేది. అందువల్ల ఈ రెండు వ్యవస్థల మధ్య ఎంచుకునేందుకు పెద్ద తేడా లేదు. అయితే ఇది భ్రష్టు పట్టిపోయిన ఒక వ్యవస్థకు కొత్త పేరు తగిలించి కొత్త సువాసనలను వెదచల్లవచ్చునని ఆశించడం లాంటిది

1. ఆర్.సి.డి. మినిట్స్ ఆఫ్ ఎవిడెన్స్, సంపుటి VI క్యు. 25017, సంపుటి VIII క్యు. 35531, 35225-29.

కాదు. ఎందుకంటే విభజిత అంశాల వ్యవస్థతో పోల్చి చూస్తే వాటాల వ్యవస్థ ఖచ్చితంగా ఒక అంశంలో అధిక్యత కలిగి ఉంది. అది కేవలం అంచనాల వేర్పాటును మాత్రమే అనుమతించడం కాదు, విభజిత అంశాల వ్యవస్థ కంటే విస్తృతస్థాయిలో వేర్పాటును చేస్తుంది. విభజిత అంశాల వ్యవస్థ క్రింద గ్రహీత ఎప్పుడూ పన్ను అంచనా, వసూలు గురించి ఆందోళన చెందుతూనే ఉంటాడు. ఎందుకంటే, విభజితమైన ఆదాయ అంశం వసూలులో జరిగే ప్రతి ఆలశ్యం గ్రహీత ప్రయోజనాలపై ప్రతికూల ప్రభావం కనపరుస్తుంది. అందువల్ల పన్ను వసూలులో తనకు కూడా హస్తం ఉండాలని కోరుకోవచ్చు. అయితే వాటాల వ్యవస్థలో అటువంటి అవకాశానికి చోటే లేదు. గ్రహీతకు రావాల్సిన వాటా హామీ ఇవ్వబడుతుంది. పన్ను అంచనా, వసూలు అనేది దానివ్యవహారం కాదు. ఆ విధంగా విభజిత అంశాల వ్యవస్థలో కన్నా వాటాల వ్యవస్థలో విస్తృతమైన వేర్పాటు అనేది ఉంటుంది.

నూతన ఆర్థిక ఏర్పాట్లలో సమానత అన్న దానికి సంబంధించి విశ్లేషణకు వచ్చే సరికి వాటాల వ్యవస్థలపై పెక్కు అభ్యంతరాలుండటాన్ని మనం చూస్తాం. అయితే ఈ అభ్యంతరాలలో ఎక్కువ భాగం దురభిప్రాయాల మూలంగా తలెత్తినవే. భారతదేశంలో కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్రాలు ఇచ్చేవాటాలు అనేవి ఆయా రాష్ట్రాల వినియోగ శక్తి ద్వారా క్రమబద్ధీకరించబడతాయి అనే విషయాన్ని మనం మరొకసారి గుర్తుచేసుకోవాలి. మరో మాటలో చెప్పాలంటే, ఇది లోటును వ్యయ పద్ధతి ద్వారా విభజించడమే. ఈ పద్ధతి తగినంతగా అన్న లక్ష్యాలను నెరవేరుస్తుందన్నది సుస్పష్టం. అయితే వాటాల వ్యవస్థలో పైకి అంత సుస్పష్టంగా కన్పించని అతిగొప్ప సుగుణమేమంటే, పన్ను పరిధిలో ఇటు ఇచ్చే స్థాయిలోను, అటు తీసుకునే స్థాయిలోను పొదుపును పెంపొందిస్తుంది. పన్ను చెల్లించే పరిధిలో దుబారా ఉన్నట్లయితే అది వెంటనే దాని భారాన్ని పెంచుతుంది. పన్ను తీసుకునే పరిధిలో దుబారా ఉన్నట్లయితే ఆ దుబారా వాటాలపై ప్రభావం చూపించి వాటిని పెంచుతుంది. అయినప్పటికీ వాటాలు అనేవి అసమానమైనవే నన్న విమర్శలకు గురయ్యాయి. ఎందుకంటే, అవి రాష్ట్రాల సామర్థ్యంపైన కాని, సంపదపైన కాని, విస్తీర్ణంపైన కాని, జనాభాపైన కాని ఆధారపడి నిర్ణయించబడలేదని భావించబడ్డాయి. వినియోగశక్తికి అనుగుణంగా వాటాలను నిర్ణయించడమన్నది అవివేకమైన పని అని కూడా వాటాల వ్యవస్థ విమర్శలకు గురిఅయింది. ఎందుకంటే పురోగామి రాష్ట్రాలలో అవసర వ్యయాలను కూడా అది అదుపుచేసే ప్రయత్నం చేస్తుందని భావించబడింది. వాటాల వ్యయపద్ధతి ద్వారా విభజన పట్ల వ్యక్తంచేసిన అభ్యంతరాలలో ఇది నిజమైనదే. అయితే మరో విధంగా ఈ అభ్యంతరాన్ని త్రోసిపుచ్చవచ్చు. అవసర లక్ష్యాలకోసం అయ్యే అధిక వ్యయ భారాన్ని ఒక పన్ను పరిధి భరించడానికి సుముఖంగా ఉన్నట్లయితే, వాటాలు పెరుగుదల ఫలితంగా పడే స్వల్పభారం చాలా అరుదుగా మాత్రమే దీనికి అవరోధమవుతుంది. ఒకవేళ వాటాలో అటువంటి పెరుగుదల కనిపించినా, కొన్ని అవసర వ్యయాలుగా కనిపించేవాటిని మినహాయించడం ద్వారా ఆ పెరుగుదల భారం లేకుండా చేయవచ్చు.

సర్దుబాటుకు లోనయ్యే ఈ వ్యయాలు రాష్ట్రాలను బట్టి మారుతుండవచ్చు. అన్ని వ్యయాలను తగ్గించుకునే బదులుగా అంచనాలకు ఆధారంగా ఎంపిక చేసుకున్న కొన్ని వ్యయాలను తగ్గించుకోవడం ద్వారా, వ్యయ పద్ధతిలో వాటాలను విధించే విభజిత వ్యవస్థలోని సుగుణం పదిలంగా ఉండి ఉపయోగపడటమే కాకుండా, దాని మంచి లక్షణాలన్నీ యథాతథంగా సమంగా పనిచేస్తాయి.

అందువల్ల భారతదేశ వాటాల వ్యవస్థపట్ల ఈ అభ్యంతరం చెప్పేందుకు వీలు లేదు. ఎందుకంటే, ఇతర దేశాలలోని ఆర్థిక వ్యవస్థలలో మాదిరిగా భారతదేశంలో వాటా అనేది నిలకడలేని మొత్తం కాదు. కేంద్ర ప్రభుత్వ లోటుకు రాష్ట్రాలు వాటానుమాత్రమే చెల్లిస్తాయి. ఏ ఏడాదికి ఆ ఏడాది కేంద్ర ప్రభుత్వ మొత్తం లోటుకు అవి బాధ్యత వహించవు అనే విషయాన్ని గుర్తుంచుకోవాలి. పైపెచ్చు సాధారణ సంవత్సరాలలో కేంద్ర ప్రభుత్వ ప్రామాణికలోటు 9.83 లక్షలకు మాత్రమే రాష్ట్రాలు తమ వాటాలను చెల్లించాల్సి ఉంటుంది. వాటాల విషయం అలా ఉన్నప్పుడు అవి రాష్ట్ర బడ్జెట్లలో అనిశ్చితతను చొప్పించవు. ఇకపోతే రెండోవిషయం కేంద్ర- రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఉన్న ఆర్థిక ఏర్పాట్లలో వాటాలు అనేవి శాశ్వత సమస్యలనుండి బయటపడేందుకు చేసిన తాత్కాలిక ఏర్పాటుగా మాత్రమే వాటాలు ఉద్దేశించబడ్డాయి. వీలైనంత తక్కువ కాలంలో వాటాలు అనేవి లేకుండా చేసేందుకు అనువైన విధానాన్ని అవలంబిస్తానని కూడా కేంద్ర ప్రభుత్వం హామీ ఇచ్చింది. ఇకపోతే ఆఖరు విషయం. ఏ రాష్ట్ర ప్రామాణిక ఆదాయ వ్యయాలతో పోల్చిచూసినా వాటాల నిష్పత్తి అనేది వాటి ఆర్థిక వ్యవస్థపై అధికభారం మోపేదిగా లేదు. పైపెచ్చు వాటాల నిష్పత్తి స్థిరమైనది కావడంవల్ల రాష్ట్రాలు తాము ఉపయోగకరమని భావించిన అంశాలపై చేయదల్చిన వ్యయాల్ని అది అదుపు చేస్తుందని చెప్పేందుకు వీలు లేదు.

వాస్తవానికి, వాటాలు విధించే వ్యయపద్ధతి ద్వారా విభజన అన్న వ్యవస్థకు వ్యతిరేకంగా దాని లోపాలను గురించి ఏం చెప్పినప్పటికీ, సమానతా అవసరాలను అది చక్కగా నెరవేరుస్తుందన్న విషయాన్ని తరిస్కరించడం కష్టతరమవుతుంది. ఇతర వ్యవస్థలలో సాధ్యమయ్యే దానికంటే ఎక్కువగా సమాన భార పంపిణీని[1] ఇది అమలులోకి తీసుకు వస్తుంది. ఎందుకంటే జనాభా[2], విస్తీర్ణాల కంటే, వ్యయాలు అనేవి సంబంధిత జనసమూహాల వాస్తవ సామర్థ్యాలకు దాదాపుగా అనుగుణంగా ఉంటాయని ఊహించుకో వచ్చు. ఇందులో సమానతా సూత్రం ఉండటమే కాదు, వివిధ రాష్ట్రాల మధ్య ఈ సూత్రాన్ని అమలుచేసేటప్పుడు అది అందరికీ సమానంగా వర్తించే జాగ్రత్తలు తీసుకున్నారు. రాష్ట్రాలు సంపన్నమైనవైనా, పేదవైనా, వాటికి కొంత మిగులు వినియోగశక్తి ఉండేటట్లుగా వాటాలు క్రమబద్ధీకరించబడ్డాయన్న

1. సెలిగ్‌మాన్ పైన పేర్కొన్నది. పుట. 360

2. సామ్రాజ్యం అధీనంలో ఉండిన జర్మనీలో రాష్ట్రాలు జనాభా ప్రాతిపదికపై వాటాలు భరించాయి. స్విట్జర్లాండులో కూడా అదే పరిస్థితి.

విషయం మనకు తెలుసు. ఎందుకంటే, ప్రామాణిక వ్యయం ద్వారా తీరని అత్యవసరాలను తీర్చుకునేందుకు వీలుగా ఈ మిగులు వినియోగశక్తి ఉండేటట్లు చేశారు.

అసమాన వాటాలకు అనుకూలంగా సమానవాటాలు అన్న ప్రతిపాదనను తిరస్కరించడంలో గల ప్రధాన ఉద్దేశమే మంటే ఖచ్చితంగా అవసరమయ్యే ఇటువంటి అదనపు వ్యయాలను భరించడంలో వాటాల భారం రాష్ట్రాలను నిరోధించకుండా చూడడమే. భారత వాటాల వ్యవస్థ మరే ఇతర వాటాల వ్యవస్థకంటే అత్యున్నతమైన సమానతను సాధించేందుకు వీలుగా రూపొందించబడిందని నిజంగా చెప్పవచ్చు. ఇంతవరకూ మనం నూతన ఆర్థిక ఏర్పాటు పాలనాపరంగా ఆచరణ సాధ్యమయ్యేదేనా, సమానమైనదేనా అన్న అంశాల్ని పరిశీలించాం. ఇక ఇప్పుడు మనం పరిశీలించే వేమిటంటే, ఈ ఏర్పటు ఆర్థికంగా సరిపోయేదిగా ఉందా? అన్న అంశమే. దేశ సాధారణ వనరులు అపారంగా ఉన్నాయని ఆర్థిక సంబంధాల కమిటీ పేర్కొన్న విషయాన్ని మనం ఇక్కడ గుర్తుచేసుకోవాలి. ఇక చేయాల్సిందల్లా ప్రతిరాష్ట్రానికి తగినంతగా విస్తృత "వినియోగ శక్తి" లేదా " మిగులు" ఉండేందుకు వీలుగా వివేకమైన పంపిణీ పథకాన్ని రూపొందించుకోవడమే. అటువంటి మిగులు ఉండే విధంగానే కమిటీ రూపొందించిన పథకం ఉన్నదని తప్పని సరిగా అంగీకరించవచ్చు. అయితే సంస్కరణలను ప్రవేశపెట్టినప్పటి నుంచి వివిధ రాష్ట్రాల బడ్జెట్లను విశ్లేషిస్తే ఫలితాలు పూర్తి నిరాశాజనకంగా ఉన్నాయి.

*(వేల రూపాయలలో)*

| రాష్ట్రం | | ప్రమాణ సంఖ్యలు | 1921-22లో సవరించబడిన సంఖ్యలు | 1922-23లో బడ్జెట్ |
|---|---|---|---|---|
| మద్రాసు | ఆదాయం | 14.96,02 | 15,58,59 | 16,76,50 |
| | వ్యయం | 14,07,20 | 17,15,93 | 17,18,55 |
| | మిగులు +, లోటు - | 90,82 | -1,57,34 | -42,05 |
| బొంబాయి | ఆదాయం | 12,09,70 | 13,67,13 | 14,93,06 |
| | వ్యయం | 11,55,03 | 16,52,80 | 15,42,17 |
| | మిగులు, లోటు | 54,67 | -2,85,67 | -50,11 |
| బెంగాల్ | ఆదాయం | 8,55,28 | 8,86,53 | 10,55,86 |
| | వ్యయం | 8,61,13 | 11,10,60 | 10,36,90 |
| | మిగులు, లోటు | -5,85 | -2,24,07 | -18,96 |
| యునైటెడ్ ప్రావిన్స్ | ఆదాయం | 12,29,88 | 13,34,31 | 13,58,67 |
| | వ్యయం | 12,06,56 | 14,59,87 | 13,85,65 |
| | మిగలు, లోటు | 1,23,32 | -1,25,56 | -26,98 |
| పంజాబ్ | ఆదాయం | 9,73,51 | 10,73,76 | 11,38,26 |
| | వ్యయం | 9,10,69 | 12,23,24 | 12,68,44 |
| | మిగులు, లోటు | 62,82 | -1,49,48 | -1,30,18 |

(వేల రూపాయలలో)

| రాష్ట్రం | | ప్రమాణ సంఖ్యలు | 1921-22లో సవరించబడిన సంఖ్యలు | 1922-23లో బడ్జెట్ |
|---|---|---|---|---|
| | ఆదాయం | 8,24,28 | 9,99,33 | 10,00,57 |
| బర్మా | వ్యయం | 7,84,78 | 10,27,51 | 11,90,70 |
| | మిగులు, లోటు | 39,50 | -28,18 | -1,90,13 |
| | ఆదాయం | 4,30,39 | 4,46,15 | 4,62,65 |
| బీహార్, ఒరిస్సా | వ్యయం | 4,20,70 | 4,85,97 | 5,13,80 |
| | మిగులు, లోటు | 90,69 | -39,82 | -51,15 |
| | ఆదాయం | 4,35,37 | 5,14,80 | 5,35,23 |
| సెంట్రల్ ప్రావిన్స్ | వ్యయం | 4,38,60 | 5,41,76 | 5,72,15 |
| | మిగులు, లోటు | -3,43 | -26,96 | -36,94 |
| | ఆదాయం | 1,81,46 | 2,01,12 | 2,08,06 |
| అస్సాం | వ్యయం | 1,78,25 | 2,19,45 | 2,22,58 |
| | మిగులు, లోటు | 3,21 | -18,33 | -14,52 |

1922-23 సంవత్సరానికి తొమ్మిది రాష్ట్రాల ఆదాయం - వ్యయాల అంచనాలను పరిశీలిస్తే ప్రస్తుత ఆదాయ, వ్యయాల మధ్య సమతుల్యత రెండే రెండు రాష్ట్రాలలో - బర్మా, బెంగాలలో మాత్రమే కనిపిస్తుంది. 140 లక్షల రూపాయలు వచ్చేటట్లుగా పన్నుల కార్యక్రమాన్ని నిర్ణయించడం వల్ల, కేంద్ర ప్రభుత్వానికి చెల్లించాల్సిన వార్షిక వాటను తాత్కాలికంగా మాఫీ చేయడంవల్ల[1] బెంగాల్‌లో ఈ సమతుల్యత కనిపించింది. మిగిలిన అన్ని రాష్ట్రాలలో వార్షిక లోటు సగటున 7.74 లక్షల రూపాయలుగా ఉంది. 3.52 లక్షల మేరకు ఆదాయం వచ్చే నూతన పన్నుల[2] ద్వారాను, మిగిలిన మొత్తాన్ని అంతకు మునుపు ఉన్న మిగులు నుండి, ప్రజలనుండి, కేంద్ర ప్రభుత్వంనుండి రుణాలు తీసుకోవడం

ద్వారా ఈ లోటును పూడ్చుకున్నారు. అయితే రాజ్యకార్యదర్శి తన లేఖలో[3] ఇలా పేర్కొన్నారు.

"గత కాలపు ఆదాయపు మిగులుల ద్వారా పోగైన ధనం నుండి రాష్ట్రాల బడ్జెట్ లోటును కొంతవరకు పూడ్చడమన్నది ఇక ఇప్పుడు దాదాపుగా అంతమవుతుంది గత మిగులులు అన్నీ ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి పూర్తిగా ఖర్చయిపోతాయి. ... రాష్ట్రాల స్థిరత్వం దెబ్బతినకుండా ఉండాలి అంటే, అంతిమంగా అది కేంద్ర ప్రభుత్వంపై ప్రభావం చూపించకుండా ఉండాలి అంటే నిరంతరంగా అనేక రాష్ట్రాలలో వచ్చే లోటును పూడ్చడానికి

1. లెజస్లేటివ్ అసెంబ్లీ డిబేట్స్, వాల్యూమ్ III నెం. 8
2. భారత ప్రభుత్వ ఆర్థిక రాజ్యకార్యదర్శికి రాసిన లేఖ, 1922 జూలై 13, నెం. 13.
3. పైన పేర్కొన్న లేఖకు రాజ్యకార్యదర్శి ఇచ్చిన జవాబు లేఖ, 1922లో డిసెంబర్ 9, నెం. 17.

చూపించకుండా ఉండాలి అంటే నిరంతరంగా అనేక రాష్ట్రాలలో వచ్చే లోటును పూర్చడానికి ప్రజలనుండి లేదా కేంద్ర ప్రభుత్వం నుండి రుణాలను తీసుకోకుండా ఉండగలగడం అసాధ్యం".

మరిదీనికి పరిష్కారమేమిటి? "కేంద్ర - రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఉన్న ఆర్థిక ఏర్పాట్లకు సంబంధించిన వివిధ అంశాలను పరిశీలించడానికి" 1922 ఏప్రిల్‌లో సిమ్లాలో ఒక సమావేశం జరిగింది. స్థిరమైన, నిలకడైన ప్రాతిపదికపై రాష్ట్రాల ఆర్థిక సమస్యలకు పరిష్కారం కనుగొనే విషయంలో ఆ సమావేశంలో కేంద్ర - రాష్ట్ర ప్రభుత్వాలు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేశాయి.[1] సంస్కరణల చట్టం ద్వారా జరిగిన ఆర్థిక ఏర్పాట్లను సవరించి రాష్ట్రాల వనరులను పెంచాలని రాష్ట్రాలు ప్రతిపాదించాయి. అయితే కేంద్ర ప్రభుత్వ ప్రతినిధిగా రాజ్యకార్యదర్శి ఇలా అన్నారు.

"వ్యయాన్ని తగ్గించడం ద్వారా మాత్రమే సమతుల్యత సాధ్యమవుతుంది. వ్యయాన్ని తగ్గించేందుకు తీసుకునే చర్యలు ఆదాయం పెంపుకు దారితీస్తాయి"[2].

అయితే, సంస్కరణల చట్టం ద్వారా జరిగిన ఏర్పాట్లను సవరించేందుకు చేసిన సూచనల విషయంలో రాష్ట్రాల మధ్య ఏకాభిప్రాయం లేదు. బొంబాయిలాంటి కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు "విభజిత అంశాల" వ్యవస్థను తిరిగి ప్రవేశపెట్టాలని ప్రతిపాదించగా, మిగిలిన రాష్ట్రాలు ఆ ప్రతిపాదనను తిరస్కరించాయి. అయితే, వాటాలను రద్దు చేయడం ద్వారా ఉపశమనాన్ని పొందాలనే అభిప్రాయానికి మెజారిటీ రాష్ట్రాలు సుముఖంగా ఉన్నాయి. నూతన ఆర్థిక ఏర్పాట్లు పట్ల రాష్ట్రాలు అనుసరించిన ఈ వైఖరి హేతురహితంగాను, అసంబద్ధంగాను ఉంది. విభజిత అంశాల వ్యవస్థకి, అదే విధంగా వాటాల వ్యవస్థకి రాష్ట్రాలు వ్యతిరేకంగా ఉన్నాయి. అంటే ఆ రెండు రకాల వ్యవస్థలలోని మంచి ఫలితాలను పొందాలన్నది వారికోరిక. దేశంలో ఉన్న ప్రస్తుత వనరులను సక్రమంగా వినియోగించుకున్నట్లయితే అది సాధ్యమయ్యేది. సదా ఆదాయం వనరుల కొరత మూలంగానే, విత్త లోపం ఏర్పడదు. దేశ సౌభాగ్యం గొప్పది, పెరిగేదై ఉండవచ్చు. దేశ సంపద పెరుగుతూనే ఉండవచ్చు. అటువంటి పరిస్థితులలో తగినంత ఆదాయం రాకపోతే దానికి కారణం ప్రభుత్వమే అవుతుంది. విత్త ప్రయోజనాలకను గుణంగా దేశ వనరులను సక్రమంగా వినియోగించి, నిర్వహించడంలో ప్రభుత్వం విఫలమవ్వడమే దానికి కారణం. భారత ప్రభుత్వానికి సంబంధించి కూడా ఈ సత్యం కొంత వరకు వర్తిస్తుంది.

దేశ వనరులను పరిశీలించినట్లయితే, రెండు వనరులను ప్రభుత్వం సక్రమంగా వినియోగించుకో లేకపోతోందని స్పష్టమవుతుంది. ఒకటి - భూమిశిస్తు, భూమిశిస్తు అనేది

1. ఈ సమావేశ నిర్ణయాల కోసం, కేంద్ర ప్రభుత్వ లేఖ, పేజి 251లో చూడండి.
2. రాజ్య కార్యదర్శిలేఖ, పే. 257

భారత ప్రభుత్వానికి ఒక పెద్ద ఆదాయ వనరుగా ఉంది. భూమిశిస్తు వసూలులో ప్రతి భూస్వామి ఎంతోకొంత చెల్లిస్తున్నాడు. అయితే భూమిశిస్తును నిర్ణీతకాలంతో ప్రతి ఒక్కరికీ పెంచడం లేదు. పైపెచ్చు మరోపక్క బెంగాల్, మరికొన్ని రాష్ట్రాలలో భూమిశిస్తును శాశ్వతంగా నిర్ణయించేశారు. శాశ్వత భూమిశిస్తు నిర్ణయించిన అటువంటి ప్రాంతాలలో కాలక్రమేణ పెట్టుబడులు ఎక్కువ కావడంవల్ల మిగిలిన ప్రాంతాల కంటే సంపదలను పొందడంలో ఎక్కువ ముందడుగు వేశాయి. అదే సమయంలో భూమిశిస్తులో ఎటువంటి పెరుగుదల లేదు. ఫలితంగా భూస్వాములు విపరీతమైన అధిక ఆదాయాలను పొందారు. కాని పెరుగుతున్న రాష్ట్ర ఆర్థిక భారంలో వారు ఎటువంటి వాటాను పంచుకోలేదు. లార్డ్ కానింగ్ కాలం నాటినుండి శాశ్వత భూమిశిస్తు అనేది ప్రజల ఆర్థికపరిస్థితిని మెరుగు పర్చడానికి ఉపయోగపడే సర్వరోగ నివారణా ఔషధంగా భావించబడుతోంది. 1860లో వచ్చిన తీవ్రదుర్భిక్షం తరువాత అప్పటి భారత గవర్నర్ జనరల్ - వైస్రాయిగా ఉన్న లార్డ్ కానింగ్ శాశ్వత భూమిశిస్తు విధానాన్ని మొత్తం దేశానికంతటికీ విస్తరింపచేయాలని సూచించాడు. లార్డ్‌జాన్ లారెన్స్ కూడా ఈ సూచనను బలపర్చాడు. భారత రాజ్యకార్యదర్శులుగా ఉన్న సర్ చార్లస్ ఉడ్, సర్ స్టాఫోర్డ్ నార్త్ కూట్‌లు ఈ ప్రతిపాదనను ఆమోదించారు. అయితే అనుష్టవశాత్తు, దేశమంతటికీ ఈ శాశ్వత భూమిశిస్తు విధానాన్ని వర్తింపచేయాలన్న ప్రతిపాదన అంతిమంగా 1883లో తిరస్కరించబడింది. కొంతమంది ఇది దురదృష్ట కరమైన నిర్ణయమని భావించారు. శాశ్వత భూమిశిస్తు విధానానికి అనుకూలంగా చాలాకాలంపాటు ఆందోళనచేశారు. అయితే ఆ ఆందోళనలో నిజమైన బలమేదైనా ఉందీ అంటే, అది బాధ్యతారాహిత్య బ్యూరోక్రసీ - ఆర్థిక వనరులపై ఒక పరిమితిని విధించాలన్న ఉద్దేశం నుండి వచ్చిందే. ఏదో ఒక రోజున ఈ బాధ్యతారహిత బ్యూరోక్రసీ, ప్రజలకు బాధ్యత వహించే ప్రభుత్వానికి స్థానం కల్పిస్తుందని కాని, బ్యూరోక్రసీ అడ్డూఅదుపులేనితనాన్ని నిరోధించడానికి తాము కోరిన శాశ్వత భూమిశిస్తు విధానమనేది క్రమాభివృద్ధి పథంలో అడుగు పెట్టేందుకు ప్రజా ప్రభుత్వస్వేచ్ఛకు ఒక అవరోధమవుతుందని అప్పట్లో శాశ్వత భూమిశిస్తు విధానానికి అనుకూలంగా ఆందోళన చేసిన వారు గ్రహించి ఉండరు. చెడ్డ ప్రభుత్వం తన ఆర్థిక అధికారాలను దుర్వినియోగం చేయవచ్చు. అయితే, తన ఆర్థిక అధికారులపై తీవ్ర పరిమితులున్నట్లయితే ఏ ప్రభుత్వమూ కూడా మంచి ప్రభుత్వం కాజాలదు. అందువల్ల శాశ్వత భూమిశిస్తు విదానమనే ఈ అరిష్టం దేశమంతా వ్యాపించడానికి అనుమతించక పోవడం మంచిదే. అయితే నూతన ఆర్థిక ఏర్పాట్లు శాశ్వత భూమి శిస్తు విధానాన్ని తొలగించి దాని స్థానంలో నిర్ణీత కాలంలో నిర్ణయించబడే భూమిశిస్తు విధానాన్ని ప్రవేశపెట్టినట్లయితే బాగుండేది. దేశ సాధారణ వనరులను పెంపొందించి, తద్వారా సంబంధిత ప్రభుత్వాలన్నిటికి తగినంతగా ఆదాయ వనరులను సమకూర్చడానికి అది ఒక మార్గం. ఆ పని చేయకుండా "శాశ్వత భూమిశిస్తు విధానం అమలులో ఉన్న రాష్ట్రాలు ఆర్థిక వత్తిడులకు గురికాకుండా" ఉండే విధంగా నూతన ఆర్థిక ఏర్పాట్లను రూపొందించారు.

శాశ్వత భూమిశిస్తు విధానాన్ని పునఃపరిశీలించే విధంగా ఆ రాష్ట్రాలపై వత్తిడి వచ్చేట్లుగా నూతన ఆర్థిక ఏర్పాట్లనుచేసి ఉన్నట్లయితే అది అందరికీ ప్రయోజనకరంగా ఉండే విధంగా సాధారణ వనరులను పెంపొందించి ఉండేది. అలా చేయకపోగా శాశ్వత భూమిశిస్తు విధానాన్ని కొనసాగించుకోవడానికి అనుకూలంగా నిబంధన రూపొందించారు. అంతే కాకుండా శాశ్వత భూమిశిస్తుదార్లు ఎక్కువగా వున్న బెంగాల్ రాష్ట్రానికి భారత ప్రభుత్వానికి చెల్లించాల్సిన వాటానుండి మినహాయింపు ఇచ్చారు. ఆ లోటును భారత ప్రభుత్వం ఇతర మార్గాలద్వారా పూడ్చుకోవాల్సివచ్చింది.

అందువల్ల నూతన ఆర్థిక ఏర్పాట్లకు సంపూర్ణతను సమకూర్చడానికి ప్రభుత్వం సక్రమంగా వినియోగించుకోవాల్సిన వనరులలో భూమిశిస్తు ఒకటి. వినియోగించుకోవడానికి ప్రభుత్వం తిరస్కరిస్తున్న మరొక వనరు ఏమిటంటే కస్టమ్స్ ద్వారా వచ్చే ఆదాయం. తిరుగుబాటు (1857 సైనిక తిరుగుబాటు - అను) కు ముందు అనుసరించిన విత్తవిధానం ఆత్మహత్యా సదృశ్యస్వభావం కలిగినదన్న విషయం మనకందరికీ తెలుసు. తిరుగుబాటు కాలం నుండి ఇప్పటి వరకూ కస్టమ్స్ ద్వారా వచ్చే ఆదాయాన్ని రాష్ట్రాల అవసరాలను తీర్చేందుకు వినియోగించుకోగల ఒక వనరుగా ప్రభుత్వం చూడలేదు. ఎప్పుడన్నా దానిని ఉపయోగించినా కూడా అతినిర్లిప్తంగా, అసంపూర్ణంగా ఉపయోగించింది. ఖజానాకు ధనం అత్యవసరమైనప్పుడు కూడా కస్టమ్స్ ద్వారా వచ్చే ఆదాయాన్ని అవి తగ్గించుకున్న సందర్భాలను గురించి చెప్పనవసరం లేదు[1] అటువంటి విత్తవిధానం అనుసరించడానికి పైకి చెప్పిన కారణం సూత్రరీత్యా కస్టమ్స్ ఆదాయం సరైంది కాదనే. అయితే భారత దేశంలో కస్టమ్స్ సుంకాన్ని విధించక పోవడానికి అది బ్రిటిష్ పరిశ్రమలకు వ్యతిరేకంగా భారత పరిశ్రమలకు రక్షణ కల్పిస్తుందన్నదే కారణమన్న విషయం అందరికీ తెలుసు.

మొత్తం భారత దేశానికి సంబంధించిన విధానం బ్రిటిష్ ఉత్పత్తిదారుల ప్రయోజనాల చేత నిర్ణయించబడుతూ వస్తోందన్న విషయం వివాదాతీతమైంది. అందుకుగల కారణం గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. భారత దేశానికి అత్యున్నత కార్యనిర్వాహణాధికారిగా ఉండే భారతరాజ్య కార్యదర్శి ప్రత్యక్షంగా ఇంగ్లీషు ఓటర్లకు అనుకూలంగా ఉంటారు. బ్రిటిష్ మార్కెట్లు వారికి వ్యతిరేకంగా కాకుండా చూడటమే భారతరాజ్య కార్యదర్శి ప్రధానకర్తవ్యం. రక్షణవిధానం మంచిదా, కాదా అన్నది వేరేవిషయం ప్రస్తుతానికి భారత ప్రభుత్వం తన ఆర్థిక అధికారాల విషయంలో వినాశకర పరిమితులకు లోనవుతోందన్న విషయాన్ని గుర్తించితే చాలు. మిగిలిన అన్నిచోట్ల ఆర్థిక వనరులలో కెల్లా అత్యంత విస్తారగుణం కలిగి, అపారమైనదిగా రుజువైన ఒక ఆదాయ వనరును వినియోగించుకోకుండా ఈ పరిమితులు భారత ప్రభుత్వాన్ని నిరోధిస్తున్నాయి. ఈ పరిమితులేకనుక లేకుండా ఉన్నట్లయితే ప్రస్తుత ఆర్థికలోటు అసలు ఉండి ఉండేదే కాదు. విభజిత అంశాల వ్యవస్థను లేదా వాటాల వ్యవస్థను అమలుచేయాల్సిన అవసరం ఉండి ఉండేదే కాదు. దేశంలో

1. ఫైనాన్స్ స్టేటిమెంట్ - 1880-81, పేరా 74

పన్ను విధించగల ఆదాయ వనరులపై ఉన్న ఈ పరిమితుల కారణంగానే కేంద్ర ప్రభుత్వ బడ్జెట్‌లో లోటు అనివార్యమవుతోంది. ఈ వాస్తవం దృష్ట్యా చూసినప్పుడు ఈ లోటును పూడ్చుకోవడానికి ఒక పద్ధతిని అనుసరించడం తప్పనిసరి అయింది. నిస్సందేహంగా ఇంతకుమునుపు అనుసరించిన పద్ధతికంటే దానిస్థానంలో ఇప్పుడు అనుసరిస్తున్న పద్ధతి మెరుగైనదే. కేంద్ర ప్రభుత్వపు ప్రస్తుత ఆర్థికపరిస్థితుల దృష్ట్యా వాటాలను శాశ్వత అంశంగానే పరిగణించాల్సి ఉంటుంది. వాటాలను రద్దుచేయడం రాష్ట్రాల ఆర్థికవ్యవస్థలో స్థిరత్వం తీసుకువస్తుందని చెప్పడానికి వీలులేదు.

వాటాల చెల్లింపునుండి కనుక భారతప్రభుత్వం విముక్తి కలిగించినట్లయితే, రాష్ట్రాల ఆర్థికవ్యవస్థలలో వెంటనే సమతుల్యత నెలకొంటుందని రాష్ట్రప్రభుత్వాలు, కొందరు అనధికార రాజకీయవేత్తలుకూడా అభిప్రాయపడ్డారు. 1922 సెప్టెంబర్ 14న భారత శాసనసభలో ప్రవేశపెట్టిన తీర్మానంకూడా ఈ అభిప్రాయంపై ఆధారపడిందే. 1922-23 ఆర్థిక సంవత్సరానికి మొత్తం రాష్ట్రాలకు అంచనావేసిన సగటులోటు 352 లక్షలేనన్న ఆలోచనకూడా ఈ నమ్మకాన్ని మరింత బలపర్చింది. సగటున ఒక్కో రాష్ట్రం కేంద్ర ప్రభుత్వానికి చెల్లించాల్సిన వాటా 983లక్షలకు మినహాయింపు ఇచ్చినట్లయితే, రాష్ట్రబడ్జెట్ల లోటును పూర్తిగా తుడిచిపెట్టవచ్చునన్న ఊహ కలిగింది. అయితే ఈ 352 లక్షల లోటు అనేది నూతన చట్టం ద్వారా చేసిన ఆర్థిక ఏర్పాట్ల ఫలితంగా రాష్ట్రాలలో ఏర్పడిన వాస్తవ పరిస్థితులను ప్రతిబింబించడం లేదు. నూతన ఏర్పాట్ల ద్వారా రాష్ట్రాలలో ఎర్పడే పరిస్థితిని మనం లెక్క గట్టేటప్పుడు, విధించిన కొత్తపన్నులను మనం తప్పనిసరిగా పరిగణలోకి తీసుకోవాలి. కేంద్ర ఖజానాకు చెల్లించాల్సిన వాటానుండి మినహాయింపు పొందడం ద్వారా బెంగాల్ పొందిన లాభాన్ని కూడా మనం గుర్తించాలి. ఇందుకు అనుగుణంగా సర్దుబాట్లుచేసి, వాటాలు చెల్లింపులేకుండా ఉన్నప్పుడు రాష్ట్రాల ఆర్థికపరిస్థితి ఈ క్రింది పట్టికలో పేర్కొన్న విధంగా ఉండవచ్చు.

**1922-23లో రాష్ట్రాల ఆర్థిక పరిస్థితి**

| రాష్ట్రం | ఆదాయం | వ్యయం | మిగులు లేదా లోటు |
|---|---|---|---|
| | రూ. | రూ. | రూ. |
| మద్రాసు | 15,99,00 | 17,18,55 | -1,19,55 |
| బొంబాయి | 14,32,06 | 15,42,17 | -1,10,11 |
| బెంగాల్ | 9,15,86 | 10,99,90 | -1,84,04 |
| యు.పి. | 13,58,67 | 13,85,65 | -26,98 |
| పంజాబ్ | 11,38,26 | 12,68,44 | -1,30,18 |
| బర్మా | 10,00,57 | 11,90,70 | -1,90,13 |
| బీహార్, ఒరిస్సా | 4,62,65 | 5,13,80 | -51,15 |
| సెంట్రల్ ప్రావిన్స్ | 5,35,23 | 5,72,17 | -36,94 |
| అస్సాం | 2,05,06 | 2,22,58 | -17,52 |
| మొత్తం లోటు | | | 8,66,60 |

ఈ లెక్క ప్రకారం రాష్ట్రాల నగటులోటు దాదాపుగా 867 లక్షల వరకు ఉంటుంది. అయితే ఈ మొత్తానికి కూడా మనం మరికొన్ని సర్దుబాట్లు చేయాల్సి ఉంటుంది. రాష్ట్రాలలో ఎక్సైజ్ సుంకాన్ని పెంచడం ద్వారా వచ్చిన మొత్తాన్ని సెంట్రల్ ప్రావిన్సెస్ నుండి మినహాయించడం సాధ్యం కాలేదు. ఇంతకు మునుపు సంవత్సరాలలో తాత్కాలికంగా వాయిదా వేసిన ఆదాయాల వసూళ్ళు కూడా 1922-23 సెంట్రల్ ప్రోవిన్సెస్ ఆదాయంలో జత చేయబడ్డాయి. ఈ సర్దుబాట్లన్నీ చేసినట్లయితే రాష్ట్రాల నగటులోటు, వాటాలను మినహాయించడం ద్వారా కూడా పూడ్చలేనంత సంఖ్యకు చేరుకుంటుంది. అందువల్ల, రాష్ట్రాల ఆర్థిక ఇబ్బందులను తొలగించడానికి వాటాలమినహాయింపు అనేది సరైన చర్యకాదు అని చెప్పుకోవచ్చు. వాటాలను మినహాయించడం ద్వారా కేంద్ర ప్రభుత్వ బడ్జెట్‌లో ఏర్పడే లోటును ఇతరత్రా పూడ్చినా ఈ పద్ధతి సరైంది కాదని మనం చెప్పవచ్చు.

వాటాల మినహాయింపు కూడా రాష్ట్రాలలో ఏర్పడిన లోటును పూడ్చకపోయినట్లయితే సమస్య మూలాల్లోకి వెళ్ళి అటువంటి పరిస్థితి రావడానికి గల కారణాల గురించి పరిశీలించాలి. రాష్ట్రాల సాధారణ వ్యయాన్ని తక్కువగా అంచనా వేయడంవల్ల ఈ పరిస్థితి తల ఎత్తిందా? లేక, రాష్ట్రాల సాధారణ ఆదాయాలను ఎక్కువగా అంచనా వేయడం వల్ల ఈ పరిస్థితి తలఎత్తిందా? ఈ విషయాన్ని తెలుసుకోవడానికి మనం ముందుగా, రాష్ట్రాలకు కేటాయించిన పనరులు వాటి సాధారణ అవసరాలకు నిజంగానే తగినంతగా లేవా అనే విషయాన్ని, నిర్ధారించుకోవాలి.

ఈ క్రింది పట్టిక రాష్ట్రాల ప్రామాణిక ఆదాయాలను వాటి వ్యయాలతో పోల్చి పెరగబోయే వ్యయాన్ని తట్టుకోవడానికి వాటికి మిగిలిన మిగులులను చూపుతుంది.

ప్రామాణిక ఆదాయం - ప్రామాణిక వ్యయం

| కార్యం | ప్రామాణిక ఆదాయం | ప్రామాణిక వ్యయం | మిగులు లేదా లోటు |
|---|---|---|---|
| | రూ. | రూ. | రూ. |
| మద్రాసు | 14,96,02 | 14,07,20 | 90,82 |
| బొంబాయి | 12,09,70 | 11,55,03 | 54,67 |
| బెంగాల్ | 8,55,28 | 8,61,13 | -5,85 |
| యు.పి. | 12,29,88 | 11,06,56 | 11,23,32 |
| పంజాబ్ | 9,73,51 | 9,10,69 | 62,82 |
| బర్మా | 8,24,28 | 7,84,78 | 39,50 |
| బీహార్, ఒరిస్సా | 4,30,39 | 4,20,70 | 9,69 |
| సెంట్రల్ ప్రావిన్సెస్ | 4,35,37 | 4,38,80 | -3,43 |
| అస్సాం | 1,81,46 | 1,78,25 | 3,21 |

రెండు రాష్ట్రాల విషయంలో తప్ప మిగిలిన అన్ని రాష్ట్రాలకు ప్రామాణిక వ్యయం కన్నా ప్రామాణిక ఆదాయం ఎక్కువగా ఉండి తగినంత మిగులు ఉందని ఈ పట్టిక ద్వారా స్పష్టమవుతోంది. ప్రామాణిక ఆదాయం కన్నా ప్రామాణిక వ్యయం కొంచెం ఎక్కువగా ఉన్న కారణంగా బెంగాల్, సెంట్రల్ ప్రావిన్సులకు మాత్రమే ఎటువంటి మిగులు లేదు. బెంగాల్ విషయంలో కేంద్ర ప్రభుత్వానికి చెల్లించాల్సిన వాటాను మినహాయించడం ద్వారా ఈ లోపాన్ని అనుకున్న దానికంటే ఎక్కువగానే నివారించడం జరిగింది. సెంట్రల్ ప్రావిన్సులకు సంబంధించి ప్రామాణిక ఆదాయంకన్నా ఎక్కువగా ఉన్న ప్రామాణిక వ్యయం నిజానికి అతి స్వల్పం. ఈ రెండు రాష్ట్రాల విషయంలో తప్ప, మిగిలిన అన్ని రాష్ట్రాలకు చెప్పుకోతగిన మిగులే ఉంది. ఇక ఇప్పుడు మనం వాస్తవ సంఖ్యలను తీసుకుని వాటిని ప్రామాణిక సంఖ్యలతో పోల్చుదాం. ముందుగా, రాష్ట్రబడ్జెట్లలోని ఆదాయల విషయాన్ని పరిశీలిద్దాం. వాస్తవంగా వసూలైన ఆదాయం ప్రామాణిక ఆదాయం కంటే తగ్గిందా? రాష్ట్రాలలో వాస్తవంగా వసూలైన ఆదాయాలను, నూతనచట్టం క్రింద చేసిన ఆర్థిక కేటాయింపుల ప్రకారం ఉంటుందనుకున్న సాధారణ ఆదాయంతో ఈ క్రింది పట్టిక పోల్చుతుంది.

రాష్ట్రాల ఆదాయాలు[1]

| రాష్ట్రాలు | ప్రామాణిక ఆదాయం | ప్రామాణిక ఆదాయంపై పెరుగుదల లేక తరుగుదల | |
|---|---|---|---|
| | | 1921-22 | 1922-23 |
| మద్రాసు | 14,98,02 | 60,57 | 40,41 |
| బొంబాయి | 12,09,70 | 1,57,47 | 2,22,36 |
| బెంగాల్ | 8,55,28 | 31,25 | 60,58 |
| యు.పి. | 12,29,88 | 1,04,43 | 1,28,79 |
| పంజాబ్ | 9,73,51 | 1,00,15 | 1,64,75 |
| బర్మా | 8,24,28 | 1,75,05 | 1,76,29 |
| బీహార్, ఒరిస్సా | 4,30,39 | 15,76 | 32,26 |
| సెంట్రల్ ప్రావిన్సెస్ | 4,36,37 | 79,43 | 99,86 |
| అస్సాం | 1,81,46 | 22,60 | 23,60 |

ఏ రాష్ట్రం విషయంలోనూ వసూలైన ఆదాయం ప్రామాణిక ఆదాయంకంటే తగ్గలేదన్న వాస్తవాన్ని ఈ పట్టిక చాలా స్పష్టంగా చూపుతోంది. అయితే రాష్ట్రాల ప్రామాణిక ఆదాయం ప్రామాణిక వ్యయం మధ్యగల తేడాకు వసూలైన ఆదాయంలోని పెరుగుదల సమంగా ఉందా? అని అడగవచ్చు. ఈ విషయంపై కొంచెం దృష్టిసారిస్తే, ఈ క్రింది పట్టిక చెపుతున్న వాస్తవాలు ఆసక్తికరంగా ఉంటాయి.

1. కొత్తపన్నులను మినహాయించి.

## రాష్ట్ర ఆదాయాల పెరుగుదల

| రాష్ట్రాలు | ప్రామాణిక మిగులు | ప్రామాణిక మిగులుపై వసూలైన మిగులుపెరుగుదల లేదా తరుగుదల | |
|---|---|---|---|
| | | 1921-22 | 1922-23 |
| మద్రాసు | 90,82 | -30,25 | -50,41 |
| బొంబాయి | 54,67 | 1,02,80 | 1,68,19 |
| బెంగాల్ | -5,85 | 25,40 | 54,73 |
| యు.పి. | 1,23,32 | -18,89 | 5,47 |
| పంజాబ్ | 62,82 | 37,33 | 1,01,93 |
| బర్మా | 39,50 | 1,35,55 | 1,36,79 |
| బీహార్, ఒరిస్సా | 9,69 | 6,07 | 22,57 |
| సెంట్రల్ ప్రావిన్సెస్ | 3,43 | 76,00 | 96,43 |
| అస్సాం | 3,21 | 19,39 | 20,39 |

ఒక్క మద్రాసు రాష్ట్రంలో తప్ప మరేఇతర రాష్ట్రం విషయంలోనూ వసూలైన మిగులు ప్రామాణిక మిగులు కంటే తక్కువగా లేదని ఈ సంఖ్యలనుబట్టి స్పష్టమవుతోంది. ప్రామాణిక మిగులుకన్నా, వసూలైన మిగులు అధికంగా ఉన్నచోట ఆ అధికం బాగా ఎక్కువగా ఉంది. అందువల్ల, అంచనా వేసిన సాధారణ ఆదాయాల కన్నా, రాష్ట్రాల ఆదాయాలు తక్కువగా ఉండడం వల్లనే రాష్ట్రాలలో ఆర్థికలోటు ఉంటోందని చెప్పజాలము. పైపెచ్చు రాష్ట్రాల సాధారణ వ్యయాలకు అవసరమైన దానికంటే ఎక్కువగానే ఆదాయాలు ఉన్నాయి. అందువల్ల ఈ వాస్తవాలను బట్టి నిజాయితీగా తీసుకోగల నిర్ణయమేమంటే, రాష్ట్రాల వ్యయంలో అసాధారణ పెరుగుదల కారణంగానే రాష్ట్రాలలో లోటు ఏర్పడుతోంది.[1] ఈ అభిప్రాయానికి మద్దతుగా కావాల్సిన ఆధారాన్ని ఈ క్రింది పట్టిక ఇస్తుంది.

| రాష్ట్రాలు | ప్రామాణిక వ్యయం | ప్రామాణిక వ్యయంపై పెరుగుదల లేదా తరుగుదల | |
|---|---|---|---|
| | | 1921-22 | 1922-23 |
| మద్రాసు | 14,07,20 | 3,08,73 | 3,11,35 |
| బొంబాయి | 11,55,03 | 2,97,77 | 3,87,14 |
| బెంగాల్ | 8,61,13 | 2,49,47 | 1,75,77 |
| యు.పి. | 11,06,56 | 3,43,31 | 2,79,09 |
| పంజాబ్ | 9,10,69 | 3,12,55 | 3,57,75 |
| బర్మా | 7,81,78 | 2,42,73 | 4,05,92 |
| బీహార్, ఒరిస్సా | 4,20,70 | 65,27 | 93,10 |
| సెంట్రల్ ప్రావిన్సెస్ | 4,38,80 | 1,02,96 | 1,23,37 |
| అస్సాం | 1,78,25 | 41,20 | 44,30 |

1. ఈ వాస్తవానికి సంబంధించిన సంక్షిప్త సమీక్ష కోసం - ఇంతకు మునుపు వక్కాణించిన భారత ప్రభుత్వ లేఖను చూడండి.

అందువల్ల రాష్ట్రాల పరిస్థితిని పటిష్టమైన పునాదులపై ఉంచేందుకు వ్యయాన్ని తగ్గించి, పన్నులను పెంచడమొక్కటే పరిష్కార మార్గమన్న రాజ్యకార్యదర్శి అభిప్రాయానికి, మనమూ వచ్చాం.

తమ భద్రతకు అత్యవసరమైన పన్నుల పెంపకం, వ్యయం తగ్గింపు చర్యలను చేపట్టేందుకు రాష్ట్రాలకు ఉన్న అవకాశాలేమిటి? ఈ సందర్భంగా, ప్రముఖ ఆర్థికవేత్త శ్రీ జేమ్స్‌విల్సన్ ఒకప్పుడు చెప్పిన సూక్తిని వక్కాణించడం సబబుగా ఉంటుంది.

"ఆర్థిక విధానమనేది కేవలం అంకెలమయం కాదు అదొక గొప్ప విధానం. పటిష్టమైన ఆర్థికవిధానం లేకుండా పటుత్వమైన ప్రభుత్వం సాధ్యంకాదు. పటుత్వమైన ప్రభుత్వం లేకుండా పటిష్టమైన ఆర్థిక విధానం సాధ్యంకాదు".

ఈ సూక్తిలో సత్యమంటూ ఏదైనా ఉంటే, రాష్ట్రప్రభుత్వాలు పొదుపు చర్యలను లేదా పన్నులు పెంచడానికి చర్యలు చేపట్టగలవా లేదా అనేది, సంస్కరణ చట్టం ప్రకారం రాష్ట్రాలలో ఏర్పరచిన ప్రభుత్వవ్యవస్థ పటిష్టమైనదా కాదా అనేదానిపై ఆధారపడిఉంటుంది. సంస్కరణల చట్టం క్రింద రాష్ట్రాలలో ఏర్పరచిన ప్రభుత్వ వ్యవస్థ స్వభావమేమిటి? ఇంతకు మునుపులాగా రాష్ట్రకార్యనిర్వాహకవర్గం గవర్నర్‌తోనే ఏర్పరచుకుందా, నూతన సంస్కరణల చట్టం గవర్నర్, మంత్రివర్గంతో కూడిన కార్యనిర్వాహక వర్గాన్ని ఏర్పరచింది. కేంద్రం నుండి వేరుచేసి రాష్ట్ర అంశాలుగా పేర్కొన్నవాటిని తిరిగి "రిజర్వుడ్" "బదిలీ" అంశాలుగా విభజించింది. మొదటి అంశాలకు (రిజర్వుడ్) గవర్నర్, రెండవ అంశాలకు (బదిలీ) మంత్రివర్గం బాధ్యులు.

రాష్ట్ర కార్యనిర్వాహక వర్గంలో రిజర్వుడ్ అంశాలకు అధిపతిగా ఉన్న గవర్నర్ ఇంతకు మునుపులాగానే రాష్ట్రశాసన సభకు బాధ్యుడుకాడు. గవర్నర్‌ను రాష్ట్ర శాసన సభ తొలగించలేదు. ఈ రకంగా చూస్తే రాష్ట్రాలలోని కార్యనిర్వాహకవర్గం పార్లమెంటేతర కార్యనిర్వాహకవర్గమే. రాష్ట్ర కార్యనిర్వాహక వర్గంలో మరో భాగంగా ఉంటూ "బదిలీ" అంశాలకు అధిపతిగా ఉన్న మంత్రివర్గం రాష్ట్రశాసన సభలోని ఎన్నికైన సభ్యుల ద్వారా నియమించ బడుతుంది. దాదాపుగా ప్రజల ఓట్లద్వారా ఏర్పడిన రాష్ట్రశాసనసభకు మంత్రివర్గం బాధ్యత వహిస్తుంది. మంత్రివర్గాన్ని రాష్ట్ర శాసనసభ తొలగించగలదు. ఈ రకంగా చూస్తే రాష్ట్ర కార్యనిర్వాహక వర్గం పార్లమెంటరీ కార్యనిర్వాహక వర్గమే.

రాష్ట్ర కార్యనిర్వాహక వర్గంలోని రెండు భాగాలకు సంబంధించి రాష్ట్ర శాసన సభే అత్యున్నత అధికారాలను కలిగి ఉన్నది. శాసనాలను చేసేందుకు పూర్తి అధికారాలను కలిగి ఉండడమే కాకుండా, వాటిని వివరించి, అన్వయించడంలో తిరుగు లేని సంపూర్ణాధికారాలను కలిగి ఉంది. రాష్ట్ర బడ్జెట్‌కు సంబంధించిన అంశాలను ఆమోదించడంలోను, నిధులను మంజూరు చేయడంలోనూ దానికి గల అధికారాలు

సంపూర్ణమైనవి. అయితే సంస్కరణల చట్టంలోని ఒక నిబంధన[1] ఇలా పేర్కొంటోంది. "రిజర్వ్‌డ్ అంశానికి సంబంధించిన బాధ్యతను నెరవేర్చడానికి ఒక వ్యయం అవసరమని రాష్ట్రగవర్నర్ (రిజర్వ్‌డ్ అంశాల అధిపతి) ప్రమాణీకరించినట్లయితే, రాష్ట్రశాసనసభ దానికి అడ్డుచెప్పినా, ఆ డిమాండ్‌ను ఆమోదించే అధికారం స్థానిక ప్రభుత్వానికి ఉంది". అటువంటి ప్రభుత్వం పటిష్ట ఆర్థికవిధాన సమస్యలను పరిష్కరించగలదా? ఈ ద్వంద్వ కార్యనిర్వాహక వర్గంలోని ఒక భాగం అంటే గవర్నర్, వ్యయాన్ని తగ్గించడానికి గాని, పన్నులను పెంచడానికిగానీ పెద్దగా ఆసక్తి కనపర్చడన్నది సుస్పష్టం. రాష్ట్ర కార్యనిర్వాహక వర్గంలోని ఈ భాగం పార్లమెంటు ఆమోదం ద్వారా తన అధికారాన్ని సంపాదించుకొంటుంది. పన్ను చెల్లింపుదారు ప్రయోజనాలను పరిగణలోకి తీసుకోకుండా గవర్నర్ సర్టిఫికెట్ మద్దతుతో, పార్లమెంట్ ఆమోదం ద్వారా ఎటువంటి విధానాన్నయినా అనుసరించే స్వేచ్ఛ దానికుంది. శాసన అభిమతాన్ని త్రోసిపుచ్చుతూ సర్టిఫయిచేసే ఈ అధికారం బాధ్యతా రహితమైన దుబారాకు దారితీయవచ్చునని జాయింట్ రిపోర్ట్ రచయితలు గ్రహించారు. దీనికి ప్రతిగా గవర్నర్ అధికారాలను తగ్గించేందుకుగాను మంత్రివర్గానికి అధికారం ఇవ్వాలని ప్రతిపాదించారు. ఏ రాష్ట్రంలోనూ మంత్రివర్గం అనుమతిలేకుండా "రిజర్వ్‌డ్" అంశాల ప్రయోజనాల దృష్ట్యా కూడా ఎటువంటి పన్ను విధించకూడదు[2] అన్న నిబంధనను రూపొందించడం ద్వారా ఈ అధికారాన్ని మంత్రివర్గానికి ఇవ్వాలని జాయింట్ రిపోర్ట్ రచయితలు ప్రతిపాదించారు.

**అతివాదులు** - సంస్కరణలు ఏమాత్రం సరిపోవని వాదించే భారత రాజకీయ వేత్తలు - ఈ నిబంధన పట్ల విముఖత వ్యక్తం చేశారు. మంత్రులను బలిపశువులను చేసి ప్రజలలో వారిని అప్రతిష్టపాలుచేసే ఉద్దేశ్యంతో ఈ నిబంధనను రూపొందించారని వారు భావించారు. అయితే వారి వ్యతిరేకులైన "మితవాదులు" - ఇప్పుడు వీరు తమను తాము ఉదారవాదులుగా పిల్చుకుంటున్నారు. అలా ఎందుకు పిల్చుకుంటున్నారో ఎవరికీ తెలియదు - ఆ నిబంధన ఉద్దేశ్యమేమిటో స్పష్టంగా తెలుసుకోగలిగారు. ఈ నిబంధనే కనుక అమలులోకి వచ్చినట్లయితే మంత్రివర్గం అనేది కేవలం బయటనుండి సలహాయిచ్చే వర్గంగానే కాక బడ్జెట్ పరిష్కార విషయంలో శక్తివంతమైన అధికారాన్ని పొందగలదని గ్రహించారు. రిజర్వ్‌డ్ అంశాలతోసహా ఏ అంశానికి సంబంధించిన బడ్జెట్ ప్రతిపాదనలనైనా సమర్థించుకోలినప్పుడూ ఏ మంత్రీ కూడా కొత్త పన్నులకు సంబంధించిన ప్రతిపాదనలను అంగీకరించమని శాసనసభను ఒప్పించలేడన్నది వాస్తవం. ఈ వాస్తవం దృష్ట్యా రిజర్వ్‌డ్ అంశాలపై మంత్రివర్గ ప్రభావమన్నది తప్పనిసరిగా పొదుపు, కుదింపుల దిశలోనే ఉంటుందని మితవాదుల అభిప్రాయం. మితవాదుల అర్థవివరణ సరిగానే ఉంది. దేశానికి కొత్త పన్నుల భారం పడినా సరే మంత్రివర్గానికి ఈ అధికారం ఉండాలని వారు పట్టుబట్టడంకూడా

1 1919 భారత ప్రభుత్వచట్టం, సెక్షన్ 11(2)(ఎ)

2 జాయింట్ రిపోర్ట్ : పేరా 256

సరైనదే... అయితే వివాదం రగడలో, సంస్కరణల ఔచిత్యం గురించి ప్రజలను ఒప్పించే అభిలాషతోనూ మంత్రివర్గం ఎలా పనిచేస్తుందనే విషయంలోనూ, గవర్నర్ బృందాన్ని ఎలా అదుపు చేస్తుందనే విషయంలోనూ విచిత్రమైన ఊహాజనిత అభిప్రాయాలను వెలిబుచ్చారు. ఈ అభిప్రాయాలు బ్యూరోక్రసీని భయపెట్టాయి. "రిజర్వుడ్" అంశాలకు కేటాయింపులు చేసే అధికారాన్ని మంత్రివర్గ దయాదాక్షిణ్యాలకు వదలిపెట్టడం ప్రమాదకరమని బ్యూరోక్రసీ గగ్గోలుపెట్టింది. రిజర్వుడ్ అంశాలకు బడ్జెట్ కేటాయింపులను తిరస్కరించడం ద్వారా తలఎత్తే పరిణామాలకు ఎటువంటి బాధ్యత వహించని మంత్రివర్గానికి ఈ అధికారం ఇవ్వడం ప్రమాదకరమని బ్యూరోక్రసీ గగ్గోలుపెట్టింది. ఈ వాదనలోని పటిమను జాయింట్ రిపోర్ట్ రచయితలు గ్రహించారు.[1] సముచిత పద్ధతిలో వ్యవహరిస్తూ సముచితంగా పనిచేయగల వ్యక్తుల పైనే ఈ ఏర్పాట్లు విజయం ఆధారపడి ఉంటుందని వారు అంగీకరించారు. "రిజర్వుడ్" అంశాల సక్రమపాలనకు అవసరమని కౌన్సిల్ భావించిన వ్యయాన్ని సమకూర్చేందుకు, పన్నులు విధించడానికిగాని లేదా తమ కేటాయింపులు తగ్గించుకోవడానికి గాని మంత్రులు సహకరించరని ఊహించడాన్ని వారు తిరస్కరించడం కూడా సరైనదే. అయితే మితవాదుల అనాలోచిత ఆనందానికి భయపడిన బ్యూరోక్రసీ ఎంత సముచితంగా వ్యవహరించే వ్యక్తులైనా కార్యక్రమాలకు నిధులను కేటాయించే విషయం వచ్చేసరికి తమలాగే సముచితంగా వ్యవహరించే వ్యక్తులతో కూడా పూర్తిగా విభేదించగలరని బ్యూరోక్రసీ వాదించింది. ఒక వర్గం అభివృద్ధి విషయం గురించే ఆలోచిస్తే మరొకవర్గం వాటా ధనాన్ని పొందటం గురించే ఆలోచిస్తుందని వారు అభిప్రాయపడ్డారు. అటువంటి అనుచితంగా ప్రవర్తించే సందర్భాలను ఊహించడం కష్టంకాదని అది అభిప్రాయపడింది. ఉదాహరణకు అని బ్యూరోక్రసీ ఇలా వాదించింది. ఒక రిజర్వుడ్ అంశంపై కొత్తగా భారీవ్యయం చేయడం తప్పనిసరి అని గవర్నర్ భావించాడనుకొందాం. అయితే అందుకోసం కొత్తపన్నులను విధించమని కాని, తమ పరిధిలోని అంశాల వ్యయాన్ని తగ్గించుకోమనికాని మంత్రివర్గాన్ని కోరలేడు. ఇక అప్పుడు గవర్నర్ తన విశేషాధికారాల క్రింద ఆ వ్యయానికి కావాల్సిన కేటాయింపులను రాబోయే బడ్జెట్‌లో చేయమని పట్టుబడతాడు. ఫలితంగా తమ బదిలీ అంశాలకు మంత్రులకు తగినంత నిధులు మిగలవు. అప్పుడేం జరుగుతుంది. అప్పుడు మంత్రులు కేవలం తమ అంశాల అవసరంకోసం కొత్తపన్నులను విధిస్తారా? ఆ అవసరంకూడా గవర్నర్ తన డిమాండ్లను తగ్గించుకోవడానికి ఇష్టపడని కారణంగా ఏర్పడింది. అటువంటి పద్ధతి రక్షణలేనిది, ప్రేరేపితమైనది, బాధాకరమైనది అవుతుందని బ్యూరోక్రసీ పేర్కొన్నది. బ్యూరోక్రసీ మరొక ఉదాహరణను కూడా చెప్పింది. సంబంధిత మంత్రులు తమ అవసరాలకోసం పన్నులు విధించాలని అనుకున్నారనుకుందాం. అయితే అటువంటి చర్యలను శాసనసభ తిరస్కరిస్తే, శాసనసభ విశ్వాసంకోల్పోయినందుకు గాను మంత్రులు రాజీనామాచేయాలా?

1. జాయింట్ రిపోర్ట్, పేరా. 257.

జాయింట్ రిపోర్ట్ రచయితలముందు బ్యూరోక్రసీ మరొక సంధిగ్ధపరిస్థితిని కూడా ఉంచింది. తమ అధీనంలోని అంశాలు ప్రయోజనంకోసం మంత్రులు ఒక కొత్త పన్నును విధిందారనుకుందాం. తదుపరి బడ్జెట్‌లో రిజర్వుడ్ అంశానికి సంబంధించిన ఒక కొత్త అవసరం కోసం బదిలీ అంశాల వ్యయాన్ని తగ్గించి కొత్త పన్నును విధించడం తప్పనిసరి అని గవర్నర్ భావించడానుకుందాం. తాము బాధ్యత వహించని అంశాలకు తాము విధించే పన్నుల ద్వారా వచ్చే ఆదాయం వెళ్లడం మంత్రులకు ఇష్టం లేక దానిని అంగీకరించకపోవచ్చు. అప్పుడేంచేయాలి? ఈ సమస్యలను తప్పించుకోవడానికి ఆ నిబంధనను తొలగించి దాని స్థానంలో సంక్రమణ నిబంధనలలో ఈ క్రింది మార్పులు చేశారు.

**పన్నులు మరియు అప్పులు.**

**30.** రాష్ట్రానికి సంబంధించి పన్నులను పెంచడం లేదా రాష్ట్రాదాయాలపై అప్పుతీసుకోవడానికి సంబంధించిన అన్ని ప్రతిపాదనలను తన కార్యనిర్వాహకవర్గ సమితితో కలసి గవర్నర్, మరియు మంత్రులు సమావేశమై పరిశీలించాల్సి ఉంటుంది. అయితే ఆ ప్రతిపాదనలపై నిర్ణయాన్ని మాత్రం ఆ ప్రతిపాదనలను గవర్నరు లేదా తన కార్యనిర్వాహక కమిటితో సహా గవర్నరు, మంత్రులు ఎవరు ప్రతిపాదిస్తే వారే తీసుకోవాల్సి ఉంటుంది.

**బదిలీ అంశాల పాలనకు ఆదాయాల కేటాయింపు**

**31.** రిజర్వుడ్, బదిలీ అంశాల పాలనకు అయ్యే వ్యయం ముందుగా రాష్ట్రాల సాధారణ ఆదాయాలు, మిగులుల నుండి తీసుకోవాల్సి ఉంటుంది. రిజర్వుడ్, బదిలీ అంశాలకు సంబంధించి అయ్యే వ్యయప్రతిపాదనలను రూపొందించే విషయం ఆ రెండు అంశాలకు బాధ్యులైనవారి మధ్య జరిగే అంగీకారం పై ఆధారపడి ఉంటుంది.

**అంగీకారానికి రాని పక్షంలో అనుసరించాల్సిన పద్ధతి**

**32.** 1. బడ్జెట్ తయారీ సమయంలో రిజర్వుడ్ బదిలీ అంశాలకు నిధుల కేటాయింపు విషయంలో తన కార్యనిర్వాహక వర్గసమితికి, మంత్రులకు మధ్య అంగీకారం కుదిరే అవకాశం లేదని గవర్నర్ భావించినట్లయితే, లిఖిత పూర్వకమైన ఆదేశాలద్వారా రాష్ట్ర ఆదాయాలు, మిగులులనుండి రిజర్వుడ్, బదిలీ అంశాలలోని ఏఏ అంశానికి ఎంత కేటాయించాలో స్పష్టంచేయవచ్చు.

2. ఈ నియమం క్రింద చేసే కేటాయింపును గవర్నర్ తన విచక్షణ ప్రకారం చేయవచ్చు లేదా తన అభ్యర్థన మేరకు గవర్నర్ జనరల్ నియమించే ప్రత్యేక నివేదికను అనుసరించి చేయవచ్చు.

**కేటాయింపుల ఆజ్ఞ కాలపరిమితి**

33. అటువంటి ఆజ్ఞ (వెంటనే రద్దుచేయకపోయినట్లయితే) ఆ ఆజ్ఞలో పేర్కొన్నంత కాలం అమలులో ఉంటుంది. అయితే కాలం అప్పుడున్న శాసనసమితి కాలపరిమితికన్నా తక్కువ ఉండకూడదు. అంతకుమించి ఒక సంవత్సరంకన్నా ఎక్కువ ఉండకూడదు.

తన కార్యనిర్వాహకవర్గసమితి, మంత్రులు కోరినట్లయితే గవర్నరు ఏ సమయంలోనైనా ఆ ఆజ్ఞను రద్దుచేయవచ్చు. వారిమధ్య కుదిరిన అంగీకారం ప్రకారం కొత్త ఆజ్ఞను జారీ చేయవచ్చు.

గవర్నర్ జనరల్ నియమించిన అధికార నివేదిక ప్రకారం జారీచేసిన ఆజ్ఞ అయితే మాత్రం, దానిని రద్దుచేసే ముందు గవర్నర్ జనరల్ అనుమతి పొందాలి.

**కేటాయింపుల ఆజ్ఞ షరతు**

34. ఈ నిబంధనల క్రింద జారీచేసే ప్రతిఆదేశమూ కూడా ఆదేశకాలంలో విధించిన కొత్తపన్ను మూలంగా ఆదాయంలో వచ్చిన పెరుగుదలను, శాసనసభ మరో విధంగా ఆదేశించినట్లయితే ఆ పన్నును ప్రభుత్వంలోని ఏ విభాగమైతే విధించిందో దానికి చెందేటట్లు చేయాలి.

**కేటాయింపుల ఆజ్ఞ విషయంలో అంగీకారం కుదరని పక్షంలో బడ్జెట్ తయారీ**

35. బడ్జెట్‌ను రూపొందించే సమయానికి ఈ నిబంధనలలో పేర్కొన్న విధంగా అంగీకారంకాని లేదా కేటాయింపులుకాని జరగనిపక్షంలో ముగుస్తున్న బడ్జెట్‌లో రిజర్వుడ్, బదిలీ అంశాలకు సగటును ఏ విధంగా కేటాయింపు చేశారు ఆ ప్రాతిపదికపైనే బడ్జెట్‌ను రూపొందించాలి.

ఈ విధంగా ఈ నిబంధనల ద్వారా, పూర్తిగా ఉచితానుచితలపైనే మరీ ఎక్కువగా ఆధారపడకుండా సందర్భానుసారంగా సమర్థవంతంగా వ్యవహరించేందుకు కట్టుదిట్టమైన జాగ్రత్తలు తీసుకోవడం జరిగింది. రిజర్వుడు అంశాలకు నిధులు కేటాయించడానికి మంత్రివర్గం తిరస్కరించినట్లయితే, ఆ కేటాయింపులు చేసేందుకు గవర్నర్‌కు అధికారం ఇచ్చారు. అలా గవర్నర్ చేసే కేటాయింపులకు కార్యనిర్వాహకవర్గంలోని రెండు భాగాలు కట్టుబడి ఉండేటట్లు చేశారు. అంతే కాకుండా రాష్ట్ర బడ్జెట్‌ను నిర్ణయించే అధికారం కలిగిన శాసనసభ రిజర్వుడ్ అంశాలకు చేసిన కేటాయింపులను తగ్గించినా లేదా తిరస్కరించినప్పటికీ, అవి అవసరమని భావించినట్లయితే శాసనసభను ఖాతరు చేయకుండా ఆ కేటాయింపులు చేసే అధికారాన్ని గవర్నర్‌కు కలిగించారు. మంత్రివర్గంతోపాటు సమంగా, గవర్నర్ ఆధీనంలోగల అంశాల అభివృద్ధికి కొత్తపన్నులు విధించడానికిగాని లేదా రుణాలను

తీసుకోవడానికి గాని గవర్నర్‌కు అనుమతి ఇచ్చారు. దీని ఫలితంగా ద్వంద్వకార్య నిర్వాహక వర్గంలోని ఒక భాగం అంటే గవర్నర్ పాదుపు గురించి కాని లేదా పన్నులు పెరగడం ద్వారా పడే అధిక భారం గురించికాని పెద్దగా ఆలోచిస్తాడనుకోవడానికి తక్కువ అవకాశాలున్నాయి. తనకు కావల్సిన నిధులు అందుబాటవుతున్నప్పుడు రాష్ట్ర ఆర్థికవ్యవస్థ స్థిరత్వం గురించి ఆలోచించే అవకాశాలు బహుతక్కువ. అందువల్ల, పటిష్టమైన ఆర్థిక వ్యవస్థను నెలకొల్పే సమస్యను పరిష్కరించేభారం పూర్తిగా బదిలీ అంశాలకు బాధ్యత వహించే మంత్రివర్గంపై పడుతుంది. ఎందుకంటే, పంపిణీ ప్రమాణీకరణ అధికారుల క్రింద అవసరమైన నిధులు లేకుండా పోయేది బదిలీ అంశాల విషయంలోనే. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిలో సమతుల్యత సాధించడానికి కొత్త పన్నులు విధించడమా లేక ఆర్థిక భారాన్ని మోయడమా అన్న సమస్య ఈ బదిలీ అంశాలకు బాధ్యులుగా ఉన్న మంత్రులపై పడుతుంది. ఎందుకంటే తమ అధీనంలో ఉన్న అంశాలకు ఇతరత్రా మార్గాలద్వారా తగినన్ని నిధులు సమకూర్చుకోగల పద్ధతులున్నప్పుడు గవర్నర్ పాదుపును పాటిస్తారని కాని లేదా కొత్త పన్నులు విధించే క్లిష్టతరమైన భారాన్ని నెత్తికెత్తుకుంటారని కాని అనుకోవడం సందేహాస్పదం. మరటువంటప్పుడు ప్రభుత్వంలోని మరొక భాగం అంటే మంత్రివర్గం పాదుపును పాటించే ప్రయత్నం చేస్తుందా? లేక కొత్త పన్నులు విధించే భారాన్ని తలకెత్తుకుంటుందా? శాసనసభ ప్రవృత్తిపై ఇది ఆధారపడి ఉంటుందన్నది సుస్పష్టం.

పన్నుల పెరుగుదలకు సంబంధించిన ప్రాజెక్టులను శాసనసభ సముఖంగా ఉండదన్న విషయాన్ని ముందుగా గుర్తుంచుకోవాలి. ఈ సందర్భంగా బర్క్ చెప్పిన సూక్తిలో నిజం ఉంది.[1] "ప్రభుత్వ ఆర్థికవ్యవస్థ జీర్ణావస్థకు చేరుకుందని ప్రజలకుచెప్పి పన్నులు విధించడం క్రూరమే కాకుండా పాగరుబోతుతనం కూడా అవుతుంది. ప్రజలుపై పన్నులు విధించి ఆర్థికవ్యవస్థను మెరుగు చేసే ముందు రాజనీతిజ్ఞులెప్పుడూ ముందుగా సమస్య పరిష్కారం పట్ల శ్రద్ధ చూపాల్సి ఉంటుంది. చెప్పుకో తగిన రీతిలో పన్నులు చెల్లించి అందుకు అనుగుణంగా లాభాలను పొందడమా లేక ఎటువంటి పన్నులు చెల్లించకుండా అతి తక్కువ లాభాన్ని లేదా అసలు లాభాన్నేమీ పొందకుండా ఉండడం ప్రజలకు మరింత అనుకూలమా?

ఈ ప్రశ్నకు ఆర్థిక తత్వవేత్తలు ఇచ్చే సమాధానమేదైనప్పటికీ, పన్నుల భారాన్ని భరించడంలో అతి తక్కువ సామర్థ్యం ఉన్న భారతదేశంలాంటి పేదదేశంలో పన్నుల పెంపుదలకు చేసే ప్రతిపాదన క్రూరంగా కాకపోయినా ప్రజలకెప్పుడూ అసంతృప్తినే కలిగిస్తుందన్నది నిస్సందేహం. దీనికి తోడు ఎన్నికలలో శాసన సభ్యుల గెలుపు అవకాశాలను దెబ్బతీస్తాయనే ఉద్దేశ్యంతో పన్నుల పెరుగుదలకు చేసే ప్రతి ప్రతిపాదనా

1. రిఫ్లక్షన్స్ ఆన్ ది రివల్యూషన్ ఇన్ ఫ్రాన్స్

తిరస్కరించబడుతుంది. శాసనసభలో స్థానం పొందడానికి నామినేషన్ పద్ధతి ఉన్నంతకాలం ఓటర్ల అభిప్రాయాలను పట్టించుకోవడం అనవసరం. కాని శాసన సభ స్థానం ఓటర్ల బహుమతి అయినప్పుడు, తమ ఆదాయాన్ని కత్తిరించే శాసనసభ్యునికి ఓటర్లు మద్దతు ఇచ్చే అవకాశాలు బహుస్వల్పం. కొత్త పన్నుల ద్వారా వచ్చే ప్రయోజనాలు ఎక్కువగానే ఉన్నా ఓటర్లు మద్దతు ఇవ్వకపోవచ్చు. అధిక భారమైన పన్నులు విధిస్తోందంటూ బ్యూరోక్రసీపై ఆరోపిస్తూ అధికారాన్ని సంపాదించిన రాజకీయ పార్టీ అంత సులభంగా అదే విధానాన్ని అనుసరించి అవమానాల పాలవడానికి తనకుతానుగా సిద్ధంకాదు. "రిజర్వుడ్", "బదిలీ" అంశాలపట్ల శాసనసభకు ఉన్న ప్రత్యేకమైన ధృక్పథంకూడా పన్నుల పెరుగుదలకు శాసనసభకు ఉన్న వ్యతిరేకతకు మరింత బలం చేకూరుస్తోంది. "రిజర్వుడ్" జాబితాలోని అంశాలు ఎక్కువగా శాంతిభద్రతలకు సంబంధించినవి. "బదిలీ" అంశాలు ఎక్కువగా అభివృద్ధికి సంబంధించినవి. ఇంతకు మునుపు చెప్పినట్లుగా, సంస్కరణల చట్టం రాకముందు శాంతి భద్రతలకోసం అభివృద్ధిని త్యాగంచేసే విధానాన్ని బ్యూరోక్రసీ అనుసరించేది. అందువల్ల సవరించిన రాజ్యాంగం క్రింద అభివృద్ధికి దారితీసే అంశాలకు అనుకూలంగా పరిస్థితులను మార్చడాన్ని శాసనసభ్యులు లక్ష్యంగా పెట్టుకుంటారన్నది సుస్పష్టం. పన్నులు పెంచడానికి వారికి ఉన్న విముఖత బదిలీ అంశాల పట్ల వారికి ఉన్న పక్షపాతం వల్ల రిజర్వుడ్ అంశాలకు కేటాయించిన నిధులను తగ్గించడానికి మంత్రులు తీసుకునే తీవ్రచర్యకు సంబంధించిన ప్రతిపాదనలను వారు ఆహ్వానించేందుకు అనుకూలంగా ఉంటారు. బదిలీ అంశాల ప్రయోజనాల కోసం ఏ మేరకు రిజర్వుడ్ అంశాలలో పొదుపును పాటించేందుకు మంత్రులు ప్రయత్నిస్తారనే విషయంపై మంత్రుల పట్ల శాసన సభ్యులు అనుసరించే ధృక్పథం ఆధారపడి ఉంటుంది. ఆ విధంగా ఆదాయాన్ని పెంచేందుకు ఎక్కువ అవకాశాలు లేని పక్షంలో, కార్యనిర్వాహక వర్గంలోని రెండుపక్షాలు అంటే పంపిణీ ప్రమాణీకరణ అధికారుల మద్దతు ఉన్న గవర్నర్, బడ్జెట్ అధికారాలు కలిగిన ప్రజా శాసనసభ మద్దతు ఉన్న మంత్రివర్గం తమతమ అంశాలను అభివృద్ధిచేసే విషయంలో పోటీపడి ఒక దానిపై మరొకటి పొదుపు చర్యలను రుద్దేందుకు ప్రయత్నిస్తాయి. పన్నులు విధించడానికి విముఖంగా ఉన్న శాసనసభ, పొదుపుచర్యలను నిరోధించగలిగే స్థితిలో ఉన్న గవర్నరు, తమ అంశాలను అభివృద్ధిచేసుకోవాలనే ఆత్రుతలో ఉన్న మంత్రివర్గం - ఈ మూడింటి మధ్య రాష్ట్ర ఆర్థికస్థితిలో సమతుల్యత నెలకొనే అవకాశాలు బహుతక్కువగా ఉన్నాయి.

అందువల్ల రాష్ట్రాలలో పటిష్టమైన ఆర్థికవిధానం లేనట్లయితే దానికి కారణం ద్వంద్వ ప్రభుత్వం మంచి ప్రభుత్వ వ్యవస్థకాకపోవడమే. ద్వంద్వ ప్రభుత్వం మంచి ప్రభుత్వం ఎందుకు కాదు? ఈ ప్రశ్నకు సమాధానం చాలా సులభమైనదే. ద్వంద్వ ప్రభుత్వం మంచి ప్రభుత్వ వ్యవస్థ ఎందుకుకాదూ అంటే అది సమిష్టి బాధ్యత అన్న సూత్రానికి వ్యతిరేకమైందికనుక. పాలనా యంత్రాంగం అనేది సజావుగా సామరస్యంగా పనిచేయాలి. అయితే అందుకోసం ప్రభుత్వ పని అవిభాజితం అన్న సూత్రాన్ని, దానిని అమలు

చేయడంలో పరిపాలనా భాద్యులందరూ సమిష్టిగా వ్యవహరించాలి అన్న సూత్రాన్ని కూడా గుర్తించాల్సి రావచ్చు. స్వభావసిద్ధంగా ప్రభుత్వపని అనేది అవిభాజితమైనది అన్న విషయం వాస్తవాలకు అనుగుణంగా ఉండకపోవచ్చు.

ఎందుకంటే, ఆచరణలో ప్రభుత్వవిధులన్నీ, స్థానికసంస్థలు, శాఖల మధ్య ఉమ్మడిగాను, విడివిడిగాను విభజితమై ఉంటాయి. అయినప్పటికీ వాటన్నిటి మధ్య ఉమ్మడి ఐక్యతా అంశం ఒకటి ఉంటుంది. అది వాటినన్నిటిని కలిపి ఉంచుతుంది. ఏ ప్రభుత్వ విధి విడిగా నిర్వహించబడదు. ప్రతీది మరొకదానిపై ప్రభావం చూపుతుంది. వివిధ విధులను విడివిడిగా నిర్వహించడం వల్ల క్రమబద్ధమైన అభివృద్ధి సాధ్యంకాదు. వాటిని ఐక్యంచేసే ఏదో ఒక శక్తి ఉంటే తప్ప క్రమబద్ధమైన అభివృద్ధి సాధ్యంకాదు. లేక పోయినట్లయితే ఒక శాఖలో ప్రారంభించిన కార్యక్రమం ఇతర శాఖల నుండి సహాయక చర్యలు కొరవడటం వల్ల విఫలం కావచ్చు సమిష్టి బాధ్యత అన్న సూత్రంలోనే అటువంటి ఐక్యతాశక్తి ఉంటుంది. అలా ఎందుకు ఉంటుందీ అంటే, హెర్న్ చెప్పినట్లుగా[1] సమిష్టి బాధ్యతా సూత్రం క్రింద "ప్రతిమంత్రి తన స్వంత శాఖలో తన సహచరులచేత ఆ శాఖకు గుర్తింపబడిన ఏజెంట్‌గా వ్యవహరిస్తాడు. అయినప్పటికీ మొత్తం మంత్రివర్గ నియంత్రణకు, పరిశీలనకు లోబడి ఉంటాడు. అయితే సమస్య తలఎత్తవచ్చు అని అనుకున్న సందర్భాలన్నిటిలోనూ, చతురత దృష్టితో కాకుండా గౌరవం దృష్ట్యా మంత్రివర్గ అభిప్రాయాన్ని తీసుకుంటాడు. ఎప్పుడైతే ఈ జాగ్రత్త తీసుకున్నాడో ఇక అప్పుడు ఆ చర్య మంత్రివర్గ ఉమ్మడిచర్య అవుతుంది."

తప్పో, ఒప్పో, సమిష్టి బాధ్యతపై ఆధారపడిన ఐక్య ప్రభుత్వాన్ని ఒక ఉమ్మడి సమన్వయ విధానం నడిపిస్తుంటుంది. కాని ప్రభుత్వ పనిని విభజించిన ద్వంద్వ ప్రభుత్వం కార్యవర్గంలోకి విభజితమైన బాధ్యతా అంశాన్ని చొప్పిస్తుందని చెప్పకతప్పదు. ద్వంద్వ ప్రభుత్వంలో విభజన సమాంతరంగానే కాక నిట్టనిలువుగా కూడా ఉందన్నది వాస్తవమే. అంతేకాదు పనిచేయడానికి రెండు వేరు వేరు కార్యనిర్వాహక వర్గాలను ఏర్పరచినప్పటికీ వాటికి వేరు వేరుగా రెండు శాసనసభలను కాని, వేరు వేరు చట్టాలను రూపొందించుకునే అవకాశం కాని, తమ తమ బడ్జెట్లను రూపొందించుకుని, స్వంతంగా తమ పన్నులు విధించడానికి కాని, రుణాలను తీసుకోవటానికి గాని, తమకు కేటాయించిన అంశాల పాలనకు సంబంధించి సిబ్బందిని నియమించుకొనటానికి కాని, జీత భత్యాలు, పెన్షన్‌లు ప్రత్యేకంగా ఏర్పాటుచేసుకోవడానికి కాని వీలు కల్పించలేదు.

రాష్ట్రాలలో అమలుచేసే ద్వంద్వ ప్రభుత్వంలో ఒక భాగంగా విలక్షణ ద్వంద్వ కార్యనిర్వాహక వర్గానికి కావాల్సిన ఈ ఏర్పాట్లలో అన్నిటినీ కాకపోయినా కొన్నిటినయినా సమకూర్చాలని భారత ప్రభుత్వం కూడా సూచించింది. అయితే దురదృష్టవశాత్తు నూతన

1. ది గవర్నమెంట్ ఆఫ్ ఇంగ్లాండ్ పే. 204.

రాజ్యాంగ రచయితలు ఇలా అభిప్రాయపడ్డారు[1] "ఒక దానితో మరొకటి కలగాపులగం కాకుండా, వాటికి తగినంతగా వేరు వేరు పరిధులను ఏర్పరచి, హంగు ఆర్భాటాలను సమకూర్చడంలో కంటే ఒకదానితో మరొకటి సంబంధాలను కలిగి ఉండేందుకు గల ప్రతి అవకాశాన్ని కల్పించడంలోనే నేర్పు ఉందని భావిస్తున్నాం"

"ఈ విధంగా ఏర్పడిన ప్రభుత్వం ఈ విధమైన ప్రత్యేక విధులను ఏక ప్రభుత్వంలో నిర్వహించాలి" "రాష్ట్ర బడ్జెట్‌ను కార్యనిర్వాహక వర్గం, ప్రభుత్వం కలసి రూపొందించాలి"[2] "అన్నదే మా ఉద్దేశ్యం"[3] అని జాయింట్ రిపోర్ట్ రచయితలు పేర్కొన్నారు.

విభజన, ఐక్యత అన్న రెండు సూత్రాల పరస్పర సంయోజనానికి లోబడి ఉండేటట్లు చేసి ద్వంద్వ ప్రభుత్వ పని విధానాన్ని సవరించడానికే ఈ సూచన చేశారన్నది నిస్సందేహం. ప్రభుత్వంలోని రెండు భాగాల బాధ్యతలను వీలున్నంత మేరకు స్పష్టంగా నిర్వచించడానికి విభజన అన్నసూత్రాన్ని, ఆ రెండుభాగాల మధ్య విధానాలు, లక్ష్యాల విషయంలో సమైక్యతను సాధించడానికి ఐక్యతా సూత్రాన్ని సూచించారన్నది నిస్సందేహం. కార్య నిర్వాహక వర్గంలోని ప్రతి భాగానికి ప్రత్యేకంగా సిబ్బందిని, సరంజామాను సమకూర్చడమూ అంటే విపత్తుకు దారితీయడమే. అయితే మంత్రులు బదలీ అంశాల విషయంలో వ్యవహరించేటప్పుడు శాసనసభ్యులు వారికి సలహా ఇస్తారని, శాసనసభ్యులు రిజర్వుడ్ అంశాల విషయంలో వ్యవహరించేటప్పుడు మంత్రులు వారికి సలహా ఇస్తారనే ఒక అవగాహన ఉండటం వల్ల ఈ పద్ధతి ద్వంద్వ ప్రభుత్వం విభజితమైన బాధ్యతా వ్యవస్థ అన్న వాస్తవాన్ని మార్చుచేయలేదు. ఇది, ఒక ఉమ్మడి విధానానికి అనుగుణంగా ప్రభుత్వపని సామరస్యంగాసజావుగా సాగేటట్లు చూసే వ్యవస్థ కాదు. పైపెచ్చు వ్యవస్థాపరమైన తగవులతో నిండిఉండే వ్యవస్థ ఇది. ద్వంద్వ ప్రభుత్వ వ్యవస్థకు, అరాచక వ్యవస్థకు మధ్య ఉన్న విభజనరేఖ బహు స్వల్పమైనది. అటువంటి వ్యవస్థను అమలుచేయలేదూ అంటే దానికి కారణం రెండు తాత్కాలిక పరిస్థితులే. రాజకీయ వైరుధ్యాల మూలంగా శాసనసభ తన శక్తి సామర్థ్యాల విషయంలో బలహీనపడటం ఒక కారణం. ఇక రెండవ కారణం, శాసనసభ ఇష్టా ఇష్టాల ప్రకారం కాకుండా గవర్నర్ అభిమతంపై ఆధారపడి శాసనసభ కాలపరిమితిపై మంత్రుల పదవీకాలం ఆధారపడి ఉండటం. శాసనసభ ఎన్నుకున్న వ్యక్తులను మంత్రులుగా అంగీకరించాల్సిన పనిలేకుండా, శాసనసభకు ఎన్నికైన వ్యక్తుల నుండి తనకు ఇష్టం వచ్చినవారిని మంత్రులుగా ఎంపిక చేసుకునేందుకు గవర్నర్‌ను అనుమతించడం, సంస్కరణల చట్టం ప్రధాన లక్ష్యమైన బాధ్యతాయుత ప్రభుత్వ సూత్రాన్ని ఘోరంగా అవహేళన చేయడమే గవర్నర్ విశ్వాసం ఉన్న మంత్రి, శాసనసభ విశ్వాసంఉన్న మంత్రి అనేవి పూర్తిగా విభిన్నమైన అంశాలు.

1. జాయింట్ రిపోర్ట్, పే. 199.
2. జాయింట్ రిపోర్ట్, పే. 180
3. జాయింట్ రిపోర్ట్, పే. 207

మంచి ప్రభుత్వానికి సంబంధించినంత వరకూ ఈ రెండింటి మధ్య గల తేడా 18, 19వ శతాబ్దాలలోని బ్రిటిష్ రాజకీయ చరిత్ర పుటలలో స్పష్టంగా విభజించబడింది. అటువంటి వ్యవస్థనే కనుక అమలుచేసి ఉన్నట్లయితే అది మొత్తం ఇంగ్లీష్ రాజ్యాంగ చరిత్రకు వ్యతిరేకమైన చర్య అయిఉండేది. అలా అనుకోవడానికి కారణం లేకపోలేదు. అలా అనుకోవడానికి ప్రత్యక్షంగా కనపడుతున్న కారణమేమంటే[1]

"మంత్రులను తొలగించే అధికారాన్ని వినియోగించడంలో శాసనసభకు ఎటువంటి అనుభవంలేదు. అటువంటి అధికారాన్ని ఉపయోగించితే కలగే పరిణామాలను ఎదుర్కోవడంలో శాసనసభకు అనుభవంలేదు. ప్రజలకు ప్రాతినిధ్యం వహించే శాసనసభ ఇష్టా యిష్టాల ప్రకారం పదవిలో ఉండటమన్న బాధ్యత. భారతదేశంలో ఎవరూ ఇంకా అంతగా అలవాటు పడలేదు. ఆచరణలోని అనుభవాల ద్వారానే ఈ గుణపాఠాలను నేర్చుకోగలుగుతారు.... శాసనసభకు ఎన్నికైన సభ్యుల నుండి మంత్రులను నియమించి, వారు శాసనసభలో సభ్యులుగా ఉన్నంతకాలమే పదవిలో ఉండే పద్ధతిని ప్రవేశపెట్టడం ద్వారా ఒక్కసారిగా బాధ్యతాయుత సూత్రమన్న దానిని ప్రవేశపెట్టడం జరిగింది. తద్వారా, పాలనాపరమైన బాధ్యతలు అప్పగించబడిన వారు తమను ఎన్నుకున్న ఓటర్లపట్ల పూర్తిగా బాధ్యతారహితంగా ఉండే పద్ధతికి స్వస్తి చెప్పబడింది."

ఈ సమర్థింపులో ఉన్న సహేతుకతను అర్థం చేసుకోవడం కష్టం. అనుభవం లేకుండా ఏదీ నేర్చుకోలేమని వాదించడం అర్థరహితం. వ్యక్తి లేదా సమూహానికి సరైన ప్రవర్తనకు కావల్సిందేమిటంటే, విషయాల విలువను అర్థాన్ని అవగాహన చేసుకోవడమే. అందుకోసం ఆచరణాత్మకంగా ప్రయత్నించడం అనవసరం. బాధ్యతాయుతమైన వ్యక్తులతో కూడిన శాసనసభకు మంత్రులను తొలగించడంద్వారా తలఎత్తే పరిణామాలు తెలిసే ఉంటాయని విశ్వసించవచ్చు. అందుకోసం అనుభవం ద్వారా నేర్చుకోవాలని ఎదురుచూడాల్సిన పనిలేదు. మంత్రులను ఓటర్లకు బాధ్యులను చేశాం కాబట్టి వ్యవస్థ కూడా తక్కువ బాధ్యతాయుతమైనదేం కాదని వాదించడం కూడా పాండిత్య ప్రకర్ష తప్ప మరింకేం కాదు. ఇంగ్లీష్ రాజ్యాంగానికి సంబంధించి ఆస్టిన్ ఇలా వాదించారు[2]. "హౌస్ ఆఫ్ కామన్స్ అనేది తమను ఎన్నుకుని, నియమించిన వారందరికీ కేవలం ధర్మకర్త సంఘం లాంటిదే".

నిజమే అందులో సందేహం లేదు. రాజకీయ అర్థంలో ఓటర్లు అతి కీలకమైనవారే. వారే అసలైన సార్వభౌమాధికారులు అనికూడా మనం అనవచ్చు. ఎందుకంటే ప్రతి ప్రాతినిధ్య ప్రభుత్వ వ్యవస్థ లోనూ వారి మనోభిప్రాయాలదే పైచేయి. అయితే ప్రొఫెసర్ లైకీ ఇలా పేర్కొన్నారు.[3]

1. కాబినెట్ రిపోర్ట్, పే. 181
2. జ్యూరిస్ ప్రుడెన్స్, సంపుటి 1 సంచిక 4 పే. 253
3. ది ఆఫ్ కానిస్టిట్యూషన్ 8వ సంపుటి, 1915 పే 57.

"చట్టాన్ని రూపొందించే క్రమంలో ఓటర్లు చట్టపరంగా భాగస్వాములన్న అభిప్రాయాలు చట్టం ఓటరును చూసే దృష్టికి విరుద్ధమైనవి. బ్రిటిష్ రాజ్యాంగం క్రింద పార్లమెంటు సభ్యులను ఎన్నుకోవడమొక్కటే ఓటర్లకున్న చట్టపరమైన హక్కు. (భారత రాజ్యాంగం క్రింద కూడా అంతే). పార్లమెంట్ చేసే చట్టాన్ని రద్దు చేయడానికి గాని, ఆమోదించడానికి, చట్టాన్ని చేయమని చెప్పడానికి గాని ఓటర్లకు ఎటువంటి చట్టపరమైన హక్కు లేదు. ఓటర్ల అభిప్రాయానికి వ్యతిరేకంగా ఉందన్న కారణంగా ఒక చట్టం చెల్లదు అన్న వాదనను ఏ న్యాయస్థానమూ అంగీకరించలేదు."

భారత ఓటర్ల హోదా ఏమిటో ఇది స్పష్టంగా నిర్వచిస్తోంది. ఏ విధమైన చట్టపరమైన హక్కులు లేని ఇటువంటి ఓటర్లకు మంత్రులను బాధ్యులను చేయడమూ అంటే వాస్తవంలో బాధ్యతారహితులను చేయడమే. మంత్రుల నియామకానికి సంబంధించి ఈ ప్రత్యేకమైన పద్ధతిని సూచించేటప్పుడు రాజ్యాంగ రచయితలకు ఈ అంశాలు తెలియవనుకోవడం విశ్వసించతగ్గదిగా లేదు. రిజర్వుడ్ అంశాలకు అధిపతులుగా ఉన్నవారితో సహకరించగలరన్న వ్యక్తిని మంత్రిగా ఎంపిక చేసుకునేందుకు ఈ పద్ధతి అనుమతిస్తుండటం వల్లనే అనుసరించి ఉంటారు. శాసనసభ చేత తొలగించబడలేని వ్యక్తి దాని అభిలాషలకు అనుగుణంగా కొట్టుకుపోడన్న నమ్మకం కూడా మంత్రుల నియామకంలో ఈ పద్ధతిని అనుసరించడానికి బహుశ కారణమై ఉండవచ్చు. అయితే ఈ పద్ధతిలో కూడా శాసనసభవేటు నుండి మంత్రులు పూర్తిగా తప్పించుకోలేరు. శాసనసభ్యులతో సాన్నిహిత్యాన్ని పెంచుకున్న మంత్రి, అందుకు ప్రతిఫలంగా శాసనసభలకు అనుకూలంగా కనుక ప్రవర్తించక పోయినట్లయితే బడ్జెట్ సమయంలో క్షేమంగా బయటపడలేని ప్రమాదకర పరిస్థితుల్లో ఉంటాడు. బడ్జెట్‌లో మంత్రి పొందుపరచిన ప్రతిపాదనలను శాసనసభ మెజారిటీ ఓటుతో తిరస్కరించే అవకాశం ఉంది. అప్పుడు మంత్రి కాని గవర్నర్ కానీ జోక్యం చేసుకోలేరు. ఇక అప్పుడు రాజీనామా చేయడమొక్కటే మంత్రికి మిగిలిన మార్గం.

ఏమైనప్పటికీ, వైఫల్యం చెందకుండా ద్వంద్వ ప్రభుత్వాన్ని కాపాడాయనుకుంటున్న పరిస్థితులు కేవలం తాత్కాలికమైనవే. రాజకీయ వైరుధ్యాలు అనేవి క్షణికమైన దశ తప్ప మరింకేం కాదు. సంస్కరణల తరువాత రెండవసారి వచ్చే శాసనసభకు మంత్రి లొంగి ఉండాల్సి వస్తుంది. ప్రస్తుతానికంటే ఈ శక్తులు త్వరలోనే సంఘటితమవుతాయి. ద్వంద్వ ప్రభుత్వ ఖచ్చితంగా విఫలమవుతుంది.

మిశ్రమ కార్యనిర్వాహక వర్గాలు, విభజితమైన బాధ్యత, విధుల విభజన, ప్రత్యేకించబడిన అధికారాలు మంచి ప్రభుత్వవ్యవస్థను తయారుచేయలేవు. మంచి ప్రభుత్వ వ్యవస్థ లేనిచోట పటిష్టమైన ఆర్థికవ్యవస్థను ఆశించటానికి కూడా అవకాశాలు బహుతక్కువ. సమిష్టి బాధ్యత కలిగిన అవిభాజిత ప్రభుత్వాన్ని కలిగి ఉండటమే ఈ సమస్యకు మౌలిక పరిష్కారం. అయితే ఒక ఉమ్మడిస్థానం నుండి యావత్తు ప్రభుత్వం తన అధికారాన్ని ఆమోదాన్ని పొందినప్పుడే అదిసాధ్యం. అటువంటి లక్ష్యాన్నే వీలైనంత త్వరలో సాధించగలమని అభిలషిద్దాం. ఈ ద్వంద్వ ప్రభుత్వం తాత్కాలికమైన దేనని తెలుసుకోవటం ప్రోత్సాహకరంగానే

ఉంది. అయితే తాత్కాలిక దశ ఎంతకాలమన్నది ప్రశ్న. బాధ్యతాయుత ప్రభుత్వవ్యవస్థను ఇముడ్చుకో గలిగేందుకు భారతదేశం ప్రస్తుతం సంసిద్ధం కాలేదన్న ఊహాపైన ద్వంద్వ ప్రభుత్వాన్ని ప్రవేశపెట్టి సమర్థింపు ఆధారపడి ఉంది. అవిద్య, రాజకీయ అనుభవం లేకపోవడం కారణంగా తమ అవసరాలేమిటో తెలుసుకుని, తెలివిగా తమ అభిమతాన్ని తమ ప్రతినిధులను ఎన్నుకపరచి అందును అనుగుణంగా వారు ప్రవర్తించేటట్లు చేయడానికి భారతీయ ఓటర్లకు సమయం పడుతుందని, తమకున్న సామాజిక దురభిప్రాయాల మూలంగా, విద్యాపంతులు సామాన్యప్రజలను దోపిడీచేయడానికి తమ రాజకీయాధికారాన్ని దుర్వినియోగపరిచే అవకాశం ఉందని, అందువల్ల బాధ్యతాయుత ప్రభుత్వవ్యవస్థకు భారత దేశం ఇంకా సంసిద్ధం కాలేదన్నది ఈ వాదన. ఈ మౌలిక వాస్తవాన్ని దృష్టిలో ఉంచుకునే తొలిదశలో ప్రవేశపెట్టి బాధ్యతాయుత వ్యవస్థకు తరువాత దశలో ప్రవేశపెట్టే బాధ్యతాయుత వ్యవస్థను స్థాయిలోను, పరిమాణంలోను తేడా ఉండాలని వాదిస్తున్నారు. ప్రస్తుతం ప్రజలను ఐక్యంగా ఉంచిన శక్తులు, వాటికి సంతృప్తికరమైన ప్రత్యామ్నాయాలు రూపొందకముందే పూర్తిగా వైదొలగకుండా జాగ్రత్తపడవలసి ఉంటుంది. అయితే దీనికి భిన్నంగా ఈ మౌలిక వాస్తవం కనుమరుగు అయ్యే వరకు వేచి ఉండాల్సిన అవసరం లేదని కొందరు వాదించారు.[1]

"అన్ని దేశాలలోనూ ప్రథమదశలో బాధ్యతను కొంతమంది ప్రజలకు మాత్రమే అప్పగించడం జరిగింది. కొద్దిమంది చదువుకొన్నవారి చేతుల్లోనే ప్రభుత్వం ఉండేది. వారు సహజంగానే, విద్యావ్యాప్తి జరిగి, ఓటు హక్కు విస్తృతమయ్యే వరకు చదువురాని సామాన్య ప్రజల ప్రయోజనాలను పరిరక్షించేవారు"

ఇది భారతదేశంలోని రాజకీయ అతివాదులు, సామాజిక మితవాదులు చేసే వాదన, ఈ వర్గాలవారు సామాన్య ప్రజలపట్ల చూపుతున్న అమానుష, క్రూర, కఠిన ప్రవర్తనను పక్కన పెడితే, సత్యం వారి వైపే ఉంటుంది. ప్రతిదేశంలోనూ సామాజిక అణచివేత, సామాజిక దురన్యాయల కారణంగా అణచివేయబడుతున్న తాడిత పీడిత ప్రజలు ఉంటూనే ఉన్నారు. అయితే ఈ కారణంగా రాజకీయాధికారం లేని దేశమంటూ ఏదీ లేదు. ఈ వాదనను చేసేవారు ఒక వాస్తవాన్ని మరచిపోతున్నారు. నీగ్రోలతో ఉన్న అమెరికాని, హీటాస్‌తో ఉన్న జపాన్ కాని సామాజిక అసమానతను రూపుమాపకుండానే రాజకీయాధికారాన్ని కలిగి ఉన్నాయి. అవి సైనికశక్తిని కలిగి ఉండటమే దానికి కారణం. సైనికశక్తి, నైతికశక్తి అనేవి రాజకీయస్వేచ్ఛకు రెండు ప్రధాన సాధనాలు. సైనికశక్తి పెంపొందించుకోలేని దేశం నైతిక శక్తిని పెంపొందించుకోవాల్సిందే. ఆ విధంగా భారత రాజకీయ సమస్య పూర్తిగా సామాజిక సమస్యే. అందువల్ల భారత సామాజికసమ్యస్య పరిష్కారాన్ని కాయిదా వేసుకొలదీ తన సొంత ప్రజల అభిమతానికి, అధికారానికి లోబడే స్వేచ్ఛాయుత ప్రభుత్వాన్ని పొందేరోజు వాయిదాపడుతూ ఉంటుంది.

□□

1. భారత ప్రభుత్వ బిల్లుపై జాయింట్ సెలక్ట్ కమిటీ ముందు వి.జె. పటేల్, ఎం. మాధవరావులు ఇచ్చిన సాక్ష్యాలు. హౌస్ ఆఫ్ కామన్స్ పత్రాలు 1919లోని 203. పే. 106

# ది ఎకనమిక్ జర్నల్
# ది జర్నల్ ఆఫ్ ది రాయల్ ఎకనమిక్ సొసైటీ

సంపాదకులు:- జె. ఎం. కీన్స్, డి.హెచ్. మ్యాక్ గ్రెగర్

సంపుటి XXXVI

లండన్, మాక్ మిలన్ అండ్ కో, లిమిటెడ్

న్యూయార్క్, దిమాక్‌మిలన్ కంపెనీ

1926


సమీక్ష: పేజీ 111

**ది ఎవల్యూషన్ ఆఫ్ ప్రొవిన్షియల్ ఫైనాన్స్ ఇన్ బ్రిటిష్ ఇండియా**

**రచయిత: బి. ఆర్. అంబేద్కర్**

**(లండన్: పి.ఎస్.కింగ్ అండ్ సన్స్.**

**పేజీలు XXI + 285, 15 $**

ఈ తరహాకు సంబంధించిన వాటిలో రెండు పుస్తకాలు మాత్రమే భారతదేశం పట్ల మనకు గల అవగాహనను పెంపొందించగలవని చాటుకోగలిగినవి. మిగిలిన వన్నీ భారతీయ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు లాంటివే. పాఠకులకు మింగుడుపడని అంశాలను ఆసక్తికరంగా మలచి చదివించేరీతిలో అంబేద్కర్ ఈ పుస్తకాన్ని రాశారు. ఆర్థిక రచయితలు ఇప్పటివరకూ భారతదేశంలోని రాష్ట్రాల ఆర్థిక పరిస్థితి అన్న అంశాన్ని నిర్లక్ష్యంచేస్తూ వచ్చారు. ప్రభుత్వం ప్రచురించిన నివేదికలు, దానికి సమర్పించిన మెమొరాండాలు మినహా దాదాపుగా ఈ అంశం మీద పుస్తకాలు లేవనే చెప్పాలి. 'ది ఎవల్యూషన్ ఆఫ్ ప్రొవిన్షియల్ ఫైనాన్స్ ఇన్ బ్రిటిష్ ఇండియా' చారిత్రక దృక్పథం నుండి రాసిన ఉపయుక్తమైన పరిచయ రచన అనే చెప్పుకోవాలి. ఇది సమగ్రమైనది కాకపోయినప్పటికీ, ఇది ఖచ్చితంగా ఒక అగ్రగామి రచన అనే చెప్పుకోవాలి. ఈ పుస్తకంలో నాలుగు భాగాలున్నాయి. మొదటి భాగం 1833 నుండి 1873 వరకు గల చరిత్రను వివరిస్తుంది 1873లో కొత్తపాలన ప్రారంభమైనప్పుడు కేంద్రీకృతవ్యవస్థ విఫలమైన వ్యవస్థగా రుజువు చేయబడింది. "స్థానిక ప్రభుత్వాలను ఏజెంట్లు, సేవకులు వలే కాకుండా అపారమైన భారత ఆదాయ వనరులకు భాగస్వాములను చేయాలని" కేంద్రీకృత వ్యవస్థ వ్యతిరేకులు అభిలషించారు. ఆ విధంగా వారు ప్రస్తుత సంస్కరణలను ఊహించారు. అయితే దీనికి కూడా వ్యతిరేకత బలంగా ఉండడంలో సహజంగానే రాజీమార్గంతో

పరిష్కారం కుదిరింది. ఆ వివరాలను రెండవ భాగంలో పొందుపరచారు. 'కేటాయింపుల ద్వారా బడ్జెట్', 'కేటాయించిన ఆదాయాల ద్వారా బడ్జెట్', 'ఆదాయాలలో వాటాల ద్వారా బడ్జెట్' వంటి అనేక పద్ధతులను వివరించారు. అయితే ఇవేవి కూడా ఆశించిన ఫలితాలను ఇవ్వడంలో విజయం సాధించలేకపోయాయి. ఇక మూడవభాగంలో కేంద్ర-రాష్ట్రాల మధ్య ఉన్న ఆర్థిక సంబంధాలను విశ్లేషణాత్మకంగా వివరించే ప్రయత్నం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వాలు చట్టం ప్రకారం స్వతంత్రమైనవి కాకుండా క్రమబద్ధీకరించబడుతూ వస్తున్నాయి. పరిశీలించినట్లయితే ఇది కూడా ఒక ఆసక్తికరమైన అంశమే అయ్యేది. అయితే రచయితకు అది అంత మౌలికమైన ముఖ్యఅంశంగా కనిపించలేదు. నూతన సంస్కరణలను ప్రవేశపెట్టినప్పటి నుండి వచ్చిన ఆర్థిక మార్పులకు నాలుగవ భాగాన్ని కేటాయించారు. అయితే ఈ అంశానికి ఇచ్చిన పరిగణన అంతగా బాగోలేదు. విషయ సంక్లిష్టత, దానికి కేటాయించిన నిడివి తక్కువగా ఉండటం బహుశా దానికి కారణమై ఉండవచ్చు. ప్రస్తుత ద్వంద్వ ప్రభుత్వ వ్యవస్థ క్రింద మంచి ఆర్థిక విధానాన్ని ఆశించలేమనేది అంతిమంగా తేల్చి చెప్పిన నిర్ణయం. ఖచ్చితంగా ప్రస్తుత ద్వంద్వ ప్రభుత్వ వ్యవస్థ క్రింద మంచి ఆర్థిక విధానాన్ని ఆశించడం కష్టమే మరి.

అత్యంత వివాదాస్పదమైన అంశాన్ని నిష్పాక్షిక పద్ధతిలో చర్చించినందుకు రచయితను అభినందించాల్సిందే.

డబ్ల్యు. ఎస్. థాచర్.

# 3వ గ్రంథం

# రూపాయి సమస్య
# దాని ఆరంభం - పరిష్కారం


**బి.ఆర్. అంబేద్కర్**

బొంబాయి, సిడెన్ హామ్ కాలేజ్ ఆఫ్ కామర్స్
అండ్ ఎకనామిక్స్‌లో రాజకీయ అర్థశాస్త్ర విభాగంలో
కొంతకాలం ప్రొఫెసర్‌గా పనిచేశారు.



లండన్
పి.ఎస్. కింగ్ & సన్ లిమిటెడ్
ఆర్క్‌వర్ట్ హౌస్, 2 & 4 గ్రేట్ స్మిత్ స్ట్రీట్
వెస్ట్ మినిస్టర్
1923

మా అమ్మ నాన్నలు

నాచదువు విషయంలో చేసిన త్యాగాలకు,
చూపిన విజ్ఞతకు వారిపట్ల నాకుగల కృతజ్ఞతా బద్ధతకు
చిహ్నంగా వారి జ్ఞాపకాలకు

**అంకితం**

# భారత కరెన్సీ, బ్యాంకింగ్ చరిత్ర

# భారత కరెన్సీ, బ్యాంకింగ్ చరిత్ర

రచన

**బి.ఆర్. అంబేద్కర్**

బొంబాయి, సిడెన్ హామ్ కాలేజ్ ఆఫ్ కామర్స్ అండ్ ఎకనమిక్స్‌లో
రాజకీయ అర్థశాస్త్ర విభాగంలో కొంతకాలం ప్రొఫెసర్‌గా పనిచేశారు

మా అమ్మ నాన్నలు

నాచదువు విషయంలో చేసిన త్యాగాలకు,
చూపిన విజ్ఞతకు వారిపట్ల నాకుగల కృతజ్ఞతా బద్ధతకు
చిహ్నంగా వారి జ్ఞాపకాలకు

**అంకితం**

# రెండవ ముద్రణకు ముందుమాట

రూపాయి సమస్య అనే గ్రంథం మొదటిసారిగా 1923లో ముద్రితమైంది. ముద్రితమైన నాటి నుండి దానికి మంచి ఆదరణ లభించింది. ఈ ఆదరణ ఎంత ఎక్కువగా ఉందీ అంటే ఒకటి రెండు సంవత్సరాలలోనే మొత్తం పుస్తకాలన్నీ అమ్ముడు పోయాయి. అయితే దురదృష్టవశాత్తు రెండవ ముద్రణను నేను తీసుకురాలేక పోయాను. ఎందుకంటే, ఆర్థిక శాస్త్ర విషయాల నుంచి న్యాయశాస్త్రం, రాజకీయాల పైకి నేను దృష్టి మరల్చడంతో రెండవ ముద్రణ కార్యభారాన్ని చేపట్టగల సమయం నాకు లేకుండా పోయింది. అందువల్ల నేను మరొక పథకం రూపొందించాను. భారత కరెన్సీ మరియు బ్యాంకింగ్ చరిత్రను ఈ నాటి వరకు రెండు సంపుటలుగా తీసుకు రావాలని నిర్ణయించాను. అందులో రూపాయి సమస్య మొదటి సంపుటంగాను 1923 నుండి గల భారత కరెన్సీ మరియు బ్యాంకింగ్ చరిత్ర రెండవ సంపుటం గాను ఉంటాయి. ఇప్పుడు ప్రజలకు అందిస్తున్న ఈ గ్రంథం కేవలం మరో పేరుతో ఉన్న రూపాయి సమస్య పునర్ముద్రణ మాత్రమే. 1923లో ముద్రితమైన రూపాయి సమస్య మూల గ్రంథంలో మార్పులు చేయదగినంతగా భారత కరెన్సీ రంగంలో 1923 తరువాత కొత్తగా చెప్పదగిన, రాయదగిన అంశాలేవీ లేవని ఆర్థిక శాస్త్ర బోధనారంగంలో ఉన్న మిత్రులు కొంతమంది నాకు హామీ ఇచ్చారు. ఈ పునర్ముద్రణ ప్రజలను పూర్తిగా కాకపోయినా పాక్షికంగానైనా సంతృప్తిపరచగలదని నేను ఆశిస్తున్నాను. రెండవ సంపుటం కోసం వారు ఎక్కువ కాలం వేచి ఉండాల్సిన అవసరం ఉండదని నేను వారికి హామీ ఇస్తున్నాను. వీలైనంత తక్కువ జాప్యంతో రెండవ సంపుటాన్ని తీసుకురావాలని నేను కృతనిశ్చయంతో ఉన్నాను.

**బి.ఆర్. అంబేద్కర్**

రాజగృహ
బొంబాయి,
7-5-1947

# విషయ సూచిక


| చాప్టర్ | | పేజి |
|---|---|---|
| | *రెండవ ముద్రణకు ముందుమాట* | 333 |
| | *రచయిత ముందుమాట* | 337 |
| | *తొలి పలుకు - ఆచార్య ఎడ్విన్ కానన్* | 341 |
| I | ద్వంద్వ ప్రమాణం నుంచి రజత ప్రమాణానికి | 345 |
| II | రజత ప్రమాణం - దాని సామ్యంలో అస్తవ్యస్తం | 388 |
| III | రజత ప్రమాణం - దాని అస్థిరతవల్ల ఏర్పడిన దుష్పరిణామాలు | 425 |
| IV | స్వర్ణ ప్రమాణ దిశగా | 456 |
| V | స్వర్ణ ప్రమాణం నుంచి స్వర్ణ మారకపు ప్రమాణానికి | 500 |
| VI | మారకపు ప్రమాణ స్థిరత్వం | 516 |
| VII | స్వర్ణ ప్రమాణాన్ని తిరిగి స్వీకరించడం | 581 |

# మొదటి ముద్రణకు ముందుమాట

కింది పుటల్లో, వినిమయ ప్రమాణం (Exchange Rate) ఏర్పాటుకు దారితీసిన సంఘటనలను వివరించడానికీ ఆ ప్రమాణానికి చెందిన సిద్ధాంతపరమైన ప్రాతిపదికను పరిశీలించడానికి నేను ప్రయత్నించాను.

ఈ విషయానికి గల చారిత్రక దృక్పథాన్ని వివరించడంలో ఇంతకు ముందే ఇతరులు చెప్పిన అంశాలను తిరిగి ప్రస్తావించకుండా జాగ్రత్తపడ్డాను. ఉదాహరణకు వినిమయ ప్రమాణం వాస్తవ పనితీరును వివరించటంలో, నేను చేసిన విమర్శను పాఠకులు అర్థం చేసుకోడానికి తగిన సాధారణ వివరణ ఇవ్వడంతోనే నేను సంతృప్తి చెందాను. మరిన్ని వివరాలు కావాలంటే వాటన్నిటినీ ఇతర గ్రంథాల్లో సవిస్తరంగా వివరించడం జరిగింది. ఆ వివరాలన్నిటినీ ఇక్కడ తిరిగి చెప్పడం అనావశ్యకమవుతుంది. అంతే కాకుండా అది నా వాదానికి సంబంధించిన ధోరణిని అస్పష్టం చేస్తుంది. అయితే ఇతర విషయాలకు సంబంధించి, ఇతర రచయితలు అనుసరించిన చారిత్రక దృక్పథం కంటె విస్తృతమైన దృక్పథాన్ని అనుసరించాను. భారతీయ కరెన్సీమీద ప్రస్తుతం లభిస్తున్న గ్రంథాలు, 1893 నాటి సంస్కరణలకు దారితీసిన పరిస్థితులకు సంబంధించి ఏ విధమైన భావననూ, కనీస అవగాహననూ సమకూర్చడం లేదు. కరెన్సీ సంక్షోభంలో ఇమిడి ఉన్న సమస్యలనూ ఆ సమస్యలకు ప్రతిపాదించిన పరిష్కారాలనూ పాఠకులే స్వయంగా పరిశీలించుకోడానికి వీలుగా అతని కొక సమ్యక్‌దృష్టిని సమకూర్చేందుకు ప్రాచీన చరిత్రను వివరించడం ఆవశ్యకమని భావిస్తాను. ఈ దృష్ట్యా, భారతీయ కరెన్సీ చరిత్రలో అత్యంత నిర్లక్ష్యానికి గురయిన క్రీ.శ. 1800 నుంచి 1893 వరకూ గల మధ్యకాలంలో నేను అడుగుపెట్టాను. ఇతర రచయితలు, వినిమయ ప్రమాణ చరిత్రను హఠాత్తుగా ప్రారంభించడమే కాకుండా, వినిమయ ప్రమాణమనే భావనను మొట్టమొదట భారత ప్రభుత్వం ఆలోచించిన ప్రమాణమేనని కూడా ప్రచారం చేశారు. ఈ భావన శుద్ధ తప్పని నేను భావిస్తాను. వాస్తవానికి, స్వర్ణప్రమాణం స్వర్ణ వినిమయ ప్రమాణంగా మారిన విధానమే భారతీయ కరెన్సీలో అత్యంత ఆసక్తికరమైన అంశం. అందువల్ల ఈ తప్పును బహిర్గతం చేయడానికి ప్రస్తుతం మరుగున పడిపోయిన పాత వాస్తవాలు కొన్నిటిని తిరిగి వివరించవలసి ఉంటుంది.

సిద్ధాంతపరమైన కోణం నుంచి చూస్తే ఆచార్య కేన్స్ గ్రంథం తప్ప, వినిమయ ప్రమాణానికి చెందిన శాస్త్రీయ ప్రాతిపదికను పరిశీలించడానికి ప్రయత్నించే గ్రంథం ఏదీ కనిపించదు. అయితే ఆచార్య కేన్స్ పరిష్కార మార్గాలలో నా అభిప్రాయాలు నిశితంగా సంఘర్షిస్తాయి. వినిమయ ప్రమాణానికి అనుకూలంగా ఆయన ప్రతిపాదించిన దాదాపు

ప్రతి ప్రతిపాదన విషయంలోనూ మామధ్య విభేదాలు పొడసూపాయి. మనం రూపాయి సాధారణ కొనుగోలు శక్తిని స్థిరీకరిస్తే తప్ప మరేదీ రూపాయిని స్థిరీకరించలేదనే ప్రాథమిక వాస్తవం నుంచీ ఈ విభేదం ప్రారంభమవుతుంది. ఈ ప్రాథమిక వాస్తవాన్ని కేన్స్ విస్మరించినట్లు తోస్తుంది. ఈ ప్రమాణం (వ్యాధి) లక్షణాలను సూచిస్తుందే గానీ నయం చేయదు; వాస్తవానికి వ్యాధిని తీవ్రతరం చేస్తున్నదని నా భావన.

పరిష్కార విషయంలో సైతం, నాలాగా వినిమయ ప్రమాణాన్ని వ్యతిరేకించిన అధిక సంఖ్యాకులతో నేను మళ్ళీ విభేదిస్తున్నానని భావిస్తాను. బంగారానికి సార్థకమైన పరివర్తనీయతను కల్పించడమే రూపాయిని స్థిరీకరించే ఉత్తమ మార్గమని పేర్కొనడం జరిగింది. రూపాయిని స్థిరీకరించడంలో ఇదొక మార్గమని నేను కూడా భావిస్తాను. కానీ నిర్ణీతమైన జారీ పరిమితితో మార్చడానికి వీలులేని రూపాయిని సమకూర్చడమే మరింత ఉత్తమ మార్గమని నేను భావిస్తాను. ఈ విషయంలో సలహా చెప్పే అవకాశం నాకున్నట్లయితే, భారత ప్రభుత్వం రూపాయలను కరిగించి, వాటిని బంగారంగా అమ్మివేసి, వచ్చిన ఆదాయాన్ని రెవిన్యూ ప్రయోజనాల కోసం వినియోగించాలనీ ఆ శూన్యాన్ని మార్చడానికి వీలులేని కాగితంతో పూరించాలనే నేను ప్రతిపాదిస్తాను. అయితే ఇది చాలా విప్లవాత్మకమైన ప్రతిపాదన కావచ్చు. కాబట్టి, ఆ ప్రతిపాదన ఎంతో సౌష్ఠవమైనదని భావించినప్పటికీ దానికోసం నేను పట్టుబట్టాను. ఏది ఎట్లయినా, ప్రజలకి మాత్రమే కాకుండా ప్రభుత్వానికి కూడా టంకశాలలను మూసేయడమనేది కీలకమైన అంశం. ఒకసారి ఇది అమలు జరిగితే, నిర్ణీతమైన జారీతో కూడిన రూపాయి కరెన్సీతో చట్టబద్ధంగా బంగారం మీద ఆధారపడ్డ భారతీయ కరెన్సీ, ఇంగ్లీషు కరెన్సీ వ్యవస్థలో పొందుపరిచిన నియమాలను అనుసరిస్తాయని చెప్పడానికి నేను సాహసిస్తాను.

గతంలో పౌలర్ కమిటీ చేసిన సిఫార్సులను అనుసరించాలని నేను ప్రతిపాదించడం లేదని గమనించవలసి ఉంటుంది. భారతీయ కరెన్సీని స్వర్ణప్రమాణం నుంచి స్వర్ణ వినిమయ ప్రమాణానికి మార్చడాన్ని వ్యతిరేకించిన వారందరూ ప్రభుత్వం ఆ కమిటీ సిఫార్సులను యథాతథంగా పాటించినట్లయితే అంతా చక్కబడుతుందని అభిప్రాయపడ్డారు. ఆ అభిప్రాయంతో నేను ఏకీభవించలేను. అందుకు భిన్నంగా ప్రభుత్వం ఆ సిఫార్సులను పాటించడం వల్లనే భారతీయ కరెన్సీ అట్లా రూపాంతరీకరణ చెందిందని నేను భావిస్తాను. కొంతమంది ఆ నివేదికను జ్ఞానానికి ప్రామాణికంగా పరిగణించారు. నేను మాత్రం దాన్ని అజ్ఞానానికి ప్రామాణికంగా పరిగణిస్తాను. ఎందుకంటే, స్వర్ణప్రమాణాన్ని సిఫార్సు చేస్తూ, అత్యంత సహజమైన కరెన్సీ నియమాలు, ప్రజావసరాల కనుగుణంగా ప్రభుత్వం, తన సొంత బాధ్యత మీదనే రూపాయి నాణేలను ముద్రించాలని సిఫార్సు చేసి, తద్వారా హెర్‌స్సెల్ కమిటీ మూర్ఖత్వాన్ని శాశ్వతం చేసిన కమిటీ ఇదే అని నేను భావిస్తాను. ఇట్లా సిఫార్సు చేస్తున్నప్పుడు మొదట సిఫార్సు రెండోదానికి భంగకరమని కూడా గమనించలేదు.

వాస్తవానికి, నేను వాదించినట్లుగా, మనం భారతీయ కరెన్సీకి స్థిరమైన ఆధారం కల్పించాలంటే పీలర్ కమిటీ నియమాలను వదిలిపెట్టాలి.

విషయ పరిశీలనలో నేను ప్రారంభించిన కరెన్సీ నియమాల మీద చర్చ కొంత సుదీర్ఘంగా సాగిందని నాకు తెలుసు. ఈ విధంగా చేయడాన్ని నేను రెండు రకాలుగా సమర్థించుకొంటాను. ఒకటి; భారతీయ కరెన్సీకి సంబంధించిన ఇతర రచయితలతో నేను తీవ్రంగా విభేదించాను కాబట్టి మితిమీరిన వివరణ అనే ఆరోపణకు గురయినా సరే నా దృక్పథాన్ని - దృఢపరచడం అవసరమని నేను భావించాను. అయితే నా రెండో సమర్థన నాకు గొప్ప సాకు నందిస్తూ ఉంది. ప్రాథమికంగా నేనీ గ్రంథం భారత ప్రజల ప్రయోజనం కోసం రాశాను. కరెన్సీ నియమాలకు సంబంధించి వీరి అవగాహన ఆశించినంత మంచి స్థాయిలో ఉండదు. ఒక వాదాన్ని అవసరమైన స్థాయికన్నా తక్కువగా వివరించడం కంటే ఎక్కువగా వివరించడం మేలని అంగీకరించిన విషయాలే కదా! ఈ వివరణ మీదనే నా నిష్కర్షలు ఆధారపడి ఉన్నాయి.

భారతీయ కరెన్సీ విషయంలో 1913 వరకూ స్వర్ణ వినిమయ ప్రమాణమనేది భారత ప్రభుత్వం అంగీకరించిన ధ్యేయం కాదు. అదే సంవత్సరంలో నియమించిన చాంబర్లెన్ కమిషన్, ఈ స్వర్ణ వినిమయ ప్రమాణాల కొనసాగింపుకు అనుకూలంగా నివేదిక సమర్పించినప్పటికీ యుద్ధం ముగిసేవరకూ ఆ కమిషన్ సిఫార్సులను అమలుచేయడం జరగదని భారత ప్రభుత్వం వాగ్దానం చేసింది. ఆ విధంగా ఆ సిఫార్సులను విమర్శించే అవకాశం ప్రజలకు లభించింది. అయితే, యుద్ధం ముగింపు సమయంలో వినిమయ ప్రమాణం పునాదులు కదిలిపోయినప్పుడు, భారత ప్రభుత్వం, తన వాగ్దానాన్ని విస్మరించింది. ఎవరెంత ఆక్షేపించినప్పటికీ స్మిత్ కమిటీ పరిశీలనాంశాలను పరిమితం చేసింది. ఈ పరిమితం చేయడం ఎంతవరకు చేసిందంటే తిరుగులేనిదిగా వినిమయ ప్రమాణం స్థిరపడేటందుకు కావలసిన చర్యలను మాత్రమే స్మిత్ కమిటీ సిఫారసు చేయవలసి ఉంటుంది. ప్రస్తుతం, స్మిత్ కమిటీ సిఫార్సులు వినిమయ ప్రమాణానికి స్థిరత్వం చేకూర్చలేకపోయాయి కనుక, ప్రభత్వమూ ప్రజలూ కూడా భారత కరెన్సీ వ్యవస్థను మరింత పటిష్టమైన పునాది మీద ఉంచాలని కోరుకొంటున్నట్లు అనుకోవాలి. ఈ తరుణంలో ఈ అధ్యయనాన్ని ప్రచురించడంలో గల నా ధ్యేయం ఈ లక్ష్యసాధనకు ఒక ప్రాతిపదికను సూచించడమే.

లండన్ విశ్వవిద్యాలయం (అర్థశాస్త్ర పీఠిక)లో ఆచార్యుడూ నాకు గురువూ అయిన ఆచార్య ఎడ్విన్ కానన్‌కు కృతజ్ఞతాంజలులు సమర్పించకుండా ఈ పీఠికను ముగించలేను. నా పట్ల ఆయనకుగల సానుభూతికి నా ప్రయత్నం పట్ల ఆయన చూపించిన ప్రత్యేక శ్రద్ధకు నేను ఆయనకు ఎంతో రుణపడి ఉన్నాను. ఈ రుణం ఎప్పటికీ తీర్చుకోలేనిది. ఈ గ్రంథంలో నేను వ్యక్తం చేసిన అభిప్రాయాలతో ఆయనకు ఎలాంటి సంబంధం

లేకపోయినప్పటికీ ఈ గ్రంథం ఆయన సన్నిహిత పర్యవేక్షణలోనే పూర్తయిందని చెప్పడానికి నేనెంతో సంతోషిస్తున్నాను. సిద్ధాంతపరంగా నేను సాగించిన చర్చలను ఆయన సునిశితంగా పరిశీలించటం వల్లనే నేను చాలా తప్పుల నుంచి తప్పించుకోగలిగాను. ప్రూఫ్‌లో దిద్దటమనే నీరసమైన పనిని ఆనందంగా స్వీకరించిన విల్సన్ కళాశాలకు చెందిన ఆచార్య వాడియాకు నేను కృతజ్ఞతాబద్ధుడినై ఉన్నాను.

□□

# తొలిపలుకు

ఆచార్య ఎడ్విన్ కానన్

తన పుస్తకం గురించి కొన్ని మాటలు రాసే అవకాశం, శ్రీ అంబేద్కర్ నాకు కల్పించినందుకు నేను సంతసిస్తున్నాను.

ఆయన విమర్శతో నేను ఏకీభవించనని ఆయనకు బాగా తెలుసు. 1893లో, అప్పుడు ప్రతిపాదించిన పద్ధతి ననుసరించి రూపాయిని బంగారంతో పోల్చి ఒక నిర్ణీత నిష్పత్తిలో ఉంచారని విశ్వసించిన కొద్దిమంది ఆర్థికవేత్తలలో నేనొకడిని. ఆశించిన ఫలితాలు రాకుండా కొన్ని సంవత్సరాలు గడిచిపోయినా నేనా విశ్వాసానికి దూరంగా పోలేదు. (చూ. ఎకనామిక్ రివ్యూ, జూలై 1898 పుటలు 400-403). ఈ వ్యవస్థ పట్ల శ్రీ అంబేద్కర్‌కు గల విరోధభావంతో నేను ఏకీభవించలేను. పైగా ఈ వ్యవస్థ కూ, దాన్ని సమర్థించేవారికి వ్యతిరేకమైన ఆయన వాదనలలో చాలా వాటిని నేనంగీకరించను. అయితే ఆయన వాదనలు చాలా బలమైనవి. తప్పని నేను భావించిన ఆయన అభిప్రాయాల్లోనూ వాదనల్లోనూ ఉత్తేజకరమైన తాజాదనం చవిచూశాను. నాలాంటి వృద్ధ అధ్యాపకుడు అంబేద్కర్ చెపుతున్నటువంటి తీవ్రమైన మౌలికతకు చెందిన విపరీతమైన భావనలను అవి సునిశిత పరిశీలనను కాదనప్పుడు కూడా సహించగలడు.

అంబేద్కర్ వెలిబుచ్చిన ఆచరణాత్మకమైన న్యాయం విషయంలో ఆయన వాదం సరయినదనే ఆలోచించడం పట్ల మొగ్గుచూపాను. సాధారణ స్వర్ణ ప్రమాణానికి బదులు స్వర్ణ - వినిమయ వ్యవస్థను అనుసరించడం వల్ల దేశానికి సమకూరే ఏకైకలాభం ఏమంటే, అది చవకగా ఉండటమే. అంటే స్వర్ణప్రమాణం కంటె కొంచెం తక్కువ విలువయిన లోహద్రవ్యం అవసరమవుతుంది. అయితే ఈ విధానంలో మనం పొదుపుచేయగలిగింది చాలా తక్కువ మొత్తమే. పాలకులూ శాసన నిర్మాతలూ జోక్యం చేసుకోడానికి మరింత కష్టమైన కరెన్సీ ఉండటమనే ప్రయోజనంతో పోలిస్తే ఈ మొత్తం సూక్ష్మాతి సూక్ష్మం. సాధారణ స్వర్ణప్రమాణం, యుద్ధానికి ముందు మనం అనుకొన్నంత లోపరహితం కాదని రణాభిముఖత, తాటస్థ్యాలకు సంబంధించిన ఇటీవలి అనుభవం వల్ల తెలుస్తుంది. అయితే స్వర్ణ - వినిమయ ప్రమాణం కంటె లోప రాహిత్యానికీ వంచన రాహిత్యానికీ సాధారణ స్వర్ణప్రమాణం బాగా సమీపంగా ఉంటోంది. స్వర్ణ ప్రమాణాన్ని అర్థం చేసుకోనే పాలకుల, శాసన నిర్మాతల శాతం బాధాకరంగా చాలా తక్కువగా ఉంటుంది. అయితే స్వర్ణ వినిమయ వ్యవస్థను అర్థం చేసుకొనేవారి శాతం కంటె ఐది పది లేదా ఇరవై రెట్లు ఎక్కువగా ఉంటుంది. కొన్ని అనీతికర ప్రయోజనాలకు అనువుగా వక్రమార్గం పట్టించే

అవకాశం సాధారణ స్వర్ణ ప్రమాణంలో కంటె స్వర్ణ - వినిమయ పద్ధతిలో సాధారణ స్వర్ణ ప్రమాణం వ్యవస్థలో కన్నా గణనీయమైన స్థాయిలో ఉంటుంది. రూపాయి జారీకి సంబంధించిన తదుపరి విస్తరణను శాశ్వతంగా నిషేధించడం, కాలక్రమంలో భారతదేశానికి స్థిరమైన రూపాయిల నిల్వతోపాటు కరిగించదగిన, ఎగుమతి చేయదగిన బంగారు నాణేల కరెన్సీ చేకూరే విధంగా నిర్ణీత ధరకు టంకశాలలను బంగారు దిగుమతి దారులకు లేదా ఇతర అమ్మకందారులకు బహిర్గతం చేయడం అనే అంబేద్కర్ ప్రణాళిక, యూరోపియన్ పూర్వోదాహరణలను అనుసరిస్తుంది. పద్దెనిమిదో శతాబ్దంలో, వెండి నాణేల పద్ధతికి ప్రతికూలమైన నిష్పత్తిని లెజిస్లేచర్ అనుమతించింది కాబట్టి ఇంగ్లాండులో స్వర్ణ ప్రమాణాన్ని ప్రవేశపెట్టడం జరిగింది. పందొమ్మిదో శతాబ్దంలో ఫ్రాన్స్‌లోనూ ఇతర దేశాల్లోనూ ఇది అమల్లోకి వచ్చింది. ఎందుకంటే, వెండి నాణేల పద్ధతికి ఈ నిష్పత్తి అనుకూలంగా ఉన్నందువల్ల ఆయా దేశాల శాసనసభలు వెండి టంకశాలలను ఖచ్చితంగా మూసేశాయి. బంగారంతో పాటు సంపూర్ణంగా చట్టబద్ధమైన వెండి నాణేల ద్రవ్యరాశి కొనసాగటమనేది సిద్ధాంతరీత్యా కొత్త అంశమేమీ కాదు. ఫ్రాన్స్, జర్మనీ, యునైటెడ్ స్టేట్స్‌లలో కొంచెం చిన్న తరహాలో అయినప్పటికీ ఇదే అంశం చోటు చేసుకొన్నది.

కొన్ని సందర్భాల్లో, భారతదేశం బంగారు నాణేలను కోరుకోవడం లేదని ఆరోపించడం జరిగింది. అయితే భారతదేశంలోని వాతావరణమూ, ఇతర పరిస్థితులూ ఉన్న దేశంలో సరయిన పరిమాణంలో బంగారు నాణేలుండటం సదుపాయం కాదనే విషయాన్ని విశ్వసించడం కష్టమని నేను భావిస్తాను. ఈ ఆరోపణ, ఆంగ్లేయుల కాగితపు ద్రవ్యం కంటె బంగారు నాణేలనే ఇష్టపడతారనే పాత ఆరోపణ లాగా అనుమానాస్పదంగా ఉంది. ఇంగ్లాండులోనూ వేల్స్‌లోనూ 5 పౌండ్ల కంటె తక్కువ విలువ గల నోట్ల జారీని నిషేధించిన వాస్తవం తప్ప ఈ ఆరోపణకు మరో ఆధారం లేదు. అయితే స్కాట్లండ్, ఐర్లాండ్‌లతో పాటు దాదాపు, ఇంగ్లీషు మాట్లాడే ఇతర దేశాలలో 1 పౌండు విలువగల నోట్లు లేదా అంతకంటె తక్కువ విలువయిన నోట్లకూ అనుమతించి స్వేచ్ఛగా చెలామణిలో పెట్టడం జరిగింది. ప్రమాణ స్వర్ణ వ్యవస్థకు ముందే కంపెనీ చేసిన నిర్ణయం వల్లనే భారతదేశంలో వెండి, తన స్థానాన్ని నిలుపుకొందని తెలుస్తున్నది. ఇంగ్లాండులో 1816లో యాదృచ్ఛికంగా లాంఛనప్రాయమైన వెండిని రూపొందించడం జరిగింది. భారతీయులు బంగారాన్ని ఇష్టపడకపోవడం వల్లకాకుండా యూరోపియన్‌లు దాన్ని బాగా ఇష్టపడటం వల్లనే ఈ స్థితిని కొనసాగించడం జరిగింది.

తూర్పు ప్రాంతాలలో బంగారు తరలిపోవడాన్ని అనుమతించడం పట్ల గల ఈ నిర్లక్ష్యం నైతికదృష్ట్యా హేయమైంది. మొత్తం ప్రపంచ ఆర్థిక ప్రయోజనాలకే కాకుండా యుద్ధానికి ముందు స్వర్ణ ప్రమాణం ఉన్న, ఇప్పటికీ స్వర్ణ ప్రమాణం ఉన్నా, తొందర్లోనే దాన్ని పునరుద్ధరించే దేశాల ఆర్థిక ప్రయోజనాలకు కూడా ఇది ప్రతికూలమైంది. తక్షణ భవిష్యత్తులో బంగారం ఒక వస్తువు కాదు. ఈ దేశాల్లో దీని వుపయోగం, నిబంధనలో

ఉంచడానికి లేదా మితవ్యయానికి వాంఛనీయమవుతుంది. గత శతాబ్దం చివరి సంవత్సరాల నుంచీ బంగారాన్ని చాలా ఎక్కువ పరిమాణాల్లో ఉత్పత్తిచేయడం జరుగుతూ ఉంది. దీన్ని కొనుగోలుశక్తిని నిలపడానికీ ఆ విధంగా దాని స్థిరమైన విలువ ప్రమాణాన్ని నిలపడానికీ ఈ విధంగా చేయడం జరుగుతూ ఉంది. ప్రస్తుతం నిల్వ చేసుకొన్నవారు మరింత బంగారం నిల్వచేయడం, కొత్తగా నిల్వచేసుకోవాలనుకునేవారు నిల్వలు సమకూర్చుకోవడం చేయకపోతే దీని విలువ స్థిరంగా ఉంటుంది. యుద్ధానికి ముందర, యూరోపులోని వివిధ కేంద్ర బాంకులు కొత్తసరఫరాల్లో అధికభాగం బంగారాన్ని తమ దగ్గర నిల్వలుగా ఉంచుకొని, సాధారణ ధరలకు సంబంధించిన వాస్తవ పెరుగుదలను నివారించాయి. యుద్ధం నాటి నుంచీ, ధరల పెరుగుదలను ఇష్టపడని అమెరికన్లందరి మద్దతు పొందిన ఫెడరల్ రిజర్వ్ బోర్డు, బంగారు గనుల ఉత్పత్తులను కలుపుకొనే కొత్త 'శ్వేత జాతీయుని భారం' (వైట్ మాన్స్ బర్డెన్) స్వీకరించింది. అయితే వెండిని కొనడం ద్వారా దాని విలువను కాపాడటంలో యునైటెడ్ స్టేట్స్ విఫలమైన విధంగానే బంగారం విలువను నిలపడంలో అది చివరికి విఫలమవుతుందని. కొంతమంది ఉన్నతాధికారులు అభిప్రాయపడ్డప్పటికీ, యూరప్‌లోని కేంద్ర బాంకుల నవీకృత బంగారం రిజర్వుడు డిమాండ్ బోర్డుకు సహాయపడకపోవచ్చు. గోడౌన్లలో ఉంచి తాళాలు వేసే "కవర్" లేదా "బాహిగ్" కథల ద్వారా కాగితపు కరెన్సీల విలువను కాపాడటం జరగదనీ కాగితం సరఫరాను పరిమితం చేయడం ద్వారా మాత్రమే ఇది సాధ్యమవుతుందనీ క్రమంగా అనుభవం బోధిస్తూ ఉంది. స్వేచ్ఛగా కరిగించుకొనే లేదా ఎగుమతి చేసుకొనే బంగారు నాణెంలోకి సంపూర్ణమైన పరివర్తనీయత ద్వారా అమలుచేసిన సరయిన పరిమితులలో ఉన్న కొద్దిపాటి బంగారు నిల్వలో, జాతీయ, అంతర్జాతీయ డిమాండ్లను తీర్చడానికి ఖచ్చితంగా సరిపోతాయని సిద్ధాంత రీత్యానూ ఆచరణరీత్యానూ రుజువైంది. వాస్తవానికి బాంకుల నుంచి కంటె వ్యక్తుల నుంచే ఎక్కువ డిమాండు ఉండే అవకాశం ఉంది. కాగితపు కరెన్సీని హాస్యాస్పదమైన స్థాయికి తగ్గించిన కొన్ని దేశాల ప్రజలు కాగితాన్ని తిరస్కరించి, బంగారు నాణేల కోసం పట్టుబట్టే అవకాశం ఉందని భావించవలసి ఉంటుంది. అయితే వారు ఇటీవల అలవాటు పడ్డ కాగితం కంటె మంచి కాగితం వారికి అందితే వారు సంతోషపడతారనీ అంత పట్టుదలతో నాణెం కోసం పట్టుబట్టరనే తోస్తుంది. మొత్తంమీద, యూరోప్, యూరోపియన్ వలస భూభాగాల్లో బంగారం కోసం ఉన్న డిమాండు, యుద్ధం ముందు కంటె ఎక్కువగా ఉన్నప్పటికీ తక్కువగా ఉంటుందని స్పష్టంగా తెలుస్తుంది. ఈ డిమాండ్ చాలా నెమ్మదిగా పెరగవచ్చు లేదా అసలు పెరగకపోవచ్చు.

మొత్తంమీద ఆవిధంగా, బంగారం విలువ పడిపోతుందనీ ప్రతికూలమైన సాధారణ ధరల పెరుగుదల ఏర్పడుతుందనీ భయపడటానికి కారణముంది.

దీనికొక స్పష్టమైన పరిష్కార మార్గం ఏమంటే అంతర్జాతీయ ఒప్పందం ద్వారా

బంగారం ఉత్పత్తిని పరిమితం చేయడం, ఆవిదంగా ప్రపంచ ఖనిజ వనరులను భవిష్యత్తరాలకోసం సంరక్షిచడం, మరో మార్గం ఏమంటే, అంతర్జాతీయ కాగితపు కరెన్సీని జారీ చేయడానికి ఒక అంతర్జాతీయ కమిషన్‌ను ఏర్పటు చేయడం. ఆవిధంగా దాదాపు స్థిరమైన విలువను పరిరక్షించే రీతిలో మొత్తాన్ని క్రమబద్ధం చేయడం ఆచార్యుల తరగతి గదులకు సంబంధించి ఇవి అద్భుతమైన సూచనలుగా ఉంటాయికానీ, ఆచరణాత్మక రాజకీయాలకు వర్తించవు.

ఈ సమస్య నుంచి బయటపడే మరో మార్గం ఏమంటే తూర్పు దేశాల్లో బంగారు కరెన్సీని ప్రవేశ పెట్టేట్లు చూడటం. రాబోయే సంవత్సరాల్లో బంగారం ఉత్పత్తిలో అధిక భాగాన్ని తూర్పు దేశాలు గ్రహించినట్లయితే, ప్రస్తుతమున్న అత్యంత సంపన్నమైన వనరుల పూర్తికాక ముందే గత కాలంతో మనకు విముక్తి లభిస్తుంది. ఆ తర్వాత ఏ మార్పూలేకుండా మనకు మనం వ్యవస్థను నిర్వహించుకోగలం లేదా మరేదైనా మంచి ఏర్పాటు చేసుకొనే అవకాశం మనకు ఏర్పడవచ్చు.

ధరల పెరుగుదల కాలంలో లభించగల అదనపు లాభాలను గురించి తప్ప మరిదేన్ని గురించీ ఆలోచించని వారికి ఈ వాదం రుచించకపోవచ్చు కానీ తమ నుంచి అదనపు, పూర్తిగా అనార్జిత లాభాలను గుంజటం వల్ల బాధపడే అధిక సంఖ్యాక ప్రజల పట్ల కొంత సానుభూతి గల ప్రజలకు ఇది రుచిస్తుందని నేను ఆశిస్తాను. సమాజానికి దీర్ఘకాలంలో స్థిరత్వం ఉత్తమమైనది.

ఎడ్విన్ కానన్

# అధ్యాయం 1

# ద్వంద్వ ప్రమాణం నుంచి రజత ప్రమాణానికి

ప్రైవేట్ ఆస్తిమీద, వ్యక్తిగత లాభార్జనమీద ఆధారపడ్డ సమాజంలో వర్తకమనేదొక ముఖ్యమైన సాధనం. ఈ సాధనం లేకపోతే, తమ కృషి ఫలితమైన ప్రత్యేకీకృత వస్తువులను పంపిణీ చేయడం సమాజ సభ్యులకు కష్టమవుతుంది. ఒక లాటరీ లేదా ఒక పాలనాపరమైన సాధనం ఈ సమాజ స్వభావంతో సరితూగదు. ఈ సమాజం, తన స్వభావాన్ని పరిరక్షించుకోవాలంటే, ప్రత్యేక పారిశ్రామిక వస్తువుల పంపిణీకి గల ఏకైక పద్ధతే ప్రైవేట్ వర్తకం. అయితే వర్తక సమాజమనేది తప్పని సరిగా ధనసంబంధమైన సమాజం. అంటే తన లావాదేవీలన్నిటినీ ద్రవ్య రూపంలో జరుపుకొనే సమాజం. వాస్తవానికి, పంపిణీ అంటే, ప్రాథమికంగా వస్తువులకు వస్తువులను మార్చుకొనేది కాదు. ద్రవ్యానికి వస్తువులను మార్చుకొనేది. అందువల్ల అట్లాంటి సమాజంలో ద్రవ్యం తప్పని సరిగా కేంద్ర స్థానంవహిస్తుంది. ఈ ద్రవ్యం చుట్టే అంతా పరిభ్రమిస్తూ ఉంటుంది. మానవుల ప్రయత్నాలలో, ఆసక్తులు, కోరికలు, అత్యాశలు వీటన్నిటికీ ద్రవ్యం కేంద్ర స్థానంగా ఉన్న వర్తక సమాజం ధరల శాసనానికి లోబడి పనిచేయవలసి ఉంటుంది. ఇట్లాంటి సమాజంలోని విజయాలూ వైఫల్యాలూ ధర- వస్తువుకు ప్రతిగా ధర - పరివ్యయానికి సంబంధించిన సూక్ష్మగణనాల మీద ఆధారపడి ఉంటాయి.

ఆర్థికవేత్తలు నిస్సందేహంగా "వాస్తవానికి ద్రవ్యం కంటే ప్రముఖమైంది మరేదీ లేదని" నొక్కి చెప్పారు. ఈ ద్రవ్యం "ఒక గొప్ప చక్రమనీ, దీని ద్వారానే సమాజంలో ప్రతి వ్యక్తికీ జీవనమూ సదుపాయాలూ లభిస్తున్నాయనీ అంతేకాక సరయిన అనుపాతాల్లో అతనికి వినోదాలు సక్రమంగా అందుతున్నాయనీ నొక్కి చెప్పడం జరిగింది" ద్రవ్య విలువల ఆర్థిక ప్రయత్నానికి చెందిన నిర్ణాయక షరతులా కాదా అనే విషయం బహిరంగ చర్చనీయాంశమే* కానీ ద్రవ్యం ఉపయోగించకపోతే ఈ జీవనం, సదుపాయాలు, వినోదాల పంపిణీ పూర్తిగా రద్దుకాకపోయినా దానికి విపరీతమైన అవరోధం ఏర్పడుతుందనేది మాత్రం వాస్తవం. ద్రవ్యం లేకుండా ఈ వస్తువుల వర్తకం ఎట్లా సాగుతుంది? ద్రవ్యం కేవలం "కవచం" అని నొక్కిచెప్పిన ఆర్థికవేత్తలతో సహా ఆర్థికవేత్తలందరికీ విత్తవినిమయంలోని ఇబ్బందులు తిరుగులేని అంశం (unfailing theme)గా రూపొందాయి. వస్తు వినిమయంలోని ఇబ్బందులను తొలగించడం ద్వారా వర్తకానికి వీలు కల్పించడానికే కాకుండా ప్రత్యేకీకరణను అనుమతించడం ద్వారా ఉత్పత్తిని నిలపడానికి కూడా ద్రవ్యం అవసరం తనకు కావలసిన ఇతర వస్తువుల కోసం తన వస్తువులను వర్తకం చేయకపోతే ప్రత్యేకీకరణపట్ల ఎవరు

---

* చూ. డబ్ల్యు.సి.మిచ్చెల్ "ది రేషనాలిటీ ఆఫ్ ఎకనామిక్ యాక్టివిటీ", జర్నల్ ఆఫ్ పొలిటికల్ ఎకానమి, 1910 సం. XVIII, పుటలు 97 - 197; అదే రచయిత ; "ది రోల్ ఆఫ్ మనీ ఇన్ ఎకనామిక్ థియరీ", అమెరికన్ ఎకానమికల్ రివ్యూ (అనుబంధం) సం. VI, సంఖ్య 1, మార్చి 1916.

లక్ష్యముంచుతారు? వర్తకమనేది ఉత్పత్తికి సేవకురాల్లాంటిది. ఉత్పత్తి క్షీణిస్తే వర్తకం వృద్ధి చెందదు అందువల్ల వర్తక సమాజం అస్తవ్యస్తం కాకుండా ఉండాలంటే ప్రత్యేకీకృత పరిశ్రమకు చెందిన ఇచ్చిపుచ్చుకొనేధోరణలోని స్వతస్సిద్ధమైన సర్దుబాట్లలో గల అపరిమిత ప్రయోజనాలను వదులుకోకుండా ఉండాలంటే ఈ సమాజానికి సౌష్టవమైన ద్రవ్య వ్యవస్థను సమకూర్చ వలసి ఉంటుంది.'

మొగల్ సామ్రాజ్యం ముగిసేనాటికి, ఆనాటి ప్రమాణాల ప్రకారం నిర్ణయించిన భారతదేశం, ఆర్థికంగా అభివృద్ధి చెందిన దేశంగా ఉండేది. దేశంలో వర్తకం విస్తరించి ఉండేది. దేశ బాంకింగ్ వ్యవస్థలు బాగా అభివృద్ధిచెంది ఉండేవి. దేశవ్యవహారాల్లో పరపతి అనేది ప్రశంసనీయమైన పాత్ర వహించింది. అయితే పందొమ్మిదో శతాబ్దం మధ్యకాలంలో బ్రిటిష్‌వారు అధికారంలోకి వచ్చేనాటికి భారత ప్రజల ఆర్థికవ్యవస్థలో ఇతర విషయాలతోపాటు వినిమయసాధనం, సాధారణ విలువ ప్రమాణం అనేవి బాగా అత్యంతావశ్యకాలుగా ఉండేవి. ఇంతకు పూర్వం, భారతదేశ ద్రవ్యంలో వెండి, బంగారాలు రెండూ ఉండేవి. హిందూ చక్రవర్తుల పాలనలో బంగారానికి ప్రాధాన్యం ఉండేది. ముస్లిమ్‌ల పాలనలో వెండి మంచి చెలామణీ మాధ్యంగా ఉండేది.* భారతదేశంలో మొగలు సామ్రాజ్య ఆర్థిక వ్యవస్థకు స్థాపకుడైన అక్బర్ కాలంనుంచీ బంగారు, రూపాయి రెండు నాణేలూ బరువులో సమానంగా అంటే 175 గ్రాముల బరువు ఉండేవి+ ఏవిధమైన మిశ్రలోహం లేకుండా వీటిని రూపొందించాలని ఉద్దేశించడమైనది.# వాటికి ఏక విలువ ప్రమాణం ఉండేదా లేదా అనేది సందేహాస్పదమైన విషయం. ఆకాలంలో సాధారణ విలువ కొలమానంగా ఉన్న మొహర్‌నూ రూపాయినీ వాటి మధ్య ఏవిధమైన నిర్ణీత వినిమయ నిష్పత్తి లేకుండానే చెలామణీ చేయడం జరిగిందని విశ్వసించడమైనది. అందువల్ల, ఈ ప్రమాణం ద్వంద్వ ప్రమాణం@ కంటె, ఎక్కువగా జీవన్స్ పేర్కొన్న సమాంతర ప్రమాణం$ స్వభావంతో ఉండేది.

---

* దీనికి సంబంధించిన పూర్తి చర్చకు చూడండి హెచ్.జి. దావెన్ పోర్ట్, ది ఎకనామిక్స్ ఆఫ్ ఎంటర్‌ప్రైజ్ (1913), అధ్యాయాలు II, III

+ ప్రిన్సెప్ జె. యాజ్‌పుల్ టేయిల్స్, కలకత్తా, 1834 పుటలు 15, 16.

# రాబర్ట్ చాల్మర్స్, హిస్టరీ ఆఫ్ కలోనియల్ కరెన్సీ, 1893, పుటలు 336, 340

@ డా. పి. కెల్లీ ది యూనివర్సల్ కాంబిస్ట్, 1811, పుట. 115

$ డా. పి. కెల్లీ అభిప్రాయంలో వీటిని వాటి మార్కెట్ నిష్పత్తి చెలామణీ చేయడం జరిగింది. (loc. cit). మరోవైపు, "ప్రాచీన, మధ్య యుగపు భారతదేశంలో ప్రతి లోహపు నాణేల సాపేక్ష విలువనూ ప్రభుత్వమే నిర్ణయించేది. నిజానికి లాంచన ప్రాయమైన పరిమితంటూ ఏదీ లేకుండా ఇవన్నీ చట్టబద్ధంగా ఉండేవి" అని సర్. ఆర్. టెంపుల్ పేర్కొన్నారు. ("జనరల్ మోనెటరీ ప్రాక్టిస్ ఇన్ ఇండియా", జర్నల్ ఆఫ్ ది ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ బాంకర్స్, సంపుటం II, పుట. 406) మరో సందర్భంలో ఆయనే కింది విధంగా పేర్కొన్నారు "ప్రాచీన హిందూ కరెన్సీ ఏక ప్రమాణంతో బంగారంలో ఉండేది. మహమ్మదీయులు వెండిని ప్రవేశపెట్టారు. ఆ తరువాత కాలంలో బ్రిటిష్ పాలన వరకూ స్వర్ణ, రజిత ప్రమాణాలనే ద్వంద్వ ప్రమాణం ఉండేది." (చూడు. సం. XV, పు. 9). దీనికి భిన్నంగా 1793 కరెన్సీ నిబంధనలో XXXV ప్రవేశిక, అంతకు పూర్వకాలంలోని కరెన్సీ నిబంధనలు కూడా బ్రిటిష్ పాలనకు పూర్వం మొహర్‌కూ రూపాయికీ మధ్య నిర్ణీత నిష్పత్తి లేదనే విషయాన్ని నొక్కి చెబుతున్నాయని గమనించవలసి ఉంటూంది.

$ మనీ అండ్ మెకానిజం ఆఫ్ ఎక్సచేంజ్ (1890) పు. 95.

ఈ నిష్పత్తి అభావం అనేది ఆచరణలో ఏ విధమైన హాని లేకుండా పని చేయడమనేది స్పష్టం. అయితే సామ్రాజ్యానికి చెందిన రాగినాణెమైన "దామ్" (dam)తో పరస్పర సంబంధం లేకపోయినప్పటికీ మొహర్‌కూ, రూపాయికీ నిర్ణీత నిష్పత్తి సమకూర్చిన అపురూప ప్రయత్నంలో కొంత ఉపశమన పరిస్థితి ఉండేదని గమనించవలసి ఉంటుంది.* కాబట్టి ఒకే వస్తువుకు నిర్ణయించిన కారణంగా, మొహర్, రూపాయి రెండింటినీ నిర్ణీత నిష్పత్తిలో చెలామణిలో ఉంచడం అంగీకారయోగ్యమైంది.

మొగలుల ప్రభావం విస్తరించని దక్షిణ భారతదేశంలో కరెన్సీ వ్యవస్థలో భాగంగా వెండి అంతగా ప్రసిద్ధంకాలేదు. ప్రాచీన హిందూ రాజుల బంగారు నాణెమైన పగోడా అనేది విలువ ప్రమాణంగానూ, వినిమయమాధ్యంగానూ ఉండేది. ఈస్టిండియా కంపెనీ కాలంవరకూ ఇదే కొనసాగింది.

మొగలులు ఎప్పుడూ తమ సర్వాధికారహక్కుగా భావించిన నాణముద్రణ హక్కును బాధ్యతాయుతంగా చెలాయించడం జరిగేది. మొగలుచక్రవర్తులు ఎప్పుడూ తమ నాణేల విలువ తగ్గించడానికి సిద్ధపడేవారు కాదు. సామ్రాజ్యంలోని సుదూర ప్రాంతాల్లో ఉన్న వివిధ టంకశాలల§ నుంచి జారీఅయిన నాణేలు, భౌతికంగా ప్రమాణం నుంచి భిన్నమయ్యేవి కావు. మొగలు రూపాయిల లోహపరీక్షలకు సంబంధించిన క్రిందిపట్టిక, సామ్రాజ్యకాలం మొత్తంమీద నాణేలముద్రణ, స్వచ్ఛమైన 175 గ్రాముల ప్రమాణభారానికి ఎట్లా అంటిపెట్టుకొని ఉందో చూపుతోంది.

---

* చూడు. "మొగలు కరెన్సీ అండ్ కాయినేజీ" ఆచార్య ఎస్.వి. వెంకటేశ్వర రావు రాసిన వ్యాసం. జర్నల్ ఆఫ్ ఎకనామిక్స్, జూలై. 1918, పు. 169;

ఎఫ్. ఆట్కిన్సన్, ది ఇండియన్ కరెన్సీ కొశ్చెన్ (1894) పు. 1

§ మహమ్మదీయ చరిత్రకారకుడయిన ఖాఫీ ప్రకారం, ఈస్టిండియా కంపెనీ 1694 లో వారి రాజు పేరుతో కొన్న రూపాయిలను బొంబాయిలో ముద్రించడం ఔరంగజేబుకు కోపకారణమైంది.

@ ఇంపీరియల్ గెజిటీర్ ఆఫ్ ఇండియా (సం. IV.పు. 514) మొగలుల పాలనాకాలం తొలిదశలో ఢిల్లీలో ఒకే ఒక టంకశాల ఉండేదనీ ఇది ఇంపీరియల్ నాణేలను ముద్రించేదనీ పేర్కొంటున్నది. నాణేల ముద్రణ మొట్టమొదట షేర్ల టంకశాలల బాధ్యాన్ని ప్రవేశపెట్టారు. ఈ ఆచారాన్ని మిగిలిన చక్రవర్తులు కొనసాగించారు. అక్బర్, బహదూర్‌షా II పాలనాకాలాల మధ్య దాదాపు 200 టంకశాలలుండేవి. ఈ టంకశాలలన్నీ బంగారు, వెండి, రాగి లోహాల నాణేలను ముద్రించేవి కాదనీ కొన్ని బంగారునాణేలనూ, మరికొన్ని వెండినాణేలనూ మిగిలినవి రాగి నాణేలనూ ముద్రించేవని ఈస్టిండియా కంపెనీ మోరల్ రిపోర్ట్ I, పుట. 872-73 వల్ల స్పష్టమవుతుంది.

ప్రిన్సెప్. జె. op. cit, పు. 18.

| రూపాయి పేరు | స్వచ్ఛమైన గ్రా.లో బరువు |
|---|---|
| లాహోర్ అక్బరీ | 175.0 |
| ఆగ్రా అక్బరీ | 174.0 |
| ఆగ్రా జహంగీరీ | 174.6 |
| అలహాబాద్ జహంగీరీ | 173.6 |
| కాందహార్ జహంగీరీ | 173.9 |
| ఆగ్రా షెహజెహానీ | 175.0 |
| అహ్మదాబాద్ షెహజెహానీ | 174.2 |
| ఢిల్లీ షెహజహానీ | 174.2 |
| ఢిల్లీ షెహజెహానీ | 175.0 |
| లాహోర్ షెహజెహానీ | 174.0 |
| ఢిల్లీ సోనత్ | 175.0 |
| ఢిల్లీ ఆలంగీర్ | 175.0 |
| పాత సూరత్ | 174.0 |
| ముల్లెదాబాదు | 175.9 |
| 1745 నాటి పర్షియా రూపాయి | 174.5 |
| పాత ఢక్కా | 173.3 |
| ముహమద్‌షాయి | 170.0 |
| అహ్మద్‌షాయి | 172.8 |
| షా ఆలం (1772) | 175.8 |

సామ్రాజ్యం తిరుగులేని అధికారం చెలాయించినంత కాలం, టంకశాలలన్నీ ఒకే అధికారి పాలనలో ఉన్న ఒకే విభాగానికి చెందిన వివిధ శాఖలుగా ఉండేవి కాబట్టి టంకశాలల బహుత్వం వల్ల ప్రమాదం కంటె ప్రయోజనమే ఎక్కువగా ఉండేది. అయితే మొగలు సామ్రాజ్యం అనేక చిన్నచిన్న రాజ్యాలుగా విచ్ఛిన్నం కావడంతో వివిధ కేంద్రాలలో నెలకొన్న సామ్రాజ్య టంకశాలలకు చెందిన ఈ శాఖలు, నాణేల ముద్రణకు సంబంధించినంత వరకూ స్వతంత్ర కర్మాగారాలుగా మారాయి. మొగలసామ్రాజ్య పతనానంతరం స్వాతంత్ర్యం కోసం జరిగిన సాధారణ పోరాటంలో, అత్యంత స్పష్టమైన సార్వభౌమత్వ చిహ్నమైన నాణేల ముద్రణ (Coinage) హక్కు అనేది ఆనాటి రాజకీయ సాహసులు (adventurers) కోరుకొనే గొప్ప హక్కుగా రూపొందింది. పతనమవుతున్న రాజవంశాలు అంటిపెట్టుకునే చివరి ప్రత్యేకాధికారం కూడా ఇదే. అధికారం లోకి వస్తున్న సాహసులు కోరుకొనే మొదటి అధికారం కూడా ఇదే. ఫలితంగా ఒకప్పుడు అత్యంత ధర్మ పరాయణతతో చెలాయించిన ఈ హక్కును అత్యంత నిరంకుశంగా చెలాయించడం జరిగింది. ప్రతిచోటా టంకశాలలను పూర్తి స్థాయిలో పనిచేయించడం జరిగింది. అనతి కాలంలోనే దేశాన్ని నాణేలతో ముంచెత్తటం జరిగింది. నిరంతరం రాజవంశాల వృద్ధి, క్షయాలను ఘోషిస్తూ, ఈ నాణేలు, దిగ్భ్రమకు లోను చేసే వినిమయమాధ్యాన్ని కూడా సమకూర్చాయి. ఈ ధనాశాపరులైన సార్వభౌములు, తమ జారీలను మొగలు చక్రవర్తుల వాస్తవ ప్రమాణ స్థాయిలో ఉంచినట్లయితే ఒకేపేరు

(denomination)తో అనేక నాణేలున్నప్పటికీ అదంత విచారించ దగ్గ విషయంగా ఉండేది కాదు. తమ పాలితులు ఉపయోగించే ద్రవ్యం తాము రూపొందించిందే కాబట్టి దాన్ని తమకిష్టం వచ్చినట్లు చేయవచ్చునని వారు భావించినట్లు తోస్తుంది. అంతేకాకుండా పేర్లు (denominations) మార్చకుండా తమ కిష్టమైన మేరకు నాణేలను మూల్యహీనం చేయడం ప్రారంభించారు. విభిన్న మూల్యహీనత స్థాయిల వల్ల కరెన్సీ తప్పనిసరిగా, తన ప్రాథమిక లక్షణాన్నీ తక్షణ అంగీకార యోగ్యతనూ కోల్పోయింది.

ఆట్లాంటి పరిస్థితి వల్ల ఏర్పడ్డ దుష్ట పరిణామాలను సరిగానే ఊహించవచ్చు. నాణేల లోని అంశాలు (contents), ఆ నాణేల పేర్లు వస్తువులుగా మారాయి. తక్షణ వినిమయ సాధనంగా వ్యవహరించే కరెన్సీ అంటూ లేకుండా పోయింది. తుది బాధ్యతల విమోచనగా అంగీకరించడానికి ముందు ప్రతి నాణెం బంగారు విలువనూ నిర్ధారించుకోవలసి వచ్చింది.* ఆ విధంగా పేదవారినీ అమాయకులనూ మోసం చేయడానికి చేకూరిన అవకాశం, 1696 లో గొప్ప రీ కాయినేజ్‌కి ముందు ఇంగ్లాండులో చేకూరిన అవకాశం కంటె తక్కువది+ కాదు. అయితే ఇట్లా నిరంతరం బరువుతూచడం. విలువ కట్టడం, నాణేలలో బంగారు అంశాలను పరీక్షించడం అనేది ఆనాటి పరిస్థితికి చెందిన దుష్కర్మల (evils) పర్యవసానంగా చోటు చేసుకొన్న వివిధ అంశాల్లో ఒకటి. ఈ సందర్భంలో భయంకరమైన విషయం కూడా చోటు చేసుకొంది. సామ్రాజ్యం అదృశ్యం కావడంతో భారత దేశం మొత్తంమీది చట్టబద్ధమైన సామ్రాజ్య ద్రవ్యం అంటూ లేకుండా పోయింది. సామ్రాజ్యం విచ్ఛిన్నం కావడం వల్ల ఏర్పడిన విభిన్న రాజ్యాలలో స్థానిక చట్టబద్ధ ద్రవ్యాలు విస్తరించాయి. అట్లాంటి పరిస్థితులలో, సరుకులకు ప్రతిఫలంగా చెల్లించే చెల్లింపులో సమర్పించిన

నాణేల నుంచి ఆపేక్షిత స్వర్ణ విలువ పొందడం ద్వారా వినిమయాన్ని నిర్ధారించడం జరగలేదు. ఆ నాణేలు తమ ప్రాంతంలో కూడా చట్టబద్ధమైనవనే విషయాన్ని వర్తకులు నిర్ధారించుకో వలసివచ్చింది. 1793 సంవత్సరం నాటి బెంగాల్ కరెన్సీ రెగ్యులేషన్ XXXV పీఠిక, ఈ విషయాన్ని వ్యాఖ్యానిస్తూ ఉంది. ఇది ఈ క్రింది విధంగా పేర్కొంటుంది:-

---

* మూల్యహీనం చేసిన నాణేల వాస్తవ స్వర్ణవిలువను నిర్ధారించుకోవడమనే ఈ అవసరం, పరాబులనే ద్రవ్య మార్పిడి కర్తల (money-changers) వర్గం ఉత్పన్నం కావడానికి అవకాశమిచ్చింది. నాణేల మీద ముద్రించిన తేదీలు, ఇతర లక్షణాల ఆధారంగా ప్రమాణ స్వచ్ఛతనుంచి సరయిన డిస్కౌంట్‌తో నాణేలకు విలువకట్టడమనే వ్యాపారంలో ఈ పరాబులు ప్రత్యేకత సాధించారు.

+ ప్రత్యక్షసాక్షి అయిన డా. రోక్స్‌బర్గ్, కరెన్సీ దుస్థితి కారణంగా పేదవారు పడేబాధలను చూసి ప్రభావితుడయ్యాడని చెబుతారు. ఆయనన 1791, జూన్ 30 న ఎ. డాల్ రింపుల్‌కు రాసిన లేఖలో, "పాలకులకు పాలితులకూ సౌష్ఠవమైన, నిరంతర ప్రయోజనం చేకూర్చే కంపెనీ భూభాగాల్లో చెలామణిలో ఉన్న ప్రస్తుత నాణెం మీది" తన ఓరియంటల్ రెపర్టరీ (2 సం. లంటిన్, 1808)లో ఒక పత్రం చొప్పించడం ద్వారా అరిష్టాల పట్ల ప్రాధాన్యముంచవలసిందని కోరుతూ, అంతే కాకుండా "నీవు ఈ అరిష్టాన్ని నవరించగలవు. తద్వారా పేదవారి ప్రార్థనలు సఫలమైతే నీకు తప్పకుండా స్వర్గం ప్రాప్తిస్తుంది. నేను కూడా స్వారానికి ఒక మెట్టు దగ్గరికి చేరుకొంటాను" ఆన్ ది కాపర్ కాయినేజ్ వాంటెడ్ ఇన్ ది సర్కార్స్, ఎ. డాలీరింపుల్, లండన్, 1794, పు. 1

"బెంగాల్, బీహార్, ఒరిస్సాలలోని ప్రధానమైన జిల్లాల్లో ఒక్కోదానికీ ప్రత్యేకమైన వెండికరెన్సీ ఉంది... ఇవి చెలామణిలో ఉన్న ఆయా జిల్లాల్లోని అన్ని లావాదేవీల్లోనూ ప్రమాణవిలువ కొలమానంగా ఉన్నాయి".

"కొలును ఒక ప్రత్యేకరకం రూపాయిలోనే చెల్లించవలసి ఉంటుందని రైతులను కోరడంవల్ల, ఈ రైతులు, తమ ధాన్యానికీ ముడిపదార్థాలకూ చేసే చెల్లింపులను ఆ ప్రత్యేక రకం రూపాయిలలోనే చెల్లించాలని ఉత్పత్తిదారులను డిమాండ్ చేశారు. రైతులు పెట్టిన ఇదే నియమాలవల్ల ప్రేరేపితులయిన ఉత్పత్తిదారులు, బట్టలనూ లేదా సరుకులను కొనడానికి తమ దగ్గరికి వచ్చే వర్తకుల నుంచి అదేరకం రూపాయిని డిమాండ్ చేశారు.

తదనుగుణంగా, వివిధ రకాల పాతరూపాయిలు అనతికాలంలోనే, నిర్ణీత జిల్లాల్లో వ్యవస్థితమైన కరెన్సీగా రూపొందాయి. తదవసరమైన పర్యవసానంగా, ఒక్కో రూపాయి విలువ, అది చెలామణిలో ఉన్న జిల్లాలో అన్ని లావాదేవీలకూ దాన్ని డిమాండ్ చేయడం వల్ల బాగా పెరిగిపోయింది. తదుపరి పర్యవసానంగా, స్థానిక ప్రజలు, తమ ఆస్తిని అంచనా వేసుకోవడానికి అలవాటు పడిన రూపాయికి భిన్నమైన విలువ కొలమానం ఉండటం వల్ల జిల్లాలోకి తీసుకొచ్చిన ప్రతి రూపాయినీ తిరస్కరించడం జరిగింది. లేదా దాన్ని స్వీకరించినట్లయితే, జిల్లాలో చెలామణిలో ఉన్న రూపాయికి షరాబు గృహంలో దాన్ని మార్చడం మీద స్వీకర్త చెల్లించడానికి ఇష్టపడే మొత్తానికి సమానమైన డిస్కౌంట్‌ను దానిమీద రాబట్టడం జరిగేది. లేదా మరే వ్యక్తికయినా చేసే చెల్లింపులో దాన్ని ఆమోదించడం మీద కొంత డిస్కౌంట్‌ను అనుమతించడం జరిగేది.

ఒక జిల్లాలో చెలామణిలో ఉన్న నాణేన్ని మరొక జిల్లాలో చెల్లింపుల సందర్భంలో సమర్పించినప్పుడు, దాన్ని తిరస్కరించడం వల్ల దేశంలో వివిధ ప్రాంతాల్లో ఉన్న వ్యాపారులూ వర్తకులూ భూమి యజమానులూ వ్యవసాయదారులూ పరస్పరం నిర్వహించుకొనే వ్యవహారాల్లో వినిమయం (exchange) ద్వారా నష్టాలకు లోనయ్యారు. అంతేకాకుండా, ప్రత్యేకమైన స్వతంత్ర ప్రభుత్వంలో వున్న వివిధ జిల్లాల్లో ఒక్కోదానిలో ఒక్కోరకం నాణెం ఉండటం వల్ల ఏర్పడే అసౌకర్యాలన్నిటికీ వీరు లోనయ్యారు."

ప్రస్తుతం, వర్తకం వస్తువినిమయ స్థాయికి దిగజారిన పరిస్థితి ఏర్పడింది. సాధారణ వినిమయమాధ్యం లేకపోవడం లేదా వినిమయ మధ్య బాహుళ్యం ఉండటం వస్తువినిమయ లక్షణంగా ఎవరయినా పరిగణిస్తే, ఏ సందర్భంలో అయినా, వర్తకం చేస్తున్న ప్రజల కోరిక కాకతాళీయ సంఘటనల ద్వారా (double coincidence) ఉండాలనేది స్పష్టం. వినిమయ మాధ్యం, లోహపుకౌంటర్‌లతో కూడి ఉన్నట్లయితే ఈ పరిస్థితి ఉండదని ఎవరయినా భావించవచ్చు. అయితే భారతదేశంలో చెలామణి అవుతున్న నాణేలు, వాటి నాణ్యం (fineness), చట్టబద్ధతలలో ఉన్న వైవిధ్యం కారణంగా, విభిన్న రకాల వినిమయ ద్రవ్యం

విస్తరించి, ఒక నిర్ణీతరకం వినిమయం వల్ల తప్పనిసరిగా లావాదేవీ ముగియని రీతిలో విభిన్న రకాలుగా రూపొందాయని జ్ఞాపకముంచుకోవలసి ఉంటుంది. కొన్ని పరిస్థితులలో, మరొకదాని కోసం వస్తువినిమయం చేయడానికి ఆ విధంగా ఆశించిన రకాలలో ఒకదాన్ని పొందేవరకూ నాణెం అనేది ఒక మధ్యవర్తిగా మాత్రమే ఉంటుంది. సమాజం వస్తువినిమయ స్థితిలోకి కూరుకుపోయిందనడానికి ఇది తగిన సూచనగా ఉంది. ఈ ఒక్క దోషమే ఈ పరిస్థితికి కారణం అయినట్లయితే, వివిధ రకాల నాణేల పద్ధతిలో వర్తకం వహించడం అంతర్జాతీయ వర్తకం నిర్వహించడమంత కష్టమైన పని అవుతుంది. అయితే, నాణేల పేరు ఒకటే అయినప్పటికీ వాటిలోని లోహపు అంశాలు చెప్పుకోదగ్గంతగా మారడమనే వాస్తవం వల్ల ఈ పరిస్థితి మరింత సంక్లిష్టమైంది. ఈ కారణం వల్ల, ఒక నాణెం విషయంలో అదే పేరున్న మరొక నాణేనికి కొంత డిస్కౌంట్ లేదా ప్రీమియం ఉండేది. డిస్కౌంట్ మొత్తానికి సంబంధించిన పరిజ్ఞానం లేకపోవడంవల్ల ప్రతి ఒక్కరూ తనకు తెలిసిన, తన ప్రాంతంలో చెలామణీలో ఉన్న నాణేలను తీసుకోవడం పట్లనే ఆసక్తి చూపేవారు. మొత్తం మీద ఇట్లాంటి పరిస్థితులవల్ల వాణిజ్యానికి ఏర్పడ్డ అవరోధాలు, ఇనుప ద్రవ్యం బరువే, దాన్ని మితిమీరిన వర్తకం నుంచి నిరోధిస్తుందని లాసెటిమోనియన్లను ఇనుప ద్రవ్యం వాడమని బలవంతంచేసిన లికర్గస్ ఆదేశం వల్ల తలెత్తిన అవరోధాల కంటె తక్కువేమీ కాదు. ఈ పరిస్థితి చికాకు కలిగించడంతో పాటు, మరింత తీవ్రతరమైంది. కరెన్సీ సమకూర్చడంలో పెట్టుబడి పెట్టిన మూలధనం, సమాజానికి సంబంధించిన ఉత్పాదక వనరుల మీద భారం మోపుతుంది. అయినప్పటికీ జేమ్స్ విల్సన్ + ఈ విధంగా రాశాడు.

"వస్తువినిమయ విధానంతో పోలిస్తే నాణేన్ని ప్రవేశపెట్టడం వల్ల పొదుపయ్యే సమయమూ శ్రమా, దేశ మూలధన శేషాన్ని మరింత ఉత్పాదకంగా సమర్పించడం ద్వారా సరుకులకు సంబంధించిన ఒకే సర్క్యులేటర్‌గా వ్యవహరించడానికి ఉత్పాదక వనరుల నుంచి ఉపసంహరించిన మూలధన భాగానికి తగిన ప్రతిఫలంగా రూపొందుతాయనడాన్ని" ఎవ్వరూ ప్రశ్నించరు.

అయితే, సరుకులకు సంబంధించి ఒకే సర్క్యులేటర్‌గా వ్యవహరించడానికి ఉత్పాదక వనరులనుంచి అపరిమితమైన మూలధనాన్ని ఉపసంహరించనప్పటికీ వస్తు వినిమయానికి చెందిన అశుభ పరిణామాలను తొలగించని ద్రవ్య విధానం గురించి చెప్పేదేముంది? మృతద్రవ్యం ద్రవ్యం కొరత కంటే బహుచెడ్డది. ద్రవ్యం కొరత అనేది కనీసం వ్యయాన్ని పొదుపు చేస్తుంది. అయితే సమాజానికి ద్రవ్యం ఉండాలి. ఆ ద్రవ్యం మంచి ద్రవ్యంగా కూడా ఉండాలి అందువల్ల, చెడు ద్రవ్యం నుంచి మంచి ద్రవ్యాన్ని రూపొందించే భారం, ఈ మధ్య కాలంలో భారత దేశంలో మొగలుల నుంచి సామ్రాజ్యాన్ని కైవసం చేసుకొన్న ఇంగ్లీషు ఈస్టిండియా కంపెనీ పై పడింది.

+ కాపిటల్ కరెన్సీ అండ్ బాంకింగ్, 1847, పు. 15

కంపెనీ డైరెక్టర్లు, 1806 ఏప్రిల్ 25వ తేదీన భారత దేశంలో తమ భూభాగాలను పాలిస్తున్న అధికారులకు పంపిన ప్రసిద్ధమైన తమ సందేశంలో మొట్టమొదటగా సంస్కరణ విధానాలను రూపొందించారు.++ ఈ చారిత్రాత్మక పత్రంలో వారు క్రింది విధంగా పేర్కొన్నారు.

"17. బంగారు, వెండి నాణేలు, నష్టం లేకుండా నిర్ణీత సాపేక్షవిలువలతో చట్టబద్ధమైన చెల్లింపుద్రవ్యాలుగా చెలామణి కాలేవనేది ఉన్నతాధికారుల మద్ధతు పొందిన అభిప్రాయమే కాకుండా అనుభవం రీత్యారుజువైంది కూడా. నాణేలను తయారుచేయడానికి వాడే లోహాల విలువలో హెచ్చుతగ్గులు ఏర్పడటంవల్ల ఈ నష్టం ఏర్పడుతుంది.

లోహాల విలువననుసరించి చట్టం ప్రకారం బంగారు, వెండి, నాణేల మధ్య అనుపాతాన్ని నిర్ణయించడం జరుగుతుంది. ఈ అనుపాతాన్ని అత్యంత ఉచితమైన నియమాల ఆధారంగా నిర్ణయించి ఉండవచ్చు. కానీ పరిస్థితుల మార్పు కారణంగా, ఈ అనుపాతాన్ని నిర్ణయించిన సమయంలో ఉన్న వెండి విలువ కంటె బంగారు విలువ ఎక్కువ కావచ్చు. అందువల్ల వెండిని లేదా బంగారును వినిమయం చేయడం లాభదాయకమవుతుంది. కాబట్టి ఆ లోహపు నాణేన్ని చెలామణిలోంచి ఉపసంహరించడం జరుగుతుంది. బంగారుతో పోలిస్తే వెండి విలువ ఎక్కువయినట్లయితే అదే పరిస్థితులవల్ల చెలామణిలో వెండినాణేల పరిమాణం తగ్గి పోతుంది. లోహాల విలువలో ఏర్పడే హెచ్చుతగ్గులను నివారించడం ఎంత అసాధ్యమో ఈ లోహాలనుంచి రూపొందించే నాణేల మీద ఆ హెచ్చుతగ్గుల ప్రభావాలను నివారించడం అంతే అసాధ్యం... లోహాల విలువల్లో ఏర్పడే హెచ్చు తగ్గుల కనుగుణంగా బంగారు, వెండి నాణేల సాపేక్ష విలువలకు సర్దుబాటు చేయడం అనేది ఎడతెగని కష్టాలకు లోను చేస్తుంది. అట్లాంటి నియమాన్ని రూపొందించడం అనేది కూడా అసౌకర్యాలకూ నష్టాన్నీ శాశ్వతం చేస్తుంది."

అందువల్ల భావి భారతీయ కరెన్సీకి ఆదర్శంగా వారు ఏక లోహ విధానాన్ని ప్రకటించి కింది విధంగా నిర్ణయించారు.

21.....(భారతదేశంలో) సర్వసాధారణ ఖాతా బాపతు ద్రవ్యంగా వెండి ఉండాలి. అన్ని.. ఖాతాలనూ ఒకే రూపాయలు, అణాలు, పైస(pise)ల పేర్లతోనే నిర్వహించాలి.....

అయితే, రూపాయి బరువులోనూ ఫైన్‌నెస్‌లోనూ మొగలు చక్రవర్తి రూపాయిలాగానే ఉండవలసిన పనిలేదు. ప్రతి పాదన కింద విధంగా ఉంది.

"9.... కొత్త రూపాయి....ఉండవలసిన స్థూల బరువు-

| | |
|---|---|
| ట్రాయ్ (Tray) గ్రెయిన్‌లో | 180 |
| పన్నెండో వంతు మిశ్ర లోహం తీసేయండి | 15 |
| మిగిలిన ఫైన్ (fine) వెండి ట్రాయ్ గ్రెయిన్‌లు | 165 |

++ హెచ్. ఆఫ్. సి. రిటర్న్ 127 ఆఫ్ 1898

భారతీయ కరెన్సీ సంస్కరణ విషయంలో డైరెక్టర్ల మండలి (కోర్టు) ఇలాంటి ప్రతిపాదనలను ప్రవేశపెట్టింది.

భారతదేశ భావికరెన్సీ విధానానికి సంబంధించిన యూనిట్‌గా 165 గ్రెయిన్ స్వచ్ఛమైన వెండి ఉండే 180 గ్రెయిన్‌ల ట్రాయ్ బరువుతూగే రూపాయిని ఎన్నుకోవడమనేది సముచితమైన ఎంపిక.

రూపాయికి సంబంధించి ఇట్లాంటి నిర్ణీతమైన బరువును ఎంపిక చేసుకోవడానికి గల కారణాల్లో ప్రస్తుతం అమల్లో ఉన్న రూపాయిలలో సాధ్యమైనంత తక్కువ భాగాన్ని వదిలి వేయాలనే కోరికే ప్రధాన కారణంగా తోస్తుంది. మొగలుల ద్వారా తమకు సంక్రమించిన కరెన్సీలను ద్విలోహ ప్రాతిపదిక మీద ఉంచడం ద్వారా అస్తవ్యస్తమైన కరెన్సీలను ఒక క్రమంలో ఉంచే ప్రయత్నంలో అప్పటికి దేశంలో చెలామణిలో ఉన్న అసంఖ్యాకమైన నాణేల నుంచి తమతమ భూభాగాలలో అనువయిన ప్రత్యేక వినిమయ మాధ్యంగా బంగారు, వెండి నాణేలను ఎన్నుకోవడం ద్వారా మూడు ప్రెసిడెన్సీల...ప్రభుత్వాలూ ఇప్పటికే కొంత ప్రగతి సాధించాయి. ఇతర వివరాలతోపాటు ప్రధాన కరెన్సీ యూనిట్లుగా ఎంపిక చేసుకొన్న నాణేల బరువులనూ ఫైన్‌నెస్ (నాణ్యత) నూ సంక్షిప్త పట్టిక[1] (పుట.354) ద్వారా గమనించవచ్చు.

వివిధ ప్రెసిడెన్సీలకు చెందిన ఈ ప్రధాన యూనిట్లను ఏకైక ప్రధాన యూనిట్‌లోకి మార్చడానికి అత్యంత సన్నిహితమూ అత్యల్ప అసౌకర్యమూ గల భారపరిమాణం స్పష్టంగా 180 గ్రెయిన్‌లవుతాయి. ఎందుకంటే అమల్లో ఉన్న యూనిట్లలో దేనిలోనూ ఇది ఏ స్థాయిలోనూ భిన్నంకాదు. పైగా మొదట మొగలుల టంకశాలల నుంచి జారీచేసిన రూపాయి ప్రమాణభారం 180 గ్రెయిన్‌లే కానీ 179.55 గ్రెయిన్‌లు కాదనీ అందువల్ల దీన్ని అనుకరించడమనేది వాస్తవానికి పాత యూనిట్‌ను పునరుద్ధరించడమేగానీ కొత్త యూనిట్‌ను ప్రవేశపెట్టడం కాదనీ విశ్వసించడమైనది.[*] 180 గ్రెయిన్‌ల యూనిట్‌కు అనుకూలంగా వాదించే మరొక ప్రయోజనం ఏమంటే, అట్లాంటి కరెన్సీ యూనిట్ ఒకసారి పోగొట్టుకొన్న, తూనిక యూనిట్ స్థానాన్ని తిరిగి పొందుతుంది. భారత దేశంలో గతంలో ఎప్పుడూ తూనిక యూనిట్‌ను ప్రధానమైన నాణెంతో అనుసంధానం చేసేవారని అంగీకరించడమైంది.[+] ఆ విధంగా శేరు (seer)తో పాటు మాన్యువల్ తూనికలో సులభంగా, 179.6 గ్రెయిన్‌ల ట్రాయ్ బరువుండే రూపాయి గుణిజాల్లో ఉండేవి. ప్రస్తుతం ఏర్పాటు చేయబోయే ప్రధాన నాణెం బరువు 180 గ్రెయిన్‌ల ట్రాయ్‌కి భిన్నమైనట్లయితే, నాణెం బరువును ఇతర తూనికలకూ కొలతలకూ ప్రాతిపదికగా రూపొందించిన ప్రాచీన ఆచారానికి భంగం ఏర్పడుతుందని విశ్వసించడమైనది. అంతేకాకుండా ఇంగ్లీషు తూనిక యూనిట్లతో భారతీయ

[*] చూడండి. ది డిస్పాచ్. op. cit పేరా. 8

[+] చూడండి. జేమ్స్ ప్రిన్సెప్ కలకత్తా నుంచి కమిటీకి రాసిన ఉత్తరం. పేరాలు 26-28 జాన్ మల్లిడ్ ప్రచురించిన ఇండియన్ టేబుల్స్‌కు అనుబంధంలో ప్రచురితం, 1836.

## పట్టిక I

### ప్రధాన కరెన్సీ యూనిట్లు

| జారీ చేసిన ప్రభుత్వం | అది చలామణిలో ఉన్న భూభాగం ప్రాంతం | జారీ చేసిన అధికారం, తేదీ | పేరు | వెండినాణేలు | | బంగారునాణేలు | | |
|---|---|---|---|---|---|---|---|---|
| | | | | స్థూల బరువు ట్రాయ్ గ్రెయిన్‌లు | స్వచ్ఛమైన ట్రాయ్ గ్రెయిన్‌లు | పేరు | స్థూలబరువు ట్రాయ్ గ్రెయిన్‌లు | స్వచ్ఛమైన ట్రాయ్ గ్రెయిన్‌లు |
| బొంబాయి | ప్రెసిడెన్సీ | | సూరత్ రూపాయి | 179.0 | 164.740 | మొహర్ | 179 | 164.740 |
| మద్రాసు | " | | ఆర్కాట్ | 176.4 | 166.477 | స్టార్ పగోడా | 52.40 | 42.55 |
| బెంగాల్ | బెంగాల్, బీహార్, మరియు ఒరిస్సా, కటక్ | నిబంధనలు 1793 XXXV 1805 XII | సిక్కారూపాయి (19th Sun) | 179.66 | 175.927 | మొహర్ | 190.804 | 189.40 |
| బెంగాల్ | సీడెడ్ ప్రావిన్సులు విజిత ప్రావిన్సులు | 18053 XLV | ఫరూకాబాద్ రూపాయి (లక్నో 45th Sun సిక్కా) | 173 | 166.135 | - | - | |
| బెంగాల్ | బెనారస్ ప్రావిన్సులు | 1806 III | బెనారస్ రూపాయి (మచ్లీదర్) | 175 | 168.875 | - | - | |

యూనిట్లను విలీనం చేయడానికి కూడా సదుపాయంగా ఉంటుంది.*

ప్రధాన కరెన్సీ యూనిట్ బరువును 180 గ్రెయిన్‌ల ట్రాయ్‌గా నిర్ణయించడానికి ఈ కారణాల అనుకూలంగా దీన్ని 165 గ్రెయిన్‌ల ఫైన్‌గా చేయడానికి సంబంధించిన ప్రాజెక్టుకు కూడా సమర్థన లేక పోలేదు. ఫైన్‌నెస్ ప్రమాణంగా 165 గ్రెయిన్‌లను ఎంపిక చేసుకోవడంలో ఉన్న అధికార పరిశీలన (ruling consideration) ఏమంటే ప్రస్తుతమున్న ఏర్పాట్లకు అంతగా భంగం ఏర్పడదని చెప్పడమే ఈ ఫైన్‌నెస్ ప్రమాణం. భారతదేశంలో ఉన్న వివిధ ప్రభుత్వాలు, తమ ప్రధాన కరెన్సీ యూనిట్లుగా గుర్తించిన వెండినాణేల కన్నా భిన్నం కాదు. ఈ విషయాన్ని కింది తులనాత్మక పట్టికలో గమనించవచ్చు.

పట్టిక II

గుర్తింపు పొందిన ప్రధాన రూపాయిలకూ ప్రతిపాదిత ఫైన్‌నెస్ ప్రమాణానికి మధ్య ఉన్న తేడాలు

| ప్రధాన యూనిట్లుగా గుర్తించిన వెండి నాణేలు, వాటి స్వచ్ఛత | | ప్రతిపాదిత వెండిరూపాయి | ప్రతిపాదిత రూపాయి కంటె అధిక విలువ | | ప్రతిపాదిత రూపాయి కంటె తక్కువ విలువ | |
|---|---|---|---|---|---|---|
| నాణెంపేరు | దాని స్వచ్ఛమైన అంశాలు ట్రాయ్ గ్రెయిన్‌లో | ప్రమాణ స్వచ్ఛతలలో (fineness) గ్రెయిన్‌ల | గ్రెయిన్‌లో | (శాతంలో) | గ్రెయిన్‌లలో | (శాతంలో) |
| సూరత్ రూపాయి | 164.74 | 165 | - | - | .26 | .157 |
| ఆర్కాట్ రూపాయి | 166.477 | 165 | 1.477 | .887 | - | - |
| సిక్కా రూపాయి | 175.927 | 165 | 10.927 | 6.211 | - | - |
| ఫరూకాబాద్‌రూపాయి | 166.135 | 165 | 1.135 | .683 | - | - |
| బెనారస్‌రూపాయి | 169.251 | 165 | 4.251 | 2.511 | - | - |

# చూడండి పేరా. 28. ఇంగ్లీషు, భారతీయ తూనికల విధానాలు ఏవిధంగా పరస్పర అనురూపమవు తున్నాయో కింది సమాచారం వల్ల తెలుసుకోవచ్చు.

| భారతదేశ తూనికలు | | ఇంగ్లీషు తూనికలు | | |
|---|---|---|---|---|
| 8 రొట్టకు | = | 1 మస్సా | = | 15 ట్రాయ్ గ్రెయిన్‌లు |
| 12 మస్సాలు | = | 1 తులం లేదా సిక్కా | = | 180 ట్రాయ్ గ్రెయిన్‌లు |
| 80 తులాలు | = | 1 శేరు | = | 2 1/2 ట్రాయ్ పౌండ్లు |
| 40 శేర్లు | = | 1 మణుగు | = | 100 ట్రాయ్ పౌండ్లు |

* రూపాయికి తూనిక యూనిట్‌గా 180 గ్రెయిన్‌లో ప్రాజెక్టుకు సంబంధించి కాప్టైన్ జెర్విస్ వెలిబుచ్చిన భిన్నాభిప్రాయాన్ని ఈ సందర్భంలో గమనించవలసి ఉంటుంది. భారత దేశంలోని తూనికలనూ కొలతలనూ నాణేలనూ విశ్లేషణాత్మకంగా సమీక్షించి అతను జెర్విస్ ది ఎక్స్‌పెడియన్సీ అండ్ సెసిలిటీ ఆఫ్ ఎస్టాబ్లిషింగ్ ది మెట్రోలాజికల్ అండ్ మానెటరీ సిస్టమ్స్ ఇన్ ఇండియా ఆన్ ఎ సైంటిఫిక్ అండ్ పర్మనెంట్ బేసిస్" అనే సమగ్రమైన గ్రంథం చూడండి... బొంబాయి, 1836. పుటలు 49-64.

అవిధంగా, ప్రతిపాదిత స్వచ్ఛత (fineness) ప్రమాణం, సిక్కా, బెనారస్ రూపాయిలతో తప్ప మిగిలిన రూపాయిలతో చాలా సన్నిహితంగా ఏకీభవిస్తున్నట్లు తెలుస్తుంది. చెప్పుకోదగ్గ స్థాయిలో అస్తవ్యస్తం ఏర్పడకుండా సంపూర్ణ ఏకరూపతను ఏర్పాటు చేయడానికి గల అభ్యంతరాలను తోసిపుచ్చడం జరిగింది. ప్రమాణ తూనికగా 180 గ్రెయిన్‌ల కలయికతో రూపాయిని పండ్రెండింట పదకొండు వంతుల స్వచ్ఛంగా రూపొందించడానికి గల ఏర్పాటును గణించడం కూడా స్వచ్ఛత (fineness) ప్రమాణంగా 165 గ్రెయిన్‌లను ఎంపిక చేసుకోవడంలో డైరెక్టర్లను ప్రభావితం చేసి ఉండవచ్చునని తోస్తుంది. ఒక నిర్ణీత స్వచ్ఛత (fineness) ను నిర్ధారించడం డైరెక్టర్లకు సాధ్యంకాని అత్యంత సాంకేతిక పరమైన అంశం. అయితే, 1803 లో టంకశాల, నాణేల ముద్రణ మీద నియమించిన బ్రిటిష్ కమిటీ "పండ్రెంటిలో ఒక వంతు మిశ్రలోహం, పదకొండు వంతుల స్వచ్ఛమైన లోహం పద్ధతి ఉత్తమ అనుపాతంతో కూడిందని లేదా కనీసమనుకొన్న అన్ని పద్ధతుల్లోకి మంచి పద్ధతి అనీ వివిధ ప్రయోగాల రుజువు చేశాయని" అభిప్రాయపడింది.

ఈ విధంగా అధికారికంగా సమర్థించిన ఈ ప్రమాణాన్ని కోర్టు (రాజస్థానం), భారతీయ కరెన్సీకి చెందిన తన కొత్త పథకంలో చేర్చాలనుకొన్నది. అందుపల్ల వారు, రూపాయిని పండ్రెంటిలో పదకొండు వంతుల స్వచ్ఛంగా రూపొందిచదలచు కొన్నారు. పైన పేర్కొన్న అంశం దృష్ట్యా రూపాయి విలువ వారు కోరుకున్నట్లుగా ఉండాలంటే 165 గ్రెయిన్‌ల స్వచ్ఛతగా కూడా రూపాయిని రూపొందించవలసి వచ్చింది.

డైరెక్టర్ల కోర్టు ఏకలోహ విధానం పట్ల ప్రాధాన్యం చూపడాన్ని ఆ తరువాత జరిగిన సంఘటనల సానుకూల స్థితినుంచి పునస్సమీక్షించిన మీదట అది కొంతవరకూ దూరదృష్టిలేనిదనే భావం ఏర్పడుతుంది. అయితే అనాడు ఈ ప్రాధాన్యం సంస్థాపితమైంది. పాలనా సౌకర్యంకోసం దేశాన్ని మూడు ప్రెసిడెన్సీలుగా విభజించుకొని అధికారంలోకి వచ్చిన మీదట చేపట్టిన ప్రథమ చర్యల్లో మొహర్, పగోడా, రూపాయిల మధ్య చట్టబద్ధమైన వినిమయ నిష్పత్తి ఏర్పాటు చేయడం ద్వారా మొగలుల సమాంతర ప్రమాణాన్ని ద్వంద్వ ప్రమాణంలోకి మార్చటమనేది ఒకటి. అయితే ప్రయోగంలో ఏ ప్రెసిడెన్సీ కూడా సంపూర్ణ విజయం సాధించలేదు.

బెంగాలు+లో వాణిజ్యానికి అననుకూలంగా రెవిన్యూ వసూళ్ళను తన కోశాగారాల్లోనే నిలిపి ఉంచడమనే ప్రభుత్వ చర్య ద్వారా ఉత్పన్నమైన కరెన్సీ కొరతను తొలగించడానికి గానూ 14 సిక్కా రూపాయిల చట్టబద్ధమైన విలువతో 179.66 గ్రెయిన్‌ల ట్రాయ్ 149.92

§ చూడండి. ది డిస్పాచ్. op. cit. పేరా 9.

+ ఎచ్.సి. హారిసన్, "డిపార్ట్ యాక్ట్స్ ఆఫ్ ది ఇండియన్ గవర్నమెంట్ విత్ రిగార్డ్ టు గోల్డ్", ఎకనామిక్ జర్నల్ సం.III, పు.54; బెంగాల్ పబ్లిక్ కన్సల్టేషన్‌లో సర్ జాన్ షోర్, మినిట్ కూడా, తేదీ 1796 సెప్టెంబర్ 29.

గ్రెయిన్‌ల ట్రాయ్ స్వచ్ఛమైన లోహాంశమూ గల బంగారం మొహర్‌ను జారీ చేయాలని 1766 జూన్ 2వ తేదీన ఆ ప్రభుత్వం నిర్ధారించింది. దీని చట్టబద్ధమైన నిష్పత్తి 1ష 16.45 కాగా 1ష 14.81గా ఉన్న మార్కెట్ నిష్పత్తి నుంచి ఇది బాగా భిన్నం కావడం వల్ల రెండు నాణేలనూ ఏకకాలంలో చెలామణిలో ఉంచాలనే ప్రయత్నం విఫలమైంది. చైనా, మద్రాసు, బొంబాయిల నుంచి వెండి విపరీతంగా వచ్చిపడుతున్నందువల్ల బెంగాల్‌లో కరెన్సీ కొరత మరింత తీవ్రమైనది. అందువల్ల 16 సిక్కా రూపాయిలుగా నిర్ణయించిన విలువతో 190.773 గ్రెయిన్‌ల ట్రాయ్ బరువూ 190.086 గ్రెయిన్‌ల స్వచ్ఛమైన లోహమూ గల మరొక బంగారం మొహర్‌ను ప్రభుత్వం 1769 మార్చి 20వ తేదీన జారీ చేసింది. దీని చట్టబద్ధమైన నిష్పత్తి 1ష 14.81. అయితే ఇది ఆనాడు భారతదేశం (1814)లోనూ యూరప్ (1ష 14.61)లోనూ ఉన్న మార్కెట్ నిష్పత్తి కంటె అధికం. ఐహకాలిక (Concurrent) చెలామణి కోసం చేపట్టిన ఈ రెండో ప్రయత్నం కూడా మొదటి ప్రయత్నం కంటె భిన్నమైన ఫలితం అందించలేదు. కాబట్టి ఖచ్చితమైన విలువను నిర్ణయించే ప్రయత్నంలో ప్రభుత్వం 1788 డిసెంబర్ 3వ తేదీన బంగారు నాణేల ముద్రణను నిలిపేయడం ద్వారా తిరిగి ఏకలోహ విధానానికే వచ్చింది. అయితే ద్రవ్యం కొరత మరింత తీవ్రమై బంగారు నాణేలను తిరిగి ముద్రించవలసి వచ్చినప్పుడు మొహర్‌నూ, రూపాయిలనీ ఒక నిర్ణీత నిష్పత్తి ద్వారా అనుసంధానం చేయడానికి ప్రయత్నించకుండా వాటి మార్కెట్ విలువలోనే అట్టి చెలామణి అయ్యే విధానం పట్ల ప్రభుత్వం మొగ్గు చూపింది. తిరిగి 1793లో బెంగాల్‌లో ద్వంద్వ ప్రమాణాన్ని ఏర్పాటుచేయడానికి మూడోసారి ప్రయత్నించడం జరిగింది. ఆ సంవత్సరంలో 16 సిక్కా రూపాయల చట్టబద్ధమైన విలువతో 190.895 గ్రెయిన్‌ల ట్రాయ్ బరువూ 189.4037 గ్రెయిన్‌ల స్వచ్ఛమైన బంగారం గల కొత్త మొహర్‌ను జారీచేయడమైంది. దీని చట్టబద్ధమైన నిష్పత్తి 1ష 14.86 కాగా అప్పటికి అమల్లో ఉన్న మార్కెట్ నిష్పత్తికి ఇది అనుగుణంగా లేనందువల్ల బెంగాల్‌లో ద్విలోహ ప్రమాణాన్ని ఏర్పాటుచేయాలనే మూడో ప్రయత్నం, 1766లోనూ 1769 లోనూ చేసినమొదటి రెండు ప్రయత్నాల్లాగానే విఫలమైంది.

మద్రాసు ప్రభుత్వం* చేసిన ఇదేమాదిరి ప్రయత్నాలు బెంగాల్ ప్రయత్నాల కంటె మరింత నిష్ఫలోజనకరమని రుజువయ్యాయి. ఆ ప్రెసిడెన్సీలో మొట్టమొదట బ్రిటిష్ పాలనలో ద్విలోహ విధానాన్ని ప్రవేశపెట్టే ప్రయత్నం 1749 సంవత్సరంలో జరిగింది. ఆ సంవత్సరంలో 350 ఆర్కాట్‌రూపాయిలను చట్టబద్ధంగా 100 స్టార్ పగోడాలకు సమానంగా విలువ కట్టడమైంది. అప్పటి మార్కెట్ నిష్పత్తిలో పోలిస్తే ఈ రేటింగ్, అప్పటి ప్రెసిడెన్సీ బంగారు నాణెమైన పగోడా విషయంలో అల్ప-మూల్యాంకనంగా ఉంది. పగోడా చెలామణిలో లేకుండా

* హెచ్ డాడ్వెల్, సబ్‌స్టిట్యూషన్ ఆఫ్ సర్వర్ ఫర్ గోల్డ్ ఇన్ సౌత్ ఇండియా", ఇండియన్ జర్నల్ ఆఫ్ ఎకనామిక్స్, జనవరి, 1921.

అదృశ్యం కావడంతో ద్రవ్యకొరత ఏర్పడింది. అందువల్ల 1758 డిసెంబర్‌లో ప్రభుత్వం దాన్ని తిరిగి కరెన్సీగా పునరుద్ధరించవలసి వచ్చింది. టంకశాల నిష్పత్తిని మార్కెట్ నిష్పత్తికి సమానం చేసే విధంగా ప్రభుత్వ ఖాతాకు బంగారాన్ని దిగుమతి చేసుకోవడం, ప్రభుత్వ కోశాగారాల వసూళ్ళు, చెల్లింపులూ కేవలం పగోడాలోనే చెల్లించాలని విధించడం అనే ద్వివిధ ప్రణాళికను అవలంబించడం ద్వారా ప్రభుత్వం ఈ ద్రవ్యకొరతను ఎదుర్కొన్నది. ఈ రెండు విధాల్లోనూ రెండోదానికి కొంత విలువ వున్నట్లు రుజువైంది. కానీ మొదటిది, దాని పరిమాణ రీత్యా పరిస్థితిని సరళతరం చేయడానికి తగిన శక్తిమంతమైంది. దురదృష్టవశాత్తు ఈ అవస్థ కేవలం తాత్కాలికమైంది. 1756-1771 సంవత్సరాల మధ్య రూపాయి, పగోడాల మార్కెట్ నిష్పత్తిలో తిరిగి గణనీయమైన మార్పు చోటుచేసుకొంది. 1756లో ఈ నిష్పత్తి 100:364గా ఉండగా 1768లో 100:370గా మారింది. 1768 తరువాత, మార్కెట్ నిష్పత్తి, 1749లో నిర్ణయించిన చట్టబద్ధమైన నిష్పత్తికి సమానమైంది. అయితే రెండో మైసూరు యుద్ధాన్ని కొనసాగించడానికి ఏర్పడిన అవసరం వల్ల వెండి దిగుమతులు పెరిగిపోవడంతో ఈ నిష్పత్తి మళ్ళీ ఒకమారు చెదిరిపోయింది. యుద్ధం ముగిసేనాటికి ఈ నిష్పత్తి 100 స్టార్ పగోడాలకు 400 ఆర్కాట్ రూపాయిలుగా ఉంది. యుద్ధం ముగిసిన తరువాత, రూపాయి, పగోడాల మధ్య సమానమైన చెలామణి ఏర్పరచడానికి మద్రాసు ప్రభుత్వం మరొక ప్రయత్నం చేసింది. అయితే 100:400గా ఉన్న మార్కెట్ నిష్పత్తిని కొంత కాలంలో 1749 లో చట్టబద్ధంగా ఏర్పరిచిన నిష్పత్తికి పెరుగుతుందనే ఉద్దేశంతో ప్రెసిడెన్సీలోకి బంగారం దిగుమతులను ప్రోత్సహించడానికి ప్రయత్నించింది. ఆ విధంగా ప్రేరేపితమైన ఆశావాదంతో ఈ ప్రభుత్వం 1790 సంవత్సరంలో మొదటి చర్యగా నిష్పత్తిని 101:365గా నిర్ణయించడం ద్వారా పరిస్థితి చక్కబడుతుందేమో ఎదురుచూడాలని నిర్ణయించింది. అయితే పగోడా విషయంలో ఇది అల్ప-మూల్యాంకనమైంది కాబట్టి ఆశించిన ఫలితానికి భిన్నమైన ఫలితం ఏర్పడింది. అయితే పొరపాటును సరిదిద్దుకోడానికి బదులుగా ప్రభుత్వం, 1797లో ఈ నిష్పత్తిని మరింతగా 100:350గా పెంచడం ద్వారా పరిస్థితిని మరింత తీవ్రతరం చేసింది. ఫలితంగా పగోడా పూర్తిగా చెలామణిలోంచి అదృశ్యమైపోయింది. ఆ విధంగా ద్విలోహ విధానానికి చెందిన తుదిప్రయత్నం దయనీయమైన వైఫల్యంతో ముగిసింది.

ద్విలోహ విధానానికి సంబంధించిన పద్ధతుల్లో బొంబాయి ప్రభుత్వానికి మంచి అవగాహన ఉన్నట్లు తోస్తుంది. కానీ ఈ వ్యవస్థలో ఉన్న ఆచరణపరమైన ఇబ్బందులను అధిగమించడానికి ఈ అవగాహన తోడ్పడలేదు. ప్రెసిడెన్సీలో [$] ద్విలోహ విధానం ప్రవేశపెట్టిన మొదటి సందర్భంలో మొహర్‌నూ రూపాయినీ 1కి 15.70 నిష్పత్తిలో విలువ కట్టడమైంది. అయితే ఈ నిష్పత్తిలో మొహర్‌కు అధిక విలువ ఇచ్చినట్లు భావించడమైంది. తదనుగుణంగా,

$ అనుబంధాలూ ప్రజా సంప్రదింపులతో సహా బొంబాయి ప్రెసిడెన్సీలో నాణేల ముద్రణ చరిత్రకు సంబంధించిన, డా॥స్కాట్ నివేదిక (బొంబాయి, తేదీ 1801 జనవరి 27).

1774 ఆగస్టులో, వెనిషియన్ స్వచ్ఛత (fine ness)తోనూ వెండిరూపాయి బరువులోనూ బంగారు మొహర్‌లను ముద్రించమని మింట్ మాస్టర్‌ను ఆదేశించడం జరిగింది. ఈ మార్పు, చట్టబద్ధమైన నిష్పత్తిని 1:14.83గా అంటే అప్పటి అమల్లోఉన్న మార్కెట్ నిష్పత్తి 1:15కు సమానంగా కాకపోయినా దానికి చాలా దగ్గరగా తీసుకొచ్చింది. అంతే కాకుండా అవాంఛనీయ పరిణామమేదీ ఏర్పడలేదు. వాస్తవానికి ఇతర రెండు ప్రెసిడెన్సీలలో కంటె ద్విలోహ విధానం బొంబాయిలో ఎక్కువ విజయవంతమై ఉండాల్సింది కానీ సూరత్ నవాబు అవినీతి వల్ల పరిస్థితి పూర్తిగా తారుమారైంది. ఈ నవాబు, బొంబాయి రూపాయిలతో సమానమైన బరువూ స్వచ్ఛతా (fineness) ఉన్న తన రూపాయిలను 10, 12, 15 శాతం వరకూ కూడా మూల్యహీనం చేయడాన్ని అనుమతించాడు. వాస్తవానికి నవాబు (లేదా సూరత్) రూపాయిలను ఒప్పందం ద్వారా బొంబాయి రూపాయిలతో సమానంగా కంపెనీ భూభాగాల్లో చెలామణి కావడానికి అనుమతించకపోయి ఉన్నట్లయితే ఈ విధమైన మూల్యహీన చర్య బొంబాయి ప్రెసిడెన్సీలో అప్పటికి వాడుకలో ఉన్న ద్విలోహ పద్ధతికి ఏ విధమైన భంగం కలిగించి ఉండేది కాదు. సూరత్ రూపాయిలు చట్టబద్ధమయిన ఫలితంగా, వాటిని మూల్యహీనం చేయడంతో బొంబాయి రూపాయిలే కాకుండా మొహర్ కూడా చెలామణిలో లేకుండాపోయాయి. మూల్యహీనమైన సూరత్ రూపాయిలలో విలువకట్టడం వల్ల నిష్పత్తి బంగారానికి అననుకూలంగా రూపొందింది. ద్విలోహ విధానం విజయవంతం కావడానికి వచ్చిన అవకాశం దీంతో తుడిచి పెట్టుకుపోయింది. మొహర్‌కూ రూపాయికీ మధ్య ద్విలోహ నిష్పత్తిని నిర్ణయించే సమస్య బొంబాయి ప్రభుత్వం, తన టంకశాలలో సూరత్ రూపాయి నాణేలను ముద్రించడానికి అనుమతించినప్పుడు తిరిగి ఉత్పన్నమైంది. 1774 నిబంధన ప్రకారం బంగారు మొహర్ ముద్రణను కొనసాగించడమనే సమస్యే లేకుండాపోయింది. 177.38 గ్రెయిన్‌ల స్వచ్ఛమైన బంగారం ఉన్న ఒక బొంబాయి మొహర్, 247.11 గ్రెయిన్‌ల వెండి ఉన్న 1800 ప్రమాణానికి చెందిన 15 సూరత్ రూపాయిలు. ఈ నిబంధన ననుసరించి, బంగారుకు వెండి అనుపాతం 247.11/177.38 అంటే 1:139 అవుతుంది. ఇప్పుడు మొహర్‌ల అల్ప మూల్యాంకనం ఏర్పడుతుంది. అందువల్ల, మొహర్ ప్రమాణాన్ని, 1:14:9 నిష్పత్తి వచ్చే విధంగా సూరత్ రూపాయికి మార్చాలని ప్రతిపాదించడమైంది. అయితే మార్కెట్ నిష్పత్తి 1:15.5 వైపు మొగ్గు చూపడం వల్ల ఈ ప్రయోగం కూడా మొత్తం మీద విజయవంతం కాలేదు.

వారికి ఎదురయిన ఈ అనుభవం దృష్ట్యా, భారతదేశ భావి కరెన్సీ వ్యవస్థ ప్రాతిపదికగా ఏకలోహ ప్రమాణాన్ని నిర్ణయించడంలో ఈస్టిండియా కంపెనీ డైరెక్టర్ల కోర్టు చక్కగా వ్యవహరించింది. వివిధ ద్రవ్యయూనిట్లకు పరస్పర విలువ సంబంధం ఉండాలనేదే కరెన్సీ నిధులన్నిటి ప్రధాన లక్ష్యం. ఈ విలువ స్థిరత్వం లేకపోతే కరెన్సీ అనేది గందరగోళ పరిస్థితిలో పడిపోతుంది. ఆ స్థిరత్వానికి సంబంధించిన తాత్కాలిక అస్తవ్యస్త పరిస్థితికి వ్యతిరేకంగా తీసుకొనే ఏ ముందు జాగ్రత్తచర్య అయినా అంత గొప్పగా ఉండదు.

కరెన్సీలోని వివిధభాగాల మధ్య విలువ స్థిరత్వం అనేది సువ్యవస్థిత ద్రవ్యవస్థలో అత్యంతావశ్యకమైన అంశం. కరెన్సీని పటిష్ఠమైన, శాశ్వతమైన ప్రాతిపదికమీద ఉంచే పనిలో నిమగ్నమైన డైరెక్టర్ల కోర్టు విలువ స్థిరత్వానికి ప్రాముఖ్యమిచ్చినట్లయితే మనం ఆశ్చర్యపోనవసరం లేదు. ద్వంద్వప్రమాణం కంటె ఏకప్రమాణమే ఈ స్థిరత్వానికి మంచి హామీ ఇస్తుందని అంగీకరించవలసి ఉంటుంది కాబట్టి వారు ఏకలోహ విధానాన్ని ఎంపిక చేసుకోవడం పొరపాటు కాదని చెప్పవచ్చు. ఏక ప్రమాణంలో ఈ స్థిరత్వం అనేది స్వతఃసిద్ధం కాగా ద్వంద్వప్రమాణంలో బలవంతంగా ఉంటుంది.

డైరెక్టర్ల కోర్టు చేసిన ఈ నిఫార్సులను అమలుచేసే సమయం, పద్ధతులకు సంబంధించిన నిర్ణయం భారతదేశంలోని వివిధ ప్రభుత్వాల విచక్షణకు వదలడం జరిగింది. అయితే కొంతకాలం ముందే ఈ ఉత్తరవుల కనుగుణమైన బాధ్యత చేపట్టడం జరిగింది. అయినప్పటికీ ఏకరూప కరెన్సీ ఏర్పాటుకు సంబంధించిన కోర్టు కార్యక్రమంలోని భాగాలను పరిష్కరించడం మీదనే వివిధ ప్రభుత్వాల తొలుత దృష్టి కేంద్రీకరించాయి.

అప్పటికి అమల్లోఉన్న కరెన్సీ యూనిట్లకు కోర్టు ప్రతిపాదించిన యూనిట్లలోకి మార్చే పనిని మొదట మద్రాసులో పూర్తిచేయడమైంది. 1818 జనవరి 7వ తేదీన ప్రభుత్వం ఒక ప్రకటన జారీచేసింది. ఈ ప్రకటన ద్వారా తన పాత కరెన్సీ యూనిట్లలో ఆర్కాట్ రూపాయి, స్టార్ పగోడాలను ఒక్కొక్కటి 180 గ్రెయిన్‌ల ట్రాయ్ బరువూ 165 గ్రెయిన్‌ల స్వచ్ఛమైన లోహమూ గల బంగారు రూపాయి, వెండి రూపాయిలనే కొత్త యూనిట్లతో మార్చివేయడమైంది. ఆరు సంవత్సరాల తరువాత అంటే 1824 అక్టోబర్ 6వ తేదీన ఒక ప్రకటన* చేయడం ద్వారా బొంబాయి కూడా మద్రాసు బాటనే అనుసరించింది. ఈ ప్రకటనలో బొంబాయి ప్రభుత్వం, తన ప్రెసిడెన్సీలో కొత్త మద్రాసు ప్రమాణానికి చెందిన బంగారు రూపాయి, వెండి రూపాయి మాత్రమే కరెన్సీ యూనిట్లుగా ఉంటాయని ప్రకటించింది. బెంగాల్ ప్రభుత్వం దీని నిర్వహణలో మరింత పెద్ద సమస్యను ఎదుర్కొంది. ఈ ప్రభుత్వంలో మూడు భిన్నమైన ప్రధాన వెండి యూనిట్లున్నాయి. వీటిని కోర్టు ప్రతిపాదించిన ప్రమాణానికి మార్చాల్సి వచ్చింది. తొలగించడం, మార్చడం అనే పద్ధతుల ద్వారా పునర్వ్యవస్థీకరణ పనిని ప్రారంభించింది. 1819లో ఈ ప్రభుత్వం, బెనారస్ రూపాయి ముద్రణను నిలిపివేసి# దాని స్థానంలో ఫరూకాబాద్ రూపాయిని ప్రవేశపెట్టింది. ఈ కొత్త రూపాయి బరువునూ స్వచ్ఛతనూ కూడా వరసగా 180.234 గ్రెయిన్‌లూ 135.215 గ్రెయిన్‌ల ట్రాయ్‌గా మార్చింది. స్పష్టంగా ఇది సరయిన దిశకు దూరంగా చేపట్టిన చర్య. అయితే మద్రాసు, బొంబాయి రూపాయిల మాదరిగా ఫరూకాబాద్ రూపాయిని కూడా పండ్రెండింట

* చూడండి ఫోర్ట్‌సెయింట్ జార్జి పబ్లిక్ అపార్ట్‌మెంట్, కన్సల్టేషన్స్ నెం. 19 తేదీ జనవరి 7, 1918.

+ చూడండి బాంబే ఫైనాన్షియల్ కన్సల్టేషన్స్, తేదీ అక్టోబర్ 6, 1824.

# బెంగాల్ రెగ్యులేషన్ XI, 1819.

పదకొండు వంతుల స్వచ్ఛమైన లోహంతో రూపొందించడం జరిగింది కాబట్టి స్వచ్ఛత (fineness)కు సంబంధించినంత వరకూ ఇక్కడ ఏకరూపత ప్రయోజనాన్ని సాధించినట్లే. బెనారస్ రూపాయిని తొలగించిన మీదట పరూకాబాద్ రూపాయిని మద్రాసు బొంబాయి రూపాయిలతో విలీనం చేయడమనేది రెండో చర్య. కింది పట్టికలో (పట్టిక III)ఈ విషయాన్ని గమనించవచ్చు.

ఆ విధంగా ద్విలోహ వ్యవస్థనూ రద్దుచేయకుండా, కోర్టు ప్రతిపాదించిన ఆదర్శ యూనిట్‌ను ఏర్పాటుచేయడానికి సంబంధించి గణనీయమైన చర్యలు తీసుకోవడమైంది.

## పట్టిక III

క్రీ.శ. 1833 సంవత్సరాంతానికి నాణేల ముద్రణలో ఏకరూపత.

| జారీచేసిన ప్రభుత్వం | వెండి నాణేలు | | | బంగారు నాణేలు | | | చట్ట బద్ధమైన నిష్పత్తి |
|---|---|---|---|---|---|---|---|
| | పేరు | బరువు | స్వచ్ఛత (fineness) | పేరు | బరువు | స్వచ్ఛత (fineness) | |
| బెంగాల్ | సిక్కారూపాయి | 192 | 176 లేదా $^{11}/_{12}$ | మొహర్ | 204.710 | 187.651 | 1:15 |
| | ఫరూకాబాద్ రూపాయి | 180 | 165 లేదా $^{11}/_{12}$ | " | " | " | " |
| బొంబాయి | వెండి రూపాయి | 180 $^{11}/_{12}$ | 165 లేదా $^{11}/_{12}$ | బంగారు రూపాయి | 180 | 165 లేదా $^{11}/_{12}$ | 1:15 |
| మద్రాసు | వెండి రూపాయి | 180 | 165 లేదా $^{11}/_{12}$ | " " | 180 | 165 లేదా $^{11}/_{12}$ | 1:15 |

1833 సంవత్సరం చివరి నాటికి ఉన్న పరిస్థితిని గమనిస్తే బెంగాల్‌కు చెందిన సిక్కా రూపాయి, బంగారు మొహర్ తప్ప, నాణేల పద్ధతిలో ఏకరూపత సాధించాలనే డైరెక్టర్‌ల పథకంలోని భాగం నెరవేరినట్లు మనకు తెలుస్తుంది. దాన్ని పూర్తిచేయడానికి సిక్కారూపాయిని రద్దుచేయడం, బంగారాన్ని ద్రవ్య చెలామణిలో (demenotize) లేకుండా చేయడం తప్ప మిగిలిందేమీ లేదు. అయితే ఈ సందర్భంలోనే డైరెక్టర్ల కోర్టుకూ భారతదేశంలోని మూడు ప్రభుత్వాలకూ మధ్య సంఘర్షణ తలెత్తింది. బంగారాన్ని, ద్రవ్య చెలామణిలో లేకుండా చేయడం పట్ల గణనీయమైన నిర్లక్ష్యం వహించడం జరిగింది. కోర్టు ప్రణాళికకు అనుగుణంగా తన కరెన్సీ సంస్కరణను చేపట్టిన మద్రాసు ప్రభుత్వం, రూపాయి*తో

* డైరెక్టర్ల కోర్టు, రూపాయికి సంబంధం లేకుండా బంగారు నాణేల ముద్రణనూ చెలామణినీ అనుమతించడానికి ఇష్టపడింది వారి డిస్పాచ్‌లో కింది విధంగా పేర్కొన్నారు. " 16 ప్రధానమైన విలువ కొలమానంగానూ ఖాతా సొమ్ము గానూ వెండి రూపాయి ఔచిత్యం పట్ల మనం పూర్తిగా సంతృప్తిపడినప్పటికీ, బంగారు చెలామణిని నిరోధించాలనే ధ్యేయం లేదు. కానీ సాధారణ ఉపయోగానికి తగిన నియమం మీద బంగారు నాణేన్ని రూపొందించవలసి ఉంది. మా అభిప్రాయంలో ఈ నాణేన్ని బంగారం రూపాయిగా పిలవడం జరుగుతుంటుంది. వెండి రూపాయి ప్రమాణంలోనే దీన్ని కూడా రూపొందించవలసి ఉంటుంది".

పాటు బంగారు నాణేల ముద్రణను కొనసాగించడం మీద పట్టుబట్టడమే కాకుండా కోర్టు *పదే పదే తెలిపే ఆక్షేపణలతో నిమిత్తం లేకుండా, తన భూభాగాల్లో + వాడుకల్లో ఉన్న నిర్ణీత నిష్పత్తితో ద్వంద్వ చట్టబద్ధ వ్యవస్థ నుంచి వేరుపడటాన్ని గట్టిగా తిరస్కరించింది.

బెంగాల్ ప్రభుత్వం అంతే పట్టుదలతో ద్విలోప ప్రమాణాన్ని అంటిపెట్టుకొంది. బంగారు మొహర్‌ను ద్రవ్యచెలామణి నుంచి తొలగించడానికి బదులుగా, 1818లో మద్రాసు అవలంబించిన నిష్పత్తి ప్రాతిపదికమీద ద్విలోహ విధానాన్ని తిరిగి ఏర్పాటు చేసే విధంగా మొహర్ అంశాలను# వరుసగా 189.4037 ట్రాయ్ గ్రెయిన్‌లుగానూ 187.681 ట్రాయ్ గ్రెయిన్‌లుగానూ తగ్గించడంద్వారా దాన్ని ప్రమాణాన్ని• మార్చడానికి చర్యలు చేపట్టింది. ద్విలోహ ప్రమాణానికి అది ఎంత గట్టిగా అంటిపెట్టుకొని ఉందంటే, మొహర్‌కూ రూపాయికీ సంబంధించిన చట్టబద్ధ నిష్పత్తికీ మార్కెట్ నిష్పత్తికీ మధ్య గల తేడాను సవరించడానికి గాను 1835లో సిక్కా రూపాయి బరువునూ స్వచ్ఛతనూ వరుసగా 196 గ్రెయిన్‌ల ట్రాయ్‌కీ 176 గ్రెయిన్‌ల స్వచ్ఛమైన లోహానికీ మార్చేచర్య చేపట్టింది.[§]

అయితే మరొకదిశలో, భారతదేశంలోని ప్రభుత్వం, కోర్టు ఆశించిన దానికంటె భిన్నంగా వ్యవహరించాలనుకొంది. భారతదేశానికి ఏకరూప కరెన్సీ (ఒకే విధంగా రూపొందించిన స్వతంత్ర యూనిట్లుగా ఉన్న కరెన్సీ అవసరమని కోర్టు భావించింది. వాస్తవానికి కరెన్సీ సరళీకరణ విషయంలో తామెక్కువ వాంఛించలేదనీ సిక్కానూ మొహర్‌నూ విలీనం చేయకుండా[§§] యధాతథంగా ఉంచడానికి అనుమతించడానికి ఇష్టపడుతున్నామని ప్రభుత్వాలు అర్థం చేసుకొనే అవకాశం డైరెక్టర్లు కల్పించారు. మొగలుల వారసులు వదలిపెట్టి వెళ్ళిన పరిస్థితులలో ఏకరూప కరెన్సీ సాధించడమే నిస్సందేహంగా గొప్ప ప్రగతే. కానీ అది మాత్రమే సరిపోదు. అనాటి పరిస్థితులలో ఏకరూప కరెన్సీ స్థానంలో ఏకైక యూనిట్ ప్రాతిపదికగా కంటే సాధారణ కరెన్సీ అవసరమైంది. ఏకరూప కరెన్సీ విధానంలో ప్రతి ప్రెసిడెన్సీ, తన సొంత ద్రవ్యం టంకశాలలో తప్ప, దాని భూభాగాలలో చట్టబద్ధ ద్రవ్యం కాలేదు. ఈ మూడు ప్రెసిడెన్సీల మధ్య విత్తస్వాతంత్ర్యం కూడా ఉండి ఉన్నట్లయితే ఈ ద్రవ్య స్వాతంత్ర్యం అంత హానికరం అయ్యుండేది కాదు. వాస్తవానికి, ప్రతి ప్రెసిడెన్సీకీ

+ చూడండి 1817 ఆగస్టు 19 ఫోర్ట్ సెయింట్ జార్జ్ పబ్లిక్ కన్సల్టేషన్స్, ముఖ్యంగా అకౌంటెంట్ జనరల్ లేఖ

* చూడండి మద్రాసుకు పబ్లిక్ డిస్పాచ్‌లు తేదీ. మార్చి 6, 1810;జూలై 10, 1811 జూన్ 12, 1816.

# అయితే దీని బరువు 190.895 నుంచి 204.710 ట్రాయ్ గ్రెయిన్‌లకు పెరిగింది. బెంగాల్ నిబంధన VII, 1833

• 1818బెంగాల్ నిబంధన XIV ప్రవేశిక.

§ ఈ మార్పును కూడా సిక్కారూపాయిని పండ్రెండింట పదకొండు వంతుల స్వచ్ఛమైన లోహానికి మార్చడానికి ఉద్దేశించి ఉండవచ్చు.

§§ చూ. ది స్పెక్ టు బెంగాల్, తేదీ మార్చి 11, 1829.

ప్రత్యేక కోశ విధానం ఉన్నప్పటికీ తమ లోట్లకు అవి పరస్పరం ఆధారపడేవి. వీటి మధ్య క్రమబద్ధమైన 'సరఫరా' విధానం ఉండేది. ఒక ప్రెసిడెన్సీలో మిగులును మరొక ప్రెసిడెన్సీలో ఏర్పడ్డ లోటు తీర్చటానికి స్వీకరించేవారు. సాధారణ కరెన్సీ లేకపోవడం ఈ వనరుల నిర్వహణ (resource operation)కు గణనీయంగా అవరోధం ఏర్పడింది. సాధారణ కరెన్సీ లేకపోవడం వల్ల సరఫరా నిర్వహణ విధానంలో రెండు రకాల ఇబ్బందులను ఎదుర్కొనవలసి వచ్చింది. ఇతర ప్రెసిడెన్సీల ద్రవ్యాన్ని చట్టబద్ధ ద్రవ్యంగా ఉపయోగించుకోలేక పోవడం వల్ల ప్రతి ప్రెసిడెన్సీ వాణిజ్యానికి నష్టదాయకంగా, స్వయం సమృద్ధంగా ఉండాలనే రీతిలో నిర్వహణ నిల్వలను ఎక్కువగా చెలామణిలోకి కాకుండా నిలిపివేయవలసి వచ్చింది.* అధిక నిల్వలను విధించిన వ్యవస్థ కూడా ఇతర ప్రెసిడెన్సీల నుంచి అల్ప సామర్థ్యంతో కూడిన ఉపశమనాన్నే అందించింది. ఒక ప్రెసిడెన్సీకి మరొక ప్రెసిడెన్సీ కరెన్సీరూపంలో ట్రాయ్ చేసిన కరెన్సీని వినియోగించడానికి ముందు దాన్ని అవసరార్థం ప్రెసిడెన్సీ కరెన్సీలోకి తిరిగి రూపొందించవలసి వచ్చేది. ఇట్లా తిరిగి నాణేలను ముద్రించడంలో నష్టం ఏర్పడటమే కాకుండా అట్లాంటి విధానం, వ్యాపారులకు అసౌకర్యంగానూ ప్రభుత్వానికి కలవరం కలిగించేది గానూ ఉండేది+

అందువల్ల 1833 సంవత్సరం అంతమయ్యేనాటికి పరిస్థితి కింది విధంగా ఉంది. ఏకైక రజత ప్రమాణంలో ఏకరూపకరెన్సీ ఉండాలని కోర్టు వాంఛిస్తూ ఉండగా భారతదేశంలోని అధికారులు ద్విలోహ ప్రమాణంతో సాధారణ కరెన్సీ ఉండాలని కోరుతున్నారు. ఈ భిన్న ధృక్పథాలతో సంబంధం లేకుండా, వాస్తవకరెన్సీ స్థితి, ఏ విధంగానూ చెప్పుకోదగ్గ మార్పు లేకుండా కొనసాగి ఉండవచ్చు. అయితే 1833 సంవత్సరంలో, భారతదేశంలోని మూడు ప్రెసిడెన్షియల్ ప్రభుత్వాల మార్పు గత పాలనాపరమైన సంబంధాల్లో ముఖ్యమైన రాజ్యాంగపరమైన మార్పు ఏర్పడింది. ఆ సంవత్సరంలో చేసిన ఒక పార్లమెంటు చట్టం#

---

* కలకత్తా మింట్ కమిటీకి 8 నవంబర్ 21, 1823 తేదీన అకౌంటెంట్ - జనరల్ రాసిన లేఖలో:-

" పేరా 32 నిల్వ మొత్తం కూడా తప్పనిసరిగా కరెన్సీ స్థితి మీద ఆధారపడి ఉండాలి. మద్రాసు, బొంబాయి, ఫరూకాబాద్ రూపాయిలకు భిన్నమైన బరువు సహజ విలువలతో ముద్రించడానికి బదులు ఒకే ముద్ర కలిగిన ఒకే ప్రమాణ బరువు విలువలతో రూపొందించినట్లయితే ఒక ప్రెసిడెన్సీలో ఉన్న మిగులు, టంకశాల ద్వారా కాకుండా నేరుగా మరొక ప్రెసిడెన్సీలోని లోటును పూర్తిచేయడానికి ఎల్లప్పుడూ లభ్యమవుతుంది. భారతదేశపునిల్వ కూడా మూడవ ప్రెసిడెన్సీల బట్వాడాల కోసం పెరిగిన కరెన్సీ లభ్యతకు సరయిన అనుపాతంలో తగ్గవచ్చు' (బొంబాయి ఫైనాన్షియల్ కన్సల్టేషన్స్, ఫిబ్రవరి 25, 1824).

+ ఈ విధానంలో చెరుగనీ బొంబాయిలో ఇప్పటికే ఎదుర్కొటమైంది. బెంగాల్ నుంచి వచ్చే సరఫరా నిర్వహణ కనుకూలంగా, 1819 ప్రమాణానికి చెందిన ఫరూకాబాద్ రూపాయిని బొంబాయి రూపాయితోసమానంగా తన భూభాగాల్లో చట్టబద్ధత రూపాయిని బొంబాయి రూపాయితో సమానంగా తన భూభాగాల్లో చట్టబద్ధంగా ప్రకటిస్తూ 1824 ఏప్రిల్ 9వ తేదీన బొంబాయి ప్రభుతుల ఒక ప్రకటన జారీ చేయవలసి వచ్చింది. చూడు. బొంబాయి ఫైనాన్షియల్ కన్సల్టేషన్స్, తేదీ ఏప్రిల్ 14, 1824.

# 3 & 4 విల్ . IVని: 85.

ద్వారా మొత్తం భారతదేశంలో శాసనాత్మక కార్యనిర్వాహక అధికారాన్ని కేంద్రీకరిస్తూ ఒక ఇంపీరియల్ పాలనావ్యవస్థను ఏర్పాటు చేయడమైంది. పాలనావ్యవస్థలో ఏర్పడిన ఈ మార్పు, అప్పటికి అమల్లో ఉన్న ద్రవ్యవ్యవస్థలో కూడా తప్పనిసరిగా మార్పుకు దారితీసింది. స్థానిక నాణేలను ఇంపీరియల్ నాణేలలోకి మార్చవలసి వచ్చింది. మరొక విధంగా చెప్పాలంటే ఈ మార్పు, కేవలం ఏకరూప కరెన్సీకి బదులుగా సమిష్టి (సాధారణ) కరెన్సీ పట్ల మొగ్గు చూపింది. భారతదేశంలోని అధికారులు ఈ సంఘటనల తత్వాన్ని అర్థం చేసుకోడంలో ఆలస్యం చేయలేదు. పార్లమెంటు ద్వారా ఏర్పాటయిన ఇంపీరియల్ ప్రభుత్వం, అంతకుముందు బ్రిటిష్‌వారు వ్యవహరించిన విధంగా మొగలుల దివానులను లేదా ఏజెంట్లుగా వ్యవహరించడానికి ఇష్టపడలేదు. పాలకులుగా లేని మొగలు చక్రవర్తుల పేరుతో నాణేలను జారీచేయడానికి ఇష్టపడలేదు. ఆ ప్రభుత్వం, కుహనా వేషధారణ * విడిచిపెట్టి, మొత్తం భారతదేశానికి వర్తించే ఇంపీరియల్ నాణేలను తన పేరుతో జారీ చేయాలనే ఆతురతతో ఉంది. తదనుగుణంగా, ఈ విధానాన్ని అమలులో పెట్టడానికి వచ్చిన తొలి అవకాశాన్నే ఉపయోగించుకొంది. ఇంపీరియల్ ప్రభుత్వ చట్టం (1835 XVII) ద్వారా భారతదేశం మొత్తానికి ఏకైక చట్టబద్ధద్రవ్యంగా సమిష్టి కరెన్సీని ప్రవేశపెట్టడమైంది. అయితే ఇంపీరియల్ ప్రభుత్వం మరింత ముందుకు వెళ్లింది. ఈ సమిష్టి కరెన్సీని కోర్టు చాలా తీవ్రంగా నిరసించింది కాబట్టి కోర్టుకు ఏదో రాయితీ ఇస్తున్నట్లు ఇంపీరియల్ ప్రభుత్వం, "ఈస్టిండియా కంపెనీకి చెందిన భూభాగాల్లో ఎక్కడా ఇకముందు బంగారునాణెం, చెల్లింపుకు సంబంధించిన చట్టబద్ధద్రవ్యంగా ఉండద"ని శాసనం చేసింది.+

ఇంపీరియల్ ప్రభుత్వానికి అప్పుడు ఏర్పడిన అవసరం మొత్తం భారతదేశానికి ఒక సమిష్టి కరెన్సీ ఏర్పాటు చేయడానికి దారితీసిందనడాన్ని చాలా వరకూ ఊహించవచ్చు, కానీ చాలాకాలం కొనసాగించిన ద్విలోహ విధానాన్ని ఆ ప్రభుత్వం ఎందుకు రద్దుచేసిందో స్పష్టం కావడం లేదు. వాస్తవానికి, పూర్వం, ద్విలోహ విధానాన్ని రద్దుచేయడానికి అధికారులు ఎట్లా వ్యతిరేకించారో, ఆ విధానానికి తోడ్పడే విధంగా కాక మరేవిధంగానూ దాన్ని గందరగోళపరిచే రీతిలో చేసే సంస్కరణలకు అనుమతించకుండా వారెంత జాగ్రత్త పడ్డారో ఒక్కమారు జ్ఞాపకం తెచ్చుకొంటే బంగారాన్నే ద్రవ్యచెలామణిలోంచి తొలగించే చట్టం నిబంధన అత్యంతాశ్చర్యకరమవుతుంది. అయితే దీనికి సంబంధించి వ్యక్తమైన భిన్నాభిప్రాయాలు ఎలా ఉన్నప్పటికీ భారత చరిత్రపుటల్లో ఈ కరెన్సీ చట్టం (1835 XVII) శాశ్వతంగా గుర్తుంచుకోదగింది. దీర్ఘకాలం సాగిన, కఠినతరమైన ద్రవ్య సంస్కరణ విధానానికి ఇది చరమావస్థగా రూపొందింది. దేశం మొత్తం మీద ఏకైక చట్టబద్ధద్రవ్యంగా సమిష్టి కరెన్సీగా 180 గ్రెయిన్‌ల ట్రాయ్ బరువూ 165 గ్రెయిన్‌ల స్వచ్ఛమైన లోహమూ ఉన్న రూపాయితో ఈ చట్టం, భారతదేశానికి ఏకలోహ ప్రాతిపదికను ఏర్పరచింది.

---

* చూ. భారత ప్రభుత్వానికి సంబంధించి తన స్నేహితులతో టక్కర్ (Tucker) భావాలు (సం.కయె (Kaye), 1853, పుటలు 17-19).

+ చూ. వారి ఫైనాన్షియల్ డిస్పాచ్ సె. 9 తేదీ జూలై 27, 1836.

బ్రిటిష్ ఇండియా శాసననిర్మాణంలోని ఏ భాగమూ ఆ తరువాతి సంవత్సరంలో ఈ 1835 XVII చట్టం రేకెత్తించినంత అసంతృప్తిని రేకెత్తించలేదు. ఈ చట్టం ద్విలోహ విధానాన్ని తొలగించడం వరకూ దీన్ని సమదృష్టిలోనే చూడటం జరిగింది. అయితే దీని విమర్శకులందరికీ ఈ చట్టం ప్రాథమికంగా ఏకలోహ విధానం ద్వారా ద్విలోహ విధానానికి ప్రత్యామ్నాయం కల్పిస్తున్నదనే విషయం తెలియదు. ఈ చట్టం, స్వర్ణప్రమాణ స్థానంలో రజతప్రమాణాన్ని నిలుపుతూ ఉందనే దీనికి సంబంధించిన సాధారణ అభిప్రాయం ఉండేది. కానీ వాస్తవం ఏమిటో అందరికీ తెలిసినప్పటికీ ఆ కారణం వల్ల ఈ చర్యపట్ల ఏదయినా శత్రుత్వ వైఖరి సమర్థనీయం కాదు. ఎందుకంటే, భారతదేశం గనక తన ద్విలోహ విధానాన్ని నిలుపుకొని ఉన్నట్లయితే, పంతొమ్మిదో శతాబ్దం మధ్యభాగంలో కాలిఫోర్నియాలోనూ ఆస్ట్రేలియాలోనూ జరిగిన బంగారు ఆవిష్కరణల వల్ల భారతదేశంలో పర్యవసానాలు ఎలా ఉండేవో? వెండితో పోలిస్తే బంగారు ఉత్పత్తిలో ఏర్పడిన ఈ పెరుగుదల, 1850 సంవత్సరం తరువాత ఈ రెండు లోహాల టంకశాల, మార్కెట్ నిష్పత్తుల్లో ఎట్లా వ్యత్యాసానికి దారితీసిందో అందరికీ తెలుసు. వెండికి సంబంధించిన అల్ప మూల్యాంకనం, అంత ఎక్కువగా లేకపోయినప్పటికీ, చిన్న చిన్న నాణేలలో సహా వెండి కరెన్సీ మొత్తం అతివేగంగా చెలామణి లోంచి అదృశ్యమవుతున్న తీవ్రమైన పరిస్థితిని ద్విలోహ దేశాలు ఎదుర్కొనేంత గొప్పగా ఉంది. యునైటెడ్ స్టేట్స్, * 1853 శాసనం ద్వారా చిన్న చిన్న వెండి నాణేలను చెలామణీలో ఉంచడానికి వాటి బంగారు విలువ కంటె తక్కువగా ఉంచేంతగా, డాలర్ - టు - డాలర్, వాటి ప్రమాణాన్ని తగ్గించడానికి అంగీకరించింది. ఇచ్చి పుచ్చుకునే చట్టబద్ధ ద్రవ్యం#తో ఫ్రెంచి ద్విలోహ నమూనా ప్రాతిపదిక మీద ఏకరూప కరెన్సీ ఉన్న

* చూ. ఎన్.వి. దొరైస్వామి, ఇండియన్ కరెన్సీ, మద్రాసు, 1915.

+ లాక్లిన్, జె.ఎల్. టాక్టరీ ఆఫ్ పైమెటాలిజమ్, న్యూయార్క్, 1886, పుటలు 79-83.

# ఫ్రాన్సు సాంస్కృతిక ప్రభావం, లాటిన్ మూలమైన ఇతర దేశాలలో ఫ్రెంచి ద్రవ్య విధానాన్ని అవలంబించడానికి దారితీసింది. 1831లో బెల్జియం రాజకీయ స్వాతంత్ర్యం పొందడంతో ఆ దేశ ద్రవ్య వ్యవస్థలో మార్పు వచ్చింది. 1832 శాసనం ద్వారా, ద్రవ్యవిధానం విషయంలో బెల్జియం, ఫ్రాన్సుకు ఉపగ్రహంగా రూపొందింది. ఆ శాసనం ప్రకారం, బెల్జియం, పూర్తిగా ఫ్రాన్సు ద్రవ్యవ్యవస్థనే అనుసరించింది. అంతేకాకుండా 20,40 ఫ్రాంకుల ఫ్రెంచి బంగారునాణేలకూ 5 ఫ్రాంకుల ఫ్రెంచి వెండినాణేలకూ బెల్జియంలో చట్టబద్ధ అధికారాన్నిచ్చేంత దూరం వెళ్లింది. స్విట్జర్లాండులో, 1848 రాజ్యాంగం 36వ అనుచ్ఛేదం, ద్రవ్యాన్ని ముద్రించే అధికారాన్ని ఫెడరల్ ప్రభుత్వానికి అప్పగించింది. 1850 మే 7 శాసనం ద్వారా స్విట్జర్లాండ్‌కు ఫ్రెంచి ద్రవ్యవ్యవస్థను అవలంబించడం జరిగింది. అనుచ్ఛేదం 8 " ఫ్రెంచివ్యవస్థకు సన్నిహితంగా ముద్రించిన విదేశీ వెండినాణేలకు, స్విట్జర్లాండ్‌లో రుణాల చెల్లింపుకు అనువయిన మూల్యంగా చట్టబద్ధమో ఇవ్వవచ్చున " ని ప్రకటించింది. ఏకీకరణకు పూర్వం, వివిధ ఇటాలియన్ దేశాల్లో ఒక్కొదానికీ సొంత కరెన్సీ లేదు. అయితే, ఏకీకరణ తరువాత నాణేల పద్ధతిలో ఏకరూపత ఉండాలనే కోరిక వల్ల, పాత వ్యవస్థల్లో ఒకదాన్ని ఎన్నుకోవడమూ దేశమొత్తానికి స్పష్టంగా ఒక కొత్త విధానాన్ని అవలంబించడమా అనే సమస్య తలెత్తింది. ఇటలీ స్వాతంత్ర్యం విషయంలో ఫ్రెంచి అందించిన సహాయానికి ఇటాలియన్ల మనస్సుల్లో ఫ్రాన్స్‌పట్ల కృతజ్ఞతాపూర్వకమైన స్మృతి నిలిచిపోయింది. ఇటలీకి ఫ్రెంచి ద్రవ్యవ్యవస్థను అవలంబించడం వల్ల ప్రయోజనం నెరవేరుతుందని భావించడమైంది. అదృష్టవశాత్తు, సర్డీనియా అప్పటికే ఫ్రెంచివ్యవస్థను అవలంబించింది. 1862, ఆగస్టు 24 శాసనాన్ని మొత్తం ఇటలీకి వర్తింపజేయడమైంది. లైర్ (lire)ను యూనిట్‌గా చేయడమైంది. ఫ్రాన్స్, బెల్జియం, స్విట్జర్లాండుల నాణేలకు చట్టబద్ధ అధికారాన్ని కల్పించడమైంది. చూ. హెచ్.డి. విల్లిస్, హిస్టరీ ఆఫ్ ది లాటిన్ మోనెటరీ యూనియన్, చికాగో, 1910 పుటలు 15, 27, 36, 37.

ఫ్రాన్స్, బెల్జియం, స్విట్జర్లాండ్, ఇటలీ దేశాలు కూడా ఇదే విధమైన ఇబ్బందులు ఎదుర్కొన్నాయి. తమ వెండి కరెన్సీని ముఖ్యంగా చిన్న చిన్న చిల్లర నాణేలను రక్షించుకోడానికి, ప్రతిదేశం విషయంలో మాతన వేర్పాటువాదం, ఆయా దేశాల మధ్య ఉన్నటువంటి ద్రవ్య సామరస్యాన్ని భంగపరుస్తుందేమో అన్న భయంతో, ఆ దేశాలు తప్పనిసరిగా 1865 నవంబర్ 28వ తేదీన ఒక సదస్సులో సమావేశమయ్యాయి. ఈ దేశాలన్నిటినీ ఉమ్మడిగా లాటిన్ యూనియన్‌గా పిలవడమైంది. ఈ సదస్సులో, 2 ఫ్రాంకులనూ 1 ఫ్రాంకునూ 50 సెంటైమ్‌లనూ 2. సెంటైమ్‌లనూ చెలామణిలో ఉంచడానికి గానూ వాటిని 900/100 స్వచ్ఛతనుంచి 835/1000 స్వచ్ఛతకు తగ్గించాలనీ వాటిని అనువంశిక నాణేలు+గా చేయాలనీ పార్టీలను కోరడమైంది. బంగారం, వెండి సాపేక్ష విలువలో ఏర్పడిన ఈ గందరగోళం ఫలితంగా భారతప్రభుత్వం కూడా ఇబ్బందిలోపడ్డ మాట వాస్తవమే కానీ ఈ ఇబ్బంది ఆ ప్రభుత్వం అనుసరించిన అవివేకమైన చర్య # ఫలితమే. 1835 కరెన్సీ శాసనం, బంగారు నాణేలను స్వేచ్ఛగా ముద్రించే టంకశాలలను మూసేయలేదు. బహుశా బంగారు నాణేల ముద్రణ మీద విధించే టంకసుంకం, ప్రభుత్వానికి మంచి ఆదాయవనరుగా ఉండటమే దీనికి కారణం కావచ్చు. ఈ ఆదాయవనరును వదులుకోడానికి ప్రభుత్వం సిద్ధంగా లేదు. అయితే బంగారం చట్టబద్ధద్రవ్యం కాదు కాబట్టి నాణేల ముద్రణకు టంకశాలలో బంగారం రావడం నిలిచిపోయింది. దీంతో టంకసుంకం నుంచి వచ్చే ప్రభుత్వాదాయం పడిపోయింది. ఈ ఆదాయ నష్టాన్ని తప్పించుకోడానికి ప్రభుత్వం బంగారునాణేల ముద్రణను ప్రోత్సహించడం ప్రారంభించింది. మొట్టమొదటగా ప్రభుత్వం 1837లో టంకసుంకాన్ని $2 శాతం నుంచి 1 శాతానికి తగ్గించింది. అయితే ఈ చర్యకూడా టంకశాలకు బంగారం తీసుకొచ్చేంతగా ప్రజలను ప్రేరేపించలేదు. ఫలితంగా టంకసుంకం నుంచి వచ్చే ఆదాయాన్ని పెంచడంలో ప్రభుత్వం విఫలమైంది. అదే దిశలో తదుపరిచర్యగా ప్రభుత్వం ఒక ప్రకటనను జారీ చేసింది. 1841 జనవరి 13వ తేదీన జారీ అయిన ఈ ప్రకటన, 15 వెండి నాణేలకు 1 బంగారు మొహర్ చొప్పున బంగారు నాణేలను స్వీకరించే అధికారాన్ని ప్రభుత్వ కోశాధిపతులకు ఇచ్చింది. ఈ ప్రకటన నిర్ణయించిన రేటులో బంగారంకు అల్ప - మూల్యాంకనం @చేయడమైంది కాబట్టి కొంతకాలం బంగారాన్ని స్వీకరించడం జరగలేదు. అయితే ఆస్ట్రేలియా, కాలిఫోర్నియా బంగారం ఆవిష్కరణలు పరిస్థితిని పూర్తిగా మార్చివేశాయి. రూ. 15లతో అల్ప -

---

* తన చిన్న నాణేన్ని చెలామణిలో ఉంచడానికి వాటాలో వెండి అంశాన్ని తగ్గించిన మొదటి దేశం స్విట్జర్లాండు. అయితే స్వచ్ఛత తగ్గిన ఈ స్విస్ నాణేలు దేశసరిహద్దులు దాటాయి. లాటిన్ మూలమైన ఇతరదేశాల్లో కూడా ఇవి చట్టబద్ధమైన నాణేలే కాబట్టి అవి పేర్లలో ఉన్నప్పటికీ అధికారజత్త విలువ ఉన్న ఆ దేశాల విలువయిన నాణేలను చెలామణిలోంచి తొలగించడం ప్రారంభించాయి. దీని ఫలితంగా ఫ్రాన్స్‌లో (1864 ఏప్రిల్ 14) ఒక దిక్రా వెలుగులోకి వచ్చింది. ఈ దిక్రా సంబంధిత లాటిన్ దేశాల విషయంలో చట్టబద్ధ అధికారాన్ని సంయుక్త కార్యాచరణ స్థాయికి తగ్గించింది.

+ లాటిన్ యూనియన్‌కు సంబంధించిన మరిన్ని వివరాలలో చూడండి లార్లిన్, pp. cit, పు.146-9.

# రిటర్న్, ఈస్ట్ - ఇండియా (కాయినేజి) 254 - 1860.

$ పై పుస్తకం పు. 8

@ పై పుస్తకం పు. 10

మూల్యాంకనమైన బంగారు మొహర్ అధిక మూల్యాంకనంగా రూపొందింది. ఒక సమయంలో బంగారును గ్రహించడం పట్ల ఉత్సాహం చూపిన ప్రభుత్వం ఇప్పుడు దాని రాకను చూసి భయపడటం ప్రారంభించింది. బంగారం చట్టబద్ధద్రవ్యం కాదని ప్రకటించడం ద్వారా ప్రభుత్వం ఒక చర్యాక్రమాన్ని అవలంబించింది. అయితే ప్రభుత్వ డిమాండ్ల పరిసమాప్తికోసం బంగారాన్ని స్వీకరించడం చేపట్టింది. ఏమాత్రం ఉపయోగం లేని సాధారణంగా దాని విలువకు మించి చెల్లించే నాణేంతో ప్రభుత్వం స్వయంగా ప్రతికూల పరిస్థితిలో పడిపోయింది. తన పరిస్థితిని అర్థం చేసుకొన్నమీదట, పెంచిన

నాణేల ముద్రణ ద్వారా ఆదాయాన్ని పెంచుకోవాలనే అన్ని ఆలోచనలనూ ప్రభుత్వం ప్రక్కకు పెట్టి 1841 నాటి ప్రకటనను ఉపసంహరిస్తూ 1852 డిసెంబర్ 25వ తేదీన మరొక ప్రకటన జారీ చేసింది. బంగారానికి గల పాక్షిక చట్టబద్ధ అధికారాన్ని రద్దుచేయడం కంటె దాన్ని సాధారణ చట్టబద్ధద్రవ్యంగా చేయడంద్వారా ఈ కలవర పరిస్థితి నుంచి తప్పించుకోవడం మంచిదయ్యేది కాదా అనేది వేరేవిషయం. అయితే ఆ మేరకు, తమ కరెన్సీ రజితభాగాన్ని సంరక్షించుకోడానికి ద్విలోహ దేశాలు ఎదుర్కొన్న కష్టాలనూ పరీక్షలనూ భారతదేశం తప్పించుకొంది. ద్విలోహవిధానాన్ని రద్దుచేయడం ఏవిధంగానూ చిన్నలాభమేమీ కాదు. ఈ చర్య, అప్పటికి కనిపించకపోయినప్పటికీ భవిష్యత్తులో వెంటనే రాబోయే మార్పులకు దేశాన్ని సన్నద్ధం చేసింది.

అందువల్ల భారతదేశంలో 1835 చట్టం ద్వారా సాధించిన ద్విలోహవిధానం రద్దును అభిశంసనకు ఆధారం చేయకూడదు. అయితే ద్విలోహవిధాన నిరసన అంటే రజత ఏక లోహ విధానానికి సమర్థనీయం కాదనేది బహిరంగ చర్చనీయాంశమే. ఏక లోహ విధానమే ఉండాలను కొన్నట్లయితే స్వర్ణ ఏకలోహ విధానమే మంచిదయ్యేది. వాస్తవానికి, ఏకలోహ విధానాన్ని సమర్థించే లార్డ్ లివర్‌పూల్, అప్పుడు ఇంగ్లాండులో ఉన్న ఇదే విధమైన కరెన్సీ ఇబ్బందుల్లో స్వర్ణ ఏకలోహ విధానాన్ని నిర్ణయించడాన్ని జ్ఞాపకం చేసుకొంటే రజత ఏకలోహ విధానం పట్ల మొగ్గు చూపడం అంత తక్కువ విషమ విషయమేమీ కాదు. ఈ లివర్‌పూల్ సిద్ధాంతాలనే కోర్టు, భారతదేశానికి వర్తింపజేయాలని ప్రయత్నించింది. ప్రత్యేకవిషయంలో కోర్టు, తమ మార్గదర్శకుడి నుంచి వేరయి, సహజంగానే వ్యతిరేక వ్యాఖ్యానానికి ప్రేరేపించడమైంది+. లార్డ్ లివర్‌పూల్ ' గోల్డ్ బగ్ ' (బంగారు నల్లి) కాదు కోర్టు ' సిల్వర్ మెన్ ' (వెండి మనిషి)తో కూడిందీ కాదు కాబట్టి మొదట్లోనే దురుద్దేశాలను అంటగట్టడం నిరాధారమవుతుంది. నిజానికి వారిలో ఎవ్వరూ బంగారు, వెండి, వీటిలో ఏది మంచి విలువ ప్రమాణమనే విషయాన్ని గురించి పరిశీలించలేదు. ఈ విషయానికి సంబంధించి, ఆ కాలంలోని అభిప్రాయం ప్రకారం, లార్డ్ లివర్‌పూల్ ఎంపిక కంటే కోర్టు

* The autheor of A Treatise on the coinage of the per 1m was anticipated by Sir John Shore, the Governor of Bengal, in his Minute, Op. Cit, para 55

+ చూ. హెచ్. ఎం. కన్నింగ్, ఇండియన్ కరెన్సీ, 1898 (Pass in), ఎస్.వి. దొరైస్వామి, Op. Cit, Pass inn.

ఎంపికే నిస్సందేహంగా ఉత్తమమైంది. లాకే, హారిస్, పెట్టి లాంటి సిద్ధాంతకర్తలే కాకుండా విశ్వవ్యాప్తమైన ఆచరణ కూడా వెండిని విలువప్రమాణంగా గ్రహించడం పట్ల మొగ్గు చూపుతున్నది. 1816లో ఇంగ్లాండు స్వర్ణ ప్రాతిపదిక మీద ఉందనేది నిస్సందేహం. అయితే, స్వేచ్ఛగా వెండి నాణేలను ముద్రించకుండా ఇంగ్లీషు టంకశాలను మూసేయడమనే విషయాన్ని రాయల్ ప్రకటనకే * వదిలిపెట్టడమైంది. ఈ ప్రకటనను ఎప్పుడూ జారీచేయలేదనేది వాస్తవం. అందువల్ల, ఆనాటి ఆంగ్లేయులు, ప్రమాణ సమస్యను పరిష్కారమైన అంశంగా పరిగణించారని భావించకూడదు. స్వర్ణప్రమాణం, ఇంగ్లీషు కరెన్సీ సజావుగా పనిచేయడానికి వీల్లేని చాలా సంకుచితమైన ప్రాతిపదికను సమకూర్చిందని 1825 సంక్షోభం వల్ల వ్యక్తమైంది. ఆనాటి నిపుణుల అభిప్రాయం+లో, ఇంగ్లాండు వాణిజ్య ఆధిపత్యానికి దూరంగా ఉన్న స్వర్ణప్రమాణం, ఎక్కువగా రజతప్రమాణాన్ని అనుకరిస్తున్న ఇతర ప్రపంచం నుంచి ఇంగ్లాండును వేరుచేయడంవల్ల ఇంగ్లాండ్ భవితవ్యానికి పెద్ద అవరోధమైంది. ఆనాటి ఆంగ్ల రాజకీయవేత్తలు సైతం స్వర్ణప్రమాణంపట్ల మొగ్గుచూపాలని నిర్ణయించలేదు. 1826లో హస్కిస్సన్, పూర్తి చట్టబద్ధమైన వెండి సర్టిఫికేట్లను ప్రభుత్వం జారీచేయాలని ప్రతిపాదించాడు.# ఆ తరువాత 1844 వరకూ కూడా ప్రమాణ సమస్య పరిష్కారానికి దూరంగానే ఉంది. ఎందుకంటే కాబినెట్‌కు సమర్పించిన తన మెమొరాండంలో పీల్ (Peel), ఏ విధమైన పక్షపాతం లేదా అవకాశం లేకుండా రజత లేదా ద్విలోహ ప్రమాణానికి అనుకూలంగా స్వర్ణప్రమాణాన్ని రద్దుచేసే అవకాశం గురించి చర్చించినట్లు మనం గమనిస్తాం. ప్రభుత్వ కోశ సంబంధమైన పృథక్కరణానికి సంబంధించిన కష్టాలు, ప్రమాణం మార్పును బలవంతం చేసేటంత అసాధ్యమైనవి కావనేది స్పష్టం అయితే, మొత్తం జారీలలో నాలుగోవంతు వరకూ వెండిని ప్రతిగా నోట్లను జారీచేయడాన్ని అనుమతించే, 1844 బాంకు చార్టర్ చట్టంలోని భాగంగా హస్కిస్సన్ ప్రణాళికను పొందుపరుస్తూ తన ప్రసిద్ధమైన షరతును ప్రవేశపెట్టి తప్పనిసరి పరిస్థితిని పీల్ (Peal)కు కల్పించినంత గొప్పదే@ వాస్తవానికి, వెండి స్థిరత్వం పట్ల విశ్వవ్యాప్తంగా విశ్వాసం అధికంగా ఉంది. హాలండ్ 1847లో ఆచరణాత్మకంగా స్వర్ణ ఏకలోహ విధానం$$ నుంచి రజత ఏకలోహ విధానానికి మారింది. హాలండ్ రాజనీతిజ్ఞుల కింది విధంగా భావించడమే ఈ మార్పుకు కారణం.

---

* చూ. దానా హార్టన్, ది సిల్వర్ పౌండ్, 1887, పు. 161

+ చూ. నాణేల కమిటి ముందు ఎ. బేరింగ్ సాక్ష్యం 11828/, H. ofd. Return 31 at 1830.

+ చూ. హస్కిస్సన్ మంత్రివర్గానికి సమర్పించిన మెమొరాండం. గిబ్స్ ముద్రణ ఎ కొలొకి ఆఫ్ కరెన్సీ (1894), అనుబంధం. పే XI VII.

$ చూ. ఆండ్రీడ్స్, హిస్టరీ ఆఫ్ ది బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండ్, అనుబంధం I

@ అమల్లో లేని షరతు అసలు ప్రయోజనం కోసం చూడండి. బాంకు చార్టర్ చట్టం మీద 1844, మే 20వ తేదీన పీల్ ప్రసంగం, హన్‌సార్డ్ సం. LXXIV. పుటలు 13343,

$$ సిద్ధాంతరీత్యా హాలండ్ 1816లో ద్విలోహ విధానాన్ని అనుసరించింది. అయితే 1ఓ 15.873 గా ఉన్న చట్టబద్ధనిష్పత్తి, హాలండ్‌లో బంగారంను చవకలో చెలామణి మార్కుగా చేసి; ల స్థాయిలో వెండిని అల్ప మూల్యాంకనం చేసింది.

"స్వర్ణప్రమాణాన్ని అవలంబించిన తరువాత చాలా తక్కువగానూ మరేదేశంలోనూ లేనంత తీవ్రంగానూ ప్రజాకర్షణల పద్ధతుల్లో ఇంగ్లాండు ద్రవ్యవ్యవస్థను పోలిన ద్రవ్య వ్యవస్థ ఉండటం హాలెండ్ వాణిజ్య, పారిశ్రామిక ప్రయోజనాలకు భంగకరమని రుజువైంది. ఈ ద్రవ్య వ్యవస్థకు హానికరమైన ప్రభావాలు ఇంగ్లాండులో కంటె హాలెండులో చాలా తక్కువగా ఉన్నాయి. రజతప్రమాణాన్ని అవలంబించడం వల్ల అట్లాంటి ప్రజాకర్షణల కాలంలో తన ద్రవ్యాన్ని పాలించడంద్వారా హాలెండ్ అంతర్గత వర్తకాన్ని అస్తవ్యస్తం చేయకుండా ఇంగ్లాండును అడ్డుకోవచ్చు. హాలెండులో ప్రారంభం కాని, హాలెండు బాధ్యత వహించజాలని అరిష్టాల నుంచి హాలెండుకు రక్షణ కల్పించవచ్చు"*

తమ ప్రమాణలోహాన్ని ఎంపిక చేసుకోవడంలో కోర్టుగానీ లివర్‌పూల్ గానీ స్థిరత్వాన్ని ఆధారంగా గ్రహించలేదు. ఆ విధంగా గ్రహించి ఉన్నట్లయితే వీరిరువురూ కూడా వెండినే ఎంపిక చేసుకొనేవారు. ఈ రెండు పార్టీల ఎంపికలో ఉన్న తేడా కేవలం బాహ్యమైనదే. వాస్తవానికి లివర్‌పూల్‌ను విభేదించడంలో కోర్టుకు దురుద్దేశాలేమీ లేవు ప్రమాణలోహం ఎంపికలో స్థిరత్వం కాక, ప్రజాభిమానం అనేది నిర్ణాయక అంశంగా ఉండాలనే ప్రాథమిక ప్రతిపాదనను రెండు పార్టీలూ అంగీకరించాయి. వీరి విభేదాల ఒప్పందం నుంచి తార్కికంగా కొనసాగాయి. ఎందుకంటే, కరెన్సీ కూర్పును విశ్లేషించిన మీదట, ఇంగ్లాండులో ఇది ఎక్కువగా బంగారంతో కూడి ఉందనీ భారతదేశంలో ఇది ఎక్కువగా వెండితో కూడి ఉందనీ కనుగొనడమైంది. వీటి సమిష్టి ఆధారాంశాలను పరిశీలిస్తే లార్డ్ లివర్‌పూల్ ఇంగ్లాండుకు బంగారాన్ని ఎందుకు ఎన్నుకొన్నాడో అలాగే కోర్టు భారతదేశానికి ఎందుకు వెండిని ఎందుకు ఎన్నుకొందో తెలుసుకోడం సులభం. వాస్తవమైన కరెన్సీ కూర్పు ప్రజాభిమానానికి సాక్ష్యమా అనే విషయాన్ని కోర్టు, లివర్‌పూల్ నిర్ధారించిన విధంగా అంతే పిడివాదంలో నిర్ధారించకూడదు. ఇంగ్లాండుకు సంబంధించినంత వరకూ లార్డ్‌లివర్‌పూల్ వ్యాఖ్యానాన్ని గొప్ప ఆర్థికవేత్తయిన డేవిడ్ రికార్డో సవాలు చేశాడు. 'హై ప్రైస్ ఆఫ్ బులియన్ ' అనే తన రచనలో రికార్డో కింది విధంగా రాశాడు

"లార్డ్ లివర్‌పూల్ చూపిన వివిధ కారణాల వల్ల, బంగారునాణెం ఒక శతాబ్దం పాటు ప్రధాన విలువ కొలమానంగా ఉందనే విషయం వివాదరహితంగా రుజువైనట్లు తోస్తుంది. అయితే దీనికి, టంకశాల అనుపాతాలకు చెందిన తప్పుడు నిర్ధారణే కారణమై ఉంటుందని నేను భావిస్తాను. బంగారానికి అత్యధిక విలువ కట్టడమైంది; అందువల్ల ఏ వెండీ, తన ప్రమాణభారంతో చెలామణిలో నిలవలేదు; కొత్తనిబంధన అమల్లోకి వచ్చినట్లయితే వెండికి అత్యధిక విలువకట్టడం జరుగుతుంది. .... అప్పుడు బంగారం అదృశ్యమౌతుంది. వెండి ప్రమాణద్రవ్యమౌతుంది."+

* 1876 యు.ఎస్.సిల్వర్ కమిషన్ నివేదిక, పు. 68.

+ వర్క్స్ పు. 271.

అంతే కాకుండా, ప్రజాభిమానం+ కంటె టంకశాల అనుపాతాలే భారతదేశంలో వెండి ప్రాబల్యానికి బాధ్యతవహించి ఉండే అవకాశం ఉంది‡

కోర్టు, స్వర్ణ ఏక లోహ విధానాన్ని అనుసరించడానికి ప్రజాభిమానంతోపాటు మరేదైనా నిర్ణయ ప్రమాణం దారితీసిందా అనేది వివాదాస్పదమైన సమస్య. చట్టం ఆమోదం పొందినప్పుడు మంచి మద్ధతు పొందిన రజత ఏకలోహ విధానం, ఆతరువాత దేశావసరాలకు సరిపోదని రుజువైందని చెప్పడం సరిపోతుంది. దాదాపు ఇదే సమయంలోనే భారత ప్రజల ఆర్థికవ్యవస్థలో గొప్ప మార్పులు చోటుచేసుకొంటున్నాయి. అట్లాంటి మార్పుల్లో వస్తు ఆర్థికవ్యవస్థ నుంచి నగదు ఆర్థికవ్యవస్థకు మారడం అనేది ఒకటి. ఈ రూపాంతరీకరణకు గల ప్రధానకారణాల్లో బ్రిటిష్ రెవిన్యూ, ఆర్థికవ్యవస్థకు ప్రథమ స్థానం ఇవ్వవలసి ఉంటుంది. భారతసమాజాన్ని నగదు సంపర్కానికి బదిలీచేయడంలో ఈ వ్యవస్థ ప్రభావాల వాస్తవమైనప్పటికీ వాటిని తగురీతిలో గుర్తించడం జరగలేదు. $ స్థానిక పాలకుల పాలనలో చెల్లింపులలో అధికభాగం వస్తురూపంలో జరిగేవి. స్థాయీ సైనికబలమూ, వారికి చెల్లించే వేతనాలూ భూస్వాములు సమకూర్చేవారు. ఈ భూస్వాముల సైనిక దళాలను, ఆ దళాలున్న జిల్లాలు సమకూర్చే ధాన్య, గ్రాసం, ఇతర సరఫరాలతో పోషించడం జరిగేది. వంశపారంపర్యమైన రెవిన్యూ, పోలీసు అధికారులకు సాధారణంగా ఉద్యోగావధిమీద భూమి గ్రాంట్ల ద్వారా చెల్లించడం జరిగేది. వ్యవసాయ కూలీలకూ కార్మికులకూ ధాన్యం రూపంలో వేతనాలు చెల్లించేవారు. తన అధికారులలో ఎక్కుమందికి వస్తురూపంలో వేతనాలు చెల్లిస్తున్న ప్రభుత్వం, తన పన్నులలో చాలా తక్కువ భాగాన్ని నగదు రూపంలో వసూలుచేసేది. ఈ అనాగరక రెవిన్యూ, కోశ విధానంలో బ్రిటిష్ ప్రభుత్వం చేసిన నూతన కల్పనలు అత్యంత సాధారణ స్వభావంతో ఉన్నాయి. సంస్థానం తరువాత సంస్థానం బ్రిటిష్ పాలనలోకి వస్తున్న కొద్దీ బ్రిటీష్ వారు తీసుకొన్న మొదటి చర్య ఏమంటే, భూస్వాముల గ్రామీణ సైన్యానికి బదులుగా క్రమబద్ధమైన, సుశిక్షితులైన స్థాయీ సైన్యాన్ని ఏర్పాటుచేసి, వివిధ సైనిక కేంద్రాల్లో ఉంచి, వారికి నగదురూపంలో వేతనాలు చెల్లించడం సైనిక వ్యవస్థలో

---

+ శ్రీ డాడ్వెల్, తన వ్యాసంలో వెండిపట్ల ప్రజలకు గల సహజాభిమానం వల్లనే దక్షిణ భారతదేశంలో బంగారంకు ప్రత్యామ్నాయంగా వెండిని ఎంపికచేసుకోడమైందని పేర్కొన్నాడు. దొరైస్వామి లాంటి రచయితల వాదనలను ఎదుర్కోడం పట్ల అతనెంత ఉత్సుకత చూపాడంటే తాను చూపిన అంశాలే తన సిద్ధాంతాన్ని వ్యతిరేకిస్తున్నాయని గ్రహించడంలో విఫలమయ్యాడు.

‡ కలకత్తా రాష్ట్రంలో ఎమ్.సి. హారిసన్ అంచనా ప్రకారం, 1860 నుంచి 1835 వరకూ భారతదేశంలోని మొత్తం నాణేల ముద్రణ

| | | |
|---|---|---|
| బంగారం | ..... ..... ..... | 3,845,000 పౌన్సులు |
| వెండి | ..... ..... ..... | 3,781,250,000 పౌన్సులు |

గమనిక:- వెండి విషయంలో రూపాయిలను పోలికకు వీలుగా పౌన్సుల్లోకి మార్చడమైంది.

$ చూడండి వ్యాసం: "ది సిల్వర్ కొయిన్ యాజ్ రిగార్డ్స్ ఇండియా" బాంబే క్వార్టర్లీ రివ్యూ. ఏప్రిల్, 1857.

మాదిరిగానే సివిల్ ఉద్యోగాల్లో కూడా, ఇంతకు ముందు వస్తురూపంలో పరిలబ్ధులూ ఇతర పరోక్ష ప్రయోజనాలూ పొందే పూర్వపు రెవిన్యూ, పోలీసు అధికారులూ వారి అనుచరుల స్థానంలో విస్తృతమైన సిబ్బందితో పాటు రెవిన్యూ కలెక్టర్‌లనూ మేజిస్ట్రేట్‌లనూ నియమించి, వారికి చెలామణిలో ఉన్న నాణేల రూపంలో చెల్లించే పద్ధతిని ప్రవేశపెట్టడమైంది. సైన్యం, పోలీసు, ఇతర అధికారులూ చేసే చెల్లింపులు మాత్రమే బ్రిటిష్ ప్రభుత్వం ద్రవ్య ప్రాతిపదికమీద ఉంచిన ఏకైక చెల్లింపులు కాదు. ఈ చెల్లింపులతో పాటు "హోమ్ ఛార్జీలు" ప్రభుత్వ రుణం మీద వడ్డీల వంటి దేశీయ ప్రభుత్వాలలో ఏ మాత్రం పరిచయం లేని ఇతర రకాల చెల్లింపులుండేవి. వీటన్నిటినీ నగదు ప్రాతిపదికమీదనే నిర్వహించడం జరిగేది. ప్రభుత్వం నగదులో చెల్లించడం చేపట్టింది కాబట్టి తప్పనిసరిగా తన పన్నులన్నిటినీ నగదుతోనే వసూలుచేయడం ప్రారంభించింది. ప్రతిపౌరుడూ నగదులోనే చెల్లించవలసి రావడం వల్ల తాను కూడా నగదు తప్ప మరేదీ తీసుకోకూడదని నిర్ణయించుకొన్నాడు. ఆ విధంగా మొత్తం వసూలు స్వరూపంలో సంపూర్ణమైన రూపాంతరీకరణం సర్దుకుంది.

ఈ కాలంలో భారత ప్రజల ఆర్థికవ్యవస్థలో చోటు చేసుకొన్న మరొక ముఖ్యమైన మార్పు ఏమంటే వర్తకం అపరిమితంగా పెరగడం. చాలాకాలం వరకూ బ్రిటిష్ టారిఫ్ విధానమూ నౌకాయాన నియమాలూ భారతదేశ వర్తకానికి అవరోధంగా ఉన్నాయి. తన నూలు, ఇతర ఉత్పత్తులని దాదాపు నామమాత్రమైన (2 1/2 శాతం) సుంకాలతో స్వీకరించమని ఇంగ్లాండు, భారతదేశాన్ని బలవంతం చేసేది. అదే సమయంలో 50 నుంచి 500 శాతం వరకూ నిషేధసుంకాలను విధించడం ద్వారా తన భూభాగాల్లో తన వస్తువులతో పోటీపడే భారతీయ వస్తువుల ప్రవేశాన్ని ఇంగ్లాండు నిషేదించింది. భారతదేశం పట్ల ఇంగ్లాండు ఒక విధమైన అన్యోన్యం చూపకపోవడమే కాదు తన వస్తువులతో పోటీపడే భారతీయ వస్తువుల విషయంలో తన వలసల పట్ల పక్షపాతం కూడా వహించింది. ఈ విధమైన అనుచిత ఆదరణకు వ్యతిరేకంగా గొప్ప ఆందోళన సాగింది. చివరకి సంస్కరించిన 1842 టారిఫ్ విధించడం ద్వారా తక్కువ సుంకాలకు భారతదేశ ఉత్పత్తులను సర్ రాబర్ట్ పీల్ అంగీకరించాడు. నౌకాయాన నియమాలరద్దు కూడా భారతీయ వాణిజ్య విస్తరణకు మరింత ప్రేరణ సమకూర్చింది. దాంతోపాటు భారతీయ వస్తువులకు డిమాండ్ కూడా పెరిగిపోతూ వచ్చింది. 1854 క్రిమియన్ యుద్ధం వల్ల రష్యా సరఫరాలు నిలిచిపోయాయి. వీటి స్థానాన్ని భారతదేశ ఉత్పత్తులు ఆక్రమించాయి. యూరోప్ మొత్తంమీద 1853లో పట్టు పంట విఫలం కావడం వల్ల భారతదేశంతో సహ#ఆసియా దేశాల పట్టుకు గిరాకీ ఏర్పడింది.

---

# చూ. భారత వాణిజ్యాన్ని దెబ్బతీసే సుంకాలకు సంబంధించి ఈస్టిండియా కంపెనీలో జరిగిన చర్చలు, సంప్రదించండి; The Asiatic Journal and Monthly Register for British and foreign India, China, Australia (London, New Series, Vol. XXXVII, January and Vol. XXXXII, May, 1842.)

కరెన్సీ మీద ఈ రెండు పరిణామాల ప్రభావం స్పష్టమే. ఈ రెండు నగదు గిరాకీ పెరగడానికి దారితీశాయి. అయితే నగదు పొందడమనేది అత్యంత కష్టమైన విషయం భారతదేశం, గణనీయమైన పరిమాణంలో విలువైన లోహాలను ఉత్పత్తిచేయడం. ఈ లోహాలను ఆర్జించడం కోసం భారతదేశం, తన వర్తకం మీద ఆధారపడవలసి వచ్చింది. అయితే యూరోపియన్ అధికారాలు ప్రారంభమైనప్పటి నుంచి చాలినన్ని విలువైన లోహాలను ఆర్జించలేకపోయింది. విలువైన లోహాల ఎగుమతి మీద అప్పుడు యూరోప్‌లో అమల్లో ఉన్న నిషేధం* ఆ విలువైన లోహాలను సముపార్జించుకొనే ఒక్క అవకాశంలేకుండా చేసింది. అయితే అట్లాంటి నిషేధం లేనప్పుడు కూడా యూరప్ నుంచి విలువైన లోహాలు పొందే అవకాశం చాలా తక్కువగానే ఉండేది; వాస్తవానికి, ఆ నిషేధాలను ఉపసంహరించినప్పుడు కూడా విలువైన లోహాలు భారతదేశంలోకి ప్రవహించలేదు.+ విలువైన లోహాలు దేశంలోకి రాకుండా అడ్డుకోడానికి గల కారణాన్ని మద్రాసు సంస్కరణ కమిటీకి ఇచ్చిన తన 1799 నవంబరు మినిట్ (వివరణ)లో పీటర్ చక్కగా వివరించాడు# పేట్రీ (Petrie) ప్రకారం, తమ భూభాగాలను స్వాధీనం చేసుకోక ముందు యూరోపియన్‌లు

"భారతీయ ఉత్పత్తులను యూరప్ లోహాలతో కొనుగోలుచేశారు: అయితే ఆ తరువాత వారే కొనుగోళ్ళను భారతదేశపు వెండి, బంగారాలతోనే చేయడం మొదలుపెట్టారు. స్వదేశీ ముడిపరిశ్రమ ధరను అతని ద్రవ్యంలోనే చెల్లించారు. వాణిజ్యసూత్రాల్లో వచ్చిన ఈ విప్లవాన్ని తొలుత అంతగా గుర్తించలేదు. కానీ సంపన్నమైన, విస్తారమైన అధినివేశ రాజ్యాలను ఇంగ్లీషువారు స్వాధీనం చేసుకొన్నప్పుడు, యుద్ధ విజయమూ వాణిజ్య వైరుధ్యమూ తూర్పు ప్రాంతంలోని మొత్తం వాణిజ్యాన్ని లీనంచేసుకొనే విధంగా మిగిలిన యూరోప్ దేశాల మీద ఇంగ్లీషువారికి ఆధిపత్యం లభించినప్పుడు, సంవత్సరానికి మిలియన్లకొద్దీ ఆదాయాన్ని యూరోప్‌కు చెల్లించవలసి వచ్చినప్పుడు ఈ విప్లవం ప్రభావాలను భారతదేశంలోని ప్రతి ప్రాంతంలోనూ తీవ్రంగా పరిగణించారు. ప్రవాహం అంత విస్తారంగా లేకపోవడం వల్ల నది చాలావేగంగా కృశించిపోయి, పొంగిపొరలే జలాలతో సమీప క్షేత్రాలను సారవంతం చేయడం మానుకొన్నది". నిషేధాలను ఉపసంహరించినప్పుడు విలువైన లోహాల సముపార్జనకు

---

* ఇంగ్లాండు విధించిన సుంకాల చరిత్రకోసం చూడండి. Ending, Annals of Coinage, మూడో ముద్రణ, సం.1 పుటలు. 353 -4, 372, 376, 386-7, The may Vislet, An Appeal to Caesar, లాడన్ 1660, పు. 26.

+ ఇంగ్లాండు నుంచి భారతదేశానికి విలువైన లోహాల ఎగుమతికి చెందిన వాటి అంకెలు ఆసక్తికరంగా ఉన్నాయి.

1652 -1703 £1,131,653 (పీట్రీ వివరణ నుంచి)

1747 - 1795 £ 1,519,654 (")

# కమిటీ ప్రొసీడింగులను చూడండి. ఇండియన్ ఆఫీస్ రికార్డ్స్ 'హోమ్ మిస్లేనియస్ సిరీస్' వాల్యూమ్ 456.

మిగిలిన ఒకే ఒక మార్గం, ఈ పన్ను (Tribute) మొత్తం కంటె అధికమైన సరుకులను పంపి, ఆ విధంగా ప్రత్యేక నిల్వను దేశంలోకి తెచ్చుకోవడం. తక్కువ టారిఫ్‌తో భారతీయ సరుకులను పీల్ అనుమతించినప్పుడు మాత్రమే ఇది సాధ్యమైంది. దేశం మొట్టమొదటి సారిగా పెరుగుతున్న తన అవసరాలను తీర్చుకోవడానికి తగినంత విలువైన లోహాల పరిమాణాన్ని సమకూర్చుకోగలిగింది. కరెన్సీ వినియోగానికి సంబంధించిన విలువైన లోహాల సరఫరాలో ఏర్పడ్డ ఈ సౌలభ్యం చాలా తక్కువ కాలమే కొనసాగింది. అయితే 1850 తరువాత ఎదురయిన ఇబ్బందులు, భారతదేశం విలువైన లోహాలను పొందే మార్గానికి అవరోధం ఏర్పడ్డం వల్ల వచ్చినవి కావు. ఆ సమయంలో అవరోధం లేకపోగా విలువైన లోహాల దిగుమతి, ఎగుమతులకు పూర్తిగా స్వేచ్ఛ ఉండేది.

ఆ లోహాల సేకరణకు సంబంధించి భారతదేశ సామర్థ్యం కూడా గొప్పగా ఉండేది. విలువైన లోహాల కొరత కారణంగా ఈ ఇబ్బందులు ఏర్పడలేదు. నిజానికి 1850 తరువాత విలువైన లోహాలతో పెరుగుదల అంత అల్పస్థాయిలో ఏమీ లేదు. ఈ ఇబ్బంది అన్నది భారతదేశం స్వయంగా చేసుకొన్నదే. తనకు సులభంగా లభ్యమయ్యే విలువైన లోహం ఆధారంగా తన కరెన్సీని ఏర్పాటు చేసుకోకపోవడం వల్లనే ఈ ఇబ్బంది ఏర్పడింది. 1835 చట్టం, భారతదేశానికి ప్రత్యేకంగా రజత ప్రాతిపదికను ఏర్పరిచింది. అయితే దురదృష్టవశాత్తూ, 1850 తరువాత, విలువైన లోహాల మొత్తం ఉత్పత్తి పెరిగినప్పటికీ, అప్పుడు ప్రపంచ దేశాల్లో అధికభాగం రజత ప్రాతిపదికమీద ఉండటంవల్ల ఆ దేశాల అవసరాలను అప్పటి వెండి ఉత్పత్తి తీర్చలేకపోయింది. ఆ విధంగా, తన కరెన్సీ నియమం ఫలితంగా భారతదేశం, కుదించుకుపోతున్న కరెన్సీతోనూ విస్తరిస్తున్న వర్తకంతోనూ కలవరపరిచే పరిస్థితిని ఎదుర్కొంది. ఈ విషయాలను (374 పుటల్లోని పట్టిక IVలో) చూపడమైంది.

ఈ పట్టికను చూస్తూనే, ద్రవ్యకొరత ఉండవలసిన పనిలేదని తోస్తుంది. వెండి దిగుమతి ఎక్కువగా ఉంది. అదేవిధంగా వెండినాణేలముద్రణ కూడా ఎక్కువగానే ఉంది. అట్లాంటప్పుడు, ద్రవ్యకొరత ఎలా ఉంటుంది? ఈ ప్రశ్నకు సమాధానం చెప్పడం పెద్ద కష్టమేమీ కాదు. నాణేలుగా చేసిన వెండిని పూర్తిగా చెలామణిలో ఉంచినట్లయితే ద్రవ్యకొరత తలెత్తే అవకాశం ఉండేదికాదు. చాలాకాలం నుంచీ విలువైన లోహాలను అణచివేయడంలో భారతదేశం ప్రసిద్ధికెక్కింది. అయితే ఈ దృశ్య విషయాన్ని అన్వయించడంలో శ్రీ కాసెల్స్ (Cassels) చేసిన కింది పెచ్చరికను మనసులో ఉంచుకోవలసి ఉంటుంది.

"దీని వెండినాణేల ముద్రణ, వినిమయమాధ్యంగా వాణిజ్యావసరాలను సంతృప్తిపరచడం మాత్రమే కాకుండా రజత, స్వర్ణకారులకు తగినంత సామగ్రిని కూడా ఇది సరఫరా చేయవలసి ఉంటుంది. స్వర్ణకారుల వృత్తిపనిని కూడా టంకశాల ఎదుర్కోవలసి వచ్చింది. ఒకరు ఎంతో ఓర్పుతో నేర్పుతో ఉత్పత్తి చేసిన నాణాలు అత్యంత శీఘ్రంగా మరొకరి చేతిలో (చేతి) గాజులుగా మారిపోతూ వచ్చాయి".

## పట్టిక IV*
## వర్తకం - కరెన్సీ

| సంవత్సరాలు | అమ్మకం వస్తువులు | | నికర సంచిత దిగుమతులు | | మొత్తం నాణేల ముద్రణ | | నికర దిగుమతుల మీద నాణేలు ముద్రణకు సంబంధించిన మిగులు (+) లేదా లోటు (-) | | వార్షిక ఉత్పత్తి | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | దిగుమతులు £ | ఎగుమతులు £ | వెండి £ | బంగారు £ | వెండి £ | బంగారు £ | వెండి £ | బంగారు £ | బంగారు £ | వెండి £ |
| 1850 - 51 | 11,558,789 | 18,164,150 | 2,117,225 | 1,153,294 | 3,657,906 | 123,717 | + 1,440,681 | - 1,029,577 | 8,9 | 7,8 |
| 1851 - 52 | 12,240,490 | 19,879,406 | 2,865,357 | 1,267,613 | 5,170,014 | 62,553 | + 2,304,657 | - 1,205,060 | 13,5 | 8,0 |
| 1852 - 53 | 10,070,863 | 20,464,633 | 3,605,024 | 1,172,301 | 5,902,648 | nil | + 2,297,624 | - 1,172,301 | 36,6 | 8,1 |
| 1853 - 54 | 11,122,659 | 19,295,139 | 2,305,744 | 1,061,443 | 5,888,217 | 145,679 | + 3,582,473 | - 915,764 | 31,1 | 8,1 |
| 1854 - 55 | 12,742,671 | 18,927,222 | 29,600 | 731,490 | 1,890,055 | 2,676 | + 1,860,455 | - 728,814 | 25,5 | 8,1 |
| 1855 - 56 | 13,943,494 | 23,038,259 | 8,194,375 | 2,506,245 | 7,322,871 | 167,863 | + 871,564 | - 2,338,382 | 27,0 | 8,1 |
| 1856 - 57 | 14,194,587 | 25,338,451 | 11,073,247 | 2,091,214 | 11,220,014 | 128,302 | + 146,767 | - 1,962,912 | 29,5 | 8,2 |
| 1857 - 58 | 15,277,629 | 27,456,036 | 12,218,948 | 2,783,073 | 12,655,308 | 43,783 | + 436,360 | - 2,379,290 | 26,7 | 8,1 |
| 1858 - 59 | 21,728,579 | 29,862,871 | 7,728,342 | 4,426,453 | 6,641,548 | 132,273 | - 1,086,794 | - 4,294,180 | 24,9 | 8,1 |
| 1859 - 60 | 24,265,140 | 27,960,203 | 11,147,563 | 4,284,234 | 10,753,068 | 64,307 | - 3,94,495 | - 4,219,927 | 25,0 | 8,2 |

* పాల్‌గ్రేవ్ "మెమొరాండమ్ ఆన్ కరెన్సీ అండ్ స్టాండర్డ్ ఆఫ్ వాల్యూ", వర్తక, పారిశ్రామిక మాంద్యం మీద మూడో రాయల్ కమిషన్ నివేదికకు గల అనుబంధం 'బి'లో ఇచ్చిన ఆధారంగా రూపొందించడమైంది. C 4797 ఆఫ్ 1886. కాలెండర్ సంవత్సరాలకు ఇచ్చిన అంకెలను ఆర్. బార్బ్లే, "సిల్వర్ క్వెశ్చన్ అండ్ ది గోల్డ్ క్వెశ్చన్" నుంచి చేర్చడమైంది.

ప్రస్తుతం ఇచ్చిన అంకెల ఆధారంగా వెండి దిగుమతినంతా నాణేలుగా చేయడమైందనీ కరెన్సీ ప్రయోజనాలకోసం వినియోగించడమైందనీ గమనించవలసి ఉంటుంది. ప్రజల పారిశ్రామిక, సామాజిక వినియోగం కోసం చాలా తక్కువ వదలడం లేదా అసలేమీ వదలకపోవడం జరిగింది. ఈ విషయం ఇట్లా ఉండగా, ముద్రితమైన వెండిలో అధికభాగం ద్రవ్య ప్రయోజనాల నుంచి ద్రవ్యేతర ప్రయోజనాలకు పరిగ్రహించి ఉండాలి. ఆ విధంగా ద్రవ్య కొరతకు గల పరోక్ష కారణం స్పష్టమైంది. ద్రవ్య ప్రయోజనాల నుంచి ద్రవ్యేతర ప్రయోజనాలకు కరెన్సీ విలీనమయ్యే రేటే ద్రవ్యకొరతకు కారణమని ఆనాటి ప్రజలకు పగటికాంతి అంతగా స్పష్టంగా తెలిసింది. ఈ విషయంలో (అదే ఆధారం నుంచి తీసుకొన్న) కింది ఉదాహరణను చూద్దాం.

"అంత పెద్ద ఎత్తున దిగుమతులు జరుగుతున్నప్పటికీ ద్రవ్యానికి డిమాండ్ అత్యధికమైంది.... తీవ్రమైన కలవరం ఏర్పడింది. చెలామణి ముద్రల కొరత వల్ల వ్యాపారం దాదాపు స్తంభించింది. రూపాయిలను ముద్రిస్తున్నంత వేగంగానే అది మారుమూల ప్రాంతాలకు చేరుకొని, 'స్టాకింగ్ - పుట్' కు భారతీయ ప్రత్యామ్నాయంలోని గాజులలోకి మార్చే 'స్మెల్టింగ్ - పాట్' తోనే అదృశ్యమైపోయేవి". *

దేశంలోని ద్రవ్య అవసరాలతో పాటు ద్రవ్యేతర అవసరాలకు కూడా సరిపోయేంత అదనంగా దిగుమతి చేసుకోడమే ఈ సమస్యకు మిగిలి ఉన్న మార్గం. అయితే వెండి దిగుమతులు అప్పటికే అత్యధికస్థాయిని చేరుకొని ఉండవచ్చు. ఎందుకంటే, ఈ విషయంలో కాస్సెల్స్ (cassels) కింది విధంగా వాదించాడు.

"ప్రపంచం మొత్తం మీద వార్షిక వెండి ఉత్పత్తి పది మిలియన్ స్టెర్లింగ్‌లకు మించదు. అందువల్ల, గత కొన్ని సంవత్సరాల కాలంలో, భారతదేశమొక్కటే, మొత్తం ప్రపంచం ఉత్పత్తి చేసిన లోహం కంటె ఎక్కువ లోహాన్ని వార్షికంగా గ్రహించి, చాలా వరకూ విలీనం చేసుకొంది. తీవ్రమైన కలవరం రేకెత్తించకుండా ఈ పరిస్థితి మరింతకాలం కొనసాగదనేది స్పష్టం. యూరోపియన్ మార్కెట్లో మనం సరఫరా చేయలేకపోవచ్చు లేదా అందుకు ఇష్టపడకపోవచ్చు. లేదా వెండి విలువ అసాధారణస్థాయికి పెరగనయినా పెరగవచ్చు. ఇట్లాంటి పరిస్థితుల్లో ప్రస్తుత సంక్షోభం నిరంతరం కొనసాగి చెలామణి మాధ్యం కొరత వల్ల ఈ దేశంలో వాణిజ్యం శాశ్వతంగా కాకపోయినా తాత్కాలికంగా అయినా దెబ్బతింటుందనీ ఊహించడం కష్టం కాదు" +

ఏదయినా పరపతి సాధనం (Credit medial) ఉన్నట్లయితే కరెన్సీ కొరత ఇంత తీవ్రంగా ఉండేది కాదు. కానీ ఇక్కడ సరయిన పరపతి ద్రవ్యం లేదు. ప్రభుత్వం, వడ్డీగల

+ భారతదేశానికి బంగారు కరెన్సీ మీద వివరణ, తేదీ డిసెంబర్ 1, 1863. నివేదిక Op. cit, పు. 184.

+ నివేదిక చూ. పు. 189.

ట్రెజరీ నోట్లను జారీచేసింది. ఇవి దేశ చెలామణి మాధ్యంలో భాగంగా రూపొందాయి. అయితే మొత్తం * విషయంలో అంత ప్రాముఖ్యం లేకపోవడంతో పాటు ఈ ట్రెజరీ నోట్లు

"వైఫల్యంగా రుజువయ్యాయి. మొదటి కారణం ఏమంటే పండ్రెండు నెలలపాటు వీటిని రెవిన్యూ చెల్లింపులో స్వీకరించడం జరిగేది కాదు, రెండు, జారీచేసిన చోటనే వీటిని చెల్లించడం లేదా స్వీకరించడం జరుగుతుంది. ఆ విధంగా ఈ జారీలు కలకత్తా, మద్రాసు, బొంబాయిలకు మాత్రమే పరిమితమయ్యాయి. చెలామణి ప్రయోజనం కోసం వీటి ఉపయోగమూ, వినియోగమూ కూడా ఆ నగరాలకే పరిమితమయ్యాయి..... చివరిగా, వీటి మొత్తాలు అత్యధికంగా ఉండగా వడ్డీతో అవి కొనసాగే కాలం అత్యల్పంగా ఉండటం". +

వాణిజ్యానికి సంబంధించిన కరెన్సీ అవసరాలను తీర్చేటంతగా విస్తృతంగా బాంకింగ్ వృద్ధి చెందలేదు. కోర్టు వైఖరే ఈ బాంకింగ్ వృద్ధికి ముఖ్యమైన అవరోధం. స్వయంగా వినిమయ (exchange) వ్యవహారాలను నిర్వహించే వాణిజ్య సంస్థ అయిన కోర్టు, బాంకింగ్ వ్యవస్థలు పోటీ సంస్థలవుతాయనే భయంతో వాటి అభివృద్ధి పట్ల విముఖత చూపింది. వ్యాపార సంస్థగా కోర్టు రద్దయిన తరువాత కూడా ఈ సంప్రదాయ శత్రుత్వ విధానం కొనసాగింది. వర్తకం వృద్ధితోపాటు బాంకులు వృద్ధి చెందలేదు. వాస్తవానికి 1856 సంవత్సరంలో భారతదేశంలో బాంకుల సంఖ్య చాలా తక్కువగా ఉండేది. ఆ బాంకుల జారీలు కూడా తక్కువగానే ఉండేవి. 377 పుటలోని పట్టికలో ఈ విషయాలను చూపడమైంది. (పట్టిక)

వెండి సరిపోకపోవడం వల్ల, పరపతి కరెన్సీ కొరతవల్ల వర్తకపు పరిస్థితిలో కలవరం ఏర్పడింది. 1825 కరెన్సీ చట్టంపట్ల ప్రజల వైఖరి బాగా మారిపోయింది. ద్విలోహ విధానం నుంచి ఏకలోహ విధానానికి మారడం మంచిదైనప్పటికీ రజత ఏక లోహ

---

* భారతీయ ట్రెజరీ నోట్ల మొత్తం

| | |
|---|---|
| 1850 | ఏప్రిల్ 30 వాటికి 804,988 |
| 1851 | " 802,536 |
| 1852 | " 770,301 |
| 1853 | " 856,432 |
| 1854 | " 850,627 |
| 1855 | " 889,875 |
| 1856 | " 967,711 |

ఈస్టిండియా రెవిన్యూకి మొదలగు వాటికి చెందిన రిటర్న్ పట్టిక 2 నుంచి సంగ్రహించడమైంది పార్లమెంటరీ పేపర్ 201, VIII, 1858.

+ How to meet the financial difficulties of India, ACB, London, 1859, P. 13.

ఇది చాలా రకాలుగా గుర్తించుకోదగ్గ కరపత్రం. భారతీయ కరెన్సీ, బాంకింగ్‌లో తదుపరి సంస్కరణల నెన్నింటినో ఇది సూచించి.

## పట్టిక V

## భారతదేశంలో బాంకులు *

| బాంకు పేరు | స్థాపన | ప్రధాన | శాఖలు, ఏజెన్సీలు | మూలధనం | | చెలామణిలో ఉన్న నోట్లు £ | ఖజానాలోని స్వర్ణం £ | డిస్కౌంట్ ఉన్న బిల్లులు. £ |
|---|---|---|---|---|---|---|---|---|
| | | | | చందా మూలధనం £ | చెల్లించిన మూలధనం £ | | | |
| బాంక్ ఆఫ్ బెంగాలు | 1809 | కలకత్తా | ... | 1,070,000 | 1,070,000 | 1,714,771 | 851,964 | 125,251 |
| బాంక్ ఆఫ్ మద్రాసు | 1843 | మద్రాసు | ... | 300,000 | 300,000 | 123,719 | 139,960 | 59,871 |
| బాంక్ ఆఫ్ బొంబాయి | 1840 | బొంబాయి | ... | 522,000 | 522,000 | 571,089 | 240,073 | 195,836 |
| ఓరియంటల్ బాంకు | 1851 | | | 1,215,000 | 1,215,000 | 199,279 | 1,146,529 | 2,918,399 |
| ఆగ్రా అండ్ యు.పి. | 1833 | కలకత్తా | ఆగ్రా, మద్రాసు, లాహోర్, కాంటన్, లండన్ | 700,000 | 700,000 | - | 74,362 | - |
| ఎన్. డబ్ల్యు. బాంకు | 1844 | " | బొంబాయి, సిమ్లా, ముస్సోరీ, ఆగ్రా శాఖలు; ఢిల్లీ, కాన్పూర్‌లో ఏజెన్సీలు | 220,560 | 220,000 | - | - | - |
| | | | - | 250,000 | - | 325,000 | - | - |
| లండన్ & ఈస్టన్ బాంకు | 1854 | -- | - | | | | | |
| కమర్షియల్ బాంకు | 1854 | బొంబాయి | లండన్, కలకత్తా, కాంటోన్, సాంఘాయ్‌లలో ఏజెంట్లు | 1,000,000 | 456,000 | - | - | - |
| ఢిల్లీ బాంకు | 1844 | ఢిల్లీ | లండన్, కలకత్తా, బొంబాయి మద్రాసులలో ఏజెంట్లు | - | 180,000 | - | - | - |
| | | | | - | 63,850 | - | - | - |
| సిమ్లా బాంకు | 1844 | - | - | 30,000 | - | - | - | - |
| ఠక్కా బాంకు | 1846 | - | - | 500,000 | 328,826 | 777,156 | 77,239 | 109,547 |
| మర్కెంటైల్ బాంకు ఇండియా, చైనా అండ్ ఆస్ట్రేలియన్ బాంకు | | బొంబాయి | లండన్, కలకత్తా, కొలంబో, కాండీ, కాంటన్, సాంఘాయ్‌లలో ఏజెంట్లు | వ్యాపారం ప్రారంభించలేదు | | | | |

* ఆర్.ఎం. మార్టిన్, ది ఇండియన్ ఎంపైర్, సం.1, పు. 565 గమనిక -అసలు పట్టికలో సంవత్సరాలను పెర్కొనడం జరగలేదు కానీ లోపల ఉన్న సాక్ష్యాధారాలను బట్టి 1856 సంవత్సరంగా గ్రహించరమైంది.

విధానం కంటె స్వర్ణలోహ విధానాన్ని ఎంపికచేసుకొని ఉంటే ఉత్తమంగా ఉండేది కాదా అని ప్రజలు ప్రశ్నించడం ప్రారంభించారు. బంగారాన్ని ఎక్కువగా దిగుమతి చేసుకొని, నాణేలుగా రూపొందిస్తున్న కొద్దీ ప్రస్తుతమున్న భారతీయ కరెన్సీవ్యవస్థ*లో దానికి చట్టబద్ధ హోదా ఇవ్వాలనే డిమాండ్ పెరిగిపోయింది. బంగారుకరెన్సీ నియమానికి సంబంధించి అందరూ అంగీకారం తెలిపారు. వారి మధ్య తేడా ఏమన్నా ఉంటే దాన్ని అనుకరించే విధానానికే పరిమితమైంది. బంగారు, వెండివిలువని నిర్ణయించడం, ఆ విలువలతో వాటిని అంగీకరించమని బలవంతం చేయడాన్ని ప్రభుత్వం, 'వృధా ప్రయత్నం'గా భావించడం వల్ల ద్విలోహ ప్రాతిపదిక మీద బంగారాన్ని ప్రవేశపెట్టడమనే ప్రశ్నే లేదు. +ప్రభుత్వం పరిశీలించడానికి ఇష్టపడుతున్న ప్రాజెక్టులు: 1. 'సావరిన్' లేదా మరేదైనా బంగారు నాణెం ప్రవేశపెట్టడం, వెండితో సమానం చేసినట్లుగా దాని దైనందిన మార్కెట్ ధరలో దాన్ని చెలామణి కానివ్వడం; 2. నిర్ణీత రూపాయిల సంఖ్యకు చెందిన కచ్చితమైన విలువగల కొత్త బంగారునాణెం జారీచేయడం, పరిమిత కాలానికి దానికి చట్టబద్ధత కల్పించడం, ఆ పరిమితకాలం తరువాత దాన్ని తిరిగి సర్దుబాటుచేసి, మళ్ళీ మూల్యాంకనం కొత్త రేటులో మళ్లీ అదే పరిమిత కాలానికి చట్టబద్ధత కల్పించడం, 3. రూ. 10లకు చట్టబద్ధంగా ఇంగ్లీషు సావరిన్‌ను ప్రవేశపెట్టడం, కానీ రూ. 20లు లేదా రెండు సావరిన్‌ల మొత్తాన్ని చట్టబద్ధతకు పరిమితంచేయడం, లేదా 4. రజతప్రమాణాన్ని ప్రత్యామ్నాయంగా స్వర్ణప్రమాణానికి ప్రవేశపెట్టడం.

ఈ ప్రాజెక్టుల్లో కరెన్సీ సాధనాలుగా మొదటి మూడూ సురక్షితం కావనేది స్పష్టం. వివిధ కరెన్సీ భాగాల మధ్య విలువ స్థిరత్వమనేది సవ్యవస్థిత ద్రవ్యవ్యవస్థలో అత్యంతావశ్యకమైన అంశం. ఇతర నాణేలరూపంలో ప్రతి ఒక్క నాణెం స్థిరవిలువను నిర్ణయించాలి. అట్లా చేయనప్పుడు అది కేవలం వస్తువవుతుంది. దీని విలువ మార్కెట్ హెచ్చుతగ్గులతో పాటు ఎక్కుతూ తగ్గుతూ ఉంటుంది. ఈ నిర్ణయం ప్రమాణం మొదటి రెండు ప్రాజెక్టులనూ తోసిపుచ్చింది. 'హెచ్చుతగ్గులను' లెక్కించే, నిర్ధారించే ఇబ్బందితోపాటు రోజురోజుకూ బాధ్యత వహించని విలువగల నాణేన్ని ద్రవ్యంగా ప్రవేశపెట్టడం కలవరానికి మూలమవుతుంది. అట్లాంటి దాన్ని అవలంబించకపోవడం పట్ల ప్రభుత్వం న్యాయోచితంగా వ్యవహరించిందని చెప్పవలసి ఉంటుంది. మొదటి ప్రాజెక్టుకు బదులు రెండో ప్రాజెక్టు అనుసరణను సిఫార్సు చేయడానికి అందులో కూడా రక్షితానుగ్రహమంటూ ఏదీ లేదు. దీన్ని అనుసరించినట్లయితే ఫలితం మరోలా ఉంటుంది. రేటు సుస్థిరంగాఉన్న కాలంలో, బంగారు మార్కెట్ విలువ

* ఈ విషయాన్ని మొదట, కలకత్తాలోని దేశీయ షరాబులూ, వ్యాపారులూ 1859 ఏప్రిల్‌లో బెంగాల్ వాణిజ్యమండలి అధ్యక్షుడికి రాసిన లేఖలో పేర్కొన్నారు. వీరిరువురూ భారతదేశంలో బంగారు కరెన్సీ అవసరాన్ని గురించి ప్రభుత్వానికి విన్నవించడానికి అంగీకరించారు. చూ. 'పేపర్స్ రిలేటింగ్ టుది ఇంట్రాడిక్షన్ ఆఫ్ ఎ గోల్డ్ కరెన్సీ ఇన్ ఇండియా' కలకత్తా, 1866. పుటలు 1-3.

+ పై ఆధారమే. పు.6

తక్కువగా ఉంటుందని భావించి, దాన్ని చెలామణిలోకి నెట్టడం జరుగుతుంది. సంవత్సరం చివర, రేటును సవరించడం జరుగుతుందనీ బంగారు పతనానికి అనుగుణంగా నాణెం విలువను తగ్గించడం జరుగుతుందనీ తెలిసినప్పుడు అధిక మూల్యాంకనమైన బంగారాన్ని వదిలించుకోడానికి సాధారణ పోరాటం ప్రారంభమవుతుంది. తప్పనిసరి నష్టాన్ని ఇతరుల మీదికి నెట్టడం జరుగుతుంది. ఇకమూడోది కొంతవరకూ వినూత్నమైన ప్రతిపాదన తక్కువ విలువగల లోహంతో, చిన్నతరహా చెల్లింపులకోసం పూర్తి విలువ కంటె తక్కువ విలువ గల నాణేలను ముద్రించడం, వాటి చట్టబద్ధతను పరిమితం చేయడం సాధ్యమవుతుంది. అయితే పెద్ద పెద్ద లావాదేవీలకు అవకాశం కల్పించడం మూలోద్దేశంగా ఉన్న అధిక ధరలోహంతో ఇది సాధ్యం కాదు. ఈ ప్రణాళికకు గల అభ్యంతరాలు అంత పరోక్షమైన వేమీ కాదు. బంగారం అల్ప మూల్యాంకనం చేస్తున్నంత కాలం అది ఏమాత్రం చెలామణిలో ఉండదు. అయితే మార్కెట్ నిష్పత్తిలోని మార్పుల కారణంగా దాన్ని ఒక్కసారి అధిక - మూల్యాంకనం చేస్తే రూపాయి అనేది చెలామణిలో లేకుండాపోతుంది. దుకాణదారులూ వర్తకులూ పెద్ద పెద్ద లావాదేవీలను నిర్వహించడానికి ఉపయోగపడని నాణెంతో మిగిలిపోతారు.

ఇట్లాంటి తప్పులులేని ఏకైక ప్రాజెక్టు ఏమంటే, వెండి సహాయక కరెన్సీగా స్వర్ణప్రమాణాన్ని అవలంబించడం. ఈ డిమాండ్‌కు వ్యతిరేకంగా ప్రభుత్వం చేసే పటిష్టమైన వాదం ఏమంటే "బాధ్యతలన్నిటినీ వెండి రూపంలో తీర్చవలసిందిగా ఒప్పందం కుదుర్చుకొన్న దేశంలో, మరొక రకంగా చెల్లించవలసిందిగా బలవంతం చేసే వాస్తవాన్ని రూపొందించడం రుణగ్రస్తుడి(Debtor)కి లాభదాయకంగా రుణదాత(Creditor)ను మోసగించడం, ప్రజా విశ్వాసాన్ని భగ్నం చేయడం *అవుతుంది" అయితే ఈ వాదం ఎంత సౌష్ఠవంగా ఉన్నప్పటికీ భారతీయ కరెన్సీకి విశాలమైన ప్రాతిపదిక సమకూర్చాలనే డిమాండ్‌ను తీర్చడానికి ఇది సరిపోదు. వాస్తవానికి, ప్రభుత్వం, బంగారు కరెన్సీకి నిజంగా వ్యతిరేకమని చెప్పలేం. తన స్థితికి బలం చేకూర్చడం కోసం, ప్రభుత్వం బంగారానికి వ్యతిరేకంగా చేసే తన వాదనల పటిష్టత మీద ఎక్కువగా ఆధారపడలేదు కానీ బంగారు కరెన్సీ కంటె ఉత్తమ పరిష్కారమైన తన ఆవిష్కరణ మీద ఎక్కువగా ఆధారపడింది. ప్రస్తుతం అమల్లో ఉన్న కరెన్సీకి అనుబంధం సమకూర్చినట్లయితే అప్పుడు ప్రభుత్వం ప్రతిపాదించిన పరిష్కారం నిరాక్షేపణీయమవుతుంది. బంగారం నష్టదాయకమూ ఇబ్బంది పెట్టేదీ అవుతుంది. కాగితం (ద్రవ్యాల) మద్దతు ఉంటే వెండికరెన్సీ లాభదాయకమా, అనుకూలమూ విస్తరణీయమూ అవుతుంది. వాస్తవానికి, అధికార ప్రత్యామ్నాయానికే ఎక్కువగా సానుకూలాలున్నాయి. రజత ప్రమాణానికి వ్యతిరేకంగా చేపట్టిన ఈ ప్రధమ ప్రయత్నం, స్వర్ణప్రమాణం ఏర్పాటులో ప్రతిఫలించలేదు కానీ ప్రస్తుతం అమల్లో ఉన్న రజతప్రమాణానికి అదనంగా ప్రభుత్వం కాగితపుద్రవ్యం ఏర్పాటులో ప్రతిఫలించింది.

* ఇంతకు ముందు పేర్కొన్న ఆధారమే, పు.6

ఏమయినప్పటికీ, స్వర్ణప్రమాణం పట్లగల డిమాండ్‌ను ప్రత్యామ్నాయచర్య ద్వారా తీర్చాలని భావించినప్పటికీ దానిపట్ల ప్రజలకు గల కోరిక పూర్తిగా విస్మరించలేనంత అధికస్థాయిలో ఉంది. మొదట శ్రీ విల్సన్ భావించినట్లు కాగితపు కరెన్సీ, స్వర్ణ ఉద్యమానికి పూర్తిగా ప్రతి ఉద్యమం. అయితే అతని వారసత్వమయిన శ్రీ లయింగ్ (Laing) భారత కరెన్సీ నుంచి బంగారును పారదోలే" "క్రూరమైన" చర్యగా పరిగణించి విల్సన్‌తో భేదించారు. అందువల్ల విల్సన్ అకాలమరణం వల్ల బిల్లును కొనసాగించే బాధ్యత తన మీద పడ్డప్పుడు లయింగ్ (Laing) ప్రాధమిక (original) బిల్లులో రెండు ముఖ్యమైన నిబంధనలు (previse) ప్రవేశపెట్టాడు. వీటిలో మొదటిది; నోట్లకు సంబంధించిన అత్యల్ప డినామినేషన్లను 5 రూపాయల నుంచి 20 రూపాయలలోకి పెంచడం రెండోది; కలకత్తా, మద్రాసు, బొంబాయి గెజిట్లలో ప్రచురించే ఉత్తరవు ద్వారా, నాణెం, బులియన్ ప్రాతినిధ్యం వహించే మొత్తం జారీలలో నాలుగోవంతుకు మించకుండా, ..... బంగారు నాణేనికి ..... లేదా ఉత్తరువులో నిర్ణయించిన రేట్లలో లెక్కించిన బులియన్‌కు బదులుగా నోట్లు జారీచేయాలని ఎప్పటికప్పుడు సూచించే అధికారాన్ని కౌన్సిల్ లోని గవర్నర్ జనరల్‌కు అప్పగించడం ."

ఆ తరువాత బిల్లును రూపొందించిన చట్టం, రెండో నిబంధనను యధాతధంగా అనుకరించింది. 10 పదిరూపాయలను జారీచేయవలసిన అత్యల్ప నోట్ల డినామినేషన్‌గా నిర్ణయించడం ద్వారా సవరించిన మీదట మొదటదాన్ని అనుసరించింది. దీని సాధారణ ధ్యేయం స్పష్టమైనప్పటికీ, అధికారపత్రాల పరిశీలనద్వారా రెండో నిబంధనకు చెందిన తక్షణ ధ్యేయమేమిటో స్పష్టం కావటంలేదు. కాగితపుకరెన్సీ బిల్లుకు సంబంధించిన సెలెక్టు కమిటీ, ఈ నిబంధన శ్రేష్ఠమైనదిగా కాకపోయినా ప్రమాదం లేనిదని భావించినట్లు తోస్తుంది. ఈ కమిటీ కింది విధంగా భావించింది.

"నిర్ణీతమైన రేటులో ద్రవ్యంగా బంగారం లభ్యమవుతుందని తెలుసుకోడం ప్రత్యేక సందర్భాలలోనూ ప్రత్యేకమైన లావాదేవీల సందర్భంలోనూ వ్యాపారవర్గానికి గొప్ప లాభదాయకం అయితే కావచ్చు. మరొకవైపు, నిర్ణీత రేటులో బంగారు చెలామణిలోకి ప్రవేశించకపోయినట్లయితే, సురక్షితమైన, మార్చదగిన కాగితపు కరెన్సీతో, వెండి సంపూర్ణమైన విశ్వాసం సమకూరుస్తుందనీ వర్తకానికీ సమాజానికీ సంబంధించిన కొరతలన్నిటినీ తీరుస్తుందనీ రుజువవుతుంది. శాసనం అమలులో లేని పత్రంగా ఉంటుంది. సంపూర్ణంగా నిరపాయంగా ఉంటుంది".

అయితే, శ్రీ లాయింగ్, స్వర్ణ ప్రమాణానికి పరివర్తింపజేసే సులభసాధనంగా దీన్ని పరిగణించాడనడంలో సందేహం లేదు. కరెన్సీ, బాంకింగ్‌కు సంబంధించి 1862, మే 7వ తేదీన ఆయన చేపట్టిన ప్రకటనలో కింది విధంగా రాశాడు.

"ఈ నిబంధన లక్ష్యం ఏమంటే, భవిష్యత్తులో బంగారం వినియోగానికి సంబంధించి జాగరూకమైన, తాత్కాలికమైన ప్రయోగాలకు నిర్నిరోధమైన అవకాశం కల్పించడమే. బంగారు

దిగుమతి ఇప్పటికే అమల్లో ఉంది పెరిగిపోతూ ఉంది. స్థానిక ప్రజలు, కొంత ప్రీమియమ్ అందించేదిగా లోహాన్ని బాగా ప్రశంసించారు ..... ఆ విధంగా కొంతకాలం తరువాత, బంగారం వాడకం మరింత సాధారణమైతే దాని విలువ మరింత స్థిరమైతే ఏదో తదుపరి చర్య తీసుకోవచ్చు".

ఇది ఆనాటి సెక్రెటరీ ఆఫ్ స్టేట్ అభిప్రాయంగా తోస్తుంది. ఎందుకంటే, బంగారానికి ఎదురుగా నోట్ల జారీకి అనుకూలంగా చేసిన సిఫార్సు బలాన్ని ఆయన "ఇది " భారతదేశంలో బంగారుకరెన్సీని ప్రవేశపెట్టడానికి సమర్థంగా తోడ్పడుతుంద" *ని అర్థం చేసుకొన్నాడు.

అయితే, వర్తక సమాజానికి ఉపశమనంగా భావించిగానీ బంగారు కరెన్సీని ప్రవేశపెట్టే సాధనంగా ఈ నిబంధనను అమల్లో పెట్టలేదు. దానికి సంబంధించి తీసుకొనే ఏ చర్య నయినా సెక్రెటరీ ఆఫ్ స్టేట్ ఆక్షేపించారు+ ఈ మధ్య కాలంలో, కాగితపు కరెన్సీ ప్రకటించిన విధంగా, సర్వరోగ నివారిణి (panacea)గా రుజువు కాలేదు. అది చేరుకొన్న స్థాయి, దానివల్ల ఏర్పడిన మితవ్యయం తులనాత్మకంగా అంత ప్రముఖమైనవి కావు.

## పట్టిక VI

కాగితపు కరెన్సీ వ్యాప్తి, మితవ్యయం (economy)

| ప్రెసిడెన్సీలు | బులియన్ | నాణెం సెక్యూరిటీలు | ప్రభుత్వ | చెలామణిలో ఉన్న నోట్ల విలువ |
|---|---|---|---|---|
| 1863 అక్టోబర్ 31న కలకత్తా | ... | 1,84,55,922 | 1,10,44,078 | 2,95,00,000 |
| 1863 అక్టోబర్ 31న మద్రాసు | ... | 73,00,000 | ... | 7,00,000 |
| 1864 జనవరి 4న బొంబాయి | 1,17,00,000 | 1,19,00,000 | ... | 2,36,00,000 |
| మొత్తం | 1,17,00,000 | 3,76,55,922 | 1,10,44,078 | 6,04,00,000 |

శ్రీ కాస్సెల్స్ #పేర్కొన్నట్లు, మూడు సంవత్సరాల తరువాత, కరెన్సీనోట్లూ, స్టెర్లింగ్‌లో 100,000,000 గా ఉంటుందని ఆనాడు విల్సన్ అంచనావేసిన మొత్తంలోహపు కరెన్సీలో దాదాపు 6 శాతం వరకే విస్తరించాయి. దేశ పునరుత్పాదక మూలధనాన్ని విడుదల చేయడమనే వీటి ప్రాథమిక లక్ష్యాన్ని వాస్తవంగా మొత్తంమీద 1శాతం మాత్రమే నెరవేర్చాయి. అంతర్యుద్ధం కాలంలో ఎగుమతి అవకుండా ఆగిపోయిన అమెరికా పత్తి స్థానాన్ని

* పేరా నం. 59 సెక్రటరీ ఆఫ్ స్టేట్ డిస్పాచ్ నెం. 158 లేదా సెప్టెంబర్ 16, 1862

+ చూ. పేరా 64 అతని డిస్పాచ్.

# చూడండి. బొంబాయి ప్రభుత్వానికి ఆయన రాసిన లేఖ తేదీ. జనవరి 1, 1864 భారతదేశంలో బంగారంను ప్రవేశపెట్టడం మీద రాసిన పేపర్లు మొ II వి. పుటలు 51-69

## పట్టిక VII
## వర్తకం - కరెన్సీ

| సంవత్సరాలు | అమ్మకం వస్తువులు (Merchandise) | | నిధి (Treasure) | | మొత్తం నాణేల ముద్రణ | | నికర దిగుమతుల మొద నాణేల ముద్రణకు సంబంధించి మిగులు (+) లేదా లోటు (-) | | వార్షిక ఉత్పత్తి (౬౦౦,౦౦) లలో | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | నికర దిగుమతులు | | | | | | | |
| | దిగుమతులు £ | ఎగుమతులు £ | వెండి £ | బంగారు £ | వెండి £ | బంగారు £ | వెండి £ | బంగారు £ | బంగారు £ | వెండి £ |
| 1860 - 61 | 23,493,716 | 32,970,605 | 5,328,009 | 4,232,569 | 5,297,150 | 65,038 | - 30,859 | -4,167,531 | 23,9 | 8,2 |
| 1861 - 62 | 22,320,432 | 36,317,042 | 9,086,456 | 5,184,425 | 7,470,030 | 58,667 | - 1,616,426 | -5,125,758 | 22,8 | 8,5 |
| 1862 - 63 | 22,632,384 | 47,859,645 | 12,550,155 | 6,848,156 | 9,355,405 | 130,666 | - 3,194,750 | -6,717,490 | 21,6 | 9,0 |
| 1863 - 64 | 27,145,590 | 65,625,449 | 12,796,717 | 8,898,306 | 11,556,720 | 54,354 | - 1,239,997 | -8,843,952 | 21,4 | 9,8 |
| 1864 - 65 | 28,150,923 | 68,027,016 | 10,078,798 | 9,839,964 | 10,911,322 | 95,672 | + 832,524 | 9,744,292 | 22,6 | 10,3 |
| 1865 - 66 | 29,599,228 | 65,491,123 | 18,668,673 | 5,724,476 | 14,639,353 | 17,665 | - 4,029,320 | -5,706,811 | 24,0 | 10,4 |
| 1866 - 67 | 29,038,715 | 41,859,994 | 6,963,073 | 3,842,328 | 6,183,113 | 27,725 | - 7, ),960 | -3,814,603 | 24,2 | 10,1 |
| 1867 - 68 | 35,705,783 | 50,874,056 | 5,593,961 | 4,609,466 | 4,385,080 | 21,534 | - 1,208,881 | -4,587,932 | 22,8 | 10,8 |
| 1868 - 69 | 35,990,142 | 5,3062,165 | 8,601,022 | 8,159,352 | 4,269,305 | 25,156 | - 4,331,717 | -5,134,196 | 22,0 | 10,0 |
| 1869 - 70 | 32,927,520 | 52,471,376 | 7,320,337 | 5,592,016 | 7,510,480 | 78,510 | + 190,143 | -5,513,506 | 21,2 | 9,5 |

* ఆధారాలు నాలుగో పట్టికకు ఆధారమైనవి.

ఆక్రమించడానికి లివర్‌పూల్ మార్కెట్లో భారత పత్తికి డిమాండ్ ఏర్పడ్డ కారణం వల్ల పెరుగుతున్న విదేశీవర్తకం అపరిమిత పరిమాణా లందుకొంది. కాగితపు కరెన్సీ ఏవిధమైన ఉపశమనం కలిగించక పోవడం వల్ల భారమంతా వెండి మీద పడింది.అయితే వెండి ఉత్పత్తి పూర్వం కంటె తక్కువ శీఘ్రంగా ఉత్పత్తి కావడం లేదు. భారతదేశంలో దీని విలీనం మందగించలేదు. అందువల్ల కాగితపు కరెన్సీని ప్రవేశపెట్టడంలో నిమిత్తం లేకుండా కరెన్సీ మాధ్యం కొరత ఇంతకుముందు మాదిరిగానే కొనసాగింది. బంగారంను అధిక పరిమాణాల్లో దిగుమతి చేసుకోడమే కాకుండా, అది చట్టబద్ధ ద్రవ్యం కానప్పటికీ దాన్ని ద్రవ్య ప్రయోజనాలకే వినియోగించడం జరిగింది. భారతదేశంలో బంగారం కరెన్సీని పెట్టమని ప్రార్థిస్తూ బొంబాయి వాణిజ్యమండలి *ఇచ్చిన విజ్ఞాపనలో ఈ విషయాన్ని భారతప్రభుత్వం దృష్టికి తీసుకురావడం జరిగింది. ఈ విజ్ఞాపనలో బొంబాయి వాణిజ్యమండలి కింది విధంగా పేర్కొన్నది.

"బంగారం కడ్డీ కరెన్సీ ఏర్పాటు పట్ల ఆసక్తి పెరిగిపోతూ వచ్చింది. అయితే ఈ దేశ ప్రజలు, అమల్లో ఉన్న వెండి కరెన్సీలోపాలకు ఇదే కఠినమైన పరిష్కారంగా భావించారు. అంతేకాకుండా

" బొంబాయి బాంకుల గుర్తుతో ముద్రవేసిన బంగారుకడ్డీలను ఇందుకోసం దేశంలోని వివిధ ప్రాంతాలకు పంపకం చేశారు." కాగితపు కరెన్సీ చట్టం+ లోని నిబంధనను అమలులో పెట్టమని ప్రభుత్వాన్ని కోరే ఆందోళనకు ఇది దారితీసింది. ఉద్యమం, ప్రభుత్వ చర్యలను అడ్డుకొనేంత స్థాయికి చేరుకొంది. ఈ సందర్భంలో, మార్పును అమలులో పెట్టే ప్రణాళిక సాహసోపేతంగా భావించడమైంది. సర్ చార్లెస్ ట్రివెలియన్, ప్రభుత్వం చర్య తీసుకోవలసిన నిబంధనకు సంబంధించిన బలహీనమైన విషయాన్ని పరిశీలించడం దేశంలో ప్రస్తుతం చెలామణిలో ఉన్న నాణెంలో, ఇది భారతదేశంలో అయితే వెండిరూపాయిలో, మాత్రమే కరెన్సీ నోట్లను చెల్లించవలసి ఉంటుందనీ నోట్ల చెల్లింపులో సమర్పించకూడని రిజర్వ్ బంగారంలో కొంత భాగాన్ని అట్టిపెట్టుకోవడం వల్ల రాజకీయ విశ్వాస రాహిత్యం, వాణిజ్య సంక్షోభం వంటి సందర్భాల్లో ఆ నోట్ల పరివర్తనీయతకు తీవ్రమైన ముప్పు వాటిల్లుతుందనీ

* బొంబాయి వాణిజ్యమండలి నివేదిక, 1863-64. అను 1 పు. 206.

+ ఈ సారి బొంబాయి, బెంగాల్, మద్రాసుల్లోని వాణిజ్య మండలులన్నీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశాయి. బొంబాయి అసోసియేషనూ మాంచెస్టర్ వాణిజ్య మండలిలో కూడా చర్య తీసుకోమని కోరాయి. అయితే బొంబాయి ప్రభుత్వం వల్ల మాధ్యంగా భారతదేశానికి బంగారం కరెన్సీ అనే అంశం మీద సర్ విలియమ్ మాన్యఫీల్డ్ వెలువరించిన వివరణ (minute) వల్ల ఈ ఉద్యమం బలం పుంజుకొంది.

* చూ: ఇతని వివరణ (minute), తేదీ జూన్ 20, 1864 భా భారతదేశంలో బంగారంకు సంబంధించిన పత్రాలు మొదవి పు. 147. కాగితపు కరెన్సీ రిజర్వ్‌లో వెండి బులియన్‌ను అట్టిపెట్టుకోడాన్నికూడా ఈయన వ్యతిరేకించుతూ ఉండేకంటె ఇది కరెన్సీ శాఖమీద వెండిని నాణేలుగా చేసే బాధ్యతను ఉంచుతుంది. జారీ చేసిన నోట్లను డిమాండ్‌లో ఉన్న నాణెం రూపంలో చెల్లించవలసి ఉండగా, ఆ కాలంలోని భారతీయ టంకశాలల పరిమిత సారధ్యాన్ని పరిగణిస్తే ఇది కొంత సమయం తీసుకొంటుంది. నాణేలు కొరతగా ఉన్న కాగితపు కరెన్సీ శాఖ మీద పత్తిడి (run) ఉంటుంది.

వాదించాడు. అందువల్ల ఈయన, ఆందోళన పరిధికి మించి సాహసించాడు. బంగారంను దొడ్డిదారి గుండా కరెన్సీవ్యవస్థలోకి ప్రవేశపెట్టడానికి బదులుగా దాన్ని భారతదేశంలో విలువ ప్రమాణంగా చేయవలసి ఉంటుందని ప్రకటించాడు. రజత ప్రమాణానికి స్వర్ణప్రమాణ ప్రత్యామ్నాయం అనేది "కూడా వాళ్ళ విశ్వాసాన్ని భంగపరుస్తుంద"నే విల్సన్ వాదనతో కూడా ఈయన ఏకీభవించలేదు. వెండి కరెన్సీని సహాయక స్థానానికి తగ్గించే ముందు, భారతదేశంలో బంగారంను ప్రవేశపెట్టడమనేది తాత్కాలికంగా ద్వంద్వ ప్రమాణానికి అవకాశం ఏర్పడుతుందనే అంశాన్ని ఈయన అంతగా వ్యతిరేకించలేదు. ఎందుకంటే " అన్ని దేశాలూ ఏక ప్రమాణానికి చేరుకొనే ముందు ద్వంద్వ ప్రమాణానికి చెందిన సంధి దశను అధిగమించవలసి ఉంటుంద' ని ఈయన వాదించాడు. తదనుగుణంగా ఈయన 1.బ్రిటిష్ లేదా ఆస్ట్రేలియన్ ప్రమాణానికి చెందిన సావరిన్‌లూ అర్ధసావరిన్‌లూ 10 రూపాయలకు ఒక సావరిన్ చొప్పున భారతదేశంలో చట్టబద్ధద్రవ్యంగా ఉండాలనీ 2.ప్రభుత్వ కరెన్సీ నోట్లు రూపాయలకు గల రూపాయలకు ఒక సావరిన్ చొప్పున సావరిన్‌లకూ మార్చదగినవిగా ఉండాలి కానీ బులియన్‌కు మార్చదగినవిగా ఉండకూడదనీ ప్రతిపాదించాడు.

ఈయన ప్రతిపాదనలకు భారతప్రభుత్వం అంగీకరించి, మంజూరు కోసం సెక్రటరీ ఆఫ్ స్టేట్ *కు పంపడం జరిగింది. అయితే ఏకలోహ విధానానికి భిన్నమైన ఏ విధానాన్నయినా సహించలేని, భరించలేని సెక్రటరీ ఆఫ్ స్టేట్ కనీస మర్యాద కూడా పాటించకుండా మొత్తం ప్రాజెక్టును తిరస్కరించాడు. ఆయన సమాధానం # కారణాని కందనంత విపరీతమైంది; మిడి మిడి జ్ఞానంతో కూడింది. ఒక సావరిన్‌కు రూ. 10ల రేటు అనేది సావరిన్‌కు చాలా తక్కువగా విలువ కట్టడమని ఆయన భావించాడు కాబట్టి ఈ చర్యను అనుమతించడానికి ఆయన ఇష్టపడలేదు. ఆయన వాదానికి బలమైన ఆధారం ఉంది. ఆ రోజుల్లో భారతదేశంలోని టంకశాలలో ఒక సావరిన్‌ను ఉత్పత్తి చేయడానికి రూ. 10-4-8 వ్యయం అయ్యేది. దీన్ని ఇంగ్లాండు నుంచి కలకత్తాకు దిగుమతి చేసుకోడానికి అయ్యే వ్యయం రూ. 10-4-10 గానూ ఆస్ట్రేలియా నుంచయితే ఈ వ్యయం రూ. 10-2-9 గానూ అంచనా వేయడమైంది. వీటిలో ఏది సక్రమమైన రేటయినా ఒక సావరిన్‌కు 10 రూపాయల రేటులో సావరిన్‌లకు చెలామణిలో ఉంచడం కూడదనేది స్పష్టం. విశ్వసనీయమైన సంఘటన (event)గా సావరిన్‌ను చెలామణిలో ఉంచడానికి అనువుగా సర్ చార్లెస్ ట్రివిలియన్, అధిక నిష్పత్తిని*

+ చూ. భారత ప్రభుత్వ డిస్పాచ్. నెం. 89, తేదీ సిమ్లా, జూలై 14, 1864.

# సెక్రటరీ ఆఫ్ స్టేట్ నుంచి వచ్చిన ఫైనాన్షియల్ డిస్పాచ్. నెం 234, తేదీ పెండింగ్ 26, 1864.

* 10:1 నిష్పత్తిని ఆయన ప్రతిపాదించడానికి కారణం. అది ఆనాడు భారతదేశంలో వాడుకలో ఉన్న మార్కెట్ నిష్పత్తి కావడం. భారతదేశంలో సావరిన్‌ను చెలామణిలో పెట్టడానికి దాన్ని ఇంగ్లీషు ఈ సావరిన్ ధరలో పోల్చకూడదనీ వెండి రూపంలో అంచనావేసిన భారతీయ ధరతో పోల్చాలనేది ఆయన వాదన. 'అమల్లో ఉన్న భారతీయ కరెన్సీ శీఘ్రంగా మారిపోయి, రుణదాతలకు రావలసిన దానికన్నా తక్కువ లభిస్తుందేమో' అన్న భయంతో ఆయన సావరిన్‌కు అధిక విలువ కట్టడం పట్ల విముఖత చూపాడు. చూ. ఆయన వివరణ (minute), తేదీ నవంబర్ 23, 1884. చూ. భారతదేశంలో బంగారంకు సంబంధించిన పత్రాలు మొ॥వి.

ప్రతిపాదించుకోవడం విచారకరం. అయితే ఈ నిష్పత్తి సావరిన్‌కు బాగా అనుగుణంగా ఉన్నప్పటికీ సెక్రటరీ ఆఫ్ స్టేట్ ఈ చర్య పట్ల విముఖుడయ్యేవాడు. సెక్రటరీ ఆఫ్ స్టేట్ దృష్టిలో, ప్రతికూలమైన నిష్పత్తిమీద ఆధారపడ్డ ఈ చర్య నిరుపయోగం. అయితే ఇది లాభదాయకమైన నిష్పత్తిమీద అధారపడి ఉన్నప్పటికీ అతని దృష్టిలో తక్కువ హానికరమేమీ కాదు. ఎందుకంటే, ఎంత తాత్కాలికమైనప్పటికీ అంత దుష్టవిధానంగా భావించిన ద్వంద్వ ప్రమాణం ఏర్పడే అవకాశాన్ని ఇది సూచిస్తూ ఉంది. ఈ మొత్తం చర్యకు వ్యతిరేకంగా సెక్రటరీ ఆఫ్ స్టేట్‌ను భయపెట్టడానికి ద్విలోహ విధానానికి అవకాశం ఇచ్చే కేవలం సంభావ్యత చాలు. ఎందుకంటే ' కరెన్సీ ప్రాతిపదికను వెండి నుంచి బంగారానికి మార్చే క్రమంలో ద్వంద్వప్రమాణం గుండా పయనించడం ప్రజోపయోగం (Public Advantage) కావచ్చు" ననే విషయాన్ని అంగీకరించడానికి ఆయన తిరస్కరించాడు.

సెక్రటరీ ఆఫ్ స్టేట్ చేయడానికి ఇష్టపడిన ఏకైక రాయితీ ఏమంటే బంగారం నాణేల్ని భారతదేశంలో చట్టబద్ధ ద్రవ్యంగా చేయకుండా ప్రభుత్వం నిర్ణయించి, ప్రకటన ద్వారా బహిరంగంగా ప్రకటించిన రేటులో ప్రభుత్వ ఖజానాలు బంగారు నాణేన్ని గ్రహించవలసి ఉంటుందని పేర్కొనడం. ప్రభుత్వాన్ని కలవరపెట్టినందుకు 1852లో రద్దు చేసిన తెలివితక్కువ చర్యను పునరుద్ధరించడాన్ని ఇది జ్ఞప్తికి తెస్తుంది. మనం తిరిగి చెల్లించలేని నాణేన్ని గ్రహించడానికి సిద్ధపడటం సమస్యకు దారితీస్తుంది. ప్రాజెక్టులో సహజసిద్ధంగా ఉన్న ప్రమాణాన్ని తొలగించడానికే మరింత సంపూర్ణమైన ఈ చర్యను ప్రతిపాదించడమైంది. అయితే భారత ప్రభుత్వం వెంటనే సెక్రటరీ ఆఫ్ స్టేట్ సలహాను అనుకరించేదే కాని కరెన్సీ కొరత తీవ్రస్థాయిలో ఉండటం వల్ల ఊరుకుంది. ఈ సందర్భంలో, 1864 నవంబరులో జారీచేసిన ప్రభుత్వ ప్రకటన కింది విధంగా ప్రకటించింది.

"ప్రస్తుత బరువుతో ఇంగ్లాండు లేదా ఆస్ట్రేలియాలోని ఏదయినా అధికృత ప్రభుత్వ టంకశాలలో ముద్రించిన సావరిన్, అర్ధ - సావరిన్‌లను తదుపరి నోటీసు వచ్చే వరకూ, వరసగా రూ. 10, రూ. 5లకు సమానంగా ప్రభుత్వానికి చెల్లించవలసిన మొత్తాల చెల్లింపులో బ్రిటిష్ ఇండియాలోని ఖజానా, అధిక శాఖలూ స్వీకరించవలసి ఉంటుంది; అట్లాంటి సావరిన్‌లూ అర్ధ - సావరిన్‌లూ ప్రభుత్వ ఖజానాలోకి సిద్ధంగా ఉన్నప్పుడూ, ప్రభుత్వం, తరహా చెల్లించవలసిన మొత్తాన్ని కోరే సందర్భంలో స్వీకరించడానికి ఇష్టపడిన వ్యక్తికి వాటిని అవే రేట్లలో చెల్లించవలసి ఉంటుంది".

అయితే వాస్తవ సమాన విలువ, సావరిన్ * రు. 10 రూపాయల కంటె తక్కువగా ఉంది. అందువల్ల ఈ ప్రకటన అమలులో లేకుండా పోయింది. మరొక వైపు కరెన్సీ

* చూ. భారతదేశానికి బంగారు కరెన్సీ మీద సర్ విలియం మాన్స్‌ఫీల్డ్ ఇచ్చిన వివరణకు అనుబంధం : Hd C. రిటర్న్ 79, 1865.

వ్యవస్థ, పూర్వమెన్నడూ లేనంత తీవ్రస్థాయికి చేరుకోసాగింది. బెంగాల్ వాణిజ్య మండలి తిరిగి 1866 లో బంగారం చెలామణిని అమలుచేయడానికి తగిన చర్యలు చేపట్టమని భారత ప్రభుత్వాన్ని కోరింది. ఈ సారి "భారత ద్రవ్యవ్యవస్థలో బంగారంను ప్రవేశపెట్టడం వల్ల ఏర్పడే ప్రయోజనం గురించి విచారించడానికి" విచారణ సంఘాన్ని ఏర్పాటుచేయవలసిందని మండలి పట్టుబట్టింది. అయితే "బంగారానికి బదులుగా విలువైన లోహాల కంటె మరింత సదుపాయమైన, అంగీకారయోగ్యమైన చెలామణి మాధ్యంగా ఉంటుందని కాగితపు కరెన్సీని ప్రవేశపెట్టడమైంద"ని ప్రభుత్వం అభిప్రాయపడ్డది.* పర్యవసానంగా, "కాగితపు కరెన్సీ ఆ విధంగా రుజువు చేసుకోలేదనీ, కాగితాన్ని రద్దుచేసి, వేరేదానికి అదనంగా బంగారంను ప్రవేశపెట్టడానికి చేసే ప్రయత్నానికి ముందు, దేశావసరాలకు తగిన దేశ అలవాట్లకు అనుగుణమైన చెలామణి మాత్రంగా రుజువు కాలేదని చూపవలసి ఉంటుంది. అందువల్ల, "1861 చట్టం XIX ప్రకారం ఏర్పాట్లు ప్రస్తుతం అమల్లో ఉన్న కరెన్సీ ఏర్పాట్ల అమలు" ను విచారించడానికి "వెండికి అదనంగా భారతదేశంలో బంగారంను చట్టబద్ధద్రవ్యంగా ప్రవేశపెట్టడం వల్ల చేకూరే ప్రయోజనం ఏమిటో" నివేదించడానికి ఒక కమిషన్‌ను నియమించడమైంది. సమగ్రమైన పరిశీలనానంతరం, కమిషన్, వివిధ కారణాల వల్ల, చెలామణి సాధనాల్లో స్వయంగా సుస్థిరస్థానాన్ని పొందడంలో కాగితపుకరెన్సీ విఫలమైంది కానీ ప్రజల లావాదేవీల్లో బంగారంకు పెద్దపీట ఉందనే నిర్ణయానికి $ వచ్చింది. చివరగా, "భారతదేశ కరెన్సీ ఏర్పాట్లలో భాగంగా బంగారంకు చట్టబద్ధత కల్పించమ"ని కమిషన్ ప్రభుత్వాన్ని కోరింది. ప్రస్తుతం, ఈ సిఫార్సును అమలు చేయడం ప్రభుత్వం వంతయింది. అయితే తాను స్వయంగా నియమించిన కమిషన్ సిఫార్సును అమలు చేయడానికి ప్రభుత్వం సిద్ధపడలేదు. కమిషనర్ సలహా మేరకు బంగారంను చట్టబద్ధ ద్రవ్యం చేయడానికి బదులుగా ప్రభుత్వం తీసుకొన్న ఏకైక చర్య ఏమంటే, 1868 అక్టోబర్ 28వ తేదీన మరొక ప్రకటన జారీ చేయడం. ఆ ఏక పక్ష చర్య వల్ల ఏర్పడే దుష్టపరిణామాలను తొలగించడానికి ఏమీ చేయకుండా ఈ ప్రకటన ద్వారా సావరిన్ రేటును 10-8 రూపాయల్లోకి మార్చింది. ప్రభుత్వం అదృష్టం వల్ల రేటులో వచ్చిన ఈ మార్పు కూడా దేశ ద్రవ్య చెలామణిలో ఏ విధమైన బంగారం ప్రసారాన్నీ ప్రోత్సహించలేదు. అప్పటికి కరెన్సీ చిక్కులు సద్దుమణిగాయి. ప్రభుత్వం మీద కొత్త వత్తిడి ఏదీ ఏర్పడలేదు. భారతదేశంలో బంగారంను ప్రవేశపెట్టడానికి ప్రభుత్వం చేసిన చివరి రెండు వ్యర్థ ప్రయత్నాలను ఈ పరిస్థితి రుజువు చేసింది.

తాత్కాలికంగా, సహజ సంఘటనల పరంపర వల్ల సమస్య పరిష్కారమైంది. అయితే తదుపరి సంఘటనలు, స్వర్ణప్రమాణానికి మారటం భారతదేశానికి శ్రేయోదాయకమనీ

---

+ ఫైనాన్షియల్ శాఖలో ప్రతిపాదన, తేదీ ఫిబ్రవరి 3, 1866. ప్రకటన సంఖ్య 592. కింద అదే తేదీన హోర్ట్ విలియం గెజిట్‌లో ప్రతిపాదన.

# కమిషన్ నివేదిక కోసం: చూ. H.C. రిటర్న్ 148, 1868.

*ఆనాడు అవసరానికి మించిన బంగారం కారణంగా అధికధరలతో బాధపడుతున్న యూరోప్ ప్రయోజనాలకు సంబంధించి కూడా ఇది ఆహ్వానించదగినదనీ+ రుజువు చేశాయి. ఈ సుదీర్ఘ వరిస్థితిలో, భారతప్రభుత్వం నిజంగా ఏ మార్గాన్ని అనుసరించాలో తెలీని పరిస్థితిలో ఉంది. పరిణామ శక్తుల పక్షం వహించి, సులభంగా చేయగలిగే రజత ప్రమాణం స్థానంలో స్వర్ణ ప్రమాణాన్ని ఏర్పాటు చేసినట్లయితే తనతోపాటు తన ప్రజలమీద వచ్చిపడే దురదృష్టాలను అరికట్టగలిగి ఉండేది. భారతదేశ వ్యవహారాలకు బాధ్యత వహిస్తున్న అధికారులు, తమ అధికారాన్ని మార్పుకు వ్యతిరేకంగా ఉపయోగించడం ఇందుకు పాత్రమయ్యే అవిశ్వాస చర్య కాదు# కానీ అత్యంత ముందుజాగ్రత్త తీసుకొన్న పరిస్థితిలో మాత్రమే తాము మరింత సురక్షితంగా జీవిస్తామని ప్రజలు పరిగణించడానికి దారితీసే వినాశకరమైన మానవ విధానాలకు ఇది మరొక ఉదాహరణను సమకూరుస్తుంది. కరెన్సీ పరిస్థితి గురించి వారెంత సురక్షితంగా భావించారంటే 1870లో టంకశాలకు కరెన్సీని సంస్కరించి, సంఘటితం చేసినప్పుడు, స్వచ్ఛమైన, ఏ విధమైన బంగారం మిశ్రమాన్ని పొందుపరచని 1835 నాటి రజత ప్రమాణం కొనసాగడాన్ని అనుమతించడానికి ఏ చర్య తీసుకోకపోయినా, తీసుకొనే అవకాశం లేకపోయినా వారే సంతృప్తి చెందారు.$$

భారతదేశ కరెన్సీ సమస్య విషయంలో 'చట్ట సంబంధమైన' @అభిప్రాయానికి మించి తామేదీ కోరుకోలేదని అప్పుడు చెప్పినవారికి ముందుముందు తమ కేమి సిద్ధంగా ఉందో తెలియకపోవడం విచారకరం.

□ □

* భారతదేశంలో స్వర్ణ ప్రమాణం ప్రవేశపెట్టడానికి ఆచార్య జె.ఇ. కైర్నిస్ వ్యతిరేకించడం వాస్తవమే కానీ తరువాత ఆయన, తన అభ్యంతరాలను ఉపసంహరించుకున్నాడు. చూడండి పొలిటికల్ లో ఆయన వ్యాసాలు (లండన్, 1873, పుటలు 88-x)

+ చూ. డి.ఆర్. మెక్ కుల్లా (Mec ullow), డిక్షనరి ఆఫ్ కామర్స్, ముద్రణ 1869, పు. 1131

# శ్రీ హెచ్.డి. రస్సెల్, వెండి నాణేల చెల్లింపుల ద్వారా తమకు లాభం ఉంది కాబట్టి తొలి రజత ప్రమాణాన్ని కొనసాగించామని పేర్కొంటాడు. చూడు అతని ఇంటర్నేషనర్ మానిటరీ కాన్ఫరెన్సెస్ 1898, పు. 32.

$$ ప్రాథమిక టంకశాల, నాణేల ముద్రణ బిల్లులో ప్రభుత్వ ఖజానాల్లో సావరిన్‌లను స్వీకరించడానికి ప్రభుత్వాన్ని బలవంతం చేసే 1868 ప్రకటనను పొందుపరిచే క్లాజులున్నాయి. చూడండి. గెజిట్ ఆఫ్ ఇండియా, భాగం V తేదీ జూలై 23, 1878. అయితే ఆ తరువాత సెలెక్టు కమిటీ వీటిని వదిలి వేయడాన్ని బట్టి, వారి ఉదాసీనతలో వ్యక్తమయ్యాయి. సెలెక్ట్ కమిటీ, ఈ విషయాన్ని కార్యనిర్వహణాధికారి విచారణకు వదిలివేసింది.

@ చూడండి. కాయినేజ్ అండ్ మింట్ బిల్లును ప్రవేశపెడుతూ 1870 సెప్టెంబర్ 6 వ తేదీన గౌరవనీయులైన శ్రీ స్టీఫెన్ చేసిన ప్రసంగం. చూడండి. సుప్రీమ్ లెజిస్లేటివ్ కౌన్సిల్ ప్రొసీడింగ్స్ (S.L.C.P లోకి సంక్షిప్తచేసింది. సం. IX పు. 398.

# ఆధ్యాయం II

# రజత ప్రమాణం - దాని సామ్యంలో అస్తవ్యస్తం

భారతీయ కరెన్సీకి సంబంధించిన క్రమపరిణామ ప్రక్రియ ఎట్లా రజత ప్రమాణం ఏర్పాటుతో పరాకాష్ఠకు చేరుకొందో, బంగారం కరెన్సీ కోసం జరిగిన ఆందోళన వల్ల కాగితపు కరెన్సీ అనుబంధంగా ఉండే రజత ప్రమాణంతో ముగిసిందో స్పష్టమైంది. ఆ మిశ్రమ వ్యవస్థ పనితీరును పరిశీలించడానికి ముందు, దాని ఆకార స్వభావాన్ని క్లుప్తంగా సమీక్షించడం ఉపయోగకరమవుతుంది.

ఈ వ్యవస్థకు చెందిన లోహ భాగాన్ని 1870 చట్టం XXIII క్రమబద్ధం చేసింది. ఈ చట్టం కింద అధికృతమైన, చట్టబద్ధమైన నాణేలను 389వ పుటలో (పట్టిక VIII) చూపడమైంది.

టంకశాలలు జారీ చేసే నాణేలు సంఖ్య విషయంలో గానీ వాటి చట్టబద్ధ అధికారాల విషయంలో గానీ చట్టం ఎలాంటి కొత్త మార్పులూ చేయలేదు. నాణేల * విషయంలో ఇది పూర్వపు శాసనాల మాదిరిగానే ఉన్నప్పటికీ దీని న్యాయసంబంధిత నిబంధనలను, దేశ ద్రవ్యశాసనంలో పూర్వము ఎన్నడూ లేనంత పరిపూర్ణంగా రూపొందించడమైంది. దీనికి ముందున్న చట్టాలు, మింట్ రెమిడీ లేదా 'టాలరేషన్' నియమాన్ని చాలా అరుదుగా గుర్తించాయి ఈ విషయాన్ని ఎక్కువగా కేవలం మింట్ టెక్నిక్‌గా భావించడమైంది. కానీ ద్రవ్య ప్రాముఖ్యం లేకుండా ఇది లేదు. విలువైన లోహాలు బరువు ద్వారా చెలామణిలో ఉన్నప్పుడు, మింట్ టాలరేషన్ అనే సమస్యే ఉత్పన్నం కాదు. ఎందుకంటే, తూకం వేయడం ద్వారా తన కొచ్చే ద్రవ్య విలువను కనుక్కోడం సర్వసాధారణమైంది. అయితే, నాణేల ముద్రణకు కనుగొన్నప్పటి నుంచీ, కరెన్సీ అమల్లోకి వచ్చినప్పుడు, నాణేల ధృవీకృత విలువ ఉంటుందని ప్రతి ఒక్కరూ విశ్వసించారు. అయితే నాణెం వాస్తవ

---

* దీన్ని కింది విధంగా చూడవచ్చు:-

ఎ) బంగారం నాణేలు (i) (ii) (iii)లను 1835 చట్టం XVII సెక్షన్ VII ద్వారా అధికృతం చేయడమైంది. (iv)ను మాత్రం 1870 ఏకీకరణ చట్టం ద్వారా అదనంగా రూపొందించడమైంది.

బి) వెండి నాణేలు (i) (ii) (iii) నాణేలని 1835 చట్టం XVII, సెక్షన్ 1 ద్వారా అధికృతం చేయడమైంది. ఈ చట్టం 'రుబుల్ రుపీ' అనే వెండి నాణెం జారీని కూడా అధికృతం చేసింది కానీ 1862 చట్టం XIII, సెక్షన్ II ద్వారా దీన్ని నిలిపివేసి, దీని స్థానంలో వెండి నాణెం నెం. IVను ప్రవేశపెట్టడమైంది.

సి) రాగినాణేలు (i) (ii) (iv) నాణేలను 1835 చట్టం XXI సెక్షన్ 1 ద్వారా మొదట అధీకృతం చేయమైంది. అయితే వీటి చెలామణిని బెంగాల్ ప్రెసిడెన్సీకి పరిమితం చేయడమైంది. వీటిని తరువాత 1844 చట్టం XXII ద్వారా మొత్తం భారత దేశంలో సర్వ సాధారణం చేయడమైంది. నాణెం నెం. (III)ని మొదట 1854 చట్టం XI, సెక్షన్లకై ప్రవేశపెట్టుట జరిగింది.

## పట్టిక VIII

| టంకశాల జారీ చేసిన నాణేల పేరు | స్థూల బరువు ట్రాయ్ గ్రెయిన్‌లు | బరువులో రెమిటీ (పరిహారం) | స్వచ్ఛత (Sineness) ట్రాయ్ గ్రెయిన్‌లు | స్వచ్ఛత Sineness) లో పరిహారం (రెమిటీ) | చట్టబద్ధమైనఅధికారం |
|---|---|---|---|---|---|
| I. బంగారు నాణేలు (ఎ) | | | | | |
| (i) మొహర్ | 180 | $\frac{2}{1000}$ వంతులు | 165 | $\frac{2}{1000}$ వంతులు | ఏమాత్రం చట్టబద్ధం కాదు |
| (ii) మొహర్‌లో మూడో వంతు | 60 | " | 65 | " | |
| (iii) మొహర్‌లో మూడింట రెండువంతులు | 120 | " | 110 | " | |
| (iv) డబుల్ మొహర్ | 360 | " | 330 | " | |
| II. వెండి నాణేలు (బి) | | | | | |
| (i) రూపాయి | 180 | $\frac{5}{1000}$ | 165 | $\frac{2}{1000}$ వంతులు | అపరిమితమైన చట్టబద్ధ ద్రవ్యం |
| (ii) అర్ధరూపాయి | 90 | " | 82.5 | " | |
| (iii) పావలా | 45 | $\frac{7}{1000}$ | 41.25 | $\frac{3}{1000}$ వంతులు | రూపాయిలోని భాగాలలో మాత్రమే చట్టబద్ధం |
| (iv) రూపాయిలో ఎనిమిదవ భాగం | 22.5 | $\frac{10}{1000}$ | 20.625 | " | |
| III. రాగినాణేలు (సి) | | | | | |
| (i) పైస్ (Pice) | 100 | $\frac{1}{40}$ వంతులు | - | - | రూపాయిలో 64వ వంతుకు చట్టబద్ధం |
| (ii) డబుల్ పైస్ (Pice) | 200 | " | - | - | రూపాయిలో 22వ వంతుకు చట్టబద్ధం |
| (iii) అర్ధ పైస్ | 50 | " | - | - | రూపాయిలో 128వ వంతుకు చట్టబద్ధం |
| (iv) పై (Pie) | 33.3 | " | - | - | రూపాయిలో 192వ వంతుకు చట్టబద్ధం |

విలువ, నిరంతరం దాని ధృవీకృత విలువకు సమానంగా ఉండేది కాదు అట్లాంటి వ్యత్యాసాలు తప్పనిసరిగా కొనసాగేవి. నాణేల ముద్రణకళలో అన్నిరకాల అభివృద్ధులనూ అనుసరించినప్పటికీ ఈ తేడాలను నిరోధించడం కష్టమయ్యేది. ఈ తేడాలలో వాస్తవ టంకశాల ప్రమాణం నుంచి భిన్నం కావడం ప్రధానమైన అంశం. అందువల్ల అన్నిదేశాల టంకశాల నియమాల్లో నాణేల చట్టబద్ధప్రమాణంలో ఒక స్థాయికి మించి తప్పుఉన్నట్లయితే వాటి ధృవీకృత విలువలో అవి చట్టబద్ధ ద్రవ్యంగా ఉండకూడదని ప్రకటించే నిబంధనలు ఉంటాయి. వాస్తవానికి అనుమతించదగిన వ్యత్యాసాన్ని నిర్ణయించకుండా నాణేలను చట్టబద్ధం చేయడం మోసానికి అవకాశం కల్పించినట్లవుతుంది. టంకశాల నుంచి జారీ చేయడానికి అది అధికారమిచ్చిన నాణేలకు అనుమతించదగిన వ్యత్యాస పరిమితిని చట్టం రూపొందించినంత వరకూ అది లాభప్రదమైన చర్య అవుతుంది. అయితే శాసనానికి అనుగుణమైన నాణేల ముద్రణను నిర్ధారించే యంత్రాంగాన్ని* ఆ చట్టం ఏర్పాటు చేయకపోవడం శోచనీయం. నిశ్శుల్కంగా నాణేలను తయారుచేసే నియమాన్ని (ఫ్రీకాయినేజి) గుర్తించడమనేది ఈ చట్టం చేకూర్చిన మరొక ముఖ్యమైన అభివృద్ధి. ఈ నియమం పట్ల చూపించ వలసినంత శ్రద్ధ చూపించక పోయినప్పటికీ ఇది సౌష్ఠవమైన కరెన్సీకి ప్రాతిపదిక అయింది. అంటె సమాజంలోని లావాదేవీలకు అవసరమైన కరెన్సీ పరిమాణానికి సంబంధించిన ప్రధాన సమస్యపట్లదీనికి ముఖ్యమైన బాధ్యత ఉంది. ఈ కరెన్సీ పరిమాణాన్ని క్రమబద్ధం చేయడానికి రెండు మార్గాలున్నాయని చెప్పవచ్చు. ఒకటి, టంకశాలను మూసేసి, అవసరాలకు తగినట్లు కరెన్సీని సమకూర్చే పనిని ప్రభుత్వ విచక్షణకు వదిలి పెట్టడం. రెండు, టంకశాలను తెరచి ఉంచి, తమకు అవసరమైన కరెన్సీ పరిమాణాన్ని నిర్ధారించే పనిని వ్యక్తుల స్వప్రయోజనానికి వదిలి పెట్టడం. సంవృత టంకశాలల విషయంలో అవసరమైన విచక్షణ చెలాయింపును నిర్దేశించడానికి లోపరహితమైన పరీక్షలు లేకపోవడంతో వివృత టంకశాలల నియమాన్ని పై రెండు ప్రణాళికల్లో ఉత్తమమైనదిగా అంగీకరించడమైంది. ప్రతి వ్యక్తీ బులయన్‌కు నాణేల పొందగలిగి, నాణేలను బులియన్‌లోకి మార్చగలిగినప్పుడు పరిమాణం దానంతటదే క్రమబద్ధమవుతుంది. పెరుగుతున్న వాణిజ్య డిమాండ్‌లకు అధిక పరిమాణంలో చెలామణి మాధ్యం అవసరమైనట్లయితే తన మూలధనంలో అధిక మొత్తాన్ని ఇందుకోసం మళ్లించడం సమాజ ప్రయోజనం కోసం చేయాల్సినపని దీనికి విరుద్ధంగా, వర్తకస్థితి తక్కువ పరిమాణంలో చెలామణి మాధ్యాన్ని ఆపేక్షిస్తూ ఉంటే, నాణేలలో కొంత భాగాన్ని

* Trial as the Pyx' అనే వ్యవస్థ ద్వారా ఇంగ్లాండులో ఈ యంత్రాంగాన్ని సమకూర్చడం జరిగింది. దీని ఏర్పాటు, ఇది పనిచేసే తీరు గురించి తెలుసుకోవడానికి చూ. 1866 H.C. రిటర్న్ 203. ఈస్టిండియా కంపెనీ కాలంలో, భారతదేశ నాణేల ప్రమాణ స్వచ్ఛతను కాపాడటం, కోర్టు ఆఫ్ డైరెక్టర్‌లకు అత్యంత వ్యాకుల కలిగించే విషయంగా ఉండేది. భారతీయ టంకశాలల్లో రూపొందే నాణేలకు ఎప్పటికప్పుడు ఇంగ్లాండుకు పంపవలసి వచ్చేది. అక్కడ వాటిని ప్రత్యేక 'Trial as the Pyx' లో పరీక్షించి, భారతదేశంలోని మింట్ మాస్టర్ల భావి మార్గదర్శకత్వం కోసం నివేదిక పంపేవారు. చూ.1849 H.C. రిటర్న్ 14. కంపెనీ మూత పడినప్పటినుంచి మింట్ మాస్టర్‌లు జవాబుదారీ వహించడానికి అట్లాంటి యంత్రాంగమే లేకుండా పోయింది.

ఉపసంహరించి, కరెన్సీ ప్రయోజనాలకు భిన్నమైన ప్రయోజనాలకోసం ఇతర వస్తువులాగే వర్తింపజేయాలి. 1870 చట్టం వివృత టంకశాల నియమాన్ని స్పష్టంగా గుర్తించింది కాబట్టి, ఆ తేదీకి ముందు టంకశాలలు మూతపడ్డయాని భావించ కూడదు. వాస్తవానికి, అప్పటికి వెండి మాత్రమే చట్టబద్ధ ద్రవ్యంగా ఉన్నప్పటికీ బంగారు, వెండి రెండింటినీ నిశ్శుల్కంగా నాణేలుగా రూపొందించడానికి టంకశాలలను అనుమతించడం జరిగింది. అయితే ఆశ్చర్యకరంగా తనకు సమర్పించిన లోహాన్నంతా నాణేలుగా ముద్రించే విషయంలో మింట్ మాస్టర్ బాధ్యత వివృత టంకశాల విధానాన్ని ఇది సారభూతమైన నియమం - గురించి పూర్వపు చట్టాలేవీ ఒక్క మాటకూడా చెప్పలేదు. ఈ విషయానికి సంబంధించి ఈ చట్టంలోని నిబంధనలు స్పష్టంగా ఉన్నాయి ఈ చట్టం కింది విధంగా పేర్కొంటుంది:-

"సెక్షన్ 19, ఆ సమయానికి అమల్లో ఉన్న టంకశాల నియమాలకు లోబడి, మింట్ మాస్టర్, టంకశాలకు వచ్చే వెండి బంగారాలనూ బులియన్, నాణేలనూ స్వీకరిస్తాడు.

అయితే ఆబులియన్, నాణేలూ నాణేలను తయారు చేయడానికి అనువుగా ఉండాలి.

అంతేకాకుండా, ఒక సారి ఒక వ్యక్తి అట్లా తీసుకొచ్చేపరిమాణం, బంగారం విషయంలో అయితే యాభై తులాల (tulas)కూ వెండి విషయంలో అయితే వెయ్యితులాల కూ తక్కువగా ఉండకూడదు.

"సెక్షన్ 20. సదరు టంకశాల నియమాల ప్రకారం, నాణేలను తయారుచేయడం కోసం టంకశాలకు తీసుకొచ్చే బంగారు బులియన్ ఉత్పత్తిమీద బంగారు నాణెం మీద టంకశాలలో నూటికి ఒక రూపాయి చొప్పున శుల్కం విధించవలసి ఉంటుంది.

"సెక్షన్ 21. సదరు టంకశాల నియమాల ప్రకారం, నాణేలను తయారు చేయడం కోసం టంకశాలకు తీసుకొచ్చే వెండి బులియన్ లేదా నాణేలు అన్నీ, యజమానికి తిరిగి అప్పగించే, ఉత్పత్తిమీద 2 శాతం చొప్పున శుల్కానికి లోబడి ఉంటాయి.

"సెక్షన్ 22. బులియన్‌నూ నాణేన్ని టంకశాలలోకి స్వీకరించడాని కనువుగా వాటిని కరిగించడానికి లేదా కత్తిరించడానికి బంగారు బులియన్, నాణేల మీద మిల్లె (mille) ఒక్కింటికి నాలుగో వంతు చొప్పున వెండి బులియన్, నాణేలమీద మిల్లె ఒక్కింటికి ఒకటి చొప్పున చార్జి వసూలు చేయవలసి ఉంటుంది.

"సెక్షన్ 23. ఈ చట్టం నిర్ణయించిన ప్రమాణ స్వచ్ఛత (fineness) కంటె తక్కువ రకమైన, లేదా పెళుసుదనం వల్ల మరేదైనా కారణంవల్ల నాణేలను తయారు చేయడానికి అనర్హమైన బంగారు, వెండి బులియన్, నాణేలను, నాణేల తయారీ కోసం టంకశాలకు తీసుకొచ్చినప్పుడు, వాటిని శుద్ధి చేసినట్లయితే, అవి పైన పేర్కొన్న శుల్కం, చార్జీలతో పాటు ఈ విషయంలో గవర్నర్ జనరల్ ఇన్ కౌన్సిల్ నిర్ణయించేవిధంగా శుద్ధి చేసే సందర్భంలో అయ్యే నష్టానికీ వ్యయానికీ సంబంధించే చార్జీకి లోబడి ఉంటాయి.

"సెక్షన్ 24. నాణేల తయారీకోసం టంకశాలకు తీసుకొచ్చిన బంగారు లేదా వెండి బులియన్ లేదా నాణేలను గ్రహించిన మీదట మింట్ మాస్టర్, యజమానికి ఒక రసీదు జారీచేస్తారు. జనరల్ ట్రెజరీలో చెల్లించవలసిన అట్లాంటి బులియన్ లేదా నాణెం నికర ఉత్పత్తికి అంటే మాస్టర్ నుంచి ధ్రువపత్రం పొందే అధికారాన్ని ఈ రసీదు యజమానికి కల్పిస్తుంది.

"సెక్షన్ 25. అస్సే మాస్టర్ ధ్రువపత్రం జారీ చేసిన బంగారు బులియన్ నాణేనికి సాధ్యమైనంత వరకు, ఈ చట్టం కింద లేదా 1835 చట్టం సం.XVII కింద రూపొందించిన బంగారు నాణేలలో చెల్లించవలసి ఉంటుంది. యజమానికి బకాయిఉన్న (ఏదైనా) శేషాన్ని వెండిలో లేదా బ్రిటిష్ ఇండియాలోని వెండి, రాగి నాణేలలో చెల్లించవలసి ఉంటుంది."

కాగితపు కరెన్సీ విషయంలో ప్రభుత్వం, ఆనాడు దేశంలో రూపొందించిన జారీ స్వేచ్ఛా నియమాన్ని కొనసాగించలేదని గమనించ వలసిఉంటుంది. ప్రభుత్వం కాగితపు కరెన్సీని ప్రవేశపెట్టడానికి ముందు నోటు జారీహక్కును మూడు ప్రెసిడెన్సీ బ్యాంకులకే పరిమితం చేయడమైందనే తప్పుడు అభిప్రాయం ఉండేది. వాస్తవానికి భారతదేశంలో స్వేచ్ఛా బాంకింగ్ వ్యవస్థ అమల్లోఉండేది. ఈ వ్యవస్థలో ప్రతి బాంకుకూ తన నోట్లను జారీ చేసుకొనే స్వేచ్ఛ ఉండేది. ప్రెసిడెన్సీ బాంకుల నోట్లకు, ఇతర బాంకుల నోట్లకంటె కొంచెం ఉన్నతమైన హోదా ఉండేదనడం వాస్తవమే. రెవిన్యూ చెల్లింపులో కొంత వరకూ వీటిని ప్రభుత్వం స్వీకరించేది.* - ఈ ప్రత్యేక హక్కు కోసం ప్రెసిడెన్సీ బాంకులు, తమ వ్యాపారం విషయంలో + కఠినమైన శాసనాత్మక నియంత్రణకు తలొగ్గవలసి వచ్చింది.

---

* చూడు. ఎఫ్. సి. హారిసన్. ఎకనామిక్ జర్నల్. 1891 సం. 1, పు. 726.

+ అట్లాంటి నియంత్రణకు గల కారణాలు, ప్రభుత్వానికీ ప్రెసిడెన్సీ బాంకులకూ మధ్యగల విశిష్ట సంబంధం దృష్ట్యా చూడవలసి ఉంటుంది. 1862 కు పూర్వం. వీటి దివాలాకు రక్షణగా "అవి నిర్వహించవలసిన వ్యాపార రకాన్ని ప్రెసిడెన్సీ బాంకు చార్టర్‌ల పరిమితం చేశాయి. సంక్షిప్తంగా చెప్పాలంటే, విధించిన ప్రధానమైన ఆంక్షలు, బాంకులు విదేశీ మారక వ్యాపారం చేయడాన్ని భారత దేశం వెలుపల చెల్లించదగిన డిపాజిట్లను గ్రహించడాన్ని, ఆరునెలలకు మించిన కాలానికి రుణం ఇవ్వడాన్ని, తనఖామీద, స్థిరాస్తి హామీ మీద, రెండు విడివిడి పేర్లకంటె తక్కువ పేర్లున్న ప్రామిసరీ నోట్ల మీద, వస్తువులనూ లేదా వాటికి సంబంధించిన హక్కును సెక్యూరిటీగా బాంకుల్లో డిపాజిట్ చేయని వస్తులమీద రుణం నివ్వడాన్ని నిషేధించాయి. ప్రభుత్వం, బాంకుల్లో వాటాలు పెట్టింది. డైరెక్టరేట్‌లో కొంతభాగాన్ని నియమించింది. 1862 లో నోట్ల జారీ హక్కును ఉపసంహరించినప్పుడు, బాంకుల వ్యాపారంమీద విధించిన ఈ శాసనాత్మక పరిమితులను బాగా సడలించడం జరిగింది. కానీ ప్రభుత్వ అధికార నియంత్రణ అలాగే నిలిచిపోయింది. అయితే బాంకులు కొన్ని సందర్భాల్లో తమ స్వేచ్ఛను దుర్వినియోగం చేశాయి. ప్రెసిడెన్సీ బాంకుల చట్టం ద్వారా 1876లో దాదాపు పూర్వమున్న అన్ని ఆంక్షలనూ తిరిగి విధించడం జరిగింది. అయితే ప్రభుత్వం నేరుగా బాంకుల నిర్వహణలో జోక్యం చేసుకోడాన్ని రద్దుచేసింది. అధికార డైరక్టరును నియమించడం రద్దుచేసింది. బాంకుల్లో ఉన్న తన వాటాలను అమ్మేసింది. ఈ ఆంక్షల్లో కొన్నిటిని, మూడు ప్రెసిడెన్సీ బాంకులనూ ఇంపీరియల్ బాంకు ఆఫ్ ఇండియాగా విలీనం చేసిన 1920 చట్టం XLVII లో చేర్చడమైంది. ప్రెసిడెన్సీ బాంకులు కాని బాంకులను, అవి భారతీయ కంపెనీల చట్టం నిబంధనలో అనుకూలంగా పని చేస్తున్నంత కాలం శాసనాత్మక నియంత్రణ నుంచి మినహాయించడమైంది. చూడండి. ఈ సందర్భంలో, సర్ హెన్రీ మెయిన్ (Maine) చేసిన వివరణలు నెం. 47. దీనికి జతచేసిన డబ్ల్యు.స్టోక్స్ (Stokes) నోటు. ఈ బాంకుల నియంత్రణ, భారతదేశంలోని బాంకింగ్ శాసన వ్యవస్థకు చెందిన ముఖ్యమైన సమస్యల్లో ఒకటి.

ఇట్లాంటి ప్రత్యేక హక్కులేని జారీలున్న బాంకులు నియంత్రణకు మినహాయింపుగా ఉండేవి. అయితే ఈ ప్రతికూల పరిస్థితి, చట్టం ప్రకారం తమకు సంక్రమించిన జారీ హక్కును ఇతరబాంకుల వినియోగించుకోడాన్ని నిరుత్సాహ పరిచేంతదికాదు. అయినప్పటికీ ఈ జారీ స్వేచ్ఛకు ప్రెసిడెన్సీ బాంకులతో సహా ఏ బాంకూ భారీతరహాలో చెలాయించనట్లు కనిపించదు.@ 1861# లో మొత్తం భారత దేశానికి జాతీయ జారీని ఏర్పాటు చేసినప్పుడు అన్ని బాంకులనుంచీ ఈ స్వేచ్ఛను స్వాధీనంచేసుకొని కాగితపు కరెన్సీ శాఖ అనే ప్రభుత్వ శాఖకు అప్పగించడమైంది. అయితే, లోహకరెన్సీ విషయాలలోలాగా కాగితపు కరెన్సీ పరిమాణాన్ని నిర్ధారించడంలో అదే విధమైన పాత్రను నిర్వహించడానికి ప్రైవేట్ ఆసక్తిని అనుమతించక పోయినట్లయితే, కాగితపు కరెన్సీ నియంత్రణలో ప్రభుత్వశాఖకు వదిలిన విచక్షణ కూడా ఏమీలేదు. లోహకరెన్సీ విషయంలో మింట్ మాస్టర్‌కున్న విచక్షణ కంటె మించిన విచక్షణ కాగితపు కరెన్సీ శాఖకు లేదు.

ఈ శాఖ విధిని చట్టం$ ద్వారా పరిమితం చేయడమైంది. కింద పేర్కొన్న మొత్తానికి మారకంగా నోట్లను జారీ చేసేవిధిని శాఖకు అప్పగించడమైంది.

1. భారత ప్రభుత్వానికి చెందిన కరెంట్ వెండి నాణెం, 2. నాణేల తయారు చేయడానికి తగిన ప్రతి 1000 తులాల ప్రామాణిక వెండికి 979 రూపాయల చొప్పున ప్రమాణం ప్రకారం లెక్కకట్టిన ప్రామాణిక వెండి బులియన్ లేదా విదేశీ వెండినాణెం, 3. అదే సర్కిల్ లో జారీ చేసిన ఇతర మొత్తాలకు సంబంధించి కోరిన మీదట బేరర్‌కు చెల్లించదగిన ఇతర భారత ప్రభుత్వనోట్లు, 4. గవర్నర్ - జనరల్ నిర్ణయించే నిష్పత్తిలోనూ, నియమాలూ షరతుల ప్రకారమూ లెక్కించిన భారత ప్రభుత్వ బంగారు నాణెం లేదా విదేశీ బంగారునాణెం లేదా బులియన్, అయితే బంగారానికి బదులుగా (against) జారీచేసిననోట్లు, నాణెం, బులియన్‌లకు ప్రాతినిథ్యంవహించే జారీల మొత్తంలో నాలుగోవంతుకు మించకూడదు. చట్టంద్వారా తప్పని సరయిన ఈ పూర్తి మొత్తాన్ని ప్రభుత్వ సెక్యూరిటీలలో పెట్టుబడి పెట్టిన నిర్ణీత మొత్తాన్ని (fixed amount) మినహాయించి

---

@ అయితే కింద చూపిన విధంగా 1860 లో మూడు ప్రెసిడెన్సీ బాంకుల నోట్లు చెలామణి. వాటి కరెంట్ అకౌంట్లకంటె ఎక్కువగా ఉందని గమనించాలి.

| బాంకుపేరు | కరెంట్ అకౌంట్లు | చెలామణిలో ఉన్న నోట్లు |
|---|---|---|
| బాంక్ ఆఫ్ బెంగాల్ | 1,254,875 | 1,283,946 |
| బాంక్ ఆఫ్ బాంబే | 438,459 | 765,234 |
| బాంక్ ఆఫ్ మద్రాసు | 161,959 | 192,291 |

(బాంకర్స్ మేగజైన్, ఏప్రిల్, 1893 పు. 547)

# re. bank issue V. government issue వివాదానికి సంబంధించిన సంక్షిప్త సారాంశానికి చూడండి. 1859-60 సంవత్సరానికి బొంబాయి వాణిజ్యమండలి నివేదిక, అనుబంధం L, పుటలు 284-318.

$ 1861 చట్టం XIX, సెక్షన్ IV.

జారీచేసిన నోట్ల చెల్లింపుకోసం రిజర్వ్‌లో ఉంచాల్సి ఉంటుంది. దాని మీద వచ్చే వడ్డీ, ప్రభుత్వానికి ఏకైక లాభదాయకవనరుగా ఉంటుంది. ఆ విధంగా పెట్టుబడి పెట్టవలసిన మొత్తం పరిమితిని "సముచితానుభవం ప్రకారం, కాగితపు కరెన్సీ పతనం కావచ్చని అంచనా వేసే కనిష్టమొత్తం ద్వారా" అదుపులో ఉంచడమైంది. ఈ ప్రాతిపదికమీద అంచనా వేసిన మీదట, పెట్టుబడి భాగానికి చెందిన పరిమితిని 1861లో 4 కోట్లుగానూ,* 1871లో 6 కోట్లుగా# 1890లో 8కోట్లుగా$ నిర్ణయించడమైంది. అయితే పెట్టుబడి భాగంలో వృద్ధి చెందుతున్న పెరుగులతో నిమత్తం లేకుండా, దాని మీద ఆధారపడ్డ విశ్వాసాల జారీ ఎప్పుడూ భారతీయ కాగితపు కరెన్సీ శాసన ఆపక్యాక సూత్రాన్ని రద్దు చేసేంత గొప్పస్థాయిలో@ లేదు. లోహపు కరెన్సీ పద్ధతిలోనే అదే విస్తృతలోనే సంకోచ, వ్యాకోచాలు చెందడం ద్వారా ఎప్పుడూ తన విలువను కాపాడుకొనేరీతిలో కాగితపు కరెన్సీ పరిమాణాన్ని క్రమబద్ధం చేయడమే ఈ సూత్రం ప్రధాన లక్ష్యం.

పందొమ్మిదో శతాబ్దం, ముగింపు సంవత్సరాల్లో ప్రముఖమైన మార్పుకు లోను కాక ముందు భారత దేశంలో అట్లాంటి మిశ్రమ కరెన్సీ వ్యవస్థ ఏర్పాటై ఉండేది. మిశ్రిత స్వభావంతో ఉన్నప్పటికీ మొత్తం కరెన్సీలో పోలిస్తే కాగితపు భాగం చాలా తక్కువగా మాత్రమే ఉండేది. కాగితపు కరెన్సీ అధిక నిష్పత్తుల్లో ఏర్పడకపోవడానికి గల ప్రధాన కారణాలను కాగితపు కరెన్సీ వ్యవస్థల్లోనే అన్వేషించవలసి ఉంటుంది.&& నోట్లలో అత్యంత

---

* చూడండి, కాగితపు కరెన్సీ ప్రవేశపెడుతూ సర్ రిచర్డ్ టెంపుల్ చేసిన ప్రసంగం. తేది మార్చి 25, 1870. సుప్రీం లెజిస్లేటివ్ కౌన్సిల్ ప్రొసీడింగ్స్, సం. IX, పుటలు 151-52

\+ చట్టం XIX, సెక్షన్, X

\# చట్టం III, సెక్షన్ 16

$ చట్టం XI, సెక్షన్ 1

@ కింది పట్టిక, మూడు విభిన్న కాలాల్లోని కాగితపు కరెన్సీ రిజర్వ్ పంపిణీ చూపిస్తుంది.

| కాలం | నోట్ చెలామణి | రిజర్వ్‌కూర్పు (పరిష్కారం) (composition) | | | | మొత్తం చలామణిలో ఒక్కో రిజర్వ్ అంశం శాతం. | | |
|---|---|---|---|---|---|---|---|---|
| | | వెండి | బంగారు | సెక్యూరిటీలు | మొత్తం | వెండి | బంగారు | సెక్యూరిటీలు |
| 1862-1871 | 7.63 | 4.80 | 0.03 | 2.80 | 7.63 | 63 | -- | 37 |
| 1872-1881 | 11.82 | 5.98 | -- | 5.84 | 11.82 | 51 | -- | 49 |
| 1882-1891 | 15.74 | 9.64 | -- | 6.10 | 15.74 | 61 | -- | 39 |

&& భారతదేశంలోని కాగితపు కరెన్సీ వ్యవస్థకు సంబంధించిన స్పష్టమైన, సంక్షిప్తమైన స్వరూపం కోసం చూడండి, యు.ఎస్. డైరెక్టర్ ఆఫ్ ది మింట్, వాషింగ్టన్, నివేదికలో భారత ప్రభుత్వ నోట్, 1894, పుటలు, 231-33.

తక్కువ డినామినేషన్, లోహపు కరెన్సీని తొలగించ గలగేంత తక్కువ డినామినేషన్‌లో ఉండకపోవడం అట్లాంటి కారణాల్లో ఒకటి. 1861 శాసనం ప్రకారం, నోట్ల డినామినేషన్ అత్యంత చిన్నదైన రూ.10 నుంచి ప్రారంభమై రూ.20, రూ.100, 500, 1000ల వరకు పైకి పెరుగుతూ పోయింది. లావాదేవీల నగటు పరిమితి 1రూపాయికి ఇంకా తక్కువగా 1అణాకూ అంతకంటే తక్కువ స్థాయిల్లోనూ ఉన్న దేశంలో, ప్రజల వ్యవహారాల్లో కాగితపు కరెన్సీ ప్రముఖస్థానం వహిస్తుందని భావించడం అసాధ్యమైనపనవుతుంది.1871 సంవత్సరం*లో మొట్టమొదట మంజూరయిన రూ.5 నోట్ల జారీకూడా ప్రజల ఆర్థిక జీవనంలోకి చొచ్చుకుపోయేంత తక్కువగా ఉండేదికాదు. కాగితపు కరెన్సీ వృద్ధి చెందడానికి గల మరొక అవరోధం ఏమంటే, నోట్లను నగదుగా మార్చుకోవడంలో ఉన్న కష్టం, భారత దేశంలో కాగితపు కరెన్సీకి చెందిన అసమంజసమైన సంఘటనల్లో, ఆ నోట్లను సర్కిల్ పరిధిలో అన్నిచోట్లా చట్టబద్ధద్రవ్యంగా చేసినా జారీ కార్యాలయంలో మాత్రమే వాటిని నగదుగా మార్చుకొనే వీలు కల్పించడం ఒకటి. భారత దేశంలో ఉన్న ఇట్లాంటి విలక్షణమైన కాగితపు కరెన్సీ వ్యవస్థ ఏర్పడటానికి దేశంలో అంతర్గత వినిమయం (internal exchange)+ వాడుకలో ఉండటమే ప్రధాన కారణం. దీంతో పోటీపడటం ప్రభుత్వానికి సమస్యగా తయారైంది. నోట్లను సర్వత్రా నగదు మార్చుకోడానికి వీలుగా దీన్ని రూపొందించినట్లయితే, వ్యాపారులు నోట్లను కరెన్సీగా ఉపయోగించడానికి బదులుగా అంతర్గత వినిమయం తప్పించుకోడానికి వివిధ కేంద్రాలలో వాటిని రెమిటెన్స్‌గా ఉపయోగిస్తారేమోనని భయపడటమైంది. అంతేకాకుండా ప్రభుత్వం కూడా వివిధ కేంద్రాల

---

* చట్టం III, సెక్షన్. 3.

+ ప్రెసిడెన్సీ బాంకులకు నోట్లు జారీచేసే అధికారం రద్దయినప్పటికి 1861 చట్టం XXIV కింద ప్రభుత్వంతో చేసుకొన్న ఒప్పందాల ప్రకారం, బాంకు ఏజెన్సీ ద్వారా చెలామణిలో ఉన్న, చెల్లించవలసి ఉన్న ప్రభుత్వ కరెన్సీ నోట్లు దైనందిన నగటు మొత్తంమీద "సంవత్సరానికి 3/4శాతం పారితోషికం మీద" భారత ప్రభుత్వ ప్రామిసరీ నోట్ల జారీ, చెల్లింపు మారకంతోపాటు జారీ ఏజెన్సీ వ్యాపారాన్ని నిర్వహించడానికి సంబంధించిన పర్యవేక్షణకూ నిర్వహణకూ ఏజెంట్లుగా రూపొందడానికి, ప్రభుత్వం బాంకులను నియోగించరమైంది. ఆ విధంగా బాంకులను నియోగించడం, అనేది నోట్ల వ్యాప్తికి ప్రచారానికి దోహదం చేస్తుందని విశ్వసించరమైంది కాబట్టి భారత ప్రభుత్వానికి సెక్రటరీ ఆఫ్ స్టేట్‌కూ మధ్య ఏర్పడ్డ వివాదంలో భారత ప్రభుత్వం ఈ ప్రణాళిక వైపు మొగ్గు చూపగా, జారీ వ్యాపారానికీ బాంకింగ్ వ్యాపారానికీ మధ్య పూర్తి విభజన అనే నియమానికి సంబంధించి రాజీపడవలసి ఉంటుందని తోచడం వల్ల సెక్రటరీ ఆఫ్ స్టేట్ ఈ ఏర్పాటు పట్ల అయిష్టం వ్యక్తం చేశాడు. అయితే భారత ప్రభుత్వంగానీ సెక్రటరీ ఆఫ్ స్టేట్ గానీ అంతర్గత వినిమయం వాడుక కారణంగా వివిధ కేంద్రాలకు సంబంధించిన చెల్లింపుల (remittances) మీద లాభం అంత ఎక్కువగా ఉంటూందనే వాస్తవాన్ని గ్రహించలేదు. బాంకులకు అనుమతించే కమిషన్, తమ శాఖల్లో నోట్లకు ఉచితంగా నగదు మార్చుకొనే సౌకర్యాలు ఏర్పాటు చేయడం ద్వారా నోట్ల చెలామణిని పెంపొందించడానికి బాంకులను ప్రోత్సహించే స్థాయిలో లేదు. కాబట్టి అంతర్గత వినిమయం అధిక స్థాయిలో ఉండగా నోట్లను ప్రచారం చేయడం పట్ల బాంకులు అంత ఎక్కువ నిర్లక్ష్యం చూపాయి. చివరికి 1866 జనవరి 2వ తేదీనుంచి బాంకులు కాగితపు కరెన్సీ ఏజెంట్లుగా ఉండటాన్ని ప్రభుత్వం రద్దుచేసింది. చూడండి. హౌస్ ఆఫ్ కామన్స్ రిటర్న్, ఈస్టిండియన్ (పేపర్ మనీ) 215 ఆఫ్ 1862.

మధ్య నిధులను తిప్పవలసివుండదనీ అట్లా కాకుంటే నగదు చెల్లింపులను తాత్కాలికంగా నిలిపి వేయవలసి ఉంటుందనీ భయపడటమైంది. శీఘ్రరవాణా సౌకర్యాలు చాలా తక్కువగా ఉన్న రోజుల్లో సుదూర కేంద్రాల మధ్య అంత పెద్దెత్తున వనరుల నిర్వహణలను చేపట్టడం స్పష్టంగా అసాధ్యం* అందువల్ల ప్రభుత్వం తాను జారీచేసిన నోట్లను నగదుగా మార్చుకొనే సౌకర్యాలను తగ్గించాలని నిర్ణయించుకొని కాగితపు కరెన్సీ ప్రయోజనాల కోసం ప్రభుత్వం, దేశాన్ని అనేక జారీ సర్కిళ్లుగా విభజించింది. ప్రతి కరెన్సీ సర్కిల్‌నూ తిరిగి సబ్ - సర్కిళ్లు$గా విభజించడమైంది. జారీఅయిన నోట్లుమీద అవి ఎక్కడ నుంచి జారీ అయ్యాయో ఆ సర్కిల్ లేదా సబ్ - సర్కిల్ పేరు ఉంటుంది. జారీ సర్కిల్ పరిధిలో ఉన్న ప్రాంతంలో నెలకొన్న ఎదయినా జారీ ఏజన్సీ నుంచి జారీ అయిన నోట్లు, మరేదైనా కరెన్సీ సర్కిల్‌కు చెందిన ప్రాంతంలో చట్టబద్ధం కావు. వాటి సర్కిల్‌కు వెలుపల అవి నగదుగా మార్చుకోదగినవిగా ఉండవు. అదీకాక, ఒకే ప్రధాన సర్కిల్ పరిధిలోని సబ్ సర్కిళ్లనుంచి జారీ అయిన నోట్లు, పరస్పర ప్రాంతాల్లో చట్టబద్ధమైనవిగా ఉన్నప్పటికీ వాటి జారీ కార్యాలయంలో లేదా వాటి ప్రధాన సర్కిల్‌కు చెందిన జారీ కార్యాలయంలో తప్ప నగదుగా మార్చుకోదగనివిగా ఉండవు. ఆ విధంగా సబ్ సర్కిల్ నోట్లు రెండు చోట్ల మాత్రమే నగదులోకి మార్చుకోదగినవిగా ఉంటాయి. అయితే, ప్రధాన సర్కిల్‌కు చెందిన జారీ కార్యాలయం నోట్లు, ఆ సర్కిల్ పరిధిలోని మొత్తం ప్రాంతంలో చట్టబద్ధమైన వైనప్పటికీ, ఆ సర్కిల్ కౌంటర్‌లో తప్ప దాని సబ్ సర్కిళ్లతో సహా మరెక్కడా నగదులోకి మార్చుకోదగినవిగా ఉండవు. ఇట్లా అన్నిచోట్లా నగదులోకి మార్చుకొనే అవకాశం లేకపోవడం మనేది ప్రభుత్వానికి కలవరపాటు ఏర్పడే అవకాశం లేకుండా చేసినప్పటికీ నోట్లు ప్రజాదరణ పొందడంలో ఇది పెద్ద అవరోధమైంది. అత్యంత తక్కువ విలువగల నోట్ల డినామినేషన్‌కు వాటి వాస్తవ ఉపయోగం కంటె కూడా తక్కువ విలువగలవిగా రూపొందించి ఉన్నప్పటికీ కాగితపు కరెన్సీ, అది సాధించిన ప్రగతి కంటె ఎక్కువ ప్రగతిని సాధించకపోయి ఉండవచ్చనే అనుమానం వస్తుంది.

అయితే, ఎగ్జిక్యూటివ్ ప్రభుత్వం ఆశించిన మితవ్యయంతో భారతీయ కరెన్సీని రూపొందించడం భారతీయ శాసనవ్యవస్థ ఉద్దేశం కాదనేది మనస్సులో ఉంచుకోవలసి

---

# చూడండి. పేపర్ కరెన్సీ బిల్లు మీద లేయింగ్ (Laing) చేసిన ప్రసంగం, తేదీ, ఫిబ్రవరి 16, 1861, ఎస్.ఎల్.సి. సం. VII, పుటలు, 73-74.

$ ప్రతి సబ్-సర్కిల్‌లోనూ అనేక జారీ ఏజెన్సీలున్నాయి. అయితే ఈ ఏజెన్సీలు నగదు మార్చుకోవడానికి ఏర్పాటయిన కేంద్రాలుకావు. కేవలం జారీ కేంద్రాలుగానే ఉండేవి.

* "సర్కిల్" వ్యవస్థ అసౌకర్యాలకూ నోట్లను సొమ్ము చేసుకోవడానికి వీలుగా ప్రభుత్వం ఉద్దేశించిన వివిధ చర్యలకు చూడండి. 1868-69 సంవత్సరానికి బొంబాయి వాణిజ్య మండలి నివేదిక, అనుబంధం, పుటలు 309-16.

+ చూడండి, గౌరవనీయులు, శ్రీ స్కాన్స్ (Sconce) పూర్తి ప్రసంగం, తేదీ, సెప్టెంబర్ 22, 1860, ఎస్.ఎల్.సి.పి., సం. పు. 1143 etseq

ఉంటుంది. కాగితపు కరెన్సీ మూలకర్త‡ భారతదేశాన్ని అల్పవ్యవస్థతో అధిక కరెన్సీని పొందే కొత్త పెరుగా (peru)మార్చాలని శాసనవ్యవస్థకు విజ్ఞప్తిచేయడం నిస్సందేహమే కానీ అట్లాంటి విధాననిర్ధికి దోహదంచేసే విషయంలో కేంద్రాలు చాలాతక్కువగా ఉండటం, ఒక్కో కేంద్రంలో చేర్చిన విస్తీర్ణం అత్యంత విశాలంగా, ఒక సర్కిల్‌లో అత్యంత దూరంగా ఉన్న ప్రాంతం, సర్కిల్‌లోని నగదుగా మార్చుకొనే కేంద్రం నుంచి దాదాపు 700 మైళ్ల దూరంలో ఉండటం వల్ల పేదవారు తిరస్కరించలేని, అదే సమయంలో నగదుగా మార్చుకోలేని తక్కువ డినామినేషన్ నోట్ల సాధికారాన్ని భయావహంగా చూడటమైంది* అంతే కాకుండా, నోట్లను నగదుగా మార్చుకొనే యోగ్యత తక్కువగా ఉండటం వల్ల భారతీయ రైతుల చేతుల్లో ఆ నోట్లు "తాత్కాలిక నిధి" (fugitive treasure)గా ఉండిపోతాయేమో అని శాసన వ్యవస్థ భయపడింది. ఈ నోట్లను వర్షం నుంచీ చెదలు నుంచీ సంరక్షించలేని రైతు వాటిని వదిలించుకోడానికి తప్పనిసరిగా అత్యధిక డిస్కౌంట్‌కు చెల్లించవలసి రావచ్చు+ కాబట్టి లోహ కరెన్సీని తొలగించడానికి మన్నిక కాగితపుకరెన్సీ బిల్లుకుచెందిన మితవ్యయ క్లాజులను శాసనవ్యవస్థ వ్యతిరేకించి, అధిక డినామినేషన్‌తో చట్టబద్ధమైన నోట్లు, చట్టబద్ధ అధికారంలేని తక్కువ డినామినేషన్ నోట్లు++ ఈ రెండింటిలో దేన్నయినా ఎన్నుకోమని శాసనవ్యవస్థ, ప్రభుత్వానికి తెలిపింది. శాసనవ్యవస్థ మాత్రం తనవంతుగా అధిక డినామినేషన్‌నే పట్టుబట్టింది. మొదట అది అత్యల్ప డినామినేషన్‌గా రూ.20 నోట్లకే అంటిపెట్టుకొంది.అయితే ఆ తరువాత ఈ అత్యల్ప డినామినేషన్‌ను రూ.10 తగ్గించడానికి అంగీకరించింది. 1861 సంవత్సరంలో శాసనవ్యవస్థ అనుమతించగలిగిన అత్యల్ప డినామినేషన్ ఇదే. ఆ తరువాత పదిసంవత్సరాలకు రూ.5 నోట్లజారీకి శాసనవ్యవస్థ అంగీకారం తెలిపింది. అదీ రూ.5 నోట్లను నగదుగా మార్చుకోడానికి అదనపు సౌకర్యాలు సమకూర్చడం జరుగుతుందని ప్రభుత్వం వాగ్దానం చేసిన మీదట ఈ అంగీకారం తెలిపింది.$ మొత్తంమీద భారతీయ కరెన్సీ మితవ్యయంగా ఉండటంకంటే సంరక్షితంగా ఉండాలనేదే భారతదేశ శాసనవ్యవస్థ కోరిక.

---

‡ చూడండి భారతదేశంలో కాగితపు కరెన్సీ మూలకర్త అయిన శ్రీ విల్సన్ ప్రసంగం. తేదీ. మార్చి 3, 1860. ఈ ప్రసంగంలో కింది నాణేన్ని సంగ్రహించడం దాని స్థానాన్ని మార్చుకోదగిన కాగితంతో పూరించడం అనేది అకస్మాత్తుగా మైదాన్ (Maidan) మధ్యభాగంలో చాలా తక్కువ వ్యయంతో లేదా అసలు వ్యయం లేకుండా వెండిని ఉత్పత్తి చేసే సంపన్న మైన వెండిపని కనుక్కోవడం లాగా ఉంటుంది." సుప్రీం లెజిస్లేటివ్ కౌన్సిల్. ప్రొసీడింగ్స్. సం. VI, పు. 250.

* చూడు. గౌరవనీయ శ్రీ ఫోర్బెస్ (Forbes) ప్రసంగాలు. తేదీ. జూలై 13, 1861. ఎస్. ఎల్. సి.పి. 1154

\+ చూ. గౌరవనీయ శ్రీ ఫోర్బెస్ ప్రసంగం. తేదీ జూలై 13, 1861. సుప్రీం లెజిస్లేటివ్ కౌన్సిల్ ప్రొసీడింగ్స్. సం. VII, పు. 768

++ చూ. గౌరవనీయ శ్రీ స్కోన్ (Scone) ప్రసంగం. సెప్టెంబర్ 22, 1880. ఎస్. ఎల్. సి.పి. సం. VI, పు. 1251.

$ వీటిని నిర్వహించడానికి సమకూర్చిన అదనపు సౌకర్యాల అవలంబించిన చర్యలకొరకు. చూ. గౌరవనీయ సర్ రిచర్డ్ టెంపుల్. కాగితపు కరెన్సీ బిల్లు మీది చేసిన ప్రసంగం. తేదీ జనవరి 13, 1871. ఎస్.ఎల్.సి.పి. సం. X, పుటలు 22-25.

ఆ విధంగా ఏర్పాటయిన కరెన్సీ వ్యవస్థ ఎట్లా పని చేసింది? విలువ స్థిరత్వం అనెది మంచి కరెన్సీ వ్యవస్థకు అత్యంత ప్రధానం అయితే ఈ దృక్కోణం నుంచి మనం భారతకరెన్సీని పరిశీలించి నట్లయితే, ఈ వ్యవస్థ విఫలమైందనే నిర్ణయానికి రాక తప్పని వ్యత్యాసాలు దాని విలువలో కనిపిస్తాయి.

అంతర్గత వాణిజ్యానికి సరిపోయే కరెన్సీకి సాక్ష్యంగా డిస్కౌంట్ రేటును తీసుకొంటే, భారతీయ ద్రవ్యమార్కెట్లో ఏర్పడే అనూహ్యమైన మెలికలూ ఆకస్మిక పరివర్తనలూ ప్రపంచంలోని ఏ ఇతర ద్రవ్యమార్కెట్ చరిత్రపుటల్లోనూ కనిపించవని వాన్ డెన్‌బెర్ వంటి ఉన్నత వ్యాఖ్యాధికారి అభిప్రాయం.[@] భారతదేశం ప్రముఖంగా రుతు సంబంధమైన, మార్పులకులోనయ్యే దేశం* మంచి వేసవికాలంలో సాధారణంగా కార్యకలాపాలు తగ్గిపోతాయి. శరత్కాలంలో

@ ది మనీ మార్కెట్ అండ్ పేపర్ కరెన్సీ ఆఫ్ బ్రిటిష్ ఇండియా. బటావియా 1884, పు. 3.

* దేశం మొత్తంమీద ఈ మందకొడి పనివత్తిడి కాలాలు ఒకే విధంగా విస్తరించలేదని గ్రహించాలి. దాదాపుగా ఈ విస్తరణ కింది విధంగా ఉంది:-

| నెలలు | తూర్పుభారతదేశం | | పశ్చిమ భారతదేశం | ఉత్తర భారతదేశం | | దక్షిణ భారతదేశం |
|---|---|---|---|---|---|---|
| | రంగూన్ | కలకత్తా | బొంబాయి కరాచి, | కాన్పూర్ | లాహోర్ | మద్రాసు |
| పనివత్తిడి | 3 నెలలో | 4 నెలలో | 6 నెలలో | 6 నెలలో | 9 నెలలో | 6 నెలలో |
| మందకొడి | 9 నెలలో | 8 నెలలో | 6 నెలలో | 6 నెలలో | 3 నెలలో | 3 నెలలో |
| జనవరి | పనివత్తిడి | మందకొడి | పనివత్తిడి | మందకొడి | పనివత్తిడి | మందకొడి |
| ఫిబ్రవరి | " | " | " | పనివత్తిడి | " | పనివత్తిడి |
| మార్చి | " | " | " | " | " | " |
| ఏప్రిల్ | మందకొడి | " | " | " | " | " |
| మే | " | " | మందకొడి | మందకొడి | " | " |
| జూన్ | " | " | " | " | " | " |
| జూలై | " | " | " | " | మందకొడి | " |
| ఆగస్టు | " | పనివత్తిడి | " | " | " | మందకొడి |
| సెప్టెంబర్ | " | " | " | పనివత్తిడి | " | " |
| అక్టోబర్ | " | " | " | " | పనివత్తిడి | " |
| నవంబర్ | " | " | పనివత్తిడి | " | " | " |
| డిసెంబర్ | " | మందకొడి | " | మందకొడి | " | " |
| పనివత్తిడి కాలం | జనవరి మార్చి | ఆగస్టు నవంబర్ | నవంబర్ ఏప్రిల్ | ఫిబ్రవరి ఏప్రిల్ | ఏప్రిల్ జూన్ | ఫిబ్రవరి జూలై |
| మందకొడి కాలం | ఏప్రిల్ డిసెంబర్ | డిసెంబర్ జూలై | మే అక్టోబర్ | మే ఆగస్టు | జూలై సెప్టెంబర్ | ఏప్రిల్ డిసెంబర్ |
| పనివత్తిడి కాలం | -- | -- | -- నవంబర్ | సెప్టెంబర్ మార్చి | అక్టోబర్ | -- |
| మందకొడి కాలం | -- | -- | -- | డిసెంబర్ జనవరి | -- | -- |

సామాజిక, ఆర్థిక జీవనానికి చెందిన కార్యకలాపాలన్నిటిలో నూతనోత్తేజం పుంజుకొంటుంది. ఈ కాలాల వల్ల ఉత్పత్తి మాత్రమే దెబ్బతినదు. వినియోగం విషయంలో కూడా భారతీయ సామాజిక జీవనం, రుతువుల వ్యత్యాసాలకు లోబడి ఉంటుంది. భారతీయ సామాజిక జీవనంలో వివాహాలకు సంబంధించిన కాలాలున్నాయి, సెలవు కాలాలున్నాయి, పవిత్ర కాలాలున్నాయి. భారతదేశంలో పంపిణీకి కూడా రుతు సంబంధం స్వభావం ఉంది. పశ్చిమదేశాల ఆర్థికవ్యవస్థతో సంబంధం వల్ల నిర్ణీత విరామాల్లో అద్దెల, వేతనాలు, డివిడెండ్లు, చెల్లించే అలవాటుతోపాటు ఖాతాల పరిష్కారం కూడా విస్తరిస్తున్నాయి. ఇవన్నీ కూడా ద్రవ్యం కోసం సామాజిక డిమాండ్‌లో ఒక రకమైన లయను ఏర్పరుస్తాయి. ఈ ద్రవ్యం డిమాండు సంవత్సరంలోని కొన్ని కాలాల్లో ఎక్కువవుతుంది. ఆర్థిక, సామాజిక జీవనానికి చెందిన ఈ కాలిక స్వభావాన్ని పరిగణనలోకి తీసుకొంటే, లావాదేవీలను ముగించడానికి తగినంత తక్కువ స్థాయిలో ఉండవలసిన పని వత్తిడి నెలల్లో పైపైకి పెరిగిపోయే, మార్కెట్ పతనం కాకుండా నివారించడానికి తగినంత ఎక్కువ స్థాయిలో ఉండవలసిన మందకోడి నెలల్లో పడిపోయే డిస్కౌంట్ రేట్ల వల్ల ఏర్పడే హెచ్చుతగ్గులు అనివార్యం. అయితే భారతదేశ ద్రవ్య మార్కెట్‌కు చెందిన వక్రతలను అంత అసహ్యకరంగా రూపొందించిందే మంటే డిస్కౌంట్ రేటులో కాలిక వ్యత్యాసాలు అంత అసాధారణ రీతిలో ఉండే పరిస్థితే*.

అట్లాంటి మార్కెట్ దృశ్యానికి గల వివరణను దేశంలోని ద్రవ్య సరఫరాకు చెందిన అస్తవ్యస్త పరిస్థితిలో అన్వేషించుకోవలసి ఉంటుంది. ఒకే విధమైన ధరలో ద్రవ్యం లభించాలంటే దాని డిమాండ్‌లోగల వ్యత్యాసాల కనుగుణంగా దాని సరఫరాను క్రమబద్ధం చేయవలసి ఉంటుంది. ద్రవ్యడిమాండును ఎప్పుడూ నిర్ణయించలేదని గుర్తించడం మంచిది. అయితే, జనాభా, వర్తకం మొదలైన వాటి వృద్ధితోపాటు సంవత్సర సంవత్సరానికీ చోటు చేసుకొనే ద్రవ్య డిమాండులో మార్పులో, తప్పనిసరిగా సంబంధమైన ప్రభావాల కారణంగా సంవత్సరగతిలో ఏర్పడే ద్రవ్య డిమాండులో హెచ్చు తగ్గుల వర్గానికి, చెందుతాయని, గ్రహించేంతవరకూ ఇది లభ్యం కాదు. ఏ సువ్యవస్థిత కరెన్సీలో అయినా, ద్రవ్య డిమాండులోని

---

* ముప్పైరోజులు అంతకు మించిన కాలానికి చెందిన ప్రైవేట్ పేపర్ విషయంలో బెంగాల్ బాంకు డిస్కౌంట్ రేటును కింది విధంగా మార్చడం జరిగింది:-

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1876 | సంవత్సరంలో | కనిష్టం | 6 1/2 | శాతం. | గరిష్టం | 13 1/2 | శాతంతో | 16 సార్లు | |
| 1877 | " | " | 7 1/2 | " | " | 14 1/2 | " | 21 | " |
| 1878 | " | " | 5 1/2 | " | " | 11 1/2 | " | 10 | " |
| 1879 | " | " | 6 1/2 | " | " | 11 1/2 | " | 15 | " |
| 1880 | " | " | 5 1/2 | " | " | 9 1/2 | " | 8 | " |
| 1881 | " | " | 5 1/2 | " | " | 10 1/2 | " | 9 | " |
| 1882 | " | " | 6 1/2 | " | " | 12 1/2 | " | 9 | " |
| 1883 | " | " | 7 1/2 | " | " | 10 1/2 | " | 14 | " |

ఈ రెండు వర్గాల మార్పులనూ గుర్తించడం ఎంతయినా అవసరం. ఈ రెండు వర్గాల్లో ఒకటి స్థిరత్వాన్ని విస్తరణనూ అపేక్షిస్తూ ఉండగా రెండోది వ్యాకోచత్వాన్ని అపేక్షిస్తూ ఉంది. తులనాత్మక పరిశీలన చేసిన మీదట, ఈ దృఢత్వ, స్థిరత్వాలను సమకూర్చడానికి లోహపు కరెన్సీకి వ్యాకోచత్వం సమకూర్చడానికి కాగితపు కరెన్సీని అవలంబించారనడం నిజమని తోస్తుంది. ఒక ఆదర్శవంతమైన వ్యవస్థలో, కరెన్సీని భారంగా లేదా ప్రమాదకరంగా చేయకుండా ద్రవ్యానికి చెందిన ఈ రెండు రకాలూ తమ విధులను పరస్పరం మార్చుకోలేవని నొక్కి చెప్పడం+ జరిగింది. ప్రత్యక్ష వస్తు వినిమయం ద్వారా ఏర్పడే చిన్న చిన్న లావాదేవీల్లో తప్ప వాణిజ్యపరంగా ప్రగతి సాధించిన ఏ దేశంలో అయినా కొనుగోలు మాధ్యం అనేది ఎప్పుడూ ద్రవ్యం పరపతి - ఈ రెండింటి సమ్మేళనంగానే ఉంటుందనడంలోనే ఈ అభిప్రాయం రుజువవుతుంది.

ప్రత్యక్షంగా, భారతీయ కరెన్సీ కూడా ద్రవ్య, పరపతుల సమ్మిళితమే. పైగా ఇందులో విస్తరణీయత (expandibility), వ్యాకోచత్వాలకు చెందిన నిబంధనలన్నిటినీ కూడా భావించవచ్చు. కానీ ఈ కరెన్సీని విశ్లేషించినప్పుడు, ఇందులో వ్యాకోచత్వానికి ఎలాంటి ఏర్పాటూ లేదని మనం గ్రహిస్తాం. ఈ కరెన్సీలోని పరపతి భాగం, కొత్త డిమాండ్లకు అనుగుణంగా సంకోచ, వ్యాకోచాలు చెందడాన్ని అనుమతించకుండా, కాగితపు కరెన్సీ చట్టం, డిమాండ్ పరిమాణంలోని మార్పులతో నిమిత్తం లేకుండా కరెన్సీ జారీ, పరిమాణం మీద కఠినమైన పరిమితిని విధించింది. భారతీయ ద్రవ్యమార్కెట్‌లోని డిస్కౌంట్ రేట్లలో "విక్షోభాల" (Convensions)కు గల కారణాల్లో ఒకదాన్ని ఇక్కడ గమనించవలసి ఉంటుంది. శ్రీ వాన్ డెన్ బెర్గ్ పేర్కొన్నట్లు :-

"భారతీయ శాసనవ్యవస్థ ఏర్పాటు చేసిన కాగితపు కరెన్సీ బంగారు లేదా వెండి నాణేల కంటె వ్యాపారానికి సులభతరమైన వినిమయ సాధనాన్ని సమకూర్చే ప్రయోజనం మేరకు పూర్తిగా సరిపోతూ ఉంది. కానీ విశ్వాసాశ్రితమైన కరెన్సీకీ తమ బిల్లులకూ ఇతర వస్తువులనూ వినిమయ మాధ్యంలోకి మార్చుకునే ప్రజల కోరికలకూ మధ్య ఏమాత్రం సంబంధం లేకుండా పోయింది..... బ్రిటిష్ ఇండియన్ వర్తకం నిరంతరం ఎదుర్కొంటూ వచ్చిన వ్యాపారానికి వినాశకకరంగా ద్రవ్య మార్కెట్‌లో అనూహ్యమైన విక్షోభాలూ, ఆకస్మిక పరిణామాలూ ఏర్పడటానికి ఇది ఏకైక కారణం" *

అయితే ఈ అభిప్రాయం అంత సారంలేనిదని ఆక్షేపించవచ్చు. భారతీయ కాగితపు కరెన్సీ చట్టం అన్ని విధాలుగానూ 1844 ఇంగ్లీషు బాంకు చట్టానికి జారీకి ఒక ఖచ్చితమైన

+ చూడండి. ఆర్.పి. ఫాల్కనర్. A Discussion of the Interregatories of the Monetary Commission of the Indian pilis Convertion", 1878 పొలిటికల్ ఎకానమీ, పబ్లిక్ లా లో పెన్సిల్వేనియా విద్యాలయ ప్రచురణలు, సం. 13, పుటలు 25-26.

* Op. cit పు. 7

పరిమితి ఏర్పరచింది. దాని మాదిరిగానే ఇది కూడా బాంకింగ్ వ్యాపారం నుంచి భారీ వ్యాపారాన్ని వేరు చేసింది.+ ఇది భారతదేశంలోని బాంకులను కేవలం డిస్కౌంట్ బాంకులుగా తయారుచేసినట్లయితే, దానికి కారణం బాంకు ఆఫ్ ఇంగ్లాండుతో సహా ఇంగ్లాండులోని బాంకులు, జారీ బాంకులుగా ఉండటాన్ని తిరస్కరించిన బాంకు చార్టర్ యాక్టును ఇది అంగీకరించడమే - పైగా ఇంగ్లీషు ద్రవ్య మార్కెట్, భారతీయ ద్రవ్య మార్కెట్ ఎదుర్కొన్నంత విక్షోభాలకూ ఆకస్మిక పరిణామాలనూ ఎదుర్కొన్నదని చెప్పడం సరికాదు. మరోవైపు జేవాన్స్ (Jevons) అభిప్రాయం● కింది విధంగా ఉండేది "ప్రస్తుతం (అంటే 1884 చట్టం కింద), బాంక్ ఆఫ్ ఇంగ్లాండు, బాంకర్లూ పరిమిత వ్యవస్థలో ఉంటారు కాబట్టి తమ ఈ అస్వామ్యతలను పెంచుకోడంలోనూ తగ్గించుకోడంలోనూ వాటికి ఒకేరకమైన స్వాతంత్ర్యం ఉంటుంది"; ఆయన మరొక సందర్భంలో, విశ్వాసాశ్రిత జారీ మొద పరిమితి విధించడం ఏక పక్షమైనట్లయితే, ప్రజలు ఎక్కువ ద్రవ్యం కోరుకొన్నట్లయితే "బదులుగా లోహపు ద్రవ్యం వాడుకొనే అవకాశం వారికి ఎప్పుడూ ఉంది" అని వాదించాడు. కేవలం ద్రవ్యం మొదనే కాదు ప్రాతినిధ్య భాగం (representation part) ++ మొద కూడా పరిమితి విధించడమైంది. అట్లాంటప్పుడు, ఇంగ్లీషు కాగితపు కరెన్సీ చట్టం ఉత్పత్తి చేయని అరిష్టాలను భారతీయ కాగితపు కరెన్సీ ఉత్పత్తి చేయడానికి గల కారణం ఏమిటి? పూర్వం అట్లాంటి శాసనానికి లోబడిన ద్రవ్య మార్కెట్‌లో అట్లాంటి విక్షోబాలు ఉండవలసిన పనిలేదు. నోట్ల జారీని పరిమితం చేయడం ద్వారా ఈ చట్టం, కాలిక డిమాండుకు సైతం, లోహపు ద్రవ్యం వాడటం తప్ప మరోమార్గం లేకుండా చేసినట్లు కనిపిస్తుంది. పరపతిని వినియోగించడానికి నోట్లు మాత్రమే ఏకైక మార్గమైనప్పుడు ఇది వాస్తవ మవుతుంది. వాస్తవానికి పరిస్థితి ఈ విధంగా లేదు. పరపతి అనేది చెల్లించడానికి బాంకు జారీచేసిన వాగ్దానం రూపం సంతరించుకోవచ్చు. అంతే కాకుండా, ప్రజల సామాజిక ఆర్థిక వ్యవస్థకు భిన్నం కాకుండా చెల్లింపుకోసం బాంకు మొద జారీచేసిన ఆర్డర్ రూపంలో కూడా ఉండవచ్చు. పర్యవసానంగా, చట్టం నిబంధనల ప్రకారం, చెల్లించడానికి వాగ్దానాల జారీ చేయడం నుంచి బాంకులను పరిమితం చేసినట్లయితే "బదులుగా లోహపు ద్రవ్యం వాడటా"న్ని ఆశ్రయించడం తప్ప వారికి మరో మార్గం లేదనేది వర్తించదు. ఎందుకంటే, వారి

+ భారతీయ కాగితపు కరెన్సీ చట్టం, ఇంగ్లీషు చార్టర్ యాక్టు కంటె మరింత భిన్నమైన విభజన సూత్రాన్ని అనుసరించింది. ఇది జారీశాఖను బాంకింగ్ విభాగం, నీడన పనిచేయకుండా నిరోధించడమే కాకుండా, ఈ రెండూ ఒకే శాఖ కింద ఉండటాన్ని అనుమతించలేదు. ఇట్లాంటి విభజన సూత్రాన్ని, బాంకు చార్టర్ యాక్టు మొద చర్చ జరుగుతున్నప్పుడు సర్ చార్లెస్ ఉడ్ రూపొందించారు. చూడండి. పార్లమెంటరీ డిబేట్స్, సం. LXXIV, పు. 1363. అప్పుడు అతను నిరుత్సాహపడినప్పటికీ, భారతదేశానికి సెక్రటరీ ఆఫ్ స్టేట్ అయిన తరువాత తన ఆదర్శాన్ని ఆచరణలోకి తెవరంలో విఫలం కాలేదు.

● చూడండి "Frequent Autumnal pressure in the Money market and the Action of the Bank of England" అనే ఆయన వ్యాసం. Investigations in Currency andFinance (సం. ఫాక్స్‌వెల్), 1884 pf 179. Italics by Jerons.....

++ Money and the Mechanism of exchange, Kegan Paul, London, 1890 పు 225

కిష్టమైనన్ని చెల్లింపు ఆర్డర్‌లను అంగీకరించే స్వేచ్ఛ వారికుంది. వాస్తవానికి, చట్టం సఫలం కావడం లేదా విఫలం కావడం అనేది బాంకులు అవలంబించే రెండు ప్రత్యామ్నాయాల మీద ఆధారపడి ఉంటుంది. చట్టం ఆదేశానికి లోబడి ఉండేవారు, లోహపు ద్రవ్యాన్ని ఆశ్రయించేవారు "విక్షోభాల"ను భరించవలసి ఉంటుంది. ఇతర రకాల పరపతిని వినియోగించుకోవడం ద్వారా చట్టాన్ని మోసపుచ్చేవారు ఈ విక్షోభాలనుంచి తప్పించుకొంటారు. ఈ చట్టం ఇంగ్లాండులో అంత బాగా పనిచేయడానికీ భారతదేశంలో అంత చెడ్డగా పనిచేయడానికీ గల కారణాల్లో, నోట్ వ్యవస్థ స్థానంలో పరపతిని వినియోగించే ఆర్డర్ లేదా చెక్కు పద్ధతిని ప్రవేశపెట్టడంలో ఇంగ్లీషు బాంకులు సఫలం కాగా దురదృష్టవశాత్తు భారతీయ బాంకులు విఫలం కావడమనేది ప్రధానమైనది. అయితే ఇది విఫలం కావడమనేది అనివార్యం. చెక్కు పద్ధతికి సాధారణంగా అక్షరాస్య జనాభాతో పాటు ప్రజల మాతృభాషలో వ్యాపారం సాగించే బాంకింగ్ వ్యవస్థ కూడా అవసరమవుతాయి. ఈ రెండు నియమాల్లో ఏదీ భారతదేశంలో లేదు. దేశ జనాభాలో అత్యధికంగా నిరక్షరాస్యులు. ఈ జనాభాలో కొంతమంది అక్షరాస్యులున్నప్పటికీ, ఇంగ్లీషులో తప్ప మరే మాధ్యంలోనూ వ్యాపారం సాగించడానికి భారతీయ బాంకులు నిరాకరించడం వల్ల వారికి కూడా చెక్కు పద్ధతి అందుబాటులో లేకపోయేది. పైగా చెక్కుపద్ధతి వృద్ధి చెందాలంటే బాంకుల వ్యవస్థ బాగా విస్తరించి ఉండాలి కానీ భారతదేశంలో ఇది జరగలేదు. సరయిన బాంకింగ్ వ్యవస్థ లేనిచోట చెక్కు అనేది నిర్వహణా సాధ్యం కాని సాధనం. ఒక నిర్ణీత కాలంలో సమర్పించక పోయినట్లయితే చెక్కు, కాలం చెల్లినదీ, విలువలేనిదీ అవుతుంది. అందువల్ల అది, సంపద నిక్షేపంగా నోటు కంటె తక్కువరకానిదవుతుంది. ఈ విధమైన పరిస్థితుల్లో, భారతదేశంలో నోట్లు అవ్యాకోచత్వాన్ని సవరించడానికి చాలినంత భారీతరహాలో చెక్కులు అమల్లోకి రాకపోవడంలో ఆశ్చర్యమేమీ లేదు.

అయితే నోట్లరూపంలో కాకుండా మరొక రూపంలో పరపతిని వినియోగించడంలో భారతీయ బాంకులు సఫలమైనప్పటికీ, ఇంగ్లీషు బాంకులు చేసినంతగా ద్రవ్యమార్కెట్‌ను అవి సరళతరం చేయలేకపోయాయి. బాంకింగ్ సంఘటనల్లో కోరిన మీదట నగదు చెల్లించే బాధ్యత ఒకటి. బాంకుల డిపాజిట్లన్నీ నగదురూపంలో ఉన్నట్లయితే ఈ బాధ్యత నెరవేర్చడంలో కష్టమేమీ ఉండదు. వాస్తవానికి, బాంకుల డిపాజిట్లలో ఎక్కువభాగం బిల్లుల రూపంలో ఉంటాయి. ఈ బిల్లులకు నగదు చెల్లించే వ్యాపారాన్ని బాంకులు చేపట్టవలసి ఉంటుంది. అందువల్ల బాంకర్ చూసుకోవలసిన ప్రాథమిక విషయాల్లో, తన పరపతి డిపాజిట్లకూ తన నగదు డిపాజిట్లకూ మధ్య ఉన్న అనుపాతాన్ని గమనించడం ఒకటి. ప్రస్తుతం, అతని పరపతి డిపాజిట్లు పెరగడం వల్ల గానీ అతని నగదు డిపాజిట్లు తరగడం వల్ల గానీ ఈ అనుపాతం ప్రతికూలంగా దెబ్బతీయవచ్చు. ఈ రెండు సందర్భాల్లో ఏ సందర్భంలో అయినా అతని మొత్తం బాధ్యతలకూ అతని మొత్తం నగదుకూ మధ్య గల నిష్పత్తి తగ్గిపోవడం ద్వారా అతని నగదు చెల్లింపు సామర్థ్యం తగ్గిపోతుంది. అనుచితమైన

పరపతి విస్తరణ జరగకుండా బాంకరు, తనను తాను శక్తిమంతంగా రక్షించుకోవచ్చు అయితే, చెక్కు పద్ధతి వృద్ధి చెందడంతో నిమిత్తం లేకుండా, ఏదో ఒక సమయంలో కొంత నగదును ఉపసంహరించే అవకాశం ఎప్పుడూ ఉంటుంది. అందువల్ల, బాంకరు ఎప్పుడూ కొంత కనీస రిజర్వ్‌ను సిద్ధంగా ఉంచుకోవలసి ఉంటుంది. ఈ రిజర్వ్ ఎంత భారీగా ఉండాలనే విషయం, నగదును ఉపసంహరించడానికి గల అవకాశాల మీద ఆధారపడి ఉంటుంది. పరపతిని గ్రాంట్‌చేసే బాంకు అధికారం, రిజర్వ్ పరిమితి మేరకు తగ్గిపోతుందనేది గమనించవలసిన అంశం. బాంకు రిజర్వ్ అప్పటికే కనీసస్థాయికి చేరుకొన్నట్లయితే, అది డిస్కౌంట్ చేయడాన్ని నిలిపివేయాలి లేదా తన ఖజానాల నుంచి ఉపసంహరించిన నగదును తిరిగి రాబట్టడం ద్వారా తన పరిస్థితిని పటిష్ఠం చేసుకోవాలి. ప్రస్తుతం, ఉపసంహరించిన ద్రవ్యాన్ని బాంకుల, వ్యాపార చెలామణీలో ఉంచినట్లయితే, అవి తక్షణమే తమ పరిస్థితిని పటిష్ఠం చేసుకోగలవు. పైగా, కనీస రిజర్వ్ ప్రమాద రేఖకు నిరంతరం దూరంగా ఉండటమే కాకుండా ద్రవ్యమార్కెట్ అవసరాలను తీర్చడానికి నిరంతరం సిద్ధంగా కూడా ఉంటాయి. ఈ దృక్పథం నుంచి చూస్తే భారతీయ బాంకుల పరిస్థితి ఏమిటి? చెక్కుపద్ధతి లేకపోవడం వల్ల నగదు ఉపసంహరణ అవకాశాలు మెండుగా ఉన్నాయి. దాని పర్యవసానంగా నగదు రిజర్వ్‌ను కూడా ఎక్కువగా ఉంచవలసి వచ్చేది. ఆ విధంగా బాంకుల నిధుల్లో ఎక్కువభాగం రిజర్వ్ ఉంచవలసి రావడం వల్ల డిస్కౌంట్ చేయడానికి వాటి వనరులు తక్కువగా ఉండేవి. అయితే, ఉపసంహరించిన నగదు శీఘ్రంగా వాటికి తిరిగి చేరుకోకపోవడం వల్ల రుణదాతలుగా బాంకుల పరిస్థితి మరింత బలహీనమైంది. ఫలితంగా భారతీయ బాంకులు, తప్ప నగదుకూ, తమ పరపతులకూ మధ్య తగిన అనుపాతం నిర్వహించడానికి ఇంగ్లీషు బాంకుల కంటె ఎక్కువగా తమ డిస్కౌంట్లను తగ్గించుకోవలసి వచ్చింది. బ్రాంచ్ బాంకింగ్ లేకపోవడమనేది ఈ విషయంలో ముఖ్యమైన లోపంగా ఉంది. అయితే బ్రాంచ్ బాంకులున్నప్పటికీ, ఉపసంహరించిన ద్రవ్యాన్ని అమల్లో ఉన్న (current) వ్యాపార మార్గాల్లో ఉంచకపోవడం వల్ల అది తిరిగి వచ్చేది కాదు. అది, బాంకు వ్యవహారాలతో సంబంధం లేని వ్యవహారాలు నిర్వహిస్తున్న ప్రభుత్వ ఖజానాల్లో నిలిచిపోయి ఉండేది. ప్రభుత్వం, స్వతంత్రమైన ఖజానాలను నిర్వహించడంలో తప్పేమీ లేదు. ఈ ఖజానా వ్యవహారాలకు వ్యాపార సమాజానికి చెందిన వ్యవహారాలలో పరిణామాత్మక సంబంధం ఉన్నప్పటికీ తలెత్తే హాని కూడా ఏమీ లేదు. కానీ భారతీయ ఖజానా వ్యవహారాలు, వ్యాపారావసరాలకు వ్యతిరేకంగా సాగాయి. దాచిన ద్రవ్యాలను విడుదల చేయవలసి వచ్చినప్పుడు ఇది వాటిని నిలిపి ఉంచింది. ద్రవ్యాలను నిలిపి ఉంచవలసి వచ్చినప్పుడు వాటిని విడుదల చేసింది.

అందువల్ల, పరపతి సాధనాల అవ్యాకోచత్వం, స్వతంత్ర ఖజానా వ్యవస్థ పనితీరు అనేవి భారతీయ ద్రవ్యమార్కెట్ విక్షోభానికి కారణాలు. దేశ ద్రవ్య సరఫరాను దెబ్బతీసిన ప్రధానాంశా లివే (చూడండి పటం 1). డిస్కౌంట్ రేటుకు సంబంధించిన ఈ విక్షోభాల

పటం I

## భారతదేశంలో డిస్కౌంట్ రేట్లు



దుష్పలితాలను అతిశయోక్తులుగా చెప్పనవసరం లేదు.* సంవత్సరం పొడుగునా కాకపోయినా కొన్ని రుతువుల్లో అయినా దాదాపు ప్రతి వ్యాపారీ అప్పు తెచ్చుకొన్న మూలధనం మీద ఆధారపడే ఆర్థిక వ్యవస్థలో అల్ప వ్యాపారానికీ లేదా అతి వ్యాపారానికి దారితీసే డిస్కౌంట్ రేటులో ఆకస్మిక పెరుగుదల లేదా ఆకస్మిక పతనం ద్వారా లాభం మార్జిన్ తుడిచిపెట్టుకుపోవచ్చు. అట్లాంటి హెచ్చుతగ్గులు వ్యాపార నష్టభయాలను అధికం చేస్తాయి. అధిక వ్యాపార వ్యయాలకు దారితీస్తాయి. అంతేకాకుండా అధిక వినియోగం ద్వారా వ్యయానికి దారితీస్తాయి. ఇవి ధరల్లో హెచ్చుతగ్గులకు దారితీస్తాయి. స్పెక్యులేషన్‌ను పెంపొందిస్తాయి. భయాందోళనలను కలుగజేస్తాయి. ఏ దేశంలో అయినా ఇట్లాంటి దుష్పరిణామాలను ఎదుర్కోడానికి తగిన చర్యలు తీసుకొనేటట్లు అవి అధికారులను ప్రోద్బలం చేస్తాయి. అయితే వర్తక సమాజం మీద అవి రుద్దిన ఇబ్బందులను తొలగించడానికి భారతదేశంలో తీవ్రమైన ప్రయత్నాలు చేయకపోవడమనేది అపురూపమైన వాస్తవం. కాగితపు కరెన్సీ సంస్కరణ లేదా స్వతంత్ర ఖజానా వ్యవస్థ రద్దు అనేది ఈ పరిస్థితిని కొంత సరళతరం చేసి ఉండేది. ఈ రెండింటినీ సంస్కరించడం మరింత ఉత్తమమైన పనే గానీ కనీసం ఒక్కదాన్నయినా సంస్కరించి ఉంటే బాగుండేది. అయితే సాధారణ సమాజానికి, కాగితపు కరెన్సీ మార్పు పట్ల అంత కోర్కె లేదు §గానీ స్వతంత్ర ఖజానా ఈ రద్దు పట్ల ఉత్సాహం చూపింది. మరోవైపు, తన స్వతంత్ర ఖజానా వ్యవస్థను దూరం చేసుకోడానికి ప్రభుత్వం తిరస్కరించింది.+ కరెన్సీని నిలిపి ఉంచడమంటే మూలధనాన్ని నిలిపేయడం

---

* అమెరికా అనుభవం కోసం చూ. E.Vs. Kemnaror "Seasonal Variations in the New York Money Market", అమెరికా ఎకనామిక్ రివ్యూ, మార్చి 1911.

§ చూ. ఇండియా ఇన్ 1880, సర్ రిచర్డ్ టెంపుల్, పు. 469; సర్ చార్లెస్ ఉడ్ రచించిన Administration of Indian Affairs, పు. 89; The Indian States man, జనవరి 15 (1884) కూడా.

+ అయితే 1862-1876 సంవత్సరాల మధ్య ప్రెసిడెన్సీ బాంకుల ప్రధాన కార్యాలయాలూ శాఖా కార్యాలయాలూ ఉన్న కొన్ని కేంద్రాలలో స్వతంత్ర ఖజానా వ్యవస్థకు నిలిపివేయడమైందని గమనించవలసి ఉంటుంది. నోట్ల జారీ హక్కు, నష్టానికి పరిహారంగా 1861 XXIV చట్టం ప్రకారం కుదుర్చుకొన్న ఒప్పందాల కింద ప్రభుత్వం, ప్రెసిడెన్సీ బాంకులకు కొన్ని రాయితీలు కల్పించింది. ఈ రాయితీల్లో ప్రభుత్వ నిల్వలను బాంకులు వినియోగించుకోవడమనేది ఒకటి. 1862 నాటి మొదటి ఒప్పందం. ప్రభుత్వ నిల్లలకు సంబంధించి బాంకులకు కింది ప్రత్యేక హక్కులను సమకూర్చింది. (1) బాంకు ఆఫ్ బెంగాల్ విషయంలో అయితే రూ.15 లక్షలు, బాంకు ఆఫ్ బొంబాయి విషయంలో రూ. 40 లక్షలు, బాంకు ఆఫ్ మద్రాసు విషయంలో రూ. 15 లక్షల పరిమితి వరకు "ఖజానాల్‌కి వచ్చే లేదా అందులో ఉన్న ద్రవ్యాలనూ నిల్వలనూ" బాంకింగ్ ప్రయోజనాల కోసం నిరాక్షేపణీయంగా వినియోగించుకొనే హక్కు. (2) ఈ మొత్తాలకు మించి ఉన్న మొత్తాలను అవసరమైనప్పుడు ఉత్పత్తి కోసం ప్రత్యేక స్టాంగ్ రూపంలో తీసిపెట్టి ఉంచడమా లేదా ఆ మొత్తాలను ప్రభుత్వ పేపర్ లేదా ఇతర అధికృత సెక్యూరిటీలలో పెట్టడమా అనే విషయాలను నిర్ణయించే హక్కు, అయితే ఈ పెట్టుబడి పెట్టే అధికారం, ఆ సమయానికి ఉన్న మిగులు నగదు నిల్వలకు సంబంధించి బాంకులు ఎల్లప్పుడు ప్రభుత్వానికి జవాబుదారీ వహించాలనే షరతుకు లోబడి ఉంటుంది. (3) వాస్తవ నిల్వలూ బాంక్ ఫ్ బెంగాల్ విషయంలో రూ. 45 లక్షలు, బాంక్ ఆఫ్ బొంబాయి విషయంలో 85 లక్షలు, బాంక్ ఆఫ్ మద్రాసు విషయంలో రూ. 20 లక్షలుగా ఉండవలసిన కనీస రిజర్వ్‌ల కంటె తగ్గిపోయిన నిల్వలూ మధ్య ఉన్న వ్యత్యాసంమీద ప్రభుత్వం నుంచి వడ్డీ వసూలు చేసే హక్కు. (4) తమ

కాదనే అతి తెలివి (Pedantic) వాదం చేయడం ద్వారా వ్యాపార సమాజానికి తోడ్పడాలనే నైతిక బాధ్యతను త్రోసిపుచ్చింది. *ఒక విధాన రూపకల్పనగా ఇది ముందుకు రాలేదు కాబట్టి ఈ పరిస్థితిని తప్పించడానికి, కాగితపు కరెన్సీ చట్టాన్ని సవరించే దిశలో ఇది ఎంత ప్రయత్నం చేసిందో చెప్పడం సాధ్యం కాదు. అయితే కరెన్సీ వ్యవస్థకు అవసరమైన వ్యాకోచత్వ అంశాన్ని దానికి సమకూర్చడానికి సంబంధించిన ఒక సంతృప్తికరమైన

---

శాఖల్లో కూడా ప్రభుత్వ నిల్వలను ఉపయోగించుకోడానికి ప్రధాన కార్యాలయం విషయంలో విధించిన షరతులకు లోబడే బాంకులకు అనుమతివ్వడం ప్రధాన కార్యాలయ ఒప్పందాలలో మాదిరిగా ఒక్కో శాఖ విషయంలోనూ తగిన పరిమితులను నిర్ణయించడం జరుగుతుంది.

ఈ ఒప్పందాలను అమల్లో పెట్టిన సంవత్సరం తరువాత, బాంకు ఆఫ్ బెంగాల్ వల్ల సమస్యలుత్పన్నమయ్యాయి. ప్రభుత్వ డిమాండ్లను తీర్చలేనంత స్థాయికి ఈ బాంకు నిధులను నిర్బంధించి ఉంచింది. అందువల్ల ఒప్పందాలను సవరించడం కోసం 1863లో సంప్రదింపులు జరిగాయి. 1866 జనవరి 2వ తేదీనుంచీ సవరించిన ఒప్పందాలు అమల్లోకి వచ్చాయి. ఈ ఒప్పందాల్లో ప్రభుత్వ నిల్వల (Public balance)కు సంబంధించి కింది నిబంధనలున్నాయి. 1. బాంకు ఆఫ్ బెంగాల్‌లో రూ. 70 లక్షలు, బాంకు ఆఫ్ బొంబాయిలో రూ. 41 లక్షలు, బాంకు ఆఫ్ మద్రాసులో రూ. 25 లక్షల "సగటు నగదు నిల్వ"ను ఆయా బాంకుల ప్రధాన కార్యాలయాల్లో నిర్వహించేట్లు ప్రభుత్వం చూసుకోవలసి ఉంటుంది. 2. తాత్కాలికంగా తమ దగ్గర డిపాజిట్ చేసిన పూర్తి మొత్తాన్ని బాంకులు బాంకింగ్ ప్రయోజనాల కోసం వినియోగించుకోడాన్ని అనుమతించడం. 3. బాంక్ ఆఫ్ బెంగాల్, బాంకు ఆఫ్ బొంబాయి, బాంకు ఆఫ్ మద్రాసు ప్రధాన కార్యాలయాలలో ప్రభుత్వ నిల్వ మొత్తం వరుసగా రూ. 45 లక్షలు, రూ. 25 లక్షలు, రూ. 20 లక్షల కనీస మొత్తం కంటె తగ్గిపోయినప్పుడు ప్రభుత్వం నుంచి వడ్డీ వసూలు చేసే హక్కు. 4. ఆ సమయానికి ఎంత భారీ ఎత్తున ఉన్నప్పటికీ (శాఖల్లోని) మొత్తం నిల్వలను బాంకింగ్ ప్రయోజనాలకోసం నియోగించడాన్ని అనుమతించడం. అయితే ఈ అనుమతి, శాఖలోని ప్రభుత్వ నిల్వల మేరకు ప్రభుత్వం డ్రాఫ్ట్‌లను తీర్చడానికి ప్రతి శాఖా నిరంతరం సిద్ధంగా ఉండాలనే షరతుకు లోబడి ఉంటుంది.

ఈ సవరించిన ఒప్పందాల 1874 మార్చి 1వ తేదీవరకూ అమల్లో ఉన్నాయి. 1874 నాటికి ప్రెసిడెన్సీ బాంకుల చార్టర్‌ల నవరణ సమస్య పరిశీలనలో ఉంది. ప్రభుత్వ నిల్వలను పూర్తిగా ఉపయోగించుకొనే హక్కును బాంకులకు కొనసాగించనివ్వడమే ప్రభుత్వ ధ్యేయంగా ఉండేది. ఈ సమయం (1874)లోనే బాంకు ఆఫ్ బొంబాయిలో కొన్ని ఇబ్బందులు ఎదురయ్యాయి. ప్రభుత్వం, తన నిల్వలను డ్రా చేయలేకపోయింది. ఈ పరిస్థితి, ప్రభుత్వ నిల్వలను బాంకు నిల్వలతో విలీనం చేయడం, వాటిని బాంకుల అధీనంలో ఉంచడం అనే విధానాన్ని పునఃపరిశీలించడానికి దారితీసింది. కొంత సుదీర్ఘమైన చర్చ జరిగిన తరువాత, భారత ప్రభుత్వం, ప్రెసిడెన్సీల ప్రధాన కేంద్రాలలో రిజర్వ్ ట్రెజరీలను ఏర్పాటు చేయడం ద్వారా స్వతంత్ర ట్రెజరీ వ్యవస్థను పునరుద్ధరించింది. పూర్వం ప్రెసిడెన్సీ బాంకులు ఉంచుకొనే ప్రభుత్వ నిల్వలను ప్రస్తుతం ఈ రిజర్వ్ ట్రెజరీలు ఉంచుకొంటాయి. ఈ ఉదంతాన్ని పూర్తిగా తెలుసుకోడానికి చూడండి. హౌస్ ఆఫ్ కామన్స్ రిటర్న్స్ 109, 505; 1864; J.B. Brunyate, An Account of the Presidency Banks, అధ్యా: VII.

* స్వతంత్ర ట్రెజరీ వ్యవస్థను పునరుద్ధరిస్తూన్న 1875 మే 6వ తేదీ డిస్పాచ్‌లో సెక్రటరీ ఆఫ్ స్టేట్ బాంకులను కింది విధంగా నిందించాడు. "సమాజ పొదుపు మొత్తంలో ప్రాతినిధ్యం వహించని, ప్రభుత్వం సరఫరాచేసే మూలధనం, విశ్వాస ముంచదగిన శాశ్వతత్వం లేని వనరుగానూ వర్తకులను ప్రమాదకరమైన నిబద్ధలకు లోను చేసేదిగానూ తయారయింది. ఇది తాత్కాలిక సౌలభ్యం సమకూరుస్తుంది. యాదృచ్ఛిక సంఘటన కనికరం మీద ఆధారపడ్డ సౌభాగ్యాన్ని ఉత్పత్తి చేస్తుంది. రాజకీయ ఆవశ్యకత అకస్మికంగా ఆగంతుక వనరులను ఉపసంహరిస్తుంది. పర్యవసానంగా ఈ వనరులపై ఆధారపడ్డ వాణిజ్యం, సొంత వనరులకే కట్టుబడి ఉండాల్సి వస్తుంది. రిజర్వ్ ట్రెజరీల ఏర్పాటుకు దారితీసిన 1871 ఏర్పాట్ల ప్రకారం," బాంకుల్లో ప్రభుత్వనిల్వలు నిర్ణీత కనీసస్థాయి కంటె తగ్గిపోయినప్పుడు ముందులాగే బాంకులకు వడ్డీ చెల్లించడానికి ప్రభుత్వం అంగీకరించింది. గరిష్ఠ స్థాయి నిల్వల విషయంలో ప్రభుత్వ లాంఛన

పరిష్కారంతో ఈ వివాదం సమసిపోకముందే, మరో గొప్ప అరిష్టం (evil) వృద్ధి చెందింది. ఈ దుష్పరిమాణం లోహపు కరెన్సీకి అత్యంత ప్రధానమైన సౌష్ఠవాన్నీ విలువస్థిరత్వాన్ని బాగా దెబ్బతీసింది. ఇది ఎంత అపరిమితంగా ఉందంటే, దీని పరిణామాలు ఎంతగా విస్తరించాయంటే అన్ని సమస్యలను వదిలిపెట్టి దీనిపైనే దృష్టంతా కేంద్రీకరించవలసినంత పరిస్థితి ఏర్పడింది.

ఒక దేశానికి చెందిన విభిన్న యూనిట్ల మధ్యగల విలువల స్థిరత్వమే ఆదేశ - అంతర్గత లావాదేవీల మారకంలో సాధ్యం. ఏదయినా రెండు దేశాల మధ్యగల మారకపు సామర్థ్యం (par of exchange), ఆయా దేశాల కరెన్సీల సాపేక్ష మారకపు విలువలతో వ్యక్తమవుతుంది. దీన్నిబట్టి, ఏ రెండు దేశాలయినా తమ ప్రమాణద్రవ్యంగా ఒకే లోహాన్ని ఉపయోగించినట్లయితే ఆ దేశాల మధ్య మారకపు సామ్యం ఉంటుందనేది స్పష్టం. అయితే ఈ లోహం స్వేచ్ఛగా మార్చుకోదగినదై, ఎగుమతి చేయదగినదై ఉండాలి. అట్లాంటి సందర్భంలో ఆ దేశాల విలువ కొలమానంలో సమిష్టిమార్పు ఉంటుంది. ఈ సమిష్టిమార్పుల విలువలో తేడా ఉండదు. రెండు దేశాలలో వాణిజ్య స్వేచ్ఛ ఏర్పడుతుంది. మరో విధంగా చెప్పాలంటే, నిల్వ లోహాలను తమ కరెన్సీ విలువ ప్రమాణాలుగా నిర్ణయించుకొన్న రెండు దేశాల మధ్య స్థిరమైన మారకపు స్వామ్యం ఉండదు. అట్లాంటి సందర్భంలో, ఆదేశాల మారకం బంగారు, వెండి సాపేక్ష విలువలకు లోబడి ఉంటుంది. ఫలితంగా వాటి విలువ సంబంధంలో ఏర్పడే మార్పుల కనుగుణంగా ఈ మారకం కూడా తప్పనిసరిగా

---

ప్రాయమైన పూచీ ఏమీ ఇవ్వలేదు. కానీ "తాత్కాలికంగా తప్ప సాధారణ సమయాల్లో కింద పేర్కొన్న మొత్తాల కంటె ఎక్కువ మొత్తాలనే బాంకుల దగ్గర ఉంచడం జరుగుతుంద"ని అర్థం జేసుకొనే అవకాశాన్ని ప్రభుత్వం బాంకులకు కల్పించింది; బాంకు ఆఫ్ బెంగాల్‌లో 100 లక్షలు, బాంకు ఆఫ్ మద్రాసుకు రూ. 30 లక్షలు, బాంకు ఆఫ్ బొంబాయి రూ. 50 లక్షలు అయితే ఈ పరతును ఒప్పందంలో చేర్చడం జరగదు. బాంకులలో ఉన్న నిల్వలను వదిలిపెట్టి బాధ్యతను ఇది ప్రభుత్వంమీద ఉంచదు..... ప్రభుత్వం బాంకుల ద్వార దాచడం చేత అన్ని పబ్లిక్ నిల్వలకు సంబంధించిన ప్రత్యేక రక్షణను బాంకులకు అప్పగించే బాధ్యతగా ప్రభుత్వం చేపట్టదు. సాధారణ పరిస్థితిలో బాంకుల దగ్గర ప్రభుత్వానికి ఉండే నిల్వల మొత్తాలకు చెందిన సమస్యను ఆ విధంగా పరిష్కరించడమైంది. కాలిక డిమాండ్లను తీర్చడంలో బాంకులకు తోడ్పడటానికి మిగిలిన ఏకైక మార్గం ఎమంటే, రిజర్వ్ ట్రెజరీలలో ట్రెసిడెన్సీ బాంకులు చేసిన నిల్వలకు గానూ వాటికి రుణాలు మంజూరు చేయడమే. 1900 తరువాత, బాంకుల రేటులో పరిమిత మొత్తంలో రుణాలు మంజూరు చేయడానికి అది అంగీకరించింది. 1913 వరకూ కేవలం ఆ రుణాలు మాత్రమే జారీ చేయడమైంది. అట్లాంటి రుణాల పరతులు భరింపరాని వని ఇవి తెలుపుతున్నాయి. 1913 చాంబర్లిన్ కమిషన్, స్వతంత్ర ట్రెజరీ వ్యవస్థను రద్దు చేయడం కంటె రుణాలివ్వడాన్నే సిఫార్సుచేసింది. అయితే యుద్ధం, సంఘటనల పరంపరను త్వరితం చేసింది. ట్రెసిడెన్సీ బాంకులకూ ప్రభుత్వానికీ మధ్య సహకారంతో పాటు భారీ తరహా, శ్రీమంతమైన బాంకింగ్ వ్యవస్థ అవసరాన్ని ఇది రుజువు చేసింది. ట్రెసిడెన్సీ బాంకులను భారత ఇంపీరియల్ బాంకు (1920 చట్టం XLVII)గా సంయోగం చేయడం ద్వారా దీని అవసరం నెరవేరింది. ఇంపీరియల్ బాంకు ప్రారంభంతో స్వతంత్ర ట్రెజరీ వ్యవస్థ మళ్ళీ రద్దు పర్వంలోకి అడుగుపెట్టింది. 1876 సంవత్సరం తరువాత స్వతంత్ర ట్రెజరీ ఉదంతాల కోసం, చూడండి Appendices to Interim Report of the Chamberlain Commission, Vol. 1, Cd. 7070 of 1913, Nos. I & II

హెచ్చుతూ తగ్గుతూ ఉంటుంది. వాటా మధ్య ఉండే మారకపు హెచ్చుతగ్గుల పరిమితి, రెండులోహాల సాపేక్ష విలువల్లో ఏర్పడే హెచ్చుతగ్గుల పరిమితి ననుసరించి విశాలంగానూ లేదా సంకుచితంగానూ ఉంటుంది. అందువల్ల, ఇంగ్లాండు, భారతదేశం లాంటి రెండు దేశాలు, తమ లోహపు ప్రమాణాల్లో వ్యత్యాసాల ద్వారా వేరు వేరుగా ఉన్నప్పుడు, సిద్ధాంత పరంగా వాటి మధ్య స్థిరమైన మారకపు సామ్యం ఉండే అవకాశం లేదు అయితే వాస్తవానికి, వాటి లోహపు ప్రమాణాలలోని వ్యత్యాసంతో నిమిత్తం లేకుండా ఇంగ్లాండు, భారతదేశాల మధ్య మారకపు రేటు 1 Rకు 1 s. 10 1/2 d అనే సాధారణ రేటు * నుంచి అరుదుగా భిన్నమైంది. * కాబట్టి 1873 వరకు ఈ రెండు దేశాల మధ్య వేరు వేరు కరెన్సీ ప్రమాణాలున్నాయని చాలా కొద్దిమంది మాత్రమే తెలుసుకోగలిగినంతగా ఈ మారకపు రేటు స్థిరంగా ఉండేది. అయితే 1873 సంవత్సరం తరువాత, రూపాయి - స్టెర్లింగ్ మారకం, అకస్మాత్తుగా ఈ సాధారణ సామ్యం నుంచి విడిపోయింది. దీనివల్ల ఏర్పడిన అస్తవ్యస్త పరిస్థితి ఎంత ఉందంటే దీని ముగింపు ఎలా ఉంటుందో ఎవరికీ తెలియని విధంగా ఉంది (పటం II)

వాస్తవానికి రూపాయి - స్టెర్లింగ్ మారకం అనేది బంగారం - వెండి మారకానికి ప్రతిబింబం మాత్రమే. అందువల్ల 1873 సంవత్సరానికి ముందు 1s, 16 1/2 d, దగ్గర రూపాయి - స్టెర్లింగ్ స్థిరంగా ఉందన్నప్పుడు ఇది కేవలం 1873 సంIIకి ముందు 1:15 1/2 నిష్పత్తిలో బంగారం - వెండి మారకం స్థిరంగా ఉందని మాత్రమే అర్థం చేసుకోవాలి. 1873 సంవత్సరం తరువాత రూపాయి - స్టెర్లింగ్ మారకం అస్తవ్యస్తమైందంటే బంగారం - వెండి మారకం, తన పాత ఆశ్రయం కోల్పోయిందన్నమాట. అందువల్ల, 1873 సంవత్సరం తరువాత, అంతకు ముందెప్పుడూ లేని విధంగా, బంగారు - వెండి మధ్య మారకం నిష్పత్తి అస్తవ్యస్తం కావడానికి గల కారణం ఏమిటి? అనే ప్రశ్న ఉదయిస్తుంది. ఆనాడు అద్భుత విషయంగా కనిపించిన దీన్ని తగురీతిలో వివరించగల కారణాలు రెండు కనిపిస్తాయి. ఒకటి ప్రపంచంలోని ప్రధానమైన దేశాలు, ప్రమాణ ద్రవ్య మాధ్యంగా వెండిని ద్రవ్య

---

+ బంగారు వెండి మధ్య 1కి 15 1/2 మాత్రం సాధారణ నిష్పతి తీసుకొన్నట్లయితే సాధారణం. ఇది దాదాపు 70 సంవత్సరాల పాటు కొనసాగింది.

* 1873 సంIIముందు రూపాయి - స్టెర్లింగ్ మారకం అంత స్థిరంగా లేదని పటం చూపుతుంది. అయితే దీనిలోని హెచ్చుతగ్గులకు వివిధ కారణాలను చూపవలసి ఉంటుంది. ఈస్టిండియా కంపెనీ కాలంలో భారతీయ ద్రవ్యాన్ని స్టెర్లింగ్‌లోకి మార్చడానికి ఉపయోగించిన మారకపు రేట్లు వివిధ రీతుల్లో ఉండేవని గమనించాలి. పైగా, వాటికి మారకం చేసిన నాణేల సహజ విలువతో సంబంధం తక్కువగా ఉండేది. అధికారికంగా ఇచ్చిన వాస్తవ రేటు వాస్తవ మార్కెటు రేట్ల కంటె భిన్నంగా ఉండేవి. ఆసక్తికరమైన విషయం గురించి మరిన్ని విషయాలకు సంప్రదించండి. H of C Sessional Papers 735 11 of 1931-32; Appendix No. 20, Correspondence, etc., relating to the rates of exchange at which the currencies of India are converted into sterling; also Tucker, H.St. George, Remarks on the plans of Finance, 1821, passim and Memorials of Indian Government, 1853, by the fans, pp. 38285


రూపాయి - సైల్వర్ మారకపు పటం
అంటికో భారతీయ మారకపు రేటు వార్షిక సగటు
అంటికో ప్రపంచక రిజర్వు కర్ర వెండి (Silver) వార్షిక సగటుధర

చెలామణీలోంచి రద్దుచేయడం. వెండిని ద్రవ్య చెలామణీలోంచి రద్దు చేయడానికి అనుకూలమైన ఈ ఉద్యమం, తూనికల, కొలతల, నాణేల విషయంలో ఏక రూపతకు సంసారిక అమాయక ఆందోళన ఫలితమే. అట్లాంటి ఏకరూపత లక్ష్యంగా ఉన్నంతవరకూ ఈ ఆందోళన అన్నివిధాలా లాభదాయకమైన పంథాలోనే సాగింది. అయితే, మంచికోసం చేసే ప్రయత్నమే కొన్ని సందర్భాల్లో దుష్పరిణామాలకు దారితీస్తుందనడానికి ఇది కూడా ఒక దృష్టాంతమైంది. 1851లో లండన్‌లో జరిగిన గొప్ప ప్రదర్శనలో, తూనికలూ కొలతలూ నాణేల విషయంలో వాటి సొంత దేశాలకూ ఇతర దేశాలకూ మధ్య వ్యత్యాసాలున్న కారణంగా వివిధ ప్రదర్శిత వస్తువులను సరిపోల్చడానికి చెందిన గొప్ప కష్టాన్ని, ఆ ప్రదర్శనలో సమావేశమైన వివిధ దేశాల ప్రతినిధులకు తగు రీతిలో ప్రదర్శించడమైంది.* తూనికలూ కొలతలు, నాణేల విషయంలో అంతర్జాతీయ ఏకరూపత అనే సమస్యను గురించి ఈ ప్రదర్శనలు జరిగిన వివిధ శాస్త్రీయ సదస్సులలో చర్చించడమైంది. ఈ విషయంలో స్పష్టమైన ఫలితం ఏదీ కనిపించ నప్పటికీ ఈ సమస్యను పూర్తిగా పదిలిపెట్టడం జరగలేదు. రెండు సంవత్సరాల తరువాత జరిగిన బ్రస్సెల్స్ అంతర్జాతీయ స్టాటిస్టికల్ కాంగ్రెస్‌లో దీన్ని మళ్ళీ చేపట్టడమైంది. తరువాత పారిస్‌లో జరిగిన తదుపరి స్టాటస్టికల్ కాంగ్రెస్‌లో వివిధ దేశాలకు చెందిన తూనికలూ కొలతలూ నాణేల విషయంలో ఎకరూపత తీసుకురావలసిన అవసరాన్ని గట్టిగా ప్రేరేపిస్తూ ఒక ప్రకటన జారీచేసేంతగా ఈ అభిప్రాయం ప్రగతి సాధించింది+ 1859లో జరిగిన వియన్నా స్టాటిస్టికల్ కాంగ్రెసు ఈ ప్రకటనను స్థిరపరిచింది. 1862లో తూనికలూ కొలతలకు సంబంధించి మెట్రిక్ పద్ధతిని ఐచ్ఛికం చేసిన ఇంగ్లాండు చర్యతో ప్రోత్సాహం పొంది, 1863లో బెర్లిన్ అంతర్జాతీయ స్టాటిస్టికల్ కాంగ్రెసు, "బంగారు వెండి నాణేల ..... లో సాపేక్ష బరువులు ఎలా ఉండాలనే విషయాన్ని పరిశీలించి, నివేదించడానికీ దశాంశరీతిలో ఉప విభజన చేసిన ఏకైక యూనిట్ మీద వివిధ దేశాలలో ద్రవ్యవ్యవస్థలను నిర్మించబోయే వివరాలను ఏర్పాటు చేయడానికీ అధికార మిచ్చిన ప్రత్యేక కాంగ్రెసు ప్రతినిధులను పంపమని వివిధ ప్రభుత్వాలను ఆహ్వానించాలని తీర్మానించింది.@ ఈ కాంగ్రెసు ప్రాముఖ్యాన్ని విస్మరించరానిది. ఇది పెడదారి నాశ్రయించింది. పూర్వపు కాంగ్రెసులన్నీ తూనికలూ కొలతలలో ఏకరూపత సమస్య గురించి ఎక్కువగా చర్చించాయి. కానీ ఈ కాంగ్రెసులో "దీని స్వరూపం, ఏకరీతి నాణేలకు పరిమితమై అసలు సమస్యను; దాదాపు విస్మరించడమైనది.... +"ఈ తీర్మానం పెడదారి పట్టినప్పటికీ, ఈ సంస్కరణ నాణేల ఏకరూపతకు పరిమితమై ఉన్నట్లయితే ఇది తీవ్రమైన పరిణామాలతో నిండి ఉండేది కాదు. కానీ దీన్ని కరెన్సీ సమస్యకు కూడా అన్వయించే పరిస్థితి ఏర్పడింది. ఏకరూప నాణేల కోసం సాగే ఈ

* Report of the Royal Commission on International Coinage, 1868, P.V.

+ Cs. Russel, H.B., International Monetary Conferences, 1898 pr. 18-25

@ Quested by Russel, op. cit., p. 25

+ Russel, loc. cit

ఆందోళన ఉధృతమైనప్పుడు, అప్పటికే లాటిన్ యూనిట్స్‌తో కూడిన విస్తృతప్రాతంలో విస్తరించి ఉన్న తన నాణేల పద్ధతిని నమూనాగా తీసుకొని, ఏకరూపత ప్రయోజనం దృష్ట్యా, యూనియన్‌కి వెలుపలఉన్న ఇతరదేశాలు కూడా అనుకరించాలని సహజంగానే ఫ్రెంచి ఆశించింది. ఈ కోరికను దృష్టిలో ఉంచుకొని, ఫ్రెంచి ప్రభుత్వం, అప్పటి బ్రిటిష్ ప్రభుత్వాన్ని సంప్రదించింది. అయితే ఫ్రాన్స్ ఏక స్వర్ణప్రమాణాన్ని అనుసరించేవరకూ బ్రిటిష్ ప్రభుత్వం ఈ సూచనను పరిశీలించడం జరగలేదనే సమాధానం పొందింది. #ఇంగ్లాండులో సుహృద్భావం పెంపొందించుకోవాలనే ఆతురతతో ఉన్న ఫ్రెంచి ప్రభుత్వం, బ్రిటిష్ ప్రభుత్వం విధించిన పూర్వ- షరతును అంగీకరించడానికి సిద్ధపడింది. వాస్తవానికి 1867లో పారిస్‌లో సమావేశమైన సదస్సులో, ఇది కొంత నియమ విరుద్ధంగా ప్రవర్తించి, "ఏకరూపమైన అంతర్జాతీయ నాణేల పద్ధతి ఏర్పడటం కోసం బంగారం మాత్రమే ప్రధానమైన ప్రపంచ కరెన్సీగా ఉండటం అవసరమ"నే తీర్మానాన్ని సదస్సులో ఆమోదింపజేసింది.[$] నాణేల పద్ధతిలో ఏకరూపతకు చెందిన సమస్యకు ఎంత ప్రాముఖ్య మివ్వడం జరిగిందంటే, ఈ తీర్మానాన్ని ఆమోదించిన వారు, దాన్ని సాధించడానికి ఎంత త్యాగం చేయవలసి వస్తుందో అన్న విషయాన్ని కూడా గమనించనట్లు తోస్తుంది. బహుశా, తమ నిర్ణయం ద్వారా తాము ప్రపంచ కరెన్సీ వ్యవస్థనే దెబ్బతీస్తున్నామనే విషయం వారికి తెలియదని చెప్పడం సరిగ్గా సరిపోతుంది. ఆ సమయంలో వారందరూ నాణేల పద్ధతిలో ఏకరూపతను పెంపొందించడం తప్ప మరేమీ చేయడం లేదని భావించారు*. అయితే దుర్బలపరిచే పరిస్థితులిలా ఉన్నప్పటికీ ఫలితం మాత్రం వినాశకరంగా ఉంది. ఎందుకంటే సమావేశమైన వివిధ దేశాలు ఈ తీర్మానాన్ని అమలుచేయవలసి వచ్చేటప్పటికి సదస్సుకు చెందిన వాస్తవ అభీష్టం అంటే నాణేల పద్ధతిలో ఏకరూపత అనేది పూర్తిగా మరుగున పడిపోయింది. చివరికి ప్రతిపాదిత సాధనయే వాస్తవ అభీష్టంగా రూపొందింది.

ఒక్కమారు పని ప్రారంభించిన తరువాత, వెండిని ద్రవ్య చెలామణి నుంచి రద్దుచేసే పని ఉధృతంగా ప్రారంభమైంది. మొదట జర్మనీలో ఇది ప్రారంభమైంది. 1870 యుద్ధంలో ఫ్రాన్సును ఓడించిన తరువాత, యునైటెడ్ జర్మనీ సామ్రాజ్యానికి బంగారం కరెన్సీ అవలంబించడాన్ని త్వరితం చేయడం ద్వారా అస్తవ్యస్తమైన తన కరెన్సీ+ని సంస్కరించే పనిలో యుద్ధ నష్టపరిహారాన్ని ఆ దేశం వినియోగించింది. 1871 డిసెంబర్ 4 శాసనం,

---

# Cf. evidence of Prof. Foxwell, Q. 23, 876, Royal Commission on Agricultural Depression in England, 1892.

$ For which Cf. Russell Op., P. 46.

* హాలెండ్ ప్రతినిధి అయిన డా॥ మీస్ (Mees) విషయంలో గౌరవప్రదమైన మినహాయింపు ఇవ్వక తప్పదు. ఈ తీర్మానం వల్ల ఏర్పడబోయే హాని పట్ల ఈయన దృష్టి కేంద్రీకరించాడు.

+ 1870 సంలిగి ముందు జర్మన్ కరెన్సీ ఏకీకరణ ఉద్యమ చరిత్ర కోసం చూడండి. H.P. Wills "The Vianna Monetary Treaty of 1857". పొలిటికల్ ఎకానమీ జర్నల్, సం. IV. పు. 187 ett seq

'మార్క్'ను కరెన్సీ యూనిట్‌గా చేస్తూ, ఈ మార్పును అధికృతం చేసింది. ఈ శాసనంద్వారా, వెండిని ద్రవ్య చెలామణిలోంచి రద్దు చేయడమైంది. అయితే కొత్తగా వెండి నాణేల ముద్రణను నిలిపివేసినప్పటికీ 15 వెండి నాణేలకు 1/2 నుంచి 1 బంగారునాణెం వరకూ గల చట్టబద్ధ నిష్పత్తితో కొత్త బంగారు నాణేలతోపాటు అప్పటికి అమల్లో ఉన్న వెండి నాణేలు చట్టబద్ధద్రవ్యంగా కొనసాగాయి. వెండినాణేలకు గల ఈ సంపూర్ణ చట్టబద్ధ అధికారాన్ని 1873 జూన్ 9న శాసనంద్వారా వాటి నుంచి తీసేయడం జరిగింది. ఈ శాసనం, వాటిని సహాయ కరెన్సీ స్థాయికి తగ్గించారు.# ఈ విధానాన్ని జర్మనిక్ సంస్కృతికి చెందిన ఇతరదేశాలు వెంటనే అనుకరించాయి. $ 1872లో నార్వే, స్వీడన్, డెన్మార్క్ దేశాలు లాటిన్ మోనెటరీ యూనియన్‌ను పోలిన స్కాండినేవియన్ మోనెటరీ యూనియన్‌ను రూపొందించుకొన్నారు. ఈ యూనియన్ ద్వారా, జర్మనీలో చేసినట్లుగా వెండిని ద్రవ్య చెలామణిలోంచి రద్దుచేయడానికి అంగీకరించారు. స్వర్ణప్రమాణాన్ని ఏర్పాటుచేసి అప్పటికి అమల్లోఉన్న వెండి కరెన్సీని సహాయస్థానానికి తగ్గించిన ఒప్పందాన్ని 1873లో స్వీడన్, డెన్మార్క్‌లు, 1875లో నార్వే ధ్రువపరిచాయి. హాలెండు కూడా ఇదే పద్ధతిని అనుసరించింది. 1872 వరకూ హాలెండ్‌లో స్వచ్ఛమైన రజతప్రమాణం ఉండేది. ఆ సంవత్సరంలో, పాత వెండిద్రవ్యాన్ని చట్టబద్ధంగా కొనసాగించినప్పటికీ, స్వేచ్ఛగా వెండి నాణేలను ముద్రించకుండా తన టంకశాలను మూసేసింది. 1875 సంiiలో మరింత ముందుకెళ్ళి, స్వేచ్ఛగా బంగారునాణేల ముద్రణకు తన టంకశాలలను తెరిచింది. ఈ దేశం అనుసరించిన విధానం, జర్మనిక్ దేశాల విధానంతో భేదిస్తుంది. హాలెండ్ కేవలం వెండినాణేల ముద్రణను మాత్రమే రద్దుచేయగా జర్మనిక్ దేశాల వెండిని ద్రవ్య చెలామణిలోంచే రద్దుచేశాయి. లాటిన్ యూనియన్ కూడా వెండికి వ్యతిరేకంగా తలెత్తిన ఈ తరంగాన్ని అడ్డుకోలేకపోయింది. ద్రవ్య చెలామణిలోంచి వెండిని మినహాయించిన ఫలితంగా, అదనపు సభ్యులు చేరడం వల్ల విస్తృతమైన లాటిన్ యూనియన్ సహజంగానే, ఈ విలువ తగ్గిన వెండి, ప్రవాహంలా వచ్చి పడకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టవలసి వచ్చింది. ఈ భయం నిరాధారం కాదని తేలింది. ఎందుకంటే 1873లో బెల్జియన్ టంకశాలలో నాణేల ముద్రణకోసం సమర్పించిన వెండి, 1871లో సమర్పించిన దానికంటె మూడు రెట్లు ఎక్కువగా ఉంది. బెల్జియం, కలవరపడకుండా 1873 డిసెంబర్ 8 శాసనం ద్వారా తన సిల్వర్ ఫైవ్ ఫ్రాంక్ పీసెస్ ముద్రణను రద్దుచేసింది. బెల్జియం తీసుకొన్న ఈ చర్య వల్ల యూనియన్‌లోని ఇతర సభ్యులు కూడా ఇట్లాంటి చర్యలనే చేపట్టవలసి వచ్చింది. 1874 జనవరిలో యూనియన్ ప్రతినిధులు పారిస్‌లో సమావేశమై, "1865లో రూపొందించిన అసలు ఒప్పందానికి అనుబంధం చేర్చడానికి అంగీకరించడంతో పాటు 1874 సంవత్సరంలో యూనియన్‌లోని ఒక్కోదేశమూ

# శాసనాల పాఠం కోసం చూడండి. Appendix to History of Bimetallisom, Prof. J.L. Laughlin, New York, 1886.

$ Cd. Report of the Committee on the Depreciation of Silver, 1876, p. XXIX.

ముద్రించవలసిన సిల్వర్ ఫైవ్-ఫ్రాంక్ పీసెస్‌ను ఒక నిర్ణీత మొత్తానికి పరిమితం చేయడం ద్వారా నిశ్చలంగా నాణేలు తయారు చేయడానికి సంబంధించి సంపూర్ణాధికారాన్ని వ్యక్తుల నుంచి ఉపసంహరించాలని నిర్ధారించారు.*

1874 సంవత్సరానికి విక్రయించిన అయా కోటాలను 1875లో కొంచెం పెంచడమైంది+. అయితే వాస్తవానికి నాణేలముద్రణ, ఈ అత్యల్పకోటాలను కూడా చేరుకోలేదు. ఈ వెండి పరిస్థితి యూనియన్‌ను ఎంతగా కలవరపరిచిందంటే 1877 సంవత్సరంలో ఇటలీ తప్ప ++ మిగిలిన దేశాలన్నీ సిల్వర్ ఫైవ్ - ఫ్రాంక్ పీసెస్‌ను పూర్తిగా రద్దుచేశాయి. అయితే ఈ చర్య 1878 నవంబర్ ఒప్పందానికి ఉపక్రమణిక మాత్రమే. ఈ ఒప్పందం ద్వారా, తదుపరి చర్య తీసుకొనే వరకూ నిశ్శుల్కంగా వెండి నాణేలను తయారుచేయడానికి తన టంకశాలలను మూసేయడానికి లాటిన్ యూనియన్ అంగీకరించింది. మొదట ఇది నిరవధికంగా ఉన్నప్పటికీ తుదకీ మూనివేత శాశ్వతమని రుజువయింది. $ లాటిన్ యూనియన్ ముందు జాగ్రత్త చర్యలతో వారు 1876 రష్యా కూడా చైనాతో తన వర్తకానికి అవసరమైన మొత్తానికి తప్ప నిశ్శుల్కంగా వెండి నాణేలను తయారుచేయడాన్ని రద్దు చేసింది.$$ అంతే కాకుండా, 1878 నవంబర్ 22, ఇంపీరియల్ డిక్రీ, 5 రూబుళ్లు, 15 కోపెక్‌లకు మించిన కస్టమ్స్ సుంకాలన్నిటినీ బంగారంలోనే చెల్లించవలసి ఉంటుందని ఆదేశించింది.@ అదే విధంగా ఆస్ట్రియా కూడా 1879లో నిశ్శుల్కంగావెండి నాణేల తయారు చేయడాన్ని రద్దుచేసింది.#

---

* Laughlin, pp. cit., p. 155

\+ యూనియన్‌లోని వివిధ సభ్యులకు సమావేశాల్లో నిర్ణయించిన కోటాలు:-

మిలియన్ ఫ్రాంకులలో

| | 1874 | 1875 | 1876 |
|---|---|---|---|
| ఫ్రాన్సు | 60 | 75 | 54 |
| బెల్జియం | 12 | 50 | 36 |
| ఇటలీ | 40 | 15 | 10 |
| స్విట్జర్లాండ్ | 8 | 10 | 7 |
| గ్రీస్ | ... | ... | ... |
| | 120 | 150 | 110 |

1874లో ఇటలీకి అదనంగా 20 మిలియన్ ఫ్రాంకులను కేటాయించడమైంది. Ibid., p. 155

++ 10 మిలియన్ల నాణాలను ముద్రించడానికి ఇటలీని అనుమతించడమైంది.

$ Ibid., p. 158

$$ Report of the Directors of the mint, Washington, 1893, p. 23.

\+ cf. P. Willis, "Monetary Reform in Russia". పొలిటికల్ ఎకానమీ జర్నల్, సం. V పు. 291

\# cf. Wieser, "Resumption of Specie payment in Austria - Hungary" పొలిటికల్ ఎకానమీ జర్నల్, సం.1, పుటలు 386-7.

అట్లాంటిక్‌కు ఆవలివైపు, యునైటెడ్ స్టేట్స్‌లో ముఖ్యమైన సంఘటన చోటు చేసుకొంది. 1870 సంవత్సరంలో, 1837 సంవత్సరం నుంచీ సవరించని టంకశాల శాసనాలను, సమగ్రమైన శాసనంగా ఏకీకరించాలని ఆ ప్రభుత్వం తీర్మానించింది. 1853 శాసన నిర్మాణం నాటి నుంచీ యునైటెడ్ స్టేట్స్ టంకశాలలు నిశ్శుల్కంగా ముద్రించే ఏకైక నాణెం, వెండి డాలర్ మాత్రమే. అయితే, 1873 నాటి ఏకీకృత టంకశాల శాసనంలో టంకశాల నుంచి జారీ చేయవలసిన నాణేల జాబితా నుంచి వెండి డాలర్‌ను తొలగించడం జరిగింది. వాస్తవానికి ఆ విధంగా, యునైటెడ్ స్టేట్స్‌లో నిశ్శుల్కంగా వెండి నాణేల ముద్రణను రద్దుచేయడం జరిగింది. § పూర్వం ముద్రించిన వెండి డాలర్లు పూర్తి చట్టబద్ధ ద్రవ్యంగా చెలామణీలో ఉంటాయి కానీ "యునైటెడ్ స్టేట్స్"కు చెందిన వెండి నాణేలు, ఏదయినా ఒక చెల్లింపులో అయిదు డాలర్లకు మించని ఏదయినా మొత్తానికి వాటి నామమాత్రపు విలువలో చట్టబద్ధ ద్రవ్యంగా ఉంటాయని ప్రకటించిన 1874 జూన్ శాసనం ద్వారా ఆ అధికారాన్ని రద్దు చేయడమైంది.

బంగారం, వెండి సాపేక్ష విలువల అస్తవ్యస్త పరిస్థితికి చెప్పుకోదగ్గ మరొక కారణం ఏమంటే, బంగారంతో పోలిస్తే వెండి ఉత్పత్తులలో గొప్ప పెరుగుదల ఏర్పడటమే.

## పట్టిక IX

### బంగారు, వెండి సాపేక్ష ఉత్పత్తి

(ఔన్సులు)

| కాలం | మొత్తం ఉత్పత్తి | | వార్షిక సగటు ఉత్పత్తి | | సగటు వార్షిక ఉత్పత్తికి సూచీ సంఖ్య | |
|---|---|---|---|---|---|---|
| | బంగారు | వెండి | బంగారు | వెండి | బంగారు | వెండి |
| 1493-1600 | 24,266,820 | 934,125,960 | 224,693 | 6,797,463 | 100 | 100 |
| 1601-1700 | 29,330,445 | 1,197,073,100 | 293,304 | 11,970,731 | 130.5 | 176.1 |
| 1701-1800 | 61,088,215 | 1,833,672,035 | 611,882 | 18,336,720 | 271.8 | 269.7 |
| 1801-1840 | 20,488,552 | 801,155,495 | 512,217 | 20,028,887 | 227.9 | 293.1 |
| 1841-1870 | 143,186,224 | 931,091,326 | 4,772,876 | 31,038,378 | 2,124.1 | 456.6 |
| 1871-1890 | 106,956,862 | 1,715,039,955 | 5,347,545 | 85,751,998 | 2,575.4 | 1261.5 |

§ ఈ చర్య కొత్త వివాదానికి లోనయింది. దీన్ని బుద్ధిపూర్వకంగా అనుసరించడం జరిగిందని స్వర్ణప్రమాణానికి అనుకూలంగా వాదించే వారన్నారు. రజత ప్రమాణాన్ని కోరేవారు "దుష్టచింతన, దుష్టమైన రహస్య ఒప్పందాలు కలయిక కారణంగా ఇదొక ప్రచ్ఛన్నచర్య అని వాదించారు. ఈ చట్టాన్ని అల్లుకొని కొన్న రహస్యాన్ని ఆచార్య Laughlin సుస్పష్టం చేశారు. 1853 శాసనానికి సంబంధించి కాంగ్రెస్‌లో జరిగిన చర్చలను ఉల్లేఖించడం ద్వారా, బంగారు, వెండి లోహాల వృద్ధి నిష్పత్తిని మార్చడానికి తిరస్కరించడం వల్ల దేశంలో స్వర్ణ ప్రమాణాన్ని నెలకొల్పుతున్నవనే విషయం కాంగ్రెసుకు తెలుసునని ఆయన వెల్లడించాడు. 1853 చట్టం పర్యవసానాలకు సంబంధించిన కేవలం న్యాయపరమైన పోటీను గ్రహించే 1873 చట్టం మీద అత్యధిక పరిశీలన వృధా అని ఆయన భావించాడు. ct. his History of Bimetallism, pp. 80 and 93-95.

ఆధునిక కాలాల్లో విలువయిన లోహాల ఉత్పత్తికి సంబంధించిన చరిత్ర, అమెరికా ఉపఖండం ఆవిష్కరణ సంవత్సరమయిన 1493 నుంచి ప్రారంభమైనది. 1493 నుంచి 1893 వరకుగల ఉత్పత్తి ఫలితాలను సమీక్షించిన మీదట, ఈ నాలుగువందల సంవత్సరాలలో మొదటి వంద సంవత్సరాలకాలంలో బంగారు, వెండిలోహాల ఉత్పత్తి, ఏనేమాదిరి వృద్ధిరేటులో పెరుగుతూ వచ్చినట్లు మనకు తెలుస్తుంది. వాటి ఉత్పత్తికి చెందిన ఆధునిక చరిత్రలో మొదటి శతాబ్దం (1493-1600)లో ఒక్కొదాని వార్షిక సగటు ఉత్పత్తి 100 అని భావిస్తే, ఆ తరువాత శతాబ్దం (1600-1700)లో బంగారు ఉత్పత్తి సూచీసంఖ్య 130కి వెండి ఉత్పత్తి సూచీ సంఖ్య 176కూ పెరగడం వరకు కనిపిస్తుంది. ఆ తరువాత శతాబ్దం (1700-1800)లో కూడా ఈ వృద్ధిరేటు ఇలాగే కొనసాగింది. ఈ కాలంలో ఈ రెండింటి సూచీసంఖ్య దాదాపు 270గా ఉంది. 1840 వరకూ ఏమంత మార్పులులేకుండా ఈ రేటు కొనసాగింది. అయితే 1840లో ఆయా సూచీసంఖ్యలు బంగారుకు 228గానూ వెండికి 293 గానూ ఉన్నాయి. ఇప్పటి నుంచీ, ఈ రెండు లోహాల సాపేక్ష ఉత్పత్తిలో సంపూర్ణమైన విప్లవం చోటు చేసుకొంది. ఆ తరువాత ముప్పై సంవత్సరాల (1841-70)లో బంగారు ఉత్పత్తి పూర్వమెన్నడూ లేనంతగా పెరిగిపోగా వెండి ఉత్పత్తి వెనకబడిపోయింది. వెండి ఉత్పత్తి సూచీ సంఖ్య కేవలం 450 వరకూ చేరుకోగా బంగారు ఉత్పత్తి సూచీ సంఖ్య 2,124 వరకూ పెరిగిపోయింది. ఈ విప్లవం తరువాత దీనికి ప్రతి విప్లవం చోటు చేసుకొంది. ఈ ప్రతి విప్లవం ఫలితంగా, 1870 సంవత్సరం అంతానికి ఉన్న పరిస్థితి దాదాపు తిరగబడింది. బంగారు ఉత్పత్తికి ఆకస్మికంగా అవరోధం ఏర్పడింది. 1840-70 మధ్యకాలంలో ఈ ఉత్పత్తి అపరిమితంగా పెరిగినప్పటికీ, 1870-73 మధ్యకాలంలో ఇది స్తబ్ధంగా ఉన్న వెండి ఉత్పత్తి, 1870-93 సంవత్సరాల మధ్య మూడు రెట్లు పెరిగింది. ఆ విధంగా, తరువాత కాలంలో దాని సగటు వార్షిక ఉత్పత్తికి చెందిన సూచీ సంఖ్య 1260 దగ్గర నిలిచింది.

ఈ అస్తవ్యస్త పరిస్థితికి బంగారుతో పోలిస్తే వెండి విలువలో పతనానికీ దారితీసిన కారణాలకు సంబంధించి తలెత్తిన వివాదంలో, ఈ రెండు కారణాలలో ఒకటి సరయిన కారణమని భావించే పార్టీలున్నాయి. వెండిని రద్దుచేయడం లేదా ద్రవ్య చెలామణిలోంచి తొలగించడం జరగకపోయి ఉన్నట్లయితే వెండి విలువ ఎప్పటికీ పడిపోయి ఉండేది కాదని ఒక వర్గం వాదించింది. ఈ పరిస్థితిని మరొక వర్గం తీవ్రంగా సవాలు చేసింది. మితిమీరిన వెండి సరఫరానే దాని విలువ పడిపోవడానికి ప్రధాన కారణమని ఈ వర్గం విశ్వసించింది. వెండికి సంబంధించి, బంగారు విలువలో పతనం ఏర్పడటానికి సాపేక్షంగా మితిమీరిన సరఫరానే తగిన కారణ మనేది ప్రస్తుత వాదమా? విన్నంతనే ఈ వివరణ కొంత నిజమనిపిస్తుంది. ఒక వస్తువు అధిక సరఫరాతో పాటు దాని విలువ విలోమంగా మారుతుందనేది రాజకీయ అర్థశాస్త్రానికి చెందిన ప్రాథమిక సిద్ధాంతాలలో ఒకటి. వెండి సరఫరా విపరీతంగా పెరిగిపోయినప్పుడు బంగారుతో పోలిస్తే దాని విలువ పడిపోవడం

కంటె సహజం మరేముంటుంది? కింద పేర్కొన్నవి ఈ వాదానికి ఆధారం ఏర్పరచిన సముచితమైన వాస్తవాలు.

## పట్టిక X

### బంగారు - వెండి*

### సాపేక్ష ఉత్పత్తి - సాపేక్ష విలువ

| కాలం | ఉత్పత్తి నిష్పత్తి (వెండికి బంగారు బరువు ద్వారా) 1 గ్రెయిన్ | వెండికి బంగారు విలువ నిష్పత్తి 1 గ్రెయిన్ | ఉత్పత్తి నిష్పత్తికి చెందిన సూచీ సంఖ్య | విలువ నిష్పత్తికి చెందిన సూచీ సంఖ్య | సాపేక్ష ఉత్పత్తి - సాపేక్ష విలువ మధ్య సహ సంబంధం | |
|---|---|---|---|---|---|---|
| | | | | | సాపేక్ష వెండి ఉత్పత్తి పతనం - వృద్ధి + | సాపేక్ష 1 వెండి విలువ పతనం - వృద్ధి + |
| 1681-1700 | 31.8 | 14.95 | 100 | 100 | .. | .. |
| 1701-1720 | 27.7 | 15.21 | 87 | 101.7 | -13 | -1.7 |
| 1721-1740 | 22.6 | 15.10 | 71 | 101 | -39 | -1.0 |
| 1741-1760 | 21.7 | 14.70 | 67 | 98.3 | -33 | +1.7 |
| 1761-1780 | 31.5 | 14.40 | 99 | 96.3 | -1 | +3.7 |
| 1781-1800 | 49.4 | 15.68 | 155.6 | 100.8 | +55.6 | -.8 |
| 1801-1810 | 50.3 | 15.67 | 158.0 | 104.8 | +58.0 | -4.8 |
| 1811-1820 | 47.2 | 15.68 | 148.0 | 104.9 | +48.0 | -4.9 |
| 1821-1830 | 32.4 | 15.82 | 101.9 | 105.8 | +1.9 | -5.8 |
| 1831-1840 | 29.4 | 15.77 | 92.4 | 105.4 | -7.6 | -5.4 |
| 1841-1850 | 14.2 | 15.81 | 44.6 | 105.8 | -55.4 | -5.8 |
| 1851-1855 | 4.4 | 15.45 | 13.8 | 103.3 | -86.2 | -3.3 |
| 1856-1860 | 4.5 | 15.28 | 14.0 | 102.2 | -86.0 | -2.2 |
| 1861-1865 | 5.9 | 15.42 | 18.55 | 103.1 | -81.5 | -3.1 |
| 1866-1870 | 6.9 | 15.52 | 21.7 | 103.8 | -78.3 | -3.8 |
| 1871-1875 | 11.3 | 16.10 | 35.5 | 107.6 | -64.5 | -7.6 |
| 1876-1880 | 13.2 | 17.79 | 41.5 | 119.0 | -58.5 | -19.0 |
| 1881-1886 | 17.3 | 18.81 | 54.4 | 125.8 | -45.6 | -25.8 |
| 1886-1890 | 19.9 | 20.98 | 62.6 | 140.3 | -37.4 | -40.3 |
| 1891-1895 | 20.0 | 26.75 | 62.9 | 178.9 | -37.1 | -78.9 |

* The table is based on figures of M.de Foville of the French Mint, as given by Mr. F.B. Forbes in the Bimetallist of July, 1897, pp. 125-28.



ఆ విధంగా కనబరిచిన వాస్తవాలు, రెండు నిష్కర్షలకు దారితీశాయి. ఒకటి: సాపేక్ష వెండి ఉత్పత్తిలో అపరిమితమైన పెరుగుదల ఉందనేది వాస్తవానికి నిరాధారమైన భావన మాత్రమే. దీనికి భిన్నంగా, సాపేక్ష ఉత్పత్తికి చెందిన అంకెలను పరిశీలిస్తే, పద్దెనిమిదో శతాబ్దం ప్రారంభం నుంచీ వెండి ఉత్పత్తి పెరగడానికి బదులుగా తరిగిపోతూ వస్తున్నదనే విషయం అవగతమవుతుంది. పందొమ్మిదో శతాబ్దం ప్రథమ పాదం మినహా పట్టికలో చూపించిన రెండు శతాబ్దాల్లోనూ బంగారుతో పోలిస్తే వెండి క్రమక్షీణ అనుపాతాన్ని చూపుతూ ఉంది. వాస్తవానికి, వెండి అనుపాతం పందొమ్మిదో శతాబ్దం ద్వితీయార్ధంలో ఉన్నంత తక్కువగా ఎప్పుడూ లేదు. 1873 తరువాత అది వృద్ధి చెందడం ప్రారంభించినప్పటికీ పద్దెనిమిదో శతాబ్దం ప్రారంభంలో అది అందుకొన్న పరిమాణంలో సగానికి కూడా చేరుకోలేదు. రెండు: బంగారు వలె వెండి విలువ, దాని సరఫరా ననుసరించి ఉండదు. సిద్ధాంతం ప్రకారం, వెండి ఉత్పత్తికి చెందిన సాపేక్ష పరిమాణం క్రమక్షీణ మవుతున్నది కాబట్టి దాని విలువ పెరుగుతూ ఉండాలి. మరో వైపు, ఇంతకు ముందు పట్టికలో చూపిన సాపేక్ష విలువల, సాపేక్ష ఉత్పత్తుల అంకెలను క్షుణ్ణంగా పరిశీలిస్తే, వాటి మధ్య సన్నిహిత సహసంబంధాన్ని చూపడానికి బదులుగా (చూడండి పటం3) ప్రతికూల సంబంధాన్ని చూపుతున్నట్లే తెలుస్తుంది. సరఫరా, విలువ అనేవి విలోమానుపాతంలో ఉండటానికి బదులుగా, దాని సరఫరా పడిపోయే కొద్దీ దాని విలువ కూడా పడిపోతున్నట్లు చూపింది. చారిత్రక వాస్తవాలిట్లా ఉండడం వల్ల, వెండి విలువ తగ్గిపోవడానికి ద్రవ్య చెలామణి లోంచి తొలగించడం కంటె మితిమీరిన సరఫరానే కారణమని వాదించే వారికి ఏమాత్రం మద్దతు లభించలేదని భావించడమైంది.

ఇట్లాంటి అల్పమైన అంశాలకు తోడు, 1873 సంవత్సరానికి ముందు, వెనుక గల ఇరవై సంవత్సరాలకు చెందిన సంఘటనల ప్రత్యేకత ద్వారా ఈ సమస్యను గణనీయంగా సంకుచితం చేయడమైంది. + 1848తో ప్రారంభమై, 1870లో ముగిసే కాలాన్ని 1870 తరువాత కాలంతో పోల్చిచూస్తే, ఈ రెండు కాలాలూ ఈ రెండు లోహాల సాపేక్ష విలువల విషయంలో పరస్పరం వ్యతిరేకమైనప్పటికీ వాటి సాపేక్ష సరఫరాలోని మార్పుల విషయంలో ఒకేమాదిరిగా ఉన్నాయనే ఆశ్చర్యకరమైన వాస్తవం వెల్లడవుతుందని పేర్కొనడమైంది. సాపేక్ష ఉత్పత్తి దిశలో 1870-1893 మధ్యకాలం, వెండి ప్రాధాన్యాన్ని వెల్లడిస్తుంది.

---

* ఈ దృష్టితో, ఆచార్య డబ్ల్యు. లెక్సిస్ లాంటి ప్రముఖ ఆర్థికవేత్త, అపరిమితమైన వెండి పెరుగుదల, బంగారంతో పోలిస్తే శాశ్వతంగా అధిక నిష్పత్తి ఏర్పాటును ప్రతికూలమనే కారణంతో ద్విలోహ ప్రమాణావాదాన్ని మానుకోడం కొంత ఆశ్చర్యకరమైన విషయం. Cf. his essay on "The Present Monetary Situation" in the Economic Studies of the American Economic Association, 1896, Vol. I, No. 4 pp. 273-277 విలువ రూపంలో వెండి ఉత్పత్తిని కొలిచే అలవాటును నిస్సందేహంగా ఈ నిరాధారమైన భావనే కారణం.

+ Cf. H.S. Foxwell, "Bimatallism: Its meaning and aims" in the (Oxford Economic Review (1893), Vol. III, p. 302

ండు విలువైన లోహాల సాపేక్ష సరఫరాలో మార్పులకు సంబంధించి 1848-1870 మధ్యకాలం, పైన పేర్కొన్న కాలానికి సరిగ్గా సమాంతరంగా ఉంటుంది. ఈ సందర్భంలో, బంగారం పరిమాణంలో మాత్రమే పెరుగుదల కనిపిస్తుంది. ప్రస్తుతం, రెండో కాలం (1870-93)లో రెండు లోహాల విలువ సంబంధాలను మితిమీరిన సరఫరా అదుపు చేస్తున్నట్లయితే, మొదటి కాలం (1848-70)లోని వాటి విలువ సంబంధాలకు సంబంధించి కూడా ఇది వాస్తవమై ఉండాలి కదా! అట్లాంటప్పుడు, రెండో కాలంలో చోటుచేసుకొన్న మాదిరిగా మొదటి కాలంలో ఈ రెండు లోహాల సాపేక్ష విలువలకు ఏర్పడ్డ వ్యాఘాతం ఏమిటి? మొదటి కాలంలో, రెండు లోహాల ఉత్పత్తి నిష్పత్తులలో ఏర్పడ్డ వ్యాఘాతం రెండో కాలంలో , ఏర్పడ్డ దానికంటే అత్యధికమని నొక్కి చెప్పడమైంది. వాస్తవానికి, తులనాత్మకంగా చెప్పాలంటే రెండో కాలంలోని వ్యాఘాతం అసలు చెప్పుకోదగ్గదే కాదు. అయితే మొదటి కాలంలో వాటి సాపేక్ష విలువ 18 15 1/2 నిష్పత్తిలో స్థిరంగా ఉండగా, రెండోకాలంలో ఇది 16.10-26.75 మధ్య పెచ్చుతూ తగ్గుతూ ఉంది. ఆ విధంగా, వెండి మితిమీరి సరఫరా కావడం వల్ల 1873 తరువాత దాని విలువ పడిపోయిందని వాదించేవారు, 1873 సంవత్సరానికి ముందు బంగారు పుష్కలంగా సరఫరా అయినప్పుడు దాని విలువ ఎందుకు పడిపోలేదనే ప్రశ్నను ఎదుర్కొన్నారు. అందువల్ల ఈ వివాదమంతా, ఈ రెండు పరిస్థితుల్లో వ్యత్యాసం ఏర్పడటానికి కారణమేమిటనే ప్రశ్న చుట్టూ కేంద్రీకృతమైంది. మొదటి కాలంలో బంగారు ఉత్పత్తిలో ఏర్పడ్డ అత్యధికమైన పెరుగుదల, వెండి విలువను 2 శాతం కంటె ఎక్కువగా పెంచకపోయినట్లయితే రెండో కాలంలో సాపేక్ష వెండి ఉత్పత్తిలో తులనాత్మకంగా అంత ప్రాముఖ్యం లేని పెరుగుదల వల్ల బంగారం ధరలో అపరిమితమైన పెరుగుదల ఎట్లా ఏర్పడుతుంది? ఒకదానితో లేకుండా మరొకదానిలో ఉన్న నియంత్రణ ప్రభావం ఏమిటి? వెండి విలువ తగ్గిపోవడానికి దాన్ని ద్రవ్య చెలామణిలోంచి రద్దుచేయడమే కారణమని భావించేవారు, ప్రతి విధానంలోనూ ఒకేమాదిరిగా ఉన్నప్పటికీ ఈ రెండు కాలాలూ ఒక మాధ్యమైన వివరణ విషయంలో భేదించాయి. నిర్ణీత స్వర్ణ పరిమాణంగా లేదా నిర్ణీత రజత పరిమాణంగా దేశ ప్రమాణ ద్రవ్యాన్ని నిర్వచించడం మొదటి దానిలో సాధారణంగా వాడుకలో ఉండటమనే వాస్తవమే వీటిని వేరుచేస్తున్నది. 1803 సంవత్సరానికి ముందు ఈ రెండు లోహాలకూ వివిధ దేశాల్లో విభిన్నంగా విలువ కట్టడం జరిగేది* కానీ ఆ సంవత్సరం నుంచీ ఈ రేటింగ్ 18 15 1/2గా మరింత ఏకరూపత సంతరించుకొంది. ఫలితంగా, ఆ కాలం మొత్తం మీద ద్రవ్యప్రమాణం, 1 గ్రెయిన్ బంగారుగా గానీ 15 1/2 గ్రెయిన్‌ల వెండిగా గా నీ ఉండేది. మరోవైపు మొదటికాలంలో ప్రధాన లక్షణంగా ఉన్న "ఆ"ను రెండోకాలంలో వెండిని ద్రవ్య చెలామణి లోంచి తొలగించే, లేదా రద్దు చేసే ఉత్తర్వుల (డిక్రీల) ద్వారా తొలగించడం జరిగింది. మరో విధంగా చెప్పాలంటే,

* ఈ నిష్పత్తుల కోసం చూడండి Appendix, Table B to A Colloquy on Currency, by H.H. Gibbs.

మొదటికాలంలో ద్విలోహ ప్రమాణం అమలులో ఉండేది. ఈ ప్రమాణం కింద, ఒక స్థిరమైన నిర్ణీత నిష్పత్తిలో రెండు లోహాలనూ పరస్పరం మార్చుకోదగినవిగా ఉపయోగించడం జరిగేది. రెండో కాలంలో, పరస్పర మార్పిడికి అవసరమైన స్థిర నిష్పత్తి ఉండటం లేదా లేకపోవడం అనేది, చెప్పుకోదగ్గ వైరుధ్యంతో రెండు కాలాల మధ్య పూర్తి వ్యత్యాసాన్ని, ఏర్పరిచేంత శక్తిమంతమైన ప్రభావంతో ఉందా? మొత్తం వ్యత్యాసం, ద్విలోహ ప్రమాణవాదుల అభిప్రాయంలోనే ఉందని వెల్లడించిన అంశమిదే. మొదటి కాలంలో వాడుకలో ఉన్న ద్రవ్యవ్యవస్థ వల్ల బంగారు, వెండి ప్రత్యామ్నాయాలుగా పనిచేశాయి. అంతేకాకుండా, "రెండు విభిన్నశక్తులకు చెందిన ఒకే వస్తువు"గా కూడా వీటిని పరిగణించడం జరిగింది. ప్రత్యామ్నాయం లేని వస్తువు విషయంలో లాగా వీటి సరఫరా పరిస్థితులు కూడా వీటి మార్పిడి నిష్పత్తి మీద ప్రభావం చూపలేదు. ప్రత్యామ్నాయాలున్న వస్తువుల విషయాలు, ఒక వస్తువుకు చెందిన సాపేక్ష కొరత వల్ల వాటి మార్పిడి నిష్పత్తి ద్వారా నిర్వచించిన దానికంటె భిన్నమైన విలువ దానికి చేకూరదు. ఎందుకంటే ప్రత్యామ్నాయ స్వాతంత్ర్యం వల్ల ఈ కొరతను మరొక దాని సమృద్ధి ద్వారా పూరించవచ్చు. మరో విధంగా చెప్పాలంటే, ఒక వస్తువుకు చెందిన సాపేక్ష సమృద్ధివల్ల మరొక వస్తువురూపంలోని మార్పిడి నిష్పత్తి కంటె తక్కువ స్థాయికి ఆ వస్తువు విలువ తగ్గిపోదు. ఎందుకంటే ఆ వస్తువు సమృద్ధి మరొక వస్తువు కొరత కారణంగా ఏర్పడ్డ ఖాళీని భర్తీ చేస్తుంది. స్థిరమైన ప్రత్యామ్నాయ నిష్పత్తితో అవి కొనసాగేంతవరకూ డిమాండ్‌లో లేదా సరఫరాలో తలెత్తే సమస్య ఏదీ వాటి నిష్పత్తిని భంగపరచలేదు. ఒకే వస్తువుగా రెండు ఉన్నప్పుడు వాణిజ్యావసరాలకు భిన్నమైన డిమాండ్‌లోగానీ సరఫరాలో గానీ చోటు చేసుకొనే మార్పు లేమయినా, వాటిలో ఒకటి మాత్రమే ద్రవ్య మాధ్యంగా ఉన్నప్పటికీ ధరల స్థాయిని ఖచ్చితంగా వ్యక్తం చేస్తాయి. కానీ వాటి మార్పిడి నిష్పత్తి మాత్రం ఏ సందర్భంలో అయినా యథాతథంగా ఉంటుంది.

దీనికి మద్దతుగా జెవోన్స్ (Jevons) ప్రమాణాన్ని ఉదహరించడమైంది. జెవోన్స్ కింది విధంగా పేర్కొన్నాడు* :-

"విభిన్న వస్తువులు ఆ విధంగా ఒకే రకమైన ప్రయోజనాలకు అనువర్తనీయమైనప్పుడు వాటి డిమాండు, మారకపు పరిస్థితులు స్వతంత్రంగా ఉండవు. వాటి పరస్పర మారకపు నిష్పత్తిని వాటి ప్రయోజనాల నిష్పత్తిద్వారా సన్నిహితంగా నిర్వచించడం జరుగుతోంది కాబట్టి వాటి పరస్పర మారకపు నిష్పత్తి అంతగా మారదు. ప్రజలు ఏమంత పట్టింపు లేకుండా తింటారు కాబట్టి బీఫ్, మటన్‌ల మధ్యతేడా కొద్దిగానే ఉంటుంది. అయితే సగటున మటన్ టోకుధర 889 నిష్పత్తిలో బీఫ్ కంటె ఎక్కువగా ఉంటుంది. అందువల్ల, ప్రజలు సాధారణంగా బీఫ్ కంటె మటన్ పట్లనే ఈ అనుపాతంలో ఆదరం చూపుతున్నారనీ లేకపోతే వారు విలువయిన మటన్‌ను కొనేవారు కాదనీ మనం నిర్ణయించుకోవచ్చు...

* Theory of political Economy, 4th ed/, 1911, pp. 134-36

ప్రయోజన సమానీకరణం ఉండేంతవరకూ మటన్‌కూ బీఫ్‌కూ మధ్యగల మారకపు నిష్పత్తి 889నుంచి మారదు. బీఫ్ సరఫరా పడిపోయినట్లయితే ప్రజలు దానికి అధిక ధర చెల్లించరు. కానీ మటన్ ఎక్కువగా తింటారు, మటన్ సరఫరా పడిపోతే వారు బీఫ్ ఎక్కువగా తింటారు. వాస్తవానికి, 18 కారట్ల బంగారునూ 20 కారట్ల బంగారునూ రెండు వస్తువులుగా కాకుండా ఒకదాని 20 భాగాలు, మరొకదాని 18 భాగాలతో సమానమైన ఒకే వస్తువుగా పరిగణించినట్లే బీఫ్‌నూ మటన్‌నూ రెండు భిన్నమైన బలాలున్న వస్తువుగా పరిగణిస్తాం.

"ఈ సూత్రం ఆధారంగా, కైర్నెస్ (Cairnes) అభిప్రాయాలతో సామరస్యంగా, పదెనిదో శతాబ్దం ప్రారంభం నుంచి ఇటీవలి సంవత్సరాల వరకూ 1815 నుంచి ఎప్పుడూ భిన్నంకాని బంగారు, వెండి మారకపు నిష్పత్తి శాశ్వతత్వాన్ని మనం వివరించాలి. ఈ నిష్పత్తి స్థిరత్వం పూర్తిగా ఉత్పత్తి మొత్తం లేదా వ్యయం మీదనే ఆధారపడదనే విషయం, వెండికి సంబంధించి బంగారు ధరను దాదాపు ఎప్పుడూ 4 2/3 శాతం కంటె పెంచని, శాశ్వత ప్రభావాన్ని 1 1/2 శాతం కంటె మించి పెంచడంలో విఫలమైన, ఆస్ట్రేలియా, కాలిఫోర్నియా బంగారు ఆవిష్కరణలు చూపిన అత్యల్ప ప్రభావం వల్ల రుజువైంది. ఈ సాపేక్ష విలువల స్థిరత్వానికి, బంగారు, వెండిలోహాలను కచ్చితంగా ఒకే రకమైన ప్రయోజనాలకు వినియోగించడమనేది పాక్షికంగా కారణం కావచ్చు. కానీ వెండి కంటె దాదాపు 15 లేదా 15 1/2 రెట్లు బంగారం ఎక్కువ విలువయింది కానట్లయితే, దాని శ్రేష్ఠమైన ప్రకాశాన్ని అంతగా అభిమానించే వారు కాకపోవచ్చు. అయితే, ఫ్రాన్సుతోపాటు మరికొన్ని ఖండాంతర దేశాల్లో 1 8 15 1/2 స్థిర నిష్పత్తిలో బహుశా ఈ అంశానికి మరింత ఎక్కువ వివరణ కనిపిస్తుంది, XI సంవత్సరపు ఫ్రెంచి కరెన్సీ శాసనం ఒక కృత్రిమ* సమీకరణాన్ని రూపొందించింది.

* ఈ ద్విలోహ ప్రమాణవ్యవస్థకు చెందిన కృత్రిమత్వాన్ని దురదృష్టవశాత్తు కొంతమంది ప్రజలను పాగమంచుతో కప్పేసింది. ఇతరులపట్ల ద్రవ్యంగా వాడే రెండు వస్తువుల ధరలనిర్ణయం, శాసనం నిర్ణయించిన నిష్పత్తిలోబడి ఉండే మరో రెండువస్తువుల ధరలనిర్ణయం నుంచి ఎందుకు అంత భిన్నంగా ఉంటుందో కొంతమంది అర్థంచేసుకోరు. మరికొందరు, వెండి, బంగారాల ప్రత్యామ్నాయాల ఉంటున్నట్లయితే ఇతర ప్రత్యామ్నాయాల జంటలు చట్టబద్ధనిష్పత్తి లేకుండా కేవలం వాటి ప్రయోజన నిష్పత్తి ప్రాతిపదిక మీదనే వెలామణి అవుతుండగా వెండి, బంగారాలకు చట్టబద్ధ నిష్పత్తి ఎందుకు అని కలవరపడుతున్నారు. ఈ అభ్యంతరులను ఆచార్య ఫిషర్ స్పష్టంగా వివరించారు:

".....రెండు ద్రవ్యరూపాల, ప్రత్యామ్నాయాలుగాఉన్న యాదృచ్ఛిక వస్తువుల జంటకంటె భిన్నంగా ఉంటాయి. సరయిన రెండు ప్రత్యామ్నాయాలను వినియోగదారుడు ఒకే వస్తువుగా పరిగణిస్తాడు. ఆవిధంగా రెండు వస్తువులను ఒకటిగా చేర్చడమనేది డిమాండ్ పరిస్థితుల సంఖ్యను తగ్గిస్తుంది. అయితే, లుప్తమైన పరిస్థితులను స్థిరమైన ప్రత్యామ్నాయ నిష్పత్తిద్వారా సరఫరా చేయడం జరుగుతుంది కాబట్టి సమస్యకు అనిర్ణీతత్వాన్ని జోడించదు. ఆవిధంగా, పది పౌండ్ల చెరుకు చక్కెర, పదకొండు పౌండ్ల బీట్‌రూట్ చక్కెర తీర్చే ప్రయోజనాన్ని తీర్చగలిగినట్లయితే వాటి స్థిర ప్రత్యామ్నాయనిష్పత్తి 10:11 గా ఉంటుంది. ఈ సందర్భాల్లో స్థిరనిష్పత్తి అనేది సమష్టి అవసరాన్నితీర్చే ఆ రెండు వస్తువుల సాపేక్ష సామర్థ్యాలమీద ఆధారపడి ఉంటుంది. అంతేకాకుండా వాటిధరలకు ప్రథమరాశి (antecedent) అవుతుంది. ప్రకృతే (nature) ప్రత్యామ్నాయ నిష్పత్తిని నిర్ణయిస్తుంది. ఫలితంగా ధరలనిష్పత్తి నిర్ణయమవుతుంది.

"ఏక ద్రవ్య విషయంలో, స్థిరమైన ప్రత్యామ్నాయ నిష్పత్తి ఉండదు. ఇక్కడ మనం సాపేక్ష మధుర

బంగారు ప్రయోజనం = 15 1/2 x వెండి ప్రయోజనం.

అంతేకాకుండా ఏదో ఒక కారణం లేకుండా వోలోవ్ స్కీతో బాటు ఇతర ఫ్రెంచి ఆర్థికవేత్తలు, వెండి బంగారాలలోని అస్తవ్యస్త పరిస్థితిని నివారించడంలో ఈ పునఃస్థాపన సూత్రానికి ముఖ్యమైన ప్రభావాన్ని ఆపాదించక పోయి ఉండవచ్చు."

అయితే 1893 సంవత్సరానికి ముందు, ద్విలోహప్రమాణ శాసనానికి చెందిన పరిపూరకచర్య కారణంగా ఈ నిష్పత్తిని కాపాడటం జరిగిందని అంగీకరిస్తే, 1873 తరవాత, ఈ శాసనాన్ని రద్దుచేసినట్లయితే ఈ నిష్పత్తిని నిర్వహించడం జరుగుతుందని చెప్పగలమా? ద్విలోహ ప్రమాణవాదులు చేసినట్లుగా రాజీలేని నిర్ణయం చేయాలంటే అన్ని పరిస్థితుల్లోనూ ద్విలోహప్రమాణం పనిచేస్తుందని భావించాలి. వాస్తవానికి, కొన్ని పరిస్థితుల్లో ఇది నిర్వహణయోగ్యమైనప్పటికీ మరికొన్ని ఇతర పరిస్థితుల్లో ఇది నిర్వహణయోగ్యం కాదు. ఈ పరిస్థితులను ఆచార్య ఫిషర్ (Fisher)* చక్కగా వివరించారు. ద్విలోహ

---

శక్తి (exteetening) తోగానీ సాపేక్ష పోషక శక్తితోగానీ కోరికలను తీర్చే మరేదైనా సామర్థ్యంతో గానీ వ్యవహరించడంలేదు - లోహాలలో సహజసిద్ధమైన సామర్థ్యం ఉండదు. వాటి ధరలు వేరువేరుగా ఉంటాయి. మనం సాపేక్ష కొనుగోలుశక్తిని మాత్రమే పరిశీలించాలి. స్వయంగా లోహాల్లో కాకుండా, లోహం కొనే వస్తువుల ప్రయోజనాన్ని మరల లెక్కగడతాం. ఆయా వస్తువుల ప్రయోజనాలను చక్కెర (sugars)కు ఆపాదిస్తాం. .... వాటిధరలను మనం తెలుసుకొనేముందు, మనం స్వయంగా వాటిని ఏ నిష్పత్తిలో ధరకడుతున్నామో తెలుసుకొనేముందు వెండి, బంగారాల సాపేక్ష చెలామణీ విలువను గురించి మనం విచారించాలి. మనకు ప్రత్యామ్నాయ నిష్పత్తే యాదృచ్ఛికంగా ధర నిష్పత్తి అవుతుంది. రెండు ద్రవ్యరూపాల సందర్భం విలక్షణమైనది. అని ప్రత్యామ్నాయాలేకానీ సహజమైన ప్రత్యామ్నాయనిష్పత్తి ఉండదు. వినియోగదారుల అభీష్టాలమీద ఆధారపడి ఉంటాయి.

"ముందు పేర్కొన్న పరిశీలనతను..... స్థిర చట్టబద్ధ నిష్పత్తిని కేవలం అప్పటికే నిర్ణయించిన సరఫరా. దీమాండు వ్యవస్థమీద విధించిన నిష్పత్తిగా భావించేవారు అట్లాంటి నిష్పత్తివైఫల్యాన్ని శాసిస్తూఉందని రుజువు చేయడానికి ప్రయత్నించేందుకూ విస్మరించారు..... సామ్యం..... అసాధ్యమైంది.....వెండి, బంగారాలు..... రెండు ద్రవ్యరూపాలలో వినియోగదారుల సహజ ప్రత్యామ్నాయ నిష్పత్తి ఉండదు కాబట్టి రెండు ప్రత్యామ్నాయాలకు సైతం పూర్తిగా సదృశమైనవిరావు. అందువల్ల కృత్రిమనిష్పత్తికి అవకాశంలేనట్లు తోస్తుంది....." - Purchasing Power of Money, 1911, pp. 376-77.

* Elementary Principles of Economics, 1912, pp. 228-29. ఆచార్య ఫిషర్ సమకూర్చిన ఉదాహరణల్లో, ఆయన ద్విలోహప్రమాణ విజయంగానీ వైఫల్యంగానీ చెలామణీలో రెండులోహాలను నిర్వహించడం జరుగుతూ ఉందా లేదా అనే విషయాన్నిబట్టి ఊగిసలాడుతూ ఉంటుందని చూపడానికి ప్రయత్నించినట్లు తోస్తుంది. ఎందుకంటె, ద్విలోహప్రమాణం వైఫల్యాన్ని చూపడానికి ఆయన సమకూర్చినపటంలో- చిత్రం. 14 (బి) - ఆయన ఫిల్ము, బంగారును పూర్తిగా చెలామణీలోంచి తొలగించవలసిందిగా చూపుతుంది. ద్విలోహప్రమాణ విజయాన్ని చూపడానికి ఆయన సమకూర్చినపటం - చిత్రం 15 (బి) - లో ఆయన ఫిల్మ్ f. బంగారును పాక్షికంగా మాత్రమే తొలగించవలసి ఉంటుందని చూపుతుంది. అయితే మూడో అవకాశం అంటే రెండులోహాల్లో ఒకటి పూర్తిగా చెలామణీలో లేకుండాపోయినప్పటికీ ద్విలోహప్రమాణం విజయవంతమయ్యే అవకాశం ఉండకూడదని భావించడానికి కారణం లేనట్లుతోస్తుంది. ద్విలోహ ప్రమాణం విజయవంతం కావడానికి రెండులోహాలూ చెలామణీలో ఉండవలసి పనిలేదూ దీని విజయం, రెండు బులియన్ సాపేక్ష విలువలనూ రెండునాణేలమధ్య చట్టబద్ధంగా ఏర్పరచిన విలువలతో పునరుద్ధరించే విషయంలో పరిపూరకచర్య సాధించే విజయంమీద ఆధారపడిఉంటూంది. దాన్ని సాధించడంలో ఇది విజయవంతమైతే, పరిపూరకచర్య పూర్తిగా ఒకలోహాన్ని చెలామణీలోంచి వెళ్లగొట్టినప్పటికీ నిష్పత్తిని పరిరక్షించడం జరుగుతుంది.

ప్రమాణంలో బంగారు, వెండి బులియన్ మధ్యఉండే మార్కెట్ నిష్పత్తి, స్వేచ్ఛగా ముద్రితమై, అపరిమితమైన చట్టబద్ధ అధికారాన్ని పొందుతున్న బంగారు, వెండి నాణేల మధ్య ఉండే చట్టబద్దనిష్పత్తి మాదిరిగానే ఉంటుందా అనేది సమస్య. ప్రస్తుతం, వెండి బులియన్ సరఫరా సాపేక్షంగా బంగారు బులియన్ సరఫరాతో సమానంగా పెరిగినట్లయితే, టంకశాల, మార్కెట్ నిష్పత్తిలో భేదం ఏర్పడుతుందనేది స్పష్టం. ద్విలోహ ప్రమాణ సూత్రానికి చెందిన పరిపూర్ణచర్య ఈ సమతౌల్యాన్ని పునరుద్ధరిస్తుందా? దీన్ని పునరుద్ధరించడంలో అది విజయవంతం కావచ్చు, కాకపోవచ్చు. వెండి బులియన్ సరఫరాలో పెరుగుదల, బంగారు బులియన్ సరఫరాలో తరుగుదలలు, కరెన్సీలోకి వెండి వచ్చి పడ్డంవల్ల వెండిలో ఏర్పడే తరుగుదలతోపాటు కరెన్సీ నుంచి బంగారం బయటికి వెళ్ళిపోవడం వల్ల బంగారులో ఏర్పడే పెరుగుదల ఏర్పడితే బులియన్‌గా వాటి పాతస్థాయిలకు పునరుద్ధరించగలిగి ఉన్నట్లయితే ద్విలోహప్రమాణం విజయవంతమవుతుంది. మరోవిధంగా చెప్పాలంటే రెండు బులియన్‌ల మార్కెట్ నిష్పత్తి, టంకశాల నిష్పత్తిస్థాయికి తిరిగి చేరుకొంటుంది. అయితే వెండి బులియన్ సరఫరాలో పెరుగుదల, బంగారు బులియన్ సరఫరాలో తగ్గుదల, కరెన్సీలోంచి వెండి బులియన్ బయటకి వెళ్లిపోవడమనేది వెండి బులియన్ స్థాయిని పాతస్థాయికి తగ్గిస్తూ కరెన్సీనుంచి బంగారు బులియన్ బయట వెళ్ళి పోవడమనేది బంగారు బులియన్ స్థాయిని పాతస్థాయికి పెంచడానికి తగినంతగా లేనట్లయితే లేదా కరెన్సీ నుంచి బంగారం వెళ్లిపోవడంవల్ల బంగారు బులియన్ స్థాయి పాతస్థాయికి పెరిగినా కరెన్సీలోకి వెండి ప్రవేశించడంవల్ల వెండి బులియన్ స్థాయి దాని పాతస్థాయికి తగ్గిపోకపోనట్లయితే ద్విలోహ ప్రమాణం విఫలం కాకతప్పదు. మరోవిధంగా చెప్పాలంటే రెండు బులియన్‌ల మార్కెట్ నిష్పత్తి, వాటి నాణేల మధ్య చట్టబద్ధంగా ఏర్పరచిన టంకశాల నిష్పత్తి నుంచి భిన్నంగానే ఉంటాయి.

ఈ రెండు అవకాశాలతో, 1873 తరవాత తలెత్తుతున్న పరిస్థితులు తగ్గిపోతాయా? ఎవరూ ఖచ్చితంగా ఏమీ చెప్పలేని సమస్య ఇది. ముందుముందు ద్విలోహ ప్రమాణ విజయాన్ని అంగీకరించిన జెవోన్స్ (Jevons) సైతం, తరువాత కాలంలో దాని విజయం పట్ల అంత ఆశావాదిగా ఉండలేక పోయాడు. ఆయనీ విధంగా భావించాడు.*

"ద్విలోహ ప్రమాణానికి సంబంధించిన సమస్య, సంక్లిష్టమైన, సులభతరమైన సమాధానానికి లొంగే సమస్యకాదు. తప్పనిసరిగా ఇదొక మధ్యస్థసమస్య. ఇందులో వివిధ పరిమాణాలూ అనేక స్థిర పరిమాణాలూ ఉంటాయి. స్థిర పరిమాణాలను తప్పుగా తెలుసుకోవడంగానీ చాలా సందర్భాల్లో మొత్తంమీద తెలియకపోవడం గానీ జరుగుతూ ఉంటుంది....."

అయినప్పటికీ, ద్విలోహ ప్రమాణవ్యవస్థలో టంకశాల నిష్పత్తికీ మార్కెట్ నిష్పత్తికీ మధ్య ఉండే తేడా, ద్విలోహ ప్రమాణవ్యవస్థ లేని చోటు ఉండేతేడా కంటె తక్కువగా

* Investigation, etc (ed. Foxwell), pp. 317

ఉంటుందనడం స్పష్టం. టంకశాల నిష్పత్తి నుంచి మార్కెట్ నిష్పత్తి భిన్నమైనప్పుడల్లా ద్విలోహ ప్రమాణ చట్టంకింద ఉన్న పరిపూరకచర్య, సమతౌల్యాన్ని పునరుద్ధరించడానికి ప్రయత్నిస్తుంది. ఈ సమతౌల్యాన్ని పునరుద్ధరించడంలో అది విఫలమైనప్పుడు సైతం, ఈ రెండు నిష్పత్తుల మధ్య ఏర్పడ్డ అఖాతాన్ని పూడ్చడంలో అది సఫలమవుతుంది. ఈ విషయం ఇట్లా ఉండగా, 1873 సంవత్సరం తరువాత వెండిని ద్రవ్య చెలామణిలోంచి రద్దు చేయక పోయినట్లయితే, వెండి బంగారాల మధ్య నిష్పత్తి బహుశా పూర్వకాలానికి చెందిన ద్రవ్యపరమైన అస్తవ్యస్త పరిస్థితులలో ఉన్నట్లుగా పరిరక్షించండం జరిగేదని వాదించడం సురక్షితం ఏమైనప్పటికీ, ఈ రెండు లోహాల మధ్య ఉండే మార్కెట్ నిష్పత్తి, అది వాస్తవంగా భేదించిన స్థాయిలో టంకశాల నిష్పత్తి నుంచి భిన్నమయ్యేది కాదనేది మాత్రం స్పష్టం*

అందువల్ల, పూర్వమెన్నడూ లేని సమస్యను సృష్టించడానికి అది వాస్తవానికి తోడ్పడక పోయినప్పటికీ విషమ పరిస్థితిని మరింత దిగజార్చడానికి ఇది తప్పకుండా తోడ్పడిందని పేర్కొనడం డెబ్రైలలోని ద్రవ్యశాసన నిర్మాణం మీద చేసిన బాధాకరమైన వ్యాఖ్యానం. 1870 సంవత్సరానికి ముందు అన్ని దేశాల్లోనూ సర్వసాధారణమైన కరెన్సీలేదు. భారత దేశంతో పాటు పశ్చిమ యూరోప్ దేశాలు ప్రత్యేకంగా రజతప్రాతిపదిక గలవిగా ఉండేవి. ఇంగ్లాండు, పోర్చుగల్ లాంటి ఇతరదేశాల ప్రత్యేకంగా స్వర్ణప్రాతిపదిక గలవిగా ఉండేవి. అయినప్పటికీ ఈ దేశాల్లో ఏవీ తమ పరస్పర లావాదేవీల్లో సమిష్టి విలువ ప్రమాణం లోపించిందని భావించలేదు. ఫ్రాన్సు, లాటిన్ యూనియన్‌లలో స్థిర నిష్పత్తి వ్యవస్థ ఉన్నంతకాలమూ వాస్తవానికి ఈ సమస్య ఉత్పన్నం కాలేదు. ఎందుకంటే ఈ వ్యవస్థలో రెండు లోహాలూ ఒకటిగానే ప్రవర్తించాయి. తద్వారా అన్ని దేశాలూ తమ ప్రమాణ ద్రవ్యంగా ఒకే లోహాన్ని ఉపయోగించకపోయినప్పటికీ సమిష్టి ప్రమాణాన్ని సమకూర్చడం జరిగింది అందువల్ల ఏదో ఒక నిర్ణీతనిష్పత్తిలో లోహాన్ని వాడిన ఏదో ఒక దేశం ఉన్నంతకాలం, అవి ఏ లోహాన్ని వాడాయనే విషయం చాలా దేశాలకు సంబంధించి తులనాత్మకంగా ఉదాసీనమైన విషయంగా ఉండేది. ఈ స్థిరనిష్పత్తి దెబ్బతినడంతో తులనాత్మక ఉదాసీనత అనేది తీవ్రమైన విషయంగా రూపొందింది. సమిష్టి కరెన్సీ లేకుండా పూర్వం, సమిష్టి అంతర్జాతీయ ప్రమాణానికి చెందిన ప్రయోజనాలను అనుభవించిన ప్రతి దేశమూ సమిష్టి ప్రమాణం సమకూర్చడానికి తన కరెన్సీని త్యాగంచేయడమా లేదా తన కరెన్సీని అంటిపెట్టుకుని ఉండే సమిష్టి ప్రమాణ ప్రయోజనాలను వదులుకోవడమా అనే విషయాల్లో దేన్నో ఒకదాన్ని ఎంపిక చేసికోవలసిన సంక్షోభాన్ని ఎదుర్కొంది. తుదకు సమిష్టి ప్రమాణానికి దారితీసిన ఈ ఆవశ్యకతలు అనుకున్న రీతిలోనే సిద్ధించాయి. అయితే, అంతకు ముందు ప్రజలకు కలిగిన హానికంటె, అంతకు ముందున్న అత్యధిక భారాలకంటె ఇవి ఒక గొప్పహాని అనేది ..... వాస్తవం. □□

* Fisher, purchasing, poker of money, 1911, pp. 134-35.

# అధ్యాయం III

# రజత ప్రమాణం - దాని అస్థిరతవల్ల ఏర్పడిన దుష్పరిణామాలు.

ఈ మారకపు సామాన్య విభేదానికి సంబంధించిన ఆర్థిక పర్యవసానాలు విస్తార స్వభావంగలవిగా రూపొందాయి. ఇది వాణిజ్య ప్రపంచాన్ని రెండు సునిశిత వర్గాలుగా విభజించింది. ఈ రెండు వర్గాల్లో ఒకటి బంగారాన్ని ప్రమాణ ద్రవ్యంగా ఉపయోగించేదైతే మరొకటి వెండిని ఉపయోగించేది. 1873 సంవత్సరానికి పూర్వంలో లాగా నిర్దిష్ట మొత్తం బంగారుకు ఎల్లప్పుడూ సమానమైన నిర్దిష్ట మొత్తం వెండి ఉన్నప్పుడే, ఒక దేశం స్వర్ణ ప్రమాణాన్ని అనుసరిస్తూ ఉందా, రజిత ప్రమాణాన్ని అనుసరిస్తూ ఉందా అనే విషయానికి అంతర్జాతీయ లావాదేవీలతో అంత ప్రాధాన్యం ఉండేది కాదు. ఈ రెండు కరెన్సీలలో తన బాధ్యతలను నిర్ణయించుకొని, పరిష్కరించుకోవడానికి ఏ కరెన్సీని ఉపయోగించినా అంత లేదా ఉండేది కాదు. అయితే, స్థిరసామ్యంలో ఏర్పడ్డ అస్తవ్యస్త పరిస్థితి కారణంగా, సంవత్సర సంవత్సరానికీ లేదా నెలనెలకూ ఎంత వెండి ఎంత బంగారంతో సమానమవుతుందనే విషయాన్ని నిర్ణయించడం సాధ్యం కానప్పుడు, ధన సంబంధమైన మారకానికి ఆయువు పట్టయిన ఈ విలువ ఖచ్చితత్వం, అనిశ్చిత పరిస్థితులకు అవకాశం కల్పించింది. అయితే అన్నిదేశాలూ ఈ హైరానాల నుంచి ఒకే స్థాయిలో ఒకే పరిమాణంలో ఇరుక్కోలేదు. కానీ అంతర్జాతీయ వాణిజ్యంలో భాగం పంచుకొంటున్న ఏ దేశానికయినా ఇందులో ఇరుక్కోకుండా తప్పించుకోవడం అసాధ్యమైంది. వేరే దేశంకంటె కూడా భారతదేశం విషయంలో ఇది అక్షరాలా నిజం. ఇది, స్వర్ణప్రమాణ దేశానికి సన్నిహితంగా కట్టుబడిన రజత ప్రమాణ దేశం. ఆ విధంగా ఈ దేశ ఆర్థిక, విత్త జీవనం, రూపాయి-స్టెర్లింగ్ మారకాన్ని శాసించే వెండి, బంగారాల సాపేక్ష విలువల మీద పనిచేసే అంధశక్తుల కనికరం మీద ఆధారపడి ఉండేది.

పతనం వల్ల బంగారు చెల్లింపుల చేయవలసిన బాధ్యతగల దేశాల భారం విపరీతంగా పెరిగిపోయింది. అట్లాంటి దేశాల్లో అత్యధిక భారానికి లోనయిన దేశం భారతదేశం. ఈ దేశ రాజకీయ స్వరూపానికి చెందిన ఆవశ్యకతల కారణంగా,1. రుణం మీద, గారంటీ ఇచ్చిన రైల్వే కంపెనీల స్టాక్ మీద వడ్డీ, 2. భారత దేశంలో నిర్వహించే యూరోపియన్ దళాలకు చెందిన ఖర్చులు, 3. ఇంగ్లాండులో చెల్లించవలసిన పింఛనులూ నాన్ - ఎఫెక్టివ్ భత్యాలూ, 4. స్వదేశీ (home) పాలనావ్యయం*, 5. భారతదేశంలో ఉపయోగంలేదా

---

* 1920 సంస్కరణల చట్టం నుంచి "రాజకీయ" మైన ఈ వ్యయభాగాన్ని బ్రిటిష్ ఎస్టిమేట్లలో ఉంచడం జరిగింది.

వినియోగం కోసం కొనుగోలు చేసిన స్టోర్స్ వంటి వాటిని తీర్చడానికి ఈ దేశం ఇంగ్లాండుకు కొన్ని చెల్లింపులు చేయవలసివచ్చింది. ఈ చెల్లింపులను స్వర్ణప్రమాణ దేశమైన ఇంగ్లాండుకు తప్పనిసరిగా బంగారంలోనే చేయాల్సి ఉండేది. అయితే ఈ చెల్లింపులను చేయవలసిన భారత ప్రభుత్వ ఆదాయాలు, దేశంలోని ఏకైక చట్టబద్ధద్రవ్యమైన వెండి రూపంలో ఉండేవి. బంగారు చెల్లింపులు నిర్ణీత పరిమాణాల్లో ఉన్నప్పటికీ వెండికి సంబంధించి బంగారు విలువలో ఏర్పడ్డ పతనంతో సమానంగా చెల్లింపుల భారంకూడా పెరుగుతుంది. అయితే బంగారు చెల్లింపులు ఒక నిర్ణీత పరిమాణంలో ఉండేవికావు. అవి నిరంతరం పెరుగుతూ ఉండేవి. ఆవిధంగా చెల్లింపుల పరిమాణంలో పెరుగుదల మాధ్యం సంకోచం చెందడంవల్ల అంటే చెల్లింపులు చేయవలసిన బంగారు పెరుగుదల అనే రెండు కారణాలవల్ల బంగారం చెల్లింపుల రూపాయి వ్యయం పెరిగి పోయింది. ఈ రెట్టింపు పన్ను భారతదేశ ఆదాయాలను ఎంతగా దెబ్బతీసిందో పట్టిక XI లోని అంకెలు సవివరంగా రుజువు చేస్తాయి.

## పట్టిక XI

### బంగారు చెల్లింపు రూపాయి వ్యయంలో పెరుగుదల†

| ఆర్థిక సంవత్సరం | సంవత్సరానికి సగటు మారకపు రేటు | 1874-75 స్టెర్లింగ్ చెల్లింపులకు అవసరమైన దాని కంటె మించిన ఈ సంబంధపు నికర స్టెర్లింగ్ చెల్లింపుల కోసం సమకూర్చుకోవలసిన రూపాయిలు | ఈ అధిక మొత్తానికి కారణం | |
|---|---|---|---|---|
| | | | 1 | 2 |
| | | | 1874-75 సంబంధంలోని మారకపు రేటు కంటె మించిన మారకపు రేటులో పతనం | 1874-75 సంబంధపు చెల్లింపుల కంటె బంగారపు చెల్లింపులలో పెరుగుదల |
| | s. d. | రూ. | రూ. | రూ. |
| 1875-76 | 19.626 | 86,97,980 | 41,13,723 | 45,84,257 |
| 1876-77 | 18.508 | 3,15,06,824 | 1,44,68,234 | 1,70,38,590 |
| 1877-78 | 18.791 | 1,30,05,481 | 1,14,58,670 | 1,15,46,811 |
| 1878-79 | 17.794 | 1,85,23,170 | 1,04,16,718 | 81,06,452 |
| 1879-80 | 17.961 | 39,23,570 | 1,65,37,394 | -1,26,13,824 |
| 1880-81 | 17.956 | 3,12,11,981 | 1,92,82,582 | 1,19,29,399 |
| 1881-82 | 17.895 | 3,18,19,685 | 1,98,76,786 | -1,19,42,899 |
| 1882-83 | 17.525 | 62,50,518 | 1,86,35,246 | 2,48,85,764 |
| 1883-84 | 17.536 | 3,44,16,685 | 2,33,46,540 | 1,10,70,645 |
| 1884-85 | 17.308 | 1,96,25,981 | 2,48,03,423 | 51,77,442 |
| 1885-86 | 16.254 | 1,82,11,346 | 2,54,95,337 | -4,37,06,683 |
| 1886-87 | 15.441 | 4,69,16,788 | 4,46,68,299 | 22,48,489 |
| 1887-88 | 114.898 | 4,63,13,161 | 4,96,60,537 | -33,47,376 |
| 1888-89 | 14.379 | 9,00,38,166 | 6,59,71,998 | 2,40,66,168 |
| 1889-90 | 14.566 | 7,75,96,889 | 6,06,98,370 | 1,68,98,519 |
| 1890-91 | 16.090 | 9,06,11,857 | 4,65,48,302 | 4,40,63,555 |
| 1891-92 | 14.733 | 10,44,44,529 | 6,54,52,999 | 3,89,91,530 |

† 1843 ఇండియన్ కరెన్సీ కమిటీ అనుబంధం II పుట 270లోని అంకెల నుంచి సంకలనం చేయడమైంది.

ప్రభుత్వవిత్తం మీద పెరిగిపోతున్న ఈ భారానికి సంబంధించిన ప్రభావాన్ని సాగానే ఊహించవచ్చు. నిరంతరం పెరుగుతున్న ఈ భారంలో ప్రభుత్వ పరిస్థితి తొలుత ఇలవరపెట్టేదిగానూ తరువాత నిరాశాజనకంగానూ తయారయింది. ప్రభుత్వ ఆర్థిక వనరులకు సంబంధించి అధికమైన పన్నుల విధింపు విధానానికి, ప్రభుత్వ ఆదాయంలో మితవ్యయానికి ఇది దారితీసింది. 1872-73 సంవత్సరం నుంచి భారతీయ బడ్జెట్‌లకు సంబంధించిన పనరుల పక్షాన్ని విశ్లేషించిన మీదట, దేశంలో అమల్లో ఉన్న సుంకాలకు అదనంగా సుంకాలు విధించకుండా ముగిసిన సంవత్సరమంటూ లేదని గ్రహిస్తాము. 1872-73 సంవత్సరాలలో ప్రొవిన్షియల్ రేట్లు అనే శిస్తు ప్రారంభమైంది. 1875-76 ప్రభుత్వ కోశ సంవత్సరంలో స్పిరిట్‌ల మీద విధించే ఎక్సైజ్‌సుంకంలో గాలన్ ఒక్కటికి రూ.1 అదనంగా విధించడం జరిగింది. 1877-78 సంవత్సరంలో మాల్వా నల్లమందు మీద పాస్ సుంకాన్ని పెట్టె ఒక్కింటికి రూ. 600 నుంచి రూ.650కి పెంచడం జరిగింది. 1878-79 సంవత్సరంలో అదనంగా లైసెన్సు పన్నునూ స్థానిక రేట్లనూ విధించడం జరిగింది. ఆతరువాత సంవత్సరంలో మాల్వా నల్లమందు మీద పెట్టె ఒక్కింటికి రూ. 50ల సుంకాన్ని పెంచడం జరిగింది. ఈ సుంకాల సహాయంతో తన ఆర్థిక వనరులను సముచిత ప్రాతిపదిక మీద ఉంచవచ్చునని ఆశించింది.1882 సంవత్సరానికి ప్రభుత్వం కొంత సురక్షిత స్థానానికి చేరుకొన్నట్లు భావించింది. వాయవ్య ప్రావిన్స్‌లలో కస్టమ్స్ సుంకాలనూ పట్వారీ సెస్సునూ తగ్గించడం ద్వారా కొన్ని పన్నులను తగ్గించే వరకూ ప్రభుత్వం చేరుకుంది. అయితే వెనువెంటనే మారకంలో ఏర్పడిన శీఘ్రమైన పతనం వల్ల పెరిగిపోయిన స్టెర్లింగ్ చెల్లింపుల వ్యయాన్ని తట్టుకోవడానికి మళ్ళీ పన్ను విధింపును ఆశ్రయించక తప్పని పరిస్థితి ఏర్పడింది. అందువల్ల అమల్లోఉన్న భారాలకు అదనంగా 1886 సంవత్సరంలో ఆదాయపు పన్ననూ దిగుమతి చేసుకొన్న పెట్రోలియంతో పాటు అదీప్త పెట్రోలియం మీద కూడా 5 శాతం సుంకాన్ని విధించడం జరిగింది. 1888 సంవత్సరంలో ఉప్పు పన్నుగా భారతదేశంలో ఒక్కింటికి రూ.2 నుంచి రూ. 2 1/2కు బర్మాలో 3 అణాల నుంచి రూ.1 కి పెంచడం జరిగింది. 1882 సంవత్సరంలో వాయవ్య ప్రావిన్స్‌లలో రద్దుచేసిన పట్వారీ సెస్సును 1888 లో తిరిగి విధించడమైంది. ఎక్సైజ్ సుంకాలను పెంచడమే కాకుండా ఆ తరువాత వాటిని ప్రతి ప్రావిన్స్‌లోనూ ప్రవేశ పెట్టడమైంది. 1893లో మాల్ట్ లిక్కర్ మీద ఎక్సైజ్‌సుంకం విధించడమైంది. మణుగు ఒక్కింటికి 8అణాల చొప్పున ఉప్పుచేపల మీద మరో సుంకం విధించడమైంది. 1882-83 సంవత్సరం నుంచీ విధించిన పన్నులూ సుంకాల ఆదాయం* కింది విధంగా ఉంది:-

| వనరులు | 1882-83 | 1892-93 |
|---|---|---|
| ఉప్పు | 5,67,50,000 | 8,14,90,000 |
| ఎక్సైజ్ | 3,47,50,000 | 4,97,90,000 |
| కస్టమ్స్ | 1,08,90,000 | 1,41,80,000 |
| నిర్ధారితమైన పన్నులు | 48,40,000 | 1,63,60,000 |

* భారతీయ కరెన్సీ కమిటీ నివేదిక, 1893 App 11 పుట 263.

ఈ అదనపు భారానికంతటికి బంగారు చెల్లింపును తీర్చే వ్యయమేకారణం. "మారకంలో పతనమే ఏర్పడకపోతే ఇది అవరసమయ్యేదే కాదు."*

ఈ వనరుల పెరుగుదలతోపాటు భారత(ప్రభుత్వం, పాలనావ్యయంలో మిత వ్యయాన్ని కూడా అనుకరించింది. ప్రభుత్వ చరిత్రలో మొట్ట మొదటిసారిగా, ప్రభుత్వం, దిగుమతి చేసుకొన్న ఇంగ్లీషు వ్యక్తుల స్థానే దేశంలోని స్థానికులకు చెందిన, తులనాత్మకంగా చవకయిన ఏజెన్సీని నియోగించే ప్రత్యామ్నాయంవైపు దృష్టి మళ్ళించింది. 1870 సంవత్సరానికి ముందు, ఈ పద్ధతిలో ఆర్థికవ్యవస్థను ప్రభావితం చేసే అవకాశం చాలా పరిమితంగా ఉండేది. 1853 నాటి సివిల్ సర్వీస్ సంస్కరణల+ ద్వారా ఒడంబడిక చేసుకొన్న సివిల్ సర్వీస్ సభ్యులకు 1793 శాసనం++ ద్వారా రిజర్వ్ చేసిన ఉద్యోగాలలో భారతీయుల నియామకానికి దారి ఏర్పడింది. అయితే భారతీయ సభ్యులకు కూడా ఇంగ్లీషు సివిల్ సర్వీస్ సభ్యులకు లాగానే అధిక వేతనస్కేళ్లు ఉండటం వల్ల ఈ సంస్కరణ, పాలనా వ్యయంలో మిత వ్యయానికి దోహదకారి కాలేదు. తక్కువ వేతన స్కేల్ మీద ఒడంబడిక చేసుకొన్న సివిల్ సర్వీస్‌లో రిజర్వ్ చేసిన స్థానాలకు ఒడంబడిక చేసుకొని భారతీయులను నామనిర్దేశం చేయడం ద్వారా నియమించడాన్ని అనుమతించే 1870 శాసనం (33 vic. c. 3) ఆమోదం పొందినప్పుడు మాత్రమే వాస్తవానికి భారత ప్రభుత్వానికి మితవ్యయం విషయంలో కొంత అవకాశం ఏర్పడింది. ఈ శాసనం సమకూర్చిన మిత వ్యయ అవకాశాలను భారత ప్రభుత్వం వినియోగించుకొంది. మిత వ్యయావసరం ఎంత ఎక్కువగా ఉందంటే, తన వ్యయాన్ని తగ్గించుకోవడం పట్ల ప్రభుత్వం ఎంత పట్టుదలగా ఉందంటే, సమర్థమైన పాలనకు సంబంధించి పెరిగిపోయిన డిమాండ్లతో నిమిత్తం లేకుండా, ఒడంబడిక చేసుకొన్న ప్రభుత్వాధికారులకు చెందిన అధిక వ్యయభరితమైన ఏజెన్సీ స్థానంలో ఒడంబడిక చేసుకోని ప్రభుత్వాధికారులకు చెందిన అల్పవ్యయభరితమైన ఏజెన్సీని ప్రత్యామ్నాయంగా నియమించడానికి ప్రభుత్వం పూనుకొన్నది. 1874-1889 సంవత్సరాల మధ్య ఇంగ్లాండులో నియమించిన ఒడంబడిక చేసుకొన్న సర్వీస్ బలాన్ని 22 శాతానికి పైగా తగ్గించడం జరిగింది. అంతే కాకుండా ఒడంబడిక చేసుకొన్న ప్రభుత్వాధికారులకు సాధారణంగా రిజర్వ్ చేసిన ఉద్యోగాలలో ఒడంబడిక చేసుకోని భారతీయులను నియమించడం ద్వారా దాదాపు మరో 12 శాతం తగ్గుతుందని ఆశించడమైంది కాబట్టి ఈ ప్రత్యామ్నాయం సృష్టించిన ప్రభావం ఏవిధంగానూ తక్కువది కాదు.$ పాలనలో వ్యయభరితమైన ఏజెన్సీకి చవకయిన ఏజెన్సీని నియమించడంతో పాటు శాఖా పరమైన వ్యయాలలో పెరుగుదలను

* J.E.O. Conor, Report of the Indian Currency Committee, 1898, APP. II. p. 182.

+ Cf. Report of the Public Service Commission, C. 5327 of 1887.

++ 1861 చట్టంద్వారా చట్టంలోని ఈ నిబంధననే తిరిగి శాసనం చేయడమైంది.

$ Cf. evidence of Mr. Jenkins, Q.12. Mit. of Evid. of the Select Committee on East India (Civil Servants), H.of C. 327 of 1890

ఖరీదుట్టడం ద్వారా కొంత ఉపశమనం పొందడానికి కూడా ప్రభుత్వం ప్రయత్నించింది.* ఆదాయాన్ని పెంచడానికీ వ్యయాన్ని తగ్గించడానికీ ఇట్లాంటి సాహసోపేతమైన ప్రయత్నాలు చేసినప్పటికీ మారకం పడిపోతున్న కాలం మొత్తం మీద ప్రభుత్వ ఆర్థిక వనరులు పట్టిక XII లో చూపిన విధంగా ఎప్పుడూ అభివృద్ధి చెందే స్థితిలో లేవు.

ఆర్థిక ఇబ్బందుల వల్ల, ఉపయోగకరమైన ప్రజా పనుల కోసం ద్రవ్యం సమకూర్చుకోలేని ప్రభుత్వ అశక్తత మరింత విచారించ దగ్గ విషయం. భారత ప్రజల సంక్షేమం, దేశం సమకూర్చుకొనే వనరుల మీదే ఎక్కువగా ఆధారపడింది. అయితే ప్రజలలో అవసరమైన సాహస స్ఫూర్తి చాలా తక్కువగా ఉండేది. అందువల్ల, సురక్షితమైన ఆర్థిక జీవనానికి అవసరమైన రెండు ప్రధానమైన ఆవశ్యకాలను అంటే రవాణావ్యవస్థ నీటిపారుదల వ్యవస్థ అనే వాటిని సమకూర్చే భారం భారత ప్రభుత్వం మీద పడింది. ఈ లక్ష్యాన్ని దృష్టిలో పెట్టుకొని, మూలధనరుణాల ద్వారా ఆర్థిక సహాయం పొందే "అసాధారణ ప్రజా పనులు" అనే అభివృద్ధి విధానాన్ని ప్రభుత్వం ప్రారంభించింది. అనుకొన్నట్లుగానే అట్లాంటి రుణాలకు భారతదేశం ఎలాంటి మార్కెట్‌నూ సమకూర్చలేదు. అత్యంత పేద వారైన ప్రజలూ అత్యల్పమైన వారి పొదుపు మొత్తాలవల్ల అవసరమైన మూలధన పరివ్యయంలో నూటుగింజంతయినా సమకూర్చడం జరగలేదు. అందువల్ల పేద ప్రజానీకానికి అన్ని ప్రభుత్వాల్లాగానే, భారత ప్రభుత్వం కూడా రుణ మివ్వడానికి మిగులు మూలధనంగల సంపన్నదేశాలను ఆశ్రయించింది. దురదృష్టవశాత్తు ఈ సంపన్న దేశాలన్నీ స్వర్ణ ప్రమాణాన్ని అనుసరిస్తూ ఉన్నాయి. ఇంత బంగారం ఇంత వెండికి సమానమని చెప్పడం సాధ్యమైనంత కాలం, భారత ప్రభుత్వ సెక్యూరిటీలు రూపాయి సెక్యూరిటీలా స్టెర్లింగ్ సెక్యూరిటీలా అనే విషయంపట్ల ఇంగ్లీషు పెట్టుబడిదారుడు అనాసక్తంగా ఉన్నాడు. అయితే వెండికి సంబంధించి బంగారు విలువ పడిపోవడంతో రూపాయి సెక్యూరిటీలకు సంబంధించి బంగారు విలువలో కూడా పతనం వర్తించింది. దాంతో సురక్షిత పెట్టుబడి అంటూ లేకుండా పోయింది. దీనివల్ల తన "అసాధారణ ప్రజాపనుల"కు విత్తం సమకూర్చే విషయంలో ప్రభుత్వం గడ్డు పరిస్థితిని ఎదుర్కోవలసి వచ్చింది. పట్టిక XIII లోని అంకెలను పరిశీలించడం ఎంతయినా అవసరం.

ఇంగ్లీషు పెట్టుబడిదారు, రూపాయి సెక్యూరిటీలలో పెట్టుబడి పెట్టేవాడు కాదు. ఆ విధంగా భారతీయ రూపాయి సెక్యూరిటీలకు ఒక ముఖ్యమైన ఖాతాదారును కోల్పోవడం జరిగింది. భారత ద్రవ్య మార్కెట్ ప్రతిస్పందన తగినంతగా ఉండేది కాదు. స్టెర్లింగ్ సెక్యూరిటీలను జారీ చేయడమొక్కటే భారతదేశానికి భారీతరహాలో, స్థిరమైన మూలధనాన్ని ఆకర్షించడానికి ప్రభుత్వానికి మిగిలిన ఏకైక ప్రత్యామ్నాయం. అయితే, ప్రభుత్వం గట్టి

* Cf. Calcutta Civil Finance Committee's Report, 1886; also The Report of the Civil Finance Commissioner (1887), who completed the work of the Committee after it was dissolved

## పట్టిక XII
## భారత ప్రభుత్వ ఆదాయమూ వ్యయమూ

| సంవత్సరం | సగటు మారకపు రేటు | భారతదేశంలో | | | ఇంగ్లాండులో | | తుది ఫలితం |
|---|---|---|---|---|---|---|---|
| | | నికరాదాయం | మారకం మినహా నికర వ్యయం | మిగులు ఆదాయం | నికర స్టెర్లింగ్ ఆదాయం | మారకం లోటు (-) | మిగులు (+) లేదా |
| | d | రూ. | రూ. | రూ. | £ | రూ. | రూ. |
| 1874 - 75 | 22.156 | 39,564,216 | 25,897,098 | 13,667,118 | 12,562,101 | 1,045,239 | 59,778 |
| 1875 - 76 | 21.626 | 40,053,419 | 24,541,923 | 15,511,496 | 12,544,813 | 1,377,428 | 1,589,255 |
| 1876 - 77 | 20.508 | 38,253,366 | 25,355,285 | 12,898,081 | 13,229,646 | 2,252,611 | -2,584,176 |
| 1877 - 78 | 20.791 | 39,275,489 | 27,658,021 | 11,617,468 | 13,756,478 | 2,123,030 | -4,262,040 |
| 1878 - 79 | 19.794 | 44,415,139 | 25,778,928 | 18,636,211 | 13,610,211 | 2,891,902 | 2,134,098 |
| 1879 - 80 | 19.961 | 45,258,197 | 29,384,030 | 15,874,167 | 14,223,891 | 2,878,169 | 1,227,893 |
| 1880 - 81 | 19.956 | 44,691,119 | 34,880,434 | 9,810,085 | 11,177,231 | 2,264,848 | -3,031,394 |
| 1881 - 82 | 19.895 | 45,471,887 | 27,717,249 | 17,754,638 | 11,737,688 | 2,421,499 | 3,595,451 |
| 1882 - 83 | 19.525 | 42,526,173 | 25,500,437 | 17,025,736 | 13,299,976 | 3,050,923 | 674,837 |
| 1883 - 84 | 19.536 | 43,591,273 | 23,566,381 | 20,024,892 | 14,770,257 | 3,375,158 | 1,879,477 |
| 1884 - 85 | 19.308 | 41,585,347 | 24,763,779 | 16,821,568 | 13,844,628 | 3,363,986 | -386,446 |
| 1885 - 86 | 18.254 | 42,635,953 | 27,352,132 | 15,283,821 | 13,755,659 | 4,329,888 | -2,801,726 |
| 1886 - 87 | 17.441 | 44,804,774 | 25,124,335 | 19,680,439 | 14,172,298 | 5,329,714 | 178,427 |
| 1887 - 88 | 16.898 | 45,424,150 | 25,968,025 | 19,456,125 | 15,128,018 | 6,356,939 | -2,028,832 |
| 1888 - 89 | 16.379 | 46,558,354 | 25,051,147 | 21,507,207 | 14,652,590 | 6,817,599 | 37,018 |
| 1889 - 90 | 16.566 | 50,005,810 | 26,367,855 | 23,637,955 | 14,513,155 | 6,512,767 | 2,612,033 |
| 1890 - 91 | 18.090 | 49,403,819 | 25,579,727 | 23,824,092 | 15,176,866 | 4,959,055 | 3,688,171 |
| 1891 - 92 | 16.733 | 50,023,142 | 27,013,618 | 23,009,524 | 15,716,780 | 6,825,909 | 467,535 |

పట్టుదలతో తగ్గించాలని ప్రయత్నిస్తున్న బంగారు చెల్లింపులను ఈ ప్రత్యామ్నాయం మరింత పెంచుతుంది కాబట్టి, లండన్ ద్రవ్య మార్కెట్‌ను ఆశ్రయించడం అనివార్యమైంది. ఫలితంగా అసాధారణ ప్రజాపనుల వ్యాప్తి, దేశావసరాలకు తగిన వేగంతో ముందుకు సాగలేదు. మారకపు పతనం పర్యవసానమైన ఈ ఆర్థిక అస్తవ్యస్త పరిస్థితి ప్రభావాలు భారత ప్రభుత్వానికే పరిమితం కాలేదు. ఆర్థిక సహాయం కోసం ప్రభుత్వం మీద ఆధారపడే పురపాలక సంఘాలూ ఇతర స్థానిక సంస్థలు కూడా ఈ పరిస్థితులను ఎదుర్కొన్నాయి. ప్రభుత్వ ఖజానాలో నగదు నిల్వలలో అవసరానికి మించి ఉన్నంత కాలం, వాటిలో కొంత భాగం స్థానిక సంస్థలకు అప్పుగా ఇవ్వడాన్ని ఆ నిల్వలను వినియోగించే "అత్యంత ప్రయోజనకర పద్ధతుల్లో ఒకటి" గా భావించడమైంది. లార్డ్ రిప్పన్ పాలనకు చెందిన స్థానిక స్వపరిపాలన విధానం కింద అప్పుడప్పుడే ఈ స్థానిక సంస్థలను ప్రారంభించడం వల్ల వీటిని ఒక ప్రయోగంగా మాత్రమే పరిగణించడం జరిగింది. వీటి పన్ను విధింపు, రుణ గ్రహణ అధికారాలు చాలా పరిమితంగా ఉండేవి. పర్యవసానంగా, తాత్కాలిక అత్యావశ్యకాల రూపంలో కేంద్ర ప్రభుత్వం సమకూర్చే ఈ ఆర్థిక సహాయం, ఆ సంస్థలకు అసూయార్హమైన విలువ వనరుగా ఉండేది. అయితే, మారకం వల్ల నిరంతరం సంభవించిన నష్టాల కారణంగా కేంద్ర ప్రభుత్వ నగదు నిల్వలు క్షీణించడం ప్రారంభించినప్పుడు, ఈ సౌకర్యాలను తీవ్రంగా తగ్గించడంమైంది.+ ఆ విధంగా ఈ సంస్థల వృద్ధికీ వాటి పునాదులను పటిష్టం చేయడానికి అన్ని రకాల సహాయమూ అవసరమైన సందర్భంలోనే ఈ సంస్థలమనుగడకే ప్రమాదం వాటిల్లింది.

1886 ఫిబ్రవరి, 2 సందేశం (despatch) లో భారత ప్రభుత్వం సెక్రెటరీ ఆఫ్ స్టేటును సంబోధిస్తూ కింది విధంగా పేర్కొన్నది.++

"10. భారతీయ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని పూర్వగత పేరాలలో పేర్కొన్న యథార్థాలను తిరిగి చెప్పడానికి మేము సందేహించం; మేము పేర్కొన్న దుష్పరిణామాల జాబితాను పూర్తి చేయలేదు.

వెండి భవితవ్యానికి సంబంధించిన అనిశ్చితత్వం, భారతదేశంలో మూల ధన పెట్టుబడిని నిరుత్సాహ పరుస్తుంది. అత్యధిక వ్యయంతో తప్ప, వెండి రూపంలో రుణం పొందడం అసాధ్యమని మేము భావించాం.

---

+ పడిపోతున్న మారకం కాలంలో భారతీయ రుణం పంపిణీ కింది విధంగా ఉంది.

| | స్టెర్లింగ్ రుణం | రూపాయి రుణం |
|---|---|---|
| 1878-74 సంవత్సరానికి | 41,17,617 | 66,41,72,900 |
| 1888-89 | 124,268,605 | 1,12,65,04,340 |

భారత ఖర్చుల కమిటి. (1898) అనుబంధం. II, పు. 179.

++ See C. 4868 of 1886 p.8.

## పట్టిక XIII

### భారత ప్రభుత్వ రూపాయి, స్టెర్లింగ్‌లకు సంబంధించిన ధరల చలనాలు *

| సంవత్సరం | మారకపు రేట్లు | | 4 శాతం రూపాయి పేపర్ ధర | | | | స్టెర్లింగ్ ఇండియా స్టాక్ ధర | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | కలకత్తాలో | | లండన్‌లో | | 4 శాతం | | 3 1/2 శాతం | | 3 శాతం | |
| | అత్యధికం | అత్యల్పం | అత్యధికం | అత్యల్పం | అత్యధికం | అత్యల్పం | అత్యధికం | అత్యల్పం | అత్యధికం | అత్యల్పం | అత్యధికం | అత్యల్పం |
| | d | d | | | | | | | | | | |
| 1873 | 22 7/8 | 21 5/8 | 105 | 101 7/8 | 97 | 94 1/2 | 106 1/2 | 101 1/4 | | | | |
| 1874 | 23 1/8 | 21 3/4 | 104 1/2 | 99 1/2 | 98 | 94 1/2 | 103 3/4 | 101 | | | | |
| 1875 | 22 3/16 | 21 1/4 | 102 7/8 | 101 3/4 | 94 | 91 | 106 1/4 | 103 1/4 | | | | |
| 1876 | 22 3/8 | 18 1/2 | 101 7/8 | 98 3/4 | 89 3/4 | 78 | 105 7/8 | 101 7/8 | | | | |
| 1877 | 22 1/4 | 20 9/16 | 98 7/8 | 93 1/4 | 88 1/2 | 81 | 104 5/8 | 102 1/4 | | | | |
| 1878 | 21 | 18 3/4 | 96 7/8 | 93 1/2 | 82 1/2 | 75 3/8 | 104 5/8 | 99 | | | | |
| 1879 | 20 5/8 | 18 5/8 | 94 7/8 | 91 1/4 | 80 | 77 1/4 | 105 3/8 | 100 7/8 | | | | |
| 1880 | 20 3/8 | 19 3/4 | 100 | 92 15/16 | 81 3/8 | 77 3/4 | 105 5/8 | 102 1/8 | | | | |
| 1881 | 20 1/16 | 19 1/2 | 104 5/8 | 100 | 86 | 81 1/2 | 106 3/8 | 103 7/8 | 103 7/8 | 100 3/4 | | |
| 1882 | 20 3/16 | 19 1/16 | 102 1/16 | 95 5/8 | 85 | 81 | 105 1/8 | 102 7/8 | 101 7/8 | 99 3/4 | | |
| 1883 | 19 9/16 | 19 3/16 | 101 1/8 | 97 9/16 | 82 | 79 3/4 | 104 5/8 | 102 7/16 | 103 1/8 | 101 3/8 | | |
| 1884 | 19 3/4 | 18 15/16 | 100 5/8 | 95 5/16 | 81 3/4 | 78 1/4 | 104 3/8 | 101 5/8 | 107 1/8 | 101 3/4 | 96 1/4 | 91 3/4 |
| 1885 | 19 3/16 | 17 3/3 1/2 | 98 7/16 | 92 1/4 | 77 1/2 | 73 1/4 | 103 1/16 | 98 3/4 | 102 3/4 | 97 1/2 | 91 1/2 | 85 3/4 |
| 1886 | 18 | 16 1/8 | 97 3/4 | 97 3/16 | 73 | 66 1/4 | 103 1/2 | 101 1/4 | 102 3/4 | 99 3/4 | 90 1/8 | 86 5/8 |
| 1887 | 18 3/16 | 15 5/8 | 99 3/16 | 95 5/16 | 71 11/16 | 67 7/8 | 102 3/4 | 100 1/2 | 103 1/4 | 100 1/4 | 92 3/4 | 95 3/8 |
| 1888 | 17 1/8 | 16 | 100 3/16 | 97 3/4 | 69 3/8 | 66 1/4 | 102 7/8 | 100 1/2 | 107 1/4 | 104 5/8 | 98 | 95 |
| 1889 | 16 15/16 | 16 | 100 3/8 | 97 1/16 | 69 1/8 | 66 3/8 | - | - | 109 1/2 | 106 1/4 | 101 1/8 | 99 |
| 1890 | 20 29/32 | 16 7/8 | 103 7/8 | 96 13/16 | 87 1/4 | 68 3/4 | - | - | 108 1/2 | 105 1/4 | 100 3/4 | 95 1/4 |
| 1891 | 18 1/4 | 16 5/8 | 107 13/16 | 104 1/16 | 80 3/4 | 74 1/4 | - | - | 109 1/2 | 105 | 99 | 94 1/2 |
| 1892 | 16 11/16 | 14 5/8 | 108 15/16 | 103 11/16 | 74 1/2 | 62 | - | - | 109 1/2 | 106 1/8 | 98 1/2 | 94 7/8 |

* Report of the Indian Currency Committee of 1893 అనుబంధం II, పు. 272. 1886 బంగారు, వెండి కమిషన్ ప్రథమ నివేదిక అనుబంధం IVలో ఇచ్చిన ధరలతో ఈ ధరలు కొంచెం భేదిస్తాయి. 1906-07 సంవత్సరానికి స్టాటిస్టిక్స్ ఆఫ్ బ్రిటిష్ ఇండియా (ప్రథమ సంiలకు) పార్టు IV ప్రైజెస్ విభాగంలోని (a) ఫైనాన్స్ టేబుల్స్ 7, 8లోని ధరలలో కూడా

"మరొక వైపు, మనం నిర్మించాలని తలపెట్టిన సరిహద్దు, క్షామ రైలు మార్గాలూ మనం ప్రణాళికా బద్ధం చేసిన తీరప్రాంత, సరిహద్దు రక్షణలూ అనివార్యమైనవి. వీటిని నిరవధికంగా వాయిదా వేయకూడదు.

"అందు వల్ల అనేక అభ్యంతరాలున్నప్పటికీ మన స్టెర్లింగ్ లయబిలిటీ (బాధ్యత) లను పెంచడంగానీ దేశ వాణిజ్య ప్రగతికి అవసరమైన రైలు మార్గాలూ దండయాత్రనుంచి క్షామ ప్రభావాలనుంచి దేశ రక్షణకు తగిన ఏర్పాట్లు లేకుండా కొనసాగడం కానీ మనకు తప్పనిసరయింది.

* 11. భారతదేశంలో రుణం తీసుకోవడంలో స్థానిక సంస్థలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను విస్మరించలేము. కలకత్తా, బొంబాయి పురపాలక సంఘాలలో పారిశుధ్యాన్ని మెరుగు పరచడం కోసం ఆ పురుపాలక సంఘాలకు పెద్దపెద్ద మొత్తాలు అవసరమవుతాయి. కానీ వెండి రుణాల మీద అవి చెల్లించవలసిన అధిక వడ్డీ రేటు వల్ల వ్యయభరితమైన పనులను చేపట్టడానికి ఆ పురపాలక సంఘాలు వెనుదీస్తున్నాయి. ఇటీవల కలకత్తా, బొంబాయి రేవులలో నిర్మాణానికి అవసరమైన ద్రవ్యాన్ని రుణంగా ప్రభుత్వం సమకూర్చవలసి వచ్చిందనీ 1885, సెప్టెంబర్‌లో రూ. 75 లక్షల రూపాయల రుణాన్ని సమకూర్చుకోవాలని కలకత్తా రేవు కమిషనర్‌లు ప్రయత్నించినప్పుడు, దీనికి ప్రభుత్వం హామీ ఉన్నా, పూర్తి పెండర్ల మొత్తం రూ. 40,200 మాత్రమేననీ ఈ నిరర్థకమైన మొత్తంలో ఏ భాగాన్ని సమ మూల్యంతో సమర్పించలేదనీ మీకు జ్ఞాపకం చేయవలసిన పనిలేదు...."

దేశానికి గొప్ప హానికరంగా, ఇవే కారణాల వల్ల ప్రైవేట్ బాధ్యత మీద మూలధన సేకరణకుకూడా అవరోధం ఏర్పడింది. చాలా తరచుగా భారతదేశాన్ని దయనీయమైన స్థితికి లోను చేస్తున్న పునరావృత క్షామ పీడల నుంచి తప్పించుకొనే ఏకైక అవకాశం, ఈ దేశ పరిశ్రమల వివిధీకరణమేనని (diversification) అందరూ విజ్ఞప్తి చేస్తున్నారు. రాయల్ కమిషన్ కూడా దీన్ని సిఫార్సు చేసింది.* ఏదయినా శాశ్వత ప్రయోజనం చేకూరాలంటే ఈ వివిధీకృత పారిశ్రామిక జీవనాన్ని పెట్టుబడిదారీ ప్రాతిపదిక మీద మాత్రమే సమకూర్చవలసి ఉంటుంది. అయితే దేశావసరాలకు తగినట్లు స్వేచ్ఛగా దేశంలోకి మూలధనం ప్రవహించడం మీద మాత్రమే ఇది ఆధారపడి ఉంటుంది. ఈ విషయాలు ఇట్లా ఉండగా, పెద్ద ఎత్తున మూలధనాన్ని సమకూర్చే ఇంగ్లీషు పెట్టుబడిదారు, భారతదేశంలో మూలధనాన్ని పెట్టుబడి పెట్టడం ప్రమాదకరమని భావించాడు. రజత ప్రమాణమున్న దేశంలో మూలధనాన్ని ఒక్కసారి విస్తరింపజేసి నట్లయితే వెండి ధర పడిపోయిన ప్రతిసారీ ప్రతిఫలం అనిశ్చితంగా ఉండటమే కాకుండా సహజంగా పెట్టుబడిదారు తన ప్రతిఫలాలను పరివ్యయాలనూ కొలుచుకొనే యూనిట్ అయిన బంగారు రూపంలో తన పెట్టుబడికి సంబంధించి మూలధన

* Cf. The Report of the Famine Commission of 1880, part II, C. 2735 of 1880, pp. 175-76.

విలువ కూడా పడిపోతుందని భయపడటం జరిగింది. స్వేచ్ఛా మూలధన ప్రవాహానికి సంబంధించిన ఈ అవరోధం, మారకపు సామ్యంలోని అస్తవ్యస్త పరిస్థితివల్ల ఏర్పడే అత్యంత తీవ్రమైన దుష్పరిణామమని నిస్సందేహంగా చెప్పవచ్చు.

బంగారు చెల్లింపులు చేయవలసిన బాధ్యత కారణంగా, మారకపు పతనం వల్ల బాధపడ్డ మరొక ప్రజావర్గం, ఏదంటే భారతదేశంలోని సివిల్ సర్వీస్‌కు చెందిన యూరోపియన్ సభ్యులతో కూడిన వర్గం. వారికి చెందిన ప్రభుత్వం మాదిరిగానే వారు తమ జీతాలను వెండి రూపంలో స్వీకరించే వారు. కానీ తరచు ఇంగ్లాండులోనే వదిలిపెట్టి తమ కుటుంబాల పోషణకోసం వారు బంగారు రూపంలో చెల్లింపులు చేయవలసి వచ్చేది. బంగారు రూపంలో వెండి ధరను నిర్ణయించిన 1873 సంవత్సరానికి ముందు వీరికీ పరిస్థితి అంతగా ఎదురయ్యేదికాదు. కానీ రూపాయి పతనం కావడం మొదలవడంతో ఈ పరిస్థితి స్వరూపం పూర్తిగా మారిపోయింది. వెండి విలువ పడిపోయిన ప్రతిసారీ అదే మొత్తంలో బంగారును సమకూర్చుకోడానికి తమ కొచ్చే స్థిరవేతనాల నుంచి ఎక్కువ రూపాయలను చెల్లించవలసి వచ్చేది. అయితే వారి చెల్లింపుల విషయంలో వారికి కొంత ఉపశమనం కల్పించడం జరిగింది. ప్రభుత్వానికి కొంత నష్టం ఏర్పడే రీతిలో, అధికార మారకపు రేటు' అనే రేటులో వారు చెల్లింపులు చేయడానికి సివిల్ ఉద్యోగులను అనుమతించడం జరిగింది. మార్కెట్ రేటుకు అధికార రేటుకు మధ్య తేడా అంతగణనీయంగా ఉండేది కాదనేది వాస్తవం. ఏమైనప్పటికీ, సివిల్ ఉద్యోగులకు ఇది లాభదాయకంగానే ఉండేది. ప్రభుత్వ వ్యయంలో 1862-90+ సంవత్సరాల సగటుకు సంబంధించి సివిల్ ఉద్యోగులు 2 1/2 శాతం లాభం పొందారు. మిలిటరీ ఉద్యోగులకు కూడా ఇదే తరహాలో పెద్ద ఎత్తున ఉపశమనం లభించింది. అయితే అది మరో విధంగా ఉంది. వీరి వేతనాలను రూపాయలలో చెల్లించవలసినప్పటికీ స్టెర్లింగ్‌లలో నిర్ణయించడం జరిగింది. వారి వేతనాలను నిర్ణయించిన రాయల్ వారంట్, అందుకోసం స్టెర్లింగ్‌కు రూపాయికీ మధ్య మారకపు రేటును కూడా నిర్ణయించిందనడం వాస్తవమే. అయితే వారంట్ నిర్ణయించిన మారకపు రేటు, మార్కెట్‌రేటు కంటె ఎక్కువగా ఉండటం తప్పనిసరయింది కాబట్టి, భారత ప్రభుత్వ ఖజానా వ్యయంలో,

* ఈస్టిండియా (సివిల్ ఉద్యోగులు) కంపెనీకి చెందిన సెలెక్ట్ కమిటీ ముందు శ్రీ వాటర్ ఫీల్డ్ వివరించినట్లుగా (H.C. Retion 327 of 1890, Q. 1905-17) దీన్ని, 1824 లో ఏర్పాటు చేయడమైంది. కింది విధంగా ఈ రేటును నిర్ణయించడం జరిగింది. ప్రతి సంవత్సరం, డిసెంబర్‌లో, లండన్‌లో వెండి మార్కెట్ ధర ప్రాతిపదికగా ఒక రూపాయిని భారత దేశానికి పంపడానికి అయ్యే వ్యయాన్ని, కలకత్తాలో లండన్‌కు చెందిన బిల్లుల ధర ప్రాతిపదికంగా భారతదేశం నుంచి ఒక రూపాయిని తీసుకురావడానికి అయ్యే వ్యయాన్ని ఇండియా ఆఫీసులో లెక్కగట్టడం జరుగుతుంది. ఈ రెంటి మధ్య సగటున రూపొందించిన మరో ప్రభుత్వ ఏజెంట్‌గా ఒక ప్రభుత్వం జరిపే లావాదేవీలు, చేసే చెల్లింపులకు సంబంధించి ఇండియా ఆఫీసుకూ బ్రిటిష్ ఖజానాకూ మధ్య రాబోయే అధికార సంత్సరానికి దీని కొత్తగా నిర్ణయం చేశాయి. న్యాయమైన సగటు రేటును రూపొందించే వారు. ఇది కొన్ని సందర్భాల్లో మార్కెట్ మారకపు రేటు కంటె ఎక్కువగానూ కొన్ని సందర్భాల్లో మార్కెట్ రేటుకంటె తక్కువగానూ ఉండేది.

+ I bid. Q. 1925-26

ం రెండు రేట్ల మధ్య ఉన్న తేడా మేరకు మిలిటరీ ఉద్యోగులకు నష్టపరిహారం చెల్లించడం జరిగింది.* తులనాత్మకంగా పేర్కొంటే ఈ సహాయం, వారికి సహాయమే కాదు. అధికార పీడా వారంట్ మారకపు రేట్లు, మార్కెట్ మారకపు రేట్ల కంటె ఎక్కువగా ఉన్నప్పటికీ 1873 సంవత్సరానికి ముందు వారు చేస్తూ ఉండిన చెల్లింపును రేటు కంటె చాలా ఎక్కువగా ఉండేవి. ప్రభుత్వ భారంలాగానే వీరి భారం కూడా వెండి పతనంతో అధికమైంది. వీరి భారం పెరుగుతున్న కొద్దీ వీరి వైఖరి ప్రమాదకరంగా మారింది. ఎంతోమంది అర్జీదారులు, మారకానికి సంబంధించి తమ కేర్పడుతున్న నష్టాలకు తగిన పరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు+ ప్రభుత్వం ఈ విధంగా పెచ్చరించింది.#

"ప్రస్తుత వేతనాలను తగ్గించడం వల్ల భారతదేశం లాభం పొందుతుందని భావించే అమాయక ప్రజ, ఈ తగ్గించిన వేతనానికి సంబంధించి అట్లాంటి చర్య కేవలం అసాధ్యమనీ ఆ ఉపాయం, ధనార్జనకు సంబంధించిన ఇతర పద్ధతులకు దారితీస్తుందనీ అర్థం చేసుకోలేకపోతున్నారు".

ఈస్టిండియా కంపెనీ తొలిరోజుల్లో ఇదే పరిస్థితి ఉండేది. ఆనాడు సివిల్ ఉద్యోగుల వేతనం తక్కువగా ఉండేది కాబట్టి అక్రమ ధనార్జనల ద్వారా వారు బాగా సంపాదించు కొన్నారు.$ వారి బలవంతపు వసూళ్ళను నిలిపివేయడానికి వారి వేతనాలను అసాధారణ స్థాయికి పెంచడం జరిగింది. అట్లాంటి బలవంతపు వసూళ్ల పూర్వోదాహరణలను, మారడం వల్ల ఏర్పడే నష్టాల కారణంగా సివిల్ సర్వీస్ ఎంత అసంతృప్తికి లోనయిందో చూపే సంకేతాలుగా భావించడమైంది.

దేశంలోని వర్తకం, పరిశ్రమ రంగాల మీద ఈ పరిస్థితి ప్రభావం మరో విధంగా ఉండేది. ప్రభుత్వ వ్యవహారాలతో లేదా ఇంగ్లాండ్ లాంటి స్వర్ణప్రమాణ దేశంలోని వర్తక, పరిశ్రమ రంగాలతో పోల్చినప్పుడు ఇదే అభివృద్ధి చెందుతున్నదశలో ఉంది. పతనమవుతున్న వెండి కాలం మొత్తం మీద, ఇంగ్లాండులో వివిధ వర్తకాలూ పరిశ్రమలూ సమకూర్చిన ఉపాదిని జనాభాతో పోలిస్తే క్రమవృద్ధి పతనం ఉన్నట్లు చెప్పవలసి ఉంటుంది. బర్మింగ్‌హామ్,

---

* Cf. F.S. 1887-8 pp. 39-40. ఈ వ్యయం కింది విధంగా ఉండేది:-

| | | | | |
|---|---|---|---|---|
| 1847-75 | ... | రూ. 6,40,000 | 1885-86 రూ. | 4,00,000 |
| 1884-85 | ... | రూ. 18,43, 000 | 1886-87 రూ. | 5,15,000 |

+ Cf. Report of the Indian Currency Committee, 1893, App. I, PP. 185-90 and p. 202 for memorials, of the European Civil Servants.

# Cf. Col. Hughes - Hallett, M.P., The Depreciation of the Rupee: Civil Servants. its Effect on the Anglo-Indian Official - the Wrong and the Remedy, London, 1887, p. 14.

$ తొలి యూరోపియన్ సివిల్ ఉద్యోగుల క్రూరప్రవర్తనకూ వారి జీతాలు తక్కువగా ఉండటానికే మధ్యగల సంబంధాన్ని, ఈస్టిండియా ధూతకేచర్ బిల్లుమీద హౌస్ ఆఫ్ కామన్సులో చర్చ జరుగుతున్నప్పుడు 1772 మార్చి 30వ తేదీ నాటి తన ప్రసంగంలో క్లైవ్ బాగా విశదీకరించాడు. Hunsard, Vol. XVII, pp. 334-99

షెఫీల్డ్‌లకు చెందిన హార్డ్‌వేర్ ఉత్పత్తిలో గ్రనాక్, లివర్‌పూల్, లండన్ లకు చెందిన పంచదార వృద్ధి పరిశ్రమ, మట్టిపాత్రలు, గాజు, తోలు, కాగితం ఉత్పత్తులు, చిన్నతరహా పరిశ్రమల సమూహంతో సహా ఇతర ముఖ్యమైన వర్తకాలతోపాటు జౌళి ఉత్పత్తిలూ ఇనుము, బొగ్గు వర్తకమూ మాంద్యంలో చిక్కుకొన్నాయి.* ఇంగ్లీషు వ్యవసాయంలో ఈ మాంద్యం ఎంతగా విస్తరించిందంటే 1892 కమిషనర్‌లు దేశంలో (మాంద్య ప్రభావాలు) పూర్తిగా లేని ప్రాంతమిది అని ఏదయినా ఒక ప్రాంతాన్ని చూపలేకపోయారు". 1882 నుంచి రుతువులు" వ్యవసాయ దృష్టితో చూస్తే మొత్తం మీద సంతృప్తికరంగా ఉన్నాయ"నే వాస్తవంతో దీనికి నిమిత్తం లేదు+ భారతీయ వర్తకం, పరిశ్రమల విషయం దీనికి భిన్నంగా ఉంది. అమెరికా అంతర్యుద్ధకాలంలో బాగా వృద్ధిచెందిన దేశంలోని విదేశీ వర్తకం, 1870 తరువాత గొప్ప, ఉత్తేజాన్ని ప్రదర్శించింది. పడిపోతున్న మారకంకాలం మొత్తం మీద తరంగాలు శీఘ్రంగా వృద్ధి చెందసాగాయి. ఇరవై సంవత్సరాల తక్కువ వ్యవధిలోనే దేశానికి చెందిన మొత్తం దిగుమతులూ ఎగుమతులూ పరిమాణ రీత్యా రెండింతలకు మించాయి. ఈ విషయాన్ని పట్టిక XIVలో చూపవచ్చు.

**పట్టిక XIV**

దిగుమతులు - ఎగుమతులు (వ్యాపార సంబంధమైనవీ సంచితమైనవీ) $

| సంవత్సరం | ఎగుమతులు | దిగుమతులు | సంవత్సరం | ఎగుమతులు | దిగుమతులు |
|---|---|---|---|---|---|
| | రూ. | రూ. | | రూ. | రూ. |
| 1870-71 | 57,556,951 | 39,913,942 | 1881-82 | 83,068,198 | 60,436,155 |
| 1871-72 | 64,685,376 | 43,665,663 | 1882-83 | 84,527,182 | 65,548,868 |
| 1872-73 | 56,548,842 | 36,431,210 | 1883-84 | 89,186,397 | 68,157,311 |
| 1873-74 | 56,910,081 | 39,612,362 | 1884-85 | 85,225,922 | 69,591,269 |
| 1874-75 | 57,984,549 | 44,363,160 | 1885-86 | 84,989,562 | 71,133,666 |
| 1875-76 | 60,291,731 | 44,192,378 | 1886-87 | 90,190,633 | 72,830,670 |
| 1876-77 | 65,043,789 | 48,876,751 | 1887-88 | 92,148,279 | 78,830,468 |
| 1877-78 | 67,433,324 | 58,819,644 | 1888-89 | 98,833,879 | 83,285,427 |
| 1878-79 | 64,919,741 | 44,857,343 | 1889-90 | 105,366,720 | 86,656,990 |
| 1879-80 | 69,247,511 | 52,821,398 | 1890-91 | 102,350,526 | 93,909,856 |
| 1880-81 | 76,021,043 | 62,104,984 | 1891-92 | 111,460,278 | 84,155,045 |

$ 1898 ఇండియన్ కరెన్సీ కమిటీ నివేదిక అనుబంధం (సంఖ్యలు 1, 2) నుంచి

భారతదేశపు వర్తకం వృద్ధి చెందడమే కాకుండా, ఆ దేశ పరిశ్రమల స్వభావం కూడా ప్రముఖమైన మార్పుకు లోనవుతూ వచ్చింది. 1878 సంవత్సరానికి పూర్వం,

* వర్తకం, పరిశ్రమ మాంద్యానికి సంబంధించిన రాయల్ కమిషన్ తుది నివేదికలో డున్ రాంకెన్, ఫ్లరెర్, ముంట్జ్, బబ్బాక్‌లు సమర్పించిన నివేదిక, par., 54, C. 4893.

+ ఇంగ్లాండులో వ్యవసాయ మాంద్యానికి సంబంధించిన రాయల్ కమిషన్ తుది నివేదిక, C. 8540 of 1897, par. 28.

భారత, ఇంగ్లాండు దేశాలు పోటీరహిత దేశాలుగా ఉండేవి. నౌకాయాన నియమాలకు సంబంధించిన రక్షణవాద విధానం వల్ల, ఉత్పత్తిరంగంలో మానవులకు బదులు యంత్రసామగ్రిని ఉపయోగించడం వల్ల, భారతదేశం ప్రత్యేకంగా వ్యవసాయం, ముడిసరుకుల ఉత్పత్తి దేశంగా తయారుకాగా ఇంగ్లాండు మాత్రం, విదేశాల నుంచి దిగుమతి చేసుకొన్న కొద్ది ముడిపదార్థాలను తయారైన వస్తువులుగా ఉత్పత్తిచేయడానికి తన శక్తినీ వనరులనూ వినియోగించే దేశంగా రూపాంతరం చెందింది. ఈ రెండు దేశాలలోనిపారిశ్రామికానుసరణలలో ఉన్న వైవిధ్యాన్ని, పట్టిక XVలో ఆయా దేశాల ఎగుమతుల విశ్లేషణ ద్వారా వ్యక్తం చేయడమైంది.

1870 సంవత్సరం తరువాత, ఈ దేశాల పారిశ్రామికానుసరణకు వ్యాప్తి విపరీతంగా మారిపోయింది. భారతదేశం మళ్లీ ఒకసారి ఉత్పాదన దేశం పాత్రను నిర్వహించడం ప్రారంభించింది. 1870 సంవత్సరం తరువాత గడిచిన ఇరవై సంవత్సరాలకు చెందిన భారతదేశ దిగుమతులు ఎగుమతుల అంకెలను విశ్లేషించిన మీదట (చూడండి పట్టిక XVI), ఉత్పత్తుల దిశలో ప్రగతి సాధించడం అనేది ఆనాటి అత్యంత ప్రముఖ లక్షణాలలో ఒకటిగా ఉండేదని మనకు స్పష్టమవుతుంది.

**పట్టిక XVI**

**భారత పారిశ్రామికాను. సరణలో మార్పు ***

| సంవత్సరాలు | దిగుమతులు | | ఎగుమతులు | |
|---|---|---|---|---|
| | తయారైనవి | ముడి | తయారైనవి | ముడి |
| | రూ. | రూ. | రూ. | రూ. |
| 1879 | 25,98,65,827 | 13,75,55,837 | 5,27,80,340 | 59,67,27,991 |
| 1892 | 36,22,31,872 | 26,38,18,431 | 16,42,47,566 | 85,52,09,499 |
| పెరుగుదలశాతం | 39 | 91 | 211 | 43 |
| మొత్తం వార్షికం | 28 | 6.5 | 15 | 3 |

పారిశ్రామిక క్రమపరిణామంలో వచ్చిన ఈ మార్పు, రెండు ప్రధాన ఉత్పత్తుల వృద్ధిలో స్పష్టమైంది. వీటిలో పత్తి ఉత్పత్తి ఒకటి. పత్తి పరిశ్రమ అనేది భారతదేశంలోని అత్యంత ప్రాచీన పరిశ్రమల్లో ఒకటే గానీ 1750-1850 మధ్య గల 100 సంవత్సరాల్లో ఇది పూర్తిగా శిథిలావస్థకు చేరుకొంది. పందొమ్మిదో శతాబ్దం, ఆరో దశాబ్దంలో, పెట్టుబడిదారీ ప్రాతిపదికమీద ఈ పరిశ్రమకు తిరిగి జీవం పోయడానికి ప్రయత్నించడం జరిగింది. ఫలితంగా శీఘ్రమైన ప్రగతి కనిపించింది. పట్టిక XVIIలో ఈ పరిశ్రమ ప్రగతి చరిత్రను స్పష్టంగా చూపడమైంది.

## పట్టిక XV

### ఇంగ్లాండు, భారతదేశాలలో పారిశ్రామికానుసరణల స్వభావం *

| | భారతీయ ఎగుమతుల వ్యాప్తి (శాతాల్లో) | | | | | ఇంగ్లీషు ఎగుమతుల వ్యాప్తి (శాతాల్లో) | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | ఉత్పత్తయిన వస్తువులు | ముడి పదార్థాలు | ఆహార పదార్థాలు | వర్గీకృతంకాని వస్తువులు | మొత్తం | ఉత్పత్తయిన వస్తువులు | ముడి పదార్థాలు | ఆహార పదార్థాలు | వర్గీకృతంకాని వస్తువులు | మొత్తం |
| 1857 | 11 | 34 | 22 | 23 | 100 | 90.9 | 4 | 4.9 | .2 | 100 |
| 1858 | 6 | 35 | 26 | 33 | 100 | 91.4 | 3.4 | 5.1 | .1 | 100 |
| 1859 | 6.5 | 40 | 15.5 | 38 | 100 | 91.5 | 3.8 | 4.6 | .1 | 100 |
| 1860 | 5.7 | 43.6 | 17.7 | 33 | 100 | 91.9 | 3.6 | 4.4 | .3 | 100 |
| 1861 | 5.8 | 46.5 | 15.3 | 32.4 | 100 | 90.4 | 4.8 | 4.8 | - | 100 |
| 1862 | 5 | 52 | 16 | 27 | 100 | 90.3 | 4 | 4.8 | .9 | 100 |
| 1863 | 3.7 | 58.7 | 10.6 | 27 | 100 | 91.0 | 4 | 4 | 1.0 | 100 |
| 1864 | 4 | 69.2 | 9.3 | 17.5 | 100 | 92.5 | 3.7 | 3.7 | .1 | 100 |
| 1865 | 3.5 | 68 | 12 | 16.6 | 100 | 92.1 | 3.6 | 3.6 | .7 | 100 |
| 1866 | 4.2 | 67.2 | 10.3 | 18.3 | 100 | 92 | 3.7 | 3.7 | .4 | 100 |
| 1867 | 4 | 58 | 11 | 27 | 100 | 92.2 | 3.8 | 3.7 | .3 | 100 |
| 1868 | 4 | 58.5 | 11.5 | 26 | 100 | 92 | 4.4 | 3.4 | .2 | 100 |
| 1869 | 4.8 | 60.5 | 14 | 20.7 | 100 | 92 | 4.2 | 3.1 | .7 | 100 |
| 1870 | 4.4 | 63.6 | 9 | 23 | 100 | 91 | 4 | 4 | 1.0 | 100 |
| 1871 | 3.7 | 65.3 | 11 | 20 | 100 | 90 | 4.4 | 4.9 | .7 | 100 |
| 1872 | 3.3 | 61.4 | 13.5 | 21.8 | 100 | 91.2 | 5.4 | 3.5 | .9 | 100 |

* భారతదేశానికి సంబంధించిన అంకెలను స్టాటిస్టికల్ అబ్‌స్ట్రాక్ట్ ఫర్ బ్రిటిష్ ఇండియా, రెండో నెంబర్ (1857-1860), పట్టిక నం.34, ఎనిమిదో నంబర్ (1864-1873), పట్టిక నం. 28 నుంచి గణించడం జరిగింది. ఇంగ్లాండుకు చెందిన అంకెలను, 'రాయల్ కమిషన్ ఆఫ్ ది డిప్రెషన్ ఆఫ్ ట్రేడ్ అండ్ ఇండస్ట్రీ, (1885) మొదటి నివేదికకు అనుబంధం C (పట్టిక నం. 2) నుంచి గణించడం జరిగింది. ఇందులో చిన్న మార్పు చేయడం జరిగింది. అసలు ప్రతిలో "ఉత్పత్తయిన" "పాక్షికంగా ఉత్పత్తయిన" అనే శీర్షికల కింద విడివిడిగా ఉన్న అంశాలను కలిపి 'ఉత్పత్తయిన' అనే శీర్షిక కిందికి తీసుకురావడమైంది. భారతీయ ఎగుమతులలోని "వర్గీకృతం కాని వస్తువులు"

## పట్టిక XVII

### భారతీయ పత్తి వర్తకం, పరిశ్రమ అభివృద్ధి

| నుంచి | 1870-71 నుంచి 1874-75 వరకూ | 1875-76 - 1879-80 వరకూ | 1880-81 - 1884-85 వరకూ | 1885-86 - 1889-90 వరకూ | 1890-91 - 1894-95 వరకూ |
|---|---|---|---|---|---|
| | వర్తకం వృద్ధి (ప్రతి అయిదు సంవత్సరాలలో సగటు వార్షిక పరిమాణాలు) | | | | |
| ముడిపత్తి దిగుమతులు - వేలు లేదా cxxb, | 23 | 52 | 51 | 74 | 89 |
| ముడిపత్తి ఎగుమతులు లేదా cxxb | 5,236 | 3,988 | 5,477 | 5,330 | 4,660 |
| నూలు దిగుమతులు | 33.55 | 33.55 | 44.34 | 49.09 | 44.79 |
| | పరిశ్రమ వృద్ధి (ప్రతి అయిదో సంవత్సరం చివర) | | | | |
| మిల్లుల సంఖ్య | 48 | 58 | 81 | 114 | 143 |
| కండెలు (Spinning) సంఖ్య-000 వదలడమైంది | 1000 | 1,471 | 2,037 | 2,935 | 3,712 |
| మగ్గాల సంఖ్య - 000 వదలడమైంది | 10 | 13 | 16 | 22 | 34 |
| నియామికమైన వ్యక్తుల సంఖ్య | ... | 39,537 | 61,836 | 99,224 | ... |

* Ranade's Essays on Indian Economics పు. 10లా.

భారతీయ ఉత్పత్తుల విస్తరణలో బాగా రూపు దిద్దుకొన్న మరొక పరిశ్రమ జనుము. పత్తి పరిశ్రమతో పోలిస్తే, భారతదేశంలో జనపపరిశ్రమ ఇటీవలి కాలం నాటిదే. పత్తి పరిశ్రమ కంటె భిన్నంగా యూరోపియన్ మూలధనం, యూరోపియన్ నిర్వహణ, యూరోపియన్ నైపుణ్యం ఈ పరిశ్రమను పెంచి పోషించాయి. అందువల్ల ఇది అనతికాలంలోనే ప్రత్తి పరిశ్రమలాగా బాగా పాతుకొనిపోయింది. పత్తిపరిశ్రమ కంటె మెరుగ్గా కాకపోయినా దాంతోపాటే బాగా వృద్ధిచెందింది. దీని చరిత్రలో నిరంతర ప్రగతి కనిపిస్తుంది. పట్టిక XVIIIలో ఈ విషయం గమనించవచ్చు.

## పట్టిక XVIII

### జనప పరిశ్రమ, వర్తకం ప్రగతి

| వృద్ధి | ప్రతి అయిదు సంవత్సరాల సగటు వార్షిక పరిమాణం | | | | |
|---|---|---|---|---|---|
| | 1870-71 నుంచి 1874-75 వరకు | 1875-76 నుంచి 1879-80 వరకూ | 1880-81 నుంచి 1884-85 వరకు | 1885-86 నుంచి 1889-90 వరకు | 1890-91 నుంచి 1894-95 వరకు |
| ఎగుమతులు:- | | | | | |
| ముడి జనుము, మిలియన్ Cwst | 5.72 | 5.58 | 7.81 | 9.31 | 10.54 |
| గోనెసంచులు, మిలియన్లలో | 6.44 | 35.96 | 60.32 | 79.98 | 120.74 |
| బట్ట, మిలియన్ గజాలు | ... | 4.71 | 6.44 | 19.79 | 54.20 |
| పరిశ్రమ ప్రగతి:- | | | | | |
| మిల్లుల సంఖ్య | ... | 21 | 21 | 24 | 26 |
| మగ్గాల సంఖ్య 000 - వదలడమైంది | ... | 5.5 | 5.5 | 7 | 8.3 |
| కండెలు (spindle) 000 -వదలడమైంది | ... | 88 | 88 | 138.4 | 172.4 |
| నియామికమైన వ్యక్తుల సంఖ్య (వేలలో) | ... | 38.8 | 38.8 | 32.7 | 64.3 |

ఉత్పత్తుల పట్ల పెరుగుతున్న ఈ ధోరణి ప్రభావం, భారతీయ వ్యవసాయ క్రమం మీద పరోక్షంగా లేకపోలేదు. 1870 సంవత్సరానికి పూర్వం, భారతీయ వ్యవసాయదారుడికి వాణిజ్యదృష్టి లేదని చెప్పవచ్చు. ఆనాడు వ్యక్తిగత స్వావలంబనకు ఇచ్చిన ప్రాధాన్యం, లాభార్జనకు ఇవ్వలేదు. 1870 తరువాత, వ్యవసాయం అనేది వ్యాపారంగా తయారైంది. రాను రానూ వ్యవసాయదారుడి కుటుంబావసరాల కంటె మార్కెట్ ధరల్లో ఎర్పడే హెచ్చుతగ్గులే పంటలను నిర్ధారించేవి ఈ పరిస్థిని పట్టిక XIXలో చక్కగా నిరూపించదమైనది.

## పట్టిక XIX

### భారతీయ వ్యవసాయ ఎగుమతుల ప్రగతి

| | 1868-69 | 1873-74 | 1877-78 | 1882-83 | 1887-88 | 1891-92 |
|---|---|---|---|---|---|---|
| గోధుమ | 100 | 637.41 | 2,313.47 | 5,168.56 | 4,914.37 | 11,001.44 |
| నల్లమందు | 100 | 118.38 | 123.63 | 122.47 | 120.20 | 116.82 |
| విత్తనాలు | 100 | 111.26 | 306.87 | 399.07 | 408.60 | 480.99 |
| బియ్యం | 100 | 131.66 | 119.64 | 208.20 | 186.55 | 220.36 |
| నీలిమందు | 100 | 116.91 | 121.57 | 148.17 | 140.76 | 126.33 |
| తేయాకు | 100 | 169.38 | 298.17 | 507.26 | 775.09 | 1,075.75 |
| కాఫీ | 100 | 86.04 | 69.99 | 66.81 | 64.59 | 74.11 |

రెండు శతాబ్దాలలోని ఆర్థిక పరిస్థితులలో ఆ విధమైన తారతమ్యం ఉండేది. రజత ప్రమాణదేశం క్రమంగా పురోగమించడం, స్వర్ణ ప్రమాణదేశం స్తంభించిపోవడం అనే ఈ అసాధారణ దృగ్విషయం, దాన్ని గమనించిన ఎంతోమంది పరిశీలకుల మనస్సుల్లో ఆలోచనను రేకెత్తించింది. అంతర్జాతీయ పోటీలో ఇంగ్లీషు ఉత్పత్తి తయారీదారులు తట్టుకోలేకపోవడమే దీనికి ప్రధాన కారణమని పేర్కొనడమైంది. యూరోపియన్ ప్రత్యర్థుల పోటీకి తట్టుకోలేని ఈ అశక్తతకు, యూరోపియన్ దేశాల పారిశ్రామిక, వాణిజ్య సూత్రావళిలో ఆ ఆవశ్యక విభాగంగా రూపొందిన రక్షణ టారిఫ్‌లూ సబ్సిడీలూ అమల్లో ఉండటమే కారణని పేర్కొనడం జరిగింది. భారతదేశంలో ఇట్లాంటి విధానమేదీ అమల్లోఉండేది కాదు. భారతదేశంలో వర్తకం స్వేచ్ఛాయుతంగా ఉండేది. పారిశ్రామిక రంగానికి రక్షణ ఉండేది కాదు. అయినప్పటికీ, లాంక్‌షైర్ కాటన్ స్పిన్నర్, జనప ఉత్పత్తిదారు, ఇంగ్లీషు గోధుమరైతులు భారతదేశంలోని తమ ప్రత్యర్థులతో పోటీపడలేకపోతున్నామని ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంలో మారకపు పతనమే ఇందుకు కారణమని భావించడ మైంది.*కొంతమందిని ఈ అభిప్రాయం ఆకట్టుకొంది. భారతీయ వర్తకం, దూర ప్రాచ్యానికి విస్తరించడం కూడా ఇందుకు కారణమని ఆరోపించడమైంది. వెండి, బంగారాల మధ్య మారకపు సామ్యం అస్తవ్యస్తం కావడం వల్ల స్వర్ణ, రజత ప్రమాణాలను ఉపయోగించే దేశాల మధ్య, పరస్పర పృథక్కరణం ఏర్పడిందని ఆరోపించడమైంది. ద్రవ్యప్రమాణంగా ఒకే లోహాన్ని ఉపయోగించే రెండు దేశాల మధ్య జరిగే లావాదేవీలో, పరస్పరం భిన్నమైన రెండు లోహాల ఉపయోగంవల్ల తలెత్తే అనిశ్చిత పరిస్థితిని తొలగించడం జరిగిందని పేర్కొనడమైంది. అట్లాంటి రెండు దేశాల మధ్య జరిగే వర్తకాన్ని, విభిన్న ప్రమాణాలు ఉపయోగించే రెండు దేశాల మధ్య జరిగే వ్యాపారంలో కంటె తక్కువ నష్టభయంతో, తక్కువ అసౌకర్యంతో నిర్వహించవచ్చు. విభిన్న ప్రమాణాలున్న దేశాల వర్తకంలోని ప్రతి లావాదేవీలలోనూ అనిశ్చిత పరిస్థితి చోటు చేసుకొంటుంది. అదనంగా వర్తక నిర్వహణ కవసరమైన యంత్రాంగానికి అదనపు వ్యయమవుతుంది. సమిష్టి ప్రమాణం అమల్లో ఉన్నందువల్ల వర్తకపు పరిస్థితిని అనిశ్చిత పరిస్థితులకు దూరంగా ఉంచాలనే దిశల +వైపు భారతీయ వర్తకాన్ని మళ్ళించాలనడాన్ని వెంటనే అంగీకరించడమైంది. అయితే వాణిజ్య పృథక్కరణలో భాగంగా, తూర్పు దేశాలు మార్కెట్లో నుంచి భారతీయ ఉత్పత్తిదారు, తన ఇంగ్లీషు ప్రత్యర్థిని తొలగించడం ఎందుకు సాధ్యమైందనే దానికి కారమం కనిపించటం లేదని భావించడమైంది. (చూడండి పట్టిక XX పు... 442)

---

* Cf. The Final Report of the Royal Commission on Gold and Silver part 1, para, 99-101, for a summary of the argument.

\+ ఈ కాలంలోని భారతీయ వర్తక విస్తరణను 432వ పుటలో అధోజ్ఞాపికలో చూపడమైంది.

వర్తకానికి సంబంధించి ఇట్లాంటి అస్తవ్యస్త పరిస్థితులకు దారితీసిన కారణాలు, తీవ్రమైన వివాదాస్పదాంశాలుగా రూపొందాయి.# ఆనాటి ద్రవ్యపరమైన అస్తవ్యస్త పరిస్థితులకు అంతర్జాతీయ వర్తకంలోని మార్పులే కారణమా అన్నది వివాదాస్పదమైన ఆంశం. దీనికి అవునని చెప్పేవారు, మారకంలో పతనం ఏర్పడటమనేది భారతీయ ఉత్పత్తిద్వారా అదనపు లాభం చేకూర్చినా ఇంగ్లీషు ఉత్పత్తి ద్వారా అదే జరిమానా విధించిందని వాదించడం ద్వారా తమ వాదాన్ని వివరించారు. అంతర్జాతీయ వాణిజ్య రంగంలో వ్యవస్థితమైన పోటీదారుల స్థానం బదిలీ కావడానికి బాధ్యత వహించే ఈ అదనపు లాభం సాధారణ గణనం మీదే ఆధారపడి ఉంది. వెండితో పోలిస్తే బంగారం విలువ పడిపోయినట్లయితే భారతీయ ఎగుమతిదారు, తన ఉత్పత్తికి మరిన్ని అదనపు రూపాయలు లభిస్తాయనీ ఆ విధంగా అతని పరిస్థితి మెరుగవుతుందన్న అదే కారణం వల్ల ఇంగ్లీషు ఉత్పత్తి దారుకు తక్కువ సావరిన్లే లభిస్తాయనీ ఆ విధంగా అతని పరిస్థితి క్షీణిస్తుందనీ పేర్కొనడమైంది. దీన్ని మరో విధంగా చెప్పాలంటే, మారకపు పతనం భారతీయ ఎగుమతి దారులకు

## పట్టిక XX

### తూర్పు మార్కెట్లకు పత్తి వస్తువుల ఎగుమతులు

| సంవత్సరాలు | నూలు, పౌండ్లు 000 వదిలివేయడమైంది | | విడి వస్తువులు, గజాలు, (piece) 000 వదిలివేయడమైంది | |
|---|---|---|---|---|
| | భారతదేశం నుంచి | యు.కె. నుంచి | భారతదేశం నుంచి | యు.కె. నుంచి |
| 1877- | 7,927 | 33,086 | 15,544 | 394,489 |
| 1878- | 15,600 | 36,467 | 17,545 | 382,330 |
| 1879- | 21,332 | 38,951 | 22,517 | 523,921 |
| 1880- | 25,862 | 46,426 | 25,800 | 509,099 |
| 1881- | 26,901 | 47,479 | 31,424 | 587,177 |
| 1882- | 30,786 | 34,370 | 29,911 | 454,948 |
| 1883- | 45,378 | 33,499 | 41,534 | 415,956 |
| 1884- | 49,877 | 38,856 | 55,565 | 439,937 |
| 1885- | 65,897 | 33,061 | 47,909 | 562,339 |
| 1886- | 78,242 | 26,924 | 51,578 | 490,451 |
| 1887- | 91,804 | 35,354 | 53,406 | 618,146 |
| 1888- | 113,451 | 44,643 | 69,486 | 652,404 |
| 1889- | 128,907 | 35,720 | 70,265 | 557,004 |
| 1890- | 141,950 | 37,869 | 59,496 | 633,606 |
| 1891- | 169,253 | 27,971 | 67,666 | 595,258 |

# See the evidence and memoranda by prof. Marshall and Nicholson before the Royal Commission on Gold and Silver (1886); also prof. Lexis; "The Agio on Gold and International Trade", in the Economic Journal, Vol. V. , 1895.

+ భారతీయ వర్తకం వ్యాప్తి

ప్రతి అయిదు సంవత్సరాలకు వార్షిక సగటు రూ. మిలియన్‌లలో

| దేశాలు | 1875-76నుంచి 1879-80 వరకూ | | | 1880-81 నుంచి 1884-85 వరకూ | | |
|---|---|---|---|---|---|---|
| | దిగుమతులు | ఎగుమతులు | మొత్తం | దిగుమతులు | ఎగుమతులు | మొత్తం |
| యునైటెడ్ కింగ్‌డమ్ | 323.68 | 278.15 | 601.83 | 434.45 | 344.22 | 778.67 |
| చైనా | 14.05 | 132.27 | 146.32 | 19.23 | 134.94 | 154.17 |
| జపాన్ | .02 | .33 | .35 | .19 | 2.09 | 2.28 |
| సిలోన్ | 5.74 | 22.97 | 28.71 | 5.35 | 16.37 | 21.72 |
| స్ట్రెయిట్స్ సెటిల్‌మెంట్ | 10.83 | 26.11 | 36.94 | 15.88 | 33.65 | 49.53 |

ప్రతి అయిదు సంవత్సరాలకూ వార్షిక సగటు. రూ. మిలియన్లలో

| దేశాలు | 1985-86 నుంచి 1989-90 వరకూ | | | 1890-91 నుంచి 1894-95 వరకూ | | |
|---|---|---|---|---|---|---|
| | దిగుమతులు | ఎగుమతులు | మొత్తం | దిగుమతులు | ఎగుమతులు | మొత్తం |
| యునైటెడ్ కింగ్‌డమ్ | 510.47 | 360.59 | 871.06 | 526.24 | 338.40 | 864.64 |
| చైనా | 21.64 | 134.54 | 156.18 | 28.69 | 133.30 | 161.90 |
| జపాన్ | .25 | 7.27 | 7.52 | 1.51 | 14.44 | 15.95 |
| సిలోన్ | 5.86 | 20.56 | 26.42 | 6.42 | 31.18 | 37.60 |
| స్ట్రెయిట్స్ సెటిల్మెంట్ | 20.09 | 42.54 | 62.63 | 23.32 | 52.56 | 75.88 |

అదనపు లాభం సమకూర్చడం, ఇంగ్లీషు ఎగుమతిదారులకు జరిమానా విధించడం అనే వాదానికి అంకగణిత నియమ నిశ్చయత్వం ఉంది. ఈ సూత్రం నుంచి, ఆనాటి వర్తకం, పారిశ్రామిక పరిస్థితి సంబంధించిన కొన్ని ముఖ్యమైన అనుమతులను రూపొందించుకొనేంత స్వయంసిద్ధంగా ఈ సూత్రం ఉందని దీన్ని రూపొందించిన వారు భావించారు. అట్లాంటి అనుమతుల్లో, ఇది వెండిని ఉపయోగించే దేశాల నుంచి ఎగుమతులను ప్రోత్సహించి, దిగుమతులకు అవరోధం కల్పించిందనేది ఒకటి. మారకపు పతనం అనేది ఇంగ్లీషు ఉత్పత్తిదారులను వెండిని ఉపయోగించే దేశాల్లో ఇతరుల కంటె ఎక్కువగా అభ్యర్థుల పోటీకి సరిచేసిందనేది రెండో అనుమతి. ప్రస్తుతం, అట్లాంటి ఫలితాలు మారకపు పతనాన్ని అనుసరిస్తాయని చెప్పగలమా? మారకపు పతనానికి సంబంధించిన బహిరంగ ప్రకటన నేపథ్యానికి వెళ్ళి, వెండికి సంబంధించి బంగారు విలువను నిర్ధారించిందేమిటని విచారిస్తే పైన పేర్కొన్న అనుమతి అంగీకారయోగ్యం కాదని తోస్తుంది. బంగారం, వెండి మధ్య ఉన్న నిష్పత్తి కేవలం బంగారం ధరలకూ వెండి ధరలకూ మధ్య ఉన్న నిష్పత్తికి చెందిన విలోమం మాత్రమే. దీన్ని నిరాక్షేపణీయమైన అనుపాతంగా గ్రహించవలసి ఉంటుంది. అందువల్ల వెండికి సంబంధించి బంగారు ధర పడిపోయినట్లయితే బంగారం రూపంలో

మాపనం చేసే ఇంగ్లీషు ధరల పతనానికీ వెండిలో మాపనం చేసే భారతీయ ధరల పెరుగుదలకూ దారితీసే సర్వసాధారణ దృగ్విషయానికి అది ప్రతిరూపంగా ఉంటుంది. మారకపు పతనానికి అట్లాంటి వ్యాఖ్యానం చెప్పుకొన్నట్లయితే ఎగుమతులను పెంచడానికీ దిగుమతులను తగ్గించడానికీ ఇది ఎట్లా తోడ్పడుతుందో అర్థం చేసుకోడం కష్టమవుతుంది. అంతర్జాతీయ వర్తకమనేది ఒక దేశం మీద మరొక దేశానికి గల సానుకూల పరిస్థితుల మీద ఆధారపడి ఉంటుంది. ఆ దేశం పాటించే షరతులను, ఆ దేశంలోకి ప్రవేశించే వస్తువుల తులనాత్మక వ్యయం నియంత్రిస్తుంది. అందువల్ల ఈ వస్తువుల తులనాత్మక వ్యయంలో మార్పులు వస్తే తప్ప రెండు దేశాల మధ్య ఉండే వాస్తవిక వర్తకపు షరతులలో మార్పుండదనేది స్పష్టమైన విషయం. సర్వత్రా బంగారు ధరలలో ఏర్పడే పతనాన్ని సర్వత్రా వెండి ధరలలో ఏర్పడే పెరుగుదల అనుసరించినట్లయితే భారతదేశం, తన ఎగుమతిని తగ్గించుకోడం లేదా మరో వస్తువుకు దిగుమతిని పెంచుకోడం తప్ప ఏ వస్తువు విషయంలో అయినా ఎగుమతులను పెంచుకోగలుగుతుందని పేర్కొనే ద్రవ్యపరమైన అస్తవ్యస్త పరిస్థితి ఏర్పడింది. పతనమవుతున్న మారకపు సమస్యాపరంగా చూస్తే ద్రవ్యపరమైన ఈ అస్తవ్యస్త పరిస్థితి, ఒకదాని కంటె ఎక్కువగా మరో వర్తకాన్ని అణచివేయదు. మారకపు పతనం లేదా పెరుగుదల అనేది కేవలం సాధారణ ధరల స్థాయిని వ్యక్తం చేసేదే అయినప్పుడు అన్ని వస్తువుల ఉత్పత్తిదారులూ సమానంగా దెబ్బతింటారు. మారకపు పతనం వల్ల కట్లరీ వర్తకం కంటె పత్తి వర్తకం లేదా గోధుమవర్తకం ఎక్కువగా దెబ్బతింటుందనడంలో అర్థం లేదనిపిస్తుంది. మారకపు అస్తవ్యస్త పరిస్థితి వల్ల, సాధారణంగా గానీ నిర్దిష్ట వస్తువుల విషయంలో గానీ అమల్లో ఉన్న వర్తకపు సంబంధాలు ఏమాత్రం దెబ్బతినవు. అంతేకాకుండా భారతీయ ఎగుమతిదారుకు లాభం చేకూర్చి, ఇంగ్లీషు ఉత్పత్తిదారుకు నష్టం కలిగించే అంశమేదీ అందులో లేదు. మారకం అనేది రెండు ధరల స్థాయిల నిష్పత్తి అనుకొంటే ఎక్కువ కొనుగోలుశక్తిగల తక్కువ సావరిన్‌లను పొందే ఇంగ్లీషు ఉత్పత్తిదారు, తక్కువ కొనుగోలుశక్తిగల ఎక్కువ రూపాయలను పొందే భారతీయ ఉత్పత్తిదారు కంటె ఏ విధంగా దయనీయంగా ఉంటుందో అర్థం చేసుకోవడం కష్టం. ఈ సందర్భంలో ఆచార్య మార్షల్ చూపిన సామ్యం చాలా చక్కగా సరిపోతుంది. మారకపు పతనం, ఇంగ్లీషు ఉత్పత్తిదారుకు నష్టానికీ భారతీయ ఉత్పత్తిదారుకు లాభాన్ని కలిగిస్తుందని భావించడం, కేవలం పది అడుగుల ఎత్తులో ఉన్న నౌక కాబిన్‌లో ఒక మనిషి ఉన్నట్లయితే, నౌక పండ్రెండు అడుగుల లోతు ద్రాణి (trengh)లోకి మునిగినప్పుడు ఆ వ్యక్తి తలపగిలిపోతుందని భావించినట్లుగా ఉంటుంది. వాస్తవానికి నౌక మీద ప్రయాణీకుడి మీదా పనిచేసే ఒకే శక్తి రెండు సందర్భాల్లోనూ ఒకేరకమైన చలనాలు ఉత్పత్తి చేసినప్పుడు నౌక నుంచి మనిషిని వేరు చేయడం వల్ల ఈ భ్రమ కలుగుతుంది. అదేవిధంగా, భారతీయ ఉత్పత్తిదారు, ఇంగ్లీషు ఉత్పత్తిదారు ఇద్దరిమీదా ఒకేరకమైన శక్తి పనిచేసినప్పుడు మారకంలో మార్పు అనేది రెండు దేశాలకు చెందిన సాధారణ ధరలస్థాయిల్లో మరింత సర్వసాధారణమైన

మార్పులో ఒక భాగమే అవుతుంది. ఆ విధంగా ఇంగ్లీషు, భారతీయ ఉత్పత్తిదారుల పరిస్థితిలో మంచి - చెడ్డలు సమానంగా ఉంటాయి. ఉన్న భేదమల్లా తమ తమ వ్యవహారాలలో ఇంగ్లీషు ఉత్పత్తిదారు తక్కువ కౌంటర్లను ఉపయోగిస్తే భారతీయ ఉత్పత్తిదారు ఎక్కువ కౌంటర్లను ఉపయోగిస్తాడు.

భారతదేశంలోని వస్తువుల పరంగా ఏర్పడిన వెండి పతనం కంటె ఇంగ్లాండులో బంగారుపరంగా ఏర్పడిన వెండి పతనం, ఎక్కువగా ఉన్నప్పుడు మాత్రమే భారతీయ ఉత్పత్తిదారుకు అదనపు లాభమూ, ఇంగ్లీషు ఉత్పత్తిదారుకు నష్టమూ చేకూరుతాయనేవి స్పష్టం. అట్లాంటి సందర్భంలో భారతీయ ఉత్పత్తిదారు, తన వస్తువులను ఇంగ్లాండులో వెండికి మారకం చేసుకోవడం ద్వారాస్పష్టమైన లాభం పొందుతాడు. ఆ విధంగా భారత దేశంలోని వస్తు సేవల కంటె ఎక్కువ విలువగల మాధ్యాన్ని పొందుతాడు. అయితే అట్లాంటి భావనకు ఔచిత్యం లేనట్లు తోస్తుంది. వెండి రూపంలోని బంగారం ధర, సాధారణంగా వస్తువుల బంగారు ధరకు భిన్నంగా పడిపోవడానికి కారణం కనిపించదు లేదా ఇంగ్లాండులోనూ భారతదేశంలోనూ ఉన్న వెండి ధరల మధ్య ఎక్కువ తేడా ఎందుకుంటుందో కారణం తెలియదు. అట్లాంటి మాధ్యభావనలు నిరాధారం కాదని గణాంక వివరాలు చూపుతాయి. (చూడండి పట్టిక XXI, పు...446)

సరుకుల కంటే వేగంగా వెండివిలువ పడిపోతూ ఉన్నట్లయితే, భారతదేశంలోనివెండి ధరలు ఇంగ్లాండులోని వెండి ధరల కంటె తక్కువగా ఉన్నట్లయితే దానికి ఇంగ్లాండు నుంచి భారతదేశంలోకి వచ్చిపడే వెండి ప్రవాహమే కారణమని మనం భావించడం స్పష్టమైన విషయం. అసలు వాస్తవాలు ఏమిటి? భారతదేశానికి అసాధారణమైన రీతిలో వెండి వచ్చిపడకపోవడమే కాకుండా, 1871-93 మధ్యకాలంలో ఏ వెండి దిగుమతులు, ఆ కాలానికి ముందున్న ఇరవై సంవత్సరాలలో కంటె చాలా తక్కువ స్థాయిలో ఉన్నాయి.* భారతదేశంలోని వెండి ధరలు, విదేశంలోని వెండి ధరలున్నట్లుగానే ఉన్నాయనే వాస్తవానికి ఇది సంపూర్ణ వివరణ అవుతుంది. పర్యవసానంగా భారతీయ ఉత్పత్తిదారుకు తన వర్తకం మీద అదనపు లాభం సాధించే అవకాశం చాలా తక్కువ.

సమస్యకిది పూర్వదృక్పథంగా భావించినప్పటికీ తన పురోగతికి తాను పొందిన అదనపు లాభమే కారణమని భారతీయ ఉత్పత్తిదారు అంగీకరించాడు. అట్లాంటి స్థితి నందుకొన్న అతను సహజంగానే భారత కౌన్సిల్‌లో తలపెట్టే ఏదయినా సంస్కరణను వ్యతిరేకించాడు. ఎందుకంటే ప్రభుత్వం శాపంగా పరగణించిన మారకపుపతనాన్ని అతను వరంగా భావించాడు. అయితే భారతీయ ఉత్పత్తిదారు అభిప్రాయం ఎంత నిజమని

* చూడండి. అధ్యాయం 1లోని వెండి దిగుమతులలో అంకెలు. అయితే 1872-1893 మధ్యకాలంలో భారతదేశంలోకి వచ్చిపడ్డ వెండి ప్రలోహాన్ని వెండి రూపంలో బంగారు ధర పతనం ఎంత సన్నిహితంగా అనుసరించిందో గమనించవలసి ఉంటుంది.

## పట్టిక XXI

## భారత, ఇంగ్లాండు దేశాల మధ్య ధరలు, వేతనాలు, వెండి చలనాలు

| భారతదేశంలోకి నికర వెండి దిగుమతులు | | వెండి రూపంలో బంగారం ధర సూచీసంఖ్య | సంవత్సరాలు | భారతదేశంలో వస్తువుల రూపంలో వెండి ధరల సూచీ సంఖ్య | భారతదేశంలో వేతనాల సూచీ సంఖ్య | ఇంగాండులో వస్తువుల బంగారం ధరల సూచీ సంఖ్య | ఇంగాండులో వేతనాల సూచీ సంఖ్య |
|---|---|---|---|---|---|---|---|
| సంవత్సరాలు | మొత్తం రూ. | | | | | | |
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 |
| 1871 - 72 | 6,587,296 | 99.7 | 1871 | 100 | - | 100 | 100 |
| 1872 - 73 | 739,244 | 99.2 | 1872 | 105 | - | 109 | 105.8 |
| 1873 - 74 | 2,530,824 | 97.4 | 1873 | 107 | 100 | 111 | 112 |
| 1874 - 75 | 4,674,791 | 95.8 | 1874 | 116 | 101 | 102 | 113 |
| 1875 - 76 | 1,640,445 | 93.3 | 1875 | 103 | 97 | 96 | 111.6 |
| 1876 - 77 | 7,286,188 | 86.4 | 1876 | 107 | 98 | 95 | 110 |
| 1877 - 78 | 14,732,194 | 90.2 | 1877 | 138 | 97 | 94 | 109.8 |
| 1878 - 79 | 4,057,377 | 86.4 | 1878 | 148 | 99 | 87 | 107 |
| 1879 - 80 | 7,976,063 | 84.2 | 1879 | 135 | 100 | 83 | 105.8 |
| 1880 - 81 | 3,923,612 | 85.9 | 1880 | 117 | 99 | 88 | 106.5 |
| 1881 - 82 | 5,381,410 | 85.0 | 1881 | 106 | 99 | 85 | 106.5 |
| 1882 - 83 | 7,541,427 | 84.9 | 1882 | 105 | 100 | 84 | 106.5 |
| 1883 - 84 | 6,433,886 | 83.1 | 1883 | 106 | 102 | 82 | 108 |
| 1884 - 85 | 7,319,581 | 83.3 | 1884 | 114 | 101 | 76 | 109 |
| 1885 - 86 | 11,627,028 | 79.9 | 1885 | 113 | 106 | 72 | 108 |
| 1886 - 87 | 7,191,743 | 74.6 | 1886 | 110 | 105 | 69 | 107 |
| 1887 - 88 | 9,319,421 | 73.3 | 1887 | 111 | 114 | 68 | 108 |
| 1888 - 89 | 9,327,529 | 70.4 | 1888 | 119 | 112 | 70 | 109.8 |
| 1889 - 90 | 11,012,078 | 70.2 | 1889 | 125 | 112 | 72 | 113 |
| 1890 - 91 | 14,211,408 | 78.4 | 1890 | 125 | 113 | 72 | 118 |
| 1891 - 92 | 9,165,684 | 74.3 | 1891 | 128 | 118 | 72 | 118 |
| 1892 - 93 | 12,893,499 | 65.5 | 1892 | 141 | 110 | 68 | 117.4 |
| 1893 - 94 | 13,759,273 | 58.5 | 1893 | 138 | 119 | 68 | 117.4 |

రెండో వరసను 1898 I.oc. పట్టిక 2, అనుబంధం II నుంచి గ్రహించబడినది. ముందు, అయిదు, ఆరు, ఏడు వరుసలను 1897 మార్చి జర్నల్ ఆఫ్ ది స్టాటిస్టికల్ సొసైటీ లోని 'భారతదేశంలో వెండి ధరలు', అట్కిన్సన్ నుంచి తీసుకోడమైంది. ఎనిమిదో వరసను ఇంట్రడక్షన్ టు ది స్టడీ ఆఫ్ ప్రైజెస్ (1912), పట్టిక 1, వరుస 1 పు. 150లో డబ్ల్యు. టి. లేటన్ ఇచ్చిన అంకెల ఆధారంగా అవ్యతమైంది. 1871వ సంవత్సరానికి 100గా రీస్కేల్ చేయడమైనది.

తోచినప్పటికీ, ఎగుమతుల వర్తకం వల్ల అదనపు లాభం చేకూరుతుందని సర్వసాధారణంగా భావించిన భావనతో దీన్ని జతచేయకపోతే ఈ అభిప్రాయం పట్ల అంత సానుభూతి చూపించడం జరగదు. ఆ విధంగా మారకపు పతనమనేది దేశం మొత్తానికి లాభం చేకూర్చే వనరనే ప్రజా విశ్వాస నియమంగా రూపొందింది. ఎగుమతి వర్తకం వల్ల అదనపు లాభం చేకూరుతుందా? అనేది ప్రస్తుత సమస్య. అలా చేకూరేట్లయితే ప్రతి మారకపు పతనమూ అదనపు లాభం చేకూర్చాలి. అయితే యూరోప్‌లో వెండి తరుగుదల ఏర్పడకముందే భారతదేశంలో వెండి తరుగుదల ఏర్పడిందనుకోండి. అప్పుడు, ఆ విధంగా ఏర్పడిన మారకపు పతనం వల్ల భారతీయ ఎగుమతి దారుకు అదనపు లాభం చేకూరుతుందా? పైన వివరించినట్లుగా, తన ఉత్పత్తికి అతను పొందిన వెండితో అతను భారతదేశంలో ఎక్కువ వస్తుసేవలను కొనుగోలు చేయగలిగినప్పుడు మాత్రమే బారతీయ ఎగుమతి ద్వారా అదనపు లాభం చేకూరే అవకాశం ఏర్పడుతుంది. ఇదే విషయాన్ని మరింత సరళమైన రీతిలో చెప్పాలంటే, అతనికి చేకూరే అదనపు లాభమనేది అతను ఉత్పత్తి చేసిన వస్తువుకు, అతని పరివ్యయం (outlay) ధరలకూ మధ్య ఉన్న తేడా మాత్రమే.

దీన్ని మనస్సులో ఉంచుకొని, భారతదేశంలో మొదట వెండి తరుగుదల ఏర్పడినట్లయితే, భారతీయ మారకంలో ఏర్పడ్డ అట్లాంటి పతనం, అతని వర్తకం మీద అదనపు లాభం చేకూర్చడానికి బదులుగా నష్టం చేకూరుస్తుందని మనం కచ్చితంగా చెప్పవచ్చు. అట్లాంటి సందర్భంలో, భారతీయ మారకం అంటే వెండికి బంగారు ధర పడిపోయినప్పటికీ ఇంగ్లాండులోని బంగారు ధరలకు భారతదేశంలోని వెండి ధరలకూ మధ్య ఉన్న నిష్పత్తి మరింత పడిపోయిందని భారతీయ ఎగుమతిదారు భావిస్తాడు. అంటే తన వస్తువుకు అతను పొందే ధర, అతను ఖర్చుపెట్టిన పరివ్యయం కంటె తక్కువని అతను భావిస్తాడు. భారతదేశంలో వెండి పతనం కాకముందే యూరోప్‌లో పతనమైందా అనే విషయం కచ్చితంగా రుజువు కాలేదు.* ఆ విధంగా జరిగినప్పటికీ, మారకపు పతనం వల్ల నష్టమేర్పడటానికి ఉన్న అవకాశం, అదనపు లాభం ఏమన్నా ఉంటే ఆ అదనపు లాభం, వాస్తవానికి ఎగుమతి వర్తకం మీద చేకూరిన అదనపు లాభం కాదు. దేశంలోని సాధారణ ధరల స్థాయికీ నిర్ణీత వస్తు సేవల ధరలస్థాయికీ మధ్య ఉన్న వ్యత్యాస ఫలితమే ఆ లాభం. దేశంలో ఎగుమతి వర్తకం లేకపోయినప్పటికీ ఇది లభిస్తుంది.

ఆ విధంగా, అదనపు లాభమనేది కరెన్సీలో ఏర్పడే సాధారణ తరుగుదల ఫలితమే. భారతదేశంలోని వస్తు సేవలన్నిటిలో ఇది ఒకే రకమైన పద్ధతిలో ఉండదు కాబట్టి ఈ అదనపు లాభం ఉనికిని గమనించడం జరుగుతుంది. ఏ కాలంలో అయినా, సాధారణ ధరలస్థాయి పడిపోతూ ఉన్నప్పటికీ కొన్ని వస్తువుల ధరలు పెరుగుతూ ఉండటం మనందరికీ

* చూ. Infra, Chap. IV.

తెలుసు. మరోవైపు సాధారణ ధరలస్థాయి పెరుగుతూ ఉంటే నిర్ణీత వస్తువుల ధరలు పడిపోతు ఉండటం కూడా కూడా తెలుసు. అయితే ఇట్లాంటి వ్యతిరేక చలనాలు చాలా అరుదుగా ఉంటాయి. చాలా తరచుగా జరిగేదేమంటే కొన్ని రకాల వస్తు సేవలు ఒకే దిశలో చరిస్తున్నప్పటికీ వాటి ధరలు, సాధారణ ధరల స్థాయికి సమానమైన వేగాన్ని అందుకోకపోవడం. సాధారణ ధరలు పడిపోయినప్పుడు, ప్రతి ఉద్యోగికి చెందిన మొత్తం పరివ్యయంలో అత్యంత పెద్ద అంశాలయిన వేతనాలూ ఇతర స్థిరాదాయాలూ అదే నిష్పత్తిలోనే పడిపోవనే విషయం స్పష్టమే. అంతే కాకుండా సాధారణ ధరలు పెరిగినప్పుడు సైతం అవి సాధారణ ధరలంత వేగంగా పెరగవు. సాధారణంగా వెనకబడే ఉంటాయి. 1873-93 మధ్యకాలంలో, భారతదేశంలాంటి రజత ప్రమాణ దేశంలోనూ ఇంగ్లాండు లాంటి స్వర్ణ ప్రమాణ దేశంలో జరుగుతున్న దిదే (చూ.చార్టు IV). ఇంగ్లాండులో ధరలు పతనమయ్యాయి కానీ ఆ మేరకు వేతనాలు పడిపోలేదు. భారతదేశంలో ధరలు పెరిగాయి కానీ ఆ మేరకు వేతనాలు పెరగలేదు. ఇంగ్లీషు ఉత్పత్తిదారు నష్టపోవడమంటూ జరిగి ఉంటే దానికి కారణం భారతీయ ప్రత్యర్థి చర్య కాదు. ఇంగ్లీషు ఉత్పత్తిదారు ఉత్పత్తుల ధరలు పడిపోయినప్పటికీ ఇంగ్లీషువారి ఉద్యోగుల వేతనాలు అలాగే ఉండిపోవడమే అందుకు కారణం. భారతీయ ఉత్పత్తిదారుకు అదనంగా లాభం చేకూరడమంటూ జరిగి ఉంటే దానికి కారణం. ఇంగ్లీషు ప్రత్యర్థిని నష్టపరచడం కాదు. అతని ఉత్పత్తుల ధరలు పెరిగినప్పటికీ అతని ఉద్యోగులకు అధిక వేతనాలు చెల్లించకపోవడమే అందుకు కారణం.

అందువల్ల, పతనమవుతున్న మారకం, వ్యవస్థితమైన వర్తక సంబంధాలను అంతర్జాతీయ వర్తకంలోకి ప్రవేశించిన వస్తువులను అస్తవ్యస్తం చేయదు. దీనికి ఆపాదించదగిన దేమన్నా ఉంటే, ఆర్థిక ప్రోత్సాహకంలో దానికి అవకాశం ఉండటమే. అయితే దీనికొక ప్రేరేపక శక్తిని సరఫరా చేసినంతవరకూ లేదా ప్రోత్సాహకాన్ని తీసేంత వరకూ సామాజిక సంపద పంపిణీలో మార్పులు తీసుకురావడం ద్వారా ఈ విధంగా చేయడమైంది. ధరలు పతనమవుతున్న ఇంగ్లాండు విషయంలో కష్టాలుపడ్డది యజమాని; ధరలు పెరుగుతున్న భారతదేశం విషయంలో బాధలోపడ్డది వేతనాలు పొందే వ్యక్తి. ఈ రెండు సందర్భాల్లోనూ సమాజానికి సంబంధించినంత వరకూ అన్యాయం జరిగింది. కరెన్సీ సంస్కరణ చేపట్టడం, సులభతరమైంది. కరెన్సీ సంస్కరణ అవసరాన్ని ఇంగ్లాండులో గుర్తించడమైంది; కానీ భారతదేశంలో ఈ సంస్కరణ పట్ల చాలామంది విముఖులైనట్లు తోస్తుంది. కొంతమందికి రజత ప్రమాణానికి చెందిన స్థిరత్వం, శక్తిమంతమైన విజ్ఞాపన అయింది ఎందుకంటే భారతీయధరలు 1873 స్థాయి కంటె మించి పెరిగాయని సాక్ష్యం చూపడంలో వారు విఫలమయ్యారు. మరికొంతమందికి పడిపోతున్న మారకానికి చెందిన అదనపులాభాన్ని మారకాన్ని స్థిరీకరించడం ద్వారా సులభంగా వదులుకోలేని గొప్పవరంలా తోచింది. ఈ రెండు అభిప్రాయాల్లో ఉన్న అసత్యం స్పష్టమైందే. భారతదేశంలో ధరలు గణనీయంగా పెరిగాయి. ఒక వేళ అదనపు లాభం

పటం IV

## భారతదేశంలోనూ ఇంగ్లాండులోనూ ధరలు, వేతనాలు, 1873-93



ఉన్నప్పటికీ అది వేతనాలు పొందేవారికి నష్టమయింది. ఆ విధంగా ఇంగ్లీషు కరెన్సీ సంస్కరణ కంటె భారత కరెన్సీని సంస్కరించడం అత్యవసరమని భావించడమైంది. కేవలం మానసిక దృక్పథం నుంచి చూస్తే పెరుగుతున్న ధరలు, పడిపోతున్న ధరల మధ్య ఎన్నుకోడానికి చాలాఉంది. కానీ సంపద పంపిణీ మీద వాటి పనితీరును దృష్టిలో పెట్టుకొని చూస్తే విలువను మార్చే, సాపేక్షంగా పేదవాడయినవారి నుంచి సాపేక్షంగా సంపన్నులయిన వారికి సంపదను బదిలీచేసే మధ్యస్థ సాధనంగా రూపొందే ప్రమాణానికి సానుకూలంగా చెప్పడానికి చాలా తక్కువ ఉంటుంది. "విలువ స్థిరత్వం లేని ద్రవ్యం గొప్ప మోసం" అని స్క్రోపె (Scrope) అన్నాడు. కచ్చితంగా, విలువ తరిగిన ద్రవ్యాన్ని గొప్ప మోసంగా పరిగణించవలసి ఉంటుంది. ఆ విధంగా ఉన్నప్పుడు, పటిష్ఠమైన కరెన్సీకి దూరంగా ఉన్న భారతీయ వర్తక, పరిశ్రమల అభ్యుదయం, కరెన్సీ అనేది మృతకరెన్సీ అనే వాస్తవం వల్ల కొనసాగింది. మారకపు పతనం, స్థిరాదాయాలలో ఉన్న అధికభాగం భారత ప్రజలకు నష్టం కలిగించింది. ప్రభుత్వం, ప్రభుత్వానికిచెందిన యూరోపియన్ అధికారులతో సమానంగా ఈ ప్రజలు కూడా రజత ప్రమాణానికి చెందిన అస్థిరత వల్ల ఇబ్బందుల పాలయ్యారు.

వెండి పతనం ఆ విధంగా ఉంది. కానీ దానివల్ల ఏర్పడిన ఆర్థిక ఇబ్బందులూ సామాజిక అన్యాయాలూ అది ఉత్పత్తిచేసిన దుష్పరిణామాలను క్రోడీకరించలేదు. పతనాన్ని అనుసరించి వచ్చిన పెచ్చు తగ్గులు పతనం కంటె మరింతగా కలవరపరిచాయి. (చూ. చార్టుV)

రూపాయి మారకపు విలువలో పతనం కారణంగా ఏర్పడ్డ పెచ్చుతగ్గులు, భారత ప్రభుత్వ కలవరాన్ని మరింత తీవ్రతరం చేశాయి. గౌరవనీయులయిన శ్రీ బేరింగ్ (Baring) * అభిప్రాయంలో

'తులనాత్మకంగా పరిశీలిస్తే, రూపాయి విలువ అసౌకర్యం ఏర్పరిచేంత తక్కువగా ఉందనడం వాస్తవం కాదు. భారతీయ కోశ వ్యవస్థను ఏ విలువ రూపాయి కయినా సర్దుబాటు చేయడం బాగా కష్టమయితే కావచ్చు కానీ అది మాత్రం సాధ్యమవుతుంది రూపాయి విలువ అస్థిరంగా ఉండటమే ప్రభుత్వానికీ వర్తకానికీ అసౌకర్యం కలిగిస్తూ ఉంది. భారతీయ కరెన్సీలో, భారత ప్రభుత్వ వార్షిక బాధ్యతలను కచ్చితంగా పేర్కొనడం అసాధ్యం. బంగారం, వెండి

రూపాయి - స్టెర్లింగ్ మారకంలో నెలవారీ పెచ్చుతగ్గులు

* Financial Statement, 1883-84, p. 26

పటం -V

రూపాయి - స్టెరింగ్ మారకంలో నెలవారీ ఎగుడు దిగుడులు



సాపేక్ష విలువలో ఏర్పడే వ్యత్యాసాలకు అనుగుణంగా ప్రతి సంవత్సరం ఈ బాధ్యతలను తాజాగా అంచనా వేయవలసి ఉంటుంది. ఒక్క సంవత్సరానికయినా శ్రమాదాయకమయిన అంచనా వేయడం కష్టమవుతుంది."

అట్లాంటి హెచ్చుతగ్గుల కారణంగా బడ్జెట్ వాస్తవ మార్కెట్ రేటుగా ఉండే ఏ రేటు నయినా రూపొందించడం జరగదు. ఉన్న పరిస్థితుల ననుసరించి, ఒక నిర్ణీత సంవత్సరంలోని సగటు మీద నిర్ణయించిన రేటు, బడ్జెట్ రేటు నుంచి ఎక్కువగా విభేదిస్తుంది. ఆర్థిక మంత్రి మాటల్లో చెప్పాలంటే ప్రభుత్వ విత్తవిధానాలనేవి "యదార్థ జూదం"గా తయారయ్యాయి. స్టెర్లింగ్ చెల్లింపులకు సంబంధించి రూపాయి వ్యయంలో ఆకస్మికమైన, ముందుగా ఊహించని మార్పుల వల్ల వార్షిక బడ్జెట్ ఎంతగా అస్తవ్యస్తమవుతుందో తెలుసుకోడానికి 453 పుటలోని పట్టిక XXII కొంతవరకూ తోడ్పడవచ్చు

మారకంలో ఏర్పడే హెచ్చుతగ్గుల ఫలితంగా ప్రభుత్వ విత్తమే అట్లాంటి అనిశ్చిత పరిస్థితులకూ లోను కాగా ప్రయివేట్ వర్తకం కూడా ఇంచుమించు స్పెక్యులేషన్ విషయంగా రూపొందింది. మారకంలో హెచ్చుతగ్గులు ఏర్పడటమనేది అంతర్జాతీయ వర్తకంలో సాధారణ విషయమే. అయితే ఈ హెచ్చుతగ్గులు వర్తక, పారిశ్రామిక రంగాల్లో అస్థిరత్వం ఏర్పరచకుండా ఉండాలంటే ఆ హెచ్చుతగ్గులకు కొన్ని నిశ్చిత పరిమితులుండాలి. ఈ పరిమితులు నిశ్చయించదగిన వైనట్లయితే, వర్తకం, దాని అంచనాలో తగు రీతిలో నిశ్చయంగా ఉంటుంది. మారకంలో స్పెక్యులేషన్, వ్యవస్థిత స్వామ్యం నుంచి విభేదించే స్పష్టమైన విచలనాల పరిమితుల పరిధిలో పరిమితమవుతుంది. మరో విధంగా చెప్పాలంటే, పరిమితులు అస్పష్టంగా ఉన్నప్పుడు, వర్తకానికి సంబంధించిన అంచనాలన్నీ తల్లకిందులవుతాయి. మారకంలో స్పెక్యులేషన్ అనేది న్యాయబద్ధమైన వర్తక స్థానాన్ని ఆక్రమిస్తుంది. ప్రస్తుతం, రెండు దేశాలూ ఒకేరకమైన విలువ ప్రమాణాన్ని రూపొందించికొన్నట్లయితే ఆ రెండు దేశాల మధ్య మారకంలో హెచ్చుతగ్గులు పరిమితమవుతాయనేది స్పష్టమైన విషయం. అట్లాంటి సమిష్టి విలువ ప్రమాణం లేనిచోట, పరిమితులున్నప్పుడు అవి ఆచరణాత్మక ప్రయోజనాన్నందించడంలో అంత నిశ్చయాత్మకంగా ఉండవు. బంగారు, వెండి దేశాల మధ్య సమిష్టి విలువ ప్రమాణం నాశనంకాగా, స్థిరమైన మారకపు సామ్యంలో ఏర్పడ్డ విభేదం, ఆ దేశాల మధ్య ఉన్న మారకపు హెచ్చుతగ్గుల మీద పరిమితులను తొలగిస్తుంది. ప్రమాణ కొలమానానికి చెందిన విలువలో ఏర్పడ్డ అట్లాంటి విచలనాల ఫలితంగా 'రషెస్ అండ్ పాసెస్' ద్వారా స్పెక్యులేషన్ ద్వారా ప్రగతి సాధించిన వర్తకం జ్వరగ్రస్తంగా (feverishly) క్రియాశీలకమైంది.*

వర్తకం ప్రగతి స్థిరత్వం మీద ఆధారపడుతుందనేది వాస్తవంగా దీన్ని నిరాకరించే వరకూ ప్రత్యక్ష సత్యం.

* Evid, Indian Currency Committee, 1898, G. 6,290, 9,808-10.

## పట్టిక XXII

### మారకపు హెచ్చు తగ్గులు, బంగారు చెల్లింపులకు సంబంధించి రూపాయి వ్యయంలో హెచ్చుతగ్గులు*

| ఆర్థిక సంవత్సరం | ఆర్థిక సంవత్సరం బడ్జెట్ రూప కల్పన ప్రాతిపదిక అయిన అంచనా వేసిన మారకపు రేటు | | ఆ సంవత్సరం సగటు వాస్తవంగా నిర్ణయించిన మారకపు రేటు | | అంచనావేసిన, నిర్ణయించిన మారవురేట్లు మధ్య వచ్చిన మార్పులకు పర్యవసానమైన స్టెర్లింగ్ చెల్లింపులకు సంబంధించి రూపాయి వ్యయంలో మార్పులు | |
|---|---|---|---|---|---|---|
| | | | | | పెరుగుదల | తరుగుదల |
| | S. | d. | S. | d. | రూ. | రూ. |
| 1874 - 75 | 1 | 10.375 | 1 | 10.156 | 15,91,764 | - |
| 1875 - 76 | 1 | 9.875 | 1 | 9.626 | 19,57,917 | - |
| 1876 - 77 | 1 | 8.5 | 1 | 8.508 | - | 76,736 |
| 1877 - 78 | 1 | 9.23 | 1 | 8.791 | 38,43,050 | - |
| 1878 - 79 | 1 | 8.4 | 1 | 7.794 | 56,87,129 | - |
| 1879 - 80 | 1 | 7 | 1 | 7.961 | - | 84,40,737 |
| 1880 - 81 | 1 | 8 | 1 | 7.956 | 4,24,722 | - |
| 1881 - 82 | 1 | 8 | 1 | 7.895 | 10,17,482 | - |
| 1882 - 83 | 1 | 8 | 1 | 7.525 | 37,46,890 | - |
| 1883 - 84 | 1 | 7.5 | 1 | 7.536 | - | 3,62,902 |
| 1884 - 85 | 1 | 7.5 | 1 | 7.308 | 18,97,307 | - |
| 1885 - 86 | 1 | 7 | 1 | 6.254 | 56,82,638 | - |
| 1886 - 87 | 1 | 6 | 1 | 5.441 | 65,17,721 | - |
| 1887 - 88 | 1 | 5.5 | 1 | 4.898 | 71,90,097 | - |
| 1888 - 89 | 1 | 4.9 | 1 | 4.379 | 77,98,400 | - |
| 1889 - 90 | 1 | 4.38 | 1 | 4.566 | - | 27,31,892 |
| 1890 - 91 | 1 | 4.552 | 1 | 6.09 | - | 2,35,51,744 |
| 1891 - 92 | 1 | 5..25 | 1 | 4.733 | 80,09,366 | - |

* Combined Srim Signatures given in the Find Report at the Gold and Silver Commission, P.40 and in APP. II , P. 270 to the Report of the Indian Currency Committee, 1893

ప్రభుత్వం స్థిరంగా ఉండి, పరపతి సమకూరి, పరిస్థితులన్నీ సమంగా ఉన్నప్పుడు ఆరోగ్యకరమైన వ్యవస్థాపనకు సంబంధించి దీని ప్రాముఖ్యాన్ని అంచనా వేయడం కష్టం. అయితే ఆ స్థిరత్వానికి చెందిన గొప్ప అవరోధం ఏమంటే, అస్థిరత్వం ఆవరించుకొన్న ప్రాంతాల్లో స్థిరత్వం ఏర్పాటు చేయడానికి వ్యాపారస్తులు ప్రతిచోటా వివిధరకాల సాధనాలను ఉపయోగించడం. ప్రతిచోటా ఆసన్నమయిన మార్పుల గురించి వ్యాపారులను ముందుగానే హెచ్చరించే, వ్యాపార భారమితులు నెలకొన్నాయి. ఆ విధంగా వ్యాపారులు తమ వ్యవహారాలలో సకాలంలో మార్పులు తీసుకొనిరావడం ద్వారా ఆసన్నమయిన మార్పులను ఎదుర్కోవడానికి ముందుగానే సిద్ధం కాగలుగుతున్నారు. భీమావ్యాపారం మొత్తం, ఆర్థిక జీవనానికి స్థిరత్వం సమకూర్చడానికి ఉద్దేశించడమైంది. వస్తువులకూ వాటి పరిమాణాలకూ మధ్య వాస్తవానుపాతాన్ని నిర్ధారించగల ప్రామాణిక కొలమానాలను నిర్వహించే ఆవశ్యకత, క్రమబద్ధంగా ఏర్పాటయిన ప్రభుత్వాలన్నిటికీ ఏర్పడింది. ప్రతి నాగరిక దేశమూ తన ప్రామాణిక కొలమానాలను నిర్వచించే శ్రద్ధాపూర్వకమైన కచ్చితత్వమూ ఆప్రామాణిక కొలమానాలు మార్పు చెందడంతో పరిరక్షించడానికి నిర్వహించే పెద్ద యంత్రాంగమూ కూడా తన సభ్యులు వ్యతిరేకంగా గానీ కార్పొరేట్ హోదాల్లో గానీ కుదుర్చుకొన్న ఒప్పందాలను సంతృప్తి పరచడం పట్ల హామీ ఇవ్వడానికీ సంక్షిప్త వ్యక్తీకరణకు సమకూర్చడానికీ సంబంధించి ఒక ఆర్థిక సమాజం ఇచ్చే అధిక ప్రాముఖ్యానికి సాక్షీభూతాలుగా ఉంటాయి.

సముదాయానికి చెందిన ప్రామాణిక కొలమానాలూ సముదాయ చర్యలు ఎంత ముఖ్యమైనప్పటికీ వీటన్నిటిలోకీ ఆ సముదాయ విలువ ప్రమాణం అత్యంత ముఖ్యమైంది. * భార కొలమానాలూ ప్రమాణ కొలమానాల ప్రమేయం నిర్ణీత లావాదేవీల్లోనే ఉంటుంది. పౌండును, బుషెల్‌ను చేర్చి గజాన్ని మార్చినట్లయితే ఆ మార్పువల్ల ఏర్పడే చెడు పరిణామాల పరిధి తులనాత్మకంగా పరిమితమై ఉంటుంది. కానీ విలువ ప్రమేయం సర్వత్రా విస్తరిస్తుంది.

"దీనికొక ఒప్పందం (contract) అంటూ లేదని" పీల్ * ప్రకటించాడు. "దీనివల్ల ప్రభావితం కాని ప్రభుత్వం లేదా ప్రయివేట్, జాతీయ, వ్యక్తిగత ఒప్పందం అంటూ ఉండదు. వాణిజ్య వ్యవస్థాపనం వర్తకపు లాబాలు, సమాజానికి చెందిన దేశీయ సంబంధాలన్నిటిలోనూ చేసిన ఏర్పాట్లు, కార్మిక వేతనాలు, గరిష్ఠ, కనిష్ఠ మొత్తాలకు సంబంధించిన విత్తపరమైన లావాదేవీలు, జాతీయ రుణం, జాతీయ వ్యయానికి చెందిన ఏర్పాటు, అత్యల్ప డినామినేషన్‌కు చెందిన నాణేనికి జీవితావసరాల మీద గల ఆ దేశం అన్నీ కూడా" విలువ ప్రమాణంలో ఏర్పడే మార్పుల వల్ల ప్రభావితమవుతాయి. ప్రతి ఒప్పందమూ, అది చివరికి సరుకులకు సంబంధించిన ఒప్పందం అయినప్పటికీ, ప్రాథమికంగా

+ Cs. Harris, An Essay upon money and coins (reprinted by J.R. Mc Culloch in his volume of Scarce Tracts on Money, part I, chap. II par-21; part II, Chap. II pars 3, 11, 13, and 20)

* Cf. his speech dated May 6, 1844, delivered during the commons debates on the Bank Charter Act. Hansard, Vol. XXXIV, p. 720

విలువకు సంబంధించిన ఒప్పందం కావడమే ఇందుకు కారణం. అందువల్ల బరువు, పరిమాణం విషయాల్లో మాత్రమే ప్రామాణికతను నిర్వహించడం సరిపోదు. సరుకుల్లో ఒకదానికీ సంబంధించిన ఒప్పందం, నిర్ణీత కొలమానానికి అనుగుణంగా ఉండవచ్చు కానీ విలువల ప్రమాణంలో మార్పుల కారణంగా విలువలకు సంబంధించి ఆ ఒప్పందం నిష్ఫలం కావచ్చు. దాని విలువ ప్రమాణానికి చెందిన స్థిరత్వాన్ని పరిరక్షించే బాధ్యత, క్రమబద్ధమైన సమాజానికి చెందిన ప్రతి ప్రభుత్వం మీదా ఉంటుంది. అయితే సమాజం ఒప్పందం దిశలో ప్రగతి సాధిస్తున్న కొద్దీ దీని ప్రాముఖ్యం నిస్సందేహంగా పెరిగిపోతుంది. అప్పుడు, సమాజానికి చెందిన ఒప్పందపరమైన ప్రాతిపదిక పరిరక్షణ అనేది అమూల్యమైన విలువ ప్రమాణం పరిరక్షణకు సమానమవుతుంది.

డెబ్బైలలో అపమార్గం పట్టిన శాసన నిర్మాతలవల్ల పతనావస్థకు చేరుకొన్న సమిష్టి విలువ ప్రమాణాన్ని పునరుద్ధరించే పనిని, మరింత నష్టం జరగకుండా ఉండటానికి ఇంకేమాత్రం ఆలస్యం లేకుండా ప్రారంభించాలని భావించడమైంది. ఇంతకు ముందు వివరించిన ఆ శాసనం వల్ల ఉద్భవించిన పర్యవసానాలు, పరిస్థితిని చక్కదిద్దకుండా వదలలేనంత తీవ్రమైనవి. మరింత నష్టం వాటిల్లక ముందే పునర్నిర్మాణ ప్రయత్నాలు ప్రారంభించాలనే విషయం, వర్తక సంబంధాల ద్వారా అనుసంధానమైన ప్రపంచం, తన కరెన్సీ వ్యవస్థ లన్నిటినీ సమిష్టి ప్రమాణం మీద ఉండాలని పట్టుబట్టుతుందనే విషయాన్ని నిరూపిస్తుంది.

□ □

# అధ్యాయం IV
# స్వర్ణప్రమాణ దిశగా

స్థిరమైన ద్రవ్య పరిస్థితుల స్థాపన సహజంగానే సాధారణ ప్రమాణ విలువ పునరుద్ధరణపై చాలావరకు ఆధారపడి ఉంటుంది. ఈ లక్ష్యం సులువైనదిగా అనిపించినా దానిని సాధించడం అంత సులభమైన విషయం కాదు. దీనిని ఆచరణలో పెట్టేందుకు ముందుగా రెండు మార్గాలు కనిపిస్తాయి. సాధారణ లోహాన్నే కరెన్సీగా స్వీకరించడం అందులో మొదటి మార్గం. ప్రపంచంలో ముఖ్యమైన దేశాలన్నీ స్వర్ణ ప్రమాణాన్నే అమలుచేస్తున్నందువల్ల రజత ప్రమాణ దేశాలన్నీ స్వర్ణ ప్రమాణానికి అనుకూలంగా తమ రజత ప్రమాణాన్ని వదులుకోవాలి. ఇక రెండవ మార్గం ఏమిటంటే, స్వర్ణ, రజత ప్రమాణ దేశాలు తమ కరెన్సీలను అట్లాగే అట్టిపెట్టుకుని ఆ రెండు లోహాలను ఒక సాధారణ ప్రమాణ విలువను రూపొందించేందుకు వాటి మధ్య స్థిరమైన మారకపు నిష్పత్తిని ఏర్పాటు చేయడం.

భారతీయ కరెన్సీ సంస్కరణకై సాగిన ఆందోళనకు సంబంధించిన చరిత్ర అంతా ఈ రెండు ఉద్యమాల చరిత్రే. అయితే, స్వర్ణ ప్రమాణాన్ని ప్రవేశపెట్టేందుకు సాగిన ఉద్యమం ఇందులో మొదటిగా రంగాన్ని ఆక్రమించుకుంది. 1868 నాటి నోటిఫికేషన్ వైఫల్యం విధానవైఫల్యంగా పేర్కొనవచ్చు. అయితే భారతదేశంలో స్వర్ణ ప్రమాణం కోసం అరవైలలో ప్రారంభమైన ఉద్యమం దేశంనుంచి పూర్తిగా కనుమరుగుకాలేదు. ఈ ఉద్యమానికి ఇంకా జీవం ఉందన్న వాస్తవం నాలుగు సంవత్సరాల తరువాత, సర్ ఆర్. పెంపుల్ భారత ఆర్థిక మంత్రి అయిన పిమ్మట, 1872 మే 15 నాటి మెమోరాండం*లో దానిని పునరుద్ధరించడం ద్వారా ప్రదర్శితమైంది. స్వర్ణ ప్రమాణానికి సంబంధించి ఆయన ఒక ముఖ్యమైన అంశంలో తనకంటే ముందు స్వర్ణ ప్రమాణాన్ని కోరిన వారితో విభేదించాడు. ఆ భేదం ఏమిటంటే ఆయన ముందున్న వారంతా బ్రిటిష్ సావరిన్‌నే భారతదేశంలో స్వర్ణ కరెన్సీ ప్రధాన యూనిట్‌గా చేయాలని లక్ష్యంగా పెట్టుకోగా, ఆయన ఆ స్థానాన్ని భారత స్వర్ణ నాణెం "మొహర్" కు ఇవ్వాలని అభిలషించారు. సావరిన్ రేటును సరిగ్గా నిర్ధారించడమన్న సమస్య ఆయనకు ముందున్న వారిని అంతగా ఆందోళనకు గురిచేసినప్పుడు, వారు ఇదే పనిని అంతకు మునుపే ఎందుకు చేయలేదు అన్న అంశం కొద్దిగా ఆశ్చర్యం కలిగిస్తుంది. భారత టంకశాలలు చాలాకాలం క్రితం నుంచి "మొహర్" ను ముద్రిస్తున్నందువల్ల దానికి సరిగ్గా రేటు నిర్ధారించే వీలుండడమే కాకుండా భారత దేశంలో స్వర్ణ కరెన్సీకి దానిని ప్రధాన యూనిట్‌గా చేసే అవకాశం కూడా ఉంది. అయినా వారా పనిని చేయలేదూ

---

* 1898 భారత కరెన్సీ కమిటీ నివేదిక అనుబంధం 1, నెం. 12 గా ముద్రితమైంది.

అంటే దానికి కారణం వారు ఒకే దెబ్బకు రెండు పిట్టలను కొట్టాలని ఆత్రుత పడటమే. సావరిన్‌ను కరెన్సీగా స్వీకరించాలనే వారి ఆలోచన, భారత దేశంలో స్వర్ణకరెన్సీకి మద్దతు నివ్వడంతోపాటుగా, అప్పట్లో ప్రచారంలో ఉన్న అంతర్జాతీయంగా నాణేలకు సారూప్యత తీసుకురావాలన్న ఉద్యమాన్ని పెంపొందించడానికి ఉద్దేశపూర్వకంగా చేసినదే. ఈ సారూప్యత విషయంలో సావరిన్‌తో పోల్చి చూసినప్పుడు "మొహర్" ఉపయుక్తత కొంచెం తక్కువగానే ఉంది. అయితే సర్ రిచర్డ్ టెంపుల్ రంగం మీదకు వచ్చేసరికి, ఏదో ఒక సార్వజనీన నాణాన్ని అంతర్జాతీయంగా స్వీకరించాలన్న భావన చాలా వేగంగా క్షీణించసాగింది. వీటన్నిటి ఫలితంగా లార్డ్ హాలిఫ్యాన్స్ అధ్యక్షత వహించిన "అంతర్జాతీయ నాణాలపై ఇంగ్లీష్ కమిషన్" తన నివేదికలో ఇంగ్లీషు సావరిన్ ప్రమాణంలో ఎటువంటి మార్పును తీసుకురాకూడదని ప్రకటించింది. ఇటువంటి విస్తృత సమస్యను పరిశీలనలోకి తీసుకోవాల్సిన చిక్కులివీ లేకపోవడంతో సావరిన్ స్థానంలో మొహర్‌ను కరెన్సీ యూనిట్‌గా స్వీకరించాలని సర్. ఆర్. టెంపుల్ స్వేచ్ఛగా సిఫారసు చేయగలిగాడు.*

ఆయన ఇలా రాశాడు. "పదిహేను, పది ఐదు రూపాయలను సూచించే బంగారు నాణాలు ఉన్నాయి. స్వర్ణ, రజత సాపేక్ష విలువకు సంబంధించి పెద్ద మొత్తాలను ఈ నాణేలు సరిగ్గా సూచించేవిగానే కనిపిస్తున్నాయి.... అందువల్ల... మొదటిచర్యగా, ఆ పరిమితమొత్తాలకు స్వర్ణనాణాలను చట్టబద్ధమైన ద్రవ్యంగా ప్రకటించాలి; రూపాయితో ఈ బంగారు నాణాలు స్థిరమైన సంబంధం కలిగి ఉండడం కొనసాగాలి; కొంతకాలానికి అపరిమిత మొత్తాలకు రూపాయినే చట్టబద్ధమైన ద్రవ్యంగా అనుమతించాల్సిన అవసరం రావచ్చు. అప్పుడు తాత్కాలికంగా అతి క్లిష్టతరమైన ద్వంద్వ ప్రమాణాన్ని అనుసరించాల్సి వస్తుంది. ఈ ద్వంద్వ ప్రమాణాల సంధికాలం ఎంత తక్కువ కాలం వీలైతే అంత తక్కువ కాలం ఉండాలి. రజతాన్ని నామమాత్రపు నాణాలుగా తగ్గించి కేవలం చిన్న మొత్తాలకు మాత్రమే దానిని చట్టబద్ధమైన ద్రవ్యంగా చేయాలి; అంతిమంగా స్వర్ణమే ఏకైక చట్టబద్ధ ప్రమాణంగా ఉండాలి".

పది రూపాయిలకు 120 గ్రాముల ప్రామాణిక బంగారాన్ని అంటే 110 గ్రాముల మేలిమి బంగారాన్ని నిష్పత్తిగా ఆయన ప్రతిపాదించాడు.+ ఈ నిష్పత్తి విషయంలో సర్

* "అయినప్పటికీ", ఆయన ఇలా అన్నారు "10 రూపాయిల 4 అణాల విలువను సావరిన్‌ను చట్టబద్ధమైన ద్రవ్యంగా చేయడానికి నేను అభ్యంతరం చెప్పను. అయితే సావరిన్ విలువ కేవలం పదిరూపాయిల కంటె కొంచెం ఎక్కువగా మాత్రమే ఉంది. దీనివల్ల దానిని వెండిలోకి మార్చేటప్పుడు లెక్కకు ఇబ్బంది రావచ్చు. భారతదేశంలో సావరిన్‌ను ద్రవ్యంగా వినియోగించే విషయంలో ఉన్న లోపం ఇదే. ఈ అభ్యంతరాన్ని కనుక గుర్తించి ఆ లోపాన్ని తొలగించగలిగితే సావరిన్‌ను చట్టబద్ధ ద్రవ్యంగా చేయడానికి నేను పట్టుబట్టను. అయితే ప్రస్తుతమున్న రేటులోనే సావరిన్‌ను మన కోశాగారాలు తీసుకోవడాన్ని మనం అన్ని పరిస్థితుల్లోనూ కొనసాగించాలి."

+ ఇది 15 : 1 నిష్పత్తి. ఈ నిష్పత్తి బంగారాన్ని తక్కువగా విలువ కట్టింది.

చార్లెస్ ట్రావెల్యన్ ‡ చూపిన తెగువను ఆయన చూపలేదు. స్వర్ణ కరెన్సీ పథకం విషయంలో ఆయనెంత స్థిరంగా ఉన్నాడూ అంటే స్వర్ణానికి అనుకూలంగా ఈ నిష్పత్తిని మార్చేందుకు కూడా ఆయన సిద్ధమయ్యాడు. నిష్పత్తి సమస్య గురించి ఆయన ఇలా పేర్కొన్నాడు. నిష్పత్తిని "భారత ప్రభుత్వం తప్పనిసరిగా నిర్ణయించగలగాలి. స్వర్ణ కరెన్సీని స్వీకరించిన ప్రతి దేశం ఈ నిష్పత్తిని నిర్ణయించింది. నిస్సందేహంగా ఇది క్లిష్టతరమైన, ముఖ్యమైన సమస్యే. అయితే ఇది పరిష్కరింపజాలలేనిది కాదు. దీనిని తప్పనిసరిగా పరిష్కరించితీరాలి".

స్వర్ణ కరెన్సీ కోసం చేసిన మొట్టమొదటి ప్రతిపాదన స్థూల స్వరూపం అది. వెండి విలువ పతనం ప్రారంభం కాకమునుపు ఈ ప్రతిపాదన చేయబడింది. అందువల్లే ఈ ప్రతిపాదనలో వెండి విలువ తరుగుదలను నిరోధించే అంశాల కంటే పాత విధానంలోని అంశాలు ఎక్కువగా ఉన్నాయి. ఈ ప్రతిపాదనలోని ప్రధానమైన బలం అదే. కరెన్సీ మార్పుకు వ్యయం లేకుండా చేసుకోవాలని భావిస్తున్న సరైన సమయంలో ఈ ప్రతిపాదన చేయబడింది. ఈ వ్యయమే కరెన్సీ మార్పుకు సంబంధించి తరువాత కాలంలో వచ్చిన పలు పథకాలకు ప్రతిబంధకంగా మారి అవి విఫలమవడానికి కారణం అయింది. అంతే కాకుండా, ఈ మెమోరాండాన్ని ప్రభుత్వానికి సమర్పించిన సమయంలో, ముంచుకొస్తున్న ముప్పు గురించి ప్రభుత్వానికి ఎటువంటి హెచ్చరికలు లేవనుకోవడానికి లేదు. ఎందుకంటే వెండిని ద్రవ్యంగా రద్దుచేసే ప్రభంజనం అంతకు రెండు సంవత్సరాల ముందే ప్రారంభమైంది.* కాని ప్రభుత్వం ఈ ప్రతిపాదనపై ఎటువంటి చర్యతీసుకోలేదు. అందుకు గల కారణాలేమిటో ఎవరికీ తెలియదు.

స్వర్ణ కరెన్సీని ప్రవేశపెట్టేందుకు భారతీయ మింట్‌మాస్టర్లలో కడుసమర్థుడైన కల్నల్ జె.టి.స్మిత్ రెండవ పథకాన్ని రూపొందించాడు. పతనమౌతున్న మారకపు విలువకు ఆయన పథకం స్పష్టమైన విరుగుడు.+ భారతీయ మారకాలు, వెండి‡ అనే కరపత్రంలోని మొదటివ్యాసంలో ఆ పథకం వివరించబడింది. ఆయన మాటల్లో ఆ పథకం ఈ క్రింది విధంగా ఉంది.

---

‡ అధ్యాయం 1 చూడండి.

* ఈ ప్రతిపాదన ప్రతిపాదించబడినప్పుడు లార్డ్ నార్త్‌బ్రూక్ వైస్రాయిగా ఉన్నారు. 1898 ఇ.సి.సి. ముందు ఆయన సాక్ష్యమిస్తూ 'ఆ సమయంలో బంగారం ధర పెరుగుతున్నందువల్ల దానిని అమలుచేయడం అసాధ్యమైందని' సూచించారు. ఇది చారిత్రకంగా అసత్యం. కాకపోతే ప్రతిపాదించబడిన చాలాకాలానికి ఇది పరిశీలనలోకి తీసుకోబడిందనేది మాత్రం వాస్తవం; ప్రశ్న 8,447.

+ సావరిన్‌ను యూనిట్‌గా తీసుకొని భారత దేశంలో స్వర్ణ ప్రమాణాన్ని అమలు చేయాలంటూ అరవైలలో సాగిన ఉద్యమంలో ఆయన అంతకు మునుపు పాల్గొన్నారు. అయితే ఆ ఉద్యమం అంతర్జాతీయ నాణాల సారూప్యతకు మద్దతుగా జరిగింది. భారతదేశంలో స్వర్ణకరెన్సీ, బ్రిటిష్ సావరిన్‌ను ప్రవేశపెట్టడానికి తీసుకోదలచిన చర్యలకు సంబంధించిన ప్రతిపాదనలు తదితర అంశాలపై ఆయన వ్యాఖ్యానను చూడండి. లండన్ 1868

‡ లండన్, ఎఫింగ్ హామ్ విల్సన్, 1876.

"6. ఇప్పటికే వచ్చిన తగ్గుదల కారణంగా భారత మారకపు ద్రవ్యాన్ని తిరిగి దాని సాధారణ స్థితికి పునరుద్ధరించడమన్న లక్ష్యాన్ని సాధించడం కొద్ది సంవత్సరాల క్రితం కంటే ఇప్పుడు మరింత కష్టమన్న విషయం త్రోసిపుచ్చలేనిది. అయినప్పటికీ, నిర్ణయించిన చర్యలు తీసుకున్నట్లయితే దేశీయ (భారత) చెల్లింపులకై కరెన్సీకి దాని పూర్వవిలువను ఎటువంటి దిగ్భ్రమ, గందరగోళం లేకుండా పునరుద్ధరించడానికి ఇంకా సమయం మించి పోలేదని విశ్వసించేందుకు తగిన ఆధారాలు కనిపిస్తున్నాయి. ఇందుకు ప్రధానంగా తీసుకోవల్సిన చర్య ఏమిటంటే, ప్రైవేటు అకౌంటులో వెండి నాణాలను ముద్రించడం నిలిపి వేయాలి. అదే సమయంలో విదేశాలలో తయారైన వెండి నాణాల దిగుమతిని లేదా కనీసం వాటి చెలామణిని నిరుత్సాహపరిచేందుకు, బంగారు నాణాలను ముద్రించేందుకై టంకశాలలను ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలి.

7. ఇది ఏ విధంగా అమలు జరుగుతుందో నేను వివరిస్తాను.

8. భారత సామ్రాజ్య అంతర్గత వాణిజ్యం విస్తరించింది. విస్తరిస్తోంది.....

9. కారణమేదైనప్పటికీ, ఈ శతాబ్దారంభకాలం నాటినుంచి భారత అంతర్గత వాణిజ్యానికి నిరంతరంగా, అదనపు కరెన్సీ అవసరమవుతూనే ఉంది. గత ముప్పయి ఎనిమిది సంవత్సరాలలో సగటున సాలీనా ఐదు మిలియన్ స్టెర్లింగ్ పౌండ్ల విలువగల కరెన్సీ అదనంగా అవసరమవుతోంది. ఇదికాక, ఇదే కాలంలో బంగారు ఎగుమతుల కంటే దిగుమతులు సగటున సాలీనా రెండున్నర మిలియన్ స్టెర్లింగ్ పౌండ్లు అధికంగా ఉంటున్నాయి. గత ఇరవై సవంత్సరాలలో ఇది నాలుగు మిలియన్ల కంటే ఎక్కువగా ఉంది.

10. ఇటువంటి పరిస్థితులలో, రూపాయిల సరఫరాను నిలిపి వేస్తే వస్తువుల కంటె రూపాయల విలువ పెరుగుతూ, బంగారుతో సమానమయ్యే వరకు, అంటే పదిహేను సంవత్సరాల క్రితం ఉన్న పదిరూపాయిలకు ఒక సావరిన్ రేటుకు సమానమయ్యే వరకూ, పెరుగుతూ పోవడం తప్పని సరి పరిణామంలా కనపడుతోంది.

11. ఆ దశకు చేరుకున్న తరువాత, నాణాల కోసం బంగారాన్ని టంకశాలలకు విధిగా వ్యాపారవేత్తలకు ప్రయోజనకరమవుతుంది. మారకపు ద్రవ్యం విషయంలో మెరుగుదల రాక ముందే, బంగారు నాణాలకు వచ్చే ప్రీమియం కారణంగా వారాపనిని చేస్తారుకూడా.

12. ఈ పద్ధతి ద్వారా బంగారం క్రమంగా భారత దేశానికి తీసుకు రాబడుతుంది. ఇంతకు మునుపు చెప్పినట్లుగా చెలామణీలో ఉన్న ద్రవ్యానికి అదనంగా సాలీనా కనీసం ఐదు మిలియన్ స్టెర్లింగ్ పౌండ్ల ద్రవ్యావసరాలకు సరిపడా బంగారం భారత దేశంలోకి వస్తుంది. వెండి నాణాలు మరింక (కరెన్సీలోకి) అనుమతించబడవు. అవి అక్కడ పోగుబడిపోతాయి.

13. "అందువల్ల నా ప్రతిపాదన ఏమిటంటే, ప్రైవేటు వ్యక్తుల తరఫున వెండి నాణేలను ముద్రించడం, వెండిపై అడ్వాన్సులు ఇవ్వడాన్ని ముందుగా తగిన నోటీసు ఇచ్చిన తరువాత నిలిపి వేయాలి, వెండిని తీసుకొని దానిని నాణాలుగా చేయడం ప్రభుత్వానికి తప్పని సరి చేస్తున్న 1870 నాటి 20వ చట్టంలోని భాగాన్ని రద్దు చేయాలి; రజత కరెన్సీ ఉపయోగం ఉందని ప్రభుత్వం ఎప్పుడు భావించితే అప్పుడు దానిని ప్రవేశ పెట్టే అధికారాన్ని ప్రభుత్వం తన చేతుల్లోనే అట్టి పెట్టుకోవాలి. ఔన్సు ప్రామాణిక బంగారాన్ని, 38 రూపాయిల 14 అణాల మింట్ రేటు చొప్పున ప్రభుత్వమే కొనుగోలు చేసి దానిని సావరిన్, అర్ధసావరిన్ (38 రూపాయిల 15 అణాలను సూచించేటట్లు) నాణాలుగా లేదా పది లేదా ఐదు రూపాయిల విలువగల నాణాలుగా ముద్రించి వాటిని డిమాండబుల్ (అడిగితే ఇచ్చే) ద్రవ్యంగా కాకుండా చట్టబద్ధమైన ద్రవ్యంగా ప్రకటించాలి. ప్రస్తుత వెండినాణాలను ఇంతకు మునుపు లాగానే చట్టబద్ధమైన ద్రవ్యంగా కొనసాగించాలి.*

స్మిత్ పథకం నివేదింపబడేనాటికి వెండి విలువ పతనమై ఆ పథకానికి చెప్పుకోతగిన మద్దతు రాసాగింది. స్మిత్ పథకానికి వాణిజ్య వర్గాల మద్దతు ఉందన్న విషయం బెంగాల్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ 1876 జూలై 15 నాటి తీర్మానంలో ప్రస్ఫుటమైంది. ఆ తీర్మానం ఇలా అభ్యర్థించింది." నాణాల కోసం సమర్పించిన వెండినంతటినీ భారత టంకశాలలు తప్పని సరిగా గ్రహించేటట్లు చేస్తున్న 1870 నాటి XXIII చట్టంలోని 19వ క్లాజును, దేశంలోకి పంపబడిన వెండికి సమానంగా కరెన్సీ శాఖ నోట్లను జారీ చేయడం తప్పని సరి చేస్తున్న 1871 నాటి III చట్టం లోని క్లాజు (బి) లోని సెక్షన్ IIను తాత్కాలికంగానైనా రద్దుచేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. ఇది అవశ్యం. అలా రద్దుచేసిన ప్రతిసారి లేదా మరలా నోటీసు ఇచ్చే వరకూ ఏ విదేశంనుంచైనా రూపాయి నాణాలను దిగుమతి చేసుకోవడాన్ని చట్ట వ్యతిరేకమైన చర్యగా చేయాలి." కలకత్తా వాణిజ్యవేత్తల సంఘం కూడా ఇదే విధమైన అభిప్రాయాన్ని వెలుబుచ్చింది. ఈ సమయానికి, పతనమైన మారకపు ద్రవ్యం కూడా భారత ప్రభుత్వానికి చురుకు పుట్టించింది. 1876-77 సంవత్సరపు ఆర్థిక ప్రకటనలో విలియం మ్యూర్ ఈ విధంగా పేర్కొన్నారు.

"వెండి విలువలో హఠాత్తుగా వచ్చిన తరుగుదల, దాని పర్యవసానంగా ఇంగ్లాండ్‌లో భారత ప్రభుత్వం చెల్లించాల్సిన చెల్లింపులు సాలీనా దాదాపు పదిహేను మిలియన్ స్టెర్లింగ్‌ల చొప్పున పెరగడం నిస్సందేహంగా భవిష్యత్తుపై చీకటి ఛాయలు ప్రసరింపచేస్తోంది. ఏ కోణం నుంచి చూసినా ఇది చాలా తీవ్రమైన ప్రమాదమని పేర్కొనవచ్చు. అయితే అది

* రూపాయి స్టెర్లింగ్ మారకపు విలువను 2షి. బంగారంగా చేయడానికి గాను దీనిని రూపొందించారు. 1876లో రూపాయ స్టెర్లింగ్ మారకపు విలువ 1షి. 9645పె. గా ఉంది. ఇది బంగారంపై నిస్సందేహంగా ప్రీమియంను కలిగించి ఉండేది. అయితే రూపాయి నాణాల ముద్రణను నిలిపివేయడం వల్ల దాని విలువ పెరిగినందువల్ల ఈ ప్రీమియం మటుమాయమైంది.

ఇంత వరకు భారత ఆర్థిక వనరులకు ముప్పుగా పరిణమించలేదు. ప్రస్తుత సంవత్సరంలో ముప్పుగా ఉన్న ఈ చెల్లింపులకంటే ఎక్కువగా యుద్ధం, కరువు, కాటకాలు నష్టాలను తెచ్చిపెట్టాయి. అయితే అటువంటి వైపరీత్యాలు గడిచి పోయాయి. వాటి వల్ల వచ్చిన నష్టం పరిమితమైంది. అటువంటి నష్టాలు కలిగినప్పుడు తగిన సహాయం చేయడం వల్ల ఆర్థిక పరిస్థితి చక్కబడి స్థిరపడింది. ప్రస్తుతం ఆందోళన కలిగిస్తున్న కారణం అటువంటిది కాదు. దాని తక్షణ ప్రభావాలు చాలా తీవ్రమైనవి.... ప్రస్తుత సమస్యకు మరింత ప్రాధాన్యతను జోడిస్తున్న అంశం ఏమిటంటే సమస్యకు అంతం కానరావడం లేదు. భవిష్యత్తు అనిశ్చితంగా ఉంది".*

ఇటువంటి పరిస్థితులలో ముంచుకొస్తున్న ప్రమాదం నుంచి ఇతరులను కాకపోయినా కనీసం తనను తాను రక్షించుకోవడానికైనా ప్రభుత్వం ఏదో ఒక రకమైన చర్య చేపడుతుందని ఆశించడం సహజం. తక్షణ చర్యలను ప్రభుత్వం చేపట్టలేదు సరికదా ఎటువంటి చొరవనూ తీసుకొనక పోవడమే కాకుండా, తాను చేసిన తీర్మానంపై చర్యలు తీసుకోవల్సిందిగా బెంగాల్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ వత్తిడి తెచ్చినప్పుడు అనాసక్తితో ఉండే ప్రేక్షకుడి మాదిరిగా ప్రభుత్వం ఆశ్చర్యకరమైన స్థాయిలో పండితపరమైన మందకొడితనాన్ని ప్రదర్శించింది. బంగారు నాణాలను ముద్రించడానికి భారతీయ టంకశాలలను ప్రారంభించాలని బెంగాల్ ఛాంబర్ సూచించలేదు. ఆమేరకు నిస్సందేహంగా అది లోపభూయిష్టమైనదే. ఈ లోపాన్ని గుర్తించడంలో మాత్రం ప్రభుత్వం తగినంత వేగాన్ని ప్రదర్శించింది. ఉచితంగా బంగారు నాణాలను ముద్రించమని ప్రతిపాదించి ఉండాల్సిందని ఛాంబర్‌కు ప్రభుత్వం సూటిగా స్పష్టం చేసింది.

"అటువంటి సిఫారసు చేసిఉండి ఉన్నట్లయితే వాస్తవంగా ఆమోదించిన తీర్మానంలో ప్రాణాంతకంగా కనిపిస్తున్న అభ్యంతరాలకు.... చట్టబద్ధమైన ద్రవ్యంగా మార్చేందుకు ఒక లోహాన్ని నాణాలుగా ఉచితంగా ముద్రించే టంకశాలలను తాత్కాలికంగా మూసివేయాలని పేర్కొని అదే సమయంలో చట్టబద్ధమైన ద్రవ్యంగా మార్చేందుకు మరొక లోహాన్ని ఉచితంగా నాణాలుగా ముద్రించేందుకు టంకశాలలను తెరవాలని సిఫారసు చేసి ఉన్నట్లయితే... అవకాశం ఉండి ఉండేది కాదు."

మరటువంటప్పుడు అటువంటి సిఫారసును కలిగి ఉన్న కల్నల్ స్మిత్ ప్రతిపాదనను ప్రభుత్వం అమలు చేసిందా? అంటే అదీ లేదు! తనకెటువంటి అభ్యంతరాలు కనిపించని నివారణోపాయాన్ని ప్రభుత్వం ఎందుకు అమలు చేయలేదు? కారణమేమిటంటే, ద్రవ్యపరమైన గందరగోళాలకి వేరే కారణాలున్నాయని ప్రభుత్వం నిర్ధారణకు వచ్చింది. విలువైన లోహాల సమతుల్యతలో గందరగోళం రావడానికి ప్రభుత్వం దృష్టిలో కారణాలు అనేకంగాను,

* పే. 93

వివిధమైనవిగాను+ ఉన్నాయి. 1. బంగారం విలువ మార్పు చెందకుండా ఉంది, వెండి విలువ పడిపోయింది. 2. వెండి విలువ మార్పు చెందకుండా ఉండగా బంగారం విలువ పెరిగింది. 3. బంగారం విలువ పెరిగింది. వెండి విలువ పడిపోయింది. 4. రెండు లోహాల విలువ పెరిగింది అయితే వెండి విలువకంటే బంగారం విలువ ఎక్కువగా పెరిగింది. తార్కికతకంటే పండితపరంగా కనిపిస్తున్న ఇటువంటి అవకాశాల మధ్య కరెన్సీ సంస్కరణవాదులను ప్రభుత్వం ఈ విధంగా పెచ్చరించింది.

"బంగారం విలువ పెరుగుదలే గందరగోళానికి కారణమని తేలితే అప్పుడు సూచించే నివారణల స్వభావం వెండి విలువ పతనమైనప్పుడు సూచించే వాటికి భిన్నంగా ఉండి తీరుతుంది."*

ఈ అవకాశాలలోంచి, "1872 మార్చి నుంచి బంగారం విలువ పెరిగిందని"+ అందువల్ల ఏ సంస్కరణనైనా స్వర్ణ ప్రమాణదేశాలే చేపట్టాల్సి ఉంటుందని రుజువు చేయదలచుకున్నట్లు కనపడుతోంది. అప్పటి పరిస్థితులలో, ఉపశమనం కలిగించగల ఏదో ఒక విధమైన ద్రవ్య సంస్కరణను హడావుడిగా చేపట్టాల్సిన అపవాదును ఎదుర్కోకుండానే, భారత ప్రభుత్వం ఇబ్బంది పడిఉండి ఉండేది. ద్రవ్య సంస్కరణవంటి అత్యంత కీలకమైన సమస్య విషయంలో, సంక్షోభం వల్ల తలఎత్తే తప్పనిసరి పరిస్థితులు రాజ్యమేలకుండా చూడాలనుకోవడం మూర్ఖత్వమో, మొండితనమో అవ్వాల్సిన పనిలేదు. అలా వ్యవహరించడం జాగ్రత్త అనిపించుకుంటుంది. వేచి ఉండి పరిశీలించాలన్న తన నిర్ణయాన్ని, 1876 అక్టోబర్ 13 న సెక్రటరీ ఆఫ్ స్టేట్‌కు పంపిన తంతిలో ప్రభుత్వం స్పష్టం చేసింది. ఆ తంతిని చదివిన వారెవరైనా దానిని అభినందించకుండా ఉండలేరు. అయితే ప్రభుత్వానికి గల ఈ ధోరణి వెనుక గల కారణం గురించి మాత్రం ఆలాగట్టిగా అభినందించి చెప్పే అవకాశంలేదు. బంగారం విలువ పెరిగిందని, కాని వెండి విలువ తగ్గలేదని చెప్పగలగడం సాధ్యమా కాదా అన్న విషయాన్ని తార్కికవాది నిర్ణయానికి వదలివేయవచ్చు. అయితే పెరిగింది బంగారం విలువే కాబట్టి తన ద్రవ్య వ్యవస్థను సంస్కరించుకోవడానికి రజత ప్రమాణ దేశం తిరస్కరించడం మాత్రం నిస్సందేహంగా తప్పుడు ఎత్తుగడే అవుతుంది. తానున్న పరిస్థితిని బట్టి వ్యవహరించడం అనేది బహుశా సైనిక వ్యవహారాలలో ఉంటే ఉండి ఉండవచ్చు. కానీ ద్రవ్య విషయాలలో అటువంటిది ఉండదు. దానికి కారణమేమంటే మొదటి దాని విషయంలో బలం అనేది కొన్ని సార్లు అవతలి వారి బలహీనతలపై

+ వెండి విలువ తరుగుదలకు సంబంధించి 1876 సెప్టెంబర్ 22 తేదీనాటి ప్రభుత్వ తీర్మానం పేరా 6, 1893 నాటి కామన్స్ పత్రం 449 చూడండి.

* 1893 నాటి కామన్స్ పత్రం, 449

+ పైన పేర్కొన్న పతమే పే. 16

ఆధారపడి ఉంటుంది. అయితే ద్రవ్య విషయాలలో ఒకరి బలహీనత అందరి బలహీనత అవుతుంది. అందువల్ల, ఈ విషయంలో తాను నిర్వర్తించవల్సిన బాధ్యతను నిర్వర్తించకుండా పదలి వేసి ప్రభుత్వం తప్పుచేసిందని నిస్సందేహంగా చెప్పవచ్చు. ప్రొఫెసర్ నికల్సన్++ మాటల్లో "తాను నిద్రిస్తున్న ఓడ గదిలో ఎటువంటి చిల్లులేదు కాబట్టి ఓడ మునగ జాలదని భావించడం ఎంత తప్పో ఇది కూడా అంతే తప్పు".

ఈ నిష్క్రియాధోరణి అవివేకమైనది అన్న విషయాన్ని భారత ప్రభుత్వం వెంటనే గ్రహించింది. రెండు సంవత్సరాలకే, 1876 లో తాను తీసుకున్న నిర్ణయాన్ని పునఃపరిశీలించేందుకు భారత ప్రభుత్వం సంసిద్ధమైంది. 1878 నవంబర్ 9న పంపిన తంతిలో$ ప్రభుత్వం ఇలా పేర్కొంది.

5. ఇన్ని సమస్యలతో కూడుకొన్న ఈ అంశానికి త్వరితగతిన ఎటుంటి పరిష్కారం చేయకూడదు. ఇందులో ఉన్న తీవ్రసమస్యకు అంతిమ పరిష్కారం చేసే ముందు మరికొంత గడువు తీసుకోవడం బహుశా వివేకవంతమైన చర్య అవుతుంది. అదే ఈ సమస్య పరిష్కారానికి సహజమైన మార్గం అవుతుంది. 1877లో రెండి విలువలో వచ్చిన మెరుగుదల ఆచరణలో ఈ విధానానికి అనుకూలంగా ఉంది. కొత్తగా మరోసారి వచ్చిన పతనంవల్ల రూపాయి తన విలువను కోల్పోయి 1876 జూలై నాటి విలువ కంటె తక్కువ స్థాయికి చేరుకోవడంతో ప్రస్తుతం అమలులో ఉన్న మనద్రవ్య చట్టంలోని ప్రమాదంమనకు ఇప్పుడు తెలిసివచ్చింది. దానివల్ల దేశీయ చెల్లింపులమీద పడే ప్రభావాలపై మరోసారి దృష్టి కేంద్రీకరించేటట్లు చేసింది.

* * *

21. రెండివిలువకు సంబంధించి గతకొద్ది సంవత్సరాలుగా నెలకొన్న అనిశ్చితస్థితి, దాని పర్యవసానంగా ద్రవ్యమారకంలో వచ్చిన గందరగోళాలు..... ప్రభుత్వానికి నిరంతరం ఆర్థిక ఇబ్బందిని కలుగచేస్తున్నాయి.... అయితే ఈ గందరగోళాలు దేశ వాణిజ్య లావాదేవీలలో లేదా వాణిజ్య పరమైనా లేదా ఇతర ప్రయోజనాల కోసం భారత దేశంలో పెట్టే విదేశీ పెట్టుబడులపై ఇదే విధమైన ఫలితాలను చూపాయా? అని సందేహించడం సాధ్యం కాదు. ఈ గందరగోళాల ప్రభావం వీటిపై తీవ్రంగానే ఉండి తీరుతుంది.

23. ప్రస్తుతమున్న ద్రవ్యచట్టాన్ని అమలు చేయడంలో ప్రస్తుతమున్న సమస్యలు, కాబోయే ప్రమాదాలకు సంబంధించి అది నిజమైన ప్రకటన అని, అది ఏ విధంగానూ అతి ప్రకటన కాదని మేము గట్టిగా భావిస్తున్నాం. దీనికి, తీవ్ర అభ్యంతరాలకు తావివ్వని, లేదా ఆచరణనే నిరోధించే అంతటి ప్రమాదాలను ఎదుర్కోననవసరంలేని ఆచరణీయమైన

++ మనీ అండ్ మానిటరీ ప్రాబ్లమ్స్ 1895, పే. 90

$ 1886 నాటి పి.పి.సి. 4868 పే. 18.

నివారణనేదైనా రూపొందించుకోగలమా లేదా అనే అంశాన్ని మేమింకా పరిశీలించాల్సి ఉంది. భారత కరెన్సీకి సంబంధించిన వ్యవహారంలో మాపై అధిక బాధ్యత ఉందని మేము పూర్తిగా భావిస్తున్నాం. అయితే, ఏమీ చేయకుండా ఉండే బాధ్యత ఎందుకూ కొరగానిది అని మేము భావిస్తున్నాం. చట్టాన్ని యథాతథంగా వదలివేసినా లేక దానిని మార్చినా దాని ఫలితం మాత్రం మా చర్యలపైనే ఆధారపడి ఉంటుంది. మేము ఈ తీవ్ర సమస్యను తప్పించుకోవాలని చూసినా తప్పించుకోలేం.

24. ప్రభుత్వ ప్రత్యక్ష చర్య ద్వారా రజత కరెన్సీ స్థానంలో స్వర్ణాన్ని ప్రవేశపెట్టడం, స్వర్ణ ప్రమాణాన్ని అనుసరించడం ద్వారా ద్రవ్య మారకానికి స్థిరత్వం తీసుకురావడం అనాచరణీయమని గత అక్టోబర్‌లో పంపిన తంతిలో మేము భావించాం. అందువల్ల ఈ పథకం గురించి ఆ తరువాత ఆలోచించ లేదు. దానిమీదకు దృష్టి పోలేదు. రూపాయి భారం పెరగడం గురించి కూడా ఆ తంతిలో గుర్తించడం జరిగింది. ఇదికూడా శ్రద్ధచూపాల్సిన అంశం కాదు. ఇది భవిష్యత్తుకు ఎటువంటి భద్రతా ఇవ్వదు. అంతేకాకుండా ఇది సాధించాల్సిన లక్ష్యాన్ని సాధించకుండానే అధిక భారం మోపుతుంది. ఇక పోతే మిగిలింది, వెండి నాణాలను పరిమితం చేయాలంటూ మొదట చేసిన సులభమైన ప్రతిపాదన. దీనిని 1876 లో భారత ప్రభుత్వం తిరస్కరించింది. అయినప్పటికీ ఇప్పుడది మరింత క్షుణ్ణంగా పరిశీలించదగ్గదిగా కనిపిస్తోంది.

25. ఈ సూచనలోని ముఖ్యమైన అంశాలలో ఒకటి ఏమిటంటే నాణాల ముద్రణకు వెండిని టంకశాలకు తీసుకువెళ్ళేందుకు ప్రజలకు గల ఉచిత హక్కును ఉపసంహరించి, దానిని మొత్తంగా భవిష్యత్తులో రద్దు చేయడం లేదా ఆ ఉపసంహరణను కొంత కాలానికి పరిమితం చేయడం.

26. రూపాయి మారకపు విలువను స్థిరపరిచి, స్వర్ణ చెల్లింపు ద్వారా నాణాలు పొందే శక్తిని భవిష్యత్తులో ఏదో ఒక పద్ధతిలో నియంత్రించేందుకు, నాణాలు రూపొందించిన లోహాల విలువలో వచ్చే ఎగుడుదిగుడులకు సంబంధం లేకుండా స్టెర్లింగ్‌కు రూపాయికి మధ్య సంబంధాన్ని స్థిరపరచడానికి రూపొందించే ఇటువంటి ఏ పథకంలోనైనా అది ఒక అవసర భాగంగానే ఉంటుంది.

27. అంతేకాని, ఒక నిర్దుష్టవిలువను రెండు షిల్లింగుల... లేదా అంతకంటే ఎక్కువలేక తక్కువ నిష్పత్తికి విలువను నిర్ణయించడం అనేది అటువంటి పథకంలో ఒక అవసర భాగం కాదు. అవసరమైనదల్లా ఏమిటంటే, రేటును ఒకసారినిర్ణయిస్తే అది భవిష్యత్తులో కూడా మారకుండా ఉండాలి.

* * *

33. బహుశా అతి ముఖ్యమైన ప్రశ్న ఏమిటంటే... పరిమితమైన బంగారు నాణాలు

లేదా చట్టబద్ధమైన బంగారు నాణాలనేవి మొత్తంగా లేకుండా చేసి మన కరెన్సీలో వెండి నాణాలనే ప్రధానమైన అంశంగా చేసుకుని అమలు చేయగలగడం ఆచరణీయమా కాదా అనేది. భారత ప్రభుత్వం 1876లో పంపిన తంతిలో, అటువంటి వ్యవస్థ నిర్వహణా సాధ్యతపై ప్రతికూలమైన అభిప్రాయాన్ని వెలిబుచ్చింది. .... ఈ అంశాన్ని పూర్తిగా పునఃపరిశీలించిన పిమ్మట ఇప్పుడు మేం దానికి భిన్నమైన అభిప్రాయానికి వచ్చాం. అటువంటి వ్యవస్థ పూర్తిగా ఆచరణీయమైనదేనని, అది ఎటువంటి వస్తుపరమైన సమస్యకు దారితీయదని మేము అనుకుంటున్నాం. నిజానికి అటువంటి పరిస్థితులు వాస్తవంగా అమలులో ఉన్న దేశమంటూ ఏదీ లేదు. మార్చుకోవడానికి వీలులేని కాగితపు కరెన్సీ అమలులో ఉన్న చోట, అదనపు నోట్లు జారీ చేయనంత కాలం, వాస్తవ మూల్యంతో సంబంధం లేకుండా అది లోహపు కరెన్సీ చేయగల పనిని, స్థానిక మారకపు విలువ నిర్వహణను సంతృప్తికరంగా నిర్వహించగల సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది. కాగితపు కరెన్సీని అమలు చేసిన దేశాలు, అమలు చేస్తున్న దేశాలే ఇందుకు సాక్ష్యం.

* * *

37. రెండు షిల్లింగుల నామ మాత్రపు విలువ చొప్పున, స్వర్ణ ప్రమాణంతో, పాక్షికంగా బంగారు నాణాలతో రూపాయిని, దానికున్న ప్రస్తుత విలువ, భారంతోనే చెలామణిలో ఉంచడం వల్ల ఎటువంటి తీవ్రమైన ఇబ్బంది ఉండకపోవచ్చునని, ఇందులో దొంగనాణాల సమస్యకాని, అంతర్గత విలువ తగ్గుదల అనే అప్రతిష్టకాని ఉండదని [బ్రిటిష్ షిల్లింగ్, ఫ్రెంచ్ దేశపు ఐదు ఫ్రాంకుల నాణం వంటి వాటిని బట్టి] తెలుస్తోంది.

* * *

46. ఈ విధంగా మేము, మొత్తంగా సమాజానికి ప్రస్తుతం జరుగుతున్న హాని జరగకుండా, భవిష్యత్తు సమస్యల ప్రమాదం లేకుండా భారత దేశపు ప్రస్తుత రజత కరెన్సీ కొనసాగిస్తూనే స్వర్ణ ప్రమాణాన్ని అనుసరించడం ఆచరణీయమేనన్న సాధారణ నిర్ణయానికొచ్చాం. తద్వారా, ప్రస్తుత వ్యవస్థ కొనసాగినంత కాలం ముంచుకురాగల తీవ్రమైన, వాస్తవమైన ప్రమాదాలనుంచి భవిష్యత్తులో పూర్తి రక్షణను మేము పొందగలమని భావిస్తున్నాం. అందువల్ల సాధ్యమైనంత త్వరగా అటువంటి మార్పును తీసుకురావలసిందిగా బ్రిటిష్ ప్రభుత్వానికి మేం సిఫారసు చేయాలని అభిలషిస్తున్నాం. అందుకు అనుగుణంగా తీసుకోవాల్సిన చర్యల గురించి, వాటికి సంబంధించిన పూర్తి వివరాలను వివరించదలచుకున్నాం.

* * *

50. భారతదేశంపై స్వర్ణ కరెన్సీని రుద్దడం కాని లేదా రజత కరెన్సీని బదలాయించడం కాని మా చర్యల లక్ష్యంకాదని, స్వర్ణ ప్రమాణాన్ని నిలకడగా అనుసరించడం ద్వారా వీలయినంత మేరకు అటువంటి ఫలితాన్ని నిరోధించడం లేదు. ఆ దిశగా సాగే ధోరణిని

అరికట్టడం మా చర్యల లక్ష్యమన్న విషయాన్ని గుర్తుంచుకోవాలి. అందువల్లనే మేమొక నిర్ణయానికొచ్చాం. భారత దేశంలో స్వర్ణ నాణాలను ప్రవేశ పెట్టేందుకు మేము కొన్ని సదుపాయాలను కలిగిస్తాం. అయితే మేం వాటిని సాధారణ చట్టబద్ధమైన ద్రవ్యంగా ప్రకటించం. అదే సమయంలో, రాశిపై పరిమితులు లేకుండా, బంగారానికి సంబంధించినంత వరకు రజత ప్రవేశానికి అనుకూలత, ఆధిక్యత లేకుండా ఉండి ఉండే విధంగా వెండినాణాల ముద్రణకు వీలు కల్పిస్తాం.

51. ఈ లక్ష్యాలను ఈ క్రింది మార్గంలో సాధించాలని మేము ప్రతిపాదిస్తున్నాం - ముందుగా, ప్రభుత్వానికి సంబంధించిన ఏ డిమాండ్ల చెల్లింపులోనైనా బ్రిటిష్ లేదా బ్రిటిష్ ఇండియా బంగారు నాణాలను పొందే అధికారాన్ని మేం తీసుకుంటాం. పౌండు స్టెర్లింగ్‌కు సంబంధించి శాశ్వతంగా రెండు షిల్లింగుల చొప్పున రూపాయి విలువను స్థిర పరిచేందుకు తగినంత వీలుకలిగే వరకూ, మారకం విషయంలో ప్రభుత్వం ఎప్పటికప్పుడు నిర్ణయించే రేట్లప్రకారం ఈ బంగారు నాణాలను పొందే అధికారం తీసుకుంటాం. అదే సమయంలో, వెండి నాణాలపై విధించే పన్నును కూడా పెంచుతాం. వెండిని దిగుమతి చేసుకునేవారికి, పైన చెప్పిన బంగారు నాణాలతో సమానమైన విలువను రూపాయి కలిగి ఉండే విధంగా రూపాయి విలువ పెరిగేటట్లు చేసేటట్లుగా ఈ పన్నురేటును పెంచుతాం. ఆ విధంగా, దేశ అవసరాలకు అనుగుణంగా నిర్ణీత బంగారం రేటుకు నాణాల ముద్రణకై వెండిని అనుమతించే స్వయంచలిత వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలి. అదే సమయంలో, అనుకూలంగా లేదా లాభదాయకంగా ఉన్నంత వరకు బంగారు నాణాల ప్రవేశం, వినియోగానికి కొంత మేరకు పరిమితమైన పరిధిని కల్పించాలి". ఇదీ ప్రభుత్వం రూపొందించినటువంటి పథకం. స్మిత్ పథకం సులభతరం, లాభకరం, భద్రతాయుతమైనదే అయినప్పటికీ దానిని ఇది ఎందుకు తిరస్కరించిందీ అంటే ప్రపంచంలో క్షీణిస్తున్న బంగారు నిల్వలలో వాటాను భారతదేశం డిమాండ్ చేయాలనే ఆలోచనను అది కలిగిస్తోంది కాబట్టి. అప్పటికున్న పరిస్థితులలో అది ప్రాణాంతకమైన లోపమే. "బంగారం కోసం జరిగే పెనుగులాట" కు ఏ విధంగానైనా భారతదేశాన్ని దూరంగా ఉంచాలని అధికారంలో ఉన్నవారు అప్పటికే నిర్ణయించారు. ప్రభుత్వం ప్రతిపాదించిన తేలికపాటి, నిర్వీర్య స్వర్ణ ప్రమాణానికి కూడా విజయం పొందే అవకాశాలు లేకుండా పోయాయి. ఈ ప్రతిపాదనలను పరిశీలించి నివేదించడానికి సెక్రటరీ ఆఫ్ స్టేట్, ఛాన్సలర్ ఆఫ్ ది ఎక్స్‌చెకర్ సంయుక్తంగా నియమించిన కమిటీ* చేతుల్లో కూడా ఈ దుర్బలయత్నానికి అంత సముచితమైన ఆదరం లభించలేదు. "తాము ప్రతిపాదనలను బ్రిటిష్ ప్రభుత్వ ఆమోదానికి సిఫారసు చేయలేమని ఆ కమిటీ సభ్యులు ఏకాభిప్రాయానికి వచ్చారు.+ ఆ ప్రతిపాదనలను తిరస్కరించడానికి దారితీసిన కారణాలను

* లూయిస్ మాల్లెట్, ఎడ్వర్డ్ స్టాన్ హోప్, టి.ఎల్. సెక్కోమ్బ్, ఆర్. ఇ. వెల్చ్, టి.హెచ్. ఫెరర్, ఆర్. గిఫ్పెన్, ఎ.జె. బాల్ఫోర్‌లతో ఈ కమిటీ ఏర్పాటు చేయబడినది.

+ కమిటీ నివేదిక కోసం 1886 నాటి కామన్స్ పత్రం సి. 4868 పే. 26 చూడండి

తెలుసుకొనేందుకు అనుమతించలేదు. ఆ కమిటి నివేదికను బహిరంగ పరచినప్పటికీ కమిటీ చర్చలకు సంబంధించిన కార్యకలాపాలు మాత్రం ఎన్నడూ వెలుగు చూడలేదు. నిజానికి, వాటిని పరిశీలించేందుకు అనుమతించడంపై అధికారులు గట్టి పట్టుదలతో మొండిగా తిరస్కరిస్తూ వచ్చారు. దాదాపు అర్ధశతాబ్ధకాలం గడిచిన తరువాత కూడా వాటిని అంత రహస్యమైనవిగా ఎందుకు భావించారో ఊహించడం కూడా కష్టంగా ఉంది. అయితే, ఈ కమిటీలో సభ్యుడిగా ఉన్న సర్ రాబర్ట్‌గిఫెన్ 1898 - భారత కరెన్సీ కమిటీ+ ముందు సాక్ష్యమిస్తూ ఈ అత్యంత రహస్య పత్రంలోని విషయాలను మనం తెలుసుకునేలా బయటపెట్టారు. భారత కరెన్సీని "నిర్వహణా కరెన్సీ" గా చేసేందుకు ఆ ప్రతిపాదనలు ఉద్దేశించబడినాయి అని కమిటీ భావించడం వల్లనే అది ప్రతిపాదనలకు వ్యతిరేకంగా నిర్ణయం తీసుకున్నట్లు కనపడుతోంది. ఆ కమిటీ తన అభిప్రాయాన్ని వెలిబుచ్చిన సమయంలో అటువంటి వ్యవస్థకు వ్యతిరేకంగా నేడున్న దురభిప్రాయం ఏకగ్రీవంగా ఉండేది. కరెన్సీపై సుప్రసిద్ధ రచయితలుగా ఉన్నవారంతా కృత్రిమ నియంత్రణా వ్యవస్థ*కు బద్ధ వ్యతిరేకులే. సహజసిద్ధమైన కరెన్సీ అనేది వారి ఆదర్శం. కమిటీ ఈ దురభిప్రాయంతో తప్పుదోవ పట్టడంతోపాటుగా, భారత కరెన్సీకి సంబంధించి ఎటువంటి సంస్కరణను చేపట్టనవసరం లేకుండానే ఆర్థిక శక్తులు సహజంగా పనిచేయడం ద్వారా పరిస్థితి త్వరలోనే సర్దుకుని సరళమవుతుందనే నమ్మకానికి వచ్చింది. కమిటీ ఈ విధంగా గట్టిగా విశ్వసించడానికి, ఈ గందరగోళం కేవలం తాత్కాలికమైనదే నంటూ కీర్తిశేషులు వాల్టర్ బేగ్ హట్ ‡ బలంగా చేసిన వాదనే ఆధారం. మాంద్యం భారతదేశం నుంచి ఎగుమతులను ప్రోత్సహించి, దిగుమతులను నిరుత్సాహపరుస్తుందని, దానివల్ల వచ్చే అననుకూల వాణిజ్య సమతుల్యత భారతదేశంలోకి వెండి ప్రవాహానికి కారణమై దాని ధర పెరుగుదలకు దారితీస్తుందనేది ఆయన వాదన.

భారతదేశం వెలుపల కూడా వెండికి గిరాకీ పెరుగుతుందనే అభిప్రాయంలో ఆయన ఉన్నారు. కొన్ని దేశాలు రజత ద్రవ్యాన్ని ఉపసంహరించుకోవడం వల్ల వచ్చే డిమాండ్ తరుగుదల ఇతర దేశాలు వెండిని ద్రవ్యంగా అమలుచేయడం వల్ల తిరిగి పూడుకుంటుందని, ఎందుకంటే కాగితపు కరెన్సీ ప్రాతిపదికపైన నాణాల చెల్లింపు తిరిగి ప్రారంభమవుతుందని ఆయన వాదించారు.

---

* ప్రశ్న 10,025 - 50

+ ఈ ఆలోచన ఎంత నూతనమైందీ అంటే, తనముందు సాక్ష్యమిచ్చిన సాక్షులు, ప్రభుత్వ ఏజెన్సీ ద్వారా దేశ కరెన్సీ వ్యవస్థలోని ప్రధాన లోహ ద్రవ్యాన్ని నియంత్రించడానికి అనుకూలంగా అభిప్రాయాలు వ్యక్తం చేయడం పట్ల 1876 నాటి అమెరికా సంయుక్త రాష్ట్రాల ద్రవ్యకమిషన్ ఆశ్చర్యపడింది.

‡ వెండి విలువ తరుగుదల, తత్సంబంధిత అంశాలపై ఆయన రాసిన కొన్ని వ్యాసాలు లండన్ 1877, పి.పి. 10,55,80; వెండి విలువ తరుగుదలపై సెలెక్ట్ కమిటీ ముందు ఆయనిచ్చిన సాక్ష్యం, 1876 నాటి లార్డ్స్ సభ పత్రం 178 ప్రశ్న 1361-1450 చూడండి.

కృత్రిమ కరెన్సీ వ్యవస్థ కంటే సహజ కరెన్సీ వ్యవస్థ పట్ల కమిటీకి గల మక్కువ గురించి ఏం చెప్పినప్పటికీ, వెండి తిరిగి పుంజుకుంటుందన్న ఆశతో ప్రభుత్వ ప్రతిపాదనలను త్రోసిపుచ్చి అది నిస్సందేహంగా ఘోరంగా మోసపోయింది. కమిటీ ఈ విధంగా వ్యవహరించడానికి ఆధారమైన మౌలిక కల్పనలన్నీ నిజరూపం దాల్చడంలో విఫలమయ్యాయి. ఎవరికీ అంతుపట్టని విధంగా ఈ 'శ్వేతమాలిన్యా'న్ని ఇముడ్చుకోవడానికి భారతదేశం తిరస్కరించింది. నిజానికి, వెండి విలువ ఐరోపాలో అంతగా పతనమై ఉన్నట్లయితే పెద్ద మొత్తాలలో అది భారత దేశానికి ఎందుకు తరలిరాలేదు అనేది ఆనాడు సమాధానం లేని శేషప్రశ్నలలో ఒకటిగా మిగిలింది. తన కౌన్సిల్ బిల్లులను* ఆమోదింప చేసుకున్నందుకు సెక్రటరీ ఆఫ్ స్టేట్‌ను అనేకమంది తప్పుపట్టారు. భారతదేశానికి వెండిని పంపడాన్ని నిరోధించేందుకు ఈ బిల్లులు ప్రత్యామ్నాయ చెల్లింపుల పద్ధతిని ప్రవేశపెట్టాయని, అవి వెండి గిరాకీ తగ్గడానికి కారణమయ్యాయని భావించడం జరిగింది. ఇది సరైన అభిప్రాయం కాదనేది సుస్పష్టం.* కౌన్సిల్ బిల్లులను రద్దుచేసినప్పటికీ వెండి భారతదేశానికి రావలసిన దానికంటే ఎక్కువగా వచ్చి ఉండేది కాదు. కౌన్సిల్ బిల్లులను సేవలు వస్తువులకు సంబంధించి రూపొందించిన సాధారణ వాణిజ్య బిల్లులు గానే పరిగణించాలే తప్ప సాధారణ బిల్లుల కంటె భిన్నంగా వెండి రవాణాతో పోటీ పడే విధంగా ప్రత్యేక పద్ధతిలో రూపొందించిన బిల్లులుగా పరిగణించకూడదు. ఈ సమస్యకు సంబంధించినంత వరకు బిల్లులకు గల పాత్ర ఏమిటంటే అవి ఇతర వస్తువులను భారతదేశం కొనుగోలు చేయకుండా నిరోధించాయి. అయితే కౌన్సిల్ బిల్లులకు చెల్లించాల్సిన చెల్లింపులను చెల్లించిన తరువాత మిగిలిన శేషకొనుగోలు శక్తిని ఇతర వస్తువులకు బదులుగా వెండిని కొనుగోలు చేయడానికి వినియోగించకుండా భారతదేశాన్ని ఈ బిల్లులు ఏ విధంగానూ నిరోధించలేవు. ఐరోపాలో వెండి విలువ పతనమైంది కాబట్టి ఈ కొనుగోలు శక్తిని వెండిని కొనుగోలు చేసేందుకు వినియోగిస్తారనే బేగ్‌హాట్ ఊహ నిరాధారామైంది. ఈ శేషకొనుగోలు శక్తిని వెండిని కొనుగోలు చేయడానికి వినియోగించాలా లేదా అనే విషయాన్ని నిర్ణయించేది వెండి విలువ భారతదేశంలో పెరిగిందా లేదా అనే అంశమే. భారతదేశంలో వెండి విలువ పెరిగినప్పుడు మాత్రమే భారతదేశంలోకి వెండి పెద్ద మొత్తంలో ప్రవాహంలా తరలి వచ్చేది. ప్రొఫెసర్ పియర్సన్‡ అభిప్రాయం ప్రకారం అప్పట్లో ప్రపంచ వ్యాపితంగా వెండి విలువ పతనమవడం మొదలవ్వగా, భారతదేశం ఉన్న ప్రాంతంలో మాత్రం అది నిలువరించబడింది. సాధారణ పరిస్థితులలో

* వెండి విలువ తరుగుదలపై 1876 నాటి సెలెక్ట్ కమిటీ నివేదిక (పేపేXXX-XXXV)లోను, 1886 నాటి స్వర్ణ రజత కమిషన్‌లోని ఏకలోహ అనుకూల వాద సభ్యులు ఈ వాదన చేశారు. తుదినివేదిక పార్ట్ II పే. పే. 77-79 చూడండి.

* 1886 నాటి స్వర్ణ రజత కమిషన్ ముందు ప్రొఫెసర్ మార్షల్ ఇచ్చిన సాక్ష్యం ప్రశ్న 10,164-76 చూడండి.

‡ 1886 నాటి స్వర్ణ రజత కమిషన్ పంపిన సర్క్యులర్‌కు ఆయనిచ్చిన సమాధానం, రెండవ నివేదిక, అనుబంధం VII (1), పే. 254.

అటువంటప్పుడు భారత్ తన వెండిలో పెద్ద మొత్తాన్ని ఐరోపాకు పంపి ఉండేది. కాని అంతటా అలముకున్న సాధారణ మాంద్యం భారతదేశాన్ని అలా చేయకుండా అడ్డుకొంది. అప్పుడు రెండు పరస్పర విరుద్ధ శక్తులు ఏర్పడ్డాయి. ఒకటి, భారత్ నుంచి ఐరోపాకు వెండిని ఎగుమతి చేయించబోగా, రెండోది ఐరోపా నుంచి భారత్‌కు వెండిని దిగుమతి చేయించబోయింది. పోటీలో రెండోది అతి శక్తివంతమైనదే అయినప్పటికీ, మొదటిది కూడా ఐరోపా నుంచి భారత్‌కు వెండి ఎగుమతి కావడాన్ని నిరోధించ గలిగి నంతటి శక్తివంతమైనది. ఈ విధంగా కమిటీ తన కల్పనలలోని ఒక భాగం విషయంలో పూర్తిగా మోసపోతే, మిగిలిన ఇతర కల్పనల విషయంలో కూడా అది నిరుత్సాహ పరిస్థితులను ఎదుర్కొంది. బేగ్ హాట్ ఊహించినట్లుగా కాగితపు కరెన్సీని కలిగి ఉన్న దేశాలు వెండి రూపంలో నాణాల చెల్లింపును తిరిగి ప్రారంభించకపోగా, ఆ దేశాలన్నీ వెండిని ద్రవ్యంగా ఉపసంహరించుకున్నాయి. 'వేచి చూడాలి' అన్న విధానానికి అంటిపెట్టుకున్న వారందరికీ ఇది నిరాశ కలిగించింది.

భారత్‌తో పాటుగా మరికొన్ని ఇతర దేశాలు చేసిన ఇటువంటి ఊహలు తలకిందులవడం పెక్కు ఐరోపా దేశాలు తమ దృక్పథాన్ని మార్చుకోవడానికి దారితీసింది. అందువల్లనే కరెన్సీల అస్తవ్యస్థతను తగ్గించి ఒక క్రమవ్యవస్థను నెలకొల్పేందుకు ఏదో ఒకటి చేయటానికి అవి మొగ్గు చూపలేదు. త్వరపడవద్దని నిపుణులైన సుప్రసిద్ధులు ఆ దేశాలకు సలహా ఇచ్చారు. జెవోన్స్ ఇట్లా చెప్పారు *-

"ఈ ఆచరణాత్మక ఇబ్బందులను అధిగమించడానికి మనం కొంత సహనాన్ని, కొంత లోకజ్ఞానాన్ని చూపాల్సిన అవసరం ఉంది. రాబోయే కొద్ది సంవత్సరాలలో భారతదేశంలో పంటలు బాగా పండుతాయి. బహుశా అప్పుడది మన మొత్తం మిగులు వెండిని కొనుగోలు చేయగలుగుతుంది. ఎప్పుడో అరుదుగా తప్ప దాదాపుగా మొదటి నుంచి ఇలాగే జరుగుతూ ఉంది. క్రమంగా, జాగ్రత్తగా అమ్మగలిగితే రాబోయే సంవత్సరాలలో ఎంతటి పరిమాణంలో నైనా వెండిని ఎటువంటి నష్టం లేకుండా అమ్ముకోగలుగుతాం."

ఏరు ఎండిపోయే వరకూ కాళ్ళు తడుపుకోవద్దంటే రైతు ఆందోళన పడిన చందంగా, ఇలా వేచి ఉండాల్సిన సమయం మరింత బాధాకరంగా పరిణమించడంతో, వెండి విలువ పతనాన్ని నిరోధించేందుకు అవసరమైన సంస్కరణను వెంటనే చేపట్టమంటూ ఐరోపాలో ఆందోళన ఉధృతమైంది.

.ఈ ఆందోళన ఆవేశపూరితమైనది కాదు, వాస్తవమైనది. అమలులో ఉన్న ద్రవ్య పరిస్థితుల కారణంగా తలెత్తిన అరిష్టాలే ఈ ఆందోళనకు ఊతనిచ్చాయి. వీటిలో పెక్కు దేశాల ద్రవ్య పరిస్థితి అస్తవ్యస్థంగా ఉంది. వెండిని నామమాత్రపు కరెన్సీగా చేసుకుని

* ఇంతకు మునుపే ఉటంకించబడింది. పే. 354

కట్టుదిట్టమైన స్వర్ణప్రమాణాన్ని అనుసరించడానికి అవి రూపొందించుకున్న పథకాలు మధ్యలోనే ఆగిపోయాయి. జర్మనీ వెండిని ద్రవ్యంగా ఉపసంహరించుకున్నప్పుడు తన వద్ద నున్న వెండి నాణాలను బంగారంతో పాత నిష్పత్తిలోనే చట్టబద్ధమైన ద్రవ్యంగా కొనసాగించుకునేందుకు అట్టిపెట్టుకుంది. వెండిని సహాయ ద్రవ్యస్థితికి తగ్గించేందుకు వీలుగా తన వద్ద నున్న వెండి నాణాలను వదుల్చుకునేందుకు తగిన సమయం తీసుకోవడానికి అలా చేసింది. అయితే, జర్మనీ ఆ విధంగా వెండిని ద్రవ్యంగా ఉపసంహరించుకునే విధానాన్ని అమలుచేయకమునుపే వెండి విలువ పతనమవడం ప్రారంభమైంది. దాంతో వెండి విలువ వేగంగా దిగజారుతున్నప్పటికీ జర్మనీ తన వెండి నాణాలను చట్టబద్ధమైన ద్రవ్యంగా పాతనిష్పత్తిలోనే కొనసాగించవలసి వచ్చింది. లాటిన్ యూనియన్‌కి సంబంధించిన కరెన్సీ వ్యవస్థలో కూడా సరిగ్గా ఇదే విధంగా జరిగింది. ఐదు ఫ్రాంకుల వెండి నాణాల ముద్రణను వాళ్ళు నిలిపివేశారు. అయితే అప్పటికే ముద్రించబడిన వెండి నాణాలను పాత మింట్ రేటుకే చెలామణికి అనుమతించడం తప్ప మరింకేం చేయలేకపోయారు. బంగారం, వెండి మార్కెట్ విలువలలో వస్తున్న మార్పుల కారణంగా వాటి నిష్పత్తిలలో నిరంతరంగా మార్పు వస్తున్నప్పటికీ వారు వెండి నాణాల చెలామణిని అనుమతించక తప్పలేదు. అమెరికా సంయుక్త రాష్ట్రాలలో కూడా ఇదే విధమైన అరిష్టాలు జరిగాయి. అయితే ఈ అరిష్టాలు తప్పనిసరిగా కాకుండా కావాలని ఎంచుకోవడం వల్ల సంభవించాయి. వెండి వర్తకులు ఆందోళనకు తలవొగ్గి 1881లో బ్లాండ్ ఎల్లినన్ చట్టాన్ని అమెరికా సంయుక్త రాష్ట్రాలు రూపొందించాయి. ఈ చట్టం ప్రకారం విత్తశాఖ మంత్రి ప్రతినెలా 2,000,000 డాలర్లకు తగ్గకుండా 4,000,000 డాలర్లకు మించకుండా ఉండే విలువ గల వెండిని కొనుగోలు చేసి నాణాలుగా ముద్రించాలి. "చట్టంలో ప్రత్యేకంగా పేర్కొన్న సందర్భాలలో తప్ప"* మిగిలిన అన్ని ప్రభుత్వ, ప్రయివేటు రుణాలకు వాటిని సంపూర్ణమైన చట్టబద్ధమైన ద్రవ్యంగా అంగీకరించాలి.

వెండి విలువలో వచ్చిన ప్రతి పతనంలోనూ ఈ డాలర్ల లోహ విలువ పడిపోయినప్పటికీ, వాటి చట్టబద్ధమైన విలువ మాత్రం అంతకు మునుపు మాదిరిగానే మిగిలింది. జర్మనీ వెండి నాణాలు, ఫ్రాంకుల వలె అవి కూడా వాస్తవ విలువకు మించిన నాణాలుగా మారాయి. దేశ కరెన్సీ నిల్వలు అన్ని ప్రయోజనాలకు సమానమైన విలువను కలిగినప్పుడు పరిస్థితి అసంతృప్తికరంగా ఉన్నట్లే+. దేశీయ ప్రయోజనాలకు అవి ఉపయుక్తంగానే ఉన్నప్పటికీ, అంతర్జాతీయ చెల్లింపులకు మాత్రం నిరుపయోగం అయ్యాయి. మొత్తం ఆర్థిక వ్యవస్థను అస్థిరం, అధిక భారమయం చేయడమే కాకుండా, ఆధునిక కాలంలో లోహకరెన్సీల

* ఇండియానా పోల్స్ కన్వెన్షన్ ద్రవ్య కమిషన్ నివేదిక, షికాగో, 1898 పే. పే. 138-45.

+ 1881 అంతర్జాతీయ ద్రవ్య మహాసభకు నెదర్లాండ్స్ ప్రతినిధిగా హాజరైన ప్రొఫెసర్ పియర్సన్ ప్రసంగం; అమెరికా ప్రతినిధుల నివేదిక; సిన్‌సినటి, 1881 పే.పే. 77-84

ప్రధమ కర్తవ్యమైన బ్యాంకు నిల్వలుగా సేవలందించే కర్తవ్యాన్ని కూడా అవి నిర్వహించలేకపోయాయి. దొంగ నాణాలకు అవి మిక్కుటమైన అవకాశాలు ఇచ్చాయి. ఈ దేశాలలోని మొత్తం లోహ ద్రవ్యంలో అత్యధిక భాగం ఇటువంటిదే కావడం వల్ల అది భయోత్పాదక హేతువుగా మారింది. పెద్దమొత్తంలో ఉండే ఈ నాణాల కరెన్సీని క్రమబద్ధీకరించడంలోను, నియంత్రించడంలోను ఈ దేశాలు ఎదుర్కొవల్సి వచ్చిన సమస్యలను ఒట్టోమర్ హాప్ట్ XXIII పట్టికలో ఇచ్చిన అంకెలు చక్కగా ప్రతిబింబిస్తున్నాయి (పేజీ 473-- చూడండి).

స్వర్ణ ప్రమాణాన్ని అనుసరిస్తున్న ఇంగ్లాండ్ వంటి దేశం ఈ ఇబ్బందుల నుంచి తప్పించుకుంది అంటే అది కేవలం ఇతరులను అయోమయంలో పడవేయడమే. ఇంతకు మునుపు పేర్కొన్నట్లుగా, బంగారం విలువ పెరుగుదల ప్రతి చర్యలో భాగంగా నిరంతరంగా పతనమవుతున్న ధరలు దేశ చరిత్రలో అంతకు మునుపెన్నడూ కనీవినీ ఎరుగని రీతిలో దీర్ఘ పారిశ్రామిక, వాణిజ్య రంగాలలో మాంద్యాన్ని సృష్టించాయి. అంతే కాకుండా, ద్రవ్య పరమైన గందరగోళాలు దేశ ప్రజలలో పెక్కుమందికి ప్రధాన ఆధారంగా ఉన్న మూలధన పెట్టుబడులపై రాబడిని తగ్గించి, ఉపాధి అవకాశాలను తగ్గించాయి. దీని గురించి అమెరికన్ కమిషన్ ఈ విధంగా పేర్కొంది:- "1877 నుంచి 1897 వరకు ఇరవై సంవత్సరాల కాలంలో ధనంపై లాభాలు గడించగల శక్తి సగానికి లేదు. దాదాపుగా సగానికి తగ్గిపోయిందని ఖచ్చితంగా చెప్పుకోవచ్చు. ఈ మూలధన ఆర్జన శక్తి తరుగుదల జీవనం కోసం పెట్టుబడులపై ఆధారపడిన ప్రతి ఒక్కరిని తీవ్రంగా దెబ్బతీసింది. పారిశ్రామికాధిపతుల, ఆర్థిక రారాజుల సంస్థలను, వాటి లాభాలను కూడా ఇది దెబ్బతీసింది. ఇంగ్లాండ్, ఫ్రాన్స్‌లలో ప్రభుత్వ సెక్యూరిటిల ధరలు, తక్కువ పెట్టుబడులు కలిగిన వ్యక్తులు వాటిలో పెట్టుబడులను ఇంకెంత మాత్రం పెట్ట లేని స్థాయికి, తమ చరమకాలంలో వాటి నుంచి తగిన మద్దతు పొందగలగలేని స్థాయికి పెరిగిపోయాయి." *

ఈ నిర్ణయం ఎంతవరకు సరైనది అనేది సందేహాస్పదమే. అయితే ద్రవ్యపరమైన గందరగోళాల కారణంగా బ్రిటిష్ మూలధన పెట్టుబడుల రంగం చెప్పుకోదగినంతగా పరిమితం చేయబడిందనేది మాత్రం వాస్తవం. బ్రిటిష్ ప్రజలకు ఒక ప్రధాన జీవన మార్గంగా ఉన్న మూలధన పెట్టుబడుల పరిధి పరిమితం చేయబడింది.

ఇటువంటి పరిస్థితిలో మార్పు తీసుకురావడానికి, బంగారం - వెండి మధ్య ద్విలోహ నిష్పత్తిని ఏర్పాటు చేయడానికి ఒకదాని వెంట మరొకటిగా వరుసగా మూడు అంతర్జాతీయ ద్రవ్య మహాసభలను నిర్వహించారు. అమెరికా సంయుక్త రాష్ట్రాల కోరిక మేరకు మొదటి

* చైనా తదితర రజత వినియోగ దేశాలలో స్వర్ణ మారకపు ప్రమాణాన్ని ప్రవేశపెట్టడంపై అంతర్జాతీయ మారకపు కమిషన్ నివేదిక. 58వ కాంగ్రెస్ 2వ సమావేశం హౌస్ ఆఫ్ రిప్రజెంటేటివ్స్ పత్రం. నెం. 144, వాషింగ్టన్, 1903, పే. 101.

అంతర్జాతీయ ద్రవ్య మహాసభ 1878లో ప్యారిస్‌లో జరిగింది. అమెరికా ఫ్రాన్స్‌ల సంయుక్త పిలుపు మేరకు రెండవ మహాసభ అమెరికా సంయుక్త రాష్ట్రాల అభిలాష మేరకు బ్రుస్సెల్స్‌లో 1892వ సంవత్సరంలో జరిగింది.

పరిస్థితి తీవ్రత దృష్ట్యా, ఏ పథక రూపకల్పనకు ఈ మహాసభలు ఉద్దేశించబడినాయో ఆ విషయమై ఇవి ఒక ఒప్పందాన్ని కుదర్చడంలో విజయం సాధించగలుగుతాయని ఆశించడం సహజం. అయితే ఈ మహాసభల చర్చలు ఎటువంటి ఒప్పందానికి దారితీయకపోగా పూర్తిగా నిరుపయోగమూ, నిష్ఫలమూ అయ్యాయి. మొదటి, మూడవ మహాసభలలో పరస్పర విరుద్ధమైన అభిప్రాయాలు తలెత్తగా, కేవలం రెండవ మహాసభలో మాత్రమే ఒక ఒప్పందం కుదిరే సూచనలు మాత్రం కనిపించాయి. ఈ మహాసభల చర్చల ద్వారా సాధించిన పురోగమనం ఏదైనా ఉందీ అంటే అది వెండిని ద్రవ్యంగా ఉపయోగించడాన్ని కొనసాగిస్తూ దాని ద్రవ్య వినియోగతను విస్తరింపచేయడం అవసరం అనే అభిప్రాయానికి రావడమే. అయితే దీనికి కూడా మొత్తం మీద వచ్చిన ప్రతిస్పందన ఎంత బలహీనంగా ఉందీ అంటే ఈ ఏకైక ఏకాభిప్రాయం పట్ల ఎంత చిత్తశుద్ధి ఉందో కూడా తెలుసుకోలేనంతగా దీనిని ఆచరణలో పెట్టారు. చూడండి పట్టిక XXIII.

ద్విలోహ ఒప్పందానికి రావడంలో ఈ మహాసభలు విఫలమవడానికి గల కారణాలను సరిగా అవగాహన చేసుకోవడం జరగలేదు. ద్విలోహాల అమలుకు సంబంధించిన విషయాన్ని విరుద్ధ వర్గాలు విభిన్న దృక్పథాలతో పరిశీలించాయన్న అంశాన్ని గమనించకుండా ఈ విషయమై మహాసభలలో జరిగిన చర్చలను అర్థం చేసుకోలేం. చెలామణిలో ఒక లోహం ఉందా లేక రెండు లోహాలు ఉన్నాయా అన్న దానితో నిమిత్తం లేకుండా బంగారం వెండి మధ్య స్థిరమైన మారకపు నిష్పత్తి ఉండాలనేది ఒక వర్గం ప్రధాన లక్ష్యం కాగా, రెండు లోహాలు ఉమ్మడిగా చెలామణిలో ఉండాలనేది మరొక వర్గం ప్రధాన లక్ష్యం. దృక్పథాలలో ఉన్న ఈ వైరుధ్యం ఫలితంగా ద్విలోహ పథకంపై ఒక ఒప్పందం కుదరడం అసాధ్యమైంది. బంగారం, వెండి మధ్య స్థిర నిష్పత్తి నిర్వహణలో ఈ ద్విలోహ విధానం ఎంతవరకు పనిచేయగలుగుతుంది అనేది అనిశ్చితమైన విషయం. అయితే, ఈ మహాసభలలో జరిగిన చర్చలనే మార్గదర్శకంగా తీసుకుని చూసినట్లయితే ఈ మహాసభలలో పాల్గొన్న మెజారిటీ ఆర్థిక సిద్ధాంతవేత్తలు కాని ప్రభుత్వాలు కాని స్థిర నిష్పత్తి విషయంలో ద్విలోహ వ్యవస్థ విజయం సాధించే అవకాశాలు లేవని త్రోసిపుచ్చారని చెప్పలేం. పైపెచ్చు ఈ మూడు మహాసభలలో ముఖ్యమైన 1881 మహాసభ ఈ ద్విలోహ వ్యవస్థ విజయం సాధించ గలుగుతుందని అంగీకరించింది కూడా. ఏవో కొన్ని చిన్న చిన్న ప్రభుత్వాలు తప్ప మిగిలిన అన్ని ప్రభుత్వాలు ఈ వ్యవస్థకు అనుకూలంగా ఉన్నాయి. ఆఖరుకు బ్రిటిష్ ప్రభుత్వం కూడా బ్యాంక్ చార్టర్ చట్టంలోని వెండి క్లాజును అమలులోకి తెచ్చేందుకు సుముఖత వ్యక్తం చేసింది.

## పట్టిక XXIII

### వివిధ దేశాలలో ద్రవ్య నిల్వ పంపిణీ *

| దేశాలు | 1892 ప్రారంభంలో ద్రవ్య చెలామణి | | | | |
|---|---|---|---|---|---|
| | స్వర్ణ | రజత | లెక్కకు రాని నోట్లు | కొద్దిపాటి పరిమాణంలో ఉన్న కరెన్సీ | బులియన్ మనీ |
| ఆస్ట్రియా .... ఫ్లా | 65,000,000 | 197,000,000 | 601,000,000 | 40,000,000 | 14,000,000 |
| ఇంగ్లాండ్ ... పౌ | 118,000,000 | ------- | 10,000,000 | 26,000,000 | 1,900,000 |
| ఫ్రాన్స్ ... ఫ్రా. | 3,900,000,000 | 3,200,000,000 | 572,000,000 | 280,000,000 | 280,000,000 |
| జర్మనీ ... మా. | 2,500,000,000 | 430,000,000 | 450,000,000 | 457,000,000 | 57,000,000 |
| హాలండ్ ... ఫ్లా. | 64,000,000 | 135,000,000 | 98,000,000 | 7,600,000 | 1,800,000 |
| ఇటలీ ... లీ. | 485,000,000 | 81,000,000 | 847,000,000 | 150,000,000 | 75,000,000 |
| రష్యా ... పౌ. | 59,500,000 | ------ | 51,200,000 | 8,200,000 | 1,000,000 |
| స్పెయిన్ ... పెస్ | 160,000,000 | 646,000,000 | 548,000,000 | 190,000,000 | 157,000,000 |
| అమెరికా ... డాలర్ | 671,000,000 | 458,000,000 | 419,000,000 | 77,000,000 | 18,000,000 |

*ఈ సంఖ్యలు ఒట్టొమర్ హాఫ్ట్ ఇచ్చినవి (లండన్: ఐఫింగ్‌హామ్ విల్సన్ అండ్ కో. 1892 పే. 160)

ఈ రెండు లోహాలను ఒకేసారి ఉమ్మడిగా చెలామణిలో ఉంచేందుకు ఈ ద్విలోహ వ్యవస్థ ఒక యంత్రాంగం రూపంలో ఏ విధమైన వాగ్దానం ఇవ్వజూపింది? ద్వంద్వ ప్రమాణ స్థిరత్వానికి ద్విలోహ వ్యవస్థ అనుకూలవాదులు ఫ్రాన్స్‌ను ఒక ఉదాహరణగా చూపారు. అయితే బంగారం, వెండి మధ్య స్థిర నిష్పత్తి నిర్వహణలో ఈ ద్విలోహ విధానం ఎంతవరకు పనిచేయగలుగుతుంది అనేది అనిశ్చితమైన విషయం. అయితే, ఈ మహాసభలలో జరిగిన చర్చలనే మార్గదర్శకంగా తీసుకొని చూసినట్లయితే ఈ మహా సభలలో పాల్గొన్న మెజారిటీ ఆర్థిక సిద్ధాంత వేత్తలుకాని ప్రభుత్వాలు కాని స్థిర నిష్పత్తి విషయంలో ద్విలోహ వ్యవస్థ విజయం సాధించే అవకాశాలులేవని త్రోసిపుచ్చారని చెప్పలేం. పైపెచ్చు ఈ మూడు మహాసభలలో ముఖ్యమైన 1881 మహాసభ ఈ ద్విలోహ వ్యవస్థ విజయం సాధించగలుగుతుందని అంగీకరించింది కూడా. ఏవో కొన్ని చిన్నచిన్న ప్రభుత్వాలు తప్ప మిగిలిన అన్ని ప్రభుత్వాలు ఈ వ్యవస్థకు అనుకూలంగా ఉన్నాయి. ఆఖరకు బ్రిటిష్ ప్రభుత్వం కూడా బ్యాంక్ చార్టర్ చట్టంలోని వెండి క్లాజును అమలు లోకి తెచ్చేందుకు సుముఖత వ్యక్తం చేసింది.

ఈ రెండు లోహాలను ఒకేసారి ఉమ్మడిగా చెలామణిలో ఉంచేందుకు ఈ ద్విలోహ వ్యవస్థ ఒక యంత్రాంగం రూపంలో ఏ విధమైన వాగ్దానం ఇవ్వజూపింది? ద్వంద ప్రమాణ స్థిరత్వానికి ద్విలోహ వ్యవస్థ అనుకూల వాదులు ఫ్రాన్స్‌ను ఒక ఉదాహరణగా చూపారు. అయితే ద్విలోహ వ్యవస్థ క్రింద ఫ్రాన్స్‌లో రెండు లోహాలు ఒకేసారి ఉమ్మడిగా చెలామణిలో ఉన్నాయా? లేనేలేవు. ఈ రెండు లోహాల ఉత్పత్తిలో మార్పువచ్చినప్పటికీ వాటి మధ్యగల స్థిర నిష్పత్తిలో మాత్రం చెప్పకోదగినటువంటి మార్పురాలేదు. అది ఈ వ్యవస్థకున్న గొప్ప సుగుణమే కావచ్చు. అయితే ఆ నిష్పత్తిలో ఎంతటి చిన్నమార్పు వచ్చినా అది ఈ రెండు లోహాల సాపేక్ష చలామణిలో గొప్పమార్పును తీసుకువచ్చింది. ఈ క్రింది పట్టిక ఈ విషయాన్ని స్పష్టం చేస్తోంది:-

### పట్టిక XXIV

### ఫ్రాన్స్‌లో వెండి బంగారు నాణాల ముద్రణ*

| కాలం | బంగారం మిలియన్ ఫ్రాంకులు | వెండి మిలియన్ ఫ్రాంకులు | విలువ నిష్పత్తి |
|---|---|---|---|
| 1803-1820 | 868 | 1,091 | 1:15.58 |
| 1821-1847 | 301 | 2,778 | 1:15.80 |
| 1848-1852 | 448 | 543 | 1:15.67 |
| 1853-1856 | 1,795 | 102 | 1:15.35 |
| 1857-1866 | 3,516 | 55 | 1:15.33 |
| 1867-1873 | 876 | 587 | 1:15.62 |

** 1881లో ప్యారిస్‌లో జరిగిన అంతర్జాతీయ ద్రవ్య మహాసభకు నెదర్లాండ్స్ ప్రతినిధిగా హాజరైన ఎం.వియర్సన్ ఈ పట్టిక సమర్పించారు.*

ఈ వ్యత్యాసాన్ని తగ్గించే ఎటువంటి నివారణోపాయం ద్విలోహ వాదుల వద్దలేదు. ఏవో ఒక లోహానికి అనుకూలంగా మారే ఈ వ్యవస్థను ద్విలోహ వ్యవస్థగా మార్చే లక్ష్యంతో ఒక స్థిరమైన నిష్పత్తి+లో బంగారం, వెండిని ముడిపెట్టి కాగితపు కరెన్సీని అమలులోకి తేవాలనే ఆలోచనలు ప్రొఫెసర్ మార్షల్ ప్రతిపాదించిన పథకాల వంటివాటిలో ఉన్నమాట నిజమే. అయితే, ఈ పథకాలతో పాటుగా ద్విలోహాలకు సంబంధించి ఉచిత నాణాల ముద్రణ - స్థిర నిష్పత్తి పథకం వంటివికూడా చెలామణిలో వచ్చేమార్పులను నిరోధించేందుకు ఎటువంటి హామీని ఇవ్వలేక పోయాయి. నిజానికి ఈ ఉచిత నాణాల ముద్రణ - స్థిరనిష్పత్తి పథకంలో నిష్పత్తి ఎటువంటి ఒడుదుడుకులకు లోనుకాకుండా స్థిరంగా ఉంచే యంత్రాంగంలో కీలక పాత్ర వహించేది ఈ మార్పులే.++ ఈ వ్యత్యాసాన్ని తగ్గించేందుకు ద్విలోహవాదులు చెబుతున్న ఏకైక మార్గమేమిటంటే కరెన్సీలో వచ్చే ఈ మార్పులు కేవలం బ్యాంకు నిల్వలకే పరిమిత మవుతాయి తప్ప ప్రజల రొక్కానికి విస్తరించవని‡ ఇదికేవలం కంటితుడుపు మాటే‡ ఎందుకంటే ప్రజల సొమ్ముతో నిమిత్తం లేకుండా బ్యాంకులు ఈ మార్పులను తమనిల్వలకే ఏవిధంగా పరిమితం చేయగలవు? ఏకకాలంలో ఉమ్మడి చెలామణికి ఆఖరికి బంగారం వెండి స్థిరనిష్పత్తికి సంబంధించి కుదిరే అంతర్జాతీయ ఒప్పందం కూడా ఎటువంటి హామీ ఇవ్వజాలదు. నిష్పత్తి స్థిరత్వం అనేది చాలా మేరకు అంతర్జాతీయ ఒప్పందం పై ఆధారపడి ఉండేమాట నిజమే. ఎందుకంటే, నిష్పత్తిలో మార్పు ఎక్కువగా ఉండే దేశం తన చర్యల ద్వారా ఈ నిష్పత్తిని స్థిరత్వంలో మార్పు రాకుండా చేయగలిగేందుకు ఈ ఒప్పందం ఆ దేశానికి ఉపయోగ పడవచ్చు. అయితే, ఒక లోహాన్ని మరొక లోహం పూర్తిగా నెట్టివేసే పరిస్థితిని కేవలం ఈ ఒక్క అంతర్జాతీయ ఒప్పందమే నిరోధించ జాలదు. అంతర్జాతీయ ఒప్పందం క్రింద గ్రేషమ్ సూత్రం శక్తి హీనమై పోతుందనుకోవడం పెద్ద పొరపాటు. మొత్తంగా చెలామణిలో ఉండే కరెన్సీ అవసరాలకు అనుగుణంగా జరిగే రెండు లోహాల సాపేక్ష ఉత్పత్తి ద్వారా ఈ గ్రేషమ్ సూత్రం నియంత్రితమౌతుంది. ఒకవేళ ఒక లోహ ఉత్పత్తి రెండవలోహ ఉత్పత్తికంటే అత్యధికంగా జరిగి దానితోనే కరెన్సీ అవసరాలు తీరుతుంటే అప్పుడు రెండవ లోహాన్ని మొదటి లోహం చెలామణి లోంచి నెట్టి వేయడాన్ని అంతర్జాతీయ ఒప్పందం ఎలా నిరోధించగలుగుతుంది? పైపెచ్చు అంతర్జాతీయ ఒప్పందం ఈ క్రమాన్ని నిరుత్సాహ పరచాల్సింది పోయి ప్రోత్సహిస్తుంది కూడా.

---

+ ఆసక్తిని కలిగించే విషయమేమిటంటే ప్రొఫెసర్ మార్షల్ కంటె 115 సంవత్సరాల ముందు ఇదే పథకాన్ని జేమ్స్ స్టివార్ట్ ప్రతిపాదించాడు. అస్తవ్యస్తమైన బెంగాల్ కరెన్సీని సంస్కరించేందుకు ఒక పద్ధతిని సూచించవల్సిందిగా ఈస్ట్‌ఇండియా కంపెనీ కోరినప్పుడు ఆయన ఈ పథకాన్ని సూచించాడు - 1887 మార్చి కాంటెపరరీ రివ్యూ; ఆయన రచించిన "పిన్స్ పల్స్ ఆఫ్ మనీ యాజ్ అప్లయిడ్ టు ది ప్రెజెంట్ స్టేట్ ఆఫ్ ది కాయిన్ ఆఫ్ బెంగాల్ [2వ ముద్రణ, 1772] పె.పె. 8-11; లండన్ లోని బ్యాంక్ స్టాక్ యజమానులకు మానటరీ డిరేంజ్‌మెంట్స్ పై విలియమ్ రానిన లేఖ, 1840 పే. 8 - చూడండి.

++ ప్రొఫెసర్ ఫాక్స్‌వెల్, ఆక్సఫర్డ్ ఎకనమిక్ రివ్యూ, 1893, సంపుటి III, పే. 297

‡ ప్రొఫెసర్ కానన్ రానిన సమాధానం పైన పేర్కొన్న ఆధారమే, పే. 457.

అందువల్ల ద్విలోహ వ్యవస్థను అనుసరించాలనుకున్నప్పుడు దేశాలు స్థిర నిష్పత్తి లేదా ఏకకాలిక ఉమ్మడి చెలామణి ఈ రెండింటిలో ఏదో ఒక దానిని ఎంచుకోవాల్సి ఉంటుంది. ఎందుకంటే, స్థిర నిష్పత్తి ఉన్నప్పటికీ రెండు లోహాలు ఏకకాలంలో ఉమ్మడిగా చెలామణిలో ఉండని పరిస్థితి ఎదురు కావచ్చు. ఈ మహాసభలు విఫలమయ్యాయి అంటే వానికి కారణం ద్విలోహ వ్యవస్థలో స్థిర నిష్పత్తి నిర్వహణకు గల అవకాశాన్ని అవి గుర్తించక పోవడంకాదు. రెండు లోహాల ఏకకాలిక ఉమ్మడి చెలామణికి ద్విలోహ వ్యవస్థ హామీ ఇవ్వజాలక పోవడమే ఈ మహాసభలు విఫలమవడానికి కారణం. అయితే, ద్విలోహ వ్యవస్థను అమలు చేసిన ఫలితంగా వెంటనే బంగారం కనుక పెద్ద ఎత్తున చలామణిలోకి వచ్చేటట్లయితే ఏకకాలిక ఉమ్మడి చెలామణి అసాధ్యత అనేది లోపం అయిఉండి ఉండేదికాదు. కాని అప్పట్లో ఉన్న పరిస్థితులలో ద్విలోహ వ్యవస్థ ఫలితంగా వెంటనే వెండి చెలామణిలోకి వచ్చే స్థితి ఉంది. మిగిలిన వాటికంటే ఈ కారణమే, ద్విలోహ వ్యవస్థను అమలు చేయడానికి పెక్కు దేశాలు అధికంగా భయపడేటట్లు చేసింది. బంగారం, వెండి మధ్య స్థిర నిష్పత్తిని సాధించేందుకు సమావేశమైన దేశాలు అటువంటి స్థిరనిష్పత్తిని అందివ్వగల పథకాన్ని, అది కేవలం చెలామణిని బంగారం నుంచి వెండికి అనుకూలంగా మారుస్తుందన్న చిన్న కారణం పై తిరస్కరించడం ఇప్పుడు ఆశ్చర్యకలిగిస్తుంది. కాని, అప్పటి కాలంలో పెక్కు ఐరోపాదేశాలలో బంగారం, వెండి లోహాలు కరెన్సీ ప్రయోజనాల విషయంలో సమానంగా పరిగణించబడే స్థాయిని కోల్పోయి, ద్విలోహ వ్యవస్థను పునర్ వ్యవస్థీకరించాలన్న సమస్య ప్రజలను తీవ్రంగా ఆలోచింప చేసి ఆందోళనకు గురిచేసిందన్న వాస్తవాన్ని మనం గుర్తించాలి. చిన్న పరిమాణంలోనే అధిక విలువను కలిగి ఉండే విషయంలో వెండి కంటే బంగారానికి ఉన్న ఆధిక్యత వల్ల 19వ శతాబ్దం చివరి కాలంలో దానిపట్ల ఆదరణ దాని రవాణా మరింతగా ఎక్కువైంది. ఈ రకమైన బంగారం దొంగ రవాణాకు వీలు కల్పించని ఏ స్థిరీకరణ పథకానికైనా ఆమోదం లభించని స్థితినెలకొని వుంది. ఈ పరిస్థితి స్వర్ణ ప్రమాణాన్ని అనుసరించే ఇంగ్లాండ్ వంటి దేశానికి మాత్రమే పరిమితం కాలేదు. లాటిన్ యూనియన్ దేశాలు టంకశాలలను మూసివేయడం ద్విలోహ వ్యవస్థలున్న దేశాల దృక్పథంలో వస్తున్న మార్పుకు తార్కాణం ఈ పరిస్థితి గురించి జెవొన్స్ ఇలా వాదించారు"*:-

"పాతకాలపు బరువైన వెండి ఇకూస్‌ల స్థానంలో అందమైన నెపోలియన్, అర్ధనెపోలియన్ ఐదు ఫ్రాంకుల బంగారు నాణాలు వస్తున్నంతకాలం ఫ్రెంచి ప్రజలు ఈ నాణాల బదలాయింపు పద్ధతిని మెచ్చుకున్నారు. కాని ఎప్పుడైతే (1873 తరువాత) ఈ వెండి నాణాలు తిరిగి వెనక్కి రావడం ప్రారంభమయిందో..... మొత్తం వ్యవహారం భిన్న రూపం దాల్చింది".

బంగారానికి అనుకూలంగా అభిప్రాయం ఎంత బలంగా ఉందీ అంటే వివిధ మహాసభలలో పాల్గొన్న ప్రధాన దేశాలు తమతమ బంగారునిల్వలలో వచ్చిన మార్పులకు

* మనీ అండ్ మెకానిజమ్ ఆఫ్ ఎక్స్చేంజ్, 1890, పే. 143.

అనుగుణంగా తమ ప్రయోజనాలను కూడా పెచ్చుతగ్గులుగా మార్చుకున్నాయి.‡. 1878 లో మహాసభను నిర్వహించాలన్న పిలుపు నివ్వడానికి అమెరికా ముందు భాగాన నిలిచింది. ఎందుకంటే, తన చెల్లింపులకు అవసరమైన బంగారం దేశంలోకి రాకుండా బ్లాండ్ ఎల్లిసన్ చట్టం అడ్డుకుంది. జర్మనీ ఉదాసీనంగా ఉంది. ఎందుకంటే దాని వద్దతగినంత బంగారం ఉంది. ద్రవ్యంగా ఉపసంహరించుకున్న వెండిని ఎటువంటి నష్టం లేకుండా అమ్ముకోగలనన్న నమ్మకంతో అది ఉంది. 1881 లో ద్రవ్య సంస్కరణల పట్ల ఫ్రాన్స్ జర్మనీ ఆత్రుత ప్రదర్శించాయి. ఎందుకంటే ఫ్రాన్స్ తన వద్దనున్న మొత్తం బంగారాన్ని కోల్పోయింది.

జర్మనీ తన వెండిని అమ్ముకోలేక పోయింది. 1892 నాటికి అమెరికా మాదిరిగా బంగారం సరఫరా బొత్తిగా లేని దేశం మరొకటి లేకుండా పోయింది. అది అనుసరించిన నిర్లక్ష్యపూరిత విధానఫలితంగా ఎవరికీ ఎటువంటి మేలు జరగకపోగా దానికి ఈ హాని జరిగింది. అందువల్లనే వెండికి మద్దతు ఇచ్చే విషయంలో అది ఒంటరిగా మిగిలి పోయింది."

దాదాపు ప్రతి ప్రభుత్వం బంగారం కోసం తహతహలాడిపోతూ నిర్మూలించుకోలేని మక్కువను పెంచుకున్నాయి. అయితే వాటికి కావలసిందల్లా నాయకత్వం వహించే ఒక పలుకుబడిగల దేశం. ఈ మహాసభల చర్చలన్నింటిలోనూ ఒక విషయం స్పష్టమౌతోంది. ఇంగ్లాండ్ కనుక ద్విలోహ వ్యవస్థను అనుసరించేందుకు ముందుకు వచ్చినట్లయితే మిగిలిన దేశాలన్నీ గొర్రెలువలె దాని వెనుకే నడిచేందుకు సిద్ధంగా ఉన్నాయి. అయితే అది మార్పుకు వీలులేనంతగా తన వ్యవస్థకు మరీ బలంగా అంటి పెట్టుకుని ఉంది. ఫలితంగా కరెన్సీ ద్విలోహ పథకం మృతప్రాయంగా మారింది. బ్రిటన్ మొండితనంవల్ల ద్విలోహ వ్యవస్థను తిరిగి ఏర్పాటు చేసే అవకాశాలు హరించుకుపోవడం ఐరోపా దేశాలకు అతి చిన్న విషయం. వారు దాదాపుగా బంగారాన్ని అంతర్జాతీయ ద్రవ్యంగాను, తమ కరెన్సీకి ప్రాతిపదికగాను చేసేసుకున్నారు. అందువల్ల వారు ఈ విషయంపట్ల ఉదాసీనంగా ఉన్నారు. అయితే ఇది భారతదేశం ఆశలను గట్టిదెబ్బ తీసింది. 1878 నాటి ప్రతిపాదన తిరస్కరించబడిన తరువాత ద్విలోహ విధానాన్ని ఒక నివారణగా, తన సమస్యలనుంచి బయటపడే మార్గంగా భారత ప్రభుత్వం పరిగణించింది. ప్రారంభంలో ద్విలోహ విధానంపై జరిగిన చర్చలపట్ల భారత ప్రభుత్వ దృక్పథం మందకొడి ధోరణిలో ఉన్న మాట నిజమే. సెక్రటరీ ఆఫ్ స్టేట్‌కు 1881 జూన్ 10 న పంపిన సందేశం+లో ద్విలోహ విధాన సుగుణాలపట్ల ఆనాటి భారత ప్రభుత్వంలో భిన్నాభిప్రాయాలు ఉన్నాయని బయటపడింది. ద్విలోహ విధానం సూత్రప్రాయంగా పటిష్టమైంది కాదన్న కారణంగా వైస్రాయి, మరొక కౌన్సిల్ సభ్యుడు++ ఆ విధానానికి మద్దతు నివ్వడానికి తిరస్కరించారు.

---

‡ 1881 అంతర్జాతీయ ద్రవ్య మహాసభకు భారత ప్రతినిధి వర్గం సమర్పించిన నివేదిక, 1882 సి. 3229, పే. 7; ఇంతకు మునుపే ఉటంకించబడిన రస్సెల్ పేపే. 374- 375. చూడండి.

+ 1882 నాటి పి.పి.ని. 3229, పే. 33.

++ పైన పేర్కొన్న ఆధారమే. పే.37.

ఈ సమస్యపై ఇందుకు భిన్నంగా ఆలోచించిన మెజారిటీ సభ్యులు కూడా ద్విలోహ వ్యవస్థలో చేరాలనేందుకు అప్పట్లో సిద్ధంగా లేరు. ద్విలోహ వ్యవస్థలో "తగినంత పెద్దసంఖ్యలో ఇతర ప్రభుత్వాలు చేరినట్లయితే" అలా చేయడానికి తమకూ అభ్యంతరం లేనప్పటికీ వారందుకు సిద్ధంగా లేరు. అయితే వారి ఆర్థిక సమస్యలు పెరిగేసరికి, ఈ ద్విలోహ వ్యవస్థపట్ల వారికున్న బలహీనమైన విశ్వాసం చెప్పుకోతగినంతగా బలపడింది. ఈ విశ్వాసం ఎంతగా బలపడిందీ అంటే, బంగారం, వెండి మధ్య స్థిర నిష్పత్తిని ఏర్పాటు చేయడానికిగాను అంతర్జాతీయ ద్రవ్య మహాసభను నిర్వహించేందుకు చొరవ తీసుకోవాలని కోరుతూ 1886లో భారత ప్రభుత్వం సెక్రెటరీ ఆఫ్ స్టేట్‌కు ఒక తంతి పంపింది.* ద్విలోహ వ్యవస్థను పూర్తిచేయడంపట్ల ప్రభుత్వ ఆసక్తి ఎంత పెచ్చుగా ఉందంటే, తమ ప్రతిపాదనను తిరస్కరించిన క్రెజరీని తీవ్ర పదజాలంతో నిందించడానికి కూడా వెనుకాడలేదు+. ద్విలోహ వ్యవస్థపట్ల ఇంతటి విశ్వాసం, ఆశలతో భారత ప్రభుత్వం ఈ మహాసభలలో అడుగు పెట్టింది. వాటి భాగ్యాన్ని గమనించింది. అయితే ఈ మహా సభలలో భారత ప్రభుత్వానికి జరిగినంత అన్యాయం, ఎదుర్కొన్న అనుమానపు చూపులు మరే ఇతర ప్రభుత్వం ఎదుర్కొని ఉండదు. ద్విలోహ వ్యవస్థలో భారత దేశ ప్రవేశాన్ని ఏ పెద్దదేశం అభిలషించలేదు. ఆఖరుకు ఇంగ్లాండ్ కూడా భారత్ చేరికను కోరుకోలేదు.** భారత్‌ను ఒక విలన్‌గా పరిగణించారు. ద్విలోహ వ్యవస్థకోసం భారత్ చేస్తున్న ప్రయత్నాలను, అప్పటికే తరిగిపోతున్న బంగారు నిల్వలను పొంచిపట్టుకు పోవడానికి చేస్తున్న విన్యాసాలుగా పరిగణించారు. భారత్‌ను ద్విలోహ వ్యవస్థకు బయట ఉంచేందుకు ఇంగ్లాండ్ పథకం వేసింది. అంతే కాకుండా, బంగారాన్ని చట్టబద్ధమైన ద్రవ్యంగా చేయడం ద్వారా స్థిర నిష్పత్తిని ఏర్పాటు చేయడంలో ద్విలోహ వ్యవస్థ కృషి విజయవంతమైన తరువాత, ఆ పరిస్థితిని అవకాశంగా తీసుకుని తనకు అనుగుణంగా మార్చుకోవడానికి వీలులేని విధంగా భారత్ పలు వాగ్దానాలు చేసేటట్లు చేసింది.$ ద్విలోహ వ్యవస్థ విజయంపై ఎంతగానో ఆధారపడిఉన్న భారత్ ఈ ద్విలోహ వ్యవస్థపై దీనమైన విశ్వాసంతో ఇంగ్లాండ్ కోరిన హామీలన్నిటినీ ఇవ్వాల్సి వచ్చింది. దాంతో ద్విలోహ వ్యవస్థ ఏర్పాటుకు ఆ తరువాత జరిగిన ప్రయత్నం విఫలమైనప్పుడు భారత్ దాదాపుగా గుండె బద్దలు చేసుకుంది. భారత్‌కు ఈ నిరాశా నిస్పృహలను కలిగించడంలో బ్రిటిష్ అధికారులు నిర్వహించిన పాత్ర దుర్మార్గమైందని, దుష్టబుద్ధితో కూడినదని అనడం తీవ్రమైన విషయం కాజాలదు. భారతదేశ అభిలాషకు వ్యతిరేకంగా అది తప్పనిసరిగా

---

* ఈతంతిని 1886 ఫిబ్రవరి 2వ తెదిన పంపారు. 1886 నాటి పి.4868 చూడండి.

+ 1886 సెప్టెంబర్ 4న పంపిన లేఖ. 1886 నాటి స్వర్ణరజత ద్రవ్యాలపై రాయల్ కమిషన్ మొదటి నివేదిక అనుబంధం II చూడండి.

++ 1886 స్వర్ణ, రజత కమిషన్ ముందు ఎస్. స్మిత్ ఇచ్చిన సాక్ష్యం. ప్రశ్న 4825-30; వాట్స్ ఇచ్చిన సాక్ష్యం ప్రశ్న 9427 చూడండి.

$ భారత ప్రతినిధి వర్గం నివేదిక, పే. 12.

రజత ప్రమాణాన్ని కొనసాగించేటట్లు చేశారు. బంగారం కోసం భారత్ ఎటువంటి డిమాండ్ చేయకుండా చేసేందుకు, వెండికి పునరావాసం కల్పించడంలో బ్రిటన్ తనవంతు పాత్రను నిర్వహించడం లేదన్న ఇతరదేశాల విమర్శలను సద్దుమణచడానికి ఇంగ్లాండ్ ఇలా వ్యవహరించింది.* తలవంచక తప్పించుకోలేని దేశం నుంచి సాధించిన ప్రయోజనం ఇదొక్కటేకాదు. ఒక ప్రక్క కరెన్సీ సంస్కరణ వ్యవహారంలో ఎటువంటి స్వతంత్ర కార్యాచరణ పంథాను అనుసరించకుండా భారత ప్రభుత్వాన్ని అడ్డుకుంది. మరోపక్క, కరెన్సీ విలువ తరుగుదల వల్ల వస్తున్న నష్టాలను ప్రయోజనకరంగా మార్చుకొనేందుకుగాను అటువంటి అంశాలను పార్లమెంట్ అధికార పరిధిలోకి తీసుకువచ్చింది. భారత ప్రభుత్వం తన సుంకాలను తగ్గించాలంటూ హౌస్ ఆఫ్ కామన్స్ రెండు సార్లు, 1877లో ఒకసారి, 1879 లో మరొకసారి, తీర్మానాలు చేసింది. స్వేచ్ఛావాణిజ్య ప్రయోజనాల నిమిత్తమే ఈ తీర్మానాలు చేశామని పైకి చెప్పినప్పటికీ, ఆర్థిక మాంద్య పరిస్థితులతో అల్లాడుతున్న లాంక్‌షైర్‌కు సహాయ పడటమే ఈ తీర్మానాల వెనుకనున్న నిజమైన ప్రయోజనం. వీటి పర్యవసానంగా, భారత ప్రభుత్వం అత్యంత గడ్డు పరిస్థితులను ఎదుర్కొంటున్న కాలంలో అతి ముఖ్యమైన ఒక ఆదాయ మార్గాన్ని వినియోగించుకోలేక పోయింది. తమ ఆదేశాజ్ఞలద్వారా సంపూర్ణ చైతన్య రహితంగా మారిన ప్రభుత్వానికి బ్రిటిష్ అధికారులు చూపిన ఏకైక పరిష్కార మార్గం ఏమిటంటే ద్విలోహ వ్యవస్థలో చేరేందుకు అనుమతి నివ్వడమే. ఏదేశ ప్రయోజనాల పరిరక్షణకు తాము చట్టబద్ధమైన ధర్మకర్తలమని చెప్పుకుంటున్నారో ఆ దేశానికి వారు చేసిన సహాయం ఇది. ద్విలోహ వ్యవస్థ సంపూర్ణం కావడానికి వారు చేసిందేమీ లేకపోయినా, అదేదో తమ దయమీద ఆధారపడినట్లుగా వారు భారతదేశాన్ని ద్విలోహవ్యవస్థలో చేరేందుకు అనుమతించారు. ఏళ్ళతరబడి బలవంతంగా వేచి ఉండవల్సిరావడం, తప్పించుకోజాలలేని ఇబ్బందుల కారణంగా 1893 చివరికాలానికి భారత దేశం తిరిగి తాను 1878 నాటి పరిస్థితులలోనే ఉన్నట్లు తెలుసుకుంది.

ఒక పక్క ప్రార్థిస్తూనే మరోపక్క చేతులు ముడుచుకొని కూర్చొని సాధారణ లోకజ్ఞానం కలిగిన మనుషుల మాదిరిగానే, అమెరికా తప్ప మిగిలిన అన్ని రజత ద్రవ్య దేశాలు తమ స్వర్ణ నిల్వలను పెంచుకుంటూనే, వెండి వినియోగాన్ని విస్తరింపచేయాలనే వింత పథకాలతో ద్రవ్య మహాసభలలో పాల్గొన్నాయి.* 1878 నాటి మహాసభలో గోషెన్ మాట్లాడుతూ తాత్వికంగా ఇలా వ్యాఖ్యానించారు. వెండి విలువ పతనమవుతుండటంతో

* 1878 అంతర్జాతీయ ద్రవ్య మహాసభలో గోషెన్ చేసిన ప్రసంగం; మూడవ సమావేశం; అమెరికా ప్రతినిధుల నివేదిక; 45వ కాంగ్రెస్ మూడవ సమావేశం 1879 సెనెట్ ఎగ్జిక్యూటివ్ పత్రం నెం. 58, పే. 50-52 చూడండి.

మహాసభలలో సూచించబడిన వివిధ పథకాలు చూడండి, 1892 అంతర్జాతీయ ద్రవ్య మహాసభకు అమెరికా ప్రతినిధులు సమర్పించిన నివేదిక, వాషింగ్టన్, 1893.

దానిని ద్రవ్యంగా అమలు చేసేందుకు దేశాలు భయపడ్డాయి. వెండిని ద్రవ్యంగా అమలు చేసేందుకు దేశాలు భయపడటం వల్ల దాని విలువ పతనమవడం కొనసాగిందని ఆయన అన్నాడు. ఇందులో మొదటి నిర్ధారణ కనుక సరైనదే అయితే, అమెరికా సంయుక్త రాష్ట్రాల రజత చట్టం వల్ల వెండి ధర పెరిగినప్పుడు దేశాలు వెండిని ద్రవ్యంగా అమలు చేయడానికి తీవ్రంగా ప్రయత్నించి ఉండేవి. అయితే పరిస్థితి ఇందుకు భిన్నంగా ఉంది. 1878 నాటి బ్లాండ్ ఎల్లిసన్ చట్టం లేదా 1890 నాటి షెర్మన్ చట్టం క్రింద నెలవారీ వెండి కొనుగోలు జరిగి దాని ధర పెరిగినప్పుడు, తిరిగిదానిని పూర్వస్థితికి తెచ్చేందుకు చర్యలు తీసుకోవాలని ఆందోళన చెందలేదు. నిజానికి వారు తమ వద్దనున్న వెండిని అమ్మేసుకోవడానికి ధరపెరుగుదలను అనువుగా తీసుకున్నారు.* అందుకు వారిని తప్పుపట్టేందుకు కూడా లేదు. ఎందుకంటే, ద్విలోహ వ్యవస్థపై ఆశలు సన్నగిల్లుతుండటంతో వారివద్ద పేరుకుపోయిన వెండి నిల్వలు గుదిబండగా మారే అవకాశాలేర్పడ్డాయి. ఈ పరిస్థితులలో లాభపడేందుకు భారత దేశం ఒక్కటే తిరస్కరిస్తూ వచ్చి ఎంతో విలువైన కాలాన్ని చేజారిపోయేలా చేసుకుంది. ఫలితంగా 1878లో ఏ నివారణ మార్గాన్ని తాను వ్యతిరేకించి తిరస్కరించిందో తిరిగి దానినే చేపట్టాల్సి వచ్చింది.

ఆ నివారణ మార్గం స్వర్ణ ప్రమాణం అయితే దానిని 1878 లో చేపట్టి ఉన్నట్లయితే బాగుండేది. అప్పట్లో భారత ప్రభుత్వం రూపొందించిన ఆ పథకం మరీ సంక్లిష్టంగాను ఆచరణీయం కానివిధంగాను ఉన్న మాట నిజమే. అయితే దానిని అప్పుడు తిరస్కరించినప్పటికీ, స్వర్ణ ప్రమాణాన్ని ప్రవేశపెట్టడాన్ని నిలిపి వేసి ఉండాల్సింది కాదు. ఇదే కనుక, బ్రిటిష్ సంప్రదాయక ధోరణిలో అయితే స్వర్ణ ప్రమాణం లేని కారణంగా ఏర్పడ్డ శూన్యాన్ని పూరించడానికి, రూపాయికి తగిన సహాయ స్థానాన్ని ఇవ్వడానికి దేశంలోని వెండి నిల్వలలో కొంత భాగాన్ని తగ్గిన ధరకు అమ్మించేటట్లు చేసి ప్రభుత్వమే కొంత వ్యయాన్ని భరించేటట్లు చేసేవారు. 1878 లో ఈ మార్పిడి వల్ల ప్రభుత్వం భరించాల్సివచ్చే వ్యయం బహుస్వల్పంగా ఉండేది. ఎందుకంటే, అప్పట్లో సాధారణ స్వర్ణధరలో వెండి విలువ పతనం కేవలం 12 1/2 శాతం మాత్రమే. ఇలా కాకుండా కల్వల్ స్మిత్ ప్రతిపాదించినటువంటి మరో సంప్రదాయక పథకాన్ని అమలు చేసి ఉన్నట్లయితే, టంకశాలలో స్వర్ణనాణాల ముద్రణకు కొత్త యంత్రాంగాన్ని ఏర్పాటు చేయడానికయ్యే ఖర్చు తప్ప ప్రభుత్వం ఎటువంటి వ్యయాన్ని భరించాల్సి వచ్చి ఉండేది కాదు.+ కాని 1893 వచ్చే

---

* ఇంతకు మునుపే ఉటంకించబడిన ఆధారం రస్సెల్ పే. 410; పొలిటికల్ ఎకానమీ జర్నల్ (షికాగో)లో ప్రొఫెసర్ ఎఫ్.ఎ. వాకర్ రాసిన "ది ఫ్రీ కాయినేజ్ ఆఫ్ సిల్వర్" సంపుటి 1, పే. 174 చూడండి

\+ తక్షణమే మార్పుతీసుకు రావాల్సిన అవసరం ఉన్నది అన్న అంశంతో ఏకీభవించనప్పటికి 1876 అక్టోబర్ 25వ తేదీన 9పేజీ కాలమ్‌లో ప్రముఖంగా ప్రచురించిన వ్యాసంలో లండన్ టైమ్స్ పత్రిక ఈ విధంగా పేర్కొంది. "ప్రస్తుతం పరిస్థితులు అధ్వాన్నంగా ఉన్న కారణంగా స్వర్ణ ప్రమాణ సూచనను గవర్నర్ జనరల్ తిరస్కరించడం ఖరీదైన మరో నివారణా మార్గాన్ని అనుసరించాలని చెప్పడం కాదు. అలా

సరికి, స్వర్ణ ప్రమాణాన్ని అమలులోకి తీసుకురాగల ఈ రెండు పథకాలు ఎందుకూ కొరగానివిగా కనిపించాయి. మార్పిడి పథకం పూర్తిగా అసాధ్యమై కూర్చుంది. 1893 లో వెండి విలువలో పతనం దాదాపుగా 35 శాతం ఉంది. దేశంలో చెలామణిలోకి అత్యధికంగా రూపాయిలు వచ్చి చేరడంతో ఆఖరకు స్మిత్ పథకం కూడా అంత ఆశాజనకమైందిగా కనిపించలేదు. ఈ స్మిత్ పథకాన్నే కనుక 1878లో అమలు చేసి ఉన్నట్లయితే, ఆ తరువాత అదనంగా వచ్చి చేరే కరెన్సీ అంతా బంగారం రూపంలో ఉండి ఉండేది. ఫలితంగా 1893 నాటికి వెండి కంటే బంగారం అత్యధికంగా ఉండి, కేవలం స్వర్ణ ప్రమాణాన్ని ప్రాతిపదికగాగల దేశాలకు సంబంధించి మొత్తం దేశ కరెన్సీ వ్యవస్థలో అధిలషణీయ స్థిరత్వం వచ్చి ఉండి ఉండేది. 1893లో దేశంలో రజత కరెన్సీ నిల్వలు విపరీతమైన స్థాయికి పెరిగిపోయాయి. అందువల్ల, వెండినాణాల ముద్రణను నిలిపివేయడానికి ముందు రూపాయికి ఒక స్థిరమైన సురక్షితమైన ద్రవ్యరూపం తీసుకురావడానికి దశాబ్దాల కాలం పట్టడం భాయమనేలా కనిపించింది.

ఇటువంటి క్లిష్టపరిస్థితిలోంచి బయట పడవేయగల మార్గాన్ని చూపే పథకాలు లెక్కకు మించినన్ని ఉన్నాయి.* అధిక బరువు గల రూపాయిలను జారీచేయడం అందులో ఒకటి. వెండిని పరిమితమైన చట్టబద్ధద్రవ్యంగా చేసి, తన స్వర్ణ చెల్లింపుల అవసరం మేరకు లండన్‌లో భారత వెండి, బంగారం నిల్వలను అమ్మడానికి సెక్రటరీ ఆఫ్ స్టేట్‌కు అధికారం ఇవ్వడం, బాన్స్ అనబడే నోట్లను చట్టబద్ధమైన ద్రవ్యంగా చేసి అపరిమితంగా జారీ చేయడం రెండవ పథకం.† ఇక మూడవ పథకం ఏమిటంటే, కొత్త ప్రాతిపదికపైన ఇంగ్లాండ్ భారతదేశాలు తమ మధ్య ద్విలోహ ప్రమాణాన్ని అమలు చేసుకోవడం†† లేదా రూపాయిని చట్టబద్ధమైన ద్రవ్యంగా బ్రిటన్‌లో అనుమతించడం.‡ సెక్రటరీ ఆఫ్ స్టేట్ ఇండియా కౌన్సిల్ కోసం ప్రతి సంవత్సరారంభంలో నిర్ణయించిన మారకపు రేటుకు, వాస్తవ

---

అనుసరించడం ప్రతిపాదనను తప్పుగా అర్థం చేసుకోవడమే. భారతదేశంలో రజత ద్రవ్యం స్థానంలో స్వర్ణ ప్రమాణాన్ని ప్రవేశపెట్టడం అతి విస్తృతమైన ఖరీదైన చర్య అవుతుంది. అయితే వెండిని నాణాలుగా ముద్రించడానికి అయ్యే ఖర్చును తగ్గించి, బంగారాన్ని నాణాలుగా ముద్రించడమన్నది కొత్తగా యంత్రాలకయ్యే ఖర్చు మినహాయిస్తే, అదనపు ఖరీదైన వ్యవహారం కాదు. ఒక నిర్ణీత తేదీనుంచి వెండినాణాల ముద్రణను రద్దు చేసి ఒక నిర్ణీత రేటులో రూపాయిలలోకి మార్చుకుని తగిన బంగారు నాణాలను ముద్రించడం జరుగుతుందని ప్రకటిస్తే, అది ప్రస్తుతం ఫ్రాన్స్‌లో ఉన్న ద్విలోహ వ్యవస్థను భారత దేశంలో ప్రవేశపెట్టి కరెన్సీలో క్రమంగా మార్పును తీసుకు వస్తుంది. మొదట్లో నాణాల ముద్రణకు బంగారం తీసుకురాబడదు. వెండి నాణాల ముద్రణను నిలిపి వేసిన తరువాత రూపాయి విలువ పెరగడం మొదలై దాని విలువ బంగారంతో సమానమైన కొలదీ అధికారికంగా బంగారం నాణాల ముద్రణకు టంకశాలలకు తీసుకు రాబడుతుంది. అలా స్వర్ణ కరెన్సీ చెలామణిలోకి వస్తుంది. ఇది దానంటఅదిగా జరిగే ఖరీదు కాని క్రమం. అయితే ఇది అతి నిదానమైనది.

* అష్టన్ పథకం, ఆర్. వెస్ట్ పథకం, 1893 ఐ.పి.సి. అనుబంధం III, పే.పే. 281, 325.

† అట్కిన్స్ పథకం, పైన పేర్కొన్న ఆధారమే, పే. 282.

†† డాడ్‌మన్ పథకం, పైన పేర్కొన్న ఆధారమే, పే. 282.

‡ పుడ్ హౌస్ పథకం, పైన పేర్కొన్న ఆధారమే, పే. 33.

మారకపు రేటుకు మధ్య ఉండే తేడాను బట్టి నాణాల ముద్రణకు టంకశాలలను తెరవడం లేదా మూసివేయడం అనే దానిని క్రమబద్ధీకరించడం నాలుగవ పథకం. ఈ పథకం క్రింద నిర్ణీత రేటు కంటే వాస్తవ రేటు 5 శాతం కంటె తక్కువగా పెరగనంత కాలం వెండి నాణాల ఉచిత ముద్రణను నిలిపివేయడం జరుగుతుంది.* ఐదవ పథకం ఏమిటంటే, సెక్రటరీ ఆఫ్ స్టేట్ తన డ్రాఫ్టులకు కనీస రేటును నిర్ణయించాలి అదే సమయంలో మరొపక్క, డ్రాఫ్ట్స్ కౌన్సిల్ నిర్ణయించిన వెండి రేటుకు లండన్‌లో నిత్యం పలికే వెండి ధరకు మధ్యగల తేడాకు సమానంగా అన్ని దిగుమతులపై భారత ప్రభుత్వం సుంకం విధించాలి** 4 శాతం బంగారాన్ని మిగిలిన 96 శాతం వెండిని కలిగి ఉండి 2 డాలర్ల విలువ ఉండే ఇంపీరియల్ ఫోరిన్ లేదా రూపాయిగా పిలవబడే ద్విలోహ నాణాన్ని ప్రవేశపెట్టడం ఆరవ పథకం† స్థిర మారకపు నిష్పత్తి లేకుండా స్వతంత్ర స్వర్ణ రజత ప్రమాణాలను ఏర్పాటు చేయడం‡ లేదా భారీ తరహాలావాదేవీలకు బంగారాన్ని ఉపయోగించడాన్ని స్వల్పంగా ప్రవేశపెట్టడం ఏడవ పథకం.# నిలకడైనవి కాకపోయినా తెలివైన ఈ కరెన్సీ సంస్కరణలతో భారత ప్రభుత్వం ఏకీభవించకపోయినా, చెలామణిలో ఉన్న ప్రస్తుత రూపాయిల స్థానంలో బంగారాన్ని వాస్తవంగా ఉపయోగించనవసరం లేకుండానే స్వర్ణ ప్రాతిపదికపై భారత దేశాన్ని ఉంచడమన్న ఈ పథకాల లక్ష్యంతో ప్రభుత్వం ఏకీభవించింది. ఈ లక్ష్యాన్ని దృష్టిలో ఉంచుకుని అతి సులభాతిసులభమైన స్మిత్ పథకాన్ని అమలు చేసే విషయాన్ని భారత ప్రభుత్వం పునఃసమీక్షించింది. ఇందుకు మొదటి చర్యగా, 1876 లో తాను ఏ బెంగాల్ ఛాంబర్ తీర్మానాన్ని "ప్రాణాంతకమైన అభ్యంతరాలు" గల తీర్మానంగా భావించిందో దానినే తిరిగి పరిశీలించి ప్రతిపాదించ బూనుకుంది. 1892 జూన్ 21న పంపిన తంతిలో ప్రభుత్వం ఈ విధంగా ప్రతిపాదించింది.**

".....అపరిమితంగా వెండి నాణాలను ముద్రించడాన్ని నిలువరించేందుకు భారత టంకశాలలను మూసివేయాలి. టంకశాలల మూసివేత ప్రభావం స్పష్టంగా నిర్ధారణ అయ్యేవరకూ తదుపరి చర్యలు వేటినీ తీసుకోకూడదు.".

"వెండి నుంచి స్వర్ణ ప్రమాణానికి మారడం అనేది ఏ నిష్పత్తిలో జరగాలి అనే అంశాన్ని తరువాత నిర్ణయించుకోవచ్చు. టంకశాలలు మూసివేయక మునుపు ఒక పరిమితమైన

---

* గ్రాహమ్ పథకం, పైన పేర్కొన్న ఆధారమే, పే. 305

** ఎం. షిల్ట్, పైన పేర్కొన్న ఆధారమే, పే. 319.

† స్టాకార్ట్ పథకం, పైన పేర్కొన్న ఆధారమే 322 ఇటువంటి పథకాన్నే మెరింగ్టన్ రూపొందించారు, పై ఆధారమే, పే. 316.

‡ పెర్రీ పథకం, పైన పేర్కొన్న ఆధారమే, పే. 323

# కేర్మంత్ డానియల్ పథకం, పైన పేర్కొన్న ఆధారమే, పే. 292.

** సర్. డేవిడ్ బార్బర్, ది స్టాండర్డ్ ఆఫ్ వాల్యూ, 1912, పే.పే. 202.

రాలంలో ఉన్న సగటు వెండి ధరపై ఆధారపడిన నిష్పత్తి అన్నిటికంటె సురక్షితం, సమబద్ధమూ అయి ఉంటుంది. ఈ నిష్పత్తిని నిర్ణయించిన తరువాత, ఆ నిష్పత్తికి బంగారు నాణాలను ముద్రించడానికి టంకశాలలను తెరవాలి. ఎంతటి మొత్తానికైనా బంగారు నాణాలను చట్టబద్ధమైన ద్రవ్యంగా చేయాలి." హెర్వెల్ కమిటీగా పిలవబడిన రాణాకమటి పరిశీలనకు ఈ ప్రతిపాదనలను సమర్పించారు. ఒక అతి ముఖ్యమైన అంశానికి సంబంధించి ఈ ప్రతిపాదనలలో లోపం ఉందని పేర్కొనడం జరిగింది. అదేమంటే రూపాయి విలువను కాపాడేందుకు బంగారం నిల్వలు అవసరమన్న విషయానికి ఈ ప్రతిపాదనలో తగిన గుర్తింపును ఇవ్వలేదు. తగినంత బంగారం నిల్వల మద్దతు లేకుండా ఈ ప్రతిపాదనలు విజయవంతం కాలేవేమోనని పలువురు సందేహం వ్యక్తం చేశారు. అయితే వివిధ దేశాల కరెన్సీ వ్యవస్థలను క్షుణ్ణంగా పరిశీలించిన పిమ్మట హెర్వెల్ కమిటీ ఈ విధంగా పేర్కొంది* :-

"మన స్వంత (బ్రిటన్) కరెన్సీ వ్యవస్థకు సంబంధించిన జాగ్రత్తల్లో ఎంత ప్రశంసనీయంగా ఉన్నప్పటికీ, అమలులో ఎటువంటి ఇబ్బంది లేకుండా ఉన్నట్లు కనిపిస్తున్న వివిధ కరెన్సీ వ్యవస్థలను ఇతరదేశాలు అనుసరిస్తున్నాయని, అవి వాటివాటి కరెన్సీలకు స్వర్ణప్రమాణాన్ని నిర్వహించుకోగలిగేటట్లు ప్రపంచంలో బంగారాన్ని వినియోగిస్తున్న దేశాలతో అతి తక్కువ బంగారం లేదా అసలు బంగారమే లేకుండా ద్రవ్యాలను కొంత మేరకు మారకం చేసుకోగలుగుతున్నాయని భావించకుండా విదేశీ కరెన్సీ వ్యవస్థలను పునఃసమీక్షించడం.... అసాధ్యం".

అందువల్ల భారతదేశం చేసిన ప్రతిపాదనలతో కమిటీ సంతృప్తి చెంది, వాటి అమలును ఆమోదించడమే+ కాకుండా వాటిలో ఒక మార్పును కూడా ప్రవేశ పెట్టింది. ఆ మార్పు ఈ విధంగా ఉంది.

"రజత నాణాలను ఉచితంగా ముద్రించడాన్ని టంకశాలలు నిలిపివేయడంతో పాటుగా ప్రభుత్వం ఒక ప్రకటన కూడా చేయాలి. ప్రజలకు రజత నాణాలను ఉచితంగా ముద్రించి ఇవ్వకుండా టంకశాలలను మూసివేసినప్పటికీ, ఎప్పటికప్పుడు నిర్ణయించే స్వర్ణమారకం నిష్పత్తి ప్రకారం అంటే ఉదాహరణకు 1 షిల్లింగ్ 4 పెన్నీల బంగారానికి ఒక రూపాయి చొప్పున, ప్రభుత్వం వాటిని రూపాయిల ముద్రణకు ఉపయోగించుకోవచ్చు. ప్రభుత్వ ట్రెజరీల వద్ద కూడా ప్రజల సంతృప్తి మేరకు అదే నిష్పత్తిలో బంగారాన్ని తీసుకోవడం జరుగుతుంది." ++

---

* నివేది పేరా. 93.

\+ నివేదిక పేరా 155

++ నివేదిక పేరా 156

ఈ సిఫారసులు 1893 జూన్ 26 నుంచి అమలులోకి వచ్చాయి. దాంతో 1835 మాదిరిగానే 1893 కూడా భారత కరెన్సీ చరిత్రలో ఒక మైలురాయి అయింది. ఆ రోజున ఒక చట్టంతో పాటుగా మూడు కార్యనిర్వాహక నోటిఫికేషన్లు వెలువడ్డాయి. 1893 నాటి (VIII) చట్టం కేవలం రద్దు చట్టమే. అది ఈ క్రింది వాటిని రద్దుచేసింది.

(i) 1870 నాటి XXIII భారత నాణాల చట్టం. నాణాల ముద్రణ కోసం టంకశాలలకు తీసుకువచ్చిన వెండినంతటిని టంకశాలల అధిపతులు నాణాలుగా ముద్రించితీరాలని నిర్దేశిస్తున్న 19 నుంచి 26 వరకూ గల సెక్షన్లు.

(ii) 1882, భారత కాగితపు కరెన్సీ*

(ఎ) 1881 పోర్చుగీసు కన్వెన్షన్ చట్టం క్రింద తయారైన వెండినాణాలకు కాగితపు కరెన్సీశాఖ వారు నోట్లు జారీచేయాలని చెప్పే సెక్షన్ 11 క్లాజు (బి) **

(బి) విదేశీ వెండి నాణాలు లేదా వెండి కడ్డీలకు కాగితపు కరెన్సీ శాఖవారు నోట్లను జారీచేయాలంటున్న సెక్షన్ 11 క్లాజు (డి)

(సి) మొత్తం నిల్వలలో, కాగితపు కరెన్సీ నిల్వలలోని బంగారం భాగాన్ని నాలుగవ వంతుకు పరిమితం చేసే సెక్షన్ 13.+

చట్టం ద్వారా పైన పేర్కొన్న సెక్షన్లను రద్దుచేయడంతో పాటుగా, హెల్వెల్ కమిటీ సూచనకు అనుగుణంగా ప్రభుత్వ ట్రెజరీలు 15 రూపాయిలకు ఒక సావరిన్, 7 రూపాయిల 8 అణాలకు అర్ధసావరిన్ నిష్పత్తి చొప్పున బంగారాన్ని తీసుకొని ప్రజలకు చెల్లింపులు చేస్తాయని 2663 నెంబర్ నోటిఫికేషన్ కూడా వెలువడింది.

పైన పేర్కొన్న ఏ చర్యా కూడా బంగారాన్ని చట్టబద్ధమైన ద్రవ్యంగా చేయకపోవడంతో ప్రభుత్వ ట్రెజరీలలో బంగారం నిల్వలు పేరుకుపోయి అది తన బాధ్యతల నిర్వహణకు

---

* టంకశాలల వద్దకు తీసుకువచ్చిన బంగారాన్నంతటినీ ప్రయివేటు వ్యక్తుల ప్రయోజనాలకోసం నాణాలుగా ముద్రించాలన్న నిబంధనలు కూడా ఈ సెక్షన్స్‌లో ఉన్నాయి. అంటే ఆ విధంగా ముద్రితమైన మొహర్లు చట్టబద్ధ ద్రవ్యం కావు. స్వర్ణనాణాల ముద్రణకు టంకశాలలను తెరవడం వల్ల ముద్రితమయ్యే సావరిన్లు వీటిని అధిగమిస్తాయి. పర్యవసానంగా వెండితోపాటుగా బంగారాన్ని కూడా నాణాలుగా ముద్రించడానికి వీలు లేకుండా టంకశాలలు మూతపడతాయి.

+ మొత్తం చట్టాన్ని అప్పుడూ ప్రవేశపెట్టిన స్వర్ణ ప్రమాణ విధానానికి అనుగుణంగా మార్చడానికి వీలుగా ఈ సెక్షన్లను రద్దుచేయడం వల్ల వీటిపై ఆధారపడ్డ ఇతర సెక్షన్లను కూడా రద్దు చేయాల్సి వచ్చింది. వీటితో పాటుగా 21, 23 సెక్షన్లలో కూడా మార్పులు చేయాల్సి వచ్చింది.

++ ఈ సంప్రదాయం అంతమవడంతో ఈ క్లాజును కొనసాగించాల్సిన అవసరం లేకుండా పోయింది.

$ స్వర్ణ ప్రమాణమే భారతదేశ ప్రమాణం కానుండడంతో ఈ పరిమిత ఇంకెంత మాత్రం అవసరం లేదు.

పాటిని బయటకు చెల్లించలేని ఇరకాటపరిస్థితిని ఎదుర్కోవల్సి రావచ్చునని ప్రభుత్వం భయపడింది. అసౌకర్యంగా పరిణమించేటంత స్థాయిలో అది ప్రభుత్వ ట్రెజరీలలో పేరుకు పోవల్సిందేనా అన్న ప్రశ్న ఎదురైంది. బంగారం నిల్వలను ప్రభుత్వం పదుల్చుకునేందుకు వీలుగా 2664 నెంబర్ నోటిఫికేషన్ జారీ అయింది. ఈ నోటిఫికేషన్ ప్రకారం, కంట్రోలర్ జనరల్ అభ్యర్థనపై 7.53344 గ్రాముల మేలిమి బంగారానికి ఒక రూపాయి నిష్పత్తి చొప్పున లేదా సావరిన్ బంగారానికి 15 రూపాయిలు లేదా అర్ధ సావరిన్‌కు 7 రూపాయిల 8 అణాల నిష్పత్తి చొప్పున బంగారు నాణాలు లేదా బంగారు కడ్డీలను తీసుకుని కరెన్సీ శాఖ కరెన్సీ నోట్లను జారీచేయాలి.

హార్వెల్ కమిటీ చేసిన రెండవ మార్పును అమలులోకి తెచ్చేందుకు గాను 2662 అనే నెంబర్ గల మూడవ నోటిఫికేషన్‌ను జారీచేశారు. ఆ నోటిఫికేషన్ ఇలా పేర్కొంది.

"గవర్నర్ జనరల్ తదుపరి ఆదేశాలు జారీ అయ్యేవరకూ కలకత్తా, బొంబాయిలలోని టంకశాలల అధిపతులు 7.53344 గ్రాములు మేలిమి బంగారానికి ఒక రూపాయి నిష్పత్తి చొప్పున బంగారు నాణాలను కాని బంగారుకడ్డీలను కాని తీసుకుని ప్రభుత్వ రూపాయిలు ఇస్తారు. ఈ క్రింది షరతులపై వారు బంగారాన్ని తీసుకుంటారు:-

(1) టంకశాలలకు ఇచ్చే బంగారం నాణాల ముద్రణకు యోగ్యమైనదిగా ఉండాలి.

(2) ఒక తడవ ఇచ్చే బంగారం కనీసం 50 తులాలకు తగ్గకుండా ఉండాలి.

(3) టంకశాలలో నాణాల ముద్రణకు వీలుగా బంగారాన్ని కత్తిరించడం లేదా కరగ పెట్టినందుకు బంగారంపై మిల్లి గ్రాముల చొప్పున చార్జీ వసూలుచేస్తారు.

(4) టంకశాలలు బంగారాన్ని తీసుకోగానే టంకశాలాధిపతి బంగారాన్ని తీసుకువచ్చిన యజమానికి ఒక రశీదు ఇస్తాడు. ఆ రశీదు ఆధారంగా తానిచ్చిన బంగారానికి బదులుగా కలకత్తా బొంబాయిలలోని సాధారణ (నిల్వ) ట్రెజరీలనుంచి పొందబోయే రూపాయిలకు తగిన సర్టిఫికెట్‌ను టంకశాలనుంచి, లోహ పరీక్షకుడి దగ్గర్నుంచి యజమాని పొందేందుకు వీలు కలుగుతుంది. కంప్ట్రోలర్ జనరల్ ఎప్పటికప్పుడు నిర్ణయించే కాలపరిమితి ముగిసిన తరువాత ఆ సర్టిఫికేట్‌లపై సాధారణ ట్రెజరీనుంచి చెల్లింపులు పొందగలుగుతాడు".

ఈ చర్యల ద్వారా అమలుచేయదలచిన విధానాన్ని పూర్తిగా అమలుచేయక మునుపే దానిని వెనక్కి నెట్టివేసే ప్రతిచర్య ఎదురైంది. 1892 నాటి అంతర్జాతీయ ద్రవ్యమహాసభ విఫలమైన తరువాత, వెండి అధిక నిల్వలతో తలకు మించిన భారాన్ని మోస్తున్న అమెరికా, ఫ్రాన్స్‌లు బ్రిటిష్ ప్రభుత్వంతో చర్చలు ప్రారంభించాయి. 1కి 15 1/2 నిష్పత్తి చొప్పున వెండి నాణాల ఉచిత ముద్రణకు కొన్ని షరతులకు అంగీకరించవల్సిందిగా అవి బ్రిటిష్

ప్రభుత్వాన్ని కోరడం మొదలుపెట్టాయి. ఆ దేశాలు పేర్కొన్న షరతులలో ఈ క్రింది షరతులు కూడా ఉన్నాయి.*

(1) వెండి నాణాల ఉచిత ముద్రణను ఆపివేసిన భారత టంకశాలలను తిరిగి తెరవడం, భారత దేశంలో బంగారాన్ని చట్టబద్ధమైన ద్రవ్యంగా చేయబోమని హామీ ఇవ్వడం.

(2) వెండిలో ఐదవ వంతు ద్రవ్యాన్ని బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండు శాఖ ఆధీనంలో ఉంచడం.

(3) (ఎ) ఇంగ్లాండ్‌లో వెండి చట్టబద్ధ ద్రవ్య పరిమితిని 10 పౌండ్లకు పెంచడం.

(బి) చట్టబద్ధమైన ద్రవ్యంగా ఉండే విధంగా వెండి ఆధారంగా 20 రూపాయిల నోట్లను జారీచేయడం.

(సి) క్రమంగాగాని మరొక విధంగాకాని చెలామణిలోంచి 10 రూపాయిల బంగారం నాణాలను తప్పించడం, వాటి స్థానంలో వెండి ఆధారంగా కాగితపు కరెన్సీని జారీచేయడం.

(4) ఒక నిర్ణీత పరిమాణంలో ప్రతి ఏడు వెండి నాణాలు ముద్రించడానికి అంగీకరించడం.

(5) రూపాయిల ముద్రణకు బ్రిటన్ టంకశాలలను తెరవడం. బ్రిటిష్ డాలర్ల ముద్రణ కోసం టంకశాలలను ప్రారంభించడం. సముద్ర వ్యాపార చెల్లింపులలోను, ఇతర రజత ప్రమాణ వలసల చెల్లింపులలోను అవి పూర్తి చట్టబద్ధ ద్రవ్యంగా ఉండాలి. అవి యునైటెడ్ కింగ్‌డమ్‌లో చట్టబద్ధమైన వెండి ద్రవ్య పరిమితికి సమానంగా చెలామణిలో ఉండాలి.

(6) వలస వాద చర్య ద్వారా ఈజిప్టులో వెండి నాణాల ముద్రణ జరగాలి.

(7) హస్కిసన్ పథకానికున్నటు వంటి సాధారణ పరిధి ఉండాలి.

ఈ చర్చలలో ట్రెజరీ తిరిగి తన పూర్వ భంగిమను ప్రదర్శించింది. బ్రిటిష్ కరెన్సీలో మార్పులు చేయాల్సిన షరతుల గురించి చర్చించేందుకు అది తిరస్కరించింది. అయితే భారత టంకశాలలను తెరవడం గురించి చర్చించేందుకు సంసిద్ధమైంది. భారత టంకశాలలను కనుక తెరిచినట్లయితే, అది "బంగారం, వెండి మధ్య స్థిరమైన మారకపు" నిష్పత్తిని సాధించేందుకు కుదిరే ఏ అంతర్జాతీయ ఒప్పందానికైనా బ్రిటిష్ సామ్రాజ్యం

---

* అమెరికా సంయుక్త రాష్ట్రాలు నుంచి వచ్చిన ప్రత్యేక దూతలు కరెన్సీ విషయమై చేసిన ప్రతిపాదనలను గౌరవిస్తూ పంపిన సందేశాలు. 1897 నాటి 8667 పి.పి.సి పే. 3 చూడండి.

* 1897 అక్టోబర్ 16వ తేదీన విదేశీ కార్యాలయానికి పంపిన లేఖ. 1897 నాటి 8667 పి.పి.సి., పే 15 చూడండి.

అందించే పెద్ద తోడ్పాటు కాగలదని" పేర్కొంది. అమెరికా, ఫ్రాన్స్ ప్రతినిధులు కూడా ఈ అభిప్రాయంతో ఏకీభవించినట్లు కనిపించాయి. అయితే భారత ప్రభుత్వం అనుసరించిన ధృడవైఖరి వల్ల ఈ చర్చలు విఫలమయ్యాయి. ట్రెజరీ కోసం తాను బలిపశువుగా మారి భారత ప్రభుత్వం చాలాకాలం ఇబ్బందుల పాలైంది. ఇంకెంత మాత్రం తాను బలిపశువును కాకూడదని భారత ప్రభుత్వం భావించింది. అమెరికా, ఫ్రాన్స్ ప్రయోజనాలకోసం తాను ఎర కావడం అర్థం లేనిదని భారత ప్రభుత్వం భావించింది. ఈ ప్రతిపాదనలపై భారత ప్రభుత్వం తన అభిప్రాయాలను తెలుపుతూ ఒక లేఖలో ఇలా వ్యాఖ్యానించింది+ :-

"బ్రిటన్ ప్రభుత్వానికి ప్రతిపాదించిన చర్యలలో ఈ క్రింది మార్పులు ఇమిడి ఉన్నాయి: వెండినాణాల ఉచిత ముద్రణకు ఫ్రాన్స్ అమెరికాలు టంకశాలలు తెరవాలి, బంగారునాణాల ఉచిత ముద్రణను కొనసాగించాలి, ఈ రెండు లోహాల నాణాలను పరిమితులు లేని చట్టబద్ధ ద్రవ్యంగా పరిగణించాలి, ఫ్రాన్స్‌లో ఉన్న నిష్పత్తిలో ఎటువంటి మార్పు రాదు, అమెరికాలో మాత్రం ఇది ఫ్రెంచి నిష్పత్తికి 1కి 15 1/2 చొప్పున మారుతుంది, భారతదేశం వెండి నాణాలముద్రణకు టంకశాలలను తెరవాలి, బంగారునాణాలు ముద్రణను నిలిపివేయాలి, బంగారాన్ని చట్టబద్ధమైన ద్రవ్యంగా చేయబోమని హామీ ఇవ్వాలి. ఈ విధంగా అమెరికా ఫ్రాన్స్‌లు ద్విలోహ వ్యవస్థను కలిగి ఉంటాయి. ప్రపంచంలోని మిగిలిన ముఖ్య దేశాలన్నీ బంగారాన్ని ద్రవ్యంగా కలిగిన ఏకలోహ వ్యవస్థలుగా ఉండగా భారతదేశం మాత్రం వెండిని ద్రవ్యంగా కలిగిన ఏకలోహ. వ్యవస్థగా ఉంటుంది.!!

* * *

"సూచించిన చర్యలు తమ లక్ష్యాన్ని సాధించడంలో తాత్కాలికంగా విజయం సాధించినప్పటికీ, వాటి వల్ల వచ్చే మొట్టమొదటి ఫలితమేమిటంటే భారత వాణిజ్యం పరిశ్రమలలో తీవ్రమైన గందరగోళం వస్తుంది. రూపాయి విలువ హఠాత్తుగా 16 నుండి 23 వరకు పెరుగుతుంది. ఈ చిన్నపాటి పెరుగుదలే మన ఎగుమతి వాణిజ్యాన్ని ప్రస్తుతానికి హరించివేస్తుంది. దీర్ఘకాలంలో ఈ ప్రతిపాదిత ఏర్పాట్లు మిగిలిన రెండు దేశాలపై కంటే భారతదేశంపై తీవ్ర ప్రభావాన్ని చూపుతాయి. ఎందుకంటే ఈ ఏర్పాట్ల వైఫల్యం వల్ల కలిగే ప్రమాదమంతా మొత్తంగా భారతదేశంపై పడేటట్లు కనిపిస్తోంది. ఈ ఒప్పందం విఫలమై విచ్ఛిన్నమైపోతే ఈ మూడు దేశాలలో ఎటువంటి పరిణామాలు సంభవిస్తాయి? ఫ్రాన్స్ పెద్ద ఎత్తున బంగారం నిల్వలను కలిగిఉంది. ఇంత పెద్ద ఎత్తున బంగారం నిల్వలను కలిగి ఉండనప్పటికీ, ప్రస్తుతం అమెరికా కూడా దాదాపు ఇదే పరిస్థితిలో ఉంది. ఒకవేళ ఈ రెండు దేశాలు ఎటువంటి జాగ్రత్తలు తీసుకోకపోయినట్లయితే ఈ ఒప్పందం అమలులో వీటి బంగారం నిల్వలు కరిగిపోతాయి. అటువంటప్పుడు కనుక ఈ ప్రయోగం అంతిమంగా

+ 1897 సెప్టెంబర్ 16న సెక్రటరీ ఆఫ్ స్టేట్‌కు పంపిన లేఖ; పైన చెప్పిన ఆధారమే, పే.9

విఫలమైనట్లయితే ఈ రెండు దేశాలు తీవ్రంగా నష్టపోతాయి. అయితే జాగ్రత్తలు తీసుకోరు అని అనుకోవడానికి వీలులేదు. బంగారం నిల్వలలో తరుగుదల కనిపించిన వెంటనే వారు జాగ్రత్తలు తీసుకొంటారు. అందువల్ల అమెరికా, ఫ్రాన్స్‌ల ద్రవ్య వ్యవస్థలలో ఎటువంటి ప్రత్యేకమైన మార్పు చోటుచేసుకోకపోవచ్చు. ఈ ఒప్పందం ఫలితంగా వచ్చే ఏకైక మార్పుయినటువంటి వెండి నాణాలు ఈ ఒప్పందం రద్దు కాగానే అవి కూడా రద్దవుతాయి. ఈ విధంగా ఒక వేళ ఈ ప్రయోగం కనుక విఫలమైనట్లయితే దాని మొత్తం భారాన్ని భరించేది భారతదేశమే. ఇక్కడ రూపాయి విలువ అతివేగంగా పెరుగుతుంది. కొంతకాలం పాటు స్థిరంగా ఉంటుంది. ఎప్పుడైతే పతనం ప్రారంభమవుతుందో అప్పుడు దాని విలువ తల్లక్రిందులుగా పడిపోతుంది. వెండి విలువ తల్లక్రిందులుగా పడిపోతుంది. వెండి విలువలో వచ్చే ఎగుడు దిగుడులతో మన ప్రామాణిక విలువకు సంబంధించిన మారకపు విలువలో వచ్చే ఎగుడు దిగుడులను నివారించడానికి మనమిప్పుడు ఎటువంటి చర్యలు తీసుకోగలుగుతాం? అప్పుడు ఎటువంటి నివారణా మార్గమైనా ఉంటుందని మేమనుకోవడం లేదు. ఎందుకంటే, వెండినాణాల ముద్రణకు ఒకసారి కనుక భారత టంకశాలలను కనుక తెరిచినట్లయితే వాటిని తిరిగి మూసివేయడం భారత ప్రభుత్వానికి అసాధ్యమవుతుంది. ఒకవేళ వాటిని మూసివేసినప్పటికీ, చెలామణిలో ఉన్న వెండికి అవి అదనంగా పెద్ద ఎత్తున వెండిని చేర్చిన తరువాత మాత్రమే జరుగుతుంది. అంటే వాటిని మూసివేసే సరికల్లా పెద్ద ఎత్తున వెండి చలామణిలోకి వచ్చి ఉంటుంది."

స్వర్ణప్రమాణాన్ని ప్రవేశపెట్టడమనే నిర్దేశిత లక్ష్యం నుంచి వేరుపడేందుకు తిరస్కరించిన వెంటనే భారతదేశం తన ద్రవ్య వ్యవస్థ ఏర్పాట్లకు సంబంధించి తీవ్రమైన కీలక సమస్యను ఎదుర్కోవలసి వచ్చింది. టంకశాలల మూసివేత వల్ల 1893 తరువాత రూపాయి నిల్వలకు అదనపు చేరికలు లేకపోయినప్పటికీ కొంతకాలం పాటు ప్రజల అవసరాలను తీర్చగలిగే స్థాయిలోనే రూపాయి నిల్వలు ఉన్నాయి. టంకశాలల మూసివేత జరిగిన తరువాత మొదటి కొద్ది సంవత్సరాలలో రూపాయిల కరెన్సీ తగినంతగా ఉండటమే కాకుండా అధికంగా కూడా ఉన్నది. అయితే త్వరలోనే ఈ అధికంగా ఉండటమనేది తగ్గిపోసాగింది. 1898 సంవత్సరాంతానికల్లా రూపాయి కరెన్సీ కరువైంది. ఈ కరువు ఎంత స్థాయికి చేరుకుందంటే భారత ద్రవ్య మార్కెట్‌లో రూపాయి డిస్కౌంట్ రేటు 16కి పెరిగిపోయింది. దాదాపుగా ఆ సంవత్సరమంతా ఈ రేటు అదేస్థాయిలో ఉంది. కరెన్సీ కోసం 'ఆవురావుర మనిపించిన' ఆ విధానం పట్ల ప్రజా వ్యతిరేకత ఎంత తీవ్రస్థాయికి చేరుకుందంటే, చివరకు లండన్‌లో సెక్రటరీ ఆఫ్ స్టేట్‌కు ఇచ్చే బంగారానికి ప్రతిగా భారతదేశంలో కరెన్సీ నోట్లను జారీచేయడానికి అనుమతించే 1898 సంవత్సరపు (1వ నెం.) చట్టాన్ని ప్రభుత్వం ఆమోదించవల్సివచ్చింది. కరెన్సీ కరువుతో అలమటిస్తున్న భారత ద్రవ్య మార్కెట్‌కు అది రెండు రకాల వెసులుబాటును కల్పించింది. 1893లో చేపట్టిన చర్యలు బంగారాన్ని చట్టబద్ధమైన ద్రవ్యంగా చేయలేదు. ఫలితంగా రూపాయిల కరెన్సీ అవసరాలకు తక్కువ పడినప్పుడు బంగారాన్ని

ఉపయోగించుకునే వీలు లేకుండా పోయింది. కొత్త చట్టం కూడా బంగారాన్ని చట్టబద్ధమైన ద్రవ్యంగా చేయని మాట నిజమే. కానీ, సాధారణ చట్టబద్ధ ద్రవ్యంగా ఉన్న కరెన్సీ నోట్లను జారీచేయడానికి మద్దతుగా ప్రజల తరపున* బంగారాన్ని ఉపయోగించుకునేందుకు కొత్తచట్టం అనుమతించింది. అయితే నోట్లు జారీచేయడానికి ముందు బంగారాన్ని భారతదేశంలో ఉంచాల్సిన అవసరం ఆ చట్టం ప్రకారం ఏర్పడింది. భారతదేశంలో బంగారాన్ని ఉంచేందుకు మూడు నాలుగు వారాల కాలాన్ని గడువుగా పెట్టారు. ఈ గడువుకాలాన్ని పూర్తిగా ఎత్తివేసి, నోట్లు జారీ చేసేందుకుగాను లండన్ లోని సెక్రటరీ ఆఫ్ స్టేట్ వద్ద నున్న బంగారాన్ని భారతదేశంలోని కరెన్సీ శాఖవద్ద నున్న బంగారంగా పరిగణించనిదే ఈ కొత్త చట్టం రూపొందించిన నివారణ మరీ నిదానమైనదిగా ఉంటుందని భయపడటం జరిగింది.+ ఈ విధంగా చేయడం ద్వారా పరిస్థితి ఎంత అత్యవసర స్థాయికి చేరుకుందో చట్టం స్పష్టం చేసింది. పటిష్టమైన ద్రవ్య వ్యవస్థ అనేది విస్తరించడానికి, కుదించుకుపోవడానికి కూడా సామర్థ్యం కలిగినదై ఉండాలి. 1893లో టంకశాలలను మూసివేయడం ద్వారా ప్రభుత్వం ద్రవ్య వ్యవస్థను ప్రమాదకర స్థాయికి కుదించుకుపోయేటట్లుచేసింది. 1898లో ప్రభుత్వం ద్రవ్య వ్యవస్థ విస్తరణకు చర్యలు చేపట్టవలసి వచ్చింది. ఈ ఫలితాన్ని సాధించడానికి ఇప్పుడు మన ముందు రెండు మార్గాలు ఉన్నాయి. ఒక మార్గమేమిటంటే, టంకశాలలను అలాగే మూసి ఉంచి, సావరిన్‌ను సాధారణ చట్టబద్ధమైన ద్రవ్యంగా చేసి బంగారాన్ని ఉపయోగించుకోవడం ద్వారా అదనపు కరెన్సీకి అనుమతివ్వడం. 1898 మార్చి 8న పంపిన తంతిలో భారత ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రతిపాదించింది.* ఆ ప్రతిపాదనలో భారత ప్రభుత్వం ఇలా పేర్కొంది:-

"వాణిజ్య వ్యవహారాలు వాటంతటఅవిగా నిర్వహించబడతాయని విశ్వసించడమే మా ప్రస్తుత ఉద్దేశం. వాణిజ్య అవసరాల నిమిత్తం అవసరమయ్యే నాణాల సంఖ్య ప్రతి సంవత్సరం పెరుగుతూ ఉంటుంది. అయితే మనం ముద్రించే వెండి నాణాల సంఖ్యను పెంచనందువల్ల, నాణాలకు డిమాండ్ పెరిగి తత్ఫలితంగా మారకపు రేటు కూడా పెరుగుతుందని సహజంగానే ఊహించవచ్చు. ఈ మారకపు రేటు ఎంత పెచ్చుస్థాయికి పెరుగుతుందంటే, బంగారం దేశంలోకి విరివిగా వచ్చి చెలామణిలో ఉండేస్థాయికి పెరుగుతుంది. కాలం గడిచేకొద్దీ పరిస్థితి మరింతగా పటిష్టమవుతూ వస్తుంది. అయితే కనీసం, ప్రారంభదశలో మారకపు స్థిరత్వానికి అవసరమైనదానికంటే ఎక్కువ బంగారం చెలామణిలోకి రాకపోవచ్చు. చెలామణిలో ఉండే ద్రవ్యంలో అత్యధిక భాగం రజత

* 1893 నాటి నెం. 2664 నోటిఫికేషన్ ద్వారా బంగారంపై కంప్ట్రోలర్ జనరల్‌కు మాత్రమే నోట్లను జారీచేయవచ్చు.

+ 1898 జనవరి 14న బిల్లును ప్రవేశపెడుతూ సర్ జేమ్స్ వెస్ట్లే చేసిన ప్రసంగం చూడండి.

* కరెన్సీ విషయమై భారత ప్రభుత్వం చేసిన ప్రతిపాదనలను గౌరవిస్తూ పంపిన సందేశం చూడండి.

ద్రవ్యమే అయి ఉంటుంది. అది కూడా అధికంగా పెరిగిన విలువను (ప్రస్తుతమున్న మాదిరిగా) కలిగి ఉంటుంది. బంగారునాణానికి రజతనాణెం కంటె స్వల్పమైన అధిక విలువ మాత్రమే ఉంటుంది. అందువల్ల చెల్లింపుల నిమిత్తం వెండి నాణాలను దేశం వెలుపలకు పంపినట్లయితే, నాణాలకు కొరత ఏర్పడుతుందన్న కారణంగా అవి దేశంలోనే చెలామణీలో ఉంటాయి. బయటకు వెళ్ళిన వెండి నాణాలు తిరిగి వెనక్కి వచ్చే స్థాయిలో వెండి మారకపు విలువ పెరుగుతుంది లేదా కనీసం అది దేశం నుంచి బయటకు పోయే వెండిని నిలువరించగలుగుతుంది. అప్పుడు ఫ్రాన్స్‌లో నెలకొన్న పరిస్థితులు మాదిరి పరిస్థితులే మన దేశంలోనూ నెలకొని, బ్రిటన్ మాదిరి స్వర్ణచెలామణిని సాధించలేకపోయినా ఫ్రాన్స్ మాదిరి స్వర్ణ ప్రమాణాన్ని సాధించగలుగుతాం." కరెన్సీని విస్తరింపజేయడానికి బంగారాన్ని వినియోగించడమనే పద్ధతితో పాటుగా ఈ లక్ష్యాన్ని సాధించడానికి మరొక మార్గం కూడా ఉంది. అదనపు కరెన్సీ అవసరం ఏర్పడినప్పుడల్లా ప్రభుత్వం రూపాయిల ముద్రణను చేపట్టడంద్వారా కూడా కరెన్సీని పెంపొందించుకోవచ్చునని పేర్కొనడం జరిగింది. టంకశాలలను మూసివేసినప్పటికీ, రూపాయలు కావాలని కోరుకునేవారికి 7.53344 గ్రాముల మేలిమి బంగారానికి ఒక రూపాయి చొప్పున ఇవ్వటానికి నెం.2662 నోటిఫికేషన్ ద్వారా ప్రభుత్వం అంగీకరించి ఉంది.+ ప్రభుత్వం ఈ నోటిఫికేషన్‌ను అమలులోకి తేవడం ద్వారా ఏ మేరకైనా కరెన్సీని విస్తరించుకోవచ్చు. కరెన్సీని విస్తరింపచేసే ఈ పథకాన్ని సమర్థించిన ప్రముఖులు ప్రొబిన్, లిండ్సేలు. భారత ప్రభుత్వం రూపొందించిన పథకం లోపభూయిష్టమైనదని వీరిరువురు వాదించారు. ఎందుకంటే, ప్రభుత్వ పథకం బంగారాన్ని చట్టబద్ధమైన ద్రవ్యంగా చేయడం ద్వారా కరెన్సీని విస్తరింపచేసినప్పటికీ, అది రూపాయిని మార్పిడికి వీలులేనిదిగా చేస్తుందని తత్ఫలితంగా మారకపు విలువ స్థిరత్వ విధానం దెబ్బతినవచ్చునని వారు పేర్కొన్నారు. అంతే కాకుండా ప్రభుత్వ పథకానికంటే తమ పథకాలే మెరుగైనవని వారిరువురూ తలపోశారు. ఎందుకంటే, రూపాయి కరెన్సీకి కొన్ని షరతులపై మారకపు సదుపాయాన్ని కలిగించడం తప్పనిసరన్న విషయాన్ని వారు గుర్తించారు. ఏదో ఒక రకమైన మారకం ఉండాలనే విషయంపై వారిరువురి పథకాలు ఏకీభవించినప్పటికీ, ఏ పద్ధతిలో ఆ మారకాన్ని అమలుచేయాలి అనే విషయంపై వస్తుపరంగా విభేదించాయి. ప్రొబిన్ ఈ విధంగా ప్రతిపాదించారు:- *

1. 1893 నాటి నోటిఫికేషన్‌కు చట్టబద్ధత కల్పించి, 1ష. 4పె.ల రేటు చొప్పున బంగారానికి బదులుగా భారత టంకశాలలు, రిజర్వు ట్రెజరీల వద్ద ప్రజలు రూపాయిలను రూపొందగలిగేటట్లు చేయాలి.

+ పైన చెప్పిన ఆధారం చూడండి.

* ప్రొబిన్ రచించిన నాణాల ముద్రణ - కరెన్సీ ఐఫింగ్‌హామ్ విల్సన్, లండన్, 1897. ముఖ్యంగా 121వ పేజీ చూడండి. ఎకనామిక్ జర్నల్ సంపుటి VIIలో లిండ్సే రాసిన సంగ్రహపాఠం కూడా చూడండి. పె.పే. 574-75

2. ఆ విధంగా పొందిన బంగారం కాగితపు కరెన్సీ నిల్వలో భాగం కావాలి. దానిని యునైటెడ్ కింగ్‌డమ్ చట్టబద్ధమైన బంగారు నాణాల రూపంలో కాని లేదా కనీసం 1000 రూపాయిల విలువకు తగ్గని బంగారు కడ్డీల రూపంలో కాని ఉంచాలి.

3. దానికదిగా కుదించుకుపోయే శక్తిని రూపాయి కరెన్సీకి ఇచ్చేందుకు గాను, బంగారం రూపంలో ఉంచిన నిల్వల కంటే కాగితపు కరెన్సీ నిల్వలు ఒక సంవత్సరం పాటు తక్కువగా ఉన్నట్లయితే, 10,000 రూపాయిలను ఏకమొత్తంగా ఇచ్చినప్పుడు 1 షిల్లింగు 4 పెన్నీల రేటుకు రూపాయిలు లేదా రూపాయిల నోట్లకు బదులుగా బంగారాన్ని ఇచ్చే అధికారాన్ని (అవసరం లేకపోయినప్పటికీ) ప్రభుత్వానికి ఇవ్వాలి.

4. ప్రస్తుతమున్న 10,000 రూపాయిలను వెనక్కి తీసుకోవాలి. భవిష్యత్తులో 10,000 రూపాయిలను కేవలం బంగారానికి బదులుగానే జారీచేయాలి. నిల్వ ఉండిపోయిన అటువంటి ఏ నోట్లకైనా చెల్లింపులు చేసేందుకు గాను బంగారాన్ని కడ్డీల రూపంలో ప్రత్యేకంగా నిల్వచేసి ఉంచాలి.

ప్రొబిన్ అనుసరించిన పద్ధతులకు పూర్తిగా భిన్నమైన పద్ధతులను లిండ్సే అనుసరించారు. ఆయన ఇలా ప్రతిపాదించాడు.* రూపాయికి 16 1/16 పెన్నీల మారకపు రేటు చొప్పున భారతదేశంపై రూపాయి డ్రాఫ్టులను అపరిమితంగా అమ్మేందుకు, మరోపక్క, రూపాయికి 15 3/4 పెన్నీల మారకపు రేటు చొప్పున భారతదేశంపై రూపాయి డ్రాఫ్టులను అపరిమితంగా అమ్మేందుకు, మరోపక్క, రూపాయికి 15 3/4 పెన్నీల మారకపు రేటు చొప్పున లండన్‌పై స్టెర్లింగ్ డ్రాఫ్టులను ప్రభుత్వం అమ్మజూపాలి. ఈ లావాదేవీలకు అవసరమైన నిధులను సాధారణ ప్రభుత్వ నిల్వల నుంచి విడిగా లండన్, భారతదేశాల లోని స్వర్ణ ప్రమాణాల కార్యాలయాలలో ఉంచాలి.

తన పేరు మీద తీసిన డ్రాఫ్టులకు చెల్లింపులు చేసేందుకు లండన్ కార్యాలయంలో ఈ క్రింది మార్గాల ద్వారా నిధులను సమకూర్చి ఉంచాలి:-

(1) ఐదు లేదా పది మిలియన్ స్టెర్లింగుల వరకూ బంగారాన్ని అప్పుగా తీసుకోవడం ద్వారా,

(2) భారతదేశంపేరు మీదఉన్న డ్రాఫ్టులను అమ్మడంవల్ల వచ్చే జమల ద్వారా,

(3) రూపాయిలను కరిగించడం వల్ల వచ్చే వెండి అమ్మకాల జమల ద్వారా, *

* లండన్‌లో బంగారానికి గిరాకీ, అవసరాన్ని సూచించేంత ఘనంగా పెరిగిందని, అట్టి సమయంలో రూపాయిల చెలామణిని కుంచించడానికి రూపాయి నాణేలను కరిగించి, అలా కరిగించగా వచ్చిన వెండితో, లండన్‌లోని స్వర్ణ ప్రమాణ కార్యాలయంలో నిలువవుంచడానికి అవసరమైన బంగారాన్ని కొనుగోలు చేయవచ్చునని శ్రీ లిండ్సే ఉపాంచారు.

(4) అవసరమైనప్పుడు మరి కొంత బంగారాన్ని అప్పుగా తీసుకోవడం ద్వారా.

భారత స్వర్ణ ప్రమాణ కార్యాలయం తన పేరు మీద తీసిన డ్రాఫ్టులకు చెల్లింపులు చేసేందుకు నిధులను ఈ క్రింది మార్గాల ద్వారా సమకూర్చుకోవాలి:-

(1) లండన్ పై తీసిన డ్రాఫ్టుల అమ్మకాలవల్ల వచ్చిన జమల ద్వారా

(2) లండన్ స్వర్ణ ప్రమాణ కార్యాలయం కొనుగోలుచేసి భారతదేశానికి పంపిన వెండి, బంగారాల నుంచి అవసరమైనప్పుడు కొత్త రూపాయిలను నాణాలుగా ముద్రించడం ద్వారా సమకూర్చుకోవాలి.

భారత ప్రభుత్వం ప్రతిపాదించిన కరెన్సీ పథకానికి ప్రొబిన్, లిండ్సేలు ప్రతిపాదించిన కరెన్సీ పథకాలకు ఒక మౌలికమైన భేదం ఉంది. ప్రభుత్వ పథకం స్వర్ణ కరెన్సీతో కూడిన స్వర్ణ ప్రమాణాన్ని ప్రతిపాదించగా, వీరిరువురి పథకాలు స్వర్ణకరెన్సీ లేకుండా స్వర్ణ ప్రమాణాన్ని ప్రతిపాదించాయి.

స్వర్ణ కరెన్సీతో కూడిన స్వర్ణ ప్రమాణంలోనూ, స్వర్ణ కరెన్సీ లేని స్వర్ణ ప్రమాణంలోనూ గల సాపేక్ష సుగుణాలను నిర్ణయించేందుకుగాను సెక్రటరీ ఆఫ్ స్టేట్, సర్ హెన్రీ ఫౌలర్ అధ్యక్షతన మరొక శాఖా కమిటీని నియమించారు. అనేక ముఖ్యమైన సాక్ష్యాలను సేకరించిన తరువాత ఆ కమిటీ ఈ విధంగా పేర్కొంది+ "50. (ప్రొబిన్) పథకం గురించి మేమీ విధంగా చెప్పదలచుకున్నాం. బంగారాన్ని అంతర్జాతీయ మారక సాధనంగా పరిగణించవచ్చు. అయినప్పటికీ అంతర్గత కరెన్సీ ప్రయోజనం నిమిత్తం దానిని శాశ్వతంగా వాడటమనేది ఇంతకు మునుపెన్నడూ లేదు. అంతే కాకుండా, ప్రామాణిక లోహం చెలామణిలో ఉన్న నాణెంగా అనువైన రూపం తీసుకొని ఒకచేతి నుంచి మరొకచేతికి మారకూడదన్న యూరోపియన్ లేదా భారతీయ రివాజుకు అనుగుణంగా కూడా లేదు. 1819 నాటి పీల్ చట్టంలోని కేవలం తాత్కాలిక నిబంధనల నుంచి ఇటువంటి పథకాలకు నిజమైన మద్దతును పొందేందుకు వీలులేదు. ఆ చట్టం ద్వారా పరిమితమైన కాలానికి మాత్రమే, 2000 పౌండ్లను మించిన నోట్ల కట్టలను ఇచ్చినప్పుడు వాటికి స్టాంపువేసిన బంగారు కడ్డీలను ఇవ్వడానికి బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండ్‌కు అధికారం ఇవ్వడం జరిగింది. నగదు చెల్లింపులను తిరిగి ప్రారంభించేందుకు మొదటి చర్యగా బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండ్‌కు పరిమితమైన కాలానికి మాత్రమే ఈ అధికారం ఇవ్వడం జరిగింది. 1821లో బంగారం చెల్లింపుకోసం బ్యాంకుపైన డిమాండు ఉన్నట్లు కనిపించడం లేదు.

* * *

+ భారత కరెన్సీపై విచారణ జరిపేందుకు నియమించి కమిటీ నివేదిక, 1899 నాటి పి.పి.ని. 9390, పే. 15.

"53. ప్రాబిన్ ప్రతిపాదించిన స్వర్ణపథకాన్ని శాశ్వతంగా అమలుచేయడానికి వ్యతిరేకంగా, భారతదేశంలో స్వర్ణ కరెన్సీకి అనుకూలంగా చేసిన వాదనలు, లిండ్సే స్వయంగా రూపొందించిన "మారకపు ప్రమాణం" పథకానికి వ్యతిరేకంగా మరింత గట్టిగా చెప్పబడినట్లు స్పష్టమౌతోంది. స్వర్ణకరెన్సీ ప్రత్యక్షంగా అగుపించని ఏ వ్యవస్థ అయినా అపనమ్మకంతో చూడబడుతుందంటూ లార్డ్ రాత్టిల్ట్, సర్ జాన్ లుబ్బాక్, సర్ సామ్యూల్ మాంటేగ్ తదితరులు ఇచ్చిన సాక్ష్యాలతో మేం ఏకీభవిస్తున్నాం. వారు వ్యక్తం చేసిన ఈ అభిప్రాయం దృష్ట్యా, భారతదేశం తన ఆర్థిక భవిష్యత్తుకు ఎంతగానో ఆధారపడిన మూలధనప్రవాహాన్ని లిండ్సే పథకం అడ్డుకుంటుందన్న నిర్ణయానికి రాకుండా ఉండలేకపోతున్నాం. లిండ్సే పథకాన్ని కాని, అటువంటి లక్షణాలనే కలిగిన రాఫెల్ పథకాన్ని కాని, మేజర్ డార్విన్ పథకాన్ని కాని శాశ్వత ఏర్పాటుగా అమలుచేయాలని సిఫారసు చేయడానికి మేం సిద్ధంగా లేం. స్టెర్లింగ్ మారకపు రేటును నిర్ణయించడానికి తాత్కాలిక చర్యగా ఈ పథకాలను అమలు చేయాలనికూడా ప్రస్తుత పరిస్థితులు సూచించడం లేదు.

భారత ప్రభుత్వం ప్రతిపాదించిన పథకాన్ని అమలు చేయడానికే కమిటీ సుముఖత వ్యక్తం చేసింది. దానిని శాశ్వత ప్రాతిపదికపైన అమలుచేయడానికి కమిటీ ఒక కార్యాచరణను కూడా రూపొందించింది. దాని గురించి కమిటీ చెప్పిన మాటలు ఈ విధంగా ఉన్నాయి:-

"54. బ్రిటిష్ సావరిన్‌ను చట్టబద్ధ ద్రవ్యంగా చేయడానికి, భారతదేశంలో దానిని చెలామణీ నాణెంగా చేయడానికి మేం అనుకూలంగా ఉన్నాం. రాయల్ టంకశాలలు మూడు ఆస్ట్రేలియన్ కరెన్సీ శాఖలను ఏ నిబంధనలు, షరతులు నియంత్రిస్తున్నాయో అదే నిబంధనలు, షరతులపై ఎటువంటి పరిమితులు లేకుండా బంగారు నాణాలను ముద్రించడానికి భారత టంకశాలలను తెరవాలన్న విషయాన్ని కూడా మేం పరిగణిస్తున్నాం. దాని ఫలితంగా ఒకే రకమైన పరిస్థితులలో ఇటు ఇంగ్లాండ్‌లోను అటు భారతదేశంలోను సావరిన్ ముద్రణ జరిగి చెలామణిలో ఉంటుంది. స్వేచ్ఛాయుతంగా స్వర్ణం రాకపోకసూత్రాల ఆధారంగా భారతదేశంలో స్వర్ణ ప్రమాణం స్వర్ణ కరెన్సీలను సమర్థవంతంగా అమలుచేయగలవన్న ఉద్దేశంతోనే మేమీ చర్యల అమలును సిఫారసు చేస్తున్నాం."

ఈ సిఫారసులను సెక్రటరీ ఆఫ్ స్టేట్ అంగీకరించారు.* ఆయన ఈ విధంగా నిర్ణయించారు:-

"నిర్నిబంధంగా వెండి నాణాల ముద్రణ జరగకుండా భారత టంకశాలలను మూసివేసి ఉంచే విధానం కొనసాగాలి". అలా చేయడం ఎంత కాలం వీలైతే అంతకాలం భారతప్రభుత్వం కొనసాగించాలి.

---

* 1899 జూలై 25 నాటి లేఖ నెం. 140 (ఆర్థిక), 1896 నాటి సి. 9421

"బ్రిటిష్ సావరిన్‌ను చట్టబద్ధమైన ద్రవ్యంగాను, చెలామణిలో ఉండే నాణెంగాను చేయడానికి చర్యలు తీసుకోవాలి. కమిటీ సూచించిన షరతుల క్రింద బంగారు నాణాల ముద్రణకు ఏర్పాట్లు చేయాలి."

1899 భారత నాణాలు, కాగితపు కరెన్సీ చట్టం (XXII)గా సాధారణంగా పిలవబడుతున్న చట్టాన్ని భారత ప్రభుత్వం ఆమోదించడం ద్వారా కమిటీ చేసిన మొట్టమొదటి సిఫారసును అమలులోకి తెచ్చారు. ఆ చట్టం 15 రూపాయలు 7 1/2 రూపాయిల రేటు చొప్పున సావరిన్‌ను, అర్ధసావరిన్‌ను భారతదేశమంతటా చట్టబద్ధమైన ద్రవ్యంగా చేసింది. వాటికి బదులుగా కరెన్సీ నోట్లను జారీచేయడానికి అధికారాన్ని కూడా ఇచ్చింది.

భారత కరెన్సీని స్వర్ణ ప్రాతిపదికపై ఉంచాలని ఆత్రుతపడడంతోపాటుగా, బంగారు నాణాలను ఉచితంగా ముద్రించడానికి టంకశాలలను తెరవటానికి కూడా ప్రభుత్వం తొందరపడసాగింది. అయితే టంకశాలలు జారీచేయాల్సింది ఇంగ్లీషు సావరిన్ కావడంతో భారత ప్రభుత్వం పూర్తిగా బ్రిటన్ ట్రెజరీ చేతుల్లో చిక్కుకుంది. 1870 బ్రిటిష్ నాణాల చట్టం ప్రకారం రాయల్ టంకశాలశాఖగా భారత టంకశాలను ఏర్పాటు చేయాలంటే అందుకు బ్రిటన్ చక్రవర్తి ఒక ప్రకటన చేయవల్సి ఉంటుంది. ఇది పూర్తిగా ట్రెజరీ ఆమోదంపై ఆధారపడి ఉంటుంది. సావరిన్‌ను చట్టబద్ధ ద్రవ్యంగా చేసే చట్టాన్ని ఆమోదించడం, చక్రవర్తి ప్రకటన వెలువడటం రెండూ ఒకేసారి జరగాలనేది భారత ప్రభుత్వం ఉద్దేశం. నిజానికి, చక్రవర్తి ప్రకటన కోసం ఎదురుచూస్తూ భారత ప్రభుత్వం ఆ చట్టాన్ని కొంత కాలం అమలులోకి తేకుండా నిలిపి ఉంచింది.* అయితే న్యాయపరమైన, సాంకేతిక పరమైన సమస్యల కారణంగా ప్రకటన వెలువడడానికి మరి కొంత కాలం పట్టవచ్చునని చెప్పడంతో భారత ప్రభుత్వం అయిష్టంగానే ఆ చట్టాన్ని అమలులోకి తెచ్చింది. ట్రెజరీ లేవనెత్తిన అభ్యంతరాలు సాంకేతిక పరమైనవే అయినప్పటికీ, మొదట్లో అవి అధిగమించలేనివిగా కనిపించాయి.# భారత కార్యాలయం కనుక రాజీధోరణిని అనుసరించి ఉండకపోయినట్లయితే చర్చలు విఫలమై ఉండేవి. అయితే పథకానికి ఒక అవకాశం ఇచ్చేందుకు ట్రెజరీ సుముఖంగా లేదు. సాంకేతిక పరమైన సమస్యపై ఒక అంగీకారం కుదరగానే ట్రెజరీ తిరిగి మొదటి కొచ్చి అసలు బంగారు నాణాల ముద్రణకు భారతదేశంలో టంకశాలను తెరవాల్సిన అవసరం ఉందా అని వాదించింది. ట్రెజరీ వాదన ఈ విధంగా ఉంది:-

"ఇప్పటికి ఒప్పందం కుదరడం పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూనే, భారతదేశంలో సావరిన్ నాణాల ముద్రణకు అనుకూలంగా మొదట్లో చేసిన వాదనలను పునఃసమీక్షించడానికి

---

+భారతనాణాలు, కాగితపు కరెన్సీపై 1899 సెప్టెంబర్ 9వ తేదీన డాకిన్స్ చేసిన ప్రసంగం చూడండి.

# 1913 నాటి 495 జవాబు, పే.14

లార్డ్ జార్జి హామిల్టన్‌ను ఆహ్వానించడం వాంఛనీయమని లార్డ్స్ భావించారు. ఈ ప్రతిపాదన చేసిన తరువాత గడచిన రెండు సంవత్సరాలకాలంలో జరిగిన పరిణామాలు సావరిన్ నాణాల ముద్రణను తప్పనిసరిచేసే శక్తిని కోల్పోయాయా, వ్యవస్థాపక వ్యయానికి పూర్తిగా అనుగుణం కాని టంకశాలలను ఏర్పాటుచేయడం వల్ల కలిగే ప్రయోజనాలేవైనా ఉన్నాయా అనే వాటి గురించి సమీక్షించేందుకు లార్డ్ హామిల్టన్‌ను ఆహ్వానించడం వాంఛనీయమని లార్డ్స్ అనుకుంటున్నారు.... ఇప్పుడు స్వర్ణ ప్రమాణం చాలా పటిష్టంగా ఏర్పడింది. భారత ప్రభుత్వం తన విధానాన్ని వెనక్కితీసుకోదని ప్రజలు అనుకోవడానికి ఎటువంటి సాక్ష్యాధారాలు అవసరం లేదు. అదిప్పుడు వివాదాతీత అంశం. ప్రస్తుతమున్న పరిస్థితులలో అవసరమైనప్పుడల్లా భారతదేశంలో సావరిన్ నాణాలు ఆకర్షించబడుతూనే ఉన్నాయి.... పైపెచ్చు నాణాల ముద్రణకు అందుబాటయ్యే బంగారం భారత ప్రభుత్వ అంచనాలు ఊహించిన దానికంటే తక్కువగా ఉంది. సమీపకాలంలో ఇది ఏ విధంగాను చెప్పుకోతగ్గ స్థాయిలో పెరుగుతుందని అనుకోవడం లేదు.... భారత ఖజానాకు భారంగా సంవత్సరంలో అత్యధిక కాలంపాటు సిబ్బందికి జీతభత్యాలిస్తూ వృధాగా కూర్చోపెట్టి పోషించాల్సి వస్తుంది. ఈ అభ్యంతరాలు ఉన్నప్పటికీ ఈ పథకాన్ని అమలుచేయాలా లేదా అని నిర్ణయించాల్సింది లార్డ్ జార్జి హామిల్టనే."

దీనికి భారత కార్యాలయం ఇలా సమాధానమిచ్చింది:-

"స్వర్ణ నాణాల ముద్రణకు భారతదేశంలో టంకశాలను ఏర్పాటు చేయడం అనేది నూతన కరెన్సీ వ్యవస్థకు అనుగుణంగా ఇవ్వగలిగే స్పష్టమైన, బాహ్య సూచన. ఇప్పుడీ ప్రతిపాదనను విరమించుకోవడమూ అంటే అది అశాంతిని ప్రేరేపించడమే... ఇప్పుడీ దశకు చేరుకున్న ఈ పథకాన్ని రద్దుచేయడానికి ప్రభుత్వాధినేత సిద్ధంగా లేదు."

దీనికి ట్రెజరీ ఘాటైన జవాబిస్తూ అందులో విధంగా పేర్కొంది:-

"భారత కరెన్సీ అవసరాలు ఇతర మార్గాల ద్వారా తీరుతున్నాయి. సావరిన్ నాణాలను స్థానికంగా ముద్రించాలన్న దానికి నిజమైన డిమాండ్ లేదు.... బంగారు నాణాల ముద్రణకు యంత్రాలను సమకూర్చడం ద్వారా భారతదేశంలో స్వర్ణ ప్రమాణ స్థితి బలపడుతుందని కాని లేదా ప్రభుత్వ ఉద్దేశం పట్ల ప్రజా విశ్వాసం దృఢపడుతుందని కాని లార్డ్స్ నమ్మజాలరు... కమిటీ నివేదిక తరువాత మారకం తీరుతెన్నులు అంతకంటె ఎక్కువగా పూర్తి సంసిద్ధతతో భారతదేశానికి బంగారం రవాణా కావడం ఇప్పటికీ ఏర్పడిన అత్యధిక విశ్వాసాన్ని చక్కగా సూచిస్తున్నాయి." మొత్తం ప్రతిపాదన పట్ల ట్రెజరీ అరుదైన ద్వేషభావంతో వ్యవహరించిందనడంలో సందేహం లేదు. అయితే, ట్రెజరీ పటిష్టమైన వాదనలను ఉపయోగించింది. స్వర్ణ ప్రమాణం పనిచేయడానికి సావరిన్ నాణాలు ఎక్కడ నుండి వస్తాయనే దానితో నిమిత్తం లేదు. టంకశాలను ఎక్కడ ఏర్పాటుచేసినా సావరిన్

నాణాల ఉచిత ముద్రణకు టంకశాలలు తెరిచి ఉంచినంత కాలం భారత స్వర్ణ ప్రమాణం సంపూర్ణం అయి ఉండేది. నిజానికి లండన్ నుంచి ముద్రితమైన సావరిన్ నాణాలను పొందడం వల్ల అవసరాలు తీరడమే కాకుండా ఆర్థికంగా కూడా లాభదాయకంగా ఉండిఉండేది.

ప్రభుత్వం ఆందోళన వ్యక్తం చేసింది నాణాల ముద్రణకు బంగారం దొరకదన్న కారణంగా కాదు. నిజానికి దాని అవసరం గురించి అది తక్కువ విశ్వాసంతోనే ఉంది. సీజరీ వ్యతిరేకత దృష్ట్యా ప్రతిపాదనను విరమించుకోవడానికి అది ముందాగా సమ్మతించింది. నూతన కరెన్సీ వ్యవస్థలో రూపాయికున్న చిత్రమైన పరిస్థితి దానిని బాగా ఇబ్బంది పెట్టింది. రూపాయి ద్రవ్యంగా పతనమవ్వడం, ఇంగ్లాండ్‌లో అమలులో ఉన్న కరెన్సీలో భారత కరెన్సీ విలీనం అవడం తాను చూడలేనన్న బాధ, విచారం భారత ప్రభుత్వ తంతిలో ఆసాంతం వ్యక్తమవుతోంది. ఫ్రాన్స్, అమెరికాల కరెన్సీలలో భారత కరెన్సీ విలీనానికి సిఫారసు చేయడానికి కారణం అవి అద్భుత నమూనా వ్యవస్థలను కలిగి ఉండడం కాదని, అయితే అంతకు మించి మెరుగైనవి అందుబాటులో లేకపోవడమేనన్న అభిప్రాయం, భారత ప్రభుత్వ తంతిని అధ్యయనం చేస్తే కలుగుతుంది. ఫ్రెంచి, అమెరికా సంయుక్త రాష్ట్రాల కరెన్సీ వ్యవస్థల పట్ల గౌరవం కలిగిన భారత ప్రభుత్వం తన స్వంత కరెన్సీ వ్యవస్థ పట్ల సంతోషకరంగా లేకపోవడం సహజమే. ఈ రెండు దేశాల కరెన్సీ వ్యవస్థ పట్ల అటువంటి దృక్పథాన్ని కలిగి ఉండటం వల్ల ఐదు ఫ్రాంకుల నాణాలు, వెండి డాలర్లను ఎప్పుడూ అసంగతమైనవిగానే పరిగణిస్తూ వచ్చారు. ఆఖరుకు ప్రొఫెసర్ పియర్సన్ వంటి గొప్ప నిపుణుడు కూడా వివిధ ధన రూపాల వర్గీకరణకు సంబంధించిన సంప్రదాయ పథకంలో వాటికి సముచిత స్థానాన్ని ఇవ్వలేకపోయారు.* సంప్రదాయక తరహాకు చెందిన చక్కని క్రమబద్ధమైన స్వర్ణ ప్రమాణ వ్యవస్థలో ఉచితంగా నాణాలుగా ముద్రించబడే లోహం, పూర్తి చట్టబద్ధ ద్రవ్య అధికారాన్ని కలిగిన లోహం బంగారమొక్కటే. వెండి, నాణాలుగా ముద్రించబడుతున్నప్పటికీ అది కేవలం ప్రభుత్వ బాధ్యత పైన, పరిమితమైన మొత్తాలలోనే ముద్రించబడింది. అది పరిమితమైన చట్టబద్ధ ద్రవ్యంగా ఉండేది. సాధారణ విలువ కంటె దాని అంతర్గత విలువ తక్కువగా ఉండేది. బంగారు నాణాలు ప్రామాణిక నాణాలుగాను, వెండి నాణాలు సహాయక నాణాలుగాను ఉండేవి.

ఈ రెండూ కలసి, 1816 నుంచి ఇంగ్లాండ్‌లో అమలులో ఉన్నటువంటి ఆదర్శనీయ ఏకలోహ స్వర్ణ ప్రమాణాన్ని రూపొందించాయి. ఇటువంటి అంశాలతో కూడిన పథకంలో ఐదు ఫ్రాంకులు లేదా డాలర్లను ఇమడ్చడం రచయితలకు కష్టం అయ్యేది. వాటి సాధారణ విలువ కంటే వాటి అంతర్గత విలువ తక్కువగానే ఉన్నప్పటికీ అవి మార్చుకోవడానికి వీలులేనివి, అంతే కాకుండా అవి ఎటువంటి పరిమితులు లేని చట్టబద్ధమైన ద్రవ్యాలు

* ప్రిన్సిపల్స్ ఆఫ్ ఎకానమీ, సంపుటి I, పే. 569

కూడా. ఇదే వాటికున్న ప్రత్యేకత. వీటికున్న ఈ ప్రత్యేకత వల్లనే అమెరికా, ఫ్రెంచి కరెన్సీ వ్యవస్థలలో స్వర్ణ ప్రమాణం తిరస్కరించబడింది. కుంటి నడక లాంటి ప్రమాణంపై కొద్దిమందికి విశ్వాసం ఉండవచ్చు.* ఈ రకమైన ప్రమాణ వ్యవస్థలో "బంగారం కంటె వెండి తక్కువ విలువను కలిగి ఉన్నప్పటికీ, బలమైన సహచరునితో ముడిపెట్టడం వల్ల దానిని కూడా ఏదో ఒక విధంగా జతగా నెట్టుకు రావచ్చు."#

స్థిరత్వం గురించి సందేహం కలిగేంతగా ఫ్రెంచి కరెన్సీ వ్యవస్థ ఇంగ్లీషు కరెన్సీ వ్యవస్థకు భిన్నంగా ఉందా? ఈ రెండు వ్యవస్థల మధ్య ఎటువంటి భేదాలు ఉన్నప్పటికీ వాటిని క్షుణ్ణంగా అధ్యయనం చేస్తే ఆ రెండు వ్యవస్థలు మౌలికంగా ఒకటేనని తెలుస్తుంది. ఒక పక్క 1803 నాటి ఫ్రెంచి ద్విలోహ చట్టాన్ని 1878 నాటి మింట్ సస్పెన్షన్ చట్టాన్ని జతపరచి, మరోపక్క 1806 నాటి ఇంగ్లీషు స్వర్ణ ప్రమాణ చట్ట నిబంధనలను, 1844 నాటి బ్యాంక్ చార్టర్ చట్టాన్ని జతపరిచి పోల్చి అధ్యయనం చేసి చూస్తే ఫ్రెంచి - ఇంగ్లీషు కరెన్సీ వ్యవస్థల మధ్య చెప్పుకోతగిన విభేదాలేవైనా మనకు కనిపిస్తాయా? 1878కి ముందు ఫ్రాన్స్‌లో ఎటువంటి పరిమితులు లేని చట్టబద్ధ ద్రవ్యంగా స్వర్ణ రజత నాణాలు అపరిమితంగా జారీ అయ్యేవి. 1844కు ముందు ఇంగ్లాండ్‌లో స్వర్ణ సావిరన్ నాణాలు, బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండ్ నోట్లు అపరిమితంగా జారీ అయ్యేవి. ఈ రెండూ కూడా ఎటువంటి పరిమితులు లేని చట్టబద్ధ ద్రవ్యాలే. 1844లో ఇంగ్లాండ్ బ్యాంక్ నోట్ల జారీపై పరిమితి విధించింది. అయితే, వాటికున్న చట్టబద్ధ ద్రవ్య అధికారాలను మాత్రం తొలగించలేదు.* నోట్ల విషయంలో 1844లో ఇంగ్లాండ్ ఏంచేసిందో 1878లో ఫ్రాన్స్ కూడా సరిగ్గా అదే చేసింది. పరోక్షంగానే అయినప్పటికీ, మింట్ సస్పెన్షన్ డిక్రీ ద్వారా ఫ్రాన్స్ ఐదు ఫ్రాంకుల వెండి నాణాల చట్టబద్ధ ద్రవ్య అధికారాన్ని తొలగించకుండానే వాటిపై పరిమితి విధించింది. ఈ రెండు వ్యవస్థల మధ్య ఎటువంటి తేడా వుందని ఆర్థిక శాస్త్రవేత్తలు ఒకదానికి స్వర్ణ ప్రమాణాన్ని మరొకదానికి కుంటినడకల అవిటి ప్రమాణాన్ని అనుసరించాలని పిలుపు ఇచ్చారో తెలుసుకోవడం కష్టం. వెండి ఫ్రాంక్ కుంటినడక నడవగలిగితే, బ్యాంకు నోటు కూడా నడవగలుగుతుంది. రెండో దాని కంటే మొదటిది బాగా నడవగలుగుతుంది. ఎందుకంటె ఈ రెండిటిలో దాని సహజవిలువ అధికం. అయితే, బంగారంలోకి బ్యాంకు నోటును మార్చుకునేందుకు వీలుంది, కాని ఐదు ఫ్రాంకుల నాణాన్ని అలా మార్చుకునేందుకు

---

+ ఈ విశ్వాసం కొరవడి నందువల్లనే 1907 అక్టోబర్, నాటి చట్టం ద్వారా, జర్మనీ తన రజత డాలర్స్‌కు గల చట్టబద్ధ ద్రవ్య అధికారాలను తొలగించింది. అమెరికా సంయుక్త రాష్ట్రాలలో వెండి డాలరు చట్టబద్ధ ద్రవ్యం కాదు; ఎ.సి. విటేకర్, విదేశీ మారక ద్రవ్యం, ఎప్లిటాన్, న్యూయార్క్, 1920 పే.ఎ. 8, 477.

# సి.ఎఫ్ డబ్ల్యు కెనెగ్, ప్రిన్సిపల్స్, 2వ ఎడిషన్, 1918, పే. 280

* 1833 లార్డ్ ఆల్థ్రోప్స్ చట్టం ద్వారా బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండ్ నోట్లను చట్టబద్ధ ద్రవ్యంగా చేశారు.

వీలు లేదు అని వాదించినట్లయితే, ఈ పోలికను బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండ్ జారీచేసే బంగారంలోకి మార్చుకోలేని విశ్వాసపు నోట్లతో పోల్చాలనేది సమాధానమవుతుంది. ఈ నోట్లను ఏ విధంగాను మార్చుకోవడం కుదరదు. ఎందుకంటే, బ్యాంకు ఆఫ్ ఇంగ్లాండ్ నోట్ల జారీ శాఖలో ఉండే బంగారంలో ఏ సమయంలోనూ ఈ నోట్లు భాగంగా ఉండవు. అందువల్లే పరిమితులు లేని ఐదు ఫ్రాంకుల మాదిరిగా వీటిని కూడా మార్చుకోవడానికి వీలు లేనివిగా పరిగణించవచ్చు. ఐదు ఫ్రాంకుల నాణాల మాదిరిగా వీటిని మార్చుకోలేని నోట్లగా పరిగణించలేదని గట్టిగా వాదించి నప్పటికీ, ఈ రెండింటి మధ్య పోలిక అనేది మార్చుకోగలగడం, మార్చుకోలేకపోవడం అన్న అంశాన్ని బట్టి నిర్ణయించకూడదు. బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండ్ జారీ చేసిన ఈ నోట్లకు ఆపాదించబడిన మార్చుకోగల గుణం అనేది అనవసరమైన ఆపాదితగుణం మాత్రమే. ఐదు ఫ్రాంకుల నాణాలతో పోల్చినప్పుడు ఇది ఏ విధంగాను దాని స్థితి కంటే మెరుగైన రీతిలో లేదు. ఈ రెండింటినీ ఒకే విధమైన వాటిగా చేస్తున్న అంశమేమిటంటే ఆ రెండూ ఒక నిర్ణీత పరిమితికి లోబడి జారీచేయబడుతుంటాయి. మార్చుకోవడానికి వీలులేని కరెన్సీ జారీపై నిర్ణీత పరిమితి అన్న మౌలిక లక్షణం ఉన్నంత మేరకు ఈ ఫ్రెంచి కుంటి నడకల ప్రమాణం, ఇంగ్లీషు స్వర్ణ ప్రమాణం రెండూ కూడా 'కరెన్సీ సూత్రం' అన్న అంశానికి రెండూ భిన్న స్వరూపాలే తప్ప అంతకు మించి మరింకేమీ కావు.

సంస్థాపరంగానే కాకుండా రూపురేఖల విషయంలో కూడా ఫ్రెంచ్ ద్రవ్య వ్యవస్థ ఇంగ్రీషు ద్రవ్య వ్యవస్థ ఒకే మాదిరిగా ఉన్నాయి. 1844 నాటి బ్యాంక్ చార్టర్ చట్టంపై చెలరేగిన వివాదం విషయంలో లార్డ్ ఓవర్‌స్టోన్ ఉద్దేశాలను బ్యాంకింగ్ తత్వ ధోరణికి చెందిన ఆయన ప్రత్యర్థులు స్పష్టంగా అవగాహన చేసుకోలేదు. ఆయన ప్రత్యర్థులు భావించినట్లుగా లార్డ్ ఓవర్‌స్టోన్ పతనమవుతున్న నోట్ల విలువను అరికట్టేందుకు ఒక పద్ధతిని రూపొందించడం పట్ల ఆయన ఎక్కువగా ఆసక్తి చూపలేదు. చెలామణిలోంచి బంగారం తగ్గిపోవడాన్ని ఎలా అరికట్టాలన్నదే ఆయన ప్రధాన ఆలోచన. ఒకదాని వెంట మరొక కారణాన్ని వెదకడం ప్రారంభించి చివరకాయన నోట్ల జారీ ఎక్కువవడం వల్లనే బంగారం చెలామణి లోంచి బయటకు నెట్టివేయబడుతుందనే నిర్ణయాని కొచ్చారు. బంగారాన్ని చెలామణిలో ఉంచేందుకు ఉన్న ఏకైక మార్గం నోట్ల జారీపై పరిమితి విధించడమే. 1844 నాటి బ్యాంక్ చార్టర్ చట్టం లక్ష్యం ఇదే. ఇప్పుడు వెండి నాణాల ముద్రణను నిలిపివేయడంలో ఫ్రాన్స్ లక్ష్యం కూడా సరిగ్గా ఇదే. ఇంతకు మునుపే చెప్పినట్లుగా 1873 తరువాత వెండి విలువ పతనమైన కారణంగా చెలామణిలోంచి బంగారం చాలా వేగంగా బయటకు నెట్టివేయబడి దాని స్థానంలోకి విలువ తగ్గిన ఈ లోహం వచ్చింది. ఈ పరిణామం తీవ్రస్థాయికి చేరుకోకుండా నివారించడానికి లార్డ్ ఓవర్‌స్టోన్ చేపట్టిన నివారణా మార్గాన్నే ఫ్రెంచి అనుసరించింది. వెండి నాణాల ముద్రణను నిలిపివేయడం ద్వారా బంగారం

చెలామణి లోంచి పోకుండా ఫ్రాన్స్ రక్షణ కల్పించింది. వెండి నాణాల జారీపై ఎటువంటి పరిమితి విధించక పోయినట్లయితే ఖచ్చితంగా బంగారం చెలామణిలో లేకుండా పోయి ఉండేది.

అందువల్ల, ఫ్రెంచ్ కరెన్సీ వ్యవస్థ మాదిరిగానే ఉందన్న కారణంగా పీలర్ కమిటీ ఆమోదించిన భారత ప్రభుత్వ పథకం, ఇంగ్లీషు కరెన్సీ వ్యవస్థను ఏ సూత్రాలు నియంత్రిస్తున్నాయో అదే సూత్రాలపై ఆధారపడి రూపొందించబడిందని వాదించడం తప్పు కాబోదు. జెవోన్స్ అభిప్రాయం ప్రకారం ఈ సూత్రాలే 'పటిష్టమైన ఆర్థిక చట్టానికి పిల్లలు.'

□ □

# అధ్యాయం V

# స్వర్ణ ప్రమాణం నుంచి స్వర్ణ మారకపు ప్రమాణానికి

రూపాయి విలువ తరుగుదల సమస్య సంతృప్తికరంగా పరిష్కారమైనట్లు తాత్కాలికంగా కనిపించింది. గత అధ్యాయంలో వివరించినటువంటి నివారణా మార్గాన్ని అనుసరించి ఉన్నట్లయితే పాతిక సంవత్సరాలుగా ఉన్న ఆందోళనలు, ఇబ్బందులు పూర్తిగా తొలగిపోయి ఉండేవి. కాని అననుకూల సంఘటనలు తలఎత్తడంతో ఆ కమిటీ ఉద్దేశించిన వ్యవస్థకు వ్యతిరేకమైన కరెన్సీ వ్యవస్థ భారతదేశంలో అభివృద్ధి చెందింది. ఫౌలర్ కమిటీ సిఫారసులకు చట్టబద్ధత కల్పించిన పదమూడు సంవత్సరాల తరువాత భారత ఆర్థిక, ద్రవ్య అంశాలపై ఛాంబర్లెన్ కమిషన్ ఈ విధంగా నివేదించింది.

"1898 కమిటీ సిఫారసులను ప్రభుత్వం ఆమోదించి, వాటిని అమలుచేయాలనుకున్న విషయం వాస్తవమే అయినప్పటికీ, నేడు భారత కరెన్సీ వ్యవస్థ ఆ కమిటీ ఉద్దేశించిన వ్యవస్థకు భిన్నంగా ఉంది. అదే సమయంలో, మారకపు నిర్వహణకై ఉన్న యంత్రాంగంలోని కొన్ని ముఖ్యలక్షణాలు, ఆ కమిటీకి ఎ.ఎమ్. లిండ్సే చేసిన సూచనలు ఒకే మాదిరిగా ఉన్నాయి." *

లిండ్సే పథకాన్ని తిరిగి గుర్తుచేసుకుందాం.+ లిండ్సే పథకంలో మొత్తం భారత కరెన్సీ అంతా రూపాయి కరెన్సీగా ఉండాలి; ప్రభుత్వం ప్రతి సందర్భంలోను బంగారానికి బదులుగా రూపాయిలను ఇవ్వాలి; విదేశీ చెల్లింపుల విషయంలోనే రూపాయిలకు బదులుగా బంగారాన్ని ఇవ్వాలి. ఈ పథకాన్ని అమలులో పెట్టేందుకు రెండు కార్యాలయాలను ఏర్పరచాలి. ఒక దానిని లండన్‌లోను, మరొకదానిని భారతదేశంలోను ఏర్పాటుచేయాలి. లండన్‌లో ఉన్న కార్యాలయం తనకు రూపాయిలు అవసరమైనప్పుడు డ్రాఫ్ట్‌లను రెండవదానికి అమ్మాలి. భారతదేశంలోని కార్యాలయం తనకు బంగారం అవసరమైనప్పుడు మొదటి కార్యాలయానికి డ్రాఫ్ట్‌లను అమ్మాలి. ఆశ్చర్యకరమైన విషయమేమిటంటే నేడు భారతదేశంలో ఇటువంటి వ్యవస్థే అమలులో ఉంది.

లిండ్సే ప్రతిపాదనలను 1898లోనే తిరస్కరించారన్న విషయాన్ని గమనంలో ఉంచుకోవాలి. లిండ్సే ప్రతిపాదనల మాదిరిగానే భారత ప్రభుత్వం కూడా రెండు నిల్వలను ఏర్పాటు చేసింది. ఒకటి బంగారపు నిల్వ. మరొకటి రూపాయిల నిల్వ. రొక్కపు నిల్వలు,

---

* 1913 పి.పి. సిడి. 7068, నివేదిక - పే. 13

+ అధ్యాయం IV చూడండి.

కాగితపు కరెన్సీ, స్వర్ణ ప్రమాణ నిల్వల నుంచి వీటిని ఏర్పాటు చేసింది. కరెన్సీ వ్యవస్థకున్న స్వభావం వల్ల ఇందులో ప్రతి ఒక్కటి అవిభక్తమైన మిశ్రమమే. రెవిన్యూ జమల ద్వారా సమకూర్చిన రొక్కపు నిల్వలలో రూపాయిలు అదే విధంగా సావరిన్‌లు కూడా ఉన్నాయి. ఈ రెండూ కూడా చట్టబద్ధమైన ద్రవ్యాలే. ఈ రెండింటికి నోట్లు జారీ చేయవచ్చు. కాగితపు కరెన్సీ ఎల్లప్పుడు రూపాయిలు, సావరిన్‌ల రూపంలోనే ఉంటుంది. 1915 ఆగస్టు వరకూ కూడా స్వర్ణ ప్రమాణ నిల్వ కొంత బంగారం గాను కొంత రూపాయిలు గాను ఉంది.* తాను చేపట్టిన విధుల నిర్వహణకు అవసరమయ్యే సావరిన్‌లు, రూపాయిలపై ప్రభుత్వం, సాంకేతికంగా 'బదలాలు' అనిపించే సరికూర్పు వ్యవస్థ ద్వారా, ఆధిపత్యం సంపాదిస్తుంది.+ ఈ నిధులను ఉంచిన స్థలం కూడా లిండ్సే నమూనా మాదిరిగానే ఉంది. రొక్కపు నిల్వలు అనేవి ప్రభుత్వ ఖజానా సొమ్ము కావడంతో దానిని రెండుగా విభజించి భారతదేశంలోని భారత ప్రభుత్వం, లండన్‌లోని సెక్రటరీ ఆఫ్ స్టేట్ మధ్య పంపకం చేశారు. భారత ప్రభుత్వం తన వద్ద ఉంచుకున్న భాగం మొత్తం వెండి రూపంలో ఉండగా, లండన్‌లోని సెక్రటరీ ఆఫ్ స్టేట్ వద్దనున్న భాగం యావత్తు బంగారంలో ఉంది. స్వర్ణ ప్రమాణ నిల్వ రొక్కపు నిల్వల మాదిరిగా చట్టబద్ధమైన నిల్వ కాదు. అందువల్ల అది కార్యనిర్వహణాధికారి అధికారంలోనే ఉండాలి. కాబట్టి స్వర్ణ ప్రమాణ నిల్వలోని బంగారం భాగాన్ని సెక్రటరీ ఆఫ్ స్టేట్ వద్ద, రూపాయిల భాగాన్ని దాన్ని నిర్వహించినంత కాలం, భారతదేశంలోని భారత ప్రభుత్వం వద్ద ఉంచారు. ఇకపోతే, కరెన్సీ లావాదేవీలకు, అంత సులువుగా వీలుపడనిది కాగితపు కరెన్సీ నిల్వలే. ఎందుకంటే దాని వినియోగాధికారం, స్థలం చట్టంచేత నియంత్రించబడుతుంటాయి.

ఈ కారణంగా లండన్‌లోని సెక్రటరీ ఆఫ్ స్టేట్‌కు ఇచ్చిన బంగారానికి ప్రతిగా భారతదేశంలో నోట్లు జారీచేసే అధికారాన్ని కల్పిస్తున్న 1898 తాత్కాలిక చట్టం IIలోని నిబంధనను శాశ్వత నిబంధనగా చేశారు. తద్వారా ఈ నిల్వలోని స్వర్ణ భాగాన్ని మార్చే చట్టబద్ధ అధికారాన్ని పొందారు. ఈ విధంగా నూతన కరెన్సీ వ్యవస్థలో సెక్రటరీ ఆఫ్ స్టేట్ ఒక నిల్వను భారత ప్రభుత్వం మరొక నిల్వను తమ వద్ద అట్టిపెట్టుకున్నారు. బంగారం నిల్వ లండన్‌లో ఉన్న సెక్రటరీ ఆఫ్ స్టేట్ వద్ద ఉండగా, రూపాయిల నిల్వ యావత్తు భారతదేశంలో ఉన్న బారత ప్రభుత్వ ఆధీనంలో ఉంది. భారతదేశంలో ప్రస్తుతం అమలులో ఉన్న కరెన్సీ వ్యవస్థకు లిండ్సే ప్రతిపాదించిన వ్యవస్థకు మధ్య సారూప్యత అనేది ఈ నిధుల నిర్వహణ, ఏర్పాటుకు మాత్రమే పరిమితం కాలేదు. ఈ రెండు నిధుల కార్యవర్తనా

---

* ఛాంబర్లిన్ కమిషన్ సిఫారసుపై ఆ తేదీ నుంచి రూపాయి శాఖను రద్దుచేశారు.

\+ దీనితో పాటుగా, ప్రభుత్వానికి రూపాయిల లోటు ఏర్పడినట్లయితే కాగితపు కరెన్సీ నిల్వలోని స్వర్ణ భాగాన్ని రూపాయిలుగా మార్చి లోటు భర్తీ చేసుకునేందుకు ప్రభుత్వానికి చట్టబద్ధమైన అధికారం ఇచ్చారు.

విధానానికి కూడా ఈ సారూప్యత విస్తరించింది. లిండ్సే సూచించినట్లుగానే భారతదేశంలో రూపాయిలు అవసరమైనప్పుడు భారతదేశం లోని ప్రభుత్వ ట్రెజరీలలో రూపాయిలుగా మార్చుకోగలిగే "కౌన్సిల్ బిల్లులను" సెక్రటరీ ఆఫ్ స్టేట్ అమ్ముతాడు. తద్వారా భారత దేశానికి రూపాయి కరెన్సీని సమకూరుస్తాడు. బంగారం అవసరమైనప్పుడు లండన్‌లోని హోమ్ ట్రెజరీకి భారత ప్రభుత్వం "రివర్స్ కౌన్సిల్స్"ను అమ్ముతుంది. వాటిని సెక్రటరీ ఆఫ్ స్టేట్ రొక్కంగా మార్చుకుంటాడు. తద్వారా విదేశీ చెల్లింపులకు అవసరమైన బంగారం సమకూరుతుంది. ఈ "కౌన్సిల్ బిల్లులు", "రివర్స్ కౌన్సిల్స్" అమ్మకాల ఫలితంగా భారత కరెన్సీ ఫౌలర్ కమిటీ వాంఛించిన స్వర్ణ ద్రవ్యంతో కూడిన స్వర్ణప్రమాణం నుంచి, లిండ్సే అభిలషించిన స్వర్ణ ద్రవ్యంలేని స్వర్ణ ప్రమాణ వ్యవస్థగా మారింది.

భారత ప్రభుత్వం తొలుత రూపొందించిన వ్యవస్థ స్థానంలో అభివృద్ధిచెందిన ఈ వ్యవస్థను స్వర్ణమారకపు ప్రమాణం అని పిలుస్తారు. పేరేదైనప్పటికి 1898లో భారత ప్రభుత్వం తొలుత ఉద్దేశించిన పథకం మాత్రం ఇది కాదు. ఈ పెడదోవ పట్టడం ఎలా జరిగింది అనేఅంశం గురించి మరొక సందర్భంలో పరిశీలిద్దాం. ఇక్కడ మాత్రం, స్వర్ణ మారకపు ప్రమాణాన్ని ఏర్పాటుచేసే ఉద్దేశంతో ప్రభుత్వం తన చర్యలను ప్రారంభించలేదని చెబితే సరిపోతుంది. పైపెచ్చు నిజమైన స్వర్ణ ప్రమాణాన్ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఆలోచించింది. అలా నిజమైన స్వర్ణ ప్రమాణాన్ని ఏర్పాటు చేయడం అనేది 1844 ఇంగ్లీష్ బ్యాంక్ చార్టర్ చట్ట సూత్రాలలో ఒక ముఖ్య భాగంగా ఉంది. అయితే పథకాన్ని రూపొందించిన వ్యక్తులు ఈ అంశాన్ని తగినంతగా అర్థం చేసుకోలేదు.

నూతన వ్యవస్థ గురించి మనం చెప్పగలిగేదేముంది? స్వర్ణ ద్రవ్యంతో కూడిన స్వర్ణ ప్రమాణం అన్న ఆదర్శం నుంచి దారి తప్పడం జరిగిందని పేర్కొంటూ చాంబర్లిన్ కమిషన్ ఈ విధంగా అంది* :-

"అయితే, ఈ విధంగా దారితప్పడం జరిగిందని పేర్కొనడం ఏ విధంగానూ, తీసుకున్న చర్యలనుకాని, వాస్తవంగా అమలులో ఉన్న వ్యవస్థనుకాని ఖండించడం కాదు...."

ఎందుకు కాదు? 1878లో భారత ప్రభుత్వం ప్రతిపాదించగా 1879లో కమిటి ఖండించిన వ్యవస్థ ఇది కాదా? ఆ పథకానికి వ్యతిరేకంగా 1879 నాటి కమిటి చేసిన వాదనలలో గట్టి బలం లేని మాట నిజమే.+ అయినప్పటికీ ఆ పథకం అంత పటిష్టమైనది కాదు. రూపాయిల పరిమాణంపై పరిమితి విధించాలన్నది స్వర్ణ ప్రమాణాన్ని ప్రవేశపెట్టడంలో ఒక ముఖ్యమైన భౌతికాంశం ఈ దృక్కోణం నుంచే పథకంపై తీర్పు చెప్పాలి. కాని 1878 నాటి పథకంలో ఈ విధమైన పరిమితిని విధించారని చెప్పుకునేందుకు ఏమీ లేదు.

* నివేదిక పేరా. 46

+ అధ్యాయం IV చూడండి.

రూపాయిల పరిమాణంపై ఎటువంటి పరిమితి విధించకపోగా వెండి నాణాల ముద్రణకు టంకశాలలను ఈ పథకం కావాలనే తెరిచి ఉంచింది. ఈ పథకంలో కొంతవరకు ఆసక్తిని కలిగించే అంశమేమిటంటే, రూపాయి బులియన్ విలువ దాని కిచ్చే బంగారం విలువతో సమానంగా ఉండే విధంగా పన్నుల వ్యవస్థను రూపొందించడం. అయితే రూపాయిల ముద్రణను పరిమితి విధించే సాధనంగా మాత్రం అది నిష్ఫయోజనకరం అయింది. కేవలం పన్నులను విధించినంత మాత్రాన అది అన్ని సందర్భాలలోను నాణాల ముద్రణను పరిమితం చేస్తుందని అనుకోకూడదు. బంగారంతో పోల్చిచూసినప్పుడు మార్కెట్లో ఉన్న వెండి ధరకు టంకశాల వెండి ధరకు గల తేడాకు ఈ పన్నులు ఎంత దగ్గరగా ఉన్నాయన్న విషయం పైనే ప్రతీదీ ఆధారపడి ఉంటుంది. ఈ తేడా కంటే ఈ పన్నులు తక్కువగా ఉన్నట్లయితే అది రూపాయి నాణాల ముద్రణకు ప్రత్యేక ప్రోత్సాహకం అవుతుంది. వాటి అనావశ్యకత వాటిని డిస్కౌంట్ చేసే స్థాయికి నెట్టే వరకూ ఇది కొనసాగుతుంది. ఈ విషయంలో ఈ పథకం 1816 నాటి ఇంగ్లీష్ స్వర్ణ ప్రమాణ చట్టానికి అధ్వాన్నమైన ప్రతిబింబంలా ఉంది. 1878 నాటి భారత ప్రభుత్వ పథకం మాదిరిగానే ఈ చట్టం కూడా స్వర్ణ ప్రమాణాన్ని ప్రవేశపెట్టడమే లక్ష్యమని పేర్కొంటూ, అంతకు మునుపు వెండి నాణాల ఉచిత ముద్రణను నిలిపివేసిన టంకశాలను, పన్ను విధించి తిరిగి దానిని తెరిచేందుకు అధికారం ఇచ్చింది. స్వర్ణ ఏక లోహ వాదులకు ఆదర్శమైన ఈ చట్టంలోని నిబంధనలు వెండి నాణాల ఉచిత ముద్రణను అనుమతించడంలో ఎంత తెలివి తక్కువగా వ్యవహరించాయో ఎవరూ గుర్తించనే లేదు.* ఇంగ్లాండ్ అదృష్టం కొద్దీ, టంకశాలకు తీసుకువచ్చిన వెండి నంతటినీ టంకశాల అధిపతి తప్పనిసరిగా నాణాలుగా ముద్రించి తీరాలనే ప్రకటనను చక్రవర్తి ఏనాడూ జారీ చేయలేదు.+ 1816 నాటి చట్టం కనీసం ఒక జాగ్రత్తను తీసుకుంది. అది వెండి చట్టబద్ధ ద్రవ్య అధికారంపై పరిమితి విధించింది. భారత ప్రభుత్వ పథకం వెండి నాణాల ఉచిత ముద్రణను అనుమతించడమే కాకుండా, పూర్తి చట్టబద్ధ ద్రవ్యంగా చెలామణీ అయ్యే హక్కును కూడా వెండికి ఇచ్చింది. అందువల్ల, ఈ పథకం రూపాయిల పరిమాణాన్ని నియంత్రించేందుకు వీలు కల్పించకపోగా, దాని లక్ష్యమైన స్వర్ణ ప్రమాణాన్ని దెబ్బతీసేదిగా కూడా ఉంది.

1878 నాటి పథకానికి, భారతదేశంలో ప్రస్తుతం అమలులో ఉన్న వ్యవస్థకు మధ్య ఉన్న తేడా ఏమిటంటే, ఆ పథకంలో టంకశాలలు ప్రజలకు తెరవబడగా, నేడున్న వ్యవస్థలో టంకశాలలు కేవలం ప్రభుత్వానికి మాత్రమే తెరవబడ్డాయి. మరొక మాటలో

* ఆర్.జి. హాట్రే, కరెన్సీ అండ్ క్రెడిట్, 1919 పే.పే. 302-3

+ నగదు చెల్లింపులపై 1919లో నియమించబడిన లార్డ్స్ కమిటీ ముందు కొంతమంది సాక్ష్యమిస్తూ 1816వ చట్టంలోని రజత నిబంధన పట్ల గౌరవం ప్రకటిస్తూనే, ఇంగ్లాండ్‌లో స్వర్ణ ప్రమాణాన్ని ఏర్పాటు చేయడానికి నగదు చెల్లింపుల పునఃప్రారంభం ఎంతవరకు ఉపయుక్తమైన సాధనం కాగలుగుతుంది అనే సందేహం వెలిబుచ్చారు. ముఖ్యంగా కమిటీ ముందు ఫ్లెచర్, మూసెట్ ఇచ్చిన సాక్ష్యం చూడండి.

చెప్పాలంటే ఆ పథకంలో రూపాయిలు ప్రజల తరపున ముద్రించబడగా, నేడున్న వ్యవస్థలో రూపాయిలు ప్రభుత్వం తరపున ముద్రించబడుతున్నాయి. టంకశాలలను ప్రజలకు అందుబాటులో లేకుండా చేయాలనే పథకంగురించి ప్రభుత్వం 1878లో ఆలోచించలేదని అనుకోకూడదు. రూపాయిల ముద్రణను తన చేతుల్లోకి తీసుకోవడంలో గల సాధ్యాసాధ్యాల గురించి అప్పటి భారత ప్రభుత్వం పరిశీలించింది. అద్భుతమైన కారణాలపై ఆ పథకాన్ని ప్రభుత్వం తిరస్కరించింది. పథకం రూపు రేఖలను వివరిస్తూ పంపిన తంతిలో ప్రభుత్వం ఈ విధంగా పేర్కొంది:-

"48. ప్రతిపాదిత మార్పును అమలులోకి తీసుకు వచ్చేందుకు ప్రయత్నించేటప్పుడు, మొదటగా జాగ్రత్తపడాల్సిన అంశమేమిటంటే, దేశ వాణిజ్య అవసరాల డిమాండ్‌కు అనుగుణంగా ఏ రకంగానైనా కరెన్సీ విస్తరించేందుకు పూర్తిస్వేచ్ఛను కల్పించాల్సి ఉంది. అయితే, ప్రజలకు వెండి నాణాలను ముద్రించడానికి వీలులేకుండా టంకశాలను పూర్తిగా మూసివేసినట్లయితే ఇది సరిగా సాధించడానికి వీలుండదని మేము భావిస్తున్నాం. ఈ చర్యలను కనుక అమలు చేసినట్లయితే డిమాండ్‌కు అనుగుణంగా వెండి నాణాలను సరఫరా చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై పడుతుంది. భారతదేశంలో వెండి బంగారు లోహాలకు ప్రస్తుతమున్న మార్కెట్ పరిస్థితుల దృష్ట్యా ఈ బాధ్యతను అంగీకరించడం సాధ్యం కాదు.

"49. మొదట చూసేందుకు అతి సులభమైనదిగా కనిపించే మార్గమొకటి ఉంది. స్వర్ణ ప్రమాణంతో భారత రజత కరెన్సీ విస్తరణను అనుమతించేందుకు, నూతన వ్యవస్థలో నిర్ణయించిన రేట్ల ప్రకారం బంగారు నాణాలను తీసుకుని వాటికి బదులుగా వెండి నాణాలను ఇచ్చే బాధ్యతను ప్రభుత్వమే తీసుకోవాలి. వెండి నాణాల ముద్రణకు టంకశాలలను అనుమతించకుండా బంగారు నాణాల ముద్రణకు టంకశాలలను తెరవడం అత్యుత్తమ మార్గం అవుతుంది. నాణాల ముద్రణకు అవసరమైన వెండి భారత దేశంలో సరఫరాలో లేనందువల్ల, బంగారం, వెండి లోహాల కొనుగోలు, నిల్వ వంటి సంక్లిష్ట లావాదేవీలలో ప్రభుత్వ ప్రమేయం లేకుండా అటువంటి బాధ్యతను చేపట్టడం ఆమోదయోగ్యం కాదు. ప్రభుత్వం అటువంటి లావాదేవీలలోకి ప్రవేశించడం వాంఛనీయం కూడా కాదు.

ఈ కారణాలతో మనకు ప్రత్యక్ష సంబంధం లేదు. ఆసక్తికరమైన విషయమేమిటంటే ఇటీవల, భారత కార్యాలయపు, వెండి కొనుగోళ్ళకు సంబంధించిన కుంభకోణాల గురించి ఇవి ముందుగానే తెలిపాయి.*

నాణాలను జారీ చేసే పద్ధతిలో వచ్చే ఈ తేడా రూపాయిల పరిమాణాన్ని పరిమితం చేయడంలో ఎంత తీవ్రమైన మార్పు తీసుకువస్తుంది అనేదే మనకు ముఖ్యమైన విషయం.

* 1912 పి.పి. 400 చూడండి.

ప్రజలు వెండి నాణాలను ముద్రించుకునేందుకు వీలు లేకుండా టంకశాలలను మూసివేయడం వల్ల కలిగే ఖచ్చితమైన లాభం గురించి కొంత గందరగోళం ఉంది. రూపాయిలను జారీచేయడంలో ప్రభుత్వానికి ఏకచ్ఛత్రాధిపత్యం ఇస్తూ టంకశాలలను మూసివేయడం వల్ల అవి అధికంగా జారీ కావు. తద్వారా బంగారంతో రూపాయిల విలువ పడిపోకుండా కొంత వరకూ నిలబెట్టవచ్చు. టంకశాలలను మూసివేయడం ప్రభుత్వానికి ఏకచ్ఛత్రాధిపత్య స్థితిని ఇస్తుంది అనే విషయాన్ని అంగీకరించవచ్చు. అయితే ఈ ఏకస్వామ్యం రూపాయలు అధికంగా జారీ కాకుండా ఎలా నివారించగలుగుతుంది అనేదే అంత సులభంగా అర్థం కాకుండా ఉంది. వెండి నాణాలను ఉచితంగా ముద్రించకుండా టంకశాలలను మూసివేయడం అనేది నోట్లు జారీచేసే అధికారాన్ని బ్యాంకులకు లేకుండా చేసి, ఆ అధికారాన్ని కేవలం కేంద్ర బ్యాంకుకు ఇవ్వడం లాంటిదే. నోట్ల జారీ చేసే విషయంలో కేంద్ర బ్యాంకుకు ఏకస్వామ్యాధికారం ఉన్నంత మాత్రాన అది అధికంగా నోట్లు జారీ చేసే అవకాశం లేదని ఎవరూ ఎప్పుడూ వాదించలేదు. అదే విధంగా నాణాల జారీ చేసే విషయంలో ప్రభుత్వానికి ఏకస్వామ్యాధికారం ఉంది కాబట్టి అధికంగా నాణాలు జారీ కావని వాదించడం కూడా అసంబద్ధమే అవుతుంది. నిజానికి మొత్తంగా ప్రజలంతా కలిసి జారీచేసే నాణాల కంటే అధికంగా జారీ చేయకపోయినా కనీసం వాటికి సమానంగా ఏకస్వామ్యాధికారి నాణాలు జారీచేయగలుగుతాడు. నాణాల జారీ వల్ల కలిగే లాభాల ప్రభావం విషయంలో కూడా 1878 నాటి పథకం కంటే ప్రస్తుత పథకం అల్పస్థాయికి చెందింది. ఈ రెండు పథకాలలో కూడా లాభాలు అనేవి జారీ చేసే నాణాల పరిమాణంపై ఆధారపడి ఉంటుందన్న మాట వాస్తవమే. అయితే, ప్రస్తుత పథకంలో నాణాల ముద్రణ వల్ల కలిగే లాభం నాణాల ముద్రణకు ప్రోత్సాహకరంగా ఉండదు. అది అటు ప్రభుత్వాన్ని కాని ఇటు ప్రజలను కాని నాణాల ముద్రణకు ప్రోత్సహించేదిగా ఉండదు. ప్రభుత్వానికి ఎందుకు ప్రోత్సాహకరంగా ఉండదూ అంటే దానికి నాణాలను ముద్రించే అధికారం ఉండదు. ప్రజలకు ఎందుకు ప్రోత్సాహకరంగా ఉండదూ అంటే నాణాల ముద్రణపై విధించిన పన్ను వెండిలోహాన్ని టంకశాలలకు తీసుకురావడాన్ని లాభం లేని అంశంగా మారుస్తుంది. ప్రస్తుతం నాణాల ముద్రణ అనేది పూర్తిగా ప్రభుత్వం చేతుల్లో ఉంది. కరెన్సీకి 'మద్దతు' అవసరం అన్న తెలివితక్కువ తీర్మానం ప్రభుత్వానికి లాభాలపై అత్యాశ పుట్టించి అదనంగా నాణాల ముద్రణను చేపట్టడానికి ప్రేరణ కలిగించవచ్చు. ముఖ్యంగా వెండి విలువ బాగా పడిపోయి రూపాయి మార్కెట్ ధరకు టంకశాల ధరకు మధ్య వ్యత్యాసం బాగా ఎక్కువగా ఉన్నప్పుడు ఈ ప్రేరణ అధికంగా ఉండవచ్చు.*

* ప్రొఫెసర్ కీన్స్ చేసిన ఈ ప్రతిపాదన దృష్ట్యా చూసినప్పుడు, ప్రస్తుతం అమలులో ఉన్న కరెన్సీ వ్యవస్థలో వెండి కొనుగోలు ధరతో నిమిత్తం లేకుండా రూపాయి స్వర్ణ విలువను నిర్ణయించడమనేది అంత సురక్షితమైన పద్ధతి కాదనిపిస్తుంది. 1919 భారత కరెన్సీ కమిటీ ముందు ఆయన ఇచ్చిన సాక్ష్యం, ప్రశ్న 2688చూడండి.

తన కరెన్సీ విలువ పతనమవకుండా చూడడమే ఏకస్వామ్యాధికారిగా భారత ప్రభుత్వ అభిలాష అవుతుందని, ఈ అభిలాషే రూపాయిల జారీపై పరిమితిని తీసుకువస్తుందని, అయితే సాధారణ ప్రజలకు టంకశాలలను తెరిచి ఉంచినంత కాలం ఈ అభిలాష నెరవేరకపోవచ్చు నని వాదించవచ్చు. అలా వాదించినట్లయితే, దానికి సమాధాన మేమిటంటే, రూపాయిల జారీని తిరస్కరించే అధికారం ప్రభుత్వానికి ఉన్నప్పుడే జారీపై పరిమితి విధించాలనే సంకల్పాన్ని సమర్థవంతంగా అమలులోకి తెచ్చే వీలుంటుంది. తమ అభిలాష మేరకు కేంద్ర బ్యాంకులు తమ కరెన్సీల జారీపై పరిమితులు విధించగలుగుతాయి. ఎందుకంటే,* ఎవరికి పడితే వారికి, ప్రతి ఒక్కరికీ నోట్లను జారీ చేయాల్సిన బాధ్యత వాటికి లేదు. ఈ విషయంలో భారత ప్రభుత్వం శోచనీయమైన బలహీన స్థితిలో ఉంది. అడిగినప్పుడల్లా అది తప్పనిసరిగా కరెన్సీని జారీ చేసి తీరాలి. అయితే కొత్తగా జారీ అయ్యే కరెన్సీ, అప్పటికే ఉన్న కరెన్సీ పరిమాణానికి అదనంగా వచ్చి చేరే కరెన్సీ కాకపోవచ్చు. ఎందుకంటే, కొత్తగా జారీ అయ్యే కరెన్సీలో కొంత భాగం చెలామణీ లోంచి వెనక్కి తిరిగి వచ్చిన కరెన్సీకి తిరిగి జారీ చేసే కొత్త కరెన్సీ అయి ఉంటుంది. అయినప్పటికీ, ఏకస్వామ్యాధికారం ఉందన్న కారణంగానే రూపాయి కరెన్సీ పరిమాణంపై ప్రభుత్వం పరిమితి విధిస్తుందని చెప్పలేం. పైపెచ్చు కరెన్సీని జారీ చేయాల్సిన బాధ్యత నుంచి తప్పించుకునే మార్గం లేని కారణంగా ప్రభుత్వం పదే పదే కరెన్సీని జారీ చేయవల్సివచ్చే పరిస్థితి ఏర్పడవచ్చు. ఫలితంగా కరెన్సీ జారీ చేసే విషయంలో ఉన్న ఈ ఏకస్వామ్యాధికారం ప్రభుత్వ స్థితిని చెప్పుకోతగినంతగా బలహీనమొనర్చింది.* ఈ విషయమై చాంబర్లిన్ కమిషన్ ఈ విధంగా అభిప్రాయపడింది.+

"మారకపు మార్కెట్‌లో ప్రభుత్వం అతి పెద్ద భాగస్వామే కాని అది గుత్తాధిపతి కాదు. అటువంటి రేటు (కనీస రేటు)కు ఏడాది పొడుగునా అది విజయవంతంగా నిలబడగలగడం సందేహాస్పదమే."

అందువల్ల, తాను మాత్రమే ముద్రించగల రూపాయిలను అన్ని కాలాలలోను ప్రభుత్వం ధరను నిర్ణయించగలిగే విధంగా, రూపాయిల ముద్రణను పరిమితం చేసే శక్తి టంకశాలల మూసివేత విధానానికి లేదని కమిషన్ అంగీకరించినట్లు అనుకోవచ్చు.

ఈ విధంగా ప్రస్తుత ప్రమాణం కేవలం పేరులో హాట్రే 1878లో ప్రతిపాదించిన ప్రమాణానికి భిన్నంగాఉంది. కరెన్సీ పరిమాణాన్ని క్రమబద్ధీకరించడానికి మారకపు రేటును అమలుచేయడమే ఒక సూచికగా తీసుకోవడం 1878 ప్రమాణానికి ఉన్న లక్షణమైతే

* రూపాయి కరెన్సీ జారీకి సంబంధించి ఈ నిరవధిక బాధ్యతలో గల ప్రమాదాన్ని 1919 నాటి స్మిత్ కరెన్సీ కమిటీ గుర్తించింది. ఈ బాధ్యతను విరమించుకోవాలని సిఫారసు చేసింది. నివేదిక పేరా 68 చూడండి. అలా సిఫారసు చేయడంలో దాని ఉద్దేశమే వేరు.

+ నివేదిక, పేరా 182

ప్రస్తుత ప్రమాణానికి కూడా ఈ లక్షణం ఉందని చెప్పుకోవాలి. అయితే హాట్రే పేర్కొన్నట్లు# కరెన్సీ లావాదేవీలకు ఏ పద్ధతులు అనుసరించినప్పటికీ "చెలామణిలో ఉండే పరిమాణమే రూపాయి విలువను నిర్ణయిస్తుంది."

మరో మాటలో చెప్పాలంటే స్వర్ణ ప్రమాణ రక్షణకు కావల్సిన ఆవశ్యక అంశం రూపాయిలు అధికంగా జారీ కాకుండా నియంత్రించే నిబంధన ఉండటమే. అయితే 1878లో ప్రతిపాదించిన ప్రమాణానికి కాని ప్రస్తుత ప్రమాణానికి కాని ఇటువంటి ప్రమాదం లేదని చెప్పేందుకు వీలు లేదు. అందువల్ల ఈ రెండు ప్రమాణాలు ఒక లాంటివే నన్న నిర్ణయానికి మనం రావచ్చు. 1878 ప్రమాణానికి వ్యతిరేకంగా ఏ వాదనలైతే ఉన్నాయో అవే ప్రస్తుత ప్రమాణానికి కూడా వర్తిస్తాయి.

అయితే, ఖండనలకు గురై మూలపడిన పాత పథకపు కొత్త రూపమే మారకపు ప్రమాణం అన్న విషయాన్ని చాంబర్లిన్ కమిషన్ అంగీకరించడం లేదు. పైపెచ్చు "కొన్ని గొప్ప ఐరోపా దేశాలలోను, మరి కొన్ని ఇతర దేశాలలోను ఉన్న కరెన్సీ వ్యవస్థలకు ప్రస్తుతం భారత కరెన్సీ వ్యవస్థకు దగ్గర పోలిక లున్నాయని"..... పేర్కొంటూ ఈ ప్రమాణంపై విశ్వాసాన్ని కలిగించే ప్రయత్నం చేసింది.$

ఈ పోలికలు ఏమిటి అనే విషయాన్ని తెలుసుకోవడానికి కీన్స్ రచించిన 'ఆన్ ఇండియన్ కరెన్సీ అండ్ ఫైనాన్స్' అనే ఆసక్తికరమైన గ్రంథంలోని IIవ అధ్యాయాన్ని మనం పరిశీలించాలి. కొన్ని ముఖ్యమైన ఐరోపాదేశాల కేంద్ర బ్యాంకుల కార్యకలాపాలకు, భారత కరెన్సీ వ్యవస్థ కార్యకలాపాలకు మధ్య మౌలికమైన పోలిక ఉందని చూపేందుకు కీన్స్ ఆ గ్రంథంలో ప్రయత్నించారు. విదేశాలకు చెల్లింపులు చేయడం కోసం విదేశీ మారకపు బిల్లులను అమ్మడం అనేది ఈ బ్యాంకుల అలవాటుగా అనుసరిస్తున్న పద్ధతి అని ఆయన భావించారు. అటువంటి విదేశీ బిల్లుల అమ్మకాలకు, భారత ప్రభుత్వం చేసే రివర్స్ కౌన్సిళ్ళ అమ్మకాలకు మధ్య సన్నిహితమైన మౌలిక పోలిక ఉన్నట్లు ఆయన గమనించారు. ఈ రెండు చోట్ల "బంగారం ప్రధానమైన స్థానిక కరెన్సీగా వినియోగంలో లేదు. స్థానిక కరెన్సీకి బదులుగా బంగారాన్ని ఇవ్వడానికి కొంత విముఖత ఉంది. అత్యధిక రేటు వద్ద స్థానిక కరెన్సీలు చెల్లింపుగా విదేశీ మారక ద్రవ్యాన్ని అమ్మేందుకు అత్యధికస్థాయిలో సుముఖత ఉంది," అని కీన్స్ పేర్కొన్నాడు.*

అయితే ప్రొఫెసర్ కెమ్మరర్ పేర్కొన్నట్లు+ భారత ప్రభుత్వం రివర్స్ కౌన్సిళ్ళు అమ్మటానికి ఐరోపా బ్యాంకులు విదేశీ బిల్లులు అమ్మడానికి మధ్యగల పోలిక ఏమిటో

# 1919, కరెన్సీ అండ్ క్రెడిట్ పే. 341.

$ నివేదిక పేరా. 46

* కీన్స్ ఇండియన్ కరెన్సీ అండ్ ఫైనాన్స్ పే. 29

+ 1914 ఫిబ్రవరి జర్నల్ ఆఫ్ ఎకనామిక్స్‌లో కీన్స్‌పై కెమ్మరర్ సమీక్ష చూడండి.

తెలుసుకోవడం కష్టం. ఆ రెండూ ఒకలాగా ఉండకపోవడమే కాకుండా ఒక దానికొకటి విరుద్ధమైనవిగా ఉన్నాయి. రివర్స్ కౌన్సిళ్ళ అమ్మకాల విషయంలో ఏం జరుగుతుందంటే

"బంగారాన్ని ఎగుమతి చేసే స్థాయికి మారకపు రేటు పెరిగి స్వదేశంలో సాపేక్షంగా ధనం అత్యధికంగా ఉన్నప్పుడు ప్రభుత్వం తన విదేశీ స్వర్ణపరపతిపై (స్వర్ణ నిల్వలపై) డ్రాఫ్టులను అమ్ముతుంది. ఆ విధంగా డ్రాఫ్టులు అమ్మకాల ద్వారా స్థానిక ధనాన్ని చెలామణిలోంచి ఉపహంసరింపచేసి, దానిని బిగపట్టుకొని అత్యధికంగా చెలామణిలో ఉన్న ద్రవ్యంలో కొంత భాగం తగ్గేటట్లు చేస్తుంది. విదేశీ బిల్లుల అమ్మకం పద్ధతిలో స్వదేశంలో సాపేక్షంగా ధనానికి కొరత ఏర్పడినప్పుడు బంగారం ఎగుమతి కాకుండా నివారించడానికి లేదా బంగారం దిగుమతి అయ్యేటట్లు చేయడానికి కేంద్ర బ్యాంకు విదేశీ బిల్లులను అమ్ముతుంది. మొదటి దాని విషయంలో డ్రాఫ్టుల అమ్మకాలు బంగారం ఎగుమతికి, చెలామణిలోంచి ద్రవ్యాన్ని ఉపసంహరించడానికి దారితీయగా, రెండవదాని విషయంలో విదేశాలలో డ్రాఫ్టులు అమ్మడం అనేది బంగారం దిగుమతిని సాధించడానికి లేదా బంగారం ఎగుమతిని నివారించడానికి అనుసరించే క్రమంలో ఒక భాగంగా ఉంటుంది".

అందువల్ల కీన్స్ విశ్వసించినట్లుగా ఐరోపా కరెన్సీ వ్యవస్థలో భారత కరెన్సీ వ్యవస్థకు ఎటువంటి పోలిక లేదు. అయితే భారత కరెన్సీ వ్యవస్థకు ఒక సమాంతర వ్యవస్థకు పోలికగా చూపడం అంతగా అవసరమైతే, బ్యాంక్ సస్పెన్షన్ కాలంలో (1797-1821) ఇంగ్లాండ్‌లో ఉన్న కరెన్సీ వ్యవస్థే భారత కరెన్సీ వ్యవస్థకు నిజమైన సమాంతర వ్యవస్థ. సెక్రటరీ ఆఫ్ స్టేట్, భారత ప్రభుత్వ కార్యకలాపాలను ఒక్కక్షణం పక్కన పెడితే ఈ రెండు వ్యవస్థల మధ్య సారూప్యత నిస్సందేహంగా కనిపిస్తుంది. సెక్రటరీ ఆఫ్ స్టేట్, భారత ప్రభుత్వ కార్యకలాపాలు భారత కరెన్సీ వ్యవస్థకున్న నిజమైన లక్షణాలను మబ్బువలె కప్పి ఉంచాయి. ఈ ముసుగును తొలగించి జాగ్రత్తగా పరిశీలించినట్లయితే భారత కరెన్సీ వ్యవస్థ ఈ క్రింది ముఖ్య లక్షణాలను కలిగి ఉన్నట్లు తెలుస్తుంది:-

(1) స్వర్ణ సావరిన్ పూర్తి చట్టబద్ధ ద్రవ్యంగా ఉండటం.

(2) వెండి రూపాయి కూడా పూర్తి చట్టబద్ధ ద్రవ్యంగా ఉండటం.

(3) సావరిన్‌కు రూపాయిలను ప్రభుత్వం ఇస్తుంది. అయితే రూపాయిలకు మాత్రం సావరిన్లను ప్రభుత్వం ఇవ్వదు. అంటే రూపాయి అనేది అపరిమితంగా జారీ అయ్యే, మార్చుకోవడానికి వీలులేని ద్రవ్యం. ఇక ఇంగ్లాండ్ కరెన్సీ వ్యవస్థ విషయానికొస్తే బ్యాంకు సస్పెన్షన్ కాలంలో దానికి ఈ క్రింది లక్షణాలున్నాయి:-

(1) స్వర్ణ సావరిన్ పూర్తి చట్టబద్ధ ద్రవ్యంగా ఉంది.

(2) బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండ్ జారీ చేసిన నోట్లు చట్టం* ఆమోదించిన ద్రవ్యంగా కాకపోయినా సంప్రదాయం ఆమోదించిన ద్రవ్యంగా, సర్వామోదిత ద్రవ్యంగా చెలామణిలో ఉంది.

(3) బంగారానికి లేదా వాణిజ్య బిల్లులు లేదా వాటికి సమానమైన వాటికి వేటికైనా బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండ్ నోట్లు ఇస్తుంది. అయితే నోట్లకు మాత్రం బంగారాన్ని ఇవ్వదు. అంటే నోట్లు అనేవి అపరిమితంగా జారీ అయ్యే మార్చుకోవడానికి వీలులేని ద్రవ్యం.

ఈ రెండు వ్యవస్థల మధ్య సారూప్యత ఒకే ఒక విషయంలో మాత్రమే అసంపూర్ణంగా ఉంది. మారకపు రేటు సగటు కంటే పడిపోయినప్పుడు విదేశీ చెల్లింపుల కోసం ఒక నిర్ణీత రేటుపై భారత ప్రభుత్వం రూపాయిలను బంగారంలోకి మారుస్తుంది. అయితే ఈ మార్పిడిని చట్టపరమైన బాధ్యతగా కాకుండా కార్యనిర్వహణాధికారి అభిలాషకు లోబడి చేస్తుంది. బ్యాంక్ సస్పెన్షన్ కాలంలో బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండ్ మాత్రం ఈ పనిని చేయలేదు. అందువల్ల, మార్పిడికి అవకాశం కలిగించే ఈ ఒక్క చిన్న అంశమే బ్యాంక్ సస్పెన్షన్ కాలంలో ఉన్న ఇంగ్లాండ్ కరెన్సీ వ్యవస్థ నుంచి భారత కరెన్సీ వ్యవస్థను వేరు చేస్తోంది. మన మింతకు మునుపు పేర్కొన్న ఆ రెండు వ్యవస్థల మధ్య గల సారూప్యతను ఇది విలువ లేకుండా చేసి భారత కరెన్సీ వ్యవస్థను ప్రత్యేకమైన వర్గానికి చెందిన వ్యవస్థగా పేర్కొనేందుకు సరిపోతుందా అన్నది కీలకమైన ప్రశ్నగా మారుతుంది. మార్పిడి అవకాశానికి గల ప్రాముఖ్యతను మనం స్పష్టంగా అర్థం చేసుకోగలిగినప్పుడే ఈ ప్రశ్నకు అవుననో కాదనో సమాధానం చెప్పగలుగుతాం. మార్చుకోవడానికి వీలులేని ద్రవ్యం పట్ల వ్యతిరేకత ఎంత బలంగా ఉందీ అంటే ఎంత చిన్నదైనప్పటికీ ఏదో ఒక విధమైన మార్పిడికి వీలు కల్పించే వ్యవస్థతో ప్రజలు సంతృప్తి పడిపోతున్నారు. అయితే ఇటువంటి ధోరణిని అలవర్చుకోవడం అత్యంత కీలకమైన సమస్యతో ఆటలాడుకోవడమే అవుతుంది. మార్పిడికి వీలులేని కరెన్సీ నుంచి మార్పిడి కరెన్సీని వేరుచేసే కీలకమైన అంశం గురించి మనం ఒక స్పష్టమైన అవగాహనను కలిగి ఉండాలి. మార్పిడి కరెన్సీ అంటే అదంతట అదిగా మారకానికి లోనయ్యే కరెన్సీ అని, మార్పిడికి వీలు లేని కరెన్సీ అంటే నిర్వహణా కరెన్సీ అనని అదే ఆ రెండింటి మధ్య గల తేడాగా సర్వసాధారణంగా పరిగణిస్తున్నారు. ఇది పెద్ద పొరపాటు. దీనిని మానుకోవాలి. ఎందుకంటే, జారీ చేసే వ్యక్తి విచక్షణపై ఆధారపడి జారీ అయ్యేదే నిర్వహణా కరెన్సీ అని మనం అర్థం చెప్పుకుంటున్నాం. అలాగైతే మార్పిడికి వీలులేని కరెన్సీ మాదిరిగానే మార్పిడి కరెన్సీ కూడా నిర్వహణా కరెన్సీయే అవుతుంది. ఆ రెండింటి మధ్యగల ఒకే ఒక తేడా ఏమిటంటే మార్పిడి కరెన్సీ నిర్వహణ విషయంలో

* ఆండ్రీడస్, హిస్టరీ ఆఫ్ బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండు పే. 198

జారీకి సంబంధించిన విచక్షణ ద్వారా క్రమబద్ధీకరించబడుతుంది. మార్పిడికి వీలులేని కరెన్సీ విషయంలో విచక్షణ క్రమబద్ధీకరించబడినప్పటికీ జారీ అనేది విచక్షణ మేరకే ఉంటుంది. అందువల్ల మార్పిడికి వీలు లేని కరెన్సీ నుంచి మార్పిడి కరెన్సీని వేరు చేసి చూడటం అంత మంచిది కాదు.

కరెన్సీ జారీ విస్తరణ విచక్షణాత్మకమైనందువల్ల అటువంటి జారీలు చెలామణిలోంచి నాణాలను బయటకు నెట్టివేసే ప్రభావం కలిగి ఉన్నందువల్ల మార్పిడి కరెన్సీ సులభంగా మార్పిడికి వీలులేని కరెన్సీగా మారుతుంది. అందువల్ల, కరెన్సీని జారీచేసే హక్కును తెలివిగా వినియోగించుకోవడానికి, తెలివితక్కువగా వినియోగించడానికి మధ్యగల తేడాయే చివరకు మార్పిడి కరెన్సీకి మార్పిడికి వీలు లేని కరెన్సీకి గల తేడా అవుతుంది. మరో మాటలో చెప్పాలంటే కరెన్సీ జారీ అధికారంపై పట్టు గలిగినదే మార్పిడి కరెన్సీ. ఈ అంశాన్ని, దీనితోపాటుగా, నిర్వహణాలోపం కారణంగా మార్పిడికి వీలులేని కరెన్సీగా మారే లక్షణాన్ని మార్పిడి కరెన్సీ కలిగి ఉందన్న అంశాన్ని మనం గుర్తుంచుకోవాలి. ఈ అంశాన్ని గుర్తుంచుకోగలిగినప్పుడు వివేకవంతమైన కరెన్సీ నిర్వహణ అవివేకమైన కరెన్సీ నిర్వహణగా దిగజారకుండా, కరెన్సీ అధికంగా జారీ అవకుండా నిరోధించడంలో మార్పిడి కరెన్సీకి సంబంధించిన బాధ్యతలు ఎంత తీవ్రమైనవో ఊహించగలగడం మనకు సాధ్యమవుతుంది. మార్పిడి కరెన్సీని కలిగి ఉన్న దేశాలలో కరెన్సీకి సంబంధించిన వ్యవహారాలు అతి వివేకవంతంగా నిర్వహించబడి రజత స్వర్ణలోహాలు దేశంనుంచి బయటకు వెళ్ళిపోయినప్పుడు కాగితపు కరెన్సీ పెరగకుండా ఉండడమేగాకుండా వాస్తవంలో తగ్గింది. దీనికి కారణం మార్పిడికి సంబంధించిన విధులు "ప్రభావ వంతమైన సంపూర్ణ తక్షణ మార్పిడి"* కి సంబంధించినవి కావడమే.

"కరెన్సీ విషయంలో మార్పిడి అనేది మానవుడిలో మనఃసాక్షి లాంటిది. దీనికి అనేక స్థాయిలుంటాయి. ఒకోస్థాయిలో ఒకో విలువను కలిగిఉంటుంది. ఇది కఠినమైనది. స్వచ్ఛమైనది" అని ప్రొఫెసర్ సమ్నర్+ పేర్కొన్నందుకు మన మిప్పుడు మెచ్చుకోవచ్చు.

అందువల్ల, ఎటువంటి స్థాయిలో మార్పిడికి వీలు కల్పించారో మనకు తెలిసే వరకు మనకు మార్పిడికి వీలులేని కరెన్సీ ప్రభావాలనుంచి మనకు రక్షణ ఉంటుందని భావించడం తెలివి తక్కువతనమే అవుతుంది. భారతదేశంలో రూపాయి మార్పిడికి ఉన్న స్వభావమేమిటి? భారతదేశంలో ఉన్న రూపాయి మార్పిడి చట్టబద్ధం కాని, స్థానికంకాని నిలిపి వేయబడిన మార్పిడి.

---

* దీని పూర్తి అర్థాన్ని ఏ ఒక్కపదం తెలపలేదని ప్రొఫెసర్ నికల్సన్ అన్నారు. వార్ ఫైనాన్స్, రెండవ ముద్రణ, 1918, పే. 36

\+ ఎ హిస్టరీ ఆఫ్ అమెరికన్ కరెన్సీ, న్యూయార్క్, 1874, పే. 116.

అందువల్ల అది శక్తిహీనం చేయబడిన మార్పిడి. నిజం చెప్పాలంటే అది మార్పిడి కానే కాదు సరికదా అది మార్పిడిని తిరస్కరించే మారటోరియం. విదేశీ చెల్లింపులకై మార్పిడి కోసం రూపొందించిన నిబంధనకు ఆచరణలో గల అర్థం ఏమిటి? దానర్థం మారకపు రేటు పతనమయ్యే వరకూ మారటోరియం అమలులో ఉన్నట్లే లేదా రూపాయికి సంబంధించి మార్పిడికి అవకాశం లేనట్లే. మారకపు రేటు పతనమయ్యే వరకూ మారటోరియం అమలులో ఉండటమే కాదు, మారకపు రేటులో పతనం చోటు చేసుకున్న తరువాత కూడా మారటోరియాన్ని ఎత్తివేస్తారన్న గ్యారంటీ కూడా లేదు. అది ఎత్తివేయబడకపోవచ్చు కూడా. ఎందుకంటే అది మనఃసాక్షికి సంబంధించిన విషయమే కాని చట్టబద్ధమైన విషయం కాదు.* ఇటువంటి స్థాయి కలిగిన మార్పిడి బ్యాంక్ సస్పెన్షన్ కాలంలో బ్యాంకు నోట్ల మార్పిడికి వీలులేని దాని కంటే పూర్తిగా భిన్నమైనదా? ఆ పదం పట్ల వీరాభిమానం కలిగిన వారు అది కూడా మార్పిడే అని అనుకున్నట్లయితే అలాగే అనుకోమందాం.

అటువంటి మార్పిడికి, మార్పిడికి వీలులేని పరిపూర్ణస్థాయికి మధ్యగల తేడా అతి స్వల్పమైనది కావడంతో సూక్ష్మమైన, అత్యున్నత ఊహాశక్తి లేని వ్యక్తి ఆ రెండూ ఒక దానికొకటి పూర్తిగా భిన్నమైవిగా భావిస్తాడు; భారతదేశంలోనూ, భారతదేశం వెలుపల గల ధరల సమస్యను విశ్లేషించినప్పుడూ ఆ రెండూ భిన్నమైనవి కావు అని చెప్పడానికి మనకు మరొక సాక్ష్యాధారం కూడా లభిస్తుంది. అప్పుడు ఈ రెండింటి మధ్య మనకు కనిపించే పోలిక అన్ని రకాలుగా పరిపూర్ణమైనదిగా ఉంటుంది.

అయినప్పటికీ, మార్పిడి వీలు లేని కరెన్సీని సక్రమంగా నిర్వహించడం ద్వారా బంగారంపై ప్రీమియం చెల్లించాల్సిన అవసరం రాకుండా చేసుకుని మార్పిడికి వీలు లేని

---

* వైస్రాయ్ కౌన్సిల్ లోని ఆర్థిక సభ్యుడు 1908-09 వార్షిక ఆర్థిక ప్రకటనలో ఇలా పేర్కొన్నారు...." అపరిమితంగా (బంగారాన్ని) జారీ చేయాలన్న డిమాండ్‌కు మనం తలఒగ్గినట్లయితే మొత్తం అందుబాటులో ఉన్న బంగారం కొద్ది వారాలలోనే మాయమవుతుంది... ఈ కారణం వల్ల మా చట్టబద్ధమైన హక్కులకు మేం కట్టుబడి ఉండాలని నిర్ణయించుకున్నాం...మాకు వీలుంటే తప్ప రూపాయిలకు సావరిన్లను ఇవ్వాల్సిన అవసరం మాకు లేదు. ఒక రోజులో ఏ ఒక వ్యక్తికి 10,000కు మించి పెద్దమొత్తంలో బంగారాన్ని ఇవ్వవద్దని కరెన్సీ కార్యాలయాలను తదనుగుణంగా ఆదేశించడమైనది." 1907 మారకపు సంక్షోభ సమయంలో రూపాయి మార్పిడి పట్ల ప్రభుత్వ ధోరణిని వివరించడానికి ఈ పదాలను ఉపయోగించడం జరిగింది! మార్పిడి స్థాయి అనేది పాలనపరమైన విచక్షణపై ఆధారపడిన అంశం కావడంతో దానిని ఆచరణలో ఏ మేరకు అమలులోకి తెచ్చారనేది నిర్వచించడం కష్టం. ఆచరణలో రూపాయి పూర్తిగా మార్పిడికి వీలైనదే అనే అభిప్రాయాన్ని ప్రజలకు కలిగించే విధంగా అధికారులు మాటలు చెప్పారు. అదే నిజమైతే దానిని చెట్టబద్ధమైన మార్పిడి వల్ల అధికారులు ఊహించినంతగా ప్రభుత్వంపై అధిక బాధ్యత పడి ఉండేది కాదు. అయితే మార్పిడిని చట్టబద్ధం చేసినట్లయితే మారకపు సట్టా వ్యాపారులు దానిని తమకు అనుకూలంగా మార్చుకుంటారేమోనని ప్రభుత్వం భయపడినందు వల్లనే ప్రభుత్వం మార్పిడిని చట్టబద్ధం చేయలేదని చెప్పారు. సట్టా వ్యాపారుల దానిని తమకెందుకు అనుకూలంగా మార్చుకోకూడదు? వారి వద్ద కూడా రూపాయిలు ఉన్నాయి కదా? ప్రభుత్వం మార్పిడిని చట్టబద్ధం చేయకపోవడానికి కారణమేమిటంటే, పరిపూర్ణ స్థాయికి మించి కరెన్సీని అది జారీ చేసింది. దానివల్ల ఏ మాత్రం ఊహాపరమైన వ్యాపారం జరిగినా కరెన్సీ విలువ పడిపోయే పరిస్థితులలో ఉంది.

కరెన్సీకి, పరిపూర్ణ మార్పిడి కరెన్సీకి మధ్య పెద్ద తేడా లేకుండా చేయవచ్చునని సూక్ష్మమైన ఊహాశక్తి లేని వ్యక్తి పేర్కొవచ్చు. అయితే మార్పిడికి వీలులేని కరెన్సీని ఆ విధంగా సక్రమంగా నిర్వహించుకోవడం ఎంత వరకు సాధ్యం అనేది ఆచరణకు సంబంధించిన ప్రశ్న అవుతుంది. ధరల సమస్యకు సంబంధించినంతవరకు మార్పిడికి వీలు లేని కరెన్సీని మార్పిడి కరెన్సీతో సమంగా పరిగణించడానికి బంగారంపై ప్రీమియం లేకపోవడం ఒక్కటే సరిపోతుందా లేదా అనేది కూడా పరిస్థితులపై ఆధారపడి ఉంటుంది. ఈ ప్రశ్నలన్నిటినీ వాటికి తగిన సమయం వచ్చినప్పుడు ఆయా సందర్భాలలో పరిశీలిద్దాం*. ప్రస్తుతం మనం పరిశీలించాల్సిన అంశమేమిటంటే, మార్పిడికి వీలు లేని కరెన్సీలో ఉన్న అంతర్గత శక్తి సామర్థ్యాలేమిటి అనే దాని గురించే. భారత ద్రవ్య ప్రమాణపు నిజమైన స్వభావాన్ని స్వర్ణ మారకపు ప్రమాణం అన్న పేరు మరుగుపరచి ఉంచజాలదని ఇక్కడ పేర్కొంటే సరిపోతుంది. భారత ద్రవ్య ప్రమాణంలో బంగారం పరిమితులు లేని చట్టబద్ధ ద్రవ్యంగా ఉన్నప్పటికీ దానితో పాటుగా పరిమితులు లేని చట్టబద్ధ ద్రవ్య గుణాన్ని కలిగి ఉన్న మార్పిడికి వీలు లేని విశ్వాసపు కరెన్సీ మరొక రూపంలో అపరిమితంగా జారీ అవుతూనే ఉంటుంది. అదే ఈ ద్రవ్య ప్రమాణపు సారాంశం.

1898లో భారత ప్రభుత్వం రూపొందించిన వ్యవస్థకు, ఫౌలర్ కమిటీ ఆమోదించిన వ్యవస్థకు ప్రస్తుతం భారతదేశంలో అమలులో ఉన్న కరెన్సీ వ్యవస్థ వ్యతిరేకమైనదని చెప్పడానికి సునిశితమైన పరిశీలనాశక్తి ఉండాల్సిన అవసరం లేదు. ఇంగ్లాండ్‌లో బ్యాంక్ సస్పెన్షన్ చట్టం, బ్యాంక్ చార్టర్ చట్టం ఏ కారణంగా ఒక దానికొకటి వ్యతిరేకంగా ఉన్నాయో అదే కారణంగా ఇవి కూడా పరస్పర వ్యతిరేకంగా ఉన్నాయి. ఇంగ్లాండ్‌లో ఈ రెండు చట్టాల క్రింద కరెన్సీ మిశ్రమ కరెన్సీగా ఉంది. అంటే కొంత స్వర్ణ కరెన్సీ గాను కొంత కాగితపు కరెన్సీగాను ఉంది. ఈ రెండు చట్టాల మధ్యగల తేడా ఏమిటంటే బ్యాంక్ సస్పెన్షన్ చట్టం క్రింద స్వర్ణ కరెన్సీ జారీపై పరిమితి ఉంది, కాగితపు కరెన్సీ జారీపై పరిమితం లేదు. బ్యాంక్ చార్టర్ చట్టంలో ఈ క్రమం పూర్తిగా తిరగబడి ఉంది. కాగితపు కరెన్సీపై పరిమితి ఉంది, స్వర్ణ కరెన్సీ జారీపై పరిమితి లేదు. ఇందుకు విరుద్ధంగా ప్రస్తుతం అమలులో ఉన్న వ్యవస్థలో స్వర్ణ కరెన్సీ జారీపై పరిమితి ఉండగా రూపాయిల జారీపై పరిమితి లేదు.

భారత ప్రభుత్వం తొలుత రూపొందించిన పథకం కంటే ఇది మెరుగైనదా? ఆ పథకానికి ఉన్న ఒకే ఒక అభ్యంతరమేమిటంటే అది రూపాయిని మార్పిడికి వీలులేని

* రూపాయిల రూపేణా బంగారంపై ప్రీమియం పెరగడానికి గల కారణాల గురించి అధ్యాయం VI చూడండి. బంగారంతో పోల్చినప్పుడు రూపాయి విలువలో ప్రత్యేకమైన తరుగుదల లేకుండానే దాని సాధారణ విలువలో తరుగుదల ఉండటానికి గల కారణాల గురించి VIఎ అధ్యాయం చివరిభాగం, VII అధ్యాయం మొదటి భాగం చూడండి.

రూపాయిగా చేయడమే.* అయితే మార్పిడి అనేది అంత ఆవశ్యకమైన స్థితా, అయితే ఎప్పుడు? రూపాయి విలువ నిర్వహణకు మార్పిడి అనేది అవసరమైన అంశం అన్న ఆలోచనే అర్థరహితమైనది. అరటిపళ్ళ విలువ నిర్వహణకు అరటిపళ్ళు ఆపిల్ పండ్లలోకి మార్చుకునే వీలుండాలని ఎవరూ కోరుకోరు. అరటిపళ్ళకు ఉన్న డిమాండ్, అది పరిమితంగా సరఫరా కావడం అన్న కారణాలే అరటిపళ్ళ విలును నిర్వహిస్తాయి. ఈ నియమమే కరెన్సీకి కూడా వర్తిస్తుంది. ఈ నియమం కరెన్సీకి వర్తించదనుకోవడం అర్థరహితం. అయితే అరటిపళ్ళ విలువ నిర్వహణ కంటే కరెన్సీ విలువను స్థిరమైన స్థాయిలో నిర్వహించడం పట్ల మనం ఎక్కువ ఆసక్తిని చూపుతాం. ఎందుకంటే, కరెన్సీ అనేది విలువను కొలిచేందుకు ఒక సాధారణ ప్రమాణంగా ఉంటుంది. కరెన్సీ విలువ నిర్వహణకు, ఆ మాటకొస్తే ఏ వస్తువు విలువ నిర్వహణకైనా కావల్సిందల్లా దానిసరఫరాపై ప్రభావవంతమైన పరిమితి ఉండడమే. మార్పిడి అనేది కరెన్సీ విలువను ప్రత్యక్షంగా నిర్వహిస్తుందనుకోవడం బొత్తిగా అర్థరహితమైన అంశం. అయితే మార్పిడి అనేది కరెన్సీ విలువ నిర్వహణకు ఉపకరిస్తుంది. ఎందుకంటే, కరెన్సీ సరఫరాపై పరిమితి విధించగల ప్రభావాన్ని అది కలిగి ఉంది. అయితే ఈ లక్ష్యాన్ని సాధించేందుకు మార్పిడి ఒక్కటే మార్గం కాదు. కరెన్సీ సరఫరాపై సంపూర్ణ పరిమితి విధించగలిగే పథకం ఇంతకంటే శక్తివంతంగా ఈ లక్ష్యాన్ని సాధించగలుగుతుంది. రూపాయిల ముద్రణకు వీలులేకుండా టంకశాలలను పూర్తిగా మూసివేసి ఉన్నట్లయితే కరెన్సీ జారీపై సంపూర్ణమైన పరిమితి ఉండి ఉండేది. అప్పుడు మార్పిడికి వీలులేని ఆ రూపాయి మార్పిడి కరెన్సీ సాధించగలిగే ప్రయోజనాలన్నిటినీ సాధించి ఉండేది. అంతకంటే ముఖ్యమైన విషయమేమిటంటే, నేడు భారతదేశంలో ఉన్నటువంటి కృత్రిమమైన మార్పిడి కరెన్సీ కంటే మార్పిడికి వీలులేని ఈ కరెన్సీయే ఖచ్చితంగా మెరుగైనదిగా ఉండేది.* సరఫరాపై సంపూర్ణమైన పరిమితి ఉండటం వల్ల రూపాయి విలువ పడిపోయే ప్రమాదం కూడా ఉండేది కాదు. ప్రమాదం అంటూ ఏదైనా ఉంటే అది రూపాయి విలువ నిరంతరంగా పెరిగే ప్రమాదమే. అయితే, బంగారాన్ని చట్టబద్ధ ద్రవ్యంగా చేయడం ద్వారా ఈ ప్రమాదాన్ని సమర్థవంతంగా నివారించవచ్చు. కరెన్సీపై సంపూర్ణ పరిమితి విధించడం వల్ల కలిగే రెండవ ఫలితం ఏమిటంటే, ఏ పరిమాణంలో కరెన్సీని జారీ చేయాలి అన్న అంశానికి సంబంధించిన సమస్యలన్నీ శాశ్వతంగా పరిష్కరించబడటంతో, కరెన్సీకి నిర్వహణా సమస్య అన్నదే లేకుండా పోతుంది.

అందువల్ల, జారీపై నిర్ణీత పరిమితి కలిగిన మార్పిడికి వీలులేని కరెన్సీతో పాటుగా బంగారాన్ని అనుబంధ ద్రవ్యంగా పెట్టుకున్న తొలి పథకాన్ని స్వర్ణ మారకపు ప్రమాణం

+ ఈ అంశంపైనే లిండ్సే, ప్రాబిన్ లిరువురూ కూడా భారత ప్రభుత్వ పథకంపై విమర్శలు గుప్పించారు. తమ పథకాలు ఏదో ఒక రకమైన మార్పిడికి వీలు కల్పించాయని అందువల్ల తమ పథకాలే మెరుగైనవని వాదించారు.

* మారకపు ప్రమాణంతో కుంటి నడకల ప్రమాణాన్ని పోల్చిటప్పుడు ప్రొఫెసర్ ఫిషర్ ఈ అంశాలను పూర్తిగా మరిచినట్లు కనపడుతోంది. ఆయన రాసిన పర్చేజింగ్ పవర్, 1911 పే.పే. 131-32 చూడండి.

చెడగొట్టిందని పేర్కొవచ్చు. ధరలస్థాయి నియంత్రణ దృష్ట్యా కూడా స్వర్ణమారకపు ప్రమాణం తొలి పథకాని కంటే మెరుగైనదని చెప్పేందుకు లేదు. తొలి పథకాన్ని ఇలా వక్రీకరించడం విచారించదగ్గ విషయం కాదని చెప్పుకునే వీలు ఎలాగూ ఉందనుకోండి. బంగారం ప్రామాణిక విలువగా ఉందా లేక విశ్వాసపు ధనం ప్రామాణిక విలుగా ఉందా అనేది అంత ముఖ్యమైన విషయం కాదు. ఎందుకంటే ఈ రెండూ కూడా స్థిరమైన ప్రామాణిక విలువను కల్పించలేవు. కాగితపు ప్రమాణం ఎంత అస్థిరమైందో స్వర్ణ ప్రమాణం కూడా అంత అస్థిరమైనదని రుజువైంది. ఎందుకంటే ఈ రెండూ కూడా సంకోచ, వ్యాకోచాలు చెందగలిగినవే. నిస్సందేహంగా ఇదంతా వాస్తవమే. అయినప్పటికీ, నిరవధికంగా సంకోచించే ప్రమాదం ఏ ద్రవ్య వ్యవస్థలోనూ లేదనే* విషయాన్ని మనం గుర్తుంచుకోవాలి. నిరవధికంగా విస్తరణ చెందేందుకు అవకాశం ఉంది. ఈ ప్రమాదం నుంచే రక్షణ కల్పించుకోవాలి. అయితే నిరవధికంగా విస్తరణ చెందేందుకు గల అవకాశాలు అనేవి ధన స్వభావాన్ని బట్టి మారుతుంటాయి. ప్రామాణిక లోహధనమే ప్రామాణిక విలువైనప్పుడు విస్తరణ అనేది మరీ ఎక్కువగా ఉండకపోవచ్చు. ఎందుకంటే, ఉత్పత్తి వ్యయమే తగిన పరిమితిని విధించిగల అంశంగా పనిచేస్తుంది. మార్పిడి కాగితపు ధనం ప్రామాణిక విలువగా ఉన్నప్పుడు రిజర్వ్ చట్టం లాంటి నిబంధనలు దాని విస్తరణను అదుపు చేయగల అంశంగా వ్యవహరిస్తాయి. కాని తన ఉత్పత్తి వ్యయం కంటే అధిక విలువను కలిగి ఉన్న మార్పిడికి వీలులేని ధనం ప్రామాణిక విలువగా ఉన్నప్పుడు నిరవధిక విస్తరణా ప్రమాదాన్ని కరెన్సీ ఎదుర్కొవల్సి వస్తుంది. విలువ తరుగుదల లేదా ధరల పెరుగుదలకు ఉన్న మరో పేరే ఇది. అందువల్ల బ్యాంక్ రిస్ట్రిక్షన్ చట్టం కంటే బ్యాంక్ చార్టర్ చట్టం మెరుగైంది కాదని అనలేం. నిజంగా, ఇది గొప్ప మెరుగుదల సాధించిన చట్టమే. ఎందుకంటే, విస్తరణకు ఎక్కువగా లోనయ్యే కరెన్సీ స్థానంలో విస్తరణకు తక్కువగా లోనయ్యే కరెన్సీని ఇది ప్రవేశపెట్టింది. ఇప్పుడు రూపాయి విలువ లేని నాణెం,+ మార్పిడికి వీలు లేనిది. పరిమితులు లేని చట్టబద్ధ

---

* చూడండి. హాట్రీ ఆర్.జి. - ఇంతకు ముందే ఉటంకించబడింది - అధ్యాయం I

+ భారత కరెన్సీపై రచనలు చేసిన కొంతమంది రచయితలు ఈ వాస్తవాన్ని అంగీకరించడానికి ఎందుకు ఇష్టపడరో అర్థం చేసుకోవడం కష్టం. ఇండియన్ ఎకనమిక్ అసోసియేషన్ వార్షిక సమావేశంలో మదన్ పత్రంపై జరిగిన చర్చ చూడండి. [ఇండియన్ జర్నల్ ఆఫ్ ఎకనామిక్, సంపుటి III, భాగం 4, సీరియల్ నెం. 12, పే. 560] రూపాయి విలువను అదే విధంగా కొనసాగించి విలువగల నాణెంగా ఉంచిన లేదా దాని నాణ్యత అలాగే ఉంచి బరువును తగ్గించినా రూపాయి విలువ ఇంతగా తగ్గి ఉండేది కాదు. రూపాయి విలువ లేని నాణెం అయి ఉండేది కాదు. అయితే హారిస్ తన "ఎస్సేస్ అపాన్ మనీ అండ్ కాయిన్స్" (పార్ట్ II, అధ్యాయం I, పేరా 8)లో పేర్కొన్నట్లుగా టంకశాల వద్ద లేదా నాణాలలో ఎటువంటి మార్పు చేయకుండా నాణాల విలువలో మార్పు చేయడం కూడా అంటే తొమ్మిది పెన్నీలలో ఉండే వెండిని కలిగిఉన్న తొమ్మిది పెన్నీల నాణాన్ని షిల్లింగ్‌గా పిలవడం కూడా ఒక విధంగా విలువను తగ్గించే పద్ధతే. ఇది రూపాయి విలువ తగ్గింపు కంటే భిన్నమైంది కాదు. ఇది కూడా మిగిలిన రెండు విలువ తగ్గింపు పద్ధతుల లాంటిదే. కాబట్టి ఈ దృష్ట్యా రూపాయి విలువ లేని నాణెం అనే నిర్ణయానికి రాకుండా ఉండగలగడం కష్టం

ద్రవ్యం. అందువల్ల అది నిరవధికంగా విస్తరణ చెందే శక్తిని అంతర్గతంగా కలిగి ఉండే ధన వర్గానికి చెందుతుంది. అంటే అది విలువ తరుగుదల, ధరల పెరుగుదల ధన వర్గానికి చెందినది. నిస్సందేహంగా దీనికంటే మొదట రూపొందించిన పథకమే మెరుగైన రక్షణ కల్పించే పథకం అవుతుంది. అంటే, 1844 బ్యాంక్ చార్టర్ చట్టం ద్వారా నియంత్రించబడే ఇంగ్లాండ్ వ్యవస్థతో సారూప్యత కలిగిన వ్యవస్థగా భారత కరెన్సీ వ్యవస్థను రూపొందించేందుకు గాను రూపాయిల జారీపై పరిమితి విధించే మొదటి పథకమే దీనికంటే మెరుగైన పథకం.

పైన పేర్కొన్న తర్కక్రమంలో ఏదైన శక్తి ఉండి ఉన్నట్లయితే, మారకపు ప్రమాణానికి సంబంధించి చాంబర్లిన్ కమిషన్ వ్యక్తం చేసిన అభిప్రాయంతో అంగీకరించడం అంత సులభం కాదు. నిజానికి, కమిషన్ చెప్పినదంతా విన్న తరువాత వ్యవస్థ కుప్పకూలిపోవడానికి దారితీసే బలహీనత ఏదో ఎక్కడో ఉన్నట్లు అనిపిస్తుంది. అందువల్ల, ఆ ప్రమాణపు పునాదులను కొత్త దృక్కోణం నుంచి పరిశీలించడం తప్పనిసరి అవుతుంది.

□ □

# అధ్యాయం VI
# మారకపు ప్రమాణ స్థిరత్వం

వెండి నాణాల ఉచిత ముద్రణను నిలిపివేస్తూ భారత టంకశాలలను మూసివేసిన సమయంలో దేశంలో రెండు పక్షాలున్నాయి. ఒక పక్షం మూసివేతకు అనుకూలంగాను, రెండవ పక్షం మూసివేతకు వ్యతిరేకంగాను ఉంది. రూపాయి పతనంతో ఇబ్బందికర పరిస్థితుల్లో ఉన్న ఆసాటి ప్రభుత్వం, తన స్వర్ణ చెల్లింపుల భారం నుంచి ఉపశమనాన్ని పొందే ఉద్దేశంతో టంకశాలలను మూసివేసి రూపాయి విలువను పెంచాలనే తొందరలో ఉంది. మరో పక్క, రూపాయి మారకపు విలువ పెరిగినట్లయితే అది భారత వాణిజ్యం, పరిశ్రమలకు దెబ్బకాగలదనే వాదన ముందుకు వచ్చింది. దేశ ఉత్పత్తి ప్రయోజనాల తరపున ఈ వాదన చేయబడింది. ఆ వాదన ఇలా ఉంది: 1873-1893 కాలంలో భారత ప్రారిశ్రామిక రంగం విపరీతమైన వేగంతో అభివృద్ధి చెందిందీ అంటే దానికి ఒక కారణం మారకపు విలువ పతనమవ్వడం ద్వారా భారత ఎగుమతి వాణిజ్యానికి లభించిన ప్రోత్సాహమే. టంకశాలల మూసివేత ద్వారా రూపాయి విలువ పతనాన్ని నిరోధించినట్లయితే అది భారత వాణిజ్యాన్ని రెండు రకాలుగా దెబ్బతీస్తుందని భయపడటం జరిగింది. అది భారతదేశానికి వ్యతిరేకంగా రజత వినియోగ దేశాలకు ప్రోత్సాహం కాగలదని, అదే సమయంలో స్వర్ణ వినియోగ దేశాలకు వ్యతిరేకంగా పతనమవుతున్న మారకపు విలువ ద్వారా భారతదేశం పొందుతున్న ప్రోత్సాహాన్ని అది హరించివేస్తుందని భయపడటం జరిగింది. ఈ భయాలను సిద్ధాంతం గతంలోనే పరిహసించి కొట్టిపారేసింది. తదుపరి చరిత్ర కూడా సిద్ధాంతం తీర్పే సరైనదని ధృవపరిచింది. రూపాయి విలువ పతనాన్ని నిరోధించినప్పటికీ ఇంగ్లాండ్ వంటి స్వర్ణ ప్రమాణ దేశంతో కాని, చైనా వంటి రజత ప్రమాణ దేశంతో కాని, భారత వాణిజ్యం ఏ విధంగానూ దెబ్బతినలేదు. ఈ సిద్ధాంతానికి మద్దతుగా కావల్సినంత సాక్ష్యాన్ని ఈ క్రింది అంకెలు సమకూరుస్తున్నాయి (పట్టికలు XXV, XXVI చూడండి)

టంకశాలలను మూసివేసిన తరువాత రూపాయి విలువ పతనమవ్వడం నిరోధింపబడి అది భారత ఆర్థిక వ్యవస్థపై ఉన్న భారాన్ని తొలగించగలదని ఊహించడం జరిగింది. కాని, టంకశాలలను మూసివేసిన నాటి నుంచి పన్నులలో ముఖ్యమైన తగ్గింపులు ఇచ్చినప్పటికీ, సామాజిక ప్రయోజన వ్యయాన్ని భారీగా తగ్గించినప్పటికీ భారత వార్షిక బడ్జెట్లు కొంత లోటును చూపుతూనే ఉన్నాయి. (పట్టిక XXVII చూడండి)

ఈ వాస్తవాలను కరెన్సీ వ్యవస్థ పటిష్టతకు తిరుగులేని సాక్ష్యాలుగా అన్వయించి చూపే ధోరణి కొంతమంది రచయితలలో ఇప్పుడు ఉంది. దేశ వాణిజ్యం దెబ్బతినకపోతే,*

* కీన్స్ పే. 3 ఇంతకు మునుపే ఉటంకించబడింది.

## పట్టిక - XXV

## బ్రిటన్‌లో వర్తకవ్యాపారాన్ని సూచించే పట్టిక (నాణె ముద్రణాలయాల మూసివేతకు ముందూ ఆ తర్వాతా)

| సాంవత్సరిక సగటు | బ్రిటనుకు ఎగుమతులు | | | బ్రిటను నుండి దిగుమతులు | | |
|---|---|---|---|---|---|---|
| | మర్కండైజ్ | బులియన్లు నాణాలు | మొత్తం | మర్కండైజ్ | బులియన్లు నాణాలు | మొత్తం |
| | £ | £ | £ | £ | £ | £ |
| I 1889 - 93 | 31,569,891 | 1,180,646 | 32,750,537 | 31,837,482 | 7,694,149 | 39,531,631 |
| II 1894 - 98 | 26,329,764 | 2,215,049 | 24,544,813 | 28,963,180 | 6,750,736 | 35,713,916 |
| III 1899 - 1903 | 28,709,819 | 2,089,656 | 30,799,475 | 33,498,480 | 7,301,172 | 40,799,652 |
| IV 1903 - 8 | 36,784,628 | 2,232,857 | 39,017,485 | 47,294,311 | 9,586,706 | 6,881,017 |
| పెరుగుదల శాతం (+) లేక తరుగుదల (-) | | | | | | |
| మొదటికాలంతో రెండోకాలం పోలిక | - 16.598 | + 87.613 | - 25,055 | - 9.028 | - 12.261 | - 9.657 |
| రెండోకాలంతో మూడవకాలం పోలిక | + 9.039 | - 5.661 | + 25.483 | + 15.659 | + 8.154 | + 14.240 |
| మూడవకాలంతో నాల్గవ కాలంపోలిక | + 28.126 | + 6.853 | + 26.682 | + 41.183 | + 31.304 | + 39.415 |
| మొదటికాలంలో నాల్గవ కాలంపోలిక | + 16.518 | + 89.122 | + 19.135 | + 48.549 | + 24.597 | + 43.887 |

## పట్టిక - XXVI
## చైనాతో భారతదేశ వర్తక వాణిజ్యాలు

| పాంవత్సరిక సగటు | చైనాకు ఎగుమతులు | | | చైనా నుండి దిగుమతులు | | |
|---|---|---|---|---|---|---|
| | మర్కండైజ్ | ధనం | మొత్తం | మర్కండైజ్ | ధనం | మొత్తం |
| | £ | £ | £ | £ | £ | £ |
| I 1889-93 | 9,454,014 | 20,223 | 9,474,238 | 1,666,840 | 1,992,914 | 3,659,754 |
| II 1893-98 | 8,509,284 | 112,105 | 8,621,389 | 1,713,529 | 503,357 | 2,216,886 |
| III 1898-1903 | 9,679,830 | 183,647 | 9,863,477 | 1,309,975 | 798,053 | 2,108,028 |
| IV 1903-8 | 12,461,535 | 160,879 | 12,622,414 | 1,248,822 | 919,402 | 2,168,224 |
| పెరుగుదల శాతం (+) లేక తరుగుదల (-) | | | | | | |
| మొదటికాలంతో రెండోకాలం పోలిక | - 9.993 | + 454.333 | - 9.002 | + 2.801 | - 74.743 | - 39.425 |
| రెండోకాలంతో మూడవకాలం పోలిక | + 13.756 | + 63.817 | + 14.407 | - 23.551 | + 58.546 | - 4.910 |
| మూడవ కాలంతో నాల్గవ కాలపోలిక | + 28.737 | - 12.398 | + 27.971 | - 4.668 | + 15.206 | + 2.856 |
| మొదటికాలంతో నాల్గవ కాలంపోలిక | + 31.812 | + 695.508 | + 33.229 | - 25.078 | - 53.866 | - 40.755 |

## పట్టిక XXVII
## ప్రభుత్వ ఆర్థిక స్థితి

| సంవత్సరాలు | మిగులు + తగులు - | సంవత్సరాలు | మిగులు + తగులు - | సంవత్సరాలు | మిగులు + తగులు - | సంవత్సరాలు | మిగులు + తగులు - | సంవత్సరాలు | మిగులు + తగులు - |
|---|---|---|---|---|---|---|---|---|---|
| | రూ. | | £ | | £ | | £ | | £ |
| 1893 - 94 | - 1,546,998 | 1898-9 | + 2,640,873 | 1903-4 | + 2,996,400 | 1908-9 | - 3,737,710 | 1913-14 | + 2,312,423 |
| 1894 - 95 | + 693,110 | 1899-1900 | + 2,774,623 | 1904-5 | + 3,456,066 | 1909-10 | + 606,641 | 1914-15 | - 1,785,270 |
| 1895 - 96 | + 1,533,998 | 1900-1 | + 1,670,204 | 1905-6 | + 2,091,854 | 1910-11 | + 3,936,287 | 1915-16 | - 1,188,661 |
| 1896 - 97 | - 1,705,022 | 1901-2 | + 4,950,243 | 1906-7 | + 1,589,340 | 1911-12 | + 3,940,334 | 1916-17 | + 7,478,170 |
| 1897 - 98 | - 5,359,211 | 1902-3 | + 3,069,549 | 1907-8 | + 300,615 | 1912-13 | + 3,107,634 | - | - |

దేశ ఆర్థిక పరిస్థితి మెరుగుపడితే,+ దానర్థం అటువంటి ఫలితాల నందించిన కరెన్సీ మంచి కరెన్సీయేనని వాదించబడింది. ఎంత నిజమనిపించేలా ఉన్నా, కరెన్సీ వ్యవస్థ పటిష్టత గురించి ఏర్పరచుకునే ఇటువంటి సులువైన అభిప్రాయాలలో విశ్వసనీయత కాని తార్కికతకాని ఉండదని కరెన్సీ గురించి అధ్యయనం చేసే వారిని హెచ్చరించాల్సిన అవసరం లేదు.

వాణిజ్యం అనేది ఉత్తమ ధనంపై ఆధారపడి ఉంటుందనడంలో సందేహం లేదు. అయితే వాణిజ్యంలో పెరుగుదల ఉత్తమ ధనానికి సాక్ష్యం కాబోదు. విలువలేని నాణాలు ఉన్న కాలాలు ఒకప్పుడు సర్వ సాధారణమైనాయి. దాని ఫలితంగా సామాజిక దురవస్థలు, బాధలు భరించలేని స్థాయికి చేరిన రోజులు కూడా ఉన్నాయి. అటువంటి సమయంలో కూడా వాణిజ్యపరంగా బాగా అభివృద్ధి చెందడం దేశాలకు సాధ్యమైంది. పదిహేడవ శతాబ్దం కాలం నాటి ఇంగ్లాండ్ విలువ లేని నాణాలతో బాధపడుతూ తన నాణాలను నిరంతరంగా మార్చుకుంటూ వచ్చింది. దీనితోపాటుగా సుదీర్ఘమైన అంతర్యుద్ధాన్ని, గందరగోళాన్ని అది చవిచూసింది. అధమ ద్రవ్య దుష్పరిణామాలకు ప్రత్యక్ష పాక్షికంగా ఉన్న ఆనాటి రాజనీతిజ్ఞుడు లివర్‌పూల్ ఈ విధంగా పేర్కొన్నాడు:-

"ఏమైనప్పటికీ, మన నాణాలు పెద్ద గందరగోళ స్థితిలో ఉన్న ఈ మొత్తం కాలంలో ఇంగ్లాండ్ వాణిజ్యం క్రమంగా మెరుగుపడింది. వాణిజ్య మిగులు ఎల్లప్పుడూ దేశానికి అనుకూలంగానే ఉంటూ వచ్చింది."#

ద్రవ్యం అధ్వాన్నంగా ఉన్నప్పుడు కూడా వాణిజ్యం పెరగవచ్చుననడానికి మద్దతుగా భారత అనుభవాన్నే ఉదాహరణగా చూపవచ్చు. 1873-1893 మధ్య కాలంలో భారత వాణిజ్యం పెరిగినంతగా మరే కాలంలోనూ పెరగలేదు. మరి ఆ కాలంలో భారత కరెన్సీ ఉత్తమ కరెన్సీగా ఉందా? లేదు - ఆ కాలంలో అధ్వాన్నమైన కరెన్సీగా ఉంది. కాబట్టి వాణిజ్యం బాగా ఉందనిచెప్పుకునే అవకాశం కూడా ఉంది. 1873-1893 మధ్యకాలంలో భారత వాణిజ్యం అభివృద్ధి చెందిందీ అంటే దానికి కారణం దానికి ప్రోత్సాహం లభించడమే. అయితే ఈ ప్రోత్సాహం భారత కార్మికునికి జరిమానా లాంటిది. ఈ ప్రోత్సాహం వల్ల ధరలు పెరిగినంత వేగంగా వారి జీతాలు పెరగలేదు. అందువల్ల ఆ కాలంలో భారతదేశపు సంపద అంతా ఉత్పత్తి ద్వారా లభించింది కాదు, అది ద్రవ్యోల్బణం వల్ల వచ్చిన విలువ తరుగుదల ఫలితంగా సృష్టించబడింది.

అదే విధంగా, స్వర్ణచెల్లింపుల భారాన్ని తగ్గించి, పన్ను చెల్లింపుదారులైన భారతీయులకు ఉపశమనం కలుగచేస్తోంది కాబట్టి నూతన కరెన్సీ వ్యవస్థ ఉత్తమమైనదే అయి ఉంటుందనీ

+ బార్టల్ డి. డిస్టాండర్డ్ ఆఫ్ వాల్యూ. పే. 234.

# ఎ ట్రీటిస్ ఆన్ ది కాయిన్స్ అండ్ రియల్మ్ (పునర్ముద్రణ 1880) పే. 135.

ఎటువంటి మినహాయింపులు లేకుండా అనుకోవడానికి వీలు లేదు. అటువంటి అభిప్రాయాన్ని కలిగి ఉండటం, మారకపు విలువ పడిపోతున్న కాలంలో భారత స్వర్ణ చెల్లింపుల భారానికి గల సరైన కారణం పట్ల దురవగాహనకు దారితీస్తుంది. స్వర్ణ చెల్లింపుల భారం పెరగడానికి వెండికున్న స్వర్ణ విలువ పడిపోవడమే కారణమనే అభిప్రాయం ఉంది. ఈ అభిప్రాయం వల్ల, భారతదేశం కనుక స్వర్ణ ప్రమాణ దేశమై ఉన్నట్లయితే ఆ అధికభారం నుంచి అది తప్పించుకుని ఉండిఉండేదనే భావన కూడా కలిగింది. ఇది తప్పుడు అభిప్రాయం. దీనికి ఎటువంటి నిదర్శన, ప్రదర్శన అవసరం లేదు.* స్వర్ణ చెల్లింపుల విలువ పెరగడంతో భారతదేశం మరో అదనపు భారాన్ని కూడా మోయాల్సివస్తుందనేది త్రోసిపుచ్చలేని విషయం. అయితే తగినంతగా అర్థం చేసుకోని విషయమేమిటంటే, రుణగ్రహీతలు స్వర్ణ ప్రమాణాన్ని అనుసరిస్తున్నారా లేక రజత ప్రమాణాన్ని అనుసరిస్తున్నారా అన్న దానితో నిమిత్తం లేకుండా స్వర్ణ రుణ గ్రహీతలందరి పైనా ఈ భారం పడుతుంది. ఈ విషయంలో, ఆస్ట్రేలియా వంటి స్వర్ణ ప్రమాణాన్ని అనుసరించే దేశ పరిస్థితి భారతదేశం లాంటి రజత ప్రమాణాన్ని అనుసరించే దేశ పరిస్థితికి భిన్నంగా లేదు.

స్వర్ణ రుణ గ్రహీతలుగా ఈ రెండు దేశాలు ఒకే విధంగా ఒకే కారణం వల్ల, అంటే వాటి రుణం కొలవబడిన ప్రమాణపు విలువలో వచ్చిన పెరుగుదల వల్ల అవి దెబ్బతిన్నాయి. వీటిలో ఒక దేశం తన రుణాన్ని బంగారంలో చెల్లించగా, మరొకదేశం తన రుణాన్ని వెండిలో చెల్లించింది. అది వాటి స్థితిలో ఎటువంటి మార్పును తీసుకురాలేదు. కాకపోతే భారతదేశం తన రుణ చెల్లింపుకు వెండిని ఉపయోగించడమన్నది అది ఎంత భారాన్ని మోస్తోందో తెలుసుకునేందుకు వీలు కలిగింది. దీనివల్ల వెండి విలువ ఎంత పతనమైందో కొలవడానికి వీలైంది. అంతే కాని అది భారతదేశపు స్వర్ణ చెల్లింపులకు కారణం కాలేదు. రూపాయి విలువ పతనం నిరోధించబడటాన్ని పన్ను చెల్లింపుదారుడి ఉపశమనానికి ప్రాథమిక సాక్ష్యంగా పరిగణించకూడదు. అంచేత అది కరెన్సీ వ్యవస్థ పటిష్టతకు సాక్ష్యాధారం కూడా కాదు.

మారకపు ప్రమాణం క్రింద వాణిజ్యం పెరగడం, ప్రభుత్వ ఆర్థిక స్థితి మెరుగుపడటం పట్ల చాంబర్లిన్ కమిషన్ అనుకూలంగా స్పందించినా, ఇటువంటి వాదనల నాధారం చేసుకుని మారకపు ప్రమాణం కోసం అది వాదించలేదు. బంగారంతో సరిసమానంగా రూపాయి మారకపు విలువ రేటును ఒక నిర్ణిత స్థాయిలో నిర్వహించగలిగే సామర్థ్యాన్ని కరెన్సీ వ్యవస్థ కలిగి ఉంటుందన్న అంశంపైనే అది ప్రధానంగా ఆధారపడింది.+ ఇందుకు సంబంధించిన వివరణకు అవసరమైన గణాంక వివరాలను (XXVIII) పట్టిక అందిస్తుంది.

* గోల్డ్ అండ్ సిల్వర్ కమిషన్ ముందు ప్రొఫెసర్ మార్షల్ ఇచ్చిన సాక్ష్యం,1886, ప్రశ్న 10, 140-50.

+ నివేదిక పే.పే. 18, 20

## పట్టిక XXVIII
## రూపాయి స్వర్ణ విలువ

| లండనులోని విదేశీమారకపు నియతులు ప్రకారం రూపాయికి = 1ష. 4పె. సరిమానం | | | | | సంవత్సరాలు | బంగారు నియతుల్లో | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | | | | సావరిన్ రూపాయి ధర రూ. 15 = 1 సావరిన్‌కు సమానం | | | బంగారు రూపాయి ధర తులం రు. 23-14-4 కు సమానం | | |
| సంవత్సరాలు | అధికం | | నిమ్నం | | | అధికం | | నిమ్నం | అధికం | | నిమ్నం |
| | ష | పె | ష | పె | | రు. అ. పై | | రు. అ. పై | రు. అ. పై | | రు. అ. పై |
| 1892-93 | 1 | 3.969 | 1 | 2.625 | 1893 | 16 10 6 | | 15 6 0 | 26 11 0 | | 24 14 0 |
| 1893-94 | 1 | 4.031 | 1 | 1.500 | 1894 | 19 0 0 | | 16 1 0 | 32 4 0 | | 25 9 0 |
| 1894-95 | 1 | 1.906 | 1 | 0.000 | 1895 | 19 5 0 | | 18 2 6 | 30 8 0 | | 27 6 0 |
| 1895-96 | 1 | 2.875 | 1 | 1.000 | 1896 | 17 7 0 | | 16 1 0 | 27 13 6 | | 27 2 |
| 1896-97 | 1 | 3.842 | 1 | 1.781 | 1897 | 16 10 0 | | 15 3 0 | 26 12 6 | | 25 4 0 |
| 1897-98 | 1 | 4.125 | 1 | 2.250 | 1898 | 15 7 0 | | 15 1 0 | 24 10 0 | | 24 0 0 |
| 1898-99 | 1 | 4.156 | 1 | 3.094 | 1899 | 15 4 0 | | 15 0 0 | 24 2 0 | | 23 4 0 |
| 1899-1900 | 1 | 4.375 | 1 | 3.875 | 1900 | 15 1 3 | | 15 0 0 | 24 2 0 | | 23 15 6 |
| 1900-1901 | 1 | 4.156 | 1 | 3.875 | 1901 | 15 0 0 | | 15 0 0 | 24 2 0 | | 24 0 |
| 1901-1902 | 1 | 4.125 | 1 | 3.875 | 1902 | 15 4 6 | | 15 2 6 | 24 2 6 | | 24 0 0 |
| 1902-1903 | 1 | 4.156 | 1 | 3.875 | 1903 | 15 3 0 | | 15 1 6 | 24 3 0 | | 24 0 0 |
| 1903-1904 | 1 | 4.156 | 1 | 3.875 | 1904 | 15 5 0 | | 15 1 3 | 24 2 0 | | 24 0 3 |
| 1904-1905 | 1 | 4.156 | 1 | 3.970 | 1905 | 15 4 0 | | 15 1 6 | 24 2 0 | | 24 0 0 |
| 1905-1906 | 1 | 4.156 | 1 | 3.937 | 1906 | 15 1 0 | | 15 2 0 | 24 4 6 | | 24 0 0 |
| 1906-1907 | 1 | 4.187 | 1 | 3.937 | 1907 | 15 4 0 | | 15 0 0 | 24 4 0 | | 23 15 6 |
| 1907-1908 | 1 | 4.187 | 1 | 3.875 | 1908 | 15 1 0 | | 15 0 0 | 24 10 0 | | 24 2 0 |
| 1908-1909 | 1 | 4 | 1 | 3.875 | 1909 | ప్రీమియం 12 3% మధ్య | | | 24 3 6 | | 23 15 0 |
| 1909-1910 | 1 | 4.156 | 1 | 3.875 | 1910 | 15 5 0 | | 15 0 0 | 24 4 0 | | 23 15 0 |
| 1910-1911 | 1 | 4.156 | 1 | 3.875 | 1911 | 15 0 0 | | 15 0 0 | 24 0 6 | | 23 14 0 |
| 1911-1912 | 1 | 4.156 | 1 | 3.937 | 1912 | 15 0 0 | | 15 0 0 | 24 0 0 | | 23 14 0 |
| 1912-1913 | 1 | 4.156 | 1 | 3.970 | 1913 | 15 0 0 | | 15 0 0 | 24 0 3 | | - |
| 1913-1914 | 1 | 4.156 | 1 | 3.937 | 1914 | 15 14 0 | | 15 2 0 | 26 10 0 | | 23 15 6 |
| 1914-1915 | 1 | 4.094 | 1 | 3.937 | 1915 | 15 13 6 | | 15 5 0 | 25 14 0 | | 24 8 0 |

కమిషన్ రూపొందించిన ప్రమాణం సరైనదేనని ప్రస్తుతానికి అనుకున్నా. పైన పేర్కొన్న వివరాలను బట్టి రూపాయి తన స్వర్ణ విలువను నిలబెట్టుకోగలిగిందని చెప్పగలమా? కమిషన్ సంకుచిత దృక్పథంలోంచి కూడా, వ్యవస్థ తిరుగులేని విజయం సాధించిందని చెప్పడం దురుసుతనం కాకపోయినా అది అతి విశ్వాసం అవుతుంది.

1893 జూన్ - 1917 జనవరి మధ్య కాలంలో, ఒక రూపాయి 7.53344 గ్రాముల మేలిమి బంగారానికి సమానంగా బంగారంలో రూపాయి రేటు నిర్ణయించబడింది. ఈ రేటు వద్ద ఒక సావరిన్ 15 రూపాయిలకు సమానం కావాలి. 100 గీటు ప్రమాణం కలిగిన బంగారం నాణాల ముద్రణ ధర తులం బంగారానికి (అంటే 180 (గ్రాముల) 23-14-4 రూపాయిలుగా ఉండాలి. లండన్‌లో రూపాయి మారకపు రేటు 1 షిల్లింగ్ 4 పెన్నీలుగా ఉండాలి. బంగారం దిగుమతి రేటు 1 షిల్లింగ్ 4.125 పెన్నీలు, ఎగుమతి రేటు 1 షిల్లింగ్ 3.906 పెన్నీలుగా ఉండాలి.

బంగారంలో రూపాయి విలువను పరిగణనలోకి తీసుకుని రూపాయి స్థిరత్వానికి సంబంధించిన సాధారణ పరిశీలన జరిపితే టంకశాలలను మూసివేసిన నాటి నుంచి 1898 వరకు రూపాయి విలువ దాని రేటుకంటే బాగా తక్కువగా ఉండటాన్ని గమనించవచ్చు. మారకపు రేటు లేదా బంగారం ధర లేదా సావరిన్ ధరతో పోల్చి రూపాయి విలువను కొలిచినప్పుడు దాని విలువ తరుగుదల 25 నుంచి 30 శాతం మధ్య ఉంది. ఈ విలువ తరుగుదల ఎంత ఎక్కువగా ఉందీ అంటే, బంగారంలో రూపాయి ధర నిర్ణయించబడినప్పుడు ఈ తరుగుదల ప్రభుత్వం ఎదుర్కుంటున్న కష్టాలను నాలుగింతలు చేసింది. కౌన్సిల్ బిల్లుల అమ్మకాల ద్వారా హోమ్ ట్రెజరీకి ధనాన్ని సమకూర్చడం అనేది దాదాపుగా అసాధ్యమైపోయింది.* సెక్రటరీ ఆఫ్ స్టేట్ ఇబ్బందికరమైన పరిస్థితిని ఎదుర్కొనవల్సి వచ్చింది. కౌన్సిల్ బిల్లులను సమానరేటు కంటే తక్కువకు అమ్మితే మారకపు స్థిరత్వ విధానపు అపజయానికి బాట వేశారన్న అపవాదు వస్తుంది. మార్కెట్ రేటు వద్ద కౌన్సిల్ బిల్లులను అమ్మడానికి తిరస్కరిస్తే ఖజానా ఖాళీ అయ్యే ప్రమాదం ఉంది. మార్కెట్‌లో అమ్మజూపే బిల్లులకు కనీస రేటును లేదా బిల్లుల గరిష్ట మొత్తాన్ని సెక్రటరీ ఆఫ్ స్టేట్ నిర్ణయించాలని భారతప్రభుత్వం ఆయనకు సలహా ఇచ్చింది. ఈ రెండింటికీ సెక్రటరీ ఆఫ్ స్టేట్ అంగీకరించలేదు. అయితే మారకపు రేటులో అనవసరమైన తరుగుదల ఉండకుండా తన వాడకాల నిమిత్తం తీసుకునే మొత్తాలను తగ్గించేందుకు సమ్మతించాడు. టంకశాలలు మూసివేసిన తరువాత మొదటి ఆర్థిక సంవత్సరంలో సెక్రటరీ ఆఫ్ స్టేట్ వాడకాలు చాలా స్వల్పంగా ఉన్నాయి :-

---

* ఈస్టిండియా (కరెన్సీ అండ్ సేల్ ఆఫ్ బిల్స్), 1894 నాటి కామన్స్ పత్రం 7 చూడండి.

## పట్టిక XXIX

### కౌన్సిల్ తీసుకున్న మొత్తాలు

| తీసుకున్న తేది | | తీసుకున్న మొత్తం [1.000 పౌండును వదలివేయడం జరిగింది] | తీసుకున్న రేటు రూపాయికి పెన్నీలు |
|---|---|---|---|
| 1893 | జూన్ | 2,478 | 15.039 |
| | జూలై | 25 | 15.974 |
| | ఆగస్టు | 78 | 15.243 |
| | సెప్టెంబర్ | 7 | 15.350 |
| | అక్టోబర్ | 5 | 15.334 |
| | నవంబర్ | 617 | 15.251 |
| | డిసెంబర్ | 14 | 15.242 |
| 1894 | జనవరి | 98 | 14,408 |
| | ఫిబ్రవరి | 1,023 | 13.787 |
| | మార్చి | 1,915 | 13.870 |
| | ఏప్రిల్ | 1,368 | 13.626 |

మారకపు రేటును కాపాడేందుకు వాడకాల నిమిత్తం తీసుకునే మొత్తాలను తక్కువగా తీసుకోవడం అంత ఉత్తమమైన పద్ధతి కాదు. ఎందుకంటే, అది హోమ్ ట్రెజరీకి నిధులు సమకూర్చడానికి ఏ విధంగానూ చొక కాని స్టెర్లింగ్ రుణాలు తీసుకునే పద్ధతిని తప్పనిసరిగా అనుసరించేటట్లు చేస్తుంది.* వాడకాల నిమిత్తం తీసుకునే మొత్తాల ద్వారా వచ్చే చెల్లింపులు తగ్గిపోవడం వల్ల 1893-94లో హోమ్ ట్రెజరీ నికర చెల్లింపులకు 6,588,000 పౌండ్లుతక్కువపడ్డాయి. ఈ లోటును 7,430,000 పౌండ్ల మేరకు శాశ్వత స్టెర్లింగ్ రుణాల ద్వారా పూడ్చుకోవడం జరిగింది. ఈ రుణాలపై వడ్డీ అప్పటికే అధికభారంగా మారిన స్వర్ణ చెల్లింపులకు మరి కొంత భారాన్ని జోడించింది. ఇటువంటి జరిమానాను చెల్లించడం కంటే మార్కెట్‌ను శాసించే ప్రయత్నానికి స్వస్తి చెప్పి దానిని అనుసరించడమే మేలని సెక్రటరీ ఆఫ్ స్టేట్ భావించాడు. అయితే మార్కెట్‌ను అనుసరించే విధానం కూడా ఖర్చుతో కూడుకున్నదే అయింది. మారకపు రేటు 1 షిల్లింగ్ 4 పెన్నీల కంటే తక్కువగా పడిపోవడం హోమ్ ట్రెజరీ చెల్లింపుల భారానికి మరికొంత భారాన్ని జోడించింది. ప్రభుత్వం తన యూరోపియన్ పౌర - సైనికాధికారులకు అప్పటివరకు చెల్లించకుండా నిలిపి ఉంచిన మారకపు పరిహార భత్యాన్ని తప్పనిసరిగా మంజూరి చేసేటట్లు కూడా చేసింది. మారకపు రేటు కంటే రూపాయి విలువ పడిపోవడం వల్ల ప్రభుత్వం భరించాల్సి వచ్చిన వ్యయం పెద్ద మొత్తంలోనే ఉంది.+

* ఫౌలర్ కమిటి ముందు సర్ హెచ్. వాటర్ ఫీల్డ్ ఇచ్చిన సాక్ష్యం ప్రశ్న 4,332-39

+ ఫౌలర్ కమిటి ముందు ఎ. ఆర్థర్ ఇచ్చిన సాక్ష్యం. ప్రశ్న 1, 806-7

## పట్టిక XXX

### రూపాయి విలువ పతనం వల్ల పెరిగిన వ్యయం

| సంవత్సరం | మారకపు రేటు కంటే తక్కువగా కౌన్సిల్ బిల్లులు అమ్మడం వల్ల వచ్చిన నష్టం | మారకపు పరిహార భత్యం వల్ల వచ్చిన నష్టం | బ్రిటిష్ సైనికుల భత్యం పెరగడం వల్ల వచ్చిన నష్టం | ఒకో సంవత్సరంలో వచ్చిన మొత్తం నష్టం | మూడేళ్ళకు కలిపి వచ్చిన నష్టం | |
|---|---|---|---|---|---|---|
| | | | | | రూపాయిలలో | 1ష. 4 పె. చొప్పున స్టెర్లింగుల్లో |
| 1894-95 | 3,74,15,000 | 78,02,000 | 37,84,000 | 4,90,01,000 | రూ | £ |
| 1895-96 | 3,05,91,000 | 87,18,000 | 49,38,000 | 4,42,47,000 | 11,91,86,000 | 79,45,733 |
| 1896-97 | 1,66,48,000 | 48,95,000 | 44,25,000 | 2,59,38,000 | | |

ఇటువంటి పరిస్థితులలో రూపాయి అంతిమ స్థిరత్వంపై ప్రభుత్వం ఆశలు వదులుకోవడం ఆశ్చర్యం కలిగించే విషయమేమీ కాదు. అందువల్లనే 1896 అక్టోబర్‌లో కౌన్సిల్ లోని ఆర్థిక సభ్యుడు రూపాయి స్థిరత్వ ప్రయోజనం దృష్ట్యా రూపాయికి బంగారానికి మధ్య ఉన్న మారకపు రేటును 15 పెన్నీల నుంచి 16 పెన్నీలకు మార్చడం మంచిదనే నిర్ణయానికి వచ్చాడు.* అయితే, బంగారంతో సమానంగా రూపాయి మారకపు రేటు చేరుకునే సూచనలు కనిపించడంతో ఈ సలహాను ఉపసంహరించుకోవడం జరిగింది. నిర్ణీత మారకపు రేటు నుంచి రూపాయి విలువ పతనం ఐదు సంవత్సరాల పాటు పూర్తిగా కొనసాగిన తరువాత 1898 జనవరిలో రూపాయి మారకపు రేటు పెరిగింది.

1898 జనవరి - 1917 జనవరి మధ్యకాలంలో, రెండుసార్లు రూపాయి తన స్వర్ణమారకపు విలువ కంటే తక్కువగా పడిపోయింది. మారకపు ప్రమాణం క్రింద 1907-8 సంవత్సరంలో రూపాయి తన విలువను రెండోసారి కోల్పోయింది. మార్కెట్‌లో వాస్తవంగా అమలులో ఉన్న మారకపు రేట్లు ఈ కింది విధంగా ఉన్నాయి.

## పట్టిక XXXI

### భారతదేశంపై లండన్ మారకపు రేట్లు (ది టైమ్స్ పత్రిక నుంచి)

ఒక రూపాయి = 1 ష. 4 పె.లకు సమానం

| తేది | | కలకత్తాపై | | బొంబాయిపై | |
|---|---|---|---|---|---|
| | | గరిష్టం | కనిష్టం | గరిష్టం | కనిష్టం |
| 1907 | సెప్టెంబర్ | 1 $4\frac{1}{32}$ | 1 $3\frac{31}{32}$ | 1 $4\frac{1}{32}$ | 1 $3\frac{31}{32}$ |
| | అక్టోబర్ | 1 $4\frac{1}{32}$ | 1 $3\frac{31}{32}$ | 1 $4\frac{1}{32}$ | 1 $3\frac{31}{32}$ |
| | నవంబర్ | 1 4 | 1 $3\frac{23}{32}$ | 1 $3\frac{31}{32}$ | 1 $3\frac{23}{32}$ |
| | డిసెంబర్ | 1 $3\frac{15}{16}$ | 1 $3\frac{27}{32}$ | 1 $3\frac{15}{16}$ | 1 $3\frac{27}{32}$ |

* షిరోస్, ఇండియన్ ఫైనాన్స్ అండ్ బ్యాంకింగ్, పే. 168 చూడండి.

ఒక రూపాయి = 1 ష. 4 పె.లకు సమానం

| తేదీ | | కలకత్తాపై | | బొంబాయిపై | |
|---|---|---|---|---|---|
| | | గరిష్టం | కనిష్టం | గరిష్టం | కనిష్టం |
| 1908 | జనవరి | 1 3 15/16 | 1 3 29/32 | 1 3 15/16 | 1 3 7/8 |
| | ఫిబ్రవరి | 1 3 31/32 | 1 3 7/8 | 1 3 31/32 | 1 3 7/8 |
| | మార్చి | 1 3 29/32 | 1 3 27/32 | 1 3 29/32 | 1 3 27/32 |
| | ఏప్రిల్ | 1 3 7/8 | 1 3 27/32 | 1 3 27/32 | 1 3 27/32 |
| | మే | 1 3 7/8 | 1 3 27/32 | 1 3 15/16 | 1 3 27/32 |
| | జూన్ | 1 3 29/32 | 1 3 27/32 | 1 3 7/8 | 1 3 27/32 |
| | జూలై | 1 3 7/8 | 1 3 27/32 | 1 3 7/8 | 1 3 27/32 |
| | ఆగస్టు | 1 3 29/32 | 1 3 27/32 | 1 3 29/32 | 1 3 27/32 |
| | సెప్టెంబర్ | 1 3 31/32 | 1 3 29/32 | 1 3 31/32 | 1 3 7/8 |
| | అక్టోబర్ | 1 3 15/16 | 1 3 7/8 | 1 3 29/32 | 1 3 13/16 |
| | నవంబర్ | 1 3 29/32 | 1 3 7/8 | 1 3 7/8 | 1 3 7/8 |
| | డిసెంబర్ | 1 3 15/16 | 1 3 29/32 | 1 3 31/32 | 1 3 7/8 |

ఒక సంవత్సరం పాటు కొనసాగిన సంక్షోభం తరువాత రూపాయి తిరిగి కోలుకుని తన పూర్వ స్వర్ణ మారకపు రేటుకు చేరుకుని, దృఢంగా కాకపోయినా మరో ఏడేళ్ళపాటు అక్కడ స్థిరపడింది.1914-15లో తిరిగి మరొకసారి పతనానికి గురైంది. (పట్టిక XXXII చూడండి).

## పట్టిక XXXII

### కలకత్తాపై లండన్ మారకపు రేట్లు (నేషనల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నుంచి)

| నెల | 1914 | | 1915 | |
|---|---|---|---|---|
| | గరిష్టం | కనిష్టం | గరిష్టం | కనిష్టం |
| జనవరి | ... | ... | 1 3 15/16 | 1 3 15/16 |
| ఫిబ్రవరి | ... | ... | 1 4 1/32 | 1 3 29/32 |
| మార్చి | ... | ... | 1 4 | 1 3 15/16 |
| ఏప్రిల్ | ... | ... | 1 3 15/16 | 1 3 29/32 |
| మే | 1 4 1/4 | 1 3 15/16 | 1 3 15/16 | 1 3 7/8 |
| జూన్ | 1 3 31/32 | 1 3 15/16 | 1 3 7/8 | 1 3 27/32 |
| జూలై | 1 3 31/32 | 1 3 13/16 | 1 3 22/32 | 1 3 23/32 |
| ఆగస్టు | 1 3 7/8 | 1 3 13/16 | 1 3 15/16 | 1 3 27/32 |
| సెప్టెంబర్ | 1 3 15/16 | 1 3 13/16 | 1 4 | 1 3 15/16 |
| అక్టోబర్ | 1 3 15/16 | 1 3 15/16 | ... | ... |
| నవంబర్ | 1 3 15/16 | 1 3 15/16 | ... | ... |
| డిసెంబర్ | 1 3 15/16 | 1 3 15/16 | ... | ... |

1916 తరువాత మారకపు ప్రమాణం స్థిరత్వం ఏ మాత్రం అనుమానం కలగని కోణాల నుంచి ప్రమాదాన్ని ఎదుర్కొవల్సిన పరిస్థితి ఏర్పడింది. మారకపు ప్రమాణానికి సంబంధించిన భారత దృక్పథం రజత స్వర్ణ విలువ తప్పనిసరిగా పడిపోతుంది లేదా రూపాయి మార్కెట్ విలువ కంటే దాని వాస్తవ విలువ అధికంగా ఉండే స్థాయికి రూపాయి విలువ పెరుగదు అనే అంశంపై ఆధారపడి ఉంది. వెండి ధర ఔన్సుకు 43 పెన్నీలున్నప్పుడు రూపాయి అంతర్గత విలువ దాని మార్కెట్ విలువ కంటే తక్కువగా ఉన్నంత కాలం అంటే వెండి ధర 43 పెన్నీల కంటే ఎక్కువగా పెరగనంత కాలం రూపాయిలు కరెన్సీగా చెలామణి కావడంలో ఎటువంటి ప్రమాదం ఏర్పడలేదు. ఎప్పుడైతే వెండి ధర ఈ హద్దు దాటి పెరిగిందో అప్పుడే రూపాయిలు కరెన్సీ నుంచి కరగబెట్టుకునే స్థితికి చేరుకునే ప్రమాదం ఏర్పడింది. 1904 సెప్టెంబర్ - 1907 డిసెంబర్ మధ్యకాలం మినహా 1872 నుంచి రజత స్వర్ణ విలువ పతన దిశలోనే పయనించింది. ఈ పతనం ఎంత నిరవధికంగా ఎంత స్థిరంగా సాగిందీ అంటే ఇక వెండి తక్కువ ధరలోనే ఉండడం న్యాయం అన్న అభిప్రాయం ఏర్పడింది. ఈ అభిప్రాయం ఎంత బలంగా పాతుకుపోయిందీ అంటే వెండి ధర 43 పెన్నీలకు మించి పెరగగలదనే అంశాన్ని మారకపు ప్రమాణ నిర్ణయ కర్తలు ఎన్నడూ పరిగణనలోకే తీసుకోలేదు. ఆలా పెరగగలదని ఎవరూ కొంచెం కూడా ఊహించలేదు. అందువల్లే భారత కరెన్సీపై వరుసగా ఏర్పడిన కమిటీలు, కమిషన్లు ముందు సాక్ష్యం ఇచ్చిన వారెవరూ కూడా ఈ అంశాన్ని ఆధారం చేసుకొని కరెన్సీ వ్యవస్థను విమర్శించలేదు. అయితే ఒకోసారి ఊహించనిదే జరగవచ్చు. దురదృష్టవశాత్తు 1916లో సరిగ్గా అదే జరిగింది. అది కూడా హఠాత్తుగా జరిగింది. 1914 ఫిబ్రవరి 10న లండన్‌లో ప్రామాణిక ఔన్సు వెండి ధర 26 5/8 పెన్నీలు. 1915 ఫిబ్రవరి 10నాటికి ఆ ధర 22 11/16 పెన్నీలకు పడిపోయింది. 1916 ఫిబ్రవరి 10 నాటికి ఆ ధర 27 పెన్నీలకు పెరిగింది. అప్పటికీ అది రూపాయిని కరిగించే స్థితి కంటే తక్కువ ధరలోనే ఉంది. ఆ తేదీ తరువాత వెండి ధర వేగవంతంగా పెరిగింది. 1917 ఫిబ్రవరి 9 నాటికి అది 48 7/16 పెన్నీలకు పెరిగింది. ఆ విధంగా వెండి ధర రూపాయిని కరగబెట్టే స్థితి దాటిపోయింది. 1920 ఫిబ్రవరి 11నాటికి ఔన్సు వెండి ధర 89 1/2 పెన్నీలకు పెరిగి అంతకు మునుపు వున్న రికార్డులన్నింటినీ అధిగమించింది.

రూపాయి మార్కెట్ విలువ కంటే దాని అంతర్గత విలువ పెరగడం వల్ల రూపాయిని చెలామణిలో కొనసాగేటట్లు ఏ విధంగా కాపాడుకోవాలి అన్న సమస్య ఒక్కసారిగా తలఎత్తింది. ఈ సమస్య పరిష్కారానికి రెండు మార్గాలు ఉన్నట్లు కనిపించాయి. ఒకటి రూపాయి మేలిమి గుణాన్ని తగ్గించడం, రెండు రూపాయికి ఉన్న స్వర్ణ విలువను పెంచడం. ఇటువంటి సమస్యనే ఎదుర్కున్న ఇతర దేశాలన్నీ తమ వెండి నాణాల విషయంలో మొదటి మార్గాన్నే అనుసరించాయి. ఫిలిప్పయిన్స్‌లోను, సముద్ర వాణిజ్య చెల్లింపుల విషయంలోనూ, 1904-7 కాలంలో మెక్సికోలోను వెండి ధర పెరిగి ఇటువంటి సమస్యే

ఎదురైనప్పుడు ఈ పద్ధతి లోనే దానిని విజయవంతంగా పరిష్కరించారు.* సెక్రటరీ ఆఫ్ స్టేట్ భారతదేశంలో రెండవ మార్గాన్ని అనుసరించారు. వెండి ధర పెరిగినప్పుడల్లా రూపాయి స్వర్ణ విలువను మార్చుకుంటూ వచ్చారు. వెండి ధరలో మార్పు వచ్చినప్పుడల్లా రూపాయి స్వర్ణ విలువలో వచ్చిన మార్పులను ఈ క్రింది పట్టికలో ఇవ్వడం జరిగింది.

**పట్టిక XXXIII**

| రూపాయి సమానస్థాయి మారిన తారీఖు | సమాన స్థాయి | |
|---|---|---|
| | షి. | పె. |
| జనవరి 3, 1917 | 1 | 4 1/4 |
| ఆగస్టు 28, 1917 | 1 | 5 |
| ఏప్రిల్ 12, 1918 | 1 | 6 |
| మే 13, 1919 | 1 | 8 |
| ఆగస్టు 12, 1919 | 1 | 10 |
| సెప్టెంబరు 15, 1919 | 2 | 0 |
| నవంబరు 22, 1919 | 2 | 2 |
| డిసెంబరు 12, 1919 | 2 | 4 |

ఈ విధంగా రూపాయి స్వర్ణ విలువతో రెండు సంవత్సరాల పాటు ఆటలాడుకున్న తరువాత, అవి ఎటువంటి సామాజిక పరిణామాలకు దారితీయకపోయినప్పటికీ, "స్వర్ణ మారకపు ప్రమాణాన్ని కాపాడేందుకు" చర్యలను సిఫారసు చేసేందుకు గాను సెక్రటరీ ఆఫ్ స్టేట్ 1919 మే 30వ తేదీన బాబింగ్టన్ స్మిత్ అధ్యక్షతన ఒక కొత్త కరెన్సీ కమిటీని నియమించారు. అర్ధ సంవత్సరం పాటు చర్చించిన పిమ్మట కమిటీలోని మెజారిటీ సభ్యులు ఈ విధంగా నివేదించారు. +

i) "రూపాయికి స్థిరత్వాన్ని పునరుద్ధరించడం, వీలైనంత త్వరగా కరెన్సీ వ్యవస్థను తనంతట తానుగా పనిచేసే వ్యవస్థగా తిరిగి రూపొందించడం లక్ష్యం కావాలి.

ii) "ఏర్పరచబోయే స్థిర సంబంధాన్ని స్టెర్లింగ్‌తో కాక బంగారంతో ఏర్పరచాలి.

iii) "రూపాయి ప్రస్తుత బరువును, నాణ్యతను కొనసాగిస్తూనే అది చెలామణీ నాణెంగా ఉండే విధంగా ఎంత మేరకు వీలైతే అంత అధికంగా రూపాయి స్వర్ణ విలువను నిర్ణయించాలి. లేదా మరో మాటలో చెప్పాలంటే రూపాయి మారకపు విలువను దాని మార్కెట్ విలువ అధిగమించకూడదు.

---

* ఇ.డబ్ల్యు. కెమ్మెరర్, మోడరన్ కరెన్సీ రిఫార్మ్స్, 1916 పే చే. 349-354, 445-49, 535-47

+ 1920 నివేదిక ఐ.ఎ.సిడి. 527, పేరా 59 చూడండి.

"బహు జాగ్రత్తగా పరిశీలించిన పిమ్మట" (కమిటీ ఇలా పేర్కొంది) "మేమంతా ఏకాభిప్రాయానికొచ్చి", (వేరుగా నివేదిక రూపొందించిన మా సభ్యులలో ఒకరు మినహా) "రూపాయికి బంగారానికి మధ్య ఏర్పరచబోయే స్థిరసంబంధం విదేశీ మారకానికి, స్వదేశీ చెలామణికీ కూడా 11.30016 గ్రాముల మేలిమి బంగారానికి ఒక రూపాయి రేటు చొప్పున ఉండాలని సిఫారసు చేస్తున్నాం". అంటే రూపాయి 2 షిల్లింగుల (బంగారం)కు సమానం కావాలి.

మైనారిటీ నివేదిక తక్కువ మారకపు రేటుకు ప్రోత్సాహం, ఎక్కువ మారకపు రేటుగా జరిమానా ఉండాలనే పాత పాటనే పాడింది. బంగారం సావరిన్ లేదా 11.30016 గ్రాముల మేలిమి బంగారానికి 15 రూపాయిల పాత రేటునే కొనసాగించాలని పేర్కొంటూ, న్యూయార్క్‌లో వెండి ధర 92 సెంట్ల కంటే అధికంగా ఉన్నంతకాలం పాతరూపాయిల కంటే తక్కువ నాణ్యం కలిగిన రెండు రూపాయిల వెండినాణాలను జారీ చేయాలని సిఫారసు చేసింది.*

కమిటీ మెజారిటీ సభ్యులు చేసిన సిఫారసులను ఆమోదిస్తూ సెకరటరీ ఆఫ్ స్టేట్, భారత ప్రభుత్వం 1920 ఫిబ్రవరి 20న ప్రకటనలు గావించారు. రూపాయికి 7.53344 గ్రాముల బంగారం అనే పాత రేటు రద్దయి, దాని స్థానంలో రూపాయికి 11.30016 గ్రాముల బంగారం అనే కొత్త రేటు అమలులోకి వచ్చింది. ఇప్పుడు రూపాయి బంగారంతో తన మారకపు విలువను కాపాడుకోగలిగిందా?

ఈ వాస్తవాన్ని ధృవపరుచుకోవడానికి లండన్‌లోని మారకపు విలువల వివరాలు మార్గదర్శకం కాజాలవు. ఎందుకంటే, రూపాయి విలువ 2 షిల్లింగుల బంగారమే కాని 2 షిల్లింగుల స్టెర్లింగ్ కాదు. బంగారం, స్టెర్లింగ్ ఒకే విలువను కలిగి ఉండి ఉంటే పరిస్థితి మరో విధంగా ఉండేది. అయితే యుద్ధ సమయంలో ఏ మాత్రం మార్చుకోవడానికి వీలులేని ధనాన్ని జారీ చేయడం వల్ల బంగారంతో స్టెర్లింగ్ పౌండ్ విలువ తగ్గిపోయింది. అందువల్ల బంగారంతో తన మారకపు విలువను నిలబెట్టుకోగలిగిన కరెన్సీనే మనం ప్రామాణిక కరెన్సీగా తీసుకోవాలి. అలా బంగారంతో తన విలువను నిలబెట్టుకుంది అమెరికన్ డాలరే. అందువల్ల రూపాయి స్వర్ణ విలువను లెక్కగట్టడంలో లండన్‌లోని స్టెర్లింగ్ మారకపు విలువ వివరాల కంటె, న్యూయార్క్‌లోని మారకపు రేట్ల వివరాలే మరింతగా ఉపకరిస్తాయి. రూపాయి - స్టెర్లింగ్ వాస్తవ రేటును, 11.30016 గ్రాముల మేలిమి బంగారంతో సమాన విలువ కలిగిన రూపాయి ఎన్ని స్టెర్లింగ్‌లను కొనుగోలు చేయగలదనే దానితో పోల్చి, న్యూయార్క్ - లండన్‌లలో ఉన్న మారకపు రేట్ల మధ్య గల

* నివేదిక పే. 41

తేడాను సరిచూడడం ద్వారా రూపాయి స్వర్ణ విలువను లెక్క* గట్టడానికి ఒక పద్ధతిగా ఉపయోగించవచ్చు.

న్యూయార్క్ లేదా లండన్‌లోని వాస్తవ మారకపు విలువను సమాన మారకపు విలువతో పోల్చినప్పుడు అది రూపాయి విలువ పతనాన్ని సూచిస్తోంది. ఈ పతనం మరీ ఘోరంగా ఉంది. (పట్టిక XXXIV) చూడండి)

రూపాయి బాహ్య స్వర్ణ విలువను, సావరిన్లు, బంగారం రూపంలో దాని అంతర్గత విలువను కూడా పరిగణనలోకి తీసుకుని పోల్చి చూడండి (పట్టిక XXXV చూడండి)

ఈ పట్టికలకు ప్రత్యేకించి వివరణలు అవసరం లేదు. రూపాయి విలువ 2 షిల్లింగుల (బంగారం) విలువకు కడుదూరంలో ఉండడమే కాదు, దాని విలువ కనీసం 1 షిల్లింగు 4 పెన్నీలు (స్టెర్లింగ్) కూడా లేదు.

మారకపు ప్రమాణ నిష్ఠయోజకత్వానికి ఈ వాస్తవాలు తిరుగులేని సాక్ష్యాధారాలను సమకూర్చడం లేదా? బంగారంతో తన విలువను కాపాడుకోవాల్సిన కరెన్సీ వ్యవస్థ, సదరు విలువను కాపాడుకోవడంలో విఫలమైనప్పుడు దానిని పటిష్టమైన కరెన్సీ వ్యవస్థగా ఎలా పరిగణించగలం?

అప్పుడప్పుడు ఇలా వైఫల్యాలకు గురి అయ్యే వ్యవస్థ యంత్రాంగంలో ఎక్కడో ఏదో ఒక లోపం ఉండి ఉండాలి. 1893లో రూపాయి విలువ పతనమైంది లేదా సమాన మారకపు విలువ కంటె తక్కువగా ఉంది. 1900 వరకు అది తిరిగి తన సమాన మారకపు విలువకు చేరుకోలేదు. ఏడు సంవత్సరాల విరామం తరువాత 1907లో రూపాయి విలువ దాని సమాన మారకపు రేటు కంటే తక్కువకు దిగజారిపోయింది. 1914లో రూపాయి విలువ మరోసారి పతనమైంది. 1917 నుంచి రూపాయి విలువ వేగంగా పెరిగింది. తిరిగి 1920లో మరోసారి పతనమైంది. ఈ ధోరణిని చూస్తుంటే సహజంగానే ఒక ప్రశ్న తలఎత్తుతుంది; పైన పేర్కొన్న సందర్భాలలో రూపాయి తన విలువను ఎందుకు కాపాడుకోలేకపోయింది? ఈ ప్రశ్నకు ఇచ్చే తగిన సమాధానం మారకపు ప్రమాణం లోని బలహీనతను బయటపెడుతుంది.

---

X పెన్నీలు = 1 రూపాయి
= 11.30016 గ్రా.లలో చక్కటి బంగారం
23.22 గ్రా.ల చక్కటి బంగారం = 1 డాలరు
8 డాలర్లు = 1 పౌండు స్టెర్లింగ్
= 240 పెన్నీలు

అప్పుడు $X = \frac{11.30016 \times 240}{23.22 \times D} = \frac{11,680}{D}$

చూడండి - రష్ ఫోర్త్, ఎస్. వి. 'ది ఇండియన్ ఎక్స్చేంజ్' (ప్రాబ్లం' 1921, పే. 9

## పట్టిక XXXIV

### రూపాయి వాస్తవ స్వర్ణ విలువ, కొత్త సమానస్థాయి విదేశ మారకం దృష్ట్యా

| నెలమధ్యలో | న్యూయార్క్‌లో బొంబాయి పై - సెంట్లలో | | | | | | బొంబాయిలో లండనుపై - షి.పె.లలో | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | 1920 | | 1921 | | 1922 | | 1920 | | 1921 | | 1922 | |
| | సమాన స్థాయిరేటు | వాస్తవమైన రేటు | సమాన స్థాయిరేటు | వాస్తవమైన రేటు | సమాన స్థాయిరేటు | వాస్తవమైన రేటు | సమాన స్థాయిరేటు | వాస్తవమైన రేటు | సమాన స్థాయిరేటు | వాస్తవమైన రేటు | సమాన స్థాయిరేటు | వాస్తవమైన రేటు |
| జనవరి | 0.4866 | 0.4400 | 0.4866 | 0.2925 | 0.4866 | 0.2800 | 2 7 1/2 | 2 3 5/8 | 2 7 5/16 | 1 5 5/8 | 2 3 5/8 | 1 3 13/16 |
| ఫిబ్రవరి | 0.4866 | 0.4850 | 0.4866 | 0.2800 | 0.4866 | 0.2845 | 2 10 11/32 | 2 9 1/8 | 2 5 13/16 | 1 4 1/8 | 2 2 7/32 | 1 3 9/16 |
| మార్చి | 0.4866 | 0.4850 | 0.4866 | 0.2625 | 0.4866 | 0.2787 | 2 7 29/32 | 2 5 3/4 | 2 5 31/32 | 1 3 1/4 | 2 2 29/32 | 1 3 5/16 |
| ఏప్రిల్ | 0.4866 | 0.4775 | 0.4866 | 0.2625 | 0.4866 | 0.2785 | 2 5 7/16 | 2 3 3/4 | 2 5 13/16 | 1 3 5/8 | 2 2 1/2 | 1 3 1/8 |
| మే | 0.4866 | 0.4325 | 0.4866 | 0.2675 | 0.4866 | 0.2930 | 2 6 19/32 | 2 2 1/8 | 2 5 7/32 | 1 3 1/2 | 2 2 1/4 | 1 3 9/16 |
| జూన్ | 0.4866 | 0.4125 | 0.4866 | 0.2525 | 0.4866 | 0.2900 | 2 5 31/32 | 1 8 1/16 | 2 8 9/32 | 1 3 3/8 | 2 2 1/8 | 1 3 19/32 |
| జూలై | 0.4866 | 0.3900 | 0.4866 | 0.2400 | 0.4866 | 0.2900 | 2 5 31/32 | 1 10 13/16 | 2 7 29/32 | 1 3 1/4 | 2 2 5/8 | 1 3 5/8 |
| ఆగస్టు | 0.4866 | 0.3650 | 0.4866 | 0.2475 | 0.4866 | 0.2916 | 2 8 9/32 | 1 10 1/16 | 2 7 29/32 | 1 4 3/4 | 2 2 3/16 | 1 3 19/32 |
| సెప్టెంబర్ | 0.4866 | 0.3325 | 0.4866 | 0.2675 | 0.4866 | 0.2875 | 2 9 9/16 | 1 10 1/16 | 2 7 15/32 | 1 5 1/16 | 2 2 6/16 | 1 3 9/16 |
| అక్టోబర్ | 0.4866 | 0.3025 | 0.4866 | 0.2825 | 0.4866 | - | 2 9 21/32 | 1 7 3/4 | 2 6 1/32 | 1 5 7/16 | - | - |
| నవంబర్ | 0.4866 | 0.3025 | 0.4866 | 0.2695 | 0.4866 | - | 2 10 9/16 | 1 7 1/8 | 2 5 16/32 | 1 4 1/8 | - | - |
| డిసెంబరు | 0.4866 | 0.2650 | 0.4866 | 0.2775 | 0.4866 | - | 2 9 9/16 | 1 5 1/4 | 2 4 | 1 3 7/8 | - | - |

## పట్టిక XXXV

### రూపాయి వాస్తవ స్వర్ణ విలువ కొత్త సమానస్థాయి విదేశీ మారకం దృష్ట్యా

రూపాయి కుండే బంగారం విలువ, సావరిన్, బంగారాలల్లో కొత్త వినిమయ సామ్యత

| నెలలు | 1920 | | 1921 | | 1922 | |
|---|---|---|---|---|---|---|
| | బ్రిటిష్ సావరిన్ ధర 10రూ = 1సావరిన్. | బంగారు కడ్డీ తులానికి 100 టచ్ 15-14-10= 1 తులం | బ్రిటిష్ సావరిన్ ధర 10రూ = 1సావరిన్. | బంగారుకడ్డీ తులానికి 100 టచ్ 15-14-10= 1 తులం | బ్రిటిష్ సావరిన్ ధర 10రూ = 1సావరిన్. | బంగారు క తులానికి 100 ట 15-14-10 1 తుల |
| | రూ. అ. పై. | రూ. అ. పై. | రూ. అ. పై. | రూ. అ. పై. | రూ. అ. పై. | రూ.అ. పై |
| జనవరి | నామమాత్రం | 28 0 0 | నామమాత్రం | | 17-14-0 | |
| ఫిబ్రవరి | . | 22 0 0 | | | 17-14-0 | |
| మార్చి | . | 24 0 0 | | | 17-14-0 | |
| ఏప్రిల్ | . | 24 8 0 | 18 12 0 | | | |
| మే | . | 22 12 0 | 19 0 0 | | | |
| జూన్ | . | 22 4 0 | 19 12 0 | | | |
| జూలై | . | 23 0 0 | 20 9 0 | | | |
| ఆగస్టు | . | 21 8 0 | 20 9 0 | | . | |
| సెప్టెంబర్ | . | 25 4 0 | 19 2 0 | | | |
| అక్టోబర్ | . | 27 6 0 | 18 14 0 | | . | |
| నవంబర్ | . | 28 10 0 | 18 8 0 | | . | |
| డిసెంబర్ | . | 27 12 0 | 18 6 0 | | . | |
| | | | | అధికారిక అంచనాలు ప్రమేయం కాలేదు. | | అధికారిక అంచనాలు ప్రమేయం కాలేదు. |

రూపాయి తన సాధారణ కొనుగోలు శక్తిని కోల్పోవడమే రూపాయి విలువ పతనమవ్వడానికి కారణమని చెప్పడం, సరైన శాస్త్రీయ వివరణ అవుతుంది. ఒక కరెన్సీని మరొక కరెన్సీతో విలువ కట్టేటప్పుడు అది కొనుగోలు చేయగల వస్తువులను బట్టిదాని విలువను లెక్కకట్టడమనేది సర్వసాధారణంగా అనుసరించే నిర్ధారిత పద్ధతి. ఉదాహరణకు, ఇంగ్లీషువారు ఇతరులు భారత రూపాయిలను అవి కొనుగోలు చేయగల భారత వస్తువులను బట్టి విలువ కడతారు. భారతీయులు ఇంగ్లాండ్ పౌండ్లను (ఆమాటకొస్తే ఏ కరెన్సీనైనా) అవి బ్రిటన్ వస్తువులను ఏ మేరకు కొనుగోలు చేయగలవు అనే దానిని బట్టి విలువకడతారు. భారత దేశంలో రూపాయిల కొనుగోలు శక్తి పెరిగి (అంటే భారత ధరల స్థాయి పడిపోయి) పౌండ్ల కొనుగోలు శక్తి పడిపోవడం లేదా స్థిరంగా ఉండటం లేదా తక్కువగా పెరగడం (భారతీయ ధరల స్థాయితో పోల్చినప్పుడు ఇంగ్లాండ్ ధరల స్థాయి పెరిగితే) కనుక జరిగిదే కొన్ని రూపాయిలే ఒక పౌండ్ విలువకు సమానమవుతాయి. అంటే పౌండ్‌తో రూపాయి మారకపు విలువ పెరుగుతుంది. అలా కాకుండా భారత దేశంలో రూపాయిల కొనుగోలు శక్తిపడిపోయి (అంటే భారత ధరల స్థాయిపేరిగితే) పౌండ్ కొనుగోలు శక్తి పెరిగితే లేదా స్థిరంగా ఉంటే లేదా తక్కువ వేగంతో పడిపోతే (అంటే భారత ధరల స్థాయి కంటే ఇంగ్లాండ్ ధరల స్థాయి తక్కువగా పడిపోతే) ఒక పౌండుకు ఎక్కువ రూపాయిలు అవసరమవుతాయి. అంటే పౌండ్‌తో రూపాయి విలువ పడిపోతుంది. ఈ సిద్ధాంతం ఆధారంగా భారత మారకపు విలువ పతనమవ్వడానికి గల నిజమైన కారణాన్ని భారత ధరల స్థాయి చలనంలో శోధించాలి. ఈ సిద్ధాంతపు సక్రమత గురించి ఏ మాత్రం సందేహ పడాల్సిన పనిలేదు. రూపాయి విలువ పతనమైన ప్రతిసారి రూపాయి కొనుగోలు శక్తి పతనమై ఉండటాన్ని మనం గమనించవచ్చు.*

**పట్టిక XXXVI కాలం 1890-99**

| సంవత్సరాలు | చెలామణిలో కరెన్సీ + నోట్లు | | సూచిక సంఖ్య భారతదేశం ధరలు | సూచిక సంఖ్య ఇంగ్లాండ్‌లో ధరలు |
|---|---|---|---|---|
| | కోట్ల రూ. మొత్తం | సూచిక సంఖ్య 1890-94 = 100 | 1890-94 = 100 | 1890-94 = 100 |
| (1) | (2) | (3) | (4) | (5) |
| 1890 | 120 | 92 | 113 | 104 |
| 1891 | 131 | 100 | 106 | 105 |
| 1892 | 141 | 108 | 100 | 99 |
| 1893 | 132 | 101 | 96 | 99 |
| 1894 | 129 | 99 | 85 | 93 |
| 1895 | 132 | 101 | 89 | 90 |
| 1896 | 127 | 97 | 99 | 89 |
| 1897 | 125 | 96 | 120 | 90 |
| 1898 | 122 | 93 | 109 | 91 |
| 1899 | 131 | 100 | 108 | 94 |

* ఈ పట్టికలలోని అంకెలు ధరల విచారణ సంఘం, కలకత్తా 1914 నుంచి సేకరించడమైనది.

## పట్టిక XXXVII

### కాలం II 1900-1908

| సంవత్సరాలు | చెలామణిలో కరెన్సీ + నోట్లు | | సూచిక సంఖ్య భారతదేశం ధరలు | సూచిక సంఖ్య ఇంగ్లాండ్‌లో ధరలు |
|---|---|---|---|---|
| | కోట్ల రూ. మొత్తం | సూచిక సంఖ్య 1890-94 = 100 | 1890-94 = 100 | 1890-94 = 100 |
| (1) | (2) | (3) | (4) | (5) |
| 1900 | 134 | 103 | 126 | 103 |
| 1901 | 150 | 115 | 120 | 98 |
| 1902 | 143 | 109 | 115 | 96 |
| 1903 | 147 | 113 | 111 | 97 |
| 1904 | 152 | 116 | 110 | 100 |
| 1905 | 164 | 126 | 120 | 100 |
| 1906 | 185 | 142 | 134 | 107 |
| 1907 | 190 | 145 | 138 | 113 |
| 1908 | 181 | 139 | 147 | 104 |

## పట్టిక XXXVIII కాలం III 1909-14+

| 1 | 2 | 3 | 4 | 5 |
|---|---|---|---|---|
| 1909 | 198 | 152 | 138 | 105 |
| 1910 | 199 | 152 | 137 | 110 |
| 1911 | 209 | 160 | 139 | 114 |
| 1912 | 214 | 164 | 147 | 117 |
| 1913 | 238 | 182 | 152 | 124 |
| 1914 | 237 | 182 | 156 | 124 |

## పట్టిక XXXIX కాలం IV 1915-1921*

| 1 | 2 | 3 | 4 | 5 |
|---|---|---|---|---|
| 1915 | 266 | 104 | 112 | 127.1 |
| 1916 | 297 | 116 | 125 | 159.5 |
| 1917 | 338 | 132 | 142 | 206.1 |
| 1918 | 407 | 155 | 178 | 226.5 |
| 1919 | 463 | 180 | 200 | 241.9 |
| 1920 | 411 | 160 | 209 | 295.3 |
| 1921 | 393 | 114 | 183 | 182.4 |

+ *1913, 1914 లకు ఇచ్చిన వివరాలు ఇండియన్ ఫైనాన్స్ అండ్ బాంకింగ్ అనుబంధంలో శ్రీ విరాన్ ఇచ్చినవి. 3వ కాలంలో ఇచ్చినవి ఆయన సత్యవివరాలనుండి గుణించినవి*

* *ధరల పట్టిక సంఖ్యలను నానాజాతి సమితి మెమొరాండం ఆన్ కరెన్సీ 1913-1921, 2b ప్రచురణ (1922) నుండి తీసుకొన్నది. 8వ పట్టికలో చెలామణికి సంబంధించిన వివరాలు హెచ్. ఎస్. జీవన్ రానిన ది ఫ్యూచర్ ఆఫ్ ఎక్స్చేంజ్ అండ్ ఇండియన్ కరెన్సీ, 1922, పు. 44. నుండి తీసుకొన్నవి. చెలామణి సూచీసంఖ్యలు ముగించినవి.*

రూపాయి సాధారణ కొనుగోలు శక్తి పతనమైనప్పుడు రూపాయి స్వర్ణ విలువ పతనమవుతోందన్న వాదనను ఈ పట్టికలు ధృవపరుస్తున్నాయా లేదా? రూపాయి స్వర్ణవిలువ పతనమైనప్పుడు రూపాయి సాధారణ కొనుగోలు శక్తి ఎంత? ఈ ప్రశ్నలను దృష్టిలో ఉంచుకొని పైన పేర్కొన్న పట్టికలలోని వాస్తవాలను పరిశీలించినట్లయితే ఈ వాదన సక్రమతపై ఎటువంటి సందేహం కలగదు. 1893-1898 మధ్య కాలంలో రూపాయి స్వర్ణ విలువ మెరుగుపడినట్లు పైన పేర్కొన్న పట్టికలను బట్టి తెలుస్తోంది. ఎందుకంటే ఆ కాలంలో రూపాయి సాధారణ కొనుగోలు శక్తిలో నిరంతరంగా కాకపోయినా నిలకడైన మెరుగుదల ఉంది. అదే విధంగా 1908, 1914, 1920 లలో రూపాయి మారకపు విలువ పడిపోయినప్పుడు భారతదేశంలో ధరల స్థాయి ఉన్నత శిఖరాలకు చేరుకోవడాన్ని గమనించవచ్చు. మరొమాటలో చెప్పాలంటే రూపాయి సాధారణ కొనుగోలు శక్తి అత్యధికంగా తరుగుదలకు గురైందికూడా ఈ సంవత్సరాలలోనే. రూపాయి మారకపు విలువను అంతిమంగా నియంత్రించేది దాని సాధారణ కొనుగోలు శక్తేననే వాదన నిజమని రుజువు చేయడానికి మరింత సాక్ష్యం అవసరమనుకుంటే, అది 1920 నుంచి జరిగిన రూపాయి - స్టెర్లింగ్ మారకపు విలువలోని ఎగుడుదిగుడులను గమనిస్తే లభిస్తుంది (పట్టిక XL చూడండి)

**పట్టిక XL**

| తేది | | భారతదేశంలో రూపాయి ధరలు 1913 = 100 | ఇంగ్లాండ్‌లో స్టెర్లింగ్ ధర 1913 = 100 | లండన్‌లో కలకత్తా సరాసరి వినిమయ రేటు | రూపాయి, స్టెర్లింగ్ కొనుగోలు శక్తి సామ్యం 16డి.ఎక్స్ కాలమ్ 3 కాలమ్ 2 |
|---|---|---|---|---|---|
| | 1 | 2 | 3 | 4 | 5 |
| 1920 | జనవరి | 202 | 289 | 27.81 | 22.89 |
| | ఫిబ్రవరి | 203 | 306 | 32.05 | 24.12 |
| | మార్చి | 194 | 301 | 29.66 | 25.40 |
| | ఏప్రిల్ | 193 | 300 | 27.88 | 25.95 |
| | మే | 190 | 298 | 25.91 | 25.77 |
| | జూన్ | 192 | 293 | 23.63 | 25.08 |
| | జూలై | 196 | 282 | 22.63 | 24.49 |
| | ఆగస్టు | 193 | 263 | 22.75 | 24.70 |
| | సెప్టెంబర్ | 188 | 244 | 22.31 | 24.94 |
| | అక్టోబర్ | 188 | 232 | 19.88 | 24.00 |
| | నవంబర్ | 186 | 215 | 19.69 | 22.62 |
| | డిసెంబర్ | 179 | 209 | 17.44 | 21.81 |

| తేది | | భారతదేశంలో రూపాయి ధరలు 1913 = 100 | ఇంగ్లాండ్‌లో స్టెర్లింగ్ ధర 1913 = 100 | లండన్‌లో కలకత్తా సరాసరి వినిమయ రేటు | రూపాయి, స్టెర్లింగ్ కొనుగోలు శక్తి సామ్యం 16డి.ఎక్స్ కాలమ్ 3 కాలమ్ 2 |
|---|---|---|---|---|---|
| | 1 | 2 | 3 | 4 | 5 |
| 1921 | జనవరి | 169 | 200 | 17.66 | 21.96 |
| | ఫిబ్రవరి | 164 | 191 | 16.31 | 20.98 |
| | మార్చి | 162 | 183 | 15.53 | 20.40 |
| | ఏప్రిల్ | 163 | 186 | 15.75 | 19.63 |
| | మే | 170 | 182 | 15.44 | 17.98 |
| | జూన్ | 172 | 176 | 15.53 | 17.14 |
| | జూలై | 171 | 163 | 15.38 | 17.40 |
| | ఆగస్టు | 178 | 161 | 16.25 | 16.36 |
| | సెప్టెంబర్ | 178 | 157 | 17.22 | 15.82 |
| | అక్టోబర్ | 178 | 156 | 17.02 | 14.65 |
| | నవంబర్ | 173 | 161 | 16.25 | 14.89 |
| | డిసెంబర్ | 169 | 157 | 15.94 | 14.86 |
| 1922 | జనవరి | 162 | 156 | 15.88 | 15.41 |
| | ఫిబ్రవరి | 159 | 156 | 15.59 | 16.70 |
| | మార్చి | 160 | 157 | 15.34 | 15.70 |
| | ఏప్రిల్ | 160 | 159 | 15.19 | 15.90 |
| | మే | 162 | 159 | 15.59 | 15.70 |
| | జూన్ | 169 | 160 | 15.63 | 15.14 |
| | జూలై | 170 | 158 | 15.69 | 14.87 |
| | ఆగస్టు | 166 | 153 | 15.66 | 14.74 |

రూపాయి స్వర్ణ విలువ నియతకాలిక పతనాలకు (మరోమాటలో రూపాయి మారకపు విలువ పతనం అని పిలుస్తారు) గల కారణాలను గణాంక ఆధారలతో ఈ సైద్ధాంతిక ధృక్పథం ధృవపరిచినప్పటికీ, భారత ప్రభుత్వం దీనితో ఏకీభవించలేదు. ప్రతికూల వాణిజ్య సమతుల్యతవల్లనే రూపాయి స్వర్ణ విలువ పతనమయ్యిందనేది అధికారిక వివరణ. మారకపు ప్రమాణానికి సుప్రసిద్ధ మద్దతు దారులుగా ఉన్న కీన్స్*, షిర్రాస్+ ధృక్పథం కూడా ఇదే.

1920 నాటి కరెన్సీ వైఫల్యానికి ఈ రకమైన ఆలోచనా ధోరణి కొంత వరకు కారణం. అందులో సందేహం లేదు. లేకుంటే, రూపాయి మారకపు విలువను పెంచే

* ఇంతకు మునుపే ఉటంకించడం జరిగింది. పే. 16
+ ఇంతకు మునుపే ఉటంకించడం జరిగింది. పే. 4

విధానాన్ని వివరించగలగటం ఎలా సాధ్యమయ్యేది? భారత దేశంలో ధరలు పెరగడం ద్వారా రూపాయి విలువబాగా తగ్గిపోయిందన్న వాస్తవం గురించి భారత కరెన్సీపై నియమించిన స్మిత్ కమిటికి # భారత ప్రభుత్వానికి $ స్పష్టంగా తెలుసు.

ఈ వాస్తవం దృష్ట్యా, 1 షిల్లింగ్ 4 పెన్నీల స్టెర్లింగ్‌ను కొనుగోలు చేయగల శక్తి రూపాయికి లేనప్పుడు దాని స్వర్ణ విలువను 2 షిల్లింగుల బంగారానికి పెంచడమన్న ప్రశ్నే తలెత్తదు. భారత మారకపు విలువను స్థిర పరచడం గురించి కమిటీ అసందర్భ ప్రలాపాలకు పాల్పడింది. రూపాయిని బంగారానికి ముడిపెట్టాలనే కమిటీ ప్రయత్నం కూడా అస్వాభావికమైన ప్రయత్నంగానే పరిగణించాలి. ప్రొఫెసర్ మార్షల్ భాషలో చెప్పాలంటే స్థిరమైన మారకపు విలువ అనేది ప్రపంచంలోని రైల్వే మార్గాలన్నిటిని ప్రధాన మార్గంతో ఐక్యం చేయడంలాంటిదే. స్థిరమైన మారకపు విలువ నుంచి ఆశిస్తున్నది ఇదే కనుక అయినట్లయితే, "ప్రధాన మార్గం" కాకుండా పోయిన బంగారంతో రూపాయిని ముడి పెట్టడం వల్ల కలిగే ఉపయోగ మేమిటి? ధరలను కొలిచేందుకుగాను ప్రామాణికంగా ఉపయోగపడే స్థిరమైన మారకపు విలువను ప్రజలు కోరుకుంటున్నారు. రూపాయిని బంగారంతో ముడిపెట్టడంలో స్టెర్లింగ్ నుంచి రూపాయిని వేరు చేయడం అనే అంశం ఇమిడి ఉంది. ఇక్కడ ప్రధానమైంది స్టెర్లింగే కాని బంగారం కాదు. బంగారం కంటే స్టెర్లింగ్‌కు ప్రాముఖ్యతను ఇచ్చే ఈ విధానమేనా మారకపు విలువలో స్థిరత్వాన్ని తీసుకు రాగలిగేది? స్టెర్లింగ్, రూపాయి ధరలు కలసికట్టుగా పయనించగలిగేటట్లు చేయగలిగినప్పుడే ఇటువంటి విధానం విజయవంతం అవుతుంది. ఈ విషయాన్ని ముందుగా ఆకళింపు చేసుకోవాలి. ఎందుకంటే, అలా చేయగలిగినప్పుడే వాటి మధ్య పరస్పర మార్పిడి నిష్పత్తి ఒకలాఉంటుంది. స్టెర్లింగ్ పై భారత ప్రభుత్వానికి ఏపాటి నియంత్రణ ఉంది? తాము కోరుకున్న ఫలితాన్ని ఇచ్చేందుకు వీలుగా భారత ప్రభుత్వం మహా అయితే రూపాయిని నియంత్రించ గలుగుతుంది. కాని స్టెర్లింగ్ ప్రతికూలంగా చలించడం వల్ల అదంతా నిష్ఫలమై పోతుంది. రూపాయిని స్టెర్లింగ్‌తో ముడిపట్టే విధానం అధిక వాంఛనీయమే అయినప్పటికీ అది అధిక సమస్యాత్మకమై ఉండేది. కాని అదంత వాంఛనీయమా?

ఇప్పుడు స్థిరీకరణ సమస్య అనేది ప్రధానంగా రెండు ద్రవ్యాల కొనుగోలు శక్తి మధ్య ఉండే సమానత అసాధారణ విచలనాలకు గురికాకుండా నియంత్రించే సమస్య. భారత దేశం విషయంలో రూపాయి - స్టెర్లింగ్‌ల కొనుగోలు శక్తి సమానతలో ఎటువంటి అసాధారణ విచలనాలు లేవు. పైపెచ్చు భారత మారకపు విలువ స్టెర్లింగ్ మారకపు విలువతో దాదాపు సమానంగా చలిస్తోంది. అందువల్ల మారకపు స్థిరత్వ విధానాన్ని

# నివేదిక, పేపే. 19-21

$ భారతదేశంలో ధరల చలనం గురించి ప్రభుత్వ మెమోరాండం. 1919 కరెన్సీ కమిటీ నివేదిక అనుబంధం XXVIII.

ప్రారంభించేందుకు తగిన ప్రాతిపదికే లేదు. కాని ఒక వేళ అసాధారణ విచలనాలే ఉన్నాయని అనుకొని, రూపాయి మారకపు విలువ దాని సాధారణ కొనుగోలు శక్తి స్థాయికి తిరిగి రాలేక పోవచ్చునని కమిటీ విశ్వసించినట్లయితే, అటువంటప్పుడు రూపాయి కొనుగోలు శక్తి పరిధిలోనే రూపాయి మారకపు విలువను కమిటీ నిర్ణయించి ఉండాల్సింది. కాని రూపాయికి కమిటీ నిర్ణయించిన విలువ దానికీనాడు లేదు. రూపాయి కొనుగోలు శక్తి కంటే అత్యధికమైన విలువను రూపాయికి ఇవ్వడం ద్వారా, కమిటీ రూపాయిని స్థిరపరచడమనే సాధారణ సమస్యకు రూపాయి వాస్తవ విలువను పెంచడమన్న అతి పెద్ద సమస్యతో ముడి పడి ఉన్న పరిష్కారాన్ని సృష్టించింది. రూపాయి వాస్తవవిలువను పెంచడమన్న ఈ లక్ష్యాన్ని ఏ విధంగా సాధించాలి? కమిటీ ఈ సమస్యను ఎన్నడూ పట్టించుకోలేదు. ఎందువల్ల? వెండి ధర పెరిగినందువల్లనా? కావచ్చు. వెండి స్వర్ణ విలువను మార్చవలసినంత అధికంగా వెండిధర శాశ్వతంగా పెరిగింది అని కమిటీ దృఢంగా విశ్వసించిందా అనేది సందేహాస్పదమే. వెండి ధర పెరుగుదలను పరిశీలించిన వారెవరైనా, ఆ పెరుగుదల లాభాల నాశించి జరిపిన ఊహాత్మక పెరుగుదలే తప్ప శాశ్వతమైంది కాదని తెలుసుకోగలుగుతారు.

## పట్టిక XLI

స్టెర్లింగ్ (పెన్స్)లో వెండి ధర*

| సంవత్సరం | అధికం | అల్పం | సరాసరి | వైవిధ్య పరిమితి |
|---|---|---|---|---|
| 1913 | 29 3/8 | 25 15/16 | 27 9/16 | 3 7/16 |
| 1914 | 27 3/4 | 22 1/8 | 25 5/16 | 5 5/8 |
| 1915 | 27 1/4 | 22 5/16 | 23 11/16 | 4 15/16 |
| 1916 | 37 1/8 | 26 11/16 | 31 15/16 | 10 7/16 |
| 1917 | 55 | 35 11/16 | 40 7/8 | 19 11/16 |
| 1918 | 49 1/2 | 42 1/2 | 47 9/16 | 7 |
| 1919 | 79 1/8 | 47 3/4 | 57 1/16 | 31 3/8 |
| 1920 | 89 1/2 | 38 7/8 | 1 7/16 | 50 58/8 |
| 1921 | 43 3/8 | 30 5/8 | 37 | 12 3/4 |

వెండిధరలో వచ్చిన పెరుగుదల ఊహాత్మక పెరుగుదల కాదని అనుకొందాం. అప్పుడు రూపాయి విలువలో పెరుగుదల వచ్చి ఉండేదా? సమస్యను గుర్తించడంలో కమిటీ భయంకరమైన తప్పు చేసింది. కమిటీముందుంచబడిన వాస్తవాలను చూసినప్పుడు, కేవలం ధరల చలనానికి సంబంధించిన జ్ఞానంతో వెండి ధర పెరిగింది కాబట్టి రూపాయి విలువ పెరిగిందనే నిర్ణయానికి ఎవరైనా ఎలా రాగలుగుతారనేది అర్థం చేసుకోవడం

కష్టం. వాస్తవంలో అసలు జరిగిందేమిటంటే వెండి, బంగారాలతో సహా సాధారణ వస్తువులన్నిటి కొనుగోలు విషయంలోనూ రూపాయి విలువ పడిపోయింది. వెండి విలువ పెరగడమూ అంటే రూపాయి విలువ పడిపోవడమే. ఈ సత్యాన్ని ఈ క్రింది పట్టిక నిరూపిస్తుంది :

పట్టిక XLII

రూపాయి తరుగుదల

| తేదీ | బంగారు కడ్డి ధర భారతదేశంలో (బొంబాయి) తులానికి 180 గ్రా | | భారతదేశంలో (బొంబాయి)వెండి ధర వంద తులాలకు | | ధరల సూచిక సంఖ్య (భారతదేశంలో) 1913 = 100 |
|---|---|---|---|---|---|
| | రూ. | అ. | రూ. | అ | |
| 1914 | 24 | 10 | 65 | 11 | -- |
| 1915 | 24 | 14 | 61 | 2 | 112 |
| 1916 | 27 | 2 | 78 | 10 | 125 |
| 1917 | 27 | 11 | 94 | 10 | 142 |
| 1918 | జూలై 34 | | (మే 16) 117 | 2 | 178 |
| | | | (నవంబర్ 28) 82 | 10 | -- |
| * ఆగష్టు | 30 | 0 | -- | | -- |
| * సెప్టెంబర్ | 32 | 4 | -- | | -- |
| 1919 మార్చి. | 32 | 0 | 113 | 0 | 200 |

ఈ విధంగా, వెండి విలువ పెరుగుదల అనేది రూపాయి విలువ తరుగుదల, ధరల సాధారణ పెరుగుదలలో ఒక భాగం. రూపాయి స్వర్ణ విలువను ఒక సావరిన్ 10 రూపాయిలకు సమానమయ్యేటట్లు పెంచాలని కమిటీ అభిలషించింది. మార్కెట్‌లో ఒక సావరిన్‌ను కొనుగోలు చేయడానికి ఇంతకు రెట్టింపు మొత్తంలో రూపాయిలను ఇవ్వవల్సి వస్తున్న సమయంలో కమిటీ పై విధంగా అభిలషించింది. బంగారంలో రూపాయి విలువ తరుగుదల ఎంతగా ఉందంటే కమిటీ తన నివేదికను సమర్పించే కొద్ది నెలల ముందు స్టేట్స్‌మన్ (కలకత్తా పత్రిక) ఈ విధంగా రాసింది:-

"సావరిన్‌తో మీరు దేశంలోకి అడుగుపెట్టినట్లయితే ప్రభుత్వం దానిని మీ నుంచి తీసుకొని పదకొండు రూపాయిల మూడణాలు చెల్లిస్తుంది. సావరిన్‌ను మీరు కరెన్సీ కార్యాలయానికి తీసుకెళితే మీకు పదిహేను రూపాయిలు లభిస్తాయి. అలా కాకుండా

* కిర్క్‌ల్డీ "బ్రిటిష్ వార్ ఫైనాన్స్", 1921 పు. 35 నుండి. 1921 అంకెలు ఇండియన్ పేపర్ కరెన్సీ రిపోర్టు నుండి.

మీరు దానిని బజారుకు తీసుకెళితే దానిని ఇరవై ఒక్క రూపాయిలకు తీసుకునే కొనుగోలుదార్లు మీకు కనిపిస్తారు."

ఈ వాస్తవాలు చాలా వరకూ సరైనవేనని భారత ప్రభుత్వ ఆర్థిక శాఖ అంగీకరించింది.+ అయినప్పటికీ, ఈ వాస్తవాలను ముందుంచుకునే కమిటీ రూపాయికి 2 షిల్లింగుల బంగారం విలువను సిఫారసు చేసింది. రూపాయిని వెండితో కలగాపులగంచేసి కమిటీ గందరగోళ పడింది. అందువల్ల అది రూపాయిని చెలామణిలో ఉంచే సమస్యకు రూపాయి స్వర్ణమారకపు విలువను పెంచే సమస్యకు గల తేడాను గుర్తించడంలో విఫలమైంది. రూపాయి విలువ పెరిగినప్పుడే రూపాయి స్వర్ణ మారకపు విలువను పెంచడమనేది వర్తిస్తుంది. అయితే, పెరిగింది రూపాయిలలో వెండి విలువే కాని రూపాయిల విలువ కాదు. అందువల్ల ఆచరణ సాధ్యమైన ఏకైక పరిష్కారమేమిటంటే రూపాయి నాణ్యతను తగ్గించడమే. ఇతర సరుకుల మాదిరిగానే వెండిని కూడా రూపాయిలలో కొలవదగిన సరుకుగా కమిటీ పరిగణించి ఉన్నట్లయితే బహుశా అది తాను చేసిన తప్పును చేసి ఉండేది కాదు. సాధారణ కొనుగోలు శక్తి అనేది తాను పరిశీలించిన విషయంలో కీలకమైన అంశం కాగలదని కమిటీ ఏనాడూ అనుకుని ఉండదు. దాని దృష్టిలో, నివేదికను రూపొందిస్తున్న సమయంలో భారతదేశానికి ఉన్న అనుకూల వాణిజ్య సమతౌల్యమే రూపాయి మారకపు విలువను పరిరక్షించడానికి అవసరమైన ప్రధాన అంశం. మారకపు ప్రమాణంపై తన సాధారణ అభిప్రాయాలను తెలియచేసే క్రమంలో కమిటీ ఈ విధంగా వ్యాఖ్యానించింది.

"రూపాయి విలువ 1 షిల్లింగ్ 4 పెన్నీల కంటె తక్కువకు దిగజారకుండా నిరోధించడంలో సమర్థవంతంగా పనిచేయగలుగుతుందని వ్యవస్థ రుజువుచేసుకుంది. అనుకూల వాణిజ్య సమతౌల్యంతో ఎగుమతి దేశంగా ఉన్న భారతదేశ స్థితిలో చెప్పుకోతగిన మార్పులు వస్తేతప్ప ఈ విషయంలో వ్యవస్థ విఫలమవగలదని అనుమానించడానికి ఆస్కారం లేదు."*

ఈ విధమైన దృక్పథాన్ని కలిగి ఉన్న కమిటీ, అనుకూల వాణిజ్య సమతౌల్యత 1షిల్లింగ్ స్వర్ణమారకపు విలువను కాపాడగలిగినప్పుడు, అదే విధమైన అనుకూల వాణిజ్య సమతుల్యత 2 షిల్లింగ్‌ల స్వర్ణమారకపు విలువను ఎందుకు పరిరక్షించలేదు? అని ప్రశ్నించడం సర్వసహజమైన విషయమే.

ఇటువంటి కల్పనాత్మక సిద్ధాంతంపై ఆధారపడితేనే, కమిటీ సిఫారసులను అమలుచేయాల్సిన అవసరం సమయం తీరిపోయిన తరువాత కూడా వాటిని ఎందుకు

---

+ సిన్హా ప్రశ్నకు సెప్టెంబరు 23న హోవార్డ్ ఇచ్చిన సమాధానం ఎస్.ఎల్.సి.పి. వాల్యూమ్ LVII పే. 417.

* నివేదిక పే. 33

అమలుచేశారు అనేదానికి వివరణ ఇవ్వగలుగుతాం. రూపాయి వాస్తవ విలువ దాని మార్కెట్ విలువను అధిగమించినప్పటికీ, భారతదేశంలో పెద్ద మొత్తంలో ఉన్న రూపాయిల పరిమాణం దృష్ట్యా రూపాయి చెలామణిలోంచి మొత్తంగా మాయమయ్యే ప్రమాదం లేదు.* మొత్తం రూపాయిలను కరగబెట్టడం జరిగి ఉండేది కాదు. అక్రమమైన చట్ట వ్యతిరేక స్వభావం నిరంతరంగా ప్రబలి రూపాయి నాణాలను కరగబెట్టడాన్ని నిషేధిస్తూ ప్రభుత్వం జారీచేసే ఆదేశాలను ఉల్లంఘించే స్థితి దాపురించి ఉండేది. కమిటీ తన నివేదికను సమర్పించిన సమయంలో (1919 డిసెంబర్) వెండి ధర నిస్సందేహంగా అత్యధిక స్థాయిలో ఉంది. అయితే కమిటీ నివేదికపై ప్రభుత్వ చర్య తీసుకున్న సమయంలో అంటే 1920లో వెండి ధర పతనమవుతోంది. నిజానికి, 1920 ఆగస్టు 31న రూపాయి స్వర్ణ విలువను మార్చేందుకు కౌన్సిల్‌లో బిల్లును ప్రవేశపెట్టిన సమయంలో తులం బంగారం 23 1/4 రూపాయిలకు అమ్ముడవుతోంది. ఈ బిల్లు ద్వారా సావరిన్‌ను పదిరూపాయిలకు సమానం చేస్తే తులం బంగారం మార్కెట్ ధర 15-14-0 రూపాయిలు అయి ఉండేది. అంటే రూపాయికి మార్కెట్‌లో ఉన్న స్వర్ణ నిష్పత్తికి టంకశాల నిష్పత్తికి మధ్య 7 1/2 రూపాయిలు లేదా 33 శాతం తేడా ఉంది. అంతేకాకుండా వెండి ధర 44 పెన్నీలు పడిపోయింది. కాబట్టి రూపాయి చెలామణిలోంచి మాయమయ్యే ప్రమాదం లేదు.* అయితే, రూపాయి స్వర్ణ నిష్పత్తిలో ఇంతటి తేడా ఉన్నప్పటికీ, ప్రభుత్వం రూపాయికి అధిక స్వర్ణ విలువను నిర్ణయించాలని వేగిరపడింది. ప్రభుత్వం ఈ విధంగా వేగిరపడటానికి కారణం ఆర్థికపరమైన అంశమేనన్నది సుస్పష్టం. రాబోతున్న రాజ్యాంగ మార్పులు బ్రిటిష్ ఇండియాలో కేంద్ర - రాష్ట్రాలు ఆర్థిక కార్యకలాపాలను పూర్తిగా వేరు చేసి వాటి మధ్య సంపూర్ణ విభజనను తీసుకురానున్నాయి. పాత ఆర్థికవ్యవస్థ క్రింద రాష్ట్రాలకు ఆర్థిక వనరులను పంపకం చేసే ప్రతిసారీ కేంద్ర ప్రభుత్వం సింహభాగాన్ని తీసుకుంటుండేది. ఇది కాకుండా, తన వనరుల ద్వారా తీరకుండా పోయిన అవసరాలను తీర్చుకునేందుకు గాను కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాల నుంచి చందాల రూపంలో నిధులను వసూలు చేసేందుకు వాటిపై "ఉపకార" పన్నును విధిస్తుండేది. నూతన రాజ్యాంగం క్రింద కేంద్రానికి ఈ అధికారం లేకుండా పోతుంది. అందువల్ల కేంద్రప్రభుత్వం ఈ నష్టాన్ని పూడ్చుకునేందుకు, ఎవరికీ భారంగా కనిపించని ఒక ఆదాయ మార్గాన్ని వెదుకులాడే ప్రయత్నంలో పడింది. మారకపు విలువను అధికం చేయడమే అందుకు సరైన మార్గంగా కనిపించింది. ఎందుకంటే, 'హోమ్ చార్జీలపై' పెద్ద ఎత్తున పొదుపు చేసేందుకు వీలుగా మారకపు విలువను అధికంగా నిర్ణయించడం జరిగింది. అయితే ఆర్థిక కార్యకలాపాల దృష్ట్యా ఈ అధిక మారకపు విలువ తప్పనిసరి అయినప్పుడు

+ 1919 కమిటీ ముందు కీన్స్ ఇచ్చిన సాక్ష్యం ప్రశ్న 2665-68

* భారత నాణాల (సవరణ) బిల్లుపై టాటా ప్రసంగం, ఎస్. ఎల్. ని.పి., సంపుటి LIX పే. 112.

ఆ అధిక మారకపు విలువను పరిరక్షించడమెట్లా?+ కమిటీ నివేదికపై చర్య తీసుకునేందుకు ప్రభుత్వం ఉపక్రమించిన సమయంలో వెండి ధర పడిపోయి, రూపాయి తన స్వర్ణ విలువను కోల్పోయే స్పష్టమైన సూచనలు కనిపించడమే కాకుండా, వాణిజ్య సమతుల్యం కూడా భారతదేశానికి ప్రతికూలంగా మారింది. అయినప్పటికీ, త్వరలోనే వాణిజ్య సమతుల్యం భారతదేశానికి అనుకూలంగా మారి 2 షిల్లింగుల రూపాయి స్వర్ణ విలువను కొనసాగించేందుకు సహాయకారి కాగలదనే నమ్మకంతో వేగిరిపాటుగా వ్యవహరించి బిల్లును చట్టంగా ఆమోదించారు. బిల్లు విషయంలో ప్రభుత్వ అంచనాలకు ఇదే సరైన అన్వయింపు అవుతుంది. కరెన్సీ వ్యవస్థ వైఫల్యత గురించి వివరణ ఇస్తూ బెంగాల్ ఛాంబర్ ఆఫ్ కామర్స్‌కు ప్రభుత్వం రాసిన లేఖలోని ఈ క్రింది భాగం ఈ విషయాన్ని స్పష్టం చేస్తోంది. *వాణిజ్యాన్ని పునరుద్ధరించేందుకు అంతర్జాతీయ పరపతిని మంజూరు చేయవలసిన ఆవశ్యకత గురించి వివరించిన తరువాత ఆ లేఖ ఇలా పేర్కొంది:-

"మారకపు విలువను పటిష్టపరచడానికి .... ఇక వారిప్పుడు (అంటే భారత ప్రభుత్వం) పరిణామాల సహజక్రమంపైన, తగ్గిన దిగుమతులతో కూడిన అనుకూల ఎగుమతి పరిస్థితులు తిరిగి నెలకొనడం పైన మాత్రమే ఆధారపడవచ్చు. ప్రస్తుత ప్రపంచ వాణిజ్య పరిస్థితులలో స్థిరత్వం అనేది సాధ్యం కాదని గత అనుభవం రుజువు చేసింది. అయితే కరెన్సీ కమిటీలో సూచించిన మారకపు విలువను స్థిరపరచడానికి .... సహజ పరిస్థితులు తప్పక అనుమతిస్తాయని భారత ప్రభుత్వం భావిస్తోంది."

మారకపు విలువ పతనమవడానికి కారణం రూపాయి కొనుగోలు శక్తి తక్కువగా ఉండటమా లేక వాణిజ్య సమతౌల్యం ప్రతికూలంగా ఉండటమా? ఇక్కడ ఒక విషయాన్ని తప్పకుండా పేర్కొవాలి. అదేమిటంటే, మారకపు విలువ పతనమవడానికి ప్రతికూల వాణిజ్య సమతౌల్యం కారణమని చెప్పడం భారత అధికారులకు కొత్త విషయం. 1873, 1893లలో మారకపు విలువ పతనమవడ మనేది సహజమైన ఘటన. అయితే భారత అధికారులెవరూ ప్రతికూల వాణిజ్య సమతౌల్యమే దీనికి కారణమని ఎన్నడూ చెప్పలేదు. 1907, 1914, 1920లలో మారకపు విలువ పతనమవ్వడానికి గల కారణాల గురించి ప్రతికూల వాణిజ్య సమతౌల్య సిద్ధాంతం సంపూర్ణ వివరణ ఇవ్వగలదా? దేశ వాణిజ్య వ్యవహారాలలో దృశ్యాదృశ్య అంశాలన్నిటినీ పరిగణనలోకి తీసుకుంటే దేశ వాణిజ్య లాభనష్టాల పట్టిక సమంగా ఉండాలి. మారకపు విలువ పతనమవడానికి ప్రతికూల వాణిజ్య సమతౌల్యమే

+ భారతీయ మారకపు విలువను 2 షి. బంగారానికి పెంచడంలో గల ఈ ఉద్దేశ్యాన్ని భారత మారకపు విలువపై ఇటీవల జరిగిన చర్చలలో పూర్తిగాల విస్తరించడం జరిగింది. అయితే రివర్స్ కౌన్సిళ్ళ తీర్మానంపై జరిగిన చర్చలో పాల్గొంటూ కౌన్సిల్‌లోని ఆర్థిక సభ్యుడు 1920 మార్చి 10న చేసిన ప్రసంగంలో ఈ విషయాన్ని బయటపెట్టారు. ఎస్.ఎల్.సి.పి. సంపుటి. LVIII, పే. 1292

* ఈ లేఖ 1920 నవంబర్ 20 వ తేదీ నాటి టైమ్స్ ఆఫ్ ఇండియా పత్రికలో ప్రచురితమైంది పే.

కారణమని చెప్పే సిద్ధాంతం భారత కరెన్సీ నివేదికలకు జతపరచిన వివరణలన్నిటిలోనూ కనిపిస్తుంది. అయితే ఈ నివేదికలు ఒక అంశం తరువాత మరొక అంశాన్ని ఇలా వరుసగా ప్రతి భారత ఎగుమతికి ఏ విధంగా దిగుమతుల ద్వారా చెల్లింపులు జరిగాయో వివరిస్తూ, ఆఖరుకు మారకపు విలువ పతనమైన సంవత్సరాలలో కూడా భారతదేశం నుంచి 'వలస' పోవడమనేది లేదని స్పష్టం చేసి మరీ నొక్కిచెప్పాయి. విచిత్రమైన విషయమేమిటంటే ఈ నివేదికలే ప్రతికూల వాణిజ్య సమతౌల్యం గురించి పదే పదే పేర్కొన్నాయి. భారత ఎగుమతులన్నిటికీ చెల్లింపులు జరిగాయని అంగీకరిస్తే ఇక మిగులు అనే దాని గురించి మాట్లాడేందుకు ఏం మిగిలి వుందని. ధనం చెల్లింపులు జరిగిన వాణిజ్య భాగాన్ని 'మిగులు' అని ఎందుకు పిలవాలి? దేశ వాణిజ్య కార్యకలాపాలలోకి ప్రవేశించే కత్తులు కటార్ల గురించో మరో వస్తువు గురించో అయితే ఇలా మిగులు వాణిజ్యం అని మాట్లాడవచ్చు. రెండు దేశాల వాణిజ్య లావాదేవీలలోకి ఏ మేరకు ధనం ప్రవేశిస్తుంది అనే అంశం, వస్తువుల విషయంలో మాదిరిగానే, వాటి సాపేక్ష విలువలపై ఆధారపడి ఉంటుంది. దేశం నుంచి అధికంగా ధనం బయటకు పోయిందీ అంటే దానర్థం అది ఇతర వస్తువుల కంటె చౌక అయిందన్నమాట. కాని, వస్తువుల ఎగుమతుల కంటె వస్తువుల ఎగుమతులు ఎక్కువ అయ్యాయి అనే అర్థంలో, ప్రతికూల వాణిజ్య సమతౌల్యం ఉందీ అని అంటే, ఎగుమతులు ఎందుకు పడిపోయాయి, దిగుమతులు ఎందుకు పెరిగిపోయాయి? అనే ప్రశ్న తలఎత్తుతుంది. మరో మాటలో చెప్పాలంటే సాధారణ వాణిజ్య సమతౌల్యతాస్థితి ఉన్నప్పుడు ప్రతికూల వాణిజ్య సమతౌల్యం ఉండటానికి గల కారణమేమిటి? దీనికి ఎటువంటి అధికారిక వివరణా లేదు. నిజానికి, ఇటువంటి ప్రశ్న ఎదురుకాగలదని కూడా అధికారులు ఊహించలేదు. కాని ఈ ప్రశ్న అత్యంత మౌలికమైనది. పైన చెప్పిన అర్థంలో ప్రతికూల వాణిజ్య సమతౌల్యం ఉంది అంటే దేశం అమ్మకాలకు ఉత్తమ మార్కెట్‌గాను కొనుగోళ్ళకు అధమ మార్కెట్ గాను మారిందని మరొక విధంగా చెప్పడమే. బయటనున్న ధరల స్థాయి కంటె మార్కెట్‌లో ధరల స్థాయి అధికంగా ఉన్నప్పుడే మార్కెట్ అమ్మకాలకు ఉత్తమంగాను కొనుగోళ్ళకు అధమ మార్కెట్ గాను ఉంటుంది. అందువల్ల మారకపు విలువ పతనమవ్వడానికి ప్రతికూల వాణిజ్య సమతౌల్యత కారణమై, బయట ధరల కంటె అంతర్గత ధరలు అధికంగా ఉండటం ప్రతికూల వాణిజ్య సమతౌల్యతకు కారణమైనట్లయితే అప్పుడు మారకపు విలువ పడిపోవడం అనేది కరెన్సీ కొనుగోలు శక్తి పడిపోవడం తప్ప మరింకేం కాదు. అది ఒక విధంగా ధరల పెరుగుదలే. మారకపు విలువ పతనానికి ప్రతికూల వాణిజ్య సమతౌల్యతను ఒక వివరణగా చెప్పడం అంతిమ వివరణకు ముందు దశ అవుతుంది. సమస్యను ఎంతగా చుట్టుతిరిగి చెప్పాలని ప్రయత్నించినా మారకపు విలువ పతనం అనేది రూపాయి కొనుగోలు శక్తిలో వచ్చిన పతన ఫలితమేనని చివరకు నిర్ణయానికి రాక తప్పదు.

రూపాయి కొనుగోలు శక్తి పతనమవ్వడానికి గల కారణమేమిటి? అసంబద్ధంగా లేకపోయినా గందరగోళంగా ఉన్న ధరల విచారణ సంఘం నివేదిక, * భారతదేశంలో ధరల పెరుగుదలకు పలు ఇతర కారణాలతోపాటుగా, జనాభాకు అనుగుణంగా వస్తువుల సరఫరాలు పెరగకుండా తరగడం కూడా ఒక కారణమని పేర్కొంది.+ కరెన్సీ విలువను ప్రధానంగా నిర్ణయించేది దాని పరిమాణమే నన్న సర్వామోదిత సిద్ధాంతం దృష్ట్యా చూస్తే, ఈ కమిటీ అనుసరించిన తార్కిక పద్ధతి కొంచెం ఆశ్చర్యం కలిగించే విధంగా ఉంది. ధరల పెరుగుదలను వివరించడానికి కమిటీ ఈ కారణాన్నే ప్రత్యేకించి ఎందుకు ఎంచుకుందో సులభంగానే ఊహించవచ్చు. భారత కరెన్సీ నిర్వహణకు సంబంధించి ప్రభుత్వ స్థితి అతి సున్నితమైనది. అప్పటికే కాగితపు కరెన్సీ జారీచేసే అధికారం ప్రభుత్వం చేతుల్లో ఉంది. టంకశాలల మూసివేతద్వారా రూపాయి కరెన్సీని జారీచేసే బాధ్యతను కూడా ప్రభుత్వమే చేపట్టింది. కాగితపు కరెన్సీ, రూపాయి కరెన్సీ ఇలా మొత్తంగా కరెన్సీ జారీపై నియంత్రణను కలిగి ఉండటం వల్ల, కరెన్సీ వల్ల కలిగే ఏ పరిణామాలకైనా ప్రభుత్వం నేరుగా బాధ్యత వహించాల్సి వచ్చింది. అంతే కాకుండా నిష్టగా ప్రతిపక్షం చేస్తున్న విమర్శలను కూడా ప్రభుత్వం నిరంతరంగా ఎదుర్కుంటోందన్న విషయాన్ని కూడా మరువకూడదు. ఈ పరిస్థితి వల్ల ప్రభుత్వం బహుజాగ్రత్తగా వ్యవహరిస్తూ, తాను అంగీకరించే విషయం గురించి ఆచి తూచి ఆలోచించి మరీ అడుగు వేసింది.1811లో హార్నర్ తీర్మానంపై జరిగిన చర్చలో పాల్గొంటూ లార్డ్ కాజల్‌రీఘ్, అధికంగా జారీ చేయడం వల్ల బ్యాంకు నోట్లు విలువ తగ్గిపోయిందని పేర్కొంటూ, విలువ తరుగుదల వాస్తవమే అయినప్పటికీ దానిని కామన్స్ సభ అంగీకరిస్తే నెపోలియన్ ఏం చేస్తారు అనే విషయం గురించి కామన్స్ సభ ఆలోచించాలని కోరారు. భారత ప్రభుత్వం కూడా దాదాపుగా అదే స్థితిలో ఉంది. తాను ఈ సూత్రాన్ని అంగీకరిస్తే ప్రతిపక్షం ఏం చేస్తుంది, ఆ సూత్రాన్ని అంగీకరిస్తే ప్రతిపక్షం ఏం చేస్తుంది అనే దాని గురించి ప్రభుత్వం ఆలోచించాల్సి వచ్చింది. ధరల పెరుగుదలకు వస్తువుల కొరతే కారణమని కమిటీ ఏ విధంగా అయితే కారణం చెప్పిందో, అదే విధంగా మారకపు విలువ పతనానికి ప్రతికూల వాణిజ్య సమతౌల్యం కారణమని ప్రభుత్వం చెప్పింది. ఈ రెండు సిద్ధాంతాలు కూడా పరిణామాలకు గల కారణాలను ప్రభుత్వ నియంత్రణలు లేని అంశాలుగా చూపి, ప్రభుత్వంపై ఎటువంటి అపవాదు రాకుండా చేశాయి. వాణిజ్య సమతౌల్యం ప్రతికూలంగా మారితే ప్రభుత్వం ఏం చేయగలుగుతుంది? వస్తువుల సరఫరా తగ్గిపోతే అది ప్రభుత్వం తప్పా? ఇటువంటి భారీ

* భారతదేశంలో ధరల పెరుగుదల గురించి విచారణ జరిపేందుకు దత్తా, షెరాస్, గుప్తాలతో 1910లో ఈ కమిటిని నియమించారు. వీరిలో దత్తా, గుప్తా భారత ప్రభుత్వ ఆర్థిక శాఖ సభ్యులు కూడా కావడంతో ఈ కమిటిని దాదాపుగా అధికారిక కమిటీగా పరిగణించవచ్చు. ఈ కమిటీ విచారణ ఫలితాలు ఐదు సంపుటాలలో 1914లో ప్రచురితమైంది. మొదటి సంపుటంలో దత్తా సంతకం చేసిన నివేదిక ఉంది.

+ నివేదిక, పేరాలు 126-27 చూడండి.

ప్రశ్నల మాటున ప్రభుత్వం బహు జాగ్రత్తగా తప్పించుకుంది! *

భారతదేశంలో ధరల పెరుగుదలకు కరెన్సీ అధికంగా ఉండటమే కారణమన్న వివరణను కమిటీ చెప్పిన కారణ వివరణ చెల్లకుండా చేయగలదా? ధనానికి, వస్తువులకు మధ్య ఉండే (మారకపు) సమానత ఫలితమే ధన విలువ. ఇందులో వస్తుభాగం, ధన భాగం అనే రెండు భాగాలున్నాయి. మారకపు సమానత మార్పుకు గురైనప్పుడు అంటే సాధారణ - ధరల స్థాయిలో మార్పు వచ్చినప్పుడు వీటిలో ఏది కీలకపాత్ర వహిస్తుందన్న విషయంపై ఆర్థికశాస్త్రవేత్తల మధ్య చిరకాలంగా వివాదం ఉంది. ధనవిలువను లేదా దాని కొనుగోలు శక్తి గురించి చెప్పేటప్పుడు ధన భాగం కన్నా వస్తుభాగమే దానిని నిర్ణయించే ప్రధాన కారణమని వస్తుభాగానికే ప్రాధాన్యం ఇచ్చే ఆర్థికవేత్తలు ఉన్నారు. వారి దృష్టిలో ధరలు పడిపోతే దానికి కారణం ధన కొరత కాదు. వస్తువుల పరిమాణం పెరగడం వల్లనే ధరలు పడిపోతాయని వారు భావిస్తారు. తిరిగి ధరలు పెరిగినప్పుడు కూడా వారు, దానికి కారణం వస్తువుల పరిమాణం తగ్గడమే తప్ప ధనపరిమాణం పెరగడం కారణం కాదని భావిస్తారు. ఇలా భావించుకునేందుకు అవకాశం ఉంది కాబట్టి కొంతమంది ఆర్థికవేత్తలు ఈ వాదన చేస్తారు. అంత మాత్రం చేత దీనికి భిన్నంగా ఉండే ధనపరిమాణ సిద్ధాంతాన్ని ఇది త్రోసిపుచ్చేసిందని ఊహించడం పొరపాటు. కాకపోతే అది ఇదే అంశాన్ని భిన్నంగా చెబుతుంది. ఈ ఆర్థికవేత్తలు చేస్తున్న వాదనలలోని బలహీనత ఎక్కడుందీ అంటే, వస్తువుల పెరుగుదల లేదా తరుగుదలతో పాటుగా కరెన్సీ పెరుగుదల లేదా తరుగుదల కూడా జరిగితే అప్పుడు దాని ప్రభావం ధరల పెరుగుదలపై ఏ విధంగా ఉంటుంది అనే విషయాన్ని వీరు గుర్తించడం లేదు. కరెన్సీ పరిమాణంతోపాటుగా వస్తువుల పరిమాణం కూడా పెరిగినట్లయితే అప్పుడు ధరల స్థాయి పడిపోవడానికి ఎటువంటి కారణం ఉండి ఉండకూడదు. అదే విధంగా కరెన్సీపరిమాణంతో పాటుగా వస్తువుల పరిమాణం కూడా తగ్గిపోతే అప్పుడు ధరల స్థాయి పెరగడానికి ఆస్కారం ఉండి ఉండకూడదు. వస్తువుల వైపు నుంచి ఇచ్చే వివరణ, ధన విలువ వైపు నుంచి ఇచ్చే పరిమాణ వివరణకు ప్రతిరూపమే. ఈ దృష్టి కోణం నుంచి కమిటీ వాదనలను పునఃపరిశీలించినట్లయితే, భారతదేశంలో ధరల పెరుగుదలకు కారణం వస్తువుల సరఫరా తగ్గడంతోపాటుగా కరెన్సీ సరఫరా తగ్గకపోవడమేనని చెప్పుకోవచ్చు. క్లుప్తంగా చెప్పాలంటే కరెన్సీని అధికంగా జారీ చేయడం వల్లనే రూపాయి కొనుగోలు శక్తి పడిపోయింది. 1893లో టంకశాలలను మూసివేసిన నాటి నుంచి కరెన్సీ ధారాళంగా జారీ అవుతూనే ఉందడనంలో ఎటువంటి సందేహంలేదు.

* కరెన్సీని అధికంగా జారీచేయడం వల్లనే వస్తువులకు కొరత ఏర్పడిందనే అపవాదు నుంచి ప్రభుత్వాన్ని రక్షించడానికే ఈ రకమైన వివరణ ఇచ్చారు. అయితే కమిటీ నివేదికను సమీక్షిస్తూ ప్రభుత్వం దీనిని త్రోసిపుచ్చింది. ఈ వివరణను అంగీకరిస్తే భారతదేశం పేదదేశమవుతున్నట్లు ఆమోదించి నట్లవుతుందని ప్రభుత్వం భావించింది. అయితే ఆ కంగారులో భారతదేశంలో ధరల పెరుగుదలకు ధనం అధికంగా జారీచేయడం మినహా చెప్పిందుకు మరొక కారణం లేకుండా పోతుందన్న విషయాన్ని ప్రభుత్వం గ్రహించలేదు.

పోల్చి చెప్పాలంటే మొదటి దశలో మాత్రమే అంటే 1893-98 కాలంలోని కరెన్సీ విస్తరణ విషయంలో ఆగి ఆచితూచి వ్యవహరించే విధానాన్ని అనుసరించారు. దీనికి గల కారణం అందరికీ తెలిసిన వాస్తవమే. టంకశాలలను మూసివేసే నాటికే కరెన్సీ అధికంగా ఉంది. అయినప్పటికీ ఆ కాలంలో కరెన్సీ విస్తరణ జరకపోలేదు*. టంకశాలలను మూసివేసిన కారణంగా వెండి విలువ పతనమవ్వడం వల్ల టంకశాలలు మూసివేసే నాటికి ప్రజల వద్దనున్న వెండి విలువ తరిగిపోయింది. ఈ నష్టాన్ని లాభంగా మార్చుకునేందుకు ప్రభుత్వంపై వత్తిడి తెచ్చేందుకు, ప్రయోజనం పొందే వర్గాలు ఆందోళనను చేపట్టాయి. చివరకు, టంకశాలలను మూసివేయాలని ప్రభుత్వాన్ని బలవంతపెట్టిన సర్ జేమ్స్ మేకే (ఇప్పుడు లార్డ్ ఇంచ్‌కేప్) తిరిగి ప్రభుత్వాన్ని బ్యాంకుల నుంచి వెండిని తీసుకునే విధంగా ఒప్పించాడు. వెండిని నాణాలుగా ముద్రించి అప్పటికే ఎక్కువగా ఉన్న కరెన్సీకి మరికొంత కరెన్సీని అదనంగా చేర్చేకంటే నష్టానికైనా సరే వెండిని అమ్మేందుకు అనుమతించాల్సిందిగా కోరుతూ సెక్రటరీ ఆఫ్ స్టేట్‌కు ప్రభుత్వం ప్రతిపాదించింది. అయితే సెక్రటరీ ఆఫ్ స్టేట్ ఆ ప్రతిపాదనను తిరస్కరించడంతో వెండి నాణాలుగా ముద్రింపబడి అప్పటికే ఉన్న కరెన్సీకి మరికొంత అదనపు కరెన్సీ జోడింపబడింది. 1893-94లో కౌన్సిల్ బిల్లులను నిలిపివేయడంతో పెద్ద మొత్తంలో రూపాయిలు ఖజానాలలో తాత్కాలికంగా పోగుపడ్డాయి. ఇది ఆచరణలో కరెన్సీ సంకోచానికి దోహదపడింది. అయితే ఆ తరువాత ప్రభుత్వం వాటిని రైల్వే నిర్మాణంపై ఖర్చు చేయాలని నిర్ణయించింది. ఇది కరెన్సీ విస్తరణకు దారితీసే విధానమే. 1894 తరువాత కౌన్సిల్ బిల్లుల పునరుద్ధరణ కూడా ఇదే ఫలితాన్ని ఇచ్చింది. ఎందుకంటే బిల్లుల అమ్మకం ద్వారా మరికొంత అదనపు కరెన్సీ వచ్చి చేరుతుంది. స్వర్ణరుణాల ద్వారా హోమ్ ట్రెజరీ భరిస్తున్న భారీ వ్యయం దృష్ట్యా చూస్తే కౌన్సిల్ బిల్లుల అమ్మకాల పునరుద్ధరణ కొంతవరకూ క్షమించదగినదే. కాని కాగితపు కరెన్సీ నిల్వలోని విశ్వాసపు కరెన్సీ భాగాన్ని 8 కోట్ల నుంచి 10 కోట్లకు పెంచి+, తద్వారా 2 కోట్ల రూపాయి నాణాలను చెలామణి లోకి తేవడం ఏ మాత్రం క్షమించదగినది కాదు. ఎందుకంటే, ఈ చర్య కరెన్సీ విధానంపై కలుగచేసే ప్రభావాన్ని గురించి ఆర్థిక మంత్రి బొత్తిగా ఖాతరు చేయకపోగా, ఇలా వాదించారు:-

"కరెన్సీ నిల్వలను పెట్టుబడులుగా పెట్టే విషయమై చర్చించేటప్పుడు ఈ రకమైన బాహ్య అంశాలను పరిగణనలోకి తీసుకునే స్వేచ్ఛ మనకుందా అని నాకు కొంచెం సందేహంగా ఉంది." #

---

* హెచ్. ఎమ్. రోజ్. ది స్థైంఫ్ ఆఫ్ స్టాండర్డ్, కలకత్తా 1909, పే. పే. 16-17

+ 1896 XV చట్టం ద్వారా

# ఆర్థిక ప్రకటన, 1896-97, పే. 89

ఇలా, మొదటి దశలో ఇప్పటివరకూ చెప్పిన అదనపు కరెన్సీ చేర్పులను, రెండవ దశ 1900-1908లో వచ్చి చేరిన అదనపు కరెన్సీ చేర్పులతో పోల్చి చూస్తే లెక్కింపతగినంతగా లేవు. ప్రభుత్వం ద్వారా చెలామణిలోకి ప్రవేశించే కరెన్సీ పరిమాణంలో వివరీతమైన పెరుగుదల ఉండటమే ఈ రెండవ దశ లక్షణంగా ఉంది. ప్రభుత్వ విధానంపై నిష్ణాతుడైన విమర్శకుడైన కీన్స్, ఈ రెండవ దశలో రూపాయిల ముద్రణ గురించి మాట్లాడుతూ ఇలా పేర్కొన్నారు * :-

"1900లో రూపాయిల ముద్రణ గణనీయమైన స్థాయిలో తిరిగి ప్రారంభమైంది. కొత్త నాణాలకు స్థిరమైన వార్షిక డిమాండ్ ఉంది (1901-2లో డిమాండ్ అల్పంగాను, 1903-4లో అత్యధికంగాను ఉంది. అయితే అది ఏ సమయంలోనూ అసాధారణంగా లేదు) డిమాండ్ వేగం పుంజుకున్న 1903-4, 1905-6 కాలంలో కొంత ఇబ్బంది పడినప్పటికీ టంకశాలలు గరువుకు ముందే డిమాండ్‌కు అనుగుణంగా నాణాలను ముద్రించి ఇవ్వగలిగేవి. 1905 జూలై నుంచి ఈ డిమాండ్ నాణాలుగా ముద్రింపబడటానికి టంకశాలలకు వచ్చే పెండి సరఫరాలను మించిపోయింది. ..... దాంతో భయం పట్టుకొంది. ప్రభుత్వం తన విచక్షణాజ్ఞానాన్ని కోల్పోవడానికి ఈ కొద్ది మాత్రం భయం చాలు. పెచ్చు స్థాయిలో నాణాల ముద్రణను ఒకసారి ప్రారంభించిన తరువాత కనీస ఔచిత్యాన్ని కూడా పాటించకుండా వారు దానిని కొనసాగించారు.... 1906-7లో వ్యాపారం పెచ్చుగా ఉండే సీజన్ ఎలా ఉంటుందో కూడా ఎదురుచూడకుండా వేసవికాలమంతా వారు అధికంగా నాణాలను ముద్రించారు. 1907-8లో సంపన్నత ఎలా ఉంటుంది అని ఒక అంచనాకు రాకముందే, ఆ అంచనా కోసం ఎదురుచూడకుండా 1906 వేసవి కాలంలో మాదిరిగానే 1907 వేసవి కాలంలో కూడా నాణాల ముద్రణను వారు కొనసాగించారు" "కొన్ని సమాజాలు స్థిరమైన దాపంతో బిరును తాగినట్లుగా కరెన్సీని కూడా వినియోగించుకోగలవన్న రీతిగా" ప్రభుత్వం తన కరెన్సీ విధానాన్ని ఈ కాలంలోనే రూపొందించింది. ఈ కాలంలోనే కాగితపు కరెన్సీ విస్తరణ కూడా జరిగింది. 1903 వరకూ కరెన్సీ నోట్ల వినియోగం పరిమితంగా ఉండేది. అవి జారీ అయ్యే సర్కిల్స్‌కు వెలుపల అవి చట్టబద్ధ ద్రవ్యం కాకపోవడం, వాటిని జారీ చేసే సర్కిల్ కార్యాలయాలలో మాత్రమే వాటిని మార్చుకునే వీలుండటం కరెన్సీ నోట్ల పరిమిత వినియోగానికి కారణం. భారతదేశంలో కాగితపు కరెన్సీ విస్తరించకుండా ఇది తీవ్రంగా అడ్డుకుంది. 1903 నాటి VI చట్టం 5 రూపాయిల నోటును బర్మా మినహా మిగిలిన బ్రిటిష్ ఇండియా అంతటా చట్టబద్ధ ద్రవ్యంగా చేసింది. అంటే అది అన్ని సర్కిల్స్‌లోను చట్టబద్ధ ద్రవ్యం అయింది. అన్ని సర్కిల్ కార్యాలయాలలోను దానిని మార్చుకోవచ్చు. దీనితో పాటుగా, 1905 నాటి IIIవ చట్టం ద్వారా కాగితపు కరెన్సీ నిల్వలోని విశ్వాసపు కరెన్సీ భాగాన్ని 12 కోట్ల రూపాయలకు పెంచడం జరిగింది. మొదటి

* ఇంతకుముందే పేర్కొనడం జరిగింది చూ.పే 131-35

ఘటన నోట్ల చెలామణీని మాత్రమే పెంచింది. కాని ఈ రెండవ ఘటన రూపాయి కరెన్సీ విలువ తగ్గిపోవడానికి ప్రత్యక్షంగా సహకరించింది.

మూడవదశ (1909-14) మధ్యస్తంగా ఉన్నప్పటికీ, భారతదేశంలో కరెన్సీ విస్తరణ దృష్ట్యా చూస్తే ఇది ఏ విధంగానూ కరెన్సీ విస్తరణ మందగొడిగా సాగిన కాలం మాత్రం కాదు. ఈ మూడవ దశలోని మొదటి మూడు సంవత్సరాలలో రూపాయి నాణాల ముద్రణకు సంబంధించిన ఆవేశం అణచి ఉంచబడిందని పేర్కొనవచ్చు. 1910లో అదనపు నాణాల ముద్రణ జరగలేదు. 1911లో నాణాల ముద్రణ కొంచెం అదనంగా జరిగింది. 1909, 1912 సంవత్సరాలలో జరిగిన అదనపు నాణాల ముద్రణ 24 నుంచి 30 లక్షల వరకూ ఉంది. కాని చివరి రెండు సంవత్సరాలలో రూపాయి నాణాల ముద్రణ హఠాత్తుగా పెచ్చుపెరిగి, రూపాయి నాణాల మొత్తం 26 1/2 కోట్లకు చేరుకుంది. ఈ మూడవదశలో కాగితపు కరెన్సీ విస్తరణ కూడా పెద్ద స్థాయిలో జరిగింది. భారతదేశంలోని మిగిలిన ప్రాంతాలలో మాదిరిగానే బర్మాలో కూడా 1909లో 5రూపాయిల నోటు సార్వజనీనం చేయబడింది. ఈ సార్వజనీకరణ క్రమం ఈ మూడవదశలోని మిగిలిన సంవత్సరాలలో కూడా కొనసాగింది. కాగితపు కరెన్సీ చట్టం (1910 నాటి II చట్టం) క్రింద 1910లో 5 రూపాయిలు 50 రూపాయిల నోట్లను, 1911లో 100 రూపాయిల నోట్లను ప్రభుత్వం సార్వజనీన నోట్లుగా చేసింది. ఈ విధంగా కాగితపు కరెన్సీ పెరుగుదలకు ప్రేరణ కలిగించడమే కాకుండా, 1911 నాటి VII చట్టం ద్వారా ప్రభుత్వం విశ్వాసపు కరెన్సీ భాగాన్ని 12 కోట్ల నుంచి 14 కోట్లకు పెంచింది. తద్వారా 2 కోట్ల అదనపు రూపాయిలను చెలామణీలోకి తెచ్చింది.

నాలుగవ దశలో (1915-1920) అన్నిరకాల విచక్షణా పరిమితులను అటకెక్కించారు.* భారత ఉత్పత్తులకు పెద్ద ఎత్తున డిమాండును సృష్టించిన, బ్రిటిష్ ప్రభుత్వం తరపున భారీ వ్యయాన్ని భారత ప్రభుత్వం భరించాల్సి వచ్చేటట్లు చేసిన ప్రపంచ యుద్ధం కూడా ఈ కాలంలోనే సంభవించింది. ఈ రెండు అంశాలు వర్తమాన కొనుగోలు సాధనాలను పెద్ద ఎత్తున పెంచుకోవడం తప్పనిసరి చేశాయి. ఇందుకు ప్రభుత్వానికి మూడే మార్గాలున్నాయి. (1) బంగారాన్ని దిగుమతి చేసుకోవడం (2) రూపాయిల ముద్రణను పెంచడం (3) కాగితపు కరెన్సీని పెంచడం. అవసరమైన కరెన్సీని కల్పించడానికి భారత ప్రభుత్వానికి తగిన మార్గాలు లేవనుకోవడానికి వీలు లేదు. భారతదేశంలో భారత ప్రభుత్వం ఖర్చు చేసిన మొత్తాన్నంతటినీ లండన్‌లో సెక్రటరీ ఆఫ్ స్టేట్ తిరిగి చెల్లిస్తారు. కాబట్టి ప్రభుత్వానికి తగినన్ని మార్గాలున్నట్లే. అయితే సమస్యల్లా ఎక్కడంటే వాటిని తగిన జమలోకి మార్చుకోవడంలోనే. సాధారణంగా, సెక్రటరీ ఆఫ్ స్టేట్ తన అధీనంలోని బంగారం

* ఈ కాలానికి సంబంధించిన కరెన్సీ విధానాన్ని తెలుసుకోవడానికి ఆయా సంవత్సరాలలో భారత ప్రభుత్వం ప్రకటించినవారి ఆర్థిక ప్రకటనలు ఆధారాలు.

నుంచి వెండిని కొనుగోలు చేసి దానిని భారతదేశంలో రూపాయి నాణాలుగా ముద్రించడానికి వినియోగిస్తాడు. అయితే వెండి ధర పెరగడంతో వెండి లభ్యత తక్కువైంది. అందువల్ల బంగారాన్ని భారతదేశానికి పంపడం లేదా కాగితపు కరెన్సీని పంపడం, ఈ రెండు మార్గాలలో ఒకదానిని సెక్రటరీ ఆఫ్ స్టేట్ ఎంచుకోవాల్సి వచ్చింది. వీటిలో మొదటి మార్గాన్ని అనుసరించడం దేశభక్తి రహిత చర్యగా పరిగణించబడుతుంది. నిజానికి, లండన్‌లో తాను అందుకున్న బంగారాన్ని భారతదేశానికి చెందిన బంగారంగా ప్రత్యేకించి పేర్కొనడం కూడా బ్రిటిష్ ప్రభుత్వానికి సంతోషం కలిగించదని సెక్రటరీ ఆఫ్ స్టేట్ నమ్ముతాడు. అయితే భారతదేశంలో కరెన్సీ డిమాండ్‌ను తీర్చడమెట్లా? బాగా చర్చించిన పిమ్మట, బంగారాన్ని వినియోగించకుండానే భారతదేశంలో కరెన్సీని కల్పించేందుకు ఒక ఉత్తమ పథకాన్ని రూపొందించారు. అదేమిటంటే, సెక్రటరీ ఆఫ్ స్టేట్ తాను అందుకున్న బంగారాన్ని భారతదేశం తరఫున బ్రిటిష్ ట్రెజరీ బిల్లులను కొనుగోలు చేయడానికి పెట్టుబడి పెడతాడు. మరో ప్రక్క, ఈ బిల్లుల హామీపై భారత ప్రభుత్వం నోట్లు జారీ చేస్తుంది. ఈ పద్ధతి భారత కాగితపు కరెన్సీ మౌలిక సిద్ధాంతంలోనే తీవ్రమైన మార్పు తీసుకువచ్చేదిగా ఉంది. భారత కాగితపు కరెన్సీ మౌలిక సిద్ధాంతం ప్రకారం లోహ నిల్వలలోని కొంత భాగాన్ని పెట్టుబడిగా పెట్టి విశ్వాసపు కరెన్సీ జారీని పెంచవచ్చు. అది కూడా ఎప్పుడంటే, ఎక్కువగా చెలామణిలో ఉన్న నోట్ల కంటే పెట్టుబడిగా పెట్టిన లోహపు నిల్వల భాగం అధికంగా ఉండి, వాటిని హామీగా పెట్టి మరికొంత కరెన్సీని జారీ చేయతగ్గ బలమైన స్థితి ఉన్నప్పుడు లోహపు నిల్వలు తగ్గిపోతున్న స్థితి ఏర్పడినప్పుడు అలా విశ్వాసపు కరెన్సీ జారీని పెంచవచ్చు నని ఆ సిద్ధాంతం చెపుతోంది. ఈ సిద్ధాంతంలోని ప్రధానమైన జాతీయ అంశమేమిటంటే కాగితపు కరెన్సీ జారీ కొనసాగింపు అనేది ప్రజల అలవాట్ల చేత ఖచ్చితంగా నియంత్రించబడుతుంది. ఎందుకంటే ఏ సమయంలోనైనా జారీ అయ్యే కరెన్సీ మొత్తం అనేది ఒకప్పుడున్న లోహ నిల్వల హామీ పైనే జారీ చేయబడి ఉంటుంది. కొత్త పథకంలో ఈ పాత సూత్రాన్ని రద్దు చేయడం జరిగింది. ఎటువంటి లోహపు మద్దతు లేకుండానే కాగితపు కరెన్సీ జారీ చేయబడుతుంది. ఇంతకంటే ముఖ్యమైన అంశమేమిటంటే, కొత్త పథకంలో జారీ చేయబడే కరెన్సీపరిమాణం ప్రజల అలవాట్లను బట్టి గాక ప్రభుత్వ అవసరాన్ని బట్టి, అది ఎంత మొత్తంలో హామీని కలిగి ఉంది అనే దానిని బట్టి నిర్ణయించబడుతుంది.

అతి సులువైన, హానికరమైన ఈ పద్ధతిని ప్రభుత్వం ఎంత తీవ్ర ఆకాంక్షతో వేగంతో అమలు జరిపిందీ అంటే హామీలపై జారీ చేయతగ్గ నోట్ల పరిమాణాన్ని పెంచుకునేందుకు గాను నాలుగు సంవత్సరాల కాలంలోనే ఒక దాని తరువాత మరొకటిగా ఎనిమిది చట్టాలను చేసింది. ఆ చట్టాలు నిర్ణయించిన పరిమితులలో వచ్చిన మార్పులు, వాటి క్రింద వాస్తవంగా జారీ అయిన మొత్తాలను ఈ క్రింది పట్టిక అందిస్తుంది.

## పట్టిక XLIII

### కరెన్సీ నోట్ల జారీ

కరెన్సీ నోట్ల విశ్వాసాశ్రిత జారీలను నిర్దేశించే చట్టాలు

| | 1915 చట్టం V | 1916 చట్టం IX | 1917 చట్టం XI | 1917 చట్టం XIX | 1918 చట్టం VI | 1919 చట్టం II | 1919 చట్టం XXVI |
|---|---|---|---|---|---|---|---|
| | లక్షల రూపాయల్లో | | | | | | |
| I. విశ్వాసాశ్రిత జారీ పరిమితులు | | | | | | | |
| (a) శాశ్వత | 14,00 | 14,00 | 14,00 | 14,00 | 14,00 | 14,00 | 14,00 |
| (b) తాత్కాలిక | 6,00 | 12,00 | 36,00 | 48,00 | 72,00 | 86,00 | 106,00 |
| (c) మొత్తం పరిమితి | 20,00 | 26,00 | 50,00 | 62,00 | 86,00 | 10000 | 120,00 |
| II. కరెన్సీ నోట్ల మొత్తం ఇస్యూలు | 61,63 | 67,73 | 86,38 | | 99,79 | 153,46 | 179,67* |
| వెండి | 32,34 | 23,57 | 19,22 | | 10,79 | 37,39 | 47,44 |
| బంగారు | 15,29 | 24,16 | 18,67 | | 27,52 | 17,49 | 32,70 |
| III. రిజర్వ్ సెక్యూరిటీలు | 14,00 | 20,00 | 48,49 | | 61,48 | 98,58 | 99,53 |

అయితే ఈ సులువైన పద్ధతిని అనంతంగా కొనసాగించడానికి నోట్ల మారకాన్ని దెబ్బతీయక తప్పలేదు. ఫలితంగా, పెరిగిన కాగితపు ధనం కరెన్సీ డిమాండ్‌ను మరింతగా పెంచి వర్తమాన కొనుగోళ్లకు, విలువ కోల్పోయిన కాగితపు నోట్లకు మద్దతు ఇచ్చేందుకు ప్రభుత్వం తప్పనిసరిగా లోహపు ధనాన్ని జారీ చేసేటట్లు చేసింది. పెరుగుతున్న వెండి ధర సహజంగానే ప్రభుత్వం స్వర్ణనాణాలను జారీచేసేటట్లు చేసింది. భారతదేశంలోకి దిగుమతి అయిన బంగారాన్నంతటిని స్టెర్లింగ్ మారకపు విలువ ఆధారంగా నిర్ణయించబడిన ధర వద్ద ప్రభుత్వానికి అమ్మాలని, ఆ బంగారాన్ని మొహర్లుగా ముద్రించేందుకు బొంబాయి వద్ద టంకశాలలను తెరవాలని పేర్కొంటూ 1917, జూన్ 20వ తేదీన ఒక ఆర్డినెన్స్ జారీ అయింది.* వివిధ ప్రాంతాల నుంచి బంగారాన్ని సంపాదించేందుకు తీవ్ర ప్రయత్నాలు జరిగాయి. 1917 జూన్ 9న అమెరికా బంగారం ఎగుమతిపై ఆంక్షలను ఎత్తివేయడం, దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియా స్వర్ణ మార్కెట్లను స్వేచ్ఛాయుతం చేయడంవల్ల ప్రభుత్వం కొంత బంగారాన్ని సంపాదించుకునే వీలు కలిగింది. కెనడాలోని ఒట్టవా టంకశాల వద్ద జమచేసే స్వర్ణ నాణాలు లేదా బంగారానికి అప్పటికున్న మారకపు రేటు వద్ద భారతదేశంలో తక్షణ టెలిగ్రాఫిక్ బదలీలు చేసే సదుపాయం 1919 జూలై 18 నుంచి కల్పించారు. 1919

* ఈ సంఖ్యలు 1919 నవంబర్ 30వ తేదీ నాటివి. మిగిలిన సంఖ్యలన్నీ మార్చి 31తేదీ నాటివి.
* 1918 XIV చట్టం

ఆగస్టు 22 నుంచి న్యూయార్క్ వద్ద జమచేసే స్వర్ణానికి పోటీ రేటుపై ఈ సదుపాయం కల్పించారు. అమెరికా, లండన్‌లలో నేరుగా బంగారాన్ని కొనుగోలు చేసేందుకు కూడా ఏర్పాట్లు చేశారు. చివరకు ప్రైవేటుగా బంగారాన్ని దిగుమతి చేసుకోవడాన్ని ప్రోత్సహించేందుకు గాను 1919 సెప్టెంబర్ 15 నుంచి సేకరణ రేటును కూడా మార్చారు. అయితే ఈ విధంగా సేకరించిన స్వర్ణ పరిమాణం బహు స్వల్పంగా ఉంది. అంతే కాకుండా స్వర్ణ నాణాలు జారీ వల్ల ప్రభుత్వం ఆశించిన ప్రయోజనం - అంటే దానిని చెలామణిలో ఉంచడం - కూడా నెరవేరలేదు. పరిస్థితుల స్వభావం రీత్యా అది అసాధ్యమైంది. రూపాయి స్వర్ణ విలువ విపరీతమైన స్థాయిలో పడిపోయింది. ఫలితంగా, మారకపు రేటు వద్ద బంగారం చెలామణి లోంచి మటుమాయమైంది. ప్రభుత్వం ఎంత వేగంగా దానిని జారీ చేసిందో అంత వేగంగాను అది చాలమణిలోంచి మాయమైంది. చెలామణిలోంచి మాయమవకుండా నిరోధించడానికి ప్రభుత్వం ఏం చేయాలంటే, స్వర్ణ రజత నాణాలను కరెన్సీ ప్రయోజనాలకు మినహా ఇతర ప్రయోజనాలకు ఉపయోగించడం చట్ట వ్యతిరేకమని ప్రకటించాలి. 1917 జూన్ 29, సెప్టెంబర్ 3 నోటిఫికేషన్ల ద్వారా ప్రభుత్వం ఆ పని చేసింది. బంగారంపై ఆధారపడజాలలేనన్న విషయాన్ని గ్రహించిన ప్రభుత్వం రూపాయి నాణాల ముద్రణను పెంచే కృషిని పునఃప్రారంభించింది. రూపాయి నాణాల ముద్రణకు కావలసిన లోహాన్ని కొనుగోలు చేసేందుకు వీలుగా ప్రైవేట్ ఖాతాలపై భారతదేశంలోకి వెండి దిగుమతి కావడాన్ని 1917 సెప్టెంబర్ 3న నిషేధించింది. అయితే ఈ చర్య, తగ్గిపోయిన ప్రపంచ వెండి సరఫరా కోసం జరుగుతున్న పోటీ నుంచి కొద్దిమంది చిన్న పోటీ దారులను మాత్రమే తొలగించగలిగింది. ప్రపంచంలో వెండికి అత్యధిక డిమాండ్ అలాగే కొనసాగింది. ఈ డిమాండ్ ఎంత అత్యధికంగా ఉందీ అంటే, తక్కువ రకపు వెండి నాణాల స్థానంలో నికిల్ నాణాలను ప్రవేశపెట్టడం, *1రూపాయి, *2.8* రూపాయిలకు కూడా నోట్లను జారీచేయడం వంటి వెండి పరిరక్షణా చర్యలను చేపట్టినప్పటికీ సెక్రటరీ ఆఫ్ స్టేట్ అవసరాలకు చాలినంత వెండిని సంపాదించ లేకపోయారు. అమెరికా ప్రభుత్వం తన వద్ద నిల్వలుగా ఉంచుకున్న వెండి డాలర్లలో కొంత భాగాన్ని విడుదల చేయాలని భారత ప్రభుత్వం కోరింది. ఆ కోరికను అమెరికా మన్నించి పిట్‌మన్ చట్టాన్ని ఆమోదించింది. ఈ చట్టం క్రింద ఒక మేలిమి ఔన్సుకు 101 1/2 సెంట్ల వెండి రేటు చొప్పున భారత ప్రభుత్వం చెప్పుకోతగ్గ పెద్ద మొత్తంలోనే వెండిని సంపాదించింది.

ఈ కాలంలో కొనుగోలు చేసిన మొత్తం వెండికి సంబంధించిన వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి:-

---

* 1918 నాటి IV చట్టం, 1919 నాటి XXI చట్టం

+ 1917 డిసెంబర్ 1న ఈ నోట్లను మొట్టమొదటి సారిగా జారీ చేశారు.

# 1918 జనవరి 2న ఈ నోట్లను మొట్ట మొదటిసారిగా చెలామణిలోకి తెచ్చారు.

## పట్టిక XLIV

### రూపాయి నాణేల ముద్రణ 1915-20

| ఏడాది | బహిరంగ మార్కెట్‌లో వెండి ప్రమాణ ఔన్సుల కొనుగోలు | యు.ఎస్. నుంచి వెండి కొనుగోలు ప్రమాణ ఔన్స్ | మొత్తం ప్రమాణ ఔన్సులు |
|---|---|---|---|
| 1915-16 | 8,636,000 | - | - |
| 1916-17 | 124,535,000 | - | - |
| 1917-18 | 70,923,000 | - | - |
| 1918-19 | 106,410,000 | 152,518,000 | - |
| 1919-20 | 14,108,000 | 60,87,500 | - |
| మొత్తం | 324,612,000 | 213,393,000 | 538,005,000 |

1900 నుంచి 1914 వరకూ గల పద్నాలుగు సంవత్సరాల కాలంలో ప్రభుత్వం కేవలం 532 మిలియన్ల ప్రామాణిక ఔన్సుల వెండిని మాత్రమే నాణాల ముద్రణకు ఉపయోగించింది. * అంటే అంతకు మునుపు పద్నాలుగు సంవత్సరాలలో నాణాలుగా ముద్రించిన వెండి కంటె ఈ ఐదు సంవత్సరాల కాలంలో (1915-20) నాణాలుగా ముద్రించిన వెండి ఐదు మిలియన్ల ఔన్సులు అధికంగా ఉంది.

ఆ విధంగా, రూపాయి స్వర్ణ విలువ పతనమనేది మార్పిడికి వీలులేని కరెన్సీని అపరిమిత పరిమాణాల్లో జారీ చేయడానికిగల అధికారాన్ని వినియోగించడం వల్ల కలిగే తప్పనిసరి పరిణామం అని స్పష్టమౌతోంది. మార్పిడికి వీలులేని కరెన్సీలన్నిటికీ చరిత్రలో ఇదే గతి పట్టింది. అయితే రూపాయి కరెన్సీ విషయంలో ఇందుకు మినహాయింపు ఉందని చెప్పారు. ఎందుకంటే, అపరిమిత పరిమాణాల్లో రూపాయిలను జారీ చేసే స్వేచ్ఛ ప్రభుత్వానికి ఉన్నట్లయితే, రూపాయి విలువ పతనమవుతున్నప్పుడు దానిని నిరోధించేందుకు తగిన వనరులను కూడా ప్రభుత్వం కలిగి ఉంటుందని పేర్కొన్నారు. అందువల్ల ఈ వనరులు ఏమిటి అనే విషయాన్ని పరిశీలించేందుకు మనం పూనుకోవాలి.

రూపాయి లాంఛనప్రాయమైన కరెన్సీ అనేదే ఈ తర్కానికి మూలాధారం. బంగారంలో తిరిగి చెల్లించడం అన్న సూత్రాన్ని వర్తింపచేసి లాంఛనప్రాయమైన కరెన్సీ విలువను బంగారంతో సమానంగా పరిరక్షించ గలిగినప్పుడు*, అదే సూత్రాన్ని రూపాయికి కూడా

---

* 1919 కరెన్సీ కమిటీ ముందు సాక్ష్యమిస్తూ ఎల్. అబ్రహాం ఈ గణాంక వివరాలు ఇచ్చారు. సాక్ష్యాలు - ప్ర 37-41

వర్తింపచేసి దాని విలువను కూడా బంగారంతో సమానంగా పరిరక్షించగలగడం సాధ్యమౌతుంది. అయితే అందుకు కావల్సిందల్లా ఏమిటంటే తగినంత బంగారం నిల్వ ఉండటమే. ప్రభుత్వం వద్ద తగినంత బంగారం నిల్వ నిధిగా ఉన్నంత కాలం రూపాయి విలువ పతనం గురించి మనం ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. భారత ప్రభుత్వం వద్ద అటువంటి నిధి ఉండింది. రూపాయి స్వర్ణ విలువ పతనమైన మూడు సందర్భాలలోనూ ఆ నిధిని వినియోగించడం కూడా జరిగింది. బంగారంలో తిరిగి చెల్లించే క్రమాన్ని ప్రధానంగా మూడు మార్గాల ద్వారా అమలుచేశారు.

(1) రివర్స్ కౌన్సిళ్ళ అమ్మకాలు. వీటి ద్వారా, లండన్‌లో చెల్లించే బంగారానికి బదులుగా భారతదేశంలో ప్రభుత్వం రూపాయిలను పొందుతుంది (2) భారతదేశంలో రూపాయిల చెల్లింపుకు బంగారాన్ని ఇచ్చేందుకు గాను అంతర్గతంగా బంగారాన్ని విడుదల చేయడం. (3) రూపాయిలు మరింతగా చెలామణిలోకి వెళ్ళకుండా నిరోధించేందుకు గాను సెక్రటరీ ఆఫ్ స్టేట్ కౌన్సిల్ బిల్లుల అమ్మకాలను నిలిపివేయడం. ఈ మూడు పద్ధతుల ఉమ్మడి ప్రభావం వల్ల కరెన్సీ తగ్గి, దాని స్వర్ణ విలువ పెరుగుతుందని చెప్పారు. ఈ మూడు పద్ధతులను అమలుచేయగలిగినప్పటికీ ప్రభుత్వం మొదటి పద్ధతినే ప్రధానంగా అమలుచేసింది. ఈ పద్ధతిని అమలుచేసిన మూడు సందర్భాలలోను బంగారంలో తిరిగి చెల్లింపు విధానం ఏ మేరకు ప్రభావితమైంది అన్న విషయాన్ని ఈ క్రింది మూడు పట్టికలలో చూడవచ్చు :-

పట్టిక XLV

కరెన్సీ విమోచన 1907-8

| తేది | రిజర్వ్ కౌన్సిల్‌అమ్మకాలు | | బంగారు విలువ తగ్గించేందుకు ప్రభుత్వం విడుదల చేసిన బంగారం | నేలలో బంగారు నాణేల ప్రయివేటు ఎగుమతి | సెక్రటరీ ఆఫ్ స్టేట్ సొంత వాడకాలు |
|---|---|---|---|---|---|
| | అమ్మజూపిన మొత్తం | అమ్మిన మొత్తం | | | |
| | £ | £ | £ | £ | £ |
| 1907 - | | | | | |
| సెప్టెంబర్ | - | - | 152,000 | 14 | 858,896 |
| అక్టోబర్ | - | - | 254,000 | 9,109 | 921,678 |
| నవంబర్ | - | - | 532,000 | 3 | 427,344 |
| డిసెంబర్ | - | - | 338,000 | 2,501 | 571,905 |

| తేదీ | | రిజర్వ్ కౌన్సిల్‌ఆమ్మకాలు | | బంగారు విలువ తగ్గించేందుకు ప్రభుత్వం విడుదల చేసిన బంగారం | నేలలో బంగారు నాణేల ప్రయివేటు ఎగుమతి | సెక్రటరీ ఆఫ్ స్టేట్ సొంత వాడకాలు |
|---|---|---|---|---|---|---|
| | | అమ్మజూపిన మొత్తం | అమ్మిన మొత్తం | | | |
| | | £ | £ | £ | £ | £ |
| 1908 - | | | | | | |
| మార్చి | 26 | 500,000 | 70,000 | 226,000 | - | 172,669 (For the whole month) |
| ఏప్రిల్ | 2 | 500,000 | 449,000 | 461,000 | - | 66,834 |
| " | 9 | 500,000 | 340,000 | | | |
| " | 16 | 500,000 | 441,000 | | | |
| " | 23 | 500,000 | 329,000 | | | |
| " | 30 | 500,000 | 205,000 | | | |
| మే | 7 | 500,000 | 81,000 | 645,000 | - | 62,764 |
| " | 14 | 500,000 | 145,000 | | | |
| " | 21 | 820,000 | 793,000 | | | |
| " | 28 | 500,000 | 500,000 | | | |
| జూన్ | 4 | 1,000,000 | 755,000 | 334,000 | - | 169,810 |
| " | 11 | 1,000,000 | 70,000 | | | |
| " | 18 | 500,000 | Nil | | | |
| " | 25 | 500,000 | 50,000 | | | |
| జూలై | 2 | 500,000 | 470,000 | 16,000 | - | 186,847 |
| " | 9 | 500,000 | 304,000 | | | |
| " | 16 | 500,000 | 500,000 | | | |
| " | 23 | 1,000,000 | 968,000 | | | |
| " | 30 | 1,000,000 | 860,000 | | | |
| ఆగస్టు | 6 | 1,000,000 | 418,000 | 354,000 | - | 262,217 |
| " | 13 | 500,000 | 310,000 | | | |
| " | 20 | 500,000 | Nil | | | |
| " | 27 | 500,000 | Nil | | | |
| సెప్టెంబర్ | 3 | 500,000 | Nil | 502,000 | - | 1,431,012 |
| " | 10 | 500,000 | Nil | | | |
| | మొత్తం | 15,320,000 | 8,058,000 | 4,394,000 | 249,942 | |

## పట్టిక XLVI

## II విమోచన 1914-16

| తేదీ | | రిజర్వ్ కవున్సిళ్ళు (పౌండ్లలో 000) | సెక్రటరీ ఆఫ్ స్టేట్స్ సొంతవాడకాలు (లక్షల రూII) |
|---|---|---|---|
| 1914 | ఏప్రిల్ | Nil | 270 |
| | మే | - | 61 |
| | జూన్ | " | 68 |
| | జూలై | " | 66 |
| | ఆగస్టు | 2,778 | 72 |
| | సెప్టెంబర్ | 1,515 | 25 |
| | అక్టోబర్ | 1,895 | 41 |
| | నవంబర్ | 1,044 | 32 |
| | డిసెంబర్ | 1,250 | 30 |
| 1915 | జనవరి | 225 | 29 |
| | ఫిబ్రవరి | Nil | 181 |
| | మార్చి | " | 287 |
| | మొత్తం | 8,707 | 1,162 |
| 1915 | ఏప్రిల్ | Nil | 1,53 |
| | మే | " | 1,03 |
| | జూన్ | 651 | 17 |
| | జూలై | 3,337 | 8 |
| | ఆగస్టు | 815 | 23 |
| | సెప్టెంబర్ | 50 | 2,17 |
| | అక్టోబర్ | Nil | 2,25 |
| | నవంబర్ | " | 2,02 |
| | డిసెంబర్ | " | 3,28 |
| 1916 | జనవరి | " | 5,26 |
| | ఫిబ్రవరి | " | 6,02 |
| | మార్చి | " | 6,33 |
| | మొత్తం | 4,893 | 3,037 |

## పట్టిక XLVII

## III 1920లో విమోచన

రివర్స్ కవున్సిళ్ళలో ఆ మాత్రం (సంఖ్యలు వేల పౌండ్లలో)

| అమ్మకం తేదీ | | ప్రతి అమ్మకానికి అమ్మజూపిన మొత్తం | ప్రతిదానికీ అన్వయించిన మొత్తం | ప్రతి దాన్ని అమ్మిన మొత్తం | అమ్మిన మొత్తం క్రమవృద్ధి |
|---|---|---|---|---|---|
| 1920 జనవరి | 2 | 1,000 | 770 | 770 | 770 |
| | 8 | 1,000 | 8,499 | 990 | 1,760 |
| | 15 | 2,000 | 300 | 300 | 2,060 |
| | 22 | 2,000 | 4,890 | 2,000 | 4,060 |
| | 29 | 2,000 | 1,334 | 5,000 | 5,394 |
| ఫిబ్రవరి | 5 | 2,000 | 32,390 | 2,000 | 7,394 |
| | 12 | 2,000 | 41,312 | 2,000 | 12,394 |
| | 19 | 2,000 | 122,335 | 2,000 | 14,394 |
| | 26 | 2,000 | 78,417 | 2,000 | 16,394 |
| మార్చి | 3 | 2,000 | 64,931 | 2,000 | 18,394 |
| | 11 | 2,000 | 117,185 | 2,000 | 20,394 |
| | 18 | 2,000 | 153,559 | 2,000 | 22,394 |
| | 25 | 2,000 | 56,295 | 2,000 | 24,394 |
| | 31 | 2,000 | 35,050 | 1,988 | 26,382 |
| ఏప్రిల్ | 1 | - | - | - | - |
| | 8 | 2,000 | 16,721 | 2,000 | 28,382 |
| | 15 | 2,000 | 48,270 | 2,000 | 30,382 |
| | 22 | 2,000 | 59,020 | 2,000 | 32,382 |
| | 29 | 1,000 | 53,210 | 1,000 | 33,382 |
| మే | 6 | 1,000 | 89,514 | 1,000 | 34,382 |
| | 13 | 1,000 | 101,625 | 1,000 | 35,382 |
| | 20 | 1,000 | 122,279 | 1,000 | 36,382 |
| | 26 | 1,000 | 85,620 | 1,000 | 37,382 |
| జూన్ | 3 | 1,000 | 101,821 | 1,000 | 38,382 |
| | 10 | 1,000 | 109,245 | 1,000 | 39,382 |
| | 15 | 1,000 | 122,991 | 1,000 | 40,382 |
| | 24 | 1,000 | 73391 | 1,000 | 41,382 |
| జూలై | 1 | 1,000 | 106,751 | 1,000 | 42,382 |
| | 8 | 1,000 | 63,690 | 1,000 | 43,382 |
| | 15 | 1,000 | 101,830 | 1,000 | 44,382 |
| | 22 | 1,000 | 103,960 | 1,000 | 45,382 |
| | 29 | 1,000 | 75,486 | 1,000 | 46,382 |
| ఆగస్టు | 5 | 1,000 | 101,260 | 1,000 | 47,382 |
| | 12 | 1,000 | 112,230 | 1,000 | 48,382 |
| | 19 | 1,000 | 114,767 | 1,000 | 49,382 |
| | 26 | 1,000 | 117,390 | 1,000 | 50,382 |
| సెప్టెంబర్ | 2 | 1,000 | 126,425 | 1,000 | 51,382 |
| | 7 | 1,000 | 117,200 | 1,000 | 52,382 |
| | 13 | 1,000 | 115,095 | 1,000 | 53,382 |
| | 21 | 1,000 | 122,590 | 1,000 | 54,382 |
| | 28 | 1,000 | 120,050 | 1,000 | 55,382 |

ప్రభుత్వం రివర్స్ కౌన్సిళ్లను పెద్ద ఎత్తున అమ్మడమేకాదు అంతరంగచెలామణీలోని రూపాయలకు బంగారాన్ని అమ్మింది. ఇది అంతకు పూర్వం జరగలేదు.

## పట్టిక XLVIII

### III 1920 విమోచన, బంగారం అమ్మకం

| అమ్మకం సంఖ్య | అమ్మకం తేదీ | టెండర్లకు అంగీకరించిన కనిష్టరేటు | | | టెండర్లను అంగీకరించిన సరాసరి రేటు | | | అమ్మిన పరిమాణం తులాల్లో | బొంబాయి దేశవాళీ బంగారు కడ్డీ బజారుధర | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1. | 1919 సెప్టెంబర్ 3 | 25 | 8 | 0 | 26 | 12 | 1 | 3,29,130 | 28 | 10 | 0 |
| 2. | 17 | 24 | 8 | 0 | 24 | 10 | 0 | 3,96,640 | 26 | 1 | 0 |
| 3. | అక్టోబర్ 6 | 25 | 8 | 0 | 25 | 9 | 8 | 3,26,000 | 27 | 0 | 0 |
| 4. | 20 | 26 | 15 | 3 | 27 | 0 | 2 | 3,34,000 | 28 | 0 | 0 |
| 5. | నవంబర్ 3 | 27 | 14 | 6 | 27 | 15 | 6 | 3,25,000 | 28 | 5 | 0 |
| 6. | 17 | 26 | 15 | 0 | 27 | 0 | 11 | 5,18,500 | 28 | 2 | 0 |
| 7. | డిసెంబర్ 8 | 26 | 0 | 6 | 26 | 4 | 6 | 10,00,650 | 27 | 10 | 0 |
| 8. | 1920 జనవరి 5 | 26 | 4 | 3 | 26 | 7 | 9 | 7,63,300 | 27 | 3 | 0 |
| 9. | 19 | 26 | 13 | 3 | 26 | 14 | 7 | 8,00,000 | 27 | 5 | 0 |
| 10. | ఫిబ్రవరి 5 | 25 | 2 | 3 | 25 | 9 | 7 | 7,56,450 | 25 | 6 | 0 |
| 11. | 19 | 16 | 2 | 3 | 21 | 9 | 1 | 9,60,590 | 23 | 4 | 0 |
| 12. | మార్చి 3 | 18 | 8 | 0 | 18 | 12 | 4 | 12,96,125 | 21 | 7 | 0 |
| 13. | 17 | 21 | 6 | 0 | 21 | 7 | 7 | 12,53,325 | 22 | 13 | 0 |
| 14. | ఏప్రిల్ 7 | 22 | 7 | 3 | 22 | 9 | 4 | 12,46,200 | 24 | 0 | 0 |
| 15. | 21 | 23 | 7 | 4 | 23 | 8 | 6 | 10,68,175 | 24 | 4 | 0 |
| 16. | మే 5 | 20 | 13 | 3 | 21 | 3 | 2 | 11,96,750 | 21 | 8 | 0 |
| 17. | 19 | 21 | 0 | 3 | 21 | 1 | 7 | 12,46,050 | 21 | 12 | 0 |
| 18. | జూన్ 9 | 21 | 8 | 9 | 21 | 9 | 8 | 11,32,350 | 22 | 2 | 6 |
| 19. | 23 | 20 | 14 | 10 | 21 | 0 | 5 | 12,25,250 | 21 | 8 | 0 |
| 20. | జూలై 7 | 21 | 1 | 4 | 22 | 2 | 2 | 12,81,500 | 21 | 6 | 0 |
| 21 | 21 | 22 | 0 | 1 | 22 | 0 | 11 | 12,42,000 | 22 | 5 | 0 |
| 22. | ఆగస్టు 4 | 22 | 5 | 6 | 22 | 6 | 3 | 12,78,950 | 22 | 7 | 0 |
| 23. | 19 | 23 | 9 | 4 | 23 | 10 | 2 | 5,54,500 | 23 | 7 | 0 |
| 24 | సెప్టెంబర్ 1 | 22 | 8 | 3 | 22 | 10 | 8 | 8,27,700 | 23 | 1 | 6 |
| 25. | 14 | 23 | 9 | 4 | 23 | 12 | 11 | 2,30,500 | 23 | 8 | 0 |
| | | | | | | | మొత్తం | 2,15,89,635 | | | |

గ్రెయిన్‌ల ట్రాయ్ స్వచ్ఛమైన లోహం 1766 జూన్ 2వ తేదీన ఆ ప్రభుత్వ 16.45 కాగా 1కి 14.81గా ఉన్న వ పల్ల రెండు నాణేలనూ ఏకకాలంలో చైనా, మద్రాసు, బొంబాయిల నుంచి కరెన్సీ కొరత మరింత తీవ్రమైనది. విలువతో 190.773 గ్రెయిన్‌ల ట్రాయ్ గల మరొక బంగారం మొహర్‌ను ప్ర దీని చట్టబద్ధమైన నిష్పత్తి 1కి 14.81 యూరప్ (1కి 14.61)లోనూ ఉన్న వ current) చెలామణి కోసం చేపట్టిన కంటె భిన్నమైన ఫలితం అందించలేదు. ప్రభుత్వం 1788 డిసెంబర్ 3వ ద్వారా తిరిగి ఏకలోహ విధానానికే బంగారు నాణేలను తిరిగి ముద్రించ నిర్ణీత నిష్పత్తి ద్వారా అనుసంధానం విలువలోనే అట్టి చెలామణి అయ్యే 1793లో బెంగాల్‌లో ద్వంద్వ ప్రమాణ జరిగింది. ఆ సంవత్సరంలో 16 సి గ్రెయిన్‌ల ట్రాయ్ బరువూ 189.4037 జారీచేయడమైంది. దీని చట్టబద్ధమైన మార్కెట్ నిష్పత్తికి ఇది అనుగుణం ఏర్పాటుచేయాలనే మూడో ప్రయత్నం ప్రయత్నాల్లాగానే విఫలమైంది.

మద్రాసు ప్రభుత్వం* చేసిన మరింత నిష్ఫయోజనకరమని రుజువయ్ ద్విలోహ విధానాన్ని ప్రవేశపెట్టి ప్రయత్ 350 ఆర్కాట్‌రూపాయిలను చట్టబద్ధ కట్టడమైంది. అప్పటి మార్కెట్ నిష్పత్తి నాణేమైన పగోడా విషయంలో అల్ప-మ

* హెచ్ డాడ్వెల్: సబ్‌స్టిట్యూషన్ ఆ ఆఫ్ ఎకనామిక్స్. జనవరి. 1921.

ంశమూ గల బంగారం మొహర్‌ను జారీ చేయాలని
త్వం నిర్ధారించింది. దీని చట్టబద్ధమైన నిష్పత్తి 1కి
ార్కెట్ నిష్పత్తి నుంచి ఇది బాగా భిన్నం కావడం
చెలామణిలో ఉంచాలనే ప్రయత్నం విఫలమైంది.
వెండి విపరీతంగా వచ్చిపడుతున్నందువల్ల బెంగాల్‌లో
అందువల్ల 16 సిక్కా రూపాయిలుగా నిర్ణయించిన
ఏ బరువూ 190.086 గ్రెయిన్‌ల స్వచ్ఛమైన లోహమూ
ప్రభుత్వం 1769 మార్చి 20వ తేదీన జారీ చేసింది.
1. అయితే ఇది అనాడు భారతదేశం (1814)లోనూ
మార్కెట్ నిష్పత్తి కంటె అధికం. ఐహకాలిక (Con-
ఈ రెండో ప్రయత్నం కూడా మొదటి ప్రయత్నం
కాబట్టి ఖచ్చితమైన విలువను నిర్ణయించే ప్రయత్నంలో
తీసిన బంగారు నాణేల ముద్రణను నిలిపేయడం
వచ్చింది. అయితే ద్రవ్యం కొరత మరింత తీవ్రమై
వలసి వచ్చినప్పుడు మొహర్‌నూ, రూపాయిలనీ ఒక
ం చేయడానికి ప్రయత్నించకుండా వాటి మార్కెట్
విధానం పట్ల ప్రభుత్వం మొగ్గు చూపింది. తిరిగి
న్ని ఏర్పాటుచేయడానికి మూడోసారి ప్రయత్నించడం
క్కా రూపాయల చట్టబద్ధమైన విలువతో 190.895
గ్రెయిన్‌ల స్వచ్ఛమైన బంగారం గల కొత్త మొహర్‌ను
నిష్పత్తి 1కి 14.86 కాగా అప్పటికి అమల్లో ఉన్న
గా లేనందువల్ల బెంగాల్‌లో ద్విలోహ ప్రమాణాన్ని
. 1766లోనూ 1769 లోనూ చేసినమొదటి రెండు

దేమాదిరి ప్రయత్నాలు బెంగాల్ ప్రయత్నాల కంటె
య్యాయి. ఆ ప్రెసిడెన్సీలో మొట్టమొదట బ్రిటిష్ పాలనలో
న్నం 1749 సంవత్సరంలో జరిగింది. ఆ సంవత్సరంలో
ధంగా 100 స్టార్ పగోడాలకు సమానంగా విలువ
లో పోలిస్తే ఈ రేటింగ్, అప్పటి ప్రెసిడెన్సీ బంగారు
మూల్యాంకనంగా ఉంది. పగోడా చెలామణిలో లేకుండా

ఫ్ సర్వర్ ఫర్ గోల్డ్ ఇన్ సౌత్ ఇండియా", ఇండియన్ జర్నల్

నేను సూటిగా స్పష్టం చేయదలచుకున్నాను. మనకున్న సమస్యలలో ఒకటేమిటంటే రివర్స్ కౌన్సిళ్ళను మరీ ఎక్కువగా అమ్మడం కాదు, వాటిని అతి తక్కువగా అమ్మడమే"+

అమ్మిన రివర్స్ కౌన్సిళ్ళ మొత్తం మరీ "అతి తక్కువగా" ఉండి ఉన్నట్లయితే ఈ వాదనలో కొత బలం ఉండి ఉండేది. కాని అమ్మిన రివర్స్ కౌన్సిళ్ళు 20, 30 లేదా 40 మిలియన్లు కాదు. ఏకంగా 55 1/2 మిలియన్ల రివర్స్ కౌన్సిళ్ళను అమ్మడం జరిగింది. ఇది కాక పెద్ద మొత్తంలో బంగారాన్ని అంతర్గతంగా జారీ చేయడం, కౌన్సిల్ బిల్లులను పూర్తిగా నిలిపి వేయడం కూడా జరిగింది. అయినా రూపాయి విలువ 2 షిల్లింగులకు చేరుకోవడం మాట అటుంచి, కనీసం 1 షి. 4పె. లకు కూడా చేరుకోలేదు. రివర్స్ కౌన్సిళ్ళ అమ్మకం మారకపు విలువను ఎందుకు సరిదిద్ద లేకపోయింది? ఈ ప్రశ్నే రూపాయిని తిరిగి బంగారంలోకి మార్చుకునే పద్ధతి లోని సమర్థత పరిశీలనకు దారితీస్తోంది.

రూపాయిని బంగారంలోకి తిరిగి మార్చుకునే పద్ధతి కేవలం ఒక కరెన్సీ స్థానంలో మరొక కరెన్సీని తీసుకు రావడానికి దారితీస్తుందనో లేదా కరెన్సీ తొలగింపుకు దారి తీస్తుందనో అని ఆదిలోనే అనుకుని చర్చకు ఉపక్రమించడం అవసరం. ఒక కరెన్సీ బదులుగా మరొక కరెన్సీని తీసుకు రావడం వరకూ ఎటువంటి సమస్య ఉండదు. ఎందుకంటే ఒక కరెన్సీ స్థానంలో మరొక కరెన్సీ రావడం అనేది కరెన్సీ సంకోచం కాబోదు*. కరెన్సీ విలువ పునరుద్ధరణకు ఆవశ్యకమైనది కరెన్సీ సంకోచమే. అంటే కరెన్సీ తొలగింపు, లేదా రద్దు కావడం. ఈ యంత్రాంగానికి సంబంధించినంత వరకు అతి ముఖ్యమైన అంశమేమిటంటే, అది ఏ మేరకు కరెన్సీని తిరిగి బంగారంలోకి మార్చగలదు అనేది కాదు. అది ఏ మేరకు కరెన్సీని చెలామణి లోంచి తొలగించగలదు అనేదే ముఖ్యమైన అంశం.

దీనిని నిర్ణయించేది భారత ప్రభుత్వం, సెక్రటరీ ఆఫ్ స్టేట్ వద్దవున్న స్వర్ణనిల్వల పరిమాణమేనని నిస్సందేహంగా అంగీకరించవచ్చు. ఈ స్వర్ణ నిల్వలు ఏ విధంగా పంపకం చేయబడతాయి. ఎక్కడ ఉంటాయి అనే అంశం గురించి ముందుగా స్పష్టమైన అవగాహనను కలిగి ఉండటం అవసరం. ఈ స్వర్ణ నిల్వలు అనేవి (1) కాగితపు కరెన్సీ నిల్వ (2) స్వర్ణ ప్రమాణ నిల్వ (3) సెక్రటరీ ఆఫ్ స్టేట్ రొక్కపు నిల్వలుగా పంపిణీ చేయబడి ఉంటాయన్న విషయాన్ని మనం గతంలోనే తెలుసుకున్నాం. మారకపు సంక్షోభం ఏర్పడినప్పుడు ప్రభుత్వం

+ పైన తెలిపిన వివరణ. పే. 1301.

* దీనికి చెప్పుకోతగ్గ అతి చక్కటి ఉదాహరణ అమెరికన్ గ్రీన్ బ్యాక్స్. 1875 చట్టం క్రింద 1879 నాటికి అవితగిన సంఖ్యలోనే చెలామణిలోంచి వైదొలిగాయి. బంగారంతో సమానమైన విలువను పునరుద్ధరించేందుకు ఈ పని చేశారు. అయితే 1878 లో దీనికి భిన్నంగా రూపొందించిన చట్టం 347,000,000 తిరిగి చెలామణిలో పెట్టింది. వాటిని బంగారంలోకి మార్చిన వెంటనే, వాటిని తిరిగి జారీ చేయాలి. అంటే అవి చెలామణిలోంచి వైదొలగలేవు.

ఆధారపడదగ్గ "రక్షణ శ్రేణులుగా" ఈ మూడు వనరులను పేర్కొనడం ఒక అలవాటు. కాని అవి నిజంగా ఆధారపడదగ్గ రక్షణ శ్రేణులా? అవి "స్వేచ్ఛా" వనరులుగా ఉండి ఉన్నట్లయితేనే కరెన్సీ తొలగింపు ప్రయోజనానికి అవి ఆధారపడ్డ రక్షణ శ్రేణులు కాగలిగేవి. మరొమాటలో చెప్పాలంటే ఉపయోగించడానికి వీలుగా ఉండే వనరులుగా ఉన్నప్పుడే అవి రక్షణ శ్రేణులు కాగలిగి ఉండేవి. ఏ మేరకు అవి ఉపయోగించడానికి వీలుగా ఉన్నాయి? కాగితపు కరెన్సీ నిల్వ నుంచి సెక్రటరీ ఆఫ్ స్టేట్ బంగారాన్ని తీసుకోగలడా? తీసుకోగలడు. అయితే అలా తీసుకున్నప్పుడు దానికి బదులుగా ఏదో ఒకటి ఇవ్వాల్సి ఉంటుంది లేదా ఆ మేరకు నోట్లను రద్దు చేయాల్సి ఉంటుంది. తన రొక్కపు మిగులు నిల్వల నుంచి సెక్రటరీ ఆఫ్ స్టేట్ బంగారాన్ని తీసుకోగలడా? తీసుకోగలడు. అయితే అప్పుడు తన ఖజానాను నింపడానికి ఆయన అప్పు అన్నా చేయాలి లేదా తన బిల్లులను కొనడానికి ఎవరైనా సిద్ధంగా ఉన్నట్లయితే భారత ప్రభుత్వం పేరుమోద రుణం తీసుకోవాలి. ఇది రూపాయి కరెన్సీని జారీ చేయడమే అవుతుంది. కాగితపు కరెన్సీ నిల్వ, రొక్కపు మిగులులలోని బంగారం వల్ల ఎటువంటి ఉపయోగం లేదు. ఎందుకంటే, రూపాయి కరెన్సీ రద్దుకు అది అనుమతించదు. రూపాయి విలువ పతనమైనప్పుడు దానిని పునరుద్ధరించడానికి కావల్సింది రూపాయి కరెన్సీని రద్దు చేయడమే. అందువల్ల సెక్రటరీ ఆఫ్ స్టేట్ వద్ద ఉన్న బంగారం నిల్వలను బట్టి రూపాయి కరెన్సీని తిరిగి బంగారం లోకి మార్చుకొనే విధానపు సమర్థత ఆధారపడి ఉంటుందను కోవడం వట్టి అర్థరహితమైన విషయం. ఈ అంశం అతి ముఖ్యమైనది. దీనిని సోదాహరణంగా వివరించడం అసందర్భం కాబోదు. ఉదాహరణకు ఎ అనే వ్యక్తి వద్ద రూపాయిలు ఉన్నాయను కుందాం. అతను వాటిని ఇచ్చేసి బంగారాన్ని తీసుకోవాలనుకున్నాడు. అప్పుడతను మూడు కేంద్రాలకు వెళ్ళవచ్చు 1. రొక్కపు మిగులులకు నిర్వహణాధిపతిగా ఉన్న కంట్రోలర్ వద్దకు 2. కాగితపు కరెన్సీ నిల్వకు అధిపతి కరెన్సీ కంట్రోలర్ వద్దకు, 3. స్వర్ణ ప్రమాణ నిల్వకు రక్షకునిగా ఉన్న అధికారి వద్దకు "ఎ" వెళ్ళవచ్చు. ఎ మొదటి చోటకు వెళితే, ఫలితమేమిటి? రొక్కపు నిల్వతగ్గుతుంది. రొక్కపు నిల్వ కనీస స్థాయి లోనే ఉందనుకుందాం. తన బకాయి చెల్లింపు శక్తిని తిరిగి యధాస్థితికి తెచ్చుకునేందుకు గాను భారత ప్రభుత్వం పేరు మోద బిల్లు విడుదల చేసి కొంత బంగారాన్ని తీసుకుని రూపాయిలను జారీ చేస్తాడు. అంటే "ఎ" బంగారం కోసం ఏ రూపాయిలనైతే ఇచ్చాడో ఆ రూపాయిలు తిరిగి చెలామణిలోకి వస్తాయి. కాబట్టి ఈ వ్యవహారంలో కరెన్సీ సంకోచం అనేది ఉండదు. ఒక వేళ "ఎ" కనుక కరెన్సీ కంట్రోలర్ దగ్గరకు వెళితే ఏమవుతుంది? అతని దగ్గర నుంచి రూపాయిలను తీసుకుని కంట్రోలర్ బంగారం ఇస్తాడు. అయితే కాగితపు కరెన్సీ నిల్వ అనేది ప్రత్యేకమైన చట్టబద్ధ జమ అయినందువల్ల "ఎ" నుంచి తాను తీసుకున్న రూపాయిలను తన నిల్వనుంచి ఇచ్చిన బంగారం స్థానంలో ఉంచాల్సి వస్తుంది. అంటే ఇక్కడ కూడా జరిగేదేమిటంటే, నిల్వకూర్పులో మార్పు వస్తుందే తప్ప మొత్తంగా ఉండే కాగితపు కరెన్సీ మాత్రం అదే

విధంగా ఉంటుంది. అందువల్ల కాగితపు కరెన్సీ నిల్వ, రొక్కపు నిల్వలలోని బంగారాన్ని ఏమేరకు వినియోగిస్తాం అన్నదాన్నిబట్టి కరెన్సీ తొలగింపు జరగదు అనే విషయం మనకు స్పష్టమౌతుంది. కాబట్టి ఈ రెండు నిల్వలను "రక్షణ శ్రేణులు" గా పేర్కొనడం, ఆ రెండు ప్రత్యేక ప్రయోజనానికి కేటాయించబడిన వనరులే తప్ప "స్వేచ్ఛా" వనరులు కావు అన్న వాస్తవాన్ని విస్మరించడమే అవుతుంది.

మరిక, రూపాయి కరెన్సీని తొలగించడానికి ప్రభుత్వం వద్ద మిగిలి ఉన్న వనరు ఏమిటి? స్వర్ణ ప్రమాణ నిల్వ మాత్రమే మిగిలి ఉంది. ప్రత్యేకించి ఏ ప్రయోజనం కోసం కేటాయించబడని నిల్వ ఇదొక్కటే. ఇది స్వేచ్ఛగా నగదును తీసుకోగలదు. అంత మాత్రం చేత రూపాయి స్వర్ణవిలువ పతనమైనప్పుడు దానిని పునరుద్ధరించడం ప్రభుత్వానికి సాధ్యమవుతుందా? ఇక్కడ ఒక విషయాన్ని మనం గుర్తుంచుకోవాలి. ఈ నిల్వ ఎంత మేరకు రూపాయిల నగదును తీసుకోగలదో ఆ మేరకు రూపాయి కరెన్సీని చెలామణీలోంచి అది తొలగించగలదు. అంటే అది అలా ఖచ్చితంగా తొలగిస్తుందని కాదు. ఒక్కోసారి అది అలా తొలగించలేకనూ పోవచ్చు. అలా తొలగించలేక పోయిన సంఘటనలు అనేకం ఉన్నాయి. ఇందుకు ఉదాహరణగా రెండు సంఘటనలను చెబితే సరిపోతుంది. టంకశాల మూసివేత మొదటి దశ 1893-98 లో ప్రభుత్వం వద్ద పెద్ద మొత్తంలో రూపాయిలు పోగుపడిన విషయాన్ని మనం గుర్తుంచుకోవాలి. రూపాయి విలువను పెంచేందుకు వాటిని దిగ్బంధనం చేసి ఉండాల్సింది. కాని అలా చేయకుండా రైల్వేల విస్తరణ, ఇతర ప్రజాపనుల విస్తరణకు భారత ప్రభుత్వం వాటిని చెలామణిలోకి విడుదల చేసింది. ప్రజలే వాటిని ఖర్చుపెట్టి ఉండి ఉంటే కలిగే ప్రభావం కన్నా తానే వాటిని ఈ విధంగా ఖర్చు చేయడం వల్ల కలిగే ప్రబావం భిన్నంగా ఉన్నప్పటికీ ప్రభుత్వం వాటిని చెలామణీలోకి విడుదల చేసింది. ఇదే విధంగా, 1920 లో జరిగిన రివర్స్ కౌన్సిళ్ళ అమ్మకాల వ్యవహారంలో కూడా బాధ్యతా రాహిత్యం కనిపిస్తుంది. ఈ రివర్స్ కౌన్సిళ్ళకు చెల్లింపులు చేసేందుకు గాను కాగితపు కరెన్సీ నిల్వనుంచి సెక్రెటరీ ఆఫ్ స్టేట్ బంగారాన్ని తీసుకున్నాడు. నిల్వలోంచి తీసుకున్న బంగారం మేరకు నోట్లను రద్దు చేయకపోగా, తాత్కాలిక సెక్యూరిటీల ద్వారా ఈ ఖాళీని భర్తీ చేయడానికి 1920లో XXIవ చట్టం క్రింద ప్రభుత్వం అధికారాలు పొందింది. దానివల్ల కరెన్సీని బంగారం లోకి తిరిగి మార్చుకునే పద్ధతి అమలులో ఉన్నా చెలామణిలోంచి కరెన్సీ తొలగింపు అనేది లేకుండా పోయింది. దీని వల్ల ధరలపై కాని మారకపు విలువపై కాని ఎటువంటి ప్రభావం లేకుండా పోయింది. చివరకు జరిగిందేమిటంటే బంగారం వృధా కావడమే. తాత్కాలిక కాలానికి మాత్రమే ఈ చట్టాన్ని 1920 మార్చిలో ఆమోదించడం జరిగింది. చట్టకాల పరిమితి 1920 అక్టోబర్‌లో ముగిసిన తరువాత కరెన్సీ తొలగింపుకు ప్రభుత్వం పూనుకొని ఉండాల్సింది. కాని ప్రభుత్వం అలా చేయకుండా, కాగితపు కరెన్సీ చట్టాన్ని తాత్కాలికంగా కాకుండా శాశ్వతంగా మార్చింది (1920 XLV చట్టం). "సృష్టించబడిన సెక్యూరిటీ"లను తొలగించాల్సిన కరెన్సీని వీలైనంత తక్కువగా

ఉండే విధంగా నిబంధనలను రూపొందించారు. ప్రభుత్వ బడ్జెట్‌లో ఉన్న లోటు కారణంగా ఈ తక్కువ తొలగింపు కూడా జరగలేదు.

ఇటువంటి అనాలోచిత చర్యలు పునరావృతం కాకపోయినప్పటికీ స్వర్ణ ప్రమాణ నిల్వ ద్వారా అనుమతించబడిన దానికంటే అధికంగా చెలామణిలోంచి కరెన్సీని ప్రభుత్వం తొలగించలేదనేది వాస్తవం. కరెన్సీని చెలామణిలోంచి తొలగించడంలో ఈ నిల్వ కనుక విఫలమైనట్లయితే, ఆ ఫలితాన్ని సాధించడానికి ప్రభుత్వానికి రెండే రెండు మార్గాలు మిగిలి ఉంటాయి. 1. రూపాయిలను కరిగించి దానిని వెండిముద్దలుగా బంగారం కోసం అమ్మడం, రూపాయి విలువ పునరుద్ధరణ జరిగే వరకూ ఈ పద్ధతి కొనసాగించడం లేదా 2. బంగారాన్ని అప్పుగా తీసుకోవడం. ఈ రెండూ కూడా ఖరీదైన పద్ధతులే. రూపాయిలను కరిగించి వెండి ముద్దలుగా అమ్మడం అనేది ఖచ్చితంగా నష్టాలకు దారి తీస్తుంది. రూపాయిలను తయారు చేయడానికి కొన్నప్పుడున్న వెండి ధర కంటే, దానిని కరిగించి అమ్మేటప్పుడు వెండి ధర అధికంగా ఉంటేనే ఈ పద్ధతి లాభిస్తుంది. ఇక రెండవ మార్గం బంగారాన్ని అప్పుగా తీసుకోవడం. చెలామణిలోంచి కరెన్సీని తొలగించడం కోసం ఒక నిల్వను ఏర్పాటు చేయడానికి బంగారాన్ని అప్పుగా తీసుకోవడం అనేది అంత తేలిగ్గా చేయతగ్గపని కాదు. ఇలా ఈ రెండు పద్ధతులు ఖరీదైన పద్ధతులే కావడం వల్ల, వాటిని కనుక అమలుచేసినట్లయితే మారకపు అస్థిరత్వం చోటుచేసుకుంటుందనుకోవడానికి పూర్తి ఆధారాలున్నందు వల్ల, ఇవి మారకపు సంక్షోభ సమయంలో అనుసరించదగ్గ సురక్షితమైన పద్ధతులని ప్రభుత్వం ఏనాడూ అనుకోలేదు. అయితే మారకపు విలువను కాపాడేందుకు స్వర్ణ ప్రమాణ నిల్వ ఒక్కటే సరిపోజాలదన్న విషయాన్ని ప్రభుత్వం గుర్తించినట్లే కనపడుతోంది. ఎందుకంటే 1907-08 సంవత్సరం నుంచి లండన్ - భారత దేశాల మధ్య జరిగే ప్రభుత్వ మిగుల నిల్వల పంపకం పూర్తిగా మారిపోయింది. ఆనాటి వరకు, హోమ్ ట్రెజరీకి ఎంత అవసరం అయితే అంత వరకే నిధులను తీసుకోవడం అనేది సెక్రటరీ ఆఫ్ స్టేట్ అనుసరించే విధానంగా ఉంది. కాని 1907-08 నుంచి ఈ విధానం మారింది. భారత ప్రభుత్వం ఎంత మేరకు నిధులను అందివ్వగలిగితే అంతమేరకు నిధులను తీసుకోవడం అనే పద్ధతి అమలులోకి వచ్చింది. ఆర్థిక వ్యవహారాలలో భారత ప్రభుత్వానిదే పై చేయి కావడంతో పన్నులను పెంచడం ద్వారా మిగులు బడ్జెట్లను రూపొందించడం ద్వారా భారత ప్రభుత్వం కౌన్సిల్ చెల్లింపులకు పెద్దపెద్ద మొత్తాలలో నిధులు సమకూర్చింది. దీని ఫలితంగా సెక్రటరీ ఆఫ్ స్టేట్ నగదు నిల్వలు పెరిగి పోయాయి.* ఈ రకంగా వినూత్న పద్ధతిలో హోమ్ ట్రెజరీకి నిధులు సమకూర్చడం గురించి సంతృప్తికరమైన ఎటువంటి అధికారిక వివరణను ఏనాడు ఇవ్వలేదు.+ స్వర్ణ ప్రమాణ నిల్వకు అనుబంధంగా మరొక నిల్వను ఏర్పాటు చేయడానికి ఇలా నిధులను

* అంశెలకు అధ్యాయం VII చూడండి.

+ భారత కార్యాలయ మిగులులపై మెమోరాండం, 1913 నాటి సి.డి 6619 చూడండి.

పోగుచేయడం జరిగిందని మనం పేర్కొంటే అది పెద్ద పొరపాటు అవుతుంది. ఎందుకంటే, సాహసికమైన ఈ పద్ధతి ద్వారా ప్రభుత్వం పొందే ఏ బలమైనా తాత్కాలికమైనదే కాని శాశ్వతంగా ఉండగలిగేది కాదు. ప్రభుత్వ నిధుల నియంత్రణ క్రింద ట్రెజరీ పని చేయడానికి అవసరమైన నగదు నిల్వలను కనీస స్థాయిలో ఉంచాల్సి వస్తుంది. అందుకు ప్రభుత్వం ఆధారపడ గలిగిన నిల్వ ఒక్క స్వర్ణ ప్రమాణ నిల్వమాత్రమే.

నోట్లకు కాగితపు కరెన్సీ నిల్వ ఎటువంటిదో రూపాయిలకు స్వర్ణ ప్రమాణ నిల్వ అటువంటిది. తాము మద్దతు ఇచ్చే కరెన్సీలు విలువ కోల్పోకుండా నిరోధించడమే ఈ రెండు నిల్వల లక్ష్యం. అయితే ఈ రెండు నిల్వల పట్ల ప్రభుత్వం చూపుతున్న ఆదరణలో స్పష్టమైన తేడా ఉంది. కాగితపు కరెన్సీ నిల్వ విషయంలో ఒక లాగా స్వర్ణ ప్రమాణ నిల్వ విషయంలో మరొక లాగా ప్రభుత్వం వ్యవహరిస్తోంది. ఇంతకు మునుపు చెప్పినట్లుగా కాగితపు కరెన్సీ నిల్వ అనేది చట్టబద్ధమైన నిల్వగా ఉంది. భారత కాగితపు కరెన్సీకి సంబంధించిన మొత్తం ప్రాతిపదిక మారినా కూడా కాగితపు కరెన్సీ నిల్వకు సంబంధించిన నిబంధనలు ఏ మాత్రం మారకుండా కఠినంగా ఉన్నాయి. చట్టాన్ని ఉల్లంఘించకుండా ప్రభుత్వం వీటిని అతిక్రమించజాలదు. ఇప్పుడు రూపాయి అనేది వెండిపై ముద్రించిన నోటే తప్ప మరింకేమీ కాదు.± అటువంటప్పుడు స్వర్ణ ప్రమాణ నిల్వకు సంబంధించిన నిబంధనలు కాగితపు కరెన్సీ నిల్వ నిబంధనలను పోలి ఉండాలి. అయితే ఆశ్చర్యం కలిగించే విషయమేమిటంటే, స్వర్ణ ప్రమాణ నిల్వకు ఏ నిబంధన ఉన్నట్లు కనిపించడంలేదు.$ రూపాయిని తిరిగి బంగారంలోకి మార్చాల్సిన బాధ్యత ప్రభుత్వానికి లేకపోవడమే కాదు, ప్రభుత్వం తప్పనిసరిగా నిల్వను నిర్వహించాల్సిన అవసరం ఉన్నట్లుకూడా కనిపించడం లేదు. ఒక వేళ ఉన్న నిల్వ కనుక హరించుకుపోతే దాని స్థానంలో మరొక నిల్వ ఏర్పాటు చేయగలదన్న హామీ లేని విధంగా ప్రభుత్వం స్వర్ణ ప్రమాణ నిల్వను నిర్వహిస్తోంది.*

---

± "మన రూపాయి కరెన్సీని లాంఛనప్రాయ కరెన్సీ స్థాయికి దిగజార్చాం. కొంత మొత్తంలో విశ్వాసపు కరెన్సీ (అది కాగితపు కరెన్సీయా లేక లోహ కరెన్సీయో అనేది అసంగతం) ని జారీ చేసిన బ్యాంకర్ల స్థితిలో నేడు మనమున్నాం. విశ్వాసపు కరెన్సీ విలువను కాపాడటానికి, చట్టబద్ధవాణిజ్య అవసరాల కోసం వాటిని సమర్పించినప్పుడు వాటిని బంగారంలోకి మార్చగలిగే స్థితిలో మనం తప్పని సరిగా ఉండాలి" అని 1903-04 నాటి ఆర్థిక ప్రకటన పేర్కొంది. పే. 14.

$ "సంక్షోభ సమయంలో ప్రభుత్వ స్వేచ్ఛను అరికట్టడంవల్ల నష్టాలున్నాయి. నిల్వ మొత్తం ఒకే రొడ్డు కొట్టుడు పద్ధతిలో ఉండటం. దాని వినియోగం ఒకే పద్ధతిలో ఉండటం వాంఛనీయం కాదు... అందువల్ల స్వర్ణ ప్రమాణ నిల్వను చట్టం ద్వారా నియంత్రించాలని మేం అనుకోవడం లేదు" అని ఛాంబర్లిన్ కమిషన్ పేర్కొంది. - నివేదిక సెక్షన్ 101.

* ఇండియన్ పేపర్ కరెన్సీ (తాత్కాలిక సవరణ) బిల్లుపై 1920 మార్చి 17న ప్రసంగిస్తూ ఆర్థిక మంత్రి ఇలా పేర్కొన్నారు ".....ఆచరణ దృష్ట్యా చూస్తే కాగితపు కరెన్సీ నిల్వ తరిగి బదిలీ అయ్యేవరకూ స్వర్ణప్రమాణ నిల్వను వదలివేయడమే వాంఛనీయమవుతుంది.... తన దేశీయ బాధ్యతల నిర్వహణకు కావల్సిన నిధులను కొన్నిళ్ళ ద్వారా సమకూర్చుకోవడం సెక్రటరీ ఆఫ్ స్టేట్‌కు అసాధ్యమైనప్పుడు ఇక్కడున్న స్వర్ణప్రమాణ నిల్వనుంచి మనం సమకూర్చవచ్చు. మూడవది, అఖరుదీ అయిన అంశమేమిటంటే కాగితపు కరెన్సీ నిల్వతో వ్యవహారాలను నిర్వహించేటప్పుడు కాగితపు కరెన్సీ నిల్వ పరిధిలోనే వ్యవహరించాలి. కాని స్వర్ణకరెన్సీ నిల్వను వినియోగించేటప్పుడు అది తరిగిపోతూ ఉంటుంది. దానిని తిరిగి పూరించాల్సిన బాధ్యత లేదు. అయితే కాగితపు కరెన్సీ నిల్వను పూరించాల్సిన చట్టపరమైన బాధ్యత మనపై ఉంది".

కాగితపు కరెన్సీ నిల్వకు స్వర్ణ ప్రమాణ నిల్వకు మధ్య ఈ తేడాలున్నాయి. వీటిని అలా పక్కన పెట్టినా అసలు స్వర్ణప్రమాణ నిల్వ అనేది తగినంత స్థాయి కలిగిన నిల్వగా ఉందా? స్వర్ణప్రమాణ నిల్వ పరిమాణం గురించి అధికారిక ప్రచురణలలో ఇచ్చే అంకెలు అర్థరహితమైన విన్యాసంగా కనిపిస్తున్నాయి. అప్పులు చూపకుండా ఆస్తులకు సంబంధించిన అంకెలను ప్రదర్శించినందువల్ల కలిగే ప్రయోజనం ఏమిటి? స్వర్ణ ప్రమాణ నిల్వ తగినంతగా ఉందాలేదా అని నిర్ణయించేందుకు చెలామణిలో ఉన్న మొత్తం రూపాయిల సంఖ్య ఎంత అనేది మనం తెలుసుకొని ఉండాలి. అయితే చెలామణిలో ఉన్న రూపాయిలను నిల్వతో పోల్చినప్పుడు వ్యవస్థ స్థిరత్వంపై విశ్వాసం కలిగించేంత స్థాయిలో వాటి మధ్య నిష్పత్తి లేకపోవడాన్ని మనం గమనించవచ్చు (పట్టిక XLIX చూడండి)

ఇంత చిన్న నిల్వ కరెన్సీని చెలామణిలోంచి తొలగించే క్రమాన్ని తగిన మేరకు నిర్వహించడం ఎలా సాధ్యపడుతుంది? తగిన మేరకు చెలామణిలోంచి కరెన్సీని అది తొలగించలేదనడానికి 1920 నాటి సంక్షోభమే పెద్ద సాక్ష్యం. కాని మారకపు ప్రమాణ మద్దతుదారులు మాత్రం నిల్వ చిన్నగా ఉండటమనేది ముఖ్యమైన విషయం కాదని చెబుతున్నారు. ఎందుకంటే నిల్వను ఉంచింది విదేశీ చెల్లింపులకే కాబట్టి అది పెద్దగా ఉండాల్సిన అవసరం లేదనేది వారి వాదన. అలాగే అనుకుందాం. అన్ని సందర్భాలకు తగినట్లుగా నిల్వపరిమాణం ఉంది అని రుజువు చేయగల అంశమేమిటి? ఇందుకు సంబంధించి ఒక మార్గదర్శక నియమాన్ని ప్రతిపాదించేందుకు కీన్స్ మాత్రమే ప్రయత్నించాడు. భారత వాణిజ్య మిగులులో రాగల తేడాలే నిల్వపరిమాణాన్ని నిర్ణయిస్తాయని కీన్స్ పేర్కొన్నాడు#. ఇప్పుడు నిల్వ నియంత్రణాసమస్య మరింతగా స్పష్టం కావడంలేదా? ఇంతకు ముందు వివరించినట్లుగా కరెన్సీ విలువ తరిగినందు వల్లనే ప్రతికూల వాణిజ్యమిగులు అనేది ఏర్పడుతుంది. అంటే కీన్స్ అభిప్రాయం ప్రకారం నిల్వ అనేది కరెన్సీ విలువ తరుగుదల తీవ్రతను బట్టి మారుతుండాలి. ప్రభుత్వం నిల్వను ఆవిధంగా ఎలా మార్చగలుగుతుంది? ధరల స్థాయిలో కదలికలను గమనించగలిగినప్పుడే ప్రభుత్వం అలా చెయగలుగుతుంది. కరెన్సీ నిర్వహణ విషయంలో ప్రభుత్వం ఎన్నడూ ధరల సమస్య గురించి పట్టించుకోనే లేదు. నిజానికి పైన పేర్కొన్నట్లుగా మారకపు విలువ పతనానికి గల కారణాలపట్ల ప్రభుత్వం భిన్నమైన అభిప్రాయాన్ని కలిగి ఉంది. ఈ కారణాల గురించి ప్రభుత్వం కనుక సరైన వాస్తవ అభిప్రాయాన్ని కలిగి ఉన్నట్లయితే అది సంక్షోభాన్ని నివారించి ఉండి ఉండగలిగేది. మారకపు విలువ పతనానికి గల నిజమైన కారణాలు తెలియనందువల్ల ప్రభుత్వం గుడ్డిగా కరెన్సీని జారీ చేస్తూ పోతుంది. ప్రతికూల వాణిజ్య మిగులు ఏర్పడే వరకూ అది ఇలా జారీ చేస్తూనే ఉంటుంది. ఇదంతా స్వర్ణ నిల్వను నిర్వహించే లక్ష్యంతోనే జరుగుతుంది. తాను ఎంత కరెన్సీని జారీ చేశాను అని ఆలోచించడానికి

# ఇంతకు ముందే ఉటంకించబడింది. పేపే. 166-67.

# పట్టిక XLIX

బంగారు ప్రమాణ నిల్వ, రూపాయి చెలామణి నిష్పత్తి (వేల-పౌండ్స్ స్టెర్లింగ్‌లలో)

| ప్రతిఏడాది మార్చి 31 | ఇంగ్లండ్‌లో | | | | | భారతదేశంలో | | | | | ఇంగ్లండ్ భారత్‌ల మొత్తం రిజర్వ్ | రూపాయిల మొత్తం చెలామణి కోట్లలో | రిజర్వ్ రూపాయి చెలామణి % ఖీఅరూ.15* |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | స్టెర్లింగ్ సెక్యూరిటీల కొనుగోలు విలువ | స్వల్పకాల నిబంధనం | దేశ ఖజానాకు తాత్కాలిక రుణం | బ్యాంక్ ఆఫ్ ఇంగ్లండ్‌లో బంగారు జమ | మొత్తం | భారత దేశంలో రూపాయి ముద్రణ | ఖజానా మొత్తాల్లో నిల్వఉన్న రుణాలు | ఖజానా మొత్తాలకు తాత్కాలిక రుణం | బంగారం | మొత్తం | | | |
| (1) | (2) | (3) | (4) | (5) | (6) | (7) | (8) | (9) | (10) | (11) | (12) | (13) | (14) |
| 1901 | --- | --- | --- | --- | --- | --- | 1,831 | --- | 1,200 | 3,031 | 3,031 | 143 | 3.1 |
| 1902 | 3,454 | --- | --- | --- | 3,454 | --- | --- | --- | --- | --- | 3,454 | 138 | 3.7 |
| 1903 | 3,810 | --- | --- | --- | 3,810 | --- | 1 | --- | --- | 1 | 3,811 | 136 | 3.4 |
| 1904 | 6,377 | --- | --- | --- | 6,377 | --- | 167 | --- | --- | 167 | 6,544 | 144 | 6.8 |
| 1905 | 8,377 | --- | --- | --- | 8,377 | --- | 152 | --- | --- | 152 | 8,529 | 152 | 8.4 |
| 1906 | 12,165 | --- | --- | --- | 12,165 | --- | 287 | --- | --- | 287 | 12,452 | 164 | 10.7 |
| 1907 | 12,519 | --- | --- | --- | 12,519 | 4,000 | 301 | --- | 22 | 4,323 | 16,842 | 178 | 10.6 |
| 1908 | 13,187 | --- | 1,131 | --- | 14,318 | 4,000 | --- | --- | --- | 4,000 | 18,318 | 191 | 11.2 |
| 1909 | 7,414 | --- | 470 | --- | 7,884 | 10,587 | --- | --- | --- | 10,587 | 18,471 | 187 | 7.1 |
| 1910 | 13,219 | 3,011 | --- | --- | 16,230 | 2,534 | --- | --- | --- | 2,534 | 18,764 | 186 | 13.8 |
| 1911 | 15,849 | 1,477 | --- | --- | 17,326 | 1,934 | --- | --- | --- | 1,934 | 19,260 | 184 | 14.8 |
| 1912 | 16,748 | 1,074 | --- | --- | 17,822 | 1,934 | --- | --- | --- | 1,934 | 19,956 | 182 | 14.9 |
| 1913 | 15,946 | 1,006 | --- | 1,620 | 18,572 | 4,000 | 35 | --- | --- | 4,035 | 22,607 | 191 | 14.8 |
| 1914 | 17,165 | 25 | --- | 4,320 | 21,510 | 4,000 | 22 | --- | --- | 4,022 | 25,532 | 187 | 17.2 |
| 1915 | 12,149 | 8 | --- | 1,250 | 13,407 | --- | 70 | 7,000 | 5,238 | 13,308 | 25,715 | 204 | 18.9 |
| 1916 | 16,219 | 5,792 | --- | --- | 22,011 | --- | 1 | 4,000 | 239 | 4,240 | 26,251 | 212 | 15.7 |
| 1917 | 25,406 | 6,001 | --- | --- | 31,407 | --- | --- | --- | 103 | 103 | 31,510 | 227 | 20.8 |
| 1918 | 28,453 | 6,000 | --- | --- | 34,453 | --- | --- | --- | --- | --- | 34,453 | 219 | 23.5 |
| 1919 | 29,729 | 6,016 | --- | --- | 35,745 | --- | --- | --- | --- | --- | 35,745 | 228 | 23.5 |

* నిష్పత్తి గ్రహించడంలో రిజర్వ్‌లోని రూపాయిలోని భాగాన్ని వదిలేశాం.

కూడా కరెన్సీ జారీని నిలపదు. జారీ అయిన కరెన్సీకి నిల్వకు మధ్య పొత్తు లేకుండా పోవడంతో మారకపు ప్రమాణ స్థిరత్వం అనేది ఎప్పుడూ అస్పష్టంగానే ఉంటూ వ్యవస్థపై విశ్వాసం కలిగించలేనంత సమస్యాత్మకంగా మారుతుంది. అంతేకాకుండా, విదేశీ చెల్లింపులకు బంగారంలో చెల్లింపులు చేయాల్సిన బాధ్యత చిన్నదిగానే కనిపించినా అది కూడా అస్థిరంగా మారి మారకపు ప్రమాణ స్థిరత్వ పునరుద్ధరణను పూర్తిగా దెబ్బతీసే విధంగా పరిణమించవచ్చు.

కరెన్సీ విలువను పరిరక్షించడానికి స్వర్ణనిల్వ అంతముఖ్యమైనదా? మారకపు ప్రమాణ మద్దతు దారులందరూ ఆ సిద్ధాంతాన్ని నమ్ముతారు. అయితే వీరి అభిప్రాయం చిన్నపాటి విమర్శకు క్షణం సేపుకూడా నిలబడజాలలేదు. అన్ని కరెన్సీలను బంగారంతో సరిపోల్చుతున్నారు కాబట్టి స్వర్ణనిల్వ సమర్థవంతమైనది అని అనుకోవడం తప్పు*. అటువంటి ధృక్పథాన్ని కలిగి ఉండటం వరుసక్రమాన్ని తలక్రిందులుగా చేయడమే అవుతుంది. చెలామణీలో ఉన్న కరెన్సీ విలువను పరిరక్షించేది స్వర్ణనిల్వకాదు. చెలామణీలో ఉండే కరెన్సీ పరిమాణంపై ఉన్న పరిమితే దాని విలువను అది కాపాడుకోవడమే కాకుండా, బంగారం నిల్వపోగుపడటానికీ, అలా పోగుపడ్డ నిల్వకొనసాగడానికి తోడ్పడుతుంది. కరెన్సీ పరిమాణంపై ఉన్న పరిమితిని కనుక ఎత్తివేస్తే అది తన విలువను కాపాడుకోవడంలో విఫలమవడమే కాదు, దేశంలో ఎటువంటి స్వర్ణ నిల్వ పోగు పడకుండా నిరోధిస్తుంది. కరెన్సీ జారీపై గట్టి పరిమితి కనుక ఉన్నట్లయితే కరెన్సీ విలువను పరిరక్షించడంలో స్వర్ణ నిల్వ పాత్ర అతి స్వల్పంగా ఉంటుంది. కరెన్సీ జారీపై గట్టిపరిమితి ఉంటే కరెన్సీ విలువను ఏమాత్రం దెబ్బతీయకుండానే స్వర్ణనిల్వను పూర్తిగా ఎత్తివేయవచ్చు. యూరోపియన్ బ్యాంకులన్నీ తమ కరెన్సీల విలువను నిల్వల ద్వారానే కాపాడుతున్నాయి కాబట్టి రూపాయి విలువను కాపాడటానికి భారత ప్రభుత్వం కూడా ఒక నిల్వను ఏర్పాటు చేయాలని చాంబర్లిన్ కమిషన్ సిఫారసు చేసింది. ఇంతకు మించిన సత్యవక్రీకరణ మరొకటి ఉండదు. చాంబర్లిన్ కమిషన్ చేసిన సిఫారసుకు సరిగ్గా విరుద్ధమైన పనినే యూరోపియన్ బ్యాంకులు చేశాయి. తమ వద్ద నున్న బంగారం కనుమరుగయ్యే సూచనలు కనిపించగానే అవి తమ కరెన్సీలను సాపేక్షంగా కాకుండా సంపూర్ణంగా తగ్గించి వేశాయి. తమ కరెన్సీలను పరిమితం చేయడం ద్వారానే అవి తమ కరెన్సీ విలువను పరిరక్షించుకోవడమే కాకుండా తమ స్వర్ణ నిల్వలను కూడా కాపాడుకోగలిగాయి.

అందువల్ల స్వర్ణ మారకపు ప్రమాణానికి స్వర్ణ నిల్వ ఉండటం అనేది ఎటువంటి బలాన్ని చేకూర్చజాలదు. పైపెచ్చు నిల్వ పుట్టుక గురించి మనం లోతుగా పరిశీలిస్తే మారకపు ప్రమాణ బలహీనతకు అదే ఒక పెద్ద మూలం అని స్పష్టమౌతుంది. ప్రభుత్వం తన ప్రమాణ నిల్వను ఎలా ఏర్పాటు చేసుకుంది? తమ కరెన్సీజారీలను తగ్గించుకోవడం

* దీనికి సంబంధించి ఎఫ్.ఎ.ఫెట్టర్ సమర్పించిన పత్రం "స్వర్ణ నిల్వ. దాని విధులు - నిర్వహణ" పొలిటికల్ సైన్స్ క్వార్టర్లీ, 1896 సంపుటి XI, నెం. 2. చూడండి.

ద్వారా బ్యాంకులు తమ నిల్వలను పెంచుకున్నట్లుగా భారత ప్రభుత్వం తన నిల్వను పెంచుకోగలదా? భారత ప్రభుత్వ స్వర్ణ నిల్వ ఏర్పాటు చాలా చిత్రంగాను, బ్యాంకుల నిల్వకు పూర్తి భిన్నంగాను ఉంది. భారత స్వర్ణ ప్రమాణ నిల్వ ఆస్తులు అంటే నిల్వ, దాని అప్పులు అంటే రూపాయిలు ఒక దానికొకటి ప్రమాదకరమైన అనులోమ సంబంధాన్ని కలిగి ఉన్నాయి. మరోమాటలో చెప్పాలంటే, రూపాయి కరెన్సీలో పెరుగుదల లేకుండా నిల్వలో పెరుగుదల ఉండదు. అంటే రూపాయి కరెన్సీ పెరిగితేనే నిల్వ పెరుగుతుంది. రూపాయి నాణాల ముద్రణ ద్వారా వచ్చే లాభాలతో నిల్వను ఏర్పాటుచేయడమే ఈ దుస్థితి ఏర్పడటానికి కారణం. నిల్వకు మూలం రూపాయి నాణాల ముద్రణలో వచ్చే లాభాలేకావడంవల్ల రూపాయి నాణాల ముద్రణ పెరిగితేనే నిల్వకూడా పెరుగుతుందనేది సుస్పష్టం. రూపాయి నాణాల ముద్రణ ఏ మేరకు లాభాలను ఆర్జించగలదనే అంశం రూపాయి కొనుగోలు ధరకు దాని మారకపు విలువకు మధ్య ఎంత ఎక్కువ తేడా ఉందనే దానిపై ఆధారపడి ఉంటుంది. దాదాపు స్థిరంగా ఉండే ముద్రణ ఖర్చులను పక్కన పెడితే ఈ తేడాను నిర్ణయించడంలో అతి ముఖ్యమైన పాత్ర వహించేది వెండి ధర. నిల్వకు జమ చేయడానికి లాభాలు ఉంటాయా లేదా అనేది రూపాయిల తయారీకికొనే వెండిధరపై ఆధారపడి ఉంటుంది.*

పుట్టుక స్వభావరీత్యానే కాకుండా, దాని కున్న డాక్యుమెంటరీ (వాస్తవంగా కాకుండా కాగితాలపై ఉండడం) స్వభావరీత్యాకూడా అది సంక్షోభ సమయంలో పూర్తిగా ఆధారపడదగ్గ నిల్వగా ఉందని చెప్పజాలం. నిల్వను పెట్టుబడిగా పెట్టి తద్వారా వచ్చే వడ్డీని నిల్వకు జమచేసి నిల్వను పెంచడమే నిల్వను పెట్టుబడిగా పెట్టడంలో గల ప్రభుత్వ ఉద్దేశం. ఇందులో సందేహం లేదు. నిల్వ పెద్దగా ఉండటమేకాకుండా లోహ రూపంలో ఉండాలని ప్రభుత్వ విమర్శకులు కోరుతున్నారు. అయితే నిల్వ పుట్టుకరీత్యా ఆ రెండూ ఒక దానికొక పొసగని డిమాండ్లన్న విషయాన్ని వారు గ్రహించలేదు. నిల్వను పెద్దగా చేయాలంటే దానిని పెట్టుబడిగా పెట్టాలి. అలా పెట్టుబడిగా పెట్టకపోతే అది నిజంగానే అతి స్వల్పమైన నిల్వగా మిగిలి పోతుంది#. ఈ రకమైన నిల్వలో ప్రమాదం లేదా?

\+ ఎం.ఎల్. రెడ్డి గారికి సమాధానమిస్తూ ఈ క్రింది పట్టికను సభ సమక్షంలో ఉంచారు.

---

* పక్కపేజీలో ఇచ్చిన పట్టికపైగల + పాదసూచికను చూడండి.

# 1900-01 నుంచి 1920-21 వరకు నాణాల ముద్రణ ద్వారా స్వర్ణ ప్రమాణ నిల్వకు జమచేసిన లాభాలు 28,573,606 పౌండ్లు మాత్రమే. ఇదే కాలంలో వడ్డీ, డిస్కౌంట్లద్వారా 13,306,847 పౌండ్ల ఆదాయం వచ్చింది. ఇది నాణాల ముద్రణ ద్వారా వచ్చిన లాభాలలో దాదాపు సగం ఉంది. ఈస్ట్ ఇండియా కంపెనీ, అక్కౌంట్స్ అండ్ ఎస్టిమేట్స్, 1921-22, కొనసాగింపు 1921 నాటి 1527 పే. 20.

* వెండి సగటు కొనుగోలు ధరను తెలిపే పట్టిక :-

| సంవత్సరం | ప్రమాణ ఔన్సుకు రాయల్‌మింట్ సరాసరిధర | ప్రమాణ ఔన్సుకు భారతదేశ కార్యాలయ సరాసరి ధర | ఆర్థిక సంవత్సరం |
|---|---|---|---|
| | d | d | |
| 1893 | 36 5/16 | కొనుగోళ్ళు లేవు | 1893-94 |
| 1894 | 29 1/4 | " | 1894-95 |
| 1895 | 30 3/8 | " | 1895-96 |
| 1896 | 30 3/16 | " | 1896-97 |
| 1897 | 27 7/8 | " | 1897-98 |
| 1898 | 27 1/4 | " | 1898-99 |
| 1899 | 27 1/2 | 28 | 1899-1900 |
| 1900 | 28 1/4 | 29 | 1900-01 |
| 1901 | 27 15/16 | కొనుగోళ్ళు లేవు | 1901-02 |
| 1902 | 24 5/16 | 22.80 | 1902-03 |
| 1903 | 23 11/14 | 27.19 | 1903-04 |
| 1904 | 26 1/2 | 27.14 | 1904-05 |
| 1905 | 27 7/16 | 29.74 | 1905-06 |
| 1906 | 31 1/16 | 31.59 | 1906-07 |
| 1907 | 30 9/16 | 31.27 | 1907-08 |
| 1908 | 24 7/16 | కొనుగోళ్ళు లేవు | 1908-09 |
| 1909 | 23 11/16 | " | 1909-10 |
| 1910 | 24 7/8 | " | 1910-11 |
| 1911 | 24 13/16 | " | 1911-12 |
| 1912 | 27 15/16 | 28.71 | 1912-13 |
| 1913 | 28 1/16 | 28.71 | 1913-14 |
| 1914 | 24 5/16 | కొనుగోళ్ళులేవు | 1914-15 |
| 1915 | 24 1/4 | 33.96 | 1915-16 |
| 1916 | 30 5/8 | 33.96 | 1916-17 |
| 1917 | 39 15/16 | 42.78 | 1917-18 |
| 1918 | 47 15/16 | 48.20 | 1918-19 |
| 1919 | 49 5/8 | 52.04 | 1919-20 |
| 1920 | 50 7/8 | | 1920-21 |
| | | బర్మా్ గనులు పెర్త్ టంకశాల నుంచి వెండిని ప్రత్యేక రేట్లతో కొనుగోలు చేశారు. | |

* లెజిస్లేటివ్ అసెంబ్లీ డిబేట్స్. సంపుటి II, నెం. 3, 1921 సెప్టెంబర్ 10, పే. 181

ధర ఎఫ్.ఒ.బీయా లేక సి.ఇ.ఎఫ్ అనేది తెలియకుండా రాయల్‌మింట్ మాస్టర్ కంట్రొలర్ సెక్రటరీ ఆఫ్ స్టేట్ వెండికి అధికధర చెల్లించారని చెప్పడం కష్టం.

ఈ రకమైన నిల్వలో ఉన్న ప్రమాదానికి గల మూలం గురించి జెవొన్స్ స్పష్టంగా పేర్కొంటూ ఇలా అన్నాడు.*

"..... ఉత్తమ ప్రభుత్వనిధులు, బిల్లులు ఎప్పుడూ ఒకే ధరకు అమ్ముడుపోతాయి. కాబట్టి ఇటువంటి పటిష్టమైన నిల్వను కలిగిఉన్న బ్యాంకింగ్ సంస్థ తన రుణచెల్లింపు శక్తిని ఎల్లప్పుడు కాపాడుకోగలుగుతుంది. అయితే, ఇది సమాజానికి, వ్యాధికంటే చికిత్స మరింత ఘోరం అన్న రీతిగా పరిణమించే అవకాశం ఉంది. నిల్వను బలవంతంగా అమ్మడం వల్ల, రుణాల చెల్లింపును రద్దు చేసినప్పుడు కలిగేహాని కంటే తీవ్రమైన హాని కలిగేవిధంగా ద్రవ్య మార్కెట్లో గందరగోళం ఏర్పడవచ్చు"

అదే విధంగా, సెక్యూరిటీల విలువలో తరుగుదల ఏర్పడి, మారకపు సంక్షోభం ఏర్పడిన సమయంలో వాటిని బంగారంలోకి మార్చుకునేందుకు మార్కెట్లో పెడితే, వడ్డీల ద్వారా నిల్వలో వచ్చిన మొత్తం పెరుగుదల తుడిచి పెట్టుకుపోదని ఎవరనగలరు? ఒక వేళ సెక్యూరిటీలు పూర్తి విలువకే అమ్ముడు పోయినా, చెలామణిలోంచి నిల్వ తొలగించగల రూపాయిల సంఖ్య అనేది తిరిగి బంగారం లోకి మార్చుకొనేటప్పుడు రూపాయిలు ఏ ధరకు వెనక్కి కొనబడతాయి అనే దానిపై ఆధారపడి ఉంటుంది. రూపాయి ధర పతనం తక్కువగా ఉంటే పెద్ద పరిమాణంలో కరెన్సీని చెలామణి లోంచి తొలగించి దానివిలువ పునరుద్ధరణకు తోడ్పడుతుంది. అలాకాకుండా రూపాయి ధర పతనం ఎక్కువగా ఉంటే అది తక్కువ పరిమాణంలోనే కరెన్సీని చెలామణిలోంచి తొలగించి, 1920 లో మాదిరిగా కరెన్సీ విలువను పునరుద్ధరించడంలో విఫలమవుతుంది. అందువల్ల పెద్దగా కనిపించే నిల్వకూడా చివరకు చాలీచాలని నిల్వగా మారవచ్చు. నిల్వను పెంపొందించడంలో నిల్వ సాపేక్ష పరిమాణానికి సంబంధించిన అంశాలను విస్మరించడంతో పాటుగా, కరెన్సీని పెంపొందించే క్రమంతో నేరుగా సంబంధం కలిగి ఉన్న నిల్వలను పెంపొందించే క్రమాన్ని పూర్తిగా విస్మరించినట్లు కనపడుతోంది. రూపాయిలను ముద్రించితేనే తప్ప స్వర్ణ ప్రమాణ నిల్వను పెంపొందింప జాలమన్న వాస్తవాన్ని చాంబర్లిన్ కమిషన్ గుర్తించగలిగింది. కొత్త రూపాయిల స్థానాన్ని బంగారం కనుక ఆక్రమించుకున్నట్లయితే కొత్త నాణాల ముద్రణ వల్ల వచ్చే లాభం రాకుండాపోయి, ఆ మేరకు స్వర్ణప్రమాణ నిల్వశక్తి తగ్గిపోతుందన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని స్వర్ణ కరెన్సీ కావాలని వాంఛిస్తున్న వారిని చాంబర్లిన్ కమిషన్ హెచ్చరించింది.+ "స్వర్ణప్రమాణ నిల్వ సహజపెరుగుదలకు స్వస్తి చెప్పే" విధానాన్ని సిఫారసు చేయకుండా, కమిటీ రూపాయి నాణాల ముద్రణకు ప్రభుత్వాన్ని అనుమతించింది. అయితే ఇటువంటి నిల్వతో ప్రమాదం లేదా? తరువాత తాను ఏ చెడునైతే తొలగించాల్సి వస్తోందో అదే చెడును సృష్టించే నిల్వవల్ల కలిగే ఉపయోగమేమిటి? స్వర్ణ ప్రమాణ

* మనీ, పే. 227.

+ నివేదిక పేరా 63

నిల్వను పెంచాలని ఆందోళన చేసేవారికి ఆ నిల్వ ఉండడం వల్ల కలిగే ప్రమాదాల గురించి తెలిసి ఉంటుందనుకోవడానికి లేదు.

స్వర్ణ ప్రమాణ నిల్వెంత చిన్నగా ఉంటే అంత మంచిది. ఎందుకంటే అప్పుడు ద్రవ్యోల్బణం ఉండదు. రూపాయి కొనుగోలు శక్తి పతనం ఉండదు. రూపాయిని చెలామణీ లోంచి తొలగించాల్సిన అవసరం ఉండదు.

దాని పుట్టుక స్వభావరీత్యా స్వర్ణ ప్రమాణ నిల్వ నిర్లక్ష్యపూరిత కరెన్సీ జారీకి అడ్డుకట్టలా వ్యవహరించక పోగా, దానికి ప్రత్యక్ష కారణం అవుతోంది. మార్పిడికి వీలులేని కరెన్సీ దుష్టప్రభావాలను నిరోధించకపోగా వాటిని పెంపొందిస్తోంది. ఇంతకు మించిన వక్రత్వం మరొకటి ఉండదు. కరెన్సీని పరిమితం చేసే ఉద్దేశంతో ఏర్పరచిన స్వర్ణప్రమాణ నిల్వ వంటి యంత్రాంగం కరెన్సీని అదనంగా చేర్చకుండా పని చేయజాలక పోవడం కరెన్సీ వ్యవస్థను బలహీనం చేయక ఇంకేం చేస్తుంది. మారకపు ప్రమాణానికి మద్దతుగా మహామహుల పేర్లను వక్కాణించారు. తన పథకానికి* ప్రామాణికమైన ఉదాహరణలను చూపేందుకు గట్టిగా ప్రయత్నించిన తరువాత లిండ్సే, పౌలర్ కమిటీ ముందు మాట్లాడుతూ ఐరిష్ మారకపు విలువపై పార్లమెంటరీ కమిటీ రూపొందించిన నివేదిక ఆధారంగా తన పథకాన్ని తయారు చేసినట్లు పేర్కొన్నాడు*. ఇక్కడ ఆయన గట్టి ఆధారాన్ని సంపాదించారు. కమిటీ ఇతర సిఫారసులతో పాటుగా, ఇంగ్లాండ్ ఐర్లాండ్‌ల మధ్య మారకపు స్థిరత్వాన్ని

* 1876లో లిండ్సే మొట్టమొదటి సారిగా కలకత్తా రివ్యూలో ఈ పథకాన్ని ప్రతిపాదించినప్పుడు దీనికి సమాంతరమైన పథకం మరొకటి లేనేలేదని చెప్పాడు. 1892 లో రికార్డో మారకపు నివారణా పద్ధతి గురించి పేర్కొంటూ తన పథకానికి రికార్డో ఆధారమని అన్నాడు. 1898 లో ఆయన తన అభిప్రాయాన్ని మళ్ళీమార్చుకున్నారు. ఎంతగా మార్చుకున్నాడంటే రికార్డోను ప్రొబిన్ తన పథకానికి ప్రతిపదికగా చేసుకున్నందుకు ఆయనను నిందించాడు (సైన పేర్కొన్న ఎకనమిక్ జర్నల్) రికార్డోను ఆధారంగా పేర్కొనడానికి లిండ్సే ఎందుకు తిరస్కరించాడంటే కరెన్సీ విషయమై రికార్డో వ్యక్తం చేసిన సాధారణ అభిప్రాయాలు ఆయన పథకానికి విరుద్ధంగా ఉండి దెబ్బతీసేవిగా ఉన్నాయి. "ప్రపోజల్స్ ఫర్ ఎన్ ఎకనామికల్ అండ్ సెక్యూర్ కరెన్సీ" అన్న రికార్డో శీర్షికను బట్టి ఆయన లోహప్రమాణానికి వ్యతిరేకంగా రాశాడని అనేక మంది నిస్సందేహంగా నిర్ధారణకు వస్తారు. ఆయన "ప్రతిపాదనలలోని" ఈ క్రింది భాగాన్ని ఇక్కడ పేర్కొనడం సముచితంగా ఉంటుంది. అందులో ఆయన ఇలా అన్నారు. "బులియన్ సమస్యలపై ఇటీవల జరిగిన చర్చలో కరెన్సీ సక్రమమైన కరెన్సీగా ఉండాలి ఉంటే దాని విలువ ఏ మాత్రం మారకుండా స్థిరంగా ఉంటే చాలుననే సంతృప్తి వ్యక్తమైంది. బ్యాంక్ రిస్ట్రిక్షన్ బిల్లుతో మన కరెన్సీకూడా అటువంటి కరెన్సీగా మారిందని ఎందుకంటే మనం తెలివిగా స్వర్ణ, రజత ద్రవ్యప్రమాణాలను వదలిపేశాం కాబట్టి అనికూడా ఆ చర్చ సందర్భంగా పేర్కొన్నారు. ..... ఈ అభిప్రాయానికి మద్దతు ఇస్తున్నవారు ఇటువంటి కరెన్సీ మార్పులకు లోనవడమే కాదు తీవ్రమైన మార్పులకు లోనవుతుందనే విషయాన్ని గ్రహించలేకపోతున్నారు - పరిమాణాన్ని నియంత్రించడమే ప్రమాణం వల్లకలిగే ఉపయోగం. పరిమాణం ద్వారా కరెన్సీ విలువను నియంత్రించవచ్చు - ఏ ప్రమాణం లేక పోవడం వల్ల కరెన్సీ విలు అన్ని రకాల ఎగుడు దిగుడులకు గురి అవుతుంది. దానికి కరెన్సీని జారీ చేసే వారి ప్రయోజనాలు లేదు. తెలివితక్కువ తనమే కారణమవుతుంది."

* ఈ నివేదిక ఒక మహోద్భుతమైనపత్రం. అయితే బులియన్ నివేదిక దీనిని మబ్బువలె కమ్మి మరుగున పడేసింది. 1826. వరకూ ఈ నివేదిక ముద్రించబడక పోవడమే దీనికి కారణం. ఈ రెండు నివేదికలలోనూ ఒకే సిద్ధాంతం ప్రతిపాదించబడింది 1826. నాటి లార్డ్స్ పత్రం ఒక చూడండి.

సాధించడానికి బ్యాంక్ ఆఫ్ ఐర్లాండ్ లండన్‌లో ఒక ఖాతా తెరచి లండన్ పేరు మీద ఒక స్థిరమైన ధర వద్ద డ్రాఫ్ట్‌లను అమ్మాలని కూడా సిఫారసు చేసింది. లండన్‌లోని స్వర్ణ నిల్వపై మారకపు ప్రమాణం ఆధారపడి ఉందన్న అంశానికి సంబంధించినంత వరకూ మారకపు విలువపై ఐరిష్ కమిటీ పథకాన్ని పూర్తి విశ్వాసంతో లిండ్సే మక్కీకి మక్కీ కాపీ కొట్టారని చెప్పవచ్చు. అయితే, కమిటీ చేసిన అత్యంత ముఖ్యమైన మరొక సిఫారసుకు ప్రాధాన్యత ఇవ్వకుండా అయన పూర్తిగా నిర్లక్ష్యం చేశారు. ఆ కీలకమైన సిఫారసులో కమిటీ ఇలా పేర్కొంది.* "అయితే, అదే సమయంలో బ్యాంక్ ఆఫ్ ఐర్లాండ్ కనుక ఐర్లాండ్‌లో కాగితపు కరెన్సీ అధిక జారీని తగ్గించి దాని విలువ తరుగుదలను కనుక నివారించక పోయినట్లయితే ఈ నివారణా పద్ధతి ద్వారా ప్రతిపాదించిన ప్రయోజనాలు తక్కువగా అందుబాటులోకి రావడమే కాకుండా అతి తక్కువ కాలానికి మాత్రమే అందు బాటులో ఉంటాయి." నిజానికి కరెన్సీ జారి పరిమితి గురించి గట్టిగా నొక్కి చెప్పడం జరిగింది. ఈ నొక్కి చెప్పడం ఎంత ఎక్కువగా ఉందీ అంటే ఐరిష్ కరెన్సీ సంస్కరణలపై హౌస్ ఆఫ్ కామన్స్ సభలో తాను ప్రవేశపెట్టిన తీర్మానంలో కమిటీ సిఫారసులను అమలు చేయకపోవడంపట్ల పెర్నల్ విచారం వ్యక్తం చేసినప్పుడు,+ థోర్నటన్ సమాధానమిస్తూ కమిటీ విధించిన అతి ముఖ్యమైన షరతును అమలు చేయనంత కాలం మారకపు విలువ స్థిరీకరణ సాధ్యం కాదని పేర్కొన్నాడు. మారకపు విలువ స్థిరీకరణలో ఇటీవలి అనుభవంకూడా ఈ అతి ముఖ్యమైన షరతు ప్రాధాన్యతను సుస్పష్టం చేస్తోంది. మారకపు విలువ స్థిరీకరణ అనేది ప్రధానంగా కరెన్సీ అంతర్గత విలువతో పాటుగా దాని బాహ్యవిలువ పతనమవ్వడాన్ని నివారించేందుకు రూపొందించిన సాధనం. కరెన్సీ బాహ్యవిలువ, అంతర్గత విలువల మధ్య ఈ స్థిరీకరణ సాధనం ఏ విధంగా తేడాను తీసుకువస్తుందో గమనించడం అవసరం.# ఒక నిర్ణీత ధర వద్ద దేశీయ కరెన్సీకి విదేశీ కరెన్సీని సంపాదించుకునే విదేశీ వస్తువులను కొనుగోలు చేయడానికి ఈ స్థిరీకరణ అనుమతిస్తుంది. రెండు కరెన్సీల సాధారణ కొనుగోలు శక్తి మధ్య ఉండే సమానత ద్వారా ఈ ధర నిర్ణయించబడి నట్లయితే అది ఈ నిర్ణీత ధర కంటే ఎక్కువగానే ఉంటుంది. తక్కువ ధర వద్ద పొందిన విదేశీ కరెన్సీతో ప్రజలు విదేశీ వస్తువులను కొనుగోలు చేయడానికి వీలుకల్పించడం ద్వారా స్థిరీకరణ విదేశీ వస్తువుల ధరలను దేశీయ వస్తువుల ధరల స్థాయికి పెంచుతుంది. అంటే, మారకపు విలువ స్థిరంగా ఉన్నట్లయితే దానికి కారణం స్థిరీకరణ ఉండటం కాదు. రెండు దేశాలలోని ధరల స్థాయిలో ఒక కొత్త సమతౌల్యతకు చేరుకోవడమే దానికి కారణం. మారకపు విలువ స్థిరంగా ఉండటానికి కొనుగోలు శక్తి విషయంలో కృత్రిమ సమానతను సాధించడమే

* నివేదిక, పే. 16.

+ హాన్సార్డ్ పార్లమెంటరీ డిబేట్స్, సంపుటి XIV, పేపే 75-91

# టి.ఇ. గ్రెగరీ సంగ్రహ ప్రకటన, ఫారిన్ ఎక్స్‌చేంజెస్, పే. 85.

ప్రధాన కారణం. అది అలాగే కొనసాగుతుందా లేదా అనేది దేశీయ ధరల చలనంపై ఆధారపడి ఉంటుంది. విదేశీ ధరలలో స్థిరీకరణ తీసుకువచ్చిన పెరుగుదల కంటే దేశీయ ధరల పెరుగుదల ఎక్కువగా ఉన్నట్లయితే స్థిరీకరణ యంత్రాంగం విచ్ఛిన్నమౌతుంది. ఇదిగో ఈ ధృక్కోణం నుంచే కరెన్సీ జారీపై పరిమితికి సంబంధించి కమిటీ విధించిన షరతు అతి ముఖ్యమైనదన్న స్వభావాన్ని సంతరించుకుంటోంది. ఈ షరతును ఉదహరించకుండా వదలి వేయడం వల్ల ఐరిష్ కమిటీ నివేదికలోని అత్యుత్తమ అంశాన్ని భారత కరెన్సీ కాదని త్రోసిపుచ్చినట్లయింది.

తన మారకపు ప్రమాణ సిద్ధాంతాన్ని రూపొందించే విషయంలో పరిమితి సమస్య పట్ల లిండ్సే ఎటువంటి శ్రద్ధచూపక పోవడానికి కారణం నూతన వ్యవస్థ రచయితగా ఆయన గొప్ప పేరు ప్రఖ్యాతులు సంపాదించుకోవడం కాదు. కరెన్సీ విలువకు సంబంధించిన సిద్ధాంతం గురించి ఆయనకు బొత్తిగా తెలియక పోవడమే దానికి కారణం. మారకపు విలువను స్థిరపరచడమనేది ప్రధానంగా కరెన్సీ పరిమాణాన్ని నియంత్రించడం ద్వారా దాని కొనుగోలు శక్తిని స్థిరపరిచే సమస్య అన్న విషయాన్ని లిండ్సే కాని, భారత మారకపు విలువ సమస్యలకు* తమ స్వంత మేధస్సును ఉపయోగించి తొంభైలో పథకాలు రూపొందించిన వారు కాని అర్థం చేసుకోలేదు.+ దీర్ఘకాలంలో కరెన్సీ సాధారణ కొనుగోలు శక్తి అంతిమంగా దాని మారకపు విలువను నిర్ణయించే అంశమన్న వాస్తవాన్ని స్వర్ణ మారకపు ప్రమాణం విస్మరిస్తోంది. మారకపు విలువను స్థిరపరచి, కొనుగోలు శక్తి స్థిరత్వ సమస్యను అలా కొనసాగేటట్లుగా అనుమతించడమే స్వర్ణ మారకపు ప్రమాణ లక్ష్యం. కరెన్సీ కొనుగోలు శక్తిని స్థిరపరచి మారకపు విలువ తన జాగ్రత్తను తాను తీసుకునేటట్లు చేసేదే నిజమైన విధానం అవుతుంది. చాంబర్లిన్ కమిషన్ కనుక మారకపు ప్రమాణాన్ని ఈ ధృక్కోణం నుంచి అవగాహన చేసుకుని ఉన్నట్లయితే స్వర్ణమారకపు ప్రమాణాన్ని పటిష్టమైన ప్రమాణంగా పేర్కొని ఉండి ఉండేది కాదు. దాని మౌలిక లక్షణాలే పటిష్టమైన ప్రమాణానికి విరుద్ధంగా ఉన్నాయి.

మారకపు ప్రమాణంలోని ఈ బలహీనత పట్ల విశ్వాసం కలగని వారెవరైనా, దాని స్థిరత్వాన్ని పరిశీలించడానికి మనం అది విఫలమైన సందర్భాలను మాత్రమే ఉదాహరణగా తీసుకున్నామని అనవచ్చు. అలా తీసుకోవడం అన్యాయమని భావిస్తూ, స్థిరత్వం పరిరక్షింపబడిన సంవత్సరాల మాటేమిటి? అని అడగవచ్చు. 1901 నుంచి 1907 వరకు లేదా 1909 నుంచి 1914 వరకు రూపాయి స్వర్ణ విలువను కాపాడిన వ్యవస్థగురించి అనుకూలంగా

---

* అధ్యాయం IV, చూడండి.

+ ఫౌలర్ కమిటి ముందు లిండ్సే ఇచ్చిన సాక్ష్యం చూడండి. ప్రశ్న. 4,190-95 చూడండి. చెలామణిలో ఉన్న ద్రవ్య పరిమాణంతో మారకపు విలువకు సంబంధం ఉండదని ఆయన తన సాక్ష్యంలో చెప్పారు.

చెప్పేందుకు ఏమీలేదా? అని అనవచ్చు. ఇది సముచితమైన ప్రశ్నే. ఈ ప్రశ్నలకు గట్టి బలముందని భావిస్తూ ఈ అభిప్రాయం కలిగిన వారు, మారకపు ప్రమాణం స్థిరమైన ప్రమాణమని అంగీకరించండి లేదా ఈ ప్రమాణం క్రింద రూపాయి తన స్వర్ణ విలువను కాపాడుకోవడంలో నిరంతరం విఫలమైందని చూపండి అని మారకపు ప్రమాణ వ్యతిరేకులను అడుగుతున్నారు.# వారి అభిప్రాయం ఊహలపై ఆధారపడిఉంది.

ఈ ఊహలు ఎంత నిజమనిపించేలా, ఎంత విస్తృతంగా వ్యాపించి ఉన్నాయంటే, వాటి నిష్పలతను బట్టబయలు చేస్తేనే కాని మారకపు ప్రమాణానికి వ్యతిరేకంగా ఇప్పటి వరకూ చేసిన వాదన సంపూర్ణ ఫలితాన్నివ్వదు. వీటిలో మొదటి ఊహ ఏమిటంటే, బంగారంలో రూపాయి విలువ తగ్గినట్లయితే రూపాయి విలువలో తరుగుదల ఉన్నట్లేకాదు. మరో మాటలో చెప్పాలంటే, కరెన్సీ అధికంగా జారీ అయినప్పటికీ బంగారం వంటి ఒక ప్రత్యేక వస్తువుతో పోల్చి చూసినప్పుడు కరెన్సీ విలువలో కనుక పతనం లేకపోయినట్లయితే అప్పుడు ఇతర సాధారణ వస్తువుల విషయంలో కూడా కరెన్సీ అధికంగా జారీ అయినట్లుకాదు. ఇతర సాధారణ వస్తువులకు సంబంధించి కరెన్సీ విలువలో వచ్చే మార్పు అన్న భావన మాహామహులైన పండితులకు కూడా* ఒక సమయంలో ముఖ్యంగా బులియన్ నివేదిక పై చర్చ జరిగిన సమయంలో స్పష్టంగా అర్థంకాలేదు. గొప్పగొప్ప మేధావులు కూడా ఈ భావన చెల్లదని ప్రకటించారు+. అప్పట్లో సూచీ సంఖ్యల వ్యవస్థలేనందువల్ల కరెన్సీ విలువను నిర్ధారించడానికి బంగారం వంటి ఒక విలక్షణమైన వస్తువును కొలబద్ధగా తీసుకునే స్థూల పద్ధతిని విశ్వసించడం క్షమించదగ్గదే. కాని ఈనాడు అది ఎటువంటి ఆధారం లేని విశ్వాసం. కరెన్సీ విలువలో మార్పు వస్తోందని ఎవరైనా అంగీకరించాలంటే సాధారణ వస్తువుల ధరలు ఏ దిశలో ఏ మేరకు మారుతున్నాయో ఆ దిశలో ఆ మేరకు ప్రతి వస్తువు ధర మారుతోందని నేడు ప్రత్యేకంగా తెలియచెప్పాల్సిన పని లేదు. అటువంటప్పుడు బంగారం వంటి ఒక వస్తువునే విలువ తరుగుదలకు కొలబద్ధగా ఎందుకు తీసుకోవాలి? ఇతర అన్ని వస్తువులతో పోల్చినప్పుడు కరెన్సీ విలువ తరుగుదలకు స్వర్ణ

---

# డాడివెల్, "భారతదేశానికి స్వర్ణ ద్రవ్యం" ఎకనమిక్ జర్నల్ 1911, భారత దేశంలో ధరల పెరుగుదలపై విచారణ నివేదిక, 1914, పే. 94.

* ప్రమాణానికి సంబంధించి లార్డ్ కాజల్ లీఘ్ ఇచ్చిన నిర్వచనం "విలువకు సంబంధించిన ఒక భావం" అని కానింగ్ పేర్కొనడం ఈ విషయమై ఆయన అజ్ఞానాన్ని సూచిస్తోంది.

+ రికార్డో తన "ప్రపోజల్స్ ఫర్ ఏన్ ఎకనామికల్ అండ్ సెక్యూర్ కరెన్సీ" లో ఇలా అన్నారు. "ఒక వస్తువుతో కాకుండా మొత్తంగా వస్తువుల సమూహంతో గల సంబంధాన్ని బట్టి కరెన్సీ విలువ నిర్ణయించవచ్చునన్నమాట నిజమే.... కాని దానివల్ల ఎటువంటి ఉపయోగం ఉండదు. ఈ రకమైన పరీక్షద్వారా కరెన్సీ విలువను నిర్ణయించడం అసాధ్యం".

విలువ తరుగుదల ఖచ్చితమైన కొలబద్దగా ఉన్నట్లయితే, బంగారాన్ని విలువ తరుగుదలకు కొలబద్దగా తీసుకోవడం హ్రాస్వ దృష్టితో కూడిన చర్యే అయినప్పటికీ దానిని అనుమతించవచ్చు. కాని బంగారం అలా ఖచ్చితమైన కొలబద్దగా లేదు. అంతర్యుద్ధ సమయంలో గ్రీన్ బ్యాక్స్ విషయంలో అమెరికాకు ఎదురైన అనుభవం గురించి వ్యాఖ్యానిస్తూ ప్రొఫెసర్ డబ్ల్యూ.సి. మిచెల్ ఇలా పేర్కొన్నాడు.#

"ఎంతగానో ఆసక్తిరేపిన బంగారం ధరలోని హెచ్చుతగ్గులు వస్తువుల ధరలలో వచ్చిన తీవ్రమైన హెచ్చుతగ్గులతో పోలిస్తే చాలా మితంగా ఉన్నాయి. వస్తువుల ధరల మార్పుల పరిధికి బంగారం ధర ఎప్పుడూ బయటే ఉంది. ..... యుద్ధ సమయంలో వస్తువుల ధరల కంటే బంగారం ధర చాలా వేగంగా ఎగుడు దిగుడులకు లోనైంది.... బంగారం ధర పెరుగుతున్నప్పుడు అత్యధిక వస్తువుల ధరలు కూడా పెరిగాయి. కాని నెమ్మదిగా పెరిగాయి.... బంగారం ధర పడిపోతునప్పుడు అత్యధిక వస్తువుల ధరలు స్థిరంగా ఉండటమో లేదా నెమ్మదిగా తగ్గడమో జరిగింది.... వస్తువుల ధరలలోని ఈ మందకోడి చలనం యుద్ధానంతరం మరింత స్పష్టంగా కనిపించింది. ధరల పతనం వేగంగా ఉన్నప్పటికీ అది బంగారం ధర పతనమంత వేగంగా లేదు. దీనికంటే మరింత ఆసక్తిని కలిగించే వాస్తవమేమిటంటే, బంగారం ధరల స్థాయి కంటే వస్తువుల ధరల స్థాయి అధికంగా ఉండటం పదేళ్ళ పాటు కొనసాగింది."

కరెన్సీ విలువను నిర్ధారించేందుకు మారకపు ప్రమాణ మద్ధతుదారులు వర్తింప చేయాలనుకున్న కొలబద్ద తప్పుడు కొలబద్ద అని, కరెన్సీ విలువను అది సరిగా సూచించలేదని దీనిని బట్టి స్పష్టమౌతోంది. బంగారంతో పోల్చినప్పుడు కరెన్సీ విలువలో వచ్చిన ప్రత్యేక తరుగుదలకు, వస్తువులతో పోల్చినప్పుడు కరెన్సీ విలువలో వచ్చే సాధారణ తరుగుదలకు మధ్యగల తేడాను గుర్తించడానికి మారకపు ప్రమాణ మద్ధతుదారులు తగిన జాగ్రత్త తీసుకుని ఉన్నట్లయితే బంగారాన్నే కొలబద్దగా వర్తింపచేయాలని వారు ఒత్తిడి చేసి ఉండి ఉండేవాళ్ళుకారు*. అందులో సందేహపడాల్సింది లేదు. కరెన్సీ విలువలో ప్రత్యేక తరుగుదల లేకపోయినప్పటికీ దాని విలువలో సాధారణ తరుగుదల ఉన్న సందర్భాలకు సస్పెన్షన్ కాలంలో బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండ్ అనుభవమే ఒక చక్కటి ఉదాహరణ:-

---

# గ్రీన్ బ్యాక్ ప్రమాణం క్రింద బంగారం ధరలు వేతనాలు 1908 పే. పే. 39-41.

* ప్రొఫెసర్ నికల్సన్, ప్రిన్సిపల్స్ ఆఫ్ పొలిటికల్ ఎకానమీ (1897) సంపుటి II, అధ్యాయం XV పే. 4 ఎఫ్. ఎ. వాకర్ - మనీ 1878, పే.పే. 387-91.

## పట్టిక L

### బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండ్ నోట్ల విలువ తరుగుదల+

| | బ్యాంకునోట్ల % విలువలు కింది అంశాలతో | |
|---|---|---|
| | (1) బంగారం | (2) వస్తువులు |
| 1797 | 100 | 110 |
| 1798 | 100 | 118 |
| 1799 | -- | 130 |
| 1800 | 107 | 141 |
| 1801 | 109 | 153 |
| 1802 | -- | 119 |
| 1803 | -- | 128 |
| 1804 | 103.0 | 122 |
| 1805 | 103.0 | 136 |
| 1806 | -- | 133 |
| 1807 | -- | 132 |
| 1808 | -- | 149 |
| 1809 | -- | 161 |
| 1810 | -- | 164 |
| 1811 | 123.9 | 147 |
| 1812 | 130.2 | 148 |
| 1813 | 136.4 | 149 |
| 1814 | 124.4 | 153 |
| 1815 | 118.7 | 132 |
| 1816 | 102.9 | 109 |
| 1817 | 102.2 | 120 |
| 1818 | 104.6 | 135 |

+ హాట్రే రచించిన "క్రెడిట్ అండ్ కరెన్సీ" గ్రంథం, పే. 269 నుంచి - బంగారంలో నోట్ల విలువల గురించి ప్రొఫెసర్ ఫాక్స్‌వెల్ ఇలా అన్నారు. "రిస్ట్రిక్షన్ కాలంలో 1808-09 వరకూ బ్యాంక్ వ్యవహార సరళిపై ఆరోపణలు చేసేందుకు తగిన ఆధారమే లేదని విమర్శకులుకూడా అంగీకరించారు. ఆనాటి వరకూ నిజంగానే కాగితపు కరెన్సీ విలువలో ఎటువంటి తరుగుదల ఉన్నట్లు కనిపించదు. ఔన్సుకు 4 £ ల ధర 1803-09 వరకూ నిశ్చలంగా ఉంది. విదేశీ బంగారాన్ని కొనుగోలు చేసేందుకు బ్యాంకు నిరంకుశంగా ఈ ధరను నిర్ణయించింది. ఆండ్రీటర్ గ్రంథాన్ని రాసిన పీఠిక, పే. XVI - 1810 వరకూ బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండ్ జారీచేసిన మార్పిడికి వీలులేని నోట్ల విలువలో ప్రత్యేకమైన తరుగుదల లేదా అని కొంతమంది సందేహపడుతున్నట్లు కనిపిస్తోంది. దురదృష్టవశాత్తు ఈ వాస్తవాన్ని రుజువు చేయడానికి కావల్సిన సమాచారం అందుబాటులో లేదు. అయితే ప్రాసంగిక ఆధారాలున్నాయి. విలువ తరుగుదలను కొలిచేందుకు అప్పటికి తెలిసిన పద్ధతి బంగారం పై ఉన్న ప్రీమియాన్నిబట్టి కొలవడమే. హార్నర్ రికార్డో తదితరులు బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండ్‌కు బహిరంగ శత్రువులే. అందువల్ల బ్యాంక్ నోట్ల విలువలో తరుగుదల సూచనలు కనిపించినట్లయితే హార్నర్ హౌస్ ఆఫ్ కామన్స్ తీర్మానాన్ని ప్రవేశపెట్టడానికి 1910 వరకూ ఆగిఉండే వారని అనుకోవడానికి లేదు.

ఈ రెండింటిలో ఏ రకమైన తరుగుదల గొప్ప అరిష్టమో తరువాతి అధ్యాయంలో చర్చిద్దాం. ప్రస్తుతానికి బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండ్ అనుభవ వ్యవహారాన్ని మాత్రమే పరిశీలిద్దాం. ప్రత్యేకమైన తరుగుదల లేకుండానే సాధారణ తరుగుదల ఉండగలదన్న వాస్తవం పై పట్టిక ద్వారా స్పష్టమైంది. అందువల్ల సుదీర్ఘకాలంపాటు రూపాయి విలువలో ప్రత్యేక తరుగుదల లేదన్న వాస్తవం పట్ల మారకపు ప్రమాణ మద్దతు దారులు గర్వపడాల్సిన పనిలేదు. ఏ మాత్రం మార్చుకోవడానికి వీలులేని, జారీపై నియంత్రణలేని బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండ్ నోటు దాదాపు పదమూడు సంవత్సరాల పాటు బంగారంలో తన విలువను కాపాడుకోగలగడమే మారకపు ప్రమాణం కంటే సస్పెన్షన్ వ్యవస్థకు గల అనుకూలతను తెలియచెబుతోంది. రూపాయి తన విలువను కాపాడుకోవడం కంటే బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండ్ నోటు తన విలువను కాపాడుకోవడం గొప్ప ఆశ్చర్యం కలిగించే విషయం. ఎందుకంటే రూపాయి తన విలువను కాపాడుకున్న సమయంలో దాని విలువ కొలవబడుతున్న బంగారం కూడా తన విలువను కోల్పోయింది. అంటే ఎంత తక్కువైనప్పటికి ఎంతో కొంత మార్పిడి అవకాశాన్ని అది కలిగిఉన్నట్లే. అయితే బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండ్ నోటుకు ఈ చిన్నపాటి అవకాశం కూడా లేదు. అయినా ఎవరూ సస్పెన్షన్ కాలంలోని కరెన్సీ వ్యవస్థను మెచ్చుకోవడం కాని సమర్థించడం కాని చేయలేదు. చాలాకాలంపాటు అది ప్రత్యేక విలువతరుగుదలను పెంచకపోయినప్పటికీ ఎవరూ దీనిని మెచ్చుకోలేదు. సమర్థించనూ లేదు.

కరెన్సీ విలువ సాధారణ తరుగుదల, ప్రత్యేక తరుగుదల అనేవి ఒకదానితో మరొకటి సంబంధం లేని విలక్షణ అంశాలన్న మారకపు ప్రమాణం ఆధారపడ్డ మరొక ఊహకు బంగారంలో తరుగుదలను కొలిచే ఈ పద్ధతి పునాది కాకపోయి ఉండి ఉన్నట్లయితే ఇది సాపేక్షంగా హానికరం కాని పద్ధతి అయి ఉండేది. ఈ రెండింటి చలనాలు ఖచ్చితంగా ఒకేలా ఉండకపోయినప్పటికీ ఆ రెండు ఒకదానితో మరొకటి సంబంధమున్న అనుభవం నుంచి మనం నేర్చుకోవాల్సిన ప్రధాన గుణపాఠం అని మారకపు ప్రమాణ మద్దతుదారులకు తెలియచెప్పాల్సిన అవసరం ఎంతైనా వివరించవచ్చు. ఇతర అంశాలన్నీ సమానంగా ఏర్పడినప్పుడు కొంచెం అటూ ఇటూగా ప్రత్యేక తరుగుదల కనుక ఒక పరిమితిని దాటి ముందుకు వెళ్ళినట్లయితే అప్పుడు ప్రత్యేక తరుగుదల సంభవించడానికి ఎంతకాలం పడుతుందనేది వివిధ పరిస్థితులపై ఆధారపడి ఉంటుంది. పెరుగుతున్న సరస్సు నీటిమట్టం మాదిరిగానే సాధారణ తరుగుదల కూడా వివిధ వస్తువులను వివిధ సమయాలలో వాటికున్న డిమాండ్‌ను బట్టి తాకుతుంది. కరెన్సీ ప్రయోజనాల రీత్యా లేదా పారిశ్రామిక ప్రయోజనాల రీత్యా బంగారానికి కనుక డిమాండ్ లేకపోయినట్లయితే బంగారంలో కరెన్సీ విలువ తరుగుదల అనేది ఆలస్యమవుతుంది. విదేశీ చెల్లింపులు చేసే సమయంలో మాత్రమే బంగారానికి డిమాండ్ ఉన్నట్లు కనపడుతుంది. ప్రత్యేక తరుగుదల వస్తే ఇక్కడే రావాలి. అయితే ఇక్కడ కూడా ప్రత్యేక తరుగుదల ఖచ్చితంగా రావాల్సిన అవసరం లేదు. ఎందుకంటే ఇతర వస్తువులు బంగారమంత ఉత్తమంగా ఉన్నాయా లేదా, బంగారానికి

బదులుగా వాటిని తీసుకోవడానికి విదేశీయుడు ముందుకు వస్తున్నాడా లేదా అనే దానిపై ఈ ప్రత్యేక తరుగుదల ఆధారపడి ఉంటుంది. ఇప్పుడు భారతదేశం విషయంలో ఈ మూడు అంశాలు దాదాపుగా పనిచేస్తూ, కరెన్సీ విలువ ప్రత్యేక తరుగుదలను వాయిదా వేస్తున్నాయి. రూపాయి పూర్తి చట్టబద్ధ ద్రవ్యంగా ఉండి, బంగారంలోకి తప్పనిసరిగా మార్చుకోవాల్సిన అవసరం లేకుండానే అది రుణాలను సమర్థవంతంగా చెల్లించగలుగుతోంది. భారతదేశం వంటి పేద దేశంలో బంగారానికి పారిశ్రామిక డిమాండ్ పెద్దగా ఉండదు.*

పట్టిక *

వేర్వేరు దేశాల్లో బంగారు వినియోగాన్ని ఈ పట్టిక వివరిస్తుంది.

[2] బంగారు వినియోగం (పౌండ్ స్టెర్లింగ్ మిలియన్లు 85 S ఫైన్ అవున్స్ వద్ద)

| | 1915 | 1916 | 1917 | 1918 | 1919 | 1920 |
|---|---|---|---|---|---|---|
| పారిశ్రామిక కళలు (యూరోప్, అమెరికా) | 17.0 | 18.0 | 16.0 | 17.0 | 22.0 | 22.0 |
| భారతదేశం (ఏడాది నుంచి మార్చి 31దాక) | 1.4 | 5.1 | 19.6 | -3.3 | 27.7 | 5.1 |
| చైనా | - 1.7 | 2.6 | 2.6 | 0.04 | 11.5 | -3.7 |
| ఈజిప్టు | - 0.8 | -0.2 | -0.1 | -0.0 | -0.0 | ? |
| ద్రవ్యంగా దొరకేమొ. (తేడా) | 80.5 | 68.0 | 48.2 | 64.9 | 13.8 | 46.6 |
| ప్రపంచం | 96.4 | 93.5 | 86.3 | 79.0 | 75.0 | 70.0 |

ఫలితంగా రూపాయి విలువలో వచ్చిన సాధారణ తరుగుదల దేశ అంతర్గత వాణిజ్యంలో తరుగుదలను వెంటనే సూచించదు. ఇక విదేశీ చెల్లింపుల విషయానికొస్తే భారతదేశ పరిస్థితి ఇక్కడ కూడా బలంగానే ఉంది. దానికి కారణం, అందరూ అనుకొంటున్నట్లు అనుకూల వాణిజ్య మిగులు కాదు. బంగారానికి బదులుగా విదేశీయులు అంగీకరించడానికి

+ జోసెఫ్ 'కిచెన్ ది రివ్యూ ఆఫ్ ఎకనామిక్ స్టాటిస్టిక్స్' ప్రిలిమనరీ సంపుటం 3, నం.8. ఆగస్టు, 1921, పు. 257లో ఇచ్చిన గణాంక వివరాలు. 1914 కంటే ముందటి వివరాలు కావాలంటే ఇందులోనే 258వ పుటలోని వివరాలను చూడండి.

అసాధారణ సంవత్సరాలయిన 1917, 1919లను వదలివేస్తే తలసరి లెక్కన భారతదేశంలో బంగారం వినియోగం చాలా తక్కువ. పైగా భారతదేశ స్వర్ణ వినియోగం పారిశ్రామిక, ద్రవ్య వినియోగాలను కలుపుకొని ఉందని గుర్తించాలి. ఒక పోలికకోసం ఒక యూనిట్‌గా తీసుకున్న కాలం విషయంలో భారతదేశం, ఇతర దేశాల విషయంలో భేదాన్ని కూడా గణనలోకి తీసుకోవాలి. సాధారణ వస్తువుల దృష్ట్యా బంగారం విలువ ఎంతగానో తగ్గిపోయిన ఆ రోజుల్లో దాని ఉత్పత్తి తగ్గుదల విషయంలో కన్నీరు కార్చాల్సిన అవసరం లేదు; దాని వినియోగం పెరగడం వాంఛనీయం. భారతదేశం బంగారం దిగుమతి పెరిగితే దాన్ని విమర్శించాల్సిన అవసరం లేదు. స్వర్ణ వినియోగం ఎంత పెరిగితే, దాని ఉత్పత్తి అంత తరిగితే నేటి అవసరాల దృష్ట్యా అది ప్రపంచానికి ఎంతో మేలు. ఈ సందర్భంలో జె.ఆర్. ఎస్.ఎస్. జూలై, 1920 పుటలు 623-24లో షిరాస్ పత్రంమీద ప్రొఫెసర్ కానన్ వ్యాఖ్యను చూడండి.

సిద్ధపడిన కొన్ని అత్యవసర వస్తువులను భారతదేశం కలిగి ఉండడమే దానికి కారణం. * భారత విదేశీ వాణిజ్యంలోకి ప్రవేశించిన వస్తువులకు కూడా సాధారణ తరుగుదల సోకినప్పుడే ప్రత్యేక తరుగుదల సంభవిస్తుంది. తరుగుదల వాటికి విస్తరించడమనేది తప్పనిసరి పరిణామం. ఎందుకంటే, + "అధునిక సమాజంలో వివిధ వస్తువుల ధరలు అన్నీ కలసి ఒక సంపూర్ణ వ్యవస్థీకృత వ్యవస్థగా ఏర్పడి ఉంటాయి. ఇందులో ప్రతి వస్తువు ధర మరొక వస్తువు ధరతో సంక్లిష్ట వాణిజ్యక్రమం ద్వారా నిరంతరంగా సర్దుబాటుకు గురిఅవుతూనే ఉంటుంది. ముఖ్యమైన వస్తువుల ధరలో వచ్చే ఏ గణనీయమైన మార్పయినా ఈ వ్యవస్థ సమతౌల్యతను చెదరగొడుతుంది. తిరిగి ఈ సమతౌల్యతను పునరుద్ధరించడానికి వాణిజ్య క్రమమంతా ఒక్కసారిగా కదలి వస్తువుల ధరల సర్దుబాట్ల పరంపరను కొనసాగిస్తుంది."

ఇతర దేశాలలో మాదిరిగా భారతదేశంలో దేశీయ వాణిజ్య ఉత్పత్తికి విదేశీ వాణిజ్య ఉత్పత్తికి మధ్య సన్నిహిత సంబంధం లేదన్న విషయం వాస్తవమే. దీనివల్ల కలిగే ఏకైక తేడా ఏమిటంటే, సాధారణ తరుగుదల వేగం మితంగా ఉండి దాని ప్రభావం విదేశీ వాణిజ్య వస్తువులపై వెంటనే పడదు. అయితే అంతిమంగా వాటి ధర పెరగకుండా మాత్రం అది నిరోధించలేదు. ఒకసారి వాటి ధర పెరిగిందీ అంటే అవి ఎంత అవసరమైనప్పటికీ వాటిని విదేశీయులు అంగీకరించరు. దాంతో బంగారానికి డిమాండ్ పెరుగుతుంది. ఫలితంగా కరెన్సీవిలువలో ప్రత్యేక తరుగుదల చోటు చేసుకుంటుంది. ఈ పరిస్థితి బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండ్ అనుభవానికి అదేవిధంగా భారతదేశానికి కూడా వర్తిస్తుంది. బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండ్ విషయంలో "మహా అరిష్టం", అంటే బ్యాంక్ నోట్ల విలువలో ప్రత్యేక తరుగుదల అనేది సస్పెన్షన్ విధానాన్ని ప్రకటించిన దాదాపు పదమూడు సంవత్సరాల తరువాత మొట్టమొదటి సారిగా 1809లో చోటు చేసుకుంది. అదే విధంగా భారతదేశం విషయంలో ఈ ప్రత్యేక తరుగుదల వివిధ సమయాలలో సంభవించడాన్ని మనం గమనించవచ్చు. ఇది మనకు ఏం తెలియచెబుతోంది అంటే ప్రత్యేక తరుగుదల రాకుండా చేయడం కోసమైనా కరెన్సీ విలువ సాధారణ తరుగుదల పట్ల శ్రద్ధ చూపాల్సిన అవసరం ఉంది.

సిద్ధాంతపరంగాను, చారిత్రకంగానుకూడా నిజమని రుజువైన ఈ వాస్తవాల దృష్ట్యా, రూపాయి తన స్వర్ణ విలువను అనేక సంవత్సరాల పాటు పలుమార్లు కాపాడుకుంది కాబట్టి మారకపు ప్రమాణాన్ని స్థిరమైన ప్రమాణంగా అంగీకరించి తీరాలని ఎవరూ భయపడాల్సిన అవసరం లేదు. నిజానికి ఈ వాస్తవాన్ని గుర్తించడం పైన చెప్పిన అంశాలపై నమ్మకం కలిగిస్తుంది. ఎందుకంటే, దీర్ఘకాలంలో కరెన్సీ విలువ సాధారణ తరుగుదల కరెన్సీ బంగారం విలువలో ప్రత్యేక తరుగుదలను తీసుకువస్తుందనేది మన వాదన. అందువల్ల రూపాయి విలువలో ప్రత్యేక తరుగుదలను మనం ఎదుర్కొనకపోయినప్పటికీ,

* ప్రొఫెసర్ మార్షల్ ఇచ్చిన సాక్ష్యం ఐ.సి.సి.
+ మిచెల్ పే. 258. 1898, ప్రశ్న 11793

కరెన్సీ విలువ సాధారణ తరుగుదలను అడ్డుకునేందుకు వీలు కల్పించే కరెన్సీ వ్యవస్థే ఉత్తమ కరెన్సీ వ్యవస్థ అన్న మన అభిప్రాయం నుంచి మనం వెనక్కి తగ్గాల్సిన పనిలేదు. మారకపు ప్రమాణం అటువంటి నియంత్రణకు అవకాశం కల్పించదు. నిజానికి కరెన్సీ విలువ తరుగుదలను నియంత్రించేందుకు మారకపు ప్రమాణానికి సాధనంగా ఉన్న స్వర్ణ నిల్వే అటువంటి విలువ తరుగుదలకు ప్రత్యక్షంగా కారణమవుతోంది. ప్రస్తుతానికి కరెన్సీ విలువ ప్రత్యేక తరుగుదల లేకపోవడం అనేది ఒక గమనార్హమైన ఆసక్తికరమైన సంఘటన మాత్రమే. ఈ సంఘటనను మారకపు ప్రమాణ రక్షణకు సాక్ష్యంగా చూపాలనుకుంటే పిచ్చివాళ్ళ స్వర్గంలో నివసించాలనుకునే వారు ఎదుర్కునే పరిణామాలనే త్వరలో ఎదుర్కోక తప్పదు.

□ □

# అధ్యాయం VII

# స్వర్ణ ప్రమాణాన్ని తిరిగి స్వీకరించడం

మారక ద్రవ్య ప్రమాణం రూపాయి విలువకూ బంగారం విలువకూ మధ్య సామాన్యతను కాపాడగలదని దాన్ని సమర్థించే వారు చేస్తున్న వాదనల నేపథ్యంలో మనం మారక ప్రమాణాన్ని పరిశీలించాం. ప్రమాణపు మంచి చెడులను నిర్ణయించడానికి దీన్నిసరైన గీటురాయిగా చాంబర్లేన్ కమిషన్ వారు నిర్ధారించారు. అయితే ఈ గీటురాయి సామర్థ్యం సందేహరహితమైనదేనా? మరోమాటలో వివరించాలంటే, రూపాయి కదాచితుగా తప్ప సర్వసామాన్యంగా రూపాయి మారకం బంగారు విలువతో సామాన్యతను కాపాడిందని భావించినప్పటికీ, ఉత్తమ ద్రవ్య విధానం అవసరాలన్నీ తీరుతున్నాయని భావించవచ్చునా?

మారకపు ప్రమాణాలలో, "ప్రస్తుతం అమలు జరుగుతున్న విధానంలో బంగారం విలువతో సామాన్యతను సాధించడానికి నాణేల రూపకల్పనకు పద్ధతులను నిర్ణయిస్తారు" * ఎంత మేర బంగారాన్ని స్వీకరించడం సాధ్యం కాగలదన్న గీటురాయి ననుసరించి డబ్బు పరిమాణం ఉంటుంది. అయితే డబ్బును వాడుకున్నవారికి ప్రధానంగా కావలసింది, డబ్బు విలువ, ఎంత బంగారానికి సరిపోతుందని కాక, సాధారణంగా అవసరమయ్యే సరుకులు (అందులో బంగారం కూడా తరగని విలువ గలది కావచ్చు) ఎన్ని కొనుక్కోవచ్చు ననేది. ప్రతిచోట, సాధారణ సరుకుల లభ్యతను దృష్టిలో ఉంచుకొని డబ్బు విలువను స్థిరమైన విలువగా కొనసాగించడానికి ప్రయత్నం జరుగుతూ ఉంటుంది. అదే సరైన పద్ధతి. మంత్రులకు ప్రజల సంక్షేమం ప్రధానం. ప్రజల సంక్షేమానికి బంగారం విలువ ఎంత వున్నదనే దానికన్నా సాధారణ సరుకులు ఏ మేరకు లభిస్తున్నాయనేది ప్రధానం. బంగారం విలువ దృష్టితో, కరెన్సీ విలువ స్థిరత్వాన్ని పరిశీలించే పని బంగారం వర్తకులది. సాధారణ సరుకుల దృష్టిలో కరెన్సీ విలువ స్థిరంగా ఉండడం, బంగారం వర్తకులతో సహా సామాన్య ప్రజలందరికీ సంబంధించిన సమస్య. 1919 నాటి భారత కరెన్సీ కమిటీ ముందు సాక్ష్యం ఇచ్చిన ప్రొఫెసర్ కీన్స్ సైతం ఇలా అభిప్రాయపడ్డారు+ :-

"ఏదో ఒక రకమైన లోహం దృష్టితోనో, ఏదో ఒక విదేశీ కరెన్సీ దృష్టితోనో కాక, సరుకుల ధరల దృష్టితో అవి స్థిరంగా ఉండేట్లు చూడటం సర్వదా నా లక్ష్యం కావాలి. భారతదేశం విషయంలో ఈ దృక్పథం మరింత ప్రధానమైనదని నా అభిప్రాయం."

---

* ఫిషర్: డబ్బు కొనుగోలు శక్తి, 1911 పు. 340

+ క్యు. 2690

ఆ లక్ష్యసాధనకు, ఆయన సమర్పించిన భారీ మారక విధానం ఏ విధంగా తోడ్పడగలదో అర్థం చేసుకోవడం కొంతమేరకు కష్టసాధ్యమైనటువంటిదే. రూపాయి కొనుగోలు శక్తిని పెంపొందించకుండా మారకం విలువను పెంచే పథకం నిరర్థకం. ధరల స్థిరీకరణను ప్రభావితం చేయగల ఈ విధానం, ఆయన దీనికి ఆపాదించిన గుణాన్ని కలిగి ఉంటుందనుకోవడం సత్యదూరం. దీనివల్ల ప్రస్తుతం అమలులో ఉన్న ధరల స్థాయిని అది ఏమాత్రం ప్రభావితం చేయజాలదు. భారీ మారకంవల్ల, ధరల పెరుగుదలను అరికట్టడం కూడా సాధ్యం కాదు. ధరలను అంచనావేయడానికి ఉపయోగించే ఆధారాలను మాత్రం అది మార్చగలదు. ఇదివరకటి ఆధారంతో పరిశీలిస్తే ధరలలో మార్పులు ఎలా సంభవించాయో, ముమ్ముందు ఈ నూతన ఆధారాన్ని వాడినప్పుడుకూడా ధరలు మారుతూనే ఉంటాయి. ధరల స్థాయికి, మారకం అనేది కేవలం ఒక సూచికాంశం మాత్రమేనన్న విషయాన్ని కీన్స్ విస్మరించాడేమో ననిపిస్తున్నది. మారకాన్ని నియంత్రించాలంటే, ధరలను నియంత్రించాల్సిందే కాని, అది వహించజాలని, సహించజాలని మరొక పేరును దానికి తగిలించినంత మాత్రాన సరిపోదు. 1920లో ఈ విషయం రుజువైంది. 1920లో రూపాయి మారకం విలువను రెండు షిల్లింగులు (స్వర్ణం)గా నిర్ణయించినప్పటికీ, వాస్తవంగా రూపాయికి ఒక షిల్లింగూ నాలుగు పెన్నీలు (స్టెర్లింగ్) కూడా లభించేవి కావు. ఫలితంగా రూపాయి మారకం విలువ బాగా పతనమైపోయి, దాని కొనుగోలు శక్తి ప్రకారం స్థిరపడింది. అంతే కాదు, ఈ ప్రశ్నను కాస్త ప్రక్కకు పెట్టినా, మారకపు ప్రమాణాన్ని సమర్థించిన అత్యంత ప్రముఖవ్యక్తి అంగీకరించిన అంశం కూడా మన ముందున్నది. ఆయన అభిప్రాయం ప్రకారం, సాధారణ వస్తువుల విషయంలో ధరలను స్థిరంగా ఉంచడంలోనే కరెన్సీ విధానపు గొప్పతనం ఇమిడి ఉంటుంది.

ఏదైనా ఒక కరెన్సీ విధానాన్ని అంచనా వెయ్యడానికి ఇది సరైన గీటురాయి అని అంగీకరించినప్పుడు, 1893లో మింటును మూసివేసిన తర్వాత భారతదేశంలో ధరల పరిస్థితి ఎలా కొనసాగిందో పరిశీలించవలసిన అవసరం ఉంటుంది. ఇది మౌలికమైన ప్రశ్న అయినప్పటికీ మారక ప్రమాణాలను ప్రశంసించిన వారెవరూ ఈ అంశం పట్ల శ్రద్ధ వహించకపోవడం గమనార్హం. ఈ దృష్టితో పరిశీలించినప్పుడు మారక ప్రమాణాన్ని గురించి వారేమన్నారో పరిశీలించడానికి ప్రొ.కీన్స్, ప్రొ. కెమ్మెరర్ లేదా ప్రొ. షిరాస్ రచించిన పుటలను పరిశీలిస్తే నిరాశే మిగులుతుంది. భారత కరెన్సీ వ్యవహారాలను పరిశీలించిన ఛాంబర్లేన్ కమిషను గానీ, లేదా స్మిత్ కమిటీ గానీ భారతదేశంలోని ధరల పరిస్థితిని పరిశీలించనే లేదు. * ఈ అంశంలో సంతృప్తి చెందకుండానే ప్రమాణాన్ని గురించి దాని బలమైన ప్రభావాన్ని గురించి గానీ, ఇతరత్రా గాని ఎవరైనా ఏదన్నా అభిప్రాయాన్ని ఎలా చెప్పగలరు?

* ఆ తరువాత కమిటీ గురించి బహుశా ఒక మినహాయింపు ఇవ్వవచ్చునేమో; అయినప్పటికీ దాని ప్రధాన లక్ష్యం మాత్రం మారక ప్రమాణాన్ని భారీగా నిర్ధారించడానికి భూమికను రూపొందించడమే.

ధరల పునాదిపై మారక ప్రమాణాన్ని పరిశీలించేందుకు పూనుకునే ముందు భారతదేశంలో వెండి నాణేలను స్వేచ్ఛగా తయారుచేసే మింట్లను మూసివేయడానికి ప్రధానమైన కారణాల్లో ఒకటి భారత కరెన్సీ విలువ కోల్పోతున్న కరెన్సీ కావడం, ఫలితంగా ధరలు ఆకాశానికంటుతూ వుండటమే నన్న అంశాన్ని కూడా గుర్తించవలసి ఉంటుంది.* అందువల్ల మింట్లను మూసివేయడంతో భారతదేశంలో ధరలు దిగవలసి ఉండింది. ప్రొఫెసర్ ఫిషర్ వాక్యాలలో వర్ణించాలంటే, మింట్లను మూసివేయడం వల్ల ద్రవ్య రిజర్వాయర్‌కూ, వెండి బులియన్ రిజర్వాయరుకు మధ్య గల పైపులైనును తెగగొట్టినట్లయింది. ఫలితంగా బులియన్ రిజర్వాయర్ నుంచి వెండి ద్రవ్య రిజర్వాయర్‌కు వ్యాపించడం నిలిచిపోయింది. మరో రకంగా చెప్పాలంటే, కొత్తగా గనుల్లోంచి లభించిన వెండి, మింట్లను మూసివేసినందువల్ల ద్రవ్యంగా మారడం ఆగిపోయింది; తత్ఫలితంగా అప్పటికే చెలామణిలో ఉన్న కరెన్సీ కొనుగోలు శక్తి తగ్గిపోయింది. అనుభవం ఈ రకంగా ఉన్నప్పుడు, మింట్లను మూసివేసిన ఫలితం, ఎంత నిరుత్సాహజనకంగా తయారైందో ఊహించవచ్చు. ధరల దృష్ట్యా పరిశీలించినప్పుడు, ఇది వరకెన్నడూ లేని విధంగా రూపాయి సమస్యగా పరిణమించింది. మింట్లను మూసివేసిన తర్వాత భారతదేశంలో ధరల పెరుగుదల అతివేగంగా, అపూర్వంగా సాగిపోయింది. (VIవ పట్టికను పరిశీలించండి) వెండి బులియన్ రిజర్వాయర్‌కూ ద్రవ్య రిజర్వాయర్‌కూ మధ్య పైపులైను స్థిరంగా ఉన్న కాలంలో అంటే మింట్లను మూసివేయక ముందు భారతదేశంలో ధరల పెరుగుదల అతి స్వల్పంగా ఉండేది; కాని ఈ పైపులైనును తెగ్గొట్టిన తర్వాత, అంటే మింట్లను మూసివేసిన తర్వాత, ధరల పెరుగుదల వేగాన్ని బాగా పుంజుకొన్నది. ధరల దృష్ట్యా పరిశీలించినప్పుడు భారతదేశంలో మింట్లను మూసివేయడం వరంగా పరిణమించడానికి బదులు శాపంగా పరిణమించింది.

ధరల పెరుగుదల నిరంతరంగా కొనసాగుతూ ఉండటంతో భారతదేశంలో ప్రజల బ్రతుకులు అత్యంత భారమైపోయాయి. ధరల పెరుగుదల ఫలితంగా ప్రపంచంలోని ఏ దేశ ప్రజలూ భరించని యాతనలు భారతదేశ ప్రజలు భరించారు. యుద్ధకాలంలో ఆకాశాన్నంటిన ధరల స్థాయి ఫలితంగా తిండి లేక, అనేక మంది ప్రజలు ఆత్మహత్యలు చేసుకున్నారు. అయితే మింట్లను మూసి వెయ్యకపోయినట్లయితే, ధరలు మరింతగా పెరిగి ఉండేవనీ, భారతదేశం సంపూర్ణంగా వెండి ప్రమాణపు దేశంగా మిగిలిపోయి ఉండేదని కూడా వాదించవచ్చు. ఈ వాదానికి అనుకూలంగా నిజంగానే చాలా విషయాలు చెప్పవచ్చు. విశ్వవ్యాప్తంగా నాణ్యతా ప్రమాణానికి పనికిరాదని తృణీకరించిన వెండి నిజంగానే నాణ్యతా ప్రమాణంగా కొనసాగే అర్హతను కోల్పోయింది. ఆ మేరకు సంపూర్ణమైన వెండి ప్రమాణం కన్నా మరేదన్నా మారకప్రమాణం ఉత్తమమైనదేనని చెప్పవచ్చు. అయితే స్వర్ణ ప్రమాణం కన్నా అది ఉత్తమమైన దవుతుందా?

+ పైన పేర్కొన్న దానినే IIIవ అధ్యాయం చూసేది.

* ద్రవ్యపు కొనుగోలు శక్తి 1911, పు. 128

కొనుగోలు శక్తి సూత్రాన్ని అనుసరించి, వాస్తవికమైన మార్పిడి రేట్ల మధ్య సమానత్వం అనేదాన్ని వివరణగా భావించినట్లయితే పై ప్రశ్నకు "ఔన"నే సమాధానం వస్తుంది. రూపాయి విలువతో బంగారం విలువను సరిపోల్చినప్పుడు రూపాయి ధర - బంగారం ధర మారకుండా సమానంగా ఉంటాయి కనుక, రూపాయి ధరతో బంగారం ధరను నిర్ణయాత్మకంగా కొనసాగించవచ్చునని వాదించవచ్చు*. మారక ప్రమాణం సాధించదలచుకున్నదల్లా ఇంతే. వాస్తవానికి ఆ మేరకు దాన్ని అది సాధించింది కూడా. స్వర్ణ ప్రమాణపు విలువల రిజర్వులు తగ్గిపోవడం అనేది ఎప్పుడో గాని సంభవించని అంశం కనుక, భారతదేశంలో సాధారణ ధరలు సర్వదా ఇతర దేశాలలో ఉన్నట్లుగానే కొనసాగించినాయి. ఇటువంటి స్థూల పరిశీలనవల్ల, మారక ప్రమాణం - స్వర్ణ ప్రమాణంతో సమానమైన ప్రభావాన్ని కలిగి ఉంటుందని తీర్మానించవచ్చు.

అయితే బంగారం ధరకన్నా భారతదేశంలోని సాధారణ ధరలను ఎందుకు పెంచారు; ధరలను పెంచకుండా ఉంటే బాగుండేది కదా, అని ఎవరైనా ప్రశ్నించవచ్చు. మనం అటువంటి ప్రశ్నను లేవదీయడం లేదు. బంగారం ధర ఎంత అధికంగా ఉన్నదో, భారతదేశంలోని సాధారణ ధరలు కూడా అంతే అధికంగా ఉన్నట్లయితే చాలు మనకు. బంగారం ధర ఏ మేరకు పెరుగుతుందో భారతీయ వస్తువుల సాధారణ ధరలు ఆ మేరకు మాత్రమే పెరిగాయా అని ఇప్పుడు పరిశీలించాలి. ఈ ప్రక్కనున్న పట్టికను ఒక్కసారి పరిశీలించినట్లయితే భారతదేశంలో ధరలు బంగారం ధరలతో బాటు పెరగడమే కాక, బంగారం ధరలను అధిగమించి పెరిగాయని గమించినప్పుడు విస్మయం కలక్కమానదు. మారక ప్రమాణం సామర్థ్యాన్ని పరిశీలించేందుకుగాను మనం భారతదేశపు ధరలను బంగారం ధరలతో పోల్చిచూచేప్పుడు యుద్ధకాలాన్ని మినహాయించి తీరాలనడంలో సందేహం లేదు. ఆ కాలంలో చాలా దేశాలు బంగారాన్ని విలువ ప్రమాణంగా భావించడం విరమించుకున్నాయి. ఒకవేళ మనం ఆ కాలాన్ని కూడా లెక్కలోకి తీసుకుని పరిశీలించినప్పటికీ మనం సాధించదలచుకున్న నిర్ధారణలు గణనీయంగా మారబోవు. యుద్ధకాలంలో భారతదేశం యుద్ధంలో పాల్గొన్న దేశం కాకపోయినప్పటికీ, యుద్ధ సమయంలో తీవ్ర ద్రవ్యోల్బణ పరిస్థితులను ఎదుర్కొన్న దేశాలలో పెరిగిన ధరల కన్నా భారతదేశంలోని ధరలు ఏమంత తక్కువగా ఉండేవి కాదు. స్వల్పమైన కొంత కాలాన్ని మినహాయిస్తే అమెరికాలో ఉండిన బంగారం ధరల కన్నా భారతదేశ ధరలు అత్యధికంగా ఉన్నాయనడంలో సందేహం లేదు.

అందువల్ల, మారక ప్రమాణానికి అనుకూలంగా చేసే వాదనలు, స్థూలంగా పరిశీలించినప్పుడు వాస్తవాలకు భిన్నంగా కనిపిస్తాయి. ఇంగ్లాండులో సాధారణ ధరల

* అయితే ప్రొ. కెమ్మరర్ గానీ, ప్రొ. కీన్స్ గానీ, మారక ప్రమాణాన్ని సమర్థించడానికి ఈ వాదనను ఆధారంగా చేసుకోలేదన్న విషయాన్ని మనం గుర్తుంచుకోవాలి. ఉభయులూ దీన్ని వ్యతిరేకిస్తూ చేసిన వాదనలకు ఆధారం అన్ని రకాల ధరలు సమానంగా ఉంటాయన్న విశ్వాసమే.

పెరుగుదలకన్నా భారతదేశంలో ధరల పెరుగుదల అత్యధికంగా ఉన్నదని గుర్తించక తప్పదు. ప్రొఫెసర్ కీన్స్ సైతం, మారకపు ప్రమాణపు లోపాలను మరింత పెద్దవిగా చేసి చూపడానికి ఇష్టపడకపోయినప్పటికీ, తన స్వతంత్ర పరిశోధనల ద్వారా కనుగొన్న వాస్తవాలను అంగీకరిస్తూ+

"ఇంగ్లాండుకు సంబంధించి సావుర్ బెక్ రూపొందించిన సూచికాంకెలను పరిశీలిస్తే, మిగతా చోట్ల సంభవించిన మార్పుల కన్నా భారతదేశంలో సంభవించిన మార్పులు అత్యధికం" అని రాశారు.

అందువల్ల స్థూలంగా కనిపించే వాటికీ, వాస్తవాలకూ మధ్య ఇటువంటి తేడాలు రావడానికి కారణాలను పరిశీలించాలి. వాస్తవికమైన మారకపు రేట్లు కొనుగోలు శక్తితో ముడిపడి ఉండగా, రెండు కరెన్సీల మధ్య సమత్వం అనేది అన్ని రకాల వస్తువుల ధరల మీద కాక, కేవలం కొన్ని రకాల ధరలమీదే ఆధారపడి ఉండటం అనేది ఈ సమస్యకు వివరణ. ఈ సందర్భంగా కొనుగోలు శక్తి, మారకపు విలువల మధ్య సమత్వం అనే సూత్రాన్ని అవసరమైన వివరణలతో తిరిగి నిర్వచించవలసి ఉంటుంది. సూత్రాన్ని ఖచ్చితంగా నిర్వచించాలంటే మనం ఇంగ్లీషువారిని గురించి విపులీకరించవలసి ఉంటుంది. ఇంగ్లీషువారూ, ఇతరులూ, భారతదేశపు రూపాయికి ఏరకంగా విలువ కడతారో పరిశీలించాలి. ఇంగ్లీషు వారు కోరేటటువంటి భారతీయ సరుకులను కొనుగోలు చేసే శక్తి భారతదేశపు రూపాయికి ఏ మేరకు, ఏ స్థాయిలో ఉండగలదో దాన్ని అనుసరించి పరిశీలించాలి; అదే విధంగా భారతీయులు తాము కోరే ఇంగ్లీషు పౌండు విలువ అదే మేరకు ఉంటుంది. ఇలా నిర్వచించుకున్నప్పుడు, వాస్తవికమైన మారకపు విలువలు, కొనుగోలు శక్తికి ముడివడి, అంతర్జాతీయ వర్తకానికి పనికివచ్చే వస్తువుల ధరల ప్రకారం రెండురకాల కరెన్సీల మధ్య సమత్వం ఉంటుంది. వాస్తవికమైన మారకపు విలువల సూచికాంకెలు, అన్ని రకాల వస్తువులకు సంబంధించిన కొనుగోలు శక్తినీ, ఉభయ కరెన్సీల మధ్య సమత్వాన్ని ప్రతిబింబిస్తాయని భావించడమంటే, వర్తకం జరిగే వర్తకం జరగని వస్తువులన్నింటి విషయంలోనూ కొనుగోలు శక్తిలో వచ్చే తేడాలు సమానమేనని భావించడమన్నమాట. *

---

+ "భారతదేశానికి సంబంధించిన ఇటీవలి ఆర్థిక సంఘటనలు" 1909 మార్చి నెల "ఎకనామిక్ జర్నల్" నుంచి పుట. 54

* కొనుగోలు శక్తి, వాటి మధ్య సమానతలూ, తేడాలకూ మారకపు విలువలకూ సంబంధం ఉంటుందనే ఈ పురాతన సిద్ధాంతాన్ని ఆధునికయుగంలో ప్రవచించిన ప్రొ. కాస్సెల్, ఈ రెండింటి మధ్యగల సంబంధం ఈ అంచనాను తీర్చడంపై ఆధారపడి ఉంటుందని అంగీకరిస్తారు. ఆయనిలా అంటారు. "కొనుగోలు శక్తి సమత్వం గురించిన మన లెక్కలన్నీ, సంబంధించిన దేశాలలో ధరల పెరుగుదల అన్నివస్తువుల విషయంలో సమాన స్థాయిలోనే ఉండగలదన్న పరతుకు లోబడిఉంటాయి. ఈ పరతు పరిష్కారం కాకపోయినట్లయితే, లెక్కకట్టిన కొనుగోలు శక్తి సమానతలకూ మారకపు విలువలకూ మధ్య సంబంధం ఉండకపోవచ్చు. "1914 తర్వాత ద్రవ్యమూ - విదేశీ మారకము లండన్, 1922, పు. 154


200
190
180
170
160
150

# భారతదేశం - వివిధ మధ్య ధరలస్థాయి 1893-1922



ఈ రెండు రకాల వస్తువుల మధ్య ధరల పెరుగుదలలూ, తగ్గుదలలూ దీర్ఘకాలంలో ఒకదానినొకటి ప్రభావితం చేస్తాయి. ఏదైనా ఒక కరెన్సీకి ఉండే మారకపు విలువ, ఆ కరెన్సీకి స్వతస్సిద్ధంగా ఉండే కొనుగోలు శక్తి ననుసరించి రూపొందుతూ ఉంటుందని సూత్రీకరించడానికి వీలు కలుగుతుంది. మారకపు విలువలకు వివరణగా కొనుగోలు శక్తుల మధ్య సమానత్వం లేదా తేడాలన్న సూత్రం విదేశీ మారకాలను నియంత్రించడానికి ఉపకరించే సూత్రం. స్వర్ణ ప్రమాణం దృష్ట్యా రూపాయి విలువ పడిపోవడానికి కారణాలను పరిశీలించిన సందర్భంలో ఈ సూత్రాన్ని ఇదివరకుకూడా ఈ అధ్యయనంలో వివరించడం జరిగింది. ఏదో ఒక కరెన్సీ యొక్క కొనుగోలు శక్తికీ - దాని మారకపు విలువకూ ఉండే ఈ సంబంధాన్ని ఆధారం చేసుకొని ముందుకు సాగినట్లయితే, రెండు రకాల కరెన్సీల మధ్య మారకపు విలువ, ఆయా కరెన్సీల, సాధారణ కొనుగోలు శక్తికి ముడివడి ఉండగలదని వాదించడమంటే, సర్వదా వాస్తవంకానటువంటి, వర్తకం జరిగే - వర్తకం జరగని సరుకుల ధరల పెరుగుదల సమానస్థాయిలో ఉంటుందని భావించడం అవుతుంది. ఈ భావన చాలా విస్తృతమైనది. ఆయా పరిస్థితులను బట్టి సర్వసాధారణంగా వాస్తవికమైనదే. ప్రొఫెసర్ కెమ్మరర్ వివరించినట్లు :-

"భారతదేశంలో సమగ్రస్థాయిలో ఎగుమతులూ - దిగుమతులు భారీస్థాయిలో ఉన్నప్పటికీ, భారతదేశ ప్రజలు ప్రధానంగా తాము చేసే ఉత్పాదనల పైననే బ్రతుకులు వెళ్ళదీస్తున్నారు. వారు జరిపే ఈ వస్తూత్పత్తి, ఉత్పత్తిదశ నుంచి వినియోగదశ వరకూ, పరిమితమైన ప్రదేశంలో వారి జీవిత చరిత్రను రూపొందిస్తాయి. విదేశీ వర్తకంతో కానీ, బంగారంతో గానీ, బంగారపు మారకపు విలువలతోగానీ ఉత్పత్తులకుండే సంబంధం బాదరాయణ సంబంధం మాత్రమే. అయితే కొన్ని సమయాలలో దేశపు ఎగుమతులు - దిగుమతుల స్థాయిలో ఏదన్నా అవరోధం ఏర్పడినప్పుడు, ఆయా స్థానిక ప్రదేశాల పరిమితులలో సైతం ఈ ఉత్పత్తుల ధరల్లో మార్పులు పొడసూపుతూ ఉంటాయి. మినహాయింపులనేవి ప్రతి సూత్రానికీ ఉంటాయన్న దాన్ని అంగీకరించినప్పుడు, అలాంటి అవరోధాల ప్రభావం భారతదేశం వంటి దేశంలో చాలా తాపిగా పయనిస్తుందనీ, పయనపు తాపీ స్వభావంవల్ల దాని తీవ్రత బాగా తగ్గుతుందనీ చెప్పవచ్చు."

ఈ రెండింటి మధ్య ఉండే సంబంధం అత్యల్పమైనది కావడం వల్ల అంతర్జాతీయ విపణుల్లోకి ప్రవేశించే భారతీయ వస్తువుల ధరలు మామూలు భారతీయ వస్తువుల ధరలు మారినట్లుగా మారకపోవచ్చునని సూత్రీకరించవచ్చు. వాస్తవికమైన మారకపు విలువ సూచించే విధంగా ఏదైనా కరెన్సీ యొక్క సాధారణ కొనుగోలు శక్తిలో ఏర్పడే తరతమ భేదాలను అనుమతించే ఈ అత్యల్ప సంబంధంతోబాటు, అంతర్జాతీయ వర్తకరంగంలో అత్యధికంగా

+ అదే. పు. 64

ప్రవేశాన్ని పొందే భారతీయ వస్తువుల ధరలపైన స్థానిక పరిస్థితుల ప్రభావం అంతగా ఉండదన్న అంశాన్ని కూడా మనం గుర్తించుకొనవలసి ఉంటుంది. గోధుమలు, తోళ్లు, బియ్యం, నూనె గింజలు మొదలైన, ఎగుమతులకు అర్హమైన భారతీయ వస్తువులు, అంతర్జాతీయ వస్తువులుగా పరిణమించి, ఆంతరంగిక వినియోగానికి మాత్రమే పరిమితమయ్యే ఇతర వస్తువుల ధరలలో సంభవించే మార్పుల ప్రభావాన్ని అధిగమించగల స్థితికి చేరుకుంటాయి. ఈ రెండురకాల పరిస్థితుల సంయుక్త ప్రభావం, యుద్ధ సమయంవంటి అసాధారణ పరిస్థితులలో తప్ప, వర్తకం జరిగే సరుకుల ధరలూ - వర్తకం జరగని సరుకుల ధరల గమనం సమంగా ఉండకుండా ఎదుర్కొనే సామర్థ్యాన్ని కలుగుజేస్తుంది.*

ఇదే కనుక నిజమైతే, మారకపు ప్రమాణాన్ని కాపాడుతూ ఉండడంలో, బంగారానికీ - రూపాయికీ మధ్య కొనుగోలు శక్తి సామర్థ్యాన్ని కాపాడటం అవుతుంది కాని, అన్ని రకాల సరుకుల విషయంలో రెండు కరెన్సీల మధ్య కొనుగోలు శక్తి సామ్యాన్ని కాపాడటం కాదని తేలుతుంది. దీనివల్ల తేలేదల్లా, అంతర్జాతీయ విపణికి ప్రవేశించే సరుకుల విషయంలో రూపాయి కొనుగోలు శక్తిని స్వర్ణ ప్రమాణంతో సమానంగా ఉండేట్లు చూడటం, తద్వారా బంగారం నిలువలను తరుచుగా భారీ చేయకుండా కాపాడుతూ ఉండటమే. బంగారం నిలువలను కాపాడుతూ ఉండటమంటే అంతర్జాతీయ వర్తకం జరిగే వస్తువుల విషయంలో ధరలు సమంగా కొనసాగుతూ ఉండటమన్నమాట. ఈ ప్రకారంగా నిర్వచించినప్పుడు, భారతీయ రూపాయి, తన బంగారపు విలువను కాపాడుకోగలుగుతున్న దన్నంత మాత్రాన, భారతదేశంలో ధరలు మొత్తం మీద, బంగారం ధరలకన్నా మించకుండా ఉంటాయన్న హామీ ఏమీ లేదు. మారకపు ప్రమాణం - స్వర్ణ ప్రమాణం సమాన ప్రాధాన్యత కలిగినవే నన్న స్థూలమైన అంచనాలోని లోపం దీనివల్ల బయటపడింది.

ధరలలో 'సంభవించే మార్పులన్నీ వ్యక్తుల సంక్షేమాన్ని ప్రభావితం చేయగలవన్న అంశాన్ని ఇక్కడ మనం గమనించాలి.* ఆధునిక ఆర్థిక నిర్వహణా సంస్థల యొక్క సర్దుబాటు పద్ధతులవల్ల, పెట్టుబడి, శ్రమశక్తి మార్పులవల్ల, స్వేచ్ఛాయుతమైన పోటీ వల్ల, ఎంచుకునే అధికారంవల్ల, వర్తక ప్రముఖులు, ఔత్సాహికుల ప్రతిభా సామర్థ్యాలలో కొత్తవాటిని కనుక్కోగల శక్తిసామర్థ్యాలవల్ల, ధరలలో సంభవించే సాధారణ, తాత్కాలిక మార్పులను తట్టుకోగల శక్తి రూపొందింది. అయితే ధరల స్థాయిలో మార్పులు సాధారణమైపోయి, శాశ్వతంగా సంభవించేట్లయితే, ఒకే దిశగా కొనసాగుతూ ఉన్నట్లయితే పరిస్థితి మరొకరకంగా ఉంటుంది. ధరల్లో మార్పులు తాత్కాలికమైనవే నన్న భావంతో, ఇదివరకటి సాధారణ

* రూపాయి విలువను ప్రత్యేకంగా తగ్గించినదాని ప్రభావం, రూపాయి విలువ సాధారణంగా తగినట్లు సత్వర ప్రభావం ఎందుకు పడదో వివరిస్తూ ఇదివరకే వివరించిన వివరణను తిరిగి మరొక విధంగా వివరించడమే ఇది.

+ మేయో - స్మిత్ గార్డ ' ధరల గమనం - వ్యక్తి సంక్షేమం' అన్న దాన్ని సంక్షిప్తీకరించుకుంటే తేలేది, 'పొలిటికల్ సైన్స్ క్వార్టర్లీ'లో అయ్యింది. సంపుటి XV, నెం. 1 (1900 మార్చి) పుటలు 14-17.

స్థితి తిరిగి త్వరలోనే రాగలదన్న భావంతో, చేసుకునే ఏర్పాట్లన్నీ నిలిచిపోతాయి. మంచి రోజు రాగలదన్న ఆశతో బాధలను భరిస్తూ నిలదొక్కుకున్న కాలం, ఇతర కాలంలో లభించిన ప్రయోజనాల ద్వారా సర్దుబాటు చేసుకోవడం అసంభవమవుతుంది. సంక్షిప్తంగా చెప్పాలంటే, ఒకే దిశలో శాశ్వతంగా ధరల్లో అలాంటి మార్పులు సంభవిస్తూ ఉండటం వల్ల, సాధారణమైన వర్తక సాహసం దెబ్బతినడంగానూ, భవిష్యత్తు అంచనాలన్నింటినీ తారుమారుచేయడంగానూ, అపరిమితమైన అస్తవ్యస్త పరిస్థితి, నష్టాలు అనుభవించడం గానూ, వ్యక్తి తన ప్రతిభావిజ్ఞతల ఫలితంగానైతేనేమి, ముందుచూపుతోనైతేనేమి, రూపొందించుకున్న సంసిద్ధత యావత్తూ చెల్లాచెదరై, ఉనికికోసం జరిపే పోరాటంలో తన శక్తియుక్తులన్నీ వృధా కావడం, చెప్పరాని కష్టనష్టాలకు లోనుకావడంగా పరిణమించగలదు. ద్రవ్య ప్రమాణాలకు సంబంధించినంతవరకు సమగ్రమైన సంపూర్ణ స్థిరత్వం అనేది ఇప్పటికీ ఆదర్శంగానే ఉన్నదనటంలో సందేహం లేదు. కాని, అస్థిరత్వం వల్ల కలిగే దుష్పరిణామాలు ఎంత భయానకంగా ఉంటాయంటే ప్రొఫెసర్ మార్షల్ అభిప్రాయపడినట్లు ఆర్థిక జీవితపు ద్రవ్యపునాదులను చెల్లాచెదురు చేయడం పట్ల ఉండే సాధారణ వ్యతిరేకత, ఆరోగ్యప్రదమైన వ్యతిరేకతే అయినప్పటికీ, సమాజాల సంక్షేమాన్ని పరిరక్షిండానికి మార్పులు తరుచుగా రాకుండా కాపాడే విషయంలో ఎంతైనా చేయవలసి ఉంటుందంటారు+. 1896 నుంచి బంగారం విలువ పడిపోతూ వుండటం చెడు పరిణామం. అయితే మారకపు ప్రమాణం విషయంలో, ప్రమాణం విలువ నిరంతరం తగ్గుతూ ఉండటం, స్వర్ణ ప్రమాణం కన్నా మరింత లోతుగా ఉండగలదా? మరోమాటలో చెప్పాలంటే ధరలలో భారీ పెరుగుదలను ప్రమాణపు ఉత్తమ విలువగా పరిగణించవచ్చునా?

ఈ అంశాన్ని దృష్టిలో ఉంచుకొని పరిశీలించినప్పుడు "భారత కరెన్సీ - ఆర్థిక వ్యవస్థ"పై పరిశోధనా గ్రంథం రచించిన ప్రొఫెసర్ కీన్స్, మారకపు ప్రమాణంలో భవిష్యత్తులో రూపొందగల ఆదర్శ ప్రమాణం ఇమిడి ఉండగలదని* అభిప్రాయపడటం శోచనీయం. ఈ అభిప్రాయాన్ని ఆ తర్వాత చాంబర్లేన్ కమిషనువారు అంగీకరించారు. సర్వసాధారణ వస్తువులకు సంబంధించిన కొనుగోలు శక్తి స్థిరత్వం అనేది కరెన్సీ విధానాన్ని అంచనా వెయ్యడానికి గీటురాయిగా పరిగణించినట్లయితే, ప్రొఫెసర్ కీన్స్ అభిప్రాయంతో ఏకీభవించే ఆర్థికశాస్త్ర విద్యార్థులు బహుశా ఏ కొద్దిమంది మాత్రమో ఉంటారు. ప్రొఫెసర్ కీన్స్, స్వయంగా కూడా 1920 నాటికి, స్వర్ణమారకానికి బదులుగా స్వర్ణ ప్రమాణాన్ని ప్రముఖంగా భావించగలరని ఊహించడం ఏమంత విచిత్రవిషయం కాకుండా పోతుంది. ఇదివరకటి ధరలలో తేడాలు, ఆ తర్వాత కన్నా అతిస్వల్పంగా మార్పులకు గురిఅయినాయి.

---

+ సి.ఎవ్. "సాధారణ ధరలలో సంభవించే మార్పులకు పరిష్కార మార్గాలు" కాంటెంపరరీ రివ్యూ, మార్చి, 1887, పాస్సిమ్.

* పైన పేర్కొన్నట్టిది, పుట. 36

భారతదేశం స్వర్ణ ప్రమాణ దేశమన్న భ్రమ పట్ల ఈ సందర్భంగా దృష్టిని సారించడం అవసరం. ఏదైనా రెండు దేశాలలో విలువ ప్రమాణాలు సమానమైనవా కాదా అనేదాన్ని పరిశీలించడానికి అనుభవపూర్వకమైన అత్యుత్తమ గీటురాయి, ధరల స్థాయిల్లో కలిగే మార్పులను పరిశీలించడమే. ఈ గీటురాయి ఎంత నిస్సంశయమైన ఫలితాలనివ్వగలదో, గ్రీన్‌బ్యాక్ కాలంలో అమెరికా ధరల స్థాయిని, ఇతరదేశాల ధరల స్థాయితో పోల్చి పరిశీలించిన ప్రొఫెసర్ మైచెల్ ఇలా అభిప్రాయపడ్డారు:+

"ఏవైనా రెండు దేశాలు ఒకే రకమైన ద్రవ్య విధానం కలిగిఉండి, పరస్పరం వర్తక సంబంధాల కొనసాగించుకుంటున్నప్పుడు, సూచికాంకెల ద్వారా తెలిపే ధరల స్థాయి, ఆ ఉభయదేశాలకు సంబంధించినది, చాలావరకు సమానంగా ఉంటుందని తేలింది. ఈ సమానత ఎంత నిస్సంశయంగా ఉంటుందంటే, సూచికాంకెలు వస్తువుల జాబితాల ఆధారంగా కాక, విభిన్న సంవత్సరాల ధరల స్థాయిలను కంప్యూటర్ల ద్వారా విశ్లేషించి చేసిన వివేచనల ఆధారంగాకాక, కేవలం ఎప్పటికప్పుడు వేసుకున్న సూచికాంకెల ఆధారంగా, అత్యంత ప్రాథమిక స్థాయిలో అంచనా వేసిన సరుకుల ఆధారంగా కూడా అంచనా వేసుకోవచ్చు".

యుద్ధానికి ముందు ఇంగ్లాండు స్వర్ణ ప్రమాణ దేశమని మనకు తెలుసు. ఇంగ్లాండు - భారతదేశాల మధ్య ధరల స్థాయిలలో జరుగుతున్న మార్పుల విషయంలో సన్నిహితమైన సంబంధాలు లేవనికూడా మనకు తెలుసు. ఈ పరిస్థితులలో భారతదేశం స్వర్ణ ప్రమాణ దేశమని భావించడం కేవలం భ్రమ మాత్రమే కద! ప్రొఫెసర్ ఫిషర్ # చేశాడని భావిస్తున్న పొరపాటును మనం చెయ్యకుండా ఉండాలంటే భారతదేశం స్వర్ణ ప్రమాణ దేశంగా మారవలసి ఉన్నటువంటి దేశమని మనం భావించవచ్చు. భారతదేశంలో అసాధారణమైన ధరల పెరుగుదలకు కారణాన్ని అక్కడ స్వర్ణ ప్రమాణత ఉన్నందువల్లనేనని ఫిషర్ భావించారు. నిజానికి స్వర్ణ ప్రమాణం లేనందువల్ల దేశంలో ధరలు అసాధారణంగా పెరగడం జరిగింది.

భారతదేశం స్వర్ణ ప్రమాణ దేశంగా ఎలా మారుతుంది? దీనికి విస్పష్టమైన సమాధానం బంగారు నాణేన్ని కరెన్సీగా ప్రవేశపెట్టడం ద్వారానే. బంగారు కరెన్సీని ప్రవేశపెట్టకుండా స్వర్ణ ప్రమాణం నెలకొల్పడం సాధ్యం కాదనే అభిప్రాయం సరైందికాదని ప్రొఫెసర్ కీన్స్ వ్యక్తంచేసిన అభిప్రాయం అర్థంలేనిది. *విలువ ప్రమాణం - కరెన్సీ అనేవి రెండు విభిన్నమైన అంశాలని ఆయన భావిస్తున్నట్లున్నది. ఈ విషయంలో ఆయన పొరపడుతున్నారనేది

+ గ్రీన్ బ్యాక్ ప్రమాణాల ప్రకారం, స్వర్ణం, ధరలు మరియు వేతనాలు. 1908, పుట. 27

# కొనుగోలు శక్తి మొ. 1911, పు. 340

* పైన పేర్కొన్నది పుట 29

నిర్వివాదాంశం. మార్పిడి మాధ్యమమనేది సమాజానికి అత్యవసరమైనది కనుక, ఆర్థిక జీవనాన్ని సుస్థిరంగా కాపాడటానికి విలువ నిలువ అవసరమౌతుంది కనుక, ఈ మూడు కర్తవ్యాల నిర్వహణకు మూడు విభిన్న సాధనాలు ఉపకరిస్తాయని భావించడం అర్థరహితం. అలా కాక, ప్రొఫెసర్ దావెన్‌పోర్టు గట్టిగా వాదించినట్లు+

"ద్రవ్యం యొక్క విభిన్న ఉపయోగాలు యావత్తూ విభిన్న అంశాలు లేదా మాధ్యమిక కర్తవ్యానికి సంబంధించిన విభిన్న ప్రాధాన్యతలు మాత్రమే. వాయిదా చెల్లింపు అనేది, మాధ్యమిక కర్తవ్యాన్ని వాయిదా వేయడమే. అదేవిధంగా ప్రమాణం విషయం, కర్తవ్యాలు రెండు కాదు; ఒక్కటే. మాధ్యమిక కర్తవ్యం కొనుగోలుశక్తి నిలువచేసుకోవడ మనేది కూడా స్పష్టమే. వస్తుమార్పిడిలోని రెండవ అర్థభాగాన్ని వాయిదా వేసుకోవచ్చు. మాధ్యమిక సాధారణీకృతమైన కొనుగోలు శక్తి. జాప్యం అనేది ప్రత్యేకంగా మాధ్యమిక కర్తవ్యానికి సహజంగా సంక్రమించిన హక్కు."

అందువల్ల రూపాయి, కరెన్సీ కావడంవల్ల, విలువ ప్రమాణం కూడా అయితీరుతుంది. భారతదేశంలో మనం కనుక బంగారాన్ని విలువ ప్రమాణంగా చెయ్యదలచుకున్నట్లయితే బంగారాన్ని మనం కరెన్సీగా రూపొందించవలసి ఉంటుంది. బంగారాన్ని భారత కరెన్సీలో భాగంగా మార్చినట్లయితే, భారతదేశంలోని ధరలస్థాయిలో ఎటువంటి మార్పులు వస్తాయని ఎవరైనా ప్రశ్నించవచ్చు. ఈ ప్రశ్నకు జవాబు చెప్పడానికి, రూపాయి కరెన్సీతత్వాన్ని స్థూలంగా పరిశీలించవలసి ఉంటుంది. విస్తరించడానికీ, కుంచించడానికీ సాధ్యమయ్యే విలువ ప్రమాణం, సాధ్యం కానటువంటి దానికన్నా అత్యధిక స్థిరత్వాన్ని కలిగి ఉంటుందని ఇక్కడ మనం అంగీకరించవలసి ఉంటుంది. రూపాయి కరెన్సీ సులభంగా విస్తరించడానికి వీలున్న కరెన్సీయే; కాని ఎగుమతి చెయ్యడానికికానీ, కరిగించడానికిగానీ, ఇష్టం వచ్చినప్పుడల్లా మార్పిడి చేసుకోవడానికిగానీ వీలులేనందువలన, కుంచించడానికి అవకాశం లేనిది. ఎగుమతులకు సాధ్యమయ్యే ఇతర కరెన్సీలతో పోల్చినప్పుడు, ఇటువంటి కరెన్సీల ప్రభావాన్ని గౌరవనీయులైన శ్రీ గోఖలే గారు ఒక ఉపన్యాసంలో వివరిస్తూ ఇలా అభిప్రాయపడ్డారు.*

'మున్ముందు బంగారపు కరెన్సీ ద్వారా గానీ, 1893కు ముందు మన కుండినటువంటి వెండి కరెన్సీ ద్వారాగానీ లభించే, స్వయంసిద్ధంగా సర్దుబాటు అయిపోగల కరెన్సీ ఉన్నట్లయితే, ప్రస్తుతం అమలులో ఉన్నటువంటి కృత్రిమ కరెన్సీ కన్నా ఎటువంటి తేడా ఉండగలదో ఇప్పుడు పరిశీలిద్దాం. భారతదేశం ఉన్నటువంటి పరిస్థితిలో ఉన్నప్పుడు, వర్తక వాణిజ్యాల గిరాకీని తట్టుకోవడానికి, ఎగుమతులు అధికంగా జరిగేకాలంలో, అంటే సంవత్సరంలో

+ పైన పేర్కొన్నది పుటలు 255-56; సి.ఎఫ్; ఎఫ్ సనాకర్ రచించిన "వర్తక సంబంధంగా ద్రవ విలువ' అనే గ్రంథాన్ని చూడవచ్చు. పుట. 27; "ద్రవ శాస్త్రంలో మౌలిక సమస్యలు" అనే సి.ఎమ్. వాల్ష్ గ్రంథం చూ.పు. 304

* సుప్రీం లెజిస్లేటివ్ కౌన్సిల్ ప్రొసీడింగ్సు - సంపుటి 50, పుట. 642

ఆరు మాసాల వరకు, పరిస్థితిని బట్టి కొన్ని బంగారం, లేదా వెండి ముక్కలు కొన్నింటిని కరెన్సీ నాణాలుగా తయారుచేసుకొని సంసిద్ధంగా ఉండవలసి వస్తుంది. ఎగుమతులు సమయం, వేగాన్ని పుంజుకున్నప్పుడు, వస్తువులను కొనుగోలు చెయ్యడానికి ద్రవ్యాన్ని మారుమూల ప్రాంతాలకు తరలించవలసి ఉంటుంది. అయితే ఈ పరిస్థితి ఎప్పుడైనా ఉండేదే. ప్రస్తుతం ఉన్న కృత్రిమ కరెన్సీ ఉన్నా, 1893కు పూర్వంలాగా వెండి కరెన్సీ అమలులో ఉన్నా ఈ పరిస్థితి ఉండి తీరేదే. అయితే తేడా ఏమిటి? తేడా ఇలా ఉంటుంది. మిగిలిన ఆరుమాసాల కాలంలో ద్రవ్యం అనగా నాణేలు అత్యధికంగా ఉండిపోయే కాలంలో, స్వయంసిద్ధమైన సర్దుబాటు తత్వం ఉన్నటువంటి కరెన్సీ అమలులో ఉన్నట్లయితే, అధికంగా ఉండే నాణాలను మూడు రకాలుగా తగ్గించుకోవడానికి వీలుంటుంది. అధికంగా ఉన్న నాణాలు బ్యాంకులకు గానీ ప్రభుత్వం వారి ఇతర ఖజానాలకు గానీ తిరిగి చేరుకుంటాయి. లేదా వాటిని ఎగుమతి చేయవచ్చు; లేదా కొంతమంది ప్రజలు ఇతర అవసరాల నిమిత్తం వాటిని కరిగించుకోవచ్చు. స్వయంసిద్ధంగా సర్దుబాటయ్యే స్వయం చలిత కరెన్సీ లేకపోయినప్పుడు, కృత్రిమమైన టోకెన్ నాణెంగా నాణెము మారినప్పుడు, ప్రస్తుతం మన రూపాయి ఉన్నట్లుగా ఉన్నట్లయితే, మూడింటిలో రెండు ద్వారాలు మూతపడతాయి. రూపాయిని భారీ నష్టాలను భరించకుండా ఎగుమతి చెయ్యడానికి వీలుండదు. ఫలితంగా అదనపు ద్రవ్యమంతా బ్యాంకులకు గానీ, ఇతర ప్రభుత్వ ఖజానాలకు గానీ తిరిగి రావడమో లేదా ప్రజలు వాటిని నిలువ చేసుకోవడమో జరుగుతుంది. తర్వాత చెప్పిన సందర్భాన్ని, నీరు బాగా నిలిచిపోయిన భూఖండంతో పోల్చవచ్చు; నీరు నిలిచింది, మురుగు పారుదల సౌకర్యం లేదు. తడి - చిత్తడిని దూరం చేసుకోవడం సాధ్యం కాదు; కనుక ఆ భూమి చివరికి నిరుపయోగం అయిపోతుంది. ఈ దేశంలో బ్యాంకు సదుపాయాలు అతి స్వల్పంగా ఉన్నాయి. అందువల్ల మిగులు ధనం వెంటనే బ్యాంకులకు గానీ, ఇతర ప్రభుత్వ ఖజానాలకు గానీ బదిలీ కాజాలదు. అందువల్ల మారుమూల ప్రాంతాలకు పంపించిన ద్రవ్యమంతా అక్కడక్కడా నిలువ ఉండిపోయి, మొత్తం సాగుభూమిని నిరుపయోగం చెయ్యగల నీటి మడుగులుగా మారిపోతుంది. మూడింటిలో రెండు ద్వారాలు మూతపడినప్పుడు నిలువ ఉండిపోయిన ద్రవ్యమంతా నిరుపయోగంగా మారిపోయినందువల్ల ధరలు పెరుగుతాయని వేరుగా చెప్పవలసిన పనిలేదు."

బంగారం భారత కరెన్సీలో అంతర్భాగమై ఉండినట్లయితే, అవసరమైనప్పుడు విస్తరణకూ, అనవసరమైనప్పుడు కుంచింపునకూ రూపాయి కరెన్సీకి సాధ్యంకానంత మేర, అవకాశాన్ని పొంది ఉండేది. బంగారం విస్తరణకూ కుంచింపునకూ వీలైనది కనుక, రూపాయి కుంచింపునకు మాత్రమే వీలై, విస్తరణకు వీలైనది కాదు కనుక రూపాయి కన్నా బంగారం విలువ ప్రమాణం ఉన్నతస్థాయిని కలిగి ఉండేది. ఇలా అనడం అంటే ఇదివరకే చెప్పినదాన్ని మరో మాటలో చెప్పడమన్నమాట. భారతీయ ద్రవ్య ప్రమాణం, బంగారం కానీ, బంగారపు మారక ప్రమాణంగా గానీ ఉండక, బ్యాంకు సస్పెన్షను

కాలంలోని కాగితపు కరెన్సీవలె, మారకానికి అవకాశం లేనటువంటి రూపాయి ప్రమాణం అనీ, అదనంగా స్థానికమైన ధరల పెరుగుదలను ప్రేరేపించేదనీ, ఉభయ విధానాల తత్వాన్ని గ్రహించడానికి ఈ ఒక్కటే దానికది నిస్సంశయమైన రుజువనీ చెప్పినదాన్ని తిరిగి చెప్పడమన్నమాట. బులియన్ నివేదిక భాషలో చెప్పాలంటే*

"ఇతర దేశాలకు ఎగుమతి చేయడానికిగానీ, ఇష్టం వచ్చినప్పుడు నాణేలుగా కరిగించి మార్చుకోవడానికిగానీ అవకాశం లేనటువంటి కరెన్సీని వరించినటువంటి దేశంలో, మిగులు ద్రవ్యమంతా వృధాగా నిలువ ఉండిపోతుంది; ఎగుమతికి వీలయ్యే కరెన్సీ అలా కాదు".

అందువల్ల భారతదేశంలో ధరలస్థాయి పెరుగుదలను అదుపు చేయాలంటే, ఎగుమతికి వీలు కల్పించే ఏదో ఒక రకమైన కరెన్సీని ప్రవేశపెట్టుకోవాలి. భారతద్రవ్య విధానంలో ఆ పాత్రను సమర్థవంతంగా నిర్వహించగలిగేది బంగారమే.

భారతదేశంలో బంగారాన్ని కరెన్సీలో భాగంగా చెయ్యరాదని వాదించడానికి చాంబర్లేన్ కమిషన్ వారు తమ చాతుర్యాన్నంతటినీ వ్యయపరిచారు. + వారి వాదన ప్రకారం, వారు చెప్పదలచుకున్న అంశాలు ఇలా ఉన్నాయి. (1) భారత ప్రజలు బంగారాన్ని దాచి పెట్టుకుంటారు; క్లిష్టసమయాల్లో అవసరాలకు దొరకనివ్వరు; (2) బంగారంవంటి అతి విలువైన దాన్ని ద్రవ్య మారకంగా మార్చే స్తోమత భారతదేశం వంటి అతి నిరుపేద దేశానికి లేదు. భారత ప్రజల లావాదేవీలు చాలా పరిమితమైనవైనందున బంగారాన్ని నిరంతర మారకంలో కొనసాగించడం కష్టతరమవుతుంది. (4) రూపాయల్లోకి మార్చడానికి వీలున్నటువంటి కాగితపు కరెన్సీ భారతదేశానికి అత్యంత గిట్టుబాటైనటువంటిదే కాక చౌక అయినది. అందుకు భిన్నంగా బంగారాన్ని కరెన్సీగా చేసినట్లయితే నోట్ల చెలామణీ, రూపాయి చెలామణీలు కూడా నిలిచిపోయే విధంగా ప్రజలు ఎదురుతిరుగుతారు. దాచుకుంటారన్న వాదన అతి పురాతనమైనదే. దాచుకుని నిలువచేసుకునే తత్వానికి ఒక పద్ధతి గానీ నియమంగానీ ఉండకపోయినట్లయితే నిజంగా పరిశీలించదగిన వాదనే. కాని విషయం, అందుకు పూర్తిగా భిన్నమైనటువంటిది. ద్రవ్యం అనేది అత్యంత మారకతత్వం కలిగి ఉంటుంది కనుకనూ, ఖచ్చితమైన సక్రమ నియమనిబంధనలకు లోబడి ఉన్నప్పుడు విలువ తగ్గకుండా కొనసాగుతుంటుంది కనుకనూ, ప్రజలందరూ, ప్రపంచంలో ఎక్కడైనా సరే, దాచుకుని నిలువ ఉంచుకుంటూనే ఉంటారు. మరో మాటలో చెప్పాలంటే ద్రవ్యానికి, నిలువ ఉంచుకున్నందువల్ల విలువ పెరుగుతుంది. అయితే, విలువను నిలువ చేసుకున్నట్లు భావించి నిలువ చేసుకునేవాడు, ద్రవ్యాన్ని వినియోగించుకొని ప్రస్తుతం పొందగలిగే

---

* ప్రొఫెసర్ కానన్ గారి పునర్ముద్రణ పు. 17

+ నివేదిక పుటలు 15-19, ఇదే రకమైన వాదనను శ్రీ కీన్స్ తన సిద్ధాంత గ్రంథపు 4వ అధ్యాయంలో చేశారు.

ప్రయోజనాలను, దాన్ని దాచుకొని ముమ్మందు దానికి గాను పొందగలిగే ప్రయోజనాలుగా తాను భావించే వాటిని పొందడానికి త్యాగం చేస్తాడన్నమాట. ముమ్మందు దానికి గాను పొందగల ప్రయోజనం, ప్రస్తుతం పొందగల ప్రయోజనం కన్నా, దాచుకోవడం వల్ల కలిగే ఆలస్యాన్నీ ప్రమాదాన్నీ కూడా లెక్కలోకి తీసుకున్నప్పటికీ అత్యధికం అని విశ్వసించినప్పుడు ద్రవ్యాన్ని దాచుకుని నిలువ చేసుకోవడం సర్వసాధారణ మవుతుంది. ద్రవ్య వినియోగం వల్ల ప్రస్తుతం ఒనగూరే ప్రయోజనం, ముమ్మందు ఒనగూరదని భావించే ప్రయోజనం కన్నా అత్యధికం. అయినప్పుడు ద్రవ్యాన్ని ఎవరూ దాచుకుని నిలువచేసుకొనబోరు. అటువంటప్పుడు భారత ప్రజలు, బంగారాన్ని కరెన్సీగా మార్చినట్లయితే దాచుకుని నిలువ ఉంచుకుంటారనేది అభ్యంతరం చెప్పవలసిన అంశం ఎలా అవుతుందో అర్థం కావడంలేదు. ఒకవేళ వారు బంగారు కరెన్సీని దాచుకునేట్లయితే, ప్రస్తుత కొనుగోళ్ళను వాయిదా వేసుకోవడానికి వారు సిద్ధమైనారని లేదా, ప్రస్తుత అవసరాల నిమిత్తం వినియోగించుకోవడానికి వారి వద్ద, బంగారపు కరెన్సీ కన్నా తక్కువ నాణ్యమైనటువంటి మరేదైనా కరెన్సీ వుండి, ముందుగా దాన్ని వదిలించుకోవాలని చూస్తున్నారన్నమాట. అలా కాకుండా ప్రస్తుత కొనుగోళ్ళు వారికి అనివార్యమై వారి వద్ద, బంగారం కన్నా తక్కువ నాణ్యమైన మరొక కరెన్సీ ఏదీ లేనప్పుడు వారు బంగారు కరెన్సీని దాచుకోవడం అనేది జరుగదు. అవసరం వచ్చినప్పుడు భారతదేశం నుంచి అత్యంత విలువైన లోహాలు ఎగుమతైన సందర్భాలున్నాయంటే,* దాచుకుని నిలువచేసుకొనే భారతీయుల అలవాటు, తరుచుగా భావిస్తున్నట్లు, అసాధారణమైన, అనంతస్థాయిలో లేదని రుజువవుతున్నది. ఎప్పుడైనా ఒకప్పుడు భారత ప్రజలు, ద్రవ్యాన్ని బయటికి పంపించవలసిన సమయం ఆసన్నమైనప్పటికీ పంపించకుండా దాచుకుని నిలువ చేసుకొన్నారంటే+ అది భారత ప్రజల లోపం కాక, ద్రవ్య విధానంలో ఇమిడి ఉన్నటువంటి లోపంగా భావించాలి. ద్రవ్య విధానంలో లోపం వల్ల ద్రవ్యపు పూర్తి నిలువ భాగాలు విలువ నిలువతో సమానం అన్న భావన కలుగలేదన్నమాట. దాచుకుని నిలువ చేసుకునే అలవాటు గురించి వాదించినట్లయితే ఏ దేశ ప్రజలను గురించైనా సరే అలాంటి వాదన చేయవచ్చు. కేవలం భారత ప్రజల పట్లనే కాదు.

భారతదేశంలో బంగారాన్ని కరెన్సీగా మార్చడానికి చేసిన రెండవ వాదనకు, మొదటి వాదనకున్న దానికన్నా అధిక ప్రాధాన్యం ఏమీ లేదు. బంగారం ఒకవేళ సర్క్యులేషను నుండి మాయమైపోయి అదృశ్యమైపోగలదనుకుంటే అందుకు కారణం, దాని కన్నా తక్కువ నాణ్యతగల మరొక రకమైన కరెన్సీని అత్యధికమాత్రలో ముద్రించడమే. 19వ దశకంలో, భారతదేశంలో స్వర్ణ ప్రమాణాన్ని నెలకొల్పే ప్రతిపాదన చర్చకు వచ్చినప్పుడు, కొంతమంది

* చేంబర్లేన్ కమిషన్‌కు శ్రీ దలాల్ సమర్పించిన విజ్ఞాపన పత్రాన్ని అపెండిసిస్ సంపుటి III, నెం. XXXIII, పుటలు 673-75లలో ఈ అంశానికి, ఇందుకు సంబంధించిన ఇతర విషయాలకూ చూడగలరు.

+ 1907-8 క్లిష్టదశలో భారత ప్రజలను ఇందుకు గాను విమర్శించడమైనది. అయినప్పటికీ, ఆ క్లిష్ట సమయంలో ప్రయివేటు ఖాతాలో కొంత బంగారాన్ని ఎగుమతి చేయడం జరిగింది.

ఇటలీ, ఆస్ట్రియా సామ్రాజ్యాలు బంగారాన్ని సర్క్యులేషన్‌లో పెట్టడానికి చేసిన వ్యర్థ ప్రయత్నాలను గురించి ప్రస్తావించారు. ఆ దేశాలలో బంగారం అదృశ్యమైన మాట వాస్తవమే కాని, దానికి కారణం ఆ దేశ ప్రజల పేదరికం మాత్రం కాదు. కాగితపు కరెన్సీని అధికంగా ముద్రించి పంపిణీకి తెవడం అందుకు కారణం. ఏ దేశమైనా సరే ప్రత్యామ్నాయంగా చౌకబారు కరెన్సీని విడుదల చేయనంతవరకూ బంగారపు కరెన్సీని కాపాడుకొనవచ్చు.

లావాదేవీలు అతి తక్కువ స్థాయిలో ఉండటం వల్ల బంగారం సర్క్యులేషన్‌లో ఉండబోదన్న వాదం నుంచి సాధించాల్సిన తీర్మానం బంగారం సర్క్యులేషనులో ఉండకూడదని కాదు. పరిస్థితిని తట్టుకోవడానికి అవసరమైనంత మేర, కరెన్సీని చిన్న చిన్న విభాగాలుగా రూపొందించాలని తీర్మానించుకోవాలి. సర్క్యులేషను ఇబ్బందులకు కారణం నాణేల ప్రమాణ నిర్ణయం సమస్య. అయితే నాణేల ప్రమాణాల నిర్ణయ సమస్యలను బట్టి విలువ ప్రమాణాన్ని నిర్ణయించడం తగదు. సావరిన్ (బంగారు నాణెం) అత్యధికంగా సర్క్యులేషనులో ఉండనంత మాత్రాన భారతదేశంలో బంగారు కరెన్సీయే ఉండకూడదని తీర్మానించడం విజ్ఞత కాదు. విరివిగా సర్క్యులేషనులో ఉండటానికి వీలులేనంత భారీ విలువ సావరిన్‌కు ఉన్నదని మాత్రమే దీనివల్ల తేలుతుంది. సావరిన్‌కు వ్యతిరేకమైన వాదన ఏదన్నా ఉంటే, సావరిన్ అనే విభాగం (యూనిటు) ఉనికికి వ్యతిరేకమైన వాదనే కాని, కరెన్సీగా బంగారం ఉనికికి వ్యతిరేకమైనటువంటి వాదన మాత్రం కాదు. సావరిన్ నాణెం అధిక సర్క్యులేషనుకు అవకాశం కలిగించేంతటి చిన్న స్థాయిలో లేదని భావించినప్పుడు దానికన్నా చిన్న స్థాయిలో మరేదన్నా కరెన్సీ యూనిటును జారీచేయడం ద్వారా బంగారాన్ని సర్క్యులేషనులోనికి తెవలసి ఉంటుంది కానీ, కరెన్సీగా బంగారాన్ని పూర్తిగా తృణీకరించడం సరైన చర్య కాదు.

బంగారపు కరెన్సీకి వ్యతిరేకంగా చేసిన నాల్గవ వాదన, వాస్తవాలకు సంబంధించినటువంటిది. బంగారపు కరెన్సీకి, దానికి ఆపాదించిన లక్షణాలున్నాయో లేదో రుజువు చేసుకోవడానికి, సాక్ష్యాధారాలను విపులంగా పరిశీలించడం తప్ప మరో మార్గం లేదు. అయితే రూపాయిగా మార్చుకోగల కాగితపు కరెన్సీ విషయంలో మాత్రం ప్రమాదం ఏమీ లేదా అన్న ప్రశ్నను కూడా వేసుకొని మనం పరిశీలించాలి గద! కమిషన్‌వారు ఒకవేళ ఈ అంశం గురించి పరిశీలించి ఉండినట్లయితే, నా వరకు నాకు సందేహమే, కాగితపు కరెన్సీని మార్చుకొనే వీలున్నది కనుక, విలువపైనగానీ కొనుగోలు శక్తిపైనగానీ ఎటువంటి ప్రభావమూ పడబోదన్న సాధారణ అభిప్రాయంతో పరిశీలన సాగించి ఉంటారు. ఈ అభిప్రాయం పొరపాటు అభిప్రాయం. కాగితపు కరెన్సీకి మారకపు అవకాశం ఉన్నప్పటికీ, మారకానికి రానటువంటి, విలువ యూనిట్ల లెక్కల్లో, మారకపు అవకాశం ఉన్నటువంటి యూనిట్ల విలువ తగ్గిపోతుంది. పోటీరంగంలో సదరు విలువ యూనిటు డిమాండు తగ్గిపోతుంది కనుక, దాని విలువ పడిపోతుంది. అందువల్ల కాగితం అనేది కరెన్సీగా

చెలామణి చేయడానికి చౌకపద్ధతే అయినప్పటికీ, రూపాయి విలువకు ప్రమాదకారిగా పరిణమించవచ్చు. అయితే రూపాయిని బంగారానికి మార్చుకోవడం సులభసాధ్యం అయినప్పుడు ఈ ప్రమాదం చాలావరకు తగ్గిపోతుంది. కాని, మారకపు అవకాశం ఉన్నటువంటి కాగితపు కరెన్సీ, మారకపు అవకాశం లేనటువంటి కరెన్సీలాగానే, అంతిమంగా దాన్ని వదిలించుకొని ఏదైనా ప్రామాణిక లోహంగా మార్చుకునే అవకాశం లేనప్పుడు, లేదా దాని విలువ పడిపోకుండా కాపాడేందుకు దానికి తగిన రక్షణ కల్పించినప్పుడు విలువ లేనిదిగా పరిణమించగలదు.* రూపాయిని ఇట్టి మారకం నుంచి రక్షించే వ్యవస్థ ఏదీ లేదు. దాన్ని అలా రక్షించాలన్న సంకల్పంకూడా కమిషనువారికి లేదు, కనుక, సర్వసాధారణం వస్తువుల ధరలతోనూ, అంతిమంగా బంగారం విలువతోనూ రూపాయి విలువకు తగిన రక్షణ కల్పించనందువల్ల రూపాయి కరెన్సీ విలువకు ప్రమాదకరమైన పరిస్థితిని కల్పించినట్లు కమిషనువారు గుర్తించి ఉండాలి. కాగితపు కరెన్సీనే కొనసాగింపచెయ్యాలని కమిషను వారు నిర్ణయించినందువల్ల కాగితాన్ని మారక యోగ్యం కాకుండా చేసి పారేశారు. అయితే, కమిషన్‌వారి అభిప్రాయాలు, చౌకగా లభ్యమయ్యే విషయంలో ఘనంగా ఉన్నంతగా, విలువను స్థిరంగా ఉంచే విషయంలో లేవు. భారత కాగితపు కరెన్సీ పునాదులను నిర్ణీత జారీ విధానంనుంచి, నిర్ణీత దామాషా పద్ధతికి మార్చాలని కూడా సూచించారు.** 'చౌక' అనే అంశానికి ప్రాధాన్యం ఇచ్చిన కమిషన్‌వారు, సమస్యకు సంబంధించిన ఈ అంశాన్ని విస్మరించడాన్ని చూస్తే, భారత కరెన్సీకి సంబంధించినంత వరకు కొనుగోలు శక్తిని స్థిరంగా ఉంచే విషయాన్ని వారు పెద్దగా పట్టించుకోలేదనడానికి ఉదాహరణగా చెప్పవచ్చు.

పైన విపులీకరించిన అంశాలు ఏ మాత్రం శక్తివంతమైనవైనప్పటికీ, బంగారపు కరెన్సీ అనేది కేవలం 'భావన'కు సంబంధించిన విషయమో లేదా "అధిక మూల్యం చెల్లించాల్సిన" ప్రతిష్ఠాత్మకమైన అంశమో కాక, భారతీయ 'విలువ'ను స్థిరంగా ఉంచడానికి, తద్వారా, కొంతమేరకు, ఎంత స్వల్పస్థాయిలోనైనా సరే భారతీయ ప్రజల ప్రయోజనాలను, పెరిగే ధరల ప్రమాదం నుంచి కాపాడడానికి సంబంధించిన బృహత్తర ప్రయోజనమని తెలుస్తుంది.

భారత ప్రభుత్వం వారి మౌలిక పథకాన్ని, ఫౌలర్ కమిటీ మంజూరు చేసిన పథకాన్ని ఏ దృష్టితో చూసినా, చాంబర్లేన్ కమిషన్‌వారు ఏ విధంగా తప్పుడు వ్యాఖ్యానం చేశారో ఇప్పుడు పరిశీలిద్దాం. అయితే అందులో నుంచి మరొక ప్రశ్న ఉత్పన్నమవుతుంది. ఆ ఆదర్శాన్ని అతిక్రూరంగా విఫలం చెయ్యడం ఎలా జరిగిందని? ఫౌలర్ కమిటీ వారు

---

* ఈ విషయం గురించి చైతన్యవంతమైన చర్చ నిమిత్తం - పి.ఎఫ్. ప్రొఫెసర్ కానన్ రచించిన "ద్రవ్యమూ - పెరిగే లేదా తరిగే ధరలతో దానికుండే సంబంధం" అన్న గ్రంథాన్ని చూడవచ్చు. పుటలు 47-48

** నివేదిక సెక్షన్ 112

భారతదేశపు కరెన్సీలో బంగారు నాణేలుంటాయని సూచిస్తే, బంగారం కరెన్సీయే కాకుండా ఎలా పోయింది? బంగారం ప్రవేశించకుండా ద్వారాలు మూతవడినాయని చెప్పడానికి అవకాశం లేదు. బంగారు నాణెం అప్పటికే చట్టబద్ధమైన ద్రవ్యంగానే పరిగణింపబడుతుండేది. ఫిషర్ భాషలో చెప్పాలంటే, భారతదేశంలోని ద్రవ్య రిజర్వాయర్‌లో, వెండికన్నా బంగారపు సందారం అత్యంత స్వేచ్ఛగా సాగేది. రూపాయి రూపంలో వెండి ప్రవేశం అతి చిన్న ద్వారంగుండా ఈ రిజర్వాయరులోకి ప్రవేశార్హత పొందింది. అయితే అది బయటికి వెళ్ళే ద్వారమేదీ ఉండేది కాదు. మరొక వైపున బంగారాన్ని ఈ రిజర్వాయరులోనికి ఒక పైపులైను ద్వారా పంపించారు. దాని రాకపోకలకు రెండింటికీ స్వతంత్ర మార్గం ఉండేది. అయినప్పుడు భారతదేశపు ద్రవ్య రిజర్వాయరులోనికి బంగారం విరివిగా వచ్చి చేరలేదెందుకని? ఈ సమస్యను సక్రమంగా అవగాహన చేసుకోవాలంటే, 1898లో ప్రతిపాదించిన పటిష్ట విధానాన్ని పరిశీలించాలి.

సమస్యకు సంబంధించిన ఈ అంశాన్ని వివరించడానికి ప్రయత్నించిన వాఙ్మయాన్ని పరిశీలించినప్పుడు, భారతదేశపు కరెన్సీ పద్ధతిలోనికి బంగారం ప్రవేశించకపోవడానికి సర్వసాధారణంగా చెప్పే కారణాలు రెండు ఉన్నట్లు కనిపిస్తాయి. అందులో ఒకటి, కౌన్సిల్ బిల్లులను సెక్రటరీ ఆఫ్ స్టేట్స్ విక్రయించడం. కౌన్సిల్ బిల్లుల అమ్మకం ప్రభావం, భారతదేశంలోనికి బంగారం ప్రవేశించకుండా నిరోధించిందని అంటున్నారు. భారత కరెన్సీ గురించి అధికారికంగా చెప్పగలిగిన వ్యక్తి అని భావించబడే శ్రీ సుబేదార్, స్మిత్ కమిషన్ ముందు సాక్ష్యం ఇస్తూ (ప్రశ్న: 3,502) ఇలా అభిప్రాయపడ్డారు:-

"1905 నుండి, మా కరెన్సీ విధానాన్ని నియంత్రించిన శక్తులు, ఉద్దేశ పూర్వకంగా, భారతదేశంలోనికి బంగారం ప్రవేశించకుండా, బంగారు నాణేలు చెలామణి కాకుండా ప్రయత్నించాయి."

కౌన్సిల్ బిల్‌కు, ఈస్టిండియా కంపెనీ కాలం నుంచీ ఒక చరిత్ర ఉన్నది.* భారతదేశంలోని రెవిన్యూలద్వారా ఆదాయం సమకూర్చుకుంటున్న దృష్ట్యా భారత ప్రభుత్వం, ఇంగ్లాండులో చెల్లింపులు చేయవలసివచ్చే విచిత్రమైన పరిస్థితిలో ఉండి, భారతదేశం నుండి ఇంగ్లాండుకు చెల్లింపులు జరపాల్సిన స్థితిలో ఉండిపోయింది. ఈస్టిండియా కంపెనీ రోజుల నుంచి కూడా, బంగారాన్ని బదిలీ చేయకుండానే చెల్లింపులకు ఏర్పాట్లు చేసేపద్ధతి అమలులో ఉండేది. ఈస్టిండియా కంపెనీ డైరెక్టర్లు మూడు విధాలుగా చెల్లింపులకు ఏర్పాట్లు కలిగి ఉండేవారు. 1. బంగారు నాణేలను భారతదేశం నుంచి ఇంగ్లాండుకు చేర్చడం;

* సి.ఎఫ్. భారతదేశం నుంచి చెల్లింపులను రాబట్టుకునే విషయంపై సర్ హెన్రీ వాటర్ ఫీల్డు విజ్ఞాపన పత్రం. ఫౌలర్ కమిటీ నివేదికకు అనుబంధం. పుట. 24. కౌన్సిల్ బిల్లుల విక్రయం. టెలిగ్రాఫిక్ బదిలాయింపులకు సంబంధించి ఎఫ్. డబ్ల్యు. న్యూమార్చి నివేదిక కూడా. భారతీయ ఆర్థిక వ్యవస్థ - కరెన్సీకి సంబంధించిన రాయల్ కమిషన్ వారి మధ్యంతర నివేదిక, సంపుటి -1, నెం. VIII, పుట. 217

2.భారత ప్రభుత్వానికి సమర్పించిన బిల్లులకుగాను ఇంగ్లాండులోనే డబ్బును స్వీకరించడం; 3.ఇంగ్లాండుకు ఎగుమతి చేసే సరుకుల కొనుగోలుకుగాను భారతీయ వర్తకులకు ముందుగానే డబ్బు చెల్లించడం ద్వారా తమకు తాకట్టు క్రింద జమ అయిన సరుకుల విలువను, ఇంగ్లాండు నుంచి కంపెనీ డైరెక్టర్ల పేర రాబట్టుకోవడం ఈ మూడింటిలో చివరి రెండింటిపైననే వీరు అధికంగా ఆధారపడుతూ ఉండేవారు. క్రమంగా సరుకులను తాకట్టు పెట్టుకుని డబ్బులు చెల్లింపచేసుకునే పద్ధతిని, "అదొక విషవలయపు పరపతి విధానమనీ, వర్తకపు సాధారణ ప్రక్రియలో జోక్యం చేసుకున్నట్లవుతుంద"ని విరమించారు. ఈ మూడు ప్రత్యామ్నాయ ప్రక్రియల్లోనూ సమర్థవంతమైన ప్రక్రియ బిల్లుల విక్రయమేనని దాన్ని కొనసాగించారు.+ దీన్ని కొనసాగించినవారు కౌన్సిల్‌లోని సెక్రటరీ ఆఫ్ స్టేట్ కనుక దానికి కౌన్సిల్ బిల్లు అన్న పేరు వచ్చింది. భారత ప్రభుత్వాన్ని, ఆంగ్ల రాజ్యాధికారం అదుపులోనికి తీసుకున్న తర్వాత దాన్ని ఆ పేరుతోనే కొనసాగించారు. సెక్రటరీ ఆఫ్ స్టేట్ అధీనంలో ఈ కౌన్సిల్ బిల్లులు కొన్ని మార్పులను సంతరించుకున్నాయి. ఇప్పుడిక విక్రయాలు వారానికొకసారి జరగసాగాయి.* బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండు ద్వారా ఇందుకు సంబంధించిన లావాదేవీల నిర్వహణ జరిగేది. బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండువారు ప్రతి బుధవారం సెక్రటరీ ఆఫ్ స్టేట్ పేరుమీద అన్ని పత్రికల్లోనూ ఒక వ్యాపార ప్రకటనను ప్రచురింపచేసేవారు. భారత ప్రభుత్వంవారి డిమాండుపై చెల్లింపులు చేయవలసిన బిల్లుల కొనుగోలుకై ఆ మరుసటి బుధవారంలోగా బొంబాయి, మద్రాసు, కలకత్తాలలో ఏదో ఒక చోట టెండర్లు దాఖలు చేయవలసిందిగా ఈ ప్రకటనలో కోరేవారు. బిల్లులకు టెండర్లను స్వీకరించేప్పుడు, పెన్నీలోని కనీసభాగాన్ని ఇప్పుడు $^{1}/_{32}$వ భాగంగా నిర్ణయించారు.$ ఇదివరకటిలాగా కౌన్సిల్ బిల్లు ఏదో ఒకే రకమైనదిగా ఉండేది కాదు. నాలుగు రకాల బిల్లులుండేవి. 1. ప్రతి బుధవారం విక్రయించే సాధారణ మారక బిల్లులు (బిల్స్ ఆఫ్ ఎక్ఛేంజ్). వీటిని "కౌన్సిల్స్" అని కూడా పేర్కొనేవారు. 2. టెలిగ్రాఫిక్ బదలాయింపులు - వీటిని కూడా ప్రతి బుధవారం విక్రయించేవారు; సాధారణ భాషలో బదలాయింపులు - (ట్రాన్స్‌ఫర్లు) అని పిలిచేవారు #.

+ నాలుగోది కూడా ఒకటి ఉండేది. భారతదేశంలో, స్టెర్లింగ్ బిల్లులను భారత ప్రభుత్వం లండన్ పేరున కొనుగోలు చేసేది. వాటిని కలెక్షన్ల నిమిత్తం సెక్రటరీ ఆఫ్ స్టేట్‌కు పంపేది. 1877లో ఈ పద్ధతిని కొంతకాలం వరకు కొనసాగించి ఆ తర్వాత విరమించారు.

* మొట్టమొదటిసారి సెక్రటరీ ఆఫ్ స్టేట్ అధికారం క్రింద, కౌన్సిల్ బిల్లుల విక్రయం ప్రారంభమైన 1862 జనవరి 22వ తేదీ నుండి 1862 నవంబరు వరకు విక్రయాలు నెలకొకసారి జరిగేవి. 1862 నవంబరు నుండి విక్రయాలు పక్షం రోజుల కొకసారి జరగడం ప్రారంభమైంది. 1876 ఆగస్టులో వాటిని వారం వారం విక్రయించడానికి పూనుకున్నారు.

$ 1862 జనవరి నుంచి మార్చి వరకు కనీస విభాగం ఫార్థింగ్; దాన్ని మార్చి 1862లో పెన్నీలో 1/8వ వంతుగా తగ్గించారు. 1875 జనవరిలో పెన్నీలో 1/16వ వంతుగాను, 1882లో 1/32 గానూ తగ్గించారు. ఇదే కనీస విభాగం చివరిదాకా కొనసాగింది.

# 1876లో మొదటిసారిగా ప్రారంభించారు.

3. బుధవారాలు కాక వారంలో ఏ రోజునైనా విక్రయించే సాధారణ మారకపు బిల్లులు. వీటిని 'మధ్యస్థాలు' అని సాధారణ భాషలో పిలిచేవారు. 4. బుధవారాల్లో కాక ఏ రోజునైనా విక్రయించే టెలిగ్రాఫిక్ బదిలీలు. వీటిని సాధారణ భాషలో 'స్పెషల్స్' అని పిలిచేవారు. అయితే బంగారం భారతదేశంలోనికి ప్రవేశించకుండా, సెక్రటరీ ఆఫ్ స్టేట్ తన కౌన్సిల్ బిల్లుల యంత్రాంగాన్ని ఏ విధంగా ఉపయోగించుకునే వారో కూడా ఇప్పుడు పరిశీలించాలి. వీటి ధరలనూ, విక్రయపు స్థాయినీ - భారతదేశం లోనికి బంగారం ప్రవేశించకుండా రూపొందించేవారు. ఈ విధానం ఫౌలర్ కమిటీ సిద్ధాంతాన్ని ఎలా విఫలం చేసిందో పరిశీలించే ముందు - ఈ దిగువ అంకెలను (పట్టికలు 51, 52లను) పరిశీలనార్థం ప్రస్తావిస్తున్నాను. (పట్టికలు 51, 52 - 600,601 పేజీలు).

ఈ పట్టికలను పరిశీలించినట్లయితే రెండు అంశాలు స్పష్టమవుతాయి. సెక్రటరీ ఆఫ్ స్టేట్ ద్వారా అమ్మకమయ్యే కౌన్సిల్ బిల్లుల అనంతరాశి ఒకటి. మింట్లను మూత వెయ్యకముందు, కౌన్సిల్ బిల్లుల విక్రయం హోంఛార్జీలతో సమానస్థాయిలో సాగేది. బడ్జెట్‌లో అంచనావేసిన దానికన్నా వాస్తవికమైనవి రాబట్టుకోవడాలు (డ్రాయల్స్) ఎప్పటికీ మించేవి కావు. మింట్లను మూతవేసిన తర్వాత సెక్రటరీ ఆఫ్ స్టేట్ ద్వారా రాబట్టుకోవడాలు పూర్తిగా ఆంతరంగిక అవసరాలకు మాత్రమే లోబడి ఉండేవి కావు. మూసివేత తర్వాత సెక్రటరీ ఆఫ్ స్టేట్ పూనుకున్న చర్యలను అనుసరించి:-[5]

1. విధానాలు - సాధనాలకు సంబంధించిన కార్యక్రమాలను అమలుచేయడానికి ఆ సంవత్సరపు బడ్జెటులో పేర్కొన్న మొత్తాలకు సరిపోను, ఆర్థిక సంవత్సరంలో భారత ప్రభుత్వపు ట్రెజరీలనుండి మొత్తాలను రాబట్టుకోవడం.

2. నాణేలు మార్చుకునే నిమిత్తం కొనుగోలుచేసే వెండికి మూల్యం చెల్లించడానికి అవసరమైన అదనపు మొత్తాలను రాబట్టుకోవడం.

3. ఇంగ్లాండు నుంచి తీసుకునే అప్పును తగ్గించుకోవడానికిగానీ, లేదా పూర్తిగా తీసుకోకుండా ఉండటానికి ప్రభుత్వానికి అవకాశం కల్పించే విధంగా, ఊహించనంత మేర కాలం బాగా అయి సమృద్ధి స్థితి ఏర్పడినప్పుడు అదనంగా మరి కొంత మొత్తాన్ని రాబట్టుకోవడం.

4. ఆస్ట్రేలియా నుండిగానీ, ఈజిప్టు నుండిగానీ భారతదేశానికి రవాణా అవుతుండగా మార్గమధ్యంలో సెక్రటరీ ఆఫ్ స్టేట్ కొనుగోలుచేసిన సావరిన్లకు, మూల్యాన్ని భారతదేశంలో చెల్లింపు జరిగేట్లు టెలిగ్రాఫిక్ బదిలీలను అమలుపరచడం."

---

$ సి.ఎఫ్. కౌన్సిల్ బిల్లుల విక్రయం గురించి ఎఫ్.హెచ్.న్యూమార్చ్ చాంబర్లేన్ కమిషన్ వారికి సమర్పించిన విజ్ఞాపన పత్రం. అపెండిక్స్. సంపుటి I నెం. VII, పుట. 222

## పట్టిక - LI

### 1893కు ముందు బంగారం దిగుమతికి రాబట్టుకున్న మొత్తాలకూ మధ్యవర్తక బకాయిలు

| సంవత్సరాలు | వర్తక బకాయిలు ప్రయివేటు వర్తకుల ఖాతా | నికర సంపద | | రాబట్టుకున్న కొన్సిల్ బిల్లుల మొత్తం అధికం(+)లోటు(-) | బడ్జెటు అంచనా బిల్లులకు రాబట్టుకున్న బిల్లులకు మధ్య | హోంఛార్జీలు | హోం(ఇజరీలు నగదు ఎలువ | కొన్సిల్ బిల్లుల కనీస ధర | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| | | బంగారం | వెండి | | | | | | |
| (1) | (2) £ | (3) £ 000,000 | (4) £ 000,000 | (5) £ | (6) £ | (7) £ | (8) £ | s | (9) d |
| 1870 - 71 | 20,863,000 | 2.13 | .9 | - | - | 10,031,261 | 3,305,972 | 1 | 10 1/4 |
| 1871 - 72 | 31,094,000 | 3.43 | 6.3 | - | - | 9,703,235 | 2,821,091 | 1 | 10 3/4 |
| 1872 - 73 | 23,376,000 | 2.41 | .7 | 13,939,095 | + 939,095 | 10,248,605 | 2,998,444 | 1 | 10 3/8 |
| 1873 - 74 | 21,160,000 | 1.29 | 2.3 | 13,285,678 | - 214,322 | 9,310,926 | 2,013,638 | 1 | 9 1/8 |
| 1874 - 75 | 20,137,000 | 1.73 | 4.3 | 10,841,615 | + 841,615 | 9,490,391 | 2,796,370 | 1 | 9 3/4 |
| 1875 - 76 | 19,204,000 | 1.40 | 1.4 | 12,389,613 | - 1,910,387 | 9,155,050 | 919,899 | 1 | 9 |
| 1876 - 77 | 23,573,000 | .18 | 6.1 | 12,695,800 | - 964,200 | 13,851,296 | 2,713,967 | 1 | 6 1/2 |
| 1877 - 78 | 23,758,000 | .41 | 12.7 | 10,134,455 | - 2,115,545 | 14,048,350 | 1,076,657 | 1 | 8 3/8 |
| 1878 - 79 | 23,167,000 | .74 | 3.3 | 13,948,565 | - 3,051,435 | 13,851,296 | 1,117,925 | 1 | 6 5/8 |
| 1879 - 80 | 26,046,000 | 1.45 | 6.5 | 15,261,810 | + 261,810 | 14,547,664 | 2,270,107 | 1 | 7 |
| 1880 - 81 | 21,464,000 | 3.03 | 3.2 | 15,239,677 | - 1,660,323 | 14,418,986 | 4,127,749 | 1 | 7 1/2 |
| 1881 - 82 | 32,855,000 | 4.02 | 4.5 | 18,412,429 | + 1,212,429 | 14,399,083 | 2,620,909 | 1 | 7 3/8 |
| 1882 - 83 | 31,389,000 | 4.01 | 6.1 | 15,120,521 | - 221,479 | 14,101,262 | 3,429,874 | 1 | 7 |
| 1883 - 84 | 23,611,600 | 4.44 | 5.2 | 17,599,805 | + 1,299,805 | 15,030,195 | 4,113,221 | 1 | 7 1/4 |
| 1884 - 85 | 20,034,100 | 3.76 | 5.8 | 13,758,909 | - 2,741,091 | 14,100,982 | 2,249,378 | 1 | 6 3/4 |
| 1885 - 86 | 21,344,200 | 2.10 | 8.8 | 10,292,692 | - 3,481,008 | 14,014,733 | 4,726,585 | 1 | 5 7/8 |
| 1886 - 87 | 19,844,800 | 1.58 | 5.2 | 12,136,279 | - 1,195,121 | 14,409,949 | 5,280,829 | 1 | 4 1/8 |
| 1887 - 88 | 18,724,400 | 2.10 | 6.5 | 15,358,577 | - 891,423 | 15,389,065 | 5,900,697 | 1 | 4 3/8 |
| 1888 - 89 | 20,271,900 | 1.92 | 6.3 | 14,262,859 | + 262,859 | 14,983,221 | 3,259,933 | 1 | 4 |
| 1889 - 90 | 24,557,800 | 3.18 | 7.6 | 15,474,496 | + 784,596 | 14,848,923 | 5,402,873 | 1 | 4 |
| 1890 - 91 | 20,733,800 | 4.25 | 10.7 | 15,969,034 | + 980,034 | 15,568,875 | 3,885,050 | 1 | 4 15/16 |
| 1891 - 92 | 27,632,400 | 1.68 | 6.3 | 16,093,854 | + 93,854 | 15,874,699 | 4,122,,626 | 1 | 3 1/16 |
| 1892 - 93 | 29,287,300 | 1.75 | 8.0 | 16,532,215 | - 467,785 | 16,334,541 | 12,268,388 | 1 | 2 5/16 |

## పట్టిక - LII

**1893 తర్వాత కౌన్సిల్ రాబడులకూ, బంగారం దిగుమతికీ మధ్య వర్తకబాకాయిలు**

| సంవత్సరాలు | వర్తక బకాయిలు ప్రయివేటు వర్తకుల | సంపద నికర దిగుమతి | | రాబట్టుకున్న కౌన్సిల్ బిల్లుల మొత్తం | బడ్జెటు అంచనా బిల్లులకు రాబట్టుకున్నబిల్లులకుమధ్య తేడా అధికం(+) లోటు (-) | హోంఛార్జీలు | హోంట్రెజరీలో నగదు ఎలువ | కౌన్సిల్ బిల్లుల కనీవ ధర |
|---|---|---|---|---|---|---|---|---|
| | | బంగారం ఖాతా | వెండి | | | | | |
| (1) | (2) | (3) | (4) | (5) | (6) | (7) | (8) | (9) |
| | £ | £ 000,000 | £ 000,000 | £ | £ | £ | £ | s. d. |
| 1893 - 94 | 21,660,500 | - .39 | 8.3 | 9,530,235 | - 9,169,765 | 15,826,815 | 1,300,564 | 1 1.500 |
| 1894 - 95 | 25,765,000 | - 2.7 | 3.4 | 16,905,102 | - 94,898 | 15,707,367 | 1,503,124 | 1 0.000 |
| 1895 - 96 | 29,963,800 | 1.5 | 3.7 | 17,664,492 | + 664,492 | 15,603,370 | 3,393,798 | 1 1.000 |
| 1896 - 97 | 21,333,100 | 1.4 | 3.5 | 15,526,547 | - 973,453 | 15,795,836 | 2,832,354 | 1 1.781 |
| 1897 - 98 | 18,847,000 | 3.2 | 5.4 | 9,506,077 | - 3, 493,923 | 16,198,263 | 2,534,244 | 1 2.250 |
| 1898 - 99 | 29,560,700 | 4.3 | 2.6 | 18,692,377 | + 2,692,377 | 16,303,197 | 3,145,768 | 1 3.094 |
| 1899 -1900 | 25,509,600 | 6.3 | 2.4 | 19,067,022 | +2, 067,022 | 16,392,846 | 3,330,943 | 1 3.875 |
| 1900 - 01 | 20,727,400 | .5 | 6.3 | 13,300,277 | - 3,139,723 | 17,200,957 | 4,091,926 | 1 3.875 |
| 1901 - 02 | 28,630,600 | 1.3 | 4.8 | 18,539,071 | + 2,039,071 | 17,368,655 | 6,693,137 | 1 3.875 |
| 1902 - 03 | 33,352,600 | 5.8 | 4.6 | 18,499,946 | +1, 999,946 | 18,361,821 | 5,767,787 | 1 3.875 |
| 1903 - 04 | 45,424,100 | 6.6 | 9.1 | 23,859,303 | + 6,859,303 | 18,146,474 | 7,294,782 | 1 3.875 |
| 1904 - 05 | 40,548,200 | 6.5 | 8.9 | 24,425,558 | + 7,925,558 | 19,463,757 | 10,262,581 | 1 3.969 |
| 1905 - 06 | 39,086,700 | .3 | 10.5 | 32,166,973 | + 14,333,973 | 18,617,465 | 8,436,519 | 1 3.938 |
| 1906 - 07 | 45,506,600 | 9.9 | 16.0 | 33,157,196 | + 15,357,196 | 19,208,408 | 5,606,812 | 1 3.969 |
| 1907 - 08 | 31,640,000 | 11.6 | 13.0 | 16,232,062 | - 1,867,938 | 18,487,267 | 5,738,489 | 1 3.906 |
| 1908 - 09 | 21,173,300 | 2.9 | 8.0 | 13,915,426 | - 4,584,574 | 18,925,159 | 8,453,715 | 1 3.906 |
| 1909 - 10 | 47,213,000 | 14.5 | 6.3 | 27,096,586 | + 10,896,586 | 19,122,916 | 15,809,618 | 1 3.906 |
| 1910 - 11 | 53,685,300 | 16.0 | 5.8 | 26,783,303 | + 11, 283,303 | 19,581,563 | 18,174,349 | 1 3.906 |
| 1911 - 12 | 59,512,900 | 25.1 | 3.6 | 27,058,550 | + 9,900,250 | 19,957,657 | 19,463,723 | 1 3.937 |
| 1912 - 13 | 57,020,900 | 22.6 | 11.5 | 25,759,706 | + 10,259,706 | 20,279,572 | 9,789,634 | 1 3.969 |
| 1913 - 14 | 43,753,900 | 15.6 | 8.7 | 31,200,827 | + 10,000,827 | 20,311,673 | 3,157,732 | 1 3.937 |
| 1914 - 15 | 29,108,500 | 5.1 | 5.9 | 7,748,111 | - 12,251,889 | 20,208,598 | 7,913,236 | 1 3.937 |
| 1915 - 16 | 44,026,600 | - .7 | 3.2 | 20,354,517 | + 13,354,517 | 20,109,094 | 12,803,348 | 1 3.937 |
| 1916 - 17 | 60,843,200 | 8.82 | 12.5 | 32,998,095 | + 29,093,095 | 21,145,627 | 11,391,993 | 1 4.031 |
| 1917 - 18 | 61,420,000 | 16.8 | 12.7 | 34,880,682 | + 34,880,682 | 26,065,057 | 16,625,416 | 1 4.156 |
| 1918 - 19 | 56,540,000 | - 3.7 | 45.3 | 20,946,314 | + 20,946,314 | 23,629,495 | 14,715,827 | 1 4.906 |

ఇలాంటి రాబట్టుకోవడాల వల్ల, భారతదేశపు వర్తక బకాయిలను సర్దుబాటు చేయడంలోనూ, హోం ట్రెజరీలో నిలువలు భారీగా పెంపొందించడంలోనూ, భారత నిధులను లండన్‌లో నిలుపుదల చేయడంలోనూ కౌన్సిళ్ళు బృహత్తరమైన పాత్ర వహించవలసిన పరిస్థితి వచ్చింది.

పైన వివరించిన పట్టికలను పోల్చుకుని పరిశీలించేప్పుడు, గమనించవలసిన రెండవ అంశం తన అమ్మకాలను సెక్రటరీ ఆఫ్ స్టేట్ ఏ ధరలకు జరుపుతున్నారనేది. మింట్లను మూతవేయక ముందు కౌన్సిల్ బిల్లుల విక్రయం ధర, సెక్రటరీ ఆఫ్ స్టేట్ నియంత్రణకు అతీతంగా ఉండేది. వారం వారం జరిగే విక్రయాలలో ఆయన, అత్యధిక మొత్తాన్ని ఇవ్వజూపిన టెండరుదారునికి కౌన్సిల్ బిల్లులను విక్రయిస్తూ ఉండేవారు. మింట్లను మూతవేయడంవల్ల రూపాయలను తయారుచేసే గుత్తాధిపత్యం సెక్రెటరీ ఆఫ్ స్టేట్‌కు లభించిన తర్వాతకూడా ఆయన రూపాయిని విక్రయించడానికి పురాతనమైన వేలం పద్ధతినే కొనసాగించి గరిష్ట మొత్తాన్ని ఇవ్వజూపిన పాటదారునికే అప్పగించడం ఎందుకు కొనసాగించాడని అభ్యంతరాలు వచ్చాయి. తన గుత్తాధిపత్య హోదాను సెక్రటరీ ఆఫ్ స్టేట్ వినియోగించుకుని ఉన్నట్లయితే, భారతదేశానికి బంగారపు దిగుమతి పాయింటు సావరీన్ ఒక్కింటికి 15 రూపాయలు - నిష్పత్తి ఉండగా, ఒక షిల్లింగు 4 1/8 పెన్నీలు, లేదా ఒక షిల్లింగు 4 3/32 పెన్నీల కన్నా రేటును తగ్గించి అమ్మవలసిన అవసరం ఏమి వచ్చిందని విమర్శలు వచ్చాయి. తన హోదాను, సెక్రటరీ ఆఫ్ స్టేట్ ఆచరణలో విరమించుకున్నారు. బంగారపు దిగుమతి ధరకన్నా తక్కువ ధరకుకూడా ఆయన టెండర్లను ఆమోదించారు. తన బిల్లులకు ఆయన ఆమోదించిన కనీస రేట్లను పరిశీలించినట్లయితే ఈ విషయం తేటతెల్లం అవుతుంది.

కేవలం హోం ట్రెజరీకి కావలసిన మొత్తాల కొరకే కౌన్సిల్ బిల్లులను విక్రయించడం జరిగినట్లయితే, బంగారపు దిగుమతి - ధర కన్నా తక్కువ ధరకు వాటిని విక్రయించి ఉండకపోయినట్లయితే, బంగారం భారతదేశంలోనికి దిగుమతి అయి వుండేదని, ఫలితంగా భారత కరెన్సీలో బంగారం కూడా ఒక భాగమై ఉండేదనీ భావించవచ్చు. అయితే జరిగింది జరిగినట్లు చూసినప్పుడు సెక్రెటరీ ఆఫ్ స్టేట్ ఆచరించిన ఆచరణల సామూహిక ప్రభావం, భారతదేశానికి రావలసిన బంగారాన్ని ఇంగ్లాండులో నిలిపివేసుకోవడంగా పరిణమించింది. లండన్‌లో నిలిచిపోయిన భారతీయుల బంగారాన్ని సక్రమంగా వినియోగించారా, అక్రమంగా వినియోగించారా అనేది మనకిప్పుడు అప్రస్తుతం. లండన్‌లోని భారతీయ నిధుల నిర్వహణలో ఇండియా ఆఫీసు సాగించిన కుంభకోణాలను సమర్థించేవారు, వారి సేవలను శాస్త్రీయ పునాదులమీద పునర్‌వ్యవస్థీకరించడానికి తమ సేవలను సమర్పించడానికి ముందుకు వచ్చినవారు, బేగ్ హాట్ విమర్శించిన మాటలను గుర్తుంచుకోవాలి. ఒక వైపు డౌనింగ్ స్ట్రీట్ కార్యకలాపాలను, మరొక వైపు నుంచి, తీవ్ర విమర్శకు గురికాకుండా కొనసాగించడం

అసాధ్యం - అలా అంటున్నవారు, తమ కర్తవ్యాలను నిర్వహించడానికి అపూర్వమైన చాతుర్యాన్ని ప్రదర్శించవలసి ఉంటుంది. అయితే ఉభయపక్షాలూ ఒక్క అంశాన్ని మాత్రం అంగీకరించినట్లు కానవస్తున్నది. సెక్రటరీ ఆఫ్ స్టేట్ కార్యకలాపాలు భారతదేశంలోనికి బంగారం దిగుమతులను పూర్తిగా నిరోధించకపోయినప్పటికీ భారీ మొత్తంలో నిరోధించాయని. ఫౌలర్ కమిటీ వారి లక్ష్యం విఫలమైందని వాదించేవారి వాదన, సెక్రెటరీ ఆఫ్ స్టేట్ కార్యకలాపాలను కుంచింప చేసినట్లయితే భారతదేశంలోనికి బంగారం దిగుమతులు నిరాటంకంగా జరిగి ఉండేవన్నంత వరకూ నిస్సందేహంగా యదార్థం. అయితే దిగుమతి అయినటువంటి బంగారం తప్పనిసరిగా భారత కరెన్సీ విధానంలో భాగమై ఉండేదని భావించడానికి హేతువేమిటి? సెక్రటరీ ఆఫ్ స్టేట్ ఆర్థిక కార్యకలాపాలను అదుపు చేసినంత మాత్రాన, భారతదేశపు కరెన్సీలో బంగారం దానికదే స్థానం సంపాదించుకునేదని భావించడం చాలా ఉదారమైన భావన. దిగుమతి అయిన బంగారం చెలామణిలో ఉండేదా లేదా అన్న విషయం పూర్తిగా విభిన్నమైన పరిస్థితుల పైన ఆధారపడి ఉంటుంది.

ఫౌలర్ కమిటీ లక్ష్యాన్ని విఫలం చేసినందుకు ఇచ్చిన మరొక వివరణ ఏమంటే బంగారాన్ని స్వేచ్ఛగా నాణేలుగా మార్చుకోవడానికి తగిన మింటు సౌకర్యాలు భారతదేశంలో లేవని. బంగారాన్ని స్వేచ్ఛగా నాణేలుగా మార్చుకోవడానికి భారతదేశంలో తగినన్ని మింట్లను ప్రారంభించాలన్నది ఫౌలర్ కమిటీ చేసిన ప్రధాన సిఫార్సులలో ఒకటి. ఈ సిఫార్సును ప్రభుత్వం అమలుపరచకపోవడం ఫౌలర్ కమిటీ ఆశయాన్ని విఫలం చెయ్యడమే. ఈ ప్రతిపాదనను విరమించడానికి, బ్రెజరీవారి బలవంతపు ఒత్తిడి క్రింద కేంద్ర ప్రభుత్వం 1900ల సంవత్సరంలో ఆమోదముద్ర వేయడాన్ని, బంగారపు కరెన్సీ కావాలని వాదించేవారు వ్యతిరేకించారు. సుప్రీం లెజిస్లేటివ్ కౌన్సిల్‌లో, 1911లో సర్ వి. థాకర్సే, ఒక తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ, బ్రెజరీవారు అంగీకరించినట్లయితే బంగారపు సావరిన్‌లను తయారు చెయ్యడానికి ఒక మింటును ప్రారంభించాలని, ఒకవేళ బ్రెజరీవారు అంగీకరించకపోయినా, ఏదో ఒక విధమైన బంగారు నాణేన్ని తయారుచేయడానికి ఒక మింటును ప్రారంభించాలని సూచించారు. లెజిస్లేటివ్ కౌన్సిల్ ఈ తీర్మానాన్ని ఏకగ్రీవంగా అంగీకరించినప్పటికీ, సెక్రటరీ ఆఫ్ స్టేట్ మాత్రం మరోసారి ఈ తీర్మానాన్ని బ్రెజరీ ఆమోదానికి పంపారు. ఈసారి బ్రెజరీ సెక్రటరీ ఆఫ్ స్టేట్‌కు సమర్పించిన పత్రంలో రెండు ప్రత్యామ్నాయాలు సూచించారు.* (1) అచ్చంగా బంగారు సావరిన్‌లను మాత్రమే తయారుచేయడానికి రాయల్ మింట్ వారి ఒక శాఖను వారి నియంత్రణ క్రింద బొంబాయిలో నెలకొల్పాలి; లేదా (2) బొంబాయిలోని మింట్‌పై నియంత్రణను సంపూర్ణంగా తమకు స్వాధీనం చెయ్యాలి. ఈ రెండు ప్రత్యామ్నాయాలలో ఏ ఒక్కటికూడా భారత ప్రభుత్వానికి ఆమోదయోగ్యం కాలేదు; భారతీయ భావనలను సంతృప్తిపరచడానికి ఒక రాయితీగా, సెక్రెటరీ ఆఫ్ స్టేట్, భారత మింటులో

* కామన్స్ పేపర్ చూడగలరు. 1913లో 495వది. పుట 57

+ అదే. పు. 64

పదిరూపాయల విలువ చేసే బంగారు నాణేన్ని ముద్రించడానికి అనుమతించారు. ట్రెజరీవారు చేసిన సూచనల కన్నా, ఈ పరిష్కార మార్గమే భారత ప్రభుత్వానికి ఆమోదయోగ్యమైంది. అయితే ఈ మొత్తం సమస్యను, అప్పుడు సమాపేశాలు జరుపుతుండిన చాంబర్లేన్ కమిషన్ వారికి సమగ్ర పరిశీలనార్థం నివేదించారు. విడిగా బంగారం మింటును నెలకొల్పే ప్రతిపాదనను చాంబర్లేన్ కమిషన్ అంగీకరించలేదు.# కాని, జారీచేసే నాణెం సావరినే అయినట్లయితే, దాన్ని ఏర్పాటుచేసి నిర్వహించే ఖర్చులను భరించేందుకు భారత ప్రభుత్వం సిద్ధమైనట్లయితే భారతీయుల భావనలను తృప్తిపరచేందుకు మింటును ఏర్పాటు చెయ్యడానికి అభ్యంతరం లేదని అభిప్రాయపడింది.$ కమిషన్‌వారి ఈ సిఫార్సులవల్ల, ప్రతిపాదన 1900ల సంవత్సరంలో ఎక్కడ ఉండేదో అక్కడే ఉండిపోయింది తప్ప ముందుకు సాగలేదు. చివరికి యుద్ధం ఒత్తిడి వల్ల, రాయల్ మింటు శాఖగా బొంబాయి మింటును బంగారు నాణేల ముద్రణకై తెరిచారు. 1919లో దాన్ని తిరిగి మూసివేసారు. 1919 నాటి కరెన్సీ కమిటీ దాన్ని తెరవాలని సిఫార్సు చేసింది●. ఈ పథకం పట్ల వ్యక్తమైన ఉత్సాహం ఎంత అధికంగా ఉండేదంటే, సుప్రీంకౌన్సిల్‌లోని ఒక గౌరవ సభ్యుడు ఈ సిఫార్సును భారత ప్రభుత్వం చేత ఆమోదింప చేయడానికి, ప్రభుత్వం ఇందుకయ్యే ఖర్చును భరించడానికి వీలుగా "మింట్" శీర్షిక క్రింద బడ్జెటు కేటాయింపులను పెంచడానికి సంసిద్ధతను ప్రకటించాడు అయితే ప్రభుత్వం ఈ సంసిద్ధతను కృతజ్ఞతాపూర్వకంగా తిరస్కరించింది. ఈ విధంగా, బంగారం చట్టబద్ధమైన కరెన్సీ నాణెము కాకపోయినప్పటికీ, బంగారు నాణేలను ముద్రించే ఏర్పాటు కావడం భారతదేశంలో కొనసాగిన అద్భుతంగా మిగిలింది. 1835-93 మధ్య పరిస్థితి ఇలాగే ఉండేది. 1893 నుంచే బంగారు నాణేలు తయారుచేసే మింటు లేకపోయినా బంగారం చట్టబద్ధమైన కరెన్సీ నాణెంగా చలామణి అయింది. ఫౌలర్ కమిటీ సిఫార్సుల లక్ష్యాన్ని సాధించడంలో బహిరంగ మింటు ఏ మేరకు ఉపకరించగలదో ఊహించడం అసంభవం; కాని చాంబర్లేన్ కమిషన్ ముందు సాక్ష్యం ఇచ్చినట్టు ఒక సాక్షి (శ్రీ వెబ్) సాక్ష్యంలోనుండి ఉదహరించిన ఈ దిగువ కొన్ని వాక్యాలను పరిశీలించినట్లయితే, - ఈయన బహిరంగ బంగారపు మింటు ఏర్పాటును గట్టిగా సమర్థించిన వ్యక్తి - బంగారపు మింటుపైన పెట్టుకున్న ఆశలేమిటో స్పష్టమవుతుంది.

"బంగారపు మింటు వల్ల ఒనగూరే ప్రధానమైన ప్రయోజనం ఏమిటంటే, బంగారపు నాణేల గిరాకీ, వాటి లావాదేవీలు అత్యధిక సంఖ్యలో పెరగడం(?) అనేక వైఖరులలో ఇదొక వైఖరి.

---

# నివేదిక - విభాగాలు - 69-71

$ భారతదేశంలో బంగారం మింటును ఏర్పాటు చెయ్యకపోయినట్లయితే, నాణ్యమైన బంగారాన్ని తగిన షరతులపై భారత ప్రభుత్వం స్వీకరించేందుకు. 1906లో రద్దు పరిచిన ప్రకటనను పునరుద్ధరించాలని కమిషన్ సిఫారసు చేసింది.

● నివేదిక - భాగం 67

"మరేదైనా ప్రయోజనం ఉన్నదా? ద్రవ్య వ్యవస్థ యంత్రాంగంలో అత్యంత ప్రముఖమైన లక్షణం దేశానికి లభించడం అనే ప్రయోజనం ఉంటుంది. కరెన్సీ యంత్రాంగంలో, ప్రజలకోరికపై డబ్బును ముద్రించి ఇవ్వగల మింటు ఉండటం అత్యంత ప్రముఖ లక్షణమని నేను భావిస్తున్నాను.

"అది ఎందుకు ప్రముఖమైనదో అచ్చంగా మీరు చెప్పే కారణానికే నేను వస్తాను. సరైన కరెన్సీ విధానంలో బంగారపు కరెన్సీ ఉండితీరాలని మీరు అభిప్రాయపడుతున్నట్లు నేను భావించవచ్చునా? - ఔను.

"బంగారపు కరెన్సీకి ప్రధానమైనది, బంగారపు మింటు. ఔను. ఎక్కడికక్కడే, భారతదేశపు గడ్డమీదనే అలాంటి మింటు ఉండితీరాలి. ఒకవిధంగా ఇందువల్ల, విదేశీ మారకాలు సెక్రెటరీ ఆఫ్ స్టేట్ అదుపు నుంచి దీన్ని తప్పించడమవుతుంది. అలాంటి పరిస్థితులలో, ప్రజలు ఆమోదించనటువంటి ఏదైనా చర్యకు సెక్రెటరీ ఆఫ్ స్టేట్ పూనుకున్నట్లయితే, ప్రజలు తమ వద్ద గల బంగారాన్ని తీసుకునివచ్చి, చట్టబద్ధమైన కరెన్సీ నాణేలుగా మార్చుకొనడానికి పూనుకోవచ్చు. ఇదొక రక్షణ; మరీ స్పష్టంగా చెప్పాలంటే అదనంగా ఏర్పాటుచేసిన రక్షణ. దీని మూలంగా భారత ప్రజలు తమ వద్ద ఉన్నటువంటి లోహాన్ని (బంగారం) సమర్పించి, అందుకు తగిన డబ్బును పొందవచ్చు.*

బంగారపు మింటు నెలకొల్పడంతో, బంగారపు కరెన్సీ వచ్చి తీరగలదన్న హామీ ఉంటుందని భావించడం, బంగారం దిగుమతిని స్వేచ్ఛగా అనుమతించినప్పుడు బంగారపు కరెన్సీ రూపొందగలదని భావించడంవలెనే అత్యంత ఉదారమైన భావన. మింట్లు ప్రారంభించినప్పటికీ బంగారపు నాణేలుగానీ, బంగారపు కరెన్సీగానీ లేకుండాపోయిన సందర్భాలు అనేకం వున్నాయి. లండన్‌లోని రాయల్ మింట్ చరిత్రనుండే ఇందుకు సంబంధించిన ఉదాహరణలను అనేకం పేర్కొనవచ్చు. ఈ విషయంలో 1797-1821 మధ్య బ్యాంకులను మూసివేసిన కాలంలోనూ, 1914-18 మధ్య యుద్ధానంతర పరిస్థితులలోనూ బంగారపు నాణేల ఉధృతిని పరిశీలిస్తే ఈ విషయాలు తేటతెల్లమవుతాయి. ఈ రెండు కాలాల్లోనూ మింట్లు మూతపడకుండా పనిచేస్తూనే ఉన్నాయి. అయితే బంగారు నాణేలు ఎంత మొత్తంలో చెలామణి అయినాయి? మొత్తం మూసివేత కాలంలో బంగారపు నాణేల సంఖ్య - ఏమంత చెప్పుకోదగినంత లేదు. 1807-1812 మధ్య, 1814-16 మధ్య గానీ రాయల్ మింట్‌లో బంగారాన్ని నాణేలుగా మార్చడం బొత్తిగా జరుగలేదు.* మళ్ళీ యుద్ధం చివరి రోజుల్లో బంగారం నాణేలుగా మారడం చాలావరకు తగ్గింది. చివరికి 1915 నుంచీ, 1917 వరకూ బంగారాన్ని నాణేలుగా మార్చడం పూర్తిగా నిలిచిపోయింది.+

* జి.ఆర్. పోర్టర్, ప్రోగ్రెస్ ఆఫ్ ది నేషన్ (సంపా: హార్స్ట్) పు. 568 చూ.

+రాయల్ మింట్ డిప్యూటీ మాస్టర్ నివేదిక - చూ. 1921

దీనివల్ల, ఏమి తేలుతుంది? మింట్ ఉపయోగకరమైనదే కాని, బంగారాన్ని ఆకర్షించే మాయ ఏదీ దానికి ఉండదని నిస్సంశయంగా రుజువవుతున్నది. బంగారాన్ని స్వేచ్ఛగా నాణేలుగా మార్చుకునేందుకు, మింటు అనేది ఉన్నా లేకపోయినా, బంగారం లావాదేవీలను నియంత్రించే ప్రోత్సాహకం, దానికి భిన్నమైనటువంటిది మరేదో ఉంటుంది.

రాజకీయార్థిక శాస్త్రం ప్రకారం, కరెన్సీగా రెండురకాల సాధనాలను వాడినప్పుడు, నీచమైన సాధనం ఉత్తమ సాధనాన్ని వెనక్కి నెట్టివేయగలదన్న సూత్రం సర్వవిదితం. ఈ సూత్రాన్ని భారతదేశంలోని పరిస్థితికి అన్వయించినప్పుడు, రూపాయిలను అపరిమితంగా జారీచేసినంత కాలం, బంగారం కరెన్సీగా చెలామణిలో ఉండబోదన్నది స్పష్టం. బంగారపు కరెన్సీని ప్రారంభించాలని వాదించినవారు ఈ ముఖ్యమైన సూత్రాన్ని బొత్తిగా పట్టించుకోలేదు. అందువల్లనే వారు అపరిమితంగా రూపాయలను జారీచేస్తుంటే అభ్యంతర పెట్టలేదు. ఇండియా ఆఫీసు తప్పుడు కార్యకలాపాలను అతితీవ్రంగా విమర్శించే శ్రీ వెబ్, సెక్రటరీ ఆఫ్ స్టేట్ తన రాబట్టుకోవడాలను కుంచించుకున్నట్లయితే బంగారం స్వేచ్ఛగా ప్రవహిస్తుందనీ, భారతదేశపు కరెన్సీలో భాగమై విరివిగా చెలామణి అవుతుందని గట్టిగా వాదిస్తూ చాంబర్లేన్ కమిషన్‌కు ఈ దిగువ సిఫారసు చేశారు:

"కౌన్సిల్ డ్రాఫ్టుల విక్రయం, హోంఛార్జీలను భరించడానికి కావలసినంత మేరకే జరుగునట్లు ఖచ్చితమైన పరిమితులను విధించాలి. ఏ పరిస్థితులలోనూ కేటాయింపులను ఒక షిల్లింగు 4 1/8 పెన్నీల నుంచి ఒక షిల్లింగు 4 3/32 పెన్నీల పరిమితి కన్నా, అంటే, భారతదేశంలోనికి బంగారం దిగుమతికై ప్రస్తుతం ఉన్న కనీస మూల్యం కన్నా తక్కువ మూల్యానికి జరుపరాదు. హోంఛార్జీలకు లండన్‌లో అవసరమయ్యే మొత్తాలు సమకూరిన తర్వాత, ప్రజలకు ముందుగా తెలియజేసి, అదనపు టోకెన్ నాణేలను తయారుచేయడానికి అవసరమైన లోహాన్ని ఖరీదుచేసే స్పష్టమైన అవసరానికి తప్ప, కౌన్సిల్ డ్రాఫ్టుల విక్రయాన్ని కొనసాగించరాదు. కౌన్సిల్ డ్రాఫ్టులను ఆవిధమైన ప్రత్యేక విక్రయాలకు పెట్టినప్పుడు కూడా బంగారం దిగుమతికై ప్రస్తుతం ఉన్న కనీస మూల్యానికన్నా తక్కువ మొత్తానికి కేటాయించరాదు."

అంతేగాక, భారతదేశంలో బంగారాన్ని నాణేలుగా మార్చేందుకు వీలుగా ఒక మింటును ప్రారంభించాలని ప్రభుత్వాన్ని కోరుతూ, లెజిస్లేటివ్ కౌన్సిల్‌లో తీర్మానాన్ని ప్రతిపాదించిన సర్. వి. థాకర్సే, 1912 మార్చి 22వ తేదీన ఆ తీర్మానంపై ప్రసంగిస్తూ ఇలా అభిప్రాయపడ్డారు:-

"ఒక్క అంశం విషయంలో నా అభిప్రాయాన్ని స్పష్టం చెయ్యదలచుకున్నాను. రూపాయి నాణేలను తయారుచేసే హక్కును ప్రభుత్వం విరమించుకోవాలనిగానీ, ప్రజలు కోరినప్పుడు వారికి రూపాయి నాణేలివ్వడానికి ప్రభుత్వం నిరాకరించాలనిగానీ నేను సూచించడంలేదు. మన కరెన్సీ విధానానికి అంతిమ హామీగా పనిచేసే స్వర్ణ ప్రమాణ

రిజర్వు నిధులను స్పర్శించడం నా ఉద్దేశం కాదు. నా సూచనలు, ప్రస్తుతం ఉన్న ఏర్పాట్లను గురించి ఎందులోనూ జోక్యం చేసుకునేవి కావు. నా సూచన ప్రస్తుత ఏర్పాట్లకు అనుబంధమైన ఏర్పాటు మాత్రమే..... భారత ప్రభుత్వం తనకున్న గరిష్ఠ సామర్థ్యం మేర బంగారాన్ని సమకూర్చుకోనీయండి. అయితే అదనంగా మిగిలే బంగారాన్ని నాణేలుగా మార్చి, ప్రజలు ఇష్టపడి నట్లయితే చెలామణీ కానివ్వండనే నేను సూచిస్తున్నాను. విస్తరిస్తున్న మన వర్తక వాణిజ్యాల దృష్ట్యా, మనకు అనుకూలమైన పరిస్థితులు ఉన్న ఈ పరిస్థితిని, సాధారణ సమయంలో బంగారం దిగుమతికి అనుకూలంగా పరిణమింపజేద్దాం. భారతదేశంలో మింటింగు సదుపాయాలను కల్పించినట్లయితే, అవి చెలామణిలోనికి వెళ్తాయి."*

ఈ మార్గాలు బంగారపు కరెన్సీని ప్రోత్సహించే మార్గాలు కావనేది స్పష్టం. నిజానికి ఇవి అందుకు భిన్నంగా సాగుతాయి. రూపాయి నాణేల ముద్రణ కొనసాగినంతవరకూ, బంగారం కరెన్సీగా చెలామణికి రాబోదు. ఒకవైపున సెక్రెటరీ ఆఫ్ స్టేట్ ద్వారా రాబట్టుకోవడాలు భారీగా కొనసాగుతున్నాయనీ, ఫలితంగా భారతదేశానికి చెందిన నిధులు లండన్‌కు బదిలీ కావడం, వాటిని సెక్రెటరీ ఆఫ్ స్టేట్ దుర్వినియోగపరచడం జరుగుతున్నదని విమర్శిస్తూనే; మరొకవైపు రూపాయల రూపంలో అదనపు టోకెన్ నాణాలను తయారుచేయడానికి ఆయన్ను అనుమతించడానికి అంగీకరించడం, నిజానికి, కరెన్సీ విధానానికి సంబంధించిన మౌలిక సూత్రాలపట్ల సంపూర్ణమైన అజ్ఞానాన్ని ప్రదర్శించడంతో బాటు, మొత్తం ఇబ్బందికి కారణమైన మూలతత్వాన్ని గ్రహించకపోవడమే. సెక్రెటరీ ఆఫ్ స్టేట్‌ను, ఇలా నడుచుకోవాలని ఆదేశించే అధికారం భారతప్రభుత్వానికి లేని మాట నిజమే.+ వార్షిక బడ్జెటు నిబంధనలను కూడా ఆయన తరచుగా అతిక్రమిస్తూ ఉంటారు. అయితే ప్రశ్న అలా ఉండిపోతూనే ఉంటుంది. 1893 తర్వాత, ఆయన, అంతకుముందు ఎప్పుడూ లేనంత అధికమొత్తాలను ఎలా రాబట్టుకోగలిగారు? లండన్‌లోని నిధులను సెక్రెటరీ ఆఫ్ స్టేట్ ఏ విధంగా ఖర్చుచేసుకున్నప్పటికీ, భారతదేశంలో ఆయన రాబట్టుకునే సొమ్మును చెల్లించవలసి ఉంటుందన్న విషయాన్ని మనం గుర్తుంచుకోవాలి. 1893కు పూర్వం ఆయన తక్కువ మొత్తాలు రాబట్టుకోవడానికి కారణం ఆయనకున్న చెల్లింపు సాధనాలు తక్కువ కావడమే. అయితే ఆయన చెల్లింపు సాధనాలు ఎందుకని అధికమైనాయి? రూపాయి నాణేలను విరివిగా తయారుచేసి చెలామణి చేసే అధికారం ఆయనకు ఉన్నందువల్లనే, నిజానికి రూపాయి నాణేలు పరిమిత ముద్రణ, వాటి పట్ల గిరాకీ తక్కువగా ఉన్నంతకాలం

---

* ఎస్.ఎల్.సి.పి. సంపుటి ఓం, పుటలు 637-38,

+ సెక్రెటరీ ఆఫ్ స్టేట్ యొక్క చట్టబద్ధమైన అధికారాన్ని గురించీ, భారత ప్రభుత్వం ఆమోదించే ఏదైనా చట్టం నిబంధనల ద్వారా ఆయనను నియంత్రించడం గురించీ, ఇండియన్ పేపర్ కరెన్సీ (సవరణ) బిల్లుపై సాగిన చర్చలో సర్ జేమ్స్ వెస్ట్‌లాండ్ విపులంగా వివరించారు. సదరు బిల్లు, ఆ తర్వాత 1898లో II వ చట్టంగా చట్టమైంది. ఆ చట్టపు విశిష్టమైన పద ప్రయోగాలను కూడా పోల్చి పరిశీలించాలి.

ఆయన రాబట్టుకోవడాలు పరిమితంగానే ఉన్నాయి. ఏ సాధనం ద్వారా ఆయన భారతదేశపు ప్రయోజనాలను భంగపరుస్తున్నాడో ఆ సాధనం రూపాయి నాణేల ముద్రణాధికారం ఆయన కుండవలసిందే నంటూ, ఆయన భారతదేశ ప్రయోజనాలకు భంగం కలిగిస్తున్నాడని విమర్శించడం విజ్ఞతా రాహిత్యం. బంగారపు కరెన్సీ కావాలంటే, రూపాయి కరెన్సీ నీచమైన విలువ ప్రమాణం కనుక, బంగారపు కరెన్సీకావాలనుకుంటే, ఆవశ్యకమైన చర్య, సెక్రెటరీ ఆఫ్ స్టేట్ రాబట్టుకోవడాల మీద పరిమితి విధించడంగానీ, బంగారు నాణేలను తయారుచేసే మింటును ప్రారంభించడం గానీ కాక, రూపాయిల తయారీని నిలిపివేస్తూ ఒక చిన్న పాటి చట్టాన్ని చెయ్యడం. అప్పుడు బంగారం మాత్రమే చట్టబద్ధమైన నాణెమవుతుంది. రూపాయితో దానికి తగిన దామాషాను నిర్ణయించవచ్చును. అప్పుడు బంగారం భారత కరెన్సీలో భాగమవుతుంది.

రూపాయి నాణేల తయారీని నిలిపివేయడం దీనికి సరిపోయిన పరిష్కారం అన్న విషయం, ఈనాడు అందరూ విస్మరించిన, భారత కరెన్సీ చరిత్రలోని 1898-1902 మధ్య సాగిన ఘట్టం స్పష్టంగా రుజువు చేసింది. బంగారాన్ని చట్టబద్ధమైన కరెన్సీగా ప్రకటించిన ఒకటిన్నర సంవత్సరాల స్వల్పకాలంలో, బంగారునాణేలు తయారుచేసే మింటు ఏదీ లేకపోయినప్పటికీ, 1901 మార్చిలో చేసిన బడ్జెటు ప్రసంగంలో గౌ॥ సి. ఇ. డాకిన్స్ ఇలా అభిప్రాయపడగలిగారు:-

"తన కరెన్సీ విషయంలో భారతదేశం సంధికాలాన్ని గడిపి గట్టెక్కింది. సంవత్సరాల తరబడి ఏ లక్ష్యాలను చేరుకోవడానికి తపించిందో ఆ లక్ష్యాన్ని చేరుకున్నది. బంగారపు ప్రమాణాన్ని, బంగారపు కరెన్సీని నెలకొల్పుకోగలిగింది. మారకపు విలువకు సంబంధించి ఒకరకమైన స్థిరత్వాన్ని పొందడంద్వారా ప్రయివేటు వ్యక్తులకూ ప్రభుత్వ ఆర్థిక వ్యవహారాలకూ ఎంతో సహకరించింది."*

బంగారు చెలామణీ ఎంత విస్తరించిందంటే, శ్రీ డాకిన్స్ ఇంకా ఇలా అభిప్రాయ పడ్డారు.+ :-

"..... బంగారు నాణేల మధ్య మనం ... దాదాపుగా మునిగిపోయాం."

అప్పట్లో కరెన్సీ స్థాయి పొందిన ప్రతిష్ఠను అప్పటి వైస్‌రాయ్ లార్డ్ కర్జన్ ఈ దిగువ వాక్యాల్లో వ్యక్తంచేశారు.# :-

"శ్రీ డాకిన్స్ విజయవంతంగా నూతన శకానికి నాంది పలికారు. భారతదేశంలో ఇప్పుడు సావరిన్ చట్టబద్ధమైన కరెన్సీ నాణెమయినది. మారకపు విలువ స్థిరమైపోయింది.

* ఆర్థిక నివేదిక. 1900-1, పుట - 14

+ అదే. పుట. 19

# అదే. పుట. 167

అనేకమంది శాపనార్థాలనూ, హెచ్చరికలనూ లెక్కచెయ్యకుండా సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకున్నందు వల్ల, ఈ విజయం సాధ్యమైంది. భారతదేశంలోనికి బంగారం రానే రాదనీ, ఒకవేళ వచ్చినా అది మన చేతుల్లో ఉండక మాయమైపోతుందనీ, మన చేతుల్లో నుంచి అతి త్వరగా జారిపోతుందనీ, అవసరమైన మేర బంగారం సరఫరాను కొనసాగించుకోవడానికి మనం అప్పులపాలు కావలసివస్తుందని చేసిన హెచ్చరికలన్నీ వట్టి బెదిరింపులేనని ఇప్పుడు రుజువైంది. పురాణాల్లో చెప్పుకునే కథలోని ఒక రాజులాగా, తాను ముట్టిందల్లా బంగారం కావాలని భగవంతుని వద్ద వరం పొంది చివరికి తినబోయే అన్నం ముద్ద కూడా బంగారంగా మారిపోగా, దాన్ని తిని తిరిగి అరిగించుకోలేక బాధపడిన రాజులాగా మన పరిస్థితి ఈనాడు తయారైంది. బంగారమే బంగారం; కావలసినంత బంగారం. ఈనాడు మన వద్ద బంగారు నాణేలు ఎంత విరివిగా ఉన్నాయంటే రూపాయలకు బదులు సావరిన్‌లనూ, సావరిన్‌లకు బదులు రూపాయిలనూ మార్చుకునే స్థితిలో ఈనాడు మనం ఉన్నాం. అంటే సంపూర్ణమైన మార్పిడి అవకాశాలను మనం కలిగి ఉన్నామన్నమాట. సంవత్సరం క్రితం వరకూ మనం ఈ స్థితికి రాగలమన్న విశ్వాసాన్ని మన నిపుణులు మనకు కల్పించలేకపోయారు."

1900-1లో ఉన్నటువంటి ఈ పరిస్థితిని, 1910-11లో ఏర్పడిన పరిస్థితితో పోల్చిచూద్దాం. ఉదాహరణకు ఆ సంవత్సరంలోని కరెన్సీ పరిస్థితిని గురించి మాట్లాడుతూ, సర్ జేమ్స్ (ప్రస్తుతం లార్డ్) మెస్టన్ ఇలా అభిప్రాయపడ్డారు.*

> "మనం మన కరెన్సీ విధానంలో అనేక మార్పులు చేసుకున్నాం. కొన్ని పొరపాట్లను కూడా చేసివుంటాం. అయితే మన విస్తృత లక్ష్యం, స్థూలమైన మన చర్యలు లోపరహితంగా అతి స్పష్టంగా ఉన్నాయి. మన లక్ష్యసాధన దిశగా మనం సాగించిన పయనంలో సాదత్వాన్ని అత్యధికంగా విరమించుకున్న సందర్భాలేమీ లేవు. ఫౌలర్ కమిటీ కాలంనుంచీ ఈ రంగంలో పురోగమనం అవిఘ్నంగా వాస్తవికంగా సాగుతూనే ఉన్నది. ఆదర్శాన్ని అందుకోవడానికి మరొక భారీ ముందడుగు వేయవలసి ఉన్నది. భారతదేశాన్ని మనం ప్రపంచంలోని ఉత్తమ దేశాలతో సంబంధపరిచాం. బంగారం మారకపు ప్రమాణాన్ని మనం అందుకోగలిగాం. క్రమంగా దాన్ని మనం అభివృద్ధి పరచుకుంటూ వికసింపచేసుకుంటున్నాం. ఆ తర్వాత ముందడుగు, అంతిమదశ బంగారపు కరెన్సీ సమయంలోపలే అది సిద్ధించగలదని నేను విశ్వసిస్తున్నాను....."

ప్రాసంగికుడు, తన ప్రసంగంలో చేసిన అసందర్భపు వ్యాఖ్యలను ప్రక్కనపెడితే, 1900ల సంవత్సరంలో భారతదేశంలో బంగారపు చోటుచేసుకున్నదనే సంగతి వాస్తవం.

* ఆర్థిక నివేదిక - 1910-11 పు. 346

అయితే 1910 లో పరిస్థితిని అంచనావేసినప్పుడు భారతదేశంలో బంగారం కొరెన్సీగా లేదని తేలుతున్నది. ఈ తేడా రావడానికి కారణమేమిటి? 1893-1900ల కాలంలో రూపాయి నాణేల తయారీ బొత్తిగా జరగకపోవడం, 1900-1910 మధ్య రూపాయి నాణేల జారీ భారీ ఎత్తున జరగడం ఒక్కటే ఇందుకు కారణం. మారకపు విలువ అంత స్థిరంగా ఉండలేదు. హోంఛార్జీల చెల్లింపునకు భారత ప్రభుత్వం భారీ మొత్తాల్లో రూపాయలను ఖర్చుచేయవలసి వచ్చింది. సుప్రీం లెజిస్లేటివ్ కౌన్సిల్‌లో ఒక గౌరవ సభ్యుడు వాస్తవంగా+ ఇలా అడిగాడు:-

"మింట్లను తమ స్వంత ఖాతాల్లో నిర్వహించడానికి ప్రభుత్వానికి అభ్యంతరాలేమైనా ఉన్నాయా? వెండి మూల్యం చాలా తక్కువగా ఉండటాన్ని, బంగారం ధరకూ రూపాయి ధరకూ మధ్యగల అనంతమైన అఖాతాన్నీ దృష్టిలో ఉంచుకొని, ప్రభుత్వం తనకు కావలసిన రూపాయి నాణేలను తానే తయారుచేసుకొని ప్రస్తుత లోటును తీర్చడానికి అవకాశం లేదా? ఇలా చేసినట్లయితే సక్రమమైన ఆదాయవనరును రూపొందించుకోవచ్చుననీ, ప్రస్తుత ఆర్థిక పరిస్థితిని గణనీయంగా సరళతరం చేసుకోవచ్చుననీ నా కనిపిస్తున్నది."

అయితే భారతదేశంలో ఆర్థిక వ్యవస్థకు, అప్పుడు ఇంఛార్జిగా ఉండిన సర్ జేమ్స్ వెస్ట్‌లాండ్ ఈ విధంగా సమాధానం చెప్పారు:- *

"వెండిని మనం ప్రస్తుతం ఉన్నటువంటి చౌకధరకు కొని రూపాయి విలువకు సరిపోను దాన్ని రూపాయినాణేలుగా మార్చి జారీ చేయాలని, తమ ఎక్సలెన్సీస్ కౌన్సిల్‌లోని వాణిజ్య వర్గ సభ్యులలో ఒకరు సూచించిన ప్రతిపాదన నాకు ఆశ్చర్యం గొలిపిందని ఒప్పుకొనక తప్పదు. ఈ ఆశాపాశంలో చిక్కుకోకుండా నన్ను నేను తప్పక కాపాడుకోగలను."

ఆ తర్వాత, 1898లో శ్రీ లిండ్సే గారి అనుయాయులు కొందరు, ద్రవ్య క్లిష్టపరిస్థితిని తట్టుకోవడానికి ప్రభుత్వం రూపాయలను తయారుచేసి జారీ చెయ్యాలని సూచించినప్పుడు సర్ జేమ్స్ వెస్ట్‌లాండ్ ఇలా అన్నారు# :-

"..... మన అభిప్రాయంలో వెండి ప్రమాణం అనేది ప్రస్తుతం పాత కథే. మన ముందున్న ఏకైక సమస్య. స్వర్ణ ప్రమాణాన్ని సాధించడం ఎలాగన్నదే. బహిరంగ మింట్ల పాత పద్ధతికి మనం తిరిగి వెళ్ళడం సాధ్యమయ్యేది కాదు. ఆ పరిస్థితికి తిరిగి వెళ్ళడానికున్నవి రెండే పద్ధతులు. మింట్లను అయితే మనం సాధారణ ప్రజల ఉపయోగార్థం బహిరంగంగా

---

+ ఈయన పేరు శ్రీ ఫజల్‌భాయి విక్రాం. బొంబాయికి చెందిన గొప్ప ద్రవ్యవేత్త; ఆయన ప్రసంగం 1894-95 ఆర్థిక నివేదికలో ఉన్నది. పుట. 96

* ఆర్థిక నివేదిక 1894-95 పుట. 123

\+ అదే. 1898-9 పుట. 169.

ప్రారంభించనన్నా ప్రారంభించాలి. లేదా, మనకు మనం నాణేలు తయారుచేసుకోవడానికి, స్వంతవాడకానికి వాటిని తెరచుకోవాలి. ఈ ఉభయమార్గాలలోనూ రూపాయి విలువ వెండి విలువ కన్నా కొంత మేర తగ్గిపోక తప్పదు. ప్రజల అవసరాల నిమిత్తం మింట్లను ప్రారంభించినట్లయితే రూపాయి విలువ పతనం అతివేగంగా జరుగుతుంది. ప్రభుత్వం అవసరాలకు మాత్రమే నాణేలు తయారుచేసుకోవడానికి మింట్లను ప్రారంభించినట్లయి రూపాయి విలువ పతనం మెల్లమెల్లగా జరుగుతుంది. రెండు పరిస్థితులలోనూ విలువ పతనం మాత్రం అనివార్యం."

గౌరవనీయులైన సి. ఇ. డాకిన్స్ ప్రభుత్వంపక్షాన రూపాయి నాణేలు తయారుచేసే పథకాన్ని కూడా అంత గట్టిగానే వ్యతిరేకించారు. నాణేలు తయారుచేసుకున్నందువల్ల లాభాలు సంపాదించుకోవచ్చునన్న ఆశపెట్టి ఆయన్ను ప్రభావితం చేయడానికి ప్రయత్నించినప్పుడు ఆయన ఇలా జవాబు చెప్పారు.[$]

"ఎంతటి ఉత్తమ ప్రభుత్వం కళ్ళముందు కూడా, వెండిని కొని నాణేలుగా మార్చుకున్నట్లయితే లాభాలు సంపాదించవచ్చునన్న ప్రతిపాదనతో ఆశలను రేకెత్తించవద్దని గౌరవనీయుడైన నా మిత్రునికి విజ్ఞప్తి చేయడం నా కర్తవ్యమని భావిస్తున్నాను. మనం చేపట్టే చర్యలకు 'లాభాలు' అనేవి నిర్ణయాత్మక ప్రేరకాలు కావడం ప్రారంభిస్తే - ఇక సుస్థిరత్వలక్ష్యానికి తిలోదకాలు ఇచ్చుకొనక తప్పదు.

ప్రభుత్వం రూపాయి నాణాలను ముద్రించుకోవడాన్ని గట్టిగా వ్యతిరేకించిన కారణం, కౌన్సిల్ బిల్లులను ప్రభుత్వం ఎంత డబ్బు వస్తే అంతకు అమ్మే పద్ధతిని అనుసరించకుండా, ఒక నిర్ణీత మొత్తానికే విక్రయించడానికి ఎందుకు పూనుకున్నదో పరిశీలించినప్పుడు బయటపడుతుంది. నిర్ణీత మొత్తానికి విక్రయించే ఈ పద్ధతిని ప్రభుత్వం విరమించుకోజాలదని అలా చేసినట్లయితే, ఎంత వస్తే అంతకు, చివరికి అతి తక్కువ ధరలకు అమ్ముకోవలసిన పరిస్థితి ప్రభుత్వానికి దాపురించగల ప్రమాదం ఉన్నదని ఛాంబర్లేన్ కమిషన్ అభిప్రాయపడింది. ఈ విషయం, ప్రభుత్వం అత్యధికంగా రూపాయలను ముద్రించి జారీ చేసినప్పుడు, చేసిన పొరపాటును అంగీకరించిన మేరకు వాస్తవమే. అయితే ఈ బాధ్యతను ప్రభుత్వం చేపట్టాలన్న డిమాండు మొట్ట మొదటిసారిగా 1900ల సంవత్సరంలో వచ్చినప్పుడు ప్రభుత్వం ఇచ్చిన వివరణ ఆ విధంగా లేదు. బిల్లులను అనంతంగా విక్రయిస్తూ ఉండటం అంటే, అనంతంగా రూపాయలను ముద్రించి జారీచేస్తూ ఉండటమేనని ప్రభుత్వానికి ఖచ్చితంగా తెలుసు. ఈ బాధ్యతను వహించడానికి వారు ముందుకు రాకపోవడానికి కారణం అత్యధికంగా రూపాయలను ముద్రించి జారీచేయడానికి వారు సిద్ధంగా లేకపోవడమే. ఇదే మౌలిక కారణమని

$ అదే. 1900-1 పుట 163

గౌ॥ శ్రీ డాకిన్స్* స్పష్టంగానే చెప్పారు. అటువంటి బాధ్యతను ప్రభుత్వం చేపట్టాలని కోరేవారికి ఆయన, గుర్తుంచుకోవలసిందిగా చేసిన విజ్ఞప్తి ఈ విధంగా ఉన్నది:-

"ఫలితంగా ప్రభుత్వం వద్ద నున్న వెండి నాణేల విలువ, అపరిమితమైన మారకాలకు పెరుగుతున్న డిమాండును తట్టుకోజాలని పరిస్థితికి చేరుకున్నది! (అనగా: కౌన్సిల్ బిల్లుల మారకం) ఈ డిమాండును, రేటును పెంచుతూ క్రమంగా అదుపు చెయ్యాలని సెక్రెటరీ ఆఫ్ స్టేట్ నిర్ణయించారు. ఈ విధంగా అత్యావశ్యకమైన డిమాండ్లను పూర్తిచేసుకుంటూ, అంతగా ఆవశ్యకం కాని డిమాండ్లను ప్రక్కకు పెట్టడం జరుగుతున్నది. తమ డిమాండ్లు అత్యంతావశ్యకం కానప్పుడు, తమ వద్ద ఉన్న బంగారాన్ని నౌకల్లో భారతదేశానికి తరలించవలసిందిగా వారికి స్పష్టం చేయడం జరిగింది. మరో మార్గం ఏదీ ఆచరణ సాధ్యం అనిపించలేదు. సెక్రటరీ ఆఫ్ స్టేట్ బాధ్యత అల్లా, 1 షిల్లింగు 4 లేక 5/32 పెన్నీల ప్రమాణానికి కట్టుబడి కొనసాగడమే. విక్రయాలు అప్పుడు అనంతంగా ఉండబోవు. అయితే మరేదైనా బాధ్యత ఉన్నట్లు నాకు అనిపించడం లేదు. అటువంటిది ఏదైనా ఉన్నదని గట్టిగా భావించేవారు, మన కరెన్సీ యొక్క సుస్థిరత, (ప్రస్తుతం దీని పరిస్థితి సంతృప్తికరంగా ఉన్నట్లు వారు కూడా అంగీకరిస్తారు) రూపాయిల విలువలు ప్రమాదకరస్థాయికి దిగజారి, ప్రభావితం కావడానికి దోహదం చెయ్యబోతున్నారని చెప్పవలసి వస్తుంది? (మరిన్ని వెండి రూపాయి నాణేలను ముద్రించి జారీచెయ్యడం ద్వారానే ఈ పరిస్థితిని నివారించుకోవడం సాధ్యం).

బంగారపు కరెన్సీతో బాటు స్వర్ణ ప్రమాణాన్ని నెలకొల్పుకునే ఆదర్శ స్థితిని చేరుకోబోతున్న సమయంలో, భారతదేశపు ఆర్థిక శాఖామంత్రిగా సర్ ఎడ్వార్డ్‌లా పదవీస్వీకారం చేశారు. దాంతో, ఆయన అకారణంగా నిర్దాక్షిణ్యంగా, దురుద్దేశపూర్వకమైన నైచ్యంతో, నూతన కరెన్సీకి సంబంధించి రూపొందిన యావత్ పునాదులను చిన్నాభిన్నం చేసిపారేశారు. 1900, జూన్ 28వ తేదీన ఆయన రాసిన వ్యతిరేకాభిప్రాయంతో మొత్తం వైఖరే మారిపోయింది.+ ఆ అభిప్రాయంలో ఈ దిగువ వివరించిన ముఖ్యమైన పేరాగ్రాఫు కూడా ఉన్నది:-

"15. కరెన్సీ రిజర్వుల్లో సురక్షితంగా అట్టే పెట్టవలసిన బంగారం నిలువల పరిమాణం, ప్రభుత్వ సెక్యూరిటీల్లో దాచిపెట్టిన మొత్తాల నిష్పత్తిని పెంచుకోవడానికి అనుసరించే నియమ నిబంధనల ప్రకారమే, ప్రస్తుతానికి నిర్ధారించవలసి ఉంటుందని, ఈ పరిశీలనలద్వారా అంగీకరించవచ్చునని నేను భావిస్తున్నాను. ప్రస్తుత పరిస్థితులలో నోట్లు చెలామణీ పెరిగేంతవరకూ ..... ప్రస్తుత పరిస్థితిలో మరేదైనా మార్పులు సంభవించేవరకూ, దాదాపు

* సి.ఎఫ్. ఆయన బడ్జెటు ప్రసంగం. ఆర్థిక నివేదిక - 1900-1 పుట. 27

+ ఈ అభిప్రాయం ప్రతికీ, దానిపై సాగిన ఉత్తర ప్రత్యుత్తరాలకూ, చాంబర్లేన్ కమిషన్ తాత్కాలిక నివేదికకు Vవ అనుబంధాన్ని చూడగలరు. 1913లో సి.డి. 7070

7,000,000ల పౌన్ల విలువ చేసే బంగారాన్ని సురక్షితంగా ప్రస్తుతం కరెన్సీ నిలువ క్రింద రిజర్వుగా పెట్టవచ్చునని నా అభిప్రాయం. అయితే ఈ అంకెకు నేను చిరకాలం కట్టువడి ఉండటానికి మాత్రం ఇష్టపడను. ఈ అంకెను నేను ఏకపక్షంగానే నిర్ణయించాననేది యదార్థం. ప్రత్యేకంగా ఈ అంకెను బహిరంగంగా ప్రకటించడాన్నీ, తద్వారా, ప్రస్తుతం ముందుగా ఊహించిజాలని పరిస్థితులు వచ్చి, తర్వాత తర్వాత ఈ అంకెను తగ్గించుకునే అవకాశం వచ్చినప్పుడు కూడా ఏమీ చెయ్యలేని పరిస్థితుల్లో ప్రభుత్వం చేతుల్ని కట్టిపడవేయడం నాకిష్టం లేదు."

కరెన్సీ రిజర్వుగా నిలువవుంచవలసిన బంగారం నిలువలను కొన్ని సవరింపులతో నిర్ధారించే ఈ అభిప్రాయం భారతదేశంలోని కరెన్సీ విధానానికి పునాదిగా మారింది. ఈ అభిప్రాయ రచయితకు, స్వర్ణ ప్రమాణం, స్వర్ణ కరెన్సీ అనే లక్ష్యానికి ఏమి గతి పట్టాలో ఒక క్షణమైనా ఆలోచించినట్లు కనిపించదు. బంగారపు నిలువలపై పరిమితులు విధించడం ద్వారా స్వర్ణప్రమాణ భావాన్ని అంగీకరింపచేయడానికి ఆయన సహకరించారా లేక, స్వర్ణ ప్రమాణ భావాన్ని విరమించుకోవాలని సూచించారా? అనేది అస్పష్టం. ఈ అభిప్రాయంలో ఆయన వ్యక్తం చేసిన సూత్రాన్ని అమలుపరచక ముందు, 1844 సంవత్సరపు బ్యాంకు చార్టర్ చట్టానికి భారతకరెన్సీ విధానం, అనుగుణంగా రూపు దిద్దుకుంటూ ఉన్నది. ఆయన ఈ అభిప్రాయ ప్రకటనద్వారా అమలుపరచదలచుకొన్న విధానం బంగారం కరెన్సీ నాణేల జారీని పరిమితం చేయడం, రూపాయల జారీని అపరిమితం చేయడం. బ్యాంకుల సస్పెన్షను కాలంలో జరిగినదానికి ఇది పూర్తిగా తల్లక్రిందులు. భారతదేశంలో బంగారానికి బదులు రూపాయి కరెన్సీని చెలామణీ చేయడానికి తద్వారా 1893 నుంచీ కలలు కంటున్న లక్ష్యాన్ని విఫలం చెయ్యడానికి, ఆ మాటకు వస్తే 1900ల సంవత్సరంలో దాదాపు సాధించిన దాన్ని రద్దుచెయ్యడానికి, ఉద్దేశపూర్వకంగా ప్రయత్నించడమే ఈ అభిప్రాయపు ప్రాధాన్యం.

ఒకవేళ సర్ ఎడ్వార్డ్‌లా, తన అభిప్రాయం ద్వారా స్వర్ణ ప్రమాణ భావనను విరమింప చెయ్యడానికి ప్రోత్సహిస్తున్నట్లు, ఆయనకు తెలిసి ఉన్నట్లయితే, బహుశా ఆయన తన ఈ అభిప్రాయాన్ని రికార్డుచేయించి ఉండేవారు కాదేమో! అయితే ఈ విధంగా స్వర్ణ ప్రమాణ విధానాన్ని దెబ్బతియ్యడానికి, కరెన్సీలోని బంగారం భాగంపైన పరిమితి విధించి, రూపాయి భాగం మీద పరిమితి విధించకుండా, అభిప్రాయపడటానికి ఆయనను ప్రోత్సహించడానికి ఏవి పరిశీలనలూ, ఏ ఏ కారణాలూ దోహదం చేశాయి? ఈ కారణాలు భారత ప్రభుత్వం వారి 1900ల సంవత్సరం సెప్టెంబర్ 6వ తేదీ నాటి, 302వ నెంబరు డిస్పాచ్‌లో కనిపిస్తాయి. అందులో ఇలా ఉన్నది :-

"2. .... బంగారం రాక కొనసాగుతూనే ఉండి, గత డిసెంబరు తర్వాత పెచ్చుపెరిగిపోయింది. ఎనిమిది మాసాలకు పైగా కరెన్సీ రిజర్వులో బంగారం నిలువ

పరిమితి కన్నా మించి కొనసాగింది. జూన్ 18 నాటి డిస్పాచ్‌లో సూచించిన పరిమితి కన్నా వెండి నిలువ తగ్గిపోయింది. జనవరి మధ్యకాలానికి భారతదేశపు కరెన్సీ రిజర్వులో బంగారం నిలువ 5,000,000ల పౌన్లకు చేరుకున్నది. ఆ డిస్పాచ్‌లో చేసిన ప్రతిపాదనను వెంటనే అమలుపరచడానికి పూనుకున్నాం. ఆ తర్వాత సావరిన్ సరఫరాలను, భారీ జిల్లా ట్రెజరీలకు పంపించడం ప్రారంభించాం. ఎవరికైనా ప్రభుత్వం చేయవలసిన చెల్లింపుల క్రిందగానీ, లేదా రూపాయిలకు బదులుగాగానీ, కావాలని కోరుకునే ప్రతిపౌరునికీ సావరిన్‌లను విడుదల చేయవలసిందిగా ట్రెజరీలను ఆదేశించాం. మార్చి నెలలో మరో ఉత్తరువును కూడా జారీచేశాం. ప్రెసిడెన్సీ పట్టణాలలోనూ, రంగూన్‌లోనూ, మని ఆర్డరు మొత్తాలను సావరిన్‌లలోనే చెల్లించాలని తపాలా కార్యాలయాలనూ, ప్రెసిడెన్సీ బ్యాంకులు ప్రెసిడెన్సీ పట్టణాలలోనూ, రంగూన్‌లోనూ, ప్రభుత్వ ఖాతానుంచి చేయవలసిన చెల్లింపుల నన్నింటినీ సావరిన్‌లలోనే జరపాలని బ్యాంకులనూ ఆదేశించాం. అదనపు మిగులు బంగారం నిలువలను సమీప భవిష్యత్తులో తగ్గించుకోవడానికి వీలుపడగలదన్న ఏకైక దృష్టితోనే కాక, ఈ చర్యలను మేము చేపట్టడానికి కారణం ప్రజలకు బంగారు కరెన్సీని వాడటం విరివిగా అలవాటు చెయ్యాలనీ, తగినన్ని మొత్తాలలో బంగారం అతిత్వరగా సాధారణ చెలామణిలోనికి వచ్చి, తమ వస్తువులకుగాను ప్రజలు బంగారు నాణేలను స్వీకరించడం అతి సహజంగా సాగిపోవాలన్న లక్ష్యంతోనూ, ఈనాడు బంగారం నిలువలు అతిగా పెరిగి పోయి వెండి రూపాయల నిలువలు తగ్గిపోవడం వల్ల ఎదురవుతున్న పరిస్థితి ముమ్ముందు రాగూడదన్న భావనతోనే ఈ చర్యలకు పూనుకున్నాం.

3. ఈ ఇబ్బందులను తట్టుకోవడానికీ, కరెన్సీ నోట్లు ఇచ్చేవారికి వాటికి బదులుగా రూపాయలను ఇవ్వగలగడానికి అవసరమైనంత మేరకు వెండి రూపాయలను కలిగి ఉండటానికీ, బంగారు నాణేలకు బదులుగా అడిగే వారికి రూపాయలు ఇవ్వగలగడానికీ అదనంగా రూపాయి నాణేలను తయారుచేసి జారీచేస్తున్నాం.....

* * *

14. పేరాగ్రాఫు 2లో మేం పేర్కొన్న చర్యల ఫలితంగా సంభవించిన పరిణామాలను మేము జాగ్రత్తగా గమనించాం. బంగారపు నాణేలజారీ తగినంతగానే జరిగింది. అయితే జారీచేసిన దానిలో చాలావరకు కరెన్సీ విభాగంద్వారానూ, ప్రెసిడెన్సీ బ్యాంకుల ద్వారానూ మాకే తిరిగివచ్చింది. జూన్ వరకు జారీ అయిన 20 లక్షల బంగారు నాణేలకు గాను, చెలామణిలో ఉన్నటువంటిది జూన్ చివరినాటికి పన్నెండున్నర లక్షలదాకా ఉంటుందని కంప్ట్రోలర్ జనరల్ అంచనా వేశారు, అయితే చెలామణిలో ఉన్న వాటి సంఖ్యను గురించి అంచనా వేసిన గణాంక వివరాల్లో చాలావరకు ఖచ్చితమైనవికావు. బంగారాన్ని ప్రజలు డబ్బుగా వినియోగించడం గణనీయంగా జరుగుతున్నదని ఖచ్చితంగా చెప్పలేక పోతున్నాం.

15. రూపాయలకై ప్రజల డిమాండును తట్టుకోగల స్థితిలో మనం ఉన్నామన్న విశ్వాసం కలిగే చర్యలను తీసుకోవడం వాంఛనీయమని భావిస్తున్నాం. బంగారాన్ని, కరెన్సీ నోట్లనూ ప్రజలు తరుచుగా తెచ్చిఇచ్చి రూపాయలు కావాలంటున్నారు. అందుకని మరిన్ని రూపాయలను తయారు చెయ్యడానికైన చేసిన ప్రతిపాదనను ఆమోదించవలసిందిగా ప్రార్థిస్తున్నాము.....

* * *

17. మా ప్రతిపాదనను, ఇప్పుడే వివరించిన వాదనపైన ఆధారపడి పరిశీలించరాదని కూడా విజ్ఞప్తి చేస్తున్నాము. మా ప్రతిపాదన ప్రధానంగా ఆచరణాత్మకమైన భూమికపైన చేసినట్టిది. చట్టబద్ధంగా చూసినప్పుడు, ఖచ్చితంగా అది ప్రభుత్వకర్తవ్యం కాకపోయినప్పటికీ, మహత్తరమైన అసౌకర్యానికి లోనుకాకుండా మనం నిర్వహించగలిగినంత వరకు ఈ విధిని నిర్వహించడమే వాంఛనీయమని భావిస్తున్నాము. ఈ విధి - ఏమిటంటే బంగారు నాణేలు సమర్పించిన వారికందరికీ - వారు కోరినట్లయితే వెండి రూపాయలను చెల్లించడం - కరెన్సీ నోట్లకు బదులుగా, సావరిన్‌లకు బదులు రూపాయలే కావాలనుకునే వారికందరికీ, వెండి రూపాయి నాణేలను చెల్లించడం.

ఈ స్టేట్‌మెంటులో రూపాయి నాణేలను ముద్రించేందుకు చేసిన వాదనలు చాలా విపులంగా ఉన్నాయి. స్వర్ణప్రమాణాన్నీ, బంగారపు కరెన్సీని నెలకొల్పాలని, ముందడుగు వేస్తున్న ప్రభుత్వం, బంగారం నిలువలు పెరుగుతున్న దాన్ని తిలకించి, ఇంతగా ఆందోళనపడటం తగిన ప్రతిస్పందనగా కనిపించడం లేదు. నిజానికి తమ సంకల్పం నెరవేరే సమయం సమీపించినందుకు ప్రభుత్వం సంతోషించవలసింది. సమస్యకు సంబంధించిన మనస్తత్వపు అంశాన్ని ప్రక్కకు పెట్టి చూచినప్పటికీ, ప్రభుత్వం, దాని ప్రకటనను అనుసరించి పరిశీలించినప్పుడు వెండి నాణేలను విరివిగా ముద్రించి జారీ చేయడానికి ఈ రెండు కారణాల వలన ఉపక్రమించినట్లు స్పష్టమవుతున్నది; 1. ప్రజలు అడిగినప్పుడల్లా రూపాయి నాణేలను చెల్లించవలసిన బాధ్యత తనపై ఉన్నట్లు ప్రభుత్వం భావించింది. 2. ప్రజలకు బంగారు నాణేలు అవసరంలేదని తేలింది. ఈ వాదనల్లో బలం ఏమేరకున్నది? మొదటి వాదనను పరిశీలించినప్పుడు, ప్రజలకు అడిగినప్పుడల్లా రూపాయలు చెల్లిచాల్సిన కర్తవ్యం ప్రభుత్వానికి ఉన్నదని ఎందువల్ల భావించారు? రుణగ్రస్తుని కర్తవ్యం, దేశంలో చెలామణిలో ఉన్నటువంటి చట్టబద్ధమైన కొండరు నాణేలను చెల్లించడం వరకే కదా! బంగారాన్ని చట్టబద్ధమైన కొండరు (కరెన్సీ)గా ప్రకటించారు గదా! ప్రభుత్వం దీనిని చెల్లించడానికి నిగ్గుపడవలసిన అవసరంగానీ నీచంగా భావించుకోవలసిన అవసరంగానీ లేదు. ప్రజలకు బంగారం అవసరంలేదనడానికి రుజువులేమిటి? చెల్లించిన బంగారు నాణేలన్నీ తిరిగి ప్రభుత్వానికే వచ్చి చేరాయి కనుక ప్రజలు బంగారాన్ని కోరడంలేదనడానికి, ఇదే తగినంత రుజువు అని అంటున్నారు. నిజానికి ఇది భ్రమ మాత్రమే. భారత దేశంవంటి

దేశంలో ప్రజల వ్యయంలో అత్యధిక భాగం ప్రభుత్వ బకాయిలదే. ప్రభుత్వబకాయిలను తిరిగి చెల్లించడానికి ప్రజలు బంగారు నాణేలను ఉపయోగించినట్లయితే, ప్రభుత్వ ఖజానాలు బంగారు నాణేలతో నిండి పోవడం సహజమే. దీనివల్ల ప్రజలు బంగారు నాణేలను కరెన్సీగా ఉపయోగించడానికి అలవాటు పడినట్లు రుజువవుతున్నది గదా! ప్రజలు బంగారు నాణేలు కోరడం లేదన్న అభిప్రాయమే ఒక వేళ నిజమైతే, ప్రజలు కోరినప్పుడు బంగారు నాణేలను చెల్లించడానికి ప్రభుత్వం నిరాకరిస్తుందా? ఇటువంటి పరిస్థితి ఎదురైనప్పుడు ప్రభుత్వం తన కర్తవ్యాన్ని ఏ విధంగా నిర్వహిస్తుంది? ఇలా నిరాకరించడం అనేది స్థాయిత్వాన్ని సంతరించుకున్నట్లయితే, ప్రజల్లో బంగారు కరెన్సీకి గిరాకీ ఉన్నదని అర్థంకాదా? ఇటువంటి కార్యకారణ వాదంలో సాతత్వం కనిపించదు. ప్రభుత్వం, వెండి నాణేలను విరివిగా ముద్రించి జారీ చేయడం ద్వారా తమ బంగారం విలువలను పెంచుకోవాలని ఆతురతపడుతున్నదే కాని, ప్రజలకు బంగారు నాణేలు అవసరంలేదు కనుక వెండి నాణేలను ముద్రించడానికి ఉపక్రమించలేదన్న వాస్తవాన్ని దాచిపెట్టడానికే, అయోమయమైన ఈ వాదనలన్నింటినీ ప్రభుత్వం. ముందుకు తీసుకొనివచ్చింది. సర్ ఎడ్వర్డ్‌లా, అభిప్రాయాన్ని పరిశీలిస్తే ప్రభుత్వం మనసులో ఉన్నటువంటి ఉద్దేశం ఇదేనని స్పష్టమవుతున్నది. ప్రజలు బంగారం అంటే ఇష్టపడటం లేదనీ, ఇంకా అదనీ, ఇదనీ చేసిన వాదనలన్నీ, ప్రభుత్వం అంతరంగాన్ని దాచిపెట్టి మభ్యపెట్టడానికేనన్న విషయం, సర్ ఎడ్వర్డ్‌లాగారి అభిప్రాయపు ఈ భాగంలో కనిపిస్తుంది, ఆయన ఈ భాగంలో చేసిన వాదన ఈ విధంగా ఉన్నది:-

16. కరెన్సీ రిజర్వు నిలువ క్రింద పెట్టుకోవలసిన గరిష్టమొత్తం ప్రస్తుత పరిస్థితులలో 7,000,000 పౌన్లని నిర్ధారించుకున్నప్పుడు, ఇదివరకే పెట్టుబడి పెట్టిన 10 కోట్లకు ఈ మొత్తం అదనంగా ఉంచుకోవాలంటే, మారకపు విలువ స్థాయిని స్థిరంగా కొనసాగించుకోవడానికి అవసరమైన ఈ మొత్తాలను బంగారం రూపంలో సమకూర్చుకోవడం సాధ్యపడక పోవచ్చు. ఇప్పటివరకు, ఇందు నిమిత్తం సరిపోయే మొత్తాన్ని గురించి ఏ ఉన్నతాధికారి కూడా ఖచ్చితమైన అంకెల రూపంలో వివరించలేదు. అయితే గణనీయ మొత్తాలను సమకూర్చుకోవలసిన అవసరమున్నదన్న అభిప్రాయం సర్వత్రా వ్యక్తమైంది. దానితో నేనూ ఏకీభవిస్తున్నాను. ఇంత భారీ మొత్తాలను సమకూర్చుకోవడానికి సిద్ధంగా లభిస్తున్న మార్గం బంగారాన్ని అరువు తెచ్చుకోవడమే. అయితే ఈ పద్ధతిని కరెన్సీ కమిషన్ గట్టిగా వ్యతిరేకిస్తున్నది. అందువల్ల సమస్యకు పరిష్కారం లభించడంలేదు. అవసరమైన బంగారం నిలువలను సమకూర్చుకోవడం ఎలాగన్నది ప్రశ్న.

"17. కఠినమైన ఈ సమస్యకు నేను, "కొట్టె - కొట్టె - తెచ్చె" అనే పద్ధతిలో సులభమైన పరిష్కారాన్ని సూచించగలనని భావించడంలేదు. అయితే నేను కొన్ని సూచనలను చెయ్యడానికి సాహసిస్తున్నాను. వాటిని పాటించినట్లయితే ఈ ఇబ్బందిని అధిగమించవచ్చునని నేను భావిస్తున్నాను. కరెన్సీ రిజర్వు విలువల స్వర్ణ వనరులకు అదనంగానూ - అయితే

అత్యవసర పరిస్థితి వచ్చినప్పుడు దానితో బాటు ఉపయోగించుకోవడానికి వీలుగానూ, ప్రత్యేకంగా "స్వర్ణమారకపు నిధి" ని సృష్టించాలని సూచిస్తున్నాను. కరెన్సీ రిజర్వు నిలువల్లో ప్రస్తుతం అట్టిపెట్టిన 7,000,000 పౌన్లకు అదనంగా, బంగారాన్ని రూపాయిలుగా మార్చినందువలన ఒనగూరే లాభాలను ఈ నిధికి పునాదిగా ఉపయోగించాలి."

రూపాయి నాణేలను విరివిగా ముద్రించడానికి నిజమైన కారణాలు ఏమిటో ఇంకా సందేహాలు ఉండటానికి అవకాశం ఉన్నదా? భారతదేశంలో మారకపు ప్రమాణాల చరిత్రనూ, తత్వాన్నీ సరిగ్గా చదవని వారు మాత్రమే, ప్రజలు బంగారు నాణెలను ఇష్టపడటంలేదు కనుకనే రూపాయి నాణేలను విరివిగా ముద్రించి జారీ చేశారని ప్రచారం కావించారు.

అయితే దుష్టచాతుర్యానికి ప్రసిద్ధుడైన సర్ ఎడ్వర్డ్‌లా, రూపాయలని విరివిగా ముద్రించి జారీ చేసే ప్రమాదకర విధానాన్ని ప్రవేశపెట్టడం ద్వారా సమర్థవంతమైన కరెన్సీ విధానాన్ని బలహీనమైన కరెన్సీ విధానం క్రిందికి మార్చివేయగలిగాడా? ప్రభుత్వ విధానాన్ని వ్యతిరేకించేవారూ, సమర్థించేవారు కూడా* ఈ విధానాన్ని ఫౌలర్ కమిటీ లక్ష్యాన్ని విఫలం చేయడానికి అనుసరించిన చర్య అని అంగీకరించారు. అయితే ఏ ఏ అంశాలలో ప్రభుత్వ విధానం ఫౌలర్ కమిటీ లక్ష్యానికి భిన్నంగా వెళ్లిందనే విషయం, భారత కరెన్సీ విషయంలో లభ్యమయ్యే, అధికార సాహిత్యంలోగాని, అనధికార సాహిత్యంలోగాని స్పష్టం చేసిన దాఖలాలు ఎక్కడా కానరావు. అసలు ఫౌలర్ కమిటీ సిఫార్సు లేమిటి? భారత ప్రభుత్వాన్ని అవమానపరిచే విధంగా ఫౌలర్ కమిటీ పేర్కొన్న మాటలను తరుచుగా ఉదహరిస్తూ వుంటారు. (ఆ మాటలను ఇక్కడ పేర్కొంటాం):-

"బ్రిటిష్ సావరిన్‌ను భారతదేశంలో చట్టబద్ధమైన టెండరుగా, కరెంటు నాణెంగా పరిగణించడాన్ని మేము సమర్థిస్తున్నాము. అదే సమయంలో భారతదేశంలో మింట్లలో బంగారు నాణేలను అపరిమితంగా తయారుచేయడానికి అవకాశం ఉండాలని కూడా మేం భావిస్తున్నాం.... బంగారం ఎగుమతి దిగుమతులు నిరాటంకంగా కొనసాగే సూత్రాన్ని అనుసరించి, ముమ్ముందు స్వర్ణప్రమాణం, బంగారు కరెన్సీ అమలు ప్రభావవంతంగా జరుగగలదని మేము ముందుచూపుతో ఆశిస్తున్నాము. ఈ చర్యలన్నింటినీ అమలుపరచవలసిందిగా మేము సిఫారసు చేస్తున్నాము."

అది నిజమే. ప్రభుత్వం దీన్ని విస్మరించిందని విమర్శించేవారు, అదే కమిటీ చేసిన ఇంకొక సిఫార్సును మరచిపోతున్నారు - అదేదనగా -

"కొత్తగా రూపాయి నాణేలను తయారుచేసి జారీ చేసే అధికారం పూర్తిగా భారత ప్రభుత్వానికే ఉండాలి. ప్రస్తుతం ఉన్నటువంటి రూపాయి నాణేల విలువలు మరి కొంత

* ప్రభుత్వం ఫౌలర్‌కమిటీ లక్ష్యానికి భిన్నంగా, తద్వ్యతిరేక మార్గంలో పయనించిందని చెంబర్లేన్ కమిషన్ సైతం అభిప్రాయపడింది.

కాలం వరకూ సరిపోగలన్ని ఉన్నప్పటికీ, అవసరమని భావించినప్పుడల్లా వెండి కరెన్సీ నిలువలను అదనంగా పెంచడానికి సంబంధించి నియమనిబంధనలు అవసరమవుతాయి. బంగారు నాణేలకు బదులు వెండి రూపాయలను ఇచ్చే పద్ధతిని ప్రభుత్వం కొనసాగించాలి. అయితే ప్రజల అవసరాలకు మించి బంగారపు కరెన్సీ పెరిగిపోతే తప్ప, కొత్తగా రూపాయి నాణేలను తయారుచేయడానికి పూనుకోరాదు. రూపాయి నాణేలను ముద్రించడం ద్వారా వచ్చేలాభాలను ప్రభుత్వ రెవిన్యూ ఖాతాకు జమ చెయ్యరాదని, భారత ప్రభుత్వపు సాధారణ నిలువగా పరిగణించరాదని కూడా మేము సిఫారసు చేస్తూ, ఈ లాభాలను, ప్రత్యేక రిజర్వు నిధిగా బంగారం రూపంలో అట్టిపెట్టాలనీ, ఇలా అట్టిపెట్టి ప్రత్యేక రిజర్వునిధి కాగితపు కరెన్సీ రిజర్వు నిధిలోగానీ, సాధారణ ట్రెజరీ నిలువలలోగానీ కలుపకుండా విడిగా కొనసాగించాలని సిఫారసు చేస్తున్నాము." [మారకం ఒక ప్రత్యేక స్థితి కన్నా దిగజారినప్పుడు, విదేశీ చెల్లింపులకై స్వేచ్ఛగా ఉపయోగించుకోవడానికి అవకాశం ఉండాలి.]

పై రెండు కమిటీ సిఫార్సులను కలిపి పరిశీలించినప్పుడు ప్రభుత్వం విధానం ఇందుకు భిన్నంగా ఎక్కడ ఉన్నది? కమిటీ ఏమి సిఫారసు చేసిందో ప్రభుత్వం సరిగ్గా అదే చేసింది. భారత ప్రభుత్వంగానీ, చాంబర్లేన్ కమిషన్‌గానీ, ఫౌలర్ కమిటీ సిఫార్సులకు భిన్నంగా వ్యవహరించినట్లు ఒక్క నిమిషమైనా అంగీకరించారనేది వాస్తవానికి దూరం. సరే ఎడ్వార్డ్‌లా అభిప్రాయాన్ని సెక్రటరీ ఆఫ్ స్టేట్‌కు పంపించిన డిస్పాచ్‌లోని, మొట్టమొదటి వాక్యాలను పరిశీలించినట్లయితే, ఫౌలర్ కమిటీ సిఫార్సులను అమలుచెయ్యడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో ప్రయత్నించినట్లు స్పష్టమవుతుంది; ఆ వాక్యాలిలా ఉన్నాయి:-

"1899 ఆగస్టు 24 నాడు మేము పంపించిన డిస్పాచ్‌లో భారత కరెన్సీ కమిటీ (అనగా - ఫౌలర్ కమిటీ) నివేదికలోని 60వ పేరాగ్రాఫ్‌ను గురించి ప్రస్తావించాము. రూపాయి నాణేలను తయారుచేయించడం ద్వారా ఆర్జించిన లాభాలేవన్నా ఉంటే, వాటిని, ప్రత్యేక రిజర్వునిధి క్రింద, బంగారం రూపంలో అట్టిపెట్టాలన్న దాన్ని మేం విస్మరించలేదు. అయితే అదనంగా రూపాయి నాణేలను తయారుచేసుకోవలసిన అవసరం కొంతకాలం వరకూ రాకపోవచ్చును, కనుక ఈ విషయంలో నిర్ణయాన్ని వాయిదా వేసుకొనవచ్చు."

సర్ ఎడ్వార్డ్‌లా చేసిందల్లా ఏమిటంటే, సందర్భం వచ్చినప్పుడు సిఫార్సులను అమలుపరిచాడు. ఈ దృష్ట్యా పరిశీలించినప్పుడు, రూపాయలను విరివిగా తయారుచేసి జారీ చేసినందువల్ల, స్వర్ణప్రమాణాన్ని నెలకొల్పి బంగారు కరెన్సీని చెలామణీ చెయ్యాలన్న లక్ష్యం విఫలమైనట్లయితే, అందుకు భారత ప్రభుత్వాన్ని నిందించి ప్రయోజనం లేదు. అమాయకంగా, అజ్ఞానంతో, ఒకవేళ ప్రభుత్వం ఈ నిందను స్వీకరించి తమ మీద వేసుకున్నప్పటికీ, దానిమీద ఇలాంటి నిందవేయడం సరైనది కాదు. రూపాయలను తయారుచేసి... జారీచేయడంవల్ల ఈ పథకం విఫలమైనట్లయితే, సమస్యను మళ్ళీ ఫౌలర్ కమిటీకే నివేదించడం ఉచితమైన పద్ధతి. రూపాయలు తయారుచేసి జారీచేయడాన్ని

కమిటీవారు అసలు ఎందుకు అనుమతించారు? ఈ ప్రశ్నకు సూటిగా సమాధానం దొరకదు. కాని ఊహించుకోవడానికి ఆధారాలున్నాయి. భారత ప్రభుత్వం కోరినట్లు స్వర్ణ ప్రమాణం ఉండాలనీ, బంగారు కరెన్సీ కూడా ఉండాలని కమిటీవారు మొదట నిర్ణయించినట్లు కనిపిస్తుంది. అయితే తాము ఊహించిన ఆదర్శాన్ని అందుకోవడానికి అనుగుణంగా, రూపాయి యొక్క స్వర్ణవిలువను కొనసాగించేందుకు తగిన ఏర్పాట్లు చేసుకున్నామా అన్న సందేహం వెంటనే పొడసూపినట్లున్నది. భారత ప్రభుత్వాన్ని విమర్శించేవారి దృష్ట్యా పరిశీలించినప్పుడు, రూపాయిని బ్యాంకు నోటువలె మారకపు సాధనంగానైనా చెయ్యాలి; లేదా షిల్లింగ్ మాదిరిగా పరిమితమైన లీగల్ టెండర్‌గానైనా రూపొందించాలి. కమిటీవారు ఈ రెండు కోరికలనూ అనవసరమైనవిగా భావించి త్రోసిపుచ్చారు. రూపాయిని షిల్లింగ్ స్థాయికి దిగజార్చడానికి తమ అభ్యంతరాన్ని వివరిస్తూ కమిటీవారు ఈ విధంగా వాదించారు.*:-

"యునైటెడ్ కింగ్‌డమ్ (బ్రిటన్)లో వెండి కరెన్సీకి స్థిరమైన పరిమితి 40 షిల్లింగులనేది ఉన్నమాట, అంతకు మించిన బకాయిల చెల్లింపునకు దాన్ని ఉపయోగించరాదన్న మాట నిజమే. 40 షిల్లింగుల పరిమితి వెండి నాణేల అనుబంధస్థాయిని గట్టిగా రుజువుచేసేదనడంలో గానీ, ఆ దిగువ స్థాయిని కొనసాగించేదనడంలోగానీ సందేహం లేకపోయినప్పటికీ, ఆ టోకెన్లను వాటి ప్రాతినిధ్యపు మామూలు విలువతో కొనసాగించడానికి దోహదం చేసే తత్వం, ఏదైనా ఒక చెల్లింపునకుగాను లీగల్ టెండర్ ఉపయోగించే మొత్తంపైన చట్టబద్ధంగా విధించిన పరిమితి కాక, వాటి జారీ మొత్తాలపై విధించిన పరిమితి అనేది గుర్తించాలి. తర్వాత వివరించిన పరిమితి సరైనదే అయినప్పటికీ, చట్టప్రకారం ఈ టోకెన్లు టెండర్‌గా ఉపయోగించడంపై పరిమితి ఎందువల్ల విధించారో తెలియదు."

మారకపు లక్షణంకలిగి ఉండితీరాలన్న అంశాన్ని గురించి ప్రస్తావిస్తూ కమిటీ వారు ఈ విధంగా అభిప్రాయపడ్డారు+ :-

"యునైటెడ్ కింగ్‌డమ్ (బ్రిటన్) బయట, స్వర్ణప్రమాణము, కరెన్సీని కలిగి వెండినాణేలను అపరిమితమైన టెండర్లుగా అమలుజరుపుతున్న దేశాల ఉదాహరణలు రెండున్నాయి. ఇవి ఫ్రాన్సు, అమెరికా సంయుక్త రాష్ట్రాలు. ఫ్రాన్సులో 5 ఫ్రాంకుల నాణెం అపరిమిత టెండరు, అంతరంగిక అవసరాలన్నింటికీ బంగారు నాణెంతో సమానమైనది. అమెరికాలోని వెండి డాలర్ నాణానికి కూడా ఇదే వర్తిస్తుంది. ఫ్రాన్స్, అమెరికా - ఈ రెండు దేశాలలోనూ, అంతిమ టెండర్లయిన వెండి నాణేలను తయారుచేసే విషయంలో మింట్లను మూసివేశారు. ఈ రెండు దేశాలలో, దేనిలో కూడా, చట్టప్రకారం అలాంటి నాణేలు బంగారు నాణేలుగా మారకం పొందడానికి వీలులేదు. ఉభయదేశాలలోనూ,

* నివేదిక - పేరా 56

+ నివేదిక - పేరాలు 57-60

సమానప్రాతిపదికపై, అంతరింగిక అవసరాల మేరకు అవి, బంగారు నాణేలతో సరిసమానమైనట్టివే. అంతర్జాతీయ చెల్లింపుల నిమిత్తం మాత్రం ఫ్రాన్సు - అమెరికా రెండు దేశాలూ, అంతర్జాతీయ మారకపు సాధనం పైన - అంటే బంగారం మీదే ఆధారపడతాయి. అంతిమ స్థితిలో, విదేశీ మారకపు ద్రవ్యంగా ఉపయోగపడుతున్నటువంటి వారి బంగారు నాణేలు, ఆయా దేశాలలోని యావత్తు కరెన్సీ విధానాన్ని ఆంతరంగిక అవసరాల నిమిత్తం సాధారణ విలువను కాపాడుకొనగలుగుతున్నాయి.

"భారతదేశంలో కరెన్సీ ప్రశ్న ఇదివరకటి పేరాగ్రాఫులలో వివరించినట్లు, ఒక ప్రత్యేక పరిస్థితి కలిగిఉన్నందువలన, ఫ్రాన్సు, అమెరికాలలో అమలులో ఉన్న పద్ధతికన్నా విభిన్న పద్ధతిని మేం సూచించబోవడం లేదు, అంటే, రూపాయలకు బదులుగా బంగారు నాణేలను ఇవ్వవలసిన బాధ్యతను భారత ప్రభుత్వంపైన చట్టబద్ధంగా మోపడం లేదు. మరోమాటలో చెప్పాలంటే ఒకరకమైన కరెన్సీని కలిగిఉన్న వారు కోరినప్పుడల్లా దానికి మారుగా మరొక రకమైన దాన్ని చెల్లించాలని విధించడంలేదు. ఇటువంటి బాధ్యతను ప్రభుత్వంపై విధించినట్లయితే, క్షణం నోటీసుతో ముందుగా ఊహించుకొని నిర్ణయించుకొనడానికి వీలులేని మొత్తాలకుగాను బంగారాన్ని సమకూర్చుకొనవలసిన కర్తవ్యాన్ని భారత ప్రభుత్వంపైన మోపడంగా పరిణమిస్తుంది. మా అభిప్రాయంలో ఇటువంటి పరిస్థితిని అంగీకరించడం భావ్యం కాబోదు."

తమ అభిప్రాయాలకు సంబంధించి సంపూర్ణ విశ్వాసం ఉన్నప్పటికీ, భారీ మొత్తాలలో రూపాయిల చెలామణీని చూసి సందేహాస్పదులైనవారి భావనల పట్ల కమిటీవారు చాలా వరకు స్పందించారు.

"వెండి నాణేల తయారీ నిమిత్తం భారతదేశంలోని మింట్లను మూసివేసినంత మాత్రాన, శాశ్వతంగా, రూపాయిని, నిర్ణీత మూల్యానికై బంగారానికి మారకపు విలువగా పరిగణించేట్లు చేయగల నిర్బంధాన్ని ఆచరణలో ఎదుర్కొనవలసి రాగలదా?"

ఈ సందేహాలకు కమిటీ సభ్యులు ఎంతగా కదలిపోయారంటే, వారు ఈ విధంగా తమ అంగీకారాన్ని వ్యక్తంచేశారు.*

"రూపాయి యొక్క బంగారపు మూల్యాన్ని ప్రభావితం చేసే శక్తులు చాలా చిక్కులతోనూ, అవి పనిచేసే క్రమంలో అయోమయావస్థలోనూ కనిపిస్తున్నాయి. అందువల్ల, కేవలం వెండి నాణేల తయారీ నిమిత్తం మింట్లను మూసివేసినంత మాత్రాన, రూపాయి కరెన్సీపై అటువంటి నిర్బంధాలు, ఆచరణలో ఎదుర్కొనవలసి రాగలదని ఖచ్చితంగా మేము చెప్పలేకపోతున్నాము. వాటికున్న డిమాండుతో పోల్చినప్పుడు, ఏదో ఒక నిర్ణీతరేటుకు

* నివేదిక - పేరా 58

రూపాయిని, బంగారపు నాణేనికిగాను ఖచ్చితమైన మారకపు మూల్యంగా పరిస్థితి మారగలదని ఖచ్చితంగా చెప్పలేకపోతున్నాము."

ఇటువంటి పరిస్థితిని నివారించడానికి, భారత ప్రభుత్వం రూపాయిని బంగారంగా మార్పిడి చేసే బాధ్యతను భారత ప్రభుత్వం విదేశీ చెల్లింపుల నిమిత్తం, రూపాయి విలువ పడిపోయినప్పుడల్లా స్వీకరించాలని కమిటీ సూచించింది. ఇటువంటి సులభమైన పరిష్కారాన్ని సూచించిన తర్వాత భారత ప్రభుత్వం, మారకానికి అవసరం కాగల బంగారు నాణేల నిలువను ఎక్కడినుంచి సమకూర్చుకోవాలన్న ప్రశ్న ఉత్పన్నమైనది. అటువంటి బంగారపు నిలువలకోసం బంగారాన్ని అరువుతెచ్చుకోవడం ఒక మార్గం. అయితే ఈ ప్రతిపాదన ఎందుకోగాని కమిటీ వారికి నచ్చలేదు. బహుశా ఇదే నివేదికలో మరొక భాగంలో కమిటీ వారు ప్రభుత్వాన్ని ఈ దిగువ విధంగా నిందించినందు వలన కాబోలు.*

"తన అదుపులో ఉన్న వనరులను ఆచితూచి వాడవలసి ఉంటుంది. ఖచ్చితమైన పొదుపును పాటించి బంగారం విషయంలో తమ చెల్లింపు కర్తవ్యాలు పెరగకుండా పరిమితులు విధించుకోవాలి" అని "స్వర్ణ ప్రమాణాన్ని నెలకొల్పడానికైతేనేమి, కొనసాగించుకోవడానికైతేనేమి"+ లేదా "అరువు తెచ్చుకోవడం అనేది అనంతమైన విషయంకాగలదని భావించినందువల్లనూ కావచ్చు."

కమిటీవారు బంగారాన్ని అరువు తెచ్చుకునే ప్రతిపాదనను ఇష్టపడలేదు. అరువు తెచ్చుకోవడంద్వారా బంగారం నిలువలను పెంచుకొనకపోయినట్లయితే బంగారం నిలువలను పెంపొందించుకోవడానికి అనుసరించవలసిన ఇతర మార్గాలేమిటి? నిలువలను పెంపొందించుకునే ప్రత్యామ్నాయ మార్గాల సమస్య కమిటీకి చాలా కాలం వరకూ తలనొప్పిగా తయారై ఉంటుంది. బహుశా ఎవరో ఒక సభ్యుడు తన ఆలోచనా స్థాయి దిగజారిన క్షణంలో "రూపాయిలను తయారుచేసే అధికారాన్ని ప్రభుత్వానికి అప్పగించకూడదు? అలా చేసినట్లయితే అరువు మీద ఆధారపడకుండా సులభంగా బంగారు నిలువలను పెంచుకొనవచ్చుగదా! విదేశీ చెల్లింపులకు అవసరమయ్యే మారక ద్రవ్యాన్ని బంగారం రూపంలో పొందవచ్చును గదా!" అని ప్రతిపాదించే వరకూ కమిటీ వారి తలనొప్పి పరిష్కారం కాలేదు. ఈ ప్రతిపాదన ఎంతో ఆకర్షణీయంగా ఉండటంతో కమిటీ దీన్ని హృదయపూర్వకంగా ఆమోదించి, నివేదికలో పొందుపరచి, కొంతమేర అధిగమించగలిగినట్లు భావించింది. ఈ ప్రతిపాదనను ప్రస్తావించినప్పుడు ఉపయోగించిన భాష ఖచ్చితత్వాన్ని గమనించినప్పుడు కమిటీ వారు దీన్ని ఆమోదించడంలో ఏ మాత్రం పునరాలోచన చేసి ఉండరని తెలుస్తున్నది.

---

* నివేదిక, పేరా. 70.

+ నివేదిక జతచేసిన, కాంప్‌బెల్ హోలాండ్, మూర్, భిన్నాభిప్రాయాలు చూడండి. నివేదిక, పుట. 2.

రూపాయి నాణేలను ముద్రించి జారీ చేసే అధికారాన్ని ప్రభుత్వానికి కల్పించినప్పుడు, కమిటీవారి ఆలోచనా సరళిని ప్రభావితం చేసిన కారణాలు ఇవేనో కాదో ఖచ్చితంగా చెప్పజాలం. అయితే ఈ సిఫారసు పరిణామం ఎలా ఉండగలదో కమిటీ వారు గుర్తించలేదనేది మాత్రం వాస్తవం. రూపాయిలను తయారు చేసి, జారీ చేసే కార్యక్రమం యథావిధిగా కొనసాగినప్పుడు, స్వర్ణ ప్రమాణానికి, బంగారు కరెన్సీకి ఏ గతిపట్టగలదనేది మొదటి అంశం. ఒక వైపు స్వర్ణ ప్రమాణం, బంగారు కరెన్సీ తమ లక్ష్యం అని చెపుతూనే, మరొక వైపు రూపాయలను తయారుచేసి జారీచేసే అధికారాన్ని ప్రభుత్వానికి అప్పగించిన కమిటీ వారి సిఫార్సులకు ఏమైనా ప్రతిష్ఠ ఉంటుందా? 1819 మార్చి 25న బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండు డైరెక్టర్ల మండలి అత్యంత నీచమైన తీర్మానాన్ని ఆమోదించినప్పుడు బెగెహాట్ వ్యక్తం చేసిన అభిప్రాయం కన్నా అధిక ప్రతిష్ఠ కమిటీవారికి ఉంటుందా?

"కొంత మంది గట్టిగా వాదిస్తున్న విధంగా, మారక ద్రవ్యంలో అనుకూలమైన వైఖరి సాధించాలంటే బ్యాంకు జారీ మొత్తాలను తగ్గించుకోవాలన్న అభిప్రాయాన్ని డైరెక్టర్లకోర్టు అంగీకరించక తప్పడంలేదు. ఫలితంగా అమూల్యమైన లోహం భారీగా వచ్చి చేరకుండా నిరోధించడం సాధ్యపడుతుంది. అయితే ఇటువంటి అభిప్రాయానికి గట్టిపునాదులేవీ డైరెక్టర్ల మండలికి కనిపించలేదు."

డైరెక్టర్ల అభిప్రాయాలు వాటి అవిజ్ఞత విషయంలో అత్యంత ప్రామాణికమైనవైతే, ఫౌలర్ కమిటీ అభిప్రాయాలేమన్నా తక్కువ తిన్నాయా? ఈ రెండింటి మధ్య తేడా ఏమన్నా ఉన్నదా? తీర్మానంలో పొందుపరచిన భావనలపై వ్యాఖ్యానిస్తూ బెగెహాట్, ఫౌలర్ కమిటీ సిఫార్సుల కంటే ఇవి భిన్నమైనవి కావంటూనే, బ్యాంకు డైరెక్టర్ల అవిజ్ఞతను మనం మన్నించడానికి కొన్ని బయటి కారణాలను ఏకరువు పెట్టారు. ఆర్థిక పరమైన కార్యకారణవాదం అయోమయమైన స్థితిలో ఉన్నకాలంలో ఉన్నవారు బ్యాంకు డైరెక్టర్లు. కాగితపు కరెన్సీతో సంపూర్ణంగా సంతృప్తి చెందినటువంటి డైరెక్టర్లకు "బంగారం భారీగా చెలామణి" కావాలన్న కోరికకూడా ఉండేదికాదు. ఫౌలర్ కమిటీవారిని మన్నించడానికి ఈ పరిస్థితులేవీ ఉపకరించబోవు. బ్యాంకు డైరెక్టర్లు వ్యక్తంచేసిన అభిప్రాయాలకు పూర్తిగా భిన్నమైనటువంటి సూత్రం, వ్యవస్థీకృతమైన తర్వాతికాలంలో వీరు తమ సిఫార్సులను రూపొందించారు. భారతదేశపు కరెన్సీలో బంగారం విరివిగా చెలామణికావాలన్న కోరిక వారికి ఉండేది కాదన్నది కూడా వాస్తవం కాదు. అందుకు భిన్నంగా వారు కోరుతుండిన పరిస్థితే అది. అందువల్ల తాము ఉపయోగించే పదాలను వారు ఆచితూచి ఉపయోగించి ఉండవలసింది. తమ ప్రధాన లక్ష్యాన్ని దెబ్బతీసే సిఫార్సులను చెయ్యకుండా ఉండవలసింది. గ్రెషమ్ సూత్రం అని ప్రచారమైన మౌలిక సూత్రంపట్ల వారు తగినంతగా శ్రద్ధవహించి పరిశీలించి ఉండవలసింది. కమిటీవారు తమ అవిజ్ఞతను ప్రదర్శించుకోవడమేకాక, నివేదికలో మొదటి భాగంలో నిర్ణయించుకున్నటువంటి మౌలిక లక్ష్యాన్నే విఫలం చేసుకున్నారు.

రూపాయలను తయారు చేసి జారీ చేసే అధికారాన్ని ప్రభుత్వానికి అప్పగించవలసిన అవసరమున్నదా? కమిటీవారు నిర్ణయించవలసి ఉన్నటువంటి సమస్య స్వభావం ఏమిటి? మరొకసారి దాన్ని పేర్కొందాం. "1892 లో భారత ప్రభుత్వం తమకు సమర్పించిన ఒక ప్రతిపాదనను హెర్షల్ కమిటీవారు* సవరించడం ద్వారా, ఒక మినహాయింపును పొందుపరిచారు. ఆ మినహాయింపు ప్రకారం భారతదేశంలోని మింట్లు ప్రజలకు మూసి వేసినప్పటికీ, రూపాయిలను తయారు చేయించుకోవడానికి ప్రభుత్వానికి అందుబాటులో ఉంటాయి. ఈ మినహాయింపును అనుసరించి, కమిటీవారు తీవ్రమైన సర్వేక్షణలు జరిపినప్పటికీ, వారు పరిశీలించినటువంటి ద్రవ్య విధానాలలో, కరెన్సీ - బంగారంతో తన దామాషా విలువను, బంగారం నిలువలు స్వల్పంగా ఉన్నా, బొత్తిగా లేకపోయినా, ఎలా నిలబెట్టుకోగలిగాయన్న రహస్యాన్ని అర్థం చేసుకోనేలేదని తేటతెల్లమవుతున్నది. ఈ దామాషాను నిలబెట్టుకోగలగడానికి కారణం జారీలపై ఉండే పరిమితులేనన్న వాస్తవాన్ని కమిటీవారు అర్థం చేసుకొని ఉండినట్లయితే, వారు పొందుపరచిన మినహాయింపును పొందుపరచి ఉండేవారుకాదు. ఈ మినహాయింపు ఎంత అనాలోచిమైనదైనప్పటికీ, కమిటీవారి పొరపాటును క్షమించవచ్చు. ఎందుకంటే, మింట్లు మూసివేసినందువల్ల హఠాత్తుగా కరెన్సీ కుచించుకుని పోయే ప్రమాదమున్నదని వారు భయపడ్డారు. బంగారాన్ని లీగల్ టెండర్‌గా ప్రకటించి ఉండలేదు కనుక, అవసరమైన చేర్పులను కరెన్సీకి చెయ్యడానికి ఏర్పాట్లు చేయవలసిన అగత్యం వారికున్నది. ప్రభుత్వానికి రూపాయిలను తయారుచేసి జారీచేసే అధికారాన్ని అప్పగించినట్లయితే తమ లక్ష్యాన్ని సాధించుకోవచ్చునన్న అభిప్రాయానికి వారు వచ్చి ఉంటారు. అయితే అదనపు ద్రవ్యం యొక్క ఆవశ్యకత కొంతకాలంవరకూ ప్రభుత్వాని అదృష్టవశాత్తూ రాలేదు. 1898 వరకూ అటువంటి ఆవశ్యకత రాలేదు కనుక ఆ అధికారాన్ని వినియోగించుకోవలసిన అవసరమూ రాలేదు. అయితే ఆ అధికారాన్ని వినియోగించుకోవలసిన ఆవశ్యకత వచ్చి పడినప్పుడు, పైన వివరించిన మాదిరిగా, ప్రభుత్వం దాన్ని వినియోగించు కోవడానికి నిరాకరించింది. భారత కరెన్సీకి అదనపు మొత్తాలను, రూపాయి నాణేలను ముద్రించడం ద్వారాకాక, బంగారాన్ని విరివిగా చెలామణి చెయ్యడంద్వారా సమకూర్చాలన్న అభిప్రాయాన్ని పట్టుకుని కూచున్నది. అవసరమైన అదనపు మొత్తాలను రూపాయి నాణేలను ముద్రించడం ద్వారా సమకూర్చుకోవడం సురక్షితంగానూ, గిట్టుబాటుగానూ ఉంటుందని ప్రభుత్వాన్ని ఒప్పించితీరాలని పట్టుదలతో వాదించిన శ్రీ లిండ్సే అభిప్రాయాలను వ్యతిరేకించింది భారత ప్రభుత్వమే. అదనపు మొత్తాలను బంగారు నాణేలను విరివిగా చెలామణి చెయ్యాలని వాదిస్తున్న భారత ప్రభుత్వానికీ - కాదు రూపాయి నాణేలను ముద్రించడం ద్వారా సమకూర్చాలని వాదిస్తున్న శ్రీ లిండ్సేకూ మధ్య తగాదాను పరిష్కరించడానికి, ఫౌలర్ కమిటీని నియమించారు. బంగారాన్ని విరివిగా చెలామణి

* పైన IVవ అధ్యాయం చూడండి - పు. 471.

చేయడం ద్వారా కాక, రూపాయి నాణేలను ముద్రించడం ద్వారా అదనపు నిధులను సమకూర్చుకోవడానికి భారత ప్రభుత్వం ఇష్టపడినట్లయితే, ఫౌలర్ కమిటీని నియమించవలసిన అవసరమే వచ్చి ఉండేది కాదు. ఆ మేరకు అధికారాన్ని భారత ప్రభుత్వానికి హెర్షల్ కమిటీవారు అదివరకే ఇచ్చి ఉన్నారు. అలా లభించిన అధికారాన్ని వినియోగించుకోవడానికి భారత ప్రభుత్వం ముందుకు రానందువల్లనే నూతన కమిటీకి విజ్ఞప్తి చేసుకొనవలసి వచ్చింది. ద్రవ్య సరఫరాలో ఏర్పడిన క్లిష్టపరిస్థితి దృష్ట్యా కౌన్సిల్‌ని విస్తృతపరచడం ఎలాగన్న తక్షణ సమస్యను పరిష్కరించడానికి కమిటీవారు తమ నివేదికలో ఒక భాగంలో బంగారాన్ని చట్టబద్ధమైన కౌండరుగా ప్రకటించాలని సూచించి సమస్యను పరిష్కరించారు; ఫలితంగా ప్రభుత్వానికి బాకీ చెల్లించవలసిన పౌరుడెవరైనా సరే, రూపాయల్లో చెల్లించలేకపోయినప్పుడు బంగారు కౌన్సిల్‌లో చెల్లించడానికి వీలు కలిగింది. బంగారాన్ని సాధారణ మారకపు మాధ్యమంగా అంగీకరించినప్పుడు, రూపాయి నాణేలను ముద్రించి సరఫరా చెయ్యాలన్న ప్రతిపాదన, అనవసరమైనది కావడం లేదా?

ఇక మూడో అంశం. రూపాయి విలువను పరిరక్షించడానికని, బంగారు నిలువలను రూపొందించుకునే మాధ్యమంగా రూపాయిలను విరివిగా ముద్రించి చెలామణి చేసే ప్రతిపాదన సమర్థనీయమైనదా? రూపాయి విలువను పరిరక్షించడానికి తీసుకొనవలసిన ప్రధాన చర్యలలో ఒకటి, రూపాయిల జారీ పైన పరిమితులను విధించి అమలుజరపడం. షిల్లింగు మూల్యాన్ని పరిరక్షించడంలో, జారీపైన విధించిన పరిమితులు ఎంత బాగా ఉపకరించాయో వివరించేప్పుడు కమిటీవారు, అత్యంత మేధావులుగా ప్రవర్తించారు. అయితే సంఖ్యాపరంగా పరిమితంగాఉంటూకూడా షిల్లింగును కొనసాగించడం ఎలా సాధ్యమైందో కమిటీవారు ఏ మాత్రమన్నా అర్థం చేసుకున్నారా? లీగల్ కౌండర్ పైన పరిమితి విధించడం కాక, మొత్తం రాని మీద పరిమితి విధించడమే వాస్తవమైనట్లయితే, షిల్లింగులను అపరిమిత సంఖ్యలో ఎందుకు జారీ చెయ్యలేదు? షిల్లింగులను ముద్రించడం కూడా రూపాయిలను ముద్రించడమంత లాభదాయకం. మరి బ్రిటిష్ ప్రభుత్వం షిల్లింగులను అపరిమిత సంఖ్యలో ముద్రించి ఎందుకు జారీ చెయ్యలేదు? అపరిమిత సంఖ్యలో షిల్లింగులను చెల్లించడం సాధ్యం కాదు కనుకనే. ప్రభుత్వం కనుక, తమ ఖజానా ఛాన్సలర్లకు క్యాబినెటు మంత్రులకూ, అసంఖ్యాకులైన అధికార్లకూ, గుమాస్తాలకూ షిల్లింగులలో చెల్లింపులు చెయ్యడం, తర్వాత వారు ఆ షిల్లింగులను మార్కెటుల్లో, కిరాణా దుకాణాల్లో, పాలబూతుల్లో, మాంసం దుకాణాల్లో, మద్యం కొనుగోళ్ళలో చెల్లించడానికి వీలయ్యేటట్లయితే, షిల్లింగులను అత్యధికంగా జారీచెయ్యడాన్ని ఎవరూ అడ్డుకునేవారు కాదు. షిల్లింగులను అపరిమిత సంఖ్యలో చెల్లించడం ఎవరికీ సాధ్యపడేది కాదు కనుక, ఎవరూ అపరిమిత సంఖ్యలో షిల్లింగులను కలిగి ఉండటానికి ఇష్టపడేవారు కాదు. టోకు మార్కెటు లేదు కనుక, మరో మాటలో చెప్పాలంటే, చట్టబద్ధమైన కౌండరు పైన పరిమితులు ఉన్నందువలన, షిల్లింగులను అధికంగా జారీ చెయ్యడానికి ప్రభుత్వం పూనుకునేది కాదు. అందువల్ల చట్టబద్ధమైన కౌండరు పైన

పరిమితి ఉండటానికీ, పిల్లింగు మూల్యం సురక్షితంగా కొనసాగడానికి మధ్య ఎటువంటి సంబంధమూ లేదన్న కమిటీవారి వాదన సరైనది కాదు. పైగా, టోకెన్ నాణాల జారీపైన విధించిన పరిమితే దాని మూల్యాన్ని పరిరక్షించే ప్రధాన సాధనం. అటువంటి పరిమితిని ప్రభావవంతం చేసే సాధనం దాని చట్టబద్ధమైన కొండరుపై పరిమితి విధించడమే.

మారకపు సామర్థ్యాన్ని గురించి కమిటీ నాకు వ్యక్తం చేసిన అభిప్రాయాలు కూడా అయోమయంగానే ఉన్నాయి. అమెరికా, ఫ్రాన్సుదేశాలకు ఏది సరిపోయిందో భారతదేశానికి కూడా అదే సరిపోగలదన్న వాదన గ్రుడ్డివాదు, మరో గ్రుడ్డివానికి దారి చూపించడం వంటిదే.

"ఆ దేశాల విదేశీ మారకద్రవ్యంగా వినియోగపడుతూ వారి కరెన్సీని ఆంతరంగిక అవసరాల నిమిత్తం సాధారణ విలువతో పరిరక్షిస్తున్నది" బంగారమే కాని, దాని మారకపు సామర్థ్యం కాదని వాదించడం తప్పుడు వాదనే, పరిస్థితికి పూర్తిగా భిన్నమైనది. తమ కరెన్సీలను పరిరక్షించడానికి ఫ్రాన్సు అమెరికాలకు మారకపు సామర్థ్యం అవసరం లేదు. సిల్వర్ ఫ్రాంక్‌గానీ, సిల్వర్ డాలర్‌గానీ, చెలామణి దృష్ట్యా పరిశీలించినప్పుడు అతి స్వల్ప పరిమాణంలో ఉండేవి. ఆ దేశాలలో జారీపై విధించిన పరిమితి ఫలితంగా, బంగారు నాణేల భారీ మొత్తాల చెలామణిని తట్టుకుని ఆయాదేశాల కరెన్సీలకు రక్షణ లభించడమే కాక, ఆ దేశాలలో నిలువగా ఉన్నటువంటి బంగారాన్ని యథాతథంగా అట్టిపెట్టుకోవడానికి వీలు కలిగింది. అందువల్ల ఈ కమిటీవారు దీర్ఘ సమాసాలతో నిండిన విషయపరిజ్ఞానం లేనటువంటి చర్చలలో కొట్టుకొనిపోకుండా, రూపాయిల జారీని పరిమితం చెయ్యడానికి ఇతర మార్గాలున్నంత కాలం, రూపాయికి సంబంధించినంత వరకు కొండరుపై పరిమితి విధించవలసిన అవసరంగానీ, మారకపు సామర్థ్యంగానీ అనవసరమని నిర్ణయించి ఉండవలసింది. చట్టబద్ధమైన కొండరుపై పరిమితి విధించడంగానీ, మారకపు సామర్థ్యం గానీ ఎప్పుడు అవసరమౌతాయి? జారీపై పరిమితి విధించే మార్గాలుగా ఇవి ఉపయోగపడతాయి కనుక జారీపైన పరిమితిని ఇతర మార్గాల ద్వారా విధించడానికి అవకాశం ఉన్నప్పుడు, మారకపు సామర్థ్యాన్ని గానీ, చట్టబద్ధమైన కొండరుపై పరిమితిని గానీ ఏ లక్ష్యం కోసం కోరడం జరిగిందో ఆ లక్ష్యం సాధించినట్లే కద! మింట్లను మూసివేయడం రూపాయిల పరిమాణాన్ని పరిమితం చేసినట్లు కాదా? మింట్లను మూసివేయడం అనేది, రూపాయిల జారీని పరిమితం చెయ్యడానికి కాకపోయినట్లయితే మరేమిటవుతుంది? కాగిత కరెన్సీని నియంత్రించే విషయంలో అత్యంత ప్రసిద్ధమైన పద్ధతి - నిశ్చిత మొత్తంలో జారీ పద్ధతిని, మింట్లను మూసివేయడం ద్వారా సాధించినట్లు కాదా? అదే ఇది అని ఖచ్చితంగా చెప్పవచ్చు. కాదనడానికి అవకాశం లేదు. దేశంలో ఆంతరంగిక చెలామణి నిమిత్తం అవసరమైన రూపాయల పరిమాణం, అప్పటికి చెలామణిలో ఉన్న రూపాయల పరిమాణం కన్నా మించి ఉంటుందా అనేది తేల్చవలసిన సమస్య. అవసరమైన కనీస మొత్తంకన్నా చెలామణిలో ఉన్న రూపాయల

మొత్తం అధికం కావచ్చునని భారత ప్రభుత్వం ముందుగా ఊహించినందువల్లనే, దాన్ని అధిగమించడానికి తగిన ఏర్పాట్లు చేసింది. 1898 మార్చి 3వ తేదీ నాటి తమ డిస్పాచ్‌లో భారత ప్రభుత్వం తమ పథకాలను విపులీకరిస్తూ ఇలా అభిప్రాయపడింది:-

"9. ..... ఈ వైఫల్యానికి (రూపాయి మారకపు విలువను కాపాడుకొనలేకపోవడం) ప్రధానకారణం, మింట్లను మూసివేయకముందు రూపాయల చెలామణీ ఎంత విరివిగా కొనసాగిందంటే, వర్తకానికి అవసరమైన మొత్తాలను సమృద్ధిగా సమకూర్చడమే కాక, బంగారం రూపంలో అదనంగా కరెన్సీని చేర్చవలసిన ఆవశ్యకత ఏమాత్రం లేకుండా విస్తరించిందని ఇప్పుడు మాకు తెలిసివచ్చింది..... రెండు దేశాల మధ్య నిర్ణీత మారకపు ధరకు, అవసరమైన ముందు షరతు ఏమిటంటే, ఒక దేశపు కరెన్సీ మిగతా దేశపు కరెన్సీ కన్నా అత్యధిక పరిమాణంలో పెరిగిపోయినప్పుడు, ఈ అదనపు అత్యధిక ప్రమాణాన్ని కొంతకాలం వరకూ నాణేలను ఉపసంహరించుకోవడం ద్వారా సర్దుబాటు చెయ్యడం. అందువల్ల దేశం బయట సమానమైన విలువ లేనటువంటి రూపాయి నాణేలతోనే మన కరెన్సీ విధానం నిండిపోకుండా, మిగతా చోట్ల విలువైన నాణెంగా ఉపయోగపడే సామర్థ్యం ఉన్నటువంటి బంగారు నాణేలతో కూడా నింపాలని, ఫలితంగా దాని అవసరం ఉన్న చోటికి అది సహజ ప్రవాహంలా చేరిపోయే పద్ధతిని ప్రవేశపెట్టాలని భావిస్తున్నాము. ప్రస్తుతం మనకున్న మొత్తం రూపాయి కరెన్సీ 120 కోట్ల మేరకు ఉండగలదని అంచనా, దీనికి అదనంగా మరో పదికోట్ల కరెన్సీ నోట్లను చెలామణికి తేవలసిఉన్నది.

"10. రూపాయి నాణేల లావాదేవీల ఆధిక్యాన్ని తగ్గించాలంటే ఏ మేరకు వాటి చెలామణిని ఉపసంహరించుకోవాలో తేల్చడానికి ఖచ్చితమైన అంచనాలు అసాధ్యం. అనుభవం ద్వారా అంచనా వేసుకుని ఈ పనికి ఉపక్రమించవలసి ఉంటుంది... అయితే నిర్వహణను అదుపులో ఉంచుకోగల ప్రమాణాలను నిర్ధారించుకోవడానికి కొన్ని పద్ధతులున్నాయి. మన ట్రెజరీలల్లో దాచిపెట్టిన మొత్తాలతో సహా, దాదాపుగా ఈనాడు 24 కోట్ల కరెన్సీ నోట్లు చెలామణిలో ఉన్నాయి. ఒక వేళ ఈనాడు కరెన్సీ నోట్ల రూపంలో చెలామణిలో ఉన్న మొత్తాన్నంతటినీ, 16,000,000ల పౌన్ల బంగారు నాణేలుగా మార్చినట్లయితే, వాస్తవంగా చెలామణిలో మొత్తాలతో సమానమైన భాగమైనా లేకుండా భారతీయ వర్తకం కొనసాగడం అసంభవం కాగలదనిపిస్తుంది. మరొక విధంగా చెప్పాలంటే, ఎగుమతి ప్రవాహాన్ని నిరోధించగలిగేవిధంగా రూపాయి విలువను బలవంతంగా పరివర్తనం చెయ్యకుండా, అట్టి బంగారు నాణేల మొత్తాన్ని దేశం బయట చెల్లింపులకు వాడటం అసాధ్యం. మారకపు స్థిరమూల్యాన్ని 16 పౌన్లుగా కొనసాగించాలంటే, బంగారు నాణేలుగా మార్చదగిన మొత్తం రూపాయల విలువ, పరిమితులను అధిగమించిన తర్వాత 24 కోట్ల రూపాయల మేర ఉండగలదన్న మాట. పోల్చదగిన అదే విలువలో బంగారు నాణేల చెలామణిని సాగించాలి. బహుశా వాస్తవంగా అవసరమైన మొత్తం ఇంతకన్నా చాలా తక్కువగానే ఉండవచ్చు.

"11. చెలామణీని తగ్గించడానికి 1893లో అనుసరించిన పద్ధతినే తిరిగి అనుసరించవచ్చు. మన సాధారణ నిలువలకు మించి, 20 కోట్లు అధికంగా సమకూరే వరకు కౌన్సిల్ బిల్లులను ఉపసంహరించుకోవడం (రాబట్టుకోవడం) నిలిపివేయాలి, అయితే ఈ పద్ధతి అధికవ్యయంతో కూడినదేకాక, మనం విశ్వసించినట్లు ప్రభావవంతం కానటువంటిది కూడాను. 20కోట్ల రూపాయల మొత్తాన్ని శాశ్వతంగా నిలువ ఉంచినందువల్ల దానిపై వడ్డీని నష్టపోవలసి వస్తుందనేది మొదటిది. ఉపసంహరణలను నిలిపివేసుకున్న సమయంలో ఇంగ్లాండునుండి అరువు తీసుకున్న బంగారంపైన వడ్డీ చెల్లించవలసి వస్తుంది. నిలువ ఉండిపోయిన వెండి నాణేల రాసులు సర్వదా మారకపు విపణిలో ఆటంకాలు కలుగజేస్తూనే ఉంటాయనేది రెండవది. రూపాయి భవితవ్యం విషయంలో ఎటువంటి విశ్వాసాన్నయినా కలుగచేయకుండా ఈ పరిస్థితి అడ్డుపడుతూ ఉంటుంది. ఈ మొత్తాన్ని చెలామణినుంచి ఉపసంహరించుకోవడంతో బాటు, మనం అనుసరించే పద్ధతులద్వారా మన ఉద్దేశం, రూపాయి, నాణెంగా చెలామణి కావడం ఇక ముందు ఉండదని, దాని స్థానంలో బంగారు నాణేలు చెలామణికి రాగలవని నమ్మకం కుదిరించవలసి ఉంటుంది. మొదట (అరువు తేవడం ద్వారా) అవసరమైన బంగారు నిలువలను సమకూర్చుకున్న అనంతరం, వెండి స్థానాన్ని ఆక్రమించుకోవడానికీ, మన చర్యలపట్ల విశ్వాసాన్ని ప్రోదిచెయ్యడానికీ, ఉభయతారకంగా నాణేల రూపంలో ప్రస్తుతం ఉన్న వెండినంతటినీ కరిగించాలనేది మా ప్రతిపాదన."

కమిటీవారు నివేదిక సమర్పించిన సమయంలో చెలామణిలో ఉన్నటువంటి రూపాయల మొత్తం అత్యధికంగా ఉండేది కాదు. మారకం పెరుగుతూ ఉండటాన్ని, బంగారం ప్రవాహం వలె వచ్చి చేరుతూ ఉండటాన్ని గమనించినట్లయితే ఈ విషయం రుజువవుతుంది. అందువల్ల మింట్లను మూతవేయడం ఫలితంగా ప్రభావవంతమైన పరిమితి విధించడమైందనడంలో సందేహం లేదు. ఈ విషయాన్ని కమిటీవారు కూడా ఒప్పుకున్నారు. రూపాయిల చెలామణిపైన, మింట్లను మూతవేయడం ప్రభావవంతమైన పరిమితిగా పనిచేసి ఉండకపోయినట్లయితే మరో మార్గం ఏమున్నదో కూడా పరిశీలించాలి గదా! విదేశీ చెల్లింపులకు హామీని సమకూర్చడానికి బంగారు విలువలను సమకూర్చే పథకం, రూపాయి నాణేలను విరివిగా ముద్రించి జారీ చేయడంద్వారా బంగారాన్ని సమకూర్చుకున్నట్లయితే ఈ లక్ష్యాన్ని సాధించడం సంభవమా? రూపాయల పరిమితి, షిల్లింగు విలువను పరిరక్షించిన మాదిరి గానే రూపాయి విలువను పరిరక్షించేట్లయితే, అత్యధికం కాకపోయినా మరీ ఎక్కువ సంఖ్యకు చేరుకున్న రూపాయిల చెలామణీని, మరిన్ని రూపాయి నాణేలను ముద్రించి జారీ చేసేందుకు ప్రభుత్వాన్ని అనుమతించి, బంగారం నిలువను సమకూర్చుకోవడం ద్వారా రూపాయిల చెలామణీని పరిమితం చేయడం సాధ్యం కాగలదా?

ఫౌలర్ కమిటీ నివేదికను ఆగ్రహం చెందకుండా చదవడం కష్టసాధ్యం. రూపాయిలను ముద్రించి జారీ చేయడానికి అనుమతించడం ఏ విధంగా చూసినప్పటికీ దుష్టమైన ఆలోచనే.

నిజమైన స్వర్ణ ప్రమాణానికి అది గొడ్డలిపెట్టు. ద్రవ్యపరమైన ఇబ్బందులను అధిగమించడానికి ఉపకరించేది కాదు; రూపాయి విలువను దిగజార్చే దురుద్దేశంతో చేసిన సూచన. స్వర్ణ ప్రమాణాన్ని, బంగారు కరెన్సీని సాధించాలన్న చిత్తశుద్ధి కమిటీవారికి ఉన్నట్లయితే, తమకా లక్ష్యం ఉన్నట్లు కమిటీవారు అసందిగ్ధంగా ప్రకటించారు, రూపాయి నాణేలను ముద్రించడాన్ని సంపూర్ణంగా నిలిపివేయడంతో బాటు, ప్రభుత్వం బంగారు నాణేలకు బదులుగా రూపాయి నాణేలను మారకం ఇవ్వగలదన్న ప్రకటనను ఉపసంహరించుకొని ఉండవలసింది. ఇందులో విఫలమైనందువల్ల, సమర్థమైన ద్రవ్యవిధానం లేకుండా దేశాన్ని కొల్లగొట్టడంతో బాటు, ఉద్దేశం లేకపోయినప్పటికీ, కాగితపు కరెన్సీతో సహా, భారతదేశపు కరెన్సీ విధానం యావత్తునూ, మారకానికి పనికిరాని రూపాయి పునాదులపైన నిర్మించింది. హెర్స్‌బెల్ కమిటీవారు, చొప్పించిన హానికరమైనటువంటి షరతు, ఫౌలర్ కమిటీవారు ఆమోదించినటువంటి షరతు - బంగారానికి బదులుగా రూపాయిలను చెల్లించడానికి ప్రభుత్వం సర్వదానిద్ధంగా ఉండాలనే దాని ప్రాధాన్యాన్ని చాలా కొద్దిమంది మాత్రమే గమనించి వుంటారు. ఈ షరతు చేర్చడంలో ఉద్దేశం కేవలం భారత ప్రభుత్వ అధికారాన్ని, బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండు అధికారంవలె కప్పిపుచ్చడానికి, మారకానికి పనికిరాని రూపాయి కరెన్సీ అపరిమిత లీగల్ టెండరుగా జారీచేసే అధికారం - బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండుకు, మారకానికి పనికిరాని నోట్లను అపరిమితంగా జారీ చేసే అధికారం కల్పించినట్లు, కల్పించడం వరకే పరిమితం. సరైన దిశలో చేపట్టవలసిన చర్య ఈ నివేదికను బుట్టదాఖలు చేసి, పైన పేర్కొన్న డిస్పాచ్‌లో భారత ప్రభుత్వం ప్రతిపాదించిన సమర్థవంతమైన ప్రతిపాదనకు వెళ్లడమే. ప్రాథమిక షరతు రూపాయి నాణేల ముద్రణనూ, జారీని నిలిపివేయడం; ప్రజల కొరకు మింట్లను మూసివేయడంతో సరిపోదు. రూపాయికి ఏ మేరకు బంగారం విలువ ఉండాలని కాంక్షిస్తున్నామో, దాన్ని బట్టి రూపాయి నిలువల్లోని కొంత భాగాన్ని కరిగించడమో కాదో నిర్ణయించుకొనవలసి ఉంటుంది. రూపాయి నాణేల మొత్తం కుదింపు ప్రమాణాన్ని ఒక్కసారి నిర్ణయించుకున్న తర్వాత, ముమ్మందు రూపాయి నాణేల తయారీని పూర్తిగా నిలిపివేసిన తర్వాత భారతదేశం, దేశం లోపలికి బంగారం రావడం, దేశం నుంచి బంగారం పోవడం అనేవి స్వేచ్ఛగా కొనసాగడం ప్రారంభమై, సమర్థవంతమైన స్వర్ణ ప్రమాణాన్ని సాధించగలుగుతుంది. లీగల్ టెండరుగా రూపాయి విలువను తగ్గించవలసిన అవసరంగానీ, దాని మార్పిడికి ఏర్పాట్లు చెయ్యవలసిన అవసరంగానీ రాదు. దాని విలువ, దాని పరిమాణాన్ని పరిమితం చెయ్యడం వలన, శక్తిని పుంజుకొని స్థిరంగా కొనసాగితీరుతుంది. అయితే కనీస గిరాకీ కన్నా, సర్వదా, తక్కువ పరిమాణంలో దాని చెలామణీని తగ్గించవలసి ఉంటుంది.

ప్రస్తుతం అమలులో ఉన్న రూపాయి కరెన్సీ విధానాన్ని సమర్థించినవారు, అది ప్రారంభమైనప్పటి నుంచీ కూడా ఇది పొదుపైన పద్ధతి అని, భద్రమైన పద్ధతి అని సమర్థిస్తూ వచ్చారు. భద్రమైన విధానం అనేది, బంగారం దృష్ట్యానూ, వస్తువుల దృష్ట్యానూ పరీక్షకు నిలిచింది. ఈ అధ్యాయంలోనూ, ఇదివరకటి అధ్యాయంలోనూ అందుకు సంబంధించిన

కారణాలను విశ్లేషించడం జరిగింది. భద్రమైన కరెన్సీని రూపొందించడానికి అవసరమైన లక్షణాలలో, ఈ కరెన్సీకి ఉన్న లోపాలేమిటో వివరించడం జరిగింది. ఇప్పుడు మనం, ఇది ఏ మేరకు పొదుపైనదో పరిశీలిద్దాం. నిజంగానే ఇది పొదుపైనదైనట్లయితే, దాన్ని వ్యతిరేకించే వారికి భిన్నంగా చేసే వాదనకు బలమైన ఆధారం అయితీరుతుంది. రూపాయి కరెన్సీద్వారా సాధించిన పొదుపును గురించి మనం ఇప్పుడు పరిశీలిద్దాం.

కెమ్మరర్ ఇలా రాశారు.*

"మారకానికి అనువైన ద్రవ్యం, అతి విలువైన లోహాలను పొదుపుచేయడంద్వారా సమాజంలో పొదుపును పెంపొందించి, తన ఉనికిని - సార్థకం చేసుకుంటూ వుంటుంది. ఒకవేళ కాగితపు ద్రవ్యాన్ని లేదా టోకెను ద్రవ్యాన్ని ప్రాథమిక ద్రవ్యానికి మారుగా బదిలీ చేసుకోవడం వీలైనట్లయితే, వాటి మారకం వలన అతి విలువైన లోహాలకు గిరాకీ తగ్గిపోతుంది. ప్రతిపాదించిన టోకెను ద్రవ్యాన్ని తయారుచెయ్యడానికి ఉపయోగించిన లోహపు - విలువకూ, దాన్ని విడిపించుకోవడానికి చెల్లించవలసిన ప్రాథమిక ద్రవ్యానికీ గల సంబంధం మేరకు ఈ గిరాకీ పడిపోతుంది. అతి విలువైన లోహాలు ఈ విధంగా పొదుపైనప్పుడు, మార్కెట్లలో సరఫరా పెచ్చు పెరిగిపోతుంది."

[ఈ సరఫరా విదేశాలకూ - కళాసృష్టికీ వినియోగపడుతుంది. దేశంలో ద్రవ్యేతర సంపద సమానస్థాయిలో పెంపొందుతుంది. పొదుపు చేసిన లోహం రూపంలో సమకూడిన బంగారం, సమాజానికి సమకూరిన నికరలాభం.]

ఇటువంటి ప్రయోజనమే మారక సామర్థ్యం లేని ద్రవ్యానికికూడా ఉంటుందని కెమ్మరర్ అంటారు. మారకపు నిధి నిమిత్తంకూడా ప్రాథమిక ద్రవ్యాన్ని వినియోగించుకొనవలసిన అవసరం లేదు కనుక ఈ ప్రయోజనం మరింత అధికస్థాయిలో ఉంటుంది. మారకపు సామర్థ్యం ఉన్నటువంటి ద్రవ్యానికి ఇటువంటి ప్రయోజనం ఉండదు. ఇటువంటి అభిప్రాయాలవల్ల, ప్రొఫెసర్ కీన్స్ భారత కరెన్సీ విధానం అర్థశాస్త్రంలోనే అద్భుతం అన్న అభిప్రాయానికి రావడానికి దోహదం చేసింది. మిగిలిన అభివృద్ధి చెందిన దేశాలు కూడా ఈ పద్ధతిని అనుసరించడం మంచిదని ఆయన అభిప్రాయపడ్డారు. అయితే ప్రొఫెసర్ కెమ్మరర్ గానీ లేదా ప్రొ. కీన్స్‌గానీ వచ్చిన నిర్దాక్షిణ్యపు అంచనాలనూ, మారక సామర్థ్యం లేనటువంటి కాగితపు కరెన్సీని ఏదేశమైనా అనుసరించినట్లయితే అత్యంత పొదుపు పాటించినట్లు కాగలదన్న వారి సూచనలనూ మనం అంగీకరించకూడదు. మనం ఇక్కడ తెలుసుకోవలసినదల్లా రూపాయి కరెన్సీ పొదుపైనదేనా కాదా అన్న విషయం మాత్రమే. రూపాయి రూపుదాల్చే ప్రక్రియను కనుక మనం జాగ్రత్తగా విశ్లేషించినట్లయితే, భారతీయ కరెన్సీ పొదుపైనదన్న అభిప్రాయాన్ని పట్టించుకోవలసిన అవసరం లేదని తేలుతుంది. సెక్రటరీ ఆఫ్ స్టేట్‌కు

* ధరల దృష్ట్యా ద్రవ్య - పరపతి సాధనాలు. పుట. 63

ఆయన కౌన్సిల్ బిల్లులను చెల్లించడానికి లండన్‌లో బంగారాన్ని అప్పగించవలసి ఉంటుందనేది మొట్టమొదట గుర్తించవలసిన అంశం. పన్నులూ, మొదలైన ఇతర ప్రభుత్వ బకాయిలు చెల్లించడానికి, భారతదేశంలో, భారత ప్రభుత్వానికి చెల్లించవలసింది కూడా బంగారు నాణేలతోనే. ఈ బంగారాన్ని వినియోగించి, సెక్రటరీ ఆఫ్ స్టేట్, వెండిని కొనుగోలుచేసి; దాన్ని రూపాయి నాణేలుగా ముద్రిస్తారు. వెండి ధర, నిష్పత్తి కన్నా తక్కువస్థాయిలో ఉన్నందువల్ల రూపాయిని రూపొందించడాని కయ్యే మూల్యధరకూ, బంగారానికి బదులుగా దానిని విక్రయించడంలో విక్రయపు ధరకూ మధ్య తేడా ఏర్పడుతుంది. ఈ తేడా మేరకు ప్రభుత్వానికి ప్రయోజనం - తరచుగా దీనిని, రూపాయి నాణేలను తయారుచెయ్యడంలో సమకూరే లాభం అని కూడా అంటూ వుంటారు - సమాజానికి సమకూర్చే ప్రయోజనం ఏమీ ఉండదు. ఒక విధంగా ఇది ఉపయోగానికి రాని నిలువ. ఆ మేరకు సంపదను నిష్ప్రయోజనంగా కుంచించడంగా పరిణమిస్తుంది. సమాజపు ప్రస్తుత ప్రయోజనాలకు వేటికీ ఉపయోగపడకుండా లాభాలను సంపాదించడం కన్నా రూపాయి నాణేల తయారీని నిలిపివేస్తేనే మంచిది కద! భారతదేశపు ఆదాయ వనరుల్లో కలుపకుండా లాభాలను విడిగా అట్టిపెట్టుకున్నంత వరకూ, రూపాయి కరెన్సీ పొదుపైన కరెన్సీ అని భావించడం నిష్ప్రయోజనకరం. మరొక విధంగా చూసినప్పటికీ, భారతదేశపు కరెన్సీ సమాజానికి సమకూరిన పనికిరాని సంపద. లోహపు కరెన్సీ అనేది, ఒక రకమైన సామాజిక పెట్టుబడికి ప్రాతినిధ్యం వహించే ప్రాథమికమైన పెట్టుబడి పదార్థం. అందువల్ల కరెన్సీ యొక్క పెట్టుబడి మూల్యాన్ని పరిరక్షించవలసి ఉంటుంది. భారత ప్రభుత్వం ఈ అంశంలో నిర్లక్ష్యంగా లేదు కనుక సంతోషించదగిన విషయమే. తన కాగితపు కరెన్సీకి సరిపడ రిజర్వునిధులను సమకూర్చుకున్నది. దానిపెట్టుబడి మూల్యాన్ని పరిరక్షించడానికి ఇటీవలనే తరుగునిధిని ఒకదాన్ని రూపొందించింది.* కాగితపు కరెన్సీకి వర్తించే కారణాలే రూపాయి కరెన్సీకి కూడా వర్తిస్తాయి. రూపాయి కరెన్సీ తన పెట్టుబడి మూల్యాన్ని పరిరక్షించుకుంటూ వున్నదా? స్వర్ణప్రమాణపు రిజర్వు నిలువలుగా వ్యవహారంలో ఉన్నటువంటి, దానికి సంబంధించిన బంగారా భాగాన్ని వడ్డీ లభించే సెక్యూరిటీలలో పెట్టుబడి పెట్టారు. వడ్డీ అనేది అదనపు ప్రయోజనం అనడంలో సందేహం లేదు - కాని, సెక్యూరిటీలు తమ పెట్టుబడి మూల్యాన్ని కాపాడుకుంటున్నాయా? ఈ విషయం సత్యదూరం. కరెన్సీలో సగభాగం రూపాయిలే! రూపాయలలో చూసినప్పుడు బంగారు నాణెం తమ పెట్టుబడి మూల్యాన్ని పరిరక్షించుకుంటున్నదా? ఆర్థికశాస్త్రవేత్తలు, ఆటలాడుకుంటూ రూపొందించిన అనేక చార్టులూ, డయాగ్రాములనూ పరిశీలిస్తే - వాటిల్లో రూపాయి నామక విలువను సూచించే నల్లగీత స్థిరంగా కొనసాగుతూ ఉన్నట్లు, రూపాయల్లో బంగారు నాణెపు విలువను సూచించే ఎర్రగీత దిగజారిపోతున్నట్లూ దర్శనమిస్తాయి. అంటే వెండియొక్క స్వర్ణమూల్యం పడిపోతూ

* సి.ఎఫ్. భారతదేశపు కాగితపు కరెన్సీ సవరణ బిల్లుపై, ఆర్థిక మంత్రి శ్రీ హైలీ చేసిన ప్రసంగం. 1920 సెప్టెంబరు 16, ఎస్.ఎల్.సి.పి. సంపుటి - 59 పుటలు. 308-9.

ఉన్నదన్నమాట. దాని అర్థం ఏమిటి? రూపాయి అనేది వృధా నిలువ ద్రవ్యమనీ, దాన్ని తయారుచేసినప్పుడు సమాజం దానికి ఎంత ధర చెల్లించిందో ముమ్ముందు దానికి ఆ ధర రాదనీ తేల్చిచెప్పడమన్నమాట. భారతదేశంలోని రూపాయి కరెన్సీలో ఇమిడిఉన్న పొదుపరితనంకన్నా, తన పందిని కాల్చుకోవడానికివేరే ఇంధనం వాడేకన్నా తన ఇల్లు తగులపెట్టుకోవడమే పొదుపు అని భావించిన ఛైర్మన్‌గారిదే అధిక పొదుపు. తగులబెట్టుకున్న ఛైర్మన్‌గారిల్లు, నివాసయోగ్యం కాకుండా పోయిన పాత ఇల్లు అయిపోయి ఉంటుంది. బంగారం కన్నా, వెండి చౌకగా లభించే పెట్టుబడి కనుక బంగారు నాణేలను వెండి నాణేలుగా మార్చడం పొదుపుగా ఉంటుందన్న అదే సూత్రాన్ని గుర్తింపచెయ్యలేము గదా! ఈ విధంగా పరిశీలించినప్పుడు భారతీయ కరెన్సీ పొదుపైనదనే వాదం నిరాధారమైనవాదమని తేలిపోతుంది. ప్రజలు కేవలం రూపాయిని మాత్రమే చూస్తారు కనుక పైకి అలా కనిపిస్తుంది. అయితే రూపాయి కరెన్సీ మూల్యాన్ని, స్వర్ణ ప్రమాణపు రిజర్వునిధికి కలిపి చూసినప్పుడు, రూపాయి కరెన్సీకి బదులుగా భారతదేశంలో బంగారపు - కరెన్సీని ప్రవేశపెట్టినట్లయితే, దేశానికి మరింత బంగారం అవసరమయ్యేదా? రూపాయిల జారీ పైన నిర్ణీత పరిమితి విధించినట్లయితే, బంగారాన్ని రిజర్వు నిధిగా అట్టిపెట్టడానికి హేతువు ఏమీ ఉండదన్న వాస్తవాన్ని మనస్సులో ఉంచుకుని పరిశీలించినప్పుడు, రూపాయి నాణేలను తయారుచెయ్యడాన్ని నిలిపివేసినందువల్ల కలిగే ఫలితం, ప్రస్తుతం తరుగు నిధిపేరుతో కొంత, రూపాయి కరెన్సీకి మారకానికి కొంతగా వినియోగపడుతున్న బంగారమంతా చెలామణీలోనికి వచ్చి, నష్టదాయకమూ, వృధాకారకమూ అయిన ప్రస్తుత ప్రక్రియను అధిగమించడానికి వీలయ్యేది.

ఒక సందర్భంలో అవసరమయ్యే బంగారం కన్నా అధిక మొత్తం బంగారం మరో సందర్భంలో అవసరం కాదు. అందువల్ల రూపాయి నాణేల ముద్రణను పూర్తిగా నిలిపివేసినందువల్ల భారత కరెన్సీ మరింత పొదుపరి కరెన్సీగా మారగలదని మనం నిస్సందేహంగా, నిర్భయంగా చెప్పవచ్చు. ఫలితంగా ధరలు స్థిరపడతాయి; మారక ద్రవ్యం సురక్షితం అవుతుంది. రూపాయి స్థిరమూల్యాన్ని సంతరించుకోవడానికి, మారకపు సామర్థ్యం లేకపోయినప్పటికీ, 1873 నుంచి ఏ విధంగా అయితే, రూపాయి ఒక సమస్యగా పరిణమించలేదో అలాగే కొనసాగడానికి ఇదొక్కటే మార్గం.

దీనివల్ల దేశానికి కలిగే ప్రయోజనం ఇంతేనా? ఏ విధంగా చూసినప్పటికీ ఈ ప్రయోజనం చాలా ఘనమైనదేననడంలో సందేహం లేదు. 1797 సంవత్సరపు కాగితపు పొందుకూ, 1914 సంవత్సరపు కాగితపు పొందుకూ మధ్య పోల్చి విశ్లేషిస్తూ ప్రొఫెసర్ కన్నన్ * ఒక గుణపాఠాన్ని సూచించారు -

* 1797-1821 సంవత్సరాల కాగితపు పొందు - ఉపోద్ఘాతం. పుట - 39.

"ఈ రోజుల్లో - ఏ సంస్థకూ, ఏ సమాజంకూడా అప్పగించనటువంటి, అపరిమితంగా ద్రవ్యాన్ని రూపొందించే అధికారాన్ని బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండుకు అప్పగించడం వంటి ప్రయోగాన్ని పరిశీలిస్తే, ఆధునిక యుగపు పథకాన్ని అనుసరించి స్వయంగా ప్రభుత్వానికి గానీ లేదా, పూర్తిగా ప్రభుత్వ అధీనంలో ఉండే స్టేట్‌బ్యాంకుకు అప్పగించినంత క్షేమకరం అనడంలో ఎటువంటి సందేహమూ లేదు. 1914-18 మధ్య, అతి స్వల్పకాలం సాగిన యుద్ధ సమయంలో "స్వచ్ఛందంగా, ఎగుమతికి అనువైన నాణేలుగా మార్చుకోవడానికి అవకాశంలేని కరెన్సీలను ప్రభుత్వాలు, ప్రభుత్వ బ్యాంకులూ, పోల్చుకోదగిన వాటిని జారీచేశాయి. ఇవి పదమూడు సంవత్సరాల కాలంలో నూటికి నూరు శాతం పెరిగాయి. ఈ పరిస్థితి పట్ల 1810లో బులియన్ కమిటీ వారు అత్యంత తీవ్రమైన స్థాయిలో అసంతృప్తిని వ్యక్తం చేస్తూ నిరాశను వ్యక్తం చేయవలసి వచ్చింది."

ఈ విమర్శ భారత ప్రభుత్వానికి వర్తించదని చెప్పే అవకాశం ఒకప్పుడు ఉండేది. ఒకప్పుడు భారతప్రభుత్వం చేసినట్లుగానే, కరెన్సీ నిర్వహణలో ఇమిడి ఉండే బాధ్యతల నుండి చేతులు దులుపుకోవడానికి కొన్ని ప్రభుత్వాలు ఆదుర్దాపడ్డాయి. 1861లో భారత ప్రభుత్వం మొట్టమొదటిసారిగా భారతదేశంలో కాగితపు ద్రవ్యాన్ని జారీచేసినప్పుడు ప్రదర్శించిన ఆతురత ప్రశంసనీయమైనది. తిరుగుబాటు కారణంగా అత్యంత భారంతో క్రుంగిపోయినటువంటి, ద్రవ్యసంబంధపు ఆలోచనలు లేనటువంటి ప్రభుత్వం కాగితపు కరెన్సీ ప్రణాళికను లాభదాయకమైనదిగా భావించి ఆహ్వానించి ఉండవలసింది. అయితే బాధ్యతాయుతమైన ప్రవర్తనలో ఉన్నత ప్రమాణాలు నెలకొల్పినటువంటి ప్రభుత్వం, అధికమైన జారీని నిరోధించడానికి మారక సామర్థ్యం ఒక్కటే సరిపోదని గట్టిగా వాదించింది. 1860లో నిరాధార పరిస్థితులలో భారతదేశపు ఆర్థిక పరిస్థితులను మెరుగుపరచే సాధనంగా, ఆర్థిక నిపుణుడు శ్రీ విల్సన్ ప్రవేశపెట్టిన కాగితపు కరెన్సీ విధానాన్ని, వ్యతిరేకించిన కారణాలను, ఆతర్వాత ఆర్థిక మంత్రిగా వచ్చి శ్రీ లేంగ్ చాలా స్పష్టంగా విపులీకరించారు. వెర్రి ఆవేశపు ఆర్థిక విధానాల - ఈ రోజుల్లో ఆయన అభిప్రాయాలను యథాతథంగా ఇక్కడ పేర్కొనడం అవసరం. ఆయనిలా అన్నారు* :-

"చాల్స్ వుడ్ సూత్రం సరైనదని తాను (శ్రీ లేంగ్) భావించడానికి మరొక ప్రధాన కారణం ఉన్నది. కాగితం కరెన్సీ - దేని స్థానంలో నైతే అది చెలామణికి వస్తుందో, దాని మాదిరిగానే, దాని లక్షణాలన్నీ కలిగి ఉండాలి. 2/3వ వంతు సెక్యూరిటీలకు బదులుగానూ, 1/3వ వంతు నాణేలకు బదులుగానూ జారీ చేసే పద్ధతి - శ్రీ విల్సన్ ప్రతిపాదించిన పద్ధతి, సర్వేసర్వదా ఈ రకమైన లక్షణ సమానత్వాన్ని సాధించబోదు. స్పెక్యులేషనూ, ఊహాత్మక వర్తకాలకాలంలో చెలామణీ అవసరానికిమించి అపరిమితంగా విస్తరించే

* కాగితపు కరెన్సీ బిల్లుపైన ఆయన ప్రసంగం తేది 1861 ఫిబ్రవరి 16 ఎస్.ఎల్.సి.పి. సంపుటి. 7 పుటలు 66-7

ప్రమాదంకూడా ఉంటుంది. పరిశీలించవలసిన అతి ప్రధానమైన సమస్యగా తాను ఈ అంశాన్ని భావిస్తున్నట్లు ఆయన చెప్పారు. గత మూడు సంవత్సరాలలో భారతదేశంలో సంభవించిన పరిమాణాలను గమనించినట్లయితే, కార్మికుల వేతనాలు అధికంగా పెరిగాయి, వస్తువుల ధరలూ పెరిగాయి. కరెన్సీలో సంభవించే ఎటువంటి కృత్రిమ ద్రవ్యోల్బణమైనప్పటికీ, అతివేగంగా ముంచుకొస్తున్న ప్రమాదకర పరిణామాల దృష్ట్యా మనం దాన్ని మరింత వేగవంతం చేసినందువల్ల కలిగే ఫలితాలపట్ల మనల్ని హెచ్చరిస్తున్నాయి. కాగితపు కరెన్సీ చెలామణిని అధికంగా జారీచేయడం ద్వారా ధరల పెరుగుదలను కృత్రిమంగా సాధించినట్లయితే, వాణిజ్యపరమైన ఆరోగ్యప్రదమైన కార్యకలాపాలను ఆదేశపరమైన ఊహాత్మక వర్తకాలుగా పరిణమింపచేసే ప్రమాదం ఉంటుంది. దీనికి భిన్నమైన ప్రతిస్పందనలను కూడా ఎదుర్కొనవలసి ఉంటుంది. గత రెండు మూడు సంవత్సరాలుగా నిర్వహిస్తున్నట్లే మనం మన కార్యకలాపాలను నిర్వహిస్తూ ఉన్నట్లయితే, ఇతర దేశాల పోటీకి తట్టుకోలేక భారతదేశంలో తయారైన అనేక వస్తువులు, మార్కెట్ల నుంచి మాయమవుతాయి. అందువల్ల ప్రభుత్వాలు, అధికంగా బంగారు నాణేలకు మారుగా కాక, సెక్యూరిటీలకు బదులుగా కాగితపు కరెన్సీని జారీచేయడంలో, అడ్వాన్సుల విషయంలో ఆచితూచి అడుగేయవలసి ఉంటుంది. ఇటువంటి అడ్వాన్సులు విపరీతంగా పెరిగినట్లయితే, ప్రభుత్వాలకు ఇబ్బందికరమైన పరిస్థితులు ముమ్ముందు ఎదురైనా కావచ్చు. దీని ఫలితంగా సంభవించే, వేతనాల సాధారణ పెరుగుదల, వస్తువుల ధరల పెరుగుదల, వీటిని ఆధారం చేసుకొని ఉద్యోగుల స్కేళ్ళను నిర్ణయించవలసి రావడం. సైనిక దళాల తదితర ప్రభుత్వోద్యోగుల ప్రస్తుత స్కేళ్ళు ఎందుకూ కొరగాని స్థాయిలో ఉండిపోవడం** వంటివి పరిణమించవచ్చు. ఈ కారణాలవల్ల సర్ చార్ల్స్‌వుడ్ డిస్పాచ్‌లో సూచించినట్లు, ఇంగ్లాండులో అనుసరించిన కాగితపు కరెన్సీ విధానాన్నే అనుసరించడం విజ్ఞత కాగలదని ఆయన అభిప్రాయపడ్డారు."

రూపాయిని మారకసామర్థ్యంగల కరెన్సీగా చేయడంపట్లనేగాక, జారీచేయడంపై పరిమితి విధించడంపట్లకూడా ప్రభుత్వం ఆతురతతో ఉండేది. నోట్లను జారీ చేసే అధికారాన్ని ప్రభుత్వానికి ధారాదత్తం చేయడానికి కూడా విముఖంగానే ఉండేది. 1859 ఏప్రిల్ 27వ తేదీన సెక్రెటరీ ఆఫ్ స్టేట్‌కు పంపిన ఒక డిస్పాచ్‌లో* భారత ప్రభుత్వం ఇలా అభిప్రాయపడింది :-

"ప్రజల కోరికపై నోట్లను మార్పిడి చేయగల సదుపాయం ఒక్కటే, అధిక జారీని నిరోధించడానికి హామీ కాబోదని మేం విశ్వసిస్తున్నాం. కాగితపు కరెన్సీ, ప్రజలలో విశ్వాసాన్ని నెలకొల్పిన తర్వాత, ఈ విశ్వాసాన్ని ప్రమాదకర స్థాయికి ఉపయోగించుకోవాలన్న కోరిక,

** ఇంగ్లాండులో బ్యాంకులను సస్పెండు చేసినకాలంలో సైనిక నౌకాదళాలకు బంగారు నాణేలలో చెల్లింపులు జరిగాయి; ఈ విధంగా చెల్లింపులు జరపడానికి కారణం అసంతృప్తి జ్వాలలు రాజుకోకుండా చూడాలన్న భావనే.

ఇబ్బందికరమైన పరిస్థితులలో అత్యధికం అవుతుంది. ఈ విధంగా చేసే అధికారాన్ని పూర్తిగా భారత ప్రభుత్వానికే అప్పగించినట్లయితే మరింత తీవ్రపరిణామాలకు దారితీస్తుంది. నిర్ణీతమైన మొత్తంలోనే జారీ ఉండాలని, ఖచ్చితంగా విధిస్తూగానీ, భారతదేశంలో నిలువలకు మించకుండా జారీ ఉండాలనిగానీ చట్టరీత్యా నిబంధించడం అవసరమని మా అభిప్రాయం. అటువంటి చట్టాన్ని, భారతదేశంలో లెజిస్లేటివ్ కౌన్సిల్ కాకుండా పార్లమెంటు రూపొందించాలని మేం భావిస్తున్నాం."

రూపాయి కరెన్సీ గురించి 1876లో ప్రభుత్వం వ్యక్తం చేసిన అభిప్రాయం కూడా ఇంతటి విజ్ఞతతో కూడుకున్నటువంటిదే. బంగారు నాణేలను స్వేచ్ఛగా తయారు చేయడానికి మింట్లను తెరవనంతవరకూ, వెండి నాణేలను స్వేచ్ఛగా తయారుచేయడానికి మింట్లను మూసివేయాలని, బెంగాల్ వాణిజ్య సమాఖ్య భారతప్రభుత్వాన్ని కోరిన విషయాన్ని ఇక్కడ గుర్తుచేయవలసి ఉంటుంది. రూపాయి కరెన్సీ నిర్వహణా భారాన్నంతటినీ ప్రభుత్వమే చేపట్టాలని ఈ ప్రాజెక్టు తెలుపుతుందన్నమాట. భారత ప్రభుత్వ సమాధానం కఠినమైన తిరస్కారం. ఇలా ప్రకటించింది+ :-

"8. .... రూపాయి విలువను అపరిమితంగా పెంచడానికి ఉపయోగపడగలదని భావించే చర్యను చేపట్టాల్సిందిగా భారత ప్రభుత్వాన్ని వాణిజ్య సమాఖ్య కోరుతున్నది. సమాన షరతులపై, ప్రభుత్వంవారి అజమాయిషీలో, వెండి - బంగారు నాణేలను తయారుచేసేందుకు - చిరకాలంగా ప్రభుత్వానికున్న అధికారాన్ని తాత్కాలికంగా రద్దుపరచుకొని, ప్రభుత్వ విచక్షణాధికారం క్రింద ఒక రకమైన నాణేల తయారీ పద్ధతిని ప్రవేశపెట్టాలని సూచిస్తున్నది.....

* * *

"11. సమర్థవంతమైన కరెన్సీ పద్ధతికి అవసరమైన ప్రధాన లక్షణం అది స్వయంచలితం కావడం. ఏదైనా ఒక ప్రత్యేకమైన సమయంలో, యావత్తు సమాజం ప్రయోజనం దృష్ట్యా కరెన్సీని విస్తరించడంగానీ లేదా కుంచించడంగానీ చేయవలసి ఉంటుందని తేల్చి చెప్పగల శక్తి ఏ వ్యక్తికిగానీ, లేదా వ్యక్తుల సమాహానికి గానీ ఉండబోదు; అయినప్పుడు ఏ మేరకు విస్తరించాలో లేదా ఏ మేరకు తగ్గించాలో ఖచ్చితంగా తేల్చడం మరింత అసంభవం. తన కరెన్సీని సమర్థవంతమైన స్థాయిలో కొనసాగించుకోవాలని కోరే ఏ ప్రభుత్వం కూడా, ఈ అసంభవమైన చర్యలకు ఉపక్రమించదు. సమాజాన్ని, తాత్కాలికంగా నైనా, స్థిరమైన లోహపు విలువతో సంబంధం లేకుండా వదలివేయబోదు. స్వేచ్ఛగా నాణేలను తయారుచేయించుకునే వ్యవస్థలో ఇవన్నీ, ప్రభుత్వ జోక్యం ఏమీ లేకుండానే వాటి కవి సర్దుబాటైపోతాయి."

+ దీని ప్రతి కావాలంటే కామన్స్ పేపర్ 1860లో 183వది పుట. 1 చూడండి.

ఇప్పుడిక ప్రభుత్వపు ఈ అభిమతాన్ని, కాగితపు కరెన్సీ, రూపాయి కరెన్సీ విషయంలో ఆ తరువాత ప్రభుత్వం చేసిన ప్రకటనలను పోల్చిచూద్దాం. యుద్ధ సమయంలో, భారతప్రభుత్వం కాగితపు కరెన్సీ పరిమాణాన్ని విస్తరించినప్పుడు, సుప్రీం లెజిస్లేటివ్ కౌన్సిల్‌కు చెందిన గౌరవసభ్యులు, ఈ చర్యవల్ల దేశంలో ధరలు పెరుగుతాయని, దీని విషపరిణామాల గురించి హెచ్చరించారు. అయితే క్రిందటి యుద్ధంలో ఆర్థిక మంత్రిగా, ఆర్థిక వ్యవహారాలను ఆధిపత్యం వహించిన కే.శే. గౌ॥ సర్. డబ్ల్యు. ఎమ్. మేయర్, భారతదేశపు కాగితపు కరెన్సీ (సవరణ) బిల్లుపై ప్రసంగిస్తూ, 1917 సెప్టెంబరు 5వ తేదీన ఈ విధంగా సమాధానం చెప్పారు* :-

"యుద్ధం ప్రారంభంకాకముందు నోట్ల చెలామణి 60 కోట్ల వరకుండేది. ఇప్పుడది వందకోట్లయింది. అయితే గౌరవనీయులైన శ్రీ శర్మగారు ద్రవ్యోల్బణం అన్న భావనతో కంపించిపోతున్నారు. ఆర్థిక శాస్త్రవేత్తలు ప్రతిపాదించే, అందరూ ఆమోదించిన (!) సూత్రాలలో ఒకటి - కాగితపు కరెన్సీకి సంబంధించిన కృత్రిమ ద్రవ్యోల్బణం, నోట్ల చెలామణిని పూర్తిగా బలపరచనప్పుడు మాత్రమే ఉంటుందనేది. ఇప్పుడు మనం, మన నోట్ల చెలామణిని పూర్తిగా...సెక్యూరిటీల రూపంలో బలపరచుకున్నాం. (ఇలాంటప్పుడు ద్రవ్యోల్బణం ఎలా ఉంటుంది?)

రూపాయి కరెన్సీ విషయంలోకూడా ప్రభుత్వ దృక్పథంలో వచ్చిన మార్పు గమనీయం. 1908లో రూపాయి మారకపు విలువ, సమమూల్యంకన్నా తగ్గినప్పుడు, రూపాయి నాణేలను అధికంగా తయారుచేయడంవల్ల ఈ పరిస్థితి తలెత్తిందని భారతప్రభుత్వాన్ని గుర్తుచేయడం జరిగింది. వాణిజ్య అవసరాలమేరకు, కరెన్సీని విస్తరించడంగానీ కుంచించడంగానీ ప్రభుత్వానికి సాధ్యమయ్యే అంశం కాదని 1876లో భావించిన ప్రభుత్వం, 1908లో ఇందుకు పూర్తిగా భిన్నమైన అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది. ఆర్థిక మంత్రి, గౌ॥ శ్రీ బేకర్ తన సమాధానంలో ఈ విధంగా వాదించారు+

"ఈ కాలంలో కొత్తగా జారీచేసిన రూపాయి నాణేల తయారీ యావత్తూ వాణిజ్య అవసరాలను తట్టుకోవడానికే జారీ చేశామన్నది మొదటి అంశం. ఈ అవసరాలను తట్టుకోవడానికి అవసరమైన మేరకు తప్ప ఒక్క రూపాయినికూడా అదనంగా తయారుచెయ్యలేదు...."

కరెన్సీ నిర్వహణ భారాన్ని ప్రభుత్వానికి అప్పచెప్పడం ప్రమాదకరమైనప్పుడు, ఇటువంటి సూత్రాలను ప్రవచిస్తూ, తనపై పెట్టుకున్న విశ్వాసాన్ని పూర్తిచేస్తున్నామని ప్రకటించుకునే భారత ప్రభుత్వానికి దీన్ని అప్పగించినట్లయితే మరెంత ప్రమాదకరమో

* ఎస్.ఎల్.ని.పి. సంపుటి. 56 పుట. 35

+ ని.ఎఫ్. 1908-98 సంబంధించిన ఆర్థిక నివేదిక పు. 229.

గమనించవచ్చు. ఈ రోజుల్లో, ఈ సూత్రాలన్నీ సమర్థవంతమైన సూత్రాలని భావించే వారికన్నా అజ్ఞానులు మరెవరూ ఉండరేమో! సెక్యూరిటీ సరిపోయేటట్లయితే మారకపు సామర్థ్యం ఎందుకు మరి? వాణిజ్యపరమైన అవసరాలను తట్టుకోవడానికి కరెన్సీని జారీచెయ్యడం సరైనదే అయినప్పుడు, భారీగా జారీ సాగుతుందేమో నన్న భయం దేనికి? ఇటువంటి సూత్రాలపైన పనిచేసే ప్రభుత్వం, అపరిమితంగా కరెన్సీని, ఎటువంటి హెచ్చరికా లేకుండా జారీచేస్తూనే ఉంటుంది. ఇటువంటి, అజ్ఞానపు సూత్రాలపై ఆధారపడి, కరెన్సీలను నిర్వహించి, సర్వనాశనాన్ని కొనితెచ్చుకున్న సందర్భాలు చరిత్ర నిండా బోలెడన్ని కనిపిస్తాయి.* దేశానికి సంతోషప్రదమైన పరిణామం, 1920లో కాగితపు కరెన్సీ పునాదులను సమగ్రంగా మార్చడం - ఆ మాటకు వస్తే - సంపూర్ణంగా దెబ్బతీయడమని కూడా అభివర్ణించవచ్చు. ఆర్థిక మంత్రి ప్రతిపాదించినటువంటి ఈ సూత్రాలనన్నీ అధిగమించి, మార్పులు చేయడమైనది. మింట్లను మూసివేసినప్పటినుండీ, రూపాయి కరెన్సీని జారీ చేసే సూత్రాలు, భారత ప్రజలకు సాముదాయక ప్రాతిపదికమై ప్రమాదకరంగా పరిణమించాయి. ఆ జారీ చేసే సూత్రాలకు సమర్థన ఇమిడి ఉండటం మూలాన కీన్స్ వంటి ప్రముఖ ఆర్థిక నిపుణులు కూడా ఆశ్చర్యపడవలసిన పరిస్థితి వచ్చింది.** శ్రీ షిర్రాస్++ చాంబర్లేన్ కమిషన్‌కూడా దీనిపట్ల ఆశ్చర్యం వ్యక్తం చేశారు.# అసమర్థమైన సూత్రాల ననుసరించి, రూపాయి కరెన్సీని నిర్వహించే ఈ అధికారాన్ని, వాస్తవంగా ప్రభుత్వంనుంచి తొలగించాలన్న అభిప్రాయాన్ని ఇది మార్చజాలదు. వర్తకపు అవసరాలను తట్టుకోవడానికిగాను రూపాయి నాణేలను జారీ చేసినందువల్ల రూపాయిల చెలామణీని అత్యధికం చేసినట్లు కాబోదన్న వాదనలోని అసంబద్ధతకు కారణం ద్రవ్యానికి ఉండే ప్రత్యేక తత్వం. డబ్బుకు కొనుగోలుశక్తి ఉంటుంది కనుక దానికి గిరాకీ ఉంటున్నదని భావిస్తాం. ఈ మాట నిజమే. కాని ప్రజలకు డబ్బు పట్ల ఉండే ఆకాంక్షకు ఈ ఒక్కలక్షణమే కారణం కాదు. ఇతర వస్తువుల కన్నా డబ్బుకు విభిన్న ప్రయోజనాలుంటాయి. మెంగర్ అన్నట్లు స్థిరత్వ లక్షణాన్ని అత్యధికంగా కలిగి ఉండే పదార్థం ద్రవ్యం. తరుచుగా బేరమాడి కొనుగోలు చేయవచ్చును గాని, అంత తరుచుగా బేరమాడి అమ్మకం జరుపుకోవడం సాధ్యం కాదని, తమ సంపదను విక్రయ లక్షణం అత్యధికంగా ఉండగల ద్రవ్యరూపంలో కలిగి ఉండాలని ప్రతివారూ కోరుకుంటూ వుంటారు గద! ఈ విధంగా పరిశీలించినప్పుడు అవసరమున్నంత లేదా గిరాకీ ఉన్నంతమేరకు తప్ప, అంతకు మించి డబ్బును జారీచేయకూడదన్న తెలిసింది గద! అయితే అంత మాత్రాన అచ్చంగా కరెన్సీ అవసరాలకు గాను ఏదైనా ఒక ప్రత్యేక సమయంలో అత్యధికంగా

# సి.ఎఫ్. ఈ. ఆర్. ఏ. సెలిగ్ మాన్. కరెన్సీ - ఇన్‌ఫ్లేషన్. పబ్లిక్ ఋణాలు. న్యూయార్క్. 1922. పానిమ్.

* పైన వివరించిందే పుట. 111.

++ పైన వివరించిందే. పుట. 39

# నివేదిక. పేరాగ్రాఫు. 66

డబ్బును జారీచెయ్యకూడదన్నా సేవల నిమిత్తమే డబ్బు నంతటినీ సెకరించడం జరుగుతుంటుంది. అయితే డబ్బు నంతటినీ కరెన్సీ రూపంలోనే కొనసాగించడం జరుగదు. నిజానికి అన్ని వస్తువులనూ, డబ్బుకు బదులుగా మార్పిడి చేయవచ్చును. ద్రవ్యేతర అవసరాలకు కూడా వినియోగించుకొనడానికి వీలైన పదార్థం డబ్బు కనుక రూపాయి విషయంలో దాని, ఉపయోగ లక్షణం (ఇతరత్రా) శూన్యమైపోతుంది. ఫలితంగా, వర్తకపు అవసరాల నిమిత్తమే జారీ చేసినప్పటికీ, దాని అవసరం ఉన్నదో లేదా ఆ కరెన్సీ లక్షణాన్ని బట్టి నిర్ధారితమవుతుంది - పరిణామంగా దాని మూల్యం తరుగుదలకు దారి ఏర్పడుతుంది. రూపాయల జారీని, వర్తకపు అవసరాలను బట్టి, ఆ మేరకు మాత్రమే జారీ చేయడం జరుగుతున్నదని వాదించేవారు కూడా, రూపాయి మూల్యం తరుగుదల ప్రమాదాన్ని కాదనరు. అందుకే వారు దేశంలో బంగారం నిలువలు పెంచాలని ఆతురత చెందుతూ ఉంటారు. రూపాయి కరెన్సీకి ప్రభుత్వంవారి విచక్షణాధికారంవల్ల ప్రమాదం ఏర్పడబోదు. ప్రభుత్వమేకాక, తమ సోదర ప్రజల సంక్షేమంపట్ల ఆతురత, ఆసక్తి ఉన్నటువంటి రాజనీతివేత్తలు భారతదేశంలో చాలామంది ఉన్నారు. దేశాన్ని నైతికంగానూ, ఆర్థికపరంగానూ పురోగమింప చేయడానికి వీలుగా, రూపాయి నాణేలను ముద్రించడంద్వారా ప్రభుత్వం లాభాలను ఎందుకు ఆర్జించడం లేదని ఈ రాజనీతివేత్తలు చాలాసార్లు ప్రభుత్వాన్ని విమర్శించారు.* 1907లో రూపాయలను జారీచేయడంలో ఆర్జించిన లాభాలను రైలు మార్గాల నిర్మాణానికి ఖర్చుచేశారు. అయితే కరెన్సీని ఇటువంటి లక్ష్యాల సాధనకు వినియోగించడాన్ని పరిశీలించిన వారి గుండెలన్నీ అత్యంత భయంతో కంపించి పోవలసి వస్తుంది. అందువల్ల రూపాయి కరెన్సీని నిర్వహించే ఈ అధికారాన్ని ప్రభుత్వం నుంచి తొలగించడం ద్వారా, ఇటువంటి ఆదుర్దానూ, ఆశలనూ పెంచుకోకుండా, ఫలితంగా ప్రమాదకరమైన పరిస్థితికి చేరుకోకుండా చేయవలసిన సమయం ఆసన్నమైందని భావించడమైనది. ఇటువంటి మార్పును సాధించే సాధనం ఏమిటి? ఏ విధానాన్ని అనుసరించినట్లయితే ఇది సాధ్యపడగలదు? మారక సామర్థ్యాన్నికాక నిర్వహణాధికారాన్నే తొలగించడం అయితే అది సరిపడగల చర్యకాబోదు; మారక సామర్థ్యం సంతరించుకొని రూపాయి నిర్వహణ సామర్థ్యం ఉన్నటువంటి రూపాయిగా కొనసాగవచ్చు. రూపాయి నాణేల తయారీని సంపూర్ణంగా నిలిపివేసినప్పుడు మాత్రమే భారత కరెన్సీ నిర్వహణలో ప్రభుత్వ జోక్యాన్ని తొలగించడం సాధ్యపడుతుంది. మనమంతా అడగాల్సిన అంశం నిజానికి ఇదే.

**విచిత్రంగా కనిపించినప్పటికీ, జారీపైన ఖచ్చితమైన నిర్ణీత పరిమితిని విధించి, మారక సామర్థ్యం లేనటువంటి రూపాయి నాణేలు భద్రమైనవి.**

□ □

* కె.శే. శ్రీ గోఖలే వంటి పరిణత రాజనీతి వేత్తలు ఈ రంగంలో నాయకత్వం వహించారు. సి.ఎఫ్. 1907-8 సంవత్సరపు ఆర్థిక నివేదికలో ఆయన ప్రసంగం పుటలు 203-4; "కరెన్సీ రిఫార్మ్స్ ఇన్ ఇండియా" అనే గ్రంథంలో ప్రొ.వి.జి. కాలే ఇదే అభిప్రాయాన్ని పునరుద్ఘాటించారు. 1919., పుట.65

# 4వ గ్రంథం

# వివిధ వ్యాసాలు

స్టేట్‌మెంటు, సాక్ష్యం
సమీక్షలు, ఉపోద్ఘాతాలు మొ;

# వివరణ

భారత కరెన్సీ మరియు ఆర్థిక వ్యవహారాలకు సంబంధించిన రాయల్ కమిషన్, ఆర్థిక వ్యవస్థను పరిశీలించి భారతీ కరెన్సీ విధానంలో మార్పులను సూచించేందుకు 1924-25మధ్య భారతదేశాన్ని సందర్శించింది. ఈ కమిషన్‌లో ఈ దిగువ పేర్కొన్నవారు సభ్యులుగా ఉండేవారు.

| | |
|---|---|
| ఈ. హిల్టన్‌యంగ్, | అధ్యక్షులు |
| ఆర్. ఎన్. ముఖర్జీ | |
| నార్మాట్ వారెన్ | |
| ఆర్. ఏ మాంట్ | |
| ఎం.బి. దాదాభాయి | |
| హెన్రి స్ట్రాకోస్చ్ | |
| అలెక్స్ ఆర్. ముర్రే | |
| పురుషోత్తందాస్ ఠాకూర్‌దాస్ | |
| జె. సి. కోయ్‌జీ | |
| డబ్లు. ఇ. ప్రెస్టన్ | |
| జి. హెచ్. బాక్స్‌టర్ | } కార్యదర్శులు |
| ఏ. అయ్యంగార్ | |

కమిషన్ వారు జారీ చేసిన ప్రశ్నావళికి సమాధానంగా డాక్టర్ అంబేద్కర్ తన అభిప్రాయాలను స్టేట్‌మెంటు ద్వారా కమిషన్ వారికి వివరించారు. ఆ స్టేట్‌మెంటునూ, కమిషన్ ముందు ఆయన నమోదుచేసిన సాక్ష్యాన్నీ, ప్రశ్నావళితో సహా ఇక్కడ ప్రచురిస్తున్నాము.

# 1

# సాక్ష్యపు స్టేట్‌మెంటు*

**భారత కరెన్సీ విషయాన్ని పరిశీలించిన రాయల్ కమిషన్ వారికి**
**డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్, బార్. ఎట్.లా. సమర్పించినది.**

1. కమిషన్ వారు జారీచేసిన ప్రశ్నావళికి సమాధానంగా నేను నా అభిప్రాయాలను పొందుపరిచిన ఈ దిగువ స్టేట్‌మెంటును ఇందు మూలంగా సమర్పిస్తున్నాను. కమిషన్ వారి ప్రశ్నావళికి సమాధానాలివ్వడంలో, ప్రశ్న నెం.4తో ప్రారంభిస్తాను. కమిషన్ వారిని స్పష్టమైన తీర్పుచెప్పవలసిందిగా కోరినటువంటి ప్రధాన సమస్య అదేనని నేను భావిస్తున్నాను.

2. స్వర్ణమారకపు ప్రమాణం, భారతదేశానికి ప్రయోజనకరంగా కొనసాగించరాదని నా దృఢమైన అభిప్రాయం అందుకు ఈ దిగువ కారణాలను వివరించదలచుకున్నాను:

(1) దీనికి స్వర్ణప్రమాణానికి సంబంధించిన స్థానిక స్థిరత్వం లేదు - స్వచ్ఛమైన స్వర్ణప్రమాణం స్థిరంగా ఉండాలంటే, చెలామణీలో ఉన్నటువంటి బంగారు నాణేల విలువ అత్యధికంగా ఉండాలి; సరఫరాలో నూతనంగా చేర్చే చేర్పులు అతి పరిమితంగా ఉండాలి; ఫలితంగా ప్రమాణపు స్థిరత్వం మీద చెప్పుకోదగిన ప్రభావం పడకూడదు. అయితే మారకపు ప్రమాణం విషయంలో నూతనంగా చేర్చే చేర్పులు జారీచేసే వారి ఇష్టానిష్టాల ననుసరించి ఉంటాయి. ప్రమాణపు స్థిరత్వపు స్థాయిని తీవ్రంగా ప్రభావితం చేసేంతమేరకు జారీని పెంపొందిచవచ్చును.

(2) విచక్షణాధికారాన్ని నియంత్రించేది ఏదీ ఇమిడిలేదు కనుక, జారీ విషయంలో విచక్షణాధికారం అపరిమితం : స్వర్ణ ప్రమాణం అనేది కఠిన ప్రమాణం కనుక, మానవ జాతి యొక్క మారుతున్న వ్యవహారాలను, మానవమాత్రుల అదుపులో ఉండనటువంటి ప్రకృతి చక్రానికి కట్టుపడేయడంగా పరిణమించగలదనీ, అందువల్ల మారకపు ప్రమాణం ఈ ఇబ్బందినుండి అధిగమించడానికి వీలుకలుగ జేస్తుందని తరుచుగా అభిప్రాయపడతారు. దీనికి సమాధానంగా ఈ విధంగా వివరణ ఇవ్వవచ్చు. విచక్షణాధికారానికి

---

* భారత కరెన్సీ మరియు ఆర్థిక వ్యవస్థ గురించి రాయల్ కమిషన్ నివేదిక. సంపుటి II, అనుబంధం 29, హెజం మెజెస్టీ వారి స్టేషనరీ కార్యాలయం 1926, పుటలు 235-39

లొంగి ఉండే కరెన్సీయె అయినప్పటికీ, ఈ విచక్షణాధికారాన్ని సక్రమంగా వినియోగించుకున్నప్పుడే ఇది సాధ్యపడుతుంది. జారీ చేసే వారి విచక్షణాధికారాన్ని నియంత్రించే నియంత్రకుడు ఒకరు ఉండితీరాలి. ఈ దృష్ట్యా పరిశీలించినప్పుడు మారకపు ప్రమాణం మారక సామర్థ్యపు ప్రమాణంకన్నా నీచమైన దౌతుంది. మారకపు ప్రమాణం, మారక సామర్థ్యం ప్రమాణం-ఈ రెండు పద్ధతుల్లోనూ కరెన్సీ జారీ చేసే వారికి విచక్షణాధికారం ఉంటుంది. అయినప్పటికీ మారకపు సామర్థ్యపు ప్రమాణం, మారకపు ప్రమాణం కన్నా ఉత్తమమైంది. ఎందుకంటే మొదటిదానిలో జారీచేసేవారి విచక్షణాధికారాన్ని నియంత్రించే నియంత్రకుడు ఒకడు ఉంటాడు; రెండవదానిలో విచక్షణాధికారం నియంత్రణకు అతీతంగా ఉంటుంది. మారకపు ప్రమాణం విషయంలో, విదేశీ మారకాలు నియంత్రిస్తాయి అనడం నిజమే, అయితే అటువంటి నియంత్రణ, అసలు నియంత్రణ లేని దానికన్నా కొంత మెరుగే అయినప్పటికీ, లక్ష్యాన్ని పరోక్షంగా సాధించే అతి బలహీనమైన పద్ధతి అది. అన్నిపరిస్థితులలోనూ దాని పై ఆధారపడి లక్ష్యాన్ని చేరుకోవడం సంభవం కాదు.

(3) ఇది పొదుపైనది అందువల్ల అభద్రమైనది - బంగారాన్ని వినియోగించుకోవడంలో అమోఘమైన పొదుపును పాటించడం జరుగుతుంది కనుక, కొంతమంది రచయితలు మారకపు ప్రమాణం పట్ల సమ్మోహితులైనారు. అయితే ఇది భద్రమైన పథకమేనా? కరెన్సీకి సంబంధించిన ఏ పథకమైనా, పొదుపైనది కావడంతోబాటు భద్రమైనది కూడా అయి ఉండాలి. పొదుపైనది కాకపోయినా నడుస్తుంది కాని, భద్రమైనది కాకపోతే నడవదు. కరెన్సీగా బంగారాన్ని పొదుపు చెయ్యాలన్న ప్రతిపాదన, విలువ ప్రమాణంగా దాని ఉపయోగాన్ని తగ్గించడమే కాగలదన్న నా అభిప్రాయాన్ని ఇప్పుడు విపులీకరిస్తాను. కాగితాన్నో లేదా రూపాయినో వాడుకున్నప్పుడు, బంగారాన్ని వాడుకున్నదానికన్నా అత్యంత పొదుపైన ప్రతిపాదన కాగలదనడం ఎంత సులభగ్రాహ్యమో ఇదీ అంతటి సులభగ్రాహ్యమే కరెన్సీగా ఉపయోగపడటం నుంచి బంగారాన్ని మినహాయించడం అంటే అర్థం ఏమిటి? దీని అర్థం ఇలా ఉంటుంది! బంగారపు వాడకాన్ని పొదుపు చేయడం ద్వారా దాని సరఫరాను ప్రత్యక్షంగా పెంపొందిస్తారన్న మాట. దాని విలువను తగ్గిస్తారన్నమాట బంగారం వాడకంలో పాటించే ఈ పొదుపరితనం వల్ల బంగారం విలువ తరిగిపోయే వస్తువుగా పరిణమిస్తుంది. ఫలితంగా ఆ మేరకు విలువ ప్రమాణంగా ఉపయోగపడటం నిలిచిపోతుంది. అందువల్ల

బంగారాన్ని పొదుపుచేయడం, దాన్ని విలువ ప్రమాణంగా ఉపయోగించడం అనే రెండు కార్యాలనూ ఒకే సమయంలో నిర్వహించడం అసాధ్యం. బంగారాన్ని పొదుపుచేయదలచుకుంటే, విలువ ప్రమాణంగా బంగారాన్ని పరిగణించడాన్ని విరమించుకోవలసి ఉంటుంది. మరొక మాటలో చెప్పాలంటే మారకపు ప్రమాణపు పొదుపరితనం భద్రమైనది కాదన్నమాట.

3. అందువల్ల స్వర్ణప్రమాణమా? మారకపు ప్రమాణమా? ఈ రెంటిలో దేన్ని ఎంచుకుంటామని కాదు పరిశీలించవలసింది. మనకు ఒక వేళ స్వర్ణ ప్రమాణం అవసరం లేకపోయినట్లయితే, ప్రొఫెసర్ ఫిషర్ సూచించిన ప్రతిఫలాత్మక ప్రమాణాన్నిగానీ, ప్రొఫెసర్ జీవోన్స్ సూచించిన సంతులనాత్మక ప్రమాణాన్ని గానీ ఎంచుకోవలసి ఉంటుంది. ప్రతిఫలాత్మక ప్రమాణమైనా, సంతులనాత్మక ప్రమాణమైనా స్వర్ణప్రమాణం కన్నా మేలైన ప్రమాణమే ననడంలో సందేహంలేదు. అయితే వాటిని ఆచరణాత్మకంగా రూపొందించే ముందు మానవజాతి మరింత తాత్విక ప్రకృతిని పెంచుకోవలసి వస్తుంది. అది జరిగేవరకూ సంపూర్ణ భద్రతగల కరెన్సీ విధానంగా స్వర్ణ ప్రమాణాన్ని అంగీకరించవలసే వుంటుందని నా అభిప్రాయం.

4. తర్వాత ప్రధానమైన అంశం బంగారం నిలువలకు సంబంధించినది. నిలువలను ఎక్కడ ఉంచాలి; ఏ మేరకు ఉంచాలి, వంటి వివరాలను చర్చించే ముందు, మనకు అది అసలు అవసరమా అన్నదాన్ని ఖచ్చితంగా నిర్ధారించుకోవలసి ఉంటుంది. ఈ ప్రశ్న దానితో సంబంధం ఉన్నటువంటి మరో ప్రశ్నపైన ఆధారపడి ఉంటుంది. స్వర్ణ ప్రమాణాన్ని ప్రారంభించేందుకు అనుసరించే పద్ధతికి సంబంధించిన ప్రశ్న అది. ఈ సందర్భంగా నేను ఒక్క విషయాన్ని స్పష్టంగా చెప్పదలచుకున్నాను. స్వర్ణప్రమాణాన్ని ప్రారంభించడం అంటే ఓ మింటును ప్రారంభించి బంగారు నాణేలను జారీ చేయడం మాత్రమేనని భావించే వారు చాలా మంది ఉంటారు. ఇంతకన్నా తప్పుడు అభిప్రాయం మరొకటి ఉండదు. స్వర్ణప్రమాణంఅంటే, బంగారు నాణేలను తయారు చేసి జారీ చెయ్యడానికి మింటును నెలకొల్పడం మాత్రమే కాదని, బంగారు నాణేలు చెలామణిలో ఉండటానికి తగిన పరిస్థితులను సృష్టించడమని గుర్తించాలి. చెలామణి అయ్యేది కరెన్సీ - అదేదాని ప్రమాణం. బంగారాన్ని చెలామణి అయ్యే కరెన్సీగా చెయ్యాలంటే, ఇతర రూపాలలో ఉండే కరెన్సీ పరిమాణాన్ని పరిమితం చేయలసి ఉంటుంది. కరెన్సీని పరిమితం చేసే మార్గాలు రెండు. దానికి మారక సామర్థ్యం కలిగించడం మొదటి మార్గం. దాని జారీపై ఖచ్చితమైన పరిమితి విధించడం రెండో మార్గం. పరిమితం చేసే పద్ధతిగా, మారక సామర్థ్యాన్ని కల్పించే మార్గాన్ని ఎంచుకునేట్లయితే, బంగారు నిలువలను కలిగి ఉండవలసిన అవసరం ఏర్పడుతుంది. ఈ రెండు మార్గాలలోనూ, జారీపై ఖచ్చితమైన పరిమితిని విధించే మార్గానికే నేను ప్రాధాన్యం ఇస్తాను. అందుకు నేను చెప్పేది ఈ దిగువ వివరించిన రెండు కారణాలు.

(1) మారకపు ప్రమాణపు చెడు లక్షణాలలో ఒకటి నిర్వహణకు అది లోబడి ఉండటం మారక సామర్థ్యపు పద్ధతి కూడా నిర్వహణకు లోబడి ఉంటుంది. అందు వల్ల మనం మారకపు సార్వ్యం కల్గించే మార్గాన్ని ఎంచుకున్నపుడు నిర్వహణకు లోబడి ఉండే చెడు లక్షణం నుండి విముక్తులం కాలేము. ప్రస్తుత పద్ధతిలో లోప భూయిష్టంగా ఉన్నటువంటిది ఇదే. అంతే గాక, నిర్వాహణ అనేది పూర్తిగా ప్రభుత్వం గుప్పిట్లో ఉన్నప్పుడు నిర్వహణకు లోబడిఉండే కరెన్సీ విధానాన్ని పూర్తిగా నిరాకరించవలసి ఉంటుంది. నిర్వహణ బ్యాంకు ఆధీనంలో ఉంటే నిర్వహణలోపాలకు అవకాశం చాలా తక్కువగా ఉంటుంది. జారీ చెయ్యడంలో విజ్ఞతపాటించక పోయినా, లోపభూయిష్టంగా నిర్వహణ సాగించినా సంభవించే నష్టాన్ని జారీచేసే వారి ఆస్తుల నుంచి భరించవలసి ఉంటుంది. జారీ ప్రభుత్వం ద్వారా జరిగినప్పుడు లోపభూయిష్టమైన నిర్వహణకు అవకాశాలు పెచ్చుపెరుగుతాయి. ప్రభుత్వ ద్రవ్యాన్ని అధికారికంగా జారీ చేస్తారు. జారీచేసే వ్యక్తికి జారీ చేయడం విషయంలో తప్పుడు నిర్ణయానికి వచ్చినా, నిర్వహణలో లోపం జరిగినా స్వంతంగా నష్టం భరించే పరిస్థితి రాదుగదా!

(2) నిర్ణీతమైన పరిమితి క్రింద జారీ చేసే విధానం క్రింద, కరెన్సీలో బంగారు వినియోగాన్ని పెంపొందిస్తుంది. బంగారం వినియోగం అనేది చాలా ప్రధానమైన విషయం బంగారంలో తరుగు వస్తూ ఉండటం వల్ల ఈనాడు యావత్ ప్రపంచం ధరల పెరుగుదలతో సతమతమవుతూ ఉన్నది. అందువల్ల బంగారం ప్రాధాన్యాన్ని పెంపొందించే ఏ చర్య అయినా మంచికే; బంగారం ప్రాధాన్యం వహించాలంటే కరెన్సీగా దాని వినియోగం పెంపొందాలి. అంతేగాదు, ప్రస్తుత పరిస్థితులలో బంగారాన్ని పొదుపు చేయవలసిన అవసరం ఏ మాత్రం లేదు. ఈనాడు ప్రపంచ వ్యాప్తంగా డబ్బు ఎంతగా విస్తరించిందంటే మనం బంగారాన్ని పొదువు చేయడం ఎంత తగ్గించుకుంటే అంత మంచిది ఈ దృష్ట్యా పరిశీలించినప్పుడు ఒకప్పుడు వరంగా భావించిన మారకపు ప్రమాణం ఇప్పుడు శాపంగా పరిణమించింది. ఈ ప్రమాణం కొంతకాలం వరకు ఉపయుక్తమైన లక్ష్యాన్ని సాధించింది. 1873 నుంచి బంగారం ఉత్పత్తి తగ్గిపోయింది. మారకపు ప్రమాణం ద్వారా సాధించుకున్న పొదుపు చాలామేలు చేసింది; ప్రపంచదేశాలలో ద్రవ్యం కుంచించుకు పోతున్న సమయంలో విస్తరణకు అవకాశం కల్పించి, తద్వారా అంతర్జాతీయ ధరల పరిస్థితి స్థిరంగా ఉండటానికి దోహదం చేసింది. బంగారం ఆధారం చేసుకుని, తమ తమ ద్రవ్యవిధానాలను రూపొందించుకున్న దేశాలన్నీ, బంగారాన్ని

కరెన్సీగా కూడా అమలు పరచినప్పుడు, విధిగా ధరలు పడిపోయే పరిస్థితి రాకుండా ఇది కాపాడగలిగింది. అయితే 1910 తర్వాత పరిస్థితులు మారాయి. బంగారాం ఉత్పత్తి పెరిగింది. ఆ తరువాతకూడా మారకపు ప్రమాణాన్ని కొనసాగించినందువల్ల, ధరలు పెరగకుండా నిరోధించడం సాధ్యపడలేదు సరిగదా, ధరలు పెరగడానికి ఈ మారకపు ప్రణాణం అన్నది ప్రత్యక్షంగా దోహదం కూడా చేసింది. బంగారం వినియోగంలో పొదుపు పాటించినందువల్ల, అప్పటికీ అత్యధికంగా ఉత్పన్నమైన బంగారం అపరిమితంగా పెచ్చిపోయింది. యుద్ధకాలంలో కాగితం కరెన్సీ వినియోగం భారీగా పెంపొందినందువల్ల బంగారం మూల్యం మరింత తగ్గింది. దీని కంతటికీ మూలకారణం కరెన్సీగా బంగారాన్ని ఉపయోగించడంలో పొదుపు పాటించడమే. ఫలితంగా, ప్రొ కానన్ అభిప్రాయపడినట్లు ``వాడకాన్ని పరిమితం చెయ్యడంగానీ, పొదుపు చెయ్యడంగానీ అవసరం లేనటువంటి పదార్థంగా అతి త్వరలో బంగారం పరివర్తనం చెందుతుంది. గత దశాబ్దపు చివరి సంవత్సరాల నుంచి బంగారాన్ని మరీ ఎక్కువగా పరిమాణంలో ఉత్పత్తి చేశారు. అందువల్ల దాని కొనుగోలు శక్తి సురక్షితంగా కొనసాగింది. ప్రస్తుతం బంగారాన్ని దాచి పెట్టుకుంటూ ఉన్నవారు, ఇప్పటికన్నా మరింత ఎక్కువ మొత్తంలో దాన్ని దాచిపెట్టుకోవడానికి ముందుకు రావడమో లేదా దాన్ని దాచుకోవడానికి ఇచ్చగించే కొత్తవారు పెరిగితే తప్ప, దాని ప్రామాణికమైన విలువ అవిఘ్నంగా కొనసాగుతున్నది. యుద్ధానికి ముందు యూరోపులోని విభిన్న సెంట్రల్ బ్యాంకులు నూతనంగా సరఫరా అయిన బంగారంలో అత్యధిక భాగాన్ని తీసుకొన్నందువల్ల, సాధారణ ధరలు పెరగవలసినంత మేర పెరగకుండా నిరోధించగలిగాయి. ఈ చర్య చాలా తీవ్రమైన చర్యే" అలాంటి డిమాండు లేనప్పుడు రెండవ ఉత్తమ చర్య భారతదేశంలోనూ, ఇతర తూర్పుదేశాలలోనూ బంగారపు కరెన్సీని ప్రారంభించడం. ఈ విధంగా బంగారపు కరెన్సీని ప్రారంభించడానికి మారకపు సామర్థ్య విధానాన్ని కాక, నిర్ణీత పరిమితిలో జారీచేసే పద్ధతిని అనుసరించాలి. నిర్ణీత జారీ పరిమితి ఫలితంగా కరెన్సీగా ఉపయోగించడానికి బంగారు మిగులు అధికంగా ఉంటుంది. ఇతర పద్ధతిలో అదిసాధ్యపడదు.

5. సమస్య పరిష్కారానికి, నా అభిప్రాయం ఇలా ఉన్నప్పుడు, కరెన్సీ స్థిరత్వాన్ని కాపాడటానికి బంగారాన్ని ప్రామాణిక స్థాయిలో నిలువచేయడం వల్ల ఆచరణలో ఎటువంటి ప్రయోజనమూ ఉండబోదు. బంగారం ప్రమాణపు నిలువల పద్ధతిని రద్దుచెయ్యాలని నేను మరోకారణం వల్ల కూడా ప్రతిపాదిస్తున్నాను. బంగారు ప్రమాణం నిలువ ఒక విధంగా

చాలా విశిష్టమైనటువంటిది. సంపద, అనగా, నిలువలూ, బకాయిలూ అంటే రూపాయలు, రూపాయి కరెన్సీని పెంచకుండా నిలువలను పెంచడం సాధ్యం కాదు కనుక, ప్రమాదకరంగా సంబంధపడి ఉంటాయి. ఈ విచిత్రమైన పరిస్థితి ఎందుకు వస్తుందంటే, రూపాయి నాణేలను తయారుచేయడం ద్వారా మిగిల్చుకునే లాభాలు, నిలువలుగా మారుతాయి కనుక. నిలువల ప్రారంభం ఈ విధంగా జరుగుతున్నందువల్ల రూపాయి నాణేల పరిమాణాన్ని పెంపొందించడం అనివార్యం అవుతుంది. ప్రొఫెసర్ కేనన్ అభిప్రాయాల ప్రకారం, ఇప్పుడిక, బంగారపు ప్రమాణాన్ని గురించి అర్థం చేసుకున్న పరిపాలకుల, లెజిస్లేటర్ల శాతం, బాధాకరంగా, అతి తక్కువగా ఉన్నది. అయితే బంగారపు మారకపు పద్ధతిని అర్థం చేసుకొనేవారి సంఖ్య, ఈ శాతం కన్నా పది లేదా ఇరవై రెట్లు అధికమయ్యే అవకాశం ఉన్నది. బంగారపు మారకం పద్ధతి, అపార్థమవడానికీ, పతనమవడానికీ, అవినీతిమయం అవడానికీ అవకాశాలు, సామాన్య ప్రమాణాలకుండే అవకాశాల కన్నా అత్యధికంగా ఉన్నాయి. దురదృష్టవశాత్తు, భారతదేశపు కరెన్సీ చరిత్రలో ఇలా పతనం చెందిన సందర్భాలకు సంబంధించి రుజువులూ, సాక్ష్యాలూ అనేకం వున్నాయి. ఇప్పటికే, రిజర్వు నిలువ అత్యంత ఆవశ్యకమని భావించి, ఆ నిలువను పెంచడం అనే ఏకైక లక్ష్యంతో అనంతంగా జారీని అనుమతించిన మూర్ఖ పరిపాలకులు ఉన్నారు. దేశంలో, కరెన్సీ గురించి ఏమీ తెలియకపోయినా, ప్రభుత్వం తమను, రిజర్వు నిలువలను ఉపయోగించుకోనివ్వడం లేదన్న ఏకైక కారణంతో, వర్తకాన్ని అభివృద్ధిపరచడం ఒక్కటే లక్ష్యమైనట్లు భావించి, బంగారపు మారక ప్రమాణ పద్ధతిని విమర్శిస్తున్న బుద్ధిహీనులైన వర్తక శిఖామణులకు కూడా మనదేశంలో కొరతలేదు. ఈ నిలువలను ప్రజలకు విద్యాబోధనకు కాను వినియోగించాలని కోరుతూ, తాము ప్రజానీకం హితాన్ని కోరేవారమని ప్రచారం కావించుకుంటున్న బుద్ధిలేని రాజకీయ నాయకులు కూడా మన మధ్య చాలా మంది ఉన్నారు. ఈ మూడు రకాల వారిలో ఎవ్వరైనా సరే, కరెన్సీకి సంబంధించిన సూత్రాలను గురించి బొత్తిగా తెలియని వారైనందువల్ల ప్రజల ప్రయోజనం నిమిత్తం కృషి చేస్తున్నామని భావిస్తూనే అత్యంత ప్రమాదకరమైన పరిస్థితిని కొనితేగలరు. అందువల్ల మారకపు ప్రమాణ పద్ధతిని నిరాకరించి, ఎన్నటికైనా ప్రమాదకరంగా వినియోగపడటానికి వీలైన బంగారు ప్రమాణ నిలువల పద్ధతిని నిరాకరించి శాస్త్రీయమైన సమర్థవంతమైన కరెన్సీ విధానాన్ని ప్రవేశపెట్టవలసి ఉంటుంది.

6. అందువల్ల భారత కరెన్సీ విధానంలో చేయవలసిన సవరణలకు సంబంధించిన నా పథకంలో ఈ దిగువ పనులు చేపట్టవలసి ఉంటుంది:-

(1) రూపాయి నాణేలను తయారుచేయడాన్ని పూర్తిగా మానుకోవాలి; ఇందు నిమిత్తం ప్రభుత్వానికి గానీ, ప్రజలకు గానీ మింట్లను మూసివేయాలి.

(2) అనువైన బంగారు నాణేలను తయారుచేయడానికి ఒక బంగారం మింటును ప్రారంభించాలి;

(3) రూపాయికీ - బంగారు నాణేనికీ మధ్య ఒక నిష్పత్తిని నిర్ణయించాలి.

(4) రూపాయలను బంగారు నాణేలుగా గానీ, బంగారు నాణేలను రూపాయలుగా గానీ మార్చుకునడానికి వీలుండకూడదు. ఈ రెండు రకాల కరెన్సీ, చట్టప్రకారం నిర్ణయించిన నిష్పత్తి మేరకు చట్టబద్ధమైన రెండురుగా చెలామణీ అవుతూ ఉండాలి.

7. మరి కరెన్సీ అవసరాలకు అక్కరలేనప్పుడు, ప్రస్తుతం ఉన్నటువంటి రిజర్వు నిలువలను ఏమిచెయ్యాలి? నా మట్టుకు నా అభిప్రాయం ఏమిటంటే, ఆ మొత్తాన్ని మామూలు రెవిన్యూ మిగులుగా పరిగణించి, ప్రభుత్వానికి, ఏదైనా ప్రాధాన్యం ఉన్నటువంటి ప్రజోపయోగ కార్యక్రమానికి వినియోగించడానికి అవకాశం కల్పించాలి. అయితే సవరించిన కరెన్సీ విధానంలో, మనం ముందుగా ఊహించనటువంటి ఏవైనా బలహీనతలు ఉత్పన్నం కావచ్చు. అటువంటి హఠాత్పరిణామాలను అంగీకరించడం విజ్ఞుల లక్షణం. ఫౌలర్ కమిటీ వారి వలె కాకుండా, రూపాయి కరెన్సీని సమర్థవంతంగా పరిమితం చేయడం ప్రారంభించినప్పుడు, ఎటువంటి నిలువల సహాయం లేకుండా దాని మూల్యాన్ని అది పరిరక్షించుకోగలదన్న నా అభిప్రాయం అత్యంత దృఢమైనది. అయితే ప్రస్తుతం రూపాయి కరెన్సీ అత్యంత భారీ పరిమాణంలో నిలువ ఉన్నది కనుక, వర్తకంలో లోటు ఏర్పడినప్పుడు, రూపాయిల అత్యాధిక్యం ఇబ్బందికరంగా పరిణమించవచ్చు. ఈ అత్యధిక చెలామణీ కారణంగా రూపాయి విలువ పతనం కావచ్చు. ఈ ఒక్క ప్రమాదకర పరిణామం తప్ప మరే ప్రమాదమూ ఊహించజాలం. ఇటువంటి పరిస్థితి పట్ల ముందు జాగ్రత్త వహించడానికి ప్రభుత్వం, ప్రస్తుతం ఉన్న బంగారం ప్రమాణపు నిలువల్లో నుంచి కొంత భాగాన్ని, రూపాయి కరెన్సీ పరిమాణాన్ని తగ్గించడానికి ఉపయోగించవచ్చు. తీవ్రమైన వర్తక సంక్షోభం ఏర్పడినప్పుడు కూడా రూపాయి విలువ తగ్గకుండా జాగ్రత్తపడటానికి వీలు కలుగుతుంది. కరెన్సీ విధానంలో మరొక రకమైన బలహీనత కాగితపు కరెన్సీ నిలువల వల్ల సంభవించవచ్చు. సృష్టించిన సెక్యూరిటీల ఉనికి వల్ల ఈ బలహీనత ఉత్పన్నమవుతున్నది. ఈ రకమైన కాగితపు కరెన్సీ నిలువలను వీలైనంత త్వరగా అంతమొందించాలనేది నా అభిప్రాయం. ఈ పనిని చేయనంతవరకు, కాగితపు కరెన్సీకి ఉండవలసినంత విస్తరణా సామర్థ్యం ఉండదు. బంగారపు ప్రమాణపు నిలువల్లో మిగిలిన దాన్ని "సృష్టించిన సెక్యూరిటీల" నిలువలను, అనగా కాగితపు కరెన్సీ నిలువలను రద్దు చెయ్యడానికి వినియోగించాలని నా అభిప్రాయం.

8. మార్పుల స్వభావ, స్వరూపాలకు సంబంధించిన నా అభిప్రాయాలను ఈ విధంగా వివరించిన తర్వాత, రెండవ ప్రాధాన్యం ఉన్నటువంటి విషయాన్ని, అనగా, "బంగారానికీ - రూపాయికీ మధ్య ఉండవలసిన నిష్పత్తి"కి సంబంధించిన అంశాన్ని గురించి వివరిస్తాను. యుద్ధం ఫలితంగా, యుద్ధానికి ముందున్న బంగారంతో సరిసమానంగా,

బంగారాన్ని కలిగి ఉండే స్థితిలో బంగారు ప్రమాణాన్ని అనుసరిస్తున్న దేశాలలో ఏ ఒక్కదేశం కూడా లేదు. కొన్ని దేశాల విస్తృత ప్రాతిపదికపై తప్పులు చేసి, అఖాతాన్ని విపరీతంగా పెంచుకున్నందువల్ల, ఖచ్చితమైన ప్రాతిపదికపై ఈ విషయాన్ని పరిశీలించే స్థితిలో కూడా అనేక దేశాలు లేవు. ఎంత అసాధ్యమైనటువంటి దైనా, ఎంత నిర్దాక్షిణ్య వైఖరితో వ్యవహరించవలసినదైనా, యుద్ధానికి పూర్వపు సమాన ప్రాతిపదికను తిరిగి సాధించాలన్న ఆతురత విశ్వవ్యాప్తంగా కానవస్తున్నది. భారత దేశానికీ, ఇతరదేశాలకూ మధ్యగల తేడా ఇదే. మిగతా దేశాలు యుద్ధానికి పూర్వం ఉన్నటువంటి సమాన ప్రాతిపదికను, ఇంకనూ అందుకొనవలసి ఉన్నటువంటి స్థితిలో ఉండగా భారత దేశం, యుద్ధానికి పూర్వం ఉన్న సమాన ప్రాతిపదిక కన్నా అధికస్థాయిని ఇప్పటికే అందుకొన్నది. ఈ తేడా ఫలితంగా భారతదేశం ముందున్న సమస్యకూ ఇతర దేశాల ముందున్న సమస్యకూ మధ్య అంతరం ఉన్నది. ఐరోపాదేశాలలో కరెన్సీని పరిమాణం తగ్గించడం, అనగా దాని మూల్యాన్ని పెంచడం సమస్య. మరొకమాటలో చెప్పాలంటే వస్తువుల ధరలను తగ్గించడం ఆ దేశాల సమస్య. భారతదేశంలో కరెన్సీని అధికం చేయడం సమస్య. అంటే దాని మూల్యాన్ని తగ్గించడం; మరోమాటలో చెప్పాలంటే వస్తువుల ధరలను పెంచడం. ఒక షిల్లింగు ఆరు పెన్నీల బంగారం విలువను ఒక షిల్లింగు నాలుగు పెన్నీల విలువగా మార్చడంలోని లక్ష్యం ఇంతకు తప్ప మరేమీ లేదు. యుద్ధానికి పూర్వపు సమాన ప్రాతిపదికను చేరుకోవడానికి కరెన్సీ పరిమాణాన్ని తగ్గించడం అనివార్యమా? యుద్ధానికి పూర్వపు సమాన ప్రాతిపదికను తిరిగి పొందినట్లయితే, న్యాయం కలుగుతుందని, యుద్ధానికి పూర్వపు ధరలస్థాయి నెలకొంటుందని కొందరి అభిప్రాయం. ఈ రెండూ పొరపాటు అభిప్రాయాలు. మొదటిది - యుద్ధానికి పూర్వం ఉన్నటువంటి సమాన ప్రాతిపదికను పునఃస్థాపించడమంటే యుద్ధానికి పూర్వపు ధరలను తిరిగి నెలకొల్పడం కాదు. కొనుగోలు శక్తిని బట్టి అంచనా వేసినప్పుడు, 1925లో 1 షిల్లింగు నాలుగు పెన్నీల బంగారు నాణెం, 1914లోని ఒక షిల్లింగు 4 పెన్నీల విలువైన బంగారు నాణెం కాబోదు. మారకపు నిష్పత్తి సమానంగా ఉన్నంత మాత్రాన కొనుగోలుశక్తి కూడా అదే స్థాయిలో ఉంటుందని కాదు. రెండు కరెన్సీల మధ్య నిష్పత్తి యధావిధిగా కొనసాగుతున్నప్పటికీ ఆయా కరెన్సీల పరిమాణం భారీగా మారవచ్చును. పరిమాణంలో మార్పులు పూర్వపు సమాన ప్రాతిపతికను కేవలం నామమాత్రంగా పునఃస్థాపించుకోవడం వల్లవచ్చే పరిణామం ఇదే. యుద్ధానికి పూర్వపు సమాన ప్రాతిపదికను పునఃస్థాపించుకోవడం అంటే, యుద్ధానికి పూర్వపు ధరలస్థాయిని అందుకోవడమే కనుక అయినట్లయితే, నిష్పత్తిని ఒక షిల్లింగు ఆరు పెన్నీల నుంచి ఒక షిల్లింగు నాలుగు పెన్నీలుగా తగ్గించడం కాక, 2 షిల్లింగుల బంగారంగా పెంపొందించడం అయి వుండాలి. మరొక మాటలో చెప్పాలంటే కరెన్సీ పరిమాణాన్ని కుంచించడానికి బదులు విస్తరించవలసి ఉంటుంది. ఇక రెండో అంశం. యుద్ధానికి పూర్వపు సమాన ప్రాతిపదికను నామకః పునరుద్ధరించడమైనా అన్యాయంగా పరిణమించగలదు. చెల్లింపులను వాయిదా వేసే ప్రమాణిక

పద్ధతిని అనుసరించి కొన్నీ, ద్రవ్య సంబంధమైన ఒప్పందాలను ప్రభావితం చెయ్యకూడదు. ప్రస్తుతం చెల్లింపులు జరగవలసి ఉన్న బకాయిలన్నీ, యుద్ధానికి ముందు 1914లో చేసుకున్న ఒప్పందాలను అనుసరించినట్టివే అయితే, ఆదర్శమైన న్యాయం, యుద్ధానికి పూర్వం ఉన్నటువంటి నిష్పత్తిని పునరుద్ధరించడం అందుకు భిన్నంగా ఒప్పందాలన్నీ 1925 నాటివి అయినట్లయితే 1925 నిష్పత్తిని కొనసాగించడం సబబుగా ఉంటుంది. ఈ సందర్భంగా రెండు విషయాలను దృష్టిలో ఉంచుకొనవలసి ఉన్నది. ఇప్పుడు అమలులో ఉన్న ఒప్పందాలన్నీ ఎప్పటికప్పుడు అంతకు ముందటి ఆయా స్థాయిల తరుగునూ, గిరాకీని బట్టి కుదుర్చుకున్నట్టివి. అన్ని ఒప్పందాల పట్లా న్యాయంగా వ్యవహరించాలంటే ప్రతిదాన్నీ దేనికదిగా విడివిడిగా పరిష్కరించవలసి ఉంటుంది. అయితే, చాలా అధికంగా ఉన్నందువల్లనైతేనేమి, చిక్కులతో కూడుకున్నవైనందువల్ల నైతేనేమి, దేనికదిగా విడివిడిగా పరిష్కరించడం అసాధ్యం. ప్రస్తుత ఒప్పందాలన్నీ విభిన్న కాలపరిమితులకు సంబంధించినవనడంలో ఎలాంటి సందేహమూ లేదు. అయితే వాటిలో చాలావరకు ఇటీవలి కాలానికి చెందినట్టివే - బహుశా ఒక సంవత్సర కాలానికన్నా ఎక్కువ పురాతనమైనవి కావు. ఒప్పందాల పట్ల చెల్లింపులు చేయవలసి ఉన్నటువంటి బకాయిలన్నీ వర్తమాన కాలానికి సమానంలో ఉన్నటువంటివే. ఈ రెండు వాస్తవాలను గమనించి, ఒక షిల్లింగు 6 పెన్నీలు - ఒక షిల్లింగు 4 పెన్నీల మధ్య ఏదన్నా ఒక సగటు సంఖ్యకు రావడం, ఆ సంఖ్య ఒక షిల్లింగు ఆరు పెన్నీల స్థాయికి సమీపంగానూ, ఒక షిల్లింగు 4 పెన్నీల స్థాయికి సుదూరంగానూ ఉండేట్లు జాగ్రత్తపడటం ఉత్తమ పరిష్కారమార్గం. ఈ అభిప్రాయం ప్రొఫెసర్ ఫిషర్ అభిప్రాయంతో అక్షరాలా ఏకీభవించేది. ఆయనిలా అన్నారు. "ద్రవ్యపు ఆదర్శప్రమాణం ముందుచూపు ఉండేదిగా ఉండాలి గాని, వెనుక చూపుతో వ్యవహరించేదిగా ఉండరాదు. ప్రస్తుతం చెలామణిలో ఉన్నటువంటి వర్తకపు స్థాయి నుంచి పాయింట్లు లెక్కించడం ప్రారంభించాలి కాని, యుద్ధానికి పూర్వం ఉన్నటువంటి వూహాత్మకమైన దశలను లెక్కించుకోవడంగా ఉండకూడదు. మౌలికమైన వెండి పౌండును పునరుద్ధరించాలని గ్రీసు, రోమ్ ద్రవ్య ప్రమాణాలను పునరుద్ధరించాలని కూడా ఎవరైనా కోరవచ్చు. ఒక్కమాటలో చెప్పాలంటే కొన్నీ వ్యవహారాలలో వాస్తవమైనదే సామాన్యమైనది; అందువల్ల అదే న్యాయమైనది.

9. రూపాయి విలువ తరగడం, పెరగడం యొక్క ప్రభావం వర్తక వాణిజ్యాలపైన పరిశ్రమలపైన ఏ మేరకుంటుందని పరిశీలించడంలో చాలామంది, మారకపు రేటు తగిగినప్పుడు వర్తక, పారిశ్రామిక రంగాలకు అధికలాభాలు సమకూరగలవని చాలామంది భావిస్తూ ఉంటారు. అయితే ఇది ప్రముఖమైన అంశం కాదు. తక్కువ మారకపు ప్రమాణం ఫలితంగా వర్తక పారిశ్రామిక రంగాలకు ప్రయోజనం చేకూరేట్లయితే, ఈ ప్రయోజనం చేకూరడమనేది ఎప్పటినుండి ప్రారంభమవుతుందనేది ప్రధానమైన ప్రశ్న. ఈ ప్రయోజనం ఎగుమతి వర్తకానికే చెందగలదని చాలామంది వర్తకప్రముఖులు విశ్వసిస్తారు. అయినప్పటికీ, తక్కువ మారకపు విలువ ఫలితంగా జాతి యావత్తుకూ ప్రయోజనం కలుగుతుందనే అభిప్రాయం అంధ

విశ్వాసంగా పరిణమించి సామాన్య ప్రజలందరూ గుడ్డిగా నమ్ముతున్నారు. తక్కువ మారకపు రేటు అంటే, ఆంతరంగికంగా అధికధరలు అనే విషయం ఇప్పుడు తెలిసివచ్చింది. అంటే ఈ ప్రయోజనం బయటి నుంచి జాతికి ఊడిపడే ప్రయోజనం కాదని కూడా స్పష్టమైపోయింది. దేశంలోని ఒక వర్గంవారు పొందే ప్రయోజనమే ఈ ప్రయోజనం. ఇందులో బాధపడే వర్గం కష్టించిపనిచేసే నిరుపేదల వర్గం. సంపన్నులైన వర్గాలకు తమ కష్టార్జితాన్ని ఈ వర్గం సమర్పించుకుంటుంది. పేదల నుంచి, ధనికులకు ఈ విధంగా సంపద మార్పిడి కావడం దేశానికి సాధారణ ప్రయోజనాన్ని సాధించిపెట్టడం కాబోదు. అందువల్ల నేను అధికధరలను, తక్కువ మారకపు రేటును గట్టిగా వ్యతిరేకిస్తున్నాను. దేశంలోని పేదల జేబులు కొట్టే ఈ పద్ధతిని, సరైన ప్రభుత్వం ఏదైనా సరే అనుమతించకూడదు.

10. భారతదేశంలోని ద్రవ్య వాణిజ్యకేంద్రాల కాలానుగతమైన అవసరాలను తట్టుకొనే విషయాన్ని ఇప్పుడు నేను వివరిస్తాను. ఏ కరెన్సీ విధానమైనా సుస్థిరమైనదై విస్తరణ సామర్థ్యం కలిగి ఉండాలి. మిగతా అన్నింటికన్నా, ఈ కారణం వల్లనే అనేక దేశాల కరెన్సీలు కొంత కాగితం కరెన్సీగానూ మరి కొంత లోహపు కరెన్సీ గానూ కలిసి మెలిసి ఉంటుంది. లోహపు కరెన్సీ, కరెన్సీకి స్థిరత్వాన్నీ, బలాన్నీ లభింపచేయగా, కాగితపు కరెన్సీ దానికి విస్తరణ సామర్థ్యాన్ని కల్పిస్తుంది. దురదృష్టవశాత్తు భారతదేశంలో కాగితపు కరెన్సీ పథకం, దానికి విస్తరణా సామర్థ్యాన్ని కల్పించే ఉద్దేశంతో రూపొందలేదు. ఇంగ్లాండులో ఇటువంటి పరిస్థితిలలోనే, కాగితపు కరెన్సీ కోల్పోయిన విస్తరణ సామర్థ్యాన్ని తిరిగి సమకూర్చడానికి డిపాజిట్ కరెన్సీ అనే మరొక పద్ధతిని పెంపొందించారు. ఇందులో ఉత్తమమైన వాణిజ్యపరమైన కాగితానికి బదులుగా దాన్ని జారీ చేశారు. అనేకమైన విభిన్న కారణాల వల్ల భారతదేశంలో డిపాజిట్ కరెన్సీ వేళ్లూనుకోలేదు. అందువల్ల కాగితపు కరెన్సీ కోల్పోయిన విస్తరణా సామర్థ్యాన్ని పునరుద్ధరించడం సాధ్యపడలేదు. అందువల్ల మనం మన కాగితపు కరెన్సీ రిజర్వు నిలువల్లో అత్యధిక ఏర్పాట్లు చేసుకోవల్సి ఉంటుంది. ఉత్తమమైన వాణిజ్యపు కాగితాన్ని కరెన్సీగా మార్చి, కాలానుగతమైన అవసరాలను తట్టుకోవడానికి అనువుగా రూపొందించుకొనవలసి ఉంటుంది.

□□

# 2

# కమిషన్ వారు భారతదేశానికి చెందిన సాక్షులందరికీ అందించిన మెమొరాండం ప్రతి*

భారత కరెన్సీ మరియు ఆర్థిక వ్యవహారాలను పరిశీలించేందుకు నియమించిన రాయల్ కమిషన్ వారి పరిశీలనార్థం వారిని ఆదేశించిన పరిశీలనాంశాలను అనుసరించి ఈ దిగువ ప్రశ్నావళిని, సాక్ష్యం ఇవ్వదలిచిన వారు తమ సాక్ష్యాంశాలను రూపొందించుకొనడానికి వీలుగా మెమొరాండం రూపంలో ఇందుమూలంగా ప్రచురించడమైనది. దీన్ని సంపూర్ణమైనదిగా పరిగణించరాదు. ఇందులో ప్రస్తావించిన ప్రశ్నలన్నింటికీ తమ సమాధానాలు రాయడానికి సాక్షులందరూ తప్పనిసరిగా ప్రయత్నించవలసిన అవసరం కూడా లేదు:-

(1) రూపాయిని స్థిరీకరించడం లేదా ఇతర చర్యల ద్వారా భారత కరెన్సీ మరియు మారకం సమస్యను పరిష్కరించవలసిన సమయం ఆసన్నమైనదా?

ఆంతరంగిక ధరలకూ విదేశీమారకానికీ మధ్య స్థిరత్వపు తులనాత్మక ప్రాధాన్యత ఏ విధంగా ఉంటుంది?

రూపాయి విలువ పెరగడం లేదా తరగడం యొక్క తులనాత్మక ప్రాధాన్యత ఏమిటి? వాణిజ్య పరిశ్రమలపైన (వ్యవసాయరంగంతో సహా) ఉన్నతస్థాయి లేదా అధమస్థాయిలో రూపాయి స్థిరత్వపు ప్రభావం ఏమిటి?

(2) రూపాయిని ఒక వేళ స్థిరీకరించవలసి ఉన్నట్లయితే, ఏ ప్రమాణం దృష్ట్యా లేదా ఏ రేటును అనుసరించి స్థిరీకరించవలసి ఉంటుంది?

స్థిరీకరణకు సంబంధించిన ఏదైనా నిర్ణయం ఎప్పటినుంచి అమలులోనికి రావాలి?

(3) ఎంపిక చేసుకున్న రేటు, ప్రస్తుతం ఉన్న రేటు కన్నా గణనీయంగా విభిన్నమైనదైనట్లయితే , మార్పు చెందే సంధ్యాకాలాన్ని ఎలా సాధించాలి?

(4) ఎంపిక చేసుకున్న రేటుపై రూపాయిని కొనసాగింప చెయ్యడానికి తీసుకొనవలసిన చర్యలేమిటి?

---

* భారత దేశపు కరెన్సీ మరియు ఆర్థిక వ్యవహారాలను గురించిన రాయల్ కమిషన్ నివేదిక. సంపుటి II అనుబంధం. 95 -ఏ. పు. 612

యుద్ధానికి పూర్వం అమలులో ఉండినట్టి, బంగారపు మారక ప్రమాణ విధానాన్ని కొనసాగించవలెనా? కొనసాగించవలసి ఉంటే ఏవైనా మార్పులతో, ఎటువంటి మార్పులతో కొనసాగించాలి?

బంగారు ప్రమాణపు రిజర్వు నిలువల్లో ఏవేవి ఉండాలి, ఎంత మేరకుండాలి, ఈ నిలువలను ఎక్కడ ఉంచాలి? వాటిని ఏ విధంగా ఉపయోగించాలి?

(5) నోట్లను జారీ చేసే అధికారం ఎవరికి ఉండాలి? ఏ సూత్రాలను అనుసరించి ఉండాలి? దీని నియంత్రణ నిర్వహణలను భారతదేశంలోని ఇంపీరియల్ బ్యాంకుకు అప్పగించవచ్చునా? అప్పగించేట్లయితే, ఈ అప్పగింతను ఏ ఏ సాధారణ షరతులకు లోబడి జరపాలి?

(6) భారతదేశంలో బంగారు నాణేలను తయారుచేసే విషయంలోనూ, బంగారాన్ని కరెన్సీగా వాడే విషయంలోనూ ఏ విధానాన్ని పాటించాలి?

రూపాయలకు బదులుగా బంగారు నాణేలను ఇవ్వడం ఒక కర్తవ్యంగా పాటించాలా?

(7) భారత ప్రభుత్వం వారి చెల్లింపుల కార్యకలాపాలను ఏ పద్ధతులలో నిర్వహించాలి?

ఇంపీరియల్ బ్యాంకు ద్వారా వీటిని నిర్వహించాలా?

(8) కరెన్సీకి సంబంధించి కాలానుగతంగా ఎదిగే గిరాకీని తట్టుకోవడానికి వీలుగా కరెన్సీ విస్తరణ సామర్థ్యాన్ని పెంపొందించే పద్ధతులేమైనా ఉన్నాయా? ఉంటే ఏమిటా పద్ధతులు?

హుండీలకు ప్రతిగా కరెన్సీని జారీ చెయ్యడానికి ఏవైనా షరతులు విధించాలా? విధించాలన్నట్లయితే ఏమిటా షరతులు?

(9) వెండి కొనుగోలుకు సంబంధించి ప్రస్తుతం అమలులో ఉన్నటువంటి పద్ధతుల్లో ఏవైనా మార్పులు చేయవలెనా?

**షరా** - పై ప్రశ్నావళిని భారతదేశానికి చెందిన సాక్షులకు అందజేయడం జరిగింది. కమిషన్ వారికి మౌఖికంగానూ, వ్రాతపూర్వకంగానూ అందిన సమాధానాలను పరిశీలించిన తర్వాత, విభిన్న అంశాలకు తులనాత్మకంగా ఇవ్వవలసిన ప్రాధాన్యతల విషయం మరింత స్పష్టమైనది. తదనుగుణంగా "అధ్యక్షుల వారు అడిగే ప్రశ్నలు"గా ఈ దిగువ మెమొరాండాన్నీ అనుబంధ ప్రశ్నావళినీ ఆయా సాక్షుల సమాచారార్థం తయారు చేయడం జరిగింది.

□□

# 3

# సాక్ష్యం

## భారత కరెన్సీ మరియు ఆర్థిక వ్యవహారాల రాయల్ కమిషన్ ఎదుట - 1925 డిసెంబరు 15

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, బార్. ఎ.ట్ లా,ను పిలిచి సాక్ష్యం రికార్డు చేయడం జరిగింది.

6047. (ఛైర్మన్) డాక్టర్ అంబేద్కర్ గారూ! మీరు బారిస్టర్ ఇన్‌లా మీరు దయదలచి, భారత దేశపు కరెన్సీ విధానం గురించిన మీ సిఫారసులను పొందుపరచి, కమిషన్ వారికి ఒక మెమొరాండంను సమర్పించారు. సాంఘిక, రాజకీయ శాస్త్రాల అధ్యయన సంస్థ ప్రతినిధిగా కూడా మిమ్మల్ని నామినేట్ చేశారనుకుంటాను? - అవును

6048. మరొక మెమొరాండంలో ఆ సంస్థ అభిప్రాయాలను పొందుపరచడమైంది గద! - అవును, నిజమే.

6049: ఈ సమస్యలను మీరు క్షుణంగా అధ్యయనం చేశారని మాకు తెలిసింది? - రెండేళ్ల క్రితం వరకూ అధ్యయనం చేసిన మాటనిజమే కాని ఇటీవలనేను ప్రాక్టీసు ప్రారంభించినందున కరెన్సీ విధానంలో ఇటీవలి పరిణామాలను క్షుణంగా అధ్యయనం చెయ్యలేక పొయ్యాను. అందువల్ల నేను వివరించే వాస్తవాలూ, అంకెలూ ఒక్కొక్కప్పుడు కాలం చెల్లిపోయినవైనా కావచ్చు. అయితే సిద్ధాంతపరంగా ఏ సమస్యను గురించైనా పరిశీలించగల సామర్థ్యం నాకున్నదని నేను భావిస్తున్నాను.

6050. మీరు రాజకీయ శాస్త్రం అధ్యయనం చేశారు గద ? నేను సైడన్ హోమ్ కళాశాలలో రెండు సంవత్సరాలు ప్రొఫెసర్‌గా పనిచేశాను. రూపాయి సమస్యను గురించి ఒక పుస్తకం కూడా రాశాను.

6051. మీరు సమర్పించిన మెమొరాండం ద్వారా ఆయా విషయాలకు సంబంధించి మీరు విడివిడిగా చేసిన సూచనలకు సంబంధించి కొన్ని ప్రశ్నలను మమ్మల్ని అడగాలనుకుంటున్నాను. రెండవ పేరాగ్రాపు (i) ఉప పేరాగ్రాపులో మీ ప్రకనను మీరు ఈ వాక్యాలతో ప్రారంభించారు: "చెలామణిలో ఉన్నబంగారం చాలా అధికంగా ఉంటుంది.

---

*భారత కరెన్సీ మరియు ఆర్థిక వ్యవహారాల రాయల్ కమిషన్ నివేదిక. సంపుటి IV, మినిట్స్ ఆఫ్ ఎవిడెన్స్. పుటలు 313-22

కనుక స్వచ్ఛమైన స్వర్ణ ప్రమాణం స్థిరంగా ఉంటుంది `` అంటూ ఆ సందర్భంగా" "స్వచ్ఛమైన స్వర్ణప్రమాణం" అని మీరు దేన్ని గురించి అన్నారు ? -స్వచ్ఛమైన స్వర్ణ ప్రమాణం అంటే విలువ ప్రమాణంగా బంగారపు కరెన్సీ అని.

6052. సాధారణంగా బంగారంతో ఉన్నటువంటి కరెన్సీ?

6053. ఏదో ఒకరకమైన టోకెన్ కరెన్సీ దీనికి అనుబంధంగా ఉండాలి? - అవును - ఏదో ఒక రకమైన టోకెన్ కరెన్సీ.

6054. ఇంతవరకు మీ అభిప్రాయం అనుభవం పైన ఆధారపడి ఉన్నట్టిది. బంగారు నాణేలు విస్తృతస్థాయిలో చెలామణిలో ఉండి, స్వర్ణ ప్రమాణ విధానం అమలులో ఉండిన ఏదైనా దేశం గురించి మీరు ప్రస్తావించగలరా? - ఉదాహరణకు నేను జర్మనీ దేశం గురించి ప్రస్తావించగలను. ఇంగ్లాండు విషయంలో కరెన్సీ డిపాజిట్ విధానాన్ని మినహాయించినట్లయితె ఇంగ్లాండును కూడా ప్రస్తావించగలను.

6055. ఈ రెండు సందర్భాలలోనూ, బంగారంతో కలిసి ఉన్న చెలామణీ మాధ్యమం దామాషా, ఇతరవాటితో పోలిస్తె తక్కువ స్థాయిలో ఉండేదన్న విషయాన్ని మనం గుర్తించాలె? - నేను ఒక్కవిషయం చెప్పనా? నేను చెప్పదలచుకున్నది, ప్రధానంగా వివరించదలచుకున్నది ఏమంటే, సరఫరాలకు గాను నూతనంగా చేసే చేర్పులు, ప్రస్తుతం చెలామణిలో ఉన్న పరిమాణంతో పోల్చినప్పుడు చాలా స్వల్పంగా ఉండి, నూతన సరఫరాలు ధరల స్థాయిని గణనీయంగా మార్చబోవని. ఆ పేరా గ్రాఫులో నేను వాస్తవంగా చెప్పదలచిన విషయం అది. అయితే, జారీ చేసే వ్యక్తి సంకల్పానికి లోబడి, నిబంధించే కరెన్సీ విధానం ఉన్నప్పుడు జారీ చేసే వ్యక్తి, ఉన్న నిలువలకు అదనంగా నూతన సరఫరాలను జారీచేసి, అదివరకే స్థిరపడిపోయిన ధరల స్థాయిని ప్రభావితం చెయ్యవచ్చును.

6056. అక్కడ ప్రస్తావించిన నూతన షరతులు - నాకు తెలిసినంత వరకు ఇది సక్రమైన విస్తరణ నిమిత్తం కరెన్సీ పరిమాణాన్ని పెంచవలసిన ఆవశ్యకత ఏర్పడుతుంది - కాదు; బంగారపు సరఫరాకు సంబంధించి నూతనమైన చేర్పులు అని నేను అన్నప్పుడు - గనుల్లో ఉత్పత్తి పెరగడం అనేదే.

6057. అంటే మీరక్కడ పరిశీలిస్తున అంశం, ప్రపంచంలో బంగారం నిలువలకు వార్షికంగా చేరే అదనపు పరిమాణం చాలా స్వల్పమని గద? - కనుక, ధరల స్థాయిలో గణనీయమైన పెరుగుదల ఉండబోదని.

6058. అంతరంగిక విభాగం తన స్థిరత్వానికి సంబంధించి బంగారంతో అనుబంధితమైన ఏ కరెన్సీ విషయానికైనా దీనికి గల భేదం ఏమిటి? - నాకు సరిగ్గా అర్థం కాలేదు.

6059. స్వల్ప పరిమాణ దామాషాలో ప్రపంచంలో బంగారం పరిమాణం వార్షికంగా చేరుతూ ఉన్న - మీరు ప్రస్తావించిన సందర్భానికీ - చెలామణిలో ఉన్నటువంటి బంగారం పునాదులుగా గల కరెన్సీ విధానానికి - బంగారం మారకపు ప్రమాణం పైన ఆధారపడి ఉన్న కరెన్సీకి మధ్య స్థిరత్వం విషయంలో ఏర్పడగల తేడా ఏమిటి? మీ పేరా గ్రాఫు యొక్క రెండవ అంశానికి సంబంధించిన వివరణ అన్నమాట? - అక్కడేనేనంటున్నది ; ధరల స్థాయికి సంబంధించి ఒక నిర్ణీత పద్ధతి అమలులో ఉంది, జారీచేసే పరిమాణం పూర్తిగా జారీచేసే వ్యక్తి నిలువలకు అదనంగా అతడు చేర్చే కరెన్సీ పరిమాణం ఎంత అధికంగా ఉండగలదంటే, తద్వారా అతడు ధరల స్థాయిని గణనీయంగా మార్చగలడు. అలా చేయకుండా అతనిని నిరోధించేదేమీ ఉండదు. ఉదాహరణకు నేనొక సందర్భాన్ని వివరిస్తాను. ఒక ప్రభుత్వం దివాళాకోరు ప్రభుత్వం అనుకొండి! తమ శాఖలలో కొన్ని శాఖలకు ఆర్థికంగా సహాయపడాలని భావించందనుకొండి. అలాంటి సందర్భంలో ఆ ప్రభుత్వం ఏ రకమైన టోకెన్ కరెన్సీ నైనా, ఎంత పరిమాణంలో నైనా జారీచేయవచ్చును. ప్రస్తుతం ఉన్నటువంటి నిలువలకు భారీ మొత్తాలలో కరెన్సీని సమకూర్చవచ్చు. యుద్ధంలో నిమగ్నమైపోయిన దేశాలన్నీ ఈ లాంటి పనినే చేశాయి.

6060. ఇప్పుడు మనం కొంత బంగారం కలిసి ఉన్న కరెన్సీ చెలామణిలో ఉండి, దానికి అనుబంధంగా కాగితం కరెన్సీని చెలామణి చేసే దేశాన్ని ఒక దాన్ని ఉదాహరణగా తీసుకుందాం. మీరు మీ సూచనల ప్రకారం సూచిస్తున్నది బహుశా ఈ పరిస్థితే నని భావిస్తాను కొంతమేరకు నిజమే.

6061. మరోకవైపు బంగారం మారకపు విలువ పునాదులుగా ఉన్నటువంటి కరెన్సీ విషయం. ఈ విషయంలో మీ సూచనలు కమిషను వారి సహాయార్థం మరింత విపులీకరించ గలరా? వాస్తవానికి, బంగారం చెలామణిలో ఉన్నప్పటి కన్నా, స్వచ్ఛమైన మారకపు ప్రమాణంపై ఆధారపడి ఉండే కరెన్సీ విధానం అమలులో ఉన్నప్పుడు ద్రవ్యోల్బణం వంటి పరిస్థితులు ఉత్పన్నమయ్యే అవకాశాలు తక్కువగా ఉండటానికి కారణం ఏమిటి? ఇదీ కారణం కాగితపు కరెన్సీని బంగారంగా మార్పిడి చేసి ఇచ్చే కర్తవ్యం, చెలామణిలో కాగితపు కరెన్సీని ఉంచుతూ బంగారం కరెన్సీ విధానాన్ని అమలు చేసేప్పుడు కాగితపు కరెన్సీ జారీని పరిమితులకు లోబడి ఉంచుతాము కనుక, మారకం చెయ్యడానికి నిలువ ఉంచిన రిజర్వు నిలువలకు మించు కాగితపు కరెన్సీని జారీ చెయ్యడం కుదరదుకనుక కాని బంగారం మారకపు విలువ ఆధారంగా ఉండే కరెన్సీ విధానంలో, భారత దేశంలో మాదిరిగా, చెలామణిలో ఉండే మాధ్యమాన్ని బంగారంగా మార్పిడిచేసి ఇవ్వాల్సిన కర్తవ్యం మీ పైన ఉండదు కనుక మీరు మీ కిష్టమున్నతంగా జారీచేస్తూ ఉండవచ్చును.

6062. ఉదాహరణకు (ఉదాహరణతోనే నేను ప్రారంభిస్తాను) మీరు అమలు పరుస్తున్న బంగారం మారకపు విలువ ఆధారంగా ఉండే కరెన్సీ విధానంలో కూడా,

అంతరంగికంగా చెలామణి చేసే కరెన్సీని బంగారంగా గానీ బంగారంతో సమానమైన విలువ మరేదైనా విదేశీ మారకంగా మార్పిడి చేసి ఇచ్చే కర్తవ్యాన్ని మీరు అంగీకరిస్తారనుకోండి, అప్పుడు, ద్రవ్యోల్బణం విషయంలో రెండు రకాల కరెన్సీలు ఒకేస్థాయిలో ఉండగలవని మీ అభిప్రాయమా? - మీరు అనుసరించే మారకపు విలువ ప్రమాణం ఎటువంటి దౌతుందనే దానిపైన ఇది ఆధారపడి ఉంటుంది.

6063. కరెన్సీ అధారిటీ - అది ఏదైనప్పటికీ, అంతరంగిక కరెన్సీని ఇచ్చినవారికి, దాని బంగారంగా గానీ, లేదా బంగారాన్ని విదేశీ కరెన్సీలో పొందగల ఏదైనా సాధనంగాగానీ మార్పిడి చేసే ఇచ్చే కర్తవ్యాన్ని చట్టపరంగా నిర్వర్తించాలని, ఉదాహరణ మాత్రంగా నేను సూచిస్తున్నాను - మీ కర్తవ్యం, మీకు కరెన్సీని దఖలు పరచగానే దాన్ని మీరు బంగారంగా మార్పిడిచేసి ఇవ్వగల దైనప్పుడు సరిపోతుంది. మరొక విషయం కూడా చెప్పదలుచుకున్నాను. మార్పిడి సామర్థ్యం అనేది ఆత్మసాక్షాత్కారం వంటిది. అది విభిన్నస్థాయిలలో ఉంటుంది. కరెన్సీ పరిమాణాన్ని నియంత్రించగల, దాని సామర్థ్యం, మీరు ఏరకమైన మార్పిడి సామర్థ్య విధానాన్ని అమలుపరుస్తారన్న దానిపైనే ఆధాపడి ఉంటుంది. ఒకవేళ మీరు అమలుపరచే మారకసామర్థ్య విధానం విదేశీ మారక ద్రవ్యం వరకే పరిమిత మయ్యేట్లయితే, అది కరెన్సీ జారీ విషయంలో తగిన పరిమితి కాజాలదు.

6064. మీరిప్పుడే ప్రస్తావించినటువంటి కర్తవ్యమే కనుక అయినట్లయితే, అంతరంగిక కరెన్సీని, అంతర్జాతీయ చెల్లింపులకు వినియోగపడే కరెన్సీగా మార్పిడి చేసి ఇచ్చే కర్తవ్యం అయినట్లయితే, అంటే బంగారంగా గానీ, బంగారం పునాదిగాగల విదేశీ కరెన్సీగా గానీ మార్పిడి చేసి ఇచ్చే కర్తవ్యమైనట్లయితే, మనం ప్రస్తుతం పరిశీలిస్తున్న కరెన్సీద్రవ్యోల్బణాన్ని అరికట్టడానికి సరిపోయేంతటి చర్యకాబోదని మీరు ఎందుకు అభిప్రాయపడుతున్నారు? ఎందుకంటే, విదేశీ మారకం అనేది అంతర్గత ద్రవ్యోల్బణాన్ని సూచించే ప్రమాణం కాబోదు కనుక. ఉదాహరణకు మనకు స్వయంగా భారతదేశంలో అనుభవానికి వచ్చిన వ్యవహారాన్ని పరిశీలిద్దాం. బహుశా ప్రొఫెసర్ కీన్సు దృష్టికి వచ్చిన వ్యవహారం ఇది. రూపాయి దామాషా విలువ చాలాకాలం వరకూ 1 షిల్లింగు నాలుగు పెన్నీలుగా కొనసాగినప్పటికీ భారతదేశంలోని ధరల స్థాయి, ఇంగ్లాండులోని ధరల స్థాయీ ఒకే మాదిరిగా కొనసాగి ఉండలేదని. మారక విలువ, అంతర్జాతీయ వర్తక రంగంలోనికి ప్రవేశించే వస్తువులను మాత్రమే ప్రభావితం చేయగలుగుతుంది. అంతర్జాతీయ వర్తకరంగం లోనికి ప్రవేశించే వస్తువుల పరిమాణం, అంతర్జాతీయ వర్తక రంగంలోనికి ప్రవేశించే ప్రవేశించని వస్తువుల పరిమాణాల మధ్య పరస్పర దామాషా మొదలైనవాటిపైన ఇది ఆధారపడి ఉంటుంది. ఏదైనా ఒక దేశంలో విదేశీవర్తకం కన్నా, దేశంలో అంతర్గతంగా జరిగే వర్తకమే భారీగా ఉన్నప్పుడు, నిజానికి విదేశీ వర్తకం నగణ్యమైనప్పుడు....

6065. అంతర్గత వర్తకం, విదేశీ వర్తకం కన్నా భారీగా లేదా విస్తారంగా ఉండటం

అని మీరంటున్నారే, అంటే ఏమిటి? ఏదేశంలోనైనా అన్ని వస్తువుల వర్తకమూ లేదా అన్ని రకాల లావాదేవీలూ విదేశీ వర్తకం నిమిత్తమే జరగదు అనేది నా అభిప్రాయం. నిజానికి ఒకదేశం విదేశీవర్తకం అత్యంత పరిమితంగా ఉండవచ్చు. అందువల్ల విదేశీవాణిజ్యానికి వెళ్లే వస్తువుల మూల్య స్థిరీకరణకూ ఇతరవస్తువుల మూల్య స్థిరీకరణకూ మధ్య తేడాలు ఉండవచ్చు. ఈ రెండింటి మధ్య సంబంధం సన్నిహితంగా ఉండకనూపోవచ్చు.

6066. ఈ సమస్యను కొంతవరకు సరళీకృతం చేసి ఈ విధంగా ప్రస్తావిద్దాం. మన కరెన్సీ విధానం, చెలామణీలో నోట్లూ, బంగారం రెండూ సంయుక్తంగా ఉంటున్న స్వర్ణప్రమాణ విధానం అయినా, లేదా మారకపు ప్రమాణం కలిగి, అంతర్గత కరెన్సీ విదేశీ మారక కరెన్సీగా మార్చిడి చెందగల అవకాశం ఉన్నటువంటి విధానం అయినా, ఈ రెండు సందర్భాలలోనూ అంతర్గత టోకెన్ కరెన్సీకీ, రిజర్వు నిలువలకూ మధ్య విధించిన ఏదో ఒక నిర్ణిత దామాషా ననుసరించి అంతర్గత కరెన్సీ ప్రమాణాన్ని నియంత్రించడం సాధ్యపడదు; ఈ రకంగా నిర్ధారించిన ప్రమాణాన్ని కొనసాగించడం కూడా ఒక సందర్భంలో సులభ సాధ్యమై మరొక సందర్భంలో కాకుండా ఉండదు? నేను మారకపు దామాషా విషయాలను గురించికాక, ధరలస్థాయిని గురించి అత్యధికంగా ఆలోచిస్తున్నాను. రెండు విభిన్న కరెన్సీల మధ్య మారకపు దామాషా ఒకే విధంగా కొనసాగుతూ ఉన్నప్పటికీ, ఆ కరెన్సీ విధానాలు కలిగి ఉన్న దేశాలలో అంతర్గత ధరలస్థాయి విభిన్నంగా ఉండవచ్చుననే విషయాన్ని నేను అంగీకరిస్తాను?

6067. ఏ రెండు దేశాల మధ్య - ఏ రెండు దేశాలైనా సరే. ఉదాహరణకు ఇండియా - ఇంగ్లాండు దేశాలలోనే తీసుకుందాం. రూపాయికీ బంగారానికీ మధ్య బంగారంతో సమానంగా స్టెర్లింగు ఉండగలదని భావించినప్పుడు రూపాయికీ స్టెర్లింగుకూ మధ్య దామాషా ఒకే మాదిరిగా కొనసాగుతూ ఉండవచ్చు నిజానికి చాలాకాలం వరకూ ఈ దామాషా సమానంగానే కొనసాగింది. అయితే ఈ రెండు దేశాలలోకి ధరల స్థాయిని పరిశీలించినట్లయితే మార్పులకు గురి అయినట్లు తెలుస్తుంది. అయితే అంతర్గత ధరలస్థాయి కొంతకాలానికి నిలదొక్కుకుని, విదేశీమారకపు దామాషాను తన దారికి తెచ్చుకోగలదన్న అంశాన్ని నేను అంగీకరిస్తాను.

6068. నా ప్రశ్నలో నేను పరిశీలిస్తున్న అంశాన్ని అధిగమించి మీరు మరికొంత ముందుకు వెళ్తున్నారని నాకనిపిస్తున్నది. అయితే మీరు ప్రస్తావిస్తున్న అంశాలు అత్యంత సందర్భోచితాలైనవే. ఇప్పుడు మరొక కోణం నుంచి ఈ అంశాన్ని పరిశీలిద్దాం. నిజానికి మీరు సూచించినటువంటి, అత్యంత సమగ్రమైనటువంటి కరెన్సీ విధానాన్ని కలిగి ఉన్నటువంటి - భారతదేశాన్ని మినహాయించి మిగతాదేశాలు, ఆవశ్యకత ఒత్తిడి ఏర్పడినప్పుడు అవసరమని భావించి, తమ తమ కరెన్సీలలో ద్రవ్యోల్బణాన్ని పెంచదలచుకున్నప్పుడు ఎటువంటి ఇబ్బంది నైనా ఎదుర్కొనవలసి వచ్చిందా? స్వర్ణ ప్రమాణపు దేశాలలో యుద్ధ సమయంలో

ఏం జరిగిందో ఉదాహరణగా ఇక్కడ ప్రస్తావిస్తాను? కాదు; నేను అంటున్నట్లు బంగారమే విరివిగా చెలామణిలోనికి వచ్చి ద్రవ్యోల్బణానికి కారణమవుతుంది. అమెరికాలో ఇటువంటిదే జరిగినట్లు మనం గమనించాం. అప్పట్లో బంగారం చెలామణీ భారీ ఎత్తున జరిగినందువల్ల అమెరికాలో ద్రవ్యోల్బణం పరిస్థితి ఉత్పన్నమైనది. ఈ విషయాన్ని మరొక విధంగా కూడా వివరించవచ్చు. విదేశీమారకం నిమిత్తం మాత్రమే మారక సామర్థ్యం నరిపోదు; మారకసామర్థ్యానికి సంబంధించి నేను వివరించ దలచుకుంటున్న అంశం అది. మారక సమార్థ్యం ప్రభావంతంగా ఉండాలంటే, ఎటువంటి ప్రశ్నలూ, షరతులూ లేనటువంటి మారక సామర్థ్యం అయివుండాలి. అన్ని అవసరాలకూ సంబంధించిన మారక సామర్థ్యం కావాలి. ఈ మాటలు నేను చెపుతున్నప్పటికీ, నేను సమర్పించిన మెమొరాండంలో వివరించినట్లుగా నేను మారక సామర్థ్యపు కరెన్సీ విధానాన్ని సమర్థించను.

6069. మారక సామర్థ్యానికి సంబంధించి విశ్లేషణ చేయడంలో అంతర్గత మారక సామర్థ్యం, విదేశీమారక సామర్థ్యం అనే అంశాలను కలిపినట్లయితే కొంత అయోమయం ఏర్పడగల ప్రమాదం ఉన్నట్లున్నది. అసలు ప్రధానమైన అంశం, సమర్థవంతమైన కరెన్సీ విధానంలో, అంతర్జాతీయ చెల్లింపులకుగాను బంగారాన్ని ప్రపంచమంతటా ఈనాడు అంగీకరిస్తున్నది కనుక అంతరంగిక కరెన్సీ, నిశ్చితమైన స్వర్ణమూల్యానికి స్థిరంగా అనుబంధించి వుండటం అవునాకాదా అనేది ? - నేను దీనిని సంపూర్ణంగా అంగీకరించను. అంతర్జాతీయ అవసరాల నిమిత్తం స్థిరంగా ఉండేది, అంతర్గత అవసరాల నిమిత్తం స్థిరంగా ఉండకపోవచ్చు.

6070. నా ప్రశ్నను తగినంతగా స్పష్టం చేశానని నేను భావించడం లేదు. మీరు చేసిన సిఫారుసులలో మీరు కోరినటువంటి స్థితి, అంతర్గతంగా వాడుకలో ఉండే కరెన్సీ యూనిటు, బంగారం విలువకు స్థిరంగా అనుబంధించి ఉండాలని కద? - నిజానికి నేను బంగారం వాడకాన్ని అత్యధికంగా కోరుతున్నాను. ప్రస్తుత పరిస్థితులలో బంగారాన్ని పొదుపు చెయ్యడానికి ఉద్దేశించిన ఎటువంటి కరెన్సీ విధాన్నయినాసరే నేను వ్యతిరేకిస్తున్నాను. బంగారాన్ని పొదువు చేయడం వల్ల ధరల స్థాయి సురక్షితంగా ఉండదని నా అభిప్రాయం కనుక. నా దృక్పథం ఇతరుల దృక్పథానికి భిన్నంగా ఉంటుంది. నా అభిప్రాయాలు కొంత మేరకు ఆధమత్వంతో కూడుకున్నవై ఉండినా ఉండవచ్చు.

6071. ఏమీకాదు, మీ వాస్తవమైన అభిప్రాయాన్ని గురించి పరిశీలిద్దాం. ఒక దేశపు కరెన్సీ వ్యవస్థ విషయంలో, మీ అభిప్రాయం ప్రకారం సాధించవలసిన ఆదర్శం ఏమిటి? అంతర్గత యూనిటు, బంగారం విలువతో సంబంధించే సందర్భంలో స్థిరంగా ఉండటం కాదా? - ఔను, నిజమే. అది స్థిరంగా ఉండవలసిందే అయితే బంగారం విలువతో సంబంధించినంత వరకు కాదు. వస్తువులకు సంబంధించినంతవరకు స్థిరంగా ఉండాలి.

6072. భారతదేశపు అంతర్గత కరెన్సీకి స్థిరత్వాన్ని సాధించేందుకు మీరు సూచించే పద్ధతులు ఏమిటి? అంటే దీనికి సంబంధించి, ఏ పద్ధతులు ప్రకారం ? - స్థిరత్వాన్ని బంగారంతో సంబంధించి కాకుండా వస్తువులకు సంబంధించి సాధించాలి. అంతర్గత వర్తకం నిమిత్తం వాడకంలో ఉండాలి. దాన్ని సాధించడానికి రూపాయి నాణేలను ముద్రించడాన్ని పూర్తిగా నిలిపివేసి, బంగారం వాడకాన్ని సూచించాలి.

6073. అంతర్గత కరెన్సీ విషయంలో ప్రస్తావించడానికి బంగారం ప్రమాణాన్ని మనం నిరాకరించినప్పుడు, మరే ప్రమాణాన్ని ప్రస్తావించుకోవాలి? - ఆ విషయాన్ని నేనిక్కడ వివరించాను. మనం ప్రొఫెసర్ ఫిషర్ సూచించిన పరివారపు ప్రమాణాన్నయినా ఆశ్రయించాలి లేదా ప్రొఫెసర్ జీవోన్స్ సూచించిన టాబ్యులర్ ప్రమాణాన్నయినా ఆశ్రయించాలి. మీరు బంగారాన్ని వాడదలచుకోనట్లయితే, బంగారాన్ని పొదుపు చేయదలచుకున్నట్లయితే మీరు ఈ రెండింటిలో ఏదైనా ఒక పద్ధతిని ఆశ్రయించక తప్పదని నేను నివేదించదలచుకున్నాను.

6074. ప్రొఫెసర్ ఫిషర్ ప్రమాణాన్ని క్షుణ్ణంగా అధ్యయనం చేశానని గట్టిగా చెప్పలేకుండా ఉన్నాను. ఈ రెండూ, ఒకేరకమైన ప్రతిపాదనలా? ప్రొఫెసర్ ఫిషర్ పరిహార ప్రమాణాన్ని మినహాయించినట్లయితే, ఈ రెండూ చాలా వరకు సమానమైన ప్రతిపాదనలే. నిజానికి ఇవి, ఏమని వివరించాలి, ఒకే నాణెపు రెండు పార్శ్వాలని నా అభిప్రాయం. ఉదాహరణకు, ప్రొఫెసర్ ఫిషర్ ప్రతిపాదననుసరించి, ఒక విధమైన ఇండెక్సు సంఖ్య ననుసరించి బంగారపు యూనిట్లు యొక్క లోహాన్ని సర్దుబాటు చేయడం జరుగుతుంది. ప్రొఫెసర్ జోవన్స్ ప్రతిపాదన ప్రకారం ఇండెక్సు సంఖ్యను అనుసరించి ఎక్కువ యూనిట్లు ఇవ్వాలో తక్కువ యూనిట్లు ఇవ్వాలో నిర్ణయించడం జరుగుతుంది. అయితే ఈ రెండు పద్ధతులూ చాలా చిక్కులతో కూడుకున్నటువంటివని నా అభిప్రాయం. అన్ని ఆచరణాత్మక అపసరాల నిమిత్తం `స్వర్ణప్రమాణం సరిపోగలదని నా స్వంత అభిప్రాయం.

6075. ఆచరణలో సాధ్యమయ్యే ప్రతిపాదనగురించి పరిశీలించినప్పుడు, భారతదేశపు కరెన్సీ యూనిట్ల మూల్యం ఒక మేరకు బంగారం పరిమాణాన్ని అనుసరించి నిర్ధారించాలనేది మీ అభిప్రాయం? - కాదు; భారతదేశంలో బంగారం కరెన్సీగా వాడకంలోనికి రావాలనేది నా విన్నపం. బంగారం అనేది కేవలం ప్రస్తావించే యూనిట్‌గా మాత్రమే ఉండకూడదు.

6076. అక్కడి నుంచి కదులుదాం ఇక మరొక ప్రశ్న మిమ్మల్ని అడగాలను కుంటున్నాను. మీరు ప్రతిపాదిస్తున్న అభిప్రాయాన్ని గురించి ఇక్కడ పరిశీలిద్దాం. మీరు సమర్పించిన మెమొరాండంలోని 4వ పేరా, (2)వ ఉప పేరాగ్రాఫులో చాలా స్పష్టంగా వివరించారని నేను భావిస్తున్నాను. అందులో మీరు ఇలా అన్నారు. "బంగారం నిలువలు తరిగి పోవడంవల్ల యావత్ ప్రపంచం ఈనాడు వరుసగా పెరుగుతున్న ధరలతో సతమతమవుతూ

ఉన్నది. అందువల్ల బంగారం ప్రాధాన్యాన్ని పెంచే ఎటువంటి చర్య అయినా క్షేమకరమైన చర్యేకాగలదు. బంగారం ప్రాధాన్యాన్ని పెంచాలంటే కరెన్సీగా బంగారం వాడకం విస్తరించాలి" ఈ అభిప్రాయంలో, నేను అర్థం చేసుకున్నంత వరకు, మీరు గట్టిగా చెప్పదలచుకున్న అంశం, స్వర్ణమారకపు ప్రమాణ విధానంలో బంగారం వాడకాన్ని పొదుపు చేయడం జరుగుతుంది. విజ్ఞతతో కూడుకున్న లేదా చేయదగిన చర్య బంగారం వాడకాన్ని పొదుపు చేయడం కాబోదు, కనుక స్వర్ణ మారకపు ప్రమాణం నీచమైనదని? - కాదు.

6077. ముమ్ముందు ప్రపంచంలో బంగారానికి ఉండగల గిరాకీ - దాని సరఫరా అనుసరించి మీరీ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారుగద? కాదు

6078. గిరాకీ అనుసరించి ముమ్ముందు 'ప్రపంచంలో బంగారం సరఫరా పెరుగుతుందని మీరు అభిప్రాయపడుతున్నారా? - కాదు, పెరగదు; మిగతా ప్రజలు బంగారాన్ని వాడటంలేదు కనుక, వారు కాగితపు కరెన్సీని వాడుతున్నారు కనుక, బంగారాన్ని వాడుకునే స్థితిలో వారులేరు కనుక, బంగారం వాడుకలో లేకపోయినప్పటికీ, నిలువలు భారీగా ఉంటాయి.

6079. దానికి సంబంధించి, మొట్టమొదలు ఒక ప్రాథమిక ప్రశ్న. ఇక్కడ మీరు భారతదేశపు ప్రయోజనాలను పరిశీలిస్తున్నారా? లేక మిగతా ప్రపంచానికి భారతదేశం ముమ్ముందు ఉపయోగపడగల పరిస్థితిని పరిలిస్తున్నారా? -నా దృష్టిలో ఈ రెండూ ఉన్నాయి.

6080. అలా చేయడం వల్ల భారతదేశం, ఒకేసారి తన ప్రయోజనాలను కాపాడుకుంటూ మిగతా ప్రపంచానికి ఉపయోగపడుతుందని మీరు భావిస్తున్నారా? బంగారు కరెన్సీ అనేది అత్యంత ఖర్చుతో కూడుకుని వుండే పద్ధతి అనే సామాన్య అభిప్రాయాన్ని మీరు అంగీకరిస్తున్నారా? కాదు; ఖర్చుతో కూడిందే.

6081. అందువల్ల, మనం మొదట, భారతదేశానికి, బహుశా ఖర్చుపెట్టినందువల్ల ఎదురయ్యే ఇబ్బందులను గురించి పరిశీలిద్దాం. అధికమైన ఖర్చును భరించినా, భారత దేశానికి కలిగే ప్రయోజనం ఏమిటంటారు? - మరింత స్థిరమైన ప్రమాణాన్ని సాధించుకోవచ్చు. ప్రొఫెసర్ కాన్నన్ అభిప్రాయం ప్రకారం అది సంపూర్ణమైన సమగ్రమైన హామీ కాగలదు.

6082. ఇక మంచి భవితవ్యానికి సంబంధించి ప్రపంచంలో సర్వసాధారణంగా బంగారం సరఫరా మెరుగుపడటం మీద మీ ప్రతిపాదన ప్రయోజనాలు ఆధారపడి ఉంటాయి. కాదా? - కాదు.

6083. ఒకవేళ, ప్రపంచంలో బంగారం సరఫరాలో తగు మాత్రంగా లోటు ఏర్పడినట్లయితే, తద్వారా ప్రపంచంలోని ధరలస్థాయి పెరిగిపోయినట్లయితే అలాంటప్పుడు, ఇతర దేశాలవలెనే బంగారం వాడకంలో పొదువు పాటించినందువల్ల భారత దేశానికి

ప్రయోజనకరంగా ఉండగలదన్న ప్రతిపాదనను మీరు అంగీకరిస్తారా? - దానికి నా సమాధానం, నిరంతరం సరఫరా సంకుచితం అవుతుందని మనం భయపడవలసిన అవసరం లేదని కరెన్సీని పెంపొందించే పద్ధతులు సర్వదా మన చేతుల్లో ఉంటూనే ఉంటాయి. అయితే, అపరిమితమైన విస్తరణ పట్ల మనం జాగ్రత్తగా ఉండాలి. సర్వదా సాధ్యమయ్యే అంశం అది.

6084. భారతదేశపు కరెన్సీని, స్వర్ణ ప్రమాణం ప్రకారం మనం బంగారంతో నిశ్చితంగా సంబంధపరచినప్పుడు, ప్రపంచంలో బంగారం సరఫరా తగు మాత్రంగా తగ్గిపోయినప్పుడు, సాధారణంగా ధరలు పడిపోయినట్లయితే దాని ప్రభావం భారతదేశం పైన కూడా పడుతుంది గదా? -ఔను. అయితే అలాంటి పరిస్థితి రాకుండా మనం, మన కాగితపు కరెన్సీని పెంపొందిచడం ద్వారానైతే కాగితపు కరెన్సీని సర్దుబాటు చేయడం ద్వారా గానీ జాగ్రత్త పడవచ్చు.

6085. బంగారపు కరెన్సీ విధానంలో, ఆ పద్ధతిని మీరే స్వయంగా కోరుకుంటున్నారు కనుక త్యాగం అనేది అనివార్య లక్షణం కాదా? - కాదు. నేను బంగారాన్ని కరెన్సీగా వాడుకోవాలనడానికి కారణం, కేవలం, అపరిమితమైన విస్తరణావకాశాన్ని తగ్గించడానికే, అపరిమితమైన విధంగా కుంచించుకొని పోకుండా, నేనిదివరకే వివరించినట్లు చాలా వరకు జాగ్రత్త పడవచ్చు. ధరలు పడిపోకుండా ఎప్పుడైనా జాగ్రత్త పడవచ్చు.

6086. బంగారం ప్రాధాన్యాన్ని పెంచే ఏ చర్య అయినా క్షేమకరమే అన్న మీ అభిప్రాయానికి సంబంధించి ఇప్పుడు నేనొక ప్రశ్న అడగదలచుకున్నాను. ముమ్ముందురానున్న సంవత్సరాలలో బంగారం గిరాకీ - దాని సరఫరాకు సంబంధించి ఏదైనా గణాంక వివరాలద్వారా మీరొక అంచనాకు వచ్చారా? - నా పరిశోధనా క్రమంలో 1923లో నేను కొంత మేరకు ఈ అంశాన్ని పరిశీలించాను. నేను పుస్తకం రాయడానికి పూనుకున్నప్పుడు, హార్వార్డ్ బిజినెస్ బారోమీటర్ సిరీస్‌లో ప్రచురితమైన కొన్ని రచనలను నేను పరిశీలించాను. బంగారం ఉత్పత్తి, ఏ పరిస్థితిలోనూ తగ్గిపోయే అవకాశం లేదన్న అభిప్రాయానికి రాగలిగాను. అదికాకుండా, ప్రపంచంలోని అనేక దేశాలు కాగితం కరెన్సీని విస్తృతంగా వాడుతున్న దృష్ట్యా, బంగారం సరఫరా ఏ మేరకున్నప్పటికీ, అధికంగానే ఉండగలదని నా అభిప్రాయం. బంగారాన్ని పొదుపు చేయడం విరమించుకునే దేశాలు, తమ ప్రయోజనాలను పరిరక్షించుకోవడంతో బాటు ప్రపంచ ప్రయోజనాలను కూడా కాపాడగలవు.

6087. మీ సమాధానంలోని చివరి భాగాన్ని నేను సరిగ్గా అర్థం చేసుకోలేక పోతున్నాను? - బంగారం ఉత్పత్తి, బంగారం గనుల్లో ఇప్పటికన్నా మించకపోయినప్పటికీ, బంగారానికి బదులుగా, ప్రత్యామ్నాయాలను వినియోగించే ఆచారం ఈనాడు ప్రపంచంలో ఎంతగా విస్తరిస్తున్నదంటే, ప్రస్తుతం చెలామణీలో పరిమాణంలోనే బంగారం చాలా

అధిక మొత్తంలో చాలాకాలం వరకూ కొనసాగుతూ ఉండగలదని నేను అంటున్నాను. బంగారు గనుల నుంచి అదనపు ఉత్పత్తి అందకపోయినప్పటికీ, ప్రపంచలావాదేవీలకు ఇప్పుడున్నదే మస్తుగా సరిపోతుంది.

6088. భవిష్యత్తులో బంగారం సరఫరాకు సంబంధించి కమిషన్‌వారికి మీ అంచనాలను వివరించడానికి మీ వద్ద ఇంతకు మించిన గణాంక వివరాలు లేవన్నమాట? - లేదు. నేను ఎటువంటి అంచనాలనూ సిద్ధంచెయ్యలేదు.

6089. కమిషన్ వారి పరిశీలనకు సంబంధించినంత వరకు ఈ అంశం అత్యంత ప్రాధాన్యమైనది. అందువల్ల, ఇతరత్రా నాకు అందినటువంటి ఒకటి రెండు అంచనాలను మీకు వివరిస్తాను. ఈ అంచనాలకు, కొన్ని సంవత్సరాల కాలం వరకు, బంగారానికి ఉండే గిరాకీ, దాని సరఫరా స్థాయిని అనుసరించి బంగారం ధరలపైన పడగల ప్రభావానికి చెందినటువంటివి. సాధికారంగా కొంతమంది నిపుణులు ఆయాతేదీలలో వేసిన అంచనాలివి. 1930 సంవత్సరానికి సంబంధించిన అంచనా అంకెలివి. 1913ను ప్రామాణికమైన వందగా పరిగణించి, బంగారం సరఫరా ప్రభావాన్ని 1930 సంవత్సరపు సాధారణ ధరలస్థాయిని అంచనావేయడం ఇక్కడ జరిగింది. ఈ సందర్భంగా ప్రపంచ భవితవ్యం ఎలా ఉండగలదో అంచనా వేయడం జరిగింది. 1921లో సర్ జేమ్స్ విల్సన్ రూపొందించిన అంచనాను మీ ముందుంచుతున్నాను. ఈ కారణాల ఫలితంగా 1930లో ధరలు 115 గా స్థిరపడిపోగలవని ఆయన అంచనా. గణనీయమైన పతనమది. ప్రస్తుతం ఉన్నటువంటి, దగ్గర దగ్గర 158 అంకె కన్నా చాలా తక్కువ సంఖ్య అది. మీరు ఇది వరకే ప్రస్తావించిన, హార్వార్డ్ బిజినెస్ బారోమీటర్ అంచనా, 1922 లో వేసుకున్న దానిని పరిశీలిద్దాం. 1930లో సాధారణ ధరల స్థాయి 150గా స్థిరపడి, అక్కడె స్థిరంగా ఉండిపోగలదని అంచనా వేయడం జరిగింది. మే, 1925 ప్రాంతంలో ప్రొఫెసర్ గ్రెగరీ వేసిన అంచనాలున్నాయి. 1930లో సాధారణ ధరలస్థాయి 162గా ఉండగలదని అక్కడ నుండి పెరుగుతూనే ఉండగలదని ఆయన అంచనా మీ అభిప్రాయంతో చాలా వరకు ఏకీభవించిన అంచనా అది. మరొక ప్రముఖ నిపుణుడు శ్రీ జోసెఫ్ కిచెన్ 1925 జూలైలో వేసిన అంచాలున్నాయి. 1930లో సాధారణ ధరలస్థాయి 120గా ఉంటుందని, ఆ స్థాయినుంచి ఇంకా పడిపోతూ ఉండగలదని ఆయన అంచనా. పరిస్థితిని అంచనా వేయడానికి జరిగిన ఈ నాలుగు ప్రయత్నాలలో, మూడు అంచనాల ప్రకారం ధరలు పడిపోగలవని ఊహించడం జరిగింది. ఇందులో ఇద్దరు మాత్రం పడిపోయిన ఆ స్థాయిలోనే స్థిరపడగలవని అంచనావేశారు. ఒక్కరు మాత్రం, ఇప్పటికన్నా అధికంగా ఉండగలదని, పెరుగుతూనే ఉండగలదని అంచనా వేశారు. ఈ మాటను నేను ఈ విధంగా విస్తరిస్తాను. పరిస్థితిని అంచనావేయడానికి జాగ్రత్తగా జరిగిన పరిశోధనలను గురించి, ధరలను స్థిరపరచడానికి బంగారం వాడకంలో పొదుపును పాటించ అవసరమనే నిర్ణయానికి వచ్చేముందు మనం అతి జాగ్రత్తగా ఆచి

తూచి అడుగు వేయవలసిన అవసరం లేదా? - దరల పెరుగుదల ధోరణికన్నా తరుగుదల ధోరణిని నేను హర్షిస్తాను. ఒకవేళ ధరలు అతివేగంగా పడిపోతూ ఉంటే నేను సంతోషిస్తాను. ధరలు పెరగడం కన్నా పడిపోవడం జాతికీ దేశానికీ ప్రయోజనకరమని నా అభిప్రాయం. అందువల్ల ఈ అంచనాలను చూసి, ఏదైనా ప్రతిపాదన చేయడానికి నేను వెరవడం లేదు.

6090. అయినప్పటికీ, మీ అభిప్రాయానికి ఏదో విభిన్నమైన ఆధారాలున్నాయి? - ఆ అభిప్రాయాలను నేను వాటికున్న విలువ ననుసరించి స్వీకరిస్తాను. నేను ఇటువంటి అంచనాలు వేయడానికి ఏనాడూ ప్రయత్నించలేదు కనుక, వాటిని వ్యతిరేకించగల స్థితిలో నేను లేను. అయితే, నా అభిప్రాయం మాత్రం, ఏ విధంగానైతేనేమి, ప్రస్తుతం ప్రపంచంలో లభ్యమయ్యే బంగారం, చాలా అధికంగానే ఉన్నదని, ప్రపంచ దేశాలకు ఆ కరెన్సీని గానీ, మరేదైనా కరెన్సీని గానీ బంగారం రూపంలో వినియోగించుకునే సామర్థ్యం అతి స్వల్పంగా ఉన్న దృష్ట్యా చాలా కాలం వరకూ బంగారం సరఫరా చాలా అధికంగానే ఉండగలదనీ, అందువల్ల ధరలు పడిపోయే అవకాశం పెద్దగా లేదని నా అభిప్రాయం.

6091. ఇప్పుడిక మరో ప్రశ్న. దీన్ని నేను ఉపోద్ఘాతంతో ప్రారంభిస్తాను. మారకపు ప్రమాణాన్ని రద్దు చేయాలన్న మీ అభిప్రాయాన్ని ఇక్కడ పరిశీలిద్దాం? - సరే.

6092. మీ 5వ పేరాగ్రాఫులో మీరిలా అన్నారు. "స్వర్ణ ప్రమాణం రిజర్వు నిలువలు ఒక విధంగా చాలా విచిత్రమైనవి. అంటే ఈ విధంగానన్న మాట : ఆస్తులు, అనగా రిజర్వు నిలువలూ, బకాయిలూ, అంటే రూపాయలూ, ప్రమాదకరమైన విధంగా పరస్పర సంబంధం కలిగి ఉంటాయి. రిజర్వు నిలువలను, రూపాయి కరెన్సీ పరిమాణాన్ని పెంచకుండా పెంపొందించడానికి వీలుండదు. "ఈ అంశాన్ని మరి కొంత వివరించవలసిందిగా కోరుతున్నాను. నేను మరింత వివరణ ఏ అంశం గురించి కోరుతున్నానో మీకు వివరించడానికి గాను, విమర్శకుడు బహుశా వేసే ఈ ప్రశ్నలను మీ ముందుంచుతున్నాను. రూపాయి కరెన్సీ పరిమాణాన్ని పెంచకుండా రిజర్వు నిలువలను పెంచడానికి వీలు పడదని మీరంటున్నారు కదా, ఎందువల్ల? అని విమర్శకుడు ప్రశ్నించవచ్చునా లేదా? నిజానికి రిజర్వు నిలువలను పెంపొందించకుండా రూపాయి కరెన్సీ పరిమాణాన్ని పెంచడానికి వీలుండదని అనడం సమంజసంగా ఉంటుందని విమర్శకుడు ప్రతిపాదించవచ్చుగదా! అటువంటి పరిస్థితి అత్యంత వాంఛనీయమైన పరిస్థితికాదా? నా సందేహాన్ని మీరు అర్థం చేసుకున్నారనుకుంటాను? - నేను ఈ అంశాన్ని ఈ విధంగా వివరిస్తాను. ఉదాహరణకు బ్యాంకుల జారీలు, బ్యాంకు రిజర్వు నిలువలూ ఉన్నాయనకుందాం. మనం బ్యాంకు రిజర్వు నిలువలనూ, బ్యాంకు జారీలనూ పోల్చి చూచినట్లయితే, భారత ప్రభుత్వపు స్వర్ణ ప్రమాణ రిజర్వు నిలువలనూ, రూపాయిల జారీ పరిమాణాన్నీ పోల్చి చూచినట్లయితే మీరు ఒక్క విషయాన్ని గమనించగలరు. బ్యాంకు జారీ పరిమితంగా ఉన్నప్పుడు బ్యాంకు రిజర్వు నిలువలు పెరుగుతాయి; బ్యాంకు జారీ అపరిమితమైనప్పుడు నిలువలు తరుగుతాయి.

కాని ఇక్కడ, మనం, ఉదాహరణగా, రిజర్వు నిలువలను తగ్గించుకుండా రూపాయిల జారీని తగ్గించడం సాధ్యం కాదు.

6093. నేనంటున్న అంశం ఇది. సరే ననుకుందాం దాన్ని మరో దృక్పథం నుంచి పరిశీలించండి. అది ఏమైనప్పటికీ, రూపాయి కరెన్సీ పరిమాణాన్ని తగ్గించకుండా రిజర్వు నిధులను తగ్గించడం సాధ్యం కాదన్న విషయం నాకు అత్యంత ఆకర్షణీయంగా ఉన్నది. నేను వాస్తవంగా కోరేది అదే ?- నిజమే. నేను దాన్ని అంగీకరిస్తున్నాను. అయితే నేను విన్నవించుకునే అంశం ఇది. నిజానికి రిజర్వు నిలువ యొక్క ప్రయోజనం ఏమిటి? ఉదాహరణకు మనకు బోలెడంత రిజర్వు నిలువలున్నాయనుకొండి. అలాగే బోలెడన్ని రూపాయలూ చెలామణిలో ఉన్నాయి. సురక్షితంగా మనవద్ద విస్తృతమైన రిజర్వు నిలువలున్నాయన్నంత మాత్రాన రూపాయి విలువ ఏమైనా మారుతుందా? మారదు గద! రూపాయి విలువదాని పరిమాణాన్ని బట్టి ప్రభావితం అవుతుంది. రిజర్వు నిలువకూ, రూపాయి విలువకూ ఎటువంటి సంబంధమూ లేదు. కరెన్సీ వ్యవస్థ అతలాకుతలం అయినప్పుడు తప్ప అండగా ఉండే నిలువలకూ కరెన్సీ విలువలకూ ఎటువంటి సంబంధమూ ఉండదు. నిలువ అనేది ఆ కరెన్సీకి కొంత మేరకు విశ్వనీయతను ప్రధానం చేయవచ్చు. అయితే కరెన్సీ అనేది ఏ దశకు వచ్చిందంటే ప్రజలకు దాని పట్ల ఏదో ఒక రకమైన విశ్వాసం ఉండకతప్పదు. కరెన్సీ అనేది అత్యధికంగా చెలామణి అవుతున్నదని నేను అంటున్నాను.

6094. నిస్సంశయంగా మీ ప్రతిపాదనను అంగీకరించినప్పుడు, కరెన్సీ యొక్క విలువ అంతిమంగా, వర్తకంలో అది ఎంత బహుళంగా చెలామణి అవుతున్న దన్న దాని మీద ఆధారపడి ఉంటుంది గద?- నేను చెప్పదలచుకున్నది ఇలా ఉంటుంది. ఈ సంబంధం ప్రమాదకరమైన విధంగా పరస్పర సంబంధం కలిగి ఉన్నది. అందులో బంగారు రిజర్వు నిల్వలున్నాయన్న ధీమాతో మనం నిరంతరం రూపాయలను తయారుచేసి జారీ చేస్తూ ఉండటం సాధ్యపడకపోవచ్చు. ఈ విషయాన్ని మనం చారిత్రకంగా పరిశీలించినట్లయితే వాస్తవం ఇలాగే ఉన్నదని నేను మనవి చేస్తున్నాను. భారతదేశపు చరిత్రలో, కరెన్సీ వ్యవహారాలు నిర్వహించిన వారి, రిజర్వు నిలువలను ఏదో ఒకరకంగా సమకూర్చాలన్న ఆకాంక్ష అత్యంత తీవ్రంగా ఉండేది. అందు నిమిత్తం రూపాయలను విరివిగా తయారు చేసి జారీ చెయ్యడానికి పూనుకున్నారు. ఫౌలర్ కమిటీ నివేదికను అమలు పరచడం ప్రారంభించినప్పుడు, 1893 మరియు 1898సంవత్సరాలలో, సంస్కరణలను ప్రవేశ పెట్టినప్పుడు భారతదేశంలో రూపాయల తయారి పరిమాణం ఒక అంశంగా పరిశీలనకు వచ్చింది. చెలామణిలో ఉన్నటువంటి రూపాయల పరిమాణంతో విసుగుచెందిన సర్ ఎడ్వార్డ్ లా, ప్రభుత్వానికి, రూపాయలు తయారు చేసేందుకు అనుమతిని ప్రధానం చెయ్యడం ద్వారా రిజర్వు నిలువలను పెంపొందిచడానికి సహకరించాలని సెక్రటరీ ఆఫ్

స్టేట్‌కు సూచించారు. పరిమాణంలో పరిమితి విధించినట్లయితే రూపాయి విలువ దానికదే స్థిరపడిపోతుందన్న అంశం అతనికి తెలిసి ఉండినట్లయితే, కరెన్సీ పరిమాణాన్ని పెంచేందుకు ఆయన పూనుకుని ఉండేవారుకాదు. 1893 భారత ప్రభుత్వం సెక్రటరీ ఆఫ్ స్టేట్‌కు ఏమి సూచన చేసిందో నేనిప్పుడు అదే సూచన చేస్తున్నారు.

6095. ప్రస్తుతాంశానికి వద్దాం! ఇటువంటి పరిస్థితులలో, రిజర్వు నిలువల కర్తవ్యం స్థిరత్వాన్ని పరిరక్షించడం గద? రిజర్వు నిలువ ఉండవలసిన అవసరం లేదని నా అభిప్రాయం. కరెన్సీ అనేది కూడా ఏదైన ఒక వస్తువు మాదిరిగా తన విలువను, గిరాకీ - సరఫరాలను అనుసరించి స్థిరపచుకుంటుంది.

6096. రిజర్వు నిలువల కర్తవ్యం స్థిరత్వాన్ని పరిరక్షించడం అనే సూత్రాన్ని మీరు తిరస్కరిస్తున్నారా? -ఔను, తిరస్కరిస్తున్నాను. రిజర్వు నిలువ అనే దానికీ దీనికీ ఎటువంటి సంబంధమూ లేదని నా అభిప్రాయం. నిజానికి కరెన్సీ పరిమితమైనప్పుడు రిజర్వు నిలువ, దానికదే పరిరక్షించుకుంటుంది. అది కరెన్సీని పరిరక్షించబోదు.

6097. కరెన్సీ సవరణలకు సంబంధించిన మీ ఆచరణాత్మక ప్రతిపాదనలను ఇప్పుడు పరిశీలిద్దాం. మీరిలా అన్నారు - "అందువల్ల భారతదేశపు కరెన్సీ విధానాన్ని సవరించడానికి ఈ దిగువ సూచించినవి నా పథకాలు : - (1) రూపాయిలను తయారు చేయడాన్ని పూర్తిగా నిలిపి వెయ్యాలి (2) తగిన బంగారపు నాణేలను తయారు చేయడానికి బంగారపు మింటును ప్రారంభించాలి (3) బంగారపు నాణేనికీ రూపాయికీ మధ్య ఒక దామాషాను నిర్ధారించాలి. (4) రూపాయలను బంగారంగా గానీ, బంగారాన్ని రూపాయలుగా గానీ మార్పిడి జరుపరాదు. రెండింటికీ రెండూ చట్ట ప్రకారం నిర్ధారించిన దామాషా ప్రకారం అంతిమమైన లీగల్ టెండరుగా చెలామణి కావాలి" అచరణాత్మకమైన వ్యక్తికి, ఒక ప్రశ్న ఉత్పన్నం కాక తప్పదు. ఇటువంటి పరిస్థితులలో బంగారు నాణేనికీ రూపాయికీ మధ్య దామాషాను కొనసాగించడం ఏ విధంగా సాధ్యపడగలదనేది ఆ ప్రశ్న. దేశపు వర్తకంలో జరిగే పతనాన్ని బట్టి ఇందులో ఏదో ఒకటి డిస్కౌంటు కాకుండా, లేదా ఏదో ఒకదానికి ప్రీమియం చెల్లించవలసి రాకుండా నిరోధించడం ఎలాగన్నది కూడా ప్రశ్నే?- రూపాయి తన విలువను, పరిమాణరీత్యా పరిమితమై ఉంటుంది. కనుక దానికదే పరిరక్షించుకుంటుంది. రూపాయల జారీని ఇకముందు ఎంత మాత్రం జారీ చేయడం జరగదు.

6098. ప్రీమియం చెల్లించవలసిన స్థితికి అది చేరకుండా దాన్ని నిలువరించడం ఎలాగా? - వెంటనే అది ప్రీమియం కాంక్షించే స్థితికి వెళ్లబోదు, ఎందుకనగా దానికి ప్రత్యామ్నాయంగా వాడేందుకు బంగారు నాణేలుంటాయి కనుక రూపాయి డిస్కౌంటు చెందే స్థితికి ఎందుకు దిగజారదంటే వాటి పరిమాణం పరిమిత మవుతుంది కనుక

మరిన్ని రూపాయలను తయారు చేసి జారీ చేయడం అనేది ఉండదు. ప్రత్యామ్నాయంగా బంగారు నాణేలు కరెన్సీగా చెలామణి అవుతూ ఉంటాయి. కనుక రూపాయి ప్రీమియాన్ని ఆకాంక్షించే స్థాయికి వెళ్లబోదు.

6099. ఆ తర్వాత మిరిలా అన్నారు :-`` అయితే ఈ అవకాశం ఒకటి ఉన్నది. ప్రస్తుతం చెలామణిలో ఉన్న రూపాయల పరిమాణం ఎంత అధికంగా ఉన్నదంటే, వర్తకంలో లోటు ఏర్పడినప్పుడు రూపాయలు భారీగా చెలామణి అవుతాయి. అధికంగా ఉండినందువల్ల విలువను కోల్పోతాయి. అటువంటి పరిస్థితి రాకుండా ఉండటానికి రక్షణ కవచంగా నేనొక సూచన చెయ్యదలచుకున్నాను. ప్రస్తుతం ప్రభుత్వం తనదగ్గర ఉన్నటువంటి బంగారం ప్రమాణపు రిజర్వు నిలువల్లో కొంత భాగాన్ని రూపాయి కరెన్సీని సరిపోయేంత మార్జిన్‌తో తగ్గించడానికి ఉపయోగించుకోవాలి. తీవ్రమైన వర్తకమందగింపు సంభవించినప్పుడు కూడా అవసరానికి సరిపోయేంత పరిమితంగా రూపాయి కరెన్సీ కొనసాగాలి. " అలాంటి ప్రక్రియ ఏ విధంగా పని చేస్తుంది? చాలా సులభం రూపాయలను తిరిగి సేకరించండి. వాటిని మళ్లీ జారీ చేయకండి - ఒక ప్రత్యేక పరిమిత వరకు చెలామణి ఉన్న రూపాయలనే తిరిగిసేకరించండి.

6100. అంటే ఆ మేరకు రూపాయలు బంగారంగా మార్పిడి చెందడానికి అవకాశం ఉండదన్నమాట? - పరిమితిని సాధించే వరకూ అవి బంగారంగా మార్పిడి చెందబోవు. ఫలితంగా మందగింపు సమయాల్లో కూడా రూపాయల ఆధిక్యత ఉండబోదు. - రూపాయలు బంగారంగాగానీ, బంగారం రూపాయలు గానీ మార్పిడి చెందడానికి వీలుండదు. ఉన్నదున్నట్లుగా చూసినా, రూపాయి డిస్కౌంటు పొందే స్థాయికి దిగజారగలదన్న భయం నాకు లేదు. కాని ఒక అవకాశం బహుశా ఏర్పడవచ్చు కనుక, దాన్ని నిరోధించడానికి రక్షణగా నేను దీన్ని సూచించాను.

6101 : దామాషా సమస్యకు వద్దాం. మీరు ఇలా అన్నారు! "ఐరోపాదేశాలలో కరెన్సీ పరిమాణాన్ని తగ్గించడం, అంటే దాని ప్రాధాన్యాన్ని పెంచడం సమస్యగా ఉన్నదీనాడు. మరొక మాటలో చెప్పాలంటే, ధరల స్థాయిని తగ్గించడం వారి సమస్య. భారత దేశంలో మాత్రం కరెన్సీని అధికం చేయడం సమస్య; అంటే దాని విలువను తగ్గించడం సమస్య మరో మాటలో చెప్పాలంటే ధరల స్థాయిని పెంచడం సమస్య మరో మాటలో చెప్పాలంటే ధరల స్థాయిని పెంచడం బంగారం దామాషాను 1 షిల్లింగూ 6పెన్నీల నుంచి ఒక షిల్లింగు నాలుగు పెన్నీలకు మార్చడం అంటే ఇదే ; ఇంతకు మించి మరేమీ కాదు. యుద్ధానికి పూర్వం ఉన్న సమాన ప్రాతిపదికను తిరిగి సాధించడానికి కరెన్సీ పరిమాణాన్ని పెంచాలా?" ఆ తర్వాత మిరేమన్నారంటే, 'యుద్ధానికి పూర్వపు సమానప్రాతిపదికను తిరిగి పొందడమంటే, యుద్ధానికి పూర్వపు ధరల స్థాయిని తిరిగి అందుకోవడం కాదనీ బంగారం ధరలలో మార్పులు సంభవించాయనీ? - ఔను.

6102. మీరింకా ఇలా పేర్కొన్నారు : "ఈ సందర్భంగా రెండు విషయాలను గుర్తుంచుకోవాలి. ప్రస్తుతం ఉన్న ఒప్పందాలు తరుగు, మెరుగూ జరిగిన అనంతరం ప్రతి సందర్భంలోనూ కుదుర్చుకున్నట్టివి. ఆ అన్నింటిపట్లా, న్యాయంగా వ్యవహరించాలంటే, ఏ ఒప్పందానికా ఒప్పందాన్ని విడివిడిగా పరిశీలించవలసి ఉంటుంది. - అయితే ఇందులో ఉన్నటువంటి చిక్కుల వల్ల నైతేనేమి, వాటి విస్తృతికారణంగా నైతేనేమి ఇది అసంభవమైనపని. " ఇక్కడ మీరు ప్రముఖంగా చెప్పదలచుకున్న అభిప్రాయం, నేను అర్థం చేసుకున్నంతవరకు, రూపాయివిలువ తీవ్రంగానూ వేగంగానూ మారుతున్నటువంటి దశలో ఈనాడు మనం ఉన్నాం. ప్రతిదశలోనూ ఒప్పందాలు కుదుర్చుకున్నాం. విభిన్న స్థాయిల్లో, విభిన్న దశలలో కుదుర్చుకున్న ఈ ఒప్పందాలన్నింటి న్యాయం చేసే విధంగా ఏదైనా నిర్ణిత దామాషాను నిర్ధారించడం అసంభవమని? - ఔను.

6103. ఆ తర్వాత మీరేమన్నారంటే - ఈ ఒప్పందాలలో అధిక భాగం ఇటీవలికాలానికి చెందినవేనని - "స్టాటిక్ జర్నల్" లో ప్రొఫెసర్ కాన్నన్ రచించిన ఒక వ్యాసం, నా సమాచారానికి ఆధారం.

6104. ఒప్పందాల సంఖ్యను ఖచ్చితంగా అంచనా వేయడానికి ఉపకరించే గణాంక వివరాలేమన్నా ఉన్నాయా? - ఇది కేవలం ఊహాజనితమైన అంచనాయేనని నా అభిప్రాయం అందువల్ల దాని విలువ దానికి ఉంటుంది. సామాన్య జ్ఞానానికి సంబంధించిన వ్యవహారమే.

6105. ఆ తర్వాత మీరిలా అన్నారు "ఒప్పందాల ఫలితంగా మన కర్తవ్యాలన్నింటి ఆకర్షణా కేంద్రం వర్తమానానికి సమీపంగా ఉంటుంది." అని. ఈ అభిప్రాయాన్ని అనుసరించి మీరు వచ్చిన నిర్ణయాలు ఇలా ఉన్నాయి. ఈ రెండు వాస్తవాలనూ దృష్టిలో ఉంచుకుని, ఒక షిల్లింగూ 4 పెన్నీల సంఖ్యకూ, ఒక షిల్లింగు 6 పెన్నీల సంఖ్యకూ మధ్య దామాషాను బట్టి ఒక అంకెను నిర్ధారించుకోవాలి; అది ఒక షిల్లింగు 4 పెన్నీల సంఖ్యకన్నా ఒక షిల్లింగు 6 పెన్నీల సంఖ్యకు సన్నిహితంగా ఉండాలి" అని మీ వాదనా వైఖరిని గమనించినట్లయితే మీరు ఒక షిల్లింగు 6 పెన్నీల దామాషాను సమర్థిస్తున్నట్లుగా తోస్తున్నది? - ఒక షిల్లింగు 6 పెన్నీల సంఖ్యకు దగ్గరగా ఉండాలని, ఒక షిల్లింగు 4 పెన్నీల రేటుకు దూరంగా ఉండాలని అంటున్నాను.

6106. మీరు సూచించే దామాషా ఏమిటి? - చాలా కష్టసాధ్యమైనది. ఒక షిల్లింగూ 6 పెన్నీల దామాషా న్యాయంగానే ఉన్నదని నాకనిపిస్తున్నది. దీని వల్ల పెద్దగా ఇబ్బందులేవీ ఎదురుకావు.

6107. ఇక అంతిమంగా రూపాయి దామాషా పెరగడం, తరగడానికి సంబంధించి 9వ పేరా గ్రాఫులో మీ అభిప్రయాలను సంక్షిప్తంగా పేర్కొన్నారు. మీరీ విధంగా అన్నారు: "తక్కువ మారకం అంటే అంతరంగిక ధరలస్థాయి అధికం అన్న విషయాన్ని

గుర్తించినప్పుడు, ఈ ప్రయోజనం ఒక వర్గం కడుపు కొట్టి మరో వర్గానికి లాభం చేకూర్చడం ద్వారా సిద్ధించేది కాబోదని స్పష్టమవుతుంది." ఏ వర్గం ప్రయోజనం పొందుతుంది? ఏ వర్గం నష్టపోతుంది? - వర్తక వర్గాల ప్రయోజనం పొందుతాయి; శ్రామిక వర్గాలు పొందవు. ఉత్పాదన ప్రక్రియలో పాల్గొనే అన్నింటి ధరలూ మారవు. ధరలు మారినంత వేగంగా అన్నింటి ధరలూ మారవు. ధరలు మారినంత వేగంగా వేతనాలు మారువు. అందువల్ల శ్రామిక వర్గాలు నష్టపోతాయి.

6108. కాలానుగతమైన గిరాకీలను తట్టుకోవడానికి, కరెన్సీ విధానంలో వ్యాకోచ సంకోచాలకు అవకాశం ఉండే విధంగా కరెన్సీ విధాన వ్యవస్థలో చేయవలసిన ఏర్పాట్లకు సంబంధించి సిద్ధాంతపరమైనవిగానీ, ఆచరణాత్మకమైనవిగానీ మీరు చేయగల సూచనలేమన్నా ఉన్నాయా? సూచన ప్రాయంగా, చాలా సంక్షిప్తంగానే అనుకొండి, నేనిదివరకే వివరించినట్లు, కాలానుగతమైన అవసరాల నిమిత్తం మనం మన కరెన్సీ విధానాన్ని వ్యాకోచ సంకోచ సామర్థ్యం గలదిగా రూపొందించుకోవాలంటే, వర్తక లావాదేవీలను ప్రేరేపించి నటువంటి, వాణిజ్యపరమైన ఏర్పాటు చెయ్యాలి. వాణిజ్యపరమైన కాగితం ప్రభుత్వ బాంకు కాగితంగా కాక కరెన్సీగా ఉపయోగపడటానికి ఆధారం కావాలి జర్మన్ ఇంపీరియల్ బ్యాంకువారి ప్రతిపాదనలను కనుక మనం ఆమోదించినట్లయితే భారతదేశానికి మంచి జరుగుతుందని నా అభిప్రాయం వారు 1894 ఇంగ్లీషు బ్యాంకింగు చట్టాన్నే దాదాపు అంగీకరించారునుకొండి; అయితే కాలానుగతమైన గిరాకీకి అనుగుణంగా కొన్ని మార్పులు చేర్పులు చేసుకున్నారు.

6109. అది వ్యాకోచానికి సంబంధించిన ఏర్పాటు? కొన్ని ప్రత్యేకనిబంధనలకు కట్టువడి ప్రస్తుతానకి కాగితపు కరెన్సీ జారీని విస్తరించడం.

6110. నమ్మకం కలిగించడానికి గాను జారీచేసే నిబంధన అది అవును గద? - సరిగ్గాఅంతే

6111. దామాషా ప్రకారం చెల్లించే పన్నులకు మారుగా? - అవును అది ఉభయత్రా సరిపొయ్యే భద్రత అని నా అభిప్రాయం.

6112. (ప్రొఫెసర్ కోయాజీ) స్వర్ణప్రమాణపు ప్రధానమైన సుగుణం, మీ అభిప్రాయం ప్రకారం, బహుశా సంభవించే అతలాకుతలం పరిస్థితికి వ్యతిరేకంగా కొంత నిర్ణీత పరిమితిని విధించడం? - సరిగ్గా.

6113. అయితే కొన్ని అంశాలు గమనించాల్సి ఉన్నది, ఉదాహరణకు, గనులలో ఉండే ఏర్పాట్లు, దేశానికి ఎంతమేరకు కరెన్సీ అవసరంకాగలదన్నదాని మీద ఆధారపడి ఉండవు? - ఔను. నేను స్వర్ణ ప్రమాణాన్ని సమర్థించడానికి కారణం, నష్ట పరిహారక పద్ధతులు అమలు చెయ్యడం సాధ్యపడదు కనుక అవి కనుక అమలు చెయ్యడానికి

అనుగుణంగా ఉండేటట్లయితే నేను స్వర్ణప్రమాణాన్ని తక్షణం తిరస్కరిస్తాను. నాకు దాని పట్ల ప్రత్యేక ప్రేమాభిమానాలేమీ లేవు.

6114. వర్తక చక్రపు ప్రభావాన్ని స్వర్ణప్రమాణం నివారించదు కూడాను ? - నివారించదు.

6115. ఇక ఒకే ఒక్క అంశం మిగిలింది 5వ పేరాగ్రాఫులో మీరు ఈ విధంగా అభిప్రాయపడ్డారు: "కరెన్సీ స్థిరత్వాన్ని పరిరక్షించడంలో ఏవిధంగానూ ఉపకరించదుకనుక, నేను నిజంగానే స్వర్ణప్రమాణపు రిజర్వు నిలువలను రద్దు చెయ్యాలంటున్నాను" అదే విధంగా కాగితపు కరెన్సీ రిజర్వు నిలువలను కూడా ఎందుకు రద్దు చేయకూడదు. కాగితపు కరెన్సీ విలువ దాని జారీపైన విధించే పరిమితి ననుసరించే ఉంటుంది కద? - ఔను.

6116 . అందువల్ల దాన్ని రద్దుచెయ్యాలంటారా? - కాదు; దానికి కారణం ఇది - కాగితపు కరెన్సీ జారీపైన ఖచ్చితమైన పరిమితిని మనం విధించడంలేదు కనుక స్వర్ణప్రమాణపు రిజర్వు నిలువలను రద్దు చెయ్యాలని నేను సూచించిన పథకంలో రూపాయిల జారీ పైన ఖచ్చితమైన పరిమితిని విధంచాలానే సూచన ఇమిడి ఉన్నది కాగితపు కరెన్సీ విషయంలో నిర్ణయాధికారాన్ని మనం ప్రభుత్వానికి అప్పగించాం.

6117. అది సాధ్యమని మీరు భావిస్తున్నారా? ఎందుకో నేను వివరిస్తాను పరిమిత ఆదాయం, అలాంటివే ఇతర కారణాల వల్ల, జనాభా పెరిగినకొద్దీ రూపాయి వాడకానికి అవకాశాలు పెంపొందుతాయి. చిరకాలం మనం బంగారు నాణేలనే తయారు చేస్తూ, బహుశా రూపాయిల పరిమాణం కన్నా పదిరెట్లు బంగారు నాణేల పరిమాణం పెరిగేంతవరకూ జారీచేస్తూనే ఉండాలని మీరు చెప్పగలరా? అది దేశానికి సౌకర్యవంతమైన స్థితి కాగలదా? - అవుతుందనే నేను భావించవలసి ఉంటుంది. బంగారాన్ని వాడటానికి బదులు, బంగారం అండగా ఉండే కాగితపు కరెన్సీని మన వాడుకుందామని కూడా నేను చెప్పగలను. మనం ఒక చేతినుంచి ఒక చేతికి మారే విధంగా బంగారాన్ని వాడుకుందామని నా ఉద్దేశం కాదు.

6118. (సర్‌నార్మాట్ వారెన్) మీ మె మొరాండంలోని 8వ పేరా యొక్క తర్వాతి వాక్యానికి అర్థం మీరు ఒక షిల్లింగు 4 పెన్నీల కన్నా ఒక షిల్లింగు 6 పెన్నీల రేటును సమర్థిస్తున్నారని నేను భావించవచ్చునా? - నేను ఒక షిల్లింగు 6 పెన్నీల పక్షపాతినేనని అంగీకరిస్తున్నాను.

6119. (సర్ అలెగ్జాండర్ ముర్రే) ఇంకొక అంశం ఉన్నది డాక్టర్ అంబేద్కర్ గారూ! ఛైర్మన్‌గారూ మీకు వేసిన ప్రశ్నలకు సమాధానంగా మీరు చెప్పిన అభిప్రాయానికి సంబంధించినది; భారత ప్రభుత్వం కేవలం రూపాయికుండే బంగారపు విలువకూ రూపాయికుండే టోకెన్ విలువకూ మధ్యన ఉండే తేడా వల్ల లభించే లాభాన్ని ఆర్జించాలన్న

ఏకైక లక్ష్యంతో రూపాయినాణేలను ముద్రించడానికి పూనుకుంటున్నదని మీరు చెప్పదలచుకున్నట్లున్నది. వాస్తవంగా మీరుదేన్ని గురించి ప్రస్తావించిందిది. అదొక చారిత్రక వాస్తవం. ఉదాహరణకు భారత ప్రభుత్వం ఫౌలర్ కమిటీ సిఫారసుల ననుసరించి సవరణలను అమలు జరిపినప్పుడు రూపాయలను విస్తృతంగా చెలామణి చేయించడానికి తమ వద్ద రిజర్వు నిలువలేవీ లేవని భావించింది. ఫౌలర్ కమిటీ వారు తమ నివేదికలోని 60 వ పేరాగ్రాఫులో, ప్రభుత్వం కనుకు రూపాయి నాణేలను విరివిగా జారీచేసినట్లయితే వారికి లభించే లాభాలను అట్టేపెట్టుకుని రిజర్వు నిలువగా ఉపయోగించుకొనవచ్చునని సూచించింది. రూపాయి నాణేలను ముద్రించడం ప్రారంభించిన 1901వ సంవత్సరంలో రంగం మీదికి వచ్చిన సర్ ఎడ్వార్డ్ లా, రూపాయల పరిమాణం చాలా అధికంగా ఉన్నదని, ఎంతో కొంత రిజర్వు నిలువ అవసరం కాగలదని భావించారు. అందుకని ఆయన రిజర్వు నిలువలను సమకూర్చుకోవడానికి రూపాయి నాణేలను జారీచేస్తూ పోయారు. రూపాయలను తయారుచేసి జారీ చేయడం తప్ప మరొక విధంగా రిజర్వు నిలువలను సమకూర్చుకునే మార్గం ఆయనకు కానరాలేదు.

6120. మీరు కేవలం అలా భావిస్తున్నారు? - కాదు ; నేను చెప్పదలచుకున్న అంశం ఇది. నేను అడిస్పాచ్‌ను జాగ్రత్తగా చదివాను. ప్రజలు బంగారాన్ని గానీ, మరి దేన్నయినా గానీ కరెన్సీగా వాడటానికి ఇష్టపడటం లేదు కనుక, లాభాన్ని ఆర్జించే దృష్టితో రూపాయిలను జారీచేయడం జరుగుతున్నదని సర్ ఎడ్వార్డ్‌లా అడిస్పాచ్‌లో వెల్లడించారు. అప్పుడు నేను అర్థంచేసుకున్నదేమంటే, ప్రజల కోరికను అనుసరించి రూపాయిలను తయారు చేసి జారీ చేస్తున్నారని. అయితే ఆ డిస్పాచ్‌లో అలా భావించడానికి ఆస్కారం కలిగించే వాక్యం ఒక్కటికూడా లేదు. సంస్కరణలను ప్రవేశపెట్టినప్పుడు మేము ఫౌలర్ కమిటీ వారి నివేదికలోని 60 వ పేరా గ్రాఫును గమనించి ఉండలేదని మాత్రం ఆయన పేర్కొన్నారు.

6121. మీరు ప్రస్తావించిన డిస్పాచ్‌లోనే ఆయన, బంగారం నిలువలనేవి తప్పనిసరిగా ఉండాలని, అప్పటికవి 7మిలియన్లే, ఎంతో ఉన్నాయని పేర్కొన్నట్లు గుర్తు, దీన్ని పెట్టుకొని, దీనికి గాను రూపాయలను ఆయన జారీ చేస్తూపోయారని మీరంటున్నారా? - సరిగ్గా అదే అంటున్నాను. స్వర్ణప్రమాణపు రిజర్వు నిలువలను బంగారంగానే అట్టే పెట్టారు. రిజర్వు నిలువలు అసలు అవసరమే లేదని నేనంటున్నాను.

6122. డాక్టర్ అంబేద్కర్ గారూ! మీరిక్కడ సాధారణమైన అభిప్రాయాన్ని చెపుతున్నారు. భారతదేశపు కరెన్సీ విధానపు చరిత్రలో ఇటువంటి వక్రీకరణలకు సంబంధించిన సందర్భాలు, దురదృష్టవశాత్తు అనేకం ఉన్నాయి. ఇప్పటికే మనకు కొంతమంది మూర్ఖులైన పాలకులు, రిజర్వు నిలువ అత్యంతావశ్యకమైనదన్న భావనకు కట్టుబడి ఉన్నారు; వారు రిజర్వు నిలువలను పెంచుకోవడం అన్న ఏకైక లక్ష్యంతో, ఇతరత్రా ఏ కారణమూ

లేకపోయినప్పటికీ రూపాయి నాణేలను విరివిగా ముద్రిస్తున్నారు" అని మీరు రాయడమే కాక ప్రస్తుతం చైర్మన్ గారి ఎదుట దానినే పునరుద్ఘాటిస్తున్నారు? - ప్రొఫెసర్ కాన్నన్ గారు స్వయంగా తన పుస్తకంలో వాడిన వాక్యాలకన్నా తక్కువ పరుషమైన వాక్యాలనే నేను ఉపయోగించాను.

6123. 1895 లో బొంబాయికి చెందిన ఒక ప్రముఖ ఆర్థిక నిపుణుడు ఇదే అంశాన్ని సూచించినప్పుడు అప్పటికి ఆర్థిక సభ్యుడు తిరస్కరించిన విషయం నిజంకాదా? - డిస్పాచ్‌లో ఆ అంశం ఉన్నది నేను గమనించాను.

6124. ఒక్క నిమిషం మీరు రాసిన పుస్తకంలో ఆ సూచన చేసిన బొంబాయి ఆర్థిక నిపుణుని పేరునూ, ఆ సూచనను తిరస్కరించిన ఆర్థికమంత్రి పేరును కూడా ప్రస్తావించారు? - ఔను.

6125. మీ పుస్తకంలో మీరొక ప్రముఖ రాజకీయవేత్త పేరును కూడా ప్రస్తావించారు. ఆయన 1907 -08లోనే ఇటువంటి సూచన చేస్తే భారత ప్రభుత్వం దాన్ని తృణీకరించిందన్నారు. ఇటీవల 1919లో మరొక ప్రఖ్యాత ఆర్థిక శాస్త్ర నిపుణుడు కూడా ఇటువంటి సూచననే చేశాడని కూడా మీరు ప్రస్తావించారు. అయినప్పటికీ మీరు చైర్మన్ గారికి చెప్పిన సాక్ష్యంలో, ఇలాంటి ప్రతిపాదన వచ్చినప్పుడు భారత ప్రభుత్వం దాన్ని తిరస్కరించలేదని, భారత ప్రభుత్వ పాలకులు భారత దేశపు ఆర్థిక నిపుణులు ఇటువంటి సూచన చేసినప్పుడల్లా తిరస్కరించారని మీకు తెలిసి ఉన్నప్పటికీ ఎందుకని పదే పదే పునరుద్ఘాటించారు? - దానికి నా సమాధానం ఇది. ప్రతి ఆర్థిక మంత్రీ చేసిన బడ్జెటు ప్రసంగాన్ని మీరు చదివినట్లయితే, అతనిపేరేమిటి? మరచిపోతున్నాను, సర్ ఎడ్వార్డ్ లా కన్నా ముందు ఉన్నాయన; నేను ఇలాంటి ఉదాహరణలను ఎత్తి చూపించగలను.

6126. సర్ జేమ్స్ వెస్ట్‌లాండ్, సర్ క్లింటన్ డాకిన్స్? - అయితే వీరెవరూ దాన్ని అంగీకరించలేదు.

6127. కాదు ; ఒక భారతీయుడు వెస్ట్‌లాండ్‌కు ఈ సూచన చేస్తే ఆయనదాన్ని తృణీకరించారు; ఆ తర్వాత డాక్సిన్ కూడా దీన్ని తృణీకరించారు? - మా వ్యాఖ్యానాన్ని తగురీతిగా గౌరవిస్తూనే రూపాయలన్నింటినీ, నోట్లనన్నింటినీ బలపరచేంత మేరకు స్వర్ణప్రమాణం నిలువలు ఉండి తీరాలని సర్ ఎడ్వార్డ్ లా అన్న మాటనిజమే. నేను దాన్ని కాదనడం లేదు. అయితే నేనంటున్న మాట ఇది. ఇతర ఆర్థిక వేత్తలు రిజర్వునిలువలు అవసరంలేదనీ, తన మూల్యాన్ని రూపాయిలానే పరిరక్షించుకోగలదని అన్నారు. కాని ఎడ్వార్డ్ లా మాత్రం రిజర్వు నిలువలు ఉండాలని అభిప్రాయపడి నిలువలను పెంచడానికి రూపాయి నాణేలను తయారు చేయించి జారీ చేయించారు. నిజానికి ఈ సూచనను తృణీకరించినందుకు వెస్ట్‌లాండ్, డాకిన్స్‌ల శిక్షణనూ, అభిప్రాయాన్నీ నేను బహుధా

ప్రశంసించాను. వారిదే సరైన నిర్ణయమని, సర్ ఎడ్వార్డ్ లా నిర్ణయం సరైందికాదనీ నా అభిప్రాయం.

6128. రిజర్వు నిలువలను సమకూర్చడానికి రూపాయి నాణేలను ముద్రించి జారీచేస్తున్నట్లు సర్స్ ఎడ్వార్డ్ లా చెప్పలేదు గద. జారీకి అండగా ఉండటానికి రిజర్వు నిలువలను అట్టిపెడతానని మాత్రమే కదా. ఆయనన్నది ఆయన రూపాయలను తయారు చేసి జారీచేసింది. వేరే ఉద్దేశంతోనని వ్యాఖ్యానిస్తున్నది మీరు కదా? - తన డిస్పాచ్‌లో ఆయన అన్నారు. ఫౌలర్ కమిటీముందుకు బంగారం రిజర్వు నిలువలుంచాలన్న ప్రతిపాదనలు వచ్చాయి. కమిటీవారు ఆ ప్రతిపాదనలు అత్యంత వ్యయంతో కూడినవని అభిప్రాయపడ్డారు. అయితే రిజర్వునిలువలు అవసరమని భావించినట్లయితే, రూపాయి నాణేలను తయారుచేసి జారీ చేయడం ద్వారా సమకూర్చుకొనవచ్చునని సూచన ప్రాయంగా, కమిటీ వారు చెప్పారు. సర్ ఎడ్వార్డ్ లాకు ముందుండిన ఇద్దరు మహానుభావులూ రిజర్వు నిలువల అవసరాన్ని ఒప్పుకోలేదు. కాని సర్ ఎడ్వార్డ్ లా మాత్రం నిలువల అవసరం ఉంటుందని భావించి, రూపాయలను తయారు చేసి జారీచేయడం ప్రారంభించారు. నేను ఆయనపై సర్వసామాన్యంగా ఆరోపణలు మాత్రమే చెయ్యడం లేదు. అర్థమైన సందర్భాలలో ఆయన చర్యలను నేను సమర్థించాను కూడాను, కావాలంటే మీకు వివరాలను సమర్పించగలను.

6129. మీరిచ్చే వివరాలన్నింటినీ నేను ధృవపరచుకోగలను అక్కడ మీరు కనుక్కొనదలచుకున్నదేమిటి? ఫౌలర్ కమిటీ సిఫారసులున్నప్పటికీ, భారత ప్రభుత్వం రూపాయి నాణేలను జారీచేయడం ద్వారా బంగారు నిలువలను సమకూర్చుకోగలిగింది. బంగారం నిలువల అవసరం లేదని, రూపాయల పరిమాణం పరిమితంగా ఉన్నందువలన, దాని విలువను అదే పరిరక్షించుకోగలదని, గట్టిగా విశ్వసించినవారు కనుక, వెస్ట్‌లాండ్, డాక్సిన్, ఈ ప్రతిపాదనలకు బొత్తిగా తలొగ్గలేదు. అయితే సర్ ఎడ్వార్డ్‌లా మాత్రం తాను ఆర్థికమంత్రిగా పదవీ స్వీకారం చేసిన తర్వాత, రిజర్వు నిలువ అవసరమని భావించారు.

6130. ఫౌలర్ కమిటీ నివేదిక రాకముందే, వెస్ట్‌లాండ్ ఆర్థిక సభ్యుడుగా ఉండేవారు, కమిటీ సిఫారసులు అమలు చేయడం ప్రారంభించే నాటికి ఆయన లేడక్కడ. ఫౌలర్ కమిటీ నివేదిక సమర్పించినప్పుడు సభ్యుడుగా ఉన్నాయన డాకిన్స్. అయితే భారత రాజకీయవేత్తలు చేసిన ఈ ప్రతిపాదనను ఉభయులూ తిరస్కరించిన మాట మాత్రం వాస్తవం? - ఆవిషయంలో ఎటువంటి అభిప్రాయభేదమూ లేదు.

6131. మన మధ్య అభిప్రాయ భేదమల్లా ఒకే అంశానికి సంబంధించినది. రిజర్వు నిలువలను సృష్టించడానికి సర్ ఎడ్వార్డ్‌లా రూపాయలను తయారు చేసి జారీ చేశారని మీరు ఆరోపిస్తున్నారు. నేను కాదంటున్నాను. డిస్పాచ్‌లో ఆయన వాస్తవంగా పేర్కొన్నది, 7 మిలియన్లో ఏమో బంగారం నిలువలున్నాయని? - అలాగయితే మన మధ్య అభిప్రాయభేదాలున్నాయనేది వాస్తవం.

6132. (ఛైర్మన్) రిజర్వు నిలువలను, పెంచడం కోసం మాత్రమే పెంపొందించినందు వల్ల ఎవరికైనా సరే ఒనగూరే ప్రయోజనం ఏమిటో నేను ఊహించలేకపోతున్నాను/ - అవునంతే. అయితే, రిజర్వు నిలువలు అవసరమని, అవిలేకుండా కరెన్సీ విధానం పని చెయ్యదని చాలామంది భ్రమడుతుంటారు. ఇది అతిసామాన్యమైన మూఢ విశ్వాసమని నా అభిప్రాయం; అయితే ఈ మూఢ నమ్మకం ప్రచలితమై ఉన్నది మరి.

6133. (సర్ అలెగ్జాండర్ ముర్రే) నేను మీకు ఆ వివరాలను చూపిస్తాను. రూపాయి సమస్య అనే మీ పుస్తకంలోని పుటలు 276 నుండి 278 వరకు చూడండి? - ఔను సంస్కరణలు అమలు పరచడం ప్రారంభించినప్పుడు వెస్టంలాండ్ ఉన్నారు. పుట 276.

6135. ఆ తేదీ ఏమిటి? - 1898-99 బడ్జెటు ప్రసంగం అది. సంస్కరణలు అమలు చేయడం ప్రారంభించిన తర్వాత.

6136. అది 1894-95 - కాదు; డాకిన్స్ ప్రస్తావన ఆ తర్వాతి పుటలో ఉన్నది నేను ప్రస్తావించింది 1898 - 99 ఆర్థిక నివేదిక - పుట276. ఎడ్వార్డ్‌లా గారి వాక్యాలు ఆ తరువాత 278వ పుటలో ఉన్నాయి.

6137. మిమ్మల్ని సవరిస్తున్నందుకు క్షమించండి. మీ ప్రస్తావన 1898-99 బడ్జెటు ప్రసంగానికి సంబంధించినదని మీరన్నారు. కాని నిజానికి మీరు ప్రస్తావించింది 1894-95 ప్రసంగంలోనిది? - 1899 కూడా ఆయన ఆర్థిక మంత్రిగా ఉన్నారు.

6138. 1894-95 ఆయన ఈ ప్రతిపాదనను తృణీకరించారు? - హెర్‌స్చెల్ కమిటీ సిఫార్సులకూ, ఫౌలర్ కమిటీ సిఫార్సులకూ మధ్య పెద్దగా చెప్పుకోదగిన తేడాలేవీ లేవని నా అభిప్రాయం నేనా పెద్ద మనిషిపైన నిరాధారమైన తీవ్రమైన ఆరోపణ లేవన్నా నేను చేశానని మీరు భావిస్తే నేను విచారిస్తున్నాను.

6139. (సరే అలెగ్జాండర్ ముర్రే) - మీరు మీ నివేదికలోని 5వ పేరాగ్రాఫులో వివరించిన వాక్యాలనుండే నేను ఇక్కడ ఉదహరిస్తున్నాను. ఆ వలలో ఎవరైనా చిక్కుకునే ప్రమాదం ఉన్నదనే నేను వివరిస్తున్నాను.

6141. (ఛైర్మన్) మీ పుస్తకంలో మీరు, ఈ ప్రముఖ రాజకీయ వేత్తల అభిప్రాయాలకు న్యాయం చేకూర్చినట్లు మీరు భావిస్తున్నారు ? - ఔను.

6141. (సర్ పురుషోత్తమదాస్ ఠాకూర్‌దాస్) ప్రపంచంలోని అనేక దేశాలు ఈనాడు, యుద్ధానికి పూర్వం ఉన్న సమాన ప్రాతిపదికను తిరిగి సాధించాలని ఆతురతపడుతున్నాయని మీరు 8వ పేరా గ్రాఫులో ప్రస్తావించారు. ఈ వైఖరి విశ్వవ్యాప్తమైనదిగా మీకనిపిస్తునట్లు కూడా మీరు పేర్కొన్నారు. ఆ తర్వాత మీరింకా ఇలా అన్నారు. భారతదేశానికి ఇతర

దేశాలకూ ఈ విధమైన తేడా మాత్రమున్నదని మీరన్నారు. మిగతా దేశాలు యుద్ధానికి పూర్వపు సమానప్రాతిపదికను అందుకోవలసిన పరిస్థితిలోనే ఇప్పటికీ ఉన్నాయి కాని, భారత దేశం మాత్రం అంతకు అధికంగానే సాధించుకున్నదని. మీరు ప్రస్తావించిన ఆ ఇతర దేశాలు యుద్ధకాలంలో తమతమ కరెన్సీల విలువను తీవ్రంగా తగ్గించుకున్నాయి గదా?- నిస్సందేహంగా

6142. పరపతిగల దేశాలుగా ఉండనటువంటిది? తమ పురాతన సమాన ప్రాతిపదికకు సమీపంగా ఉన్నటువంటి ఈ దేశాలు కూడా వెనక్కి వెళ్లడం అతికష్ట సాధ్యంగా భావిస్తున్నాయి.

6143. ఉదాహరణకు, మీ మనస్సులో ఉన్నవి ఏ ఏ దేశాలు? నేను జనీవా మహాసభ చర్చల నివేదికను ప్రస్తావిస్తున్నాను. ఆ నివేదికలోని పదాలన్నీ యథాతథంగా నాకు ఇప్పుడు గుర్తులేవుకాని, ఉదాహరణ ఇటలీవంటి దేశం అని నా అభిప్రాయం ఒకప్పుడు ఫ్రాన్సుకూడా యుద్ధానికి పూర్వపు సమానప్రాతిపదికకు అతి సమీపంగా ఉండేది.

6144. ఫ్రాన్సు ఈనాడు బహుశా అన్నింటి కన్నా పతనావస్థలో ఉన్నది. అందువల్లనే మీరు భారతదేశానికే ఇతర దేశాలకూ మధ్య తేడాను గమనించినట్లున్నారు. మిగతా దేశాలకరెన్సీలు యుద్ధకాలంలో తీవ్రంగా అస్తవ్యస్తమైపోయినాయి. ఇప్పటికీ అవి కుదుట పడలేక పోతున్నాయి? - నేను చెప్పదలచుకున్నదేమిటంటే, వెనక్కి వెళ్ళగల పరిస్థితికి మనం సమీపంలో ఉన్నప్పటికీ, వెనక్కి వెళ్లగలగడం సాధ్యమైనప్పటికీ వెనక్కి వెళ్లడం విజ్ఞతా కాదు; వాంఛనీయం అంతకన్నాకాదని నా అభిప్రాయం.

6145. ఆ అంశానికి నేను తర్వాత వస్తాను. నేనిక్కడ చెప్పదలచుకున్నదల్లా ఏమిటంటే, భారతదేశానికీ, ఇతరదేశాలకూ మధ్య మీరు తెస్తున్న పోలికలకు సంబంధించినంత వరకు - కరెన్సీ సమస్యలదృష్ట్యాగానీ, పరిస్థితుల దృష్ట్యాగాని పరిశీలించినప్పుడు నిలపడేవి కావని. 'ఇక సాధ్యం' విషయానికి వస్తే, మనం వెనక్కి వెళ్లడం వాంఛనీయమైనట్లయితే, సాధ్యమైనట్లయితే, (విలువపడిపోయిన కరెన్సీలతో సహా) పోదలచుకున్నా పోజాలని దేశాలవి? - చాలా బాగుంది. నే చెప్పగలిగిన దానికన్నా చాలా స్పష్టంగా మీరు చెప్పారు.

6146. అందువల్ల భారతదేశాన్ని మీరు, యుద్ధానికి పూర్వపు సమాన ప్రాతిపదికకు తిరిగి చేరుకున్న దేశాలతో పోల్చినప్పుడు, పోగలగడం సాధ్యమైన దేశాలు యుద్ధానికి పూర్వపు సమాన ప్రాతిపదిక స్థాయిని అందుకున్నాయని మీరు గమనించ గలరు?- ఔను. ఉదాహరణకు ఇంగ్లాండు; అయితే ఇంగ్లాడులో కూడా అలా వెళ్లడం వాంఛనీయం కాదన్న అభిప్రాయం చాలా బలంగానే వ్యాప్తిలో ఉన్నది.

6147. మీరు ప్రస్తావించిన అభిప్రాయం చాలా తీవ్రస్థాయిలో వ్యాప్తిచెంది ఉన్నప్పటికీ వారంతా యుద్ధానికి పూర్వపు సమానప్రాతిపదిక స్థాయిలో సర్దుకున్నారు. ప్రస్తుతం అలా వెనక్కి వెళ్లినందుకు ఎటువంటి ఫిర్యాదులూ వినపడటం లేదు ? - నేను చెప్పలేను.

6148. మీకు తెలియదన్న మాట; సరే ఏ ఏ దేశాలైతే వెనక్కి వెళ్లాయో అవి పొరపాటు చేశాయని చెప్పగలిగినప్పుడు తప్ప, యుద్ధానికి పూర్వపు సమాన ప్రాతిపదికకు తిరిగి వెళ్లాలని, భారతదేశంలో భావిస్తున్న వారికి వ్యతిరేకంగా మాట్లాడటానికి అవకాశం లేదు గదా? - కాదు, నేనలా అనడం లేదు. ఇది వాంఛనీయమా? కాదా అనే ప్రశ్నను నేను లేవదీయ దలచుకున్నాను.

6149. ఇక దీని వాంఛనీయతకు సంబంధించి తగ్గించడం అనే అభిప్రాయం సరైంది కాదని మీరంటున్నారు. ఈ రెండు అభిప్రాయాలూ పొరపాటు అభిప్రాయాలేననేది మీ వాదం యుద్ధానికి పూర్వపు సమాన ప్రాతిపదికను సాధించడం అంటే యుద్ధానికి పూర్వపు ధరలస్థాయిని సాధించడం కాదని మీరంటున్నారు. ధరల స్థాయిని సాధించడానికి మారకపు విలువను కీలకంగా ఉపయోగించుకోవాలని మీరు అభిప్రాయపడుతున్నారా? - కాదు.

6150. అయినప్పుడు అది మరీ పొరపాటైన అభిప్రాయమని నేను అనుకోను? కాదు నేనిలా అంటున్నాను. మారకమూ, ధరల స్థాయీ సదా కలిసి మెలిసి పయనిస్తాయని మనం అనకపోయినప్పటికీ .....

6151. క్షమించండి. నా ప్రశ్న ఏమిటింటే, ధరల స్థాయిని సర్దుబాటు చెయ్యడానికి మారకాన్ని కీలకంగా ఉపయోగించాలని మీరు సూచిస్తున్నారా? - కాదు, నేనలా అనలేదు.

6152. ఆ దృష్ట్యా చూచినప్పుడు, దామాషా మార్పిడి వాంఛనీయం కాదు: ధరల సర్దుబాటు నిమిత్తం కీలకంగా అది ఉపయోగపడదు? - ఔను ఉపయోగపడదు.

6153. భారతదేశం విషయం మినహాయింపుగా, ఈ పద్ధతి ప్రత్యేకంగా వాంఛనీయమని మీరు రుజుపు చేస్తే, ఏ దేశం కూడా ఈ పనికి పూనుకోలేదు? - అయితే అన్ని దేశాల్లోనూ ఇది జరిగింది.

6154. ఏదేశాల్లో ? - అన్నిదేశాల్లో

6155. నా ప్రశ్నను మరింత స్పష్టం చెయ్యనా....? - మీరు మీ ప్రశ్నను స్పష్టమైన రీతిలో అడగలేదని నేను భావిస్తున్నాను.

6156. కొన్ని సందర్భాలలో నేను నా ప్రశ్నలను మరీ స్పష్టంగా అడగను, నేనా విషయం ఒప్పుకుంటున్నాను. యుద్ధానికి పూర్వపు సమాన ప్రాతిపదికను సాధించినటువంటి ఏ ఏ దేశాలు, అంతర్గత ధరల స్థాయిని సర్దుబాటు చేసుకోవడానికి ముందుకు వెళ్లాయి? - లేదు. ఆ పనిని అది చెయ్యలేదు.

6157. అందువల్ల ఈ భ్రమ ఎక్కడినుంచి ఉత్పన్నమౌతున్నది? - ఈ అర్థంలో ఇది భ్రమ అనుకోవచ్చు; ఈ విధంగా చేయడం వల్ల పురాతన ధరల స్థాయి సాధించవచ్చునని

కొంతమంది ఊహించారు అదీ భ్రమ. ఎందుకంటే 1914లో ఒక షిల్లింగు 4 పెన్నీలు అంటే, 1925లోనూ ఒక షిల్లింగు 4 పెన్నీలు కాదు.

6158. అయితే ధరల సమస్య విషయంలో ఒక షిల్లింగ్ 4 పెన్నీల సమాన ప్రాతిపదికను ఆధారం చేసుకొన్నటవంటి దేశాల విషయం నేను ప్రస్తావిస్తున్నాను. వారు ఆ భ్రమకు లోనుకాలేదు? - కాదు.

6159. ఇక తగ్గించు కోవడం అనేది; మీరు మరొక అంశాన్ని కూడా పేర్కొన్నారని భావిస్తున్నారు. "యుద్ధానికి పూర్వపు సమాన ప్రాతిపదికను సాధించడం అంటే యుద్ధానికి పూర్వపు ధరల స్థాయిని సాధించడమే అయినట్లయితే, నిష్పత్తిని 1 షిల్లింగు 6 పెన్నీల నుంచి ఒక షిల్లింగు 4 పెన్నీలుగా తగ్గించే దిశలో పయనించడానికి రెండు షిల్లింగుల బంగారంగా పెంచి ఉండవలసింది. ``అని ఆ తర్వాత మీరేమన్నరంటే" నామమాత్రంగానైనా సరే యుద్ధానికి పూర్వపు సమాన ప్రాతిపదికను సాధించడం అన్యాయం" అని "నామమాత్రంగానైనా సరే" అన్న పదాలను ఉపయోగించినప్పుడు మీ మనస్సులో ఉన్నదేమిటి? - ధరల స్థాయిని పట్టించుకోకుండా అని.

6160. మీరు స్వయంగానే అంగీకరించారని భావిస్తున్నాను? - ఉదాహరణకు ఈనాడు అంటే, 1925లో 1 షిల్లింగు 4 పెన్నీల నిష్పత్తి 1914 నాటి నిష్పత్తితో పోల్చుకున్నట్లయితే, అది కేవలం నామమాత్రమైన మార్పే అవుతుంది. ఎందుకంటే ధరలు అంతవరకే పెరిగి ఉన్నాయిగదా?

6161. యుద్ధానికి పూర్వపు నిష్పత్తిగా 1 షిల్లింగు 4 పెన్నీల నిష్పత్తి కావాలని కోరే దేశాల విషయంలో నామమాత్రపు పరిస్థితి ఏమి ఉన్నది? - ఒక షిల్లింగు 6 పెన్నీల నుంచి ఒక షిల్లింగు 4 పెన్నీలకు ఖచ్చితమైన మార్పును గురించి మీరడుగుతున్నారు. అక్కడ వాస్తవంగా జరుగుతున్నదేదో పరిశీలించిన మీదట, నా స్టేట్‌మెంటులో నేను చివరగా వివరించిన ప్రకారం నా ప్రారంభపు ప్రస్తావన చేస్తాను. `సంక్షిప్తంగా చెప్పాలంటే, కరెన్సీకి సంబంధించిన విషయాలలో వాస్తవంగా ఏమి ఉంటుందో అదే సాధారణమైనదవుతుంది. అని నేను అన్నాను. అందువల్ల 1 షిల్లింగు 6 పెన్నీల దామాషా దగ్గర్నుంచి, అది సర్వసాధారణమని భావించి ప్రారంభిస్తాను.

6162. మనం ఈ అంశాన్ని చర్చిస్తున్నప్పుడు, ఉదాహరణకు దామాషా ఒక షిల్లింగు 8 పెన్నీలుగా ఉండినట్లు, మీరు 1 షిల్లింగు 6 పెన్నీలు ధృవీకృతమైనట్లుగా భావించినట్లే ఒక షిల్లింగు 4 పెన్నీలు కూడా ధృవీకృతమైనట్లు భావించేవారు? - ఔను.

6163. మారకం 1 షిల్లింగు 6 పెన్నీలకు పెరిగినా, పెరగక పోయినా ఇతరదేశాలు ఏమీ చేశాయన్నదానితో నిమిత్తం లేకుండా భూమిక కొనసాగుతుంది గదా?, అంతేకాదు,

ఆ పాయింటును ఏ విధంగా సాధించారన్న దానితో కూడా నిమిత్తం ఉండదనుకుంటాను? - దాన్ని నేను నా భాషలో వివరించనా?

6164. దయచేసి కానివ్వండి - ఈ సమస్యను నేను పరిశీలిస్తున్న పద్ధతి ఈ విధంగా ఉంటుంది. ఈనాడు మన ముందు ఒక షిల్లింగు 6 పెన్నీల అనే దామాషా ఉన్నది. నా అభిప్రాయంలో అది ఒక ధరల స్థాయికి కొలమానం. మీరు కనుక ఇప్పుడు మనం తిరిగి ఒక షిల్లింగు 4 పెన్నీల స్థాయికి తిరిగి పోదామని భావించినట్లయితే, మనం మన ధరల స్థాయిని పెంచుకొనవలసి రాగలదని నాకనిపిస్తుంది. కరెన్సీ పరిమాణాన్ని పెంపొందించకుండా మనం ఒక షిల్లింగు 4 పెన్నీల స్థాయిని అందుకొనజాలము. అందువల్ల నా అభిప్రాయంలో సమస్యయావత్తూ కేంద్రీకృతమయ్యేది - మనం మన ధరలస్థాయిని ఈనాడున్న దాని కన్నా పెంపొందిచాలా? అనే అంశంపైనే మనం ఒక షిల్లింగు 4 పెన్నీల స్థాయికి చేరడానికి ఇదొక్కటేదారి. నేను కార్మిక వర్గం నుంచి వచ్చిన వాణ్ణి కనుక, ధరల పడిపోవడం శ్రేయస్కరమని భావిస్తున్నాను. ఈ సమస్యపట్ల నా అభిప్రాయం అది.

6165. మరొక విధంగా దీన్ని పరిశీలిద్దాం. మీరు చెప్పినట్లు, మీరు కార్మిక వర్గంనుంచి వచ్చిన వారు కనుక, అనగా కార్మిక వర్గం దృష్టితో పరిశీలించినప్పుడు ఇది అవాంఛనీయమని మీ అభిప్రాయం? - ఔను. మరికొంతముందుకు వెళ్లికూడా, నేను, పెరిగే ధరలకన్నా, తరిగే ధరలే జాతి శ్రేయస్సు దృష్ట్యా ఉత్తమమైనవని చెప్పగలను.

6166. 15 లేదా 20ఏళ్లకు ముందున్న దానికన్నా అధిక మారక విలువ, ఉత్పత్తిదారుల ప్రయోజనాల దృష్ట్యావాంఛనీయంకాబోదని చేసే వాదనలను కూడా మీరు గమనించి ఉంటారనుకుంటున్నాను. దానికి మీరే మంటారు? - ఆ వాదానికింతటకీ అర్థం లాభాలా పడిపోతున్నాయని. నేను ఈ సందర్భంగా ఒక స్పష్టమైన తేడాను పాటించాలని కోరుతున్నాను. ప్రజలు దీన్ని ఏ మేరకు సమర్థిస్తారో నాకు తెలియదు. పరిశ్రమలలో పతనానికీ, లాభాలలో పతనానికీ మధ్య తేడాను గమనించాలంటున్నాను. బంగారం వెండికి సంబంధించిన కమిటీముందు సాక్ష్యంఇస్తూ, ఈ తేడానుగురించి ప్రొఫెసర్ మార్షల్ వివరించా ననుకుంటున్నాను. లాభాల పతనం సంభవించవచ్చు; అంటే వర్తక వర్గాల వారు, ధరలు పెరినప్పుడు సంపాదించగల మొత్తాలను సంపాదించలేకపోవచ్చు. అయితే తప్పనిసరిగాఅది...

6167. క్షమించండి; నేను ఉత్పత్తిదారున్ని గురించి ప్రస్తావించ లేదా? పెట్టుబడి దారుని విషయాన్ని, మీకు అభ్యంతరం లేకపోయినట్లయితే తర్వాత పరిశీలిద్దాం. ఐతే ఉత్పత్తిదారుని సంగతేమిటి? అతని విషయంలో మారకం రేటు ఎంతగా పెరిగితే అతనికి లభించే రూపాయలు అంత తక్కువగా ఉంటాయి? - అతనికి ఈ సందర్భంగా సంభవించే తేడా ఏమి ఉండదు. అతను దాన్ని వాయిదా వేసుకోగలడు. అతని ఉత్పాదనా వ్యయం కూడా తగ్గుతుంది; అందువల్ల అతనికి వచ్చే తేడా ఏమీ ఉండదు. అతనికి 15 రూపాయలు

లభించినప్పుడు ఆ 15 రూపాయలతో అతడు కొంతపరిమాణంలో వస్తువులను కొనుగోలు చేయగలడు. ఆ తరువాత ఐదు సంవత్సరాలకు అతనికి పదిరూపాయలే లభించినప్పటికీ, ఇదివరకు 15 రూపాయలు పెట్టి, ఏ పరిమాణంలో వస్తువులను కొనుగోలు చేయగలిగాడో, పదిరూపాయలు పెట్టి కూడా అదే పరిమాణంలో వస్తువులను కొనుగోలు చేయగలడు. మార్పు ఏదన్నా ఉంటే అది కౌంటర్లకు సంబంధించిన మార్పు మాత్రమే.

6168. సర్దుబాటు సంపూర్ణమైనప్పుడు? అంత వరకు కొంత అస్తవ్యస్తమైన పరిస్థితి ఉంటుంది కదా? - ఔను.

6169. ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా ఇప్పుడీ అంశాన్ని పరిశీలిద్దాం. నగటు భారతీయ కర్షకుడు ఎవరినీ కూలీకి పెట్టుకోకుండా అన్ని పనులనూ తన స్వహస్తాలతో చేసుకుంటాడని, మీరు అభిప్రాయపడుతున్నారా? - అతడు కొంతమంది కూలీలను నియోగించుకుంటాడనే నేను అభిప్రాయపడుతున్నాను.

6170 : సాధారణ పరిస్థితులలో సర్దుబాట్లు పూర్తవ్వాలంటే, రైతు తన కూలీలకు చెల్లించే కూలిరేట్లు కూడా తగ్గాలని మీ అభిప్రాయమా? - ఔను అతను అంత మేరకే లాభాన్ని సంపాదించ దలచుకున్నప్పుడు నేను ఔననే అంటాను.

6171. బాగుంది రైతులవద్ద పని చేసే రైతుకూలీల, కూలీరేట్లు తగ్గకపోయినట్లయితే, ఆ మేరకు రైతుకు స్వల్పంగా లాభం వచ్చినట్లే గదా? - స్వల్పమైన లాభం అవును నేను దాన్ని అంగీకరిస్తున్నాను.

1672. రైతులు రెక్కాడితే గాని డొక్కాడని పరిస్థితిలో బొటాబొటిగా సంపాదిస్తూ ఉన్న సందర్భాలలో నష్టాలు భరించవలసి వస్తుందటారు? - కాదు. అతనికి లాభాలు రావంటాను. కాని అతడు నష్టపోడు. లాభం అనేది వేరు, అది అదనపు ఆదాయం.

6173. ఒక జిల్లాలో రైతుగానీ, రైతుల సమూహంగానీ, బొటా బొటిగా ఆర్జించుకుంటా వున్నట్లయితే, ఆమేరకు, కూలీల కూలిరేట్లు తగ్గకపోయినందువల్ల వారు నష్టపోవలసి వస్తుంది ? - మీరు లాభాన్ని ఏ విధంగా నిర్వచిస్తున్నారో నాకు తెలియదు. లాభం అంటే అదనపు ఆదాయం అని నా నిర్వచనం.

6174. ఉత్పాదనకు సంబంధించిన అన్ని ఖర్చులూ పోను ? - ఔను.

6175. 1921 లో ఒక రైతు సంపాదన బొటాబొటిగా ఉంటే, 1924లో మారకపు రేటు ఒక షిల్లింగూ 6 పెన్నీలుగా స్థిరపడినప్పుడు, అతని ఉత్పత్తికి సంబంధించినంతవరకూ, కూలిరేట్లు తగ్గకపోతే, అతనికి వచ్చే ఆదాయం తప్పకుండా తగ్గుతుంది గదా? - అతడు తన లాభాల్లో కొంతభాగాన్ని కోల్పోతాడు.

6176. ఆ మేరకు అతడు పొదుపు చేసుకోగల మొత్తం తగ్గుతుంది? - `లాభం' అన్న పదానికే నేను కట్టుపడి ఉంటాను.

6177. అతని లాభాలు తగ్గుతాయి? - ఔను; లాభాలలో పతనం ఏర్పడుతుంది.

6178. ఆ మేరకు ఉత్పత్తిదారు నష్టపోయినట్లే గదా? - లాభాలు సంపాదించుకోవడానికి అతనికి న్యాయమైన హక్కు ఉన్నదని మీరు భావించినట్లయితే, అతడు నష్టపోతాడని మీరు అభిప్రాయపడటం సరైనదే కాని సంపాదనలో కొంతమేరకు లోటు జరిగినంత మాత్రాన నష్టపోవడం అనే మాట సరైనదికాదు.

6179. ఒక షిల్లింగు 4 పెన్నీల మాదిరిగా అది కేవలం సంపాదనలో కొంత కోల్పోవడమే కదా? - ఔను.

6180. 25 లేదా 23 సంవత్సరాల వరకూ అదే పద్ధతి కొనసాగిస్తున్నప్పటికీనా? - నేనిదివరకే అన్నట్లు, మీరు దాన్ని ఏ విధంగా నిర్వచిస్తారన్న దానిని బట్టి ఉంటుంది.

6181. మీరుగా దీన్ని ఎలా నిర్వచిస్తారు? - ఉత్పాదనా ప్రక్రియలో అతను పెట్టిన ఖర్చులనన్నింటినీ అతడు సంపాదించుకుంటున్నంత వరకు, అతడు నష్టాలు భరిస్తున్నాడని నేను అనుకోను.

6182. ఈ గీటురాయిని మీరు ప్రతి వ్యక్తి విషయానికీ అనువర్తింపచేస్తారా? - బొటాబొటిగా సంపాదించుకుంటున్నాడనే నేను అంటాను.

6183. తన స్వంత వ్యవహారంలో ప్రతి పౌరుడూ అనువర్తింప చేసుకోవలసిన సూత్రం ఆ మేరకే ఉంటుందా? - దాన్ని గురించి నేను ఎటువంటి అభిప్రాయాన్నీ ప్రకటించలేను. నేను భయపడుతున్నాను.

6184. మీరు పేరాగ్రాఫు 8లో ఈ విధంగా పేర్కొన్నారు: "ఈ సందర్భంగా రెండు అంశాలను దృష్టిలో ఉంచుకోవాలి" అని; తగ్గించుకోవడం గురించి చెపుతూ మీరు "ప్రస్తుతం ఉన్నటువంటి ఒప్పందాలు నిస్సందేహంగా విభిన్న కాలలకు చెందినవైనప్పటికీ, " అని, ఈ మాట అన్నప్పుడు మీ దృష్టిలో ఉన్నటువంటి ఒప్పందాలేవి? - ఉదాహరణకు అద్దె లేదా కౌలుకు సంబంధించిన ఒప్పందాలు: మిగతా ఒప్పందాలు కూడా; నిర్మాణాలకు సంబంధించిన ఒప్పందాల వంటివి; అలాంటివే ఇతర ఒప్పందాలూ -

6185. మారకం విషయంలో వాటికి స్థానం ఎలా ఉంటుంది? - అవన్నీ డబ్బుకు సంబంధించిన ఒప్పందాల వంటివే; అవన్నీ నిజానికి డబ్బుకు సంబధించిన ఒప్పందాలే.

6186. ప్రతి ఒప్పందమూ అంతేనని మీ అభిప్రాయమా? - ఔను.

6187. ఒక వ్యక్తి ముఫస్సిల్ (గ్రామీణ) ప్రాంతంలో 4,000ల రూపాయలతో ఒక ఇల్లు నిర్మించుకొనగలిగినట్లయితే, అది కూడా దీని క్రిందికే వస్తుందా? - ఎందుకు రాదు; డబ్బును పెట్టుబడి పెట్టడమేకద అది?

6188. దేశంలో డబ్బును పెట్టుబడిగా పెట్టే ప్రతి విషయమూ మీ దృష్టిలో ఉన్నదా ? - ఔను; దానికి కొనుగోలు శక్తి ఉంటుంది.

6189. ఆ తర్వాత మీరిలా అన్నారు. "ఈ రెండు వాస్తవాల దృష్ట్యా, ఒక షిల్లింగు 4 పెన్నీల రేటుకూ, ఒక షిల్లింగు 6 పెన్నీల రేటుకూ మధ్య ఒక నిష్పత్తి రేటును రూపొందించడం ఉత్తమ పరిష్కారం" అని. ఒక షిల్లింగు 6 పెన్నీలు అనకుండా మీరు నిష్పత్తిని గురించి ఎందుకు పేర్కొన్నారు? - నేనలా పేర్కొనడానికి కారణం, కొన్ని ఒప్పందాలు 1925లో, దామాషా ఒక షిల్లింగూ 4 పెన్నీలుగా ఉన్నప్పుడు కుదుర్చుకున్నవై ఉంటాయి; కొన్ని ఒప్పందాలు, 1 షిల్లింగు 4 పెన్నీల దామాషా ప్రకారం కొనుగోలు శక్తి ఉన్నకాలంలో కుదుర్చుకున్నటువంటివై, ఇప్పటికీ అమలులో ఉంటునటువంటివై ఉంటాయి; అందుకని అన్నింటికీ న్యాయం చెయ్యాలంటే, అనుసరించవలసిన ఉత్తమ మార్గం అదేనని నేను భావించాను.

6190. 1914కు పూర్వం తీసుకున్న అప్పులకు సంబంధించిన ఒప్పందాల మాటేమిటి? - అలాంటివి, ఈనాటికీ మిగిలి ఉన్నవి పెద్దగా ఉండవని నేను అనుకుంటున్నాను.

6191. వ్యవసాయదారులు, నాట్లు వేసే వారికి బాకీపడినటు వంటి బకాయలన్నీ, ఒక నిర్ణీతకాలంలో చెల్లించవలసినవై ఉంటాయని మీ అభిప్రాయమా? - వాణిజ్యపరమైన ఎలాంటి ఒప్పందం కూడా ఐదు సంవత్సరాలకు మించి అమలులో ఉండబోదని నా వ్యక్తిగతమైన అభిప్రాయం. అలాంటి వాటి దామాషా చాలా స్వల్పంగా ఉంటుంది. ఈ అంశానికి సంబంధించి గణాంకపరమైన సమాచారమేదీ లభ్యంకావడం లేదు. తన గ్రంథంలో ప్రొఫెసర్ ఫిషర్ కొన్ని లెక్కలు చేసిచూపించారు. అందులో ఆయన ఏమి రాశారంటే, వడ్డీరేటు, ధరలను బట్టి, ఉదారప్రాతిపదికపై మారుతూ ఉంటుంది. అందువల్ల వడ్డీరేటుకు, ధరల పెరుగుదల లేదా తరుగుదలకు సంబంధం ఉంటుంది. అనేకమైన ఒప్పందాలు, వాణిజ్యపరమైనవి, ఇటీవలి కాలానికి సంబంధించినవేనని ఆయన నిర్ణయానికి వచ్చారు.

6192. భారతదేశానికి సంబంధించినంత వరకుఅని మీ అభిప్రాయం? - నాది సర్వసాధారణమైన అభిప్రాయం. ప్రత్యేకంగా భారతదేశానికే సంబంధించిన సంగతులు నాకేమీ తెలియవు. భారతదేశానికి సంబంధించిన ఏదైనా ప్రత్యేక పరిస్థితి ఉంటే ఉండవచ్చు. అయితే అలా ఎందుకుండాలో నాకు అర్థం కావడంలేదు.

6193. భారతదేశంలో పరిస్థితులు భిన్నంగా ఉంటాయని మీరు భావిస్తున్నారా ? - అలా ఉంటాయని ఏదో ఒక సాక్ష్యాధారం ముందుకు వస్తే తప్ప, భిన్నంగా ఉంటాయని

నేను భావించడంలేదు.

6194. భారతదేశంలో ని సమస్యలు, పాశ్చాత్యదేశాల్లోని సమస్యలవంటివేనని మీరు అభిప్రాయ పడుతున్నారా? - ఎందుకు కావో నేను తెలుసుకోలేక పోతున్నాను.

6195. అవి భిన్నంగా ఉంటాయని వారు అంగీకరించి ఉంటే మీరు ఆశ్చర్యపోతారా? - ఆశ్చర్యపోతాను.

6196. ధరల స్థాయిల సర్దుబాటు విషయానిక వస్తే, సర్దుబాట్లు పూర్తయ్యే దశకు సమీపించాయని మీరు భావిస్తున్నారా, మారకపు రేటు ఒక షిల్లింగు 4 పెన్నీలనుంచి ఒక షిల్లింగు ఆరుపెన్నీలుగా మారినందువల్ల? - కొంతమేరకు మార్పులు సంభవిస్తాయి, ఒక వేళ మనం ఒక షిల్లింగు 6 పెన్నీల నుంచి తిరిగి ఒక షిల్లింగు 4 పెన్నీల స్థాయికి వెళ్లినట్లయితే, వేతనాలు పొందేవారికి నష్టదాయకంగా పరిణమిస్తుంది.

6197. దిగువ నుంచి పైకి, అంటే ఒక షిల్లింగు 4 పెన్నీల నుంచి ఒక షల్లింగు 6 పెన్నీలకు మారితే సంభవించే మార్పుల సంగతి? - కార్మిక వర్గానికి సంబంధించినంత వరకు ప్రయోజనకరంగానే పరిణమించింది.

6198. ఆ సర్దుబాటు పూర్తయినట్లేనా, లేక ఇంకా ఏదన్నా లోపభూయిష్టమైన సర్దుబాట్లు కొనసాగుతున్నాయా? - నేనేమీ చెప్పలేక పోతున్నాను. గణాంకవివరాల పరిశోధనకు సంబంధించిన అంశమిది. నేనా రంగాన్ని స్పృశించలేదు. అయితే ఒక షల్లింగు 6 పెన్నీల వద్ద మారకం చాలాకాలంగా స్థిరంగా ఉన్నదని నా భావన.

6199. ఎంతకాలం నుంచి ఇది స్థిరంగా ఉన్నదని మీరు భావిస్తున్నారు? - ఖచ్చితంగా చెప్పలేను. కాని స్థిరత్వపు లక్షణాలు కనిపిస్తున్నాయి.

6200. ఎంతకాలంనుంచి, మీకేమన్నా తెలుసా? కొంతమంది సాక్ష్యం ఇచ్చినవారు 6 నెలలనుంచి అన్నారు; మరికొంతమంది ఎనిమిది నెలలనుంచి అన్నారు. .....? బహుశా అంతే కాలం అయివుంటుందని, లేదా ఆ కాలానికి దరిదాపులుగానే ఉంటుందని నా అభిప్రాయం.

6201. ఆరునెల్లు లేదా ఎనిమిది నెలలు, స్థిరత్వాన్ని అంచనావెయ్యడానికి సరిపోగల సమయమేనని మీరు అభిప్రాయపడుతున్నారా? - దానికి కూడా సరైన విలువను ఇవ్వవలసిందేనని నా అభిప్రాయం. అందుకే వాటిమధ్య నిష్పత్తి సంఖ్యను ఒకదాన్నికనుక్కోవాలె.

6202. మీరు మౌఖికంగా సాక్ష్యం ఇస్తున్నప్పుడు, ఒక షిల్లింగు 6 పెన్నీల స్థాయిని అంగీకరిస్తానని మీరు చెప్పారనుకుంటాను ? - ఔను, జాతి ప్రయోజనాల దృష్ట్యా అది ఉత్తమమైనదే కనుక, దానివల్ల ద్రవ్యోల్బణం పెరగదు. అదీ నేను అంటున్నది. ఒక

షిల్లింగు 6 పెన్నీల స్థాయిని నిర్ధారించుకున్న తర్వాతకూడా, సర్దుబాటు ప్రక్రియ పూర్తికాక పోయినట్లయితే, 1 షిల్లింగు 6 పెన్నీల రేటు నిజంగా వాంఛనీయమైనదని చెప్పగల పరిస్థితి మనకు కలగనట్లయితే, అప్పుడు దాన్ని అక్కడే స్థిరపరచాలని నేను అంటున్నాను.

6203. ఇక్కడి పరిశ్రమల రంగంలో సర్దుబాట్ల విషయానికి సంబంధించి మీకేమైనా తెలుసా? మీరు మాకేదన్నా అభిప్రాయం చెప్పగలరా? - ఎలాంటి అభిప్రాయమూ చెప్పలేను.

6204. (శ్రీ ప్రెస్టన్) మీరు సర్ అలెగ్జాండర్ ముర్రే గారికిచ్చిన సహాధానాలలో చెప్పిన విషయాలను గురించి, ఏవైనా అభిప్రాయ భేదాలున్నట్లయితే, దురదృష్టకరమైన రిజర్వు నిలువల విషయం, బంగారం రిజర్వు నిలువలకు సంబంధించి, కొన్ని వాస్తవమైన అంశాలను ఇక్కడ రికార్డుచేయడం సమంజసంగా ఉండగలదు: స్వర్ణప్రమాణపు రిజర్వు నిలువలు అనేది, 1901 ఏప్రిల్ నుంచి అమలులోనికి వచ్చింది. అంతకుముందు 1900 ల సంవత్సరం ఏప్రిల్ నాటికి ఆర్జించిన లాభాలకన్నా అధికలాభాలను సమకూర్చింది. రిజర్వు నిలువల్లో ఈ నాటి నిలువ 40 మిలియన్ల స్టెర్లింగులు, అంతేగద? - ఔను. అది దానికి సంబంధించినదేనని నా అభిప్రాయం.

6204. ఏ. గత సంవత్సరం ఆర్థికమంత్రి, కరెన్సీ విషయంలో తన నివేదికను సమర్పించినప్పుడు ఈ విధంగా ప్రకటించారు: "స్టేట్‌మెంటును బట్టిపరిశీలిస్తే, కొనుగోలు చేసినస్టాకూ, బాండ్లు, రానున్న సంవత్సరాలలో చేయవలసిన చెల్లింపులకు సంబంధించి చేసినట్లు తెలుస్తుంది. ఈనాడు రిజర్వు నిలువగా ఉన్నటువంటి మొత్తంలో, 27,449,950 పౌన్లు, రూపాయినాణేల ముద్రణ ద్వారా సంపాదించిన లాభాలకు సంబంధించిన మొత్తం. మిగతా మొత్తం నిలువల్లో పెట్టిన సెక్యూరిటీల మీద ఆర్జించిన వడ్డీ మొత్తం." ఈ రిజర్వునిలువలను పెంచడం, రూపాయి నాణేలను ముద్రించేందుకు పూనుకోకుండా సాధ్యపడదని మీరంటున్నారు. గత మూడు సంవత్సరాలలో దాదాపు మూడో వంతు రిజర్వు నిలువలు ఎలా పెంపొందాయి? - పెట్టుబడిపై వడ్డీ ద్వారా.

6205. అందువల్ల, ఆ రిజర్వు నిలువలపైన వడ్డీని జమ చేస్తూపోతూవున్నట్లయితే, రిజర్వు నిలువలను ప్రయోజనకరమైన అవసరాలనిమిత్తం పెంచుకోవచ్చుగద? మీరు అతి నిశితంగా విమర్శిస్తున్న పద్ధతులను అనుసరించడానికి పూనుకోకుండానే ఆ పని చేయవచ్చుగద? - ఔను. నిస్సందేహంగా.

6206. ఆ రిజర్వు నిలువల ప్రయోజనానికి సంబంధించి మరొక అంశం. 1908 లో సంభవించిన ప్రపంచ వ్యాప్తపు మందగింపు సమయంలో, ఆ రిజర్వు నిలువల సహాయంతోనే మనం మన అంతర్జాతీయ సమాన ప్రాతిపదికను కాపాడుకోగలిగాం గాని, అదిలేకపోతే మనకు సాధ్యమయ్యేది కాదని మీకు తెలుసుగదా? - ఔను.

6207. కృతజ్ఞతలు? - అయితే నేను మినహాయింపులను గురించి చెప్పవలసిన

అంశాలవిషయంలో, కొంత రికార్డయిపోయింది - స్వర్ణప్రమాణపు రిజర్వు నిలువలను పెట్టుబడుల ద్వారా పెంచుకోవడాన్ని నేను సమర్థించినట్లు అభిప్రాయం కలుగుతుంది. రిజర్వు నిలువలను పెట్టుబడిపెట్టినట్లయితే, రిజర్వు నిలువలుగా మిగులేమీ ఉండదు.

6208. (సర్ రెజినాల్డ్ మౌంట్) ఆంతరంగిక ధరల స్థాయి స్థిరంగా ఉండాలనేది మీ ప్రధానమైన ఆరాటం అని నేను అనుకుంటున్నాను? - ఔను - సరిగ్గాఅదే.

6209: ఆ స్థిరత్వం చివరికి బంగారు ధరలకు ముడివడి ఉంటుందని మీరు భావిస్తున్నారు, ఔనా? బంగారు ధరలతో బాటు ఆంతరంగిక ధరలుకూడా మారుతుంటాయి? - ఔను.

6211. ఇదే లక్ష్యాన్ని దృష్టిలో ఉంచుకొని, అనేకమంది, బంగారపు కరెన్సీలేకుండా బంగారపు మారకపు ప్రమాణాన్ని సూచించారు. అయితే, అదే అభిప్రాయంతో మీరు ఏకీభవించరని, మీరనుకునే లక్ష్యాన్ని తద్వారా పొందడం సాధ్యంకాదని మీరు భావిస్తున్నారనుకుంటాన్నాను? - భారతదేశానికి సంబంధించినంత వరకు నాలక్ష్యసాధనకు అది ఉపకరించదు.

6212. ఇదివరకు ఏంచేశారనే దాన్ని గురించి నేను మాట్లాడటంలేదు. స్వర్ణమారకపు ప్రమాణాన్ని, దానికదిగా అమలు జరిగేట్లు ఏర్పాటు చేసినట్లయితే లక్ష్యసాధన జరుగుతుందని మాకు కొంతమంది వివరించారు? - నాకు తెలియదు. ఆ అభిప్రాయంగల వారు కొందరుంటే ఉండవచ్చు. అయితే ఆ అభిప్రాయం ఎలా సమంజసమైనదో నాకైతే తెలియదు.

6213. బంగారపు కరెన్సీ మీలక్ష్యాన్ని ఏ విధంగా సాధించగలదు? స్వర్ణ మారకపు ప్రమాణం ఎందువల్ల సాధించజాలదో దయచేసి వివరించండని కోరుతున్నాను? - నా మొదటి కారణం ఇది. మారకపు ప్రమాణం బంగారం మూల్యాన్ని తగ్గిస్తుంది; ఫలితంగా దాన్ని విలువప్రమాణంగా పనికి రాకుండా చేస్తుంది. స్వర్ణమారకపు ప్రమాణం, బంగారాన్ని పొదుపు చేయడం ద్వారా దాని పరిమాణాన్ని అనవసర స్థాయికి చేరుస్తుంది.

6214. దీన్నిమీరు మరొక విధంగా వివరించలేరా? ఇక్కడ మనం బంగారపు కరెన్సీని ప్రారంభించడం ద్వారా దాని ప్రాధాన్యాన్ని పెంచగలుగుతాం అనలేరా? అలా అనడం, మరింత సరిగ్గా మీ అభిప్రాయాన్ని చెప్పడం అవదా? - ఆ విధంగానూ చెప్పవచ్చు. నిజమే. అందువల్ల ప్రస్తుత పరిస్థితులలో బంగారం, ఉత్తమ విలువ ప్రమాణంగా వ్యవహరిస్తుంది. నా తర్వాతి నివేదన ఇది. మారకపు ప్రమాణం ద్వారా మనం నిజంగా పొదుపును సాధించగలుగుతున్నామా?

6215. నేను పొదుపు సమస్యను ప్రస్తావించడం లేదు. నా ప్రయత్నమల్లా, బంగారు ధరలతో ముడివడి ఉన్నటువంటి ఆంతరంగిక ధరల స్థాయిని స్థిరంగా కొనసాగించాలంటే,

బంగారపు కరెన్సీని ప్రారంభించడమే, సమర్థవంతమైన చర్యఅనే మీ అభిప్రాయంలో హేతుబద్ధతను అవగాహన చేసుకోవడానికి ప్రయత్నించడమే? - మరొక మార్గం అనుసరించినప్పటికన్నా స్థిరంగానని నేను అంటున్నాను. మనం కనుక స్వర్ణప్రమాణాన్ని అనుసరించినట్లయితే మనధరలు, స్వర్ణమారకపు ప్రమాణాన్ని అనుసరించినప్పటికన్నా సంపూర్ణంగా స్థిరంగా ఉంటాయి. మారకపు ప్రమాణంకన్నా తప్పకుండా మరింత స్థిరంగా ఉంటాయి.

6216. ఎందువల్ల, మనం బంగారాన్నిఅధికంగా వాడుకుంటాంకనుక? - ఔను.

6217. మీరు తేడాను పాటించడానికి ఇదే ఏకైక కారణం? - ఔను.

6218. (సర్ మానెక్ జీ దాదాభాయ్) మీరు పురుషోత్తమదాస్ ఠాకూర్ దాస్‌గారికిచ్చిన సమాధానాలకు సంబంధించి నేను మరి కొన్ని వివరాలు అడుగుతాను. 8వ పేరాగ్రాఫులో మీరు ఇలా అన్నారు. "ప్రస్తుతం ఉన్న ఒప్పందాలు, నిస్సందేహంగా విభిన్నకాలాలకు సంబంధించినవైనప్పటికీ, వాటిల్లో అత్యధిక భాగం ఇటివలి కాలానికి సంబంధించినవే, బహుశా సంవత్సరకాలానికి మించి ఉండకపోవచ్చు. మొత్తం ఒప్పందాలకీలక బిందువు ప్రస్తుతానికి సమీపంలో ఉన్నదేనని చెప్పవచ్చు" ఈ విషయాన్ని మీరు ప్రస్తావించినప్పుడు, స్పష్టమైన గణాంక వివరాలేవీ లేకుండానే మీరు మాట్లాడుతున్నారనుకుంటాను?- ఔను. ప్రొఫెసర్ ఫిషర్ గారు వేసిన కొన్ని లెక్కలు మాత్రం ఉన్నాయని మాత్రం నేను చెప్పాను.

6219. మీరు దీన్ని సాధారణీకృత అంశంగా పేర్కొన్నారు? - అవును. నావద్ద ఖచ్చితమైన సమాచారం ఏదీ లేదని కూడా చెప్పాను.

6220. మొత్తం ఒప్పందాలకీలక బిందువు ప్రస్తుతానికి సమీపంలో ఉన్నదని మీరు చెప్పినప్పుడు, అది మరీ ఖచ్చితమైన అంశంకాదు. ఆ కీలక బిందువు పన్నెండు మాసాల పరిధిలోనికి రాదా? - ఔను; అక్కడే ఏదో ఒక చోట. ఒక సంవత్సరంపాతవని నేను అన్నాను కనుక.

6221. అయితే 12 మాసాల క్రితం ఏదన్నా నిష్పత్తి ఉండి ఉన్నట్లయితే, మీవాదనను అనుసరించి, మనం 1షిల్లింగు 6 పెన్నీల రేటును అమలుపరచడం న్యాయోచితమే కాగలదని కద?- సంపూర్ణంగా అవును.

6222. దాన్ని చేపట్టి విషయంలో మీరు బాగా న్యాయం చేస్తున్నట్లేగద? - అవును.

6223. ఈ విషయాన్ని చర్చిస్తున్న సమయంలో ఒక షిల్లింగు 6 పెన్నీల నిష్పత్తికి మీరు సమర్థనను తెలిపినప్పుడు, మీరు, ప్రొఫెసర్ ఫిషర్‌గారి సూత్రం మీద ఆధారపడే ఆ నిర్ణయానికి వచ్చారు? - ఔను.

6224. ఇప్పుడు ప్రొఫెసర్ పిషర్‌గారి ఈ సూత్రం మాముందున్నది. ఆయన వాడిన పదాలు ఇలా ఉన్నాయి :- "ద్రవ్యపు న్యాయోచిత ప్రమాణం ముందుచూపుతో ఉంటుందిగాని వెనుక చూపుతో ఉండదు; అది తన ప్రారంభపు దశను, ఈనాడు అమలులో ఉన్నటువంటి వర్తకం నుంచి తీసుకోవాలె. అంతేగాని, యుద్ధానికి పూర్వం ఉన్నటువంటి ఊహాత్మకమైన వాటితో కాదు"? - ఖచ్చితంగా.

6225. ఈ సూత్రాన్ని రూపొందించినప్పుడు ప్రొఫెసర్ ఫిషర్ దృష్టిలో యూరోపు పరిస్థితులు మాత్రమే ఉన్నాయని మీరు భావించడంలేదా? - ఔను. అయితే, ఆ సూత్రం దాదాపు అన్ని దేశాలకూ వర్తిస్తుంది. సాధారణీకృతమైన సూత్రమది.

6226. ఈ మాట అన్నప్పుడు ఆయన దృష్టిలో యూరోపు పరిస్థితులు మాత్రమే ఉండేవా లేదా అన్నది నా ప్రశ్న? - నేను చెప్పలేను.

6227. (ఛైర్మన్) ఏ పరిస్థితులక్రైనా అదివర్తించగలదని తాను భావిస్తున్నట్లు, ఈ సాక్షి చెప్పారు? - ఔను, అది సాధారణీకృతమైన సూత్రం.

6228. (సర్ మానెక్ జీ దాదాభాయ్) మీ వ్యక్తం చేసిన వాక్యాలను అలా తీర్మానించుకోవడం న్యాయోచితంగా ఉండగలదా? - ఉండగలదనే నేను భావిస్తున్నాను.

6228 A. ఉండగలదనే మీరు భావిస్తున్నారు ? - ఆయనింకా ఇలా అన్నారు. ఆయన కేవలం యద్ధాన్ని మాత్రమే ప్రస్తావించడం లేదన్నారు, - ఆయనిలా అన్నారు `` ప్రాథమికమైన వెండి - పౌండు నిష్పత్తిని పునస్థాపిస్తామని ఎవరైనా అనవచ్చు గ్రీసు, రోముల నాటి ద్రవ్యప్రమాణాలను తిరిగి సాధించాలని మరెవరన్నా అనవచ్చు"

6229. ఒక షిల్లింగు 6 పెన్నీల ఈ నిష్పత్తి భారతదేశంలో గత 16 మాసాల నుండే అమలులో ఉన్నదని మీకు తెలుసు. భారతదేశ పరిస్థితుల దృష్ట్యా మనం ఈ 16 నెలల కాలాన్ని పరిశీలించినప్పుడు, యుద్ధానికి పూర్వపు ఊహాత్మక నిష్పత్తులని అంటే; దాని భావం ఏమిటని మీరు భావిస్తున్నారు? భారతదేశపు పరిస్థితుల దృష్ట్యా 16 మాసాల కాలపరిమితి, ఏదైనా నిర్ణయాలకు వచ్చే విషయంలో ఏదైనా చెప్పుకోదగిన తేడాతో కూడి ఉంటుందని వీరు భావిస్తున్నారా? ఆయన యుద్ధానికి పూర్వపు ఊహాత్మక నిష్పత్తులని అంటున్నారు. ఆయన ఇంతకన్నా సుదీర్ఘకాలాన్ని తీసుకుంటున్నారు? - కాదు; కాదు. ఆయనకేవలం 1914కు పూర్వపు పరిస్థితిని సమాచారాన్ని అనుసరించి 1 షిల్లింగు 6 పెన్నీల నిష్పత్తి పదహారుమాసాలుగా అమలులో ఉండినట్లయితే, అలాంటి పరిస్థితిలో దాన్ని ధృవీకరించ వచ్చునని నేను అంటున్నాను.

6230. అవును కాని దానికి ముందు, కొన్ని సంవత్సరాల స్వల్పకాలిక అంతరాళం ఉండినప్పటికీ, ఒక షిల్లింగు 4 పెన్నీల ప్రమాణం దాదాపు 20 సంవత్సరాల వరకు

సమానం కొనసాగింది. ఈ పరిశీలనలన్నింటినీ మీరు కొట్టిపారేస్తున్నారు ? - ఔను 20 ఏళ్ళ క్రితం కుదుర్చుకున్న ఒప్పందాలేవీ ఈనాడు అమలులో లేవు కనుక అందువల్ల వాటిని గురించి మనం పట్టించుకోవలసిన పనిలేదు.

6231. ఇదీ మీ వాదన? దేశపు వ్యవసాయ, పారిశ్రామిక రంగం మీద దాని ఆర్థిక ప్రభావాన్ని కూడా మీరు కొట్టిపారేస్తున్నారు? - అది చాలా ఉత్తమమైనదేనని నేననంటున్నాను, నిష్పత్తిని ఒక షిల్లింగు 6 పెన్నీలకు తెచ్చినందున లాభాలలో కొంతలోటు ఏర్పడగలదని అంటున్నాను కాని, పరిశ్రమలకు లోటురాదు.

6232. అవును అందువల్ల మీరు ఆ అంశాలకు పెద్దగా ప్రాధాన్యం ఇవ్వడం లేదు. మొత్తం మీద ఇది దేశానికి ప్రయోజనకరంగా ఉంటుందని భావిస్తున్నారు? - ఔను.

6233. నేను మిమ్మల్ని మరో ప్రశ్న అడుగుతాను. కొంతవరకు వూహజనితమైనది మా నివేదిక రాయడానికి మాకు మరో ఆరు మాసాలు పడుతుంది. అప్పటికి నిష్పత్తి ఒక షిల్లింగు 8 పెన్నీలయిపోతే, మా లెక్కలకు పునాదిగా మీరుదాన్ని తీసుకోవడం మీ దృష్టిలో న్యాయోచితంగానే ఉండగలదు ? - అప్పుడు మరోసారి, దామాషాను నిర్ణయించుకుందామని అంటాను.

6234. ఒక షిల్లింగూ 8 పెన్నీలూ - ఒక షిల్లింగు 6 పెన్నీల మధ్యనా, లేక ఒక షిల్లింగు 8 పెన్నీలు - ఒక షిల్లింగు 4 పెన్నీల మధ్యనా ? - ఒక షిల్లింగు 8 పెన్నీలు - ఒక షిల్లింగు 6 పెన్నీల మధ్య.

6235. అలా చెయ్యడం సరైన రాజకీయార్థిక నిర్ణయం అని మీరు భావిస్తున్నారు ? - నాకు తెలియదు. ఏదో ఒక రకమైన దామాషాను నిర్ణయించుకోవసి ఉంటుంది. ప్రతీ వ్యక్తిగత ఒప్పందానికి మనం న్యాయం చెయ్యలేం. ఉదాహరణకు మనం, అమెరికాలో సాగిన స్వాతంత్రయుద్ధాన్ని, అప్పుడు సంభవించిన ఆర్థిక పరమైన సంక్షోభాలనూ పరిశీలించినట్లయితే, అమెరికన్లు అప్పుడు చేయగలిగిందల్లా, ఇలా చెయ్యడమే. ఏదో ఒక దామాషా అంకెను రూపొందించుకోవడం, దాని ప్రాతిపదికమీద ఒప్పందాలన్నింటినీ పూర్తి చేసుకోవడం. ప్రతీ వ్యక్తిగత ఒప్పందానికి న్యాయం చేయడం వారికీ సాధ్యం కాలేదు. అది అసాధ్యమైన పని.

6236. (సర్ హెన్రీ స్టాకోశ్) డాక్టర్ అంబేద్కర్ ! బంగారపు మారకపు ప్రమాణపు అవాంఛనీయతను గురించి మీరు చేసిన ప్రకటనల విషయంలో కొన్నింటిని మీకు గుర్తు చెయ్యాలనుకుంటున్నాను. మారకపు ప్రమాణానికి మార్చుకోవడం వల్ల కరెన్సీ జారీని పరిమితం చేయడం జరుగదు, కనుక ఆంతరంగిక ధరలలో స్థిరత్వాన్ని సాధించడానికి వీలు పడదని ఒకచోట మీరన్నారు. మీరు ప్రస్తావించిన అభ్యంతరాలలో అదికూడా ఒకటి. అయితే మరోదశలో, మీరే సంపూర్ణమైన స్వర్ణప్రమాణంలో ధరలు స్థిరంగా ఉండటమనే

దానికి స్వల్పమైన అవకాశం ఉన్నది కనుక, మారకపు స్వర్ణప్రమాణం వాంఛనీయం కాదని అన్నారు ? - ఔను.

6237. మీరు ఆర్థిక వ్యవహారాలను అధ్యయనం చేస్తున్నారు జనీవా మహాసభ చర్చల వివరాలను మీరు నిస్సందేహంగా గమనించే వుంటారు? - నేను లండన్‌లో ఉన్నకాలంలో గమనించాను. ఇటీవలికాలంలో గమనించలేదు. అయితే అక్కడ మారకపు స్వర్ణప్రమాణాన్ని ప్రతిపాదించినట్లు మాత్రం నాకు తెలుసు.

6238. జనీవా మహాసభ, అంతర్జాతీయ మహాసభ, బంగారపు కొనుగోలు శక్తిని స్థిరపరచడానికి గాను, దేశాలన్నీ మారకపు స్వర్ణప్రమాణ విధానాన్ని అనుసరించాలనీ, ఈ ప్రయోజనాన్ని సాధించడంలో సెంట్రల్ బ్యాంకులన్నీ సహకరించాలనీ, ఏకగ్రీవంగా ప్రతిపాదించింది? - బంగారపు కొనుగోలు శక్తిని స్థిరపరచే ఉద్దేశంతో వారీ ప్రతిపాదన చేశారని నేను భావించడంలేదు. తమ తమ స్వంత కరెన్సీలను స్థిరపరచుకొనే లక్ష్యంతోనే వారీ ప్రతిపాదన చేశారు.

6239. అది బంగారం కొనుగోలు శక్తిని స్థిరపరచడానికేనని వారు స్పష్టంగా పేర్కొన్నారు. సరే మీరు నన్ను నమ్మండి, వారి లక్ష్యం అదే. అదొక అంతర్జాతీయ సంస్థ కనుక, వారు అటువంటి నిర్ణయానికి వచ్చారు కనుక, స్వర్ణప్రమాణంవలె, మారకపు స్వర్ణ ప్రమాణం అంతర్గతమైన స్థిరత్వాన్ని సాధించ జాలదన్న మీ అభిప్రాయంతో వారు ఏకీభవించడం లేదనేది స్పష్టమేకద? -అహా కాదు, మనం మారకపు స్వర్ణప్రమాణాన్ని పూర్తిగా మారకపు సామర్థ్యం లేనటువంటి ప్రమాణంతో పోల్చి పరిశీలిస్తున్నాం. యుద్ధకాలంలో, యుద్ధంలో నిమగ్నమైపోయిన దేశాలు సంపూర్ణంగా మారక సామర్థ్యం లేనటువంటి కరెన్సీలను కలిగి ఉన్నాయి. మారకపు ప్రమాణం కన్నా మారకపు సామర్థ్యం లేనటువంటి కరెన్సీ, నిస్సందేహంగా లోపభూయిష్టమైనది; ఎందుకంటే మారకపు ప్రమాణంలో ఎంతో కొంత మారకపు సామర్థ్యం ఉంటుంది. ఈ విషయాన్ని నేను ఇదివరకే 2 వ పేరాగ్రాఫు యొక్క (2) వ ఉప పేరాగ్రాఫులో వివరించాను. వారు స్వర్ణప్రమాణాన్నీ మారకపు స్వర్ణప్రమాణాన్నీ పోల్చలేదు; మారకపు స్వర్ణప్రమాణాన్నీ, వారికప్పుడున్నటువంటి కాగితపు కరెన్సీనీ పోల్చుకున్నారు.

6240. అయితే వారు పోల్చడం అనేది చెయ్యనే లేదని నేను మనవి చేస్తున్నాను. వారు ఒక సిఫార్సు చేశారు? - అప్పటికి అమలులో ఉండిన పరిస్థితులను బట్టికదా వారా సిఫార్సు చేసింది. దాన్ని ఈ విధంగా నేను పరిమితం చేస్తాను.

6241. సరే ఏదైతే నేమి? అది వాస్తవం. దానితో బొత్తిగా నిమిత్తం లేకుండా, ఇప్పుడాలోచిస్తాము. బంగారపు కొనుగోలుశక్తినుండి మీరు మారడానికి కారణ మేమిటో నేను అర్థం చేసుకోలేకుండా ఉన్నాను. మారకపు స్వర్ణప్రమాణం, స్వర్ణప్రమాణం మాదిరిగా

ఎందుకు స్థిరత్వాన్ని సాధించజాలదు/ నేను దాన్ని సరిగ్గా అర్థం చేసుకోలేక పోతున్నాను. దీనికి మీరు సమాధానం చెప్పే ముందు, మారకపు స్వర్ణ ప్రమాణం అంటే నేను ఏమని అర్థం చేసుకుంటున్నానో కాస్త వివరిస్తాను. దేశం లోపల ఒకరకమైన కరెన్సీ చెలామణిలో ఉండి, అంతరంగిక అవసరాల నిమిత్తం మారకపు ప్రమాణంగా మార్చుకోవడానికి అవకాశం ఆ కరెన్సీకి ఉండదు, కాని ఎగుమతుల కొనుగోళ్ళ నిమిత్తం ఆ కరెన్సీని బంగారంగా మార్చుకునే అవకాశం ఉన్నప్పుడు, ఆ పరిస్థితిని మారకపు స్వర్ణ ప్రమాణం కన్నా ఆ ప్రమాణం స్థిరత్వాన్ని కొనసాగించడంలో విఫలం చెందగలదని మీరు ఎందుకు భావిస్తున్నారో వివరించినట్లయితే సంతోషిస్తాను? -. మీ ప్రశ్నను నేను అర్థం చేసుకున్నాను. నా సమాధానం వినండిక. దేశపు అవసరాల మేరకు కరెన్సీ పరిమాణాన్ని పరిమితం చేసే సాధనం మారకపు సామర్థ్యం. కేవలం అంతర్జాతీయ అవసరాల నిమిత్తమే ఉపయోగపడగల మారకపు సామర్థ్యం, కరెన్సీ పరిమాణాన్ని పరిమితం చెయ్యడంలో ప్రభావవంతంగా పనిచెయ్యజాలదు. ఫలితంగా అటువంటి కరెన్సీ విధానంలో అంతర్గత ధరలను స్థిరంగా ఉంచడం సాధ్యపడదు.

6242. ఆంతరంగిక అవసరాల నిమిత్తం మారకపు సామర్థ్యం కన్నా ఇది తక్కువ ప్రభావం కలిగినదని ఏ విధంగా అనగలుగుతున్నారు? - మారకపు సామర్థ్యం ప్రభావవంతంగా ఉండాలంటే అది సమగ్రం కావలసి ఉంటుంది కనుక.

6243. అది సంపూర్ణమే కద ? - కాదు.

6244. అవుతుందనేది స్పష్టం. అది సంపూర్ణం. తేడా ఇంతే. ఒక సందర్భంలో మనం అంతర్జాతీయ అవసరాల నిమిత్తం అంతర్జాతీయ ద్రవ్యంగా మార్చుకుంటాం. మరొక సందర్భంలోనేమో, ఆంతరంగిక అవసరాల నిమిత్తం అంతర్జాతీయ ద్రవ్యంగా మార్చుకుంటాం. అంటే కద? - కాదు; కానే కాదు. అసలు విషయం ఇది. మారకం జరిపే మీ బాధ్యత అసమగ్రమైనప్పుడు, మారకపు స్వర్ణప్రమాణ విధానంలో వలె, మీరు నిర్భయంగా మరింత మరింత కరెన్సీని జారీ చెయ్యడానికి పూనుకుంటారు.

6245. మారకం జరిపే బాధ్యత ఉభయ సందర్భాలలోనూ జారీపై పరిమితులను విధించగలదని మీరిప్పుడే గద అన్నారు? - ఔను. అయితే మారకపు సామర్థ్యపు సాధనాల ప్రభావంపైన మార్చుకోవడం ఆధారపడి ఉంటుంది. మీ మారకపు సామర్థ్యం సంపూర్ణమైనదైనట్లయితే, అంటే కరెన్సీని అతనికి సమర్పించినప్పుడల్లా దాన్ని మార్చి ఇచ్చే బాధ్యతను జారీ కర్త స్వీకరించినట్లయితే, అప్పుడా మారకపు సామర్థ్యాన్ని సంపూర్ణ మారకపు సామర్థ్యంగా భావించవచ్చు.

6246. మారకపు స్వర్ణప్రమాణ విధానంలో జారీకర్త, ఆంతరంగికమైన టోకెన్ కరెన్సీని అంతర్జాతీయ అవసరాల నిమిత్తం బంగారంగా మార్చిఇచ్చే కర్తవ్యాన్ని స్వీకరించవలసి ఉంటుందనేది కదా నా ప్రతిపాదన? - అన్ని అవసరాల నిమిత్తం కాదని కూడా.

6247. టోకెన్ కరెన్సీని ఆంతరంగిక అవసరాల నిమిత్తం మార్చి ఇచ్చే కర్తవ్యాన్ని పాటించినప్పుడు ద్రవ్యపు కొనుగోలు శక్తి ఎందుకని స్థిరంగా ఉంటుంది? - ఏ వస్తువైనా, కరెన్సీ అయినా, దాని పరిమాణం అనగా సరఫరా పరిమితంగా ఉన్నంతవరకు దాని విలువను అది పరిరక్షించుకోగలదనేది సిద్ధాంతం కనుక, రాజకీయ ఆర్థికశాస్త్రంలో ఇది ప్రాథమిక సూత్రం; ఏ వస్తువైనా దాని మూల్యాన్ని దానికది కాపాడుకోవడం అనేది, దాని సరఫరా పరిమితంగా ఉన్నందువల్ల సాధ్యపడుతుంది. ఏదైనా వస్తువు సరఫరా అపరిమితమై పోయినప్పుడు, దాని ధర తగ్గడం సహజం.

6248. మీరు ప్రతిపాదిస్తున్న స్వర్ణప్రమాణం, బంగారు కరెన్సీ విధానంలో, బంగారపు కరెన్సీ ఒక్కటే సర్వవ్యాపకంగా చెలామణి అవుతూ ఉండగలదని మీరు ఊహిస్తున్నారా? - కాదు, రూపాయిలు చెలామణిలో ఉంటాయనే నేనంటున్నాను.

6249. బ్యాంకు నోట్లు కాదు? - ఔను; బ్యాంకు నోట్లు కూడా ఉంటాయి; ఎందుకుండవు?

6250. అయినప్పుడు మీరు ఇతరపద్ధతి కన్నా, ఈ పద్ధతిలో అంతర్గత జారీని ప్రభావవంతంగా ఎలా పరిమితం చేయగలరో నాకు అర్థం కావడం లేదు? - మింట్లను మూసివెయ్యాలని నేనంటున్నాను కనుక.

6251. బ్యాంకు నోట్ల జారీ సంగతేమిటి ? - అవి అదుపులో ఉంటాయి. అదుపులో ఉండి జారీ చేసిన బ్యాంకు నోట్లు, అదనపు కరెన్సీ కాజాలవు. ఉదాహరణకు మీరు బ్యాంకులో కొంత మొత్తంలో బంగారాన్ని అట్టిపెట్టారు. దాని విలువ మేరకు మీరు కరెన్సీ జారీచేశారు. అట్టి కరెన్సీ అదనపు కరెన్సీ కాబోదు.

6252. అంటే మీరు నూటికి నూరుశాతం బంగారం నిలువ చేసుకున్న నోట్ల జారీని కాంక్షిస్తున్నారన్న మాట? - నేను నూటికి నూరుశాతం బంగారం అనలేదే?

6253. అయినప్పుడు మీరు వాటిమీద పరిమితిని ఏ విధంగా అమలుజరుపుతారు? - మారకపు సామర్థ్యం పరిమితం చేసే పద్ధతి అని నేను అభిప్రాయపడుతున్నాను. నేను కాగితపు కరెన్సీని కూడా కలిగి ఉంటాను. అయితే దానికి సమగ్రమైన సంపూర్ణమైన మారకపు సామర్థ్యం ఉంటుంది; కేవలం విదేశీ వర్తకం నిమిత్తమే కాదు. రూపాయలు కూడా ఉంటాయి; అయితే సంపూర్ణంగా పరిమితులకు లోబడి జారీ అవుతాయి. రూపాయలు పరిమితంగా ఉన్నకారణంగా, వాటి విలువను అవే పరిరక్షించుకుంటాయి. కాగితపు కరెన్సీ తన విలువను అది, దానికుండే మారకపు సామర్థ్యం కారణంగా పరిరక్షించుకుంటుంది.

6254. అప్పుడు మీరు కరెన్సీకి కాలానుగుణంగా ఏర్పడే గిరాకీని ఎలు తట్టుకోగలరు? - కరెన్సీ యొక్క విశ్వసనీయతా ప్రమాణపు స్థాయిని మనం పెంచుకొన్నట్లయితే,

కాలానుగుణమైన గిరాకీ ఏర్పడినప్పుడు కాగితానికి బదులుగా కరెన్సీని జారీచేసుకొనవచ్చు.

6255. ఇక్కడ మీరు జారీ చేసే వారి ఇష్టానిష్టాలకూ, వారి నిర్ణయాధికారానికీ దీన్ని వదిలిపెట్టడం లేదా? - ఔను. అయితే మారకపు సామర్థ్యం అనేది జారీకర్త నిర్ణయాధికారాన్ని నిబంధిస్తుంది. మారకపు సామర్థ్యం అనేది జారీకర్త ఇష్టానిష్టాలను నియంత్రించే సాధనం. ఎలాంటి ప్రమాదమూ ఉండబోదు. అయితే, స్వర్ణప్రమాణంలో కూడా బంగారం పూర్తిగా బయటికి వెళ్లిపోయే అవకాశం, దేశం నిండా కాగితపు కరెన్సీ విచ్చలవిడిగా చెలామణి అయ్యే అవకాశం కూడా లేకపోలేదని నేను అంగీకరిస్తున్నాను.

6256. ద్రవ్యపు సుస్థిరత్వాన్ని కాపాడటానికి, నిర్ణయించిన రెండు బంగారపుస్థాయిలలో, అంతర్జాతీయ కరెన్సీగా మార్చి ఇవ్వాలన్న బాధ్యత ఒక్కటే సరిపోగలదని మీరు భావిస్తున్నారా? ఒకవేళ ఆంతరంగికంగా అధికంగా జారీచేసినట్లయితే, బంగారంతో పోల్చినప్పుడు, మీ ద్రవ్యం మూల్యాన్ని తగ్గించుకుంటుంది గదా? - ఔను, నేను అంగీకరిస్తున్నాను. అయితే అది చాలాకాలం అనంతరం జరుగుతుంది. అటువంటిది సంభవించక ముందు, సుదీర్ఘమైన అంతరాళకాలం వుంటుంది. కొన్ని దేశాల విషయంలోనైతే ఇటువంటిది సంభవించకనే పోవచ్చు.

6257. యూరోపు, తదితర దేశాలలో యుద్ధానికి పూర్వం స్వర్ణప్రమాణం ఏ విధంగా పనిచేసింది? - మారక సామర్థ్యం పునాదిగా అది పనిచేసింది. కేవలం విదేశీ అవసరాల నిమిత్తమే మారకపు సామర్థ్యం కాదు. సంపూర్ణ మారకపు సామర్థ్యం.

6258. అయితే ఆ ప్రమాణాన్ని ప్రధానంగా, బంగారంగా మార్చకుండా విదేశీ మారక ద్రవ్యాన్ని అట్టిపెట్టుకుంటూ వున్న బ్యాంకులు నిర్వహించలేదా? చివరిదశలో, అంతిమంగా, బంగారం ఒక కేంద్రం నుంచి మరొక కేంద్రానికి వెళ్ళడం ప్రారంభమైంది కదా? - అయితే మార్పిడికి సంబంధించిన వారి ఏర్పాట్లు సమగ్రంగా, సంపూర్ణంగా ఉండేవి.

6259. యూరోపు ఖండం సంపూర్ణ స్థిరత్వంతో తమ తమ కరెన్సీలను నిర్వహించుకుంటున్న అనేక దేశాలలో బంగారం చెలామణిలో లేదని కూడా మీకు తెలుసుగదా? - ఔను. అలా ఉండిన మాట నిజమే.

6260. (ఛైర్మన్) డాక్టర్ గారూ మీకు చాలా చాలా ధన్యవాదాలు. ఈనాటి మీ సహకారం సంపూర్ణం.

('సాక్షి' ఉపసంహరించుకున్నారు) □□

# 4

# భారత కరెన్సీకి సంబంధించిన ప్రస్తుత సమస్య -1*

## 2. షిల్లింగులు ఒకవైపు; మరోవైపు ఒక షిల్లింగు 4 పెన్నీల నిష్పత్తి

మనకు జ్ఞాపకం ఉన్నంతవరకు అసాధారణమైన యుద్ధం. అది సాగిన విధ్వంసయుగం, అతలాకుతలం చెయ్యకుండా వదిలిపెట్టిన రంగం ఒక్కటికూడా లేదు. దీని స్పర్శతో ఛిన్నాభిన్నమైపోయిన అంశాలలో అత్యంత తీవ్రస్థాయిలో ఆటుపోటులకు గురైన అంశం కరెన్సీకి సంబంధించినటువంటిది. ప్రపంచంలోని ప్రధానమైన కరెన్సీ విభాగాలలో కొన్నింటిని మాత్రమే పేర్కొన్నా, ఈనాడు జర్మన్ మార్కు, ఆస్ట్రియా క్రౌను, రష్యా రూబులు, ఫ్రెంచి ఫ్రాంకు, ఇటాలియన్ లేదా మొదలైనవన్నీ తమ పూర్వప్రాభవాన్ని కోల్పోయి, తమకుండిన సమాన ప్రతిపత్తి దశను దాటి చాలాదూరం పయనించాయి. బ్రిటిష్ పౌండు కూడా ఈ ప్రభావం నుంచి ముక్తం కాలేదు. భారతదేశపు రూపాయి యుద్ధకాలంలో ఆ కార్యకలాపాలకు దూరంగా ఉన్నప్పటికీ, స్థిరత్వాన్ని కొనసాగించుకోవడంలో, దాన్ని పోషించే వారు ఎన్ని ప్రయత్నాలు చేసినప్పటికీ, విజయం సాధించలేకపోయింది.

యుద్ధం అంతమైన తర్వాత ప్రారంభమైన పునర్నిర్మాణ ప్రక్రియలో, యుద్ధానికి పూర్వం తమ తమ కరెన్సీలకున్న ప్రాభవాన్ని తిరిగి పొందాలన్న ఆకాంక్ష ప్రపంచంలో సహజంగానే సర్వవ్యాపకం అయిపోయింది. విశ్వవ్యాప్తమైన ఈ కోరిక ప్రభావం వల్ల భారతదేశంలో కూడా, ఖచ్చితమైన కార్యక్రమం చేపట్టి సమాన ప్రాతిపదికను సాధించాలన్న ఆకాంక్ష పెరిగింది. వీరందరూ భారతీయ కరెన్సీని ఒక షిల్లింగూ 4 పెన్నీల నిష్పత్తి వద్ద స్థిరపరచాలని కోరుతున్నారు. భారత ప్రభుత్వం ఈ కోరికను అంగీకరించడం లేదు. ఆ నిష్పత్తి మంచిది కాదని కాదు; కాని అది ఉత్తమమైనదన్న కారణంతో భారత ప్రభుత్వం ఈ ప్రతిపాదనను తిరస్కరిస్తున్నది. భారత కరెన్సీని 2 షిల్లింగుల నిష్పత్తిలో స్థిరీకరించాలని ప్రభుత్వం కోరుతున్నది; లేదా దాని లక్ష్యమది. యూరోపులోని అనేక ప్రభుత్వాలు, అలా చేయడంలో విజ్ఞతా విజ్ఞతలతో నిమిత్తం లేకుండా యుద్ధానికి పూర్వం ఉన్నటువంటి సమాన ప్రతిపత్తిని సాధించుకోవాలని ఆకాంక్షిస్తున్న సంగతి అందరికీ తెలిసిందే. ఇప్పటివరకు అవి, ఆ స్థాయికి చాలా దూరంగానే ఉన్నాయి. భారత కరెన్సీ మాత్రం ఇప్పటికి యుద్ధానికి

---

* ది సర్వెంట్ ఆఫ్ ఇండియా, 1925, ఏప్రిల్ 1.a

పూర్వపు సమాన ప్రతిపత్తిని సాధించుకున్నది. ఈ దృష్ట్యా పరిశీలించినప్పుడు, దీనితో తృప్తి చెందకుండా భారత ప్రభుత్వం ఉన్నదంటే, ఎంత ఇచ్చినా ఇంకా కావాలనే చిలిపి కుర్రాడి మనస్తత్వాన్ని భారత ప్రభుత్వ ప్రదర్శిస్తున్నదనాలి.

ఈ పత్రానికి నేను కీలకాంశంగా స్వీకరించినది ఈ వివాదాన్నే. ఈ వివాదంలో స్పష్టమైన రెండు సమస్యలున్నాయని మనం ముందుగా గ్రహించవలసి ఉంటుంది : (1) మనం మన మారకాన్ని స్థిరపరచుకోవాలా? (2) ఏ నిష్పత్తి వద్ద మనం స్థిరపరచుకోవాలి? ఈ రెండు ప్రశ్నలూ స్పష్టమైనటువంటి ప్రశ్నలు. అయితే ఉభయపక్షాలూ ఈ విషయంలో ఏ మంటున్నాయో అధ్యయనం చేసినప్పుడు, ఇటు ప్రభుత్వం గానీ, అటుదాన్ని వ్యతిరేకించేవారుగానీ, మన లెక్కల విభాగాన్ని మార్చుకోవాలనే విషయంలో స్పష్టంగా ఏమీ చెప్పడం లేదు అంటే మనకున్న విభాగానికి నూతన విలువను జత చేసి, స్థిరపరచాలా, లేక దానికి ఇప్పుడున్న విలువ ప్రకారమే స్థిరపరచాలా అనే అంశాన్ని గురించి స్పష్టంగా చెప్పడం లేదు. ఈ రెండు ప్రశ్నలనూ సంపూర్ణంగా వేరుపరచకుండా మన కరెన్సీని స్థిరపరచే విషయంలో ముందుంజ వేయడం సాధ్యం కాదని నా సందేహం. కరెన్సీ విలువను మార్చాలన్న సంకల్పమొక్కటే, స్థిరపరచే ప్రయత్నానికి విభిన్నమైనది కాదు, విలువను మార్చాలనే వారు కూడా, వారు కోరుకున్న విలువను సాధించుకున్న తర్వాత కరెన్సీని స్థిరపరచాలనే ఆకాంక్షిస్తున్నారు.

అయితే సంధి కాలానికి సంబంధించినంతవరకు దాని విలువను మార్చడం ద్వారా కరెన్సీ స్థిరపరచడానికి ప్రయత్నిస్తున్నామంటున్న కాలంలో కొంత అయోమయపరిస్థితి ఉత్పన్నం కాక తప్పదు. ఎందువల్లనంటే, విలువను మార్చడం విషయంలో స్పష్టంగా నిష్పత్తిని మార్చవలసిన ఖచ్చితమైన విధాన నిర్ణయం అవసరమవుతుంది, కాని, దాన్ని స్థిరంగా ఉంచాలన్న ఖచ్చితమైన విధానం స్థిరత్వసాధనా ప్రక్రియలో అవసరమవుతుంది.

ఈ రెండు విస్పష్టమైన ప్రశ్నలకు సంబంధించి చర్చకు నేను ఉపక్రమించేముందు, మారకపు నిష్పత్తి అనేది ఏ విధంగా నిర్ణయమవుతుందో మనం అర్థం చేసుకోవడం అవసరమని నేను భావిస్తున్నాను. ఈ అంశాన్ని అర్థం చేసుకొనకపోయినట్లయితే, ఈ వివాదం ద్వారా ఉత్పన్నమవుతున్న, పైన వివరించిన రెండు విస్పష్టమైన ప్రశ్నల గ్రాహ్యమైన భాషలో చెప్పాలంటే, రెండు విభిన్న కరెన్సీల మధ్య, లేదా రెండు లెక్కల విభాగాల మధ్యపు మారకపు నిష్పత్తి అంటే, ఒక దానికి సంబంధించి మరొకదాని మూల్యాన్ని నిర్ణయించడం అన్నమాట. ఒక లెక్కల విభాగం విలువ, మరొక లెక్కల విభాగానికి సంబంధించి ఎందుకవసరమవుతుంది? దానికదిగా అవసరం కాదు. ఆ విభాగం ద్వారా కొనుగోలు చేయవలసి ఉన్న దానికి, ఈ విభాగం సాధనంగా అవసరమైతే తప్ప దీని అవసరంరాదు. విషయాన్ని స్పష్టంగా ప్రతిపాదించాలంటే, ఇలా చెప్పవచ్చు. భారతీయ వస్తువులను కొనుగోలు చేయడానికి అవసరమైన భారతీయరూపాయల పరిమాణాన్ని బట్టి,

తమ దేశపు కరెన్సీకి అవి ఎంత మేరకు లభిస్తాయన్నదాన్ని బట్టి ఇంగ్లీషు పౌరుడు భారతీయ రూపాయికి విలువను ఇస్తాడు, అదే విధంగా భారతీయ పౌరుడు, ఇంగ్లీషు పౌండుకు ఇచ్చే విలువ, దాన్ని ఉపయోగించుకుని ఏ మేరకు ఇంగ్లీషు సరుకులను కొనుగోలు చేయగలుగుతాడో దాన్ని బట్టి నిర్ణయిస్తాడు. దీన్ని బట్టి తేలేదేమంటే భారతీయ రూపాయలకొనుగోలు శక్తి పెరగడంగానీ, యథావిధిగా ఉండటంగానీ, లేదా అత్యంత మంద గమనంలో పెరగడంగానీ, ఇంగ్లాండుకు చెందిన పౌండ్లు, తమ కొనుగోలు శక్తి విషయంలో పతనం కావడం (ఇంగ్లీషు ధరల స్థాయికన్నా భారతీయ ధరల స్థాయి పడిపోయినప్పుడు) అతి తక్కువ పరిమాణంలోనే రూపాయలు, పౌండుకున్నటువంటి విలువను అందుకొనుగలుగుతాయి. మరో మాటలో చెప్పాలంటే, భారత దేశంలో రూపాయి ధరలు పడిపోయినప్పుడు, పౌండుతో పోలిస్తే రూపాయి మారకపు విలువ పెంపొందుతుంది. అందుకు భిన్నంగా భారతదేశం లోని రూపాయలు తమ కొనుగోలు శక్తిలో పడిపోయినప్పుడు ఇంగ్లాండులోని పౌండ్లు, తమ కొనుగోలు శక్తిరీత్యా పెరిగినా, లేక నిలకడగా ఉన్నా, లేదా అతి తక్కువ వేగంతో పడిపోయినా (ఇంగ్లీషు ధరల స్థాయితో పోల్చుకున్నప్పుడు భారతీయ ధరల స్థాయి పెంపొందించినట్లయితే) స్వల్పమైన పరిమాణంలోనే పౌండ్లు, భారీ పరిమాణంలో రూపాయలకు సరిసమానం కావచ్చు. మరొక మాటలో చెప్పాలంటే భారతదేశంలో రూపాయి ధరలు పెరగినప్పుడు రూపాయి మారకపు విలువ తగ్గుతుంది. దీనిద్వారా మనం ఈ విధంగా సూత్రీకరించవచ్చు. రెండు దేశాలలోని లెక్కల విభాగాల కొనుగోలుశక్తితో తులతూగుతుంటుందని రెండు కరెన్సీల మధ్య లేదా రెండు రకాల లెక్కల విభాగాల మధ్య ఒక రకమైన మారకపు నిష్పత్తిని వివరించే కొనుగోలు శక్తి సమ ప్రాతిపదిక సిద్ధాంతంగా నిర్వచించవచ్చు. ఈ సూత్రాన్ని గట్టిగా అవగాహన చేసుకోవాలని నేను ఖచ్చితంగా కోరుతున్నాను. ఎందుకంటే మన దేశానికి చెందిన ప్రముఖ మేధావులు కొందరు ఒక ప్రత్యేక మారకపు నిష్పత్తి వర్తకపు లావాదేవీ బకాయల ఫలితమని బావిస్తూ ఉన్నారు. ఈ అభిప్రాయాన్ని అర్థం చేసుకోవడం కొంతవరకు కష్టసాధ్యం. ఆ మాటకు వస్తే అంతర్జాతీయవర్తకంలో ఎగుమతులకుగాను, దిగుమతుల ద్వారా చెల్లింపులు ఎప్పటికప్పుడు జరుగుతూనే ఉంటాయి. కనుక, చెల్లింపు కానటువంటి వర్తకపు బకాయిలనేవి ఏవీ ఉండవు. వర్తకపు బకాయిలలో కొంత భాగాన్ని ద్రవ్యరూపంలో చెల్లించే మాట నిజమే; అయితే, ద్రవ్యరూపంలో చెల్లింపులు జరిపిన భాగాన్ని వర్తకపు బకాయిగా ఎందుకు పేర్కొనవలసి వస్తుందో తెలియదు. దానికి అర్థం ఒక్కటే. మిగతా వస్తువుల మాదిరిగానే ఈ ద్రవ్యం కూడా అంతర్జాతీయ వర్తకంలో ప్రవేశిస్తుంది. అంతే. అంతకు మించి మరేమీ లేదు. అందులో ద్రవ్యానికి ఉండే విశిష్టత ఏమీ లేదు. అంతర్జాతీయ లావాదేవీలలో ప్రవేశించగల ద్రవ్యపరిమాణం మారుతూ ఉండటానికి కూడా ప్రత్యేకమైన ప్రాధాన్యత ఏమీ లేదు. వర్తకపు లావాదేవీలలోనికి ప్రవేశించే ద్రవ్యం కూడా, ఇతర వస్తువులన్నింటి మాదిరిగానే దామాషా విలువ సూత్రానికి లోబడి ఉంటుంది. దామాషా ప్రకారం అతి చౌక

అయిన వస్తువు దేశం నుంచి బయటికి పోతుంది. ఒకప్పుడు అది పాత్రల విషయం కావచ్చు; మరొకప్పుడు నారింజల విషయం కావచ్చు మరొకప్పుడు ద్రవ్యం విషయం కావచ్చు. ఎవరూ మాట్లాడకపోయినప్పుడు, పాత్రలకు సంబంధించి లేదా నారింజలకు సంబంధించిన వర్తకపు చెల్లింపుల బకాయి ఎవరైనా చెప్పవచ్చు కాని సాధారణ సంతులనాన్ని అధిగమించి వాటిల్లోని అనేకం దేశం నుంచి బయటికి పోతూ వుంటే, ఒక దశ తర్వాత, ద్రవ్య విషయంలో వర్తకపు చెల్లింపు బకాయిలను చెప్పడంలో ఒక హేతువుగానీ, సామంజస్యం గానీ ఉండబోదు. సాధారణ సంతులనపు ఒక దశ తర్వాత అందుకు ముందటికన్నా ఎక్కువ ద్రవ్యం దేశం నుంచి బయటికి వెళ్ళడం ప్రారంభం అవుతుంది. ఈ అలవాటుకు వర్తకపు రోజుల, నిరపాయకరమైన అస్తిత్వంగా గుర్తింపు ఉంటుంది. అయితే, ఒక లెక్కల విభాగపు మారకపు నిష్పత్తి దాని కొనుగోలు శక్తిని బట్టి కాక, వర్తకపు బకాయిల నిలువలను బట్టి నిర్ణయమౌతుందని తీర్మానించడం బుద్ధిహీనత, సంపూర్ణమైన అనాలోచిత నిర్ణయం. కార్యకారణ సంబంధాన్ని పూర్తిగా తలక్రిందులు చేస్తే ఈ అభిప్రాయం ఏర్పడుతుంది. మారకపు విలువ తగ్గినప్పుడు వర్తకపు బకాయిలు అస్తవ్యస్తమవుతాయన్నమాట, మారకపు విలువ పెరిగినప్పుడు వర్తకపు బకాయిలకు అనుకూలమైన వాతావరణం ఏర్పడగలదన్న మాట నిజమే. అయితే వస్తువుల ఎగుమతులు తగ్గుతూ వస్తువు దిగుమతులు తగ్గుతూ వుండటం దృష్ట్యా ఉత్పన్నమైన అననుకూలమైన వర్తకపు బకాయిల వ్యవస్థకు కారణం ఒక ప్రత్యేకమైన దేశం అమ్మకాలకు చెందినంతవరకు ఉత్తమమైన దేశంగానూ, కొనుగోళ్ళకు సంబంధించినంతవరకు చెడ్డదేశంగానూ తయారైందన్నమాట. అదే విధంగా వస్తువుల ఎగుమతులు తగ్గుతూ, వస్తువుల దిగుమతులు పెరుగుతూ ఉండటం వల్ల ఉత్పన్నమైన అనుకూలమైన వర్తకపు బకాయిల వ్యవస్థకు కారణం ఒక దేశపు మార్కెట్టు కొనుగోళ్ళకు సంబంధించినంతవరకు ఉత్తమమైన మార్కెట్టుగాను తయారైందన్నమాట. ఒక దేశపు మార్కెట్టు అమ్మకాల విషయంలో ఉత్తమమైందే కాని కొనుగోళ్ళ విషయంలో చెడ్డమార్కెట్టు అంటే (మారకపు విలువ తగ్గి అననుకూల వర్తకపు బకాయిల పరిస్థితిగా దర్శనమిచ్చేది)ఆ మార్కెట్టులో అమలులో ఉన్న ధరలస్థాయి, ఇతర మార్కెట్లలో అమలులో ఉన్నటువంటి ధరలస్థాయి కన్నా తక్కువగా ఉన్నదన్నమాట. ధరలు తక్కువ కావడం అంటే మారకపు విలువ పెరగడం అనీ, ధరలు పెరగడం అంటే మారకపు విలువ తగ్గడం అనీ మరొకరకంగా చెప్పడమే ఇది. మారకపు విలువ పెరిగినప్పుడు వర్తకపు బకాయిల స్థాయి అనుకూలంగాను మారకపు విలువ తగ్గినప్పుడు వర్తకపు బకాయిల స్థాయి అననుకూలంగానూ ఉంటుంది. ఈ విధంగా వర్తకపు బకాయిల స్థితి మారకపు విలువను బట్టి ఏర్పడే పరిణామం; అంతే గాని దానికి భిన్నమైన స్థితి, అంటే వర్తకపు బకాయిలను బట్టి మారకపు విలువ నిర్ణయం కాదు. మారకపు విలువలో మార్పులు, ధరల స్థాయిలో జరిగే మార్పులను బట్టి ఉంటాయి. అంటే లెక్కల యూనిట్లకు ఉండే కొనుగోలుశక్తి సంభవించే మార్పులను బట్టి ఉంటాయి. ఇది మౌలికమైన విషయం. కొంతమందికి ఈ విధంగా విషయాంతర వివరణ చేయడం

చిన్నపిల్లవాడిని ఉగ్గుపాలు కలిపి తినిపించినట్లుగా కనిపించవచ్చుగాని, ఇది అత్యవసరమైందని నేను భావిస్తున్నాను. మారకాన్ని స్థిరపరచాలని, మారకపు నిష్పత్తిని తమ తమ ఇష్టాన్ని బట్టి నిర్ణయించాలని కోరుతున్న వారిలో చాలామందికి దీని సంబంధం ధరల స్థాయితో ముడివడి ఉంటుందన్న వాస్తవం బొత్తిగా తెలియదు; తెలిసినా, అర్థం చేసుకోవడంలో ఘోరంగా విఫలమవుతున్నారు. నిజానికి మారకపు విలువలో మార్పులు అంటే విధిగా ధరలస్థాయిలో కూడా మార్పులు అయితీరుతాయి; ప్రజల ఆర్థిక స్థితిగతులపైన తీవ్రమైన ప్రభావాన్ని కలుగుచేసి తీరుతాయి. మారకపు విలువను నియంత్రించడం అంటే మన కరెన్సీ కొనుగోలుశక్తిని నియంత్రించడమేనని అర్థం చేసుకున్న తర్వాత, ఇప్పుడు, ఈ వివాదం నుంచి ఉత్పన్నమయ్యే రెండు ప్రశ్నలను గురించి పరిశీలిద్దాం.

మన లెక్కల విభాగపు మారకపు విలువను మనం స్థిరపరచుకోవలసిన అవసరం ఉన్నదా? అనేది మొదటి ప్రశ్న. నేను పైన వివరించినట్లు విదేశీ మారకాలు ఒక దేశపు కరెన్సీని, మరొకదేశపు కరెన్సీని పోల్చిచూచుకొని విలువలు నిర్ధారించుకుంటూ వుంటాయి. అంటే ఏవైనా రెండు దేశాల మధ్య మారకపు విలువ యొక్క ప్రాధాన్యం, తమ స్వదేశం వస్తువులను విక్రయించడం గానీ, కొనుగోలు చెయ్యడం గానీ అలవాటు లేనటువంటి వర్తకులకు మాత్రమేనని దీనివల్ల స్పష్టమవుతుంది. అంతేకాదు మారకపు విలువ ఎంతైనప్పటికీ, అంటే రూపాయి ఒక షిల్లింగుతో సమానమైనా లేక 2 షిల్లింగులతో సమానమైనా, ఏదో ఒక నిర్ధారితమైన సర్వదా ఒక్కటిగానే ఉంటున్నంతవరకూ, అదేమిటో ముందుగానే తెలిసినంతవరకూ, వారికి ఎటువంటి తేడా రాదు. ఏదైనా ఒక మారకపు విలువలో మార్పులు సంభవించినట్లయితే, లేదా విలువలు పెరుగుతూ, తరుగుతూ నిరంతరం మార్పులకు గురి అవుతూ వుంటే వర్తకుల మీద ప్రభావం పడుతుంది. అందువల్ల వర్తకులకు కావలసిందల్లా మారకపు విలువ ఖచ్చితంగా, స్థిరంగా ఉండటం. ఈ ఖచ్చితత్వాన్ని సాధించడానికే స్థిరీకరణ సమస్య ఉత్పన్నమవుతుంది. ప్రస్తుత పరిస్థితులలో మనం మన వర్తకులకు మారకపు విలువ ఖచ్చితత్వాన్ని హామీ ఇవ్వగలమా? ఈ ప్రశ్నకు సమాధానం చెప్పడానికి ముందు మనం, మారకపు విలువ వివరణకు కొనుగోలుశక్తి సమానతా ప్రాధాన్యమనే మౌలిక సూత్రాన్ని గుర్తుచేసుకొనవలసి ఉంటుంది. ఆ సూత్రం ప్రకారం పరిశీలించినట్లయితే, మారకాన్ని స్థిరపరచాలంటే సంబంధించిన రెండు కరెన్సీల కొనుగోలుశక్తిని నియంత్రించవలసి ఉంటుందనీ, వాటి కదలికలు లోతుగా పరిశీలించినా, దిశా విషయకంగా పరిశీలించినా ఒకేరకంగా ఉండేట్లు చూడవలసి ఉంటుందనీ స్పష్టమవుతుంది. మారకాన్ని స్థిరపరచాలంటే, నియంత్రించే సాధనమొకటి మన చేతుల్లో ఉండాలి. దాని ద్వారా రెండు కరెన్సీల కదలికా ఒకే దిశలో కొనసాగేట్లు నిర్ధారించగలగాలి. ఇంతవరకు సాధారణమైన ఒక ఉత్తమ సాధనం ఉండేది. అదే సాధారణమైన స్వర్ణ ప్రమాణం. ఈ ప్రమాణం ఈనాడు అమెరికాలో తప్ప మిగతా ప్రపంచమంతటా సర్వనాశనమైంది. ఫలితంగా స్వర్ణప్రమాణం ఆధారంగా

స్వయంచరితమైన మారకపు స్థిరత్వాన్ని సాధించడం ఈనాటి పరిస్థితులలో అసాధ్యం; ఒక అమెరికా విషయంలో మాత్రం అది సాధ్యమవుతుంది.

కాగితం పునాదిగా ఉన్నటువంటి దేశాల విషయంలో, రెండే రెండు షరతులపై మారకాన్ని స్థిరపరచడం సాధ్యమవుతుంది. (i) ఇతరదేశాల కరెన్సీలను మనం నియంత్రించజాలం కనుక, వారి కరెన్సీతోబాటు మనం మన కరెన్సీని పెంచడం లేదా తగ్గించడం ద్వారా సర్దుబాటు చేసుకుంటూ వుండి వారు తమ కరెన్సీల విలువను తగ్గించుకున్నప్పుడు మన దాని విలువను పెంచుకోవడానికి సిద్ధపడటం; (ii) మనం మన యావత్తు కరెన్సీని సర్దుబాటు చేసుకోకుండానే ఒక నిర్ణీత నిష్పత్తి ప్రకారం విదేశీ మారకాన్ని కొనుగోలు చేసుకోవడానికీ లేదా విక్రయించుకోవడానికీ సిద్ధపడటం. మారకాన్ని ఖచ్చితం చేసుకోవడానికి అనుసరణీయమైనటువంటి ఈ రెండు పథకాలు నష్టదాయకాలూ, కష్టదాయకాలూ కనుక ఈ రెండింటినీ నిరాకరించవలసిందే. అంతర్జాతీయ పరపతిని పెంచడంలోనైతే నేమి, పెట్టుబడి ఒక చోటి నుంచి మరొక చోటికి ఎక్కడైతే అత్యంత అవశ్యకమో అక్కడికి తరలిపోవడానికైతే నేమి, మరేదీ దోహదం చేయనంతగా మారకపు స్థిరీకరణ దోహదం చేయగలదనడం యదార్థం. యుద్ధానికి పూర్వపు వ్యవస్థ యొక్క అత్యంత కీలకమైన ఆధారం ఒకటి తద్వారా పునస్థాపితమౌతుంది. అస్థిరతా భావం అంతరించిపోతుంది. జారిపోయినవిగా భావించి వదిలేసిన మార్కెట్లను మళ్ళీ వ్యవస్థీకరించవచ్చు. ఫలితంగా వాణిజ్య పారిశ్రామిక రంగాలకు ప్రోత్సాహం లభించగలదు. అయితే దీనివల్ల సాధించే ప్రయోజనాలు, దీన్ని సాధించడానికి చెయ్యవలసి ఉన్న వ్యయంతో పోల్చినప్పుడు నగణ్యమే ననడంలో ఎలాంటి సందేహమూ లేదు. మన అంతర్జాతీయ లావాదేవీలు, దేశంలోని అంతర్గత లావాదేవీలతో పోల్చుకున్నప్పుడు అతి స్వల్పం. నిరంతరం ధరలస్థాయిని మారుస్తూ, విదేశీ సమాన ప్రాతిపదికను సాధించడానికి, ఆంతరంగిక లావాదేవీలను అస్తవ్యస్తం చెయ్యడం అత్యంత స్వల్పప్రయోజన సాధనకు అత్యధిక మూల్యాన్ని చెల్లించడమే అవుతుంది. స్థిరమైన మారకం ప్రయోజనకరమైనదే అయినప్పటికీ, అది లేనంత మాత్రాన ఆంతర్జాతీయ వర్తకానికి అవరోధం ఏమాత్రం ఏర్పడబోదన్న వాస్తవాన్ని మన వాణిజ్యవేత్తలు గుర్తించవలసి ఉంటుంది. నిరంతరం మారుతున్న మారకపు విలువ ఉన్నకాలంలో కూడా మన వర్తకులు విదేశీ వాణిజ్యాన్ని విజయవంతంగా నిర్వహించినట్లు, మన చరిత్ర నిండా బోలెడన్ని ఆధారాలున్నాయి. వారు సాధించిన విజయాలను వారి సంతానం మాత్రం ఎందుకు సాధించజాలదు? యూరోపియన్ దేశాల ప్రభుత్వాలు దివాళాకోరు పరిస్థితిలో ఉండకపోయి ఉన్నట్లయితే, ఇలా చేయడం వల్ల నిలదొక్కుకోవడం సాధ్యపడకపోయినట్లయితే, మన కరెన్సీని నిర్వహించుకోవడం సర్దుబాటు చేసుకోవడంగా పరిణమించినప్పటికీ మన ధరలస్థాయిని మార్చుకోవాలని సిఫార్సు చేయడం ఉచితంగానే ఉండేది. కాని ఇప్పటికప్పుడు, వారి ధరల స్థాయికి సానుభూతిగా మన ధరలస్థాయిని మార్చుకోవడానికి మనం అంగీకరించడమంటే,

మన సంక్షేమాన్ని, దివాళాతీసిన ప్రభుత్వాలను ఆదుకోవడానికీ, నిరాధారులైన ఆ ప్రభుత్వాల మంత్రులను ఆదుకోవడానికి త్యాగం చేయడం అవుతుంది. శాస్త్రం అంగీకరించిన పునాదులపై నిర్వహించబడే కరెన్సీ నిస్సందేహంగా ఉత్తమ ఫలితాలనిస్తుంది. వర్తకపు అవసరాలకూ ఆవశ్యకతలకూ అనుకూలంగా నిర్వహించబడే కరెన్సీలతో సంబంధాలను కుదుర్చుకోవడం కొంతవరకు సహించవచ్చు. కాని, ఏదో తన బ్రతుకు తాను బ్రతకడానికి కరెన్సీ మోద ఆధారపడి వెళ్ళమారుస్తున్న వ్యవస్థతో చేతులు కలపడానికి పూనుకున్నట్లయితే, మన కరెన్సీ నిర్వహణ అసహ్యంగా రూపొందుతుంది.

□□

# 5

# భారత కరెన్సీకి సంబంధించిన ప్రస్తుత సమస్య*

## 2 షిల్లింగులు ఒకవైపు; మరోవైపు ఒక షిల్లింగు 4 పెన్నీల నిష్పత్తి

మొదటి ప్రశ్న గురించి ఈ మాత్రం చాలు. ఈ వివాదం నుంచి ఉత్పన్నమైన మరోప్రశ్నను, మన కరెన్సీని ఏ రేటుపైన స్థిరపరచాలన్న ప్రశ్నను పరిశీలిద్దాం. కొనుగోలుశక్తి భూమికలో దీన్ని వివరించినట్లయితే, ఈ ప్రశ్నను సంక్షిప్తంగా ఇలా వివరించవచ్చు. ప్రస్తుతం ఉన్న ధరలస్థాయి తగ్గే విధంగా మనం కృషిచేయవలసి ఉంటుందా? అంటే రూపాయి కనుగోలుశక్తిని పెంచి తద్వారా దాని మారకపు విలువను పెంచడమా? ద్రవ్యం యొక్క విలువలో సంభవించే మార్పులు, అన్ని లావాదేవీలనూ, అన్ని వర్గాల వారిని సమానంగా ప్రభావితం చేసేట్లయితే, దాని పరిణామాలు ఎలా ఉన్నా ఏమీ కాదు. అందువల్ల ఇటువంటి ప్రశ్నలను రూపొందించుకొని పరిశీలించవలసిన అవసరం పెద్దగా ఉండదు. అయితే ద్రవ్యపు విలువ మారినప్పుడు అన్ని అవసరాల నిమిత్తమూ సమానంగా అది మారదని, తద్వారా ఒక వ్యక్తి ఆదాయ వ్యయాలు సమానంగా ప్రభావితం కాబోవని మనకందరికీ తెలుసు. అందువల్ల మన ధరల స్థాయి విషయంలో మనం ఏ దిశలో పయనించాలో నిర్ణయించుకొనే ముందు మన సమాజంలోని విభిన్న వర్గాలపై దాని ప్రభావం, వారి సంక్షేమం పట్ల దాని వ్యవహారం న్యాయంగానూ సముచితంగా ఉండగలదో లేదో నిర్ణయించుకోవాలి.

మన సమాజపు ప్రస్తుత వ్యవస్థ ననుసరించి, పెట్టుబడి పెట్టే వర్గాలు, వర్తక వర్గాలు, ఆదాయం పొందే వర్గాలు అని సమాజాన్ని మూడు వర్గాలుగా విభజించవచ్చు. ఈ మూడు వర్గాల ప్రయోజనాల మధ్య విభిన్నతలు ఉండి తీరుతాయి. మొత్తం ఆర్థిక కార్యకలాపాలకు వర్తక వర్గం కేంద్రబిందువు. ఈ వర్గం పెట్టుబడి వర్గం నుంచి డబ్బును అరువు తీసుకుంటుంది. ఆదాయం పొందే వర్గాలకు ఉపాధి కల్పిస్తుంది. డబ్బుకు సంబంధించినవి అనేక కంట్రాక్టులు, ఒప్పందాలూ ఉంటాయి. వాటి ప్రకారం అత్యధికంగా డబ్బు చెల్లింపులు జరపవలసి ఉంటుంది. ఈ రకమైన ఒప్పందాలు కుదిరిన తర్వాత డబ్బు విలువ యే విధంగా మార్పు చెందినప్పటికీ ఈ ఒప్పందాలు వృధా అయిపోతాయనే విషయం తెలిసిందే. డబ్బు విలువ తగ్గిపోయినట్లయితే, అంటే ధరలు పెరిగినట్లయితే పెట్టుబడి పెట్టిన వర్గాలూ, ఆదాయం పొందిన వర్గాలూ నష్టపోతాయి; వర్తక వర్గాలు

* 'ది సర్వెంట్ ఆఫ్ ఇండియా' 1926 ఏప్రిల్, 16

లాభపడతాయి. కుదిరిన ఒప్పందం మేరకు పెట్టుబడి పెట్టిన వర్గానికీ, ఆదాయాలు పొందే వర్గానికి వర్తకవర్గం వారు చెల్లింపులు చేస్తారనే మాట నిజమే. కాని, ధరలు పెరిగినందువల్ల వర్తక వర్గం, తాను అమ్మే వస్తువుకు ధరలు స్థిరంగా ఉండినట్లయితే పొంది ఉండే సొమ్ము కన్నా ఎక్కువ సొమ్ము సంపాదిస్తుంది. అతడు చెల్లించవలసిన వర్గాలకు చెల్లింపులను అంటే మొత్తంలో చెల్లించడం అటుంచి, విలువ తగ్గిన ద్రవ్యమొత్తాన్ని చెల్లిస్తాడు. అదే విధంగా డబ్బు విలువ తగ్గిన ద్రవ్య మొత్తాన్ని చెల్లిస్తాడు. అదే విధంగా డబ్బు విలువ ఒకవేళ పెరిగినట్లయితే, అంటే ధరలు పడిపోయినట్లయితే, వర్తక వర్గాల ప్రయోజనం దెబ్బతింటుంది; పెట్టుబడి పెట్టే వర్గాలూ ఆదాయాలు పొందే వర్గాలూ ప్రయోజనం పొందుతాయి. ఇదివరకు వలెనే వర్తక వర్గాల వారు పెట్టుబడి పెట్టే వర్గం వారికీ, ఆదాయాలు పొందేవర్గం వారికీ, అంతకు ముందు కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం చెల్లించవలసినంత డబ్బునూ చెల్లించే మాట నిజమే. అయితే ధరలు పడిపోయినందువల్ల డబ్బు విలువ పెరిగినా, వర్తక వర్గంవారు తాము విక్రయించే వస్తువుకు గాను పొందే మొత్తం, దానివిలువ అలాగే కొనసాగి ఉండినట్లయితే పొంది వుండగల మొత్తం కన్నా తక్కువ పొందుతాడు. అతడు చెల్లింపులు చేయవలసి ఉన్నటువంటి ఇతర రెండు వర్గాల వారి వర్తక వర్గంవారు అదే మొత్తాన్నే అయినా, విలువ పెరిగిన మొత్తాన్ని చెల్లించవలసి వస్తుంది.

మనం ఒకవేళ రెండు షిల్లింగుల నిష్పత్తి దిశగా క్రిందికి జరిగినట్లయితే, అంటే ధరల తగ్గించుకున్నట్లయితే మనం పెట్టుబడి పెట్టే వర్గాల వారికీ, ఆదాయాలు పొందే వర్గాలవారికీ మేలు చెయ్యబోతున్నామన్నమాట సుస్పష్టం. అందుకు భిన్నంగా మనం ఒక షిల్లింగు 4 పెన్నీల నిష్పత్తి దిశగా పైకి వెళ్ళేట్లయితే, సమాజంలోని వర్తక వర్గాలకు మేలు చేసినట్లవుతుంది. ఈ విషయంలో మనం సరైన, న్యాయమైన నిర్ణయానికి రావాలంటే, ప్రభుత్వంతో సహా, వర్తక వర్గాలవారు, పెట్టుబడి పెట్టే వర్గాలతోనూ, ఆదాయాలు పొందే వర్గాలతోనూ కుదుర్చుకున్న ఒప్పందాలలో ఇప్పటికీ అమలులో ఉన్నటువంటివి ఎన్నో, అవి కుదుర్చుకున్న కాలాన్ని బట్టి వర్గీకరిస్తూ విపులమైన అంచనాకు రావలసి ఉంటుంది. ఏ సమయంలో అమలులో ఉండిన ఒప్పందాలను పరిశీలించినా గత వంద సంవత్సరాలుగా చూసినట్లయితే, అంతకు ముందటి తరుగు లేదా మెరుగు సంవత్సరాల అనంతరం కుదుర్చుకున్నటువంటివేనని తేలుతుంది. వాటిల్లోని ప్రతి ఒక్కదానికీ న్యాయం చేకూర్చాలంటే, అది కుదుర్చుకున్న కాలంలో డబ్బు కుండినట్టి, విలువను బట్టి, విభిన్నమైన ప్రమాణాలను నెలకొల్పుకొనవలసి ఉంటుంది. అయితే వేర్వేరు ఒప్పందాలకు వేర్వేరు ప్రమాణాలను నిర్ణయించడం, భౌతికంగా అసంభవం. ప్రస్తుతం అమలులో ఉన్నటువంటి, ఒప్పందాలన్నీ 1914లో కుదుర్చుకున్నవైనట్లయితే, సాధారణ ధరలస్థాయి, యుద్ధానికి పూర్వం ఉన్నంత స్థాయిలోనే ఉండే విధంగా మన కరెన్సీ ప్రాతిపదికను యుద్ధానికి పూర్వపు సమాన ప్రాతిపదికకు తెచ్చుకోవడానికి అవసరమైన మార్పులు చేసుకోవడం ఆదర్శవంతమైన

న్యాయనిర్ణయం అవుతుంది. అందుకు భిన్నంగా ప్రస్తుతం అమలులో ఉన్నటువంటి ఒప్పందాలన్నీ, 1924 నాటి స్థాయినే కొనసాగించడం న్యాయం. అయితే ఈ రెండు అగ్రభాగాలకు మధ్యేమార్గాన్ని కనుక్కోవడం నిస్సందేహంగా ఉత్తమమైన పద్ధతి. ఈ కాలంలో మన రూపాయికి ఉండినటువంటి మారకపు విలువ, ఒక షిల్లింగు, 3 7/8 పెన్నీలూ, ఒక షిల్లింగూ 6 పెన్నీలుగా రెండు అగ్రభాగాలందు ఉండేది. ఒకప్పుడు మన రూపాయి విలువ మూడు షిల్లింగుల దాకా వెళ్ళిన సంగతి సర్వులకూ తెలిసిందే. మనం చట్టం ప్రకారం రూపాయి విలువను రెండు షిల్లింగుల బంగారంగా నిర్ణయించాం. మనం వాటినన్నింటినీ పట్టించుకోకూడదని నా స్వంత అభిప్రాయం. భారతీయ కరెన్సీని గురించి పరిశోధనలు జరుపడానికి గాను అప్పుడప్పుడూ నియమించిన అనేక కమిటీల నివేదికలను పరిశీలించినట్లయితే, ఏ కమిటీ సిఫారసుల ననుసరించి ఈ చట్టాన్ని రూపొందించారో, ఆ బాబింగ్ టన్ స్మిత్ కమిటీ అంతటి దుర్భార్గమైన కమిటీ మరొకటి లేదని నిస్సందేహంగా చెప్పవచ్చు. ఆ కమిటీ వారు ఎంత తెలివి లేనివారంటే, దేన్ని గురించి పరిశోధించడానికైతే ఆ కమిటీని నియమించారో ఆ సమస్యను వారు అర్థమే చేసుకోలేదు. ఫలితంగా వారిచ్చిన నివేదిక తప్పుల తడకగా తయారైంది. రూపాయి విలువను రెండు షిల్లింగుల బంగారంతో సమానమైనదిగా పరిగణించాలని వారు సిఫారసు చేసినట్లు అందరికీ తెలిసిందే. అంటే దాని అర్థం రూపాయికి విలువ పెరిగినట్లు; అంటే ధరలు పడిపోయినట్లు. అయితే వాస్తవ పరిస్థితి ఎలా ఉండేది? ఈ దిగువ పట్టికను పరిశీలిస్తే మొత్తం కథ తెలిసిపోతుంది.

| తేది | భారతదేశంలో బంగారపు కడ్డీధర (బొంబాయిలో) 180 గ్రాముల తులానికి | భారతదేశంలో వెండి ధర (బొంబాయిలో) ప్రతి వందతులాలకు | భారతదేశంలో ధరల ఇండెక్సు నంబరు 1913 - 100 |
|---|---|---|---|
| | రు. అణాలు | రు. అణాలు | రు. అణాలు |
| 1914 | 24-10 | 65-11 | --- |
| 1915 | 24-14 | 61-2 | 112 |
| 1916 | 27-2 | 78-10 | 125 |
| 1917 | 27-11 | 94-10 | 142 |
| 1918 (జూలై) | 34-0 | 117-2 | 178 |
| 1918 (ఆగస్టు) | 30-0 | --- | --- |
| 1918 (సెప్టెంబరు) | 32-4 | --- | --- |
| 1919 (మార్చి) | 32-3 | 113-0 | 260 |

పై పట్టికను పరిశీలించినట్లయితే విలువ పెంచుకోవడానికి బదులు భారతీయ రూపాయి విలువ తగ్గిపోయిందని తెలుస్తుంది. వెండి ధరలు ఊహించిన దానికన్నా, నిస్సందేహంగా అత్యధికంగా పెరిగాయి కనుక, రూపాయి విలువ కూడా బాగా పెరిగిందని

కమిటీ వారు భావించారు. నిజానికి ఈ వాస్తవమే రూపాయి విలువ బాగా తగ్గిపోయిందనడానికి రుజువుగా వారు భావించి ఉండవలసింది. ఒక వెండి విషయంలోనే కాక, సాధారణ వస్తు సామగ్రి విషయంలో కూడా ధరలు పెరిగాయి; రూపాయి విలువ తగ్గింది. 1913 కన్నా. 1920లో అంటే మొత్తం వెండి కొనుగోలు చెయ్యడానికి ఎక్కువ సంఖ్యలో రూపాయిలు అవసరమైనాయంటేనే, రూపాయి విలువ తగ్గిపోయిందని అర్థం. కరెన్సీగా, విలువను కొలిచే సాధనంగా రూపాయికీ, వెండి ముక్కగా రూపాయికీ మధ్య తేడాను కమిటీవారు గుర్తించలేకపోయారు. రూపాయికి, విలువను కొలిచే సాధనంగా రెండు షిల్లింగుల బంగారపు మారకపు విలువ ఏనాడూ సిద్ధించలేదు. అందువల్ల మనం మన ప్రస్తుత సమస్య పరిష్కారం ఆ పరిమితిని లెక్కలేనికి తీసుకొనకపోవడంలో సంపూర్ణంగా న్యాయోచితంగా వ్యవహరిస్తున్నామన్నమాట. రెండు షిల్లింగుల బంగారం నిష్పత్తిని సమర్థించేందుకు ఉపయోగపడే ఏకైక సమర్థన, చెల్లుబడి అయ్యేకారణంగా దాన్ని భావించినట్లయితే ఈ ప్రకారంగా ఉంటుంది. ఒక షిల్లింగు 4 పెన్నీల నిష్పత్తిని ఆకాంక్షించేవారిలో కొందరు, అలా చేసినందువల్ల యుద్ధానికి పూర్వం ఉండినటువంటి సమానప్రాతిపదికకు తిరిగి వెళ్లడం కాగలదని వారు భావిస్తున్నారు. అందువల్ల యుద్ధానికి పూర్వం ఉన్నటువంటి 'పరిస్థితులను తిరిగి నెలకొల్పుకోవాలంటే ప్రభుత్వంవారు ఇలా వాదించవచ్చు.' 1924లో ఒక షిల్లింగు 4 పెన్నీల నిష్పత్తి ప్రకారం కొలత వేసినప్పుడు 1914లో ఉన్న ధరలూ - 1924లో ఉన్న ధరలూ ఒక్కటిగా లేవు. చాలామంది ఈ వాస్తవాన్ని గమనించినట్లు లేదు. కాని అదిమాత్రం నిస్సందేహమైన వాస్తవం. 1914లోనూ, 1924లోనూ మారకపు విలువ మాత్రం 1 షిల్లింగు 4 పెన్నీలుగానే కొనసాగింది. అయితే అమ్మకపు ధరల ఇండెక్సు సంఖ్య 1924 డిసెంబరులో 176గా ఉంటే, 1914లో 100గానే ఉండేది. అందువల్ల ఇప్పుడు మనం యుద్ధానికి పూర్వపు సమాన ప్రాతిపదికకు తిరిగి వెళ్లడమంటే నిష్పత్తిని ఒక షిల్లింగు 4 పెన్నీలుగా నిర్ణయిస్తే సరిపోదు. యుద్ధానికి పూర్వపు పరిస్థితులకు తిరిగి వెళ్లడం అంటే, యుద్ధానికి పూర్వపు ధరలను పునఃస్థాపించుకోవడం అంటే ఈనాటి మన ధరలస్థాయిని 76% వరకు తగ్గించుకొనవలసి వస్తుంది. అంటే రూపాయి విలువను 76% పెంచుకోవడం. చివరికిది 2 షిల్లింగుల నిష్పత్తిగా స్థిరపడుతుంది. అయితే మనం యుద్ధానికి పూర్వపు పరిస్థితులకు తిరిగి వెళ్ళవలసిన అవసరమేమిటని ఎవరైనా ప్రశ్నించవచ్చు. అలా చేయవలసిన అవసరం ఏమాత్రమూ లేదు. పాత ఒప్పందాలు ఇప్పుడు అమలులో లేవన్న వాస్తవాన్ని గుర్తించాలి. చాలావరకు వాటిని నిర్వహించడం జరిగిపోయింది. నిర్వహణలో సంభవించిన నష్టాలను ఇప్పుడు మనం పూరించలేము. ఏ సమయంలో నైనా, పూరించకుండా ఉండినటువంటి, ద్రవ్యసంబంధమైన ఒప్పందాలు, వివిధ కాలాలకు చెందినటువంటివని, కొన్ని ఒక రోజు పాతవైతే, మరికొన్ని ఒక నెల పాతవి, మరికొన్ని ఒక సంవత్సరం పాతవి, ఇంకా కొన్ని ఒక దశాబ్దకాలం పాతవి, మరికొన్ని బహుశా ఒక శతాబ్దకాలం పాతవై ఉండినా ఉండవచ్చు. అయితే చాలావరకు ఇటీవలి కాలానికి చెందినటువంటివే. నూతన

ప్రమాణాన్ని నెలకొల్పడానికి మన కృషిని, ప్రస్తుత వర్తకపు స్థాయిని బట్టి ప్రారంభపు దశగా పరిగణించి ముందుకు కొనసాగించవలసిందే కాని, ఎప్పుడో యుద్ధానికి ముందుండిన స్థాయిని గురించి ఆలోచించవలసిన అవసరం లేదు. కేవలం మన ధరలస్థాయిని తగ్గించుకోవచ్చునన్న మోజుతో, మరో విధంగా చేసినట్లయితే, మన వాణిజ్య - పారిశ్రామిక రంగాన్ని అస్తవ్యస్తం చెయ్యడం, తద్వారా మన సంక్షేమాన్ని దెబ్బతీసుకోవడం అవుతుంది. ప్రస్తుతం ఉన్నటువంటి విలువకన్నా మన డబ్బు విలువను 76 శాతం అధికంగా పెంచుకోవడం అంటే, ప్రతి వర్తకుడూ, ప్రతి ఉత్పత్తిదారూ తన వస్తువుకు 76 శాతం తక్కువ విలువను పొందడమే కాక, తాను అప్పు తెచ్చుకున్న పెట్టుబడిదారుకూ, తాను పనికి పెట్టుకొన్న సంపాదనాపరులకూ ఇప్పటికన్నా 76 శాతం అధికంగా చెల్లించాలనడమన్నమాట. సమాజంలో సచేతనులై సంపదను ఉత్పత్తి చేస్తున్న వర్గాల వారిపైన, ఈ ప్రకారంగా మోసే భారం భరించరానిదిగా తయారవుతుంది. అయితే ఇక్కడ, అపార్థం చేసుకోవడానికి అవకాశం ఉన్నటువంటి ఒక అంశాన్ని గురించి నేను స్పష్టం చెయ్యకతప్పదు. నేను ధరల తగ్గుదలకు వ్యతిరేకినని, అధిక ధరలను సమర్థిస్తున్నాననీ ఎవరూ భావించరాదు. నేను చెప్పదలచుకున్నదల్లా, ఒక్కసారి, ఒక ధరలస్థాయి స్థిరపడిపోయిన తర్వాత, అధిక ధరలను గురించి మనం అభ్యంతరాలు చెప్పడం సరికాదనే. వ్యవహారాలన్నీ ఇప్పుడు సర్దుకున్నాయి; మన జీవితంలో అవన్నీ సర్వసాధారణమై పోయినాయి. యుద్ధానికి పూర్వపు పరిస్థితులు ఇప్పుడు అసాధారణంగా ఉంటాయి. కనుక వాటిని నిరాకరించాలి.

అందువల్ల మనం ఎంచుకోవలసింది 1 షిల్లింగు 3 7/8 పెన్నీలూ - ఒక షిల్లింగు 6 పెన్నీల మధ్యనే. ఈ రెండింటిలో దేన్నో ఒక దాన్ని ఎంచుకునేప్పుడు న్యాయంగా ఏది ఉంటుందో గమనించి నిర్ణయానికి రావాలి. వర్తక నిపుణులను, సంపద కేంద్రీకరణకు వ్యతిరేకంగా కాపాడటం, బహుశా మన సంపన్నులను మరింత సంపన్నులుగా ఎదగడానికి అవకాశాలు కలుగజేయడం మన ఆకాంక్ష. అయితే పెట్టుబడికి పునాది అయినటువంటి, 'కలిగి ఉండాల'న్న స్పృహను పూర్తిగా నిరాకరించాలనీ, పేదవారిని మరింత పేదవారుగా మార్చాలని మాత్రం మనలో ఎవరూకోరడం లేదని నేననుకుంటున్నాను. అయితే ఒక షిల్లింగు 6 పెన్నీల నిష్పత్తి వైపు మొగ్గు చూపించడం యొక్క పరిణామం ఇది. అలా కాకుండా ఒకవేళ మనం, పెట్టుబడి పెరుగుతూ ఉండాలని, పేదలకు న్యాయం జరగాలనీ మనం కోరుకునేట్లయితే పారిశ్రామిక ప్రక్రియ, ఎక్కడికక్కడ స్తంభించిపోవాలని ఎవరూ కాంక్షించరని భావిస్తున్నాను. ఒక షిల్లింగు 6 పెన్నీల నిష్పత్తిని కొనసాగించడం ద్వారానే ఈ కోర్కెను కూడా మనం సాధించుకోవచ్చు.

ఈ దిగువ వివరించిన కారణాల వల్ల మనం ఒక షిల్లింగు 6 పెన్నీల నిష్పత్తినే ఖాయం చేసుకొని స్థిరపరచుకోవాలని నా అభిప్రాయం: (1) పెట్టుబడి పెట్టే వర్గాల, ఆదాయాలు పొందే వర్గాల ప్రయోజనాలను ఇది పరిరక్షించగలదు; (2) వర్తక వర్గాల

మీద అదనపు భారం వేసి, మన వర్తక వర్గాలను అతలాకుతలం చెయ్యబోదు సరిగదా, వారి సుఖ సంపదలకు కూడా ఎలాంటి ప్రమాదమూ ఉండదు. (3) చాలావరకు ఈ నిష్పత్తి ఇటీవలి కాలానికి చెందినదే కనుక ద్రవ్యసంబంధమైన అనేక ఒప్పందాలకు - వాటిల్లో అనేకం ఇటీవలి కాలానికి సంబంధించినవే అయినందున న్యాయం చేకూరగలదు.

అదృష్టవశాత్తు మనం, మన ధరల స్థాయిని స్థిరపరచడానికి ఇతరదేశాలమీద ఆధారపడవలసిన అవసరం లేదు. మారకపు నిష్పత్తిని కూడా స్థిరపరచాలన్నది మన నిశ్చితమైన సంకల్పం. మారకపు నిష్పత్తిని స్థిరపరచే విషయంలో మనకు సంకల్పం ఉన్నప్పటికీ మన చేతుల్లో ఏమీ ఉండదు; ధరలను స్థిరపరచే విషయంలో మాత్రం మనం తలచుకున్నట్లయితే చేసుకోగలం. మనం మన ధరల స్థాయితో బాటు మారకపు నిష్పత్తిని కూడా స్థిరపరచుకోగలిగి నట్లయితే చాలా ఉత్తమమైనదే ననడంలో ఎలాంటి సందేహమూ లేదు. మిగతా దేశాలు తమ తమ దేశాల్లో ధరల స్థాయిలను స్థిరపరచుకోజాలవు కనుక మన దేశంలో అంతర్గత ధరలస్థాయిని మనం స్థిరపరచుకోవడానికి ఎందుకు వెనుకా ముందాడాలో తెలియదు. కరెన్సీ మాధ్యమం ద్వారా సాధించగలిగిన కనీసమైన ప్రయోజనం ఇదొక్కటే గద! నా అభిప్రాయం ప్రకారం మనం మన ధరలస్థాయిని స్థిరీకరించుకోవడానికి, మన రూపాయి విలువను ఒక షిల్లింగు 6 పెన్నీల స్టెర్లింగు నిష్పత్తితో స్థిరపరచుకోవడానికి వెంటనే ఉపక్రమించాలి. యుద్ధానికి పూర్వ ఉండినటువంటి, బంగారంతో సమాన ప్రాతిపదికను తిరిగి పొందడానికి చేసే ప్రయత్నాలు బుద్ధిలేని ప్రయత్నాలని ఐరోపా దేశాల అతి త్వరలో గుర్తిస్తాయి. కరెన్సీ వ్యవహారాలలో, ఏ కాలంలో అయినాసరే, వాస్తవం ఏమిటో అదే సహజమైనదీ, సర్వసాధారణమైనదన్న సూత్రాన్ని అర్థం చేసుకోగలరు. వారు దీన్ని ఎంత త్వరగా గ్రహిస్తే, వారు కూడా ఇప్పుడున్న స్థాయిల్లోనే, బంగారపు విలువతో పోల్చుకుని తమ కరెన్సీలను స్థిరపరచుకునేందుకు పూనుకోవడాన్నిమనం గమనిస్తాం. ఆ పరిస్థితులలో మరొకసారి బంగారం, అంతర్జాతీయ ప్రమాణ విలువగా పనిచేయడం ప్రారంభిస్తుంది; అప్పటికి మనకు స్థిరమైన మారక విలువ రూపొందుతుంది.

ఈ వివాదం కొనసాగుతున్నప్పుడు ఒక క్రొత్త దృక్పథం ముందుకు వచ్చింది. ప్రస్తుతం అమలులో వున్నటువంటి నిర్వాహకుల అదుపులో ఉండే కరెన్సీ విధానం స్థానంలో, స్వయం చలిత కరెన్సీ విధానాన్ని ప్రవేశపెట్టడానికి చర్యలు తీసుకొనకుండా, ఇప్పుడున్న కరెన్సీ విధానాన్ని ఆదుకొని దానికి పునరావాసం కల్పించే ఎటువంటి చర్యలకూ మనం పూనుకోరాదని ఈ దృక్పథం లక్ష్యం. ఈ దృక్పథం పట్ల నాకు సంపూర్ణమైన సానుభూతి ఉన్నది. స్వయంచలిత కరెన్సీ విధానం సర్వదా అత్యధికమైన స్థిరత్వ లక్షణాలు కలిగి ఉంటుందన్న కారణం వల్ల కాదు నా సానుభూతి. స్థిరత్వాన్ని మనం సాధించుకున్న తర్వాత, దాన్ని, దగ్గర దగ్గరగా కొనసాగించుకోవడం ఎలాగన్నది అత్యంత ప్రధానమైనది. స్థిరత్వాన్ని సాధించే సమస్యకన్నా దాన్ని కాపాడుకునే సమస్య ప్రధానమైనది. అయితే,

నిర్వాహకుల అదుపులో ఉండే కరెన్సీ విధానం - స్వయం చలిత కరెన్సీ విధానాల మధ్య. మనం మన ధరల స్థాయిని స్థిరపరచుకోవడానికి ఎలాంటి చర్యలూ తీసుకొనరాదని వాదించడం అంటే, ఈ భూమండలాన్ని స్వర్గంగా మార్చడానికి పూనుకున్నవాడు, దేవతలు దానికి ఒప్పుకోరు కనుక విరమించుకుంటామన్నట్లు ఉంటుంది. అందుకే ఆ వ్యవహారం పూర్తిగా భిన్నమైన వ్యవహారమని నేను భావించాను. ఆ దృక్పథం గురించి మరెప్పుడైనా కొన్ని వ్యాఖ్యలు చెయ్యవచ్చు. ఇప్పుడు మాత్రం కాదు.

□□

# 6

# సమీక్ష

## కరెన్సీ - మారకం *

"భారత కరెన్సీ మరియు మారకం" రచన: హెచ్.ఎల్. చాబ్లానీ, ఎం.ఏ.
(ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ ప్రెస్, బొంబాయి) 1925

8 y 2 x 5 y 2. పుటలు 184. ధర 4-8-0.

ఈ కరపత్రం అత్యంత అసమర్థవంతమైన ప్రచురణ. కొంత వరకు సంక్లిష్టమైన విషయాన్ని రచయిత, త్వరత్వరగా వివరించడానికి ప్రయత్నించినందువల్లనో ఏమో గాని తగినంత సమాచారమూ లేదు; అవసరమైన దిశానిర్దేశం అంతకన్నా లేదు. రచనా పద్ధతి అంటూ ఏమీ లేదన్న సంగతి స్పష్టమవుతూనే ఉంటుంది. పుస్తకంలో వ్యక్తం చేసిన అనేకమైన విరుద్ధ భావనలనూ, అడుగడుగునా కనబరచిన సర్దుబాటు వైఖరులను పరిశీలిస్తే రచయిత వైఖరి ఏమిటో అసలు స్పష్టం కాదు. భారతదేశం నిరుపేద దేశం కనుక, ఈ దేశంలో బంగారాన్ని చెలామణి చేయడం సాధ్యం కాదని ఒక చోట అంటారు. మరొక చోట రూపాయలు చెలామణిలో ఉన్నాయి కనుక, బంగారం చెలామణి అసంభవమని అంటారు. ద్రవ్యపురాశి సిద్ధాంతాన్ని చర్చించడానికి మొత్తం ఒక అధ్యాయాన్ని వినియోగించిన తర్వాత - రాజకీయార్థశాస్త్రంలో అతి సరళమైన, అత్యంత స్పష్టమైన ప్రతిపాదనే అయినప్పటికీ - 1873 తర్వాత రూపాయలు బాగా పెరగడానికి కారణం, జారీ మీద పరిమితి ఒక్కటే కాదని తీర్మానిస్తాడు.! విదేశీ మారకానికి సంబంధించి ఆయన రచించిన అధ్యాయంలో కూడా ఇటువంటి వైరుధ్యాలు అనేకం కనిపిస్తాయి. అందులో ఆయన రెండు సూత్రాల మధ్య వైరుధ్యాన్ని వివరించడానికి ప్రయత్నించారు. ఈ రెండు సూత్రాలు ఒకటి కొనుగోలు శక్తికి సంబంధించినది మరొకటి వర్తకపు బకాయిలకు సంబంధించినది. వీటిల్లో మొదటి సూత్రం (అంటే కొనుగోలు శక్తి సూత్రం) సరైనది, వాస్తవికమైనదని తన తీర్పును ప్రకటిస్తారు. అయినప్పటికీ పుస్తకమంతా, తాను తప్పుడు సూత్రంగా ప్రకటించిన, అంటే వర్తకపు బకాయిల సూత్రం ఆధారంగా తన వాదనలన్నింటినీ కొనసాగిస్తారు. తన ప్రారంభపు అధ్యాయంలోనే, వెండి ప్రమాణానికి తిరిగి వెళ్ళడం అంత బుద్ధిహీనత మరొకటి లేదని ప్రారంభిస్తారు.

రచయిత దృష్టిలో, మనదేశంలో కరెన్సీ నిర్వహణ పద్ధతి అత్యంత లోపభూయిష్టమైనదని.

---

* ది సర్వెంట్ ఆఫ్ ఇండియా; 1925, జూన్. 25.

అయితే ఈ లోపాన్ని నివారించడానికి రూపాయిని, మార్చుకోవడానికి అనువుగా తీర్చిదిద్దాలని సూచిస్తారు.

రచయిత రాజీవ్‌ఖరి - భారతీయ కరెన్సీ పునర్నిర్మాణానికి వచ్చిన సూచనలన్నింటినీ ఆమోదించడంలోనే స్పష్టమవుతున్నది. వెండి ప్రమాణానికి తిరిగి వెళ్లడంలో డాక్టర్ ఫిషర్ పథకం ఆయనకు ఉత్తమంగానే కనపడింది. అలాగే విశ్వవ్యాప్తమైన - స్వర్ణ మారకపు ప్రమాణం కూడా ఆయనకు ఉత్తమంగానే కనిపించింది. అయితే రచయితకు నచ్చిన ఒక పథకం లేకపోలేదు; అది మారకపు సామర్థ్యం ఉన్నటువంటి రూపాయి ప్రమాణ పథకం. మార్చుకోవడం బంగారు నాణేలకు కాదట; బంగారంగా మార్చుకోవడానికి వీలుండాలట. రచయిత దీన్ని స్పష్టంగా ప్రకటించకపోయినప్పటికీ, "పొదుపైన సురక్షితమైన కరెన్సీ గురించిన ప్రతిపాదనల"లో రికార్డో సూచించిన పథకాన్ని రచయిత ఆమోదిస్తున్నారు. అదృష్టవశాత్తు ఇంగ్లాండులో ఈ పథకాన్ని అంగీకరించలేదు. అందుకు కారణాలున్నాయి. బంగారు కడ్డీలుగా నోట్లను మార్చుకోవచ్చునని శాసనం చేసినట్లయితే, బంగారు కడ్డీల విలువకు సరితూగే నోట్లు కలిగి ఉన్నటువంటి వారు మాత్రమే మార్చుకోవడానికి అవకాశం ఉంటుంది. మిగతావారికి వీలుపడదు. అటువంటి పద్ధతి వల్ల, మారకపు సామర్థ్యపు సూత్రం బలహీనపడిపోయి, ద్రవ్యోల్బణం పెరగడానికి అవకాశం ఉంటుందని అభిప్రాయపడ్డారు. అందువల్ల ఈ ప్రతిపాదన తగినంత సురక్షితమైన ప్రతిపాదన కాదని తేలింది. ప్రతిపాదన పొదుపైనదా కాదా అనే విషయాన్ని అప్పట్లో చర్చించలేదు. ఇక్కడ దాన్ని గురించి చర్చించడం సౌకర్యవంతంగానే ఉంటుంది. బంగారాన్ని కరెన్సీగా ఉపయోగించడం అనేది అనాగరకమైన పద్ధతి అంటూ, దాన్ని విమర్శిస్తూ దానికి వ్యతిరేకంగా విషం కక్కడానికి పూనుకుంటున్న రచయితలు - ప్రస్తుత రచయితతో సహా, అనేకమంది రచయితలు భారతదేశంలో ఉన్నారు కనుక, ఈ విషయాన్ని ఇక్కడ వివరించడం అవసరం. ఈ రచయితలందరూ తమను తాము అత్యంత నాగరికులుగా భావించుకుంటారు. ఈ నాగరిక రచయితలందరూ, బంగారాన్ని కరెన్సీగా వాడటం కన్నా, కాగితాన్ని కరెన్సీగా వాడటం అత్యంత పొదుపైన పద్ధతి అని అందరూ ఆమోదించిన వాస్తవాన్ని పదే పదే ప్రస్తావిస్తూంటారు. ఇందుకోసం తమ శక్తి సామర్థ్యాలన్నింటినీ ఉపయోగిస్తారు. అయితే తాము సూచించే ఆ పథకం పొదుపైనదే కాక, ధరల స్థిరీకరణను సాధించడంలో సురక్షితమైనదో కాదో వివరించడానికి లేశమాత్రమైన ప్రయత్నం కూడా చెయ్యరు. సురక్షితత్వాన్ని హామీ ఇవ్వనటువంటి ఏ పథకమైనా, అది ఎంతటి పొదుపైన దైనప్పటికీ నిరర్థకం. పొదుపైనది కాకపోయినా నడుస్తుంది కాని, సురక్షితమైనది కాకపోతే మాత్రం సాగదు. కరెన్సీగా వాడుకునే విషయంలో బంగారాన్ని పొదుపు చేయడం, విలువ ప్రమాణం బంగారం ఉపయోగాన్ని నిరాకరించడమే అవుతుందనేది, బంగారాన్ని మాధ్యమంగా ఉపయోగించడం కన్నా కాగితాన్ని ఉపయోగించడమే పొదుపుగా ఉండగలదని, రచయితలు చేసిన ప్రతిపాదన ఉన్నంత స్పష్టంగా రుజువవుతున్నది. కరెన్సీగా వాడకానికి బంగారం పనికిరాదని వాదించేవారు,

తమ వాదన ద్వారా సాధిస్తున్నదేమిటి? వారి వాదనకు సరళమైన అర్థం ఇది. బంగారం వాడకాన్ని పొదుపు చేయడం వల్ల దాని సరఫరాను పెంపొందించడమవుతుంది. సరఫరాను పెంపొందించినందువల్ల దాని విలువ తగ్గిపోతుంది. అంటే వాడకం విషయంలో బంగారాన్ని పొదుపు చేయడం ద్వారా బంగారం విలువ తరిగిపోయే పదార్థంగా మారుతుంది. ఫలితంగా విలువ ప్రమాణంగా కొనసాగడం బంగారానికి సాధ్యపడకుండాపోతుంది. కాగితపు ద్రవ్యాన్ని జారీచేయడం ద్వారానైతే నేమి, ఆ మాటకు వస్తే, మరే ప్రత్యామ్నాయం జారీ ఫలితంగా గానీ, లోహపు కరెన్సీ డిమాండును ప్రభావితం చెయ్యడం అసాధ్యమనే సంగతి నిర్వివాదాంశం. అయితే కొంతమంది, కాగితపు ద్రవ్యపు మార్పిడి సామర్థ్యం కలిగి ఉండటం లేకపోవడం పైన లోహపు కరెన్సీ డిమాండు ఆధారపడి ఉంటుందని వాదిస్తారనేది నిర్వివాదమైన అంశం. అయితే ఈ వాదన పొరపాటు అభిప్రాయం వల్ల ఏర్పడుతుంది. కాగితపు జారీలకు, వాటికి బలం సమకూర్చగల స్థాయిలో లోహపు రిజర్వు నిలువలు ఉన్నయా, లేదా అనే అంశాన్ని బట్టి ఇది ఉంటుంది. రిజర్వు నిలువల బలం ఉన్న కాగితపు కరెన్సీ లోహపు కరెన్సీకి ప్రాతినిధ్యం వహిస్తూ ఉండేదే కద! రిజర్వు నిలువల బలం లేనటువంటి కాగితపు కరెన్సీ వల్ల లోహపు కరెన్సీ విలువ పెరుగుతుంది. అందువల్ల మనం బంగారాన్ని ఒకవైపున పొదుపు చేస్తూ మరొకవైపున ప్రమాణంగా దాన్ని వాడటం అసంభవం. బంగారాన్ని పొదుపు చెయ్యదలచుకున్నట్లయితే విలువ ప్రమాణంగా దాన్ని పరిగణించడాన్ని విరమించుకోవాలి. అదలా ఉంచి, ఈనాటి పరిస్థితులలో బంగారాన్ని పొదుపు చెయ్యవలసిన ఆవశ్యకత కూడా లేదు. ఈనాడు ప్రపంచమంతటా డబ్బు భారీగా చెలామణిలో ఉన్నది; అందువల్ల బంగారాన్ని పొదుపు చేసుకోవాలన్న సంకల్పాన్ని ఎంత విరమిస్తే అంత మంచిది. ఈ దృష్టితో పరిశీలించినప్పుడు బంగారపు మారకపు ప్రమాణం ఒకప్పుడు వరంగా ఉండినప్పటికీ ఈనాడు శాపంగా పరిణమించింది. కొంతకాలం వరకు అది చాలా ఉపయోగకరమైన ప్రయోజనాలను కాపాడింది. 1873 నుంచి బంగారం ఉత్పత్తి తగ్గుతూ వచ్చింది. బంగారపు మారకపు ప్రమాణం ద్వారా సాధించిన పొదుపు చాలావరకు ఉపయోగపడింది. సంకుచితమౌతున్న కాలంలో ప్రపంచదేశాల ద్రవ్యం విస్తరించడానికి ఉపకరించింది. అంతర్జాతీయ ధరలస్థాయి అతివేగంగా పతనం కాకుండా స్థిరత్వాన్ని పరిరక్షించుకోవడానికి దోహదకారి అయింది. బంగారపు కరెన్సీని కూడా అమలుపరిచినట్లయితే, అంతర్జాతీయ మార్కెట్టులో ధరలు పడిపోవడం అనివార్యమై ఉండేది. అయితే 1910 తర్వాత, పరిస్థితులు మారాయి. బంగారం ఉత్పాదన పెరిగింది. ఫలితంగా బంగారపు మారకపు ప్రమాణాన్ని కొనసాగించుకున్నందువల్ల, ధరల పెరుగుదలను నిరోధించడానికి ప్రపంచ దేశాలకు సహకరించకపోగా, బంగారం వాడకంలో పొదుపు పాటించవలసి రావడంతో, ఇదివరకే కావలసిన దానికన్నా ఎక్కువగా ఉత్పత్తి అవుతున్న బంగారంతో బాటు, ధరలు పెరిగి బంగారం అత్యధికమైపోయి, విలువ లేకుండాపోయింది. 1911 తర్వాత ధరల పెరుగుదలకు బంగారపు మారకపు ప్రమాణమే కారణమని ప్రొఫెసర్ ఫిషర్, తదితర

రచయితలు రాసినదాన్ని, ఈ రచయిత ఆమోదసూచకంగా ఎత్తిచూపించారు. మరెక్కడో బంగారపు మారక ప్రమాణం అమలులో ఉండినందువల్ల బంగారం విలువ ప్రమాణంగా పనికిరావడం విరమించుకున్నదన్న వాస్తవాన్ని ప్రొఫెసర్ ఫిషర్ గమనించలేదు. 1911 తర్వాత బంగారపు మారక ప్రమాణ విధానాన్ని పూర్తిగా రద్దుచేసి ఉండినట్లయితే, బంగారాన్ని పొదుపు చేసుకోవడానికి బదులు ప్రపంచదేశాలు దాన్ని విరివిగా వాడటానికి పూనుకొని ఉండినట్లయితే, బంగారం అత్యధికం అయిపోవడమనేది గాని, ఫలితంగా వస్తువుల ధరలు పెరగడం గానీ జరగకుండా నిరోధించడానికి వీలు కలిగేది. ఈ దృష్ట్యా పరిశీలించినప్పుడు బంగారపు మారకపు ప్రమాణం అది సాధించిన ప్రయోజనాలను సాధించి, ఇక ప్రయోజనకారి కాకుండాపోయిన తర్వాత కూడా కొనసాగి, ఇప్పుడు నష్టదాయకంగా పరిణమించిందని చెప్పవచ్చును. ఈ పరిశీలన లన్నింటి దృష్ట్యా బంగారాన్ని పొదుపు చెయ్యడానికి విలువ ప్రమాణంగా దాన్ని కొనసాగించడానికి ఉద్దేశించినటువంటి ఏ పథకం పట్ల కూడా మనం సానుభూతిని కనపరచవలసిన అవసరం లేదు.

బంగారంగా మార్చుకోవడానికి వీలయ్యే రూపాయలను నెలకొల్పుకోవాలన్న తన పథకాన్ని ప్రతిపాదించినప్పుడు రచయిత, పైన వివరించిన అంశాలనన్నింటినీ విస్మరించారు. అయితే బంగారు కడ్డీలుగా రూపాయలను మార్చుకోగల అవకాశం అనేది రచయిత ప్రతిపాదించే పథకాన్ని పూర్తిగా ప్రతిబింబించదు. బంగారంగా మార్చుకోవడానికి, చట్టబద్ధమైన సామర్థ్యాన్ని వాటికి కలుగజేసినప్పటికీ రూపాయిల జారీ విషయంలోనూ, చిన్న నోట్ల జారీ విషయంలోనూ పరిమితి విధించాలని కూడా రచయిత సూచిస్తున్నారు. భారతదేశంలో కరెన్సీ పరిమాణం, ప్రతి సంవత్సరం, ఆ యేటి వర్తకపు సాధారణ ప్రగతిని బట్టి, ఖచ్చితమైన నిర్ణీత శాతం పరిమాణంలో పెంచడానికి మాత్రమే వీలుండాలని రచయిత సూచిస్తున్నారు. ఆ శాతానికి మించి, కరెన్సీ పరిమాణాన్ని పెంచే అధికారం ప్రభుత్వానికి ఉండకూడదు. రూపాయలూ, చిన్న నోట్లజారీపై, ఈ విధంగా ఎప్పటికప్పుడు మార్పు చెందగల పరిమితిని విధించాలని తాను ప్రతిపాదించడానికి కారణాలుగా రచయిత ఇలా పేర్కొన్నారు: "మార్చుకోవడానికి అవకాశం ఉన్నటువంటి రూపాయి, అతి చిన్న ప్రమాణంలో ఉండే ద్రవ్యం కనుక ద్రవ్యోల్బణాన్ని అరికట్టడంలో సురక్షితమైన హామీ కానేరదు; వాస్తవానికి వాయిదా వేసిన మారకపు సామర్థ్యం, చిన్న చిన్న నోట్ల విషయంలో ఆచరణలో మారకపు సామర్థ్యపు లేమిగా పరిణమించి, మారకపు సామర్థ్యం లేకపోవడం వల్ల జారీ ఆపరిమితంగా పెంపొందుతుందని పురాతన ఆర్థిక శాస్త్ర నిపుణులు సూత్రీకరించారు" అని వివరిస్తారు. ఇదంతా మరి వింతైన వాదన కాకపోయినప్పటికీ మూర్ఖపు ప్రేలాపన మాత్రమేననిపిస్తున్నది; ఇదే రచయిత ఒక చోటనేమో, కరెన్సీ అత్యధికం అయిపోకుండా కాపాడటంలో మారకపు సామర్థ్యం సమర్థవంతంగా పనిచేయగలదనీ అంటారు; కరెన్సీ పరిమాణాన్ని అత్యధికం చెయ్యడానికి ఉపక్రమించే ప్రభుత్వాలకు ఈ మారకపు సామర్థ్యం ప్రమాద సూచికల సంకేతాలను స్వయంచలితంగా చేరవేయగలదని అంటారు". అలా అయినప్పుడు రచయిత

మనస్సులో ఉన్నటువంటి లక్ష్యాన్ని సాధించడానికి మారకపు సామర్థ్యం ఉన్నటువంటి రూపాయి ఎందుకు సరిపోదు? పురాతన ఆర్థిక శాస్త్రవేత్తలు, చిన్న చిన్న నోట్లకు మారకపు సామర్థ్యాన్ని సమకూర్చడం, అత్యధిక జారీని నిరోధించడానికి సరిపొయ్యే హామీ కాదని సూత్రీకరించినట్లు రచయిత పేర్కొనడంలో పొరపడ్డారు. బంగారపు చెలామణిని కొనసాగించడానికి, చిన్న చిన్న ద్రవ్య పరిమాణపు నోట్లను జారీ చెయ్యడానికి బ్యాంకులకు అవకాశం కల్పించినప్పుడు, మారకపు సామర్థ్యం మాత్రమే సరిపోదని కాదు, పురాతన ఆర్థిక శాస్త్రవేత్తలు భయపడింది. పురాతన ఆర్థిక శాస్త్రవేత్తల అభిప్రాయంగా రచయిత ఉద్ఘాటించిన విషయం, వారి అభిప్రాయానికి పూర్తిగా భిన్నమైనటువంటిది. తమ లక్ష్యసాధనకోసం, పురాతన ఆర్థిక శాస్త్రవేత్తలు, రచయిత వివరించినట్లు, చిన్న నోట్ల జారీమీద పరిమితి విధించాలని సూచించలేదు. వారు కోరిందల్లా చిన్న నోట్ల జారీని పూర్తిగా రద్దు పరచడం. అందుకే, చార్టర్ చట్టం ప్రకారం, 5 పౌండ్లలోపు, ద్రవ్య పరిమాణంతో నోట్లను జారీ చెయ్యకుండా బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండును నిరోధించడం జరిగింది. ఆ సూత్రానికి అనుగుణంగా ఏదైనా సూచన చెయ్యదలచుకున్నట్లయితే, రచయిత, 5 రూపాయలకన్నా తక్కువ విలువగల రూపాయలను గానీ, వెండి ఆధారంగా నోట్లను గానీ భారత ప్రభుత్వం జారీ చేయకూడదని సూచించి ఉండవలసింది. దీనికి బదులుగా ఆయన ఆచరణ యోగ్యం కానటువంటి, అస్తవ్యస్తపు సూచన చేస్తున్నారు. రచయిత సూచించిన విధంగా ఒక శాతాన్ని నిర్ధారించడం సాధ్యమేనని భావించినప్పుడు, దాన్ని ఏ విధంగా అమలు జరపాలో రచయిత సూచించడం లేదు. నిర్ణయించినటువంటి శాతాన్ని అన్ని కాలాల్లోనూ కొనసాగించాలా? ప్రతి ఆర్థిక సంవత్సరం చివరలో, ఈ శాతాన్ని అధిగమించలేదని నిర్ధారించుకుంటే చాలా? ఈ పథకం వల్ల కోరేది చివరగా ప్రస్తావించినదే అయినట్లయితే, సంవత్సరం మధ్యలో జారీ చేసే లేదా తగ్గించుకునే కరెన్సీ పరిమాణానికి సంబంధించినంతవరకు ఎటువంటి పరిమితీ ఉండదు; ఆర్థిక సంవత్సరపు ముగింపు సమయానికి, మిగులు విషయంలో పొరపాట్లు జరిపి, పెరుగుదల నిర్ణయించిన శాతానికి మించకుండా జాగ్రత్తపడితే చాలు. తర్వాత, సాధారణ పెరుగుదల స్థాయి విషయంలో ఒక అంకెను శాశ్వతంగా నిర్ధారిస్తారా, లేక ఎప్పటికప్పుడు సవరిస్తూ ఉంటారా? ఒకవేళ సవరించేట్లయితే, ఏ పద్ధతులను పాటించి సవరిస్తారు? ఆ సాధారణ అంకెను సవరించే అధికారం ఎవరికి ఉంటుంది? రచయిత ప్రతిపాదించిన పథకాన్ని ఆమోదించాలంటే ఈ ప్రశ్నలన్నింటికే సమాధానాలు చెప్పవలసిన అవసరం ఉంటుంది. ఈ గొడవల్నింటినీ కొనితెచ్చుకొని చిక్కుల్లో పడటం కన్నా, రచయిత, సర్వసాధారణమైన పాత్ర వహించి, మారకపు సామర్థ్యం ఉన్నటువంటి రూపాయినో లేక మారకపు సామర్థ్యం లేనటువంటి, జారీపై పరిమితి విధింపు ఉన్న రూపాయినో ప్రతిపాదిస్తే మెరుగ్గా ఉండేది కద!

బొంబాయి ఎలిఫిన్‌స్టోన్ కళాశాలలో, బెనారస్‌లోని సెంట్రల్ హిందు కళాశాలలోనూ ఆర్థిక శాస్త్ర ఆచార్యునిగా రచయిత, ఈ అంశాన్ని గురించి తమ విద్యార్థుల నుద్దేశించి

చేసిన ప్రసంగాలను ఈ పుస్తకంలో సంకలితం చేశారు. పుస్తకాన్ని రెండు భాగాలుగా విభజించారు. మొదటి భాగం చాలావరకు సమాచారాన్ని అందించేటటువంటిది; "అర్థశాస్త్రంలో ఉత్తీర్ణతను సాధించడానికి కృషిచేస్తున్న విద్యార్థులకిది ఉపయోగకరంగా ఉంటుంద"ని రచయిత అంటున్నారు. "రెండవ భాగం ప్రధానంగా విమర్శనాత్మకమైనది". "ప్రధానంగా ఆనర్సు డిగ్రీ కోసం కృషిచేస్తున్న విద్యార్థుల ఉపయోగార్థం రూపొందించినది". ఆర్థిక శాస్త్ర పరీక్షా పత్రాలను దిద్దే పరీక్షకునిగా, నేను ఇప్పటివరకూ రాజకీయార్థ శాస్త్ర విద్యార్థులు, బట్టి పట్టిన నర్సరీ కథల వంటి సమాధానాలను ఎందుకు రాస్తారో, ఆనర్సు విద్యార్థులు అరువు తెచ్చుకున్న వ్యాఖ్యానాలను యథాతథంగా ఎందుకు ఉటంకిస్తారో తెలియక సతమతమవుతూ ఉండేవాణ్ని. ఈ రచయిత పరోక్షంగా సూచించినట్లు ఈ రెండు రకాల విద్యార్థి వర్గాలకు రెండు రకాల సామగ్రిని సరఫరా చేస్తుంటారనీ, ఈ సామగ్రి ద్వారా వారికి అందే సమాచారం సమగ్రమూ, సంపూర్ణమూ కాదని, కనీసం ప్రాథమికావగాహనకు ఉపకరించేది కూడా కాదని ఇప్పుడు తెలిసింది.

□□

# 7

# సమీక్ష

## పన్ను విధింపు విధానాల పరిశీలనాసంఘం నివేదిక, 1926 *

## పన్ను విధింపు విధనాల పరిశీలనా సంఘం నివేదిక, 1926 - 1

నివేదికలను సమర్పించడానికి కమిషన్లను, పరిశీలనలు జరపడానికి కమిటీలనూ నియమించడం ఇంగ్లీషు ప్రభుత్వ విధానంలో విశిష్టమైన లక్షణం. ఇంగ్లీషు పార్లమెంటరీ కార్యాచరణకు, సాంఘిక ఆర్థిక సంబంధమైన చట్టాలను రూపొందించడంలో చీకట్లో తారట్లాడరాదనేది కీలకమైన సూత్రం. పార్లమెంటు, కార్యాచరణకు పూనుకునేముందు, కమిషన్లు లేదా కమిటీలు అందుకు సంబంధించిన ప్రాథమిక విషయాలను క్షుణ్ణంగా పరిశీలించి నివేదిస్తాయి. ఈ విషయంలో పార్లమెంటు, సుప్రసిద్ధమైన లోకోక్తి "జ్ఞానం సర్వశక్తివంతం" అనే దాన్ని ఖచ్చితంగా పాటిస్తుంది. ఇంగ్లీషు పార్లమెంటరీ కార్యచరణకు సంబంధించిన ఈ సూత్రాన్ని భారతదేశంలో కూడా అనుసరిస్తున్నందుకు మనం సంతోషించాలి. కమిషన్లు, కమిటీల నియామకాలను తరచూ వ్యతిరేకించే మన రాజకీయవేత్తలు అత్యున్నతమైన దేశ సంక్షేమాన్ని విస్మరిస్తున్నారన్నమాట.

పన్ను విధానాల పరిశీలనా'సంఘం విషయంలో మాత్రం, ప్రభుత్వమే దాన్ని దాచిపెట్టడానికి ప్రయత్నిస్తున్నది. దీని నియామకం కూడా చట్టసభ కోరిక మేరకు జరగలేదు. చట్ట సభ కోరిందల్లా, పన్నులను భరించగల శక్తి ప్రజలకు ఏ మేరకున్నదో పరిశీలించాలని మాత్రమే. అటువంటి పరిశీలన చేయించినట్లయితే, ప్రజలకు చెల్లించే సామర్థ్యం లేనప్పటికీ, విధించే పన్నుల భారం అత్యధికంగా ఉంటుందని భయపడిన ప్రభుత్వం దీన్ని దాటవేసింది. అటువంటి పరిశీలన జరిగితీరాలని ప్రజాభిప్రాయం నుంచి ఒత్తిడి రావడంతో, తప్పించుకోవడానికి కొత్తరకమైన ఎత్తుగడలతో పరిశీలనను రెండు విభాగాలుగా విభజించి, ఒక కమిటీని నియమించింది. (1) పన్నుల పరిశీలనా సమితి; (2) ఆర్థిక పరిశీలనా సమితి ఫలితంగా ఈ రెండు కమిటీలలో ఏ ఒక్క కమిటీ నివేదిక కూడా ఎందుకూ పనికిరాకుండా పోయింది.

పన్ను విధింపు విధానాల పరిశీలనా సంఘం పరిశీలనాంశాలు ఇలా ఆదేశిస్తున్నాయి: (1) ప్రస్తుతం జనాభాలోని విభిన్న వర్గాల మధ్య పన్నుల భారాన్ని ఏ విధంగా పంచడం

---

* 'ది సర్వెంట్స్ ఆఫ్ ఇండియా. సంపుటి 9 సంచిక 13, 1926, పుటలు 163-64

జరిగింది? (2) పన్నుల విధింపు విధానాల పథకం యావత్తూ న్యాయోచితంగా ఉన్నదా? ఆర్థిక సూత్రాలకు అనుగుణంగా ఉన్నదా? లేకపోయినట్లయితే ఏ ఏ అంశాలలో లోపాలున్నాయి? (3) పన్ను విధింపునకు సంబంధించి ప్రత్యామ్నాయ వనరుల గురించి నివేదించడం ఈ మూడు ప్రశ్నల పరిశీలన విషయంలో, కమిటీ వారు తమ నివేదికలో సమానమైన స్థానాన్ని కల్పించలేకపోయారు. కమిటీకి అప్పగించిన మొత్తం కర్తవ్యంలో మొదటి అంశం అత్యంత ప్రధానమైనది. అయినప్పటికీ 447 పుటల నివేదికలో దీనికి కేటాయించే స్థానం కేవలం 13 పుటలు మాత్రమే. ఇకపోతే, విషయ పరిశీలన కూడా అత్యంత అసంతృప్తికరంగా సాగింది. ఎటువంటి కారణాన్నీ చూపించకుండానే కమిటీవారు దేశ జనాభాను 11 వర్గాలుగా విభజించారు. ఆయా వర్గాలు భరిస్తున్న పన్నుల భారాన్ని పదిన్నర పుటల్లో వివరించారు. భారత ఆర్థిక విధానాలలో, వ్యక్తిగతమైన పన్నుభారానికి సంబంధించిన అత్యంత ప్రధాన విషయాన్ని కూడా పరిశీలించలేదు. జనాభాను 11 వర్గాలుగా విభజించడం సమగ్రమైన విభజనగా కమిటీవారు ఎందుకు భావించారో తెలుసుకోగోరడం ఎవరికైనా సహజం. ఇది కేవలం, బహుశా అలా వర్గీకరించవచ్చునని ఊహించి చేసిన వర్గీకరణ మాత్రమే. పదకొండే ఎందుకు? పదమూడు ఎందుకు కాకూడదన్న దానికి జవాబు లేదు. అంతేకాదు , ఒక వర్తకుడు భరించే పన్ను భారం ఇంత అని కమిటీ వారు ఏ విధంగా నిర్ణయానికి వచ్చారు? ఏ పన్నుకు ఆ పన్నుగా పరిశీలించి ఉండినట్లయితే బహుశా వారు, వర్తక వర్గం వారిపై ఎలాంటి పన్ను భారం పడదన్న నిర్ణయానికి వచ్చి ఉండేవారు. పత్తి మీద విధించే ఎక్సయిజు పన్ను అనే స్పష్టమైన దాన్ని పరిశీలిద్దాం. దాన్ని రద్దు చేసినట్లయితే కార్మిక వర్గానికి లాభదాయకంగా ఉంటుందని సిఫార్సు చేయడానికి కమిటీ వారికి ఎటువంటి ఇబ్బందీ లేదు. ఈ పన్ను భారాన్ని వినియోగదారులకు బదిలీ చేయడం జరుగుతుందన్న విషయంలో కమిటీ వారికి స్పష్టమైన అభిప్రాయం ఉన్నదా? కమిటీ వారి పట్ల అన్యాయంగా వ్యవహరించాలన్న కోరిక నాకు ఏ మాత్రం లేదు. అయితే ప్రత్యేకంగా ఈ అంశానికి సంబంధించినంత వరకు మాత్రం, కమిటీ వారి నివేదిక ఘోరమైన అసంతృప్తిని కలిగించిందని అనలేకుండా ఉండలేకపోతున్నాను. భారతదేశంలో పన్ను విధింపునకు గురి అవుతున్న విభిన్న వనరుల చరిత్రను గురించి, వాటి ప్రాధాన్యం గురించీ కమిటీవారు అత్యంత విపులంగా చర్చించారు. అంతవరకు నయమే. అయితే విభిన్న రకాల పన్నులభారాన్ని విడివిడిగా వ్యక్తిగత ప్రాతిపదికపై పరిశీలించడానికి, అందులో సగం స్థానాన్నయినా కమిటీవారు కేటాయించి ఉండినట్లయితే బాగుండేది. ఈ అంశాన్ని కమిటీవారు బొత్తిగా స్పృశించనే లేదు. ఆ పని కనుక చేసి ఉండినట్లయితే విభిన్న వర్గాల మీద పడుతున్న పన్ను భారాన్ని అంచనా వేయడానికి కమిటీ వారికి మరింత వీలుపడటమే కాక, ఏ ఏ రకాల పన్నులు అనావశ్యకమైనవో సూచిస్తూ వాటిని రద్దు చెయ్యాలని సిఫారసు చేసే అవకాశం కూడా కలిగేది. ఆ పనిని ఈ కమిటీ వారు చెయ్యలేకపోయారు. ముద్రణ కయ్యే ఖర్చు కాక దాదాపు నాలుగున్నర లక్షల రూపాయల దేశ సంపదను అనుభవించిన

ఈ కమిటీవారి నివేదిక పూర్తిగా నిరుపయోగం కావడానికి ప్రధాన కారణం, పరిశీలనాంశాలలో అతి ప్రధాన పన్ను భారాన్ని గురించి అధ్యయనం చెయ్యకపోవడమే.

ప్రధానమైన సమస్య పరిశీలనలో కమిటీవారు విఫలం కావడానికి ప్రధాన కారణంగా మనం ఈ కమిటీ సభ్యుల స్థాయిని పేర్కొనవచ్చు. వీరిలో చాలామంది నిపుణులు కారు; అపవాదు నిజమే అయితే, వీరిలో చాలామంది, నియమించిన కమిటీలో తమ పేర్లు కూడా ఉన్నాయని తెలుసుకున్న అనంతరం, పంజాబ్ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు సంబంధించిన ఓ.న.మ.లను అధ్యయనం చెయ్యడం ప్రారంభించారు. విషయావగాహన వున్న విద్యార్థుల ముందు, ఇటువంటి అజ్ఞానుల కమిటీ సమర్పించిన నివేదిక నిరర్థకం కావడంలో వింతేమీ లేదు. అయితే నివేదికను సమర్థిస్తూ ఒక్కమాట చెప్పవచ్చు. సాధారణ పరిజ్ఞానంతో నిండి ఉన్నటువంటి, విషయాలను సక్రమంగా పేర్చినటువంటి, ఒక దస్తావేజు ఇది. విద్యార్థులను ఇది సంతృప్తిపరచలేకపోయినప్పటికీ, అతనికి మేథా సంబంధమైన అధ్యయనాన్ని కొనసాగించడానికి ప్రాథమిక పునాదిగా ఉపకరిస్తుంది. కమిటీ వారి ప్రతిపాదనల్లో కొన్నింటిని ముమ్ముందు రచనల్లో పరిశీలిస్తానునుకుంటున్నాను. నివేదికపైనా సాధారణ అభిప్రాయం ప్రకటించి ప్రస్తుతానికి దీన్ని ముగిస్తున్నాను.

□□

# ఉపోద్ఘాతం *

భారతదేశంలో వస్తుమార్పిడిని గురించి రచించిన తన పుస్తకానికి ఉపోద్ఘాతంగా ఒక రెండు మాటలు రాయవలసిందిగా రచయిత శ్రీ సాల్వి, నన్ను కోరినందుకు ఆయనకు నేను కృతజ్ఞతలు సమర్పిస్తున్నాను. ఈ రంగంలో ఇదే ప్రధాన గ్రంథం. ఈ విషయంలో ఇప్పటికి వచ్చిన అన్ని రచనలకన్నా అత్యంత విపులమైన గ్రంథం ఇది. గ్రంథంలోని 9 అధ్యాయాలలో రచయిత, వస్తుమార్పిడికి సంబంధించిన అనేక అంశాలను సవివరంగా పరిశీలించారు. అతి పురాతనమైన ఈ విషయాన్ని సమగ్రంగా పరిశీలించడమే కాక, అత్యంత విజ్ఞానదాయకంగా గ్రంథరచన సాగించారు. వస్తుమార్పిడి విధానం వ్యవసాయ రంగంతో సన్నిహితంగా ముడిపడి ఉన్నది. భారతదేశం వ్యవసాయ దేశం. అయినప్పటికీ, ఈ విషయాన్ని గురించిన అధ్యయనం అంతగా జరగలేదు. భారతదేశంలోని వ్యవసాయదార్ల జీవితాలను మెరుగుపరచాలని ఆకాంక్షించేవారందరూ, ఇటువంటి సమగ్రమైన సుబోధకమైన గ్రంథం ఒకటి వచ్చినందుకు సంతోషిస్తారు.

బొంబాయి, 1946 డిసెంబరు, 29

- బి. ఆర్. అంబేద్కర్.

---

వస్తు మార్పిడి

రచన: పి.జి. సాల్వి, ఎం.ఏ.

కో ఆపరేటర్స్ బుక్‌డిపో, 9 బేకం హౌసంలాండ్, ఫోర్టు, బొంబాయి

మొదటి ప్రచురణ, 1947.

# ఉపోద్ఘాతం*

"భారతదేశం: సాంఘికభీమా" అన్న పేరుతో శ్రీ ఎం. ఆర్. ఇద్‌గంజీ రచించిన గ్రంథం, చక్కగా రూపొందించుకొన్న పరిశీలన.

దీన్ని రెండు భాగాలుగా విభజించారు. మొదటి భాగం సాధారణమైంది. రెండు ప్రధాన విషయాలను ఈ భాగంలో వివరించారు. (1) సాంఘిక భీమాకు సంబంధించిన రెండు ప్రధానాంశాలు; అనగా, (i) కార్మికుల పరిహారం; (ii) సాంఘిక భీమాను ప్రభావితం చేసే విభిన్నమైన ఆర్థికాంశాలు. అంటే ఆర్థిక వనరులు, నిపుణమైనటువంటి పద్ధతులు, ఆర్థిక నిర్వహణ వంటివి. సాంఘిక భీమాకు సంబంధించి, ఆర్థిక వనరులను గురించిన చర్చకు లక్ష్యం, సాంఘిక భీమాకు సంబంధించిన వివిధ పథకాలను అమలు పరచడానికి అవసరమైన ఆర్థిక వనరులను గురించి విభిన్న అంశాలను పరిశీలించడం; సాంఘిక భద్రతా పథకం సమర్థవంతంగా అమలు జరగడానికి వీలుగా ఆర్థిక వనరులను సమీకరించుకునే విభిన్న పద్ధతులను పరిశీలించడం, సాంఘిక భీమాకు సంబంధించిన ఆర్థికాంశానికి సంబంధించి ఎదురయ్యే విభిన్న పరిపాలనా సమస్యలను పరిశీలించడం.

భారతదేశంలో ఉన్నటువంటి పరిస్థితుల దృష్ట్యా సాంఘిక భీమాకు సంబంధించిన సమస్యలను 2వ భాగంలో చర్చించారు. ఈ భాగంలోనే, 1923 కార్మికుల పరిహార చట్టం, అనారోగ్య భీమా పథకానికి చెందిన విభిన్న నిబంధనలను సవిమర్శకంగా పరిశీలించారు. దీనితోబాటే, ఇందులో సాంఘిక భీమాకు సంబంధించిన బెవరిడ్జ్ పథకం, న్యూజిలాండ్‌లో అంగీకరించి అమలు జరుపుతున్న సాంఘిక భద్రతా పథకాన్ని గురించి వివరించారు. భారతదేశంలో సాంఘిక భద్రతా చర్యలు అమలు చెయ్యడంలోని సాధక బాధకాలు, సాధ్యాసాధ్యాలను గురించిన చర్చతో దీన్ని ముగించారు. కొన్ని మౌలికమైన ఇబ్బందులను తొలగించేంతవరకు, భారతదేశంలో సమర్థవంతమైన సాంఘిక భద్రతా చర్యలను అమలుపరచడం సాధ్యం కాదని రచయిత అభిప్రాయపడుతున్నారు. మొదట దేశం ఆర్థికంగా దేశంలో ఉన్నటువంటి తీవ్రమైన పేదరికాన్ని అంతమొందించాలని, అప్పుడే సాంఘిక భద్రతా చర్యలను అమలు జరపడానికి అవకాశం ఏర్పడుతుందని రచయిత అభిప్రాయం.

---

**భారతదేశం: సాంఘిక భీమా**

రచన: మనోహర్. ఆర్. ఇద్‌గుంజీ,
థాకర్ అండ్ కం. లిమిటెడ్, బొంబాయి
మొదటి ప్రచురణ, 1948.

# డా॥ బాబాసాహెబ్ అంబేద్కర్ రచనలు - ప్రసంగాలు

సంపుటం - 6

## ఆర్థిక శాస్త్ర విషయాలు

ఈస్టిండియా కంపెనీ పరిపాలన ఆర్థిక విధానం బ్రిటిష్

ఇండియాలో రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థ పరిణామం

రూపాయి సమస్య

[ భారత కరెన్సీ, బ్యాంకింగ్ చరిత్ర - సంపుటం - I ]

వివిధ వ్యాసాలు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రచురణలు
2000

# డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్

## రచనలు - ప్రసంగాలు

సంపుటం - 6

## హెచ్చరిక

1950 జనవరి 26న పరస్పర వైరుధ్యాలతో కూడిన జీవనంలోకి మనం ప్రవేశించ బోతున్నాం. సామాజిక, ఆర్థిక జీవనంలో మనకు అసమానత్వం ఉంటుంది. ఒక మనిషికి - ఒక ఓటు, ఒక ఓటుకు - ఒక విలువ అనే సూత్రాన్ని రాజకీయాలలో మనం గుర్తించబోతున్నాం. మన సామాజిక, ఆర్థిక వ్యవస్థ రీత్యా సామాజిక, ఆర్థిక జీవనంలో ఒక మనిషి - ఒక విలువ అనే సూత్రాన్ని నిరాకరించడాన్ని మనం కొనసాగిస్తాం.

పరస్పర వైరుధ్యాలతో కూడిన ఈ జీవనాన్ని ఎంతకాలం మనం కొనసాగిస్తాం? మన సామాజిక ఆర్థిక జీవనంలో సమానత్వాన్ని నిరాకరించడాన్ని ఎంతకాలం మనం కొనసాగిస్తాం?

సామాజిక, ఆర్థిక జీవనంలో సమానత్వాన్ని నిరాకరించడాన్ని మనం ఎక్కువ కాలం కొనసాగించినట్లయితే మన రాజకీయ ప్రజాస్వామ్యానికి హాని కలుగుతుంది. ఈ పరస్పర వైరుధ్యాన్ని మనం వీలైనంత త్వరగా తొలగించాలి. లేకున్నట్లయితే, ఈ రాజ్యాంగసభ ఎంతగానో శ్రమించి నిర్మించినటువంటి రాజకీయ ప్రజాస్వామ్య వ్యవస్థను అసమానత్వం వల్ల బాధపడే వారు తుత్తినీయలు చేస్తారు.

1949 నవంబర్ 25న రాజ్యాంగ సభలో

-- డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్

---

సౌజన్యం

పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం